శ్రీధన్వంతరయేనమః

యోగరత్నాకరము

YOGARATNAKARAM

అపూర్వ వైద్య గ్రన్థము.

శ్రీమాన్ ఆయుర్వేదభూషణ పండిత
యేటూరు శ్రీనివాసాచార్యులు గారిచే
వ్రాయబడిన

BY

Sreeman Ayurvedabhushana Pandit
YETUR SREENIVASACHARYULU

"అమృతకర" అను ఆంధ్ర వ్యాఖ్యానసహితము

With Telugu Commentary, "**Amritakara**"

ప్రథమ సంపుటము

VOLUME I

1939

నెల్లూరు

NELLORE

సర్వస్వామ్యసంకలితము] [వెల రు 4-8-0.

Vaidyaraj Zinda Bhatji
National Ayurvedic Library
Punjabi Bagh, New Delhi-26
C... No.......................
... No.......................
....

LX3
35N59.1

000231

491)

శ్రీమాన్ ఆయుర్వేదభూషణ పండిత

మేటూరు శ్రీనివాసాచార్యులు

పాఠక మహాశయులకొక విజ్ఞప్తి.

యోగరత్నాకరమనగా:-

“ ఇహఖలు ఆయుర్వేదస్య ప్రయోజనం వ్యాధ్యుపసృష్టానాం వ్యాధి పరిమోక్షః స్వస్థస్య రక్షణంచ ” అను ప్రకారము ఆరోగ్యమునకును, ఆయూరక్షణమునకును, వ్యాధినివృత్తికిని వలయు రత్నములవంటి యోగముల నొకచోట ఆయుర్వేద మహోదధినుండి సంగ్రహించి వ్రాయబడిన చికిత్సాగ్రంథము. ఇట్టిగ్రంథమునకు యోగరత్నాకరమని సార్థకనామమిడి గ్రంథకర్త తనపేరును మాత్రము ఏకారణముననో మరగుపరచెను, అందువలన గ్రంథకర్త యెవరు? ఏకాలమునాటివాడు? అను విషయములను తెలిసికొనుటకు వీలులేకున్నది. గ్రంథమునందెచ్చటను తగిన ఆధారములు కన్పించుటలేదు, కాని యీయన గ్రంథమునందు ప్రాచీన తంత్రకారులచే వివరింపబడని శతపత్రి (గులాబి) తమాఖు (పొగాకు) క్షుపజమరిచ (మిరపకాయలు) సేవఫలం (ఆపిల్) ఆహిఫేనము, పారసీకయవానీ, చోప్‌చీని, కబాబం, గసగస మొదలగు ద్రవ్యముల గుణములను ఉపయోగములను చెప్పుటచే పైవస్తువులు మనదేశమునకు వచ్చినపిమ్మటనే యీగ్రంథము యేర్పడినటుల తెలియుచున్నది. ఈద్రవ్యములలో కొన్ని భావమిశ్రకృతభావప్రకాశమునందును గలవు, భావప్రకాశమునందు చెప్పబడిన ఫిరంగరోగముమాత్రము యీగ్రంథమునందు చెప్పబడలేదు. యీకారణమున భావమిశ్రుని కాలమునకు కొంచెముముందే ఈసంగ్రహగ్రంథము వ్రాయబడినటుల

మహామహోపాధ్యాయ కవిరాజ

శ్రీగణనాథసేనశర్మ సరస్వతి, M. A. L. M. & S., (కలకత్తా) గారు,

స్వస్తి భిషగ్వర పండిత శ్రీ శ్రీనివాసాచార్యసఃలాపే సాదరశుభాశీర్వాద పూర్వికా విజ్ఞప్తిః.

“యోగరత్నాకరకారస్య సమయాదినిరూపణం నామాదినిరూపణంచ అతీవముశ్కకం ప్రతిభాతి. కేశవదేవాఖ్య మహారాష్ట్రవైద్యేనకేనచిదేవగ్రంథోనిరమాయీతి నిరూపణం కేనాపికృతం నిర్మూలమేవ. లింగాభట్టకృతోఽయంగ్రంథ ఇత్యపిమతం నాస్మాభిశ్శ్రుతపూర్వమ్. అస్మాభిస్తుశ్రూయతే లంకాద్వీపాదాగతశిష్యేభ్యః యన్మయూరభిక్షునామ్నా కేనచిత్ బౌద్ధపండితేన నిర్మితోఽయం గ్రంథఇతి, కథం వానామ గ్రంథకృతా స్వనామ గోపనమకారి, ఇత్యపినాస్మాకంబుద్ధిపథమారోహతి. యద్భవతు అతీవ కార్యోపయోగీ సార్వభౌమోఽయం సంగ్రహ ఇత్యత్ర నాస్మాకం సందేహః. భవతాత్ర యో యో విచార ఉపన్యస్యతే సోఽస్య దక్షిణాపథవాసిత్వం కథంచిత్సూచయతి. వామాది పరిజ్ఞానం నైతావతాసంభవతి. అస్మిన్ గ్రంథే ఫిరంగరోగస్య వర్ణనాదర్శనాత్ భావప్రకాశకారాన్నావరజోఽయంగ్రంథకారః ప్రతీయతే; తేన ప్రాగేవ షోడశ శతకాత్ ఏషప్రాదుర్భూత ఇతి సువచమ్ ” ఇతి చిరశుభార్థినః శ్రీగణనాథసేనశర్మణః॥ అని వారియభిప్రాయమును తెలిపియున్నారు.

మఱియు త్రిలింగదేశములో చేరిన త్రిపురాంతకమను నగరమునజనించి బృహద్యోగతరంగిణి అనువైద్యగ్రంథమును రచించిన త్రిమల్లభట్టుకూడ యోగరత్నాకరము ననుసరించియే యోగతరంగిణిని పూర్తి చేసినటుల గ్రంథస్థ విషయములనుబట్టి తెలియుచున్నది. కాని ఈ గ్రంథమునందచ్చటచ్చట “ భావప్రకాశాత్ ” యోగతరంగిణ్యాః” అని పై గ్రంథములలోని విషయములందు వ్రాయబడి

యున్నవి. అందుచే ముందువెనుకలు నిర్ణయించుట కష్టముగ నున్నది. 16-వ శతాబ్దమునకు ముందే యీగ్రంథము యేర్పడినదని కొందరును, 17-వ శతాబ్దారంభమున నని మరి కొందరును అభిప్రాయపడుచున్నారు. 17-వ శతాబ్దమున కేశవదేవుడను వైద్యుడు యీగ్రంథమును నిర్మించెనని ప్రఫుల్లచంద్రరాయిగారి హిందూ కెమెస్ట్రిచరిత్రి పీఠికలో వ్రాయబడియున్నది. దానికితగిన కారణము లెచ్చటను యీగ్రంథమున గానరావు. ఇక మహారాష్ట్రులు యీగ్రంథమునందు "భరిత్థం (నిమ్మకాయపచ్చడి) ఘేవర్ (ఒకవిధమైన పిండివంట) కోకంబం, మార్కండి, అరామశీతలిక మొదలగు మహారాష్ట్రదేశీయపదవాచ్యములగు మూలికలు మొదలగువానిని గ్రంథమునందు ప్రయోగించియుండుటవలన యీ గ్రంథకర్త మహారాష్ట్రుడే గాని పేరుమాత్రము తెలియదు అని బొంబాయిలో సుప్రసిద్ధపండితులగు యాదవజీ త్రికంజీ ఆచార్యగారును, పండిత కృష్ణశాస్త్రి కవడే. పూనా గారును చెప్పుటవలనను, వాతవ్యాధిప్రకరణమున మహాలక్ష్మీనారాయణతైలయోగము "సుశ్రుతాత్" అని మూలగ్రంథమునందుండినను, లభ్యమాన సుశ్రుతసంహితయందీయోగము లేదు, ఒకానొక మహారాష్ట్రవైద్యుడీ యోగమును నిర్మించెనని ఆయుర్వేద మహామహోపాధ్యాయ రసాయనశాస్త్రి, భాగీరథీస్వామి కలకత్తా గారు వ్రాయుటవలననుకూడ యీ గ్రంథకర్త మహారాష్ట్రుడని ఏర్పడుచున్నది.

దక్షిణాపథవాసి యనుటకు

ఈగ్రంథకర్త దక్షిణదేశస్థుడగు లింగాభట్టు అమరసింహకృత నామలింగానుశాసనవ్యాఖ్యానమగు లింగాభట్టీయ గ్రంథమునందు చేసిన దైవప్రార్థనము నే "శివంహరిం విధాతారం" అని మంగళాచరణమును చేసియుండుటవలన లింగాభట్టు ఈసంగ్రహమును వ్రాసినాడని మరికొందరును దక్షిణదేశమునందుపయోగించు సారం (చారు) ఇండరీ (ఇడ్లీ) క్షుపజమరిచ (మిరపకాయలు) తమాఖు (పొగాకు) వీనిని వర్ణించి, గుణదోషములను, ఔషధోపయోగములను చెప్పియుండుట వలనను, ఇదివరలో ఈగ్రంథమునకు హిందీవ్యాఖ్యానమును వ్రాసిన ఆయుర్వేదశాస్త్రి విద్యాధర విద్యాలంకారగారు యోగరత్నాకర మాతృకలు విశేషముగ దక్షిణాపథమునందే లభ్యమగుచున్నందునను ఈగ్రంథము దక్షిణదేశమునందె విశేషప్రచారములో నున్నందునను యీగ్రంథకర్త దక్షిణాపథవాసియేగాని ఔత్తరీయుడు కాడని వ్రాయుటవలనను దక్షిణదేశస్థుడని కొందరును,

ఆంధ్రుడనుటకు

యీగ్రంథకర్త త్రిదోష సిద్ధాంతమును పంచలక్షణ నిదానమును చక్కగ వివరించినను ఆంధ్రదేశమునందు ప్రసిద్ధములుగనున్న అష్టస్థానపరీక్షలను రసౌషధములను తైల లేహ్యాదియోగములను నాంధ్రదేశ సంప్రదాయములను వివరించుటచేత ఈయన దక్షిణాంధ్రదేశమున జనించిన గొప్ప పండిత వైద్యుడనియు పూర్వము రాజకీయముగ ఆంధ్రులకును మహారాష్ట్రులకును రాకపోకలు ఉండినవనియు ఈగ్రంథకర్త నానాదేశములును తిరిగి సమస్తవస్తువులను పరిశీలించి ఔషధోపయోగములగు విదేశవస్తువులను మహారాష్ట్ర ద్రవ్యములనుకూడ గ్రహించి తన గ్రంథమున చేర్చియున్నాడు కావున యాంధ్రుడని మఱికొందరును అభిప్రాయపడుచున్నారు. మొత్తముమీద నాకును ఆంధ్రుడనియే తోచుచున్నది.

యోగరత్నాకర ప్రాశస్త్యము.

ఈగ్రంథకర్త యేదేశమువాడైనను ఏకాలమువాడైనను త్రిదోష సిద్ధాంతము ననుసరించి ఆయుర్వేదోపదిష్టములగు కాయచికిత్స, కౌమారభృత్యము, భూతవిద్య, ఊర్ధ్వాంగచికిత్స, శస్త్రచికిత్స,

విషచికిత్స, రసాయనచికిత్స, వాజీకరణచికిత్స అను అష్టాంగములను సంగ్రహముగను సమగ్రముగను ఆకాలమున సంపూర్ణ ప్రచారములోనుండిన హేమాద్రి, వృద్ధహారీతము, చర్పటతంత్రము, రుద్రతన్త్రము, సుశ్రుతసంహిత, చరకసంహిత, వాగ్భటము, వైద్యాలంకారము, వైద్యజీవనము, వంగసేన, బృందమాధవము, భావప్రకాశ, శివాగమము, శార్ఙ్ధరసంహింత, రసామృతము, విదేహగ్రంథము, వృద్ధవాగ్భటము, చక్రదత్త, శీరసింహావలోకము, యోగరత్నసముచ్చయము, ఖేడసంహిత, రసరాజలక్ష్మి, యోగతరంగిణి, గదనిగ్రహము, రసార్ణవము, రసేంద్రచిన్తామణి, మంథానభైరవము, రససింధు, ధన్వన్తరి, రత్నప్రదీపము, కాశ్యపసంహింత, యోగశతకము, వైద్యవిలాసము, బౌద్ధసర్వస్వము, శంకరభాష్యము, చికిత్సాసారము, యోగసారము, యోగరత్నావళి, యోగగ్రంథము, సారసంగ్రహము, రసరత్నప్రదీపము, రసరత్న సముచ్చయము, భట్టారక హరిశ్చంద్రగ్రంథము, భోజగ్రంథము, చంద్రసేన, కృష్ణాత్రేయ తన్త్రము, అశ్వినీతన్త్రము మొదలగు గ్రంథములలోనుండు విషయములను సంగ్రహించి శాస్త్ర సంప్రదాయ స్వానుభవ విధానములతోడ చికిత్సలను వివరించెను. త్రిదోషసిద్ధాన్తప్రకారము వ్యాధి నిర్ణయము, చికిత్సాక్రమము, ఔషధయోగము లనేకములొక్కచోటను కలిగియుండి చికిత్సాసౌకర్యమునకు దోడ్పడున దీయోగరత్నాకర మొక్కటియేయని చెప్పవచ్చును. అందుచేతనే సర్వప్రాంతములవారును ఈగ్రంథము నాచరణమునందుంచుకొనియున్నారు.

ఆంధ్రదేశమున ఈగ్రంథమునకుగల ప్రాశస్త్యము.

మనఆంధ్రదేశమున కొంతకాలముక్రిందట ముద్రితమైన బసవరాజీయము, చింతామణి మొదలగు గ్రంథములలో ఆయుర్వేదమునకు పునాదియైన త్రిదోషసిద్ధాంతమే చక్కగ వివరింపబడలేదు. మరియు మూలమునందును టీకలయందును తప్పుపాఠములును సంప్రదాయ విరుద్ధములగు అర్థములును కలిగియున్నవి. చరకసంహిత అష్టాంగహృదయము ఆంధ్రభాషయందు టీకలతోడ ముద్రింపబడియుండినను ఆంధ్రదేశమున అలవాటుగ నుపయోగించునట్టి రసౌషధము లొక్కటియైనను వానియందు లేవు. భావప్రకాశమునుమాత్రము మామిత్రులు ఆయుర్వేదాచార్య ముక్కామల వెంకటశాస్త్రిగారు ఆంధ్రీకరించి ముద్రించి ఆంధ్రలోకమున కుపకరించిరి. కాని భావప్రకాశమునందు ద్రవ్యగుణము మొదలగునవి విపులముగనున్నను చికిత్సా భాగము కేవలము సంగ్రహముగనున్నది. ఈ గ్రంథమునం దటులగాక త్రిదోషసిద్ధాంతము నేమాత్రము విడువక కాలానుగుణ్యమైన మార్పులతో చికిత్సకు వలయు సమస్త విషయములును సంపూర్ణముగను, దృష్టప్రత్యయ యోగములగు ఔషధయోగము లనేకములును వివరింపబడియున్నవి. అందుచేతనే పాశ్చాత్య వ్యామోహాంధకారము వ్యాపించిన దినములలోకూడ ఈగ్రంథమునందలి సంప్రదాయములు పూర్తిగ నశించక కొన్నిచోటులనైన నిలచియున్నవి. ఈగ్రంథమునే మైసూరులో మొట్టమొదట ఆయుర్వేద కలాశాలను స్థాపించినపుడు పాఠ్యగ్రంథముగ నిర్ణయించియుండిరని కీ॥ శే॥ శ్రీమాన్ శామయ్యంగారు చెప్పుచుండిరి. మరియు చెన్నపుర్యాయుర్వేద కలాశాలను పండిత గోపాలాచార్యులువారు స్థాపించకపూర్వము ఆంధ్రకర్ణాటకాది దేశములలో యీగ్రంథమే పఠనపాఠనాది క్రమమునందున్నటుల ఈగ్రంథములోని శ్లోకములను అనేకమంది వైద్యులు చదువుచున్నందున ఆయుర్వేద ప్రచారకార్యపర్యటనమున తమకు తెలియుచున్నదని భిషగ్రత్న డాక్టర్ ఆచంట లక్ష్మీపతి బి. యే. యం, బి. సి. యం. గారు వ్రాసియున్నారు.

ఆంధ్రీకరణమునకు కారణము.

ఇట్లుపయోగమైన ఈగ్రంథమునకు ఇదివరలో మళయాళమునను, హిందీభాషలోను మాత్రమే టీకలు వ్రాయబడియున్నటుల తెలియుచున్నది. మన ఆంధ్రదేశవైద్యులకును దీనియందు సంపూర్ణాదరము కలదు. శాస్త్రానుభవజ్ఞానములుకలిగి వైద్యవృత్తియందుండువారికి తగిన విరామముండుట అసంభవము. కనుకనే ఆంధ్రసోదరులీ కార్యమునకింతవరకెవరును పూనుకొనలేదు. నేనును నిర్బంధమైన ఉద్యోగములో నుండినవాడనేకాని దైవికముగ ౧ సంవత్సరములుగ విశ్రాంతి కలిగియుంటచే కొందరు వైద్యులును, వైద్యాభిమానులగు మిత్రులును వైద్యవిద్యార్థులును నన్నీగ్రంథమును ఆంధ్రీకరించి ముద్రింపించవలయునని ప్రోత్సహించుటచే సంస్కృతభాషను వైద్యశాస్త్ర సంప్రదాయములను తెలియనివారుకూడ ఈగ్రంథమునుపఠించి ఇందలి అమూల్యమైన విషయములను గ్రహించుటకు సులభముగ నుండునని ప్రస్తుతము ముద్రితములైయుండు కొన్నిప్రతులను ఈగ్రంథమునందు కొన్నిభాగములుమాత్రముగల వ్రాతప్రతులను సంపాదించి యథామతి సంస్కరించి సంకీర్ణమైన విషయములను ప్రకరణానుగుణముగజేర్చి సంప్రదాయానుసారము సుబోధమగునటుల 'అమృతకర'యను ఆంధ్రతాత్పర్యమునువ్రాసి ముద్రింపించినాడను.

గ్రంథస్థ విషయ సంగ్రహము.

ఈగ్రంథముయొక్క పూర్వఖండమున ఆయుర్వేదము పురుషార్థ సాధనమగుట, దానిమహిమ, వైద్యప్రశంస, స్వాస్థ్యరక్షణము, దీర్ఘాయురల్పాయుర్లక్షణములు, కాలజ్ఞానము, కర్మజానివ్యాధి త్రైవిధ్యము, దోషాదివిజ్ఞానము, పంచలక్షణ నిదానాష్టస్థానపరీక్షలు, దినచర్య, రాత్రిచర్య, శబ్దపరిభాష, మానపరిభాష, ధాన్యఫలకందశాక మాంసమత్స్యాది గుణములు, సిద్ధాన్నపాకాద్యాహార విశేషములు, జల క్షీర తక్రాది సమస్తద్రవద్రవ్యవిజ్ఞానము. మధు గుడ శర్కరాదిగుణములు, త్రికటు త్రిఫలాది సమస్తవస్తు గుణములు, గుడూచీసత్వ, పుటపాక, స్వరస, కల్క, క్వాథ చూర్ణ, వటక, లేహ్య, స్నేహపాక, తైలమూర్ఛా, లాక్షారసాసవారిష్టాది ఔషధకల్పనలును, ధాతూపధాతు రసోపరస విషోపవిషసర్వ రత్నాది శోధన మారణ విశిష్టానుపానములు, సత్త్వపాతన, క్షారకల్పనలు, అభావప్రతినిధి, ద్రవ్యములు, ఆహారపరిణామము, వమన, విరేచన, నస్య, కర్ణపూరణ, రక్తస్రావ, వస్తివిధ్యాది శరీర శోధనములు, మధ్యమఖండమున జ్వరము, అతీసారము, గ్రహణి, అర్శస్సు, అజీర్ణము, విషూచిక, అలసకము, దండకాలసకము, విలంబిక, కృమి, పాండు, కామలా, హలీమక, రక్తపిత్త, రాజయక్ష్మ, ఉరఃక్షత, కాస, హిక్కా, శ్వాస, స్వరభేదారోచక, ఛర్ది, తృష్ణా, మూర్ఛా, పానాత్యయ, దాహ, ఉన్మాద, అపస్మార, వాతవ్యాధి, వాతరక్త, ఊరుస్తంభ, ఆమవాత, శూల, పరిణామశూల, ఉదావర్త, ఆనాహ, గుల్మ, హృద్రోగ, మూత్రకృచ్ఛ్ర, మూత్రాఘాత, అశ్మరీ, ప్రమేహ, మధుమేహ, ప్రమేహపిటికా, మేదోదోష, ఉదర. శోథ, వృద్ధి. గలగండ, గండమాలా, అపచీ, గ్రంథి, అర్బుద, శ్లీపద, విద్రధి, వ్రణశోథ, భగ్నవ్రణ, నాడీవ్రణ, స్నాయుకవ్రణ, భగందర, ఉపదంశ, శూకదోష, కుష్ఠ, శీతపిత్త, ఉదర్ద, ఉత్కోఠామ్లపిత్త, విసర్ప, విస్ఫోట, మసూరికా, క్షుద్రరోగ, ముఖరోగ, కర్ణరోగ, నాసారోగ, నేత్రరోగ, శిరోరోగ, స్త్రీరోగ, బాలరోగ, విషదోష అను వ్యాధులయొక్క నిదానలక్షణచికిత్సలును, ఉత్తరఖండమున రసాయనవాజీకరణములును చక్కగవివరింపబడినవి.

గ్రంథకర్తచే రసవత్తరములుగ వర్ణింపబడిన వానిలో నుదాహరణకు కొన్నివిషయములు.

శ్లో॥ యద్రోగిణః కరం స్పృష్ట్వా స్వకరం క్షాళయేద్యది రోగాస్తస్య వినశ్యన్తి పంకః ప్రక్షాళనాద్యథా॥ అనగా రోగియొక్క నాడిమొదలగు స్థానములను పరీక్షచేసి వైద్యుడు చేయికడుగుకొనిన యెడల రోగియొక్క రోగములు ప్రక్షాళనముచే బురదవిడచిపోవునటుల నశించును అనియర్థము. లోకమున కొందరు తనను తాకినంతమాత్రమున చేయి కడుగుకొననలయునా? అని యాపనిని అమంగళముగ భావించువారునుకలరు. వారిని పైవిధముగ ఒప్పించుటకును, శుచికొఱకును యిట్లు చెప్పబడినది. మఱియు తక్రగుణమును చెప్పుసందర్భమున:—

శ్లో॥ కైలాసేయది తక్రమస్తి గిరిశః కిం నీలకంఠోభవేత్।
వైకుంఠేయది కృష్ణతామనుభవే దద్యాపి కిం కేశవః।
ఇన్ద్రోదుర్భగతాం క్షయం ద్విజపతి ర్లంబోదరత్వంగణః।
కుష్ఠిత్వంచకుబేరకో దహనతామగ్నిశ్చ కిం విందతి?

అని కైలాసమున ఈశ్వరునికి, వైకుంఠమున విష్ణువునకు, స్వర్గమున ఇంద్రునికి, ఆకసమున చంద్రునికి, వినాయకునికి, కుబేరునికి, అగ్నిదేవునికి తక్రము లభించియుండిన యెడల క్రమముగ కంఠమునందు నలుపు, నల్లని శరీరము, శరీరమున భగాకారముగ మచ్చలు, రాజయక్ష్మ, లంబోదరము, తామర, కాల్చుట అనువ్యాధులు కలిగియుండవుగదా? అన తక్రమునందుండు విషహరత్వాది గుణములు ఇటుల స్వారస్యముగ వర్ణింపబడినవి.

చారువిషయమున:—

శ్లో॥ సారం భోజనసారం. సారంగలోచనాధరత స్సారమ్
పిబఖలు వారం వారం నోచే న్మృధాభవతి సంసారః.

భోజనపదార్థములలో సారభూతమైనది, సారంగలోచనల అధరామృతముకంటెను సారభూతమైనది చారు. అట్టిచారును మాటిమాటికి త్రాగనివానిజన్మము వ్యర్థము అనివర్ణించెను. మఱియు ఈ శ్లోకమునకు కొందరు పైగుణములుగల చారును, సారంగలోచనాధరసారమును పానముచేయనివాని సంసారము వ్యర్థము అని అర్థమును చెప్పుదురు. మఱియు కృశరను:—

శ్లో॥ తండులై ర్మౌక్తికాకారైః కండితై ర్నచ ఖండితైః
చతుర్థభాగై ర్మాషస్య వైదళైః పరిమిశ్రితైః
యథోచితాంబుసంసిద్ధై స్సహింగులవణార్ద్రకైః
సస్నేహాకామినీ వేయం కృశరా శిశిరే హితా.

ముత్యములవంటి తెల్లని విరుగని బియ్యము, పొట్టులేని విరుగని తెల్లని మినపపప్పు మొదలగు వానిచే చేయబడిన కృశరను ఘృతమిశ్రమముచేసి శిశిర ఋతువున భుజించినయెడల తనయందు స్నేహముగల కామినివలె ఆ ఋతువున హితముగనుండునని వచించెను. ఇట్టు శిశిరఋతు చర్యాది విషయము శ్లేషగను, గంభీరముగను అనగా హేమంత శిశిరఋతువులయందు "శీతేఽగ్ర్యం వృష్టిఘర్మేఽల్పం, బలం మధ్యంతు శేషయోః" అను ప్రకారము హేమంత శిశిరఋతువులయందు ఉత్తమబలము కలిగియుండుట, చలికాలమగుటచే శరీరమునందు ఊష్మ వెలుపలికిపోక లోపలనే నిలచి జఠరాగ్ని వృద్ధిచేయుకాలముగనుండుట, "సేవేత కామతః కామం తృప్తో వాజీకృతాం హిమే" అని హేమంత శిశిరములయందు కామము కొలదిని స్త్రీ సౌఖ్యమును తృప్తిగ ననుభవింపవచ్చునని శాస్త్రమునందు చెప్పియుండుట ఈ కారణములవలన "సస్నేహా కామినీవేయం" అని తనయందు స్నేహరసానురాగములు గల కామినివలె హితముగ (భోగార్హముగ) నుండుననెను, ఈకృశర ఘృతమిశ్రమముకానిచో స్నేహరసాదులులేని స్త్రీ వలె హితముకాదు. ఈ యర్థమునంతయు ఒక శ్లోకమున సొంపుగచెప్పెను.

ఇకత్రిదోషచికిత్సయందు.

శ్లో॥ కఫందుర్జనవత్తీక్ష్ణై ర్వాతం స్నేహేన మిత్రవత్ ।
పిత్తం జామాతరమివ మధురై శ్శీతలై ర్జయేత్.

అనగా కఫప్రకోపమునందు దుర్జనుని శిక్షించువిధమున తీక్ష్ణద్రవ్యములచే చికిత్సించవలయును అటుగాక సౌమ్యద్రవ్యముల నుపయోగించినయెడల సామవాక్యయలచే దుర్జనునివలె కఫవ్యాధి ప్రకోపించును, వాతప్రకోపమునందు స్నేహముచే మిత్రులను స్వాధీనపఱచుకొనినటుల స్నేహ (తైలాది) ప్రయోగములనే చేయవలెను. అటుగాక రూక్షద్రవ్యప్రయోగములజేసినచో రూక్షముగను పరుషముగను మాటాడిన మిత్రులు శత్రువులగునట్లు వాతవ్యాధి ప్రకోపించును. పిత్తప్రకోపమున అల్లునివలె చల్లని, తియ్యని పదార్థములచే నుపచారముల జేయవలయును. అటుగాక కటువుగను, ఉష్ణముగను ఉండుద్రవ్యముల నుపయోగించినచో నల్లునివలె కోపమునొందును. సర్వజనమును త్రిదోషసిద్ధాంతమును సులభముగ గ్రహించుటకు తగినటుల చెప్పెను.

నేత్రరోగ చికిత్సలను వ్రణచికిత్సలను సంపూర్ణముగ వివరించుటచేత యీయన కాలమున శాలాక్యతంత్రము శస్త్రచికిత్సలు లుప్తములుకాలేదని స్పష్టమగుచున్నది. యీ గ్రంథకర్త నేత్రరోగచికిత్సలలో చెప్పబడిన భీమసేనీకర్పూరమునకు హిడింబీ, యనుపర్యాయపదమును కల్పించి సన్నిపాతప్రకరణమున కర్ణమూలశోధయందు "ప్రలేపోవా హిడింబీభిః" అని కర్ణమూలశోధకు భీమసేనీ కర్పూరము పట్టువేయమని చెప్పెను. ఇయ్యది నూతనప్రయోగము. ఇటుల నెన్నియోగలవు.

మూలమున ప్రమాదముచే తప్పుపడినపాఠములు సవరణచేయబడిన విధము.

క్షయప్రకరణమునందలి లక్ష్మీవిలాస రసయోగమున "తత్కల్కా యాపోదర మధ్యగామి యత్నాత్కృతం తార్క్ష్యపుటేన పక్వమ్" అని ముద్రితమగు యోగరత్నాకరము, అచ్చుపడిన చింతామణి మొదలగు గ్రంథములయందున్నది:

"తత్కల్కా యూషోదర మధ్యగామి" అనుదానికి అర్థములేదు. తాళపత్ర లిఖితమగు ఒక చిన్తామణి యను గ్రన్థమున మాత్రము

తత్కాచ కుంభోదర మధ్యగామి యత్నాత్కృతం తార్క్ష్యపుటేన పక్వం.

అని సరియైన పాఠముచిక్కినది. యీగ్రన్థమునందును అట్లు పాఠమును సవరించితిని.

జ్వరప్రకరణమున:—

సన్నిపాత భైరవమునకు మోతాదును చెప్పుటలో, "శాణార్ధార్ధం సన్నిపాతస్యనూనమ్". అని అచ్చుబడిన గ్రంథములయందుండుటచే శాణము అనగా 1/4 తులము. దానిలో నాల్గవవంతు ఒక అణా యెత్తు. అనగా ఆఱుగురిగింజల యెత్తగును. అంత మోతాదునెవ్వరును సేవించరు. సేవించిన అపాయము కూడ తటస్థించును. కాబట్టి "గుంజార్ధార్ధం సన్నిపాతస్య నూనమ్" అని సవరణచేసితిని. ఒక గురిగింజలో నాల్గవవంతుమాత్రము పాలలోచాదించి యిప్పించెదరు. ఈయౌషధమునందు నాభియొక్కభాగము అధికముగానుండుటచే నంత మోతాదు నుపయోగించరాదు. ఎక్కువ మోతాదునిచ్చినను, ఎక్కువ సారులు ఉపయోగించినను గుండెనణచి చెడుపుచేయును. అందువలననే గ్రంథకర్త ఈయౌషధసేవనానంతరము శీతలోపచారములను క్షీరపానము నొనర్పవలయునని చెప్పియున్నాడు. కాబట్టి అంత మోతాదు నుపయోగించవలసినట్లు గ్రంథకర్త చెప్పియుండడు. కాని పాఠముమారియుండవచ్చును.

ఉరఃక్షతచికిత్సయందు. శ్వదంష్ట్రాదిఘృత యోగమున కడపటి అర్ధశ్లోకమున "ధనుస్తంభాద్యై భారాధ్వక్షీణానాం బలమాంసదః" అనియున్నది, ఈపాఠము శుద్ధమైనదికాదు, ఈయోగము చరకసంహితయందున్నది. దానినిబట్టి, "ధనుస్త్రీమద్యభారాధ్వక్షీణానాం బలమాంసదః" అని సరిచేయబడినది.

వాతవ్యాధిప్రకరణమునందు గృధ్రసీవాతమును హరించుటకై "విధ్యేచ్ఛిరాం మేఢ్రవస్తే రథస్తాచ్చతురంగులే, యదినోపశమం గచ్ఛేద్దహేత్పాదకనిష్ఠికాం" అనియున్నది. దీనిప్రకారము సిరావ్యధనము చేయదగినచోటు నిర్ణయమగుటలేదు. ఈపాఠము అశుద్ధముగను అశ్లీలముగను నున్నది. బృందమాధవమునను అష్టాంగహృదయమునను 'విధ్యేచ్ఛిరామింద్రవస్తే రథస్తాచ్చతురంగులే' అను సరియైనపాఠము గలదు. దీనివలన ఇంద్రవస్తిమర్మకు నాలుగంగుళముల క్రిందిభాగమున సిరావ్యధనము చేయవలెనని స్పష్టమగుచున్నది. కనుక "ఇంద్రవస్తేరధస్తాత్" అని సవరణచేయబడెను:

అమ్లపిత్తచికిత్సయందు, నారికేళపాకమున 'కుడవమిత మిహస్యాన్నారికేలం సుపిష్టం, పలపరిమితసర్పిః పాచితంతుల్యఖండం, నిజపయసి తదేతత్ప్రస్థమాత్రేవిపక్వం, కుడవమథసుశీతే శాణమాత్రం క్షిపేచ్చ" అనియున్నది. యీయోగమునందు, కడపాదమున "కుడవమథసుశీతే"అను చోటకుడవశబ్దము వ్యర్థము. అచట "విపక్వం గుడవదథ సుశీతే శాణమాత్రం క్షిపేచ్చ" అని సరియైనపాఠము వ్రాతప్రతులయందుగలదు. .అనగా.యీపాకమును బెల్లపుపాకమువలె చేసియని యర్థము, కాననియ్యది పైవిధముగ సవరింపబడినది.

కుష్ఠచికిత్స—శశిలేఖావటీయోగమున:—

శుద్ధసూతం సమంగంధం తుల్యం చ మృతతామ్రకం
మర్దితం బాకుచీక్వాథైర్దినైకం వటకీకృతం
నిష్కమాత్రాం సదాఖాదేత్ శ్విత్రఘ్నీం శశిలేఖికాం
బాకుచీతైలకర్షైకం సక్షౌద్రమనుపాయయేత్॥

ఈ శశిలేఖావటిని నిష్కమాత్రము సేవించవలెనని మూలమునందున్నది. ఇందు తామ్రభస్మము ఒక్కొక్క మాత్రలో మూడవవంతున్నది. నిష్కమనగా నాలుగు మాషములు అనగా ముప్పదిరెండు గురిగింజలయెత్తు ఈమోతాదును సేవించరాదు.

తామ్రభస్మముయొక్క మోతాదు:—

అష్టమాంశాద్రక్తికాయా రక్తికార్ధమితం పరం
మృతం తామ్రం ప్రయుంజీత బలకాలాద్యపేక్షయా.

తామ్రభస్మమును గురిగింజలో యెనిమిదవవంతు మొదలు అర్ధగురిగింజయెత్తువరకును బలకాలాదులనెరింగి ప్రయోగించవలయును అని రసతంత్రములందు చెప్పబడియున్నది. కాబట్టి "నిష్కమాత్రాం" అను పాఠము ప్రమాదముగ పడియుండును. "ముద్గమాత్రాం" అని కొన్ని వ్రాతప్రతులయందున్నది. ముద్గమాత్రము అనగా ముప్పాతిక గురగింజయెత్తుగల మాత్రఅగును. అందు మూడవవంతు తామ్రభస్మము ఉన్నను 1/4 గురిగింజయెత్తుమాత్రము ఒకమాత్రలోనుండును. ఇది క్రమమైనపాఠము అందుచే "ముద్గమాత్రాం" అని సవరణచేయబడినది.

నాసారోగచికిత్సయందు "నాసాశోషే క్షీరసర్పిః ప్రధానం తైలంసిద్ధంచాణుకల్కేననస్యం, సర్పిష్పానం భోజనంలాంగలైశ్చ, స్నేహస్వేదైః స్నైహికశ్చాత్రధూమః" అనియున్నది. ఇచట లాంగలశబ్దము నిరర్థకము. ఉపయోగించినచో అపాయజనకము, "భోజనం జాంగలైశ్చ" అను పాఠము బృందమాధవములోనున్నది కాన అటుల సవరించడమైనది.

గ్రంథిచికిత్సయందు "అమర్మజాతం శమమప్రయాతం అపక్వమేవాపహరేద్విచార్య, దేహస్థితేవాససి సిద్ధకర్మా సద్యఃక్షతోక్తంచ విధిం విదధ్యాత్" అనుపాఠము ముద్రితమైనగ్రంథములయందు గన్పట్టుచున్నది. యీ పాఠము సరియైనది కాదు. దీనికి కొందరు "దేహస్థితే వాససిసిద్ధకర్మా" అనియున్నందున రక్తస్రావము నిలువనిసమయమున తన శరీరముపైనున్న గుడ్డను చుట్టవలయునని అర్థమును హిందీటీకలలో వ్రాసిరి. గుడ్డలనుచుట్టినరక్తము నిలువదు మనకు కొంతకాలముగ శస్త్రచికిత్సాది ఆయుర్వేదాంగములు ప్రచారములోలేని కారణమే ఈయనర్థములకు అవకాశమిచ్చినది. "అమర్మజాతం శమమప్రయాతమపక్వమేవాపహరేద్విదార్య సద్యఃక్షతోక్తంచవిధింవిదధ్యాత్" .... దహేత్స్థితే వాసృజిసిద్ధకర్మా" అనిసుశ్రుత సంహితయందున్నది. అనగా:—

మర్మలయందు జనించక లేపాదులచే శమించకనుండు గ్రంథిని పక్వమగువరకు ఉపేక్షించక అపక్వ గ్రంథినే శస్త్రముచే చీల్చినటుల ఛేదించి తీసివేయవలయును. అట్లు చేసినపుడు రక్తస్రావము నిలుచుటకై గాయమునకుచేయు చికిత్సలను చేయవలెను. అట్లుచేసినను రక్తముస్రవించుచుండెనేని రక్షచేయవలయును. దానిచే రక్తనాళములకొనలుమూసికొని రక్తముకారుట నిలిచిపోవును. కావున పై విధముగ సవరణచేయబడెను. ముద్రణాదిసమయములందు రససంస్కారములు మొదలగు ఉత్తమములైన విషయలు తంత్రాంతరములనుండి గ్రహించి వ్రాయబడినవి.

ఇటుల అనేకపాఠములు సవరింపబడినవి వానినెల్ల పాఠకులే గ్రహించగలరు.

స్త్రీలు— శస్త్రచికిత్సలు— ప్రసూతితంత్రము.

శ్లో॥ యాభిస్సంకటకాలేబహ్వోవ్యానార్యః ప్రసావితాస్సమ్యక్
లబ్ధంయశస్తాసునార్యః కుర్యురిమాంక్రియామ్
గర్భేజీవతిమాఢంతు గర్భంయత్నేన నిర్హరేత్
హస్తేన సర్పిషాక్తేన యోనేరన్తర్గతేనసా
మృతేతుగర్భేగర్భిణ్యా యోనా శస్త్రంప్రవేశయేత్
శస్త్రశాస్త్రార్థవిదుషీ లఘుహస్తాభయోజ్ఝితా
సచేతనంతుశస్త్రేణ నకథంచన దారయేత్
సదార్యమాణోజననీమాత్మానంచాపిమారయేత్॥

అనుటనుబట్టి యీయనకాలమునందు శస్త్రచికిత్స ప్రసూతి తంత్రము మంచి ప్రచారమునందుండినటులను "శస్త్రశాస్త్రార్థ విదుషీ" యని చెప్పుటచేత ఆకాలమున శస్త్రచికిత్సలను ప్రసూతి తంత్రమును స్త్రీలకు చక్కగా బోధించుచున్నటులను ఆపత్సమయములందును స్త్రీలకు స్త్రీలే ప్రసవముల చేయుచున్నటులను తెలియుచున్నది.

అగదతంత్రమున అమోఘములగు ఔషధచికిత్సలేగాక మణిమంత్రౌషధములనుకూడ వివరించియున్నాడు. ఈగ్రంథమునందు పూర్వఖండములోనున్న గారుడమంత్రము మొదలగునవి విషవైద్యప్రకరణమునందుండుట యుక్తమని విషప్రకరణమున చేర్చబడెను.

ఈగ్రంథము ప్రారంభమునందుండు విషయములనుబట్టి పరిభాషాదులవరకును పూర్వఖండమనియు, జ్వరాదిసమస్తరోగ నిదాన చికిత్సలుగలభాగమునకు మధ్యమఖండమనియు, రసాయనవాజీకరణ చికిత్సలుగలది గ్రంథముననే ఉత్తరఖండముగ చెప్పబడినందున ఆభాగమును ఉత్తరఖండమనియు విభాగము చేయబడెను

ఈగ్రంథమునందుగల మహారాష్ట్రాది దేశీయమూలికలను వాని చిత్రపటములను, గుణములను ప్రత్యేకముగ వ్రాయదలచినాడను. కాని కొన్ని ఇంకను నాకు చేరనందునను ఇప్పటికే ఈగ్రంథమును పాఠకులకు అందిచ్చుటలో ఆలస్యమైనందునను, ద్వితీయ సంపుటమునందు ప్రత్యేకముగ వానినిగురించిన వివరములను ముద్రింపించి పంపగలను.

ఈగ్రంథమునకు శ్రీ భిషగ్రత్న డాక్టర్ ఆచంట లక్ష్మీపతి బి. యె. యం. బి. సి. యం. గారు విపులమైన పీఠికను దయతో వ్రాయుచున్నారు. అయ్యది నాకందినవెంటనే ముద్రించి గ్రాహకులకందరకొక్కొక కాపీని ఉచితముగ పంపగలను.

కృతజ్ఞత:—

ఈగ్రంథవిషయమున అనేకవిధముల తోడ్పడిన పండితప్రకాండులకును వదాన్యులకును ప్రత్యేకముగ నాకృతజ్ఞతను దెలుపుకొనుచున్నాడను.

5—5—39.
నెల్లూరు.

ఇట్లు బుధజనవిధేయుడు.
యేటూరు శ్రీనివాసాచార్యులు.

OPINIONS.

We are very much pleased to visit the dispensary conducted by Ayurveda Bhushana Yetur Srinivasa Charyulu Garu at Nellore. He has earned very good reputation as a practitioner and his publication of "Yogaratnakara" in Telugu is a valuable addition to the existing medical literature of the Andhra country. We wish him all success.

(Sd.) **A. Lakshmipathi**, B. A., M. B. C. M., *Bhishagrathna*,
President, Andhra Rashtra Ayurveda Vidya Peetha, Madras.
(Sd.) **Pandit Siva Sarma**, M. A. *Ayurveda Acharya*,
President, All India Ayurveda Mahamandali Vidya Peetha, Lahore.
(Sd.) **M. K. Mukherji Kaviraj**,
Editor, "Ayurveda" Journal, Calcutta.
(Sd.) **N. S. Paranjpe**, *Tapaswi Baba, Doctor, Poona.*

23—2—39.

I have had several opprotunities of appreciating the work of Ayurveda Bhushana Yetur Srinivasa Charyulu Garu in this Town. I am glad to state that he made his mark in the field of Indian Medicine early in his career. I have often visited his Ayurvedic dispensary and Indiah Medical Stores, which bear testimony to his reputation as a Doctor. He has by his recent publication, "Yoga Ratnakara" made a valuable contribution to the knowledge of Indian medicine.

(Sd.) **A. S KRISHNA RAO.**
24—6—1939.

Sreeman Ayurveda Bhushana Pandit Yetur Sreenivasacharyulu Garu has very kindly sent me his book "Yogaratnakaram" which he has recently published. On perusal I find that he has taken great pains to arrange in proper order the various prescriptions which are found in Sanskrit books on Ayurveda. He has also explained at length the reasons for several prescriptions in Ayurvedic science.

This book supplies a great want which was felt by Ayurvedic Medical practitioners in the Andhra country. He deserves to be congratulated on the splendid book which he has written and I am sure posterity will remember him for the good work he has done by publishing this book.

(Sd.) **M. HUMAYUN.**
Collector, Nellore.
24—6—1939.

అకారాది విషయ సూచిక.

విషయము. పుట. విషయము. పుట.

అ

అక్న్యధిత తక్రిగుణాః (కాచనిమజ్జగ) ౧౬౬
అగస్తిసారః ౧౩౬
అఙ్గారికా ౧౪౦
అచికిత్స్యాః ౪
అజీర్ణహేతవః ౮౬
అఞ్జనమ్, గుణాః ౨౮౩
అఞ్జనవిధిః ౪౫
అటనాదిగుణాః (సంచారము) ౮౬
అతిశ్వేతశర్కరా ౧౮౯
అనిరూహ్యాః ౩౧౧
అనులేపః (మైపూత) ౫౩
అనువాసనవస్తి ౩౧౨
అనువాసన సమ్యగ్యోగ లక్షణమ్ ,,
అనువాస్యా అననువాస్యాశ్చ ,,
అనూపజాతి లక్షణమ్ ౧౨౩
అన్నవిపాచన క్రియా ౨౯౮
అపక్వదుగ్ధగుణాః (పచ్చిపాలు) ౧౫౭
అపక్వ స్వర్ణమాక్షికదోషాః ౨౩౦
అభావప్రతినిధివర్గః ౨౯౦
అభ్యఙ్గాదివిధిః ౪౭
అభ్రకమ్, తస్యశోధనమ్ ౨౬౩
,, మారణమ్ ౨౬౪
అభ్రకభస్మగుణాః ౨౬౮
అభ్రకభస్మనోఽమృతీకరణం ౨౬౬
అభ్రకసత్త్వం ౨౮౩
,, గుణాః ౨౮౪
,, ధృతిః ,,
అభ్రకసేవనే వర్జనీయాని ౨౬౯
అభ్రకానుపానాని ౨౬౮
అమ్లపంచకమ్ ౧౭౫
అరిష్టలక్షణమ్ ౨౮
అర్కాః (జిల్లేడు) ౨౭౩
అవలేహః ౧౯౭
అశుద్ధతాలకదోషాః ౨౬౦
అశుద్ధమనశ్శిలాదోషాః ౨౬౨
అశుద్ధశిలాజతుదోషాః ౨౩౬
అశుద్ధహిఙ్గులదోషాః ౨౫౯
అశుద్ధాపక్వ స్వర్ణభస్మదోషాః ౨౦౯
అష్టగుణమణ్డః ౧౩౩
అష్టస్థానపరీక్షా ౮
అహిఫేనమ్ ౨౭౬

ఆ

ఆకృతిపరీక్షా ౨౩
ఆజం క్షీరం (మేకపాలు) ౧౫౫
ఆజమ్ (మేక) ఘృతం ౧౬౯
ఆతపాదీనాం గుణాః ౮౭
ఆయుఃపరీక్షా ౨౬
ఆరోగ్యలక్షణమ్ ౨౮
ఆర్ద్రకమ్ (అల్లము) ౧౪౮
ఆలస్యమ్ ౩౧౫
ఆవికమ్ క్షీరం (గొఱ్ఱెపాలు) ౧౫౬
ఆవికాఽజౌష్ట్రిశ్చ ఘృతం (గొఱ్ఱె,ఒంటె వీని నెయ్యి) ౧౬౯
ఆశ్వమ్ క్షీరం (గుఱ్ఱము పాలు) ౧౫౮
ఆసవారిష్టాదయః ౨౦౩

ఇ

ఇణ్డరీ (ఇడ్లి) ౧౪౨
ఇక్షుగుణాః (చెఱకు) ౧౮౬
ఇక్షుభేదాః ౧౮౮

ఉ

ఉల్లేఖః ౩౧౫
ఉత్తరవస్తిః ౩౧౩

విషయము.	పుట.
ఉదకపాకః తదాధిక్య పరిణామశ్చ (నీరు జీర్ణమగుకాలము. అధికముగ నీరు త్రాగుటచే కలుగుదోషములు)	౧౫౨
ఉదకమంద చరణమ్ (జలము నల్పముగా నుపయోగించుట)	౧౫౧
ఉద్వర్తనమ్ (నలుగు)	౫౦
ఉన్మత్తః (ఉమ్మెత్త)	౨౭౫
ఉపధాతవః	౨౦౯, ౨౨౮
ఉపచారః (విరేచనవిధౌ)	౩౦౫
ఉపవిషాణి	౨౭౩
ఉపవిషాణాం విశేషోపయోగః	౨౭౮
ఉషఃకాలేజలపానగుణాః	౬౧
ఉష్ణవారిగుణాః	౧౪౬
ఉష్ణీషోపానద్గుణాః (తలపాగ, చెప్పులు వీనిని ధరించుట)	౮౮
ఉష్ణోదక నిషేధః	౧౫౧
ఋ	
ఋతుచర్యా	౬౩
ఋతువిశేషేజలక్వాథనియమః	౧౫౦
ఏ	
ఏరణ్డతైలమ్	౧౮౧
ఏరణ్డ బీజశుద్ధిః	౨౭౬
ఐ	
ఐభమ్ క్షీరం (ఏనుగు పాలు)	౧౫౮
ఔ	
ఔషధస్యాయుష్మతి సాఫల్యమ్	౩
ఔష్ట్రంక్షీరం (ఒంటెపాలు)	౧౫౫
క	
కర్పూరశుద్ధిః	౨౭౯
కర్ణపూరణమ్	౩౦౮
కల్కః	౧౬౩
కాంతలోహగుణాః	౨౨౪
కాంతలక్షణమ్	౨౨౦
కాంస్యమ్. తస్యగుణాః	౨౩౨
కాలిఙ్గమానమ్	౧౦౧
కాసీసమ్	౨౮౦
కులుత్థయూషః (ఉలవకట్టు)	౧౩౫
కుసుమ్భతైలమ్ (కుసుమనూనె)	౧౮౨
కేషాజ్ఛిద్ద్రవ్యాణాంశోధనమ్	౨౭౭
క్లమః	౩౧౪
క్వథితదుగ్ధగుణాః (కాచినపాలు)	౧౫౭
క్వాథః	౧౬౪
ఖ	
ఖర్పరమ్	౨౮౨
గ	
గణ్డూషః	౪౪
గన్ధకః	౨౫౮
గన్ధకశోధనమ్ తస్యగుణాః	౨౫౭
గవ్యం క్షీరం (ఆవుపాలు)	౧౫౩
గార్దభమ్ క్షీరం (గాడిదపాలు)	౧౫౮
గుఞ్జా (గురిగింజ)	౨౭౪
గుడూచీ సత్త్వగుణాః	౧౬౦
గుడః	౧౮౭
గైరికమ్ తస్యశోధనం, గుణాశ్చ	౨౮౦
గౌరవమ్	౩౧౫
గారీపాషాణభేదా	౨౭౨
గారీపాషాణ శోధనమ్	౨౭౨
గ్రీష్మే హితాహితమాహ	౬౫
గ్లానిః	౩౧౫
ఘ	
ఘృతగుణాః	౧౯౭
చ	
చణకయూషః (శనగకట్టు)	౧౩౫
చతురూషణమ్	౧౭౩
చన్దనమ్	౧౬౦
చికిత్సాసాఫల్యమ్	౨

విషయము.	పుట.
చూర్ణకల్పనా	౧౯౭
ఛ	
ఛత్రదణ్డధారణగుణాః	౭౭
జ	
జలవర్గః	౧౪౮
జాఙ్గలమాంసగుణాః	౧౨౩
జిహ్వాపరీక్షా	౨౧
జిహ్వానిర్లేఖనమ్	౪౪
జీర్ణగుడగుణాః	౧౭౮
జృమ్భాలక్షణమ్	౩౧౪
జైపాల శోధనమ్ (నేపాళములు)	౨౮౬
జైపాలగుణాః	౨౮౭
ట	
టఙ్కణశోధనమ్	౨౭౨
త	
తక్రగుణాః	౧౬౪
తన్ద్రాలక్షణమ్	౩౧౪
తమాఖుగుణాః	౧౨౧
తామ్రమ్, తస్యశోధనం	౨౧౨
తామ్రమారణమ్	౨౧౩
తామ్రగుణాః	౨౧౫
తారమాక్షికశోధన మారణ గుణాశ్చ	౨౩౧
తాలకమ్, తస్యశోధనం	౨౬౦
తాలకమారణమ్	౨౬౧
తాలక సత్త్వమ్	౨౭౪
తుత్థమ్, గుణాశ్చ	౨౩౧ ౨౩౨
తైలమూర్ఛావిధిః	౧౯౯
తైలవర్గః	౧౭౧
త్రిపుతామ్రమ్	౨౧౩
త్రికటు-త్రిఫలా	౧౮౨
త్రిజాత చతుర్జాతే	౧౮౩
ద	
దధి	౧౬౧
దన్తధావన ప్రకారః	౪౧
దన్తధావనానర్హాః	౪౩
దశమూలమ్	౧౮౩
దినచర్యా	౪౦
దివాస్వాపప్రతిషేధః (పగలు నిద్రించరాదు)	౭౪
మూత్రపరీక్షా	౫
దృక్పరీక్షా	౨౨
దేశాః	౩౫
దేహశోధనాని	౨౯౭
దోషప్రకోపహేతవః, దోషత్రయకర్మాణి	౩౭
దోషత్రయ శమనహేతవః	౩౮
దోషప్రకోపకాలః	౩౬
ధ	
ధాతవః	౨౦౬
ధాత్వాదీనాంశోధన మారణగుణాః	౨౦౫
ధాన్యతైలమ్	౧౭౩
ధాన్యఫలకన్దశాకాది గుణాః	౧౦౨
ధాన్యాభ్రకమ్	౨౬౪
ధారోష్ణగుణాః	౧౫౭
ధూమతామ్బూలభక్షణ ప్రకారః	౬౭
న	
నవనీతమ్	౧౬౭
నవ పురాణ మధుగుణాః	౧౭౬
నస్యమ్	౩౦౬
నస్యవిధిః (దినచర్యాయాం)	౪౫
నాగమ్, తస్యశోధనమారణే	౨౧౮
నాగగుణాః	౨౧౯
నాడీపరీక్షా	౮
నారికేళోదకగుణాః	౧౫౩
నిద్రాగుణాః	౯౧
నిరూహవస్తి	౦౩౧

విషయము.	పుట.
నిరూహ్యాః	౩౧౦
నిరూహస్యసమ్యగ్యోగ హీనయోగ లక్షణే	౩౧౧
నిస్సారదుగ్ధదధిగుణాః (వెన్నతీసి కాచబడిన పాలయొక్క పెరుగు)	౧౬౨
నూతనఘృతగుణాః	౧౬౯
ప	
పఞ్చసారపానకం	౯౬
పఞ్చకోలమ్	౧౭౨
పఞ్చభృఙ్గమ్	౧౭౫
పఞ్చకల్కాని	౧౭౪
పఞ్చసుగన్ధిక గుణాః	౧౭౫
పఞ్చాఙ్గాని	,,
పయఃఫేనగుణాః	౧౫౪
పర్పటాః (అప్పడములు)	౧౩౭
పథ్యాపథ్యాని (విరేచనవిధౌ)	౩౦౫
పథ్యాపథ్యాని (వస్తివిధౌ)	౩౧౩
పాదచతుష్టయమ్	౫
పానకాని	౧౪౩
పాయసమ్	౧౩౯
పారదః	౨౩౬
పారదస్య అష్టాసంస్కారాః	౨౪౧
,, స్వేదనమ్	,,
,, మర్దనమ్	౨౪౨
,, మూర్ఛనమ్	,,
,, ఉత్థాపనమ్	,,
,, ఊర్ధ్వపాతనమ్	౨౪౩
,, అధఃపాతనమ్	,,
,, తిర్యక్పాతనం	,,
,, బోధనమ్	౨౪౪
,, నియామనమ్	,,
,, దీపనమ్	,,
పిప్పలీశుద్ధిః	౨౭౯
పిష్టభక్ష్యాణి (చక్కెరఅరిశెలు మొదలగునవి)	౧౪౨
పుటపాక కల్పనా	౧౯౨
పురాణ ఘృతమ్	౧౮౦
పుష్పాభరణాది ధారణగుణాః	౫౪
పూరికా	౧౪౧
పృథుకాదయః (అటుకులు మొదలగునవి)	౧౪౮
పేయా	౧౩౨
పోలికా	౧౩౯
ఫాణితమ్	౧౮౭
ఫాణ్టకల్పనా	౧౯౬
భ	
భఙ్గా	౨౭౮
భరిత్థమ్	౧౪౬
భిషజోనియమాః	౪
భూనాగసత్త్వమయూరపక్ష సత్త్వగుణాః	౨౮౫
భోజనకాలః	౫౮
భోజనక్రమః	౫౯
భోజనాదిపాత్రమ్	౫౭
భోజనోత్తరం చంక్రమణగుణాః	౮౧
మకుష్ఠయూషః	౧౩౫
మణ్డః	౧౩౨
మణ్డూరకరణమ్	౨౨౮
మత్స్యాదిజలజన్తుగుణాః	౧౨౮
మధురత్రికమ్	౧౭౬
మధురవర్గః	౧౮౩
మధుసామాన్యగుణాః (గ్రన్థాన్తరే)	౧౮౫
మధుపాకవిధిః (తేనెను కాచుట)	౧౮౬
మధ్యమపఞ్చమూలమ్	౧౭౪
మనశ్శిలాశోధనమ్	౨౬౨
మనశ్శిలాగుణాః	,,
మస్త్వాదిదధిగుణాః	౧౬౨
మరీచశుద్ధిః	౨౭౯
మలపరీక్షా	౧

విషయము. పుట.

మసూరయూషః (చిరుశనగలకట్టు) ౧౩౬
మస్తుగుణాః (పెరుగుశేట) ౧౬౩
మహాపఞ్చమూలమ్ ౧౭౪
మాంసగుణాః ౧౨౨
మాగధంమానమ్ ౯౯
మాత్రాలక్షణమ్ ౩౦౭
మానపరిభాషా ౯౭
మానుషం క్షీరమ్ (చనుబాలు) ౧౫౫
మాషతణ్డుల కృశరా ౧౩౭
మాహిషం క్షీరం ౧౫౪
మాహిషమ్ఘృతమ్ ౧౬౭
మిత్రపఞ్చకమ్ ౨౨౪
ముఖప్రక్షాలనమ్ ౪౫
ముద్గతణ్డుల కృశరా (పులగము) ౧౩౭
ముద్గయూషః (పెసరకట్టు) ౧౩౪
ముద్గామలక యూషః ౧౩౫
మూత్రపరీక్షా ౧౫
మూత్రాష్టకమ్ ౧౭౦
మృతతాలకగుణాః ౨౬౨
మేఘనాదరేచనరసః ౩౦౪
మైథునమ్ ౭౩
యవాగూ (గంజి) ౧౩౨
యశదమ్ ౨౧౮
యక్షకర్దమ గుణాః ౧౭౭
యూషాః (కట్టు) ౧౩౪
రక్తస్రావవిధిః ౩౦౭
రక్తస్రావార్హారోగాః ,,
రక్తస్రావక్రమః ౩౦౯
రసబన్ధనమ్ ౨౪౭
రసమారణమ్ ౨౪౯
రససిన్దూరః ౨౫౦
విశిష్టానుపాని ౨౫౪
రసస్యముఖకరణమ్ ౨౪౮
రసస్యసాధారణశోధనమ్ ౨౩౯
రసేన్ద్రస్యపథ్యాపథ్యాని ౨౫౬

విషయము. పుట.

రసాలా వా శిఖరిణీ ౧౪౬
రాగఖాణ్డవః ౧౪౫
రాజనిఘణ్టౌ కేసరనామగుణాః ౧౭౯
రాజికాతైలమ్ ౧౮౨
రాత్రిచర్యా ౭౩
రాత్రిసేవితోష్ణోదకగుణాః ౧౫౧
రాయపురిశర్కరా ౧౪౯
రీతికా ౨౩౩
రీతికాగుణాః ౨౩౩
,, శోధనమ్ ,,
రీతికాంస్యయోశ్శోధనమారణే ,,
రేచనాషధాని ౩౦౨
రోగిపరీక్షా ౪
రోగ విశేషేఘృతనిషేధః ౧౮౦
రౌప్యమ్ ౨౧౦
,, శోధనమ్ ,,
,, మారణమ్ ,,
రౌప్యభస్మగుణాః ౨౧౧
లఘుపఞ్చమూలమ్ ౧౭౪
లవణత్రియమ్ ౧౭౮
లవణపఞ్చకమ్ ,,
లవణషట్కమ్ ౧౭౭
లాఙ్గలీ ౨౭౪
లాక్షారసవిధిః ౨౦౩
లోహమ్ ౨౨౦
లోహశోధనమ్ ,,
లోహమారణమ్ ౨౨౧
,, నిరుత్థానమ్ (సర్వలోహములకు) ౨౨౩
లోహానుపానాని ౨౨౫
వఙ్గమ్ ౨౧౫
వఙ్గశోధనమ్ ,,
వఙ్గమారణమ్ ౨౧౬
వఙ్గగుణాః ౨౧౮
వజ్రశోధనమ్ ౨౮౫
వజ్రమారణమ్ ౨౮౬

విషయము. పుట-

నటకాః (వడియాలు) ౧౪౦
నటకకల్పనా ౧౯౮
వమనమ్ ౨౯౭
వమనార్హాః ,,
వమనానర్హాః ,,
వమనవేగాః ౨౯౯
వమనౌషధాని ,,
వయోవిభాగః ౩౫
వరాటికా ౨౮౧
వర్ణభేదేన క్షీరగుణవిశేషః ౧౫౩
వర్ధమానపిప్పలీ ౧౯౩
వర్షాసుహితాహితమాహ ౯౬
వసన్తేహితాహితమాహ ౯౫
వస్తివిధిః ౩౧౦
వస్త్రధారణవిధిః ౫౩
వాతసేవన గుణాః ౮౨
వాన్తస్య పథ్యాపథ్యాని ౩౦౦
విలేపీ ౧౩౨
విరేచనమ్ ౩౦౦
విరేచనార్హాః ౩౦౧
విరేకానర్హాః ౩౦౨
విరేకాతియోగలక్షణమ్ ౩౦౬
విరేకాతియోగచికిత్సా ,,
విరేచనగుణాః ,,
విశిష్టగుణాః (మధు) ౧౮౬
విషతిన్దుకః ౨౭౫
విషమ్ ౨౮౯
విషశోధనమ్ ౨౭౦
విషమారణమ్ ౨౭౧
విషగుణాః ,,
వీర్యవిపాకౌ ౨౯౬
వేసవారః ౧౪౭
వైకారిన్తమ్ ౨౮౯
వైద్యాభాసనిన్దా ౨
వ్యాధేః త్రైవిధ్యమ్ ౩

విషయము పుట-

వ్యాయామవిధిః ౪౮
శకునాః ౬
శఙ్ఖః ౨౮౧
శఙ్ఖాదిగుణాః ౧౩౦
శబ్దపరీక్షా ౨౧
శబ్దపరిభాషాకథనమ్ ౩౧౪
శయనవిధిః ౮౨
శరదిహితాహితమాహ ౯౮
శర్కరాదిసహితజలగుణాః ౧౫౨
శిబికాద్యారోహణగుణాః ౮౭
శిలాజతు ౨౩౪
శిలాజతుకరణం ,,
,, శోధనం ౨౩౫
శిలాజతుగుణాః ౨౩౬
శిశిరేహితాహితమాహ ౯౫
శీతజలం ౧౪౭
శీతోదకనిషేధః ,,
శుద్ధతాలకగుణాః ౨[illegible]౧
శుద్ధరక్తలక్షణం ౩౦౭
శుద్ధశిలాజతుపరీక్షా ౨౩౬
శుద్ధస్వర్ణదలగుణాః ౨౧౯
శృతశీతజలగుణాః (కాగిచల్లారిన నీరు) ౧౫౧
శేషరత్నశోధనమారణాని ౨౮౮
,, మారణం ,,
,, గుణాః ౨౮౭
శోధనార్థేరసపరిమాణందేశకాలౌచ ౨౪౧
షడూషణం ౧౭౩
షడ్గుణగంధకజారణం ౨౪౮
తద్గుణాః ౨౪౭
షడ్రసాః ౧౭౬
సంవాహనగుణాః (ఒడలు పిసికించుకొనుట) ౮౨
సంస్కృతేతరసాభావేహింగు లాకృష్టరసః ౨౪౫
సత్త్వాని ౨౮౩
సదాచరణం ౮౯
సన్తర్పణగుణాః ౧౭౭

విషయము- పుట-

సన్తానికా ౧౬౧
సన్ధ్యాయాంనిషిద్ధకర్మాణి ౭౩
సప్తధాతుభస్మవర్ణాః ౨౮౩
సమత్రికం ౧౭౬
సముద్రఫేనః ౨౭౭
సమ్యగ్వాంతస్యలక్షణం ౩౦౦
సరగుణాః ౧౬౩
సర్వధాతుశోధనప్రకారః ౨౦౬
సర్వధాతుసామాన్యమారణం ,,
సారాణి (చారు) ౧౩౩
సార్షపం తైలం ౧౮౨
సితోపలాగుణాః ౧౮౯
సిద్ధాన్నాదిపాకగుణకథనం ౧౩౦
సిన్దూరమ్ ౨౩౩
సూపాః ౧౩౬
సోమనాథ తామ్రమ్ ౨౧౪
స్నానప్రకారః ౫౧
స్నుక్ ౨౭౪
స్నేహపాక విధిః ౧౯౯
స్పర్శపరీక్షా ౨౧
స్రుతరక్తస్యహితాహితాని ౩౧౦
స్వరసకల్పనా ౧౯౦
స్వరసాదయః ౧౯౦
స్వర్ణమ్; తస్యశోధన మారణే ౨౦౮
,, గుణాః ౨౦౭
స్వర్ణమాక్షికమ్ ౨౨౭
,, శోధనమ్ ,,
,, మారణమ్ ౨౨౯
స్వర్ణమాక్షిక గుణాః ౨౩౦
హయారిః (గన్నేరు) ౨౭౫
హిఙ్గులః ౨౫౭
,, శోధనం ౨౫౯
,, మారణమ్ ,,
హిఙ్గులాద్రసాకృష్టిః ౨౪౫
,, గుణాగుణాః ,,
హిఙ్గుశుద్ధిః ౨౭౯
హిమకల్పనా ౧౯౫
హీనమాత్రాతి మాత్రే (వస్తివిధౌ) ౩౧౨
హృల్లాపః ౩౧౫
హేమన్తే హితాహితమాహ ౯౭
క్షవథుః ౩౧౪
క్షారకల్పనా ౨౭౭
క్షారత్రయమ్ ౧౭౬
క్షారద్వయం ౧౭౮
క్షారపఞ్చకమ్ ౧౭౬
క్షారాష్టకమ్ ౧౭౮
క్షీరమిత్రాణి ౧౬౦
క్షీరవర్గః ౧౫౩
క్షీరామిత్రాణి ౧౬౦
క్షౌమాది తైలగుణాః ౧౮౩

శ్రీధన్వంతరయేనమః

యోగరత్నాకరవ్యాఖ్యానప్రస్తావము.

లక్ష్మీలక్ష్మణదేశికాఖ్యపితరౌ గోపాలసూరింగురుమ్
స్వాశ్వైద్యాదిగురూత్తమాన్ భగవతః పీయూషపాణేఃపదే
ధ్యాత్వాన్ధ్ర్యాంకురుతే ముదేఽమృతకరాఖ్యాంయోగరత్నాకర
వ్యాఖ్యాం సంప్రతి కౌశికాన్వయజని శ్రీశ్రీనివాససుధీః.

తా:—లక్ష్మీనామముగల నాతల్లిని, నాయాచార్యులును తండ్రియునగు లక్ష్మణాచార్యులవారిని, వైద్యశాస్త్రోపదేశకులగు పండిత గోపాలాచార్యులవారిని, అశ్వినీంద్ర అగ్నివేశ ఆత్రేయ చరకసుశ్రుత వాగ్భటాది పూర్వాచార్యులను, అమృతమును కరమందుధరించి ధన్వంతరియనబరగు శ్రీమన్నారాయణుని చరణారవిందములను ధ్యానించి, సకలపురుషార్థసాధనమగు శ్రీ యోగరత్నాకరమను వైద్యగ్రంథమునకు ఇప్పటికి ఆంధ్రభాషయందు వెలువడని 'అమృతకర'మను వ్యాఖ్యానమును అందరును పఠించి సుఖాయురారోగ్యములఁబొంది సంతోషించుటకొరకు కౌశికగోత్రజుడనగు యేటూరు శ్రీనివాసాచార్యులు అను నేను రచించుచున్నాడను.

అమృతకర శబ్దమునకు అమృతమును కరమందుధరించిన ధన్వంతరి అని యర్థము. "ధన్వంతరిః—ధనుశ్శబ్దః లక్షణయా శల్యాదితంత్రపరః తస్యఅంతం ఋచ్ఛతి గచ్ఛతీతి ధన్వంతరిః ఋధాతోః అచఇరితి ఉణాదిసూత్రేణ ఇప్రత్యయః తస్మాత్ సుప్రత్యయే ధన్వంతరిః" శబ్దకల్పద్రుమము"

మఱియు అమృతకరశబ్దమునకు అమృతకిరణములుగల చంద్రుడనియు, అమృతహస్తుడగువైద్యుడనియు అర్థము.

అమృతకరః—ధన్వంతరిః.

శ్రీయోగరత్నాకర వైద్యసింధౌ సమ్మథ్యమానేఽమృతపాణినామా
జాతో బుధానామివ పాఠకానామారోగ్యపీయూషమహార్ఘదాయీ.

తా;—యోగరత్నాకరమను సముద్రమువంటి వైద్యగ్రంథమును తఱచి పరిశీలించగా నాడు సముద్రమథనమున దేవతలకు అమృతమునొసంగి అమరులనుగాఁజేయుటకు ధన్వంతరి అవతరించినటుల అమృతకరుడుదయించెను. ఈ యమృతకరవ్యాఖ్యానమును పఠించినవారికి ఆరోగ్యామృతములభించి పురుషార్థసాధనము కలుగును.

అమృతకరః—చంద్రః

రత్నాకరస్యాస్యసమృద్ధికారీ సర్వౌషధీనాం గుణకల్పదాయీ
గూఢార్థరాశిప్రతిబోధకస్స్యాదాహ్లాదకృచ్చాపి సుధాంశురేషః.

తా:—ఓషధీశుడగు చంద్రుడుదయించి రత్నాకరమును వృద్ధినొందించునటుల ఈ అమృతకర వ్యాఖ్యానము యోగరత్నాకరమును వృద్ధినొందించునదియును, వైద్యశాస్త్ర రహస్యములగు గూఢార్థముల దెలియజేయునదియును, ఆహ్లాదమును కలిగించునదియునైయున్నందున రత్నాకరమునకు చంద్రోదయమైనటుల భావించవలెను.

అమృతకరః—రత్నాకరపుత్రః

రత్నాకరోయం మధురాంధ్రవాణీవ్యాఖ్యానరూపాత్మతనూజలాభాత్
అష్టాంగవృద్ధింలభతేసురమ్యాం రాకాసుధాంశోరుదయాదివాబ్ధిః.

తా:—మరియు నీయోగరత్నాకరము మృదుమధురమైన ఆంధ్రభాషయందు జనించిన అమృతకరవ్యాఖ్యానమను పుత్రలాభమువలన ఆయుర్వేదమునకుగల అష్టాంగములతోడను సర్వమనోరంజకముగ పూర్ణిమనాడు చంద్రోదయమువలన రత్నాకరుడుప్పొంగినటుల వృద్ధినొందుచున్నది.

అమృతకరః—వైద్యః

నిత్యంహితాహారవిహారసేవాసుబోధకత్వాదవనాద్రుజాభ్యః
గేహేఽనిశం సుస్థితిభద్రకారీసుధాకరో వైద్యఇవావభాతి.

తా:—ఈయమృతకర వ్యాఖ్యానముతోగూడిన యోగరత్నాకరము చికిత్సకులేగాక చదువను వ్రాయను నేర్చిన స్త్రీలును పురుషులును బాలురునుకూడ పఠించి ఆహార నియమములను ఆరోగ్యవిధులను గ్రహించదగియుండుటచే క్రూరమైన వ్యాధులకు లోనుగాకుండ రక్షింపబడుదురు. వ్యాధులను రాకుండజేయుట ఒకవేళ వచ్చినను వానికి చికిత్సలను పథ్యాదిక్రమము నెరింగించి వానినుండి తప్పించుట అను ధర్మములు అమృతకరుడగు సద్వైద్యునియందుండును, అట్టి ధర్మములీగ్రంథమునయున్నవి గనుక ఈ వ్యాఖ్యానము ఆరోగ్యమును కుటుంబక్షేమమును గోరు సద్వైద్యునివలె సర్వదారక్షించుచుండును.

పీయూషపాణ్యోషధిరాడ్భిషగ్భి
స్సంజాయతేయోపకృతిఃప్రజానామ్
కుర్వంస్తమేవామృతపాణిరేష
జేజీయతా మారవిచంద్రతారమ్.

తా:—అమృతమును కరమున ధరించిన ధన్వంతరి; అమృతకిరణుడగు చంద్రుడు, అమృతహస్తము గలిగిన వైద్యుడు వీరివలన ప్రజలకెట్టి ఉపకారము కలుగుచున్నదో అట్టి ఉపకారమునే ఈఅమృతకర వ్యాఖ్యానముకూడ కలిగించుచు సూర్యచంద్రతారాగణములున్నంతవరకును జయమునుపొందుగాక.

శ్రీరస్తు.

శ్రీధన్వన్తరయేనమః

యోగరత్నాకరము

ఆంధ్ర తాత్పర్యసహితము.

మూ. శివంహరిం విధాతారం తత్పత్నీస్తత్సుతాన్గురూన్
నత్వా * సమస్తప్రత్యూహ శాన్తయే మఙ్గలాయచ. ౧

తా.— సకలవిఘ్నములు శమించి శుభసంపదలు గలుగుటకై శివుని, విష్ణువును, బ్రహ్మను వారి పత్నులను, వారిపుత్రులను, అస్మదాచార్యులను నమస్కారపూర్వకముగా సేవించి యోగరత్నాకరమను గ్రంథమును ప్రారంభించుచున్నాడను.

మూ. అన్నదో జలదశ్చైవ ఆతురస్య చికిత్సకః
త్రియస్తే స్వర్గమాయాన్తి వినా యజ్ఞేన భారత. ౨

తా.— ఓధర్మజా, ఆకలిగొన్నవాని కన్నమిడిన వాడును. దప్పిగొనిన వానికి జలము నొసంగినవాడును, వ్యాధిగ్రస్తునికి చికిత్స నొనర్చిన వాడును అను నీ మువ్వురు యజ్ఞము చేయకనే స్వర్గఫలము ననుభవించుచున్నారు.

మూ. రోగపఙ్కార్ణవే మగ్నం య స్సముద్ధరతే నరమ్
కస్తేన నకృతో ధర్మః కాం చ పూజాం న సోఽర్హతి. ౩

తా.— రోగమనెడి బురదలో దిగబడి యుండు వానికి చికిత్సయనెడి ఊత నొసంగి గట్టుకు జేర్చిన వాడు చేయని ధర్మమేది? అతడు యేపూజ కర్హుడు కాడు? అనగా, అన్ని ధర్మములను చేసిన వాడనియు సమస్త పూజల కర్హుడనియు తాత్పర్యము.

మూ. వైద్యః పురోహితో మన్త్రీ దైవజ్ఞశ్చ చతుర్థకః
ద్రష్టవ్యాః ప్రాత రేవైతే నిత్యం శ్రేయోభివృద్ధయే. ౪

తా.— శ్రేయఃకాములు ప్రాతఃకాలముననే వైద్యుడు పురోహితుడు మాంత్రికుడు జ్యోతిష్కుడు నను నీనలువురను జూచుచుండవలెను.

మూ. గతశ్రీర్గణకాన్ ద్వేష్టి గతాయుశ్చ చికిత్సకాన్
గతశ్రీశ్చ గతాయుశ్చ బ్రాహ్మణాన్ ద్వేష్టి భారత. ౫

---

* పాఠాంతరము— నమః.

తా.— ఓధర్మరాజా, ఐశ్వర్యముతొలగినవాడు జ్యోతిశ్శాస్త్రజ్ఞుని, ఆయువుదీరినవాడు వైద్యుని, ఆయురైశ్వర్యములు రెండును తొలగినవాడు బ్రాహ్మణులను ద్వేషించును.

వైద్యాభాసనిన్దా

మూ. జ్యౌతిషం వ్యవహారఞ్చ ప్రాయశ్చిత్తం చికిత్సితమ్
వినా శాస్త్రేణ యో బ్రూయాత్తమాహుర్బ్రహ్మఘాతుకమ్. ౬

తా.— జ్యౌతిషము, వ్యవహారము, ప్రాయశ్చిత్తము, చికిత్సయను వీనిని శాస్త్రజ్ఞానము లేకనే చెప్పువానిని బ్రహ్మఘాతకుడందురు.

చికిత్సాసాఫల్యమ్

మూ. క్వచి ద్ధర్మః క్వచి న్మైత్రీ క్వచి దర్థః క్వచి ద్యశః
కర్మాభ్యాసః క్వచి చ్చేతి చికిత్సా నాస్తి నిష్ఫలా. ౭

తా.—చికిత్సవలన కొన్నియెడల ధర్మము, మరికొన్నియెడల మైత్రి, కొన్నిచోటుల ద్రవ్యలాభము, కొన్నిచోటుల కీర్తియు, కొన్నియెడల కర్మపథాభ్యాసమును గలుగును గాని, చికిత్సయెప్పుడును నిష్ఫలముగాదు.

మూ. జన్మాన్తర కృతం పాపం వ్యాధి రూపేణ బాధతే
తచ్ఛాంతిరౌషధై ర్దానై ర్జప హోమ సురార్చనైః. ౮

తా.— పూర్వ జన్మార్జిత పాపము యీజన్మమున వ్యాధిరూపముతో ప్రాణులను బాధించుచున్నది అయ్యది ఔషధములచేతను, దానములచేతను, జపముచేతను, హోమముచేతను దైవప్రార్థనచేతను శాంతినొందును.

మూ. వ్యాధే స్తత్వ పరిజ్ఞానం వేదనాయాశ్చ నిగ్రహః
ఏతద్వైద్యస్య వైద్యత్వం న వైద్యః ప్రభురాయుషః. ౯

తా.— వ్యాధిని నిర్ణయించుట, బాధను నివృత్తిచేయుట అను నీరెండే వైద్యుని కృత్యములు. అంతియకాని వైద్యుడు ఆయుస్సునకు ప్రభువు కానేరడు. వ్యాధిని నిర్ణయించుట బాధనుపోగొట్టుట అను రెండుకృత్యములు మాత్రమే వైద్యుని ధర్మముకాదనియు వైద్యుడు ఆయుస్సునకు కూడ ప్రభువేననియు కొందఱు వచించెదరు.

మూ. అగ్నిమూలం బలం పుంసాం రేతోమూలం చ జీవితమ్।
తస్మాత్సర్వప్రయత్నేన వహ్నిం శుక్రం చ రక్షయేత్. ౧౦

తా.— మనుష్యులకు బలము జఠరాగ్నిచేకలుగును; ప్రాణధారణశక్తి రేతస్సువల్ల కలుగును కాబట్టి సమస్త ప్రయత్నములచేతను జఠరాగ్నిని శుక్రమును రక్షించుకొనవలెను.

మూ. జాతమాత్ర శ్చికిత్స్యస్తు నోపేక్ష్యోఽల్పతయా గదః
వహ్నిశస్త్రవిషై స్తుల్య స్స్వల్పోఽపి వికరోత్యసౌ. ౧౧

తా.— వ్యాధి స్వల్పముగా నున్నదని ఉపేక్ష చేయక వ్యాధికలిగిన వెంటనే చికిత్స జేయవలెను. అట్లుచేయక ఉపేక్షించినచో అగ్ని- శస్త్రము- విషము వీనివలె హానిని గలిగించును.

మూ. నివృత్తోఽపి పునర్వ్యాధిః స్వల్పేనాఽఽ యాతి హేతునా
దోషైర్మార్గీకృతే దేహే శేషస్సూక్ష్మ ఇవానలః. ౧౨

తా.— వ్యాధినివృత్తించినను దోష శేషముండినచో నయ్యది సూక్ష్మావశిష్టమైన అగ్ని స్వల్పహేతువులవలననే రగుల్కొని తృణాదులను దహించునటుల శరీరమునందు దోషప్రకోపమున కవకాశమును కలిగించి మరల వ్యాధినికలిగించును.

మూ. యావత్కణ్ఠగతః ప్రాణః తావత్కార్యా ప్రతిక్రియా
కదాచి ద్దైవయోగేన దృష్టారిష్టోఽపి జీవతి. ౧౩

తా.— ప్రాణము కంఠగతమైనను చికిత్సనుమాత్రము జేయుచునే యుండవలయును; ఏలనన; మరణలక్షణములు గనుపట్టినను దైవవశమున నొకవేళ రోగిబ్రతికినను బ్రతుక వచ్చును.

వ్యాధిత్రైవిధ్యమ్

మూ. యథాశాస్త్రం తు నిర్ణీతో యథావ్యాధిచికిత్సితః
న శమం యాతి యో వ్యాధిః సజ్ఞేయః కర్మజోబుధైః. ౧౪

తా.— శాస్త్రప్రకారము వ్యాధిని నిర్ణయించి రోగానుగుణమైన చికిత్సజేసినను ఉపశమించని వ్యాధిని కర్మజమని బుధులు వచించెదరు.

మూ. పుణ్యైశ్చ భేషజైః శాన్తా స్తే జ్ఞేయాః కర్మదోషజాః
విజ్ఞేయా దోషజా స్త్వన్యే కేవలా వాఽథ సఙ్కరాః. ౧౫

తా.— దాన జపాది పుణ్యకర్మలచేతను ఔషధములచేతను శమించువ్యాధులు కర్మదోషజము లనబడును, ఏకదోషజములును ద్విదోషజములును త్రిదోషజములును అగు యితర వ్యాధులన్నియు కేవలదోషజము లనబడును.

ఔషధస్యాయుష్మతి సాఫల్యమ్.

మూ. ఔషధం మఙ్గలం మన్త్రా మన్యాశ్చ వివిధాః క్రియాః
యస్యాయు స్తత్ర సిధ్యన్తి నసిధ్యన్తి గతాయుషి. ౧౬

తా.— ఔషధము, శాంతికర్మ, మంత్రానుష్ఠానము మొదలగు నానావిధోపాయములు ఆయుస్సుగలవాని విషయమునమాత్రము సఫలమగునేగాని, ఆయుస్సులేనివానికి ఫలించవు.

భిషఙ్నియమాః

మూ. వికార నామాకుశలో న జిహ్రీయాత్కదాచన
నహి సర్వవికారాణాం నామతోఽస్తి ధ్రువాస్థితిః. ౧౭

తా.— వ్యాధి పేరు తెలియనంత మాత్రముననే వైద్యుడు సిగ్గుపడ రాదు. ఏలనన అన్ని రోగములకు శాస్త్రమున పేరులు నిర్ణయింప బడలేదు.

మూ. నాస్తి రోగో వినా దోషై ర్యస్మా త్తస్మా ద్విచక్షణః
అనుక్తమపి దోషాణాం లిఙ్గై ర్వ్యాధి ముపాచరేత్. ౧౮

తా.— దోషప్రకోపములేకనే రోగము జనించదుగనుక బుద్ధిమంతుడగు వైద్యుడు రోగము యొక్క పేరును శాస్త్రమున నుడువక పోయినను దోషలక్షణములను బట్టి వ్యాధిని నిర్ణయించి చికిత్స జేయవలెను.

మూ. రోగ మాదౌ పరీక్షేత తతోఽనన్తర మౌషధమ్
తతః కర్మ భిషక్కుర్యాత్ జ్ఞాన పూర్వం విచక్షణః. ౧౯

తా.— వైద్యుడు మొదట రోగమును చక్కగ పరీక్షించి పిమ్మట ఔషధ నిర్ణయమును చికిత్సాక్రమమును చేయవలెను.

అచికిత్స్యాః

మూ. మూర్ఖ శ్చోర స్తథా మ్లేచ్ఛో బ్రహ్మఘ్నో మత్స్యఘాతుకః
ద్వేష్టా చ గ్రామకూటశ్చ * వఞ్చకో మాంసవిక్రయీ. ౨౦

మూ. ఏతాంస్తు వ్యాధినాగ్రస్తా న్న కుర్యా చ్ఛమన క్రియామ్
తేషాం జీవా స్తిసన్ధాతా వైద్యో భవతి పాపభాక్. ౨౧

తా.— మూర్ఖుడు, దొంగ, మ్లేచ్ఛుడు, బ్రహ్మఘాతకుడు, మత్స్యఘాతకుడు, శత్రువు, గ్రామద్రోహి, వంచకుడు, మాంసమును విక్రయించువాడు వీరికివ్యాధి వచ్చినపుడు చికిత్స జేయరాదు. వీరికి చికిత్సజేసి బ్రతికించిన వైద్యుడు పాపభాజనుడగును.

రోగిపరీక్షా.

మూ. దర్శన స్పర్శన ప్రశ్నైః పరీక్షేత చ రోగిణమ్
రోగం నిదాన ప్రాగ్రూప లక్షణోపశయా ప్తిభిః. ౨౨

తా.— చూచుట, స్పృశించుట, ప్రశ్నించుట అనునీ యుపాయములచే రోగిని పరీ

---

*పా.— బన్ధకీ

క్షించ వలెను. నిదానము పూర్వరూపము, రూపము, ఉపశయము, సంప్రాప్తి యనునీ పంచోపాయములచే రోగమును నిర్ణయించవలెను.

పాదచతుష్టయమ్.

మూ. భిష గ్ద్రవ్యా ణ్యుపస్థాతా రోగీ పాదచతుష్టయమ్
చికిత్సితస్య నిర్దిష్టం ప్రత్యేకం తచ్చతుర్గుణమ్. ౨౩

మూ. దక్ష స్తీర్థాత్తశాస్త్రార్థో దృష్టకర్మా శుచి ర్భిషక్
బహుకల్పం బహుగుణం సంపన్నం యోగ్య మౌషధమ్. ౨౪

మూ. అనురక్త శ్శుచి ర్దక్షో బుద్ధిమా న్పరిచారకః
ఆఢ్యో రోగీ భిషగ్వశ్యో జ్ఞాపక స్సత్త్వవానపి. ౨౫

తా.— చికిత్సకు వైద్యుడు, ఔషధాదిద్రవ్యములు, పరిచారకుడు, రోగి అను నీనాలుగును అంగములుగనున్నవి. వీనినే పాదచతుష్టయమందురు.

అందొక్కొక్కదానికి నాలుగు సుగుణములుండవలెను:—

వైద్యుడు సమర్థుడుగను గురువుల వద్ద లక్ష్య లక్షణ సమన్వితముగా వైద్యశాస్త్రమును జదివిన వాడుగను కర్మాభ్యాస కుశలుడుగను త్రికరణ (మనోవాక్కాయ) శుద్ధి గలవాడుగను నుండవలెను.

ఔషధ ద్రవ్యము చూర్ణ, కషాయ, లేహ్యాద్యనేకరూపములుగ జేయుటకు తగినదిగను అనేక వ్యాధులను పోగొట్టునదిగను ప్రశస్తమైన భూమియం దుత్పన్నమైనదిగను దేశము కాలము ప్రకృతి మొదలగు వానికి ననుకూలమైనదిగను నుండవలెను.

పరిచారకుడు రోగులయెడ ప్రీతిగల వాడుగను త్రికరణశుద్ధి గలవాడుగను, సమర్థుడుగను, బుద్ధిమంతుడుగను నుండవలెను.

రోగి ధనముగలవాడుగను, వైద్యుడు చెప్పినటుల నడచుకొనువాడుగను, తనబాధలను ఆహార విహారాదులనన్నిటిని వైద్యునికి స్పష్టముగ తెలియజేయు వాడుగను, ఇంద్రియనిగ్రహముగలవాడుగను ధైర్యముగలవాడుగను నుండవలెను.

దూతపరీక్షా

మూ. దూతస్య ప్రశ్నాక్షర యోగ సఙ్ఖ్యా త్రిఘ్నాష్టభాజ్యా ప్రవదన్తి
శేషే సమే చ మృత్యు ర్విషమే చ నైవ విలోక్యవైద్యాః ఖలు
ప్రశ్నకాలే. ౨౬

తా.— దూతయొక్క ప్రశ్నాక్షరములను కూడి మూటిచే పెంచగా వచ్చినమొత్తమును యె

నిమిదిచే భాగించినయెడల మిగిలెడి సంఖ్య (శేషము) సరిసంఖ్యగానుండిన రోగి మరణించుననియు బేసి సంఖ్యగ నుండిన రోగికి ఆరోగ్యము గలుగుననియు, వైద్యులు వచించెదరు.

మూ. దూతో రక్తకషాయకృష్ణవసనో దణ్డీ జటీ ముణ్డితః
తైలాభ్యక్తవపు ర్భయఙ్కరవచా దీనోఽశ్రుపూర్ణేక్షణః
భస్మాఙ్గారకపాలపాశముసలీసూర్యేఽస్తగేవ్యాకులో
యశ్శూన్యస్వరసంస్థితో గదవతో దూతస్తు కాలానలః. ౨౭

తా.—ఎఱ్ఱని వస్త్రము, కావివస్త్రము, నల్లనివస్త్రము వీనిలో దేనినైన ధరించిగాని, దండమును చేతబూనిగాని, జడలుధరించి గాని, క్షురకర్మచేసికొని స్నానముచేయక గాని, దేహమంతయు తైలమునుబూసికొనిగాని, భయంకరముగ మాటలాడుచుగాని, దీనుడైగాని, కన్నీరువిడుచుచుగాని, బూడిద బొగ్గులు చిప్పలు త్రాడు రోకలి వీనిలో దేనినైన ధరించిగాని, సూర్యాస్తమయకాలమునందు గాని వ్యాకులమనస్కుడైగాని శూన్యస్వరయుక్తుడైగాని వైద్యుని పిలువ వచ్చుదూతరోగికి కాలాగ్నివంటివాడు.

మూ. స్వజ్ఞాతి శ్శ్వేతవస్త్రో ద్రవిణయుతకరః క్షత్రియో బ్రాహ్మణోవా
తామ్బూలాస్య స్సుశీల శ్శుభవచనవదః స్యాత్ప్రశస్తోఽత్రదూతః. ౨౮

తా.— రోగికి జ్ఞాతియు శ్వేతవస్త్రధారియు చేతియందు ధనముగలవాడును, క్షత్రియుడును బ్రాహ్మణుడును తాంబూలచర్వణము జేయుచున్నవాడును మంచినడవడిగలవాడును శుభవచనములు బలుకువాడును నగు దూత వైద్యుని బిలుచుటకు యోగ్యుడు.

మూ. సన్ధ్యాకాలే తథా రాత్రౌ స్నానభోజన సఙ్గమే
విపరీతేషు కాలేషు నగచ్ఛేత్తత్ర బుద్ధిమాన్. ౨౯

తా.— సంధ్యాకాలము, రాత్రి, స్నాన భోజన సంగమకాలములు మఱియు అనుచితములగు యితరకాలములు యీసమయములందు బుద్ధిమంతుడగువాడు వైద్యుని బిలువదగదు.

మూ. నసుప్యా ద్రోగిసదనే నభుఞ్జీయాత్కదాచన
వినాహ్వానం నగచ్ఛేచ్చ నబ్రూయాన్మరణం భిషక్. ౩౦

తా.— వైద్యుడెప్పుడును రోగియింట నిదురించరాదు, భోజనముచేయరాదు, ఆహ్వానము లేక నేరోగికడ కేగరాదు; మరణము కలుగునని చెప్పరాదు.

శకునాః

మూ. ఛత్రింగౌర్ద్విజ కన్యకామిష సురా పణ్యాఙ్గనా రోచనమ్
మాఙ్గల్యం నృప వాజి వారణ దధి స్తోత్రాదిపాఠ శ్శుభః

సఙ్గీతం కరుణా భయానక మహారౌద్రాది హీనం స్మర
క్రీడాభావ మనోహరం కిమపిచే *ఛ్లాఘ్యం హి తద్యోగినః. 3౧

తా.— గొడుగు గోవు ఇద్దరు బ్రాహ్మణులు కన్య మాంసము కల్లు వేశ్య గోరోచనము మంగళ ద్రవ్యములు రాజు గుఱ్ఱము యేనుగు పెరుగు శుభప్రద మైనదేవతాస్తుతి కరుణాభయానక రౌద్రరసరహిత మైనదియు, శృంగారరసప్రధానమై మనోహరమగు నదియు నగుసంగీతము అనునివి వైద్యునికి శుభశకునములు.

మూ. మార్గచ్ఛేదోహి మార్జార గోధా సరట వానరైః
రోగిద్వారాఽభినిర్గచ్ఛ న్మఙ్గలం తదమఙ్గలమ్. 3౨

తా.— సర్పము, పిల్లి, ఉడుము, తొండ, కోతి, యీజంతువులు దారికడ్డముగపోయినను మంగళ ద్రవ్యములు రోగి యింటివాకిలినుండి వెలుపలికి వైద్యుని కెదురుగ వచ్చుచుండినను ఆరోగికి అశుభము.

మూ. పున్నామా వామత శ్శ్రేష్ఠో గజఖేచరవర్జితః
స్త్రీనామా దక్షిణాచ్ఛ్రేష్ఠః శివా శ్యామావివర్జితః. 33

తా.— ఏనుగులు గుఱ్ఱములు తప్ప తక్కినపుంలింగ నామధేయముగల జంతువులు యెడమప్రక్క నుండి కుడిప్రక్కకు బోయిన శ్రేష్ఠము. నక్క నల్లపిచ్చుక యివిరెండు తప్ప తక్కిన స్త్రీలింగ నామధేయముగల జంతువులు కుడిప్రక్కనుండి యెడమప్రక్కకుబోయిన శ్రేష్ఠము.

మూ. దుర్గా కాక స్తథా శ్వాన ఉలూక ఖర జమ్బుకాః
నిర్గమే వామత శ్శ్రేష్ఠాః ప్రవేశే దక్షిణా శ్శుభాః. 3౪

తా.— నల్లపిచ్చుక కాకి కుక్క గుడ్లగూబ గాడిద నక్క యివి వైద్యుడు బయలుదేరునపుడు యెడమప్రక్కనుండిన శ్రేష్ఠము. రోగియింటిలో ప్రవేశించునపుడు కుడిప్రక్కనుండిన శ్రేష్ఠము.

అష్టస్థాన పరీక్షా

మూ. రోగాక్రాన్త శరీరస్య స్థానా న్యష్టౌ †విలోకయేత్
నాడీం మూత్రం మలం జిహ్వాం శబ్దం స్పర్శం దృగాకృతీ. 3౫

తా.— వైద్యుడు రోగియొక్క నాడి మూత్రము మలము నాలుక శబ్దము స్పర్శము నేత్రములు ఆకారము అను నీయెనిమిదింటి లక్షణములను ముందుగ బరీక్షించవలెను.

మూ. దోషకోపే ఘనేఽల్పేచ పూర్వం నాడీం పరీక్ష్యచ
అన్తేచాదౌ స్థితి స్తస్యా విజ్ఞేయా భిషజా స్ఫుటమ్. 3౬

---

* పా:— బాలాసిసద్యోగినః (చామరమ్ములు)   † పా:— నిరీక్షయేత్

తా.— దోషప్రకోపము అధికముగనున్నను అల్పముగనున్నను వైద్యుడు మొదట నాడిని చక్కగా పరీక్షించి దాని ఆద్యంతస్థితులను తెలిసికొనవలయును.

మూ. యథా వీణాగతా తన్త్రీ సర్వా న్రాగా న్ప్రభాషతే
తథా హస్తగతా నాడీ సర్వా న్రోగా న్*ప్రభాషతే. ౩౭

తా.—వీణాతంత్రులు రాగములనన్నింటిని ఆలాపముచేయునటుల హస్తగతనాడి సర్వరోగములను తెలియజేయును.

మూ. సర్వేషా మేవ రోగాణాం నిదానం కుపితా మలాః
తత్ప్రకోపస్య తు ప్రోక్తం వివిధాహితసేవనమ్. ౩౮

తా.— సమస్త రోగములకు దోష ధాతు మలాదుల వైషమ్యమే కారణము. దోషాదుల వైషమ్యమునకు నానావిధ మిథ్యాహార విహారములు కారణము.

మూ. నిదానార్థకరో రోగో రోగస్యా ప్యుపలక్ష్యతే. ౩౯

తా.— ఒకరోగము మఱియొక రోగమునకు నిదానమువలె ఉత్పత్తి హేతువగుచున్నది;

మూ. ఆదౌ సర్వేషు రోగేషు నాడీ జిహ్వాఽక్షి మూత్రతః
పరీక్షాం కారయే ద్వైద్యైః పశ్చా ద్రోగం చికిత్సయేత్. ౪౦

తా.— మొదట సమస్తరోగములయందును ముఖ్యముగా నాడి జిహ్వ నేత్రములు మూత్రము అను నాలుగింటిని కుశలురగు వైద్యులచే పరీక్ష జేయించి పిమ్మట చికిత్సనుజేయించవలయును.

మూ. నాడ్యా మూత్రస్య జిహ్వాయా లక్షణం యో న విన్దతి
మారయ త్యాశు వై జన్తుం స వైద్యో న యశో భజేత్. ౪౧

తా.— నాడి. మూత్రము, జిహ్వ, వీనిలక్షణములను దెలియని వైద్యుడు ప్రాణిహింసకుడగును.; కీర్తిని బొందజాలడు.

మూ. లక్షయిత్వా దేశకాలౌ జ్ఞాత్వారోగబలాబలమ్
చికిత్సా మారభే ద్వైద్యో యశః కీర్తిమవాప్నుయాత్. ౪౨

తా.— దేశకాలములను రోగబలాబలములను యెఱింగి చికిత్సజేయు వైద్యుడు యశస్సును బొందును; స్తుతిపాత్రుడగును.

అథనాడీపరీక్షా

మూ. నాడీ మఙ్గుష్ఠమూలాధః స్పృశే ద్దక్షిణకే కరే
జ్ఞానార్థం రోగిణో వైద్యో నిజదక్షిణపాణినా. ౪౩

---

* పా:— ప్రకాశయేత్

తా.— వైద్యుడు వ్యాధిస్వరూపమును తెలిసికొనుటకు రోగియొక్క కుడిచేతి బొటన వ్రేలి మూలభాగమునకు క్రింద నుండు నాడిని తన కుడిచేతితో స్పృశించుచు పరీక్షించవలయును.

మూ. స్థిరచిత్తః ప్రశాన్తాత్మా మనసాచ విశారదః
స్పృశే దఙ్గులిభి ర్నాడీం జానీయా ద్దక్షిణే కరే. ౪౪

తా.— వైద్యుడు స్థిరచిత్తముగలిగి కామక్రోధాదిరహితుడై చురుకైనబుద్ధిగలవాడై తన చేతివ్రేళ్ళతో రోగియొక్క కుడిచేతియందలి నాడిని స్పృశించి తెలిసికొనవలయును.

మూ. ప్రాయః స్ఫుటా భవతి వామకరే వధూనామ్
ఫుంసాం చ దక్షిణకరే తదియం పరీక్ష్యా
ఈష ద్వినామితకరం వితతాఙ్గులీకమ్
బాహుం ప్రసార్య రహితం పరిపీడనేన. ౪౫

తా.— ప్రాయికముగా స్త్రీలకు వామహస్తమునందును పురుషులకు దక్షిణహస్తమునందును నాడి స్ఫుటముగ దెలియుచుండును అట్టి నాడిని పరీక్షించునపుడు చేయి కొంచెము వంగియుండునటులను వ్రేళ్ళు యెడముగ నుండునటులను చేతికి నొప్పికలుగకుండునటులను చాచియుండుచేతియందు నాడిని బరీక్షించవలయును.

మూ. ఈష ద్వినమ్రి కృత కూర్పర వామభాగే
హస్తే ప్రసారిత సదఙ్గులి సన్ధికేచ
అఙ్గుష్ఠమూల పరిపశ్చిమ భాగమధ్యే
నాడీ ప్రభాత సమయే ప్రథమం పరీక్ష్యా. ౪౬

తా.— కొంచెముగ వంచబడిన మోచేతి యెడమ భాగము గలదియు బాగుగ విస్తరించిన వ్రేళ్ళసంధులు గలదియు నగు హస్తమందు బొటనవ్రేలి మూలముయొక్క వెనుకనుండు నాడిని ప్రాతఃకాలమునందు పరీక్షించుచుండ వలయును.

మూ. వారత్రయం పరీక్షేత ధృత్వా ధృత్వా విమోచయేత్
విమృశ్య బహుధా బుద్ధ్యా రోగవ్యక్తిం వినిర్దిశేత్. ౪౭

తా.— వైద్యుడు రోగియొక్క నాడిని ముమ్మారు పట్టిపట్టి విడచుచు పరీక్షించి బుద్ధిబలముచే చక్కగ నాలోచించి రోగస్వరూపమును నిర్ణయించ వలెను.

మూ. అఙ్గులిత్రితయే స్పృష్ట్వా క్రమాద్దోషత్రయోద్భవామ్
మన్దాం మధ్యగతిం తీక్ష్ణాం త్రిభి ర్దోషైస్తు లక్షయేత్. ౪౮

తా.— వైద్యుడు తన మూడువ్రేళ్ళచేతను నాడిని స్పృశించి క్రమముగ మూడు దోషముల వలన గలుగు మంద మధ్య తీవ్రగతులను తెలిసికొనవలయును.

మూ. వాతం పిత్తం కఫం ద్వన్ద్వం త్రితయం సాన్నిపాతికమ్
సాధ్యాసాధ్యవివేకంచ సర్వం నాడీప్రకాశయేత్. ౪౯

తా.— వాతము పిత్తము శ్లేష్మము సంసర్గము సన్నిపాతము సాధ్యాసాధ్యవిభాగము అను వీనిని నాడి స్పష్టముగ తెలియజేయును.

మూ. స్నాయు ర్నాడీ తతో హంసీ ధమనీ ధరణీ ధరా
తన్తుకీ జీవనజ్ఞానా శబ్దాః పర్యాయ వాచకాః. ౫౦

తా.— స్నాయువు నాడి హంసి ధమని ధరణి ధర తంతుకి జీవనజ్ఞాన అనునివి నాడికి పర్యాయపదములు.

మూ. సద్యఃస్నాతస్య భుక్తస్య తథా స్నేహావగాహినః
క్షుత్తృషార్తస్య సుప్తస్య నాడీ సమ్యజ్ న బుధ్యతే. ౫౧

తా.— అప్పుడే స్నానముచేసినవాడు భుజించినవాడు అభ్యంగముచేసికొనినవాడు ఆకలిగొనినవాడు దప్పిగొనినవాడు నిదురించువాడు ననువీరియొక్క నాడి స్పష్టముగ తెలియదు కావున నట్టి సమయములందు నాడిని పరీక్షింపం జనదు.

మూ. అంగుష్ఠమూలభాగే యా ధమనీ జీవసాక్షిణీ
తచ్చేష్టయా సుఖం దుఃఖం జ్ఞేయం కాయస్య పణ్డితైః। ౫౨

తా.— అంగుష్ఠమూలమునందు జీవసాక్షిణి యనునాడి కలదు; దానిగతి ననుసరించి శరీరమున గలుగు సుఖదుఃఖములను పండితు లెఱుంగవలయును.

మూ. స్త్రీణాం భిషగ్వామహస్తే పాదే వామే చ యత్నతః
శాస్త్రేణ సంప్రదాయేన తథా స్వానుభవేన వై
పరీక్షా రత్నవచ్చాస్యా స్త్వభ్యాసేనైవ జాయతే. ౫౩

తా.— వైద్యుడు స్త్రీలకు వామహస్త వామపాదములయందు నాడిని శాస్త్రసంప్రదాయ స్వానుభవములచే పరీక్షించవలయును. నాడీజ్ఞానము రత్నపరీక్షాజ్ఞానమువలె అభ్యాసమువలననే గలుగును.

మూ. వాతనాడీ భవేద్బ్రహ్మా పిత్తనాడీ చ శఙ్కరః
శ్లేష్మనాడీ భవేద్విష్ణు స్త్రిదేవా నాడిసంస్థితాః ౫౪

తా.— వాతనాడికి బ్రహ్మయు, పిత్తనాడికి శంకరుడును, కఫనాడికి విష్ణువును అధిష్ఠానదేవతలు.

మూ. అగ్రేవాతవహా నాడీ మధ్యే వహతి పిత్తలా
అన్తే శ్లేష్మవికారేణ నాడీ జ్ఞేయా బుధైః సదా. ౫౫

తా.— మొదట వాతనాడి, మధ్యమున పిత్తనాడి, కడపట శ్లేష్మనాడి నడచునని పండితు లెఱుంగవలెను.

మూ. సర్పజలౌకాదిగతిం వదన్తి విబుధాః ప్రభఞ్జనే నాడీమ్
పిత్తేన కాకలావకమణ్డూకాదే స్తథా చపలామ్. ౫౬
రాజహంసమయూరాణాం పారావతకపోతయోః
కుక్కుటస్య గతిం ధత్తే ధమనీ కఫసఙ్గినీ. ౫౭

తా.— వాతరోగమునందు నాడి సర్పము జలగ మొదలగు ప్రాకెడిజంతువుల గమనము వంటి గమనముగలదిగను, పిత్తరోగమునందు నాడి కాక లావక మండూకాదులవలె ఎగిరెగిరి నడచుచు చపలగమనము గలదిగను, శ్లేష్మరోగమునందు నాడి రాజహంస నెమలి పావురము గువ్వ కోడి మొదలగు జంతువుల గమనమువలె మందగమనముగలదిగ నుండుననియు వైద్యులు వచించెదరు.

మూ. ముహుః సర్పగతిం నాడీం ముహుర్భేకగతిం తథా
వాతపిత్తసముద్భూతాం తాం వదన్తి విచక్షణాః. ౫౮

తా.— నాడి మాటిమాటికి సర్పగమనమును మండూకగతిని బొందియున్నయెడల వాత పిత్తములచే జనించిన గతియని పండితులు వచించెదరు.

మూ. సర్పహంసగతిం తద్వ ద్వాత శ్లేష్మవతీం వదేత్
హరిహంసగతిం ధత్తే పిత్తశ్లేష్మాన్వితా ధరా. ౫౯

తా.— నాడి మాటిమాటికి సర్పగతిని హంసగతిని గలిగియున్నయెడల వాతశ్లేష్మగతి యనియు నాడి మండూక హంసగతులను బొందియున్నయెడల పిత్తశ్లేష్మములవలన గలిగిన గతి యనియు దెలియవలయును.

మూ. కాష్ఠకుట్టో యథా కాష్ఠం కుట్టతే చాతివేగతః
స్థిత్వా స్థిత్వా తథా నాడీ సన్నిపాతే భవే ద్ధ్రువమ్. ౬౦

తా.— వృక్షమును తొలచు కాష్ఠకుట్టమను పిట్ట అతివేగముగా నిలచినిలచి కొయ్యను తొలచినటుల సన్నిపాతమునందు నాడి కొట్టుచుండును.

వృద్ధ హారీతాత్

మూ. స్పన్దతే చైకమానేన త్రింశద్వారం యదా ధరా
స్వస్థానేన తదా నూనం రోగీ జీవతి నాన్యథా. ౬౧

తా.— నాడి స్వస్థానమున ముప్పదిమారులు ఒకేవిధముగ నడచుచుండిన రోగి జీవించును. లేనిచో మరణించును.

మూ. స్థిత్వా స్థిత్వా వహతి యా సా జ్ఞేయా ప్రాణఘాతినీ. ౬౨

తా.— నిలిచి నిలిచి నడచెడి నాడి ప్రాణముల దీయును.

మూ. మన్దంమన్దం శిథిలశిథిలం వ్యాకులంవ్యాకులం వా
స్థిత్వా స్థిత్వా వహతి ధమనీ యాతి సూక్ష్మా చసూక్ష్మా
నిత్యం స్కన్ధే స్ఫురతి పున రప్యఙ్గులీః సంస్పృశే ద్వా
భావై రేవం బహువిధతరై స్సన్నిపాతా దసాధ్యా
తస్య మృత్యుం విజానీయా ద్యస్యేదం నాడిలక్షణమ్ ౬౩

తా.— సన్నిపాతరోగమునందు నాడి మిక్కిలి మందముగను చెదరిచెదరియు మిక్కిలి వ్యాకులముగను నిలిచి నిలిచియు అతిసూక్ష్మముగను నాడి పైకిలాగినటులుండి, భుజమునందు ఎల్లప్పుడు కనుపడుచు వ్రేళ్లయందు అప్పుడప్పుడు చలించుచు నిటుల ననేకభావములను బొందియున్నయెడల నయ్యది అసాధ్యమని యెరుంగునది. ఇట్టినాడిగలవానికి మరణము గలుగునని దెలియవలయును.

మూ. పూర్వం పిత్తగతిం ప్రభఞ్జనగతిం శ్లేష్మాణ మాబిభ్రతీ
మత్యన్తం భ్రమణం ముహుర్విదధతీం చక్రాధిరూఢా మివ
భీష్మత్వం దధతీం * కలాపిగతికాం సూక్ష్మత్వ మాతన్వతీమ్
నో సాధ్యాం ధమనీం వదన్తి మునయో నాడీగతిజ్ఞానినః ౬౪

తా.— మొదట పిత్తగతియు పిమ్మట వాతగతియు అనంతరము శ్లేష్మగతియు గలిగియుండి చక్రభ్రమణమువలె దిరుగుచుండినను భయంకరముగ నుండినను నెమలివలె నడచుచు సూక్ష్మముగ నుండినను అట్టినాడిగలరోగి జీవించదని నాడీశాస్త్రజ్ఞులు వచించెదరు.

మూ. గమ్భీరా యా భవే న్నాడీ యా భవే న్మాంసవాహినీ
యా చ సూక్ష్మాచ వక్రాచ తా మసాధ్యాం విదు ర్బుధాః ౬౫

తా.— గంభీరముగ నుండునాడియు మాంసమును భుజించినవాని నాడివలె కఠినముగ నుండునాడియు సూక్ష్మముగను వక్రముగను నుండునాడియు అసాధ్యమని పండితులు వచించెదరు.

మూ. జ్వరవేగేన ధమనీ సోష్ణా వేగవతీ భవేత్
కామక్రోధా ద్వేగవహా క్షీణా చిన్తాభయప్లుతా. ౬౬

తా.— జ్వరవేగముచే నాడి ఉష్ణముగను వేగముగను కామక్రోధములచే వేగముగను చింతాభయములచే క్షీణించి సూక్ష్మముగను ఉండును.

మూ. మన్దాగ్నేః క్షీణధాతోశ్చ నాడీ మన్దతరా భవేత్
అసృక్పూర్ణా భవే త్కోష్ణా గుర్వీ సామా గరీయసీ. ౬౭

తా.— నాడి అగ్నిమాంద్యమువలనను ధాతుక్షయమునలనను మిక్కిలి మందముగను, రక్తపూర్ణమైననాడి ఉష్ణముగను గురువుగను, ఆమదోషముతో గూడిననాడి మిక్కిలి గురుత్వముగను నడచుచుండును.

---

* పా:— కలాసు పతితాం

మూ. లఘ్వీ వహతి దీప్తాగ్నే స్తథా వేగవతీ భవేత్.
సుఖితస్య స్థిరా జ్ఞేయా తథా బలవతీ మతా.
చపలా క్షుధితస్యాపి తృప్తస్య వహతి స్థిరా. ౬౮

తా.— అగ్నిదీప్తిగలవానినాడి లఘువుగను వేగముగను, స్వస్థునినాడి స్థిరముగను బలిష్ఠముగను ఆకలికొన్నవానినాడి చంచలముగను భోజనాదులచే తృప్తుడైనవానినాడి స్థిరముగను నడచుచుండును,

మూ. మరణే డమరూకస్య భవే దేకదినేన చ
కమ్పతే స్పన్దతేఽత్యన్తం పునః స్పృశతి చాఙ్గులీః
తా మసాధ్యాం విజానీయా న్నాడీం దూరేణ వర్జయేత్. ౬౯

తా.— ఒకదినములోపల మరణించబోవువానినాడి డమరుకమువలె నడచుచుండును. నాడి ఒకప్పుడు మిక్కిలి వణకుచు ఒకప్పుడు కొంచెముగ కదలుచు మరల వైద్యునివ్రేళ్లకు తగులుచుండునాడి అసాధ్యమని తెలిసికొని అట్టినాడిగలరోగిని విడువవలెను.

మూ. స్థిరా నాడీ భవే ద్యస్య విద్యుద్ద్యుతిరివేక్ష్యతే
దినైకం జీవితం తస్య ద్వితీయే మృత్యు రేవ చ. ౭౦

తా.— ఎవనినాడి స్థిరముగ నుండి మెరుపుతీగవలె క్షణమాత్ర మగుపడుచు మరల నదృశ్య మగుచుండునో అట్టివాడు ఒక్కదినముమాత్రము జీవించి రెండవదినమున మృతి నొందును.

మూ. శీఘ్రా నాడీ మలోపేతా శీతలా వాథ దృశ్యతే
ద్వితీయే దివసే మృత్యు ర్నాడీ జ్ఞేయా విచక్షణైః. ౭౧

తా.— నాడి శీఘ్రగమనముగలదిగను దోషయుక్తముగను శీతస్పర్శముగలదిగను నుండెనేని రెండవదినమున మరణించునని బుద్ధిమంతు లెఱుంగవలయును.

మూ. ముఖే నాడీ వహే త్తీవ్రా కదాచి చ్ఛీతలా వహేత్
ఆయాతి పిచ్ఛిలః స్వేదః సప్తరాత్రం నజీవతి. ౭౨

తా.— నాడి ముఖమందు (వాతస్థానమున) తీవ్రముగనడచుచు ఒకప్పుడు శీతస్పర్శము గలదియగుచు బంక చెమట బట్టినయెడల రోగి యేడుదినములలోపలనే మరణించును.

మూ. దేహే శైత్యం ముఖే శ్వాసో నాడీ తీవ్రా విదాహినీ
మాసార్ధం జీవితం తస్య నాడీ విజ్ఞానిభాషితమ్. ౭౩

తా.— దేహము శీతలముగనుండి ఉచ్ఛ్వాసనిశ్వాసములు నోటినుండి వెడలుచు నాడి తీవ్రముగను దాహయుక్తముగను నడచుచుండినయెడల అట్టిరోగి పదునైదుదినములు మాత్రము జీవించునని నాడీ శాస్త్రజ్ఞులు వచించిరి,

మూ. ముఖే నాడీ యదా నాస్తి మధ్యే శైత్యం బహిఃక్లమః
యదా మన్దా భవేన్నాడీ త్రిరాత్రం నైవ జీవతి. ౨౪

తా.— నాడి త్రిస్థానములలో వాతస్థానమునం దగుపడక పిత్తస్థానమున శీతలము గలిగి వెలుపల క్లమము స్తైణ్యము గలిగి మందముగ నడచుచున్నయెడల రోగి మూడుదినములలోపల మృతిజెందును.

మూ. అతిసూక్ష్మా ఽతివేగా చ శీతలాచ భవేద్యది
తదా వైద్యో విజానీయా ద్రోగిణం చ గతాయుషమ్. ౨౫

తా.— నాడి అతిసూక్ష్మముగను, అతివేగముగను, అతిశీతలముగను నుండిన రోగికి ఆయుస్సు దీరినదని వైద్యులెరుంగవలయును.

మూ. విద్యుద్వ ద్రోగిణో నాడీ దృశ్యతే చ న దృశ్యతే
అకాలవిద్యుత్వాతేవ స గచ్ఛే ద్యమశాసనమ్. ౨౬

తా.— రోగియొక్క నాడి మెరుపుతీగవలె ఒకప్పుడు కనబడుచు ఒకప్పుడు కనబడకుండిన యెడల పిడుగుదెబ్బతినినవానివలె వెంటనే మరణించును.

మూ. తిర్యగుష్ణా చ యన్నాడీ సర్పగా వేగవత్తరా
కఫపూరితకణ్ఠస్య జీవితం తస్య దుర్లభమ్. ౨౭

తా.— నాడి తిర్యగ్గమనముగలదిగను; ఉష్ణముగను. సర్పగతిగ్గలదిగను, అతివేగముగ నడచునదిగను నుండి కంఠము కఫముచే నిండియున్నయెడల నట్టిరోగి జీవించుట దుర్లభము.

మూ. చేలాఞ్చలితవేగా చ నాసికాధారసంయుతా
శీతలా దృశ్యతే యా చ యామమధ్యే చ మృత్యుదా. ౨౮

తా,— నాడి గాలికి వస్త్రముయొక్క చెరుగు యెగిరినటుల చలించుచుండి ఉచ్ఛ్వాస నిశ్వాసగమనము ననుసరించి నడచుచు శీతలముగ నుండిన నొకయామములోపల మరణమును గలిగించును.

మూ. దృశ్యతే చరణే నాడీ కరే నైవాభిదృశ్యతే
ముఖం వికసితం యస్య తం దూరం పరివర్జయేత్. ౨౯

తా.— నాడి యెవనికి చేతియం దగుపడక పాదమునందుమాత్ర మగుపడుచుండి ముఖము వికసించియుండునో ఆరోగిని వైద్యుడు విడువవలెను.

మూ. వాతపిత్తకఫాశ్చాపి త్రయో యస్యాం సమాహితాః
కృచ్ఛ్రసాధ్యా మసాధ్యాం వా ప్రాహు ర్వైద్యవిశారదాః. ౩౦

తా.— త్రిదోషప్రకోపలక్షణము లొక్కసారిగ నాడియం దగుపడిన రోగము కృచ్ఛ్రసాధ్యమనిగాని అసాధ్యమనిగాని వైద్యవరులు వచించెదరు.

మూ. వక్రా చ చపలా శీతస్పర్శా వాతజ్వరే భవేత్
ద్రుతా చ సరలా దీర్ఘా చోష్ణా పిత్తజ్వరే భవేత్
మన్దా చ సుస్థిరా శీతా పిచ్ఛిలా శ్లేష్మతో భవేత్. ౨౧

తా.— వాతజ్వరమునందు నాడి వక్రముగను చంచలముగను శీతస్పర్శముగలదిగను, పిత్తజ్వరమునందు నాడి వేగముగను సరళముగను, దీర్ఘముగను ఉష్ణముగను, శ్లేష్మజ్వరమునందు నాడి మందముగను స్థిరముగను శీతలముగను నునుపుగను నుండును.

మూ. వక్రాచ చపలా చైషత్ కఠినా వాతపిత్తజా
ఈష చ్చ దృశ్యతే స్ప*ష్టా మన్దా స్యాచ్ఛ్లేష్మవాతజా
సూక్ష్మా శీతా స్థిరా నాడీ పిత్తశ్లేష్మసముద్భవా. ౨౨

తా.— వాతపిత్తవ్యాధియందు నాడి వక్రముగను కొంచెముచపలముగను కఠినముగను శ్లేష్మవాతవికారమునందు నాడి ఒకప్పుడు స్పష్టముగను ఒకప్పుడు మందముగను, పిత్తశ్లేష్మకోపమునందు నాడి సూక్ష్మముగను శీతలముగను స్థిరముగను నడచుచుండును.

మూ. హంసగా చైవ యా నాడీ తథైవ గజగామినీ
ముఖం ప్రశస్తఞ్చ భవే త్తస్యారోగ్యం భవే త్సదా. ౨౩

తా.—ఎవనియొక్క నాడి హంసగమనముగలదిగను గజగమనముగలదిగను నుండి ముఖము ప్రసన్నముగ నుండునో అట్టిరోగికి తప్పక ఆరోగ్యము కలుగును.

మూ. యద్రోగిణః కరం స్పృష్ట్వా స్వకరం క్షాళయే ద్యది
రోగా స్తస్య వినశ్యంతి పఙ్కః ప్రక్షాళనా ద్యథా. ౨౪

తా.— వైద్యుడు రోగిని పరీక్షించినపిమ్మట తనచేతులను కడిగికొనినయెడల ప్రక్షాళనముచే బురదపోవునటుల రోగియొక్క రోగము నశించును.

అథమూత్రపరీక్షా

మూ. అథాతః సమ్ప్రవక్ష్యామి మూత్రస్య చ పరీక్షణమ్
యేన విజ్ఞాతమాత్రేణ రోగచిహ్నం ప్రకాశ్యతే. ౨౫

తా.— మూత్రపరీక్షవలన రోగలక్షణము చక్కగా తెలియును గనుక నిక మూత్రపరీక్షను జెప్పెదను.

మూ. నిశా న్త్యయామే ఘటికాచతుష్టయే
ఉత్థాప్య వైద్యః కిల రోగిణం చ
మూత్రం ధృతం కాచమయే చ పాత్రే
సూర్యోదయే తత్సతతం పరీక్ష్యమ్. ౨౬

---

*పా:— స్పృష్టా

తా.— వేకువజామున నాలుగుగడియలప్రొద్దుండగ వైద్యుడు రోగిని నిదురనుండిలేపి మూత్రమును సీసాలోకి పట్టించి సూర్యోదయకాలమున పరీక్షించవలయును.

మూ. తస్యాద్యధారాం పరిహృత్య మధ్య-
ధారోద్భవం తత్పరిధారయిత్వా
సమ్యక్పరిజ్ఞాయ గదస్య హేతుమ్
కుర్యాచ్చికిత్సాం సతతం హితాయ. ౪౭

తా.— మూత్రమును బట్టునపుడు ఆద్యంతధారలను వదలి మధ్యధారనుమాత్రమే సీసాలోకి పట్టి పరీక్షించి రోగకారణమును బాగుగ తెలిసికొని చికిత్సచేయవలయును.

మూ. వాతే చ పాణ్డురం మూత్రం సఫేనం కఫరోగిణః
రక్తవర్ణం భవేత్పిత్తే ద్వన్ద్వజే మిశ్రితం భవేత్
సన్నిపాతే చ కృష్ణం స్యాదేతన్మూత్రస్య లక్షణమ్. ౪౮

తా.— వాతరోగమునందు మూత్రము తెల్లగను కఫరోగమునందు నురుగుగలదిగను పిత్తరోగమునందు రక్తవర్ణముగను ద్వంద్వరోగమునందు మిశ్రవర్ణముగలదిగను సన్నిపాతరోగమునందు నల్లగను ఉండును.

మూ. పరీక్షా విధివత్కార్యా రోగిమూత్రస్య తత్త్వతః
తృణేన దాపయేత్తైలబిన్దుం తత్రాతిలాఘవాత్. ౪౯

తా. రోగియొక్క మూత్రమును శాస్త్రోక్తముగ బరీక్షించి తెలిసికొనుటకు తృణముచే తైలబిందువును మూత్రమునందు చెదరకుండునటుల లాఘవగముగ వేయవలయును.

మూ. వికాసితం తైలమథాశు మూత్రే
సాధ్యః స రోగో నవికాసితం చేత్
స్యాత్కష్టసాధ్యస్తలగే త్వసాధ్యో
నాగార్జునేనైవ కృతా పరీక్షా. ౫౦

తా.— మూత్రమునందు వేయబడిన తైలబిందువు తత్క్షణమున అంతటను వ్యాపించినచో రోగము సుసాధ్యమనియు అట్లువ్యాపించక వేసినచోటనే బిందురూపముగ నిలిచియుండినయెడల కష్టసాధ్యమనియు తైలబిందువు మునిగి మూత్రమున కధోభాగమున జేరినయెడల అసాధ్యమనియు నాగార్జునుడు పరీక్షించి నిర్ణయించెను.

మూ. నీలం చ రూక్షం కుపితే చ వాయౌ
పీతారుణం తైలసమం చ పిత్తే
స్నిగ్ధం కఫే పల్వలవారితుల్యమ్
స్నిగ్ధోష్ణరక్తం రుధిరప్రకోపే ౫౧

తా.— మూత్రము వాతప్రకోపమునందు నల్లగను రూక్షముగను (జిడ్డులేకను), పిత్తరోగమునందు పసుపుకలసిన యెరుపురంగుగలదిగను తైలముతో సమానముగను, కఫరోగమునందు జిడ్డుగను బురదనీటివలెను, రక్తప్రకోపమునందు స్నిగ్ధముగను రక్తవర్ణముగలదిగను వెచ్చగను నుండును.

మూ. మాతులుఙ్గరసాభాసం సౌవీరాభం జలోపమమ్
ప్రపాకరహితానాం చ మూత్రం చన్దనసన్నిభమ్. ౯౨

తా.— జీర్ణశక్తిలేనివానిమూత్రము మాదీఫలరసమువలెను సౌవీరము (కాంజికభేదము) వలెను నీటివలెను చందనోదకమువలెను ఉండును.

మూ. అజీర్ణప్రభవే రోగే మూత్రం తణ్డులతోయవత్
నవజ్వరే ధూమ్రవర్ణం బహుమూత్రం ప్రజాయతే. ౯౩

తా.— అజీర్ణమువలన గలిగినవ్యాధియందు మూత్రము బియ్యపుకడుగు నీటివలెను తరుణజ్వరమునందు మూత్రము ధూమ్రవర్ణము (పొగరంగు) గలిగి అధికముగను వెడలుచుండును.

మూ. పిత్తానిలే ధూమ్రజలాభముష్ణమ్
శ్వేతం మరుచ్ఛ్లేష్మణి బుద్బుదాభమ్
తచ్ఛ్లేష్మపిత్తే కలుషం సరక్తమ్
జీర్ణజ్వరే ఽసృక్సదృశం చ పీతమ్
స్యాత్సన్నిపాతాదపి మిశ్రవర్ణమ్
తూర్ణం విధిజ్ఞేన విచారణీయమ్. ౯౪

తా.— వాతపిత్తవ్యాధియందు మూత్రము పొగరంగుగలిగి నీటివలెను వెచ్చగను వాతశ్లేష్మమునందు తెల్లగను నురుగుగలదిగను శ్లేష్మపిత్తమునందు కలుషముగను యెఱ్ఱగను జీర్ణజ్వరమునందు రక్తవర్ణముగను పసుపుపచ్చగను సన్నిపాతమునం దనేక వర్ణములు గలదిగను ఉండునని వైద్యులెరుంగవలయును.

మూ. పూర్వాశాం వర్ధతే బిన్దుర్యదా శీఘ్రం సుఖీ భవేత్
దక్షిణాశాం జ్వరో జ్ఞేయస్తథారోగ్యం క్రమాద్భవేత్. ౯౫
ఉత్తరస్యాం యదా బిన్దోః ప్రసరః సంప్రజాయతే
అరోగితా తదా నూనం పురుషస్య న సంశయః
వారుణ్యాం ప్రసరేద్బిన్దుః సుఖారోగ్యం తదాఽఽదిశేత్. ౯౬

తా.— మూత్రమునందు వేయబడిన తైలబిందువు తూర్పుదిక్కునకు వ్యాపించినచో శీఘ్రముగ నారోగ్యము కలుగుననియు దక్షిణపుదిక్కునకు వ్యాపించినయెడల రోగి జ్వరితుడనియు క్రమముగ నారోగ్యము గలుగుననియు తెలియనగును.

మూత్రమునందు వేయబడిన తైలబిందువు ఉత్తరపుదిక్కునకు వ్యాపించినయెడల వ్యాధి

కుదిరినదనియు పడమటిదిక్కునకు వ్యాపించినయెడల ఆరోగ్యముకలుగుననియు వచించవలెను.

మూ. ఐశాన్యాం వర్ధతే బిన్దు ర్ధ్రువం మాసేన నశ్యతి
ఆగ్నేయ్యాం తు తథా జ్ఞేయం నైరృత్యాం ప్రసరే ద్యది. ౯౭

మూ. ఛిద్రితశ్చ భవే త్పశ్చాత్ ధ్రువం మరణ మేవచ
వాయవ్యాం ప్రసరే ద్బిన్దుః సుధయాపి వినశ్యతి. ౯౮

తా.— మూత్రమునందు వేయఁబడిన తైలబిందువు ఈశాన్యమునకు వ్యాపించినను ఆగ్నేయమునకు వ్యాపించినను ఒక మాసములోపల రోగి తప్పక మృతిజెందును. నైరుతిదిక్కునకు వ్యాపించి మధ్యరంధ్రములుగలదిగ నగునేని నిశ్చయముగ రోగి మరణించును. వాయవ్యమూలకు వ్యాపించెనేని అమృతపానమొనర్చినను రోగి జీవింపవేరడు.

మూ. వికాసితం హలం కూర్మం సైరిభాకారసంయుతమ్
కరణ్డమణ్డలం వాపి శిరోహీననరం తథా. ౯౯
గాత్రఖణ్డశ్చ శస్త్రశ్చ ఖడ్గం ముసలపట్టిశమ్
శరశ్చ లగుడం చైవ తథైవ త్రిచతుఃపథమ్
బిన్దురూపం నరో దృష్ట్వా నకుర్వీత క్రియాం క్వచిత్. ౧౦౦

తా.— మూత్రమునందు వ్యాపించిన తైలబిందువు నాగలి తాఁబేలు దున్నపోతు కరండము (బరిణ) మండలము శిరస్సులేని మనుష్యాకృతి శరీరావయవములలో నేదేని ఒక అవయవము శస్త్రము ఖడ్గము రోకలి పట్టిసము బాణము దుడ్డుగఱ్ఱ మూడు లేక నాలుగు త్రోవలుకలియుచోటు వీనియాకారము కలిగియుండెనేని యట్టిరోగికి చికిత్సజేయం జనదు.

మూ. హంస కారణ్డ తాటాకం కమలం గజ చామరమ్
ఛత్రం వా తోరణం హార్మ్యం సుపూర్ణం దృశ్యతే యది
అరోగతా ధ్రువం జ్ఞేయా తదా కుర్యా త్ప్రతిక్రియామ్. ౧౦౧

తా.— మూత్రమునందు వికసించిన తైలబిందువు హంస నీటికోడి చెరువు కమలము ఏనుగు చామరము, ఛత్రము తోరణము, మేడ అనువీని యాకారమువంటి యాకారము గలిగియుండెనేని ఆరోగ్యము తప్పకకలుగునని తెలిసికొని చికిత్స నొనర్పవలెను.

మూ. తైలబిన్దు ర్యదా మూత్రే చాలనీసదృశో భవేత్
కులదోషో ధ్రువం జ్ఞేయః ప్రేతదోషసముద్భవః. ౧౦౨

తా.— మూత్రమునందు వేయబడిన తైలబింగువు జల్లెడవలె రంధ్రయుక్తముగనుండెనేని అట్టిరోగము వంశక్రమాగతమైనదనియు ప్రేతదోషమనియు తెలియనగును.

మూ. నరాకారం ప్రజాయేత కింవాస్యా న్మస్తకద్వయమ్

భూతదోషం విజానీయా ద్భూతవిద్యాం తదాచరేత్. ౧౦౩

తా.— మూత్రమునందలి తైలబిందువు మనుష్యాకారముగ గాని రెండుతలలవలెగాని యేర్పడినయెడల భూతదోషమని తెలిసికొని భూతచికిత్సను జేయించవలెను.

మూ. మఞ్జిష్ఠాభం ధూమ్రవర్ణం చ నీలమ్
స్నిగ్ధం మూత్రం వారితుల్యం చ శీతమ్
జ్ఞాత్వా చిత్తే బుద్ధిమా న్మానుషాణామ్
కుర్యా త్త్వ న్తర్భేషజం రోగిణాంచ. ౧౦౪

తా.— మంజిష్ఠవలె యెఱ్ఱగను ధూమ్రవర్ణముగలదిగను నల్లగను జిడ్డుగను నీటివలెను చల్లగను నుండురోగిమూత్రమును చూచి దోషనిర్ణయముచేసి వ్యాధిని తెలిసికొని చికిత్సచేయవలయును.

మూ. సర్పాకారం భవే ద్వాతా చ్ఛత్రాకారం తు పిత్తతః
ముక్తాకారం బలాసా త్స్యాదేత న్మూత్రస్య లక్షణమ్. ౧౦౫

తా.— మూత్రమందు వేయబడిన తైలబిందువు వాతరోగమునందు సర్పాకారముగను పిత్తరోగమునందు ఛత్రాకారముగను శ్లేష్మరోగమునందు ముత్యమువంటియాకారముగలదిగను నుండును.

మలపరీక్షా

మూ. వాతా న్మలే తు దృఢతా శుష్కతా చాపి జాయతే
పీతతా జాయతే పిత్తా చ్ఛుక్లతా శ్లేష్మతో భవేత్
సన్నిపాతే చ సర్వాణి లక్షణాని భవన్తి హి. ౧౦౬

తా.— మలము వాతరోగమునందు గట్టిగను శుష్కముగను పిత్తరోగమునందు పీతవర్ణముగను శ్లేష్మరోగమునందు తెల్లగను సన్నిపాతరోగమునందు పైచెప్పిన త్రిదోషలక్షణములు గలదిగను ఉండును.

మూ. త్రుటితం ఫేనిలం రూక్షం ధూమలం వాతకోపతః
వాతశ్లేష్మవికారే చ జాయతే కపిశం మలమ్. ౧౦౭
బద్ధం సుత్రుటితం పీతశ్యామం పిత్తానిలా ద్భవేత్
పీతశ్వేతం శ్లేష్మపిత్తా దీషత్సాన్ద్రం చ పిచ్ఛిలమ్
శ్యామం త్రుటితపీతాభం బద్ధం శ్వేతం త్రిదోషతః. ౧౦౮

తా.— వాతప్రకోపముచే మలము పెంటికలుగను నురుగుగను రూక్షముగను ధూమ్రవర్ణముగను వాతశ్లేష్మరోగమునందు కపిశవర్ణముగను పిత్తవాతవికారమునందు బద్ధముగను పెంటికలుగను పసుపుగలసిన నలుపురంగుగలదిగను పిత్తశ్లేష్మరోగమునందు పీతశ్వేత (పసుపుగలసిన తెలుపు) వర్ణము

గలదిగను కొంచెము చిక్కగను జిగురుగను సన్నిపాతమునందు మలము నల్లగను పెంటికలుగను పీతవర్ణముగను, బద్ధముగను, తెల్లగను ఉండును.

మూ. దుర్గన్ధశ్శీ 1 తలశ్చైవ విష్టోత్సర్గో యదా భవేత్
తదాఽజీర్ణం మలం వైద్యై ర్దోషజ్ఞైః పరిభణ్యతే. ౧౦౯

తా.— మలము దుర్గంధముగను, శీతలముగను లేకశిథిలముగను వెడలుచుండెనేని అజీర్ణవ్యాధియని వైద్యులు చెప్పుదురు.

మూ. కపిలం ఘుటియుక్తం చ యది వర్చోఽవలోక్యతే
ప్రక్షీణమలదోషేణ దూషితః పరికథ్యతే. ౧౧౦

తా.— మలము కపిలవర్ణముగలిగి పెంటికలుగ వెడలుచుండినయెడల క్షీణమల లక్షణమని వైద్యులు వచించెదరు.

మూ. సితం మహత్పూతిగన్ధం మలం జ్ఞేయం జలోదరే
శ్యామం క్షయే 2 త్వామవాతే పీతం సకటివేదనమ్. ౧౧౧

తా.— జలోదరవ్యాధియందు మలము తెల్లగను మిక్కిలిదుర్గంధయుక్తముగ నుండునని తెలియవలయును. క్షయరోగమునందు మలము నల్లగను ఆమవాతమునందు కటివేదన గలిగించునదిగను పచ్చగను వెడలుచుండును.

మూ. అతికృష్ణం చాతిశుభ్ర మతిపీతం తథాఽరుణమ్
మరణాయ మలం కిన్తు భృశోష్ణం మృత్యవే ధ్రువమ్. ౧౧౨

తా.— మలము మిక్కిలినల్లగగాని, మిక్కిలితెల్లగగాని, మిక్కిలిపచ్చగగాని, మిక్కిలియెఱ్ఱగగాని వెడలుచుండినయెడల మరణముగలుగును. మరియు మలము మిక్కిలి వెచ్చగవెడలుచుండినను తప్పకమరణముగలుగును.

అన్యచ్చ

మూ. వాతస్య చ మలం కృష్ణం తతః పిత్తస్య పీతవిట్
రక్తవర్ణం మలం కిఞ్చి న్మలం శ్వేతం కఫోద్భవమ్. ౧౧౩
ఆమం వా శ్లేష్మజం ప్రాహు ర్మిశ్రితం ద్వన్ద్వజం వదేత్
అపక్వం స్యా దజీర్ణే తు పక్వం 3 స్వస్థమలం భవేత్. ౧౧౪

తా.— వాతరోగమునందు మలము నల్లగను, పిత్తరోగమునందు పచ్చగను యెఱ్ఱగను, కఫరోగమునందు తెల్లగను, ఆమయుక్తముగను, ద్వంద్వరోగమునందు మిశ్రవర్ణముగలదిగను అజీర్ణమునందపక్వముగను వెడలుచుండును. ఆరోగ్యవంతునిమలము పక్వమైనదిగ నుండును.

---

1 పా:—శిథిలః. 2. పా:—‘ఆమ వతి 3. పా:—స్వచ్ఛమలం.

మూ. అత్యగ్నౌ పీడితం శుష్కం మన్దాగ్నౌ తు ద్రవీకృతమ్
దుర్గన్ధం చన్ద్రికాయుక్త మసాధ్యమల లక్షణమ్. ౧౧౫

తా.— తీక్ష్ణాగ్నిగలరోగిమలము పిప్పిగను శుష్కముగను, మందాగ్నిగలవానిమలము ద్రవముగను నుండును. మలము దుర్గంధయుక్తముగను చంద్రికాయుక్తముగ (తళతళ లాడుచుండునటుల) ను నుండెనేని అట్టిరోగ మసాధ్యము.

జిహ్వాపరీక్షా

మూ. జిహ్వా శీతా ఖరస్పర్శా స్ఫుటితా మారుతేఽధికే
రక్తా శ్యామా భవే త్పిత్తే కఫే శుభ్రాఽతిపిచ్ఛిలా. ౧౧౬
మిశ్రితే మిశ్రితా జ్ఞేయా సర్వలక్షణవర్జితా
కృష్ణా సకణ్టకా శుష్కా సన్నిపాతాధికే తు సా. ౧౧౭

తా.— వాతాధిక్యమునందు నాలుక చల్లగను గఱుకుగను పగుళ్లుగలదిగనుండును. పిత్తాధిక్యమునందు యెఱ్ఱగను శ్యామవర్ణముగను, కఫాధిక్యమునందు తెల్లగను మిక్కిలి జిగటగలదిగను ఉండును. ద్వంద్వరోగములందు మిశ్రలక్షణములు గలదిగను, సన్నిపాతమునందు పైలక్షణములేవియు లేక నల్లగను ముండ్లుగలదిగను చెమ్మలేక యెండిపోయినదిగను ఉండును.

మూ. వాతే చ మధురాస్యత్వం పిత్తే చ కటుకం తథా
మధురామ్లం కఫే చైవ సర్వలిఙ్గం త్రిదోషజే
అజీర్ణంఘృతపూర్ణం స్యా త్కషాయం చా గ్నిమాన్ద్యకే. ౧౧౮

తా.— వాతరోగమునందు నోరు తియ్యగను పిత్తరోగమునందు చేదుగను, కఫరోగమునందు తీపు పులుపుగలదిగను సన్నిపాతమునందు పై చెప్పినలక్షణము లన్నియు గలదిగను అజీర్ణమునందు నేతితో నిండి (నేయి పూసి) నటులను అగ్నిమాంద్యమునందు వగరుగను ఉండును.

శబ్దపరీక్షా

మూ. గురుస్వరో భవే చ్ఛ్లేష్మా స్ఫుటవక్తా చ పిత్తలః
ఉభాభ్యాం రహితో వాతః స్వరత శ్చైవ లక్షయేత్. ౧౧౯

తా.— శ్లేష్మరోగి గురుస్వరముగలవాడుగను పిత్తరోగి స్ఫుటమైన స్వరముగలవాడుగను వాతరోగి పైరెండులక్షణములులేక హీనస్వరముగలవాడుగను ఉండును.

స్పర్శపరీక్షా

మూ. పిత్తరోగీ భవే దుష్ణో వాతరోగీ చ శీతలః
* ఆర్ద్రోత్రః స్స భవేచ్ఛ్లేష్మా స్పర్శత శ్చైవ లక్షయేత్. ౧౨౦

---

* పా:— శ్లేష్మల స్స్వేదార్ద్రః

తా.— పిత్తరోగిశరీరము ఉష్ణస్పర్శముగను వాతరోగిశరీరము శీతముగను శ్లేష్మరోగిశరీరము ఆర్ద్రముగను (తడిగను) ఉండునని స్పర్శముచే నెఱుంగవలయును.

దృక్పరీక్షా

మూ. రూక్షా ధూమ్రా తథా రౌద్రా చలా చా న్తర్జ్వలత్యపి
దృష్టి ర్యదా తదా వాతరోగం రోగవిదో జగుః. ౧-౨౧

దీపద్వేషి చ సన్తప్తం పీతం పిత్తేన లోచనమ్
జలార్ద్రం జ్యోతిషా హీనం స్నిగ్ధం మన్దం కఫేన తత్. ౧-౨౨

తా.— వాతరోగమునందు నేత్రములు రూక్షముగను, పొగరంగు గలవిగను, భయంకరముగను, చంచలముగను, లోపల మంటగలవిగను నుండును. పిత్తరోగమునందు నేత్రములు దీపము యొక్క వెలుగును సహించజాలక మంటగలిగి పచ్చగనుండును. కఫరోగమునందు నేత్రములు తేజోవిహీనమై జలముచే తడిసి జిడ్డుగలిగి మంద దృష్టిగలవియై యుండును.

మూ. ద్వన్ద్వదోషే భవే న్మిశ్రం తూర్ణం తూర్ణం విలోచనమ్
శ్యామవర్ణం చ నిర్భుగ్నం తన్ద్రామోహసమన్వితమ్
రౌద్రశ్చ రక్తవర్ణశ్చ భవే చ్చక్షు స్త్రిదోషతః. ౧-౨౩

తా.— ద్వంద్వరోగమునందు నేత్రములు మిశ్రలక్షణములుగలవిగను, మిక్కిలి చాంచల్యముగలవిగను, ఉండును. సన్నిపాతమునందు నేత్రములు నల్లగను వక్రముగను, వణికిపాటుగలవిగను, మోహముగలవి (జ్ఞానము నశించినవి)గను భయంకరముగను, యెఱ్ఱగను ఉండును.

మూ. ఏకం చక్షు ర్యదా భీమం ద్వితీయం మీలితం భవేత్
త్రిభి ర్దినై స్తదా రోగీ స యాతి యమమన్దిరమ్.

తా.— రోగికి ఒకకన్ను భయంకరముగనుండి రెండవ నేత్రము మూసికొనిపోయినచో మూడు దినములలోపల మరణము సంభవించును.

మూ. జ్యోతిర్విహీనం సహసా రోగిణో యస్య లోచనమ్
ఈషత్కృష్ణం స నియతం ప్రయాతి యమశాసనమ్. ౧-౨౪

తా.— ఏరోగికి తటాలున నేత్రములలో చూపునశించి కొంచెము నల్లగ నగునో ఆరోగి తప్పక మృతిజెందును

మూ. సరక్తం కృష్ణవర్ణం చ రౌద్రం చ ప్రేక్ష్యతే యదా
ఇతి లిఙ్గైర్విజానీయా న్మృత్యు శ్చేవ నసంశయః. ౧౨౬

తా.— రోగియొక్క నేత్రము యెఱుపుగలిసిన నల్లపురంగుగలిగి భయంకరముగ నగుపడుచుండిన యెడల నిస్సంశయముగ మరణము సంభవించును.

మూ. ఏకదృష్టి రచైతన్యో భ్రమస్ఫురితతారకః
ఏకరాత్రేణ నియతం పరలోకపథం వ్రజేత్ ౧౨౭

తా.— రోగికి జ్ఞానముతప్పి నేత్రములు రెప్పపాటులేనివిగనుండి భ్రమణముపొందిన నల్లగ్రుడ్డు వణకుచుండినయెడల అట్టిరోగి ఒకరాత్రిలోపల మృతిజెందును.

ఆకృతిపరీక్షా

మూ. విభుత్వా దాశుకారిత్వా ద్బలిత్వా దన్యకోపనాత్
స్వాతన్త్ర్యా ద్బహురోగత్వా ద్దోషాణాం ప్రబలోఽనిలః. ౧౨౮

తా.— సర్వవ్యాపకత్వశక్తివలనను శీఘ్రకారియగుటవలనను బలముగలదియగుట వలనను, ఇతరదోషదూష్యములవలనను ప్రకోపింపజేయునదగుటవలనను, స్వాతంత్ర్యముగలదగుటవలను అనేక వ్యాధులను కలిగించునదగుటవలనను త్రిదోషములలో వాతదోషము బలీయమైనదని యెఱుగవలయును.

మూ. ప్రాయోఽతఏవ పవనాధ్యుషితా మనుష్యా
దోషాత్మకాః స్ఫుటితధూసరకేశగాత్రాః
శీతద్విషశ్చలధృతిస్మృతిబుద్ధిచేష్టా
సౌహార్దదృష్టి గతయో ఽతి బహుప్రలాపాః. ౧౨౯

తా.— వాతము పూర్వోక్తగుణములు గలదిగనుకనే ప్రాయికముగ వాతప్రకృతిగలమనుజులు దుష్టస్వభావముగలవారుగను స్ఫుటితములును ధూసరములు (బూడిదరంగు) ను నగు వెంట్రుకలును శరీరావయవములు గలవారుగను, శైత్యమును సహించలేనివారుగను, చంచలములైన ధైర్యము, స్మృతి, బుద్ధి, చేష్ట, సౌహార్దము, దృష్టి, గమనము యివి గలవారుగను, అధికముగా మాటలాడు వారుగను ఉందురు.

మూ. పిత్తం వహ్ని ర్వహ్నిజం వా యదస్మా
త్పిత్తోద్రిక్త స్తీవ్రతృష్ణా బుభుక్షుః
గౌరోష్ణాఙ్గ స్తామ్రహస్తాఙ్ఘ్రివక్త్రః
శూరో మానీ పిఙ్గకేశోఽల్పరోమా. ౧౩౦

తా.— ధన్వంతరి మతము ప్రకారము పిత్తము అగ్నిస్వరూపము లేక అగ్నిచే కలిగినది. కాబట్టి పిత్తప్రకృతి గలమనుజుడు అధికముగ దప్పి ఆకలి కలిగి పచ్చగను వెచ్చగను నుండు శరీరావయవములు కలిగి హస్తములు పాదములు ముఖము యెఱ్ఱబడి పరాక్రమశాలియై మానసుడై కపిలవర్ణముగల తల వెండ్రుకలు అల్పరోమములు గలవాడై ఉండును.

మూ. శ్లేష్మా సోమః శ్లేష్మల స్తేన సౌమ్యో
గూఢ స్నిగ్ధశ్లిష్టసన్ధ్యస్థిమాంసః
క్షుత్తృట్ఛోకక్లేశ ఘర్మైరతప్తో
బుద్ధ్యా యుక్త స్సాత్విక స్సత్యసన్ధః ౧౩౧

తా.— శ్లేష్మము సోమాత్మకమగుటవలన శ్లేష్మప్రకృతి గలమనుజుడు సౌమ్యస్వభావము గలవాడుగను, గూఢములును స్నిగ్ధములును, ఒండొంటితో కలిసినవియు నగుసంధులు యెముకలు మాంసము గలవాడుగను, ఆకలి దప్పి దుఃఖము కష్టము యెండ వీనిచే పీడింపబడనివాడుగను, బుద్ధిమంతుడుగను, సత్వగుణముగలవాడుగను, సత్యసంధుడుగను ఉండును.

మూ. అధృతి రదృఢసౌహృదః కృతఘ్నః
కృశపరుషో ధమనీ తతః ప్రలాపీ
ద్రుతగతి రటనోఽనవస్థితాత్మా
వియతి చ గచ్ఛతి సంభ్రమేణ సుప్తః. ౧౩౨

అవ్యవస్థితమతి శ్చలదృష్టి
ర్మన్దరత్నధనసఞ్చయమిత్రః
కిఞ్చి దేవ విలప త్యనిబద్ధమ్
మారుతప్రకృతి రేష మనుష్యః ౧౩౩

తా.— వాతప్రకృతిగల మనుజుడు ధైర్యములేనివాడుగను, చంచలమైన స్నేహభావము గలవాడుగను, కృతఘ్నుడుగను కృశించినట్టియు అధికముగా నరములచే వ్యాపింపబడినదియు నగు శరీరముగలవాడుగను తొందరగ నడచువాడుగను తొందరగ మాటలాడువాడుగను నిరర్థకముగా మాటలాడువాడుగను చపలచిత్తుడుగను నిదురలో ఆకాశమున సంచరించుస్వభావముగలవాడుగను చిత్తస్వాస్థ్యములేనివాడుగను చంచలమైన చూపుగలవాడుగను అల్పమైనమిత్రులు ధనము రత్నములుగల వాడుగను అసంబద్ధముగను అల్పముగను మాటలాడువాడుగను ఉండును.

మూ. మేధావీ నిపుణమతిర్విగల్భవక్తా
తేజస్వీ సమితిషు దుర్నివారవీర్యః
సుప్త స్సన్ కనకపలాశకర్ణికారాన్
సమ్పశ్యే దపి చ హుతాశవిద్యుదుల్కాః. ౧౩౪

మూ. న భయా త్ప్రణమే దనతే ష్వమృదుః
ప్రణతే ష్వపి సాన్త్వనదానపరః
భవతీహ సదా వ్యథితాస్యగతిః
స భవే దిహ పిత్తమయప్రకృతిః, ౧౩౫

తా.— పిత్త ప్రకృతిగల మనుజుడు ధారణాశక్తిగలవాడుగను, నేర్పరితనము, ప్రగల్భముగ మాటలాడుట తేజస్సుగలిగియుండుట యుద్ధమునందు దుర్వారపరాక్రమము గలిగియుండుట యీలక్షణములు గలవాడుగను స్వప్నమునందు స్వర్ణము మోదుగపువ్వు కొండగోగు అగ్ని మెరుము ఉల్కాపాతము వీనిని గాంచువాడుగను, భయపడి యితరులకు లొంగనివాడుగను లొంగనివారియెడల కాఠిన్యముగలవాడుగను తనను ఆశ్రయించినవారియెడల ప్రియవచనములు బలుకువాడుగను దాతృత్వము గలవాడుగను అప్పుడప్పుడు నోటిపూత మొదలగు వానిచే పీడింపబడువాడుగను ఉండును.

మూ॥ శుక్లాక్షః స్థిరకుటిలాలినీలకేశో
లక్ష్మీవాన్ జలదమృదఙ్గసింహఘోషః
సుప్త స్సన్ స కమల హంస చక్రవాకాన్
సంపశ్యే దపి చ జలాశయా న్మనోజ్ఞాన్. ౧౩౬

రక్తాన్తనేత్ర స్సువిభక్తగాత్రః
స్నిగ్ధచ్ఛవి స్సత్త్వగుణోపపన్నః
క్లేశక్షమో మానయితా గురూణామ్
జ్ఞేయో బలాసప్రకృతి ర్మనుష్యః. ౧౩౭

తా.— తెల్లని నేత్రములను కలిగియుండుట దృఢముగను వంకరగను నల్లగను ఉండు వెంట్రుకలను గలిగి ఉండుట శ్రీమంతుడుగనుండుట మేఘగర్జనమువలెను మృదంగధ్వనివలెను సింహగర్జనమువలెను మాటలాడుట స్వప్నమునందు తామరపుష్పములు హంసలు చక్రవాకములు వీనితో గూడుకొనియుండు మనోహరములైన జలాశయములను గాంచుట కనుగొన లెఱ్ఱగ నుండుట శరీరావయవములు విభజించినటుల పుష్టిజెందియుండుట శరీరము మినమినలాడుచుండుట సత్వగుణము కలిగియుండుట కష్టముల నోర్చుకొనుట పెద్దలను గౌరవించుట అను నీలక్షణములు గలమనుజుడు కఫప్రకృతిగలవాడని తెలియవలయును.

మూ. ద్వయో ర్వా తిసృణాం వాపి ప్రకృతీనాం తు లక్షణైః
జ్ఞాత్వా సంసర్గజా వైద్యః ప్రకృతీ రభినిర్దిశేత్. ౧౩౮

తా.— ద్విదోష త్రిదోష ప్రకృతిలక్షణములు గలిగియుండువారిని మిశ్రప్రకృతు లని వైద్యు లెఱుంగవలయును.

మూ. విషజాతో యథా కీటో న విషేణ విపద్యతే
తద్వ త్ప్రకృతయో మర్త్యం శక్నువ న్తి న బాధితుమ్. ౧౩౯

తా.— విషకృమిన్యాయముగ విషమునందు బుట్టిన పురుగును విషము చంపజాలనటులనే సహజమగు దోషవైషమ్యము మానవుని బాధింపజాలదు.

ఆయుఃపరీక్షా

మూ. భిష గాఢా పరీక్షేత రుగ్ణ స్యాయుః ప్రయత్నతః
సత్యాయుషి తు విస్తీర్ణే చికిత్సా సఫలా భవేత్. ౧౪౦

తా.— రోగి పూర్ణాయుష్కుడైనయెడల చికిత్స సఫల మగును కాబట్టి వైద్యుడు మొదట రోగియొక్క ఆయువును పరీక్షించి తెలిసికొనవలయును.

మూ. సౌమ్యా దృష్టి ర్భవే ద్యస్య శ్రోత్రం*త్వక్చ తథైవ చ
స్వాదుగన్ధం విజానాతి స సాధ్యో నాత్ర సంశయః. ౧౪౧

తా.— ఎవనియొక్క దృష్టి చెవి చర్మము యివి సౌమ్యముగ నుండునో యెవడు రుచిని గంధమును తెలిసికొనునో అట్టివానిరోగము నిస్సంశయముగ సుసాధ్యమగును.

మూ. పాణీ పాదా చ యస్యోష్ణా దాహః స్వల్పతరో భవేత్
జిహ్వా సుకోమలా యస్య స రోగీ న వినశ్యతి. ౧౪౨

తా.— ఎవని కరపాదములు ఉష్ణముగనుండి తాపము అల్పముగానుండి నాలుక మృదువుగ నుండునో అట్టిరోగి జీవించును.

మూ. స్వేదహీనో జ్వరో యస్య శ్వాసో నాసికయా♦సరేత్
కణ్ఠశ్చ కఫహీన స్స్యా త్సరోగీ జీవతి ధ్రువమ్. ౧౪౩

తా.— ఎవనికి జ్వరమునందు చెమటగలుగదో ఎవనియొక్క ఉచ్ఛ్వాసనిశ్వాసములు నాసికామార్గముననే జరుగుచుండునో ఎవనియొక్క కంఠము కఫహీనముగ నుండునో అట్టిరోగి నిస్సంశయముగ జీవించును.

మూ. యస్య నిద్రా సుఖేనస్యా చ్ఛరీరం సోద్యమం భవేత్
ఇన్ద్రియాణి ప్రసన్నాని స రోగీ నైవ నశ్యతి. ౧౪౪

తా.— ఎవనికి సుఖముగ నిద్రబట్టునో యెవనియొక్క శరీరము చురుకుదనము గలిగి యుండునో యెవనియొక్క కన్నుమున్నగు ఇంద్రియములు ప్రసన్నములుగ నుండునో అట్టిరోగి తప్పక జీవించును.

మూ. సౌమ్యా దృష్టి ర్వదతి విమలం హస్తపాదౌ సకోష్ణౌ
స్వల్పో దాహ స్సురసవదనః కోమలా యస్య జిహ్వా

---

* పా:— వక్త్రం.

♦పా:— చరేత్.

నాసా శ్వాసాన్ వహతి సరలాన్ స్వేదహీనో జ్వరోఽసౌ
సాధ్యో రోగీ భవతి నియతం వైద్యభైషజ్యయోగ్యః. ౧౪౫

తా.— దృష్టి నిర్మలముగ నుండుట వాక్కు స్పష్టముగ నుండుట కరపాదములు ఎప్పుడును ఉష్ణముగ నుండుట తాపము స్వల్పముగ నుండుట నాలుక రుచిని దెలిసికొనునదిగను కోమలముగను నుండుట ఉచ్ఛ్వాస నిశ్వాసములు స్వాభావికముగ నాసారంధ్రములనుండియే వెడలుట చెమటలేని జ్వరము కలిగియుండుట అను నీలక్షణములు గలరోగి చికిత్సార్హుడు.

ఆరోగ్యలక్షణమ్.

మూ. మఙ్గలాచార సంపన్నపరివార స్తథాఽఽతురః
శ్రద్దధానోఽనుకూల శ్చ ప్రభూతద్రవ్యసఙ్గ్రహః
సత్త్వలక్షణసంయుక్తో భక్తి ర్వైద్యద్విజాతిషు
చికిత్సాయా మనిర్వేద స్తదారోగ్యస్య లక్షణమ్. ౧౪౬

తా.— రోగి సదాచారసంపన్నులగు పరిజనము గలవాడుగను శ్రద్ధగలవాడుగను అనుకూలుడుగను ద్రవ్యసంగ్రహము గలవాడుగను సత్త్వగుణము గలవాడుగను వైద్యుడు బ్రాహ్మణులు వీరియందు భక్తిగలవాడుగను చికిత్సయందు నిర్వేదము (విసుగు) లేనివాడుగను ఉండినయెడల ఆరోగ్యము తప్పక గలుగును.

అరిష్టలక్షణమ్.

మూ. అథ కాలస్య విజ్ఞానం ప్రవక్ష్యామి యథా శ్రుతమ్
జీవితం మరణం వాపి యేన జానాతి నిశ్చితమ్. ౧౪౭

తా.— వైద్యుడు రోగియొక్క జీవితమును మరణమును దేనివలన నెఱుంగునో అట్టికాలజ్ఞానమును యథాశాస్త్రముగ వచించెదను.

మూ. కాలగ్రహస్య యస్యేదం దంష్ట్రాయాః సంయుగే జగత్
అద్యైవ వా ప్రభాతే వా సోఽవశ్యం భక్షయిష్యతి. ౧౪౮

రసం రసాయనం యోగ్యం కాలం జ్ఞాత్వా సమాచరేత్
తస్యాజ్ఞానే వృథా సర్వం తస్మా త్తత్ప్రోచ్యతే మయా. ౧౪౯

తా:— ప్రపంచము కాలగ్రహముయొక్క కోరలమధ్య నున్నది. ఆకాలగ్రహము ప్రాణులను నేడో రేపో తప్పక భక్షించును; కాబట్టి రసౌషధములను గాని రసాయనములను గాని యోగ్యమగు కాలము నెరింగి ప్రయోగించవలయును. కాలస్వరూపము నెఱుంగక ప్రయోగించినచో అన్నియు వ్యర్థములగును. కావున అట్టి కాలజ్ఞానోపాయములను దెలిపెదను.

మూ. శరీరశీలయో ర్యస్య ప్రకృతే ర్వికృతి ర్భవేత్
తదరిష్టం సమాసేన వ్యాసత శ్చ నిబోధ మే. ౧౫౦

తా.— శరీరముయొక్కయు నడవడియొక్కయు స్వాభావికస్థితి తటాలున మారుట మరణచిహ్నమని సంక్షేపముగ తెలిసికొన వలెను. మఱియు విపులముగ నేజెప్పబోవు అరిష్టలక్షణములను కూడ తెలిసికొనుము.

మూ. శృణోతి వివిధాన్ శబ్దాన్ విపరీతం శృణోతి వా
న శృణోతి చ యోఽకస్మా త్తం వదన్తి గతాయుషమ్. ౧౫౧

తా.— ఎవడు అకస్మికముగ నిశ్శబ్దమైన ప్రదేశ మందుండి నానావిధములైన శబ్దములను వినునో లేక మృదంగాదిధ్వనులను విపరీతముగ (ఒకధ్వనిని మరియొక ధ్వనిగా) వినునో ఎవడు బొత్తుగ శబ్దమును వినజాలడో అట్టివానిని గతాయుష్కుడని పెద్దలు చెప్పుచున్నారు.

మూ. యస్తూష్ణ మివ గృహ్ణాతి శీత ముష్ణం చ శీతవత్
ఉష్ణగాత్రోఽతిమాత్రం యో భృశం శీతేన కమ్పతే. ౧౫౨

ప్రహారం నైవ జానాతి యో గచ్ఛే దన్యథాఽపి వా
పాంసునేవావకీర్ణాని య శ్చ గాత్రాణి మన్యతే ౧౫౩

వర్ణోఽన్యథా వా రాజ్యో వా యస్య గాత్రే భవన్తి హి
స్నాతానులిప్తం యం చాపి భజన్తే *నీలమక్షికాః. ౧౫౪

విపరీతేన గృహ్ణాతి రసాన్ య శ్చోపయోజితాన్
యో వా రసా న్న సంవేత్తి తం గతాసుం ప్రచక్షతే. ౧౫౫

తా.— ఎవనికి ఉష్ణము శీతముగను శీతము ఉష్ణముగను తోచునో శరీరము వేడిగనున్నపుడు ఎవడు చలిచేత వణకుచుండునో అట్టివాడు గతాయుష్కుండని యెరుగవలయును.

ఎవడు తనపైబడినదెబ్బను తెలిసికొనలేడో ఎవడు దెబ్బతగులనపుడు దెబ్బతగిలినటుల భావించునో ఎవడు తనశరీరము దుమ్ముచే కప్పబడినటుల తలచుచున్నాడో అట్టివాడు గతాయుష్కుడని తెలియవలయును. ఎవని శరీరవర్ణము తటాలున మారిపోవునో ఎవని శరీరమందలి రేఖలు(బోలునరములు) వివర్ణములు (రంగుమారుట) అగునో స్నానముచేసి చందనాదుల నలదుకొనిన పిమ్మట ఎవని శరీరము మీద నల్లయీగలు వ్రాలునో అట్టివాడు గతాయుష్కుడు.

ఎవడు తానుభుజించు పదార్థమునందలి రసమును మఱియొకరసముగ గ్రహించునో ఎవడు మధురాదిరసములను బొత్తుగ తెలిసికొనజాలడో అట్టివానిని గతాయుష్కుడని పెద్దలు వచించెదరు.

---

* పా:— నీలమాలికాః

మూ. సుగన్ధం వేత్తి దుర్గన్ధం దుర్గన్ధంచ సుగన్ధవత్
గృహ్ణాతి యోఽన్యథా గన్ధం శాన్తే దీపే నిరామయః. ౧౫౬

రాత్రౌ సూర్యం జ్వలన్తం వా దివా వా చన్ద్రవర్చసమ్
దివా జ్యోతీంషి యశ్చాపి జ్వలితానీవ పశ్యతి. ౧౫౭

విద్యుత్వాలోఽసితాన్యో వా గగనే నిర్ఘనే ఘనాన్
విమానయానప్రాసాదై ర్యశ్చ సఙ్కుల మమ్బరమ్ ౧౫౮

యశ్చానిలం మూర్తిమన్త మన్తరిక్షేఽవలోకతే
ధూమనీహారవాసోభి రావృతాం యశ్చ మేదినీమ్. ౧౫౯

ప్రదీప్త మివ యో లోకం యో వా ప్లుత మివామ్భసా
భూమి మష్టాపదాకారాం లేఖాభి ర్యశ్చ పశ్యతి. ౧౬౦

యో న పశ్యతి ఋక్షాణి యశ్చ దేవీ మరున్ధతీమ్
ధ్రువ మాకాశగఙ్గాం చ తం వదన్తి గతాయుషమ్. ౧౬౧

తా.— ఎవడు సుగంధమును దుర్గంధముగను దుర్గంధమును సుగంధముగను గ్రహించునో ఎవడు రోగములేనివాడయ్యును దీపనిర్వాణగంధము (దీపము చల్లారినపిమ్మట బయలుదేరువాసన) ను మరియొకవిధముగా గ్రహించునో లేక బొత్తుగా గ్రహించజాలడో అట్టివాడు గతాయుష్కుడు.

ఎవడు రాత్రియందు సూర్యుని ప్రజ్వలించుచున్నటులను పగటియందు చంద్రునికాంతివంటికాంతి కలిగియున్నటులను జూచునో ఎవడు పట్టపగలు నక్షత్రములను ప్రకాశించుచున్నటుల జూచునో అట్టివాడుగతాయుష్కుడు.

ఆకాశమున మబ్బులులేనికాలమున మెరుపులతోకూడిన నల్లని మేఘములను కనుగొనుచున్నవాడును, ఆకాశమును విమానములు రథములు ప్రాసాదములు వీనిచేనిండియున్నటుల కనుగొనుచున్నవాడును ఆకాశమందు వాయువును ఆకారముగలదానినిగ జూచువాడును భూమిని పొగ, మంచు వస్త్రము వీనిచే గప్పబడినదానినిగ జూచువాడును లోకమునుమండుచున్నటులగాని నీటియందు మునిగియున్నటులగాని కనుగొనుచున్నవాడును, భూమిని సువర్ణరేఖలు గలదానినిగా కనుగొనుచున్నవాడును నక్షత్రములను అరుంధతీదేవిని ధ్రువనక్షత్రమును ఆకాశగంగయను నక్షత్రపథమును కనుగొననివాడును ననువీరెల్లరు గతాయుష్కులని బుధులు వచించెదరు.

మూ. ఆదర్శేఽమ్బుని ఘర్మే వా ఛాయాం యశ్చ న పశ్యతి
పశ్యత్యేకాఙ్గహీనాం వా వికృతాం వాఽన్యసత్త్వజామ్. ౧౬౨

తా.— రోగికి అద్దము నీరు యెండ వీనియందు తననీడ తనకగుపడకపోయినను అంగవిహీనముగ నగుపడినను వికృతాకారముగ నగుపడినను ఇతరజంతువులనీడవలె నగుపడినను ఆయుస్సుదీరినదని దెలియవలయును.

మూ. హ్రీభియౌ నశ్యతో యస్య తేజఓజస్స్మృతిప్రభాః
అకస్మాద్యం భజన్తే వా స పరాసు రసంశయమ్. ౧౬౩

తా.— సహజములైన లజ్జాభయములు నశించినను అస్వాభావికములగు తేజస్సు ఓజస్సు జ్ఞాపకశక్తి దేహకాంతి అనునివి తటాలున కలిగినను ఆయుస్సు దీరినదని దెలియవలయును.

మూ. యస్యాధరోష్ఠః పతితః క్షిప్త శ్చోర్ధ్వం తథోత్తరః
ఉభౌవా జామ్బవాభాసౌ దుర్లభం తస్య జీవితమ్. ౧౬౪

తా.— ఎవనియొక్క క్రిందిపెదవి జారిపడినటులను పైపెదవి పైకెగిరిపోయినటులను లేక రెండుపెదవులు నేరేడుపండువలె నల్లగ నగుచుండినను ఆరోగి జీవించుట దుర్లభము.

మూ. ఆరక్తా దశనా యస్య శ్యావా వా స్యుః పతన్తి వా
ఖఞ్జనప్రతిమా వాఽపి తం గతాయుష మాదిశేత్. ౧౬౫

తా.— ఎవనిదంతములు రక్తవర్ణముగగాని శ్యావవర్ణముగగాని ఊడిపడుచున్నటులగాని కాటుకపిట్టవలె నల్లగగాని ఉండునో అట్టివానిని గతాయుష్కుడని చెప్పవలెను.

మూ. కృష్ణా తథానులిప్తా చ జహ్వా శూనా చ యస్య వై
కర్కశా వా భవేద్యస్య సోఽచిరా ద్విజహాత్యసూన్. ౧౬౬

తా.— ఎవనినాలుక నల్లగగాని అనులిప్తముగ (పూయబడినటుల) గాని వాపుగలదిగ గాని గఱుకుగగాని ఉండునో అట్టివాడు అచిరకాలముననే మరణించును.

మూ. కుటిలా స్ఫుటితా చాపి శుష్కా వా యస్య నాసికా
అవస్ఫూర్జతి భగ్నా వా స న జీవతి మానవః. ౧౬౭

తా.— ఏరోగికి ముక్కు వంకరగను పగిలినటులను ఎండిపోయినటులను విరిగినటులను శ్వాసవేగముచే నధికముగ ధ్వనించునదిగను ఉండునో ఆరోగి జీవించడు.

మూ. సంక్షిప్తే విషమే స్తబ్ధే రూక్షే స్రస్తే చ లోచనే
స్యాతాం చ ప్రస్రుతే యస్య స గతాయు ర్నరో ధ్రువమ్. ౧౬౮

తా.— ఏరోగికి కన్నులు చిన్నబోయినటులను విషమములుగ (ఒకటిచిన్నదిగ నొకటిపెద్దదిగ) ను రెప్పపాటులేనివిగను రూక్షములుగను జారినటులను నీరుకారుచున్నటులను ఉండునో అట్టివాడు గతాయుష్కుడు.

మూ. కేశాః సీమన్తినో యస్య సంక్షిప్తే వినతే భ్రువౌ
లలన్తి వాఽక్షిపక్ష్మాణి సోఽచిరా ద్యాతి మృత్యవే. ౧౬౯

తా.— ఎవనివెండ్రుకలయందు పాపటలుయేర్పడునో ఎవనికనుబొమలు సంకోచమునొంది జారినటుల నుండునో ఎవనిరెప్పలు పలుమారు చలించుచుండునో అట్టివాడు శీఘ్రముగ మరణించును.

మూ. నాహరత్యన్న మాస్యస్థం సధారయతి య శ్శిరః
ఏకాగ్రదృష్టి ర్మూఢాత్మా సద్యః ప్రాణా న్స ముఞ్చతి. ౧౭౦

తా.— ఎవడు నోటియందుంచిన ఆహారమను మ్రింగజాలడో ఎవడు శిరస్సును నిలపజాలకుండునో ఎవనిదృష్టి యేకాగ్రముగనుండునో ఎవ్వడు ఏమియును తెలిసికొనజాలక మోహమును జెందుచుండునో అట్టిరోగి వెంటనే ప్రాణములను విడచును.

మూ. ఉత్థాప్యమానో బహుశః సమ్మోహం యోఽధిగచ్ఛతి
బలవా న్దుర్బలో వాఽపి తం పక్వం భిష గాదిశేత్. ౧౭౧

తా.— ఎవడు లేవదీసికూర్చుండబెట్టినపుడు మాటిమాటికి మూర్ఛితుడగునో అట్టివాడు బలవంతు డైనను దుర్బలు డైనను జీవించడు.

మూ. నిద్రా నిరన్తరం యస్య యో జాగర్తి చ సర్వదా
ముహ్యేద్వా వక్తుకామ శ్చ ప్రత్యాఖ్యేయ స్స జానతా. ౧౭౨

తా.— ఎవడు ఎల్లపుడు నిద్రబోవుచుగాని లేక ఎల్లపుడు మేలుకొనిగాని యుండునో ఎవ్వడు మాటలాడదలచుకొని మోహితు డగుచుండునో అట్టివానిని వైద్యుడు చికిత్సించక వదలిపెట్టవలెను.

మూ. ఉత్తరోష్ఠం చ యో లిహ్యా త్ఫూత్కారాం శ్చ కరోతి యః
ప్రేతై ర్వా భాషతే సార్థం ప్రేతరూపం త మాదిశేత్. ౧౭౩

తా.— ఎవడు పైపెదవిని నాలుకతో నాకుచు ఫూత్కారము చేయుచుండునో ఎవడు ప్రేతములతో మాటలాడుచు నుండునో అట్టివానిని మృతిజెందినటులనే భావించవలెను.

మూ. ఖేభ్య శ్చ రోమకూపేభ్యో యస్య రక్తం ప్రవర్తతే
పురుషస్యావిషార్తస్య స సద్యో జీవితం త్యజేత్. ౧౭౪

తా.— విషదోషములేకనే ఏపురుషునిరోమకూపములనుండియు చక్షురాదీన్ద్రియములనుండియు రక్తము వెడలునో అట్టివాడు తత్క్షణముననే మరణించును.

మూ. సమ్యక్చికిత్స్యమానస్య వికారో యోఽభివర్ధతే
ప్రక్షీణబలమాంసస్య లక్షణం తద్గతాయుషః. ౧౭౫

తా.— శాస్త్రప్రకారము చికిత్సచేయుచున్నను బలమాంసములు క్షీణించుచు వ్యాధి వృద్ధినొందుచున్నయెడల నవ్యాధి ఆయుస్సు దీరినవానిలక్షణ మని యెరుంగునది.

మూ. శుష్కాస్య శ్శ్యామలోష్ఠోఽప్యసితరదతతి శ్శీతనాసాప్రదేశః
శోణాక్ష శ్చైకనేత్రో లులితకరపదః శ్రోత్రపాతిత్వయుక్తః

శీతశ్వాసో౽థ చోష్ణశ్వసనసముదయః శీతగాత్రపరికమ్పః
సోద్వేగో నిష్పరిషఙ్చః పరిభవతి మనుజ స్సర్వథా మృత్యుకాలే. ౧౭౬

తా.— నోరెండుట పెదవులు దంతములు నల్లబడుట నాసాగ్రము చల్లగనుండుట నేత్రములెఱ్ఱబడి ఒకేదృష్టిగ రెప్పవాల్పక చూచుచుండుట కరపాదములు ఒకదానితో నొకటిపెనఁబడుట చెవులు జారినటుల నుండుట శ్వాసముకొంతకాలము శీతలముగనుండి మరికొంతకాలము ఉష్ణముగనుండుట శ్వాసము వెంటవెంటనే వెడలుచుండుట శరీరము చలిచే వణఁకుచుండుట భయముకలిగియుండుట ప్రపంచజ్ఞానము నశించుట యీలక్షణములు మరణకాలమునందు గలగునని యెఱుంగవలయును.

మూ. * అభ్రై ర్లక్షితలక్షణేన పయసా పూర్ణేన్దునా భానునా
పూర్వా దక్షిణ పశ్చిమోత్తరదిశం షట్త్రిద్విమాసైకకమ్
ఛిద్రం పశ్యతి చేత్తదా దశదినం ధూమాకృతిం పఞ్చమే
జ్వాలాం పశ్యతి సద్యఏవ మరణం కాలోచితజ్ఞానినామ్. ౧౭౭

తా.— రోగి తూర్పుదిక్కున మేఘములు లేకున్నను మేఘము లున్నటులను దక్షిణపుదిక్కున నీరులేకున్నను నీరుండినటులను పడమటిదిక్కున పూర్ణచంద్రుడు లేకున్నను ఉండినటులను ఉత్తరపు దిక్కున సూర్యుడు లేకున్నను సూర్యుడున్నటులను జూచెనేని క్రమముగ ఆరుమాసములలోపలను మూడు మాసములలోపలను రెండుమాసములలోపలను ఒకమాసములోపలను మరణించును. పైజెప్పబడిన మేఘాదులు రంధ్రయుక్తములుగ నగుపడినచో పదిదినములలోపలను పొగవలె కనఁబడినచో ఐదుదినములలోపలను జ్వాలలతోనగుపడినచో తత్క్షణమునను మరణము కలుగునని కాలజ్ఞానవేత్తలు వచించెదరు.

మూ. అరున్ధతీం ధ్రువం చైవ విష్ణో స్త్రీణి పదాని చ
ఆయుర్హీనా న పశ్యన్తి చతుర్థం మాతృమణ్డలమ్. ౧౭౮
అరున్ధతీ భవే జ్జిహ్వా ధ్రువో నాసాగ్ర మేవ చ
విష్ణు స్తుభ్రూద్వయో ర్మధ్యో భ్రూద్వయం మాతృమండలమ్. ౧౭౯

తా.— ఆయుర్విహీనులు అరుంధతిని ధృవమును విష్ణుపదములను మాతృమండలమును చూడజాలరు. అరుంధతియనగా జిహ్వయనియు ధృవమనగా నాసాగ్రమనియు విష్ణుపదమన కనుబొమలమధ్యప్రదేశమనియు మాతృమండలమన కనుబొమలనియు తెలిసికొనవలయును.

మూ. నాసాగ్రం భ్రూయుగం జిహ్వాం ముఖం చైవ నపశ్యతి
కర్ణఘోషం నజానాతి సగచ్ఛే ద్యమమన్దిరమ్. ౧౮౦

తా.— ఎవనికినాసాగ్రము కనుబొమలు జిహ్వ జలాదులయందు ప్రతిబింబించినముఖము ఇయ్యవి కన్పట్టవో ఎవనికి చెవులను వ్రేళ్లతో మూసినప్పుడు కలిగెడుధ్వని వినబడకుండునో అట్టివాడు తప్పకమరణించును.

---

* పా:— అభ్రైః.

మూ. నవ భ్రూః పఞ్చ చక్షుశ్చ సప్తకర్ణ స్త్రినాసికా
జిహ్వా చ దిన మేకం తు కాలచిహ్నం దినేదినే. ౧౮౧

తా;—తనకనుబొమలను కనుగొననివాడు తొమ్మిది దినములలోపలను, తననేత్రముల నెఱుంగనివాడు అయిదుదినములకును కర్ణశబ్దము తెలియనివాడు యేడుదినములకును నాసికాగ్రము నెఱుంగనివాడు మూడుదినములకును జిహ్వను చూడనివాడు ఒక్క దినములోపలను మృతిజెందు నని మరణలక్షణముల నెఱుంగవలయును

మూ. అకస్మాచ్చ భవేత్ స్థూలో హ్యకస్మాచ్చ కృశో భవేత్
అకస్మా దన్యథా భావ షణ్మాసై శ్చ వినశ్యతి. ౧౮౨

తా:—ఎవడు ఆకస్మికముగ స్థూలుడగునో, ఎవడు ఆకస్మికముగ కృశించునో ఎవని యొక్క స్వభావలక్షణములు తటాలున మాఱునో అట్టివాడు ఆరుమాసములలోపల మరణించును.

మూ. రసనాయాం కృష్ణభావో ముఖం కుఙ్కుమసన్నిభమ్
జిహ్వా స్వల్పఖరస్పర్శా దుర్లభం తస్యజీవితమ్. ౧౮౩

తా;—నాలుక నల్లగను గఱుకుగను ముఖము కుంకుమపుష్పవలె నెఱ్ఱగను నుండిన నారోగి జీవించుట దుర్లభము.

మూ. స్వేదో లలాటే హిమవ న్నరస్య
శీతార్దితస్యాపి సుపిచ్ఛిలస్య
కణ్ఠస్థితో యస్య న యాతి వక్షో
నూనం యమస్యైతి గృహం సమర్త్యః. ౧౮౪

తా:—శైత్యముచే వణకుచుండు రోగికి ముఖమందు మంచువలె చల్లగను బంకగను చెమట గలిగి కంఠమునందుండు కఫము గొంతులోనుండి క్రిందికి అనగా రొమ్ముదగ్గరకు జారకుండిన నారోగి యమపురికేగును.

మూ. రాత్రౌ దాహోఽభితపతి దివాజాయతే శీతలత్వమ్
కణ్ఠే శ్లేష్మా విరసవదనం కుఙ్కుమాకారనేత్రే
జిహ్వా కృష్ణా వహతి చ సదా స్థూలసూక్ష్మా చ నాడీ
తద్భైషజ్యం స్మరణ మధునా రామ రామేతి నామ్నః. ౧౮౫

తా:—రాత్రులయందు తాపమును పగటియందు శైత్యమును గలిగి కంఠము కఫావృతముగను, నోరు విరసముగను, నేత్రములు కుంకుమవన్నెగలవిగను, నాలుక నల్లగను, నాడి ఒకప్పుడు స్థూలముగను ఒకప్పుడు సూక్ష్మముగను నుండినయెడల నట్టిరోగికి రామనామస్మరణమే యౌషధ మని తెలియవలయును.

మూ. భూతాః ప్రేతాః పిశాచాశ్చ రక్షాంసి వివిధాని చ
మరణాభిముఖం జన్తు ముపసర్పన్తి నిత్యశః. ౧౮౬
తాని భేషజవీర్యాణి ప్రతిఘ్నంతి జిఘాంసయా
తస్మా న్మోఘాః క్రియాః సర్వా భవ న్త్యేవ గతాయుషామ్. ౧౮౭

తా:—నానావిధములైన భూతములు ప్రేతములు పిశాచములు రాక్షసులు అనునవి మరణోన్ముఖుడైనవానిని యెల్లప్పుడు నాశ్రయించుచుండును. మఱియు నాభూతాదులు ఔషధములయొక్క వీర్యమును నాశమొందించుచున్నవి. కాబట్టి అల్పాయుష్కులకు జేయుచికిత్స లన్నియు నిరర్థకము లగుచున్నవి.

మూ. జలజా నవలక్షా స్తు దశలక్షా స్తు పక్షిణః
రుద్రలక్షా స్తు కృమ్యాద్యాః స్థావరణాం చ వింశతిః ౧౮౮
త్రింశల్లక్షం గవాదీనాం చతుర్లక్షా స్తు మానవాః
శతాయుః పురుషశ్చైవ వృక్షాణాం తు సహస్రికమ్. ౧౮౯
ద్వాత్రింశచ్చ తురఙ్గాణాం శతం కుఞ్జరసింహయోః
వ్యాఘ్రాణాం చ చతుష్షష్టిః సహస్రం ఫణికాకయోః. ౧౯౦
జమ్బుకానాం షోడశాబ్దం శునాం ద్వాదశవత్సరమ్
చతుర్వింశతి రుక్తం గోమహిష్యోః సూకరస్య చ. ౧౯౧
అజానాం ద్వాదశ ప్రోక్తం మత్స్యానా మయుతం తథా
కుక్కుటా నవవర్షాణి మృగాణాం వింశతి ర్భవేత్. ౧౯౨
పక్షిణాం దశవర్షాణి ఖరాణాం ద్వాదశద్వయమ్
చతుర్వింశతి రుష్ట్రాణాం రాసభానాం తథైవచ. ౧౯౩

తా:—జలచరములు తొమ్మిదిలక్షలవిధములు, పక్షులు పదిలక్షల విధములు, కృములు మొదలగునవి పదకొండులక్షలవిధములు, స్థావరములు ఇరువదిలక్షల విధములు, గోవులు మొదలగునవి ముప్పది లక్షల విధములు, మానవులు నాలుగులక్షలవిధములు అని చరాచరములయొక్క విభాగమునెరుంగునది

మానవులకు ఆయుఃప్రమాణము నూరుసంవత్సరములు, చెట్లకు వేయిసంవత్సరములు గుఱ్ఱములకు ముప్పదిరెండు సంవత్సరములు, యేనుగులకును సింహములకును నూరుసంవత్సరములు, పులులకు అరువదినాలుగు సంవత్సరములు, పాములకును కాకులకును వేయి సంవత్సరములు, నక్కలకు పదునారు. సంవత్సరములు, కుక్కలకు పండ్రెండుసంవత్సరములు, గోవులకు మహిషములకు పందులకు ఇరువదినాల్గు సంవత్సరములు, మేకలకు పండ్రెండు సంవత్సరములు, చేపలకు పదివేలసంవత్సరములు, కోళ్ళకు తొమ్మిదిసంవత్సరములు, జింకలకు ఇరువదిసంవత్సరములు, పక్షులకు పదిసంవత్సరములు, కంచరగాడిదలకు ఒంటెలకు గాడిదలకుఇరువదినాలుగు సంవత్సరములును ఆయుఃప్రమాణ మని యెరుంగునది.

వయో విభాగః.

మూ. బాల్య మాషోడశా ద్వర్షా న్మధ్య మాసప్తతే స్తతః
వృద్ధత్వ మూర్ధ్వం విజ్ఞేయం వయోమాన మితిత్రిధా. ౧౯౪

తా:—పదునారేండ్లవరకు బాల్యమనియు డెబ్బదియేండ్లవరకు మధ్యమవయస్సనియు, అంతకుపైన వృద్ధత్వమనియు వయోవిభాగమును మూడువిధములుగ నెఱుంగవలయును.

అథ దేశాః.

మూ. దేశోఽల్పవారి ద్రునగో జాఙ్గల స్స్వల్పరోగదః
అనూపో విపరీతోఽస్మా త్సమః సాధారణః స్మృతః. ౧౯౫

తా:—స్వల్పమైననీరు వృక్షములు, కొండలును గలది జాంగలదేశము. ఇట్టిదేశమున వ్యాధులు స్వల్పముగ జనించును. అధికమైననీరును వృక్షములును కొండలును గలిగి బహు రోగప్రదమైనదేశము అనూప మనబడును. పై లక్షణములు అధికముగను అల్పముగను గాక సమముగనుండుదేశము సాధారణదేశమనబడును.

మూ. జాఙ్గలం వాతభూయిష్ఠ మనూపం తు కఫోల్బణమ్
సాధారణం సమమలం త్రిధా భూదేశమాదిశేత్. ౧౯౬

తా:—జాంగలదేశము వాతభూయిష్ఠమైనదిగను, అనూపదేశము కఫాధిక్యము గలదిగను, సాధారణదేశము సమానమైన దోషములు గలదిగను, భూప్రదేశము మూడువిధములుగ నుండును.

(మతాన్తరే)

మూ. దేశః ప్రచురపానీయో బహువృక్షః సమాంసలః
బహువాతకఫవ్యాధి రనూప ఇతి కథ్యతే. ౧౯౭

మూ. స్వల్పోదకః స్వల్పవృక్షో బహుపిత్తాసృగామయః
కథ్యతే జాఙ్గలో దేశ స్తాభ్యాం సాధారణః పరః. ౧౯౮

తా:—అధికమైన జలమును వృక్షములను గలిగి వాతశ్లేష్మవ్యాధులను అధికముగ గలిగించుదేశము అనూప మని చెప్పబడును.

స్వల్పమైన నీరును వృక్షములును గలిగి విశేషముగ రక్తపిత్త వ్యాధులను గలుగజేయుదేశము జాంగలదేశ మనబడును. పై రెండుదేశముల లక్షణములు గలది సాధారణదేశమనబడును.

అథదోషప్రకోపకాలః

మూ. మార్గే పౌషే తథా మాఘే ఆషాఢే శ్రావణేఽపి చ
భాద్రే మాసి చికిత్సాజ్ఞై ర్వాతో రాజా ప్రకీర్తితః. ౧౯౯

తా;—మార్గశిరము, పుష్యము, మాఘము, ఆషాఢము, శ్రావణము, భాద్రపదము యీ మాసములయందు వాతము ప్రధానముగా నుండును.

మూ. ఆశ్వినే కార్తికే మాసే వైశాఖజ్యేష్ఠయో ర్ధ్రువమ్
సర్వశాస్త్రవిచారజ్ఞైః పిత్తం రాజా ప్రకీర్తితః. ౨౦౦

తా.— ఆశ్వయుజము కార్తీకము వైశాఖము జ్యేష్ఠము యీ మాసములయందు పిత్తము ప్రధానముగనుండును.

మూ. ఫాల్గునే చైత్రమాసే చ జన్తుపీడాకరో మతః
శీతలామ్బుసముద్భూతః శ్లేష్మా రాజాప్రకీర్తితః. ౨౦౧

తా:—ఫాల్గున చైత్రమాసములందు శీతజలదోషమువలన శ్లేష్మము అధికముగ ప్రకోపించి ప్రాణులను పీడించును.

మూ. హేమన్తవర్షా శిశిరేషు వాయోః
పిత్తస్య తోయాన్తనిదాఘయో శ్చ
కఫస్య కోపః కుసుమాగమే చ
కుర్వీత యద్యద్విహితం తదైషామ్. ౨౦౨

తా;—హేమంత, వర్ష, శిశిర ఋతువులయందు వాతమును శరదృతువు గ్రీష్మఋతువు వీనియందు పిత్తమును వసంత ఋతువునందు కఫమును ప్రకోపించుచుండును కావున, ఆయాకాలములయందు ఆయాదోషము లుపశమించుటకు తగిన ఆహారవిహారముల నాచరించవలయును.

మా. శ్లేష్మా ప్రాయస్తు పూర్వాహ్ణే ప్రదోషే చ ప్రవర్తతే
పిత్తం ప్రాయస్తు మధ్యాహ్నే క్షపామధ్యే ప్రవర్తతే
అపరాహ్ణేఽనిలః ప్రాయో* నిశీథాన్తే ప్రవర్తతే. ౨౦౩

తా:—కఫము ప్రాయికముగ ఉదయమునను సాయంకాలమునందును, పిత్తము మధ్యాహ్నమునందును అర్ధరాత్రమునందును, వాతము అపరాహ్ణమునందును వేకుజామునను ప్రకోపము నొందును.

---

* పా. ప్రాయోఽపరరాత్రే,,

దోషప్రకోపహేతవః.

మూ. సన్ధారణాధ్యశన జాగరణోచ్చభాషా
వ్యాయామ యాన కటు తిక్త కషాయ రూక్షైః
చిన్తా వ్యవాయ భయ లఙ్ఘన శీత శోకై
ర్వాతః ప్రకోప ముపయాతి ఘనాగమే చ. ౨౦౪

తా:—మల మూత్రాది వేగముల నిరోధించుట, భుజించిన యాహారము జీర్ణముకాకమునుపే మరల భుజించుట, నిద్రమేల్కొనుట, పెద్దగ మాటలాడుట, అధికముగ దేహపరిశ్రమజేయుట, అశ్వాదివాహనములపై స్వారిచేయుట, కారము చేదు వగరు గలపదార్థములను రూక్షపదార్థములను అధికముగ సేవించుట, చింత సంభోగము భయము, ఉపవాసము శీతము శోకము నను నీకారణముల వలనను, వర్షాకాలమునందు ఋతుస్వభావమువలనను వాతము ప్రకోపించును.

మూ. కట్వమ్ల మద్య లవణోష్ణ విదాహి తీక్ష్ణ
క్రోధాతపానల భయ శ్రమ శుష్క శాకైః
క్షారాద్యజీర్ణ విషమాశన భోజనైశ్చ
పిత్తం ప్రకోప ముపయాతి ఘనాత్యయే చ. ౨౦౫

తా:—కారము పులుసు మద్యము ఉప్పు వేడియైన పదార్థములు విదాహి పదార్థములు తీక్ష్ణగుణముగల ద్రవ్యములు వీనిని సేవించుట, కోపము. ఎండ, అగ్ని, భయము, శ్రమము, ఎండిన కూరగాయలను తినుట, క్షారాదిప్రయోగము అజీర్ణభోజనము. విషమాశనము నను నీకారణములవలనను కాలస్వభావమువలన శరదృతువునందును పిత్తము ప్రకోపించును.

మూ. స్వప్నా ద్దివా మధుర శీతల మత్స్య మాంస
గుర్వమ్ల పిచ్ఛిల తిలేక్షు పయోవికారైః.
స్నిగ్ధాతితృప్తి లవణోదక పాన భక్ష్యైః
శ్లేష్మా ప్రకోప ముపయాతి తథా వసన్తే. ౨౦౬

తా:—పగటినిద్ర, మధురములును శీతలములును నగు పదార్థములు మత్స్యమాంసములు గురుపదార్థములు పుల్లని పదార్థములు జిగురుగల పదార్థములు నువ్వులు చెఱకురసము, క్షీరవికృతు లగు దధ్యాదులు చమురుగల పదార్థములు వీనిని సేవించుటవలనను, అతితృప్తిగ భుజించుట ఉప్పునీళ్లు త్రాగుట నానావిధములగు భక్ష్యములను భుజించుట అను నీకారణములవలనను కాలస్వభావమువలన వసంతఋతువునందును శ్లేష్మము ప్రకోపించును.

దోషత్రయకర్మాణి

మూ. పారుష్య:సంకోచన తోద శూల
శ్యావత్వ * మఙ్గవ్యథ చేష్ట భావాః

---

* పా:—భఙ్గ.

సుప్తత్వ శీతత్వ ఖరత్వ శోషాన్
కర్మాణి వాయోః ప్రవదన్తి తద్జ్ఞాః ౨౦౭

తా:—శరీరమునందు పరుషత్వము అంగములు ముడుచుకొనుట సూదులతో పొడిచినటులుండుట, శూల, శరీరము నల్లబారుట అవయములయందునొప్పి అవయవములు తమంతట తాము చలించుట శరీరము మొద్దుబారుట (స్పర్శజ్ఞానము నశించుట) శైత్యము శరీరము గఱుకుబాఱుట, అవయవములు శుష్కించుట అనునివి ప్రకోపించిన వాతదోషముయొక్క కార్యములని వైద్యులు వచించెదరు.

మూ. పరిశ్రమ స్వేద విదాహ రాగ
వైగన్ధ్య సఙ్క్లేద విపాక కోథాః
ప్రలాప మూర్ఛా భ్రమ పిత్తదాహాః
పిత్తస్య కర్మాణి వదన్తి తద్జ్ఞాః ౨౦౮

తా;—శ్రమ, చెమటబట్టుట, మంట, శరీర మెఱ్ఱబాఱుట, దుర్గంధము, ఒడలు తడిసినటులుండుట, ఆస్యపాకాదులు, కోథము (దద్దులులేచుట) అసంబద్ధముగ మాటలాడుట మూర్ఛ, భ్రమ పిత్తకోశమునందు మంట, అను నివి ప్రకోపించిన పిత్తదోషకార్యము లని వైద్యులు వచించెదరు.

మూ. శ్వేతత్వ శీతత్వ గురుత్వ కణ్డూ
స్నేహోపదేహ స్తిమితత్వ లేపాః
ఉత్సేధ సఙ్క్లేద చిరక్రియాశ్చ
కఫస్య కర్మాణి వదన్తి తద్జ్ఞాః ౨౦౯

తా:—శరీరము తెల్లబాఱుట. చల్లగనుండుట గురుత్వముగనుండుట దురద నూనెపూసినటులుండుట కదలలేకుండుట (చలనాది వ్యాపారమునందసమర్థముగ నుండుట) శరీరమునందు పట్టువేసినట్లుండుట శరీరము వృద్ధియగుట శరీరము చముర్చినటులుండుట పనులయందు మందముగనుండుట అను నివి ప్రకోపించిన కఫకార్యము లని పండితులు వచించెదరు.

దోషత్రయ శమన హేతవః.

మూ. స్నిగ్ధోష్ణ స్థిర వృష్య బల్య లవణ స్వాద్వమ్ల తైలాతప
స్నానాభ్యఞ్జన వస్తి మాంస మదిరా సంవాహనోద్వర్తనమ్
స్నేహ స్వేద నిరూహ నస్య శయన స్థానోపనాహాదికమ్
పానాహార విహార భేషజ మిదం వాతం ప్రశాన్తిం నయేత్. ౨౧౦

తా:—స్నేహపదార్థములు, ఉష్ణమునుగలిగించు వస్తువులు, స్థిరగుణముగల ద్రవ్యములు, వీర్యవర్ధక పదార్థములు, బలవర్ధక ద్రవ్యములు, ఉప్పు తీపు పులుసు గల ద్రవ్యములు తైలము, ఎండ, స్నానము

అభ్యంజనము, వస్తికర్మ, మాంసము, మద్యము, ఒడలు పిసికించుకొనుట, నలుగుపెట్టుకొనుట, స్నేహపానము, స్వేదకర్మ, నిరూహవస్తి, నస్యము, శయనించుట, వాతవేదనలు గలచోట వస్త్రాదులచే కట్టుగట్టి చెమటబట్టునటుల చేయుట (దీనిని ఉపనాహ స్వేదమందురు.) మొదలగు ఔషధాహార విహారములు వాతమును శమింపజేయును.

మూ. తిక్త స్వాదు కషాయ శీతపవన చ్ఛాయా నిశా వీజన
జ్యోత్స్నా భూగృహ వారియన్త్ర జలజస్త్రీగాత్రసంస్పర్శనమ్
సర్పిఃక్షీర విరేక సేక రుధిరస్రావోపదేహాదికమ్
పానాహార విహార భేషజ మిదం పిత్తం ప్రశాన్తిం నయేత్. ౨౧౧

తా.— తిక్తరసము, మధురరసము, కషాయరసము, చల్లగాలి, నీడ, రాత్రి, విసనకఱ్ఱలు మొదలగువానిచే విసరుట, వెన్నెల, భూగృహము, జలయంత్రములు, తామరపుష్పములు, ప్రియాలింగనము, ఘృతము, క్షీరము, విరేచనము, చందనాదిసుగంధోదకసేచనము, రక్తమోక్షణము, చందనాద్యనులేపనము మొదలుగాగల ఔషధాన్నవిహారములు పిత్తమును శమింపజేయును.

మూ. రూక్ష క్షార కషాయ తిక్త కటుక వ్యాయామ నిష్ఠీవనమ్
స్త్రీసేవాధ్వ నియుద్ధ జాగర జలక్రీడా పదాఘాతనమ్
ధూమ స్తాప శిరోవిరేక వమనం స్వేదోపనాహాదికమ్
పానాహార విహార భేషజ మిదం శ్లేష్మాణ ముగ్రం జయేత్. ౨౧౨

తా.— రూక్షద్రవ్యములు, క్షారపదార్థములు, వగరు చేదు కారము గలవస్తువులు దేహపరిశ్రమము, నిష్ఠీవనము (కఫహరములగు కషాయాదులను నోటినిండ బోసికొని కొంతసేపు ధరించి పిమ్మట నుమియుట), స్త్రీ సంభోగము, దారినడచుట, కుస్తీపట్టుట, జాగరణము, ఈదుట, పాదాఘాతము (పాదములచే తొక్కించుకొనుట) ధూమపానము అగ్న్యాదులచే శరీరమును కాచుకొనుట, నస్యకర్మ, వమనము, ఉపనాహస్వేదము మొదలగు పానాహారవిహారములు కఫమును హరించును.

మూ. కఫం దుర్జనవ త్తీక్ష్ణై ర్వాతం స్నేహేన మిత్రవత్
పిత్తం జామాతర మివ మధురైః శీతలై ర్జయేత్. ౨౧౩

తా.— తీక్ష్ణములగువాక్యములచేతను శిక్షచేతను దుర్మార్గుని శిక్షించునటుల కఫమును తీక్ష్ణము లగు పదార్థములచేతను, వాతమును మిత్రునివలె స్నేహముచేతను, పిత్తమును అల్లునివలె మధురశీతలోపచారములచేతను జయించవలెను.

మూ. కఫప్రకోపే వమనం సనస్యమ్
విరేచనం పిత్తభవే వికారే
వాతామయే వస్తివిశోధనం చ
సంసర్గజే చ ప్రవిమిశ్ర మేతత్ ౨౧౪

తా,— కేవలకఫప్రకోపమునందు నస్యకర్మను, వమనమును, పిత్తప్రకోపమునందు విరేచనమును, వాతప్రకోపమునందు వస్తిశోధనమును, ద్విదోషప్రకోపమునందు మిశ్రకర్మలును చేయవలెను.

మూ. దినచర్యాం నిశాచర్యా మృతుచర్యాం యథోదితామ్
పురుషః సంవ్యవహార న్సదా తిష్ఠతి నాన్యథా. ౨౧౫

తా.— ఆయుర్వేదోక్తప్రకారము దిన, రాత్రి, ఋతుచర్యలను యెల్లప్పుడు ననుష్ఠించు మనుష్యుడే ఆరోగ్యవంతుడుగ నుండును, లేనిచో వ్యాధిగ్రస్తు డగును.

మూ. సమదోష స్సమాగ్ని శ్చ సమధాతు మలక్రియః
ప్రసన్నా త్మేన్ద్రియమనాః స్వస్థ ఇత్యభిధీయతే ౨౧౬

తా.— వాతాదిదోషములు, జఠరాగ్ని, రసాదిధాతువులు, పురీషాదిమలములు, ఇవి సామ్యావస్థయందుండి శరీరము, ఇంద్రియములు మనస్సు అనునివి నిర్మలముగనుండు మనుజుడు స్వస్థుడనబడును.

మూ. బ్రాహ్మే ముహూర్తే బుధ్యేత స్వస్థో రక్షార్థ మాయుషః
తత్ర సర్వాఘశాన్త్యర్థం స్మరేచ్చ మధుసూదనమ్. ౨౧౭

తా.— స్వస్థపురుషుడు ఆయుస్సంరక్షణముకొఱకు బ్రాహ్మముహూర్తమునందు (తెల్లవారుజామున నాలుగుఘడియల పొద్దుండగ) నిదురనుండి లేచి సమస్తపాపములు నశించుటకొరకు భగవంతుని స్మరించవలెను.

మూ. దధ్యాజ్యాదర్శ సిద్ధార్థ బిల్వ గోరోచన స్రజామ్
దర్శనం స్పర్శనం కార్యం ప్రబుద్ధేన శుభావహమ్
స్వ మాననం ఘృతే పశ్యే ద్యదీచ్ఛే చ్చిరజీవితమ్. ౨౧౮

తా:—నిదురనుండి లేచినతోడనే పెరుగు, నేయి, అద్దము, తెల్లావాలు, బిల్వపత్రము, గోరోచనము, పుష్పమాల వీనిని చూచుటయు స్పృశించుటయు శుభకరము. చిరకాలము జీవించవలెనని కోరువారు నిదురనుండి లేవగనే ఘృతమునందుగాని, అద్దమునందుగాని తమ ముఖ ప్రతిబింబమును చూచుకొనవలెను.

మూ. ఆయుష్య ముషసి ప్రోక్తం మలాదీనాం విసర్జనమ్
తద న్త్రకూజనాధ్మా నోదర గౌరవవారణమ్. ౨౧౯

తా:—ఉషఃకాలమునందు మలాదుల విసర్జించుట ఆయుర్వృద్ధికరముగను, ప్రేవులరచుట కడుపుబ్బరము కడుపు బరువుగనుండుట వీనిని పోగొట్టునదిగను ఉండును.

మూ. ఆటోపశూలా పరికర్తికా చ
సఙ్గః పురీషస్య తథోర్ధ్వవాతః
పురీష మాస్యా దథవా నిరేతి
పురీషవేగేఽభిహతే నరస్య. ౨౨౦

తా:— పురీషవేగమును నిరోధించినయెడల ఆటోపము (పేగులరచినటుల శబ్దము) కడుపునొప్పి, గుదమునందు కత్తిరించునటుల వేదన మలము సరిగ వెడలకుండుట అపానవాతమున కూర్ధ్వగమనముగలిగి త్రేనుపులు వచ్చుట లేక మలము నోట వెడలుట అను నీలక్షణములు కలుగును.

మూ. వాతమూత్రపురీషాణాం సఙ్గో ధ్మానం క్లమో రుజా ౨ ౨౧
జఠరే వాతజా శ్చాన్యే రోగా స్స్యు ర్వాత నిగ్రహాత్.

తా:— అపానవాతమును నిరోధించుటవలన వాతమూత్రపురీషములు బయలువెడలకుండుట, కడుపుబ్బరము, క్లమము, ఉదరమునందు బాధ, నానావిధములైన వాతవ్యాధులు జనించుట యీలక్షణములు గలుగును.

మూ. వస్తిమేహనయో శ్శూలం మూత్రకృచ్ఛ్రం శిరోరుజా
వినామో వంక్షణానాహః స్యా ల్లిఙ్గం మూత్రనిగ్రహే. ౨ ౨౨

తా:— మూత్రవేగమును నిరోధించుటవలన పొత్తికడుపు శిశ్నము వీనియందునొప్పి మూత్రకృచ్ఛ్రము, తలనొప్పి, బాధవలన దేహము వంగుట, గజ్జలయందు వాపు ఈలక్షణములు గలుగును.

మూ. నవేగితో ఽన్యకార్య స్స్యా న్న వేగా నీరయే ద్బలాత్
కామశోకభయక్రోధా న్మనోవేగా న్విధారయేత్. ౨ ౨౩

తా:— మలమూత్రాదివేగములను నిరోధించి యితరకార్యములను చేయరాదు. మలమూత్రాదులను బలాత్కారముగ బయలువెడలించరాదు. కామము, శోకము, భయము, క్రోధము మొదలగు మనోవేగములను మాత్రము నిగ్రహించవలెను.

మూ. గుదాదిమలమార్గాణాం శౌచం కాన్తిబలప్రదమ్
పావిత్ర్యకర మాయుష్య మలక్ష్మీ కలి పాప హృత్. ౨ ౨౪

తా:— గుదాదిమలద్వారములను శుద్ధిచేసికొనుటవలన దేహకాంతి, బలము, పవిత్రత, ఆయుర్వృద్ధి అనునివి కలుగును. మరియు దారిద్ర్యము కలిదోషము పాపము యివి నశించును.

మూ. ప్రక్షాళనం హి పాణ్యో శ్చ పాదయో శ్శుద్ధికారణమ్
మలశ్రమహరం వృష్యం చక్షుష్యం రాక్షసాపహమ్. ౨ ౨౫

తా:— కాలుసేతులను కడుగుకొనుటవలన పరిశుద్ధత గలుగును. మాలిన్యము శ్రమ యివి నశించును, వీర్యవృద్ధి గలుగను. నేత్రములకు హితకరముగను, రక్షోఘ్నముగను ఉండును.

దన్తధావన ప్రకారః.

మూ. ప్రాగుదఙ్ముఖ మాసీనో నిశ్చలో మానవా నపి
అర్క న్యగ్రోధ ఖదిర కరఞ్జ కకుభాదికమ్. ౨ ౨౬

భక్షయే ద్దన్తధవనం ద్వాదశాఙ్గుల మాయతం
కనిష్ఠికావత్ స్థూలం చ మృద్వగ్రన్థి తథాఽవ్రణమ్. ౨౨౭
ఏకైకం ఘర్షయే ద్దన్తం మృదునా కూర్చకేణ తు
దన్తశోధనచూర్ణేన దన్తమాంసా న్యబాధయన్. ౨౨౮

తా:—తూర్పు లేక ఉత్తరపుదిక్కునకభిముఖముగను మౌనముగను నిశ్చలముగను, కూర్చుండి పండ్రెండు అంగుళముల పొడవును చిటికెనవ్రేలు లావును కలిగి, మృదువుగను గ్రంధులు, పుప్పి లేనివిగ నుండు జిల్లేడు, మఱ్ఱి. చంద్ర, కానుగ, మద్ది మొదలగువాని కాష్ఠములను దంతధావనముకొఱకు మృదువుగ నమలి మెత్తని కూర్చిక (బ్రష్) వలెచేసి దానిచేగాని ఏదేని శాస్త్రోక్తమైన దంతధావన చూర్ణముతోగాని దంతముల నొక్కొక్కటిగ దంతమాంసముల (చిగుళ్ల) కు బాధ కలుగకుండు నటుల పండ్లను తోముకొనవలయును.

మూ. క్షౌద్రత్రికటుకాక్తేన తైలసిన్ధుభవేన వా
చూర్ణేన తేజోవత్యాశ్చ దన్తా న్నిత్యం విశోధయేత్. ౨౨౯

తా:—త్రికటుక చూర్ణమునందు తేనెను కలిపిగాని సైన్ధవలవణ చూర్ణమునందు తైలమును కలిపిగాని తేజోవతీ (మాల్కంగిణీ) చూర్ణముచేగాని నిత్యము దంతధావనము చేసికొనుచుండవలయును.

మూ. మధూకో మధురే శ్రేష్ఠః కరఞ్జః కటుకే తథా
నిమ్బస్తు తిక్తకే శ్రేష్ఠః కషాయే ఖదిర స్తథా. ౨౩౦

తా:—మధురరసముగల దంతకాష్ఠములలో ఇప్పయు, కారము గలవానిలో కానుగయు చేదుగలవానిలో వేపయు, వగరుగలవానిలో చండ్రయు దంతధావనమునకు శ్రేష్ఠమైనవి.

మూ. సమయం తు సమాలోక్య దోషం చ ప్రకృతిం తథా
యథోచితై రసై ర్వీర్యై ర్యుక్తం ద్రవ్యం ప్రయోజయేత్. ౨౩౧
తేనాస్యమలవైరస్యం దన్తజిహ్వాస్యజా గదాః
రుచివైశద్యలఘుతా న భవన్తి భవన్తి చ. ౨౩౨

తా:—శీతోష్ణాది కాలములను వాతాదిదోషములను దేహప్రకృతులను తెలిసికొని ఉచితములగు రసవీర్యములుగల ద్రవ్యములను దంతధావనమునం దుపయోగించుకొనవలయును,

ఈ ప్రకారము దంతధావనము చేయుటచే నోటియందలి మలము అరుచి నశించును. దంతములు నాలుక నోరు వీనియందు వ్యాధులు జనించకుండును. మరియు నోటియందు రుచి స్వచ్ఛత లాఘవము అనునివి కలుగును.

మూ. అర్కే వీర్యం వటే దీప్తిః కరఞ్జే విజయో భవేత్
ప్లక్షే చైవాఽర్థసంపత్తి ర్బదర్యాం మధురో ధ్వనిః. ౨౩౩

ఖదిరే ముఖసౌగన్ధ్యం బిల్వే తు విపులం ధనమ్
ఉదుమ్బరే తు వాక్సిద్ధి స్త్వామ్రే త్వారోగ్య మేవ చ. ౧౩౪

కదమ్బే చ ధృతి ర్మేధా చమ్పకే దృఢవా క్ఛ్రుతిః
శిరీషే కీర్తిసౌభాగ్య మాయు రారోగ్య మేవ చ. ౧౩౫

అపామార్గే ధృతి ర్మేధా ప్రజ్ఞాశక్తి స్తథా ధ్వనిః
దాడిమ్యాం సున్దరాకారః కకుభే కుటజే తథా
జాతీ తగర మన్దారై ర్దుస్స్వప్న శ్చ వినశ్యతి. ౧౩౬

తా:—దంతధావనమునకు జిల్లేడుపుల్ల నుపయోగించిన వీర్యమును, మఱ్ఱిపుల్ల నుపయోగించిన కాంతియు, కానుగపుల్ల నుపయోగించిన విజయమును, జువ్విపుల్ల నుపయోగించిన ధనసంపత్తియును, రేగుపుల్ల నుపయోగించిన మధురధ్వనియును, చంద్రపుల్ల నుపయోగించిన నోటియందు సుగంధమును, మారేడుపుల్ల నుపయోగించిన మిక్కిలి ధనమును, అత్తిపుల్ల నుపయోగించిన వాక్సిద్ధియును, మామిడిపుల్ల నుపయోగించిస ఆరోగ్యమును కదంబ (కడిమి) కాష్ఠము నుపయోగించిన ధైర్యమును, ప్రతిభయును, సంపంగిపుల్ల నుపయోగించిన వాక్పటుత్వమును, శ్రవణశక్తియును, దిరిశనపుపుల్ల నుపయోగించిన కీర్తి, సౌభాగ్యము, ఆయుస్సు, ఆరోగ్యమును, ఉత్తరేణిపుల్ల నుపయోగించిన ధైర్యము, ధారణాశక్తియు ప్రతిభయును, సామర్థ్యమును సుస్వరమును దానిమ్మ-కొడిశపాల- మద్ది వీని పుల్లల నుపయోగించిన సౌందర్యమును కలుగును. జాజి, తగర (నందివర్ధనము), మందారము వీనిపుల్లల నుపయోగించిన దుస్స్వప్నములు నశించును.

దంతధావనానర్హాః.

మూ. నఖాదే ద్గల, తాల్వోష్ఠ జిహ్వా దన్తగదేషు తత్
ముఖస్య పాకే శోథే చ శ్వాసకాసవమీషు చ. ౧౩౭

దుర్బలోఽజీర్ణభుక్త శ్చ హిక్కామూర్ఛామదాన్వితః
శిరోరుజార్త స్తృషితః శ్రాన్తో పానక్లమాన్వితః ౧౩౮

అర్దితీ కర్ణశూలీ చ నేత్రరోగీ నవజ్వరీ
వర్జయే ద్దన్తకాష్ఠం తు హృదామయయుతోఽపి చ. ౧౩౯

తా:—కంఠము, దౌడ, పెదవి, నాలుక, దంతములు, వీనియందు వ్యాధులు జనించినపుడును ఆస్యపాకము (నోటిపుండు) ముఖశోఫ, శ్వాసము, కాసము, వమనము ఇవి కలిగియుండునపుడును దంతకాష్ఠములచే దంతధావనము చేయరాదు.

మఱియు బలహీనులు, అజీర్ణవ్యాధిగలవారు, అప్పుడే భుజించినవారు. ఎక్కిళ్లు మూర్ఛ మదము శిరోరోగము దప్పి బడలిక మద్యపానముచే గలిగిన క్లమము అర్దితవాతము [illegible] పోటు

నేత్రవ్యాధి తరుణజ్వరము హృద్రోగము ఈవ్యాధులు గలవారును దంతకాష్ఠములచే దంతధావనము చేయరాదు.

జిహ్వానిర్లేఖనమ్.

మూ. జిహ్వానిర్లేఖనే హైమం రాజతం తామ్రజం తథా
పాటితం మృదు తత్కాష్ఠం మృదుపత్రమయం తథా
దశాఙ్గులం మృదు స్నిగ్ధం తేన జిహ్వాం లిఖేత్సుఖమ్. ౨౪౦

తేనాస్యమల వైరస్య గన్ధా జహ్వాస్యదన్తజాః
నశ్యన్తి రుచివైశద్యం లఘుతా చ భవన్తి హి. ౨౪౧

తా:— పదియంగుళముల పొడవుగలిగి మృదువుగను నునుపుగను నుండు బంగారు, వెండి. లేక రాగి వీనిచే చేయబడిన పలుచని బద్దపారుకడ్డీతోగాని దంతకాష్ఠమును చీల్చిన బద్దతోగాని, మృదువగు ఆకులతోగాని నాలుకపై నుండు మలమును గీచివేయవలయును.

ఇందువలన నాలుక. నోరు వీనియందలి మలము, అరుచి, దుర్గంధము ఇవి నశించును నాలుక, దంతములు, నోరు వీనియందు వ్యాధులు జనించకుండును. మరియు నోటియందు రుచి వైశద్యము లఘుత్వము అనునివి కలుగును.

గణ్డూషః.

మూ. గణ్డూష మథ కుర్వీత శీతేన పయసా ముహుః
కఫతృష్ణామలహరం ముఖాన్త శ్శుద్ధికారణమ్. ౨౪౨
సుఖోష్ణోదకగణ్డూషః కఫారుచిమలాపహః
దన్త జాడ్యహర శ్చాపి ముఖలాఘవకారకః. ౨౪౩

విషమూర్ఛామదార్తానాం శోషిణాం రక్తపిత్తినామ్
కుపితాక్షిమలక్షీణరూక్షాణాం సన శస్యతే. ౨౪౪

తా;— జిహ్వానిర్లేఖనానంతరము శీతోదకముచే పలుమారు గండూషము చేయవలయును. ఇందువలన కఫము దప్పి నోటియందలి మలము యివి నశించును. నోరు శుద్ధముగనుండును.

వెచ్చని నీటిచే గండూషము చేసికొనుటవలన కఫము అరుచి నోటియందలి మలము దంతములయందు జడత్వము ఇవి నశించును; ముఖమునందు లాఘవము కలుగును.

విషము మూర్ఛ మదము క్షయ రక్తపిత్తము నేత్రవ్యాధి మలక్షయము రౌక్ష్యము అనునీ వ్యాధులు గలవారలు ఉష్ణోదకముచే గండూషము చేసికొనరాదు.

ముఖప్రక్షాళనమ్.

మూ. ముఖప్రక్షాలనం శీతపయసా రక్తపిత్తజిత్
ముఖస్య పిటకా శోష నీలికా వ్యఙ్గ నాశనమ్. ౨౪౫
కుర్యా ద్వాపి కదుష్ణేన పయసాఽఽస్యవిశోధనమ్
కఫవాతహరం స్నిగ్ధం ముఖశోథ వినాశనమ్. ౨౪౬

తా:—శీతోదకములో ముఖప్రక్షాళన మొనరించుకొనినచో రక్తపిత్తము మొటిమలు, ముఖశోష నీలిక (నలుపు) వ్యంగము (మంగు) అను నివి నశించును.

నులివెచ్చని నీటిచే ముఖప్రక్షాళన మొనరించుకొనిన వాతశ్లేష్మములును ముఖమందలి వాపును నశించి ముఖము స్నిగ్ధముగ (నునుపుగ) నుండును.

నస్యవిధిః.

మూ. కటుతైలాది నస్యార్థే నిత్యాభ్యాసేన యోజయేత్
ప్రాత శ్శ్లేష్మణి మధ్యాహ్నే పిత్తే సాయం సమీరణే. ౨౪౭
సుగన్ధవదనా స్నిగ్ధనిస్వనా విమలేన్ద్రియాః
నిర్వలీపలితవ్యఙ్గా భవేయు ర్నస్యశీలినః. ౨౪౮

తా:—కటుతైలాదులను నస్యమున (ముక్కులో బిందురూపమున వేసికొనుట)ను నిత్యము నుపయోగించవలెను. శ్లేష్మరోగమునందు ప్రాతఃకాలమునను పిత్తరోగమునందు మధ్యాహ్నకాలమునను, వాతరోగమునందు సాయంకాలమునను, నస్యము నుపయోగించవలెను.

నస్యకర్మను ప్రతిదినము చేసికొనువారు నోటియందు సుగంధమును, మధురమైన కంఠధ్వనియును, ఇంద్రియనైర్మల్యమును గలవారలై ముసలితనముచే గలుగు పలీపలితములు వ్యంగము అనునివి లేనివారలుగ నుందురు.

అంజనవిధిః.

మూ. సౌవీర మఞ్జనం నిత్యం హిత మక్ష్ణో స్తతో భజేత్
లోచనే తేన భవతః మనోజ్ఞే సూక్ష్మదర్శనే
వ్యక్తత్రివర్ణే విమలే సుస్నిగ్ధే ఘనపక్ష్మణీ. ౨౪౯

తా:—సౌవీరాంజనమును ప్రతిదినమును కండ్లయందు వేసికొనిన నేత్రములకు మిక్కిలి హితకరముగ నుండును. అందువలన కన్నులు మనోజ్ఞములై సూక్ష్మవస్తువులను గూడ చూచుటకు శక్తిగలవియై స్ఫుటమైన నలుపు యెఱుపు తెలుపు వర్ణములుగలవియై నునుపుగను దట్టముగను నుండు రెప్పవెంట్రుకలుగలవియై యుండును.

మూ. చక్షు స్తేజోమయం తస్య విశేషా చ్ఛ్లేష్మతో భయమ్
యోజయే త్సప్తరాత్రేఽస్మా త్స్రావణార్థం రసాఞ్జనమ్. ౨౫౦

తా:— నేత్రము తేజస్స్వరూపము; దానికి కఫమువలన విశేషముగ హాని గలుగును కాబట్టి నేత్రములయందలి నీరు కారిపోవుటకై యేడుదినముల కొకపర్యాయము రసాంజనమును వేసికొనవలెను.

మూ. స్రోతోఽఞ్జన మత శ్శ్రేష్ఠం విశుద్ధం సిన్ధుసంభవమ్
దృష్టేః కణ్డూమలహరం దాహక్లేద రుజాపహమ్. ౨౫౧
అక్ష్ణో రూపావహం తేన సహతే మారుతాతపా
నేత్రరోగా న జాయన్తే తస్మా దఞ్జన మాచరేత్. ౨౫౨

తా:— సింధుదేశమునందు బుట్టిన స్రోతోంజనము విశుద్ధముగను శ్రేష్ఠముగను ఉండును. ఇయ్యది నేత్రముల యందలి దురద మలము మంట నీరుగ్రమ్ముట అను వీనిని పోగొట్టును.

అంజనము నేత్రములకు సౌందర్యమును గలిగించునదిగను గాలిని యెండను సహించుశక్తి నొసంగునదిగను నేత్రరోగములను రాకుండ నాపునదిగను నుండును. అందువలన తప్పక అంజనమును వేసికొనవలయును.

మూ. రాత్రౌ జాగరిత శ్శ్రాన్త శ్ఛర్దితో భుక్తవాం స్తథా
జ్వరాతుర శ్శిరస్స్నాతో నాక్ష్ణో రఞ్జన మాచరేత్. ౨౫౩

తా:— రాత్రి జాగరణముచేసినవాడును, బడలినవాడును, వమనముచేసికొనినవాడును. అప్పుడె భుజించినవాడును, జ్వరితుడును, శిరస్స్నానముచేసినవాడును అంజనము వేసికొనతగదు.

మూ. పఞ్చరాత్రా న్నఖశ్మశ్రుకేశరోమాణి కర్తయేత్
కేశ శ్మశ్రు నఖాదీనాం కర్తవ్యం సంప్రసాధనమ్
పౌష్టికం ధన్య మాయుష్యం శౌచకాన్తికరం పరమ్. ౨౫౪
ఉత్పాటయే త్తు రోమాణి నాసాయాం న కదాచన
తదుత్పాటనతో దృష్టే ర్దౌర్బల్యం త్వరయా భవేత్. ౨౫౫

తా:— గోళ్లు, మీసములు, తలవెంట్రుకలు, శరీరమందలి వెంట్రుకలు వీనిని అయిదుదినముల కొకసారి కత్తిరించుకొనవలయును; అనగా అయిదుదినముల కొకసారి క్షురకర్మను చేయించుకొనవలయును. కేశములు మీసములు, నఖములు మొదలగువానిని సంస్కరించుకొనుచుండవలయును. ఇట్లుచేయుటచే పుష్టి, సంపద, ఆయుస్సు, పారిశుధ్యము, కాంతి, సౌందర్యము అనునివి వృద్ధిజెందును.

ముక్కులోని వెంట్రుకలను చిమట మొదలగువానిచే బలాత్కారముగ లాగించుటవలన వెంటనే నేత్రములకు దౌర్బల్యము గలుగును. కనుక అట్లుచేయరాదు.

మూ. కేశపాశే ప్రకుర్వీత ప్రసాధన్యా ప్రసాధనమ్
కేశప్రసాధనం కేశ్యం రజోజన్తు మలాపహమ్. ౨౫౬

తా:—దువ్వెనతో జుట్టును దువ్వుకొనుట కేశములకు హితమును కలిగించును (పెంచును.) దుమ్ము, పేలు, మురికి వీనిని పోగొట్టును. కాబట్టి కేశసంస్కారమును చేసికొనుచుండవలయును.

మూ. ఆదర్శాలోకనం ప్రోక్తం మాఙ్గల్యం కాన్తికారకమ్
పౌష్టికం బల్య మాయుష్యం పాపాలక్ష్మీ వినాశనమ్. ౨౫౭

తా:—అద్దమును చూచుటవలన శుభము, కాంతి, పుష్టి, బలము, ఆయుస్సు ఇవి కలుగును. పాపము దారిద్ర్యము తొలగును.

మూ. లాఘవం కర్మసామర్థ్యం విభక్తఘనగాత్రతా
దోషక్షయోఽగ్నివృద్ధిశ్చ వ్యాయామా దుపజాయతే. ౨౫౮

వ్యాయామ దృఢగాత్రస్య వ్యాధి ర్నాస్తి కదాచన
విరుద్ధం వాఽవిపక్వం వా భుక్తం శీఘ్రం విపచ్యతే. ౨౫౯

భవన్తి శీఘ్రం నైతస్య వలీశిథిలతాదయః
న చైనం సహసాఽఽక్రమ్య జరా సమధిరోహతి
నచాస్తి సదృశం తేన కిఞ్చిత్ స్థౌల్యాపకర్షణమ్. ౨౬౦

తా:—వ్యాయామము (దేహపరిశ్రమము) చే శరీరము తేలికగనుండుట, పనులు చేయుటయందు సామర్థ్యము, అవయవములు విభజించినటులను బలిష్ఠములుగను నుండుట వాతాది దోషములు నశించుట, అగ్నిదీప్తి మొదలగు సుగుణములు కలుగును.

వ్యాయామముచే దృఢమైన శరీరముగలవానికి యెప్పుడును వ్యాధులుజనించవు. వ్యాయామము చేయువాడు విరుద్ధాహారమునుగాని అపక్వాహారమునుగాని భుజించినను త్వరగా జీర్ణమగును.

ముదిమిచే శరీరమునగలుగు ముడతలు శరీరావయవములు సడలుట మొదలగునవి త్వరగా జనించవు. కాబట్టి వ్యాయామము చేయువానికి ముసలితనము త్వరగా రానేరదు. స్థౌల్యమును బోగొట్టుటకు వ్యాయామమునకంటె వేరొండు సాధనములేదు.

మూ. స సదా గుణ మాధత్తే బలినాం స్నిగ్ధభోజినామ్
వసన్తే శీతసమయే సుతరాం స హితో మతః
అన్యదాఽపిచ కర్తవ్యో బలార్ధేన యథా బలమ్. ౨౬౧

తా:—వ్యాయామము బలవంతులకును స్నిగపదార్థములను భుజించువారికిని ఎల్లప్పుడు విశేషగుణము నొసంగును. ఇయ్యది వసంతఋతువునందును హేమంత శిశిరఋతువులయందును మిక్కిలి

హితకరముగ నుండును. ఇతరఋతువులయందు సైతము బలానుసారముగ అర్ధశక్తిచే వ్యాయామము చేయుచుండవలెను.

మూ. హృదయస్థో యదా వాయు ర్వక్త్రం శీఘ్రం ప్రపద్యతే
ముఖం చ శోషం లభతే తద్బలార్ధస్య లక్షణమ్. ౨౬౨

మూ. కింవా లలాటే నాసాయాం గాత్రసన్ధిషు కక్షయోః
యదా సంజాయతే స్వేదో బలార్ధం తు తదాఽఽదిశేత్. ౨౬౩

తా:—హృద్గతమైనవాయువు వ్యాయామమువలన శీఘ్రముగ నోటినుంచి వెడలుచు నోరుయెండినట్లుండిన నది బలార్ధమని యెఱుంగునది. లేక వ్యాయామముచేయునపుడు ఫాలభాగము నాసిక కీళ్ళు చంకలు వీనియందు చెమటకలిగినను అర్ధబలమని యెఱుంగవలయును.

మూ. భుక్తవా న్కృతసమ్భోగః కాసీ శ్వాసీ కృశః క్షయీ
రక్తపిత్తీ క్షతీ శోషీ న తం కుర్యాత్కదాచన. ౨౬౪

తా:—అప్పుడే భుజించినవాడును సంభోగముచేసినవాడును కాస, శ్వాస, కృశత్వము. ధాతుక్షయము, రక్తపిత్తము, గాయము, క్షయ యివి గలవారును వ్యాయామమును యెప్పుడును చేయరాదు.

మూ. అతివ్యాయామతః కాసో జ్వర శ్ఛర్ది ర్భ్రమః క్లమః
తృష్ణా క్షయః ప్రతమకో రక్తపిత్తం చ జాయతే. ౨౬౫

తా:—అతివ్యాయామమువలన దగ్గు, జ్వరము, వాంతి, భ్రమ, బడలిక, దప్పి, క్షయ, ప్రతమకశ్వాసము రక్తపిత్తము ఈవ్యాధులు గలుగును.

అభ్యఙ్గాదివిధిః

అభ్యఙ్గ మాచరే న్నిత్యం సర్వేష్వఙ్గేషు పుష్టిదమ్
శిరశ్శ్రవణపాదేషు తం విశేషేణ శీలయేత్. ౨౬౬

తా.— ప్రతిదినము అభ్యంగము నాచరించవలయును అయ్యది సర్వాంగములకు పుష్టినొసంగును. శిరస్సు, కర్ణములు, పాదములు వీనియందు విశేషముగ తైలముచే అభ్యంగము చేసికొనవలయును.

మూ. సార్షపం గన్ధతైలం చ యత్తైలం పుష్పవాసితమ్
అన్యద్రవ్యయుతం తైలం న దుష్యతి కదాచన. ౨౬౭

తా.— ఆవనూనె, గంధపుచెక్కలు మొదలగు సుగంధద్రవ్యములనుండి తీయబడిన తైలములు, పుష్పవాసితములగు తైలములు, ఇతరద్రవ్యములచే సిద్ధముచేయబడిన తైలములు అనునివి అభ్యంజనమున కెప్పుడును హితకరములుగ నుండును.

మూ. అభ్యఙ్గో వాతకఫహృ చ్ఛ్రమశాన్తిం బలం సుఖమ్
నిద్రా వర్ణ మృదుత్వాయుః కురుతే దృష్టిపుష్టికృత్. ౧౬౮

తా:—అభ్యంగము వాతదోషమును కఫదోషమును హరించి బడలికను పోగొట్టి బలము, నిద్ర, సుఖము, దేహకాంతి, శరీరమునకు మార్దవము, ఆయుస్సు, దృష్టిప్రసాదము, పుష్టి వీనిని కలుగ జేయును.

మూ. అభ్యఙ్గ శ్శీలితో మూర్ధ్ని *సకలేన్ద్రియతర్పణః
దృష్టిపుష్టికరో హన్తి శిరోభూమిగతాన్ గదాన్. ౧౬౯

కేశానాం బహులతాం దార్ఢ్యం మృదుతాం దీర్ఘతాం తథా
కృష్ణతాం కురుతే కుర్యా చ్ఛిరసః పూర్ణతా మపి. ౧౭౦

తా:—శిరస్సునందు విశేషముగ నభ్యంగము చేసికొనుటచే సర్వేంద్రియములకు తృప్తియు నేత్రపాటవమును కలుగును. శిరోరోగములు హరించును,

మరియు వెంట్రుకలు దట్టముగ మొలచి దృఢముగను మృదువుగను పొడవుగను నల్లగను నగును. శిరస్సునకు పుష్టియు కలుగును.

మూ. న కర్ణరోగా న మలం న చ మన్యా హనుగ్రహః
నోచ్చైశ్శ్రుతి ర్న బాధిర్యం స్యాన్నిత్యం కర్ణపూరణాత్. ౧౭౧

తా:—ప్రతిదినము కర్ణములందు తైలాదులను బోసికొనుటచే కర్ణరోగములు, కర్ణమలము (గుబిలి), మన్యాగ్రహము, హనుగ్రహము, చిన్నధ్వని పెద్దదిగవినబడుట, చెవుడు, అను నీ వ్యాధులు కలుగకుండును.

మూ. రసాద్యైః పూరణం కర్ణే భోజనా త్ప్రాక్ప్రశస్యతే
తైలాద్యైః పూరణం కర్ణే భాస్కరేఽస్తముపాగతే. ౧౭౨

తా:—స్వరసాదులచే కర్ణపూరణము చేయవలయునేని భోజనమునకు ముందు చేయుట యుక్తము. తైలాదులచే కర్ణపూరణము చేయవలయునేని సూర్యు డస్తమించినపిమ్మట చేయుట యుక్తము.

మూ. పాదాభ్యఙ్గ స్తు సుస్థైర్యనిద్రా దృష్టిప్రసాదకృత్
పాదసుప్తి శ్రమస్తమ్భ సఙ్కోచ స్ఫుటనప్రణుత్. ౧౭౩

తా:—పాదాభ్యంగము పాదములకుబలమును, నిద్రను, కన్నులకు నైర్మల్యమును కలుగ జేయును పాదములతిమ్మిరి, బడలిక, మొద్దుతనము, ముడుచుకొనిపోవుట, పగుళ్లు వీనిని బోగొట్టును.

---

* కపాలేన్ద్రియతర్పణః॥ పా॥

మూ. మూర్థ్నోఽభ్యఙ్గా త్కర్ణయో శ్శీత మాహుః
కర్ణాభ్యఙ్గా త్పాదయో రేవ మేవ
పాదాభ్యఙ్గో నేత్రరోగా న్హా రేచ్చ
నేత్రాభ్యఙ్గా ద్దన్తరోగ శ్చ నశ్యేత్. ౨౭౪

తా:—శిరోభ్యంగముచే కర్ణములకు చల్లదనమును కర్ణాభ్యంగముచే పాదములకు చల్లదనమును కలుగును పాదాభ్యంగముచే నేత్రరోగములను నేత్రాభ్యంగముచే దంతరోగములను నశించును.

మూ. రోమకూపసిరాజాలధమనీభిః కలేబరమ్
తర్పయ న్బల మాధత్తే స్నేహో యుక్తోఽవగాహనే. ౨౭౫

తా:—యథాశాస్త్రముగ అభ్యంగమునం దుపయోగింపబడిన తైలము రోమకూపములు నరములు రక్తనాళములు వీనివలన దేహమునందు ప్రవేశించి తృప్తిని బలమును కలుగజేయును.

మూ. అద్భి స్సంసిక్తమూలానాం తరూణాం పల్లవాదయః
వర్ధన్తే హి తథా నృణాం స్నేహసంసిక్తధాతవః. ౨౭౬

తా:—వృక్షమూలమునందు జలమును పోయుటవలన కొమ్మలు చిగుళ్లు మొదలగునవి అభివృద్ధినొందునటుల తైలముచే తడుపబడిన మానవులయొక్క ధాతువులు వృద్ధియగుచుండును.

మూ. నవజ్వరీ హ్యజీర్ణీ చ నాభ్యక్తవ్యః కదాచన
తథా విరిక్తో వాన్తశ్చ నిరూఢో యశ్చ మానవః. ౨౭౭

మూ. పూర్వయోః కృచ్ఛ్రతా వ్యాధే రసాధ్యత్వ మథాపివా
శేషాణాం బహవః ప్రోక్తా వహ్నిసాదాదయో గదాః. ౨౭౮

తా:—తరుణజ్వరముకలవాడును అజీర్ణముగలవాడును, విరేచనౌషధమును పుచ్చుకొనినవాడును, వమనౌషధము పుచ్చుకొనినవాడును, నిరూహవస్తిని చేసికొనినవాడును అభ్యంగమున కనర్హులు. అందు మొదటియిరువురు అనగా తరుణజ్వరముగలవాడును అజీర్ణముగలవాడును అభ్యంగము చేసికొనిన యెడల వారిరోగములు కష్టసాధ్యములుగాని అసాధ్యములుగాని అగును తక్కినవారికి అనగా వమన విరేచన నిరూహ వస్తికర్మలు చేసికొనినవారికి అగ్నిమాంద్యాద్యనేక వ్యాధులు జనించును.

ఉద్వర్తనమ్.

మూ. ఉద్వర్తనం కఫహరం మేదోఘ్నం శుక్రదం పరమ్
బల్యం శోణితకృత్కాన్తిత్వక్ప్రసాదమృదుత్వకృత్. ౨౭౯

మూ. ముఖలేపా ద్దృఢం చక్షుః పీనో గణ్డ స్తథాఽఽననమ్
కాన్త మవ్యఙ్గ పిటకం భవే త్కమల సన్నిభమ్. ౨౮౦

తా:—ఉద్వర్తనము (నలుగుపెట్టుకొనుట) కఫమును మేదస్సును పోగొట్టును శుక్రము, బలము, రక్తము, కాంతి, నైర్మల్యము, మృదుత్వము వీనిని వృద్ధినొందించును ముఖమునందు ఉద్వర్తనము చేసికొనుటచే నేత్రములకు దార్ఢ్యమును చెక్కిళ్లకు బలుపును కలుగును మరియు ముఖము మంగు పిటికలులేక తామరపుష్పమువలె మనోహరముగ నుండును.

స్నానప్రకారః.

మూ. దీపనం వృష్య మాయుష్యం *స్నాన మూర్జాబలప్రదమ్
కణ్డూమల శ్రమ స్వేద తన్ద్రా తృడ్దాహ పాప్మజిత్. ౨౮౧

తా:—స్నానము అగ్నిదీప్తికరముగను వృష్యముగను ఆయుర్వృద్ధికరముగను ఉత్సాహము బలము వీనిని కలిగించునదిగను దురద, మాలిన్యము, అలసట, చెమట, కునికిపాటు, దప్పి, తాపము, పాపము వీనిని బోగొట్టునదిగను నుండును.

మూ. బాహ్యైశ్చ ♦సేకై శ్శీతాఢ్యై రూష్మాఽన్త ర్యాతి పీడితః
నరస్య స్నాతమాత్రస్య దీప్యతే తేన పావకః. ౨౮౨

తా:—శరీరమును శీతోదకముచే తడుపుటవలన చర్మగతమైన వేడి వెలుపలబోకుండ నిరోధింపబడి శరీరములోపలికి ప్రవేశించును కావుననే స్నానముచేసినమనుజునికి వెంటనే అగ్నిదీప్తి కలుగుచుండును,

మూ. ప్రాతస్స్నాతనరస్య పాపహరణం దుస్స్వప్నవిధ్వంసనమ్
శౌచస్యాయతనం మలాపహరణం సంవర్ధనం తేజసామ్
రూపద్యోతకరం శరీరసుఖదం కామాగ్నిసందీపనమ్
స్త్రీణాంమన్మథగాహనం శ్రమహరం స్నానే దశైతే గుణాః. ౨౮౩

తా:—ప్రాతస్స్నానము చేయునరునకు పాపము, దుస్స్వప్నము నశించును. శుచిత్వము గలుగును. మలములు హరించును. తేజస్సు కలుగును సౌందర్యము, సుఖము, కామేచ్ఛయు గలుగును. స్త్రీలకును కామోద్రేకమును కలుగజేయును శ్రమను బోగొట్టును యీవిధముగ ప్రాతస్స్నానమునందు పదిసుగుణములు గలవు.

మూ. శీతేన పయసాస్నానం రక్తపిత్తప్రశాన్తికృత్
తదేవోష్ణేన తోయేన బల్యం వాతకఫాపహమ్. ౨౮౪

---

*. పా:—స్నానమోజోబలప్రదమ్ ♦ పా:—బాహ్యాఙ్గసేకై

తా:—శీతోదకస్నానము రక్తపిత్తమును శమింపజేయును ఉష్ణోదకస్నానము బలమును వృద్ధిజేయును కఫవాతములను పోగొట్టును.

మూ. ఉష్ణామ్బునాఽధఃకాయస్య పరిషేకో బలావహః
తేనైవచోత్తమాఙ్గస్య బలహృత్కేశచక్షుషామ్. ౨౮౫

తా:—ఉష్ణోదకముచే కంఠస్నానముచేయుట బలకరము అట్టియుష్ణోదకముచేతనే శిరస్స్నానము చేసినయెడల వెంట్రుకలకును నేత్రములకును చెరుపుగలుగును.

మూ. శిరస్స్నాన మచక్షుష్య మత్యుష్ణేనామ్బునా సదా
వాతశ్లేష్మప్రకోపే తు హితం తచ్చ ప్రకీర్తితమ్. ౨౮౬

తా:—ఎల్లప్పుడును మిక్కిలి వేడియగునీటిచే శిరస్స్నానముచేయుచున్న యెడల నేత్రములకు చెఱుపుకలుగును వాతశ్లేష్మప్రకోపమునందు మాత్రము ఉష్ణోదకస్నానము హితకరముగ నుండును.

మూ. యస్సదాఽఽమలకైః స్నానం కరోతి స వినిశ్చితమ్
వలీపలితనిర్ముక్తో జీవే ద్వర్షశతం నరః. ౨౮౭

తా:—యెల్లప్పుడును ఆమలకచూర్ణమును లేపనముచేసికొని స్నానముచేయు పురుషుడు శరీరముముడుతలు పడుట వెంట్రుకలునెరయుట మొదలగు ముదుసలిలక్షణములు లేనివాడై నిస్సంశయముగ నూరుసంవత్సరములు జీవించును.

మూ. అశీతేనామ్భసా స్నానం పయఃపానం యువస్త్రియః
ఏతద్వో మానవాః పథ్యం స్నిగ్ధ ముష్ణం చ భోజనమ్. ౨౮౮

తా:—ఓమనుజులారా? ఉష్ణోదకస్నానము, క్షీరపానము, తనకంటె తక్కువవయస్సుగల యువతితో సంభోగించుట, స్నిగ్ధముగను ఉష్ణముగను నుండు ఆహారమును భుజించుట, అనునివి మీకు హితకరములుగ నుండును అని అశ్వినీ దేవతలు భోజరాజుతో వచించినటుల నైతిహ్యముగలదు

మూ. స్నానం జ్వరేఽతిసారే చ నేత్రకర్ణానిలార్తిషు
ఆధ్మాన పీనసాజీర్ణ భుక్తవత్సు చ గర్హితమ్. ౨౮౯

తా:—జ్వరము, అతిసారము, నేత్రరోగము. కర్ణరోగము, వాతవ్యాధి, కడుపుబ్బరము, పీనస అజీర్ణము ఈరోగములుగల వారలును అప్పుడే భుజించినవారును స్నానముచేయరాదు.

మూ. స్నానస్యానన్తరం సమ్యగ్వస్త్రేణ తనుమార్జనమ్
కాన్తిప్రదం శరీరస్య కణ్డూత్వగ్దోష నాశనమ్. ౨౯౦

తా:—స్నానముచేసినవెంటనే శరీరమును పరిశుభ్రమైన వస్త్రముతో తుడుచుకొనిన యెడల శరీరమునకు కాంతిగలుగును మఱియు దురద చర్మదోషము ఇవి నశించును.

వస్త్రధారణవిధిః.

మూ. కౌశేయం చిత్రవస్త్రం చ రక్తవస్త్రం తథైవ చ
వాతశ్లేష్మహరం శీతకాలే తత్తు విధారయేత్. ౨౯౧

మేధ్యం సుశీతం పిత్తఘ్నం కాషాయం వస్త్ర ముచ్యతే
తద్ధారయే దుష్ణకాలే తచ్చాపి లఘు శస్యతే. ౨౯౨
శుక్లం తు శుభదం వస్త్రం శీతాతపనివారణమ్
నచోష్ణం నచవా శీతం తచ్చ వర్షాసు ధారయేత్. ౨౯౩

యశస్యం కామ్య మాయుష్యం శ్రీద మానన్దవర్ధనమ్
త్వాచ్యం వశీకరం రుచ్యం నవం నిర్మల మమ్బరమ్. ౨౯౪

తా:--పట్టువస్త్రము, చిత్ర (నానావర్ణములుగల) వస్త్రము, ఎఱ్ఱనివస్త్రము ఇయ్యవి వాతశ్లేష్మములను హరించును గనుక వీనిని శీతకాలమునందు ధరించవలయును కాషాయవస్త్రము మేధాజనకముగను శైత్యగుణముగలదిగను పిత్తహరముగను నుండును కాబట్టి ఉష్ణకాలమునందు సన్ననికాషాయవస్త్రములను ధరించుట శ్రేష్ఠము. తెల్లనివస్త్రము శుభప్రదముగను చలిని యెండను నివారించునదిగను సమశీతోష్ణముగను నుండును గనుక దానిని వర్షాకాలమునందు ధరించవలయును. నిర్మలమైన నూతనవస్త్రము కీర్తికరముగను కామోద్దిపకముగను ఆయుర్వృద్ధికరముగను లక్ష్మీప్రదముగను ఆనందమును వృద్ధిచేయునదిగను చర్మమునకు హితకరముగను వశీకరముగను ప్రీతికరముగను వుండును.

మూ. కదాపి న జనై స్సద్భి ర్ధార్యం మలిన మమ్బరమ్
తత్తు కణ్డూకృమికరం గ్లాన్యలక్ష్మీకరం పరమ్. ౨౯౫

తా:—మలినవస్త్రములను ధరించుటవలన దురద, క్రిములు, గ్లాని, దారిద్ర్యము ఇవి కలుగును కాబట్టి బుద్ధిమంతు లెప్పుడును మలినవస్త్రములను ధరించరాదు.

అథానులేపః.

మూ. కుఙ్కుమం చన్దనం చాపి కృష్ణాగురువిమిశ్రితమ్
ఉష్ణం వాతకఫధ్వంసి శీతకాలే తదిష్యతే. ౨౯౬

చన్దనం ఘనసారేణ వాలకేన చ మిశ్రితమ్
సుగన్ధి పరమం శీత ముష్ణకాలే ప్రశస్యతే. ౨౯౭

చన్దనం ఘుసృణోపేతం మృగనాభిసమాయుతమ్
నచోష్ణం న చ శీతం వా వర్షాకాలే తదిష్యతే. ౨౯౮

తా:—కుంకుమపువ్వు, చందనము, కృష్ణాగురు వీనిని కలిపి శీతకాలమునందు శరీరమునకు లేపనము జేసికొనినయెడల ఉష్ణమును కలిగించును వాతకఫములను హరించును కాబట్టి శీతకాలమునందు పైయనులేపము హితకరముగనుండును. పచ్చకర్పూరము కురువేరు వీనితో కలసిన శ్రీగంధము మంచి పరిమళముగలిగి శీతగుణమును గలిగియుండును గాన దానిని ఎండాకాలమునం దుపయోగించుకొనవలయును. కుంకుమపువ్వు కస్తూరి వీనితో కలిపిన శ్రీగంధము సమశీతోష్ణముగ నుండును గావున వర్షాకాలమునం దుపయోగించుకొనవలయును.

మూ. అనులేప స్తృషా మూర్ఛా దుర్గన్ధ శ్రమ దాహజిత్
సౌభాగ్య తేజ స్త్వగ్వర్ణకాన్త్యోజోబలవర్ధనః
స్నానానర్హస్య లోకస్య త్వనులేపోఽపి నో హితః. ౨౯౯

తా:—చందనాద్యనులేపనము దప్పి, మూర్ఛ, దుర్గన్ధము బడలిక, తాపము వీనిని బోగొట్టునదిగను. సౌభాగ్యము, తేజస్సు, చర్మమునకు మంచివర్ణము కాంతి, ఓజస్సు బలము వీనిని వృద్ధిపొందించునదిగను నుండును. స్నానమునకు అనర్హుడైన వానికి అనువేపముకూడ అహితముగనుండును.

పుష్పాభరణాదిధారణగుణాః.

మూ. సుగన్ధిపుష్పపత్రాణాం ధారణం కాంతికారణమ్
పాపరక్షోగ్రహహరం కామౌజశ్శ్రీవివర్ధనమ్. ౩౦౦

తా;—సుగంధముగల పుష్పములను పత్రములను ధరించుటవలన శరీరమునకు కాన్తి గలుగును కామము, ఓజస్సు సంపద ఇయ్యవి వృద్ధియగును మరియు పాపము, రాక్షసబాధ, గ్రహదోషము ఇని నశించును.

మూ. భూషణై ర్భూషయే దఙ్గం యథాయోగ్యం విధానతః
శుచి సౌభాగ్య సంతోష దాయకం కాఞ్చనం స్మృతమ్. ౩౦౧
గ్రహదృష్టిహరం పుష్టికరం దుస్స్వప్ననాశనమ్
పాప దౌర్భాగ్య శమనం రత్నాభరణ ధారణమ్. ౩౦౨

తా:—శరీరమునకు అనుగుణమైన ఆభరణములను ధరించవలయును అందు స్వర్ణాభరణములను ధరించుటచే శుచి, సౌభాగ్యము, సంతోషము ఇవి కలుగును. రత్నాభరణములను ధరించుటచే గ్రహదోషము, దుస్స్వప్నము, పాపము, దౌర్భాగ్యము ననునివి నశించును శరీరమునకు పుష్టిగలుగును.

మూ. మాణిక్యం తరణే స్సునిర్మల మథో చన్ద్రస్య ముక్తాఫలమ్
మాహేయస్య చ విద్రుమో నిగదిత స్సౌమ్యస్య గారుత్మతమ్
దేవేజ్యస్య చ పుష్యరాగ మసురాచార్యస్య వజ్రం శనేః
నీలం నిర్మల మన్యయో శ్చ గదితే గోమేద వైడూర్యకే. ౩౦౩

తా:— మాణిక్యము సూర్యునకు, చంద్రునకుముత్యము, అంగారకునకు పగడములు, బుధునకు గరుడపచ్చ, బృహస్పతికి పుష్యరాగము, శుక్రాచార్యునకు వజ్రము, శనికి నీలము రాహువునకు గోమేదము, కేతువునకు వైడూర్యమును ప్రీతికరముగనుండును కాబట్టి సూర్యాదిగ్రహ దోషనివృత్తికొరకు ఆయాగ్రహములకు ప్రీతికరములగు రత్నములను ధరించవలయును.

మూ. వాసస్స్రగాదిరత్నానాం ధారణం ప్రీతివర్ధనమ్
రక్షోఘ్న మర్థ్య మోజస్యం సౌభాగ్యకర ముత్తమమ్॥ ౩౦౪

తా॥ క్రొత్తవస్త్రములు పుష్పమాలలు రత్నములు మొదలగు మంగళకరమగు వస్తువులను ధరించుట ప్రీతివర్ధకముగను రక్షోఘ్నముగను సంపత్కరముగను ఓజోవర్ధకముగను సౌభాగ్యకరముగను ఉండును.

మూ. సతతం సిద్ధమన్త్రస్య మహౌషధ్యా స్తథైవ చ
రోచనా సర్షపాదీనాం మాఙ్గల్యానాం చ ధారణమ్. ౩౦౫

ఆయుర్లక్ష్మీకరం రక్షోహరం మఙ్గలదం శుభమ్
హింస్రాదిభయవిధ్వంసి వశీకరణకారకమ్. ౩౦౬

తా:— ఎల్లప్పుడు సిద్ధమంత్రములు, ప్రభావముగల ఓషధులు, గోరోచనము, ఆవాలు మొదలగు మంగళకరమైన వస్తువులను ధరించుట ఆయుష్కరముగను, సంపత్కరముగను, రక్షోఘ్నముగను, మంగళప్రదముగను, క్రూరమృగభాధలను పోగొట్టునదిగను, వశీకరనుగను నుండును.

మూ. దేవ గో విప్రవృద్ధానాం గురూణాం చైవ పూజనమ్
ఆయుష్యం వృద్ధిదం పుణ్య మలక్ష్మీకిల్బిషాపహమ్. ౩౦౭

తా:— దేవతలు, గోవులు, బ్రాహ్మణులు, వృద్ధులు, గురువులు వీరిని పూజించుట ఆయుష్కరముగను, అభివృద్ధికరముగను, పుణ్యప్రదముగను దారిద్ర్యమును పాపమును పోగొట్టునదిగను నుండును.

మూ. తతో భోజనవేలాయాం కుర్యా న్మఙ్గలదర్శనమ్
తేషాం ప్రతీక్షణం నిత్య మాయుర్ధర్మవివర్ధనమ్ ౩౦౮

తా:— భోజనకాలమునందు మంగళకరములైన వస్తువులనుచూచుచుండవలెను. అందువలన ఆయువును ధర్మమును వృద్ధియగును.

మూ. లోకేఽస్మి న్మఙ్గలాన్యష్టౌ ♦బ్రాహ్మణో గౌర్హుతాశనః
*హిరణ్యం సర్పి రాదిత్యఃస్త్రియో రాజా తథాఽష్టమః. ౩౦౯

---

* పా:— పుష్పస్రక్ పా:— ♦ అపః

తా:—బ్రాహ్మణుడు. గోవు. అగ్ని, బంగారు, నేయి, సూర్యుడు, స్త్రీ, రాజు, అనునీయెనిమిదియు లోకమునందు మంగళకరములని చెప్పబడును.

మూ. పాదుకారోహణం కుర్యాత్పూర్వం భోజనతః పరమ్
పాదరోగహరం వృష్యం చక్షుష్యం చాయుషో హితమ్. ౩౧౦

తా:—భోజనమునకు వెడలనపుడును భోజనానంతరము నందును పాదుకలను ధరించుట పాదరోగహరముగను, వీర్యవర్ధకమును, నేత్రములకు హితకరముగను, ఆయుర్వృద్ధికరముగను నుండును.

మూ. శరీరే జాయతే నిత్యం వాఞ్ఛా నృణాం చతుర్విధా
బుభుక్షా చ పిపాసా చ సుషుప్సా సురతస్పృహా. ౩౧౧

తా:—మానవులకు నిత్యమును ఆకలి, దప్పి. నిద్ర, మైథునేచ్ఛ అనునీనాలుగుకోరికలును స్వాభావికముగ కలుగుచుండును.

మూ. భోజనేచ్ఛావిఘాతాత్స్యా దఙ్గమర్దోఽరుచి శ్శ్రమః
తన్ద్రాలోచనదౌర్బల్యం ధాతుదాహో బలక్షయః. ౩౧౨

కా:—ఆకలినినిరోధించుటవలన ఒడలునొప్పులు, అరుచి, బడలిక, కునికిపాటు, నేత్రదౌర్బల్యము, రసాదిధాతువులు శోషించుట, బలక్షయము ననునీలక్షణములు గలుగును.

మూ. విఘాతేన పిపాసాయాః శోషః కణ్ఠాస్యయో ర్భవేత్
శ్రవణస్యావరోధ శ్చ రక్తశోషో హృది వ్యథా. ౩౧౩

తా:—దప్పిని నిరోధించుటవలన గొంతు నోరు యిపియెండుట, చెవులు వినబడక పోవుట, రక్తము శోషించుట, గుండెనొప్పి అను నివికలగును.

మూ. నిద్రావిఘాతతో జృమ్భా శిరో లోచన గౌరవమ్
అఙ్గమర్ద స్తథా తన్ద్రా స్యా దన్నాపాకఏవచ॥ ౩౧౪

తా:—నిద్రానిరోధమువలన ఆవలింతలు, తల, కండ్లు యివిబరువుగ నుండుట, ఒడలునొప్పులు కునికిపాటు, అజీర్ణము ఈలక్షణములు కలుగును.

మూ. బుభుక్షితో న యోఽశ్నాతి తస్యాహారేన్ధనక్షయాత్
మన్దీభవతి కాయాగ్ని ర్యథాచాగ్ని ర్నిరిన్ధనః॥ ౩౧౫

తా:—కట్టెలులేనియగ్ని ప్రజ్వరిల్లక నశించునట్టుల ఆకలిగొనినవాడు ఆహారమునుభుజించనిచో ఆహారమను యింధనములులేనందున జఠరాగ్ని మందగించును.

మూ. ఆహారం పచతి శిఖీ దోషా నాహారవర్జితః పచతి
దోషక్షయే చ ధాతూ న్పచతి చ ధాతుక్షయే ప్రాణాన్. ౩౧౬

తా:—జఠరాగ్ని ఆహారమును పక్వముచేయును. ఆహారములేనిచో దోషములను పక్వము చేయును. దోషములుకూడ క్షీణించినయెడల ధాతువులను పచనముచేయును. ధాతువులుకూడ క్షీణించినపుడు ప్రాణములను హరించును కావున ఆకలిని నిరోధించరాదు.

మూ. ఆహారః ప్రీణన స్సద్యో బలకృ ద్దేహధారణః
స్మృత్యాయుశ్శక్తి వర్ణౌజ స్సత్త్వ శోభా వివర్ధకః. ౩౧౭

తా:—ఆహారము ప్రాణులకు తృప్తిని కలిగించునదిగను, వెంటనే బలమును కలిగించునదిగను, దేహధారకము గను, స్మృతి, ఆయువు, శక్తి, వర్ణము. ఓజస్సు, సత్త్వము, కాంతి వీనిని వృద్ధినొందించునదిగను ఉండును.

మూ. యథోక్తగుణసమ్పన్న ముపసేవేత భోజనమ్
విచార్య దేశకాలాదీ న్కాలయో రుభయో రపి. ౩౧౮

తా:—దేశకాలాదుల కనుగుణముగ రెండువేళలయందు మాత్రము హితకరమైన ఆహారమును భుజించవలయును.

అథభోజనకాలః

మూ. సాయం ప్రాత ర్మనుష్యాణా మశనం శ్రుతిచోదితమ్
నాన్తరా భోజనం కుర్యా దగ్నిహోత్రసమో విధిః. ౩౧౯

తా:—మానవులకు సాయంకాలమునందును ప్రాతఃకాలమునందును రెండుసార్లు మాత్రమే భోజనముచేయవలయునని ఆయుర్వేదమునందు విధించబడినది. ఇయ్యది అగ్నిహోత్రవిధితో సమానమైనది; అనగా అగ్నికార్యమును యెట్లు పై రెండువేళలయందు మాత్రమే చేయుచు మధ్యకాలమున చేయుటలేదో అట్లే భోజనమును ఈ రెండువేళలయందు చేయవలయునేగాని మధ్యకాలమునందు భుజించరాదు. ఇట ప్రాతఃకాల మనగా పగటికాలమునందలి తొలిజాముగడచి రెండవజాము గడచిపోకముందుఅని యెరుంగునది.

మూ. యామమధ్యే న భోక్తవ్యం యామయుగ్మం న లఙ్ఘయేత్
యామమధ్యేఽరసోత్పత్తి ర్యామయుగ్మా ద్బలక్షయః. ౩౨౦

తా:—పగటియొక్క మొదటియామమున భుజించినయెడల రసధాతువు పూర్తిగజనించదు. రెండవయామము పూర్తిగ నతిక్రమించిన బలము క్షీణించును. కావున మొదటియామమున భుజించరాదు; రెండవయామము నతిక్రమించరాదు.

మూ. క్షుత్సంభవతి పక్వేషు రసదోషమలేషు చ
కాలే వా యది వాఽకాలే సోఽన్నకాల ఉదాహృతః. ౩-౨౧

తా:—పై చెప్పబడినకాలమునందు గాని యితరకాలమునందుగాని ఆహారరసము, వాతాదిదోషములు, పురీషాదిమలములు పక్వములై ఆకలి జనించినయెడల నదియే ఆహారకాల మని చెప్పబడును.

మూ. ఉద్గారశుద్ధి రుత్సాహో వేగోత్సర్గో యథోచితః
లఘుతా క్షుత్పిపాసా చ జీర్ణాహారస్య లక్షణమ్. ౩-౨౨

తా:—ఉద్గారము (త్రేనుపు) శుద్ధముగ వెడలుట, ఉత్సాహము, మలమూత్రములు చక్కగ వెడలుట, శరీరము తేలికగనుండుట, ఆకలి దప్పులు గలుగుట అను నీలక్షణములు ఆహారము చక్కగ జీర్ణమైనవానికి గలుగును.

మూ. ఆహారం తు రహఃకుర్యా న్నిర్హార మపి సర్వదా
ఉభాభ్యాం లక్ష్మ్యుపేతః స్యా త్ప్రకాశే హీయతే శ్రియా
ఆహారనిర్హార విహారయోగాః సదైవ సద్భి ర్విజనే విధేయాః. ౩-౨౩

తా:—భోజనమును మలమూత్రవిసర్జనమును ఎల్లప్పుడు ఏకాంతప్రదేశముననే చేయవలయును; ఇట్లుచేయుట లక్ష్మీకరము. పై కార్యములను యితరమానవులయెదుట చేయువానికి సంపద తొలగును. మరియు భోజనము మలమూత్రోత్సర్జనము, స్త్రీసంభోగము నను వీనిని ఎల్లప్పుడు సత్పురుషులు ఏకాంతప్రదేశముననే చేయవలయును.

మూ. హీనదీనక్షుధార్తానాం పాపపాషణ్డరోగిణామ్
కుక్కుటాదిశునాం దృష్టి ర్భోజనే నైవ శోభనా. ౩-౨౪
పితృ మాతృ సుహృ ద్వైద్య పాకకృ ద్ధంస బర్హిణామ్
సారసస్య చకోరస్య భోజనే దృష్టి రుత్తమా. ౩-౨౫

తా:—హీనజనులు, దరిద్రులు, ఆకలిగొన్నవారు, పాపాత్ములు, పాషండులు, రోగులు వీరియొక్కయు కోడి కుక్క మొదలగు జంతువులయొక్కయు దృష్టి భోజనకాలమునం దశుభకరమైన దని తెలియవలయును.

తండ్రి, తల్లి, మిత్రుడు, వైద్యుడు, వంటవాడు వీరలయొక్కయు, హంస, నెమలి, బెగ్గురుపక్షి, చకోరపక్షి వీనియొక్కయు దృష్టి భోజనకాలమునందు శ్రేష్ఠమైనది.

అథభోజనాదిపాత్రమ్

మూ. దోషహృ *ద్ధృష్టిదం పథ్యం హైమం భోజనభాజనమ్
రౌప్యం భవతి చక్షుష్యం పిత్తహృ త్కఫవాతకృత్. ౩-౨౬

---

* పా:— దృష్టిదమ్.

కాంస్యం బుద్ధిప్రదం రుచ్యం రక్తపిత్తప్రసాదనమ్
పైత్తలం వాతకృ ద్రూక్ష ముష్ణం కృమికఫప్రణుత్. ౩౨౭
ఆయసే కాన్తపాత్రే చ భోజనం సిద్ధికారకమ్
శోథపాణ్డుహరం బల్యం కామలాపహ ముత్తమమ్ ౩౨౮
§శైలేయే మృణ్మయే పాత్రే భోజనం శ్రీనివారణమ్.
దారూద్భవే విశేషేణ రుచిదం శ్లేష్మకృత్తథా
పాత్రం పత్రమయం రుచ్యం దీపనం విషపాపనుత్. ౩౨౯

తా:—బంగారుతో చేయబడిన భోజనపాత్రము దోషహరముగను, సంతోషదాయకముగను; హితకరముగను నుండును. వెండిపాత్రము నేత్రములకు హితకరముగను, పిత్తహరముగను, కఫవాతముల ప్రకోపింపజేయునదిగను ఉండును.

కంచుపాత్రము బుద్ధిప్రదముగను రుచికరముగను ఉండును. ఇత్తడిపాత్రము వాతమును వృద్ధిజేయునదిగను రూక్షగుణముగలదిగను ఉష్ణవీర్యముగలదిగను క్రిములను కఫమును పోగొట్టునదిగను ఉండును.

ఇనుము, కాంతలోహము వీనితో చేయబడినపాత్రలలో భుజించుటవలన శోష, పాండు, కామల యీరోగములు నశించును. మరియు శరీరమునకు బలము కాయసిద్ధియు గలుగును.

రాతిపాత్రమునందును మృణ్మయపాత్రమునందును భోజనముచేయుటవలన సంపద నశించును. కొయ్యతో చేయబడిన పాత్రయందు భుజించుటవలన రుచికరముగనుండును కఫమును ప్రకోపింపజేయును పత్రములలో భుజించుటవలన రుచికరముగను అగ్నిదీప్తికరముగను విషహరముగను పాపహరముగను ఉండును.

మూ. జలపాత్రం తు తామ్రస్య తదభావే మృదో హితమ్
పాత్రం పవిత్రం శీతం చ ఘటితం స్ఫటికేన యత్
కాచేన రచితం తద్వత్తథా వైడూర్యసంభవమ్. ౩౩౦

తా. నీరు త్రాగుటకు రాగిచెంబు హితకరముగ నుండును. రాగిచెంబులేనియెడల మట్టిపాత్ర నుపయోగించుకొనవలయును. స్ఫటికమయపాత్రమైనను కాచపాత్రమైనను వైడూర్యపాత్రమైనను పవిత్రముగను శైత్యగుణముగలదిగను ఉండును.

అథభోజనక్రమః

మూ. భోజనాగ్రే సదా పథ్యం లవణార్ద్రకభక్షణమ్
అగ్నిసన్దీపనం రుచ్యం జిహ్వాకణ్ఠవిశోధనమ్. ౩౩౧

---

§ పా:— శైలజే

తా:—భోజనమునకుముందు అల్లము సైంధలవణము యీరెంటిని చేర్చి భజించుట యెల్లప్పుడును హితకరముగ నుండును. అగ్నిదీప్తిని రుచిని కలిగించును. నాలుక కంఠము వీనిని శోధనము చేయును.

మూ. అన్నంబ్రహ్మ రసో విష్ణు ర్భోక్తా దేవో మహేశ్వరః
ఇతి సంచిన్త్య యో భుఙ్క్తే దృష్టిదోషో న బాధతే. 33౨

తా:—భోజనముచేయునపుడు అన్నము బ్రహ్మస్వరూప మనియు రసము విష్ణుస్వరూప మనియు భోక్త మహేశ్వరుడనియు ధ్యానముచేసి భుజించువానిని దృష్టిదోషము బాధించదు.

మూ. అఞ్జనాగర్భసమ్భూతం కుమారం బ్రహ్మచారిణమ్
దృష్టిదోషవినాశాయ హనూమన్తం స్మరా మ్యహమ్. 333

తా:—మరియు అంజనాదేవిపుత్రుడును బాలుడును బ్రహ్మచారియు నైన హనుమంతుని దృష్టి దోషపరిహారార్థము స్మరించెదను- అను నీశ్లోకమును పఠించవలయును.

మూ. ఫలాన్యాదౌ సమశ్నీయా ద్దాడిమాదీని బుద్ధిమాన్
వినా మోచాఫలం తద్వ ద్వర్జనీయా చ కర్కటీ. 33౪

మూ. మృణాల బిస శాలూక కన్దేక్షుప్రభృతీ న్యపి
పూర్వ మేవ హి భోజ్యాని న తు భుక్త్వా కదాచన. 33౫

తా:—భోజనముచేయునపుడు మొదట దానిమ్మ మొదలగు ఫలములను భుజించవలయును. అరటిపండును దోసకాయనుమాత్రము భోజనాదియందు భుజించరాదు.

తామరకాడలు, తామరతూడులు, తామరమొదలగువాని గడ్డలు, చెఱకు మొదలగువానిని కూడ భోజనమునకు ముందే భుజించవలయును, భోజనానంతర మెప్పుడును భుజించరాదు.

మూ. ప్రియాల జమ్బూ బదరీ ఫలాని
గాఙ్గేరి కోదుమ్బర తిత్రిడీకమ్
తాలీఫలం నాగరనారికేల
సారం చ భక్ష్యం తిలమిశ్ర మామ్రమ్
అఙ్కోల రమ్భాఖ్యఫల సామలానామ్
ఫలాని వర్జ్యాని సదా ప్రభాతే. 33౬

తా:—చారపప్పు, నేరేడుపండ్లు, రేగుపండ్లు, బీరపండ్లు, అత్తిపండ్లు, చింతకాయలు నారింజకాయలు, తాటికాయలు, నువ్వులపిండికలసిన భక్ష్యములు, మామిడిపండ్లు, ఊడుగపండ్లు, అరటిపండ్లు, ఉసిరికపండ్లు వీనిని ప్రాతఃకాలమున భుజించరాదు.

మూ. గురుపిష్టమయం ద్రవ్యం లడ్డుకాన్ పృథుకా నపి
న జాతు భుక్తవా న్ఖాదే న్మాత్రాం ఖాదే ద్బుభుక్షితః. ౩౩౭

తా:—గురుపదార్థములు, పిండివంటలు, లడ్డు, అటుకులు. వీనిని భోజనాంతర మెప్పుడును భుజించరాదు. వీనిని ఆకలిగొనియున్నపుడు మాత్రమే మితముగ భుజించవలయును.

మూ. ఘృతపూర్వం సమశ్నీయా త్కఠినం ప్రాక్తతో మృదు
అన్తే పున ర్ద్రవాశీ తు బలారోగ్యే న ముఞ్చతి. ౩౩౮

తా:—కఠినపదార్థములను ఘృతముతోకలిపి మొదటను, పిమ్మట మృదుపదార్థములను, కడపట ద్రవపదార్థములను భుజించుచుండిన బలారోగ్యములు చెడకుండును.

మూ. యద్యత్స్వాదుతరం తద్ధి విదధ్యా దుత్తరోత్తరమ్
భుక్త్వా య త్ప్రార్థ్యతే భూయ స్తదుక్తం స్వాదుభోజనమ్. ౩౩౯
సౌమనస్యం బలం పుష్టి ముత్సాహం * రసనాసుఖమ్
స్వాదు సంజనయ త్యన్న మస్వాదు చ విపర్యయమ్. ౩౪౦

తా:—మిక్కిలి రుచిగానుండు పదార్థములను వెనుకవెనుక భుజించవలయును. అనగా రుచిననుసరించి యెక్కువ రుచిగలపదార్థములను తక్కువరుచిగలపదార్థములను భుజించినపిమ్మట భుజించవలయును. భుజించినపిమ్మటగూడ మరల కోరబడునది స్వాదుభోజనము (రుచిగలభోజనము) అనబడును.

స్వాదుభోజనము సంతుష్టిని, బలమును, పుష్టిని, ఉత్సాహమును, నాలుకకు సుఖమును కలుగజేయును. అస్వాదుభోజనము పైగుణములకు విరుద్ధగుణములను కలుగజేయును.

మూ. అత్యుష్ణాన్నం బలం హన్తి శీతం శుష్కం చ దుర్జరమ్
అతిక్లిన్నం గ్లానికరం యుక్తియుక్తం హి భోజనమ్. ౩౪౧

తా:—మిక్కిలి వేడియగు ఆహారము బలమును నశింపజేయును చల్లనిదియు యెండినదియు నగు ఆహారము ఆలస్యముగ జీర్ణమగును. ఎక్కువగ ఉడికినఅన్నము గ్లానిని కలిగించును. కావున యుక్తియుక్తముగ సుపక్వమైన ఆహారమునే భుజించవలయును.

మూ. అశ్నీయా త్తన్మనా భూత్వా పూర్వా న్తు మధురం రసమ్
మధ్యేఽమ్లలవణౌ పశ్చా త్కటుతిక్తకషాయకాన్. ౩౪౨

తా:—భోజనకాలమున భుజించువస్తువునందే మనస్సు నిలిపి, మొదట మధురపదార్థములను భోజనమధ్యమున పులుసు ఉప్పు కలసినపదార్థములను కడపట కారము చేదు వగరు గలపదార్థములను భుజించవలయును.

---

* పా:—వృద్ధిమాయుషో హర్షణం సుఖమ్

మూ. మధురా ద్వర్ధతే రక్త మమ్లా న్మజ్జాప్రవర్ధనమ్
లవణా ద్వర్ధతే త్వస్థి తిక్తా న్మేదః ప్రవర్ధతే. ౩౮౩
కటుకా ద్వర్ధతే మాంసం కషాయా ద్వర్ధతే రసః
అన్నా చ్చ వర్ధతే శుక్రం షడ్రసా ధాతువర్ధనాః. ౩౮౪

తా:— భోజనమునందు మధురరసమును భుజించుటవలన రక్తవృద్ధియు, ఆమ్లరసమువలన మజ్జావృద్ధియు, లవణరసమువలన అస్థివృద్ధియు, తిక్తరసమువలన మేదోవృద్ధియు, కటురసమువలన మాంసవృద్ధియు, కషాయరసమువలన రసధాతువృద్ధియు యీవిధముగ షడ్రసములు షడ్ధాతువులను వృద్ధి పొందించును. అన్నమువలన నేడవదియగు శుక్రధాతువు వృద్ధిపొందును.

మూ. అతిద్రుతాశితాహారో గుణా న్దోషా న్నవిన్దతి
భోజ్యం శీత మహృద్యం చ స్యా ద్విలమ్బిత మశ్నతః. ౩౮౫

తా:—అతిశీఘ్రముగ భుజించువాడు ఆహారమందలి గుణదోషములను గ్రహింపజాలడు. అత్యాలస్యముగ భుజించువానికి భోజనము చల్లనై మనస్సున కింపులేనిదిగ నుండును.

మూ. మన్దానలో నరో ద్రవ్యం మాత్రాగురు వివర్జయేత్
స్వభావత శ్చగురు యత్తథా సంస్కారతో గురు. ౩౮౬
మాత్రాగురు స్తు ముద్గాది ర్మాషాదిః ప్రకృతే ర్గురుః
సంస్కారగురు పిష్టాన్నం ప్రోక్త మిత్యుపలక్షణమ్. ౩౮౭

తా:—అగ్నిమాంద్యముగల మనుజుడు మాత్రాగురుద్రవ్యములను (ఎక్కువగ తినిన గురుత్వముచేయునవి) స్వభావముచేతనే గురుత్వగుణముగల పదార్థములను సంస్కారముచే గురుత్వముగల పదార్థములను వర్జించవలయును.

పెసలు మొదలగునవి మాత్రాగురుద్రవ్యములనియు మినుములు మొదలగునవి స్వభావ గురుద్రవ్యములనియు, పిండివంటలు మొదలగునవి సంస్కార గురు ద్రవ్యములనియు దిఙ్మాత్రముగ చెప్పబడినవి.

మూ. ఆహారం షడ్విధం పేయం చోష్యం లేహ్యం తథైవ చ
భోజ్యం భక్ష్యం తథా చర్వ్యం గురు విద్యా ద్యథోత్తరమ్. ౩౮౮

తా:—పేయము (త్రాగదగిన పాలు మొదలగునవి), చోష్యము, (పీల్చదగినది), లేహ్యము (నాకిభుజింపదగిన మజ్జిగపులుసు మొదలైనది), భోజ్యము (భుజించదగిన అన్నము పప్పు మొదలగునవి), భక్ష్యము (లడ్డు మొదలగునవి), చర్వ్యము (నమలదగినవి), అని ఆహారము ఆరువిధములుగ నుండును. ఇవి ఒకదానికంటె నొకటి యథోత్తరముగ గురుగుణము గలిగి యుండును. అనగా పేయమునకంటె చోష్యము, చోష్యమునకంటె లేహ్యము, లేహ్యమునకంటె భోజ్యము, భోజ్యమునకంటె భక్ష్యము భక్ష్యమునకంటె చర్వ్యము గురుగుణముగలవిగ నుండు నని అర్థము.

మూ. గురూణా మర్ధసౌహిత్యం లఘూనాం నాతితృప్తతా
ద్రవో ద్రవోత్తర శ్చాపి న మాత్రాగురు రిష్యతే. ౩౪౯

తా:—గురుపదార్థములను సగముతృప్తికలుగునటులను, లఘుపదార్థములను అతితృప్తి కలుగకుండునటులను భుజించవలయును, ద్రవపదార్థములతో చేరిన యితరపదార్థములను మాత్రాగురుత్వము గలవిగ నెంచబడవు.

మూ. ద్రవాఢ్య మపి శుష్కం తు సమ్యగేవోపపచ్యతే
విశుష్క మన్న మభ్యస్తం న పాకం సాధు గచ్ఛతి. ౩౫౦

పిణ్డీకృత మసంక్లిన్నం విదాహ ముపగచ్ఛతి
శుష్కం విరుద్ధం విష్టమ్భి వహ్నివ్యాపద మావహేత్. ౩౫౧

తా:—తినదగినవస్తువు శుష్కమైనదైనను ద్రవద్రవ్యముతో జేరినయెడల బాగుగ జీర్ణించును. మిక్కిలి శుష్కించిన యన్నము భుజించినయెడల జీర్ణముకానేరదు మరియు ఉండలుగట్టి బాగుగ నుడకక అర్ధపక్వమైన యన్నమును భుజించినయెడల విదాహమును పొందును. అటుకులు మొదలైన శుష్కపదార్థములును పరస్పరవిరుద్ధములైన క్షీరమత్స్యాదులును శనగలు మొదలగు మలబంధకరపదార్థములును అగ్నిమాంద్యమును గలిగించును.

మూ. నభుక్త్వా న దద్భి శ్ఛిత్వా న నిశాయాం న వా బహూన్
న జలాన్తరితా న్న ద్వి స్సక్తూ నద్యా న్న కేవలాన్. ౩౫౨

భుజించినపిమ్మటగాని, పండ్లతోనమలిగాని, రాత్రికాలమునందుగాని, అధికముగాగాని మధ్యమధ్య నీరుత్రాగుచుగాని రెండుపర్యాయములుగాని, ద్రవపదార్థములతో చేర్చకగాని పేలపిండిని తినరాదు.

మూ. పునర్దానం పృథక్పానం సామిషం పయసా నిశి
దన్తచ్ఛేదన ముష్ణం చ సప్త సక్తుషు వర్జయేత్. ౩౫౩

తా:—ఒకపర్యాయము తినిన పిమ్మట మరల తినుట, ద్రవపదార్థములతో చేర్చక తినుట, మాంసముతో చేర్చితినుట, పాలతో కలిపితినుట, రాత్రియందు తినుట, పండ్లతో నమలి తినుట, వెచ్చచేసి తినుట అనునీయేడు అలవాటులను పేలపిండివిషయమున వర్జించవలయును.

మూ. బహు స్తోక మకాలే వా జ్ఞేయం తద్విషమాశనమ్
ఆలస్య గౌరవాటోప శబ్దాం శ్చ కురుతే బహు. ౩౫౪

హీనమాత్రం తనోః కార్శ్యం కరోతి చబలక్షయమ్
అప్రాప్తకాలే భుఞ్జానో హ్యసమర్థతను ర్నరః
తాం స్తా న్వ్యాధీ నవాప్నోతి మరణం చాధిగచ్ఛతి. ౩౫౫

కాలేఽతీతేఽశ్నతో జన్తో ర్వాయునాఽపహతేఽనలే
కృచ్ఛ్రా ద్విపచ్యతే భుక్తం నస్యా ద్భోక్తుం పునస్స్పృహా. ౩౫౬

తా:—అధికముగగాని అల్పముగగాని అకాలమునగాని భుజించుట విషమాశన మనబడును. అందు అతిభోజనమువలన సోమరితనము శరీరము బరువుగనుండుట, కడుపుబ్బరము ప్రేవులరచుట అనునీ లక్షణములు గలుగును. అల్పభోజనమువలన శరీరము కృశించి బలము క్షీణించును. భోజనకాలమునకు ముందేఆహారమును భుజించువాడు శక్తిహీనుడై అజీర్ణమువలన గలుగు విషూచి మొదలగు రోగములను పొంది ఆరోగములయొక్క ఆధిక్యమువలన మరణమునుగూడ పొందును.

కాలము నతిక్రమించి భుజించుటవలన జఠరాగ్నిని వాతము దూషింపజేయును అందువలన ఆహారము అతికష్టముగ జీర్ణమగును. అహారమును మరల భుజించుటకు కోరికయు కలుగదు.

మూ. కుక్షే ర్భాగద్వయం భోజ్యై స్తృతీయే వారి పూరయేత్
వాయో స్సఞ్చరణార్థాయ చతుర్థ మవశేషయేత్. ౩౫౭

తా:—భోజనము చేయునపుడు పొట్టయొక్క రెండుభాగములను ఆహారపదార్థములతోడను మూడవభాగము నీటితోడను నింపి వాయుసంచారముకొరకు నాలవభాగమును ఖాళీగానుండునటుల జేయవలయును.

మూ. రసేనాన్నస్య రసనా ప్రథమేనో పతర్పితా
న తథా స్వాదుతా మేతి తత శ్శోధ్యామ్బునాన్తరా. ౩౫౮

తా:—భోజనము చేయునపుడు మొదట భుజించిన యాహారరసముచే తృప్తిపఱచబడిన నాలుకను జలపానముచే శోధనము చేసుకొననియెడల వేరొకపదార్థముయొక్క రుచిని యెఱుంగజాలదు. కాబట్టి ఒకపదార్థమును భుజించినపిమ్మట జలపానముచే నాలుకను శోధనము చేసికొని మరియొక పదార్థమును భుజించవలయును.

మూ. అత్యమ్బుపానా న్న విపచ్యతేఽన్నం నిరమ్బుపానా చ్చ స ఏవ దోషః
తస్మా న్నరో వహ్నివివర్ధనాయ ముహు ర్ముహు ర్వారి పిబే దభూరి.

తా:—అధికముగ జలపానముచేయుటవలనను బొత్తిగ నీటిని త్రాగకుండుటవలనను ఆహారము జీర్ణముకానేరదు. కాబట్టి అగ్నిదీప్తి కలుగుటకొరకు భోజనమధ్యమున అప్పుడప్పుడు నీటిని కొంచెముకొంచెముగ త్రాగుచుండవలయును.

మూ. భుక్తస్యాదా జలం పీతం కార్శ్య మన్దాగ్ని దోషకృత్
మధ్యేఽగ్నిదీపనం శ్రేష్ఠ మన్తే స్థౌల్యకఫప్రదమ్
సమస్థూలకృశా భుక్తమధ్యాన్త ప్రథమామ్బుపాః. ౩౬౦

తా:—భోజనమునకు మొదట జలపానము చేసినయెడల కృశత్వము అగ్నిమాంద్యము ఇవి కలుగును. భోజనమధ్యమున జలపానము చేసినయెడల అగ్నిదీప్తి కలుగును. భోజనాన్తమున జలపా

నము చేసినయెడల శరీరస్థౌల్యము, కఫము వృద్ధియగును. కాబట్టి భోజనమునకు ముందు జలపానము చేయువాడు కృశుడగును. భోజనమధ్యమున జలపానముచేయువాడు సమమైన శరీరముగలవాడగును. భోజనాంతమున జలపానము చేయువాడు స్థూలశరీరుడగును.

మూ. తృషిత స్తు నచాశ్నీయా త్క్షుధితో న పిబే జ్జలమ్
తృషిత స్తు భవే ద్గుల్మీ క్షుధిత స్తు జలోదరీ. ౩౬౧

తా:—దప్పిగొన్నవాడు నీటిని త్రాగక భోజనము చేసినయెడల గుల్మరోగియగును. అకలి గొనినవాడు అన్నమును భుజించక జలపానము జేసెనేని జలోదరరోగియగును.

మూ. ఏవం భుక్త్వా సమాచామే * ద్రూక్షగ్రహణ పూర్వకమ్
భోజనే దన్తలగ్నాని నిర్హృత్యాచమనం చరేత్. ౩౬౨

తా:—పూర్వోక్త నియమప్రకారము భుజించినపిమ్మట రూక్షగుణముగల నీటిచే పుక్కిలించి ఉమియవలయును. భుజించునపుడు దంతముల సందుల నిరికికొనిన ఆహారపదార్థములను సన్నని పుల్లతో గ్రుచ్చి తీసివైచి ఆచమనము చేయవలయును.

మూ. దన్తాన్తరగతం చాన్నం శోధనేనాహరే చ్ఛనైః
కుర్యా దనిర్హృతం తద్ధి ముఖస్యానిష్టగన్ధతామ్. ౩౬౩

తా:—దంతములమధ్య నిరికికొనియున్న ఆహారపదార్థములను తీసివైచి ఆచమనము చేయనిచో నయ్యది నోటియందు దుర్గంధమును గలిగించును.

మూ. దన్తలగ్న మనిర్హార్యం లేపం మన్యేత దన్తవత్
న తత్ర బహుశః కుర్యా ద్యత్నం నిర్హరణం ప్రతి. ౩౬౪

తా:—తీయుటకలవిగాక దంతములందు నిలచి నానాట గారవలె నేర్పడియుండు లేపమును దంతమువలె నెఱింగి దానిని తీయుటకు ప్రయత్నించరాదు.

మూ. ఆచమ్య జలయుక్తాభ్యాం పాణిభ్యాం చక్షుషీ స్పృశేత్
భుక్త్వా పాణితలే ఘృష్ట్వా చక్షుషో ర్యది దీయతే
‡ జాతరోగా వినశ్యన్తి తిమిరాణి తథైవ చ. ౩౬౫

తా:—భోజనానంతరము ఆచమనముచేసి తడిచేతులతో నేత్రములను స్పృశించవలెను భోజనానంతరము చేతులు కడుగుకొనిన పిమ్మట అఱచేతులను వేడిగలుగునట్లు రుద్దుకొని వానిచే నేత్రములను స్పృశించుకొనినయెడల తిమిరము మొదలగు నేత్ర రోగములు నశించును.

మూ. భుక్త్వాచ సంస్మరే న్నిత్య మగస్త్యాదీ న్సుఖావహాన్. ౩౬౬.

---

* పా:—చూషగ్రహణ పూర్వకం. ‡ పా:—అచిరేణైవ తద్వారి తిమిరాణి వ్యపోహతి

తా:—భోజనానంతరము సుఖమును కలుగజేయు అగస్త్యమహర్షి మొదలగువారిని నిత్యము స్మరించవలయును.

మూ. ఆదౌ సూపాజ్యభక్తం సకథిక ముదితం పాయసం వాఽథ రమ్యమ్
పక్వాన్నం మధ్యమధ్యే బహువిధపలలం వ్యంజనాన్యత్ర భోజ్యే
అన్తే దుగ్ధం సితాఢ్యం శ్రిత మతులరసం సాన్న మత్యంత మిష్టమ్
దధ్యన్నం వా యథేచ్ఛం పరికలిత మిదం దేశరీత్యా విదధ్యాత్. ౩౬౭

తా:—భోజనమునందు మొదట పప్పు నేయి గలసిన అన్నమును పిమ్మట మజ్జిగ పులుసు మొదలగువ్యంజనములను భుజించవలయును. లేక మొదట పాయసమును భక్ష్యములను మధ్యమధ్య ననేకవిధములైన మాంసములను వ్యంజనములను భుజించవలయును. కడపట చక్కెరతో గలసిన రుచ్యమగు పాలయన్నమునుగాని పెరుగుతో గలసిన యన్నమునుగాని భుజించవలయును. ఈభోజనక్రమము దేశకాలముల ననుసరించి యిష్టానుసారముగ నిర్ణయించుకొనవలయును.

మూ. ఆదౌ ద్రవం సమశ్నీయాత్తతోఽమ్బు నపిబేద్బహు
మధ్యేతు కఠినేభక్ష్యే యథేష్టంశస్యతే జలమ్. ౩౬౮
తథాచ భోజనస్యాన్తే పీత మమ్బుబలప్రదమ్
ద్రవప్రధాన భుక్తాన్తే కిన్తు తన్మాత్రయాపిబేత్. ౩౬౯

తా:—భోజనాదియందు ద్రవ పదార్థములను భుజించుపక్షమున నీటిని స్వల్పముగ త్రాగవలయును. భోజనమధ్యమున కఠినపదార్థములను తినవలయునేని నీటిని అధికముగ త్రాగవలయును.

మరియు భోజనాంతమున జలపానముచేయుట బలప్రదము. భోజనము ద్రవపధానముగ నుండునేని భోజనాంతమున జలమును మితముగ త్రాగవలయును.

మూ. విష్ణురత్తా తథైవాన్నం పరిణామశ్చ వై యథా
సత్యేన తేన మద్భుక్తం జీర్యత్వన్నమిదం తథా. ౩౭౦
అగస్తి రగ్ని ర్బడబానలశ్చ భుక్తం మమాన్నం జరయన్త్వశేషమ్
సుఖం మమైత త్పరిణామసంభవమ్ యచ్ఛన్త్వరోగం మమ చాస్తు
దేహమ్. ౩౭౧

అఙ్గారక మగస్తిం చ పావకం సూర్యమశ్వినౌ
యశ్చైతాన్సంస్మరేన్నిత్య మన్నం తస్యాశు జీర్యతి. ౩౭౨
అగస్తిం కుమ్భకర్ణంచ శమించ బడబానలమ్
ఆహార పరిపాకార్థే స్మరామిచ వృకోదరమ్. ౩౭౩
ఇత్యుచ్చార్య స్వహస్తేన పరిమార్జ్య తథోదరమ్

అనాయాసప్రదాయీని కుర్యా త్కర్మాణ్యతన్ద్రితః. 3౨౪

తా:— ఏసత్యముచేత భోక్త, అన్నము, అన్నపరిణామము ఇవియన్నియు విష్ణుస్వరూపములుగ నున్నవో ఆసత్యమువలననే నేను భుజించిన అన్నము జీర్ణమగుగాక

అగస్త్యుడు, అగ్ని, బడబానలము వీరు నేను భుజించిన యాహారమును జీర్ణముచేయుదురుగాక; ఈయాహార పరిణామముచే గలుగు సుఖమును, ఆరోగ్యమును, సౌందర్యమును ప్రసాదింతురుగాక.

అంగారకుని, అగస్త్యుని, అగ్నిహోత్రుని, సూర్యుని, అశ్వినీదేవతలను యెల్లప్పుడు స్మరించుచుండువానికి ఆహారము శీఘ్రముగ జీర్ణమగును.

"అగస్త్యుని, కుంభకర్ణుని, జమ్మిచెట్టును, బడబాగ్నిని, భీమసేనుని ఆహారము జీర్ణమగుటకొరకు స్మరించుచున్నాడను" అని ఇటుల పఠించి తనచేతితో ఉదరమును మార్జనము చేసికొనవలయును భోజనము చేసినవెంటనే శరీరమునకు ఆయాసమును గలిగించని పనులను మాత్రము చేయవలయును.

మూ. జీర్ణేఽన్నే వర్ధతే వాయుర్విదగ్ధే పిత్తమేధతే
భుక్తమాత్రే కఫశ్చాపి క్రమోఽయం భోజనోపరి. 3౨౫

తా:— ఆహారము జీర్ణమైనపిమ్మట వాతమును, ఆహారము విదగ్ధావస్థ (కొంతజీర్ణమై కొంత జీర్ణముకాకుండుట) నొందునపుడు పిత్తమును, భుజించినవెంటనే కఫమును వృద్ధినొందును అని భోజనానంతరమున కలుగు దోషప్రకోపక్రమము నెరుంగవలయును.

ధూమతామ్బూల భక్షణప్రకారః.

మూ. ధూమేనాపోహ్య హృద్యైర్వా కటు తిక్త కషాయకైః
పూగ కర్పూర కస్తూరీ లవఙ్గ సుమనఃఫలైః. 3౨౬
ఫలైః కటు కషాయైర్వా ముఖ వైశద్యకారిభిః
తామ్బూలపత్ర సహితైః సుగన్ధైర్వా విచక్షణః. 3౨౭

తా:—అగరు మొదలగువాని ధూమముచేగాని, కారము చేదు వగరు యీరసములుగల ఫలములచేగాని, పచ్చకర్పూరము వక్కలు కస్తూరి లవంగములు జాజికాయ వీనిచేగాని, నోటికి స్వచ్ఛతను కలుగజేయు ఫలములచేగాని, సుగంధద్రవ్యయుక్తమగు తాంబూలములచేగాని భోజనము వలన కలిగిన కఫవృద్ధిని పోగొట్టుకొనవలయును.

మూ. రతే సుప్తోత్థితే స్నాతే భుక్తే వాన్తే చ సంగరే
సభాయాం విదుషాం రాజ్ఞాం కుర్యాత్తామ్బూలచర్వణమ్. 3౨౮

తా:— స్త్రీసంభోగకాలమునందును, నిదురలేచినపుడును, స్నానము చేసినపుడును, వమిం

చినపుడును, శాంతియైనపుడును, యుద్ధమునందును, పండితసభయందును, రాజసభయందును తాంబూల చర్వణము చేయవలయును.

మూ. ప్రత్యూషసి భుక్తసమయే వరయువతీనాం సంగమే విరమే
విద్వ ద్రాజసభాయాం తామ్బూలం యో న ఖాదతి సపశుః. ౩౭౯

తా:—ప్రాతఃకాలమునందును, భోజనానంతరమునను, స్త్రీ సంగమమునందును, సంభోగాంతమునందును, విద్వద్రాజసభలయందును తాంబూలచర్వణము చేయనివాడు పశువు.

మూ. తామ్బూలం కటు తిక్త ముష్ణ మధురం క్షారం కషాయాన్వితమ్
వాతఘ్నం కృమినాశనం కఫహరం దుర్గన్ధ నిర్నాశనమ్
వక్త్రస్యాభరణం విశుద్ధికరణం కామాగ్ని సన్దీపనమ్
తామ్బూలస్య సఖే త్రయోదశగుణా స్స్వర్గేపి తే దుర్లభాః. ౩౮౦

తా:—మిత్రమా! తాంబూలము కారము చేదు తీపు వగరు అనురసములుగలదిగను, ఉష్ణముగను, క్షారయుక్తముగను, వాతఘ్నముగను, క్రిమిఘ్నముగను, కఫహరముగను, దుర్గంధమును పోగొట్టునదిగను, ముఖమున కలంకారము నొసగునదిగను, నోటిని శుద్ధము చేయునదిగను, కామోద్దీపకముగను ఉండును; తాంబూలమునందు గల యీపదమూడుగుణములు స్వర్గమునందు గూడ దుర్లభములు.

మూ. తామ్బూలముక్తం తీక్ష్ణోష్ణం రోచనం తువరం సరమ్
తిక్తం క్షారోషణం కామ రక్తపిత్తకరంలఘు. ౩౮౧
వశ్యం శ్లేష్మాస్య దౌర్గన్ధ్య మల వాత శ్రమాపహమ్
ముఖవైశద్య సౌగన్ధ్య కాన్తి సౌష్ఠవ కారకమ్. ౩౮౨
హను దంతమలధ్వంసి జిహ్వేన్ద్రియ విశోధనమ్
ముఖప్రసేకశమనం గలామయ వినాశనమ్. ౩౮౩

తా:—తాంబూలము తీక్ష్ణముగను, ఉష్ణముగను, రుచికరముగను, వగరుగను, శీఘ్రముగ వ్యాపించునదిగను, చేదుగను, క్షారయుక్తముగను, కారముగను, కామమును రక్తపిత్తమును వృద్ధిచేయునదిగను, లఘుగుణము కలదిగను, వశీకరణశక్తిగలదిగను, కఫము ముఖదౌర్గంధ్యము మాలిన్యము వాతము బడలిక వీనిని పోగొట్టునదిగను, ముఖమునందు వైశద్యము పరిమళము కాంతి సౌష్టవము వీనిని గలిగించునదిగను, దవుడలు దంతములు వీనియందలి మలమునుబోగొట్టునదిగను, నాలుకను శుద్ధము చేయునదిగను ప్రసేకము (నోటనీరుగారుట)ను పోగొట్టునదిగను, కంఠరోగములను హరించునదిగను ఉండును.

మూ. నవం తదేవ మధురం కషాయానురసం గురు
బలాస జననం ప్రాయః పత్రశాకగుణం స్మృతమ్. ౩౮౪

తా:—క్రొత్తతమలపాకు (అప్పుడుకోసినది) మధురముగను, కొంచెము వగరుగను, గురుత్వము గలదిగను, కఫజనకముగను నుండును. ఇయ్యది ప్రాయికముగా ఆకుకూరలగుణమును కలిగియుండును.

మూ. వఙ్గదేశోద్భవం పర్ణం పరం కటురసమ్ సరం
పాచనం పిత్తజనక ముష్ణం కఫహారం మతమ్. ౩౮౫

తా:— వంగదేశపు (బెంగాల్) తమలపాకులు మిక్కిలి కారముగను, సరగుణముగలవిగను, జీర్ణశక్తిని వృద్ధిచేయునవిగను, పిత్తవృద్ధికరముగను, ఉష్ణవీర్యము కలవిగను, కఫహరములుగను నుండును.

మూ. పర్ణంపురాణ మకటు క్షుల్లకం తను పాణ్డురమ్
విశేషా ద్గుణవ ద్వేద్య మన్య ద్దీనగుణం మతమ్. ౩౮౬

తా:—పండుటాకులు కారములేనివిగను క్షుల్లకముగను (చిన్నవిగను) పలుచగను, పసుపు రంగుగలపిన తెలుపురంగుగలవిగను ఉండినయెడల విశేషగుణప్రదముగ నుండును. దీనికి విరుద్ధమైన గుణములుకలవి (పైలక్షణములు లేనివి) గుణహీనముగ నుండును.

మూ. పూగం గురుహిమం రూక్షం కషాయం కఫపిత్తనుత్
మోహనం దీపనం రుచ్య మాస్య వైరస్య నాశనమ్. ౩౮౭
పూగం స్యాద్దృఢమధ్యం యత్స్విన్నం చాపి త్రిదోషనుత్
సరసం గుర్వభిష్యన్ది తద్భృశం వహ్నినాశనమ్. ౩౮౮

తా:—పోకలు (వక్కలు) గురుగుణము గలవిగను, శీతవీర్యముగలవిగను, రూక్షముగను, వగరుగను, కఫపిత్తములను హరించునవిగను, సొక్కు, అగ్నిదీప్తి, రుచి, వీనిని గలించునవిగను, నోటి యరుచిని పోగొట్టునవిగను ఉండును.

నడుమ గట్టిగనుండి ఉడకబెట్టబడినవక్కలు త్రిదోషములను హరించును. పచ్చిపోకలు గురుత్వముగను, కఫవర్ధకముగను, జఠరాగ్నిని నశింపజేయునవిగను ఉండును.

మూ. ఖదిరః కఫపిత్తఘ్న శ్చూర్ణం వాతబలాసనుత్
సంయోగత స్త్రిదోషఘ్నం సౌమనస్యం కరోతి చ. ౩౮౯

తా:—కాచు కఫపిత్తములను సున్నము వాతకఫములను హరించును. తమలపాకులు, కాచు, సున్నము యీమూడింటిని కలిపి ఉపయోగించినయెడల త్రిదోషములు నశించును. మనస్సునకు ఉల్లాసము కలుగును.

మూ. పూగాధికం ప్రభాతే స్యా న్మధ్యాహ్నే ఖదిరాధికమ్
చూర్ణాధికం నిశాయాంతు తామ్బూలం భక్షయే త్సదా. ౩౯౦

తా:—ప్రాతఃకాలమున వక్క అధికభాగముగను, మధ్యాహ్నమునందు కాచుయెక్కువగను, రాత్రులయందు సున్నము యెక్కువగను ఉండునటుల తామ్బూలచర్వణము చేయవలయును.

మూ. ఆయు రగ్రే యశో మూలే లక్ష్మీ ర్మధ్యే వ్యవస్థితా
తస్మా దగ్రం తథా మూలం మధ్యం పర్ణస్య వర్జయేత్ ౩౯౧

పర్ణమూలే భవే ద్వ్యాధిః పర్ణాగ్రే పాపసమ్భవః
* పర్ణమధ్యం హరత్యాయుః సిరా బుద్ధివినాశినీ. ౩౯-౨

తా:—తమలపాకులకొనలయందు ఆయువును, మూలమునందు (తొడిమయందు) యశస్సును, మధ్యభాగమునందు సంపత్తును ఉండును కాబట్టి తమలపాకుయొక్క కొన, మొదలు, మధ్యభాగము వీనినిమాత్రము పరిహరించవలెను.

తమలపాకుయొక్క మూలభాగమును భక్షించిన వ్యాధియు, కొనను భక్షించిన పాపమును, మధ్యభాగమును భక్షించిన ఆయుఃక్షయమును, ఈనెలను భక్షించిన బుద్ధినాశమును గలుగును.

మూ. ఆద్యం విషోపమం పీతం ద్వితీయం భేది దుర్జరమ్
తృతీయాది తు పాతవ్యం సుధాతుల్యం రసాయనమ్. ౩౯-౩

తా:—తాంబూలచర్వణము చేయునపుడు మొదట జనించినరసము విషతుల్యముగను రెండవసారి జనించినరసము మలములను భేదించునదిగను, అతికష్టముగ జీర్ణమగునదిగను, మూడవసారి జనించురసము అమృతతుల్యముగను రసాయనగుణముగలదిగను నుండును కాబట్టి మొదటజనించినరసమును రెండవసారిజనించినరసమును ఉమిసి తరువాత జనించినరసమును మ్రింగవలయును.

మూ. ఆలస్యవిద్రధ్యుపజిహ్వికానాం సతాలుదన్త్రార్బుదరోగిణాఞ్చ
గలాస్యగణ్డారుచి తాలు శోష శ్లేష్మామయానాం తదతిప్రశస్తమ్ ౩౯-౪

తా:—అలసత, విద్రధి, కొండనాలుకవాలుట, తాలురోగములు, దంతరోగములు, అర్బుదము, ముఖరోగము గండమాల, అరుచి, తాలుశోష, కఫరోగము, ఈవ్యాధులు గలవారికి తాంబూలము మిక్కిలిహితకరముగ నుండును.

మూ. న నేత్రకోపే నచరక్తపిత్తే క్షతే న దాహే న విషే న శోషే
మదాత్యయే నాపి న మోహమూర్ఛాశ్వాసేషు తామ్బూల
ముశన్తి వైద్యాః. ౩౯-౫

తా:—కండ్లకలక, రక్తపిత్తము, గాయము. తాపము, విషదోషము, క్షయ, మదాత్యయము. మోహము, మూర్ఛ, శ్వాసము, ఈరోగములుగలవారికి తాంబూలముఅహిత మని వైద్యులు చెప్పుచున్నారు.

మూ. తామ్బూలం నాతిసేవేత విరిక్తో న బుభుక్షితః
దేహదృక్కేశదన్తాగ్నిశ్రోత్రవర్ణబలక్షయః
శోషపిత్తానిలాస్రం స్యా దతితామ్బూలభక్షణాత్. ౩౯-౬

తా:—విరేచనౌషధము సేవించినవాడును ఆకలిగొనినవాడును, తాంబూలమును అధికముగ నుపయోగింపదగదు, అట్లు అధికముగ సేవించినచో దేహము, నేత్రములు, కేశములు, దంతములు, జఠ

---

* పా:—చూర్ణపత్రంహరత్యాయుః.

రాగ్ని, చెవి, శరీరవర్ణము వీనియొక్క బలము నశించను. మరియు, క్షయ, పిత్తము, వాతరక్తము అనునీవ్యాధులు జనించును.

మూ. తామ్బూలం న హితం దన్తదుర్బలేక్షణరోగిణామ్
విషమూర్ఛామదార్తానాం క్షతినాం రక్తపిత్తినామ్. ౩౯౭

తా.—దంతపటుత్వము లేనివారికిని, నేత్రరోగము, విషము మదము, మూర్ఛ, గాయము, రక్తపిత్తము ఈరోగములు గలవారికిని తాంబూలము అహితముగ నుండును.

అథభోజనోత్తరం చఙ్క్రమణగుణాః

మూ. భుక్త్వా శతపదం గచ్ఛే చ్ఛనై స్తేన తు జాయతే
అన్నసఙ్ఘాతశైథిల్యం గ్రీవాజానుకటీసుఖమ్. ౩౯౮

తా.—భోజనానంతరము మెల్లగ నూరడుగులు నడువవలయును. అట్లు చేయుటవలన సంఘాతముగనున్న యాహారము శిథిలత్వము నొందును. మెడ, మోకాలు, నడుము, మొదలగు అవయవములకు సౌఖ్యము కలుగును.

మూ. భుక్త్వో పవిశత స్తున్దం * శయానస్య తు పుష్టతా
ఆయు శ్చఙ్క్రమమాణస్య మృత్యు ర్ధావతి ధావతః. ౩౯౯

తా.—భోజనముచేసినపిమ్మట కూర్చొనువానికి పొట్టయు, పండుకొనువానికి బలమును, ఇటునటు పచారుచేయువానికి ఆయుస్సును వృద్ధియగును. భోజనము చేసినవెంటనే పరుగెత్తువానికి మృత్యువు వెన్నంటి పరుగెత్తును.

మూ. శ్వాసా నష్టౌ సముత్తాన స్తా న్ద్విః పార్శ్వే తు దక్షిణే
తత స్తద్ద్విగుణా న్వామే పశ్చా త్స్వప్యా ద్యథాసుఖమ్ ౪౦౦

తా:—పరుండునపుడు యెనిమిది ఉచ్ఛ్వాసనిశ్వాసముల కాలము వెల్లకిల పరుండవలయును తరువాత పదునారు శ్వాసలకాలము కుడిప్రక్కన పరుండవలెను. పిమ్మట ముప్పదిరెండు శ్వాసల కాలము యెడమప్రక్కన పరుండవలెను. తరువాత యథాసుఖముగ (ఎట్లుపరుండిన తనకుసుఖము గలుగునో అట్లు) పరుండి నిద్రించవలయును.

మూ. వామదిశాయా మనలో నాభే రూర్ధ్వోఽస్తి జన్తూనామ్
తస్మా త్తు వామపార్శ్వే శయీత భుక్తపరిపాకార్థమ్. ౪౦౧

తా:—మానవులకు నాభికిపైన యెడమప్రక్కన జఠరాగ్ని యుండును కాబట్టి ఆహారము చక్కగ జీర్ణమగుట కొఱకు యెడమప్రక్కన పరుండవలయును.

---

* పా:—శయానస్య బలంభవేత్

మూ. త్రిదోషశమనీ ఖట్వా తూలీ వాతకఫాపహా.
భూశయ్యా బృంహణీ వృష్యా కాష్ఠపట్టీ తు వాతలా.
భూశయ్యా వాతలాఽతీవ రూక్షా పిత్తాస్రనాశినీ. ౪౦౨

తా:—మంచముమీద పండుకొనిన త్రిదోషములును, పరుపుమీద పండుకొనిన వాతకఫములును హరించును. భూమిమీద పండుకొనిన దేహమునకు పుష్టి వీర్యవృద్ధియు కలుగును. కొయ్యతో చేయబడిన బలము మొదలగువానిపై పరుండిన వాతము ప్రకోపించును.

భూమిమీద శయనించుట మిక్కిలి వాతప్రకోపకరముగను రౌక్ష్యముగను రక్తపిత్తమును హరించునదిగను నుండు నని కొందరియభిప్రాయము.

మూ. సుశయ్యా శయనం హృద్యం పుష్టి నిద్రా ధృతిప్రదమ్
శ్రమానిలహరం వృష్యం విపరీత మతోన్యథా. ౪౦౩

తా:—సుఖకరమైన శయ్య హృదయమునకు బలము, పుష్టి, నిద్ర, ధైర్యము వీనినొసంగును. మరియు శ్రమ, వాతము వీనిని పోగొట్టి వీర్యవృద్ధిని కలిగించును. అననుకూలమైన పడకమీద పరుండుటవలన పై లక్షణములకు విరుద్ధమైన లక్షణములు కలుగును.

మూ. సంవాహనం మాంస రక్త త్వక్ప్రసాదకరం పరమ్
ప్రీతి నిద్రాకరం వృష్యం కఫవాతశ్రమాపహమ్. ౪౦౪

తా:—సంవాహనము (ఒడలు పిసికించుకొనుట) మాంసము రక్తము చర్మము వీనిని ప్రసన్నములుగ నుండునట్లు చేయును. మఱియు ప్రీతి, నిద్ర, వీర్యవృద్ధి వీనిని కలిగించునదిగను కఫవాతములను బడలికను బోగొట్టునదిగను నుండును.

మూ. ప్రవాతం రౌక్ష్య వైవర్ణ్య స్తమ్భ కృ ద్దాహ పిత్తనుత్
స్వేదమూర్ఛాపిపాసాఘ్న మప్రవాత మతోఽన్యథా. ౪౦౫

తా:—పెద్దగాలి వీచుస్థలము రౌక్ష్యము, వైవర్ణ్యము, శరీరము బిగిసికొనినట్లుండుట ఈలక్షణములను కలిగించి తాపము, పిత్తము, చెమట, మూర్ఛ, దప్పి వీనిని పోగొట్టును. గాలిలేనిస్థలము పైచెప్పబడిన గుణములకు విపరీతగుణములను కలుగజేయును.

మూ. సుఖం ప్రవాతం సేవేత గ్రీష్మే శరది చాన్తరా
నిర్వాత మాయుషే సేవ్య మారోగ్యాయ చ సర్వదా. ౪౦౬

తా:—గ్రీష్మ శరదృతువులయందు సుఖకరమైన గాలి వీచుప్రదేశమున శయనించవలయును. ఇతరకాలములయందు గాలివీచకుండు స్థలమును ఆయురారోగ్యాభివృద్ధికై సేవించవలయును

మూ. పూర్వోఽనిలో గురు స్సోష్ణః స్నిగ్ధః పిత్తాస్రదూషకః
విదాహీ వాతల శ్శ్రాన్తకఫశోషవతాం హితః. ౪౦౭

స్వాదుః పటు రభిష్యన్దీ త్వగ్దోషార్శోవిషకృమీన్
సన్నిపాతజ్వర శ్వాస మామవాతం ప్రకోపయేత్. ౪౦౮

తా:—తూర్పుగాలి గురుత్వము ఉష్ణము స్నిగ్ధము యీగుణములు కలిగినదిగను, రక్తపిత్తములనుదూషింపజేయునదిగను, విదాహకరముగను, వాతప్రకోపకరముగను, బడలినవారికి కఫరోగులకు క్షయ రోగులకు హితకరమైనదిగను మధుర లవణ రసములుగలదిగను కఫకరముగను, చర్మవ్యాధులు మూల వ్యాధి విషము క్రిములు సన్నిపాతజ్వరము ఉబ్బసము ఆమవాతము వీనిని ప్రకోపింపజేయునదిగను ఉండును.

మూ. దక్షిణః పవన స్స్వాదుః పిత్తరక్తహరో లఘుః
వీర్యేణ శీతలో బల్య శ్చక్షుష్యో న చ వాతలః. ౪౦౯

తా:—దక్షిణపుగాలి మధురముగను, రక్తపిత్తమును హరించునదిగను, లఘుగుణము గలదిగను, శీతవీర్యము గలదిగను, బలకరముగను, నేత్రములకు హితకరముగను, వాతమును ప్రకోపింపజేయనిదిగను నుండును.

మూ. పశ్చిమః పవన స్తీక్ష్ణః శోషణో బలహృ ల్లఘుః
మేదః పిత్తకఫధ్వంసీ ప్రభంజన వివర్ధనః. ౪౧౦

తా:—పడమటిగాలి తీక్ష్ణముగను, శోషింపజేయునదిగను బలమును హరించునదిగను, లఘుగుణముకలదిగను, మేదస్సును పిత్తశ్లేష్మములను హరించునదిగను, వాతమును వృద్ధినొందించునదిగను ఉండును.

మూ. ఉత్తరో మారుత శ్శీతః స్నిగ్ధో దోషప్రకోపకృత్
క్లేదనః ప్రకృతిస్థానాం బలదో మధురో లఘుః. ౪౧౧

తా:—ఉత్తరపుగాలి చల్లగను, స్నిగ్ధగుణముగలదిగను, రోగులకు దోషప్రకోపమును గలుగజేయునదిగను, చెమ్మతోగలసినదిగను, ఆరోగ్యవంతులకు బలప్రదముగను, మధురముగను, లఘుగుణముకలదిగను నుండును.

మూ. ఆగ్నేయో దాహకృ ద్రూక్షో నైరృతో న విదాహకృత్
వాయవ్య స్తు భవే త్తిక్త ఐశానః కటుక స్స్మృతః. ౪౧౨

తా:—ఆగ్నేయమునుండి వచ్చుగాలి తాపమును రౌక్ష్యమును గలిగించును. నైరృతిమూలగాలి విదాహమును కలిగించకుండును, వాయవ్యమూలగాలి తిక్తరసముగలదిగనుండును, ఈశాన్యమూల గాలి కటురసముగలదిగ నుండును.

మూ. విష్వగ్వాయు రనాయుష్యః ప్రాణినాం బహురోగకృత్
అత స్తం నైవ సేవేత సేవిత స్స్యా న్న శర్మణే. ౪౧౩

తా:—అన్నిదిక్కులనుండి వచ్చువాయువులు నొకటిగ కలసినయెడల నయ్యది విష్వగ్వాయువు (సుడిగాలి) అనబడును. ఇయ్యది ఆయువును హరించునదిగను, అనేకరోగములను కలిగించునదిగను ఉండును; కావున దానిని సేవింపరాదు.

మూ. వ్యజనస్యానిలో దాహ స్వేద మూర్ఛా శ్రమాపహః
తాలవృన్తభవో వాత స్త్రిదోషశమకో మతః.
వంశవ్యజనజ స్తూష్ణో రక్తపిత్తప్రకోపనః. ౪౧౪

తా:—విసనకఱ్ఱగాలి తాపము, స్వేదము, మూర్ఛ, బడలిక వీనిని పోగొట్టును. తాటియాకు విసనకఱ్ఱ గాలి త్రిదోషములను హరించును. వెదురుపేళ్లతో చేయబడినవిసనకఱ్ఱనుండి వచ్చుగాలి ఉష్ణముగను, రక్తపిత్తమును ప్రకోపింపజేయునదిగను ఉండును.

మూ. చామరో వస్త్రసంభూతో మాయూరో వేత్రజ స్తథా
ఏతే దోషజితో వాతాః స్నిగ్ధా హృద్యా స్సుపూజితాః. ౪౧౫

తా:—చామరము గాలియు, వస్త్రముచే గలుగు (పంఖ మొదలగువాని) గాలియు. నెమలియాకల విసనకఱ్ఱగాలియు, పేముతోజేయబడిన విసనకఱ్ఱగాలియు దోషహరములుగను, స్నిగ్ధములుగను, హృద్యములుగను, పూజ్యములుగను ఉండును.

అథదివాస్వాపప్రతిషేధః.

మూ. దివాస్వాపం న కుర్వీత యతోఽసౌ స్యాత్కఫావహః
గ్రీష్మవర్జ్యేషు కాలేషు దివాస్వాపో నిషిధ్యతే. ౪౧౬

తా:—పగటినిద్ర కఫమును ప్రకోపింపజేయును కాబట్టి పగలు నిద్రించరాదు. కావుననే గ్రీష్మఋతువునందు దప్ప తక్కిన ఋతువులందు పగటినిద్ర నిషేధింపబడుచున్నది.

మూ. ఉచితో హి దివాస్వాపో నిత్యం యేషాంశరీరిణామ్
వాతాదయః ప్రకుప్యన్తి తేషా మస్వపతాం దివా. ౪౧౭

తా:—పగలు నిద్రించతగినవారు పగలు నిద్రించనియెడల వాతాదిదోషములు ప్రకోపము నొందును.

మూ. భోజనాత్ప్రాగ్దివా స్వాపా త్పాషాణ మపి జీర్యతి
భోజనాన్తే దివాస్వాపా ద్వాత పిత్త కఫోద్భవః. ౪౧౮

తా:—భోజనమునకు ముందు పగలు నిదురించినయెడల పాషాణమైనను జీర్ణమగును. భోజనానంతరము పగలు నిదురించినయెడల వాతాదిదోషములు ప్రకోపించును.

మూ. వ్యాయామ ప్రమదాధ్వ వాహన రతా న్క్లాన్తా సతీసారిణః
శూలశ్వాసవత స్తృషాపరిగతా న్హిక్కామరుత్పీడితాన్.

క్షీణాః క్షీణకఫా న్శిశూ న్మదహతా న్వృద్ధా న్రసాజీర్ణినో
రాత్రౌ జాగరితా న్నిరశనా న్కామం దివా స్వాపయేత్. ౪౧౯

తా:—వ్యాయామము, స్త్రీసంభోగము, దారినడచుట గుఱ్ఱముమొదలగు వానిపై నెక్కి స్వారిచేయుట, మొదలగుపనులచే బడలినవారును, అతిసారరోగులును, శూల, శ్వాస, దప్పి, ఎక్కిళ్లు, వాతరోగము, క్షయ ఈవ్యాధులు గలవారును, కఫము క్షీణించిన వారును, శిశువులును, మదాత్యయరోగులును, వృద్ధులును, రసశేషాజీర్ణముగలవారును, రాత్రిజాగరణము చేసినవారును, ఉపవాసముచేసిన వారును పగలుయథేచ్ఛముగ నిదురించవలయును.

మూ. దివా వా యది వా రాత్రౌ నిద్రా సాత్మీకృతా తు యైః
న తేషాం స్వపతాం దోషో జాగ్రతాం చోపజాయతే. ౪-౨౦

తా:—పగలుగాని రాత్రిగాని ఎవరు యేకాలమున నిద్రబోవుటకు అలవాటుచేసికొనియుందురో వారు ఆయాకాలములయందు నిదురించనియెడల వాతాదిదోషములు ప్రకోపించును గాన అలవాటు ప్రకారము నిదురించవలయును.

మూ. భోజనానన్తరం నిద్రా వాతం హరతి పిత్తహృత్
కఫం కరోతి వపుషః పుష్టిం సౌఖ్యం తనోతి హి. ౪-౨౧

తా:—భోజనానంతరము నిదురించినయెడల వాతపిత్తములు హరించును. కఫము, దేహపుష్టి, సుఖము ఇవి వృద్ధియగునును.

మూ. శయనం పిత్తనాశాయ వాతనాశాయ మర్దనమ్
వమనం కఫనాశాయ జ్వరనాశాయ లఙ్ఘనమ్. ౪-౨౨

తా:—నిద్ర పిత్తమును, మర్దనము వాతమును, వమనము కఫమును, లంఘనము జ్వరమును హరించును.

మూ. శబ్దా న్స్పర్శాం శ్చ రూపాణి రసా న్గన్ధా న్మనః ప్రియాన్
భుక్త్వా నపి సేవేత తేనాన్నం సాధు తిష్ఠతి. ౪-౨౩

తా:—భుజించినవెంటనే మనఃప్రియములైన శబ్దస్పర్శరూపరసగంధములను సేవించినయెడల ఆహారము శరీరమున నిలచి బాగుగ జీర్ణమగును.

మూ. శబ్ద స్స్పర్శ స్తథా రూపం రసోగన్ధో జుగుప్సితః
భుక్త మప్రయతం చాన్నమతిహాస్యం చ వామయేత్. ౪-౨౪

తా:—మనస్సునకు అప్రియములైన అనగా, ఏవగింపును గలిగించునట్టి శబ్దము స్పర్శము రూపము గంధము, అశుచియగు ఆహారము, పెద్దగనవ్వుట యనునివి భుజించిన అన్నమును వమనమగునటుల జేయును.

మూ. శయనం చాశనం చాతి న భజేన్నద్రవాధికమ్
నాగ్న్యాతపౌ నప్లవనం న యానం నాపి వాహనమ్. ౪-౨౫

తా:—నిద్ర, భోజనము, జలాదిపానము, అగ్ని, ఎండ, ఈదుట, దారినడచుట, గుఱ్ఱము మొదలగువానిపై స్వారిచేయుట వీనిని అధికముగ సేవించరాదు.

మూ. వ్యాయామఞ్చ వ్యవాయఞ్చ ధావనం *యాన మేవ చ
యుద్ధం గీతఞ్చపాఠఞ్చ ముహూర్తం భుక్త్వాం స్త్యజేత్. ౪ ౨౬

తా:—భోజనాంతరము దేహపరిశ్రమ, సంభోగము, పరుగెత్తుట, దారినడచుట, యుద్ధము, సంగీతము, అధ్యయనము వీనిని ఒకముహూర్తకాలము వర్జించవలయును.

అజీర్ణహేతవః

మూ. అత్యమ్బుపానా ద్విషమాశనా చ్చ సన్ధారణా త్స్వప్నవిపర్యయా చ్చ
కాలేఽపి సాత్మ్యం లఘు చాపి భుక్త మన్నం న పాకం భజతే నరస్య.

తా:—అధికజలపానము, విషమాశనము, మలమూత్రాది వేగముల నిరోధించుట, పగలు నిదురించుట, రాత్రి మేలుకొనుట యీ కారణములవలన సరియైనకాలమునందు సాత్మ్యములైన (అలవాటు పడిన) లఘుపదార్థములను భుజించినను జీర్ణముకాకుండును.

మూ. అజీర్ణే భుజ్యతే యత్తు త దధ్యశన ముచ్యతే
ప్రాగ్భుక్తే త్వనలే మన్దే ద్విరహ్నో న సమాహరేత్.
పూర్వభుక్తే విదగ్ధేఽన్నే భుఞ్జానో హన్తిపావకమ్. ౪-౨౭

తా:—భుజించినయాహారము జీర్ణముగాకముందే మరలభుజించుట అధ్యశన మనబడును. ముందుభుజించినయన్నమును జీర్ణముచేయలేక అగ్ని మందముగ నుండునపుడు పగటియందు రెండవసారి భుజించరాదు. పూర్వదినమున భుజించినయన్నము అర్ధపక్వమై యుండగా మరుదినమున భుజించిన యెడల జఠరాగ్ని నశించును.

మూ. భవే ద్యది ప్రాత రజీర్ణశఙ్కా తదాఽభయానాగర సైన్ధవానామ్.
విచూర్ణితం శీతజలేన భుక్త్వా ముక్తామశఙ్కో మిత మన్నమద్యాత్.

తా:—ప్రాతః కాలమున తొలిదినమున భుజించిన యాహారము జీర్ణముకానియటుల సందేహము కలిగెనేని కరక్కాయ వలుపు, శుంఠి, సైంధవలవణము వీనిని చూర్ణించి చల్లనినీటితో కలిపి పుచ్చుకొని అమదోషమును పోగొట్టుకొనినపిమ్మట మితముగ నన్నమును భుజించవలయును.

అథాటనాదిగుణాః.

మూ. అధ్వా వర్ణ కఫ స్థౌల్య సౌకుమార్యవినాశనః

---

* పా:—పానమేవచ

యత్తు చఙ్క్రమణం నాతిదేహపీడాకరం భవేత్
తదాయుర్బలమేధాగ్నిప్రద మిన్ద్రియబోధనమ్. ౮౩౦

తా:—దాటినడచుటవలన శరీరవర్ణము కఫము, స్థౌల్యము, సౌకుమార్యము ఇవి నశించును. దేహమున కెక్కువ బాధ కలుగకుండునటుల ఇటునటు సంచరించుటవలన నాయుర్వృద్ధియు, బలమును, ధారణగల బుద్ధియు, అగ్నిదీప్తియు, చక్షురాదీన్ద్రియములకు చురుకుదనమును కలుగును.

మూ. ఆస్యా వర్ణ కఫ స్థౌల్య సౌకుమార్య సుఖప్రదా. ౮౩౧

తా:—ఎల్లప్పుడు సుఖముగ కూర్చుండుటవలన శరీరమునకు మంచివర్ణము. కఫము, స్థౌల్యము, సౌకుమార్యము, సుఖము ఇవి కలుగును.

ఉష్ణీషోపానద్గుణాః

మూ. ఉష్ణీషం కాన్తి కృత్కేశ్యం * రజోవాతాతపాపహమ్
లఘు తచ్ఛస్యతే యస్మా ద్గురు పిత్తాక్షిరోగకృత్. ౮౩౨

తా:—తలపాగ కాంతిని గలిగించునదిగను కేశములకు, హితకరముగను, దుమ్ము వాతము ఎండ వీనిని హరించునదిగను నుండును. తలపాగ బరువుగనుండినయెడల పిత్తమును నేత్రరోగమును కలిగించును. కాబట్టి తేలికగనుండుట శ్రేష్ఠము.

మూ. పాదాభ్యా మనుపానద్భ్యాం సదా చఙ్క్రమణం నృణామ్
అనారోగ్య మనాయుష్య మిన్ద్రియఘ్న మదృష్టిదమ్. ౮౩౩

తా:—చెప్పులులేనికాళ్లతో ఎల్లప్పుడుసంచరించుటవలన ఆరోగ్యము, ఆయువు, ఇంద్రియపాటవము, దృష్టి అనునివి నశించును.

ఛత్ర దణ్డ ధారణ గుణాః

మూ. ఛత్రస్య ధారణం వర్షాతప వాతరజోపహమ్
హిమఘ్నం హిత మక్ష్ణో శ్చ మాఙ్గల్య మపి కీర్తితమ్. ౮౩౪

తా,- ఛత్రధారణము వర్షమును, ఎండను. గాలిని, దుమ్మును. మంచును పోగొట్టును. నేత్రములకు హితకరముగను మంగళప్రదముగను నుండును.

మూ. సత్త్వోత్సాహ బల స్థైర్య ధైర్య వీర్య వివర్ధనమ్
అనష్టమ్భకరం చాపి భయఘ్నం దణ్డధారణమ్. ౮౩౫

---

* పా:—రజోవాతకఫాపహం.

తా:—దండధారణము (చేతకఱ్ఱనుంచుకొనుట) వలన శక్తి, ఉత్సాహము, బలము, స్థైర్యము, ధైర్యము, వీర్యము ఇవి వృద్ధియగును. మఱియు చేతికఱ్ఱ ఊతనొసంగునదిగను భయహరముగనుండును.

అథశిబికాద్యారోహణగుణాః

మూ. ఊర్ధ్వాచ్ఛాదన సంయుక్తా శిబికా సర్వవల్లభా
తస్యా మారోహణం నృణాం త్రిదోషశమకం మతమ్. ౪౩౬
వాతశ్లేష్మగదార్తానా మహితా భ్రమకృత్తరిః
పిత్తానిలకరో హస్తీ లక్ష్మ్యాయుః పుష్టివర్ధనః. ౪౩౭
ఘోటకారోహణం వాతపిత్తాగ్నిశమకృన్మతమ్
మేదో వర్ణ కఫఘ్న శ్చ హితం తద్బలినాం పరమ్. ౪౩౮

తా:—పైభాగమునందు ఆచ్ఛాదనముగల పల్లకి అందరికిని ప్రియకరముగ నుండును. దానియందెక్కుట త్రిదోషహరముగనుండును. ఓడపై నెక్కి ప్రయాణము చేయుటవలన భ్రమయు (ఒడలుత్రిప్పుట) వాతశ్లేష్మరోగులకు చెఱుపును గలుగును. ఏనుగపై నెక్కుటవలన వాతపిత్తములు ప్రకోపించును, ఐశ్వర్యము ఆయుువు దేహపుష్టి ఇవి వృద్ధియగును.

గుఱ్ఱపుస్వారివలన వాతము, పిత్తము, అగ్నిదీప్తి, అలసట ఇవికలుగును. మరియు మేదస్సు, శరీరవర్ణము, కఫము ఇవి నశించును. గుఱ్ఱపుస్వారి బలముగలవారికి మిక్కిలిహితకరమైనదిగ నుండును.

ఆతపాదీనాం గుణాః

మూ. ఆతపః స్వేద మూర్ఛాస్రపిత్త తృష్ణా క్లమశ్రమాన్
దాహం వివర్ణతాం కుర్యా దేతాం శ్ఛాయా వ్యపోహతి. ౪౩౯

తా:—ఎండవలన చెమట, మూర్ఛ, రక్తపిత్తము, దప్పి, క్లమము, అలసట, తాపము, వైవర్ణ్యము నను నివి కలుగును. నీడ పై చెప్పబడిన చెమట మొదలగు వానిని హరించును.

మూ. వృష్టి ర్వృష్యా హిమా బల్యా నిద్రాలస్యవివర్ధినీ
భయావహా మోహకరీ కుహతిః కఫవాతలా. ౪౪౦

తా:—వర్షము వీర్యవర్ధకముగను, చల్లగను బలకరముగను, నిద్రను సోమరితనమును వృద్ధిచేయునదిగను ఉండును. గూడమంచు భయంకరముగను, మోహమును కలిగించునదిగను, కఫవాతములను వృద్ధిచేయునదిగను ఉండును.

మూ. అగ్ని ర్వాత కఫ స్తంభ శీత వేపథు నాశనః
ఆమాభిష్యన్దశమనో రక్తపిత్త ప్రకోపనః. ౪౪౧

తా:—అగ్ని (నిప్పుసెగనుకూర్చుండుట) వలన వాతము, కఫము, ఒడలు బిగిసికొనినట్లుండుట, చలి, వణకు, అమాభిష్యందము (పక్వముగాని కండ్లకలక) ఇవి నశించును. రక్తపిత్తము ప్రకోపించును.

మూ. సద్యః శ్లేష్మకరో ధూమో నేత్రయో రహితో భృశమ్
శిరోగారవకృ చ్చాపి వాతపిత్త ఇ్చ కోపయేత్. ౪౪౨

తా:— పొగ గొంతులోపలికి పోయినవెంటనే శ్లేష్మమును జనింపజేయును. నేత్రములకు వెఱుపును కలిగించును. శిరోభారమును కలిగించును- వాతపిత్తములను ప్రకోపింపజేయును-

సదాచరణమ్

మూ. మైత్రీం సద్భి రసద్భి శ్చ కుర్యా త్సత్సు తు సర్వథా
సంసర్గం సాధుభిః కుర్యా దసత్సఙ్గం పరిత్యజేత్. ౪౪౩

తా:—సజ్జనులతోడను దుర్జనులతోడను కూడ మైత్రిని చేయవలయును. కాని సత్పురుషులతో త్రికరణశుద్ధిగా మైత్రినిజేయవలయును. దాన ప్ర గ్రహములను సత్పురుషులతోడనే చేయవలయును. దుర్మార్గులతో అట్టిసంబంధమును ఎంతమాత్రమునుచేయరాదు.

మూ. సేవేత దేవ భూదేవ వృద్ధ వైద్య నృపాతిథీన్
విముఖాన్నార్థినః కుర్యా న్నావమన్యేత కా నపి. ౪౪౪

తా:— దేవతలు, బ్రాహ్మణులు, వృద్ధులు, వైద్యులు, రాజు, అతిథులు అను వీరిని సేవించుచుండవలయును. యాచకులకు ఆశాభంగమును కలిగింపకూడదు. ఎవరినిగాని అవమానింపరాదు:

మూ. గురూణాం సన్నిధౌ తిష్ఠే త్సదైవ వినయాన్వితః
పాదప్రసారణాదీని తత్ర నైవ సమాచరేత్. ౪౪౫

తా:—గురువులసన్నిధియందు ఎల్లప్పుడును అడకువతో నుండవలయును. వారియెదుట కాళ్ళుచాచుకొనుట, కాళ్ళు ఆడించుట మొదలగు అవినయసూచకములైన పనులనుచేయరాదు.

మూ. అపకారపరేఽపి స్యా దుపకారపరః పుమాన్
ఆత్మవ త్సకలా న్పశ్యే ద్వైరిణో దూరతో వసేత్. ౪౪౬

తా:—అపకారము చేసినవానికి సయితము ఉపకారమునే చేయవలయును. సమస్తప్రాణులను తనవలెనే చూచుకొనవలయును. శత్రువులకు దూరమున నివసించవలయును.

మూ. నకంచిదాత్మనః శత్రుం నాత్మానం కస్యచి ద్రిపుమ్
ప్రకాశయే న్నాపమానం న చ నిస్నేహతాం ప్రభోః. ౪౪౭

తా:--తనకు ఒకడు శత్రువనిగాని తాను ఒకనికి శత్రువునని గాని యితరులకు తెలుప

గూడదు. ఇతరులవలన తనకుగలిగిన అవమానమునుగాని ప్రభువు తనయెడల స్నేహశూన్యుడను విషయమును గాని ఇతరులకు తెలియజేయరాదు.

మూ. నాత్మాన ముదకే పశ్యేన్న నగ్నః ప్రవిశే జ్జలమ్
తథా నాజ్ఞాతగామ్భీర్యం న హింస్రప్రాణిసేవితమ్. ౪౪౮

తా:—నీటియందలి తనప్రతిబింబమును చూడరాదు. వస్త్రహీనుడై నీటిలో దిగకూడదు. మరియు లోతు తెలియని జలాశయములందును, మొసళ్లు మొదలగు ఘాతుకమృగములు నివసించుజలాశయములందును దిగరాదు.

మూ. కాలే హితం మితం సత్యం సంవాది మధురం వదేత్
భుఞ్జీత మధురం ప్రాయః స్నిగ్ధం కాలే హితం మితమ్. ౪౪౯

తా:—కాలోచితముగను, భూతకోటికిహితముగను, సత్యముగను మధురముగను అవిసంవాది (ప్రసంగమునకు విరుద్ధముకానిది) గను నుండునటుల మాటలాడవలయును.

భోజనార్హమగు కాలమునందు హితకరముగను, మితముగను, స్నిగ్ధముగను, మధురరసము యెక్కువగ గలదిగను నుండు ఆహారమును భుజించవలయును.

మూ. న రాత్రౌ దధి భుఞ్జీత న చ నిర్లవణం తథా
నాముద్గయూషం నాక్షౌద్రం న చాప్యఘృతశర్కరమ్. ౪౫౦

తా:—రాత్రికాలమునందు పెరుగును భుజించరాదు. ఒకవేళభుజించినచో ఉప్పు, పెసరకట్టు, తేనె, నేయి, శర్కర వీనిలోదేనినైనను చేర్చక భుజించరాదు.

మూ. జనస్యాశయ మాలక్ష్య యో యథా పరితుష్యతి
తం తథైవానువర్తేత పరారాధనపణ్డితః. ౪౫౧

తా:—లోకారాధనపండితుడగు మానవుడు జనులయొక్క అభిప్రాయమును గమనించి ఎవడేవిధముగ సంతుష్టుడగునో వాని నావిధముగ ననుసరించవలయును.

మూ. నైకః సుఖీ న సర్వత్ర విశ్వస్తో న చ శఙ్కితః
నోద్యమా ద్విరమే త్క్వాపి హేతా వీర్ష్యే త్ఫలే న తు, ౪౫౨

తా:—తానొక్కడేసుఖము ననుభవించరాదు. అందరిని నమ్మరాదు. ఎవరినిగాని నమ్మక ప్రతివానివిషయమున శంకించరాదు. ఏదేనికార్యమును ప్రారంభించి విరమించకూడదు. ఇతరుల సంపదకు కారణములైన కార్యదీక్ష మొదలగువాని విషయమున పోటీచేయవలయునేగాని వారిసంపదను గూర్చి అసూయపడరాదు.

మూ. వేగా న్న ధారయే త్కిఞ్చి న్మనోవేగా న్విధారయేత్
న పీడయే దిన్ద్రియాణి న చైతాన్యతిలాలయేత్. ౪౫౩

తా:—మలమూత్రాదిశారీరవేగములను ఎప్పుడును నిరోధించరాదు. కామము, క్రోధము మొదలగు మనోవేగములను నిరోధించవలయును. ఇంద్రియములకు, అహితకరమైన విషయానుభవమువలన శ్రమను కలిగించరాదు. హితములైన విషయములచేత యింద్రియములకు మితిమీరి తృప్తినికలిగించరాదు.

మూ. వర్షాతపాదిషు ఛత్రీ దణ్డీ రాత్ర్యటవీషు చ
సోపానత్క స్తనుం రక్ష న్విచరే ద్యుగమాత్రదృక్. ౪౫౪

తా:—వర్షము యెండమొదలగువానియందు సంచరించునపుడు ఛత్రము ధరించియు, రాత్రికాలమునందును అడవులయందును సంచరించునపుడు దండము (చేతికఱ్ఱ) పాదరక్షలు వీనిని ధరించియు, శరీరమును రక్షించుకొనుచు తనకు ముందుభాగమున నాలుగుమూరలదూరమును చూచుకొనుచు సంచరించవలయును.

మూ. నదీం తరే న్న బాహుభ్యాం నాగ్నిస్కన్ధ మభివ్రజేత్
సన్దిగ్ధనావం వృక్షఞ్చ నారోహే ద్దుష్టయానవత్. ౪౫౫

తా:—ఈదుచు నదినిదాటరాదు. నిప్పులరాశికి అభిముఖముగా పోరాదు. సంశయింపదగిన ఓడనుగాని వృక్షమునుగాని దుష్టములగు గుఱ్ఱము, యేనుగు మొదలగువాహనములనువలె ఎక్కక వదలిపెట్టవలయును.

మూ. నాసంవృతముఖః కుర్యా త్సభాయాం సువిచక్షణః
కాసం హాసం తథోద్గారం జృంభణం క్షవథుంతథా. ౪౫౬

తా:—వస్త్రము మొదలగువానిచే ముఖమునకు ఆచ్ఛాదనము చేసికొనకయే సభలయందు దగ్గుట, నవ్వుట, త్రేనుట, ఆవులించుట, తుమ్ముట ఈపనులను చేయరాదు.

మూ. నాసికాం నవికుష్ణీయా న్నాసీతోత్కటకః క్వచిత్
నోర్ధ్వజాను శ్చిరంతిష్ఠే న్న నఖై ర్విలిఖే ద్భువమ్. ౪౫౭

తా:—కారణములేకనే నాసారంధ్రమును వ్రేళ్లతో కలియబెట్టరాదు. హెచ్చుతగ్గులుగనుండు ఆసనముమీద కూర్చుండరాదు. చాలకాలము గొంతుకూర్చుండరాదు. గోళ్లతో భూమిని గీచరాదు.

మూ. సమ్మార్జనీరజో నైవ దేహే దధ్యా త్కదాచన
న నఖేన తృణం ఛిన్ద్యా న్నోచ్ఛిష్టో బ్రాహ్మణం స్పృశేత్. ౪౫౮

తా:—చీపురుతో చిమ్మినపుడు గలుగుదుమ్ము శరీరమునకు సోకరాదు. గోళ్లతో గడ్డిపోచలు మొదలగువానిని త్రుంచరాదు. ఎంగిలిచేతులు మొదలగునవి గలవాడై బ్రాహ్మణులను స్పృశించరాదు.

మూ. నోపరక్తం నచోద్యన్తం నాస్తం యాన్తం దివాకరమ్
సర్వధా తు సమీక్షేత న జలే ప్రతిబిమ్బితమ్. ౪౫౯

తా:—గ్రహణసమయమందును, ఉదయకాలమునందును, అస్తమించుచున్నపుడును, జలమునందు ప్రతిబింబించి యుండునప్పుడును సూర్యుని జూడరాదు.

మూ. నేక్షేత ప్రతతం సూక్ష్మం దీప్తామేధ్యాప్రియాణి చ
పౌరన్దరం ధను ర్నైన దర్శయే త్కమపి క్వచిత్. ౪౬౦

తా:—మిక్కిలి పెద్దవియును, మిక్కిలిసూక్ష్మమైనవియును, మిక్కిలి ప్రకాశించునవియును, అపవిత్రములును, అప్రియములును నగుపదార్థములను చూడరాదు. ఇంద్రధనుస్సును యెప్పుడుగాని యెవరికిని చూపించరాదు.

మూ. రిపో రన్నం న భుఞ్జీత గణికాన్న మపి క్వచిత్
ప్రతిభూ ర్నభవే త్క్వాపి న చ సాక్షీ వృథా వదేత్. ౪౬౧

తా:—పగవానియన్నమును, వేశ్యాన్నమును. భుజించరాదు. ఎప్పుడును మరియొకనికి పూచీపడరాదు (జామీనుఉండరాదు). నిష్కారణముగ న్యాయస్థానమునందు సాక్ష్యము చెప్పరాదు.

మూ. స్థగీం న ధారయే జ్జాతు ద్యూతం దూరా త్పరిత్యజేత్. ౪౬౨

తా:—స్థగిని (తాకట్టును) ఎప్పుడును పెట్టుకొనరాదు, జూదమాడరాదు.

మూ. విశ్వాసం నాచరే త్స్త్రీణాం తా స్స్వతంత్రా శ్చ నాచరేత్
రక్షణీయా సదా పత్నీ యౌవనే తు విశేషతః. ౪౬౩

తా:—స్త్రీలయందు నమ్మకమును ఉంచరాదు. స్త్రీలకు స్వాతంత్ర్యము నొసంగరాదు. స్త్రీలను ప్రయత్న ర్వకముగ రక్షించుచుండవలయును, యౌవనకాలమున మిక్కిలిజాగరూకతతో రక్షించుచుండ వలెను.

మూ. న భిన్నశయనే స్వప్యా న్నచైకో వివరే బిలే
నైకో దేవాలయే నైవ రాత్రౌ తరుతలేఽపి చ. ౪౬౪

తా:—భిన్నశయనము (విరిగిన మంచము మొదలగునవి) మీదను, ఒంటరిగను, కలుగులుగల చోటను, గుహలయందును, దేవాలయములందును, రాత్రికాలమున చెట్లక్రిందను నిదురించరాదు:

మూ. ఏవం దినాని గమయే త్సదాచారపర స్సదా
తతో రాత్రిప్రయుక్తాని కుర్యా త్కర్మాణి మానవః. ౪౬౫

తా:—ఇట్లు సదాచారపరుడై పగటిని గడుపవలయును. పిమ్మట రాత్రికాలమున నాచరించదగిన పనులను జేయవలయును.

మూ. ఇత్యాచారం సమాసేన భాషితం య స్సమాచరేత్
స విన్ద త్యాయు రారోగ్యం ప్రీతిం ధర్మం ధనం యశః. ౪౬౬.

తా:—ఇట్లు సంగ్రహముగ జెప్పబడిన ఆచారముల ననుష్ఠించువాడు ఆయువును, ఆరోగ్యమును, ప్రీతిని, ధర్మమును, ధనమును, కీర్తిని, పొందును.

సన్ధ్యాయాం నిషిద్ధకర్మాణి

మూ. ఏతాని పఞ్చ కర్మాణి సన్ధ్యాయాం వర్జయే ద్బుధః
ఆహారం మైథునం నిద్రాం సంపాఠం గతి మధ్వని. ౪౬౭
భోజనా జ్జాయతే వ్యాధి ర్మైథునా ద్గర్భవైకృతమ్
నిద్రాయా నిస్స్వతా పాఠా దాయుర్హాని ర్గతే ర్భయమ్. ౪౬౮

తా:—భోజనము, స్త్రీసంభోగము, నిద్ర, అధ్యయనము, దారినడచుట అను నీయైదు పనులను సంధ్యాకాలమునందాచరించరాదు.

సంధ్యాకాలమునందు భోజనము చేసినయెడల వ్యాధియు, స్త్రీసంభోగముచే గర్భవికృతియు, నిదురించుటచే దారిద్ర్యమును, అధ్యయనము చేసిన ఆయుః క్షయమును దారినడచినయెడల భయమును కలుగును.

రాత్రిచర్యా

మూ. జ్యోత్స్నా శీతా స్మరానన్దప్రదా తృట్పిత్తదాహహృత్
తతో హీనగుణః కుర్యా దవశ్యాయోఽనిలం కఫం ౪౬౯

తా:—వెన్నెల శీతగుణముగలదిగను, కామసౌఖ్యము నొసంగునదిగను, దప్పి పిత్తము తాపము వీనిని హరించునదిగను నుండును. మంచు వెన్నెలకంటె తక్కువగుణముగలదిగను, వాతకఫములను వృద్ధిజేయునదిగను ఉండును.

మూ. తమోభయావహం మోహ దిఙ్మోహ జననం భవేత్
పిత్తహృ త్కఫకృ త్కామవర్ధనం క్లమకృచ్చ తత్. ౪౭౦

తా:—చీకటి భయమును, మోహమును, దిగ్భ్రమను గలిగించునదిగను,. పిత్తమును హరించునదిగను, కఫము కామము క్లమము. వీనిని కలిగించునదిగను ఉండును.

మూ. రాత్రౌ తు భోజనం కుర్యాత్ ప్రథమప్రహరాన్తరే
కిఞ్చి దూనం సమశ్నీయా ద్దుర్జరం తత్ర వర్జయేత్. ౪౭౧

తా:—రాత్రిభోజనము తొలిజామునందు చేయవలయును. మరియు రాత్రులయందు కొంచెము తక్కువగ భుజించవలయును. అజీర్ణకరములైన పదార్థములను భుజించరాదు.

మైథునమ్

మూ. శరీరే జాయతే నిత్యం దేహినాం సురతస్పృహా
అవ్యవాయా న్మేహమేదోవృద్ధిః శిథిలతా తనౌ. ౪౭౨

తా:—ప్రాణులకు నిత్యము శరీరమునందు సంభోగేచ్ఛ కలుగుచుండును. సంభోగమును చేయనియెడల మేహరోగము, మేదోవృద్ధి, శరీరముసడలుట మొదలగునవి కలుగును.

మూ. బలినో మనసో రోధాత్ క్రోధా ద్వా బ్రహ్మచర్యతః
నారీణా మరసజ్ఞత్వాత్ క్షీణం శుక్రం భవే న్నృణామ్. ౪౭౩

తా:—బలాత్కారముగ మనస్సును నిరోధించుట, క్రోధము, బ్రహ్మచర్యము, స్త్రీసంభోగసుఖము నెరుంగకుండుట అనునీకారణములవలన శుక్రము క్షీణించును.

మూ. దౌర్బల్యం ముఖశోష శ్చ పాణ్డుత్వం సదనం భ్రమః
క్లైబ్యం శుక్రవిసర్గ శ్చ క్షీణశుక్రస్య లక్షణమ్. ౪౭౪

తా:—దౌర్బల్యము, ముఖమువాడుట, పాండువు, చిక్కిపోవుట, భ్రమ, నపుంసకత్వము శుక్రస్ఖలనము ఈలక్షణములు శుక్రము క్షీణించినవానికి గలుగును.

మూ. సంబన్ధిన్యరివల్లభా నృపవధూ ర్మిత్రాఙ్గనా రోగిణీ
శిష్యబ్రాహ్మణవల్లభాఽతిపతితోన్మత్తా మహాపాపినీ
పిఙ్గా ప్రవ్రజితా సతీ గురువధూ ర్వృద్ధా తథా గర్భిణీ
మ్లేచ్ఛా కృష్ణతమా తథాఽపరిచితా త్యాజ్యా ఇమా యోషితః. ౪౭౫

తా:—సగోత్ర స్త్రీ, శత్రువుభార్య, రాజుభార్య, మిత్రునిభార్య, దీర్ఘరోగముగలది, శిష్యునిభార్య. బ్రాహ్మణ స్త్రీ, కులభ్రష్ట, పిచ్చిది, మహాపాపములుచేసినది, పిఙ్గవర్ణముగలది; సన్న్యసించినది, పతివ్రత, గురువుభార్య, ముదుసలి, గర్భవతి, మ్లేచ్ఛజాతి స్త్రీ, మిక్కిలి నల్లనిది, పరిచయములేనిది ఇట్టి స్త్రీలను సంభోగమునందు వర్జించవలయును.

మూ. సేవనం యోషితాం కుర్యా ద్బుధో బుద్ధ్వా రతిక్రమమ్
బాలా ముగ్ధాధిరూఢానా మనురాగవిభావనాత్. ౪౭౬

తా:—బాల, ముగ్ధ, అధిరూఢ (ప్రౌఢ) అను స్త్రీలయొక్క వయోభేదమును, అనురాగమును, సురతక్రమమును ఎఱింగి రమించవలయును.

మూ. బాలేతి గీయతే నారీ యావద్వర్షాణి షోడశ
తత స్తు తరుణీ జ్ఞేయా ద్వాత్రింశ ద్వత్సరావధి. ౪౭౭
తదూర్ధ్వ మధిరూఢా స్యా త్పఞ్చాశ ద్వత్సరావధి
వృద్ధా తత్పరతో జ్ఞేయా సురతోత్సవవర్జితా. ౪౭౮

తా:— స్త్రీ పదునాఱేండ్లవరకు బాలయనియు, పదునాఱు మొదలుకొని ముప్పదిరెండేండ్లవరకును తరుణియనియు, ముప్పదిరెండు మొదలుకొనియేబదియేండ్లవఱకు ప్రౌఢయనియు, ఏబదియేండ్లకుపైబడిన వృద్ధయనియు చెప్పబడును. వృద్ధయగు స్త్రీనిమాత్రము సురతమునందు వర్జించవలయును.

మూ. నిదాఘశరదో ర్బాలా హితా విషయిణే మతా
తరుణీ శీతసమయే ప్రౌఢా వర్షావసన్తయోః. ౪౭౯

తా:—గ్రీష్మ శరదృతువులయందు విషయేచ్ఛగల పురుషునికి, బాలాసంభోగము హితకరముగనుండును. హేమన్త శిశిరఋతువులయందు తరుణియగు స్త్రీతో రమించుట హితకరము, వర్షఋతువునందును వసన్తఋతువునందును ప్రౌఢాసంభోగము హితకరముగ నుండును.

మూ. నిత్యం బాలా సేవ్యమానా నిత్యం వర్ధయతే బలమ్
తరుణీ హ్రాసయే చ్ఛక్తిం ప్రౌఢోద్భాసయతే జరామ్. ౪౮౦

తా:—బాలాసంభోగము బలమును వృద్ధిజేయును. తరుణీసంభోగము శక్తిని క్షీణింపజేయును. ప్రౌఢాసంభోగము ముసలితనమును గలిగించును.

మూ. సద్యోమాంసం నవాన్నంచ బాలా స్త్రీ క్షీరభోజనమ్
ఘృత ముష్ణోదకస్నానం సద్యఃప్రాణకరాణి షట్. ౪౮౧

తా:—క్రొత్తమాంసము, కదుష్ణమైన అన్నము, బాలయగు స్త్రీ, క్షీరయుక్తమైన భోజనము, నేయి, ఉష్ణోదకస్నానము నను నీయారును సేవించినవెంటనే ప్రాణశక్తి (బలము) నొసంగునవిగ నుండును.

మూ. పూతిమాంసం స్త్రియో వృద్ధా బాలార్క స్తరుణం దధి
ప్రభాతే మైథునం నిద్రా సద్యఃప్రాణహరాణి షట్. ౪౮౨

తా:—చెడిపోయిన మాంసము, వృద్ధయగు స్త్రీతోసంభోగము, ఉదయకాలపుటెండ, లేగటిపెరుగు, ప్రాతఃకాలమైథునము, ప్రాతఃకాలమున నిదురించుట అను నీయారును వెంటనే ప్రాణశక్తిని (బలమును) హరించునవిగనుండునును.

మూ. వృద్ధోఽపి తరుణీం గత్వా తరుణత్వ మవాప్నుయాత్
వయోధికాం స్త్రియం గత్వా తరుణః స్థవిరాయతే. ౪౮౩

తా:—వృద్ధుడైనను తరుణియగుస్త్రీతో రమించినయెడల యౌవనవంతు డగును. వయస్సున తనకంటె పెద్దదియగు స్త్రీతో రమించినయెడల పడుచువాడైనను ముసలివాడగును.

మూ. ఆయుష్మన్తో మన్దజరా వపుర్వర్ణ బలాన్వితాః
స్థిరోపచితమాంసా శ్చ భవన్తి స్త్రీషు సంయతాః. ౪౮౪

తా:—స్త్రీలవిషయమున నియమబద్ధులుగ నుండువారు ఆయుస్మంతులుగను, ముసలితనములేనివారుగను, మంచి శరీరవర్ణము, బలము కలవారుగను, స్థిరమైనట్టియు వృద్ధిపొందినట్టియు మాంసలప్రదేశములు కలవారుగను నుందురు.

మూ. సేవేత కామతః కామం* బలా ద్వాజీకృతో హిమే
పరికామం తు నిషేవేత మైథునం శిశిరాగమే
త్ర్యహా ద్వసన్తశరదోః పక్షా ద్వృష్టినిదాఘయోః. ౪౮౫

తా:—హేమంత శిశిరఋతువులందు వాజీకరౌషధములను సేవించినపురుషుడు యథేష్టముగ స్త్రీలతో రమించవచ్చును. వసంతశరదృతువులయందు మూడుదినముల కొకసారియు గ్రీష్మవర్షఋతువులయందు పక్షమున కొకసారియు, స్త్రీ సంభోగము నాచరించవలయును.

మూ. శీతే రాత్రౌ దివా గ్రీష్మే వసన్తే తు దివానిశి
వర్షాసు వారిదధ్వానే శరత్సు సరసః స్మరః. ౪౮౬

తా:—శీతకాలమున రాత్రియందును, గ్రీష్మకాలమున పగటియందును, వసంతఋతువునందు అహోరాత్రములయందును, వర్షాకాలమున మేఘగర్జనకాలమునందును, శరదృతువునం దెల్లప్పుడును కామోద్రేకము కలుగుచుండును.

మూ. త్రిభి స్త్రిభి రహోభి ర్హి సమేయా త్ప్రమదాం నరః
సర్వే ష్వృతుషు ఘర్మేషు పక్షా త్పక్షా ద్వ్రజే ద్బుధః. ౪౮౭

తా:—అన్నిఋతువులయందును మూడుదినముల కొకపర్యాయమును, గ్రీష్మఋతువునందు మాత్రము పక్షమున కొకసారియు స్త్రీసంభోగము జేయవలయును. ఇది సుశ్రుతాచార్యుని మతము.

మూ. ఆయుఃక్షయభయా ద్విర్వా న్నాహ్ని సేవేత కామినీమ్
అవశో యది సేవేత తదా గ్రీష్మవసన్తయోః. ౪౮౮

తా:—ఆయుస్సు క్షీణించునను భయముచే పగటియందు స్త్రీసంభోగము చేయరాదు. ఒకవేళ కామవశుడై పగటియందు స్త్రీసంభోగము చేయదలచినయెడల గ్రీష్మవసంతఋతువులయందు మాత్రమే చేయవలయును.

మూ. నోపేయా త్పురుషో నారీం సన్ధ్యయో ర్న చ పర్వసు
గోసర్గే చార్ధరాత్రే చ తథా మధ్యన్దినేఽపి చ. ౪౮౯

తా:—ఉభయసంధ్యలయందును, పర్వదినములయందును, గోవులను విడచువేళ (ప్రభాతము) యందును, అర్ధరాత్రమునందును, మధ్యాహ్నకాలమునందును స్త్రీలతో రమించరాదు.

మూ. కామినోదగ్రవయసా వాజీకరణసేవినా
సర్వేష్వృతు ష్వహరహో వ్యవాయో న నివార్యతే. ౪౯౦

తా:—వాజీకరణౌషధములను సేవించువాడును యౌవనవంతుడును కాముకుడును అగు

---

* పా:—తృప్తో వాజీకృతాం హిమే.

పురుషునకు అన్ని ఋతువులయందును ప్రతిదినమునను స్త్రీ సంభోగము నిషేధముకాదు.

మూ. ఘృతక్షీరాశనో నిర్భీ ర్నిర్వ్యాధి ర్నిత్యగో యువా
విహారం భార్యయా కుర్యా ద్దేశేఽతిశయసంవృతే
రమ్యే శ్రీవ్యాజనాగానే సుగన్ధి సుఖమారుతే. ౪౯-౧

తా:— నేయి, పాలు వీనిని విశేషముగా సేవించువాడును, భయము వ్యాధి ఇవిలేనివాడును, యౌవనవంతుడును అగుపురుషుడు స్త్రీలయొక్క మనోహరగానముగలదియు, సుగంధము సుఖకరమునునైన గాలిగలదియు నగు ఏకాంతప్రదేశమున భార్యతో రమించవలయును.

మూ. దేశే గురుజనాసన్నేఽనిభృతేఽతిత్రపాకరే
శ్రూయమాణ వ్యథాహేతువచనే చ రమేత న. ౪౯-౨

తా:— గురువులు నివసించుప్రదేశమునకు సమీపస్థలమునను, బహిరంగమగు ప్రదేశమునను, లజ్జాకరమైన ప్రదేశమునందును, దుఃఖకరమైన మాటలు వినబడుప్రదేశమునందును, స్త్రీలతో రమించరాదు.

మూ. స్నాత శ్చన్దనలిప్తాఙ్గః సుగన్ధ సుమనోన్వితః
భుక్తవృష్య స్సువసనః సువేష స్సమలఙ్కృతః. ౪౯-౩
తామ్బూలవదనః పత్న్యా మనురక్తోఽధికస్మరః
పుత్రార్థీ పురుషో నారీ ముపేయా చ్ఛయనే శుభే. ౪౯-౪

తా:— స్నానముచేసి చందనాదులను శరీరమున నలదుకొని సుగంధముగల పుష్పములను ధరించి వీర్యవృద్ధికరములైన ఔషధములను ఆహారములను సేవించి మంచి వస్త్రములను ఉచిత భూషణాదులను ధరించి తాంబూలచర్వణము చేయుచు భార్యయందనురక్తుడును కామోద్రేకముగలవాడును నై పుత్ర సంతానముకొరకు మంగళకరమైన శయనమునందు భార్యతో రమించవలయును.

మూ. అత్యాశితోఽధృతిః క్షుద్వా న్వ్యథాఙ్గః పిపాసితః
బాలో వృద్ధోఽన్యవేగార్త స్త్యజే ద్రోగీ చ మైథునమ్. ౪౯-౫

తా:— అధికముగ భుజించినవాడును, ధైర్యములేనివాడును, ఆకలిగొన్నవాడును, శరీరావయవములయందు బాధగలవాడును, దప్పిగలవాడును, బాలుడును, వృద్ధుడును, మలమూత్రాదివేగములుగలవాడును, రోగియునను వీరు స్త్రీసంభోగము చేయరాదు.

మూ. భార్యాం తుల్యగుణోపేతాం తుల్యశీలాం కులోద్భవామ్
అతికామోఽభికామా ఇష్టా హృష్టో హృష్టా మలఙ్కృతామ్
సేవేత ప్రమదాం యుక్త్యా వాజీకరణ బృంహితః. ౪౯-౬

తా:— తనకుసమానమైన కులశీలస్వభావములు గలదియు, తనను ప్రేమించుచున్నదియు, సం

తుష్టురాలును, అలంకృతయు నగుభార్యతో తానును అట్టిగుణములనే గలవాఁడై వాజీకరణౌషధ సేవనచే బలమును పొంది యుక్తితో సంభోగించవలయును.

మూ. సీమన్తాక్ష్యధరే కపోల గలకే కుక్షౌకుచోరఃస్థలే
నాభి శ్రోణి వరాఙ్గ జానుని తథాగుల్ఫే పదేఽఙ్గుష్ఠకే
*వామాఙ్గే హరిణీదృశాం మనసిజో మాసస్యపక్షద్వయే
శుక్లశ్యామ విభాగత స్సువిహరత్యూర్ధ్వాధ ఏవంక్రమాత్. ౪౯౭

తా:—సీమంతము (పాపట) నేత్రములు, అధరము, చెక్కిలి, కంఠము, కుక్షి, కుచములు, వక్షస్థలము, నాభి, పిరుదులు, గుహ్యభాగము, మోకాలు, చీలమండ, పాదము, అంగుష్ఠము అను ఈపదునైదు ప్రదేశములయందును స్త్రీలకు వామభాగమున శుక్లపక్షాది (శుక్లపాడ్యమి) నుండి పూర్ణిమనాటికి అంగుష్ఠము మొదలుకొని సీమంతమువరకు పైకిని, కృష్ణపక్షాది (బహుళపాడ్యమి) నుండి అమావాస్యనాటికి సీమంతము మొదలుకొని అంగుష్ఠము వరకు క్రిందికిని మదనకళ విహరించుచుండును. కాబట్టి సీమంతము మొదలు అంగుష్ఠమువరకు కృష్ణపక్షమునందును, అంగుష్ఠము మొదలు సీమంతము వరకు శుక్లపక్షమునందును పైప్రకారము విహరించు చంద్రరూపమైన మదన కళను ఆయాతిథులయందు స్పృశించుటవలన కామోద్రేకముకలుగునని యర్థము.

సీమన్తేనఖరం సుచుమ్బనవిధిం నేత్రేకపోలేఽధరే
దన్తాగ్రంవిదధీత కిఞ్చినఖరం కుక్షౌసుకణ్ఠేఽపి చ
మన్దం వక్షసితాడనం కుచయుగే శ్రోణౌ దృఢంమర్దనమ్
నాభౌ కిఞ్చి చపేటికాం స్మరగృహే మాతఙ్గ లీలాయితమ్. ౪౯౮

తా:—సీమంతమున నఖమునుంచి నేత్రములు, చెక్కిళ్లు, వీనియందు ముద్దాడి దంతాగ్రముచే అధరమునొక్కుచు చుంబనముచేసి కుక్షియందును కంఠమునందును మరలనఖమునుంచి వక్షస్థలపార్శ్వమున మెల్లగతట్టి కుచములు పిరుదులు వీనియందు గట్టిగమర్దించి పొక్కిలియందు చిన్నదెబ్బనుగొట్టి గుహ్య భాగమున అంగుళిక్షేపము (కరికరక్రీడ) చే ద్రవింపజేసి రమించవలయును.

గుల్ఫ జాను పదాఙ్గుష్ఠే సమయే ఘాతనానిచ
ఇష్టచన్ద్రికలాస్పర్శా ద్ద్రావయే దంబుజేక్షణామ్. ౪౯౯

తా:—మఱియు గుల్ఫము, జానువు, పాదాంగుష్ఠము ఈప్రదేశములయందు సమయవిశేషములందు అభిఘాతముచేసి తాను కోరినస్థలములయందు స్పృశించి కళనుద్రవింపజేసి రమింపవలయునని మతాంతరముకలదు.

---

* పా:—కృష్ణాకృష్ణ వియోగతో మనసిజస్తిష్ఠే త్క్రమా ద్యోషితామ్
వామాఙ్గే ష్వథ చోర్ధ్వతోఽభిగమనా న్మాసస్య పక్షద్వయే.

మూ. రజస్వలా మకామా ఞ్చ మలినా మప్రియాం తథా
వర్ణవృద్ధాం వయోవృద్ధాం తథా వ్యాధిపరిపీడితామ్. ౧౦౦

హీనాఙ్గీం గర్భిణీం ద్వేష్యాం యోనిరోగ సమన్వితామ్
సగోత్రాం గురుపత్నీ ఞ్చ తథా ప్రవ్రజితా మపి
నాభిగచ్ఛే త్పుమాన్నారీం భూరివైగుణ్య శఙ్కయా. ౧౦౧

తా:—రజస్వల, సంభోగేచ్ఛలేనిది, మాలిన్యముగలది, ప్రియముకానిది, తనకంటె ఉచ్చకులమున బుట్టినది, వయసున తనకంటెపెద్దది, రోగపీడితురాలు, అంగలోపముగలది, గర్భవతి, ద్వేషించునది, యోనిరోగముగలది, తనగోత్రమునందు బుట్టినది, గురుభార్య, సన్యసించినదియు అగు స్త్రీతో రమించరాదు. ఇట్టి స్త్రీలతో రమించినయెడల ననేకదోషములు సంభవించును.

మూ. రజస్వలాం గతవతో నరస్యాసంయతాత్మనః
దృష్ట్యాయు స్తేజసాం హాని రధర్మ శ్చ తతో భవేత్. ౧౦౨
లిఙ్గినీం గురుపత్నీం చ సగోత్రా మథ పర్వసు
వృద్ధాఞ్చ సన్ధ్యయో శ్చాపి గచ్ఛతో జీవనక్షయః. ౧౦౩

గర్భిణ్యాం గర్భపీడా స్యా ద్వ్యాధితాయాం బలక్షయః
హీనాఙ్గీం మలినాం ద్వేష్యాం క్షామాం వన్ధ్యా మసంవృతే
దేశేఽభిగచ్ఛతో రేతః క్షీణం మ్లానం మనో భవేత్. ౧౦౪

తా:—నిగ్రహములేక రజస్వలతో రమించిన పురుషునికి దృష్టి, ఆయువు, తేజస్సు ఇవి నశించుటయేగాక ధర్మలోపము సయితము కలుగును.

సన్యసించిన స్త్రీ, గురువుభార్య, తనగోత్రమునందుబుట్టిన స్త్రీ, వృద్ధాంగన యిట్టివారితో రమించినను, పర్వదినములు ఉభయసంధ్యలు ఈసమయములయందు సంభోగార్హయగుస్త్రీతో రమించినను ఆయువు క్షీణించును.

గర్భవతితో రమించినయెడల గర్భమునకు హానియు, రోగగ్రస్తయగు స్త్రీతో రమించిన బలక్షయమును కలుగును. మరియు అంగలోపముగలది, మలినాంగి, ద్వేషించునది, కృశించినది, గొడ్రాలుఅను వీరితో సంభోగించినవారికిని బహిరంగప్రదేశమునందు రమించువానికిని శుక్రము క్షీణించి మనస్సు వికలత నొందును:

మూ. క్షుధితః *క్షుద్ధచిత్త శ్చ మధ్యాహ్నే తృషితోఽబలః
స్థితస్య హానిం శుక్రస్య వాయో, కోపం చ విన్దతి. ౧౦౫

---

* 1. పా:—కృద్ధచిత్తశ్చ.

తా:—ఆకలిగొనినవాడును, కలవరమునొందిన మనస్సుగలవాడును, దప్పిగొనినవాడును, దుర్బలుడును ననువీరలు స్త్రీసంభోగము చేసినయెడల శుక్రముక్షీణించి వాతము ప్రకోపించును. ఆరోగ్యవంతు డైనను మధ్యాహ్నకాలమునందు రమించినయెడల పైగుణము లేగలుగును.

మూ. వ్యాధితస్య రుజా ప్లీహా మూర్ఛా మృత్యు శ్చ జాయతే
ప్రత్యూష స్యర్ధరాత్రే చ వాతపిత్తే ప్రకుప్యతః. ౧౦౬

తిర్యగ్యోనా వయోనౌ వా దుష్టయోనౌ తథైవ చ
ఉపదంశ స్తథా వాయోః కోప శ్శుక్రసుఖక్షయః. ౧౦౭

ఉచ్చారితే మూత్రితే చ రేతస శ్చ విధారణే
ఉత్తానే చ భవే చ్ఛీఘ్రం శుక్రాశ్మర్యా స్తు సమ్భవః. ౧౦౮

సర్వ మేత త్త్యజే త్తస్మా ద్యతో లోకద్వయాహితమ్
శుక్రం తూపస్థితం మోహా న్నసన్ధార్యం కదా చ న. ౧౦౯

తా:—రోగపీడితుడు స్త్రీసంభోగ మొనర్చిన దేహబాధ, ప్లీహోదరము, మూర్ఛ, మృత్యువు యివికలుగును. ఉషఃకాలమునందును అర్ధరాత్రమునందును సంభోగ మొనర్చిన వాతపిత్తములు ప్రకోపించును.

తిర్యగ్జంతువుల యోనియందును, యోనికంటె భిన్నములైన గుదాదులయందును, దుష్టయోని యందును సంభోగ మొనర్చిచో ఉపదంశము, వాతప్రకోపము, శుక్రక్షయము, సుఖక్షయము ఇవికలుగును.

మలమూత్రవేగములు కలిగియుండునపుడు వానిని విసర్జించక సంభోగము చేసినను స్ఖలనోన్ముఖమైన శుక్రమును నిరోధించుట వలనను, శుక్రస్ఖలన సమయమునందు వెల్లకిల బరుండి యుండినను శుక్రాశ్మరి యను వ్యాధి సంభవించును.

కాబట్టి ఇహ పర లోకములకు అహితములగు నిట్టికృత్యములను త్యజించవలయును. స్ఖలనోన్ముఖమైన శుక్రమును బలాత్కారముగ నెప్పుడును నిరోధించరాదు.

మూ. స్నానానులేపన హిమానిల ఖణ్డఖాద్య
శీతామ్బుదుగ్ధ రస యూష సురాప్రసన్నాః
సేవేత చానుశయనం విరతౌ రతస్య
తస్యైవమాశు వపుషః పున రేతి ధామ. ౧౧౦

తా.—సంభోగానంతరము స్నానము, చందనాద్యనులేపము, చల్లనిగాలి, మధురభక్ష్యములు, చల్లనినీరు, పాలు, మాంసరసము, పెసలు మొదలగు వానికట్టు, మద్యములు వీనిని సేవించి మెత్తని పాన్పుమీద వెంటనే పరుండి నిదురించ వలయును. ఇట్లు చేయుటచే శరీరమునకు యథాపూర్వముగ బలము కలుగును,

మూ. స్నానం సశర్కరం క్షీరం భక్ష్య మైక్షవ సంస్కృతమ్
తతో మాంసరస స్స్వాపో వ్యవాయాన్తే హితా అమీ. ౫౧౧

తా:—మఱియు స్నానము, చెక్కెరకలిపిన పాలు, బెల్లముతోచేసిన భక్ష్యములు, మాంస రసము, నిద్ర అనునివి సురతాంతమున హితకరములు.

మూ. అతి వ్యవాయాజ్జాయన్తే రోగా శ్చాక్షేపకాదయః
శూల కాస జ్వర శ్వాస కార్శ్య పాణ్డ్వామయ క్షయాః. ౫౧౨

తా:—అతిమైథునమువలన ఆక్షేపకాదివాతవ్యాధులును, శూల, కాస, జ్వరము, శ్వాస కార్శ్యము, పాండువు, క్షయ అనునీవ్యాధులును జనించును.

నిద్రాగుణాః

మూ. రాత్రౌ జాగరణం రూక్షం కఫదోష విషార్తిజిత్
నిద్రాతు సేవితా కాలే ధాతుసామ్య మతన్ద్రితమ్
పుష్టివర్ణబలోత్సాహాన్ వహ్నిదీప్తిం కరోతిచ. ౧౧౩

తా:—రాత్రిజాగరణము రౌక్ష్యమును గలిగించును, కఫమును, విషదోషమును హరించును, యుక్తకాలము నందలి నిద్ర ధాతుసామ్యము, చురుకుదనము, పుష్టి, శరీరవర్ణము, బలము, ఉత్సాహము, అగ్నిదీప్తి వీనిని గలిగించును.

మూ. మో లేఢి శయనసమయే మధుమిశ్రం బీజపూర దలచూర్ణమ్
స వ్రీడాకర వాతప్రసర నిరోధా త్సుఖం స్వపితి. ౫౧౪

తా:—శయనసమయమున మాతులుంగపత్ర చూర్ణమును తేనెతోకలిపి పుచ్చుకొనిన సిగ్గును గలిగించునటుల వెడలు అపానవాతములు నిరోధింపబడి సుఖనిద్రకలుగును.

ఉషఃకాలే జలపానగుణాః.

మూ. సవితు రుదయకాలే ప్రసృతీ స్సలిలస్య పిబే దష్టౌ
రోగ జరా పరిముక్తో జీవే ద్వత్సరశతం సాగ్రమ్. ౫౧౫

తా:—సూర్యోదయకాలమునందు ప్రతిదినము యెనిమిది పుడిసెళ్ళ నీటిని త్రాగువాడు రోగములును ముసలితనమును లేనివాడై నూఱుసంవత్సరములు జీవించును. ఈశ్లోకమునందు "సవితు రుదయకాలే"అని యుండినను "అమ్భసః ప్రసృతీ రష్టౌ రవావనుదితే పిబేత్ ।

వాతపిత్తకఫాన్ జిత్వా జీవేద్వర్షశతంసుఖీ॥ సూర్యోదయమునకు ముందు యెని

మిది పుడిసెళ్ళ నీటిని ప్రతిదినము త్రాగువాడు వాతాదిదోషములను జయించి నూరుసంవత్సరములు సుఖముగ జీవించును”అని తన్త్రాన్తరమున నుండుటవలన సూర్యోదయమునకు ముందే ఈజలపానమును చేయవలయునని యెఱుంగునది. భోజుడు రాత్రి నాల్గవయామమునందు పై జలపానమును చేయవలయు ననియును జలము పర్యుషితము (రాత్రి తెచ్చియుంచిననీరు) గనుండవలయుననియును జెప్పెను.

మూ. అనుదినం త్వనుదితే రవిమణ్డలే పిబతి తోయ మనుజ్ఝిత
మూత్రవిట్
అనిల పిత్త కఫానల దోషహృ చ్ఛతసమా రమతే తరుణీశతమ్.

తా:—నిత్యము సూర్యోదయమునకు పూర్వము మలమూత్రోత్సర్జనమును చేయకముందే చల్లని నీటిని త్రాగువాడు దోషవైషమ్యమును అగ్నివైషమ్యమును లేసివాడై నూరుసంవత్సరములు జీవించును. మరియు నూర్గురు స్త్రీలతో రమించువాడగును.

మూ. విగతఘననిశీథే ప్రాత రుత్థాయ నిత్యమ్
పిబతి ఖలు సరో యో ఘ్రాణరన్ధ్రేణ వారి
స భవతి మతిపూర్ణ శ్చక్షుషా తార్క్ష్యతుల్యో
వలిపలితవిహీన స్సర్వరోగై ర్విముక్తః ౫౧౭

తా:—ఉషఃకాలమున లేచి నీటిని నాసారంధ్రములద్వారా పీల్చుకొను (జలనస్యము చేసికొను) వాడు గరుత్మంతునిదృష్టివంటి దృష్టిబలముగలవాడును, బుద్ధిబలముగలవాడును, వలీపలితములు లేనివాడును, రోగరహితుడును అగును.

మూ. అర్శ శ్శోథ గ్రహణ్యో జ్వర జఠర జరా కోష్ఠ మేదో వికారా
మూత్రాఘాతాస్రపిత్త శ్రవణ గల శిర శ్శ్రోణిశూలాక్షిరోగాః
యే చాన్యే వాతపిత్తక్షతజకఫకృతా వ్యాధయ స్సన్తి జన్తోః
తాం స్తానభ్యాసయోగా దపహరతి పయఃపీత మన్తే నిశాయాః ౫౧౮

తా:—రాత్రి నాల్గవయామమున అనగా ఉషఃకాలమున చేయుజలపానము అర్శస్సు, శోథ, గ్రహణి, జ్వరము, ఉదర రోగములు, ముసలితనము, కోష్ఠమునందలి వ్యాధులు, మేదోరోగము, మూత్రాఘాతము, రక్తపిత్తము, కర్ణరోగము, కంఠరోగములు, శిరో రోగములు, నడుమునొప్పి, నేత్ర రోగములు, వాతపిత్తకఫ ప్రకోపమువలన కలుగు ఇతరరోగములు. గాయమువలన కలుగురోగములు వీని నన్నిటిని హరించును.

మూ. స్నేహపీతే క్షతే శుద్ధా వాధ్మానే స్తిమితోదరే
హిక్కాయాం కఫవాతోత్థే వ్యాధౌ తద్వారి వారయేత్. ౫౧౯

తా:—స్నేహపానమును చేసినవాడును, గాయముగలవాడును, వమనవిరేచనాది శోధనౌషధములను సేవించినవాడును, ఉదరవ్యాధిగలవాడును, ఎక్కిళ్లుగలవాడును, కడుపుబ్బరము గలవాడును, వాతశ్లేష్మవ్యాధులు గలవాడును నసుపీరలు పై చెప్పబడిన జలనస్యమును చేసికొనరాదు.

మూ. నరో దినాదిచర్యాభి ర్యో న వర్తేత నిత్యశః
స ఏవ లభతే రోగం తతః పథ్యం సమాచరేత్. ॥ ౨౦

తా:—ఇట్లు దినచర్యను రాత్రిచర్యను నిత్యము ననుష్ఠించనివాడు జ్వరాదిరోగములను పొందును కావున హితకరములైన దినచర్యాదివిధుల ననుష్ఠించుచుండవలయును.

ఋతుచర్యా

మూ. శిశిరః పుష్పసమయో గ్రీష్మో వర్షా శ్శరద్ధిమః
మాఘాదిమాసయుగ్మైః స్యు రృతవః షట్ క్రమా దమీ. ॥ ౨౧
ఉత్తరాయణ మత్రాద్యైః పరైః స్యా ద్దక్షిణాయనమ్
ఆద్య ముష్ణం బలహరం తతోఽన్య ద్బలదం హిమమ్. ॥ ౨౨

తా:—మాఘ పాల్గుణ మాసములయందు శిశిరఋతువు, చైత్ర వైశాఖమాసములయందు వసంతఋతువు, జ్యేష్ఠ ఆషాఢమాసములయందు గ్రీష్మఋతువు, శ్రావణ భాద్రపద మాసములయందువర్షఋతు ఆశ్వయుజ కార్తీక మాసములయందు. శరదృతువు, మార్గశిర పుష్యమాసములయందు హేమంతఋతువు; ఈవిధముగ రెండేసిమాసములకు ఒక్కొక్క ఋతువువంతున సంవత్సరమునకు ఆఱుఋతువులు గలుగుచుండును.

పైజెప్పబడిన ఋతువులలో మొదటి మూడుఋతువులకాలమును ఉత్తరాయణమనియు, కడపటి మూడు ఋతువుల కాలమును దక్షిణాయన మనియు వచించెదరు. ఉత్తరాయణము ఉష్ణముగను ప్రాణులయొక్క బలమును హరించునదిగను, దక్షిణాయనము చల్లగను ప్రాణులకు బలము నొసంగునదిగను ఉండును.

మూ. శిశిర శ్శీతలోఽతీవ రూక్షో వాతాగ్నివర్ధనః
వసన్తో మధుర స్స్నిగ్ధః శ్లేష్మవృద్ధికర శ్చ సః. ॥ ౨౩
గ్రీష్మో రూక్షోఽతికటుకః పిత్తకృత్కఫనాశనః
వర్షా శ్శీతవిదాహిన్యో వహ్నిమాంద్యానిలప్రదాః. ॥ ౨౪
శర దుష్ణా పిత్తకర్త్రీ నృణాం మధ్యబలావహా
హేమన్త శ్శీతల స్స్నిగ్ధః స్వాదు ర్జఠరవహ్నికృత్. ॥ ౨౫

తా:— శిశిరఋతువు మిక్కిలి శీతమును రూక్షగుణమును గలిగియుండి వాతమును జఠరాగ్నిని వృద్ధిజేయును. వసన్తఋతువు స్నిగ్ధముగను మధురరసను ప్రధానము గలదిగను, శ్లేష్మ ప్రకోపకరముగను నుండును.

గ్రీష్మఋతువు రూక్షగుణముగలదిగను కటురసప్రధానముగను పిత్తకరముగను కఫహారముగను నుండును. వర్షఋతువు శీతలముగను, విదాహకరముగను, అగ్నిమాంద్యము వాతము వీనినికలిగించునదిగను నుండును.

శరదృతువు ఉష్ణముగను, పిత్తప్రకోపకరముగను, మధ్యమబలము నొసంగునదిగను ఉండును. హేమంతఋతువు శీతలముగను, స్నిగ్ధముగను, మధురరసప్రధానముగను, జఠరాగ్నినిదీపింపజేయునదిగను ఉండును.

మూ. చయ ప్రకోప ప్రశమా వాయో ర్గ్రీష్మాదిషు త్రిషు
వర్షాదిషు చ పిత్తస్య శ్లేష్మణ శ్శిశిరాదిషు. శ్లో. ౨౬

తా:—వాతము గ్రీష్మఋతువునందు వృద్ధియగును, వర్ష ఋతువునందు ప్రకోపించును, శరదృతువునందుపశమించును. పిత్తమునకు వర్ష ఋతువునందు వృద్ధియు, శరదృతువునందు ప్రకోపమును, హేమంతఋతువునందు ప్రశమమును గలుగును. కఫము శిశిరఋతువునందు వృద్ధియై వసంతఋతువునందు ప్రకోపించి గ్రీష్మఋతువునం దుపశమించును.

మూ. చయకోపశమా న్దోషా విహారాహారసేవనైః
సమానై ర్యాన్త్యకాలేఽపి విపరీతై ర్విపర్యయమ్. శ్లో. ౨౭

తా:—ఆయాదోషములయొక్క వృద్ధికిని, ప్రకోపమునకును, ఉపశమనమునకును కారణములైన ఆహార విహారములవలన తమతమకాలములయందే గాక యితరకాలములయందును వాతాదిదోషములకు చయ ప్రకోప ప్రశమములు కలుగుచుండును.

మూ. స్వస్థానస్థస్య దోషస్య వృద్ధి స్స్యాత్ స్తబ్ధకోష్ఠతా
పీతావభాసతా వహ్నిమన్దతా చాఙ్గగౌరవమ్
ఆలస్యం చయహేతౌ తు ద్వేష శ్చ చయలక్షణమ్. శ్లో. ౨౮

తా:—వాతము స్వస్థానమునందే వృద్ధి (చయమును) బొందెనేని కోష్ఠము స్తంభించుకొనిపోవుట మొదలగు వాతలక్షణములు గలుగుటయేగాక వాతమునకు స్వభావగుణములైన రూక్షాదిగుణములుగల పదార్థములందిచ్ఛ లేకుండును. పిత్తము స్వస్థానమునందు వృద్ధి నొందెనేని శరీరాదులయందు పచ్చని వర్ణము గల్గుట పిత్తమునకు స్వభావగుణములైన తీక్ష్ణాదిగుణములుగల పదార్థములయందిచ్ఛ లేకపోవుట అను నీలక్షణములు కలుగును. కఫము స్వస్థానమున వృద్ధినొందెనేని అగ్నిమాంద్యము శరీరము బరువుగ నుండుట, సోమరితనము, కఫమునకు స్వభావగుణములైన గురుత్వాదిగుణములుగల పదార్థములయందు ద్వేషము అనునీలక్షణములు కలుగును.

మూ. సఞ్చయేఽపహృతా దోషా లభన్తే నోత్తరాగతీః
తే తూత్తరాసు గతిషు భవన్తి బలవత్తరాః. శ్లో. ౨౯

తా:—వాతాదిదోషములను చయావస్థయందే హరింపజేయవలయును; అట్లుచేసినయెడల అవి కాలాంతరమున ప్రకోపించ నేరవు. లేనిచో కాలాంతరమున ప్రకోపించి మిక్కిలి బలముగలవియై అసాధ్యములగును.

శిశిరేహితాహితమాహ

మూ. శిశిరే శీత మధికం రౌక్ష్యం చాదానకాలజమ్
విశేషత స్తు తత్రాపి హేమ న్తస్య మతో విధిః. ॥౩౦

తా:—శిశిరఋతువునందు శీతమును, ఆదానకాలము (ఉత్తరాయణము) న జనించిన రూక్షగుణమును అధికముగనుండును. కాబట్టి హేమంతఋతువునందు జెప్పబడిన విధులను ఈఋతువునందును ఆచరించవలయును.

వసన్తేహితాహితమాహ

మూ. వాన్తిం నస్య మథాభయాం చ మధునా వ్యాయామ ముద్వర్తనమ్
సంసేవేత మథో కఫఘ్నకబలం మాంసం తథా జాఙ్గలమ్
గోధూమా న్బహుభేవ శాలిసహితా న్ముద్గా న్యవా న్షష్టికాన్
లేపం చన్దన కుఙ్కుమాగురుకృతం రూక్షం కటూష్ణం లఘు. ॥౩౧

తా:—వసంతఋతువునందు వమనౌషధమును సేవించుట, నస్యకర్మను చేసికొనుట, కరకకాయచూర్ణమును తేనెతో కలిపి సేవించుట, వ్యాయామము, నలుగుబెట్టుకొనుట, కఫహరమైన కబలధారణము, జాఙ్గల జంతుమాంసము, గోధుమలు, శాలిధాన్యము, పెసలు, యవలు, అరువది దినములకు పండు సంబావులు అను ధాన్యము, చందనము, కుంకుమపువ్వు, అగరు ఈమూడువస్తువులతో సిద్ధముచేయబడిన అనులేపనము, రూక్షపదార్థములు, కటురసముగల ద్రవ్యములు, ఉష్ణవీర్యము లఘుగుణము గల పదార్థములు ఇవి హితకరములుగ నుండును.

మూ. మిష్ట మమ్లం దధి స్నిగ్ధం దివాస్వప్నం చ దుర్జరమ్
అవశ్యాయ మపి పాజ్ఞో వసన్తే పరివర్జయేత్. ॥౩౨

తా:—మధురామ్లరసములుగల పదార్థములు, పెరుగు, చమురుగలపదార్థములు, పగటినిద్ర అజీర్ణకరములగు పదార్థములు, మంచు ఇవి వసన్తఋతువునం దహితకరములు. కాబట్టి బుద్ధిమంతుడు వీనిని విసర్జించవలయును.

గ్రీష్మేహితాహితమాహ

మూ. స్వాదుస్నిగ్ధహిమం లఘు ద్రవమయం ద్రవ్యం రసాలాం సితామ్
సక్తుక్షీర మజాఙ్గలాని సితయా శాలిం రసం మాంసజమ్
శీతాంశుం స్వపనం దివా మలయజం శీతం పయః పానకమ్
సేవేతోష్ణదినే త్యజే త్తు కటుకక్షారామ్ల ఘర్మశ్రమాన్. ॥౩౩

తా:—గ్రీష్మఋతువునందు మధురపదార్థములు, స్నిగ్ధపదార్థములు, శీతవీర్యములగు ద్రవ్యములు, లఘుపదార్థములు, ద్రవపదార్థములు. రసాల, చక్కెర, పేలపిండి, పాలు, అనూపమాంసము, శాలిధాన్యము, మాంసరసము, వెన్నెలలోవిహరించుట, పగలునిదురించుట, శరీరమునకు మంచిగంధము నలదికొనుట, చల్లనినీరు, పంచసారపానకము ఇవి హితకరములు కాబట్టి వీనిని సేవించవలయును. కటుక్షారామ్లరసములుగల పదార్థములు, ఎండ, వ్యాయామము వీనిని గ్రీష్మఋతువునందు వర్జించవలయును.

పంచసారపానకమ్

మూ. ద్రాక్షా మధూక ఖర్జూర కాశ్మర్యః సపరూషకాః
తుల్యాంశైః కల్పితం పూతం శీతం కర్పూరవాసితం.
పానకం పఞ్చసారాఖ్యం దాహతృష్ణా నివర్తకమ్.

తా;-ద్రాక్ష, ఇప్పపూలు, ఖర్జూరపుకాయలు, పెగ్గుమ్మడుపండ్లు, చిట్టీతపండ్లు వీనిని సమభాగములుగ గ్రహించి పానకము (షర్బతు) సిద్ధముచేసికొని కొంచెము పచ్చకర్పూరమును చేర్చి గ్రీష్మఋతువునందు సేవించినయెడల తాపము,దప్పి నశించును. ఇయ్యది పంచసారసానకమని చెప్పబడును. పైయోగమునందు చక్కెరను జెప్పకపోయినను పైవస్తువులనన్నిటిని కషాయము కాచి ఆకషాయములో చక్కెరను జేర్చి షర్బతువలె సిద్ధము జేసికొనవలయును.

కొండఱు నేయి, పిప్పళ్లు, పచ్చకర్పూరము, తేనె, చక్కెర యీఅయిదు వస్తువులతో కూడుకొనిన క్షీరమే పంచసారపానక మని చెప్పుచున్నారు.

వర్షాసుహితాహితమాహ

మూ. వర్షాసు ప్రబలో వాయు స్తస్మా న్మిష్టాదయ స్త్రయః
రసా స్సేవ్యా విశేషేణ పవనస్యోపశాన్తయే. ॥౩౪

తా:—వర్షఋతువునందు వాతము బలముకలదిగా నుండును కాబట్టి ఆఋతువునందు వాతశమనముకొఱకు మధురామ్ల లవణరసములు గలపదార్థములను అధికముగ సేవించవలయును.

మూ. భవే ద్వర్షాసు వపుషి క్లిన్నత్వం యద్విశేషతః
తత్క్లేద శాన్తయే సేవ్యా అపి కట్వాదయ స్త్రయః. ॥౩౫

తా:— వర్షఋతువునందు విశేషముగ శరీరమునందు ఆర్ద్రత జనించును. దానిని శమింపజేయుటకై కటుతిక్తకషాయరసములుగల పదార్థములనుకూడ సేవించవలయును.

మూ. స్వేదనం మర్దనం సేవ్యం దధ్యుష్ణం జాఙ్గలామిషమ్
గోధూమా శ్శాలయో మాషా జలం కౌపం దివ శ్చ్యుతమ్. ॥౩౬

తా:—స్వేదనము (చెమటపట్టించుట), మర్దనము (శరీరమును పిసికించుకొనుట), పెరుగు, ఉష్ణకరమైన జాంగలజంతుమాంసము, గోధుమలు, పరిబియ్యము, మినుములు, కూపోదకము, అంతరిక్షోదకము ఇవి వర్షఋతువునందు హితకరములుగ నుండును.

మూ. న భజే త్పూర్వపవనం వృష్టిం ఘర్మం హిమం శ్రమం
నదీనీరం దివాస్వాపం రూక్షం నిత్యం చ మైథునమ్. ౫౩౭

తా —వర్షఋతువునందు తూర్పుగాలి, వర్షము, ఎండ, మంచు, బడలికను గలిగించుపనులు, నదీజలము, పగటినిద్ర, రూక్షపదార్థములు, ప్రతిదినము మైథునము అనువీనిని వర్జించవలయును.

శరదిహితాహితమాహ

మూ. సర్పి స్స్వాదుకషాయతిక్తకరసా య చ్ఛీతలం యల్లఘు
క్షీరం స్వచ్ఛసితైక్షవః పటురస స్స్వల్పః పలం జాఙ్గలమ్.
గోధూమా యవముద్గశాలిసహితా నాదేయ మంశూదకమ్
చంద్ర శ్చన్దన మిన్దురాజిరజనీ మాల్యం పటో నిర్మలః. ౫౩౮

విశ్రామ స్సుహృదాం గణేషు మధురా వాచ స్సరఃక్రీడనమ్
పిత్తానాం చ విరేచనం బలవతో యుక్తం సిరామోక్షణమ్
ఏతా న్యత్ర ఘనావసానసమయే పథ్యాని ముఞ్చే ద్దధి
వ్యాయామామ్లకటూష్ణతీక్ష్ణదివసస్స్వప్నం హిమం చాతపమ్. ౫౩౯

తా;—ఘృతము, మధురకషాయతిక్తరసములుగల ద్రవ్యములు, శీతవీర్యముగలవస్తువులు, లఘుద్రవ్యములు, క్షీరము, శుభ్రమైనచక్కెర, చెఱకుబెల్లము, స్వల్పముగ లవణరసము, జాంగలమాంసము. గోధుమలు, యవలు, పెసలు, శాలిధాన్యము, నదీజలము, అంశూదకము, పచ్చకర్పూరము, చందనము. చంద్రుడుగల రాత్రులు, పుష్పమాలలు నిర్మలమైన వస్త్రములు, మిత్రులతో కలసి మృదుమధుర సల్లాపము లాడుచుండుట, సరస్సులలో క్రీడించుట, పిత్తహరములైన ద్రవ్యములచే విరేచనము చేసికొనుట, బలముగలవారు యుక్తియుక్తముగ రక్తమోక్షణము జేసికొనుట: అను నివియన్నియు శరదృతువునందు హితకరములు. పెరుగు, వ్యాయామము, అమ్లరసము, కటురసము ఉష్ణవీర్యము తీక్ష్ణగుణము ఇవిగల పదార్థములు, పగటినిద్ర, మంచు, ఎండ, ఇవి శరదృతువునందు అహితములు.

మూ. దివా రవికరై ర్జుష్టం నిశి శీతకరాంశుభిః
జ్ఞేయ మంశూదకం నామ స్నిగ్ధం దోషత్రయాపహమ్. ౫౪౦

తా:—పగటియందు సూర్యకిరణములచే తప్తమైనదియు, రాత్రియందు చంద్రకిరణములచే చల్లబడినదియు నగుజలము అంశూదక మని జెప్పబడును. ఇది స్నిగ్ధముగను, దోషత్రయమునుహరించునదిగను ఉండును.

మూ. తప్తం తప్తాంశుకిరణై శ్శీతం శీతాంశురశ్మిభిః
సమన్తాదప్యహోరాత్ర మగస్త్యోదయనిర్విషమ్. ౫౪౧
శుచి హంసోదకం నామ నిర్మలం మలజి జ్జలమ్
నాభిష్యన్ది న వా రూక్షం పానాది ష్వమృతోపమమ్. ౫౪౨

తా:—పగలంతయు సూర్యకిరణములచే తపింపబడి రాత్రియంతయు చంద్రకిరణములచే చల్లబడి అగస్త్యనక్షత్రోదయమునలన విషరహితమై నిర్మలమైన జలము హంసోదక మనబడును.

ఇది పవిత్రమైనదిగను, మలములను హరించునదిగను అభిష్యన్దగుణము, రూక్షగుణము లేనిదిగను. స్నానపానాదులయందు అమృతతుల్యమైనదిగను నుండును.

మూ. ఇక్షవ శ్శాలయో ముద్గాః సరోఽమ్భః క్వథితం పయః
శర ద్యేతాని పథ్యాని ప్రదోషే చేన్దురశ్మయః. ౫౪౩

తా:—చెఱకు, వరిబియ్యము, పెసలు, కొలనునీరు, కాచినపాలు, ప్రదోషకాలమునందలి వెన్నెల ఇవి శరదృతువునందు హితకరములు.

హేమన్తేహితాహితమాహ

మూ. ప్రాత ర్భోజన మమ్ల మిష్టలవణా నభ్యఙ్గఘర్మశ్రమాన్
గోధూమైక్షవశాలి మాష పిశితం పిష్టం నవాన్నం తిలాన్
కస్తూరీం వరకుఙ్కుమాగురుయుతా ముష్ణామ్బు శౌచేఽనలమ్
స్నిగ్ధం స్త్రీషు సుఖం గురూష్ణవసనం సేవేత హేమన్తకే. ౫౪౪

తా:—ప్రాతఃకాలముననే భోజనముచేయుట, మధురామ్ల లవణ రసములుగల పదార్థములను భుజించుట, అభ్యంగము, మితముగ నెండలో సంచరించుట, వ్యాయామము చేయుట, గోధుమలు, చెఱకు బెల్లము, శాలిధాన్యము, మినుములు, మాంసము, పిండి పదార్థములు, అప్పుడువండినయన్నము, నువ్వులు వీనినితినుట, కస్తూరి, కుంకుమపువ్వు, అగరు వీనిని గలిపి శరీరమునకు అలదుకొనుట, శౌచకార్యములందు ఉష్ణోదకము నుపయోగించుట, నిప్పుసెగను చలికాచుకొనుట, స్నిగ్ధపదార్థసేవనము, స్త్రీసంభోగము, లావుగను వెచ్చగను నుండు దుస్తులను ధరించుట అనునివి హేమన్తఋతువునందు హితకరములు.

మూ. ఋతు ష్వేషు య ఏతై స్తు విధిభి ర్వర్తతే నరః
దోషా నృతుకృతా న్నైవ లభతే స కదాచన. ౫౪౫

తా:—ఈ ఋతుచర్యల ననుసరించి వర్తించువాడు ఆయాఋతుదోషములవలన జనించు రోగములను పొందడు.

మాన పరిభాషా

మూ. న మానేన వినా యుక్తి ర్ద్రవ్యాణాం జాయతే క్వచిత్
అతః ప్రయోగకార్యార్థం మాన మత్రోచ్యతే మయా, ౫౪౬

తా:—మానపరిభాషను తెలియనియెడల ఔషధ నిర్మాణమునుగాని ఔషధసేవనమునుగాని చేయుటకు వీలుపడదు గనుక ప్రయోగసౌకర్యముకొరకు మానపరిభాషను మొదట జెప్పెదను.

మూ. మానం చ ద్వివిధం ప్రోక్తం కాలిఙ్గం మాగధం తథా
కాలిఙ్గా న్మాగధం శ్రేష్ఠ మితి మానవిదో విదుః. ౧౪౭

తా:—కాళింగమానమనియు, మాగధమానమనియు మానము (కొలతలు తూనికలు) రెండు విధములు. కాళింగమానమునకంటె మాగధమానము శ్రేష్ఠమైనది అని మానపరిభాషావేత్తలు వచించెదరు.

మాగధం మానమ్

మూ. త్రసరేణు ర్బుధైః ప్రోక్తం స్త్రింశతా పరమాణుభిః
త్రసరేణు స్తు పర్యాయనామ్నా వంశీ నిగద్యతే. ౧౪౮
జాలాన్తరగతై స్సూర్యకరై ర్వంశీ విలోక్యతే
షడ్వంశీభి ర్మరీచీ స్యా త్తాభి ష్షడ్భి శ్చ రాజికా. ౧౪౯
తిసృభీ రాజకాభి శ్చ సర్షపః ప్రోచ్యతే బుధైః
యవోఽష్టసర్షపైః ప్రోక్తో గుఞ్జా స్యా త్తచ్చతుష్టయమ్. ౧౫౦
షడ్భి స్తు రక్తికాభి స్స్యా న్మాషకో హేమధాన్యకౌ
మాషై శ్చతుర్భి శ్శాణ స్స్యా ద్ధరణ స్స నిగద్యతే. ౧౫౧
టఙ్క స్స ఏవ కథిత స్తద్ద్వయం కోల ఉచ్యతే
క్షుద్రభో వటక శ్చైవ ద్రంక్షణ స్స నిగద్యతే. ౧౫౨
కోలద్వయం తు కర్ష స్స్యా త్సప్రోక్తః పాణిమానికా
అక్షః పిచుః పాణితలం కిఞ్చిత్పాణి శ్చ తిన్దుకమ్. ౧౫౩
బిడాలపదకం చైవ తథా షోడశికా మతా
కరమధ్యో హంసపదం సువర్ణం కవలగ్రహః. ౧౫౪
ఉదుమ్బరం చ పర్యాయైః కర్ష. ఏవ నిగద్యతే
స్యా త్కర్షాభ్యా మర్ధపలం శుక్తి రష్టమికా తథా. ౧౫౫

తా:—ముప్పది పరమాణువులు ఒక త్రసరేణువు అనబడును. ఆ త్రసరేణువునకు వంశియని పర్యాయపదముగలదు. కిటికీసందులనుండి వ్యాపించిన సూర్యకిరణములలో గన్పడు అణువునకు వంశి యని పేరు. ఆరువంశీలు ఒకమరీచి, ఆరుమరీచులు ఒక రాజిక, మూడురాజికలు ఒక సర్షపము, ఎనిమిది సర్షపములు ఒకయవము, నాలుగు యవలు ఒకగుంజ. ఆరుగుంజలు ఒకమాషము, దీనకే హేమమనియు

ధాన్యకమనియు పేర్లుకలవు. నాలుగుమాషములు ఒకశాణము అనబడును, దీనికిధరణము, టంకము అని పర్యాయపదములు కలవు. రెండుశాణములు ఒకకోలము, దీనికి క్షుద్రము, వటకము, ద్రంక్షణము అని పర్యాయపదములు కలవు. రెండుకోలములు ఒకకర్షము. దీనికి పాణిమానిక. అక్షము, పిచువు, పాణితలము, కించిత్పాణి, తిందుకము, బిడాలపదకము, షోడశిక, కరమధ్యము, హంసపదము, సువర్ణము, కవలగ్రహము, ఉదుంబరము అనునివి పర్యాయపదములు. రెండుకర్షములు అర్ధపలము, దీనికిశుక్తియనియు, అష్టమికయనియు పర్యాయపదములు గలవు.

మూ. శుక్తిభ్యాం చ పలం జ్ఞేయం ముష్టి రామ్రం చతుర్థికా
ప్రకుఞ్చ ష్షోడశీ బిల్వం పల మేవాత్ర కీర్త్యతే. ౫౫౬
పలాభ్యాం ప్రసృతి ర్జ్ఞేయా ప్రసృత శ్చ నిగదత్యే
ప్రసృతిభ్యా మఞ్జలి స్స్యాత్కుడవోఽర్ధశరావకః. ౫౫౭
అష్టమానం చ విజ్ఞేయం కుడవాభ్యాం చ మానికా
శరావోఽష్టపలం తద్వత్ జ్ఞేయ మత్ర విచక్షణైః. ౫౫౮
శరావాభ్యాం భవే త్ప్రస్థః చతుఃప్రస్థై స్తథాఽఽఢకమ్
భాజనం కంసపాత్రం చ చతుష్షష్టిపలం చ తత్. ౫౫౯
చతుర్భి రాఢకై ర్ద్రోణః కలశో నల్వణోఽర్మణః
ఉన్మాన శ్చ ఘటో రాశి ర్ద్రోణపర్యాయసంజ్ఞికాః. ౫౬౦
ద్రోణాభ్యాం శూర్పకుమ్భౌ చ చతుష్షష్టిశరావకః
శూర్పాభ్యాం చ భవే ద్ద్రోణీ వాహో గోణీ చ సా స్మృతా. ౫౬౧
ద్రోణీ చతుష్టయం ఖారీ కథితా సూక్ష్మబుద్ధిభిః
చతుస్సహస్రపలికా షణ్ణవత్యధికా చ సా. ౫౬౨
పలానాం ద్విసహస్రం చ భార ఏకః ప్రకీర్తితః
తులా పలశతం జ్ఞేయా సర్వత్రైవం వినిశ్చయః. ౫౬౩

తా. రెండుశుక్తులుఒకపలము. దీనికిముష్టి, ఆమ్రము, చతుర్థిక, ప్రకుంచము, షోడశి, బిల్వము అని పర్యాయపదములు గలవు. రెండుపలములు ఒకప్రసృతియనియు, ప్రసృతమనియు జెప్పబడును. రెండుప్రసృతులు ఒకఅంజలి. దీనికి కుడవము అర్ధశరావకము, అష్టమానము అనునివి పర్యాయపదములు. రెండుకుడవము లొకమానిక. దీనికి శరావము, అష్టపలము అనునివి పర్యాయపదములు. రెండుశరావము లొకప్రస్థము. నాలుగుప్రస్థము లొకఆఢకము. దీనికిభాజనము, కంసము, పాత్రము, చతుష్షష్టిపలము అనునివి పర్యాయపదములు. నాలుగుఆఢకములు ఒకద్రోణము. దీనికి కలశము, నల్వణము, అర్మణము ఉన్మానము, ఘటము, రాశి యనునివి పర్యాయపదములు.

రెండుద్రోణములు ఒకశూర్పము. దీనికి కుంభము, చతుష్షష్టిశరావకము అనునివి పర్యాయపదములు. రెండుశూర్పములు ఒకద్రోణి, దీనికి వాహము, గోణి యనుపర్యాయపదములు కలవు. నాలుగు ద్రోణులు (పదునారుద్రోణములు) ఒకఖారి. ఇయ్యది నాలుగువేలతొంబదియారుపలముల పరిమాణము గలది. రెండువేలపలములు ఒకభారమనియు నూరుపలములు ఒకతులయనియు, తెలిసికొనవలయును.

మూ. మాషటఙ్కాక్షబిల్వాని కుడవః ప్రస్థ మాఢకమ్
రాశి ర్గోణీ ఖారికేతి యథోత్తరచతుర్గుణాః. ౫౬౪

తా:— మాషము, టంకము, అక్షము, బిల్వము, కుడవము, ప్రస్థము, ఆఢకము, రాశి, గోణి, ఖారి ఇయ్యవి మాషము మొదలుకొని ఒకదానికంటె నొకటి నాలుగురేట్లు అధికము అని తెలియవలయును.

మూ. గుఞ్జాదిమాన మారభ్య యావ త్స్యాత్కుడవస్థితిః
ద్రవార్ద్రశుష్కద్రవ్యాణాం తావన్మానం సమం మతమ్. ౫౬౫
ప్రస్థాదిమాన మారభ్య ద్విగుణం తు ద్రవార్ద్రయోః
మానం తథా తులాయా స్తు ద్విగుణం న క్వచి త్స్మృతమ్. ౫౬౬

తా:— గుంజాపరిమాణము మొదలు కుడవపరిమాణమువరకు ద్రవద్రవ్యములు, పచ్చివస్తువులు ఎండువస్తువులు వీనినిసమానముగనే గ్రహించవలయును.

ప్రస్థము మొదలు ద్రవద్రవ్యములను, పచ్చివస్తువులను ద్విగుణముగ చేర్చుకొనవలయును, తులయను పరిమాణము చెప్పినచోట మాత్రము నూరుపలములనే గ్రహించవలయును కాని, రెండింతలు గ్రహించరాదు.

మూ. మృద్వృక్షవేణులోహాదే ర్భాణ్డం యచ్చతురఙ్గులమ్
విస్తీర్ణం చ తథోచ్చంచ తన్మానం కుడవం వదేత్. ౫౬౭

తా:— మట్టి, కొయ్య, వెదురు, ఇనుము మొదలగువానిచే చేయబడి నాలుగుఅంగుళముల విస్తీర్ణమును అంతియెత్తును గలిగియుండు పాత్రము కుడవ మనబడును.

కాలిఙ్గమానం

మూ. స్థితిర్నాస్త్యేవ మాత్రాయాః కాల మగ్నిం వయో బలమ్
ప్రకృతిం దోషదేశౌ చ దృష్ట్వా మాత్రాం ప్రకల్పయేత్. ౫౬౮

తా:— మాత్రకు ఒకనిర్ణయములేదు గనుక కాలము, జఠరాగ్ని, వయస్సు, బలము, ప్రకృతి, దోషము, దేశము వీనిననుసరించి వైద్యుడు మాత్రానిర్ణయమును చేయవలయును.

మూ. యతో మన్దాగ్నయో హ్రస్వా హీనసత్త్వా నరాః కలౌ
అత స్తు మాత్రా తద్యోగ్యా ప్రోచ్యతే సుజ్ఞసమ్మతా. ౫౬౯

తా:—కలియుగమునందలి మనుష్యులు అగ్నిదీప్తి లేనివారుగను, కురుచవారుగను, సత్వహీనులుగనున్నందున వారికి తగినదియు విద్వత్సమ్మతమైనదియు నగు ఔషధపరిమాణమును (మోతాదును) జెప్పెదను.

మూ. యవో ద్వాదశభి ర్గౌరసర్షపైః ప్రోచ్యతే బుధైః
యవద్వయేన గుఞ్జా స్యా త్త్రిగుఞ్జో వల్ల ఉచ్యతే. ॥౭౦
మాషో గుఞ్జాభి రష్టాభిః సప్తభి ర్వా భవేత్క్వచిత్
స్యాచ్చతుర్మాషకై శ్శాణః సనిష్క ష్టఙ్క ఉచ్యతే. ॥౭౧
గద్యాణో మాషకై ష్షడ్భిః కర్ష స్స్యా ద్దశమాషకః
చతుఃకర్షైః పలం ప్రోక్తం దశశాణమితం బుధైః
చతుఃపలైశ్చ కుడవః ప్రస్థాద్యాః పూర్వవన్మతాః. ॥౭౨

తా॥—పండ్రెండు గౌరసర్షపములు ఒకయవము, రెండుయవలు ఒకగుంజ, మూడుగుంజలు ఒకవల్లము.

ఎనిమిదిగుంజలుగాని యేడుగుంజలుగాని ఒకమాషము, నాలుగుమాషములు ఒకశాణము, దీనికి నిష్కము, టంకముఅనిపర్యాయ పదములుగలవు.

ఆరుమాషములు ఒకగద్యాణము, పదిమాషములు ఒకకర్షము. నాలుగుకర్షములొకపలము, ఇది పదిశాణములపరిమితిగలది. నాలుగుపలములు ఒకకుడవము. ప్రస్థాదులపరిమితినిమాగధ మానమునందు వలెనే యెరుంగవలయును.

మూ. యదౌషధం తు ప్రథమం యస్య యోగస్య కథ్యతే
తన్నామ్నైవ స యోగో హి కథ్యతేఽత్ర వినిశ్చయః. ॥౭౩

తా:—ఏదేని ఒకఔషధయోగమునందు మొదట నేయోషధిపేరు చెప్పబడునో ఆచెప్పబడిన ఓషధినామమున నాయోగమువ్యవహరింప బడును.

ఇయ్యది సాధారణనియమము; కొన్నియెడల ఔషధప్రభావమును బట్టియు, కొన్నిచోటుల ఓషధులసంఖ్యను బట్టియు కొన్నిటికి ఔషధమును కనిపట్టినవారి పేరునుబట్టియు కూడ ఔషధముల పేరులు నిర్ణయింపబడియున్నవి.

ధాన్యఫలకన్దశాకాదిగుణాః

మూ. శ్వేతా రక్తా స్థూలసూక్ష్మా యే చాన్యే శాలయ శ్శుభాః
స్వాదుపాక రసా స్స్నిగ్ధాః వృష్యా బద్ధాల్పవర్చసః. ॥౭౪
కషాయానురసాః పథ్యా లఘవో మూత్రలా హిమాః
షష్టికా వ్రీహిషు శ్రేష్ఠా గౌరా శ్చాసితగౌరతః. ॥౭౫

తా. తెల్లవడ్లు, ఎఱ్ఱవడ్లు, లావువడ్లు, సన్నవడ్లు మొదలగు భేదములచే వ్యవహరింపబడు ధాన్యము లన్నియు మధురరసము మధురవిపాకము గలవిగను, స్నిగ్ధములుగను,వృష్యములుగను, మలమును గట్టిపరచి అల్పముగ వెడలునటుల జేయునవిగను, కషాయరసము అనురసముగాగలవిగను, పథ్యములుగను, లఘుగుణముగలవిగను, మూత్రమును ఎక్కువ చేయునవిగను, శీతవీర్యముగలవిగను ఉండును. వ్రీహిధాన్యములలో షష్టికధాన్యము శ్రేష్ఠమైనది. నలుపు తెలుపు వర్ణములుకలసిన ధాన్యముకంటె తెల్లవడ్లు శ్రేష్ఠము.

మూ. రూక్ష శ్శీతో గురు స్స్వాదుః సరో విడ్వాతకృద్యవః
సన్ధానకారీ మధురో గోధూమః స్థైర్యకృత్సరః. ౫౭౬

తా:— యవధాన్యము రూక్షము, శీతవీర్యము, గురుగుణము, మధురరసము, సరత్వము అనుగుణములు గలిగి మలమును వాతమును వృద్ధిచేయును.

గోధుమలు విరిగినఅవయవములను అతుకుకొనునటుల చేయునవిగను, మధురరసము, సరగుణము, కలవిగను, దార్ఢ్యమును కలిగించునవిగను నుండును.

మూ. యుగన్ధర స్త్రిదోషఘ్నః స్వాదుః పథ్యో రసాయనః. ౫౭౭

తా:—యుగంధరమను ధాన్యము (మొక్కజొన్న) త్రిదోషహరముగను, మధురముగను, పథ్యముగను, రసాయనగుణముగలదిగను ఉండును.

మూ. ముద్గాఢకీమసూరాది శిమ్బీధాన్యం విబన్ధకృత్
కషాయం స్వాదు సఙ్గ్రాహి కటుపాకం హిమం లఘు
మేదశ్శ్లేష్మాస్రపిత్తేషు హితం లేపోపసేకయోః. ౫౭౮

తా:—పెసలు, కందులు, చిరుశనగలు, మొదలగు శింబీధాన్యములు స్రోతస్సులను బంధించునవిగను, కషాయ మధుర రసములు గలవిగను, గ్రాహిగను, కటువిపాకము గలవిగను, శీతవీర్యము లఘుత్వము గలవిగను, మేదస్సు, శ్లేష్మము రక్తపిత్తము వీనియందు హితకరమైనవిగను, పట్టువేయుట, పిండస్వేదము (ఉపసేకము) వీనియం దనుకూలమైనవిగను ఉండును.

మూ. వరోఽత్ర ముద్గోఽల్పచలః కలాయ స్త్వతివాతలః
చణకో వాతల స్తద్వ త్కులుత్థః కఫవాతహృత్. ౫౭౯

తా:—పైనచెప్పబడిన శింబీధాన్యములలో పెసలు శ్రేష్ఠమైనవి. కొంచెముగ వాతమును కలుగజేయును. బటానాలు అధికముగ వాతమును కలిగించును. శనగలు వాతమును వృద్ధిచేయును. ఉలవలు కఫవాతములను హరించును.

మూ. మాద్గ స్తు పథ్య స్సంశుద్ధవ్రణకణ్ఠాక్షిరోగిణామ్
వాతానులోమీ కౌలుత్థో గుల్మతూనీప్రతూనిజిత్. ౫౮౦

తా:— పెసలకట్టు వమనవిరేచనములు చేసికొనినవారికిని, వ్రణితునకును, కంఠరోగము

నేత్రరోగము గలవారికిని మిక్కిలి పథ్యముగనుండును. ఉలవకట్టు వాతమునకు అనులోమగతిని గలుగ జేయును. గుల్మము, తూని, ప్రతితూని అను రోగములను హరించును.

మూ. హృద్యం పటోలం కృమిజిత్ స్వాదు శీతం రుచిప్రదమ్
పటోలపత్రం పిత్తఘ్నం నాలం తస్య కఫాపహమ్
ఫలం త్రిదోషశమనం మూలం చాస్య విరేచనమ్. ౫౪-౧

తా:—పొట్లకాయ హృదయమునకు హితమైనదిగను, క్రిమిహరముగను, మధురముగను, శీతవీర్యముగలదిగను, రుచిగలిగించునదిగను ఉండును. పొట్లాకు పిత్తమును హరించును. పొట్లతీగ కఫమును హరించును. పొట్లపండు త్రిదోషములను హరించును. పొట్లవేరు విరేచనమును జేయును.

మూ. పిత్తలం దీపనం భేది వాతఘ్నం బృహతీద్వయం. ౫౪-౨

తా:—వాకుడు, ములక యను నీరెండును పిత్తవర్ధకములుగను, అగ్నిదీప్తిని గలిగించునవిగను, మలములను భేదించునవిగను, వాతమును హరించునవిగను ఉండును.

మూ. కారవేల్లం సతిక్తం స్యా ద్దీపనం కఫజిత్పరమ్
కర్కోటకం జ్వర శ్వాస దద్రుకుష్ఠ విషాపహమ్. ౫౪-౩

తా:—కాకరకాయ చేదుగను, అగ్నిదీప్తిని గలిగించునదిగను, కఫమును హరించునదిగను ఉండును. అడవి కాకర జ్వరము, శ్వాస, దద్రుకుష్ఠము, విషదోషము వీనిని హరించును.

మూ. వార్తాకం కఫవాతఘ్నం కిఞ్చి త్పిత్తప్రకోపనమ్
సరలం మూత్రలం ప్రోక్తం బలకృ ద్బాల మేవ తత్. ౫౪-౪

తా;—వంకాయ కఫవాతములను హరించును. కొంచెము పిత్తమును ప్రకోపింపజేయును. లేతవంకాయ మలమూత్రములను వెడలించునదిగను, బలకారిగను ఉండును.

మూ. భేణ్డీ త్వమ్లరసా సోష్ణా గ్రాహికా రుచికారికా
బిమ్బాఫలం స్వాదు శీతం స్తమ్భనం లేఖనం గురు
పిత్తాస్ర దాహ శోషఘ్నం వాతాధ్మానవిబన్ధకృత్. ౫౪-౫

తా:—భేణ్డి (బెండకాయ) పుల్లగను, ఉష్ణవీర్యముగలదిగను, మలమును కట్టునదిగను, రుచిని గలిగించునదిగను ఉండును. దొండపండు మధురముగను, శీతవీర్యముగలదిగను, స్తంభనము చేయునదిగను, లేఖనకారిగను, గురుగుణముగలదిగను, రక్తపిత్తము తాపము వాపు వీనిని బోగొట్టునదిగను ఉండును. వాతము, ఆధ్మానము, మలబంధము వీనిని కలిగించును.

మూ. కూష్మాణ్డం బృంహణం శీతం గురు పిత్తాస్రవాతజిత్
బాలం పిత్తాపహం శీతం మధ్యమం కఫకారకమ్. ౫౪-౬
పక్వం నాతిహిమం స్వాదు సారకం దీపనం లఘు
వస్తిశుద్ధికరం చేతోరోగ దోషత్రయాపహమ్. ౫౪-౭

తా:—కూష్మాండము (బూడిదగుమ్మడికాయ) బలుపును గలిగించునదిగను, శీతవీర్యముకలదిగను, గురుగుణముకలదిగను, రక్తపిత్తము, వాతము వీనిని బోగొట్టునదిగను ఉండును. లేతగుమ్మడికాయ పిత్తమును పోగొట్టును, శీతవీర్యముగ నుండును. కొంచెము ముదిరినకాయ కఫమును ప్రకోపింపజేయును. బూడిదగుమ్మడిపండు కొంచెముగ శైత్యగుణముగలదిగను, మధురముగను, మలములను వెడలించునదిగను, అగ్నిదీప్తిని గలిగించునదిగను, లఘువుగను, వస్తిశోధనము చేయునదిగను, అపస్మారము మొదలగు మానసిక వ్యాధులను పోగొట్టునదిగను, త్రిదోషహరముగను ఉండును.

మూ. మిష్టతుమ్బీఫలం వృష్యం కఫపిత్తహరం గురు
కటుతుమ్బీ హిమా హృద్యా పిత్తకాసకఫాపహా. ౫౮౮

తా:—తియ్యనిసొరకాయ వీర్యవృద్ధిని చేయునదిగను, గురుగుణముగలదిగను, కఫపిత్తములను హరించునదిగను ఉండును. చేదుసొరకాయ శీతవీర్యముగలదిగను, హృదయమునకు బలమునిచ్చునదిగను, పిత్తమును, కాసమును, కఫమును పోగొట్టునదిగను ఉండును.

మూ. త్రపుసం మూత్రలం శీతం రూక్షం పిత్తాస్రకృచ్ఛ్రజిత్
తత్పక్వ ముష్ణ మమ్లం స్యాత్పిత్తలం కఫవాతజిత్. ౫౮౯

తా:—దోసకాయ మూత్రమును వృద్ధిజేయునదిగను, శీతవీర్యముగలదిగను, రూక్షగుణముగలదిగను, రక్తపిత్తము, మూత్రకృచ్ఛ్రము వీనిని పోగొట్టునదిగను ఉండును. దోసపండు ఉష్ణవీర్యము ఆమ్లరసము గలిగి పిత్తమును ప్రకోపింపజేయును. కఫవాతములను హరించును.

మూ. కోశాతకీ లఘు స్తిక్తా రూక్షాఽఽమాశయశోధినీ
శోఫ పాణ్డూదర ప్లీహ కుష్ఠార్శః కఫపిత్తజిత్
*తత్ఫలం భేదనం శీతం లఘు మేహ ‡ త్రిదోషజిత్. ౫౯౦

తా:—చేదుబీర లఘువుగను, చేదుగను, రూక్షముగను, ఆమాశయమును శోధించునదిగను, వాపు, పాండు, ఉదరము, ప్లీహము, కుష్ఠము, అర్శస్సు, కఫపిత్తములు వీనిని హరించునదిగను నుండును. చేదుబీరపండు మలములను భేదించునదిగను, శీతవీర్యము గలదిగను, లఘుగుణము గలదిగను, మేహము, త్రిదోషములు వీనినిహరించునదిగను నుండును.

మూ. శతపుష్పా కటు స్స్నిగ్ధాతిక్తోష్ణా శ్లేష్మవాతహా
రుచ్యా వస్తిహితా నేత్ర్యా బద్ధవిట్కృమిశుక్రనుత్. ౫౯౧

తా:—సదాపాకు కటురసము, స్నిగ్ధగుణము, తిక్తరసము, ఉష్ణవీర్యము ఈగుణములుగలదిగను, కఫవాతములను హరించునదిగను, రుచిని గలిగించునదిగను, వస్తికిని నేత్రములకును హితకరమైనదిగను, మలబంధము క్రిములు శుక్రము వీనిని హరించునదిగను ఉండును.

మూ. వాస్తుకం గ్రహణీ కుష్ఠ త్రిదోషార్శో హరం సరమ్
తద్వ ల్లఘుకలా చిల్లీ కాకమాచీ చ మేథికా. ౫౯౨

---

* పా:—తత్పత్రం. ‡ పా:—విశోషజిత్.

తా:—వాస్తుకము (చక్రవర్తికూరభేదము) చిలుకకూర, (పలుచని ఆకులుగలది) కొచికూడ మెంతికూర, ఇవిగ్రహణీవ్యాధిని, కుష్ఠమును, త్రిదోషములను, మూలవ్యాధినిహరించునవిగను. సరగుణముగలవిగను నుండును.

మూ. చక్రవర్త్యభిధం శాకం గుణై ర్వాస్తుకవన్మతమ్
సరం శీతం త్రిదోషఘ్నం లఘు దీపనపాచనమ్. శ్లో ౩

తా:—చక్రవర్తికూర వాస్తుకముతో సమానమైన గుణముకలదిగను. సరగుణము శీతవీర్యము కలిగి త్రిదోషములను హరించునదిగను, లఘుగుణము దీపనగుణము పాచనగుణము ఇవిగలదిగను ఉండును.

మూ. తణ్డులీయో హిమో రూక్షో విషపిత్తాస్రకాసజిత్
చాఙ్గేరీ కఫ వాతాస్ర సంగ్రహణ్యతిసారజిత్. శ్లో ౪

తా:—చిర్రికూర శీతవీర్యముగను, రూక్షముగను, విషదోషము, రక్తపిత్తము, కాస వీనిని పోగొట్టునదిగను ఉండును.

పులిచింతాకు కఫము, వాతరక్తము, గ్రహణీవ్యాధి, అతిసారము వీనిని పోగొట్టును.

మూ. శాకస్తు సర్షపోద్భూతం చక్షుఘ్నం దాహి రోచనమ్
బద్ధవిట్కం బద్ధమూత్రం గురూష్ణంచ త్రిదోషకృత్. శ్లో ౫

తా:—ఆవకూర నేత్రములకు చెరుపు చేయునదిగను, తాపమును రుచిని కలిగించునదిగను, మలమూత్రములను బంధించునదిగను, గురుగుణముగలదిగను, ఉష్ణవీర్యము గలదిగను, త్రిదోషములను ప్రకోపింపజేయునదిగను ఉండును.

మూ. కౌసుమ్భం స్వాదు రూక్షోష్ణం కఫజిత్పిత్తలంలఘు
చణకం శాక ముద్దిష్టం దుర్జరం కఫవాతకృత్. శ్లో ౬

తా:—కుసుమకూర మధురముగను, రూక్షముగను, ఉష్ణవీర్యముగలదిగను, కఫమును హరించునదిగనుపిత్తమును ప్రకోపింపజేయునదిగను, లఘుగుణము గలదిగను ఉండును.

శనగకూర ఆలస్యముగ జీర్ణమగునదిగను, కఫవాతములను ప్రకోపింపజేయునదిగను ఉండును.

మూ. శిగ్రు స్తీక్ష్ణో లఘు ర్గ్రాహీ వహ్నిదః కఫవాతజిత్
తీక్ష్ణోష్ణో విద్రధి ప్లీహ వ్రణఘ్న శ్చా*మ్లపిత్తజిత్. శ్లో ౭

తా:—మునగకాయ తీక్ష్ణముగను, లఘుగుణము గలదిగను, గ్రాహిగను, అగ్నిదీప్తికరముగను, కఫవాతములను హరించునదిగను, తీక్ష్ణగుణము ఉష్ణవీర్యముగలదిగను. విద్రధి ప్లీహరోగము వ్రణములు ఆమ్లపిత్తము వీనిని హరించునదిగను ఉండును.

గ్రన్థాన్తరే:—

మూ. మధుశిగ్రుః కటు స్తిక్తః శోఫఘ్నో దీపనస్సరః
తత్పత్రం వాతపిత్తఘ్నం చక్షుష్యం స్వాదు శీతలమ్. శ్లో ౮

---

* పా:— రక్తపిత్తకృత్.

తా:—మఱియు మధుశిగ్రు మునగభేదము కారముగను, చేదుగను, వాపును పోగొట్టునదిగను, అగ్నిదీప్తిని కలిగించునదిగను, సరగుణము గలదిగను ఉండును. మునగాకు వాతపిత్తములను హరించునదిగను, నేత్రములకు హితమైనదిగను, మధురముగను, శీతవీర్యము కలదిగను ఉండును.

మూ. శిగ్రుజం కుసుమం స్వాదు కఫపిత్తహరం గురు
సకషాయం తథా గ్రాహి చక్షుష్యం కృమినాశనం. ౫౯౯

తా:—మునగపువ్వు మధురముగను కషాయరసము అనురసముగ గలదిగను, గ్రాహిగను, నేత్రములకు హితమైనదిగను, క్రిములను చంపునదిగను, గురుగుణముగలదిగను, కఫపిత్తములను హరించునదిగను ఉండును.

మూ. శోభాఞ్జనఫలం స్వాదు కషాయం కఫపిత్తజిత్
శూల కుష్ఠ క్షయ శ్వాస గుల్మఘ్నం దీపనం పరమ్. ౬౦౦

తా:—మునగకాయ మధురముగను, కొంచెము వగరుగను, కఫపిత్తములు, శూల, కుష్ఠము క్షయ, శ్వాస, గుల్మము వీనిని పోగొట్టునగను అగ్నిని దీపింపజేయునదిగను ఉండును.

మూ. ఆర్ద్రా కుస్తుమ్బురీ కుర్యాత్స్వాదు సౌగన్ధ్య హృద్యతాః
శుష్కా స్నిగ్ధా స్వాదుపాకా కషాయా కటుకా లఘుః. ౬౦౧

తా:—కొత్తిమిరిఆకు స్వాదుగను, సుగంధముగలదిగను, హృదయమునకు హితకరముగను ఉండును.

ఎండినధనియాలు స్నిగ్ధముగను, మధురవిపాకముగలదిగను, వగరుగను, కారముగను, లఘుగుణము కలదిగను ఉండును

మూ. కదలీకుసుమం తిక్తం కషాయం గ్రాహి దీపనమ్
ఉష్ణవీర్యం బలాసఘ్నం తద్గుణం చాస్ఫుటందలమ్. ౬౦౨

తా:—అరటిపూవు తిక్త కషాయరసములు గలదిగను, మలమును బంధించునదిగను, అగ్నిదీప్తిని కలిగించునదిగను, ఉష్ణవీర్యముకలదిగను కఫమును హరించునదిగను ఉండును. అరటిమోవు పైగుణములనే కలిగియుండును.

మూ. అగస్త్యపుష్పం శిశిరం చతుర్థజ్వరశాన్తికృత్
నక్తాన్ధ్య నాశనం ప్రోక్తం దీపనం శ్లేష్మపిత్తనుత్. ౬౦౩
సతిక్తం కటుకం పాకే కషాయం వాతలం మతమ్
అగస్త్యశిమ్బిః సదృశో గుణైః పుష్పస్య దుర్జరః. ౬౦౪

తా:—అగిసెపువ్వు శీతవీర్యముగలదిగను, చాతుర్థికజ్వరము, రేజీకటి వీనినిపోగొట్టునదిగను, దీపనకారిగను, శ్లేష్మపిత్తములను హరించునదిగను, తిక్తరసముగలదిగను, కటువిపాకముగలదిగను, కషాయరసము అనురసముగగలదిగను, వాతమును ప్రకోపింపజేయునదిగను ఉండును.

అగిసెపిందెలు పుష్పముయొక్క గుణములనే కలిగి ఆలస్యముగ జీర్ణమగునదిగనుండును.

మూ. శతపత్రీ తరుణ్యుక్తా కర్ణికా చారుకేసరా
సహాకుమారీ గన్ధాఢ్యా లాక్షాపుష్పా౽తిమఞ్జులా. ౬౦౫
శతపత్రీ హిమా హృద్యా గ్రాహిణీ శుక్రలా లఘుః
దోషత్రయాస్రజి ద్వర్ణ్యా తిక్తా కట్వీ చ పాచనీ. ౬౦౬

తా:— శతపత్రి, తరుణి, కర్ణిక, చారుకేసర, మహాకుమారీ, గంధాఢ్య, లాక్షాపుష్ప, అతిమంజుల అనునివి గులాబిపుష్పమునకు పర్యాయపదములు. దీనిని కొందరు చేమంతిభేదమనియెదరు.

ఇయ్యది శీతవీర్యముగలదిగను, హృదయమునకు హితకరమైనదిగను, గ్రాహిగను, శుక్రమును వృద్ధిచేయునదిగను, లఘుగుణము గలదిగను, త్రిదోషములను రక్తదోషమును హరించునదిగను, శరీరమునకు కాంతినొసంగునదిగను, చేదుగను, కారముగను, పాచనము చేయునదిగను ఉండును.

మూ. మూలకం బాలకం రుచ్యం వీర్యోష్ణం పాచనం లఘు
మహత్తదేవ రూక్షోష్ణం గురు దోషత్రయప్రదమ్. ౬౦౭

తా:—లేతముల్లంగి రుచిని గలిగించునదిగను, ఉష్ణవీర్యము గలదిగను, ఆహారమును పచనము చేయునదిగను, లఘుగుణముగలదిగను ఉండును. ముదురుముల్లంగి రూక్షముగను, ఉష్ణవీర్యముగలదిగను, గురుగుణము గలదిగను, త్రిదోషములను ప్రకోపింపజేయునదిగను ఉండును.

మూ. సూరణో దీపనో రూక్షః కఫార్శఃకృమిజిల్లఘుః
తద్వ ద్వన్యో విశేషేణ కఫఘ్నో రక్త పిత్తకృత్. ౬౦౮

తా:—కందగడ్డ అగ్నిదీప్తిని గలిగించునదిగను, రూక్షగుణము లఘుగుణము గలదిగను, కఫము, అర్శస్సు, వీనిని హరించునదిగను ఉండును. అడవికందయు పై గుణములనే కలిగి విశేషముగ కఫమును హరించునదిగను, రక్తపిత్తమును కలుగజేయునదిగను ఉండును.

మూ. క్షీరాన్వితా మూలకతుల్యకన్దా
సప్తాష్టపత్రా సితరక్తకాణ్డా
బిభర్తి యా పల్లవమబ్దశబ్దాత్
సా కఞ్చుకీ శ్వేతవపుర్వరేణ్యా. ౬౦౮-ఎ.

తా:—పాలుగలదియు, ముల్లంగివలె గడ్డగలదియు, యేడెనిమిది ఆకులుగలదియు, తెలుపు యెఱుపు రంగులుగల కాడగలదియు, మేఘగర్జనమునకు చిగురించునదియు, తెల్లనిదియు నగు కంచుకి యను శాకము శ్రేష్ఠమైనదిగ నుండును.

మూ. శ్యామ కర్కశ వారాహవృషణా మానకన్దకా
తామ్బూలవల్లీ ఛదనావల్లీ వారాహకుట్టికా. ౬౦౭-౮.

తా:—శ్యామలవర్ణముగలదిగను, గరుకుగను, వరాహవృషణతుల్యముగను నుండుగడ్డను తాంబూలవల్లి (పెండలపుగడ్డ) యనియు, ఛదనవల్లియనియు, వారాహకుట్టిక యనియు వైద్యులు వచించెదరు.

మూ. గ్రుఞ్జనం మధురం తీక్ష్ణం తిక్తోష్ణం దీపనం లఘు
సంగ్రాహి రక్తపిత్తార్శో గ్రహణీ కఫవాతజిత్. ౬౦౯

తా:—గృంజనము (ఎఱ్ఱముల్లంగి) మధురరసముగలదిగను, తీక్ష్ణముగను, చేదుగను, ఉష్ణవీర్యములఘుగుణము ఇవిగలదిగను, అగ్నిదీప్తికరముగను, మలమును బంధించునదిగను, రక్తపిత్తము మూలవ్యాధి గ్రహణి ఈరోగములను కఫవాతములను హరించునదిగను ఉండును.

మూ. శీతలః కదలీకన్దో గ్రాహీ రూక్షోఽస్రపిత్తజిత్
ఈషత్కషాయః కఫకృద్వాతలః ప్రదరే హితః. ౬౧౦

తా:—అరటిగడ్డ శీతవీర్యము గలదిగను, మలమును బంధించునదిగను, రూక్షగుణము గలదిగను, రక్తపిత్తమును పోగొట్టునదిగను, కొంచెము వగరుగను, కఫవాతములను ప్రకోపింపజేయునదిగను ప్రదరరోగమునందు హితకరముగను ఉండును.

మూ. రూక్షాతిపిత్తకృద్గుర్వీ వాతలా గారవాకుచీ
తిక్తా నోదరిణాంపథ్యా గ్రహణ్యర్శో వికారనుత్. ౬౧౧

తా:—తెల్లబావంచాలు రూక్షగుణము గలవిగను, పిత్తమును ప్రకోపింప జేయునవిగను' గురుగుణము గలవిగను, వాతప్రకోపమును కలిగించునవిగను, చేదుగను, గ్రహణీ, మూలవ్యాధి వీనిని పోగొట్టునవిగను, ఉదరరోగులకు అపథ్యముగను ఉండును.

మూ. క్షుపజం మరిచం రుచ్యం దోషలం సర్వరోగకృత్
విశేషతః ప్రమేహార్శోవికారేషు న శస్యతే
బృహన్మరీచం క్షుపజం తతోఽప్యల్పతరం గుణైః. ౬౧౨

తా:—మిరపకాయలు రుచిని గలిగించునవిగను, దోషప్రకోపమును కలిగించునవిగను సమస్తవ్యాధులను పుట్టించునవిగను, విశేషముగ ప్రమేహవ్యాధి, మూలవ్యాధి వీనియందు చెరుపుచేయునవిగను ఉండును. పెద్దమిరపకాయలు పైనచెప్పబడిన మిరపకాయల గుణములకంటె తక్కువగుణములు కలవిగనుండును.

మూ. క్షీరా కర్కటికా త్వన్యా రాజకర్కటికా చ సా
సుదీర్ఘా రాజిలఫలా గుణైః కులకకర్కటీ. ౧౬౩

తా:—కీరకాయ (దోసకాయభేదము) పొడవుగను, చారలుగలదిగను, దోసకాయగుణములను కలిగియుండుటచేమూత్రమును వెడలించునదిగను, నుండును.

మూ. వాలుకం శ్లేష్మలం స్వాదు లఘు భేది చ పిత్తజిత్
మధురామ్లరసం పిత్తరక్తజి త్పక్వ ముత్తమమ్. ౬౧౪

తా:—బుడమదోసకాయ కఫమును వెడలించునదిగను, మధురముగను, లఘుగుణము గలదిగను, మలములను భేదించునదిగను, పిత్తహరముగను ఉండును. దీనిపండు మధురముగను, పుల్లగను, క్తపిత్తమును హరించునదిగను ఉండును.

మూ. అగ్నిదీప్తికరం శ్వేతం శాకూట మమలం సరమ్
దుర్నామకృమిమేహఘ్నం *కఫపిత్తహరం పరమ్. ౬౧౫

తా:—తెల్లనిశాకూటము (బటిచెంకపండు) అగ్నిదీప్తిని గలిగించునదిగను, నిర్మలముగను, సరగుణము గలదిగను, మూలవ్యాధి, క్రిములు, మేహము, కఫపిత్తములు వీనిని పోగొట్టునదిగను ఉండును.

మూ. దుర్నామహృత్ శ్యామలశాకుటం తు
మన్దాగ్ని విణ్మూత్ర విబన్ధహన్తృ. ౬౧౬

తా:—నల్లశాకూటము (నల్లబటిచెంకపండు) అగ్నిమాద్యమును, మలమూత్రములబంధమును, మూలవ్యాధిని హరించును.

మూ. ద్రాక్షా బాలఫలం కటూష్ణవిశదం పిత్తాస్రదోషప్రదమ్
మధ్యం చామ్లరసం రసాన్తరగతం రుచ్యాతివహ్నిప్రదమ్
పక్వం చే న్మధురం తథాఽమ్లసహితం తృష్ణాస్రపిత్తాపహమ్
పక్వం శుష్కతమం శ్రమార్తిశమనం సన్తర్పణం పుష్టిదమ్. ౬౧౭

మూ. ద్రాక్షా పక్వా సరా శీతా చక్షుష్యా బృంహణీ గురుః
హన్తి తృష్ణా జ్వర శ్వాస వాన్తి వాతాస్ర కామలాః. ౬౧౮

మూ. కృచ్ఛ్రాస్రపిత్త సమ్మోహ దాహ శోష మదాత్యయాన్
ఆమా స్వల్పగుణా గుర్వీ సైవామ్లా రక్తపిత్తకృత్. ౬౧౯

తా:—లేతద్రాక్షకాయలు కటురసము, ఉష్ణవీర్యము, విశదగుణముగలనిగను, రక్తపిత్తమును గలిగించునవిగను ఉండును.

---

* పా. రక్తపిత్తహరమ్.

ముదిరినద్రాక్షకాయలు పుల్లగను, ఇతరరసములు అనురసముగ గలవిగను, రుచినికలిగించు, నవిగను, అగ్నిదీప్తిని కలిగించునవిగను నుండును. ద్రాక్షపండ్లు మధురముగను, కొంచెము పులుపుగను, దప్పిని రక్తపిత్తమును పోగొట్టునవిగను ఉండును. ఎండిన ద్రాక్ష శ్రమను పోగొట్టునదిగను, తృప్తిని, పుష్టిని గలిగించునదిగను ఉండును. బాగుగపండినద్రాక్ష సరగుణముగలదిగను, శీతవీర్యముగలదిగను, నేత్రములకు హితముగను, బలుపును గలిగించునదిగను, గురుగుణము గలదిగను, దప్పి, జ్వరము, శ్వాస, వాంతి, వాతరక్తము కామల, మూత్రకృచ్ఛ్రము, రక్తపిత్తము, మూర్ఛ, తాపము, క్షయ, మద్యపానమువలన గలిగిన మదాత్యయ మనురోగము వీనిని పోగొట్టునదిగను ఉండును పచ్చిద్రాక్ష స్వల్పగుణము కలదిగను, గురుత్వము చేయునదిగను ఉండును. పుల్లగనుండుపచ్చిద్రాక్ష రక్తపిత్తమును కలిగించును.

మూ. ఆమ్రో గ్రాహీ ప్రమేహాస్రకఫపిత్తవ్రణా న్జయేత్
తత్ఫలం బాల మత్యమ్లం రూక్షం దోషత్రయాస్రకృత్. ౬-౨౦

బద్ధాస్థి తాదృగేవోక్తం వాతహారి చ పిత్తలమ్
పక్వ న్తు మధురం వృష్యం స్నిగ్ధం హృద్యం బలప్రదమ్
గురు వాతహరం రుచ్యం వర్ణ్యం శీత మపిత్తలమ్. ౬-౨౧

స న్తర్పణో యః సకలేన్ద్రియాణామ్
బలప్రదో వృష్యతమ శ్చ హృద్యః
స్త్రీషు ప్రహర్షం ప్రచురం దదాతి
ఫలాధిరాజః సహకార ఏవ. ౬-౨౨

రస స్తస్య సర స్నిగ్ధో రోచనో బలవర్ణకృత్
ఆమ్రబీజం కషాయం స్యా చ్ఛర్ద్యతీసారనాశకృత్. ౬-౨౩

ఆమ్రపుష్ప మతీసార కఫపిత్త ప్రమేహనుత్
అస్మృగ్దోషహరం శీతం రుచికృద్దాహనాశనమ్
ఆమ్రస్య పల్లవం రుచ్యం కఫపిత్తవినాశనమ్. ౬-౨౪

తా:—మామిడిచెట్టు సామాన్యముగ మలములను కట్టునదిగను, ప్రమేహము, రక్తదోషము కఫము, పిత్తము, వ్రణములు వీనిని హరించునదిగను ఉండును. మామిడిపిందెలు మిక్కిలిపుల్లగను రూక్షగుణముగలవిగను, త్రిదోషములను రక్తమును ప్రకోపింపచేయునవిగను నుండును. ముట్టెగట్టిన మామిడికాయలు లేతకాయల గుణములనే కలిగి వాతమును హరించునవిగను, పిత్తమును

ప్రకోపింపజేయునవిగనుఉండును. మామిడిపండు మధురముగను, వీర్యవర్ధకముగను, స్నిగ్ధముగను, హృదయమునకు హితకారిగను, బలప్రదముగను, గురుగుణము గలదిగను, వాతమును హరించునదిగను, రుచికరముగను, దేహకాంతి నొసంగునదిగను, శీతవీర్యము గలదిగను, పిత్తమును ప్రకోపింపచేయునదిగను ఉండును.

తియ్యమామిడిపండు సర్వేంద్రియములకు తృప్తిని కలుగజేయునదిగను, బలకరమైనదిగను, శుక్రవర్ధకముగను, హృదయమునకు హితకారిగను, కామోద్దీపకముగను ఉండును.

మామిడిపండ్లరసము స్రోతస్సులయందు శీఘ్రముగ వ్యాపించునదిగను, స్నిగ్ధముగను, రుచిని గలిగించునదిగను, శరీరమునకు బలమును వర్ణమును గలిగించునదిగను ఉండును. మామిడిపప్పు వగరుగను వాంతిని అతిసారమును పోగొట్టునదిగను ఉండును.

మామిడిపూత అతిసారము, కఫము, పిత్తము, ప్రమేహము, రక్తదోషము వీనిని పోగొట్టునదిగను, శీతవీర్యము కలదిగను, రుచిని గలిగించునదిగను, తాపహరముగను ఉండును. మామిడిఇగుళ్ళు రుచిని గలిగించునవిగను, కఫపిత్తములను హరించునవిగను ఉండును.

మూ. పనసం శీతలం పక్వం స్నిగ్ధం పిత్తానిలాపహమ్
బల్యం శుక్రప్రదం హన్తి రక్తపిత్తక్షతక్షయాన్
ఆమం తదేవ విష్టమ్భి వాతలం తువరం గురు. ౬ ౨౫
ఈషత్కషాయం మధురం తద్బీజం వాతలం గురు
తత్ఫలస్య వికారఘ్నం రుచ్యం త్వగ్దోషనాశనమ్. ౬ ౨౬

తా:—పనసపండు శీతవీర్యముగలదిగను, స్నిగ్ధగుణముగలదిగను, పిత్తవాతములను హరించునదిగను, బలప్రదముగను, శుక్రవర్ధకముగను ఉండును. మరియు రక్తపిత్తము, గాయము, క్షయ వీనిని పోగొట్టును. పచ్చి పనసకాయ మలబంధమును గలిగించునదిగను, వాతమును ప్రకోపింపజేయునదిగను, వగరుగను, గురుగుణము గలదిగను ఉండును. పనసగింజ కొంచెము వగరుగను, మధురముగను, వాతమును వృద్ధిచేయునదిగను, గురుగుణముగలదిగను, పనసపండును అధికముగభుజించుటవలన గలిగినవికారమునుపోగొట్టునదిగను, రుచినిబుట్టించునదిగను, చర్మదోషమును హరించునదిగను ఉండును.

మూ. కదలీ యోనిదోషాశ్మ రక్తపిత్తహరా హిమా
తత్కన్దశ్శీతలో బల్యః కేశ్యః పిత్తకఫాస్రజిత్. ౬ ౨౭
తత్ఫల మధురం శీతం విష్టమ్భి బలకృద్గురు
స్నిగ్ధం పిత్తాస్రతృడ్దాహక్షతక్షయ సమీరజిత్. ౬ ౨౮

తా:—అరచెట్టు యోనిదోషమును అశ్మరీరోగమును, రక్తపిత్తమును పోగొట్టునదిగను శీతవీర్యముగలదిగను ఉండును.

అరటిగడ్డ శీతవీర్యముగలదిగను, బలకరముగను, వెంట్రుకలకు హితకారిగను, పిత్తము, కఫము, రక్తదోషము వీనిని పోగొట్టునదిగను ఉండును.

అరటిపండు మధురముగను, శీతలముగను, మలమును బంధించునదిగను, బలకారిగను, గురుగుణము కలదిగను, స్నిగ్ధముగను, రక్తపిత్తము, దప్పి, తాపము, గాయము, క్షయ, వాతము వీనిని హరించునదిగను ఉండును.

మూ. బాలం ఫలం మధుర మమ్ల మథో కషాయమ్
పిత్తాపహం శిశిరరుచ్య మథాపి నాలమ్
పుష్పం తదప్యనుగుణం కృమిహారి కన్దమ్
పర్ణఞ్చ శూలశమనం కదలీభవం స్యాత్. ౬-౨౯
రమ్భాపక్వఫలం కషాయమధురం బల్యం చ శీతం తథా
పిత్తాస్రస్య విమర్దనం గురుతరం పథ్యం న మన్దానలే
సద్యశ్శుక్ర వివర్ధనం కృమిహరం తృష్ణాపహం కాన్తిదమ్
దీప్తాగ్నౌ సుఖదం కఫామయకరం సన్తర్పణం దుర్జరమ్. ౬.౩౦

తా:—లేతఅరటికాయ మధురముగను, పుల్లగను, వగరుగను ఉండును; పిత్తమును హరించును. అరటిబొందె శీతలముగను, రుచిని గలిగించునదిగను ఉండును. ఆరటిపువ్వు బొందెతో సమానమైన గుణము గలిగియుండును, అరటిగడ్డ క్రిములను హరించును. అరటియాకు శూలను హరించును. అరటిపండు వగరుగను, మధురముగను, బలకరముగను, శీతవీర్యముగను, రక్తపిత్తమును పోగొట్టునదిగను, గురుగుణముగలదిగను, అగ్నిమాన్ద్యముగలవారికి అపథ్యకరముగను, శుక్రవర్ధకముగను, క్రిములను, దప్పిని, పోగొట్టునదిగను, శరీరమునకు కాంతిని కలిగించునదిగను, అగ్నిదీప్తిగలవారికి సుఖప్రదముగను, కఫరోగమును కలిగించునదిగను, తృప్తిని కలిగించునదిగను, ఆలస్యముగ జీర్ణమగునదిగను ఉండును.

మూ. నారికేలఫలం శీతం దుర్జరం వస్తిశోధనమ్
విష్టమ్భి బృంహణం బల్యం వాతపిత్తాస్రదాహజిత్. ౬.౩౧
తస్యామ్భ శ్శీతలం హృద్యం దీపనం శుక్రలం లఘు
తత్పాదప శిరోమజ్జా శుక్రలా వాతపిత్తజిత్. ౬-౩౨
విశ్లేషతః కోమలనారికేలం
నిహన్తి పిత్తజ్వర పిత్త దోషాన్
తదప్యజీర్ణం గురు పిత్తకారి
విదాహి విష్టమ్భి మతం భిషగ్భిః. ౬.౩౩

తా:—టెంకాయి శీతవీర్యముగలదిగను ఆలస్యముగ జీర్ణమగునదిగను. వస్తిని శోధించునదిగను. మలమును బంధించునదిగను. పుష్టిని, బలమును కలిగించునదిగను. వాతము, రక్తపిత్తము, తాపము వీనిని భోగొట్టునదిగను ఉండును.

టెంకాయనీరు శీతవీర్యముగలది. హృదయమునకు మేలుచేయును. అగ్నిదీప్తిని కలిగించును. శుక్రమును వృద్ధిచేయును. తేలికగ జీర్ణమగును. టెంకాయగుంజు శుక్రమును వృద్ధిజేయును, వాతపిత్తములను హరించును. లేతటెంకాయముఖ్యముగ పిత్తజ్వరమును పిత్తవికారములను పోగొట్టును. అయ్యది జీర్ణముగానియెడల గురుత్వమును, పిత్తమును, తాపమును, మలబంధమును కలిగించును.

మూ. ఖర్జూరికాఫలం శీతం స్వాదు స్నిగ్ధం *క్షతాస్రజిత్
బల్యం హన్తి మరుత్పిత్త మద మూర్ఛా మదాత్యయాన్
తస్మాత్స్వల్పగుణం జ్ఞేయ మన్య త్ఖర్జూరికాఫలమ్. ౬౩౪

తా:—ఖర్జూరపుపండు శీతవీర్యముగలదిగను, మధురరసము గలదిగను, స్నిగ్ధగుణము గలదిగను, గాయము రక్తదోషము వీనిని పోగొట్టునదిగను. బలకరముగను, వాతము, పిత్తము, మదము, మూర్ఛ మదాత్యయము వీనిని హరించునదిగను ఉండును. మఱియొకజాతిఖర్జూరపుపండు (ఈతపండు) స్వల్పముగా పైగుణములనే కలిగియుండును.

మూ. దాడిమం గ్రాహి దోషఘ్నం హృద్యం రోచనదీపనమ్
తద్వదామలకం పథ్యం మధురానురసం సరమ్. ౬౩౫

దానిమ్మపండు గ్రాహిగను, దోషములను హరించునదిగను, హృదయమునకు మేలుచేయునదిగను, రుచిని అగ్నిదీప్తిని కలిగించునదిగను ఉండును.

ఉసిరికకాయ దానిమ్మపండుగుణములను కలిగియుండును. మఱియు మధురరసము అనురసముగగలదిగను, సరగుణముకలదిగను ఉండును. పథ్యకరమైనది.

మూ. బదరం లఘు సజ్గ్రాహి రుచ్య ముష్ణం సమీరజిత్
కఫపిత్తకరం తద్వ త్కోమలం గురు సమ్మతమ్ ౬౩౬
సౌవీరం బదరం శీతం భేదనమ్ గురు శుక్రలమ్
బృంహణం పిత్తదాహాస్రక్షయతృష్ణానిలాపహమ్. ౬౩౭

తా:—రేగుపండు లఘుగుణముగను, గ్రాహిగను, రుచిని పుట్టించునదిగను, ఉష్ణవీర్యముగలదిగను, వాతమును హరించునదిగను, కఫపిత్తములను వృద్ధిచేయునదిగను ఉండును.

లేతరేగుకాయలు పై గుణములను కలిగియుండి గురుత్వమును చేయును.

సౌవీరమను కొండరేగుపండు శీతవీర్యముగలదిగను. మలమును భేదించునదిగను గురుగుణముగలదిగను, శుక్రమును వృద్ధిచేయునదిగను, బలుపును కలిగించునదిగను, పిత్తము, తాపము, రక్తదోషము, క్షయ, దప్పి, వాతము వీనిని హరించునదిగను ఉండును.

మూ. జమ్బూఫలం గ్రాహి రూక్షం కఫపిత్తవ్రణాస్రజిత్
క్షుద్రజమ్బూఫలం తద్వ ద్విశేషా ద్వాతనాశనమ్. ౬౩౮

---

* పా:— 1. క్షుధాస్రజిత్.

తా:—అల్లనేరేడుపండు గ్రాహిగను, రూక్షగుణము కలదిగను ఉండును. కఫము, పిత్తము, వ్రణము, రక్తదోషము వీనిని పోగొట్టును.

చిన్న నేరేడుపండు పైజెప్పిన గుణములను కలిగియుండును. విశేషముగ వాతమును హరించును.

మూ. ఖర్బుజం మూత్రలం బల్యం కోష్ఠశుద్ధికరం గురు
స్నిగ్ధం స్వాదుతరం శీతం వృష్యం పిత్తానిలాపహమ్. ౬౩౯

తా:—కర్బూజాపండు మూత్రమును వృద్ధిచేయును, బలకరముగ నుండును, కోష్ఠమును శుద్ధిచేయును గురుగుణముకలదిగను స్నిగ్ధముగను, మిక్కిలి మధురముగను శీతవీర్యముగలదిగను. వీర్యవర్ధకముగను, వాతపిత్తములను హరించునదిగను ఉండును.

మూ. వాతామ ముష్ణం సుస్నిగ్ధం వాతహృ ద్బలశుక్రకృత్. ౬౪౦

తా:—బాదముకాయ ఉష్ణవీర్యముగలదిగను, అధికముగ చమురుగలదిగను, వాతహరముగను, బలమును, శుక్రమును వృద్ధిచేయునదిగను ఉండును.

మూ. అక్షోటం మధురం బల్యం గురూష్ణం వాతహృ త్సరమ్
సేవ్యం సమీరపిత్తఘ్నం బృంహణం కఫకృ ద్గురు
రసే పాకే చ మధురం శిశిరం రుచిశుక్రకృత్. ౬౪౧

తా:—అక్రోటుపండు మధురముగను, బలవర్ధకముగను. గురుగుణముగలదిగను, ఉష్ణవీర్యముగలదిగను, వాతహరముగను, సరగుణముగలదిగను ఉండును.

సేవఫలము (ఆపిల్) వాతపిత్తములను హరించునదిగను, బలుపును కలిగించునదిగను, కఫమును వృద్ధిజేయునదిగను, గురుగుణము గలదిగను, మధురవిపాకము గలదిగను, శీతవీర్యము గలదిగను, రుచిని, శుక్రమును వృద్ధిచేయునదిగను ఉండును.

మూ. సీతాఫలం తు మధురం శీతం పిత్తవినాశనమ్
హృద్యం బలకరం స్వాదు పుష్టిదం స్వల్పవాతలమ్
రామాహ్వాయఫలం తద్వదీష త్స్వాదుచ వాతకృత్. ౬౪౨

తా:—సీతాఫలము మధురముగను; శీతవీర్యముగలదిగను, పిత్తహరముగను. హృదయమునకు హితకారిగను, బలకరముగను, రుచ్యముగను, పుష్టికరముగను, స్వల్పముగ వాతమును ప్రకోపింపజేయునదిగను ఉండును.

రామాఫలము సీతాఫలముయొక్క గుణములనే కలిగి కొంచెము తీపు తక్కువగను, వాతకరముగను ఉండును.

మూ. శృఙ్గాటం మధురం రూక్షం గురు గ్రాహి హిమం తథా
శుక్రానిల శ్లేష్మకరం శుష్క మార్ద్రం విశేషతః. ౬౪౩

తా:--శృంగాటము (పరికిగడ్డ) మధురముగను, రూక్షముగను, గురుగుణము గలదిగను, మలములను కట్టునదిగను, శీతవీర్యముగలదిగను, శుక్రము, వాతము, శ్లేష్మము వీనిని వృద్ధిజేయునదిగను ఉండును. పచ్చిపరికిగడ్డ పైచెప్పిన గుణములనే విశేషముగ కలిగియుండును.

మూ. విరేచనఫల శ్శాఖీ శ్యామః కరభవల్లభః
*అఙ్కాహ్వః కటుకః పీలుః కషాయో మధురామ్లకః
సరః స్వాదు శ్చ గుల్మార్శశ్శమనో దీపనః పరః. ౬౪౪

మధుర స్తు మహాపీలుర్వృష్యో విషవినాశనః
పిత్తప్రశమనో రుచ్యో హ్యామఘ్నో దీపనః పరః. ౬౪౫

తా:—విరేచనఫలము, శాఖి, శ్యామ, కరభవల్లభ, అంకొహ్వ, అనునివి వరగోగుకు పర్యాయపదములు. వరగోగు కటురసము, కషాయరసము, మధురరసము, ఆమ్లరసము, అను నాలుగు రసములు కలదిగను, సరగుణముగలదిగను, రుచ్యమైనదిగను, గుల్మము, మూలవ్యాధి వీనిని పోగొట్టునదిగను, అగ్నిదీప్తిని కలిగించునదిగను ఉండును. మహాపీలు (పెద్దవరగోగు) మధురముగను, వీర్యవర్ధకముగను, విషహరముగను, పిత్తశమనముగను, రుచిని గలిగించునదిగను, ఆమదోషమును హరించునదిగను, అగ్నిదీప్తిని కలిగించునదిగను ఉండును.

మూ. సుస్వాదు పాకరసయో ర్గురు శీతలఞ్చ
శ్లేష్మామవాతకరమఞ్జిర మగ్నిశత్రు. ౬౪౬

తా:—అంజీరపండు (సీమఅత్తిపండు) మధురముగను, మధురవిపాకముగలదిగను, శీతవీర్యముగలదిగను, కఫమును, ఆమవాతమును కలిగించునదిగను, అగ్నిమాంద్యమును కలిగించునదిగను ఉండును.

మూ. ఆమం తు కైతకం రుచ్యం కఫపిత్తకరం గురు
అన్నప్రరోచకం హృద్యం శ్రమక్లమ నిబర్హణమ్
పక్వం తు పిత్తహృ త్స్వాదురస మాతపదోషనుత్. ౬౪౭

తా:—కైతకము (నక్క-రేగుకాయ) పచ్చిది రుచికరముగను, కఫపిత్తములను వృద్ధిచేయునదిగను, గురుగుణముగలదిగను, ఆహారమునందు రుచిని గలిగించునదిగను, హృదయమునకు మేలుచేయునదిగను, శ్రమను బడలికను హరించునదిగను ఉండును. పండిన కైతకము మధురముగనుండును. పిత్తమును యొండబెట్టను హరించునదిగను ఉండును.

మూ. భీజపూరఫలం రుచ్యం రసేఽమ్లం దీపనం లఘు
రక్తపిత్తకరం గ్రాహి జిహ్వాహృచ్ఛోధనం పరమ్. ౬౪౮

---

* పా:—ఆర్కాహ్వ-B.

త్వక్తస్య తిక్తా గుర్వ్యుష్ణా కృమి వాత కఫాపహా
తన్మాంసం బృంహణం శీతం గురుపిత్తసమీరజిత్. ౬౪౯
కేసరో మధురో గ్రాహీ శూలగుల్మోదరాపహః
బీజ ముష్ణం కృమిశ్లేష్మవాతజిత్ గర్భదం గురు. ౬౫౦
తత్పుష్పం శీతలం గ్రాహి రక్తపిత్తహరం లఘు
మధుకర్కటికా శీతా రక్తపిత్తహరా గురుః. ౬౫౧

తా:—మాదీఫలము రుచిని కలిగించునదిగను, అమ్లరసము గలదిగను, అగ్నిదీప్తిని కలిగించునదిగను, లఘువుగను, రక్తపిత్తమును హరించునదిగను, గ్రాహిగను, నాలుక, హృదయము వీనియందు గల దోషమును పోగొట్టునదిగను ఉండును. మాదీఫలముచెక్క చేదుగను, గురుగుణము, ఉష్ణవీర్యము గలదిగను, క్రిములు, వాతము, కఫము వీనిని హరించునదిగను ఉండును.

మాదీఫలము కండ బలుపునుకలిగించునదిగను, శీతవీర్యము గురుగుణముకలదిగను; వాతపిత్తములను హరించునదిగను ఉండును. మాదీఫలకేసరములు మధురముగను, గ్రాహిగను, శూల, గుల్మము, ఉదరము వీనిని పోగొట్టునదిగను ఉండును. మాదీఫలపుగింజలు ఉష్ణవీర్యముగలవిగను, క్రిములు, శ్లేష్మము, వాతము, వీనిని పోగొట్టునవిగను, గర్భమును కలిగించునవిగను, గురుగుణము గలవిగను ఉండును.

మాదీఫలపు చెట్టుయొక్క పుష్పము శీతవీర్యముగలదిగను, గ్రాహిగను, రక్తపిత్తమును హరించునదిగను లఘుగుణముకలదిగను ఉండును. మాధీఫలభేదమగు పంపరపనసపండు శీతవీర్యము గలదిగను, రక్తపిత్తమును హరించునదిగను ఉండును.

మూ. కాలిఙ్గం గ్రాహి దృక్పిత్తశుక్రహృత్ శీతలం గురు. ౬౫౨

తా:—కాళింగము (పుచ్చపండు) మలమును బంధించునదిగను, దృష్టిని చెఱచునదిగను, పిత్తము, శుక్రము వీనిని పోగొట్టునదిగను, శీతవీర్యము, గురుగుణము గలదిగను ఉండును.

మూ. నారఙ్గ మమ్ల మత్యుష్ణం రుచ్యం వాతహారం సరమ్
* స్వాద్వమ్ల మపరం హృద్యం దుర్జరం వాతనాశనమ్. ౬౫౩

తా:—నారింజకాయ పుల్లగను, మిక్కిలి ఉష్ణవీర్యము గలదిగను, రుచిని పుట్టించునదిగను, వాతహరముగను. సరగుణముగలదిగను ఉండును.

తియ్యని నారింజకాయ మధురముగను, పుల్లగను, హృదయమునకు మేలుచేయునదిగను, అలస్యముగ జీర్ణమగు నదిగను, వాతహరముగను ఉండును.

మూ. జమ్బీర మమ్లం శూలఘ్నం గురూష్ణం కఫవాతజిత్
ఆస్యవైరస్యహృత్పీడా వహ్నిమాన్ద్య కృమీ న్జయేత్. ౬౫౪

---

* పా:— కట్వమ్ల.

తా:—మంచినిమ్మపండు పుల్లగను, శూలరోగమును పోగొట్టునదిగను, గురుగుణము ఉష్ణవీర్యము గలదిగను, కఫవాతములనుహరించునదిగను. నోటియందలి అరుచిని, రొమ్మునొప్పిని. అగ్నిమాంద్యమును, క్రిములను పోగొట్టునదిగను ఉండును.

మూ. అమ్లవేతస మత్యమ్లం భేదనం *లఘు దీపనమ్
హృద్రోగ శూల గుల్మఘ్నం పిత్తాస్రకఫదూషణమ్. ౬౫౫

తా:—పుల్లప్రబ్బలి మిక్కిలి పుల్లగను, మలములను భేదించునదిగను, లఘుగుణము గలదిగను, అగ్నిదీప్తిని కలిగించునదిగను, హృద్రోగము, శూల, గుల్మము వీనిని పోగొట్టునదిగను, రక్తమును కఫమును దూషింపజేయునదిగను ఉండును.

మూ. కర్మరఙ్గం హిమం గ్రాహి స్వాద్వమ్లం కఫపిత్తజిత్, ౬౫౬

కర్మరంగము శీతవీర్యముగలదిగను మలమునుబంధించునదిగను, మధురముగను, పుల్లగను, కఫపిత్తములను హరించునదిగను, ఉండును.

మూ. నిమ్బూక మమ్లం వాతఘ్నం పాచనం దీపనం లఘు
రాజనిమ్బూఫలం స్వాదు కఫపిత్తసమీరజిత్. ౬౫౭
మిష్టనిమ్బూఫలం పిత్తవాతహృత్ గురు రోచనమ్
భ్రమ తృడ్దాహ పిత్తాస్ర ఛర్ది క్షయ గరాపహమ్. ౬౫౮
సారామ్ల మమ్లం వాతఘ్నం గురు పిత్తకఫప్రదమ్. ౬౫౯

తా:—కిచ్చిలినిమ్మపండు పుల్లగనుండును. వాతమును హరించును. ఆహారమును పచింపజేయును. అగ్నిదీప్తిని కలిగించును, లఘుగుణముగలదిగ నుండును.

రాజనిమ్మఫలము (గజనిమ్మపండు) మధురముగ నుండును. త్రిదోషములను హరించును

తియ్యనిమ్మపండు (కమలాఫలము) పిత్తవాతములను హరించునదిగను, గురుగుణముగలదిగను, రుచిని బుట్టించునదిగను. భ్రమ, దప్పి, తాపము, రక్తపిత్తము, వాంతి, క్షయ, పెట్టుమందులవలన కలిగిన దోషము వీనిని పోగొట్టునదిగను ఉండును. సారామ్లము అనునిమ్మపండు అమ్లరసముకలదిగను వాతఘ్నముగను, గురుగుణముకలదిగను, పిత్తకఫములను కలిగించునదిగను ఉండును.

మూ. అమ్లికామా గురుర్వాతహరా పిత్తకఫాస్రకృత్
పక్వా తద్వత్సరా రుచ్యా వహ్నావ స్తివిశుద్ధికృత్. ౬౬౦
శుష్కా హృద్యా శ్రమ భ్రాన్తి తృష్ణా కృమిహరా లఘుః
తిత్త్రిడీకం సమీరఘ్న మామ ముష్ణం పరం గురు
తత్పక్వం లఘు సగ్రాహి గ్రహణీకఫవాతజిత్. ౬౬౧

తా:—పచ్చిచింతకాయ గురుగుణముగలదిగను, వాతమునుహరించునదిగను, పిత్తము, కఫము వీనిని ప్రకోపింపజేయునదిగను ఉండును.

---

* పా:— శతవేధిచ.

పండినచింతగుల్ల పచ్చిచింతకాయగుణములను గలిగియుండుటయేగాక సరగుణముగలదిగను, రుచిని బుట్టించునదిగను, అగ్నిని దీపింపజేయునదిగను, వస్తిశోధనము చేయునదిగను ఉండును. ఎండిన చింతగుల్లలు హృదయమునకు మేలుచేయును, లఘుగుణము కలిగియుండును. శ్రమ, భ్రమ, దప్పి క్రిములు వీనిని హరించును.

వృక్షామ్లము-పచ్చికాయలు వాతహరముగను, గురుత్వముగను, ఉష్ణవీర్యముగలవిగను ఉండును.

వృక్షమ్లము పండ్లు లఘువుగను, మలమును కట్టునవిగను, గ్రహణి, కఫము, వాతము వీనిని హరించునవిగను ఉండును.

మూ. కరమర్దం గురూష్ణామ్లం రక్తపిత్త కఫప్రదమ్
తత్పక్వం మధురం రుచ్యం లఘు పిత్తసమీరజిత్
శుష్కం పక్వవ దప్యాహుం పక్వ మప్యార్ద్రి మానువత్. ౬౬౨

తా:—ఓకకాయలు గురుగుణముగలవిగను, ఉష్ణవీర్యముగలవిగను, పుల్లగను, రక్తపిత్తము, కఫము వీనిని కలిగించునవిగను ఉండును. ఓకపండు మధురముగను, రుచిని పుట్టించునదిగను, లఘుగుణముగలదిగను, పిత్తవాతములను హరించునదిగను ఉండును. ఎండినవరుగు పండుయొక్క గుణములను కలిగియుండును. ఓకపండు తడిసినయెడల పచ్చికాయగుణములనే కలిగియుండును.

మూ. కపిత్థ మామం సఙ్గ్రాహి లఘు దోషత్రయాపహమ్
పక్వం గురు తృషాహిక్కాశమనం వాతపిత్తజిత్
స్వాద్వమ్లం తువరం కణ్ఠశోధనం గ్రాహి దుర్జరమ్. ౬౬౩

తా:—వెలగకాయ మలమును బంధించునదిగను, లఘుగుణముగలదిగను, త్రిదోషములను హరించునదిగను ఉండును.

వెలగపండు గురుగుణముగలదిగను, దప్పి, ఎక్కిళ్లు, వాతము, పిత్తము వీనిని పోగొట్టునదిగను, మధురముగను, పుల్లగను, కొంచెము వగరుగను, కంఠమునందు శోధనము చేయునదిగను, మలములను కట్టునదిగను, ఆలస్యముగ జీర్ణమగునదిగను ఉండును.

మూ. ఆమ్రాత మామం వాతఘ్నం గురూష్ణం రుచికృత్సరమ్
పక్వం స్వాదు హిమం వృష్యం మరుత్పిత్తక్షతాస్రజిత్. ౬౬౪

తా:—ఆమ్రాతకము (అంబాళపుకాయ) పచ్చిది వాతహరముగను, గురుగుణము, ఉష్ణవీర్యముగలదిగను, రుచిని గలిగించునదిగను సరగుణము కలదిగను ఉండును.

అంబాళపుపండు మధురముగను, శీతవీర్యముగలదిగను, వీర్యవర్ధకముగను, వాతము, పిత్తము, గాయము, రక్తదోషము వీనిని పోగొట్టునదిగను ఉండును.

మూ. పూగం గురు హిమం రూక్షం కషాయం కఫపిత్తజిత్
మోహనం దీపనం రుచ్య మాస్యవైరస్యనాశనమ్. ౬౬౫

ఆర్ద్రి స్తు గుర్వభిష్యన్ది వహ్నిదుష్టికరం సరమ్
స్విన్నం త్రిదోషహృ త్స్వర్యం తద్భేదాం స్తద్వ దాదిశేత్. ౬౬౬

తా:— పోక గురుగుణముగలదిగను, శీతవీర్యముగలదిగను, రూక్షగుణముగలదిగను, వగరుగను, కఫపిత్తములను హరించునదిగను, సొక్కును కలిగించునదిగను, అగ్నిదీప్తిని, రుచిని కలిగించునదిగను, అరుచిని పోగొట్టునదిగను ఉండును. పచ్చిపోక గురుగుణముగలదిగను, కఫవర్ధకముగను, జఠరాగ్నిని చెరచునదిగను, సరగుణముగలదిగను ఉండును. ఉడికించినపోకలు త్రిదోషములను పోగొట్టునవిగను, కంఠమునకు హితమైనవిగను ఉండును. ఈపోకచెట్లలో అనేకభేదములుగలవు, అన్నిటియందును పైచెప్పబడిన గుణములే సామాన్యముగ నుండును.

మూ. లశునో బృంహణో వృష్యః స్నిగ్ధోష్ణః పాచన స్సరః
భగ్నసన్ధానకృ త్కేశ్యః గురుః పిత్తాస్రబుద్ధిదః
రసాయనః కఫశ్వాసకాసగుల్మజ్వరారుచీః. ౬౬౭

హన్తి శోఫ ప్రమేహార్శః కోష్ఠశూలానిలకృమీన్
తత్పత్రం మధురం క్షారం నాలో మధురపిచ్ఛిలః. ౬౬౮

తా:— తెల్లగడ్డ దేహపుష్టిని గలిగించునదిగను, వీర్యవర్ధకముగను, స్నిగ్ధముగను, ఉష్ణవీర్యముగలదిగను, ఆహారమును పచనము చేయునదిగను, సరగుణముగలదిగను. విరిగిన యెముకలను అతుకొనునటులచేయునదిగను, వెంట్రుకలకు మేలుజేయునదిగను, గురుగుణము గలదిగను. రక్తపిత్తమును కలిగించునదిగను. బుద్ధిని వృద్ధిజేయునదిగను, ముదిమిని వ్యాధిని రాకుండజేయునదిగను, కఫము, శ్వాస, దగ్గు, గుల్మము, జ్వరము, అరుచి, వాపు, ప్రమేహము, మూలవ్యాధి. ఆమాశయాది కోష్ఠాంగములయందలి శూల, క్రిములు, వీనిని పోగొట్టునదిగను ఉండును.

వెల్లుల్లి ఆకు మధురముగను కొంచెము ఉప్పగను ఉండును. ఉల్లికాడలు, మధురముగను జిగటగను ఉండును.

మూ. పలాణ్డు స్తు గుణై స్తుల్యః కఫకృ న్నాతిపిత్తలః
అనుష్ణః కేవలం వాతం స్వాదుపాకర సై ర్జయేత్. ౬౬౯

తా:— ఎఱ్ఱగడ్డ తెల్లగడ్డ గుణములను కలిగియుండును. కఫమును ప్రకోపింపజేయును తెల్లగడ్డవలె పిత్తప్రకోపకరమైనదికాదు. శీతవీర్యము గలిగియుండును, మధురరసము మధురవిపాకము కలిగినదగుటచే వాతమును హరించునదిగ నుండును.

మూ. ఆర్ద్రం పాచనదీపనం రుచికరం వృష్యం కటూష్ణం వరమ్
స్వర్యం మేదహరం కఫామయహరం శోపాపహం శూలజిత్
జిహ్వాకణ్ఠవిశోధనం. సలవణం పథ్యం సదా భోజనే
నిమ్బూత్తోయవిమిశ్రితం రుచికరం సందీపనం సారణమ్. ౬౭౦

మూ. కుష్ఠే పాణ్డ్వామయే కృచ్ఛ్రే రక్తపిత్తే వ్రణే జ్వరే
దాహే నిదాఘే శరది నైవ పూజిత మార్ద్రికమ్. ౬౭౧

తా:—అల్లము ఆహారమును పచనము చేయునదిగను, అగ్నిదీప్తిని రుచిని కలిగించునదిగను, వీర్యవర్ధకముగను, కటురసము, ఉష్ణవీర్యము గలదిగను, స్వరమునకు మేలుచేయునదిగను, కొవ్వు, కఫరోగము, వాపు, శూల వీనిని పోగొట్టునదిగను, సైంధవలవణముతో కలిపి భోజనమునకుముందు భక్షించినయెడల పథ్యకరముగను, జిహ్వాకంఠములను శోధించునదిగను ఉండును. నిమ్మకాయరసముతో కలిసిన అల్లము రుచిని, అగ్నిదీప్తిని కలిగించును, విరేచనము చేయును.

కుష్ఠరోగము, పాండురోగము, మూత్రకృచ్ఛ్రము, రక్తపిత్తము, వ్రణము, పిత్తజ్వరము, తాపము ఈరోగములయందును, ఎండాకాలమునందును, శరదృతువునందును అల్లము నుపయోగించరాదు.

మూ. శాకేషు సర్వేషు వసన్తి రోగాః సహేతవో దేహవినాశనాయ
తస్మాద్బుధ శ్శాకవివర్జనం హి కుర్యాత్తథామ్లేషు స ఏవదోషః ౬౭౨

తా:—సమస్తమైన ఆకుకూరలయందును, ఆమ్లపదార్థములందును దేహమును నశింపజేయు రోగములను కలిగించుదోషములు సూక్ష్మరూపముగ నుండును. కాబట్టి బుద్ధిమంతులు ఆకుకూరలను ఆమ్లములను విసర్జించవలయును.

తమాఖుగుణాః

మూ. ధూమాఖ్యో ధూమవృక్ష శ్చ బృహత్పత్ర శ్చ ధూసరః
తమాఖు ర్గుచ్ఛఫలకః ధూమయన్త్రప్రకాశకః. ౬౭౩
బహుబీజో బహుఫలః సూక్ష్మబీజ స్తు దీర్ఘకః
దీర్ఘం పాటలవర్ణ శ్చ పుష్పం తస్య ప్రకీర్తితమ్. ౬౭౪
తస్య పత్రంతు తీక్ష్ణోష్ణం కఫవాతహరం పరమ్
శ్వాసకాసహరం చైవ కోష్ఠవాతహరం తథా. ౬౭౫
వాతానులోమనకరం వస్తిశోధన ముత్తమమ్
దన్తరుక్ఛమనం చైవ కృమికణ్డ్వాది నాశనమ్. ౬౭౬
మదపిత్తభ్రమికరం వమనం రేచనం స్మృతమ్
దృష్టిమాన్ద్యకరం చైవ తీక్ష్ణశుక్రకరం తథా. ౬౭౭

తా:—ధూమాఖ్యము, ధూమవృక్షము, బృహత్పత్రము, ధూసరము, తమాఖు, గుచ్ఛఫలకము, ధూమయంత్రప్రకాశకము, జహుబీజము, బహుఫలము, సూక్ష్మబీజము, దీర్ఘకము అను నివి పొగాకు పేర్లు. దీనిపుష్పము పాటలవర్ణముగను, పొడవుగను ఉండును. పొగాకు తీక్ష్ణగుణముగలదిగను, ఉష్ణవీర్యముగలదిగను, కఫము, వాతము, శ్వాస, కాస, కోష్ఠగతవాతము వీనిని హరించునదిగను

వాతమునకు అనులోమగతిని గలిగించునదిగను, పొత్తిపొట్టను శోధించునదిగను, పల్లునొప్పి, దురద, క్రిములు వీనిని పోగొట్టునదిగను, మత్తు, పిత్తము, భ్రమ, వమనము, విరేచనము వీనిని కలిగించునదిగను, శుక్రవృద్ధిని కలిగించునదిగను ఉండును.

మూ. తస్యైవ ధూమపానం తు*విశేషా ద్దాహి శుక్రహృత్
దేశాన్తరపరిభేదేన తీక్ష్ణం చార్తవ పిత్తలమ్. ౬౭౮
వమనస్య పరిభావేణ వృశ్చికాదివిషం హరేత్
రేచనత్వా ద్ధరేద్వాతం శ్లేష్మాణం చ నియచ్ఛతి. ౬౭౯

తా:—అధికముగ పొగాకుపొగను త్రాగుటవలన విశేషముగ తాపముకలుగును. శుక్రము క్షీణించును. ఇయ్యది దేశభేదముచేత మిక్కిలితీక్ష్ణముగను, పిత్తప్రకోపకరముగను ఉండును. స్త్రీలకు ఋతురక్తమును, పిత్తమును వృద్ధిజేయును.

పొగాకును నమలి రసమును మ్రింగినచో వాంతులు కలిగి వృశ్చికాదివిషము నశించును. విరేచనకారియగుటచే వాతమును శ్లేష్మమును హరించును.

మాంసగుణాః

మూ. మాంసవర్గో ద్విధా జ్ఞేయో జాఙ్గలానూపభేదతః
మాంసవర్గేఽత్ర జఙ్ఘాలా బిలస్థా శ్చ గుహాశయాః ౬౮౦
తథా పర్ణమృగా జ్ఞేయా విష్కిరాః ప్రతుదా అపి
ప్రసహా అథ చ గ్రామ్యా అష్టౌ జాఙ్గలజాతయః. ౬౮౧

తా:—జాంగలమనియు, అనూపమనియు మాంసవర్గము రెండువిధములు. జాంగలజంతువులు, జంఘాలములనియు, బిలేశయములనియు, గుహాశయములనియు, పర్ణమృగములనియు, విష్కిరములనియు ప్రతుదములనియు, ప్రసహములనియు, గ్రామ్యములనియు యెనిమిదివిధములు.

మూ. హరిణైణ కురఙ్గ మృగాదయో జఙ్ఘాలాః
గోధాశశభుజఙ్గాఖ్వాదయో బిలస్థాః
సింహవ్యాఘ్రవృక ఋక్షాదయో గుహాశయాః
వానర వృక్షమార్జారాదయః పర్ణమృగాః
వార్తిక లావ తిత్తిర వికిర కపిఞ్జలాదయో విష్కిరాః
హారీత కపోత సారికా ఖఞ్జరీట సికాదయః ప్రతుదాః
కాకోలూక గృధ్ర శశఘ్న చిల్లచాషాదయః ప్రసహాః
ఛాగమేష వృషా శ్వాద్యా గ్రామ్యాః ప్రోక్తా మహర్షిభిః. ౬౮౨

---

* పా:— విశేషాద్ధృతి

తా:—జింక, లేడి, దుప్పి మొదలగునవి జంఘాలములు. ఉడుము, కుందేలు, పాము, ఎలుక మొదలగునవి బిలేశయములు. సింహము, పులి, తోడేలు, ఎలుగుబంటు మొదలగునవి గుహాశయములు. కోతి, వృక్షమార్జారము (జంగుపిల్లి) మొదలగునవి పర్ణమృగములు. వానవల్లంకిపిట్ట, లావుకపిట్ట, తిత్తిరిపిట్ట, వికిరపక్షి, కౌజు, మొదలగునవి విష్కిరములు. హారీతము (పచ్చపిట్ట), పావురము, గోరువంక, కాటుకపిట్ట, కోకిల మొదలగునవి ప్రతుదములు. కాకి, గ్రుడ్లగూబ, గ్రద్ద, డేగ మొదలగునవి ప్రసహములు మేకపోతు, పొట్టేలు, ఎద్దు, గుఱ్ఱము మొదలగునవి గ్రామ్యములు అని మహర్షులు వచించిరి.

అనూపజాతిలక్షణమ్

మూ. కూలేచరాః ప్లవాశ్చాపి కోశస్థాః పాదిన స్తథా
మత్స్యా ఏతేఽత్ర విఖ్యాతాః పఞ్చధాఽనూపజాతయః. ౬౮౩

తా:—కూలచరములు, ప్లవములు, కోశస్థములు, పాదులు (పాదములుగలవి,) మత్స్యములు అని ఆనూపజాతులు అయిదువిధములు.

మూ. మహిషా గణ్డవారాహా శ్చమరీ వారణాదయః
ఏతే కూలేచరాః ప్రోక్తా యస్మా త్కూలేచరన్త్యపామ్. ౬౮౪

మూ. హంస సారస బక బృహద్బక క్రౌఞ్చాదయః ప్లవ సంజ్ఞకాః
శుక్తి శఙ్ఖ శమ్బూకాదయః కోశస్థాః
కూర్మ నక్ర ఘణ్టికా శిశుమార కర్కటాదయః పాదినః
రోహితాద్యా స్తు యేజీవా స్తే మత్స్యాః పరికీర్తితాః. ౬౮౫

తా:—మహిషము, గండకము, పంది, చమరీమృగము, ఏనుగు మొదలైనవి కూలచరములు (జలతీరములందుసంచరించునవి.)

హంస, బెగ్గురుపక్షి, కొంగ, పెద్దకొంగ, క్రౌంచపక్షి మొదలగునవి ప్లవములు (నీటిపై తేలునవి.)

ముత్యపుచిప్ప శంఖము, నత్తగుల్ల మొదలగువానియందుండు జంతువులు కోశస్థములు.

తాబేలు, మొసలి, ఘంటికా, శిశుమారము (పెడకల మొసలి) ఎండ్రకాయ మొదలగునవి పాదిజంతువులు. రోహితము మొదలగునవి మత్స్యములు అని చెప్పబడును

జాఙ్గలమాంసగుణాః

మూ. ఏణమాంసం హిమం రుచ్యం గ్రాహి దోషత్రయాపహమ్
షడ్రసం బలదం పథ్యం లఘు రూక్షం జ్వరాస్రజిత్. ౬౮౬

తా:—జింకమాంసము శీతవీర్యముగను, రుచికరముగను, గ్రాహిగను, త్రిదోషములను

హరించునదిగను, షడ్రసములు గలదిగను, బలము నిచ్చునదిగను, పథ్యకరమైనదిగను, లఘుగుణముగలదిగను, రూక్షముగను, జ్వరము, రక్తదోషము వీనిని హరించునదిగను ఉండును.

మూ. చిత్రాఙ్గో వాతలః కిఞ్చిన్మధురో బలవర్ధనః
తద్వ చ్ఛమ్బరమాంసం తు వృష్యం దోషత్రయాపహమ్. ౬౮౭

తా:—చిత్రవర్ణముగల ఇట్టిమాంసము వాతప్రకోపకారిగను, కొంచెము మధురముగను, బలవర్ధకముగను ఉండును. శంబరము జింకమాంసము పైగుణములను కలిగి యుండుటయే గాక వీర్యవర్ధకముగను, త్రిదోషములను హరించునదిగను ఉండును.

మూ. శశ శ్శీతో లఘుః స్వాదు ర్గ్రాహీ పథ్యోఽగ్నిదీపనః
సన్నిపాతజ్వర శ్వాస రక్తపిత్త కఫాపహః. ౬౮౮

తా:—కుందేటిమాంసము శీతవీర్యముగను, లఘుగుణముగలదిగను, మధురముగను. గ్రాహిగను, సన్నిపాతము, జ్వరము, శ్వాస, రక్తపిత్తము, కఫము వీనిని హరించునదిగను ఉండును.

మూ. గోధాఽనిలహరా బల్యా వృష్యా మేధ్యా చ కీర్తితా. ౬౮౯

తా:—ఉడుముమాంసము వాతమును హరించునదిగను, బలకరముగను, వీర్యవర్ధకముగను, ధారణా శక్తిని వృద్ధిచేయునదిగను ఉండును.

మూ. మూషకో బద్ధవిణ్మూత్రో బల్యో వృష్యోఽనిలాపహః. ౬౯౦

వా:—ఎలుకమాంసము మలమూత్రములను బంధించునదిగను, బలమును వీర్యమును వృద్ధి చేయునదిగను, వాతమును హరించునదిగను ఉండును.

మూ. శల్లక శ్శ్వాసకాసాస్రశోషదోషత్రయాపహః
మేధా తథైవ విజ్ఞేయా విశేషా ద్బలవర్ధినీ. ౬౯౧

తా:—అడవిపందిమాంసము శ్వాస, దగ్గు, రక్తదోషము, క్షయ, త్రిదోషప్రకోపము వీనిని హరించును.

మేధామృగము మాంసము పైగుణములనే కలిగియుండును. మరియు విశేషబలకారిగనుండును.

మూ. సృగాలో బలదో వృష్యః సర్వవాతక్షయాపహః
వానరః పవన శ్వాస మేదః పాణ్డు కృమీఞ్జయేత్- ౬౯౨

తా:—నక్క-మాంసము బలకరముగను, వీర్యవర్ధకముగను, సమస్తవాతములను క్షయలను పోగొట్టునదిగను ఉండును.

కోతిమాంసము వాతము, శ్వాస, మేదోరోగము, పాండురోగము, క్రిమి వీనిని బోగొట్టునదిగనుండును.

మూ. వార్తికో మధుర శ్శీతో రూక్ష శ్చ కఫపిత్తజిత్
పారావతో గురు స్స్వాదుః కషాయో రక్తపిత్తహా. ౬౯౩

తా:——మీనవల్లంకిపిట్ట మాంసము మధురరసము, శీతవీర్యము, రూక్షగుణము ఇవి కలదిగను, కఫవాతములను హరించునదిగను ఉండును.

అడవిపావురాయి మాంసము గురుగుణముగలదిగను, మధురముగను, కొంచెము వగరుగను, రక్తపిత్తమును హరించునదిగను ఉండును.

మూ. చటక శ్శీతల స్స్నిగ్ధ స్స్వాదు శ్శుక్రకఫప్రదః
సన్నిపాతహరో వేశ్మచటకః శ్శుక్రలః పరః. ౬౯౪

తా:—పిచ్చుకమాంసము శీతవీర్యముగలదిగను, స్నిగ్ధముగను, మధురముగను, శుక్రమును కఫమును వృద్ధిజేయునదిగను ఉండును. ఊరపిచ్చుకమాంసము సన్నిపాతమును హరించునదిగను, విశేషముగ శుక్రమును వృద్ధిచేయునదిగను ఉండును.

మూ. లావా వహ్నికరా స్స్నిగ్ధా మధురా గ్రాహిణో హిమాః
పాంసులః శ్లేష్మల స్తేషు వీర్యోష్ణోఽనిలనాశనః. ౬౯౫
గౌరో లఘుతరో రూక్షో వహ్నికారీ త్రిదోషజిత్
పౌండ్రికః పిత్తకృ త్కించి ల్లఘు ర్వాతకఫాపహః
దర్భరో రక్తపిత్తఘ్నో హృదామయహరో హిమః. ౬౯౬
ఇతిలావాచతుర్విధాః.

తా:——లావుకపిట్టలమాంసము అగ్నిదీప్తికరముగను, స్నిగ్ధముగను, మధురముగను, గ్రాహిగను, శీతవీర్యముగలదిగను ఉండును. ఈలావుకపిట్టలు పాంసులము, గౌరము, పౌండ్రకము, దర్భరము అని నాలుగువిధములుగనుండును.

అందు పాంసులము అను లావుకపిట్టమాంసము కఫమును ప్రకోపింపజేయునదిగను, ఉష్ణవీర్యముగలదిగను, వాతమును హరించునదిగను ఉండును.

గౌరమను లావుకపిట్టమాంసము మిక్కిలి లఘుగుణముగలదిగను, రూక్షముగను, అగ్నిని దీపింపజేయునదిగను, త్రిదోషములను హరించునదిగను ఉండును.

పౌండ్రకమను లావుకపిట్టమాంసము పిత్తమును ప్రకోపింపజేయునదిగను, కొంచెము లఘుగుణముగలదిగను, వాతకఫములను హరించునదిగను ఉండును.

దర్భరమను లావుకపిట్టమాంసము రక్తపిత్తము, హృద్రోగము వీనిని పోగొట్టునదిగను, శీతవీర్యముగలదిగను ఉండును.

మూ. తిత్తిరః కృష్ణవర్ణ స్స్యా త్స తు గౌరః కపిఞ్జలః
తిత్తిరో వర్ణదో గ్రాహీ హిక్కాదోషత్రయాపహః
శ్వాసకాస జ్వరహర స్తస్మాద్గౌరోఽధికో గుణైః. ౬౯౭

తా:—కృష్ణతిత్తిరి గౌరతిత్తిరి అని తిత్తిరిపక్షులు రెండువిధములు. వానిలో గౌరతిత్తిరిని కపింజలము (కౌజు) అని యెదరు. కృష్ణతిత్తిరిపక్షిమాంసము శరీరమునకు మంచివర్ణమును గలిగించునదిగను, గ్రాహిగను, ఎక్కిళ్ళు, త్రిదోషప్రకోపము, శ్వాస, కాస, జ్వరము వీనిని హరించునదిగను ఉండును. దీనికంటె గౌరతిత్తిరి (కౌజు) మాంసము అధికగుణములుగలదిగా నుండును.

మూ. మయూర మాంసం సుస్నిగ్ధం వాతఘ్నం శుక్రవర్ధనమ్
బల్యం మేధాకరం ప్రోక్తం చక్షూరోగవినాశనమ్. ౧౯౮

మూ, సేవ్యం మయూరజం మాంసం హేమన్తే శిశిరే మధౌ
న శరద్గ్రీష్మయోః పథ్యం వర్షా స్వపి హితం నచ. ౧౯౯

తా.—నెమలిమాంసము విశేషముగ చమురుగలదిగను, వాతమును హరించునదిగను, శుక్రవర్ధకముగను, బలకరముగను, ధారణాశక్తిని వృద్ధిజేయునదిగను, నేత్రరోగములను బోగొట్టునదిగను, హేమంత, శిశిర, వసంతఋతువులయందు పథ్యకరమైనదిగను, శరదృతువు, గ్రీష్మఋతువు, వర్షఋతువు అనునీమూడు ఋతువులయందును అపథ్యకరమైనదిగను ఉండును,

మూ. స్వాదుః కషాయ శ్చ లఘుః కపోతః కఫపిత్తహా
శుకో బల్యోఽతివృష్య శ్చ వీర్యవృద్ధికరః పరః. ౨౦౦

తా:—పావురముమాంసము మధురముగను, కొంచెమువగరుగను, లఘుగుణముగలదిగను కఫపిత్తములను హరించునదిగను ఉండును. చిలుకమాంసము బలకరముగను, సంభోగశక్తిని వృద్ధిచేయునదిగను, శుక్రవర్ధకముగను ఉండును.

మూ. కుక్కుటో బృంహణ స్స్నిగ్ధో వీర్యోష్ణోఽనిలజి ద్గురుః
చక్షుష్యః శుక్రకఫకృ ద్బల్యో వృష్యః కషాయకః
పానీయకుక్కుట స్స్నిగ్ధో బృంహణ శ్లేష్మలో గురుః. ౨౦౧

తా:—కోడిమాంసము బలుపునుగలిగించునదిగను, చమురుగలదిగను, ఉష్ణవీర్యముగలదిగను, వాతమును హరించునదిగను, గురుగుణముగలదిగను; నేత్రములకు హితకారిగను, శుక్రమును, కఫమును వృద్ధిజేయునదిగను, బలకరమైనదిగను, సంభోగశక్తి నధికము చేయునదిగను. కషాయరసముగలదిగను ఉండును.

నీటికోడి మాంసము స్నిగ్ధగుణముగలదిగను, బలుపును గలిగించునదిగను, కఫప్రకోపమును కలిగించునదిగను, గురుగుణముగలదిగను ఉండును.

మూ. ఆరణ్యకుక్కుట స్స్నిగ్ధో బృంహణ శ్లేష్మలో గురుః
వాతపిత్త క్షయ వమీ విషమజ్వరనాశనః. ౨౦౨

తా:—అడవికోడిమాంసము చమురుగలదిగను, బలుపును గలిగించునదిగను, కఫమును వృద్ధిచేయునదిగను, గురుగుణముగలదిగను, క్షయ, వాంతులు, విషమజ్వరము వీనిని పోగొట్టునదిగను ఉండును.

మూ. ఛాగమాంసం గురు స్నిగ్ధం లఘుపాకం త్రిదోషజిత్
అదాహి బృంహణం నాతిశీతం పీనసనాశనమ్. ౨౦౩

దేహధాతుసమానత్వా దనభిష్యన్ది బృంహణమ్
తత్రాపి కోమలచ్ఛాగమాంసం పథ్యం త్రిదోషజిత్. ౨౦౪

తా:—మేకమాంసము గురుగుణముగలదిగను, స్నిగ్ధగుణముగలదిగను, తేలికగ జీర్ణమగునదిగను, త్రిదోషహరముగను, తాపమును కలిగించకుండునదిగను, బలుపు నొసంగునదిగను, మిక్కిలి శైత్యమును చేయనిదిగను, పీనసరోగమును పోగొట్టునదిగను ఉండును. మనుష్యశరీరమునందుండు ధాతువులకు మేకమాంసము సమానమైన గుణముగలది యగుటచే స్రోతోమార్గముల నడ్డగించక బలుపును కలిగించును. కావుననే క్షయరోగులకు హితకరముగనుండును. మేకపిల్లమాంసము పథ్యకరముగను, త్రిదోషహరముగను ఉండును.

మూ. మేషమాంసం గురు స్నిగ్ధం బల్యం పిత్తకఫప్రదమ్
మేదఃపుచ్ఛామిషం వృష్యం కఫపిత్తకరం పరం. ౨౦౫

తా:—పొట్టేలుమాంసము గురుత్వమునుచేయునదిగను, స్నిగ్ధగుణముగలదిగను, బలకరముగను, పిత్తకఫములను వృద్ధిచేయునదిగను ఉండును. మేదఃపుచ్ఛము (దుంబా) అను పొట్టేలుమాంసము వీర్యవర్ధకముగను, కఫపిత్తములను కలిగించునదిగను ఉండును.

మూ. సౌకరం పిత్తలం స్వాదు బల్యం వాతాపహం గురు
స్నిగ్ధోష్ణం శుక్రలం రుచ్యం నిద్రాస్థౌల్యత్వదార్ఢ్యకృత్. ౨౦౬

తా:—అనూపజంతులవులో పందిమాంసము పిత్తప్రకోపకరముగను, మధురముగను, బలకరముగను, వాతమును హరించునదిగను, గురుగుణముగలదిగను, స్నిగ్ధగుణము, ఉష్ణవీర్యము ఇవిగలదిగను, శుక్రమును వృద్ధిచేయునదిగను, రుచిని కలిగించునదిగను, నిద్రను, స్థౌల్యమును దార్ఢ్యమును కలిగించునదిగను ఉండును.

మూ. చక్రికఙ్కబకోటాదిమాంసం స్నిగ్ధం హిమం గురు
మధురం సృష్టవిణ్మూత్రం వాతపిత్తాస్రనాశనమ్. ౨౦౭

తా:—చక్రవాకము, రాబందు, కొంగ మొదలగువానిమాంసములు స్నిగ్ధముగను, శీతవీర్యముగను, గురుగుణముగలవిగను. మధురముగను, మలమూత్రములను వెడలించునవిగను, వాతము, పిత్తము, రక్తదోషము వీనిని హరించునవిగను ఉండును.

మత్స్యాదిజలజన్తుగుణాః

మూ. మోరికా వాతహృ ద్బల్యా బృంహణీ మధురా గురుః
పిత్తహృ త్కఫకృ ద్రుచ్యా వృష్యా దీప్తా కృశే హితా. ౨౦౮

తా:—మోరిక యనుచేప వాతహారముగను, బలప్రదముగను, మధురముగను, పుష్టిని గలిగించునదిగను, గురుగుణముగలదిగను, పిత్తహారముగను, కఫమును గలుగజేయునదిగను, రుచిని కలిగించునదిగను. సంభోగశక్తిని వృద్ధిజేయునదిగను, అగ్నిదీప్తిని కలిగించునదిగను. కృశించినవారికి హితకరముగను ఉండును.

మూ. శిలీంధ్రిః శ్లేష్మలో బల్యో విపాకే మధురో గురుః
వాతపిత్తహరో హృద్య ఆమవాతకర శ్చ సః. ౨౦౯

తా:—శిలీంధ్రమనుచేప కఫమును ప్రకోపింపజేయునదిగను, బలకరముగను, మధురవిపాకము గలదిగను, గురుగుణముగలదిగను, వాతపిత్తములను హరించునదిగను, హృదయమునకు మేలుచేయునదిగను, ఆమవాతమును కలిగించునదిగను ఉండును.

మూ. బొమ్మమత్స్యో హరే ద్వాతపిత్తం రుచికరో లఘుః
శష్కులీ గ్రాహిణీ హృద్యా మధురా తువరా స్మృతా. ౨౧౦

తా:—బొంబమత్స్యము (బొమ్మిడాయి) వాతపిత్తములను హరించునదిగను, రుచిని పుట్టించునదిగను, లఘుగుణము కలదిగను ఉండును. సొరచేప మలమును బంధించునదిగను, హృదయమునకు హితకారిగను, మధురముగను, కొంచెము కషాయరసముగలదిగను ఉండును.

మూ. కవికా మధురా స్నిగ్ధా కషాయా రుచికారిణీ
కిఞ్చిత్పిత్తకరీ వాతనాశినీ బలవర్ధనీ ౨౧౧

తా:—కవిక అనుచేప మధురముగను, స్నిగ్ధముగను, కొంచెము వగరుగను, రుచిని పుట్టించునదిగను, కొలదిగ పిత్తమును ప్రకోపింపజేయునదిగను, వాతహరముగను, బలవర్ధకముగను ఉండును.

మూ. గరఘ్నీ మధురా తిక్తా తువరా వాతపిత్తహృత్
కఫఘ్నీ రుచికృ ద్వహ్నిదీపనీ బలవీర్యకృత్. ౨౧౨

తా:—గరఘ్ని యనుచేప మధురముగను, కొంచెము చేదుగను వగరుగను వాతపిత్తములను హరించునదిగను, కఫఘ్నముగను, రుచికరముగను, అగ్నిదీప్తిని గలిగించునదిగను, బలవీర్యముల నొసంగునదిగను ఉండును.

మూ. మద్గురో వాతహృ ద్వృష్యో బల్యః కఫకరో లఘుః
మత్స్యగర్భో భృశం వృష్యః స్నిగ్ధః పుష్టికరో గురుః. ౨౧౩

తా:—మద్గురము (మలుగు) చేప వాతమును హరించునదిగను, వీర్యవర్ధకముగను, బలమును కలిగించునదిగను. కఫమును ప్రకోపింపజేయునదిగను, లఘుగుణము గలదిగను ఉండును.

మత్స్యగర్భము (చేపజన) మిక్కిలి వీర్యవర్ధకముగను, స్నిగ్ధముగను, పుష్టి నొసంగునదిగను. గురుగుణము గలదిగను ఉండును.

మూ. దగ్ధమత్స్యో గుణైః శ్రేష్ఠః పుష్టికృ ద్బలవర్ధనః ౨౧౪

తా:—కాల్చినచేప అధికగుణముగలదిగను. పుష్టి, బలము వీనినొసంగునదిగను ఉండును.

మూ. మహాశఫరసంజ్ఞ స్తు తిక్తః పిత్తకఫాపహః
శిశిరో మధురో రుచ్యో వాతే సాధారణ స్స్మృతః. ౨౧౫

తా:—మహాశఫరము (బేడిశచేప) చేదుగను, పిత్తకఫములను హరించునదిగను, శీతవీర్యము గలదిగను, మధురముగను, రుచిని పుట్టించునదిగను, వాతరోగమునందు హితకరమైనదిగను ఉండును.

మూ. క్షుద్రమత్స్యాః స్వాదురసా దోషత్రయవినాశనాః
లఘుపాకా రుచికరా స్సర్వదా తే హితా మతాః. ౨౧౬

తా:—చిరుచేపలు మధురరసముగలవిగను, త్రిదోషములను హరించునవిగను, తేలికగ జీర్ణముగునవిగను, రుచికరములుగను. అన్నిఋతువులందును హితకరమైనవిగను ఉండును.

మూ. అతిసూక్ష్మాః పుంస్త్వహరాః రుచ్యాః కాసానిలాపహాః. ౨౧౭

తా:—మిక్కిలి చిన్న చేపలు పుంస్త్వమును పోగొట్టునవిగను, రుచిని గలిగించునవిగను, దగ్గు, వాతము వీనిని హరించునవిగను ఉండును.

మూ. నాదేయా బృంహణా మత్స్యా గురవోఽనిలనాశనాః
‡కౌపా వృష్యాః కఫాష్ఠీలా మూత్రకృచ్ఛ్రవిబన్ధదాః. ౨౧౮
తాటాకా గురవో వృష్యాః శీతలా బలమూత్రదాః
సరోజా మధురా స్స్నిగ్ధా బల్యా వాతనిబర్హణాః. ౨౧౯
సాముద్రా గురవో నాతిపిత్తలాః పవనాపహాః
తత్రాపి లవణామ్భోజా గ్రాహిణో దృష్టినాశనాః. ౨౨౦

మూ. హ్రదోద్భవా బలకరా స్తే తు స్వచ్ఛజలోద్భవాః. ౨౨౧

తా:—నదులలోని చేపలు పుష్టిని గలిగించునవిగను, గురుగుణముగలవిగను, వాతమును హరించునవిగను ఉండును.

బావులలోని చేపలు వీర్యవర్ధకముగను, కఫరోగము, అష్ఠీల, మూత్రకృచ్ఛ్రము, మలబంధము వీనిని గలిగించునవిగను ఉండును. చెరువుచేపలు గురుగుణముగలవిగను, వీర్యవర్ధకములుగను, శీతవీర్యము గలవిగను, బలమును మూత్రమును వృద్ధిజేయునవిగను ఉండును.

సరస్సులోని చేపలు మధురములుగను, స్నిగ్ధములుగను, బలవర్ధకములుగను, వాతహరములుగను ఉండును.

---

‡పా:—వాప్యా

సముద్రపు చేపలు గురుగుణముగలవిగను, కొంచెముగ పిత్తమును కలిగించునవిగను, వాతమును హరించునవిగను ఉండును.

ఉప్పునీటిలో పుట్టినచేపలు మలమునుబంధించునవిగను, దృష్టినిచెరచునవిగను ఉండును.

నిర్మలమైనజలముగల మడుగులందు పుట్టినచేపలు బలకరముగ నుండును.

మూ. హేమన్తే కూపజా మత్స్యాః శిశిరే సారసా హితాః
వసన్తే తు నదీజాతా *గ్రీష్మే హ్రదసముద్భవాః. ౭_౨౨
తటాకజాతా వర్షాసు తాస్వపథ్యా నదీభవాః.
నైర్ఘరా శ్శరది శ్రేష్ఠా విశేషోయ ముదాహృతః. ౭_౨౩

తా:—హేమంతఋతువునందు బావులలోని చేపలును, శిశిరఋతువునందు సరస్సులలోని చేపలును, వసంతఋతువునందు నదీమత్స్యములను, గ్రీష్మఋతువునందు దేవతా సరస్సులలోని చేపలును, వర్షఋతువునందు చెఱువులోనిచేపలును హితకరములుగ నుండును. వర్షఋతునందు యేటిచేపలు అపథ్యకరములుగను, సెలయేళ్లలోనిచేపలు శరదృతువునందు హితకరములుగను ఉండును.

శఙ్ఖాదిగుణాః

మూ. శఙ్ఖో వరాటకశ్చైవ శుక్తి శమ్బూక భల్లకాః
జీవాశ్చైవంవిధా స్సర్వే కోశస్థాః పరికిర్తితాః. ౭_౨౪
కోశస్థా మధురాః స్నిగ్ధాః పిత్తవాతహరా హిమాః
బృంహణా శ్చ తథా వృష్యా వర్చస్యాః కఫవర్ధనాః. ౭_౨౫

తా:—శంఖము, గవ్వ, ముత్యపుచిప్ప, నత్తగుల్ల, భల్లకము (కాకిచిప్ప) ఇయ్యవి కోశస్థములు.

కోశస్థ జంతువులయొక్క మాంసము మధురముగను, స్నిగ్ధముగను, వాతపిత్తములను హరించునదిగను, శీతవీర్యముగలదిగను, పుష్టి నొసంగునదిగను, వృష్యముగను, మలవర్ధకముగను, కఫమును ప్రకోపింపజేయునదిగను ఉండును.

మూ. కర్కటో బృంహణో వృష్య శ్శీతలోఽసృగ్గదాపహః
కచ్ఛపో బలద స్స్నిగ్ధో వాతఘ్నః పుంస్త్వకారకః. ౭_౨౬

తా:—ఎండ్రికాయ మాంసము పుష్టినిచ్చునదిగను, వీర్యవర్ధకముగను, శీతవీర్యముగను, రక్తదోషమునుపోగొట్టునదిగను ఉండును. తాబేలు మాంసము బలకరముగను, స్నిగ్ధగుణముగలదిగను, వాతహరముగను, పుంస్త్వమును వృద్ధిజేయునదిగను ఉండును.

సిద్ధాన్నాదిపాకగుణకథనమ్

మూ. †జలే చతుర్దశగుణే తణ్డులానాం చతుష్పలమ్
విపచే త్స్రావయే న్మణ్డం స భక్తో మధురో లఘుః. ౭_౨౭

---

†పా:—చతుర్దశ పలే. *పా:—గ్రీష్మే చౌణ్డ్య సముద్భవా.

తా:—ఏబదియారుపలముల నీటియందు నాలుగుపలముల కడిగినబియ్యమును వేసి వండి గంజిని వార్చినయెడల అది అన్నము అనబడును.

మూ. యథోచితే జలే ధౌతాం స్తణ్డులా న్విపచే త్సుధీః
మణ్డం సంస్రావ్య సర్పి స్తు తత్ర కిఞ్చిద్వినిక్షిపేత్. ౨౩౨

జ్వలన్త మేక మఙ్గారం తదుపర్యర్పయే త్తతః
ఘటికానన్తరం దర్వ్యోపరిభాగం వినిర్హరేత్
భక్తం విభక్త మేత త్తు రాజయోగ్యం మనోహరమ్. ౨౩౩

తా.—పైజెప్పినక్రమముగ అన్నమును వండి గంజివార్చినపిమ్మట కొంచెము నేతిని అయన్నముమీద వేసి మూతమూసి ఎఱ్ఱని నిప్పుకణికను దానిపైన నుంచవలెను. ఘడియకాలము గడచినపిమ్మట నిప్పుకణములను తీసివేసి గరిటెతో అన్నముయొక్క పైభాగమునుమాత్రము తీసివేయవలయును. ఈవిధముగ సిద్ధముచేయబడిన యన్నము రాజయోగ్యముగను మనోహరముగను ఉండును.

మూ. అత్యుష్ణం బలహృ ద్భక్తం శీతం శుష్కం చ దుర్జరమ్
అతిక్లిన్నం గ్లానికరం దుర్జరం తణ్డులాన్వితమ్. ౨౩౪

అతిద్రవం తు యద్భక్తం శ్వాసకాసాగ్నిపీనసైః
హరే ద్వర్ణబలం జ్ఞేయం శకృద్వాతనిరోధకృత్. ౨౩౫

తా:—మిక్కిలివేడియన్నము బలమును హరించును. చల్లనిదియు, ఎండినదియు నగు అన్నము చక్కగా జీర్ణముగాదు. చిమిడిపోయినయన్నము గ్లానిని కలిగించును. చక్కగా పక్వముగానియన్నము ఆలస్యముగా జీర్ణమగును.

నీరుగ్రమ్మినయన్నము శ్వాస, కాస, అగ్నిమాంద్యము, పీనస ఈరోగములను కలిగించి దేహకాంతిని బలమును హరించును. మఱియు మలము, వాతము వీనిని నిరోధించును.

మూ. తక్రసిద్ధ న్తు యద్భక్తం గ్రహణ్యర్శశ్శ్రమాపహమ్
వాతఘ్నం బలదం శ్లేష్మపిత్తరక్తాభివర్ధనమ్. ౨౩౬

తా:—మజ్జిగతో వండినయన్నము గ్రహణి, మూలవ్యాధి, బడలిక, వాతము వీనిని హరించును. మఱియు బలము, శ్లేష్మము, పిత్తము, రక్తము వీనిని వృద్ధిజేయును.

మూ. భృష్టతణ్డులజం భక్తం రుచికృత్కఫజిల్లఘు
వాతపిత్తహరం గ్రాహి జ్వరయక్ష్మాతిసారనుత్ ౨౩౭

తా:—వేయించినబియ్యపుఅన్నము రుచిని పుట్టించునదిగను, కఫమును హరించునదిగను, లఘువుగను, వాతపిత్తములను హరించునదిగను, మలమును బంధించునదిగను, జ్వరము, క్షయ, అతిసారము వీనిని పోగొట్టునదిగను ఉండును.

యవాగూః

మూ. యవాగూః షడ్గుణె స్తోయైః సంసిద్ధా విరలద్రవా
యవాగూ ర్గ్రాహిణీ తృష్ణాజ్వరఘ్నీ వస్తిశోధనీ. ౨౩౪

తా;— యవాగువు ఆరింతలనీళ్లతో సిద్ధముచేయబడి కొంచెము ద్రవరూపముగ నుండును. ఇది మలమును బంధించునదిగను, దప్పిని, జ్వరమును పోగొట్టునదిగను, వస్తిని శోధించునదిగను ఉండును.

విలేపీ

మూ. చతుర్గుణే తు సంసిద్ధా విలేపీ ఘనసిక్థకా
విలేపీ దీపనీ బల్యా హృద్యా సంగ్రాహిణీ లఘుః. ౨౩౫

వ్రణాక్షిరోగిణాం పథ్యా తర్పణీ తృడ్జ్వరాపహా
ఆమశూలహరా స్వాదు ర్దీపనీ రుచిపుష్టికృత్. ౨౩౬

తా:— నాలుగురెట్లనీళ్లలో తండులాములను చేర్చి మెతుకులు ఉడుకునటుల చిక్కగ కాచబడిన గంజి విలేపి యనబడును. ఇది అగ్నిదీప్తికరముగను, బలమును కలగించునదిగను, హృదయమునకు మేలు చేయునదిగను, మలమును బంధించునదిగను, లఘువుగను. వ్రణరోగులకు నేత్రరోగులకు పథ్యకరమైనదిగను, తృప్తిని కలిగించునదిగను, దప్పి, జ్వరము, ఆమదోషము శూల వీనిని పోగొట్టునదిగను, మధురముగను, రుచిని పుష్టిని కలిగించునదిగను ఉండును.

పేయా

మూ. పేయా సిక్థాన్వితా తోయే చతుర్దశగుణే కృతా
పేయా కుక్షిగదక్లాన్తి జ్వరస్తమ్భాతిసారజిత్
రుచ్యగ్నికృ ల్లఘు ర్దోషమలస్వేదానులోమనీ. ౨౩౭

తా:— పదునాలుగింతలనీళ్లలో మెతుకులు ఉండునటుల సిద్ధముచేయబడినగంజి పేయ యనబడును. ఇయ్యది కుక్షిరోగము, బడలిక, జ్వరము, స్తబ్ధత్వము, అతిసారము వీనిని పోగొట్టునదిగను, రుచికరముగను, అగ్నిదీప్తికరముగను, లఘుగుణముగలదిగను, వాతాదిదోషములు, మలము వీనికి అనులోమగతిని కలిగించునదిగను స్వేదమును వెడలించునదిగను ఉండును.

మణ్డః

మూ. మణ్డ శ్చతుర్దశగుణే సిద్ధ స్తోయే త్వసిక్థకః
మణ్డో గ్రాహీ లఘు శ్శీతో దీపనో ధాతుసామ్యకృత్
స్రోతో మార్దవకృత్పిత్త జ్వరశ్లేష్మ శ్రమాపహః. ౨౩౮

తా:—పదునాలుగింతలనీళ్ళలో తండులాదులను చేర్చి మెతుకులు లేకుండునటుల పక్వము చేయబడుగంజి మండమనబడును. ఇది మలమును బంధించునదిగను, లఘుగుణముగలదిగను, శీతవీర్యముగలదిగను, అగ్నిదీప్తికరముగను, ధాతుసామ్యమును కలిగించునదిగను, స్రోతస్సులను మృదువుచేయునదిగను, పిత్తము, జ్వరము, కఫము, భ్రమ వీనిని పోగొట్టునదిగను ఉండును,

మూ. వాట్యమణ్డో యవై ర్భృష్టై ర్లాజమణ్డ స్తు శాలిభిః
వాట్యమణ్డో లఘు ర్గ్రాహీ శూలదాహత్రిదోషనుత్, ౨౩౯
నవజ్వరేఽపి పథ్యోఽయం పటోలమగధాన్వితః
లాజమణ్డో లఘు ర్గ్రాహీ హృద్యః పాచనదీపనః
అతీసారగ్రహణ్యర్శోఽరోచకానుక్త్రిదోషనుత్. ౨౪౦

తా:—పూర్వోక్తమండము వేయించినయవలతో చేయబడినయెడల వాట్యమండమనియు, వరిపేలాలతో సిద్ధము చేయబడినయెడల లాజమండమనియు జెప్పబడును.

వాట్యమండము లఘువుగను, మలమును బంధించునదిగను, శూల, తాపము, త్రిదోషప్రకోపము వీనిని పోగొట్టునదిగను ఉండును. మఱియు దీనిలో పొట్లకాయ, పిప్పళ్ళు వీనినిచేర్చి సిద్ధము చేసిన తరుణజ్వరమునందు సైతము పథ్యకరముగ నుండును. లాజమండము లఘువుగను. మలమును బంధించునదిగను, హృదయమునకు మేలుచేయునదిగను, ఆహారమును పచనము చేయునదిగను, అగ్నిదీప్తికరముగను, అతిసారము, గ్రహణి, మూలవ్యాధి, అరోచకము, త్రిదోషప్రకోపము వీనిని హరించునదిగను ఉండును.

అష్టగుణ మణ్డః

మూ. తణ్డులై రర్ధముద్గాంశైః కిఞ్చిద్భృష్టై స్సుపాచితైః
హిఙ్గు సిన్ధూత్థ ధనికా తైల త్రికటు సంస్కృతః ౨౪౧
జ్ఞేయ స్సోఽష్టగుణో మణ్డో జ్వరదోషత్రయాపహః
రక్తక్షుద్వర్ధనః ప్రాణప్రదో వస్తివిశోధనః. ౨౪౨

తా:—వేయించిన బియ్యము రెండుపాళ్ళు, వేయించిన పెసలపప్పు ఒకపాలు వీనిని పదునాలుగురేట్లజలమునందు వైచి మండమును సిద్ధముచేసి ఇంగువ, సైంధవలవణము, ధనియాలు, నూనె, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు వీనిచే సంస్కారము (తిరుగబోత) చేసినయెడల నయ్యది అష్టగుణమండమని వ్యవహరింపబడును. ఇది జ్వరము, త్రిదోషప్రకోపము వీనిని హరించునదిగను, రక్తము, ఆకలి వీనిని వృద్ధిచేయునదిగను, ప్రాణశక్తిని కలిగించునదిగను, వస్తిని శోధించునదిగను ఉండును.

సారాణి

మూ. సారం భోజనసారం సారం సారజ్ఞలోచనాధరతః
పిబ ఖలు వారంవారం నోచేన్మృధా భవతి సంసారః. ౨౪౩

తా:—భోజనపదార్థములలో సారవంతమైనదియు, ప్రియురాలి అధరామృతముకంటెను సారభూతమైనదియునగు సారము (చారు)ను మాటిమాటికి పానముచేయుచుండుము. పైవిధముగ సారభూతమైనది కావుననే చారుకు సారమని పేరుకలిగినది. అట్టిసారమును, ప్రియాధరామృతసారమును పానముచేయని వాని సంసారము వ్యర్థము.

మూ. అమ్లికాయాః పలం పక్వం ప్రస్థే నీరే వినిక్షిపేత్
అర్ధావశిష్టే పూతే చ మరీచార్ధపలం తథా. ౨౪౪
సైన్ధవం జరణం హింగు యథాయోగ్యం ప్రకల్పయేత్
శ్లక్ష్ణపిష్టకృతం సర్వం తస్మింస్తోయే వినిక్షిపేత్. ౨౪౫
కాలశాకేన సంయోజ్య చార్ద్రాం కుస్తుమ్బరీం భిషక్
పునః పాకం విధాయాథ యథాకాలం చ సేవయేత్. ౨౪౬
అమ్లికాఫలసమ్భూతం సారం వాతవినాశనమ్
పిత్తశ్లేష్మకరం కిఞ్చిత్సురుచ్యం వహ్నిబోధకమ్. ౨౪౭

తా:—ఒకపలము చింతపండును పదునారుపలముల నీటిలోవైచి సగమునీరు మిగులునటుల కాచి వడియగట్టి అరపలము మిరియాలను, సైంధలవణము, జిలకర, ఇంగువ వీనిని తగినటులను చేర్చుకొని మెత్తగానూరి పైరసమునందు కలిపి కరివేపాకు కొత్తిమెరాకు వీనినిగూడచేర్చి మరల కొంచెముగ పక్వముచేయావలయును. దీనినే చింతపండుచారు అందురు. ఇయ్యది వాతహరముగను, పిత్తశ్లేష్మములను వృద్ధిచేయునదిగను, రుచికరముగను, అగ్నిదీప్తికరముగను ఉండును. ఇటులనే దానిమ్మ మొదలగు ఆమ్లములతోడను సారములను చేయదగును.

యూషాః

మూ. యూషస్స్మృతో వైదలానామష్టాదశగుణేఽమ్భసి
యూషో బల్యో లఘుః పాకే రుచ్యః కణ్ఠకఫాపహః. ౨౪౮

తా:—పెసలు మొదలగు ద్విదళధాన్యమును పదునెనిమిదిరెట్ల నీటిలోవైచి పక్వముచేసిన యెడల యూషమనబడును. యూషము (కట్టు) బలకరముగను, సులభముగ జీర్ణమగునదిగను, రుచిని పుట్టించునదిగను, కంఠమునచేరు కఫమును హరించునదిగను ఉండును.

ముద్గయూషః

మూ. ముద్గానాముత్తమో యూషో దీపన శ్శీతలో లఘుః
వ్రణోర్ధ్వజత్రురుగ్దాహకఫపిత్తజ్వరాస్రజిత్. ౨౪౯
దాడిమామలకాభ్యాంతు ముద్గయూషస్సుసాధితః
పిత్తవాతహరః పథ్యో లఘు రగ్నిప్రద స్స్వరః. ౨౫౦

తా:—పెసలకట్టు అగ్నిదీప్తిని కలిగించునదిగను, శీతవీర్యముగలదిగను, లఘుగుణముగలదిగను, వ్రణము, మెడకొంకులకు పైభాగమున జనించురోగములు, తాపము, కఫము, పిత్తము, జ్వరము, రక్తదోషము వీనిని హరించునదిగను ఉండును. దానిమ్మ, ఉసిరిక వీనిపులుసులను చేర్చి సిద్ధముచేయబడిన పెసరకట్టు పిత్తవాతములను హరించునదిగను, పథ్యకరముగను, లఘుగుణముగలదిగను, అగ్నిదీప్తిని కలిగించునదిగను, సరగుణముగలదిగను ఉండును.

ముద్గామలకయూషః

మూ. ముద్గామలకయూషస్తు భేదనః కఫపిత్తజిత్
తృడ్దాహశమన శ్శీతో మూర్ఛాభ్రమ మదాపహః. ౭౫౧

తా:— ఆమలకయుక్తమైన పెసరకట్టు మలములను భేదించునదిగను, కఫము,పిత్తము, దప్పి, తాపము, మూర్ఛ, భ్రమ, మదము వీనిని హరించునదిగను, శీతవీర్యముగలదిగను ఉండును.

కులుత్థయూషః

మూ. కులిత్థయూషో గుల్మార్శఃకఫవాతాశ్మశర్కరాః
తూనీప్రతూనీమేదాంసి మేహంహన్త్యగ్నికృత్సరః. ౭౫౨

తా:—ఉలవకట్టు గుల్మము, మూలవ్యాధి, కఫము, వాతము, అశ్మరి, శర్కరాశ్మరి, తూని, ప్రతూని, మేదోరోగము, మేహము వీనినిహరించునదిగను, అగ్నిదీప్తికరముగను, సరగుణముగలదిగను ఉండును,

చణకయూషః

మూ. చణకై ర్విహితో యూషోఽనుష్ణ స్తువరకో లఘుః
రక్తపిత్త ప్రతిశ్యాయకాసపిత్త కఫాపహః. ౭౫౩

తా:—శనగకట్టు శీతవీర్యముగలదిగను, వగరుగను, లఘుగుణముగలదిగను, రక్తపిత్తము, ప్రతిశ్యాయము, కాస, పిత్తము, కఫము వీనిని హరించునదిగను ఉండును.

మకుష్ఠయూషః

మూ. మకుష్ఠయూషస్స గ్రాహీ పిత్తశ్లేష్మ జ్వరాపహః
లఘుస్సన్తర్పణః పథ్యోహృద్యః పీనసకాసజిత్. ౭౫౪

తా:—మకుష్ఠయూషము (అడవిపెసరకట్టు) మలమును బంధించునదిగను, పిత్తము, శ్లేష్మము, జ్వరము వీనిని హరించునదిగను, లఘుగుణముగలదిగను, తృప్తిని కలిగించునదిగను, పథ్యకరముగను, గుండెకు మేలుచేయునదిగను, పీనస, దగ్గు వీనిని పోగొట్టునదిగను ఉండును.

మసూరయూషః

మూ. మసూరయూష స్సఙ్గ్రాహీ బృంహీ స్వాదుః ప్రమేహజిత్
తథా కషాయో మధుర శ్చ యూషో *విశేషతో
వాతహృదాధ కీనామ్
పిత్తాపహః శ్లేష్మహరో జ్వరాణాం కృమీంన్నిహన్యాద్గుద దారణశ్చ. ౨౫౫

తా:——చిరుసెనగలకట్టు గ్రాహిగను, పుష్టిని గలిగించునదిగను, మధురముగను, ప్రమేహమును హరించునదిగను ఉండును.

కందికట్టు మధురముగను, కొంచెము వగరుగను, విశేషముగ వాతమును హరించునదిగను, పిత్తము, కఫము, జ్వరము, క్రిములు, గుదభ్రంశము వీనిని పోగొట్టునదిగను, ఉండును.

అగస్తిసారః

మూ. అగస్తిసార స్సుస్వాదు స్తిక్తో వాయుకఫప్రణుత్
పాణ్డు శోఫారుచిప్లీహ గుల్మ శూల గదాపహః. ౨౫౬

తా:—అగస్తిసారము (అగసివిత్తులకట్టు) మధురముగను, కొంచెము చేదుగను, వాతము, శ్లేష్మము, పాండు, వాపు, అరుచి, ప్లీహము, గుల్మము, శూల వీనిని హరించునదిగను ఉండును.

సూపాః

మూ. ముద్గసూపో లఘు ర్గ్రాహీ కఫపిత్తహరో హిమః
స్వాదు ర్నేత్ర్యోఽనిలహరః కుల్మాషాః శుక్రవర్ధనాః. ౨౫౭

తా:—పెసరపప్పు లఘుగుణముగలదిగను, గ్రాహిగను, కఫ పిత్తములను హరించునదిగను, శీతవీర్యముగను, మధురముగను, నేత్రములకు హితకరమైనదిగను, వాతమును హరించునదిగను ఉండును.

కుల్మాషములు (అలచందలు) శుక్రమును వృద్ధిచేయును.

మూ. మాషసూప శ్చ కుల్మాష స్స్నిగ్ధో వృష్యోఽనిలాపహః
ఉష్ణ స్సన్తర్పణో బల్య స్సుస్వాదూ రుచికారకః. ౨౫౮

తా:—మినపపప్పు అలచందపప్పు అను రెండును స్నిగ్ధముగను. వీర్యవర్ధకముగను, వాతహరముగను, ఉష్ణవీర్యముగలవిగను, తృప్తిని కలిగించునవిగను, బలకరముగను, మిక్కిలి మధురముగను, రుచిని పుట్టించునవిగను ఉండును.

---

* పా:—విశోషణో

మూ. ఆఢకీసూప ఉద్దిష్టః శ్లేష్మపిత్తహరో హిమః
కిఞ్చిత్కషాయో రుచికృ త్సాజ్యో దోషత్రయప్రణుత్. ౨౮౯

తా:—కందిపప్పు శ్లేష్మపిత్తములను హరించునదిగను, శీతవీర్యముగలదిగను, కొంచెము వగరుగను, రుచిని గలిగించునదిగను; ఘృతయుక్తమైనచో దోషత్రయమును హరించునదిగను ఉండును.

మూ. చాణక సూప ఆఖ్యాతో రోచనః పాచనః పరః
బలాస పిత్తను ద్బల్యో రక్తజిన్నాతివాతలః. ౨౯౦

తా:—శనగపప్పు రుచిని కలిగించునదిగను, ఆహారమును జీర్ణము చేయునదిగను, కఫము, పిత్తము వీనిని హరించునదిగను, బలకరముగను, రక్తదోషమును హరించునదిగను; ఇంచుక వాతమును ప్రకోపింపజేయునదిగను ఉండును.

మూ. మకుష్ఠసూపోఽల్పబలః పాచనో దీపనో లఘుః
చక్షుష్యో బృంహణో వృష్యః పిత్తశ్లేష్మాస్రరోగనుత్. ౨౯౧

తా:—అడవిపెసరపప్పు కొంచెముగ బలము నొసంగునదిగను, ఆహారమును పచింపజేయునదిగను, అగ్నిదీప్తిని కలిగించునదిగను, లఘుగుణముగలదిగను, నేత్రములకు హితమైనదిగను, బలుపును కలిగించునదిగను, వీర్యవర్ధకముగను, పిత్తము, శ్లేష్మము, రక్తదోషము వీనిని హరించ నదిగను ఉండును.

మూ. మసూరసూప స్సఙ్గ్రాహీ శీతలో మధురో లఘుః
కఫపిత్తాస్రజి ద్వర్ణ్యో విషమజ్వరనాశనః. ౨౯౨

తా:—చిరుశనగపప్పు గ్రాహిగను, శీతవీర్యముగలదిగను, మధురముగను, లఘుగుణముగలదిగను, కఫము, పిత్తము, రక్తదోషము వీనిని పోగొట్టునదిగను, దేహమునకు మంచివర్ణమును గలిగించునదిగను, విషమజ్వరమును హరించునదిగను ఉండును.

మూ. రాజమాషభవ స్సూప స్స్వాదూ రూక్షః కషాయకః
గ్రాహీ గురు ర్వాతకర స్తన్యకృ ద్రుచికారకః. ౨౯౩

తా:—అలచందపప్పు మధురముగను, రూక్షముగను, కొంచెము వగరుగను, గ్రాహిగను, గురుగుణముగలదిగను, వాతమును ప్రకోపింపజేయునదిగను, స్తన్యమును వృద్ధిజేయునదిగను, రుచిని గలిగించునదిగను ఉండును.

మూ. నిష్పావసూపః పిత్తాస్రమూత్రస్తన్యానిలప్రదః
విదాహ్యుష్ణో గురు శ్శోఫకఫకృ చ్ఛుక్రల స్సరః. ౨౯౪

తా:—అనుములపప్పు రక్తపిత్తము, మూత్రము, స్తన్యము, వాతము వీనిని వృద్ధిజేయునదిగను, విదాహిగుణముగలదిగను, ఉష్ణవీర్యముగలదిగను, గురుగుణముగలదిగను, వాపు, కఫము, శుక్రము వీనిని వృద్ధిజేయునదిగను, సరగుణము గలదిగను ఉండును.

మూ. కులత్థసూపో వాతఘ్నః కటుః పాకే కషాయకః
కఫావిరోధీ పిత్తాస్రకరోష్ణః శ్వాసకాసనుత్. ౭౬౫

తా:—ఉలవపప్పు వాతహరముగను, కటువిపాకము గలదిగను, కొంచెము వగరుగను, కఫరోగులకు హితకరమైనదిగను, రక్తపిత్తమును కలిగించునదిగను, ఉష్ణవీర్యముగలదిగను, శ్వాసకాసలను హరించునదిగను ఉండును.

పర్పటాః

మూ. పటు జీరక బాహ్లీక స్వర్జికా మరిచాన్వితాః
అరోచకజిగీషూణాం పర్పటాః పురతోభటాః. ౭౬౬

తా:—అరోచకమను శత్రువునుజయించగోరిన వారలకు ఉప్పు, జిలకర, ఇంగువ, సర్జక్షారము, మిరియములు వీనిని కలిపి చేసిన అప్పడములు ముందునడచెడు యుద్ధభటులవంటివి.

మూ. మాషజాః పర్పటా బల్యా రోచనాః పాచనా స్సరాః
గురవో రక్తపిత్తాగ్నికఫదా బహువర్చసః. ౭౬౭

తా,—మినపఅప్పడములు బలకరముగను, రుచికరముగను, ఆహారమును పచనముచేయునవిగను, సరగుణముగలవిగను, గురుగుణముగలవిగను, రక్తపిత్తము అగ్నిదీప్తి కఫము వీనిని కలిగించునవిగను, మలమును వృద్ధిచేయునవిగను ఉండును.

మూ. ముద్గజాః పర్పటాః పథ్యా జ్వరాక్షిశ్రవణామయే
అరోచకచ్ఛిదః స్నిగ్ధా లఘవో దోషనాశనాః. ౭౬౮

తా:—పెసరఅప్పడములు జ్వరితులు, నేత్రరోగులు, కర్ణరోగులు అనువీరికి పథ్యకరముగను, అరోచకమును పోగొట్టునవిగను, స్నిగ్ధగుణముగలవిగను లఘుగుణముగలవిగను దోషహరముగను ఉండును.

ముద్గతణ్డులకృశరా

మూ. ముద్గతణ్డులజాజ్ఞేయా కృశరాల్పబలా లఘుః
భక్తతో దుర్జరా బల్యా పుష్టికృత్తర్పణీ హిమా. ౭౬౯

తా:—పెసలబేడలు బియ్యము వీనిని గలిపి పక్వముచేసిన పులగము లఘుగుణముగలదిగను, అల్పబలమును గలిగించునదిగను, అన్నముకంటె కష్టముగ జీర్ణమగునదిగను, బలము, పుష్టి, తృప్తి వీనిని గలిగించునదిగను, శీతవీర్యముగలదిగను ఉండును.

మాషతణ్డులకృశరా

మూ. తణ్డులై ర్మౌక్తికాకారైః కణ్డితై ర్నచ ఖణ్డితైః
చతుర్థభాగై ర్మాషస్య వైదలైః పరిమిశ్రితైః. ౭౭౦

యథోచితామ్బుసంసిద్ధై స్సహిఙ్గులవణార్ద్రకైః
సస్నేహా కామినీ వేయం కృశరా శిశిరే హితా. ౨౨౧

కృశరా దుర్జరా బల్యా గుర్వీ వాతవినాశినీ
బల పుష్టి మల శ్లేష్మ పిత్త రేతఃప్రదా సరా. ౨౨౨

తా:—విరుగని తెల్లబియ్యము ఒకభాగము, దానిలో నాల్గవభాగము మినపపప్పు వీనిని కలిపి తగినటుల నీటిని చేర్చి ఉడుకునపుడు అందు ఇంగువ, ఉప్పు, అల్లము, నేయి వీనినిచేర్చి బాగుగ పక్వముచేయబడిన కృశర (పులగము) తనయందు స్నేహముగల కామినివలె శిశిరఋతువునందు హితకరముగ నుండును. కృశర ఆలస్యముగ జీర్ణమగునదిగను, బలకరముగను, గురుగుణము గలదిగను, వాతహారముగను, పుష్టి, మలము, కఫము పిత్తము, శుక్రము వీనిని వృద్ధిజేయునదిగను, సరగుణము గలదిగను ఉండును.

పాయసమ్

మూ. అర్ధావశిష్టే క్వథనాద్దుగ్ధేఽష్టాంశాంశ్చ తణ్డులాన్
పచేన్నాతిద్రవఘనం పరమాన్నమిదం స్మృతమ్. ౨౨౩

పాయసం దుర్జరం బల్యం ధాతుపుష్టిప్రదం గురు
శుక్రలం మధురం పాకే పిత్తఘ్నం బృంహణం సరమ్. ౨౨౪

తా:—పోసినపాలలో సగముమిగులునటుల కాచిన పాలయందు పాలకు యెనిమిదవవంతు బియ్యమునుచేర్చి కొంచెము చిక్కగ నుండునటుల పక్వముచేసిన నయ్యది పరమాన్నమనబడును. పరమాన్నము ఆలస్యముగ జీర్ణమగునదిగను, బలము, ధాతుపుష్టి, శుక్రవృద్ధి వీనిని కలిగించునదిగను, గురుగుణము గలదిగను, మధురవిపాకము గలదిగను. పిత్తహారముగను, బలుపుగను కలిగించునదిగను, సరగుణముగలదిగను ఉండును.

మూ. గోధూమ పాయసం బల్యం మేదః కఫకరం గురు
శీతలం పిత్తశమనం వాతకృచ్ఛుక్రవర్ధనమ్. ౨౨౫

తా:—గోధుమపాయసము బలము, మేదస్సు, కఫము, వాతము, శుక్రము వీనిని వృద్ధిచేయునదిగను, గురుగుణము శీతవీర్యము ఇవి కలదిగను, పిత్తమును శమింపజేయునదిగను ఉండును.

పోలికా

మూ. గోధూమపోలికా బల్యా కఫహా వాతనుద్గురుః
శుక్రలా మధురా పాకే పిత్తఘ్నీ బృంహణీ సరా. ౨౨౬

తా:—గోధుమపోలి బలమును కలిగించునదిగను, కఫమును, వాతమును హరించునదిగను,

గురుగుణముగలదిగను, శుక్రమును వృద్ధిజేయునదిగను. మధుర విపాకము గలదిగను. పిత్తమును హరించునదిగను, బలుపును కలిగించునదిగను, సరగుణము గలదిగను ఉండును.

మూ. గోధూమచూర్ణం వస్వంశ చణకక్షోదమిశ్రితమ్
యవానీ హిఙ్గు లవణైః కిఞ్చిదాజ్యైశ్చ మిశ్రితమ్. ౭౭౭
సమ్మర్ద్య చక్రికాస్తస్య కార్యా నిమ్నాస్తు మధ్యతః
నిర్ధూమాఙ్గారసంభృష్టా అదగ్ధాస్తామ్రరోచిషః. ౭౭౮
అఙ్గార*కర్కరీ బల్యాబృంహణీ శుక్రలాలఘుః
దీపనీ కఫహృద్రోగ పీనసశ్వాస వాతనుత్. ౭౭౯

తా:—గోధుమపిండి ఒకభాగమును అం దెనిమిదవవంతు శనగపిండిని, ఓమము, ఇంగువ, సైంధవలణము, నేయి వీనిని తగినటులను చేర్చి చక్కగా మర్దించి, మధ్య గుంటగనుండునటుల చక్రి కలుచేసి పొగలేని నిప్పులమీద మాడిపోకుండునటులను, ఎఱ్ఱగ వచ్చువరకును పక్వము చేయబడిన పోళిని అంగారకర్కరి యని యందురు. ఇయ్యది బలకరముగను పుష్టిని గలిగించునదిగను, లఘుగుణము గలదిగను, అగ్నిని దీపింప జేయునదిగను, కఫము హృద్రోగము పీనస శ్వాస, వాతము వీనిని హరించునదిగను ఉండును.

మూ. మణ్డకో లఘు రుష్ణస్తు పథ్యో దోషత్రయాపహః
రేతఃపుష్టి ప్రభాదృష్టిప్రద స్స్నిగ్ధశ్చ బృంహణః. ౭౮౦

తా:—మండక (పలుచని పుల్కోట) లఘుగుణము ఉష్ణవీర్యము గలదిగను, పథ్యకరముగను, త్రిదోషములను హరించునదిగను, శుక్రము పుష్టి కాంతి దృష్టి వీనిని కలిగించునదిగను, స్నిగ్ధముగను బలుపునొసంగునదిగను ఉండును.

అఙ్గారికా

మూ. మర్దితా దృఢపాణిభ్యాం శర్కరా ఘృత సంయుతా
అఙ్గారికా మహా వృష్యా వాతపిత్తహరా గురుః. ౭౮౧

తా:—గోధుమపిండిలో చక్కెర నేయి వీనిని చేర్చి బాగుగ పిసికి మర్దించి పక్వముచేయబడిన దానిని అంగారిక అని అందురు. అంగారిక వీర్యవృద్ధికరముగను, వాతపిత్తములను హరించునదిగను, గురుగుణము గలదిగను ఉండును.

వటకాః

మూ. లవణ మరిచ హింగు శృంగబేరైః
సముపచితో వరమాషజః సుపక్వః

---

* పా:— కర్కటీ

అతి సురభి ఘృతేఽథవా సుతైలే
విశతి ముఖే వటక స్సుపుణ్యభాజామ్. ౭౨

తా:—మినప పిండిని రుబ్బి అందు మిరియాలు, ఇంగువ, అల్లము, వీనిని తగినటుల చేర్చి వటకములనుజేసి మంచిపరిమళముగల నేతిలోగాని, మంచినూనెలోగాని బాగుగ పక్వముచేయవలెను. అట్టి వటకములు పుణ్యవంతులకే లభించును. ఇవ్వి భోజన వటకములనియు, భక్ష్యములనియు రెండువిధములు; అనగా భోజనవటకములను వడియాలనియు, భక్ష్యములను వడలనియు అందురు.

మూ. పవనారుచి 'దైన్యజయోద్భటకాః క్షపితార్దిత కమ్పమరుత్కటకాః
రసనాతల రజ్జధరానటకాః కఫపిత్త వికారకరా వటకాః. ౭౩

తా:—మాషవటకములు వాతము, అరుచి, అర్దితవాతము, కంపవాతము వీనిని పోగొట్టునవిగను రుచిని కలిగించునవిగను, కఫపిత్తములను వృద్ధిచేయునవిగను ఉండును.

మూ. బాహ్లీక ధూప యుత నిర్మల వారిపూర్ణే
కుమ్భే యథోచిత పటూత్తమరాజికాద్యైః
సన్ధాపితాః కతిపయాని దినాని రుచ్యా
వాతఘ్న కాఞ్జిక వటాః కఫపిత్తలాస్స్యుః. ౭౪

తా:—హింగుధూపితమైన ఒకకుండలో నిర్మలమైన జలమును పోసి దానిలో ఇంగువ జిలకర, సైంధవలవణము, ఆవాలు, శుంఠి వీనిచూర్ణమును తగినటులగలిపి వడియములను అందువైచి కుండ మూతినిమూసి సంధిబంధముచేసి మూడుదినములుంచిన యెడల ఆవటకములు పులియును; వానిని కాంజిక, వటకములందురు. అవ్వి వాతహరముగను రుచికరముగను,కఫపిత్తములను వృద్ధిజేయునవిగను ఉండును.

మూ. మాద్గీవటీ గురూ రుచ్యా వాతపిత్తాస్రిదా మతా
శ్లేష్మలా పుష్టిబలకృచ్ఛుక్రిలా మృదులాఽల్పతృట్. ౭౫

తా:—పెసలవడియములు గురుగుణముగలవిగను, రుచినికలిగించునవిగను, వాతము, రక్తపిత్తము, కఫము, పుష్టి, బలము, శుక్రము వీనిని వృద్ధిచేయునవిగను, మృదువుగను, కొంచెము దప్పిని గలిగించునవిగను ఉండును.

పూరికా

మూ. వైదలై శ్శ్లక్ష్ణకై స్స్విన్నై స్సగుడై స్సూక్ష్మపేషితైః
కింవాసలవణాజాజీహిఙ్గుభిః పూరణీకృతైః. ౭౬

ఏతైర్ఘృతాశ్చ తలితా కృతగోధూమపూరికాః
పూరికా మధురా బల్యాః శ్శ్రమవాతామయాపహాః. ౭౭

శుక్రలా బృంహణీ శ్వాసపథ్యా హృద్రోగనాశినీ
ఇయంసలవణాలఘ్వీశ్లేష్మవాత వినాశినీ. ౨౮౮

తా:—శనగబేడలను ఆవిరిమీద ఉడికించి మెత్తగనూరి, అందు బెల్లమును చేర్చిగాని లేక ఉప్పు, జిలకర, ఇంగువ వీనిచూర్ణమును గలిపిగాని ముద్దలుచేసి గోధుమపిండిని పైనపొరవలెకప్పునటుల జేసి ఘృతపక్వముచేసిన నయ్యది గోధూమపూరిక యనబడును. గుడయుక్తమైన పూరిక మధురముగను, బలకరముగను, బడలిక వాతవ్యాధి వీనిని హరించునదిగను, శుక్రవర్ధకముగను, పుష్టినికలిగించునదిగను, శ్వాసరోగమునందు పథ్యకరముగను, హృద్రోగమును హరించునదిగను ఉండును. లవణయుక్తమైన పూరిక లఘుగుణముగలదిగను, కఫవాతములను హరించునదిగను ఉండును.

పిష్టభక్ష్యాణి

మూ. సుశాలిపిష్టం ఘనదుగ్ధమిశ్రితం సశర్కరం వస్త్రసుపూతమేతత్
ఘృతే సుపక్వం పృథులీకృతం బుధైర్నిగద్యతే శాలిజఘేవరోఽయం ౨౮౯

తా:—వస్త్రగాలితము చేయబడిన బియ్యపుపిండిని చిక్కగ గాచిన పాలలో గలిపి చక్కెరనుజేర్చి భక్ష్యాకారములుగ జేసి ఘృతములో పక్వముజేసిన నయ్యది శాలిజఘేవరము (చక్కెర అరిశ) లనబడును.

మూ. మాషపిష్ట్యథవా ముద్గపిష్టీ సపటురామఠా
జీరకార్ద్రకసంయుక్తా పిణ్డితా ముష్టిమాత్రయా. ౨౯౦
తృణామ్బుగర్భితే పాత్రే సుస్విన్నా తలితా తతః
ఖాదయే దిణ్డరీం శుష్కాం కింవామ్లాద్యైః ప్రలోడితామ్. ౨౯౧
మాషేణ్డర్యుదితా బల్యా రోచికానిలజి ద్గురుః
శుక్రలా బృంహణీ చాథ ముద్గజా ఽల్పగుణా లఘుః. ౨౯౨

తా:—మినపపిండిలోగాని పెసరపిండిలోగాని ఉప్పు, ఇంగువ, జీలకర్ర, అల్లము వీనిని చేర్చి బాగుగ రుబ్బి ఒకపాత్రలో నీళ్లుపోసి పైన గడ్డినిపైచిగాని గుడ్డతో ఆవిరికట్టుకట్టిగాని దాని మీద పైజెప్పబడిన మాషపిష్టమునుగాని ముద్గపిష్టమునుగాని ఉంచి పైన మూతమూసి ఆవిరియందు పక్వముచేసిన నయ్యది ఇణ్డరీ (ఇడ్లీ) యనబడును. దీనిని అమ్లాదిరసములలో కలిపిగాని కలుపకగాని భుజించవచ్చును. మాషేండరి (మినపఇడ్లి) బలకరముగను, రుచినిగలిగించునదిగను, వాతమును హరించునదిగను, గురుగుణముగలదిగను శుక్రవర్ధకముగను, పుష్టిని గలిగించునదిగను ఉండును. ముద్గేండరి (పెసలఇడ్లి) లఘుగుణముగలదిగను, పైగుణములనే స్వల్పముగ గలదిగను ఉండును.

మూ. శాలిపిష్టకృతా భక్ష్యానాతిబల్యా విదాహినః
అవృష్యా గురవ శోష్ణాః కఫపిత్తప్రకోపనాః. ౨౯౩

తా:— బియ్యపుపిండితో జేయఁబడిన భక్ష్యములు మిక్కిలి బలకరముగను, విదాహమును గలిగించునవిగను, శుక్రవృద్ధిని జేయునవిగను, గురుగుణముగలవిగను, ఉష్ణవీర్యముగలవిగను, కఫపిత్తములను ప్రకోపింపజేయునవిగను ఉండును.

మూ. గోధూమవిహితా భక్ష్యా బల్యాః పిత్తానిలాపహాః
వైదలా వాతలా భక్ష్యా గురవ స్తువరా హిమాః. ౭౯౪

మాషపిష్టకృతా భక్ష్యా బల్యాః పిత్తకఫప్రదాః. ౭౯౫

తా:—గోధుమపిండితో చేయబడిన భక్ష్యములు బలకరముగను, పిత్తవాతములను హరించునవిగను నుండును.

పప్పులతో చేయఁబడిన భక్ష్యములు వాతమును వృద్ధిజేయునవిగను, గురుగుణముగలవిగను, వగరుగను, శీతవీర్యముగలవిగను ఉండును. మినపపిండితో చేయబడిన భక్ష్యములు బలమును గలిగించును, కఫపిత్తములను వృద్ధిజేయును.

మూ. ఘృతపాచితభక్ష్యా స్తు బల్యాః పిత్తానిలాపహాః
తైలజా దృక్సమీరఘ్నా ఉష్ణాః పిత్తాస్రదూషణాః. ౭౯౬
దుగ్ధాలోడితగోధూమశాలిపిష్టాది నిర్మితాః
వాతపిత్తహరా భక్ష్యా హృద్యా శ్శుక్రబలప్రదాః
గౌడికా గురవో భక్ష్యా వాతఘ్నాః కఫశుక్రలాః. ౭౯౭

తా:—నేతిలో పక్వముచేయబడిన భక్ష్యములు బలకరముగను, పిత్తవాతములను హరించునవిగను ఉండును.

నూనెలో పక్వముచేయబడిన భక్ష్యములు దృష్టిని చెఱచునవిగను, వాతహరముగను, ఉష్ణవీర్యముగలవిగను, పిత్తమును రక్తమును దూషింపజేయునవిగను ఉండును.

పాలతో కలిపిన గోధుమపిండి, బియ్యపుపిండి మొదలగు వానితో జేయబడిన భక్ష్యములు వాతపిత్తములను హరించునవిగను, హృదయమునకు హితకరములుగను, శుక్రవర్ధకములుగను, బలమును గలిగించునవిగను ఉండును.

బెల్లమును చేర్చి చేయబడినభక్ష్యములు గురుగుణముగలవిగను, వాతమును హరించునవిగను, కఫమును శుక్రమును వృద్ధిజేయునవిగను ఉండును.

పానకాని

మూ. ద్రాక్షామ్లికాపరూషాదిజలంఖణ్డాదమిశ్రితమ్
మరిచార్ద్రక కర్పూర చాతుర్జాతాది సంస్కృతమ్. ౭౯౮

మూ. పానకం ద్వివిధం తత్స్యా దమ్లానమ్లవిభేదతః
పానకం మూత్రలం హృద్యం ప్రీణనం తృట్శ్రమాపహమ్
యథాద్రవ్యగుణం తత్తు గురులఘ్వాది నిర్దిశేత్. ౭౯౯

తా:—ద్రాక్షపండు, చింతపండు, చిట్రీతపండ్లు మొదలగువానిని నీటియందు వైచి పిసికి పడబోసి కలకండ మొదలగువానికలిపి, మిరియములు, అల్లము, పచ్చకర్పూరము, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు వీనిచూర్ణముతో సంస్కరింవబడిన నయ్యది పానక మనబడును.

ఈపానకములు మధురములనియు, ఆమ్లములనియు రెండువిధములుగ నుండును.

పానకము మూత్రమును వృద్ధిజేయును, హృదయమునకు మేలుచేయును, తృప్తిని కలిగించును, దప్పి, బడలిక వీనిని పోగొట్టును. పానకమునందు చేర్చుద్రవ్యగుణములననుసరించియే పానకముయొక్క గురులఘ్వాదిగుణములను నిర్ణయించవలయును.

మూ. ద్రాక్షాదిపానకం హృద్యం మూత్రలం తృట్శ్రమాపహమ్
పిత్తవాత క్లమచ్ఛర్ది దాహమోహ మదప్రణుత్. ౮౦౦

తా:—ద్రాక్షాదిపానకము హృదయమునకు హితకారిగను, మూత్రమునువృద్ధిజేయునదిగను, దప్పి, బడలిక, పిత్తము, వాతము, క్లమము, వాంతి, తాపము, మూర్ఛ, మదము వీనిని పోగొట్టునదిగను ఉండును.

మూ. పరూషకాణాం కోలానాం హృద్యం విష్టమ్భి పానకమ్. ౮౦౧

తా:—చిట్రీతపండ్లు, రేగుపండ్లు వీనితో సిద్ధముచేయబడిన పానకము హృద్యముగను, మలబంధమును కలిగించునదిగను ఉండును.

మూ. అపక్వామ్రరసోద్భూతం పానకం వాతనాశనమ్
కఫపిత్తకరం కిఞ్చి త్ప్రత్యహం యది పీయతే. ౮౦౨

మూ. పక్వామ్రసంభవం తత్తు స్వాదూష్ణం గురు పిత్తకృత్
రుచిదం శ్లేష్మలం బల్యం వర్ణ్యం వృష్యం తు వాతనుత్. ౮౦౩

తా:—మామిడికాయలరసముతో చేయబడినపానకము వాతమును హరించును. ప్రతిదినము సేవించుచుండిన ఇంచుక కఫపిత్తములను ప్రకోపింపజేయును.

మామిడిపండ్లరసముతో చేయబడినపానకము మధురముగను. ఉష్ణవీర్యముగను, గురుగుణము గలదిగను, పిత్తకరముగను, రుచిని కలిగించునదిగను, కఫమును వృద్ధిచేయునదిగను, బలకరముగను, దేహమునకు కాంతిని గలిగించునదిగను, వీర్యవర్ధకముగను, వాతహరముగను ఉండును.

మూ. ధాన్యకల్కసితాజాతం పానకం శశివాసితమ్
శీతం పరం పిత్తహరం మూత్రకృచ్ఛ్రవినాశనమ్. ౮౦౪

తా:—ధనియాలకల్కము, చక్కెర, వీనితోఁచేయబడి కర్పూరవాసితమైన పానకము మిక్కిలి శీతవీర్యము గలదిగను, పిత్తహరముగను, మూత్రకృచ్ఛ్రమును హరించునదిగను ఉండును.

మూ. భాగైకం నిమ్బుజం తోయం షడ్భాగం శర్కరోదకమ్
లవఙ్గమరిచోన్మిశ్రం పానకం పానకోత్తమమ్. ౨౦౫
నిమ్బూఫలభవం పాన మత్యమ్లం వాతనాశనమ్
వహ్నిదీప్తికరం రుచ్యం సమస్తాహారపాచకమ్. ౨౦౬

తా:—ఒకభాగము నిమ్మకాయరసమును, ఆరుభాగములు శర్కరోదకమును కలిపి లవంగములు మిరియములు వీనిపొడిని తగినటుల చేర్చినపానకము పానకములలోఁ శ్రేష్ఠమైనది. ఈపానకము మిక్కిలిపుల్లగను, వాతహరముగను, అగ్నిదీప్తికరముగను, రుచిని కలిగించునదిగను, సమస్తాహారపదార్థములను జీర్ణము చేయునదిగను ఉండును.

రాగఖాణ్డవః

మూ. ఆమ మామ్రం త్వచాహీనం ద్వి త్రి ర్వా ఖణ్డితం తతః
భృష్ట మాజ్యే మనాగ స్తం ఖణ్డపాకేఽథ యుక్తితః. ౨౦౭
సుపక్వం చ సముత్తీర్య మరీచైలేన్దువాసితమ్
స్థాపితం స్నిగ్ధమృద్భాణ్డే రాగఖాణ్డవసంజ్ఞితమ్. ౨౦౮
పుష్టిదో బలదః పిత్తవాతాస్రారుచినాశనః
స్నిగ్ధో గురు స్తర్పణ శ్చ సుస్వాదూ రాగఖాణ్డవః. ౨౦౯

తా:—పచ్చిమామిడికాయను పై చెక్కు దీసి రెండు మూడు ముక్కలుగా కోసి నేతిలో మృదువుగ వేయించి కలకండ పాకమునందు జేర్చి పక్వముచేసి మిరియాలు ఏలకులు పచ్చకర్పూరము వీనిని తగినటులచేర్చి ఘృతభాండమునందు ఉంచిన యెడల నయ్యది రాగఖాండవ మనబడును.

రాగఖాండవము పుష్టికరముగను, బలకరముగను, పిత్తము వాతము రక్తదోషము అరుచి వీనిని పోగొట్టునదిగను, స్నిగ్ధముగను, గురుగుణముగలదిగను, తృప్తిని కలిగించునదిగను, మధురముగను ఉండును.

మూ. సితారుచకసిన్ధూత్థైః సవృక్షామ్లపరూషకైః
*నిమ్బూఫలరసై ర్యుక్తో రాగో రాజికయా కృతః. ౨౧౦

తా:—చెక్కుదీసిన పచ్చిమామిడికాయ ముక్కలయందు చక్కెర, సౌవర్చలవణము, సైంధవలవణము, వృక్షామ్లము లేక చింతపండు, చిట్టీతపండ్లు, నిమ్మపండ్లరసము వీనినిచేర్చి ఆవాలచే సంస్కరించినయెడల రాగమనబడును.

---

* పా:—జమ్బ్వా.

మూ. ఖాణ్డవా మధురామ్లాది రససంయోగసమ్భవాః
దీపనా బృంహణా రుచ్యా స్తీక్ష్ణా హృద్యాః శ్రమాపహాః. ౮౧౧

తా:— చెక్కుదీసిన పచ్చిమామిడికాయముక్కలను పైనజెప్పినటుల మధురామ్లాదిరసములనుచేర్చి పక్వముచేసిన యెడల ఖాణ్డవము లనబడును. ఇయ్యవి అగ్నిదీప్తిని బలుపును రుచిని హృదయమునకు బలమును కలిగించునవిగను, తీక్ష్ణగుణముకలిగినవిగను శ్రమను హరించునవిగను ఉండును.

రసాలా వా శిఖరిణీ.

మూ. దధిబద్ధం తుల్యసితం త్వర్ధపయోగాలితం శనకైః
మరిచైలాశశిసహితం భవతి రసాలాభిధం లోకే. ౮౧౨

మూ. ససితం దధిమధ్వాజ్యమరిచైలాది సంస్కృతమ్
మథితం కాన్తకామిన్యా కర్పూరపరివాసితమ్. ౮౧౩

రసాలా శిఖరిణ్యుక్తా మార్జారీ మార్జికా బుధైః
రసాలా శుక్రలా బల్యా రోచనా వాతపిత్తజిత్
స్నిగ్ధా గురుః ప్రతిశ్యాయం విశేషేణ వినాశయేత్. ౮౧౪

తా:— నీరువడగట్టిన పెరుగు ఒకభాగము, చక్కెర ఒకభాగము, పాలు అర్ధభాగము వీనినన్నిటిని పిసికి గుడ్డలోబోసి వడియగట్టి మిరియాలు, ఏలకులు, పచ్చకర్పూరము వీనిని తగినటుల చేర్చినయెడల నయ్యది రసాల యనబడును.

మరియు చక్కెర, పెరుగు, తేనె, నేయి, మిరియాలు, ఏలకులు వీనినన్నిటి నొక్కటిగ చేర్చి కొంచెము పచ్చకర్పూరమును కలిపి పిసికి వస్త్రగాయలితము చేసినచో రసాలయనబడును, దీనికి శిఖరిణి, మార్జారి, మార్జిక అను పర్యాయపదములుగలవు.

రసాల శుక్రవృద్ధికరముగను. బలకరముగను, రుచికరముగను, వాతపిత్తములను హరించునదిగను. స్నిగ్ధముగను, గురుగుణముగలదిగను, ముఖ్యముగ ప్రతిశ్యాయమును హరించునదిగను ఉండును.

భరిత్థమ్

మూ. లవణమరిచ చూర్ణేనావృతం రామఠాఢ్యమ్
దహనవదనపక్వం నిమ్బుతోయేన యుక్తమ్
హరతి పవనసఙ్ఘం శ్లేష్మహన్త్రు ప్రసిద్ధమ్
జఠరభరణయోగ్యం చారుభోజ్యం భరిత్థమ్. ౮౧౫

తా:—ఉప్పు, మిరియాలు, ఇంగువ, నిమ్మకాయరసము వీనినొకటిగచేర్చి మృదువుగ ఉడికించినచో నయ్యది భరిత్థమనబడును. ఇది మనోహరముగను, భోజనమునందుపయోగించతగినదిగను వాతము, శ్లేష్మమువీనిని హరించునదిగను ఉండును.

ఆర్ద్రికమ్

మూ. ధౌతం ఖణ్డితమార్ద్రికం చ సలిలైః క్షిప్తం సుతప్తే ఘృతే
సిన్ధూత్థం మరిచం సుజీరయుగలం చూర్ణీకృతం ప్రక్షిపేత్
చూర్ణం భృష్టచణోద్భవం చ వితుషం హిఙ్గ్వాజ్యధూమే దహేత్
ఇత్థం దోషవిహీన మార్ద్రికవరం సుస్వాదు సంజాయతే. ౫౧౬

తా.—అల్లమును నీటితోకడిగి సన్నముక్కలుగ తరిగి నేతిలోవేయించి సైంధవలవణము, మిరియాలు, జిలకర, నల్లజిలకర, వేయించి పొట్టులేకుండునటుల జేసినసెనగలపిండి వీనిని పై అల్లమునందు కలిపి, ఇంగువ, నేయి వీనిచే సంస్కరించినయెడల దోషరహితమై రుచిని కలిగించునదిగనుండును.

పృథుకాదయః

మూ. పృథుకా గురవో బల్యాః శ్లేష్మలా వాతనాశనాః
దుర్జరాః శుక్రరుచిదా ఆమవిష్టమ్భకారిణః. ౫౧౭

మూ. లాజా లఘుతరా శ్శీతా బల్యాః పిత్తకఫచ్ఛిదః
వమ్యతీసారదాహాస్ర మేదో మేహతృషాపహాః. ౫౧౮

తా:—అటుకులు గురుగుణముగలవిగను, బలకరములుగను, శ్లేష్మవర్ధకములుగను, వాతహరములుగను, అలస్యముగా జీర్ణమగునవిగను, శుక్రము, రుచి, ఆమదోషము, మలబంధము, వీనిని కలిగించునవిగను ఉండును.

పేలాలు మిక్కిలిలఘుగుణముగలవిగను. శీతవీర్యముగలవిగను, బలమును కలిగించునవిగను, పిత్తము, కఫము, వాంతి. అతిసారము, తాపము, రక్తదోషము, మేహరోగము. మేహము, దప్పి వీనిని పోగొట్టునవిగను ఉండును.

మూ. శిమ్బిధాన్యై రర్ధపక్వైః సుభృష్టైర్హోలకా మతాః
హోలకాల్పానిలా *మేదః కఫదోషశ్రమాపహాః. ౫౧౯

తా:—పెసలు మొదలగు శింబీధాన్యములను అర్ధపక్వముగ (బొరుగులుగ) వేపుడుచేసిన నయ్యవి హోలకములనబడును. అవి కొంచెము వాతమునుకలిగించునవిగను, మేదస్సు, కఫము, శ్రమము వీనిని పోగొట్టునవిగను ఉండును.

---

* పా:—మేదఃకఫదాశ్చ స్వభావతః॥

వేసవారః.

మూ. శుణ్ఠీ మరిచపిప్పల్యో ధాన్యకాజాజి. దాడిమమ్
పిప్పలీమూలసంయుక్తం వేసవార ఇతి స్మృతః. ౮_౨౦
వేసవారో గురుస్స్నిగ్ధో బల్యో వాతరుజాపహః
పుష్టిద స్సర్వధాతూనాం విశేషా న్మలనాశనః. ౮_౨౧

తా:—శుంఠి, మిరియాలు, పిప్పళ్ళు, ధనియాలు, జీలకర్ర, దానిమ్మపండు, మోడి వీని సముదాయచూర్ణమునకు వేసవారమని పేరు. వేసవారము గురుగుణముగలదిగను, స్నిగ్ధముగను, బలకరముగను దాహమును హరించునదిగను, సమస్తధాతువులకు పుష్టినొసంగునదిగను, ముఖ్యముగ మలదోషమును హరించునదిగను ఉండును.

జలవర్గః-శీతజలమ్

మూ. పానీయం శీతలం రూక్షం హన్తి పిత్త విష భ్రమాన్
దాహాజీర్ణశ్రమచ్ఛర్ది మోహమూర్ఛామదాత్యయాన్. ౮_౨౨

తా:—చల్లనినీరు రూక్షగుణముగలదిగను, పిత్తము, విషదోషము, భ్రమ, తాపము, అజీర్ణము, బడలిక, వాంతి, మోహము, మూర్ఛ, మదాత్యయము వీనిని పోగొట్టునదిగను ఉండును.

మూ. మూర్ఛాపిత్తోష్ణదాహేషు విషే రక్తే మదాత్యయే
* భ్రమ క్లమాతిసారేషు మార్గోత్థవమథా తథా
ఊర్ధ్వగే రక్తపిత్తే చ శీత మంభః ప్రశస్యతే. ౮_౨౩

తా—;మూర్ఛ, పిత్తము, ఉష్ణము, తాపము, విషదోషము, రక్తస్రావము, మదాత్యయము, భ్రమ, క్లమము, అతిసారము, దారినడచుటవలన కలిగినవాంతి, ఊర్ధ్వగత రక్తపిత్తము ఈరోగములయందు శీతోదకము యెక్కువ గుణకారిగ నుండును.

శీతోదకనిషేధః

మూ. పార్శ్వశూలే ప్రతిశ్యాయే వాతరోగే గలగ్రహే
ఆధ్మానే స్తిమితే కోష్ఠే సద్యశ్శుద్ధే నవజ్వరే
హిక్కాయాం స్నేహపీతే చ శీతామ్బు పరివర్జయేత్. ౮_౨౪

తా:—పార్శ్వశూల, జలుబు, వాతరోగము, గలగ్రహము, కడుపుబ్బరము, కోష్ఠము స్తంభించినట్లుండుట అను నీవ్యాధులుగలవారును, వమనవిరేచనములను ఔషధమును సేవించినవారును, నవజ్వరము, ఎక్కిళ్ళు ఇవిగలవారును, స్నేహపానముచేసినవారును శీతోదకమును వర్జించవలయును.

---

* పా:— భ్రమక్లమపరీతేషు తమకే వమథౌ తథా.

ఉష్ణవారిగుణాః

మూ. యత్క్వాథ్యమానం నిర్వేగం నిష్ఫేనం నిర్మలం లఘు
అర్ధావశిష్టం భవతి తదుష్ణోదక ముచ్యతే. ౮-౨౫

తా:—కాగునప్పుడు వేగశూన్యముగను, నురుగులేనిదిగను, సగము మిగులునటుల కాచబడినదియు నగు నీరు ఉష్ణోదక మనబడును. ఇయ్యది నిర్మలముగను, లఘువుగను ఉండును.

మూ. కఫమేదోనిలామఘ్నం దీపనం వస్తిశోధనమ్
కాసశ్వాసజ్వరహరం పథ్య ముష్ణోదకం సదా. ౮-౨౬

తా:—ఉష్ణోదకము కఫము, మేదస్సు, వాతము, ఆమదోషము వీనిని హరించునదిగను, అగ్నిదీప్తికరముగను, వస్తిని శోధించునదిగను, కాస శ్వాస, జ్వరము వీనిని హరించునదిగను, పథ్యకరమైనదిగను ఉండును.

మూ. తప్తం పాథః పాదభాగేన హీనమ్
పథ్యం ప్రోక్తం వాతజాతామయఘ్నమ్
అర్ధాంశోనం నాశయే ద్వాతపిత్తమ్
పాదప్రాయం తత్తు దోషత్రయఘ్నమ్. ౮-౨౭

తా:—నాలవభాగము ఇంకునటుల కాచబడిన జలము వాతరోగములయందు పథ్యకరముగను, సగముమిగులునట్లు కాచజడినజలము వాతపిత్తప్రకోపమువలన జనించిన రోగములను హరించునదిగను, నాల్గవభాగము మిగులునటుల కాచబడినజలము త్రిదోషములను హరించునదిగను ఉండును.

మతాన్తరే—

మూ. తత్పాదహీనం వాతఘ్న మర్ధహీనన్తు పిత్తనుత్
త్రిపాదహీనం శ్లేష్మఘ్నం పాచనం దీపనం లఘు
ద్వంద్వజే సన్నిపాతే చ జ్వరే పథ్యం తదాత్రిజిత్. ౮-౨౭-౧

ధారాపాతేన విష్టమ్భి దుర్జరం పవనాహతమ్
శ్రితశీతం త్రిదోషఘ్నం బాహ్యాన్తర్భావశీతలమ్
ఉష్ణీకృతం జలం పథ్యం దోషతృట్ కాసజిల్లఘు. ,, బి

పానీయం పానీయం శరది వసన్తే చ పానీయం
నాదేయం నాదేయం శరది వసన్తే చ నాదేయం. ,, సి

నాలవభాగముమాత్రము ఇంకిపోవునట్లు కాచబడిననీరు వాతహరముగను, అర్ధావశిష్టముగ కాచబడిననీరు పిత్తహరముగను, నాలవపాలు మిగులునటుల కాచబడిననీరు కఫహరముగను, ఆహారమును పచింపజేయునదిగను, అగ్నిదీప్తికరముగను, లఘుగుణముగలదిగను, ద్విదోషజ్వరములందును సన్నిపాత జ్వరములందును హితకరమైనదిగను రోగ హరముగను నుండును.

కాగుచుండునపుడు గొట్టములు మొదలగువానినుండి ధారగా పడుచుండు వేడినీరు మల బంధమునుకలిగించునదిగను, ఆలస్యముగ జీర్ణమగునదిగను. వాతమును ప్రకోపింపజేయునదిగను ఉండును. చక్కగ కాగి లోపలగాని వెలుపలగాని వేడిలేకుండునటుల చల్లారిననీరు త్రిదోషహరముగ నుండును. వేడినీరు పథ్యకరముగను వాతాదివోషములు దప్పి, దగ్గు వీనిని హరించు నదిగను, లఘుగుణము గలదిగను ఉండును.

శరదృతువునంచు జలము స్వాభావికముగనే నిర్మలముగనుండుటచేతను, విశేషముగ పిత్తహరమైన గుణముగలదగుటవలనను చన్నీటినే త్రాగవలయును. వసంతఋతువునందు శీతోదకము కఫమును ప్రకోపింపజేయును గనుక అధికముగ త్రాగకూడదు. శరదృతువునందు ఏటినీటిని త్రాగ వలయును. వసంతఋతువునందు మాత్రము నదీజలమును త్రాగకూడదు.

మూ. తప్తాయఃపిండసంసిక్తం లోష్టనిర్వాపితం జలమ్
సర్వదోషహరం పథ్యం సదా నైరుజ్యకారకమ్. ౮–౨౮

తా:—ఇనుపముద్దనుగాని, మట్టిపెళ్లనుగాని యెఱ్ఱగకాల్చి నీటిలోవైచి వడియగట్టుకొనిన జలము సర్వదోషహరముగను, పథ్యకరముగను, ఆరోగ్యకరముగను ఉండును.

మూ. ఉష్ణోదకం శ్రేష్ఠతమం వదన్తి
విశ్వాయవానీసహితం క్రమేణ
కఫే చ వాతే నచ పిత్తరోగే
సర్వేషు రోగేషు న శీతలామ్బు. ౮–౨౯

తా:—కఫరోగమునందు శుంఠినిజేర్చి కాచిననీరును, వాతరోగమునందు ఓమమునుచేర్చి కాచిననీరును శ్రేష్ఠమని వైద్యులు చెప్పెదరు. పిత్తరోగమునందు ఉష్ణోదకము నుపయోగించరాదు. శీతోదకము నుపయోగించతగిన రోగములందు తప్ప తక్కిన రోగములయందు శీతోదకము నుపయోగించరాదు.

ఋతువిశేషే జలక్వాథనియమః

మూ. శారదం చార్ధపాదోనం పాదహీనం తు హైమతమ్
శిశిరే చ వసన్తే చ గ్రీష్మే చార్ధావశేషితమ్
విపరీతే ఋతౌ తద్వత్ప్రావృష్యష్టావశేషితమ్. ౮–30

తా:—శరదృతువునందు యెనిమిదవభాగము ఇంకునటులను, హేమంతఋతువునందు నాలవపాలు ఇంకునటులను, శిశిరఋతువునందును, పసంతఋతువునందును, గ్రీష్మఋతువునందును సగము మిగులునటులను, ఋతువులయొక్క వైపరీత్యమునందును వర్షఋతువునందును యెనిమిదవభాగము మిగులునటులను నీటిని కాచి ఉపయోగించుకొనవలయును.

రాత్రిసేవితోష్ణోదకగుణాః

మూ. భినత్తిశ్లేష్మసంఘాతం మారుతం చాపకర్షతి
అజీర్ణం జరయత్యాశు పీత ముష్ణోదకం నిశి. ౮౩౧

తా:—రాత్రికాలమున పానముచేయబడిన వేడినీరు ఘనీభవించియుండుశ్లేష్మమును కరగించునదిగను, వాతమును, అజీర్ణమును హరించునదిగను ఉండును.

ఉష్ణోదకనిషేధః

మూ. దివాశృతం తు యత్తోయం రాత్రౌ తద్గురుతాం వ్రజేత్
రాత్రౌ శృతం దివా తద్వ ద్గురుత్వ మధిగచ్ఛతి. ౮౩౨

తా:—పగటిపూట కాచబడిననీరు రాత్రికాలమునందు గురుత్వముజెందును. అట్లేరాత్రికాలమున కాచబడిననీరు పగలు గురుత్వమునొందును. కాబట్టి పగలుకాచిననీటిని రాత్రికాలమునందుగాని, రాత్రికాలమున గాచిననీటిని పగటియందుగాని ఉపయోగించరాదు.

ఉదకమందచరణమ్

మూ. అరోచకే ప్రతిశ్యాయే ప్రసేకే శ్వయథా క్షయే
మందాగ్నా వుదరే కుష్ఠే జ్వరే నేత్రామయే తథా
వ్రణే చ మధుమేహే చ పానీయం మంద మాచరేత్. ౮౩౩

తా:—అరోచకము, ప్రతిశ్యాయము, ప్రసేకము (నోటనీరూరుట,) శోఫరోగము, క్షయరోగము, అగ్నిమాంద్యము, ఉదరరోగము, కుష్ఠము, జ్వరము, నేత్రరోగములు, వ్రణము, మధుమేహము ఈరోగములయందు జలము నత్యల్పముగ నుపయోగించవలెను.

శృతశీతగుణాః

మూ. గుల్మార్శోగ్రహణీక్షయేషు జఠరే మన్దానలాధ్మానకే
శోఫే పాణ్డుగలగ్రహే వ్రణగదే మేహే చ నేత్రామయే
వాతారుచ్యతిసారకే కఫయుతే కుష్ఠే ప్రతిశ్యాయకే
ఉష్ణం వారి సుశీతలం శృతహిమం స్వల్పం ప్రదేయం నృణామ్. ౮౩౪

తా:—గుల్మము, అర్శస్సు, గ్రహణి, క్షయ, ఉదరము, అగ్నిమాంద్యము, కడుపుబ్బరము, వాపు, పాండు, గలగ్రహము, వ్రణము, మేహము, నేత్రవ్యాధి, వాతవ్యాధి, అరోచకము, అతిసారము, కఫవ్యాధి, కుష్ఠము, ప్రతిశ్యాయము, ఈవ్యాధులయందు కాగిచల్లారిననీటిని స్వల్పముగ నుపయోగించ వలయును.

ఉదకపాకః తదాధిక్యపరిణామశ్చ

మూ. ఆమం జలం జీర్యతి యామమాత్రాత్
తదర్ధమాత్రాచ్ఛృతశీతలం చ
తదర్ధమాత్రస్తు శృతం కదుష్ణమ్
పయః ప్రపాకే త్రయ ఏవ కాలాః. ౮౩౫

తా:—కాచిననీరు మూడుగంటలలోను, కాగి చల్లారిననీరు ఒకటిన్నరగంటలలోను, కొంచెము వేడిగనుండునీరు ముక్కాలుగంటలోను జీర్ణమగును. ఈమూడుకాలములే జలపాకకాలములుగ నిర్ణయింపబడినవి.

మూ. జలాధిక్యాన్మనుష్యాణామామవృద్ధిః ప్రజాయతే
ఆమవృద్ధ్యా తు మన్దాగ్నిర్మన్దాగ్నే చాప్యజీర్ణతా. ౮౩౬

అజీర్ణేన జ్వరోత్పత్తిః జ్వరాద్వై ధాతునాశనమ్
ధాతునాశాత్సర్వరోగా జాయంతే చోత్తరోత్తరమ్. ౮౩౭

తా:—అధికజలపానమువలన ఆమవృద్ధియు, ఆమవృద్ధివలన అగ్నిమాంద్యమును, అగ్నిమాంద్యము వలన నజీర్ణమును, అజీర్ణము వలన జ్వరమును, జ్వరమువలన ధాతుక్షయమును, ధాతుక్షయమువలన సమస్తరోగములును ఒకదానివెనుక నొకటి కలుగుచుండును.

శర్కరాది సహితజలగుణాః.

మూ. శర్కరాసహితం నీరం కఫకృత్పవనాపహమ్
సితాసితోపలాయుక్తం శుక్రలం దోషనాశనమ్
సగుడం మూత్రకృచ్ఛ్రఘ్నం పిత్తశ్లేష్మకరం భవేత్. ౮౩౮

తా:—శక్కెరపానకము కఫమునుకలిగించును, వాతమునుహరించును. కలకండపానకము శుక్రమునువృద్ధిజేయును, దోషములనుహరించును. బెల్లపుపానకము మూత్రకృచ్ఛ్రమును పోగొట్టును, పిత్తశ్లేష్మములనువృద్ధిజేయును.

నారికేళోదకగుణాః

మూ. స్నిగ్ధం స్వాదు హిమం హృద్యం దీపనం వస్తిశోధనమ్
వృష్యం పిత్త పిపాసాఘ్నం నారికేళోదకం *లఘు. ౮౩౯

తా:—టెంకాయనీరు చమురుగలదిగను, మధురముగను, శీతవీర్యముగలదిగను, హృదయమునకు హితకారిగను, అగ్నిదీప్తికరముగను, వస్తిశోధనముచేయునదిగను, వీర్యవర్ధకముగను, పిత్తము, దప్పి వీనిని పోగొట్టునదిగను లఘువుగను ఉండును.

001465

క్షీరవర్గః

మూ. దీప్తానలే కృశే పుంసి బాలే వృద్ధే రతిప్రియే
మతం హితతమం యస్మాత్సద్యశ్శుక్రకరం పయః, ౮౪౦

తా:—అగ్నిదీప్తిగలవాడు, బాలుడు, వృద్ధుడు వీరలకును, త్రాగినవెంటనే శుక్రమును వృద్ధిజేయుటవలన రతిప్రియులకును పాలు హితకరముగనుండును.

మూ. గవ్యం మాహిష మాజం చ కారభం స్త్రైణ మావికమ్
ఐభ మైకశఫం చేతి క్షీరమష్టవిధం మతమ్. ౮౪౧

తా:—ఆవుపాలు, బఱ్ఱెపాలు, మేకపాలు, ఒంటెపాలు, స్తన్యము, గొఱ్ఱెపాలు, ఏనుగపాలు, ఒంటిగిట్టగలగుఱ్ఱము మొదలగు జంతువులపాలు అని పాలు యెనిమిదివిధములు.

గవ్యమ్

మూ. గోక్షీరం మధురం శీతం గురు స్నిగ్ధం రసాయనమ్
బృంహణం స్తన్యకృద్బల్యం జీవనం వాతపిత్తనుత్. ౮౪౨
జీర్ణజ్వరే మూత్రకృచ్ఛ్రే రక్తపిత్తే మదాత్యయే
కాసే శ్వాసే ప్రశంసంతి గవ్యం క్షీరం భిషగ్వరాః. ౮౪౩

తా:—ఆవుపాలు మధురముగను, శీతవీర్యముగలవిగను, గురుగుణము గలవిగను, స్నిగ్ధముగను, రసాయన గుణము గలవిగను, పుష్టికరముగను, స్తన్యవర్ధకముగను, బలకరముగను, జీవనప్రదముగను, వాతపిత్తములను హరించునవిగను ఉండును. పురాణ జ్వరము, మూత్రకృచ్ఛ్రము, రక్తపిత్తము, మదాత్యయము, శ్వాస, కాస ఈరోగములయందు ఆవుపాలు హితకరమని వృద్ధవైద్యులు ప్రశంసించుచున్నారు.

వర్ణభేదేన క్షీరగుణవిశేషః

మూ. కృష్ణగవ్యా వరం క్షీరం వాతపిత్తకఫప్రణుత్
పీతాయా వాతపిత్తఘ్నం రక్తాయా వాతహృత్పరమ్. ౮౪౪

---

* పా:— గురు.

చిత్రాయా స్తద్వదాఖ్యాతం శ్వేతాయాశ్శ్లేష్మలం గురు
బాలవత్సా వివత్సానాం గవాం క్షీరం త్రిదోషకృత్. ౮౪౫
బష్కయణ్యా స్త్రిదోషఘ్నం తర్పణం బలకృత్పయః
పిణ్యాకాద్యశనాజ్జాతం క్షీరం గురు కఫావహమ్
నిద్రారేతోబలస్థౌల్యవహ్నిమాన్ద్యకరం హిమమ్. ౮౪౬

తా:—నల్లావుపాలు శ్రేష్ఠముగను త్రిదోషహరముగను ఉండును. పీతవర్ణముగల ఆవు (పుల్లావు) పాలు వాతపిత్తములను హరించును. ఎఱ్ఱావుపాలు, చిత్రవర్ణముగల ఆవు (బట్టలుబట్టలుగ నుండుఆవు) పాలు అను ఈరెండును వాతహరముగ నుండును. తెల్లావుపాలు కఫకరముగను, గురుగుణముగలవిగను ఉండును. లేగటియావుపాలును, దూడలేని ఆవుపాలును త్రిదోషకరముగ నుండును.

ముదురుదూడగల యావుపాలు త్రిదోషహరముగను. తృప్తిని కలిగించునవిగను బలకరముగను ఉండును. గానుగపిండిమొదలగు గురుపదార్థములను తినెడిఆవుపాలు గురుగుణముగలవిగను, కఫము, నిద్ర, శుక్రము, బలము, స్థూలత్వము, అగ్నిమాంద్యము వీనిని కలిగించునవిగను, శీతవీర్యము గలవిగను ఉండును.

పయఃఫేనగుణాః

మూ. కృష్ణగవ్యాః పయఃఫేనో హ్యజానాంచాతిశస్యతే
మన్దాగ్నీనాం కృశానాం చ విశేషాదతిసారిణామ్. ౮౮౭

తా:—నల్లావుపాల నురుగు, మేకపాల నురుగు అనునీ రెండును అగ్నిమాంద్యము, కార్శ్యము, అతిసారము ఈరోగములు గలవారికి హితకరముగ నుండును.

మూ. క్షీణే జ్వరాతిసారే చ సామే చ విషమే జ్వరే
మన్దాగ్నౌ కఫ మాశ్రిత్య పయఃఫేనః ప్రశస్యతే. ౮౪౮

తా:—పాలపైనురుగు క్షీణించినవారికిని, జ్వరాతిసారము, ఆమజ్వరము, విషమజ్వరము, శ్లేష్మజనితమగు అగ్నిమాంద్యము ఈవ్యాధులు గలవారికిని హితకరముగనుండును.

మూ. ఉత్సాహదీపనం బల్యం మధురం వాతనాశనమ్
సద్యోబలకరం తప్తక్షీరం దణ్డవిలోడితమ్. ౮౪౯

తా:—కాచి కవ్వముచేచిలకబడిన వెచ్చని పాలు ఉత్సాహమును బలమును కలిగించును. మధురముగనుండును వాతమును హరించును త్రాగినవెంటనే బలమునొసంగును.

మాహిషమ్

మూ. *మాహిషం మధురం క్షీరం స్నిగ్ధం గురుబలప్రదమ్
నిద్రాశుక్రకరం శీత మభిష్యంద్యగ్నిమాన్ద్యకృత్. ౮౫౦

---

* పా:—మహిషం మధురంగవ్యాత్

తా:-బఱ్ఱెపాలు మధురముగను, స్నిగ్ధముగను, గురుగుణముగలవిగను, బలకరముగను, నిద్ర, శుక్రము. అగ్నిమాంద్యము వీనిని కలిగించునవిగను, శీతవీర్యము గలవిగను, స్రోతోముఖములనడ్డగించునవిగను ఉండును.

ఆజమ్

మూ. ఆజం గవ్యగుణంగ్రాహి విశేషాద్దీపనం లఘు
హన్తి క్షయార్శోఽతిసార త్రిదోషాస్ర భ్రమ జ్వరాన్॥ ౮౫౧
అజానా మల్పకాయత్వా త్కటుతిక్తనిషేవణాత్
నాత్యమ్బుపానాద్వ్యాయామా త్రిదోషఘ్న మజాపయః॥ ౮౫౨

తా:—మేకపాలు ఆవుపాలగుణములనే కలిగి యుండును మఱియు గ్రాహిగను, విశేషముగ నగ్నిదీప్తిని కలిగించునవిగను, లఘుగుణముగలవిగను, క్షయ, అర్శస్సు, అతిసారము, త్రిదోషప్రకోపము, రక్తదోషము, భ్రమ, జ్వరము వీనిని హరించునవిగను ఉండును.

మేకలు అల్పశరీరము గలవిగను, కటుతిక్తరసములను ఎక్కువగ భుజించునవిగను, అల్పముగ జలపానముచేయునవిగను, వ్యాయామము చేయునవిగను ఉండుటవలన మేకపాలు త్రిదోషహరముగ నుండును.

ఔష్ట్రమ్.

మూ. ఔష్ట్రం స్వాదు పయో రూక్షం లవణంలఘుదీపనమ్
కృమి కుష్ఠ కఫానాహ శోఫోదరహరం పరమ్. ౮౫౩

తా:—ఒంటెపాలు మధురముగను, రూక్షముగను, కొంచెము ఉప్పగను, లఘుగుణము గలవిగను, అగ్నిదీప్తికరముగను. క్రిమి, కుష్ఠము, కఫము, కడుపుబ్బరము, వాపు, ఉదరరోగము వీనిని హరించునవిగను ఉండును.

మానుషమ్.

మూ. నార్యా లఘు పయ శ్శీతం దీపనం వాతపిత్తజిత్
చక్షుశ్శూలాభిఘాతఘ్నం నస్యాశ్చ్యోతనయో ర్హితమ్. ౮౫౪

తా:—స్తన్యము (చనుబాలు) లఘుగుణము గలదిగను, శీతవీర్యము గలదిగను, అగ్నిదీప్తికరముగను, వాతపిత్తములను హరించునదిగను, కంటినొప్పి, అభిఘాతము (దెబ్బ) వీనిని పోగొట్టునదిగను నస్యము, ఆశ్చ్యోతనము (నేత్రరోగములయందు చేయబడు చికిత్సావిశేషము) వీనియందు హితముగను ఉండును.

మూ. మానుష్యం మధురం స్తన్యం కషాయానురసం హిమమ్
నస్యాశ్చ్యోతనయోః పథ్యం జీవనం లఘుదీపనమ్. ౨౫౫

తా:— స్తన్యము మధురముగను కొంచెము వగరుగను శీతవీర్యము గలదిగను, నస్యాశ్చ్యోతనములయందు మిక్కిలి హితకరముగను, ప్రాణశక్తి నొసంగునదిగను. లఘుగుణముగలదిగను, అగ్నిదీప్తికరముగను ఉండును.

మూ. ప్రలాప మూర్ఛా భ్రమ దాహయుక్తే
తృషాన్వితే దోషసమూహమూర్త్తా
పయోఽగ్నినా నాంపిబతాంనరాణామ్
ద్రాగేవజూర్త్తిః ప్రశమంప్రయాతి. ౨౫౬

తా:—మఱియు ప్రలాపము మూర్ఛ భ్రమ తాపము దప్పి వీనితో కూడుకొనియున్న సన్నిపాతజ్వరమునందు స్తన్యమును త్రాగించు చుండిన యెడల జ్వరము అచిరకాలముననే పక్వమై ఉపశమించును.

మూ. స్తన్యం రుద్రాక్షసంయుక్తమాహారార్థం ప్రయోజయేత్
దోషజ్వరేఽతిసారేచ శూలే చ గ్రహణీగదే. ౨౫౭
పాణ్డురోగే క్షయేచార్శశ్శోఫే మన్దాగ్నికేఽరుచౌ
ప్రసేకే చ ప్రతిశ్యాయే కృమిరోగే భగన్దరే
ఉదావర్త్తే విషూచ్యాం చ స్తన్యపానం ప్రశస్యతే. ౨౫౮

తా:—సన్నిపాతాదులయందు స్తన్యమును ఆహారముగా నుపయోగించవలసిన యెడల రుద్రాక్షను చాది స్తన్యమునందు కలిపి ఇయ్యవలయును. మఱియు దోషజ్వరము, అతిసారము, శూల, గ్రహణి, పాండువు, క్షయ, మూలవ్యాధి, శోఫ, అగ్నిమాంద్యము, అరుచి, నోట నీరూరుట, ప్రతిశ్యాయము, క్రిమిరోగము, భగందరము, ఉదావర్త్తము, విషూచి ఈ వ్యాధులయందు స్తన్యము మిక్కిలి హితకరముగనుండును.

ఆవికమ్

మూ. ఆవికం మధురం కేశ్యం స్నిగ్ధం వాతకఫాపహమ్
గురు కాసేఽనిలోద్భూతే కేవలే చానిలే వరమ్. ౨౫౯

తా.—గొఱ్ఱెపాలు మధురముగను. వెండ్రుకలకు హితకరముగను, వాతకఫములను హరించునవిగను, గురుగుణము గలవిగను ఉండును. వాతజనితమగు కాస రోగమునందును, కేనలవాత వ్యాధులయందును హితకరముగనుండును.

ఐభమ్

మూ. హాస్తిన్యా దుర్జరం దుగ్ధం వాతశ్లేష్మకరం గురు
మధురం పిత్తనుద్బల్యం శీతం శ్రమవతాం హితమ్. ౭౬౦

తా:—ఏనుగపాలు ఆలస్యముగ జీర్ణముగునవిగను, వాతశ్లేష్మములను కలిగించునవిగను, గురుగుణముగలవిగను మధురముగను, పిత్తహరముగను, బలకరముగను, శీతవీర్యముగలవిగను, బడలిక జెందిన వారికి మిక్కిలి హితకరముగను ఉండును.

ఆశ్వమ్

మూ. ఆశ్వ ముష్ణం పయో రూక్షం బల్యం శ్వాసానిలాపహమ్
అమ్లం పటు లఘు స్వాదు సర్వ మైకశఫం తథా. ౭౬౧

తా:—గుఱ్ఱముపాలు ఉష్ణవీర్యము గలవిగను, రూక్షగుణముగలవిగను, బలకరముగను, శ్వాసరోగము, వాతరోగము వీనిని హరించు నవిగను, మధురామ్లలవణరసములు గలవిగను, లఘుగుణము గలవిగను ఉండును. ఒకగిట్టగల జంతువులయొక్క పాలన్నియు ప్రాయికముగ ఈగుణములనే కలిగియుండును.

గార్దభమ్

మూ. శ్వాసవాతహరం సామ్లం లవణం రుచిదీప్తికృత్
కఫకాస హరం బాలరోగఘ్నం గర్దభీపయః. ౭౬౨

తా;—గాడిదపాలు శ్వాస, వాతము, వీనినిహరించునవిగను, లవణామ్లరసములుగలవిగను, రుచికరముగను, అగ్నిదీప్తికరముగను, కఫకాస, బాలరోగము వీనినిహరించునవిగను ఉండును.

ధారోష్ణగుణాః

మూ. ధారోష్ణం శస్యతే గవ్యం ధారాశీతం తు మాహిషమ్
శృతోష్ణ మావికం పథ్యం శృతశీత మజాపయః. ౭౬౩

తా:—ఆవుపాలు ధారోష్ణముగ నున్నపుడు శ్రేష్ఠము. బఱ్ఱెపాలుపిండినపిమ్మట నురుగుచల్లారియుండునపుడు శ్రేష్ఠము. కాగి వెచ్చగ నున్నపుడు గొఱ్ఱెపాలు శ్రేష్ఠము. మేకపాలు కాగిచల్లారిన పిమ్మట శ్రేష్ఠము అని యెఱుంగ వలయును.

మూ. పిత్తఘ్నం మాహిషం క్షీరం వాతఘ్నం చావికం పయః
వాతపిత్తహరం గవ్యం త్రిదోషఘ్న మజాపయః. ౭౬౪

తా:—బఱ్ఱెపాలు పిత్తహరముగను, గొఱ్ఱెపాలు వాతహరముగను ఆవుపాలు వాతపిత్తహరహగను, మేకపాలు త్రిదోషహరముగను ఉండును.

మూ. ధారోష్ణం పవనప్రకోశమనం దుగ్ధం గవాం పుష్టికృత్
పాణ్డుం కామలకాం నిహన్తి తరసా క్షీణోర్జకృచ్ఛ్రీకరమ్
దాహం దేహగతం కరాంఘ్రినయనజ్వాలాం చ పిత్తోన్నతిమ్
దుష్టాస్రం కృశతాం కృశానుజనితాన్ కృచ్ఛ్రాంశ్చ
రోగాన్జయేత్. ౮౬౫

తా:—ఆవుపాలను ధారోష్ణముగ (పిండిన వెంటనే వెచ్చగానున్నప్పుడు) ఉపయోగించిన వాతప్రకోపమును తగ్గించునవిగను పుష్టికరముగను, పాండువు, కామల వీనిని పోగొట్టునవిగను, కృశించినవారికి వెంటనే ప్రాణశక్తి నొసగునవిగను, సంపత్కరముగను, శరీరతాపము, కరపాదదాహము, నేత్రదాహము, పిత్తప్రకోపము, రక్తదోషము, కార్శ్యము, అగ్నివైపరీత్యమువలన గలిగిన కష్టసాధ్యవ్యాధులు వీనిని పోగొట్టునవిగను ఉండును.

అపక్వదుగ్ధగుణాః

మూ. ఆమం క్షీరమభిష్యన్ది గురు శ్లేష్మామవర్ధనమ్
తదపథ్యం భవేత్సర్వం గవ్య మాహిష వర్జితమ్. ౮౬౬

తా:—ఆవుపాలు, బఱ్ఱెపాలు తప్ప తక్కిన జంతువుల పచ్చిపాలు కఫవర్ధకముగను, గురుత్వముగను, ఆమదోషమును వృద్ధిజేయునవిగను, అవథ్యకరముగను ఉండును. ఆవుపాలను ధారోష్ణముగను బఱ్ఱెపాలను ధారాశీతముగను నుపయోగించ వచ్చును.

క్వథితదుగ్ధగుణాః

మూ. శృతోష్ణం కఫవాతఘ్న శృతశీతన్తు పిత్తనుత్
అర్ధోదకం క్షీరశిష్ట మామాల్లఘు తరం హితమ్. ౮౬౭

తా:—కాగి, వెచ్చగ నుండు పాలు కఫవాతములను, కాగి చల్లారినపాలు పిత్తమును హరించును. పాలును నీళ్ళను సమానముగ కలిపి పాలుమాత్రము మిగులునటుల కాచబడిన పాలు పచ్చిపాలకంటె లఘుగుణము కలిగి యుండును.

మూ. అక్వథితం దశఘటికాః క్వథితం ద్విగుణా శ్చ తాః పయః పథ్యమ్
ఉషసి రసాఢ్యం యావ త్తావ ద్రుచికృత్పయః ప్రాశ్యమ్. ౮౬౮

తా:—పచ్చిపాలు పిదికినది మొదలుకొని పదిఘడియల వరకును, కాచినపాలు ఇరువది ఘడియల వఱకును పథ్యకరముగ నుండును. ప్రాతఃకాలమున పిండిన పాలు రుచి యెంతవఱకు చెడక యుండునో అంతకాలము వఱకు నుపయోగించుకొన వచ్చును.

మూ. జీర్ణజ్వరే కిన్తు కఫే విలీనే
స్యాద్దుగ్ధపానం తు సుధాసమానమ్
తదేవ పీతం తరుణజ్వరే చ
నిహన్తి హాలాహలవన్మనుష్యమ్. ౮౧౯

తా:—జీర్ణజ్వరముగలవారికిని, క్షీణకఫము గలవారికిని, క్షీరపానము అమృతతుల్యమైనది. క్షీరపానము తరుణజ్వరమునందు హాలాహలమువలె ప్రాణములను హరించును.

మూ. చతుర్థభాగం సలిలం నిధాయ
యత్నాద్యదావర్తితముత్తమంతత్
సర్వామయఘ్నం బలపుష్టికారి
ఓజఃప్రదం క్షీరమతిప్రశస్తమ్. ౮౨౦

తా:—పాలకు నాలవవంతు నీటిని చేర్చి క్షీరము మత్రము మిగులునటుల కాచి మరల నాలవవంతు జలమును చేర్చి మరల కాచవలెను. ఈవిధముగ నావర్తితమైన క్షీరము శ్రేష్ఠమైనది. అట్టిపాలు సర్వరోగములను హరించునవిగను బలము, పుష్టి, ఓజస్సు వీనినొసంగునవిగను, మిక్కిలి హితకరమైనవిగను ఉండును.

మూ. బల్యం బృంహణ మగ్నివృద్ధిజననం పూర్వాహ్ణకాలే పయో
మధ్యాహ్నే బలదాయకం రుచికరం కృచ్ఛ్రాశ్మరీఛేదనమ్
బాలేష్వగ్నికరం క్షయేబలకరం వృద్ధస్య రేతఃప్రదమ్
రాత్రౌ క్షీరమనేక దోష శమనం సేవ్యం సదాప్రాణినామ్. ౮౨౧

తా:—పూర్వాహ్ణమునందు క్షీరపానము చేసిన బలము, పుష్టి, అగ్నిదీప్తి ఇవి కలుగును. మధ్యాహ్నమునందు క్షీరపానము చేసిన బలమును రుచిని గలిగించును. మరియు మూత్రకృచ్ఛ్రమును అశ్మరిని పోగొట్టును, రాత్రులయందు క్షీరపానము శిశువులకు అగ్నిదీప్తిని, క్షయరోగులకు బలమును, వృద్ధులకు శుక్రవృద్ధిని కలిగించును. మఱియు ననేకదోషములను హరించును. కావున సర్వదా క్షీరమును సేవించుచుండవలయును.

మూ. నవజ్వరే చ మన్దాగ్నౌ హ్యామదోషే చ కుష్ఠినామ్
శూలినాం కఫదోషేషు కాసినా మతిసారిణామ్
పయఃపానం నకుర్వీత విశేషాత్కృమిదోషదమ్. ౮౨౨

తా:—తరుణజ్వరము, అగ్నిమాంద్యము, ఆమదోషము, కుష్ఠము, శూల, కఫదోషము, దగ్గు అతిసారము, క్రిమిదోషము ఈవ్యాధులు కలవారుమాత్రము పాలుత్రాగకూడదు.

మూ. శర్కరాసహితం క్షీరం కఫకృత్పవనాపహమ్
సితాసితోపలాయుక్తం శుక్రలం దోషనాశనమ్
సగుడం మూత్రకృచ్ఛ్రఘ్నం పిత్తశ్లేష్మకరం తథా. ౮౨౩

తా:— చక్కెర జేర్చినపాలు కఫమును వృద్ధిజేయును. వాతమును హరించును. చక్కెరను గాని కలకండను గాని చేర్చినపాలు శుక్రమును వృద్ధిచేయును; దోషములను హరించును. బెల్లమును కలిపినపాలు మూత్రకృచ్ఛ్రమును పోగొట్టును. పిత్తశ్లేష్మములను వృద్ధిచేయును.

మూ. క్షీరం నభుఞ్జీత కదాప్యతప్తమ్
తప్తం చ నైతల్లవణేన సార్ధమ్
పిష్టేన సన్ధాన కషాయ ముద్గ
కోశాతకీ కంద ఫలాదికైశ్చ. ౮౭౪

తా:—పచ్చిపాలనెప్పుడును త్రాగరాదు. కాగిన పాలలోనైనను ఉప్పునుచేర్చి త్రాగరాదు. మఱియు పిండి, సంధానము (ఆసవారిష్టములు) వగరుగ నుండు ద్రవ్యములు, పెసలు, బీరకాయ, గడ్డలు, పండ్లు మొదలగువానితో చేర్చి పాలను త్రాగరాదు.

క్షీరమిత్రాణి.

మూ. సహకారఫలం చైవ గోస్తనీ మాక్షికం ఘృతమ్
నవనీతం శృఙ్గబేరం పిప్పలీమరిచానిచ. ౮౭౫

సితా పృధుక సిద్ధార్థం పటోలం నాగరాభయాః
క్షీరేణ సహ శస్యన్తే వర్గేషు మధురాదిషు. ౮౭౬
అమ్లేష్వామలకం పథ్యం శర్కరా మధురేషు చ
పటోలశ్శాకవర్గేషు కటుకేష్వార్ద్రకం భవేత్
కషాయేషు యవాశ్చైవ లవణేషు చ సైన్ధవమ్. ౮౭౭

తా:—మధురాది వర్గములలో తియ్యమామిడిపండు పెద్దద్రాక్ష, తేనె, నేయి, వెన్న, అల్లము, పిప్పళ్ళు, మిరియాలు, చక్కెర, అటుకులు, సైంధవలవణము, పొట్లకాయ శుంఠి, కరక్కాయ ఇవి క్షీరమునకు మిత్రములు. (క్షీరముతోడ భుజింపతగినవి.)

మఱియు ఆమ్లవర్గములో ఉసిరికకాయ, మధురవర్గములో చక్కెర, శాకవర్గమునందు పొట్లకాయ, కటుపదార్థములలో అల్లము, వగరుకలవస్తువులలో యవలు ఉప్పులలో సైంధవలవణము ఇవియును క్షీరమిత్రములు.

క్షీరామిత్రాణి

మూ. మత్స్య మాంస గుడ ముద్గ మూలకైః
కుష్ఠ మావహతి సేవితం పయః
శాక జామ్బవ సురాది సేవితమ్
మారయత్యబుధమాశు సర్పవత్. ౮౭౮

తా:— మత్స్యములు, మాంసము, బెల్లము, పెసలు, ముల్లంగి వీనితోకూడ పాలనుత్రాగిన యెడల కుష్టరోగము జనించును. శాకములు, నేరేడుపండ్లు, కల్లు, వీనిని జ్ఞానహీనుడెవడేని పాలతో భుజించిన యెడల వానిని ఆపాలు సర్పవిషమువలె శీఘ్రముగ జంపును.

మూ. నైకధ్యం పయసాశ్నీయాత్సర్వం చోష్ణం ద్రవాద్రవమ్
మూలకాద్యా హరితకా స్తైల పిణ్యాక సర్షపాః. ౪౭౯

కపిత్థం జమ్బు జమ్బీరం పనసం మాతులుఙ్గకమ్
వాంశం కరీరం బదరం కదళీం చామ్లదాడిమమ్. ౪౮౦

ఫలమీదృగ్విధం చాన్య త్తద్వద్బిల్వఫలాన్యపి
క్షీరే విరుద్ధం నైకధ్యం సహ వా భుజ్యతే యది
బాధిర్య మాన్ధ్యం వైవర్ణ్యం మూకత్వం చాథ మారణమ్. ౪౮౧

తా:—పాలతోడ ఉష్ణవీర్యములైన ద్రవపదార్థములను గాని ఘన పదార్థములను గాని భుజించరాదు. ముల్లంగి మొదలగు కూరలు, నూనె, గనుగపిండి, ఆవాలు, వెలగపండు, నేరేడు పండు, నిమ్మపండు, పనసపండు, మాదీఫలము, వెదురుమోవులు, రేగుపండ్లు, అరటిపండు, పుల్లదానిమ్మపండు, పుల్లగనుండు ఇతరఫలములు, మారేడుపండ్లు యీపదార్థములు క్షీరవిరుద్ధములు గనుక వీనిని క్షీరముతో చేర్చిగాని ఏకకాలమునందు గాని భుజించరాదు. అట్లు భుజించినయెడల చెవుడు, గ్రుడ్డితనము, వైవర్ణ్యము, మూగతనము, మరణము అనునివి కలుగును.

సన్తానికా

మూ. సన్తానికా స్వాదురూపా శృతదుగ్ధోపరి స్థితా
సన్తానికా గురు శ్శీతా వృష్యా పిత్తాస్రవాతనుత్. ౪౮౨

తా:—ఏపాలమీద నేర్పడినమీగడ ఆపాలగుణమునే కలిగి యుండును. మీగడ గురుగుణము గలదిగను శీతవీర్యము గలదిగను, వీర్యవర్ధకముగను, రక్తపిత్తము వాతము వీనిని హరించునదిగను ఉండును.

దధి

మూ. గవ్యం దధ్యుత్తమం బల్యం పాకే స్వాదు రుచిప్రదమ్
పవిత్రం దీపనం స్నిగ్ధం పుష్టికృత్పవనాపహమ్. ౪౮3

తా:—ఆవుపెరుగు అన్నిటికంటె శ్రేష్ఠముగను, బలకరముగను, మధుర విపాకము గలదిగను, రుచికరముగను, పవిత్రమైనదిగను, అగ్నిదీప్తికరముగను, స్నిగ్ధగుణము గలదిగను, పుష్టిని కలిగించునదిగను, వాతహరముగను ఉండును.

మూ. మాహిషం దధి సుస్నిగ్ధం శ్లేష్మలం వాతపిత్తనుత్
స్వాదుపాక మభిష్యన్ది వృష్యం గుర్వస్రదూషణమ్. ౧౧౪

తా:—బఱ్ఱెపెరుగు మిక్కిలి చమురు గలదిగను, కఫవర్ధకముగను, వాతపిత్తములను హరించునదిగను, మధురవిపాకము గలదిగను, స్రోతస్సులను అడ్డగిఁచునదిగను, వీర్యవర్ధకముగను, గురుత్వము గలదిగను, రక్తమును చెఱచునదిగను ఉండును.

మూ. ఆజం దధ్యుత్తమం గ్రాహి లఘు దోషత్రయాపహమ్
శస్యతే శ్వాసకాసార్శః క్షయకార్శ్యేషు దీపనమ్. ౧౧౫

తా:—మేకపెరుగు మిక్కిలి శ్రేష్ఠముగను, గ్రాహిగను, లఘువుగను, త్రిదోషహరముగను, శ్వాస, కాస, అర్శస్సు, క్షయ, కృశత్వము ఈరోగములయందు హితకరముగను, అగ్నిదీప్తికరముగను ఉండును.

నిస్సార దుగ్ధదధిగుణాః

మూ. అసారం దధి సంగ్రాహి కషాయం వాతలం లఘు
విష్టంభి దీపనం రుచ్యం గ్రహణీరోగనాశనమ్. ౧౧౬

తా:—వెన్నతీయబడినపాలవలన ఏర్పడినపెరుగు వగరుగను, గ్రాహిగను, వాతకరముగను, లఘువుగను, మలబంధమును కలిగించునదిగను, అగ్నిదీప్తికరముగను, రుచికరముగను, గ్రహణీరోగహరముగను ఉండును.

మన్దాదిదధిగుణాః

మూ. విదాహి సృష్టవిణ్మూత్రం మన్దజాతం త్రిదోషకృత్
మన్దం దుగ్ధవదవ్యక్తరసం కిఞ్చిద్ఘనం భవేత్. ౧౧౭

తా:—మందదధి (పేరీపేరనిపెరుగు) విదాహకరముగను, మలమూత్రములను వెడలించునదిగను, త్రిదోషకరముగను ఉండును. పాలవలె పలచగను, కొంచము గట్టిగను, అవ్యక్తరసము గలదిగను ఉండు పెరుగు మందదధి యనబడును.

మూ. సశర్కరం దధి శ్రేష్ఠం తృష్ణాపిత్తాస్రదాహజిత్
సగుడం వాతనుద్వృష్యం బృంహణం తర్పణం గురు. ౧౧౮

తా:—పెరుగులో చక్కెరను కలిపి సేవించిన యెడల దప్పి, రక్తపిత్తము, తాపము అనునివి హరించును. బెల్లమును చేర్చిన పెరుగు వాతహరముగను, వృష్యముగను, పుష్టికరముగను, తృప్తినికలిగించునదిగను, గురుగుణముగలదిగను ఉండును.

మూ. న రాత్రౌ దధి సేవేత నచాప్యఘృతశర్కరమ్
నాముద్గసూపం నాక్షౌద్రం నోష్ణం నామలకైర్వినా. ౧౧౯

తా:—రాత్రికాలమునందు పెరుగును సేవించరాదు. భుజించవలయునేని నేయి, చక్కెర పెసరపప్పు, తేనె, ఆమలకము అను వీనిలో దేనినైననుచేర్చి భుజించవలెను. ఉష్ణముగనుండు పెరుగును భుజించరాదు.

మూ. శస్యతే దధి నో రాత్రౌ శస్తం చామ్బుఘృతాన్వితమ్
రక్తపిత్తకఫోత్థేషు వికారేషు హితం న తత్. ౪౯౦

తా:—పెరుగును రాత్రిపూట సేవించవలసినయెడల నీళ్ళు, నేయి, వీనిని కలిపి సేవించవలయును; రక్తపిత్తము, కఫము వీనివలన జనించిన వ్యాధులయందుమాత్రము పెరుగు అహితకరమైనది.

మూ. మూత్రకృచ్ఛ్రే ప్రతిశ్యాయే శీతగే విషమజ్వరే
అతిసారేఽరుచౌ కార్శ్యే దివాచ దధి శస్యతే. ౪౯౧

హేమన్తే శిశిరే చైవ వర్షాసు దధిశస్యతే
శరద్గ్రీష్మవసన్తేషు ప్రాయశస్తద్విగర్హితమ్. ౪౯౨

తా:—మూత్రకృచ్ఛ్రము, ప్రతిశ్యాయము, శీతపూర్వమైనవిషమ (చలి) జ్వరము, అతిసారము, అరుచి. కార్శ్యము ఈరోగములయందును, పగటియందును, హేమంత శిశిర వర్షఋతువులయందును పెరుగు హితకరముగ నుండును. శరదృతువు, గ్రీష్మఋతువు, వసంతఋతువు ఈఋతువులయందు ప్రాయికముగ పెరుగు నిషిద్ధము.

మస్తుగుణాః

మూ. దఘ్నస్తూపరియత్తోయం తన్మస్తు పరికీర్తితమ్
మస్తు క్లమహరం బల్యం లఘు భక్తాభిలాషకృత్. ౪౯౩

స్రోతోవిశోధనాహ్లాది కఫతృష్ణానిలాపహమ్
అవృష్యం ప్రీణనం శీఘ్రం భినత్తి మలసఙ్గ్రహమ్. ౪౯౪

తా:—పెరుగుపైనుండు తేటనీరు మస్తుఅనబడును. మస్తు క్లమహరముగను, బలకరముగను, లఘుగుణము గలదిగను, ఆహారకాంక్షను కలిగించునదిగను, స్రోతస్సులను శోధించునదిగను, ఆహ్లాదకారిగను, కఫము, దప్పి, వాతము వీనిని హరించునదిగను, సంభోగశక్తిని తగ్గించునదిగను, తృప్తినికలిగించునదిగను, శీఘ్రముగ మలములనుభేదించు నదిగను ఉండును.

సరగుణాః

మూ. దధ్నస్తూపరి యో భాగో ఘనస్స్నేహసమన్వితః
లోకే సర ఇతి ఖ్యాతో దధ్నో వారి తు మస్త్వితి. ౪౯౫

తా;—పెరుగుమీది మీగడ సరమనియు పెరుగులోనుండునీరు మస్తుఅనియు చెప్పబడును.

మూ॥ సర స్స్వాదు ర్గురు ర్వృష్యో వాతవహ్నిప్రణాశనః
వస్తేర్విధమనశ్చామ్లః పిత్త శ్లేష్మవివర్ధనః. ౯౬

తా:—మధురముగనుండు పెరుగుమీదమీగడ గురుగుణము గలదిగను, సంభోగశక్తిని కలిగించునదిగను, వాతమును, జఠరాగ్నిని హరింప జేయునదిగను, పొత్తిపొట్టను శోధించునదిగను. పులిసినమీగడ పిత్తశ్లేష్మములను వృద్ధిచేయునదిగను ఉండును.

తక్రగుణాః

మూ. ఘోలం మథిత ముదశ్విత్తక్రం చతుర్విధం జ్ఞేయమ్
ససరం నిర్జలం ఘోలం మథితం సరవర్జితమ్
తక్రం పాదజలం ప్రోక్తముదశ్విచ్చార్ధవారికమ్. ౯౭

తా:—ఘోలము, మథితము, ఉదిశ్విత్తు, తక్రము నని మజ్జిగ నాలుగు విధములుగనుండును. పెరుగునందు నీళ్లను జేర్చక మీగడతోగూడ చిలికినమజ్జిగ ఘోలమనియు, మీగడను తీసివైచి నీళ్లుకలుపకుండ చిలికినమజ్జిగ మథితమనియు, నాలుగవవంతు జలమునుచేర్చి చిలికినమజ్జిగ తక్రమనియు, అర్ధభాగము జలమునుచేర్చి చిలికిన మజ్జిగ ఉదశ్విత్తనియు జెప్పబడును.

మూ. దివోదాస ప్రభృతయః తక్ర మర్ధజలం జగుః
పాదతోయం వినిగదన్త్యుదశ్విదపి తత్తథా. ౯౮

తా:—దివోదాసు మొదలగువారు సగము నీటిని జేర్చి చిలికిన మజ్జిగను తక్రమనియు, నాలవ వంతు నీటిని జేర్చి చిలికిన మజ్జిగను ఉదశ్విత్తనియు వచించిరి.

మూ. వాతపిత్తహరం ఘోలం మథితం కఫపిత్తనుత్
తక్రం త్రిదోషశమన ముదశ్విత్కఫదం స్మృతమ్. ౯౯

తా,—ఘోలము వాతపిత్తములను, మథితము కఫపిత్తములను, తక్రము త్రిదోషములను హరించును. ఉదశ్విత్తు కఫమును వృద్ధిజేయును.

మూ. గవ్యంతుదీపనం తక్రం మేధ్య మర్శస్త్రిదోషనుత్
హితం గుల్మాతిసారేషు ప్లీహార్శోగ్రహణీగదే. ౧౦౦

తా:—ఆవుమజ్జిగ అగ్నిదీప్తికరముగను, మేధాజనకముగను, మూలవ్యాధిని, త్రిదోషములను హరించునదిగను, గుల్మము, అతిసారము, ప్లీహోదరము, గ్రహణి ఈవ్యాధులయందు హితకరముగను ఉండును.

మూ. మాహిషం శ్లేష్మలం తక్రం సాన్ద్రం శోఫకరం గురు
సుస్నిగ్ధం ఛాగలం తక్రం లఘు దోషత్రయాపహమ్
గుల్మార్శో గ్రహణీ శోఫ పాణ్డ్వామయ వినాశనమ్. ౧౦౧

తా:—బఱ్ఱెమజ్జిగ చిక్కగను, కఫకరముగను, శోఫను గురుత్వమును కలిగించునదిగను, ఎక్కువ చమురుగలదిగను ఉండును. మేకమజ్జిగ లఘువుగను, త్రిదోషహరముగను, గుల్మము,అర్శస్సు, గ్రహణి, శోఫ, పాండువు ఈరోగములను హరించునదిగను ఉండును.

మూ. వాతేఽమ్లం సైన్ధవోపేతం స్వాదు పిత్తే సశర్కరమ్
పిబేత్తక్రం కఫే రూక్షం వ్యోష క్షార సమన్వితమ్
మూత్రకృచ్ఛ్రే తు సగుడం పాణ్డురోగే సచిత్రకమ్. ౯౦౨

తా:—వాతవ్యాధియందు సైంధవ లవణమును చేర్చిన పుల్లనిమజ్జిగను, పిత్తవ్యాధియందు చక్కెరతోగలసిన తియ్యని మజ్జిగను, కఫవ్యాధియందు శుంఠి పిప్పళ్లు మిరియాలు యవక్షారము వీనిచూర్ణమును చేర్చిన జిడ్డులేని మజ్జిగను, మూత్రకృచ్ఛ్రమునందు బెల్లమునుకలపిన మజ్జిగను, పాండురోగమునందు చిత్రమూలమును చేర్చిన మజ్జిగను పానము చేయ వలయును.

మూ. హిఙ్గు జీరయుతం ఘోలం సైన్ధవేనావ ధూలితమ్
తద్భవేదతివాతఘ్న మర్శోతీసార నాశనమ్. ౯౦౩

తా:—ఘోలమను మజ్జిగయందు ఇంగువ, జిలకర, సైంధవలవణము వీనిచూర్ణమును కలిపి ఉపయోగించిన యెడల వాతప్రకోపము, అతిసారము, అర్శస్సు ఇవి నశించును.

మూ. సురుచ్యం పుష్టిదం బల్యం వస్తిశూల వినాశనమ్
శీతకాలేఽగ్నిమాన్ద్యే చ కఫవాతామయేషు చ
అరుచౌ స్రోతసాం రోధే తక్రం స్యాదమృతోపమమ్. ౯౦౪

తా:—తక్రము రుచికరముగను, పుష్టికరముగను, బలకరముగను, వస్తిశూలను హరించునదిగను ఉండును. శీతకాలమునందును, అగ్నిమాంద్యమునందును, కఫవాతవ్యాధులయందును; అరుచియందును, స్రోతోనిరోధమునందును అమృతతుల్యమైనదిగ నుండును.

మూ. నైవ తక్రం క్షతే దద్యాన్నోష్ణకాలే న దుర్బలే
న మూర్ఛాభ్రమదాహేషు న రోగే రక్తపిత్తజే. ౯౦౫

తా:—గాయపడిన వానికిని, దుర్బలునికిని, ఉష్ణవీర్యముకలదగుటచే ఉష్ణకాలమునం దందరికిని, మూర్ఛ, భ్రమ, తాపము, రక్తపిత్తము, ఈరోగములు గలవారికిని తక్రము అహితకరముగ నుండును.

మూ. తక్రం తల్లవణోపేతం దీపనం గ్రహణీగదే
తక్రం లవణహీనం యద్గ్రహణ్యర్శోవికారకృత్. ౯౦౬

తా:—ఉప్పునుకలిపిన మజ్జిగ గ్రహణీరోగమునం దగ్నిదీప్తిని కలిగించునదిగను, లవణహీనమైన తక్రము గ్రహణీరోగమును, అర్శోరోగమును గలిగించునదిగను ఉండును.

మూ. క్షుద్వర్ధనం నేత్రరుజాపహం చ
ప్రాణప్రదం శోణితమాంసదం చ
ఆమాభిఘాతం కఫ వాత హన్తృ
అష్టౌ గుణా వై కథితా హి తక్రే ౯౦౭

తా—ఆకలిని వృద్ధిజేయుట, నేత్రవ్యాధులను పోగొట్టుట, ప్రాణశక్తినొసంగుట, రక్తమును, మాంసమును వృద్ధిచేయుట, ఆమదోషము, కఫవాతములు వీనిని పోగొట్టుటయను నీయెనిమిది గుణములు తక్రమునందు గలవని వృద్ధవైద్యులు వచించెదరు.

అక్వథిత తక్రగుణాః.

మూ. తక్ర మామం కఫం కోష్ఠే హన్తి కణ్ఠే కరోతి చ
పీనస శ్వాస కాసాదా పక్వమేవ విశిష్యతే. ౯౦౮

తా:—కాచనిమజ్జిగ కోష్ఠగతమైన కఫమును హరించునదిగను, కంఠమునందు కఫమును కలిగించునదిగనుఉండును. పీనస, శ్వాస, కాస మొదలగు కఫప్రధానమైన వ్యాధులయందు కాచిన మజ్జిగను ఉపయోగించుట యెక్కువ గుణకారిగ నుండును.

మూ. నతక్రసేవీ వ్యథతే కదాచి న్న తక్రదగ్ధాః ప్రభవన్తి రోగాః
* యథా సురాణామమృతం సుఖాయ తథా నరాణాం భువి
తక్రమాహుః. ౯౦౯

తా:—ఎల్లప్పుడు మజ్జిగను సేవించువాడు యేబాధలను పొందడు. తక్రముచే హరింపబడిన వ్యాధులు మరల జనించ నేరవు, దేవతలకు అమృతమువలె మానవులకు తక్రము సుఖకరమైనది.

మూ. తక్రాల్లఘుతరో మన్థః కూర్చికా దధితక్రవత్
గోజావిమహిషీతక్రం తత్తద్దధిగుణం పృథక్. ౯౧౦

తా:—తక్రమునకంటె మంథము మిక్కిలి లఘుగుణము గలదిగనుండును. పెరుగుతో సమభాగము పాలను చేర్చి కాచిన నయ్యది దధికూర్చికయనియు, మజ్జిగతో సమభాగముగ పాలనుజేర్చి కాచిన నది తక్రకూర్చిక యనియు తెలియవలయును, పైకూర్చికలురెండును దధితక్రగుణములనే కలిగియుండును. ఆవు, మేక, గొఱ్ఱె, బఱ్ఱె వీని మజ్జిగ వీనిపెరుగుయొక్క గుణములనే కలిగియుండును.

మూ. కైలాసే యది తక్రమస్తి గిరిశః కిం నీలకణ్ఠో భవేత్
వైకుణ్ఠే యది కృష్ణతా మనుభవేదద్యాపి కిం కేశవః

---

* పా:—యథాసురాణామమృతం ప్రధానమ్.

ఇన్ద్రో దుర్భగతాం క్షయం ద్విజపతి ర్లమ్బోదరత్వం గణః
కుష్ఠిత్వం చ కుబేరకో దహనతా మగ్నిశ్చ కిం విందతి. ౯౧౧

తా:—కైలాసమున తక్రము లభించి పానముచేసియుండిన యెడల శంకరుడేల నీలకంఠుడగును? వైకుంఠమున తక్రములభించి సేవించియుండిన విష్ణువేల నల్లనివాడగును? స్వర్గమునందు తక్రము దొరకినయెడల ఇంద్రుడేల దుర్భగుడగును? తక్రపానము చేసియుండిన యెడల చంద్రుడేల క్షయ రోగము పాలగును? వినాయకుడు తక్రపాన మొనర్చియుండిన లంబోదరుడేల యగును? తక్రపాన మొనర్చియుండిన యెడల కుబేరుడేల కుష్ఠరోగము గలవాడగును? అగ్నిహోత్రుడు తక్రపాన మొనర్చియుండిన యెడల కాల్చునట్టి గుణమునేల పొందును? అనగా తక్రము విషదోషము. కార్ష్ణ్యము శరీరమున మచ్చలు, క్షయ, మేదస్సు, చర్మవ్యాధి: ఔష్ణ్యము అను నీవ్యాధులను పోగొట్టునని భావము

నవనీతమ్

మూ. నవనీతం హిమం గవ్యం వృష్యం వర్ణబలాగ్నికృత్
*సఙ్గ్రాహి వాతపిత్తాసృక్ క్షయార్శోర్దిత కాసజిత్. ౯౧౨

తా:—ఆవువెన్న శీతవీర్యముగ గలదిను, సంభోగశక్తిని వృద్ధిచేయునదిగను, శరీరవర్ణము, బలము, జఠరాగ్ని వీనిని కలిగించునదిగను, గ్రాహిగను, వాతము, పిత్తము, రక్తదోషము, క్షయ, అర్శస్సు, అర్దితవాతము, కాస వీనిని హరించునదిగను ఉండును.

మూ. తద్ధితం బాలకే వృద్ధే విశేషాదమృతం శిశోః
మాహిషం నవనీతం తు వాతశ్లేష్మకరం గురు. ౯౧౩

దాహపిత్తశ్రమహరం మేదశ్శుక్రవివర్ధనమ్
ఆజం త్రిదోషశమనం నవనీతం తయోర్వరమ్. ౯౧౪

తా:—ఆవువెన్న బాలురకును వృద్ధులకును హితకరముగ నుండును, మఱియు చంటిబిడ్డలకు అమృతతుల్యముగ నుండును. బఱ్ఱెవెన్న వాతశ్లేష్మకరముగను, గురుగుణము గలదిగను, దాహము, పిత్తము, బడలిక వీనిని హరించు నదిగను, మేదస్సు, శుక్రము వీనిని వృద్ధిచేయు నదిగను ఉండును. మేకవెన్న త్రిదోషహరముగను, ఆవువెన్న కంటెను బఱ్ఱెవెన్న కంటెను శ్రేష్ఠమైనదిగను ఉండును.

మూ. క్షీరోత్థం తదతిస్నిగ్ధం చక్షుష్యం రక్తపిత్తనుత్
వృష్యం బలకరం గ్రాహి మధురం శీతలం పరమ్. ౯౧౫

తా:—పాలనుండి తీయబడిన వెన్న మిక్కిలి స్నిగ్ధముగను, నేత్రములకు హితకరముగను రక్తపిత్తమును హరించునదిగను, వృష్యముగను, బలకరముగను, గ్రాహిగను, మధురముగను, మిక్కిలి శీతవీర్యము గలదిగను ఉండును.

---

*పా:—సఙ్గ్రాహివాత పిత్తార్శః క్షయేష్వర్దిత కాసజిత్.

మూ. నవనీతం తు సద్యస్కం స్వాదు గ్రాహి హిమం లఘు
మేధ్యం కిఞ్చిత్కషాయామ్ల మీష త్తక్రాంశసఙ్క్రమాత్. ౯౧౬

తా:—సద్యోనవనీతము (అప్పుడే తీసిన వెన్న) మధురముగను, గ్రాహిగను, శీతవీర్యముగను, లఘుగుణముగలదిగను, మేధాజనకముగను ఉండును. తక్రముయొక్క అంశము కొంచెము కలసియున్నందున కషాయామ్లరసములను స్వల్పముగ కలిగి యుండును.

మూ. సక్షారకటుకామ్లత్వాత్ ఛర్ద్యర్శః కుష్ఠ కోపనమ్
శ్లేష్మలం గురు మేదస్యం నవనీతం చిరన్తనమ్. ౯౧౭

తా:—పాత వెన్న క్షారము, కటురసము, అమ్లరసము గలది యగుట వలన వమనము, అర్శస్సు, కుష్ఠము వీనిని ప్రకోపింప జేయును. మఱియును కఫమును, మేదస్సును వృద్ధిజేయునదిగను, గురు గుణము గలదిగను ఉండును.

ఘృతగుణాః

మూ. ధీకాన్తి స్మృతికారకం బలకరం మేధాకరం శుద్ధికృత్
వాతఘ్నం శ్రమనాశనం స్వరకరం పిత్తాపహం పుష్టిదమ్
వహ్నే ర్వృద్ధికరం విపాకమధురం వృష్యం వపుస్థైర్యదమ్
సేవ్యం గవ్యఘృతోత్తమం బహుగుణం సద్యస్సమావర్తితమ్. ౯౧౮
సర్పి ర్గవాం చామృతకం విషఘ్నమ్
చక్షుష్య మారోగ్యకరం చ వృష్యమ్
రసాయనం శీత మతీవ మేధ్యమ్
స్నేహోత్తమం చేతి బుధా స్తువన్తి. ౯౧౯

తా:—ఏదినము వెన్నను అదినమే కరగబెట్టి సిద్ధము చేసిన ఆవునెయ్యి బుద్ధి, కాంతి, జ్ఞాపకశక్తి, బలము, ధారణాశక్తి వీనిని వృద్ధిచేయునదిగను, కోష్ఠమును శుద్ధిచేయునదిగను, వాతమును, బడలికను పోగొట్టునదిగను, కంఠమునకు సుస్వరమును గలిగించునదిగను, పిత్తహరముగను, పుష్టినొసంగునదిగను, జఠరాగ్నిని వృద్ధిచేయునదిగను, మధురవిపాకము గలదిగను, సంభోగశక్తిని కలిగించునదిగను, శరీరమునకు దార్ఢ్యము నొసంగునదిగను ఇటుల ననేకగుణములను కలదిగనునుండును. మఱియు ఆవునెయ్యి అమృత తుల్యమైనదిగను, విషహరముగను, నేత్రములకు హితకారిగను, ఆరోగ్యకరమైనదిగను, వృష్యముగను, ముదిమిని వ్యాధులను రాకుండ జేయునదిగను, శీతవీర్యముగలదిగను, ధారణాశక్తిని అధికముగ కలిగించునదిగను, స్నేహములలో శ్రేష్ఠమైనదిగను ఉండునని బుధులు కొనియాడుచున్నారు.

మాహిషం ఘృతమ్

మూ. సర్పిర్మాహిష ముత్తమం ధృతికరం సౌఖ్యప్రదం కాన్తిదమ్
వాతశ్లేష్మనిబర్హణం బలకరం వర్ణప్రదానక్షమమ్

దుర్నామ గ్రహణీ వికార శమనం మన్దానలోద్దీపనమ్
చక్షుష్యం నవగవ్యతః పర మిదం హృద్యం మనోహారి చ ౮–౨౦

తా:—బఱ్ఱె నెయ్యి స్నేహములలో ఉత్తమమైనదిగను, ధైర్యమును కలిగించునదిగను, సుఖప్రదముగను, శరీరమునకు కాంతినొసంగు నదిగను, వాతశ్లేష్మహరముగను, బలకరముగను, శరీరమునకు మంచివర్ణమునుకలిగించునదిగను. అర్శోరోగమును గ్రహణీరోగమును పోగొట్టునదిగను, అగ్నిదీప్తికరముగను, నేత్రములకు హితకరముగను హృద్యముగను, మనోహరముగను, లేగటిదూడగల ఆవు యొక్క నెయ్యికంటె శ్రేష్ఠమైనదిగను ఉండును.

ఆజమ్

మూ. ఆజం ఘృతం దీపనం చ చక్షుష్యం బలవర్ధనమ్
*కాసే శ్వాసే క్షయే చాపి పథ్యం పాకే భవే త్కటు. ౮–౨౧

తా:—మేక నెయ్యి అగ్ని దీప్తికరముగను, నేత్రములకు హితముగను, బలవర్ధకముగను, కాస శ్వాస క్షయ ఈ రోగములయందు హితముగను. కటువిపాకము గలదిగను ఉండును.

ఆవికం ఔష్ట్రిఞ్చ

మూ. ఆవికం ఘృత మతీవ గురుత్వా
ద్వర్జ్య మేవ సుకుమారనరాణామ్
సద్య ఏవ బలపుష్టికరం స్యా
దౌష్ట్రికం శ్వయథు నాశకరంచ. ౮–౨౨

తా:—గొఱ్ఱెనెయ్యి గురుత్వము గలదగుట వలన సుకుమారులగువారు దానిని వదలిపెట్ట వలయును ఒంటెనెయ్యి సద్యో బలకరముగను వాపును పోగొట్టునదిగను ఉండును.

నూత్నఘృతగుణాః

మూ యోజయే న్నవమేవాజ్యం భోజనే తర్పణే శ్రమే
బలక్షయే పాణ్డురోగే కామలానేత్రరోగయోః. ౮–౨౩

తా:—భోజనమునందును, తర్పణ చికిత్సయందును, బడలిక యందును, దౌర్బల్యమునందును, పాండురోగమునందును, కామలారోగము నందును, నేత్రవ్యాధులయందును క్రొత్త నేయినే ఉపయోగించ వలయును.

---

*పా:—కాసేశ్వాసే క్షయే వాపిపథ్యం పానేషు తల్లఘు.

2. పా:—కాసే శ్వాసే క్షయే వాపిపథ్యం పాకేచ తల్లఘు.

పురాణఘృతమ్

మూ. సర్పిః పురాణం విజ్ఞేయం దశవర్షస్థితంతుయత్
సర్పిః పురాతనం శ్రేష్ఠం త్రిదోష తిమిరాపహమ్. ౯-౨౪

మూర్ఛా కుష్ఠ విషోన్మాద గ్రహాపస్మార నాశనమ్
దశసంవత్సరాదూర్ధ్వమాజ్య ముక్తం రసాయనమ్. ౯-౨౫

తా:— పదిసంవత్సరములు నిలువ యుంచిన నేతికి పురాణఘృతమని పేరు. ఇయ్యది శ్రేష్ఠముగను, త్రిదోషహరముగను, తిమిరమను నేత్రరోగమును పోగొట్టునదిగను, మూర్ఛ, కుష్ఠము, విషదోషము, ఉన్మాదము, గ్రహబాధ, అపస్మారము వీనినిపోగొట్టునదిగను ఉండును. పదిసంవత్సరములకు పైననిలవ యుంచబడిన నెయ్యి రసాయన గుణము గలదిగనుండును.

మూ. శతవర్షస్థితం యత్తు కుమ్భసర్పి స్తదుచ్యతే
రక్షోఘ్నం కుమ్భసర్పి స్స్యా త్పరత స్తు మహాఘృతమ్. ౯-౨౬

తా:— నూరుసంవత్సరములు నిలువ యుంచిన ఘృతము కుంభసర్పి యనబడును. ఇయ్యది రక్షోఘ్నముగనుండును. నూరుసంవత్సరములు గడచినపిమ్మట మహాఘృతమనబడును.

మూ. పేయం మహాఘృతం భూపైః సర్వతోపి గుణాధికమ్
యథా యథా జరాం యాతి గుణవ త్స్యా త్తథా తథా. ౯-౨౭

తా:— పూర్వోక్త ఘృతములన్నింటికంటె గుణాధికమైనందున మహాఘృతమును ప్రభువులు సేవించ వలయును. నెయ్యియెంత ప్రాతదియైన నంతగుణాధికముగ నుండును.

మూ. భక్షణా త్కాసరోగఘ్న మంజనాన్నేత్రరోగజిత్
శిరోభ్యంగా నూర్ధ్వజత్రురోగఘ్నం తత్పురాతనమ్. ౯-౨౮

తా:— పురాణఘృతమును పానము చేసిన యెడల కాసరోగము శమించును. అంజనముగ నుపయోగించిన నేత్రరోగములు నశించును. శిరోభ్యంగము వలన మెడకొంకులకు పైభాగమున జనించు వ్యాధులు నశించును.

రోగవిశేషే ఘృతనిషేధః

మూ. రాజ యక్ష్మణి బాలే చ వృద్ధే శ్లేష్మామయే గదే
రోగే సామే విషూచ్యాంచ విబన్ధే చ మదాత్యయే
జ్వరే మన్దానలే మేహే న సర్పి ర్బహుమన్యతే. ౯-౨౯

తా:— రాజయక్ష్మ, కఫరోగము, ఆమముతో కూడిన రోగము, అజీర్ణము, విషూచి, మలబంధము, మదాత్యయము, జ్వరము, అగ్నిమాంద్యము, మేహరోగము ఈవ్యాధులయందును, బాలురకును, వృద్ధులకును నెయ్యి అహితకరమైనది.

తైలవర్గః

మూ. సర్వం వాతహరం తైలం విశేషా త్తిలసమ్భవమ్
తైలం సంయోగసంస్కారా త్సర్వరోగహరం స్మృతమ్. ౬౩౦

తా:—సమస్తతైలములును వాతమును హరించును. అందును తిలతైలము విశేషముగ వాతమును హరించును. తైలము ఇతరద్రవ్య సంయోగము వలనను సంస్కారము వలనను సర్వరోగములను హరించును.

మూ. తిలతైల మలఙ్కరోతి కేశాన్
మధురం తిక్తకషాయ ముష్ణతీక్ష్ణమ్
బలకృ త్కఫవాత జన్తు ఖర్జూ
వ్రణకణ్డూతి హరంచ కాన్తి దాయి. ౬౩౧

తా:—తిలతైలము కేశములకలంకారమును కలిగించునదిగను, మధుర తిక్త కషాయ రసములు గలదిగను, ఉష్ణవీర్యముగలదిగను, తీక్ష్ణగుణము గలదిగను, బలమును కలిగించునదిగను, కఫము, వాతము, క్రిములు, గజ్జి, వ్రణములు, దురద వీనిని పోగొట్టునదిగను, శరీరమునకు కాంతి నొసంగు నదిగను ఉండును

మూ॥ కణ్డూహరం కాన్తి వివర్ధనంచ
వర్చో వివృద్ధి వ్రణ రోపణఞ్చ
తిలస్యజాతం ఖలు యచ్చ తైలమ్
బాలేషు వృద్ధేష్వపి పథ్య మేతత్. ౬౩౨

తా:—తిలతైలము దురదను బోగొట్టు నదిగను, దేహకాంతిని వృద్ధి చేయు నదిగను. మలమును వృద్ధిజేయు నదిగను, వ్రణముల నాచ్చునదిగను, బాలురకును వృద్ధులకును హితకరమైనదిగను ఉండును.

మూ. న పిత్తరోగే న చ శోణితే చ
పథ్యం మహావాత వికార సంఘే
తిలోద్భవం తైల ముదాహర న్తి
వాతాశ్రితా న్హన్తి సమస్త దోషాన్. ౬౩౩

తా:—తిలతైలము పిత్తరోగమునందును రక్తదోషమునందును అహితముగ నుండును ఆక్షేపకాది మహా వాతవ్యాధుల యందును, వాతానుబంధములగు ఇతర వ్యాధులయందును పథ్యకరమైనదిగనుండును.

ఏరణ్డతైలమ్

మూ. తైల మేరణ్డజం బల్యం గుర్వుష్ణం మధురం సరమ్
తిక్తోష్ణం పిత్తలం విస్రం రక్తై రణ్డోద్భవం భృశమ్. ౬౩౪

తా:—ఆముదము బలకరముగను. గురుగుణము గలదిగను, ఉష్ణవీర్యము గలదిగను, మధుర రసము సరగుణము ఇవిగలదిగను ఉండును ఎఱ్ఱాముదాలనుండి తీయబడిన ఆముదము తిక్తరసముఉష్ణవీర్యము ఇవి కలదిగను, పిత్తమును వృద్ధిచేయునదిగను, దుర్వాసన గలదిగను ఉండును.

మూ. ఏరణ్డతైలం కృమినాశనం చ సర్వత్రి శూలఘ్న మరుత్ప్రణాశమ్
కుష్ఠాపహం చాపి రసాయనంచ పిత్తప్రకోపానిలశోధనం చ. ౯౩౫

మూ. వర్ధ్మ గుల్మానిల కఫానుదరం విషమజ్వరమ్
వాతశూల గజేన్ద్రాణా మేరణ్డ స్నేహ కేసరీ. ౯౩౬

తా:—మఱియు ఆముదము క్రిములను. సమస్త శూలలను, వాతమును హరించు నదిగను, కుష్ఠమును పోగొట్టునదిగను, రసాయన గుణముకలదిగను, పిత్తప్రకోపకరముగను, వాతమును శోధించు నదిగను, అండవృద్ధి, గుల్మము, వాతకఫవ్యాధులు, ఉదరము, విషమజ్వరము వీనిని పోగొట్టునదిగను ఉండును. మఱియు వాతశూలయను గజేంద్రమును హరించుటయందు ఏరండతైలము సింహమువంటిదని యెఱుంగునది.

సార్షపం తైలమ్.

మూ. సార్షపం కృమినుత్తైలం కుష్ఠ కణ్డూహరం లఘు
పిత్తాస్రదూషణం హన్తిమేదః కర్ణశిరోగ్రహాన్. ౯౩౭

తా:—ఆవనూనె, క్రిములను, కుష్ఠమును, దురదను, మేదస్సును, కర్ణరోగములను, శిరోరోగములను పోగొట్టునదిగను, లఘుగుణముగలదిగను, పిత్తమును రక్తమును దూషింపజేయునదిగను ఉండును.

కుసుమ్భ తైలమ్.

మూ. కుసుమ్భతైలం విష్టమ్భి పాకే చ కటుకం గురు
విదాహి చ విశేషేణ సర్వదోష ప్రకోపనమ్. ౯౩౮

తా:—కుసుమనూనె మలబంధమును చేయునదిగను. కటువిపాకముగలదిగను, గురుగుణము గలదిగను, విదాహమును కలిగించు నదిగను, త్రిదోషములను ప్రకోపింప జేయునదిగను ఉండును.

రాజికాతైలమ్.

మూ. సార్షపేణ సమం తైలం రాజికాయాశ్చ కృచ్ఛ్రకృత్
కణ్డూ పామా హరం దద్రు కృమినుత్తీక్ష్ణకం పునః. ౯౩౯

తా:—రాజికాతైలము (సన్నఆవాలనూనె) సర్షపతైలముతో సమానమైన గుణములుగలదిగను, తీక్ష్ణగుణముగలదిగను, మూత్రకృచ్ఛ్రమును కలిగించు నదిగను, దురద, తీట, ఎంగిలిచుఱుగుడు, క్రిములు వీనిని హరించు నదిగను ఉండును.

క్షౌమాది తైలగుణాః

మూ. క్షౌమం తైల మచక్షుష్యం పిత్తకృద్వాతనాశనమ్
అక్షజం కఫవాతఘ్నం కేశ్యం దృక్శ్రోత్ర తర్పణమ్. ౯౪౦

తా:—క్షౌమతైలము (అవిశెనూనె) నేత్రములకు చెరుపు చేయునదిగను, పిత్తమును ప్రకోపింప జేయునదిగను, వాతహారముగను ఉండును.

తానికాయలనూనె (అక్షతైలము) కఫవాతములను హరించు నదిగను, కేశములకు హితమైనదిగను, నేత్రములు, కర్ణములు వీనికి తృప్తిని కలిగించు నదిగను ఉండును.

మూ. జ్యోతిష్మతీభవం తైలం పిత్తలం స్మృతిబుద్ధిదమ్
నిమ్బ తైలం జయేత్కుష్ఠ వ్రణ మేహా మహాకృమీన్. ౯౪౧

తా:—మాల్కంగినీతైలము పిత్తవర్ధకముగను, స్మృతిని, బుద్ధిని కలిగించునదిగను ఉండును. వేపనూనె కుష్ఠమును, వ్రణములను, మేహమును, మహాక్రిములను హరించునదిగ నుండును.

ధాన్యతైలమ్

మూ. సర్వధాన్యసమావర్తజాతాని ఫలజానిచ
తైలవత్తాని తల్లేపః ఖర్జూ కణ్డూ వినాశనః. ౯౪౨

తా:—సమస్త ధాన్యములనుండియు, ఫలబీజములనుండియు యంత్రసహాయమున తీయబడిన తైలములు తిలతైలగుణములను కలగి యుండును. ఆతైలములను లేపము చేసిన యెడల గజ్జి, దురద ఇవి నశించును.

మధువర్గః

మూ. త్రిదోషఘ్నం మధు ప్రోక్త మన్యత్స్యాత్సన్నిపాతహమ్
హిక్కా శ్వాస కృమి చ్ఛర్ది మోహ తృష్ణా విషాపహమ్. ౯౪౩

తా:—తేనె త్రిదోషహరముగను, సన్నిపాతజ్వరమును హరించునదిగను, ఎక్కిళ్లు, శ్వాస క్రిములు, వాంతి, మోహము, దప్పి, విషదోషము వీనిని పోగొట్టునదిగను ఉండును.

మూ. మాక్షికం భ్రామరం క్షౌద్రం పౌత్తికం ఛాత్రమేవచ
ఆర్ఘ్య మౌద్దాలకం దాల మిత్యష్టౌ మధుజాతయః. ౯౪౪

తా:—మాక్షికము, భ్రామరము, క్షౌద్రము, పౌత్తికము, ఛాత్రము, ఆర్ఘ్యము, ఔద్దాలము, దాలము అని తేనె ఎనిమిదివిధములుగ నుండును.

మూ. మాక్షికం తైలసఙ్కాశం భ్రామరం స్ఫటికోజ్జ్వలమ్
క్షౌద్రం కపిశవర్ణఞ్చ పౌత్తికం ఘృతసన్నిభమ్. ౯౪౫

ఛాత్రం తత్పీతకపిల మార్ఘ్యం శ్వేతపిశఙ్గకమ్
‡ఔద్దాలం స్వర్ణసదృశం నానావర్ణం తు దాలకమ్. ౯౪౭

తా:—మాక్షికమను తేనె తైలవర్ణముగను, భ్రామరము స్ఫటిక వర్ణముగను, క్షౌద్రము కపిశ వర్ణముగను, పౌత్తికము నెయ్యిరంగు గలదిగను, ఛాత్రము పీత కపిల వర్ణములు గలదిగను, ఆర్ఘ్యము శ్వేత పిశంగ వర్ణములు గలదిగను, ఔద్దాలము బంగారుచాయగను, దాలకము నానావర్ణములుగలదిగను ఉండును.

మూ. మాక్షికం మధుషు శ్రేష్ఠం నేత్రామయహరం లఘు
కామలార్శః క్షత శ్వాస కాస క్షయ వినాశనమ్. ౯౪౮

తా:—మాక్షికమను తేనె శ్రేష్ఠమైనదిగను, నేత్రరోగములను పోగొట్టునది గను, లఘుగుణముగలదిగను, కామల, అర్శస్సు, గాయము, శ్వాస, కాస, క్షయ వీనిని బోగొట్టునదిగను ఉండును.

మూ. భ్రామరం రక్తపిత్తఘ్నం మూత్రజాడ్యకరం గురు
స్వాదు పాక మభిష్యన్ది విశేషాత్పిచ్ఛిలం హిమం. ౯౪౯

తా:—భ్రామరమను తేనె రక్తపిత్తవ్యాధిని పోగొట్టునదిగను, మూత్రమును తగ్గించునదిగను, గురుగుణము గలదిగను, మధుర విపాకము గలదిగను, స్రోతస్సుల నడ్డగించు నదిగను, మిక్కిలి జిగటగను, శీతవీర్యము గలదిగను ఉండును.

మూ. క్షౌద్రం మాక్షికవద్జ్ఞేయం విశేషాన్మేహ నాశనమ్. ౯౪౯

తా:—క్షౌద్రము మాక్షికగుణములనే కలిగి యుండును. విశేషముగ మేహవ్యాధులను హరించునదిగనుండును.

మూ, పౌత్తికం మధురూక్షోష్ణం పిత్తదాహాస్ర వాతకృత్
విదాహి మేహ కృచ్ఛ్రఘ్నం గ్రన్థ్యాది క్షతశోషిచ. ౯౫౦

తా:—పౌత్తిక మను తేనె రూక్షగుణము ఉష్ణవీర్యము గలదిగను, పిత్తము, తాపము, రక్తదోషము, వాతము వీనిని గలిగించునదిగను, విదాహకరముగను, మేహము, మూత్రకృచ్ఛ్రము వీనిని పోగొట్టునదిగను, గ్రంధులు మొదలగు వ్రణములను గాయములను ఆర్చునదిగను ఉండును.

మూ. ఛాత్రం కపిలపీతం స్యాత్పిచ్ఛిలం శీతలం గురు
స్వాదుపాకం కృమి శ్విత్ర రక్తపిత్త ప్రమేహజిత్
భ్రమ తృణ్మోహ విషహృత్తర్పణంచ గుణాధికమ్. ౯౫౧

తా:—ఛాత్రము అను తేనే కపిలపీతవర్ణములు గలదిగను, జిగటగను, శీతవీర్యము, గురుగుణము, మధుర విపాకము అనునివి గలదిగను, క్రిములు, శ్విత్రము, రక్తపిత్తము, ప్రమేహము, భ్రమ,

---

* పా:—ఔద్దాలం పీతకపిలం.

దప్పి, మేహము, విషదోషము వీనిని పోగొట్టునదిగను, తృప్తిని కలిగించు నదిగను, విశేష గుణకారిగను ఉండును.

మూ. ఆర్ఘ్యం మధ్వతిచక్షుష్యం కఫ పిత్తహరం పరమ్
కషాయం కటుకం పాకే తిక్తం చ బలపుష్టికృత్. ౯౫౨

తా:—ఆర్ఘ్యమను తేనె నేత్రములకు మిక్కిలి హితముగను, కఫపిత్తములను హరించునదిగను వగరుగను, కటువిపాకము గలదిగను, చేదుగను, బలమును పుష్టిని గలిగించునదిగను ఉండును.

మూ. ఔద్దాలకం రుచికరం స్వర్యం కుష్ఠవిషాపహమ్
కషాయ ముష్ణ మమ్లంచ కటుపాకంచ పిత్తకృత్. ౯౫౩

తా:—ఔద్దాలక మను తేనె రుచికరముగను, కంఠస్వరమునుబాగు చేయునది గను, కుష్ఠమును విషదోషమును పోగొట్టునదిగను, వగరుగను, ఉష్ణవీర్యము గలదిగను, కొంచము పుల్లగను, కటువిపాకము కలదిగను, పిత్తకరముగను ఉండును.

మూ. దాలం మధు లఘు ప్రోక్తం దీపనీయం కఫాపహమ్
కషాయానురసం రూక్షం రుచ్యం ఛర్ది ప్రమేహజిత్
అధికం మధురం స్నిగ్ధం బృంహణం గురు భారికమ్. ౯౫౪

తా:—దాలమను తేనె లఘు గుణముకలదిగను, అగ్నిదీప్తిని గలిగించునదిగను, కఫమును హరించునదిగను, కొంచము వగరుగను, రూక్షగుణము గలదిగను రుచికరముగను, వాంతిని ప్రమేహమును పోగొట్టునదిగను, మిక్కిలి మధురముగను, స్నిగ్ధగుణముగలదిగను, పుష్టికరముగను, బరువుగలదిగను ఉండును.

గ్రన్థాంతరే మధు సామాన్యగుణాః

మూ. త్రిదోష శోష జ్వర నాశనంచ
శ్వాసం ప్రమేహం వ్రణశోధనంచ
పిత్తంచ తృష్ణాం నయనే జలంచ
రక్తంచగుల్మం కృమి శూల కుష్ఠమ్. ౯౫౫
శస్త్రాభిఘాతం హ్యురసోభిఘాతం
క్షయం ప్రమేహం హ్యుదరఞ్చ హిక్కామ్
పిత్తాతిసారం గ్రహణీగదంచ
సర్వాంశ్చ రోగా న్వినిహన్తి క్షౌద్రమ్, ౯౫౬

తా:—తేనె త్రిదోష ప్రకోపము, శోష, జ్వరము, శ్వాస. ప్రమేహము వీనిని పోగొట్టునదిగను, వ్రణమును శోధించునదిగను. పిత్తము, దప్పి, కంటియందు నీరుకారుట, రక్తగుల్మము, క్రిమి,

శూల, కుష్ఠము, శస్త్రాభిఘాతము, ఉరక్షతము, క్షయ, ప్రమేహము, ఉదరము, ఎక్కిళ్లు, పిత్తాతిసారము, గ్రహణి మొదలగు సమస్తరోగములను పోగొట్టు నదిగను ఉండును.

నవ పురాణ మధుగుణాః

మూ. నవీనం మధ్వభిష్యన్ది స్నిగ్ధం శ్లేష్మహరం సరమ్
పురాణం గ్రాహి తద్రూక్షం మేదోఘ్న మతిలేఖనమ్. ౯౫౭

తా:—క్రొత్తతేనె స్రోతస్సులను బంధించునదిగను, స్నిగ్ధముగను, కఫహరముగను, సరగుణము గలదిగను ఉండును. పాతతేనె గ్రాహిగను, రూక్షముగను, మేదోహరముగను, లేఖన గుణము గలదిగను ఉండును.

విశిష్ట గుణాః

మూ. క్షయే మాక్షిక ముద్దిష్టం భ్రామరం రక్తపిత్తనుత్
క్షౌద్రం మేహహరం ప్రాహుః వ్రణే పౌత్తిక ముత్తమమ్. ౯౫౮
ఛాత్రం సర్వత్ర శస్తం స్యాదార్ఘ్యం చక్షుష్య ముత్తమమ్
ఔద్దాలకం కుష్ఠహరం రుచికృ ద్దాల మీరితమ్
ఏతే విశిష్టాః కథితా మధునో మునిభి ర్గుణాః. ౯౫౯

తా:—క్షయరోగమునందు మాక్షికమను తేనెయు, రక్తపిత్తమునందు భ్రామరమను తేనెయు, మేహరోగమునందు క్షౌద్రమను తేనెయు, వ్రణమునందు పౌత్తికమను తేలెయు, సర్వరోగములయందును ఛాత్రమను తేనెయు, నేత్రరోగములయందు ఆర్ఘ్యమను తేనెయు, కుష్ఠవ్యాధియందు ఔద్దాలకమను తేనెయు, అరోచకమునందు దాలమను తేనెయు ప్రశస్తములని విశిష్ట గుణముల నెఱుంగవలయును.

మధుపాకవిధిః

మూ. ప్రస్థఞ్చ మధునః క్షీరం గవాంచ కుడవద్వయమ్
నిశాభయారజో దద్యాత్ప్రత్యేకఞ్చ పలంపలమ్
మధ్వవసానం విపచే న్మధుపాకే త్వయం విధిః. ౯౬౦

తా:—తేనె ఒకప్రస్థము, ఆవుపాలు రెండుకుడవములు, పసుపు, కరకవలుపు చూర్ణము ఇవి ఒక్కొక్క పలము వీనినన్నిటిని ఒకటిగ జేర్చి తేనెమాత్రము మిగులు నటుల కాచుట మధుపాకమనబడును.

ఇక్షుగుణాః

మూ. ఇక్షు స్స్వాదు గురు శ్శీతో వృష్య స్స్నిగ్ధో బలప్రదః
జీవనో వాతపిత్తఘ్నః కుర్యాన్మూత్ర కఫ కృమీన్. ౯౬౧

తా:— చెఱకు మధురముగను, గురుగుణముగలదిగను, శీతవీర్యముగను, వృష్యముగను, స్నిగ్ధముగను, బలకరముగను, ప్రాణశక్తి నొసంగు నదిగను, వాతపిత్తములను హరించునదిగను, మూత్రము, కఫము, క్రిములు వీనిని కలిగించు నదిగను ఉండును.

మూ. స మూలే మధురోఽత్యర్థం మధ్యే మధుర ఏవచ
అగ్రే గ్రన్థిషు విజ్ఞేయః లవణో రసత స్తథా. ౯౬౨

తా:— చెఱకు మూలమందు మిక్కిలి మధురముగను, మధ్యమున మధురముగను, కొనయందును, గణుపులయందును ఉప్పగను ఉండును.

ఇక్షు భేదాః

మూ. లోహితేక్షు ర్గురు శ్శీతః దాహపిత్తాస్రకృచ్ఛ్రజిత్
పౌణ్డ్రక శ్శీతల స్స్నిగ్ధో బృంహణః కఫకృత్సరః. ౯౬౩

తా:— ఎఱ్ఱచెఱకు గురుగుణము గలదిగను, శీతవీర్యముగలదిగను, తాపము, రక్తపిత్తము మూత్రకృచ్ఛ్రము వీనిని హరించునదిగను ఉండును.

పౌండ్రకమను చెఱకు శీతవీర్యము, స్నిగ్ధగుణము ఇవికలదిగను, బలుపును గలిగించునదిగను, కఫకరముగను, సరగుణము గలదిగను ఉండును.

మూ. కృష్ణేక్షు స్తద్గుణో జ్ఞేయః విశేషా ద్దాహనాశనః
వంశేక్షు రీషత్కఫకృద్వృష్య స్స్నిగ్ధో విబన్ధనుత్. ౯౬౪

నల్లచెఱకు పౌండ్రకమను చెఱకుగుణములనే కలిగియుండును, ఇయ్యది ముఖ్యముగ తాపమును హరించును. వంశేక్షువు కొంచెము కఫమును కలిగించు నదిగను, వృష్యముగను, స్నిగ్ధముగను, మలబంధమును పోగొట్టునదిగను ఉండును.

మూ. కృత్వాపౌణ్డ్రక *ఖణ్డకాన్సురుచిరాంశ్చంద్రాంశుభిర్భావితాన్
ప్రత్యూషేఽథ యథాబలం భజతి యో యుక్త్యా జ్వరార్త శ్చిరమ్
ముక్త స్స్యాదచిరేణ శీతకముఖా జీర్ణజ్వరా ద్యక్ష్మతః
పిత్తం యాతి శమం ప్రయాతి వపుషః పుష్టిం బలం పావకః. ౯౬౫

తా:— పౌండ్రకమను చెఱకు యొక్క గండికలను రాత్రికాలమున వెన్నెల యందుంచి వానిని ప్రాతః కాలమున బలానుసారముగ చిరకాలము సేవించు చుండిన యెడల సామాన్యజ్వరము, శీతజ్వరము, పురాణజ్వరము, క్షయజ్వరము, పిత్తప్రకోపము ఇవి ఉపశమించును. శరీరమునకు పుష్టి, బలము, అగ్ని దీప్తి ఇవి కలుగును.

---

* పా.— గణ్డకాన్.

మూ. వృష్యో రక్తాస్రపిత్త శ్రమ శమన పర శ్శీతల శ్శ్లేష్మదోఽల్పః
స్నిగ్ధో హృద్య శ్చ రుచ్యో రచయతి చ ముదం మూత్రశుద్ధిం విధత్తే
కాన్తిం దేహస్య ధత్తే బలమపి కురుతే బృంహణ స్తృప్తిదాయీ
దన్తైర్నిష్పీడ్య కాణ్డం మృదు యది రసితో భక్షిత శ్చేక్షుదణ్డః. ౯౬౬

తా:—చెఱకు గండికలను పండ్లతో నమలి మ్రింగిన రసము వీర్యవృద్ధికరముగను; రక్తదోషము, రక్తపిత్తము, శ్రమ వీనిని హరించునదిగను, శీతవీర్యము కలదిగను, కొంచెముగ కఫమును కలిగించునదిగను, స్నిగ్ధముగను, హృదయమునకు హితమును చేయునదిగను, రుచిని కలిగించునదిగను, సంతోషమును కలిగించునదిగను, మూత్రమును శోధించు నదిగను, దేహమునకు కాంతి, బలము, పుష్టి వీనిని కలిగించు నదిగను, తృప్తిని కలిగించు నదిగను ఉండును.

మూ. అభుక్తే పిత్తహన్తారో భుక్తే*వాతప్రకోపనాః
భుక్తేమధ్యే గురుతమా ఇతీక్షూణాం గుణాస్త్రయః. ౯౬౭

తా:—చెఱకుగండికలను భోజనమునకు పూర్వము భుజించిన యెడల పిత్త ముపశమించును. భోజనానంతరము భక్షించిన యెడల వాతమును ప్రకోపింప జేయును. భోజనమధ్య కాలమున భుజించిన యెడల మిక్కిలి గురుత్వమును కలిగించును భక్షణకాలమునననుసరించి చెఱుకునందీ మూడుగుణములును యేర్పడు చుండును.

ఫాణితమ్

మూ. ఫాణితం గుర్వభిష్యన్ది దోషలం మూత్రశోధనమ్. ౯౬౮

తా.—ఫాణితము (బెల్లపుపాగు) గురుగుణము గలదిగను, స్రోతస్సులను బంధించునదిగను, వాతాది దోషములను వృద్ధిజేయునదిగను, మూత్రమును శోధించు నదిగను ఉండును,

గుడః

మూ. గుడ స్సమధురక్షారో గురూష్ణః కఫవాతనుత్
అహితః పిత్తరక్తేచ జీర్ణశ్చైవ రసాయనః ౯౬౯

తా:—బెల్లము తియ్యగను, క్షారయుక్తముగను, గురుగుణముగలదిగను, ఉష్ణవీర్యము గలదిగను, కఫవాతములను హరించు నదిగను, రక్తపిత్తమునందహిత కరముగను ఉండును. జీర్ణగుడము (పాతబెల్లము) రసాయనగుణముగలదిగనుండును.

జీర్ణగుడగుణాః.

మూ. పిత్తఘ్నః పవనాపహో రుచికరో హృద్య స్త్రిదోషార్తినుత్
సంయోగేన విశేషతో జ్వరహరః సన్తాపశాన్తిప్రదః

---

* పా:—పిత్తప్రకోపనాః.

విణ్మూత్రామయ నాశనోఽగ్ని జననః పాణ్డుప్రమేహాపహః
స్నిగ్ధ స్స్వాదురసో లఘు శ్శ్రమహరః పథ్యః పురాణో గుడః. ౯౭౦

తా:—ప్రాతబెల్లము పిత్తహరముగను, వాతహరముగను, రుచికరముగను, హృద్యముగను, ద్రవ్యాంతర సంయోగము వలన త్రిదోషహరముగను, విశేషముగ జ్వరమును హరించునదిగను, సంతాపహరముగను, మలమూత్రవ్యాధులను హరించునదిగను, అగ్నిదీప్తి కరముగను, పాండురోగమును, ప్రమేహమును పోగొట్టు నదిగను, స్నిగ్ధముగను, మధురముగను, లఘు గుణము గలదిగను, శ్రమహరముముగను, పథ్యముగను ఉండును. ద్రవ్యాంతర సంయోగము వలన త్రిదోషములను హరించుననుటకు ప్రమాణము. శ్లో॥ శ్లేష్మాణమాశువినిహన్తి సదార్ద్రకేణ పిత్తం నిహన్తి చ తదేవ హరీతకీభిః శుణ్ఠ్యా సమం హరతి వాత మశేష మిత్థమ్ దోషత్రయక్షయకరాయ నమో గుడాయ॥ (భా-ప్ర) బెల్లము అల్లముతో గలిపి సేవించిన కఫమును, కరక్కాయ చూర్ణముతో కలిపి సేవించిన పిత్తమును శుంఠి చూర్ణముతో కలిపి సేవించిన వాతమును హరించును.

సితోపలాగుణాః

మూ. సితోపలా సరాగుర్వీ వాతపిత్తహరా హిమా
వృష్యా శ్రమ క్లమ చ్ఛర్ది దాహ మూర్ఛా మదాపహా. ౯౭౧

తా:—కలకండ సరగుణము గలదిగను, గురుగుణము గలదిగను, వృష్యముగను, శీతవీర్యము గలదిగను, వాతము, పిత్తము, శ్రమ, క్లమము, వాంతి, తాపము, మూర్ఛ, మదము వీనిని పోగొట్టునదిగను ఉండును.

రాయపురి శర్కరా

మూ. రుచ్యా పుష్టిప్రదా స్నిగ్ధా మోహ దాహ మద భ్రమాన్
నిహన్తి ఖణ్డా శిశిరా గుర్వీ పిత్త సమీర జిత్. ౯౭౨

తా:—ఖండశర్కర రుచిని పుష్టిని కలిగించు నదిగను, స్నిగ్ధగుణము గలదిగను, మోహము తాపము మదము భ్రమ వీనిని పోగొట్టునదిగను, శీతవీర్యము గలదిగను, గురు గుణము గలదిగను, పిత్త, వాతములను హరించు నదిగను ఉండును.

అతిశ్వేత శర్కరా

మూ. “సితా మత్స్యణ్డికా పల్లీ” ఇతిమదన పాలనిఘణ్టౌ
చీనీశర్కరా. ౯౭౩

తా:—సితా. మత్స్యండికా. పల్లీఅను నివి చీనాకలకండకు పర్యాయ పదములు.

మూ. సితా హిమా సరా వృష్యా బలతృప్తికరా లఘుః
తృట్క్లమ శ్రమ పిత్తాస్ర దాహ మోహానిలాపహా. ౯౭౪

తా:—చీనాకలకండ శీతవీర్యముగను. సరగుణము గలదిగను, వృష్యముగను బలకరముగను, తృప్తిని కలిగించునదిగను, లఘుగుణము గలదిగను దప్పి. క్లమము, అలసట. రక్తపిత్తము, తాపము, మోహము, వాతము వీనిని హరించు నదిగనుఉండును.

మూ. మాధవీ శర్కరా రూక్షా కఫపిత్తాస్రజిద్గురుః
ఛర్ద్యతీసార తృడ్దాహ రక్తహృత్తువరా హిమా. ౯౭౫

తా:--మధుశర్కర రూక్షముగను, కఫము, రక్తపిత్తము వీనిని హరించునదిగను, గురుగుణము గలదిగను, వాంతి, అతిసారము, దప్పి, తాపము, రక్తదోషము వీనిని పోగొట్టునదిగను, కషాయాను రసముగను, శీతవీర్యము గలదిగను ఉండును.

మూత్రాష్టకమ్

మూ. మహిషా జావిగోఽశ్వానాం ఖరాణా ముష్ట్రహస్తినామ్
మూత్రాష్టక మితి ఖ్యాతం సర్వ శాస్త్రేషు సమ్మతమ్. ౯౭౬

తా:—బఱ్ఱె, గొఱ్ఱె, మేక. అశ్వ, గుఱ్ఱము, గాడిద, ఒంటె, యేనుగు అను నీయెనిమిది జంతువులయొక్క మూత్రములను మూత్రాష్టక మందురు.

మూ. గోమూత్రం కటు తీక్ష్ణోష్ణం సక్షారం లేఖనం సరమ్
లఘ్వగ్నిదీపనం మేధ్యం పిత్తలం కఫవాతజిత్. ౯౭౭
శూల గుల్మోదరానాహ వికారాఽస్థాపనాదిషు
మూత్ర ప్రయోగసాధ్యేషు గవ్యం మూత్రం ప్రయోజయేత్. ౯౭౮

తా:--గోమూత్రము కటు తిక్త రసములు గలదిగను, ఉష్ణవీర్యముగను, క్షారముగను, లేఖనకారిగను, సరగుణము, లఘుగుణము కలదిగను, అగ్నిదీప్తికరముగను. మేధాశక్తిని కలిగించునదిగను, పిత్తమును ప్రకోపింప జేయునదిగను, కఫవాతములను హరించునదిగను ఉండును.

మూత్ర ప్రయోగముచే చికిత్సించదగిన శూల, గుల్మము, ఉదరము, కడుపుబ్బరము, ఆస్థాపనవస్తి, వీనియందు గోమూత్రము నే ఉపయోగించ వలయును,

మూ. కాస శ్వాసాపహం శోఫ కామలా పాణ్డు రోగజిత్
ఛాగం రూక్షోష్ణకటుక మీషన్మారుత కోపనమ్, ౯౭౯

తా:—మేకమూత్రము కాస, శ్వాస, శోఫ, కామల, పాండు వీనిని పోగొట్టునదిగను, రూక్షముగను, ఉష్ణవీర్యముగను, కటురసము గలదిగను, కొంచెముగ వాతమును ప్రకోపింపజేయునదిగను ఉండును.

మూ. ప్లీహోదరశ్వాసకాస శోఫవర్చోగ్రహే హితమ్
సక్షారకటుకం తిక్త ముష్ణ వాతఘ్నమావికమ్. ౯౮౦

తా:—గొఱ్ఱెమూత్రము ప్లీహము, ఉదరము, శ్వాస, కాస, శోఫ, మలబంధము ఈరోగములయందు హితకరముగను, క్షారముగను, కటురసము, తిక్తరసము అనునివి కలదిగను, ఉష్ణవీర్యము గలదిగను, వాతమును హరించునదిగను ఉండును.

మూ. దుర్నామోదరశూలేషు కుష్ఠమేహవిషూచిషు
ఆనాహశోఫగుల్మేషు పాణ్డురోగేచ మాహిషమ్. ౯౮౧

తా:—బఱ్ఱెమూత్రము అర్శస్సు, ఉదరము, శూల, కుష్ఠము, మేహము, విషూచి, ఆనాహము, వాపు, గుల్మము, పాండురోగము ఈ వ్యాధులయందు హితకరముగ నుండును.

మూ. సతిక్తం లవణం భేది వాతఘ్నం పిత్తకోపనమ్
తీక్ష్ణం క్షారం కిలాసే చ గజమూత్రం ప్రయోజయేత్. ౯౮౨

తా:—ఏనుగమూత్రము తిక్తలవణరసములు గలదిగను, మలమును భేదించునదిగను, వాతహరముగను, పిత్తమును ప్రకోపింపజేయునదిగను, తీక్ష్ణగుణము గలదిగను, క్షారయుక్తముగను ఉండును. ఇయ్యది కిలాసకుష్ఠమునందును ప్రయోగించదగియుండును.

మూ. దీపనం కటు తీక్ష్ణోష్ణం వాతరోగ వికారనుత్
ఆశ్వం కఫహారం రూక్షం కృమిదద్రు వినాశనమ్. ౯౮౩

తా:—ఆశ్వమూత్రము దీపనకారిగను, కటురసము, తీక్ష్ణగుణము, ఉష్ణవీర్యముఇవిగలదిగను. వాతరోగమును పోగొట్టునదిగను, కఫహరముగను, రూక్షగుణముగలదిగను, క్రిమిరోగమును, దద్రుకుష్ఠమును పోగొట్టునదిగను ఉండును.

మూ. ఔష్ట్రం కుష్ఠోదరోన్మాదశోఫార్శః కృమివాతనుత్
గరచేతోవికారఘ్నం తీక్ష్ణం జఠర రోగజిత్. ౯౮౪

తా:—ఒంటెమూత్రము కుష్ఠము, ఉదరము, ఉన్మాదము, శోఫ, అర్శస్సు, క్రిములు, వాతము, పెట్టుమందులవలన గలిగినరోగములు, మనోరోగములు వీనిని హరించునదిగను, తీక్ష్ణగుణముగలదిగను, జఠరాగ్ని వికృతివలన గలిగిన రోగములను హరించునదిగను ఉండును.

మూ. దీపనం గార్దభం మూత్రం కృమి వాత కఫాపహమ్
కషాయ తిక్త మేతేషు హిక్కా శ్వాసహరం పరమ్. ౯౮౫

తా:—గాడిదమూత్రము అగ్నిదీప్తికరముగను, క్రిములు, వాతము, కఫము వీనిని హరించునదిగను, కషాయతిక్తరసములు గలదిగను, హిక్క, శ్వాస వీనిని హరించునదిగను ఉండును.

మూ. పిత్తరక్త కృమిహారం రేచనం కఫ వాత జిత్
తిక్తం మోహా హారం మూత్రం మానుషన్తు విషాపహమ్. ౯౮౬

తా:—మనుష్యమూత్రము రక్తపిత్తమును, క్రిములను హరించునదిగను, రేచనకారిగను,

కఫవాతములను హరించునదిగను, తిక్తరసము గలదిగను, మోహము, విషదోషము వీనిని హరించునదిగను ఉండును.

త్రిఫలా

మూ. ఏకా హరీతకీ యోజ్యా ద్వౌ చ యోజ్యౌ విభీతకా
చత్వార్యామలకాన్యేవ త్రిఫలైషా ప్రకీర్తితా. ౯౮౭

తా:—కరకకాయలు ఒకభాగము, తానికాయలు రెండుభాగములు, ఉసిరికకాయలు నాలుగుభాగములు ఈమూడునుచేరి త్రిఫలములనబడును.

మూ. త్రిఫలా శోథ మేహఘ్నీ నాశయే ద్విషమజ్వరాన్
దీపనీ శ్లేష్మపిత్తఘ్నీ కుష్ఠ హన్త్రీ రసాయనీ
సర్పిర్మధుభ్యాంసంయుక్తా సైవ నేత్రామయాన్జయేత్. ౯౮౮

తా:—త్రిఫలములు వాపు, మేహము, విషమజ్వరము, కఫపిత్తములు, కుష్ఠము వీనిని పోగొట్టునగను, దీపనకారిగను, రసాయనగుణముగలవిగను ఉండును. త్రిఫలచూర్ణమును నెయ్యి, తేనె వీనితో కలిపి సేవించినయెడల నేత్రరోగములు హరించును.

త్రికటు

మూ. పిప్పలీ మరిచం శుంఠీ త్రయమేతద్విమిశ్రితమ్
త్రికటు త్ర్యూషణం వ్యోషం కటుత్రిక మథోచ్యతే
దీపనం రుచిదం వాత శ్లేష్మ మన్దాగ్ని శూల నుత్. ౯౮౯

తా:—పిప్పళ్ళు, మిరియాలు, శుంఠి ఈ మూడునుచేరి త్రికటుకములనియు, త్ర్యూషణములనియు, వ్యోషమనియు, కటుత్రికమనియు చెప్పబడును. త్రికటుకములు అగ్నిదీప్తికరముగను, రుచికరముగను, వాతశ్లేష్మములు, అగ్నిమాంద్యము, శూల వీనిని హరించునవిగను ఉండును.

పఞ్చకోలమ్

మూ. పిప్పలీ పిప్పలీమూల చవ్య చిత్రక నాగరైః
ఏకత్ర మిశ్రితై రేభిః పఞ్చకోలక ముచ్యతే. ౯౯౦
పఞ్చకోలం త్రిదోషఘ్నం రుచ్యం దీపన పాచనమ్
స్వరమేదోహర ఞ్చ శూలగుల్మార్తి నాశనమ్. ౯౯౧

తా:—పిప్పళ్లు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి ఈయైదింటి సముదాయమునకు పంచకోలములని పేరు. పంచకోలములు త్రిదోష హరములుగను, రుచినికలిగించు నవిగను, దీపన పాచ

నములను కలిగించునవిగను, స్వరభంగమును, మేదోదోషమును హరించునవిగను, శూల, గుల్మము వీనిని పోగొట్టునవిగను ఉండును.

షడూషణమ్

మూ. పఞ్చకోలం సమరిచం షడూషణ ముదీర్యతే
పఞ్చకోలగుణం తత్తువిశేషా ద్వహ్నివర్ధనమ్. ౯౯౨

తా:—పూర్వోక్త పంచకోలములును మిరియములను చేరి షడూషణములనబడును. షడూషణములు పంచకోలముల గుణములను కలిగియుండును. విశేషముగ అగ్నిదీప్తిని కలిగించును.

చతురూషణమ్

మూ. త్ర్యూషణం గ్రన్థికయుతం జాయతే చతురూషణమ్
చతురూషణ మాఖ్యాతం గుణైస్త్ర్యూషణవద్బుధైః
కఫాగ్నిమాంద్య విష్టమ్భాఽరుచి పీనస కాస నుత్. ౯౯౩

తా:—త్రికటుకములను మోడియు చేరి చతురూషణమనబడును. చతురూషణములు త్రికటుకముల గుణములను కలిగియుండుటయేగాక కఫము, అగ్నిమాంద్యము, మలబంధము, అరోచకము, పీనస, కాస ఈరోగములను పోగొట్టును.

త్రిజాత చతుర్జాతే

మూ. త్వగేలా పత్త్రకైస్తుల్యైస్త్రిసుగన్ధి త్రిజాతకమ్
నాగకేసరసంయుక్తం చాతుర్జాతక ముచ్యతే. ౯౯౪
స్వరభేద శ్వాస కాస ముఖదోష వినాశనమ్
వృష్యం బల్యఞ్చ యోగార్హం చాతుర్జాతం రసాయనమ్. ౯౯౫

తా:—లవంగపుపట్ట, ఏలకులు, ఆకుపత్రి ఈమూడును సమాంశములుగ జేరిన త్రిసుగంధమనియు, త్రిజాతకమనియు జెప్పబడును. వీనితో నాగకేసరములను చేర్చినయెడల చాతుర్జాతకమనబడును.

చాతుర్జాతకములు స్వరభేదము, శ్వాస, కాస, ముఖరోగము వీనిని హరించునవిగను, వృష్యముగను, బల్యముగను, ఔషధయోగములందు చేర్పదగినవిగను, రసాయన గుణముగలవిగను ఉండును. త్రిజాతకములును చాతుర్జాతకముల గుణములనే కలిగియుండును.

దశమూలమ్

మూ. బిల్వోఽగ్నిమన్థ శ్శ్యోనాకః కాశ్మరీ పాటలా తథా

శాలిపర్ణీ పృశ్నిపర్ణీ బృహతీ ద్వయగోక్షురమ్
దశమూల మిదంశ్వాస సన్నిపాతజ్వరాపహమ్. ౯౯౬

తా:—మారేడు, అగ్నిమంథము (తక్కిలి.) దుందిలము, పెగ్గుమ్మడు, కలిగొట్టు, నక్కతోకపొన్న. ముయ్యాకుపొన్న, వాకుడు, ములక, పల్లేరు ఈపదియునుజేరి దశమూలములనబడును ఇవిశ్వాసను, సన్నిపాత జ్వరమును హరించును.

మహాపఞ్చమూలమ్

మూ. బిల్వో గ్నిమన్థ శ్శ్యోనాకః కాశ్మరీ చాథ పాటలా
జ్ఞేయం మహత్పఞ్చమూలం దశమూల ముభేయుతే. ౯౯౭

తా:—మారేడు, అగ్నిమంథము, దుందిలము, పెగ్గుమ్మడు, కలిగొట్టు ఈయైదును మహాపంచమూలము లనబడును. లఘుపంచమూలములు, మహాపంచమూలములు రెండును చేరిన దశమూలము లనబడును.

లఘుపంచ మూలమ్

మూ. శాలిపర్ణీ పృశ్నిపర్ణీ బృహతీ కణ్టకారికా
తథాగోక్షుర సంయుక్తం పఞ్చమూల మిదం లఘు. ౯౯౮

తా:—నక్క-తోకపొన్న, ముయ్యాకుపొన్న, ములక, వాకుడు, పల్లేరు ఇవియైదునుచేరి లఘుపంచమూలము లనబడును.

మూ. పఞ్చమూలం త్రిదోషఘ్నం వాతఘ్నం దశమూలకమ్
జ్వర కాస శ్వాస శూల మన్దాగ్న్యరుచి నాశనమ్. ౯౯౯

తా:—పంచమూలములు త్రిదోషములను హరించును. దశమూలములు వాతము, జ్వరము, కాస, శ్వాస, శూల, మందాగ్ని, అరుచి వీనిని పోగొట్టును.

మధ్యమ పఞ్చమూలమ్

మూ. బలా పునర్నవైరణ్డ శూర్పపర్ణీద్వయేనచ
మధ్యమం కఫవాతఘ్నం నాఽతిపిత్తకరం సరమ్ ౧౦౦౦

తా:--బలా (చిట్టాముట్టి) మూలము, గలిజేరు, ఆముదపువేరు, పిల్లిపెసర, అడవిపెసర ఈ యైదును జేరి మధ్యమపంచమూలము లనబడును. ఇవి కఫవాతములను హరించ నవిగను, కొంచముగ పిత్తమును కలిగించునవిగను, సరగుణముగలవిగను ఉండును.

పఞ్చవల్కలాని

మూ. న్యగ్రోధోదుమ్బరాశ్వత్థ ప్లక్ష వేతస వల్కలైః

సర్వైరేకత్ర మిలితైః పఞ్చవల్కల ముచ్యతే. ౧౦౦౧
రసే కషాయం శీతఞ్చ వర్ణ్యం దాహ తృషాపహమ్
యోనిదోషం కఫం శోఫం హన్తీదం పఞ్చవల్కలమ్. ౧౦౦౨

తా:—మఱ్ఱి, అత్తి, గావి, జువ్వి, ప్రబ్బలి వీని సముదాయమునకు పంచవల్కలములని పేరు. పంచవల్కలములు వగరుగను, శీతవీర్యముగలవిగను, శరీరమునకు వర్ణమునుగలిగించునవిగను, తాపము, దప్పి, యోనిదోషము, కఫము, వాపు వీనిని హరించునవిగను ఉండును.

పఞ్చభృఙ్గమ్

మూ. దేవదాలీ శమీ భృఙ్గీ నిర్గుణ్డీ శమకం తథా
రోగార్తే స్నానపానార్థం పఞ్చభృంగ మితిస్మృతమ్. ౧౦౦౩

తా:— దేవదాళి (డావరడంగి), జమ్మి, భృంగి (లవంగపట్ట), వావిలి, శమకము (తాలిసపత్రి) ఈయైదునుజేరి పంచభృంగములనబడును. రోగులకు స్నానపానములందు హితకరమైనవి.

ఆమ్లపఞ్చకమ్

మూ. బీజపూరఞ్చ జమ్బీరం నారఙ్గం సామ్లవేతసమ్
ఫలపఞ్చామ్లకం ఖ్యాతం తిన్త్రిడీసహితంపరమ్
పఞ్చామ్లకం సముద్దిష్టం తథోక్తం చామ్లపఞ్చకమ్. ౧౦౦౪

తా:—మాదీఫలము, నిమ్మపండు, నారింజపండు, పుల్లప్రిబ్బలిపండ్లు, చింతపండు అను నీయైదునుచేరి ఫలపంచామ్లములనియు, పంచామ్లకమనియు, అమ్లపంచకమనియు జెప్పబడును.

పఞ్చాఙ్గాని

మూ. త్వక్పత్రఫలమూలాని పుష్పాణ్యేకస్య శాఖినః
పఞ్చాఙ్గ మితిబోద్ధవ్యం ప్రాజ్ఞై రేకత్ర మిశ్రితమ్. ౧౦౦౫

తా:— ఒకేవృక్షముయొక్క పట్ట, ఆకులు, ఫలములు, వేరు, పుష్పములు వీనినన్నింటి నొక్కటిగజేర్చిన నయ్యవి పఞ్చాఙ్గములని యెఱుంగవలయును.

పఞ్చసుగన్ధిక గుణాః

మూ. కఙ్కోలకం పూగఫలం లవఙ్గకుసుమాని చ
జాతీఫలాని కర్పూర మేతత్పఞ్చసుగన్ధికమ్. ౧౦౦౬

సుగన్ధిపఞ్చకం శీతం రక్తపిత్తవినాశనమ్
హన్త్యాశుముఖవైగన్ధ్యం పీనసం వా కఫాస్రజిత్. ౧౦౦౭

తా:— తక్కోలాలు, వక్కలు, లవంగములు, జాజికాయ, పచ్చకర్పూరము ఈయైదునుజేరి పంచసుగంధికమనబడును. సుగంధిపంచకము శీతవీర్యముగలదిగనుండును. రక్తపిత్తమును, నోటియందలి చెడువాసనను, పీనసను, కఫమును, రక్తదోషమును పోగొట్టును.

షడ్రసాః

మూ. కటుస్తిక్తఃకషాయశ్చ లవణోఽమ్లస్తు పఞ్చమః
మధురేణసమాయుక్తాః కథితా షడ్రసాఅమీ. ౧౦౦౮

తా:— కారము, చేదు, వగరు, ఉప్పు, పులుసు, తీపు అను నీయారును షడ్రసములనబడును.

మధురత్రికమ్

మూ. ఘృతం గుడోఽథ మాక్షీకం విజ్ఞేయం మధురత్రికమ్
జ్ఞేయం త్రిమధురం చైవ ప్రోక్తఞ్చ మధురత్రయమ్. ౧౦౦౯

తా:— నెయ్యి, బెల్లము, తేనె ఈమూడునుచేరి మధురత్రికమనియు, త్రిమధురమనియు, మధురత్రయమనియు జెప్పబడును.

సమత్రికమ్

మూ. హరీతకీ నాగరఞ్చ గుడశ్చైకత్రమిశ్రితమ్
త్రిసమం భాష్యతే ప్రాజ్ఞైస్తథాచాపి సమత్రికమ్. ౧౦౧౦

తా:— కరకసలువు, శుంఠి, బెల్లము ఈమూటిని సమభాగములుగ చేర్చిన నయ్యది త్రిసమమనియు, సమత్రికమనియు చెప్పబడును.

క్షారత్రయమ్

మూ. స్వర్జిక్షారో యవక్షార ష్టఙ్కణక్షారఏనచ
క్షారత్రయం సమాఖ్యాతం త్రిక్షారఞ్చ ప్రకీర్తితమ్. ౧౦౧౧

తా:— సర్జక్షారము, యవక్షారము, వెలిగారము ఈమూడునుచేరి క్షారత్రయమనియు, త్రిక్షారమనియు చెప్పబడును.

క్షారపఞ్చకమ్

మూ. పలాశ తిల ముష్కాణాం క్షారా స్స్వర్జియవాగ్రజైః
సమాంశమిలితాః పఞ్చ క్షారపఞ్చకమాదిశేత్. ౧౦౧౨

తా—మోదుగక్షారము, తిలక్షారము, ముష్కక (మొక్కపుచెట్టు) క్షారము, సర్జక్షారము, యవక్షారము వీనినైదింటిని సమభాగములుగ జేర్చిన నయ్యది క్షారపంచకమనబడును.

క్షారాష్టకమ్

మూ. అపామార్గ పలా శార్క తిల ముష్క యవాగ్రజమ్
స్వర్జి టఙ్కణసంయుక్తం క్షారాష్టక ముదాహృతమ్. ౧౧౩

తా:—ఉత్తరేణు, మోదుగ, జిల్లేడు, నువ్వుచెట్లు, మొక్కపుచెట్లు అను వీనిక్షారములను, సర్జక్షారము, యవక్షారము, వెలిగారమును చేరి క్షారాష్టకమనబడును.

క్షారద్వయమ్

మూ. స్వర్జికా యావశూకశ్చ క్షారద్వయ ముదాహృతమ్
జ్ఞేయౌ వహ్నిసమౌ క్షారౌ స్వర్జికా యవశూకజౌ. ౧౧౪

తా:—సర్జక్షారము, యవక్షారము అను నివి రెండును చేరి క్షారద్వయమనబడును. ఇవి అగ్నితో సమానమైన గుణముగలవిగనుండును.

మూ. క్షారాశ్చాన్యేపిగుల్మార్శో గ్రహణీరుక్ఛిద స్సరాః
పాచనాః కృమి పుంస్త్వఘ్నా శ్శర్కరాశ్మరి నాశనాః. ౧౧౫

తా:—ఇతరక్షారములు సయితము గుల్మము, అర్శస్సు, గ్రహణి, ఈరోగములను హరించునవిగను సరగుణముగలవిగను, ఆహారమును పచనముచేయునవిగను, క్రిములను, పుంస్త్వమును, శర్కరాశ్మరిని పోగొట్టునవిగను ఉండును.

లవణత్రియమ్

మూ. సైన్ధవం రుచకఞ్చైవ బిడఞ్చ లవణత్రయమ్
ఏతత్త్రిలవణం ప్రోక్తం నామతశ్శాస్త్రకోవిదైః. ౧౧౬

తా:—సైంధవలవణము, సౌవర్చలలవణము, బిడాలవణము ఈమూటిని త్రిలవణమనియు, లవణత్రయమనియు శాస్త్రజ్ఞులు వచించిరి.

లవణపఞ్చకమ్

మూ. సౌవర్చలం సైన్ధవఞ్చ బిడ మౌద్భిద మేవచ
సాముద్రేణ సమాయుక్తం జ్ఞేయం లవణపఞ్చకమ్. ౧౧౭

ఏక ద్వి త్రి చతు ష్పఞ్చ లవణాని క్రమాద్విదుః
మధురం సృష్టవిణ్మూత్రం స్నిగ్ధం సూక్ష్మం బలాపహమ్
వీర్యోష్ణం దీపనం తీక్ష్ణం కఫహృత్పిత్తవర్ధనమ్. ౧౦.౧౮

తా:—సౌవర్చలలవణము, సైంధవలవణము, బిడాలవణము, కాచలవణము, సముద్రలవణము ఈ యైదునుచేరి లవణపంచకమనబడును.

ఇవి వరుసగా ఒక్కొక్కటిగనుండిన ఏకలవణమనియు, రెంటినిచేర్చిన ద్విలవణమనియు, మూటినిచేర్చిన త్రిలవణమనియు, నాలుగింటినిచేర్చిన చతుర్లవణమనియును, అయిదును చేర్చిన పంచలవణమనియు ఎఱుంగవలయును.

లవణపంచకము మధురవిపాకముగలదిగను, మలమూత్రములను వెడలించునదిగను, స్నిగ్ధగుణముగలదిగను. సూక్ష్మగుణముగలదిగను, బలమును హరించునదిగను, ఉష్ణవీర్యముగను, అగ్నిదీప్తికరముగను, తీక్ష్ణగుణముగలదిగను, కఫమును హరించునదిగను, పిత్తవర్ధకముగను ఉండును.

లవణషట్కమ్

మూ. సాముద్రిం సిన్ధు రుచకం బిడం రోమకపాంశవమ్
షడేతేచ సమాఖ్యాతా లవణా శ్శాస్త్రకోవిదైః. ౧౦౧౯

తా:—సముద్రిలవణము. సైంధవలవణము, సౌవర్చలలవణము, బిడాలవణము, కాచలవణము, పాంశులవణము (చవిటియుప్పు) ఈయారును చేరి లవణషట్క మనబడును.

సన్తర్పణ గుణాః

మూ. ద్రాక్షా దాడిమ ఖర్జూరై ర్మర్దితామ్బు సశర్కరమ్
లాజచూర్ణం సుమధ్వాఢ్యం సన్తర్పణముదాహృతమ్. ౧౦_౨౦
తర్పణం శీతలం పానే నేత్రరోగ వినాశనమ్
బల్యం రసాయనం హృద్యం వీర్యవృద్ధికరం పరమ్. ౧౦_౨౧

తా:—ద్రాక్షపండు, దానిమ్మపండ, ఖర్జూరపుపండు వీని నన్నింటిని నీళ్లలోకలిపి మర్దించి (పిసికి) అసీటిలో చక్కెరను, పేలపిండిని, తేనెను కలిపిన నయ్యది సంతర్పణ మనబడును.

సంతర్పణము తృప్తిని కలిగించునదిగను, శీతలముగను, నేత్రరోగ హరముగను, బల్యముగను, రసాయన గుణము గలదిగను, హృద్యముగను, వీర్యవృద్ధి కరముగను నుండును.

యక్షకర్దమ గుణాః

మూ. కుఙ్కుమాగురు కర్పూర కస్తూరీ చన్దనానిచ
మహాసుగన్ధ ఇత్యుక్తో నామతోయక్షకర్దమః. ౧౦_౨౨

యక్షకర్దమ ఏవంస్యా చ్ఛీత స్త్వగ్దోషహృచ్చ సః
సుగన్ధిః కాన్తిద శ్చైవ శీర్షార్త్తి విష నాశనః. ౧౦_౨౩

తా:—కుంకుమపువ్వు, అగరు, పచ్చకర్పూరము, కస్తూరి, చందనము వీనినన్నింటిని సమముగ జేర్చిన నయ్యది మహా సుగంధమనియు, యక్షకర్దమ మనియు జెప్పబడును.

యక్షకర్దమము శీతశీర్యముగను. చర్మరోగములను హరించునదిగను, సుగంధముగలదిగను, శరీరమునకు కాంతిప్రదముగను, శిరోరోగము, విషదోషము అనువీనిని హరించునదిగను ఉండును.

రాజనిఘణ్ట్వౌ కేసర నామ గుణాః

మూ. జ్ఞేయం కుఙ్కుమ మగ్నిశేఖర మసృక్కాశ్మీరజం పీతకమ్
కాశ్మీరం రుచిరం వరఞ్చ పిశునం రక్తం శఠం శోణితమ్
బాహ్లీకం ఘుసృణం వరేణ్య మసృణం కాలేయకం జాగుడమ్
కాన్తం వహ్నిశిఖఞ్చ కేసరవరం ‡గౌరం కరాక్షీరితమ్. ౧౦_౨౪

తా:--కుంకుమము, అగ్నిశేఖరము, అసృక్కు, కాశ్మీరజము, పీతకము, కాశ్మీరము, రుచిరము, వరము, పిశునము, రక్తము, శఠము, శోణితము, బాహ్లీకము, ఘుసృణము, వరేణ్యము, మసృణము, కాలేయకము, జాగుడము, కాంతము, వహ్నిశిఖ, కేసరవరము, గౌరము, కరాక్షీరితము అనునివి కుంకుమపువ్వునకు పర్యాయపదములు.

మూ. కుఙ్కుమం సురభి తిక్త కటూష్ణమ్
కాస వాత కఫ కణ్ఠరుజాఘ్నమ్
మూర్ధశూల విషదోష మోచనమ్
రోచనఞ్చ తనుకాన్తికర ఞ్చ. ౧౦_౨౫

తా!--కుంకుమవ్వు మంచి పరిమళము గలదిగను, కటుతిక్తరసములు గలదిగను, ఉష్ణవీర్యము గలదిగను, కాస, కఫవాతములు, గళరోగములు, శిరశ్శూల, విషదోషము వీనిని పోగొట్టునదిగను, రుచిని కలిగించునదిగను, శరీరమునకు కాంతిని కలిగించునదిగను ఉండును.

మూ. వసన్తకాలే ఘుసృణేన యుక్తః
కస్తూరికా చన్దన చారులేపః
ఆవాసితశ్చే న్నవమల్లికాభిః
త్రిదోషజిన్మన్మ థజన్మభూమిః. ౧౦_౨౬

తా:-వసంత ఋతువునందు చందనమునందు కస్తూరి, కుంకుమపూవు వీనినికలిపి మల్లెపూలతో పరిమళింపజేసి శరీరమునకు లేపము చేసికొనినయెడల త్రిదోష హరముగను, కామోద్దీపకముగను ఉండును.

---

‡ పా:—గౌరీవరాక్షీరితమ్

చన్దనమ్

మూ. స్వాదే తిక్తం కషే పీతం ఛేదే రక్తం తనౌ సితమ్
గ్రన్థికోటర సంయుక్తం చన్దనం శ్రేష్ఠముచ్యతే. ౧౦౨౭
చన్దనం శీతలం రూక్షం తిక్తమాహ్లాదనం లఘు
హృద్యం వర్ణ్యం విషశ్లేష్మతృష్ణా పిత్తాస్ర దాహజిత్. ౧౦౨౮
కాలీయకం రక్తగుణం విశేషాద్రోగనాశనమ్
కృష్ణాగురూష్ణం కర్ణాక్షి రోగనుచ్ఛీతలం లఘు. ౧౦౨౯

తా:—చందనము రుచియందు చేదుగను, చాదినప్పుడు పచ్చగను, తెగగొట్టినయెడల యెఱ్ఱగను, చూచుటకు తెల్లగను, గ్రంథులు (బుడుపులు) కోటరములు (రంధ్రములు) గలదిగను ఉండునది శ్రేష్ఠము.

చందనము శీతవీర్యముగను, రూక్షముగను, చేదుగను, ఆహ్లాదకరముగను, లఘుగుణముగలదిగను, హృద్యముగను, శరీరమునకుమంచివర్ణము నొసంగునదిగను, విషదోషము, కఫము, దప్పి, రక్తపిత్తము, తాపము వీనిని పోగొట్టునదిగను ఉండును.

కాలీయకమను (పీత) చందనము రక్తచందన గుణములను కలిగియుండి విశేషముగ వ్యాధులను హరించును. కృష్ణాగరు ఉష్ణవీర్యముగను, కర్ణరోగములను, నేత్రరోగములను పోగొట్టునదిగను. శీతవీర్యము గలదిగను, లఘుగుణము గలదిగను ఉండును.

గూడూచీసత్వగుణాః

మూ. ఛిన్నాసత్వం హరతి సకలం దుస్తరం తీవ్ర తాపమ్
కాలే చోక్తం భవతి చ నృణాం యౌవనేషు జ్వరేషు
దాహం మేహం జ్వర మరుచి తృట్ శ్వాస పాణ్డ్వర్శహిక్కాః
స్త్రీణాం రక్తప్రదరజనితే రోగరాజేఽపియుక్తమ్. ౧౦౩౦

తా:—తిప్పసత్తు సమస్త తాపములను హరించునదిగను, తరుణ జ్వరములయందు విశేషగుణకారిగను, దాహము, మేహము, జ్వరము, అరుచి, దప్పి; శ్వాస, పాండు, అర్శోరోగము, ఎక్కిళ్ళు స్త్రీలకు రక్తప్రదరమువలన గలిగినక్షయరోగము వీనిని హరించునదిగను ఉండును.

స్వరసాదయః

మూ. అథాత్రస్వరసః కల్కః క్వాథశ్చ హిమ ఫాణ్టకౌ
జ్ఞేయాః కషాయాః పఞ్చైతే లఘవ స్స్యుర్యథోత్తరమ్. ౧౦౩౧

పా:—స్వరసము, కల్కము, క్వాథము, హిమము, ఫాణ్టము అనునీయైదును కషాయభేదము

లనియు, ఇవిస్వరసమునకంటె కల్కము, కల్కమునకంటె క్వాథము, క్వాథమునకంటె హిమము, హిమమునకంటె ఫాంటము ఇటుల యథోత్తరముగ [నొకదానికంటె నొకటి] లఘుగుణము గలవిగనుండు ననియు ఎఱుంగునది.

స్వరస కల్పనా

మూ. అహతాత్త త్క్షణాకృష్టా ద్ద్రవ్యా త్క్షుణ్ణా త్సముద్భవేత్
వస్త్ర నిష్పీడితో యస్స్యాద్రస స్స్వరస ఉచ్యతే. ౧౦౩౨

తా:— క్రిములు మొదలగు వానిచేదూషితము కానట్టియు పచ్చిదియునగు నోషధిద్రవ్యమును మెత్తగాదంచి గుడ్డలోనుంచి పిండుటవలన స్రవించురసము స్వరస మనబడును.

మూ. కుడవం చూర్ణితం ద్రవ్యం క్షిప్తఞ్చద్విగుణే జలే
అహోరాత్రం స్థితం తస్మాద్భవేద్వా రస ఉత్తమః. ౧౦౩౩

తా:— కుడవ ప్రమాణముగల ఓషధిచూర్ణమును రెండుకుడవముల నీటిలో నొక యహోరాత్రి ముంచి పిమ్మట వడియగట్టుకొనగా నేర్పడినరసము కూడ కొందరి మతమున స్వరసమని చెప్పబడు చున్నది.

మూ. ఆదాయ శుష్కం ద్రవ్యం వా స్వరసానామసమ్భవే
జలేఽష్టగుణితే సాధ్యం పాదశిష్టఞ్చ గృహ్యతే. ౧౦౩౪

తా;— పచ్చివస్తువులు దొరకనియెడల యెండినద్రవ్యమును యెనిమిదిరెట్ల నీటియందువైచినాలవభాగము మిగులునటుల కాచబడిన కషాయమును స్వరసమునకు బదులుగ నుపయోగించుకొనవలయును.

మూ. స్వరసస్య గురుత్వాచ్చ పలమర్ధం ప్రయోజయేత్
నిశోషితం చాగ్నిసిద్ధం పలమాత్రం రసం పిబేత్. ౧౦౩౫

తా:— స్వరసము గురుగుణము గలదగుటవలన అరపలము సేవించవలయును. ఓషధిద్రవ్యమును రేయింబవలును ద్విగుణజలములోనుంచి వడియగట్టి తీసికొనినరసమును, శుష్కద్రవ్యమును యెనిమిరెట్లనీటిలోవైచి కాచి గ్రహించిన రసమును పలప్రమాణము సేవించవలయును.

మూ. మధుశ్వేతా గుడక్షారాన్ జీరకం లవణంతథా
ఘృతం తైలఞ్చ చూర్ణాదీ న్కోలమా త్రాన్నిక్షిపేత్. ౧౦౩౬

తా:— పూర్వోక్త త్రివిధస్వరసములను సేవించునపుడు తేనె, కలకండ, బెల్లము, క్షారములు, జిలకర, లవణము, నెయ్యి, తైలము, ఇతరచూర్ణములు వీనిలో దేని నేని చేర్చి సేవించవలయు నేని కోల ప్రమాణము (అరతులము) ను చేర్చుకొనవలయును.

సయథా:— ఉదాహరణము

మూ. అమృతాయా రసః క్షౌద్రయుక్త స్సర్వప్రమేహజిత్
హరిద్రా చూర్ణయుక్తో వా రసో ధాత్ర్యా స్సమాక్షికః. ౧౦౩౭

తా:—తిప్పతీగె స్వరసమునందు తేనెనుచేర్చి సేవించినను ఉసిరికపండ్లరసము నందుపసుపు, తేనె వీనినిచేర్చి సేవించినను ప్రమేహము నశించును.

పుటపాక కల్పనా

మూ, పుటేన పచ్యతే యస్మాత్ పుటపాక స్తతో మతః
పుటపాకస్య మాత్రేయం లేపస్యాఙ్గార వర్ణతా
లేపం తద్ద్వ్యఙ్గులం స్థూలం కుర్యాద్వ్యఙ్గుష్ఠ మాత్రకమ్. ౧౦౩౮

తా:—ఓషధిద్రవ్యములను నూరి ముద్దజేసి పుటమునందు పక్వము చేయుదురు గనుక నయ్యది పుటపాకమనబడును. పుటపాకమునకు పైనపూయబడినమట్టి మొదలగువానియొక్క రంగుఎఱ్ఱగ నిప్పువలెకనబడినయెడల పుటపాకమునందుంచబడినద్రవ్యము బాగుగ పక్వమైనదని తెలియవలయును పైన పూయబడు మట్టిమొదలగు వానిలేపము రెండంగుళముల మందముగగాని ఒకఅంగుళము మంకముగగాని ఉండునటుల పూయవలయును.

మూ. కాశ్మరీ వట జమ్బ్వాది పత్త్రైర్వేష్టన ముత్తమమ్
పలమాత్రో రసో గ్రాహ్యః కర్షమాత్రం మధు క్షిపేత్
కల్కచూర్ణద్రవాద్యాస్తు దేయా స్స్వరసవద్బుధైః. ౧౦౩౯

తా:—పుటపాకద్రవ్యములను తఱుచుగ ఆకులతో చుట్టుచుందురు. ఇందుకు పెగ్గుమ్మడు, మఱ్ఱి. నేరేడు మొదలగువానియొక్క ఆకులు శ్రేష్ఠములు. పుటపాకము పక్వమైనపిమ్మట పిడిచికొనిన రసము నొకపలమును గ్రహించవలయును. అందు తేనెను చేర్చవలయు నేని కర్షప్రమాణము గ్రహించవలయును. కల్కమును, చూర్ణమును, తేనెతప్ప ఇతర ద్రవ ద్రవ్యములను చేర్చవలయు నేని స్వరసమునందువలె అర్ధకర్షమును చేర్చుకొనవలయును.

సయథా

మూ. తత్కాలా కృష్టకుటజ త్వచం తణ్డుల వారిణా
పిష్టాం చతుష్పలమితాం జమ్బూపల్లవవేష్టితామ్ ౧౦౧౦

మూ. సూత్రబద్ధాఞ్చ గోధూమ పిష్టేన పరివేష్టితామ్
లిప్తాఞ్చ ఘనపఙ్కేన దహేద్గోమయ వహ్నినా. ౧౦౪౧

మూ. అఙ్గారవర్ణా ఞ్చ మృదం దృష్ట్వా వహ్నేస్సముద్ధరేత్
తతోరసం గృహీత్వాచ శీతం క్షౌద్రయుతం పిబేత్
జయేత్సర్వా నతీసారా న్దుస్తరా న్సుచిరోత్థితాన్. ౧౦౪౨

తా:—పచ్చికొడిశపాలపట్టను బియ్యపుకడుగుతోనూరి ముద్దజేసి ఆ ముద్దను నాలుగు పలములు గ్రహించి దానిని లేతనేరేడు ఆకులతో చుట్టి దారముతో కట్టి పైన గోధుమపిండిని దట్టముగ పూసి దానిపైన బంకమట్టినిపూసి గోమయచూర్ణాగ్నితో పుటము వేయవలెను; పైన పూయబడిన మట్టి యెఱ్ఱగ కాలిన పిదప దానిని గ్రహించి మట్టి మొదలగు వానిని తొలగించి ఆముద్దను పిండుకొని రసమును గ్రహించి చల్లారినపిదప అందు తేనెను కలిపి త్రాగవలయును. ఇది చిరకాలము నుండి బాధించుచున్నట్టియు దుస్తరములైనట్టియు అతిసారములను పోగొట్టును.

కల్కః.

మూ. ద్రవ్య మార్ద్రం శిలాపిష్టం శుష్కం వా సజలం భవేత్
ప్రక్షేపావాపకల్కాస్తే తన్మాత్రా కర్ష సమ్మితా. ౧౦౪౩

తా:—పచ్చిగనుండు ద్రవ్యమునైనను శుష్కద్రవ్యమునునీటితోకలిపియైనను రాతిమీద మెత్తగనూరినముద్ద ప్రక్షేపమనియు, ఆవాపమనియు, కల్కమనియు అనబడును. దీనిని కర్షప్రమాణము సేవించవలయును.

మూ. కల్కే మధు ఘృతం తైలం దేయం ద్విగుణమాత్రయా
సితాం గుడం సమం దద్యా ద్ద్రవా దేయా శ్చతుర్గుణాః ౧౦౪౪

తా:—పూర్వోక్త కల్కమునందు తేనె, నెయ్యి, నూనె వీనిలో దేనినైనను చేర్చవలసియున్నయెడల కల్కమునకంటె ద్విగుణముగ జేర్చుకొనవలయును. చక్కెరను బెల్లమును కల్కమునకు సమానముగ చేర్చుకొనవలయును. ఇతర ద్రవపదార్థములను చేర్చుకొనవలయునేని కల్కమునకు నాలుగింతలు చేర్చుకొనవలయును.

వర్ధమాన పిప్పలీ

మూ. త్రివృద్ధ్యా పఞ్చవృద్ధ్యా వా సప్తవృద్ధ్యాఽథవా కణాః
పిబేత్పిష్ట్వా దశదినం తాస్తథైవాపకర్షయేత్ ౧౦౪౫
ఏవంవింశద్దినం సిద్ధం పిప్పలీవర్ధమానకమ్
అనేన పాణ్డు వాతాస్ర కాస శ్వాసారుచిజ్వరాః
ఉదరార్శః క్షయశ్లేష్మవాతా నశ్యన్త్యు రోగ్రహాః. ౧౦౪౬

తా:—ప్రతిదినము మూడేసి పిప్పళ్లను గాని, అయిదేసి పిప్పళ్లనుగాని, ఏడేసి పిప్పళ్ళను గాని వృద్ధిచేయుచు ఆపిప్పళ్ళ కల్కమును పాలు మొదలగు ద్రవపదార్థములతో కలిపి సేవించవలయును. ఇట్లు పది దినములవరకు సేవించి మరల ప్రతిదినము మూడు, అయిదు, యేడు పిప్పళ్ళను తగ్గించుచు పదిదినములు సేవించ వలయును; ప్రథమదినమున మూడుపిప్పళ్ళ కల్కమును సేవించిన యెడల మరునాడు ఆరుపిప్పళ్ళకల్కమును మూడవ దినము తొమ్మిది పిప్పళ్ళకల్కమును ఈప్రకారము దిన

మనకు మూడుపిప్పళ్ళను వృద్ధిచేయుచు సేవించినయెడల పదియవనాటికి ముప్పది పిప్పళ్లు అగును. మరల పదునొకండవదినమున ముప్పదిపిప్పళ్ళు, పండ్రెండవదినమున ఇరువదియేడుపిప్పళ్ళు, పదమూడవ దినమున ఇరువదినాలుగు పిప్పళ్ళు, ఈప్రకారము దినమునకు మూడు పిప్పళ్లు వంతున తగ్గించుచున్నయెడల ఇరువదియవదినమున మూడుపిప్పళ్ళు అగును. ప్రారంభించునపుడు దేశ కాల దేహ బలముల ననుసరించి మూడుపిప్పళ్ళతోగాని అయిదు పిప్పళ్లతోగాని యేడుపిప్పళ్లతో గాని ప్రారంభించవచ్చును. మూడుపిప్పళ్ళతో ప్రారంభించిన యెడల దినమునకు మూడుపిప్పళ్ళను, ఐదింటితో ప్రారంభించిన యెడల దినమునను ఐదుపిప్పళ్ళను, ఏడింటితో ప్రారంభించినయెడల దినమునకు ఏడుపిప్పళ్ళను వృద్ధిజేయుచు పైజెప్పినప్రకారము సేవించి, మరల నదేవిధమున తగ్గించుచు పదిదినములు సేవించ వలయును, ఈప్రకారము ఇరువది దినములు సేవించవలయును. దీనినే వర్ధమానపిప్పలి యందురు. దీనిని సేవించుటవలన పాండువు, వాతరక్తము, కాస, శ్వాస, అరుచి, జ్వరము, ఉదరము, అర్శస్సు, క్షయ, కఫము, వాతము, ఉరోగ్రహము ఈరోగములు నశించును.

క్వాథః

మూ. పానీయం షోడశగుణం క్షుణ్ణే ద్రవ్యపలే క్షిపేత్
మృత్పాత్రే క్వాథయేద్గ్రాహ్య మష్టమాంశావశేషితమ్. ౧౦౪౭

తజ్జలం పాయయేద్ధీమాన్కోష్ణం మృద్వగ్ని సాధితమ్
శృతః క్వాథః కషాయశ్చ నిర్యూహ స్స నిగద్యతే. ౧౦౪౮

తా:—ఒకపలము ద్రవ్యమును మట్టికుండలోనునిచి పదునారు పలములనీళ్ళుపోసి యెనిమిదవపాలు మిగులునటుల కాచవలయును. ఈప్రకారము కాచబడినజలమును నులివెచ్చగనుండునపుడు బుద్ధిమంతుడగు వైద్యుడు రోగికి యిప్పించవలయును; ఈజలము శృతమనియు, క్వాథమనియు, కషాయమనియు, నిర్యూహమనియు చెప్పబడుచున్నది.

మూ. ఆహార రసపాకే చ సఞ్జాతే ద్విపలోన్మితమ్
వృద్ధవైద్యోపదేశేన పిబేత్క్వాథం సుపాచితమ్. ౧౦౪౯

తా:—భుజించిన యాహారము బాగుగ జీర్ణమైనపిమ్మట వృద్ధవైద్యుల యుపదేశానుసారము రెండుపలముల కషాయమును త్రాగవలయును.

మూ. క్వాథ్యద్రవ్యపలే వారి ద్విరష్ట గుణమిష్యతే
చతుర్భాగావశేషన్తు గ్రాహ్యం పలచతుష్టయమ్
దీప్తానలం మహాకాయం పాయయేదఞ్జలిం జలమ్. ౧౦౪౯-౨

తా:—ఒకపలము క్వాథ్యద్రవ్యమునందు పదునారు పలముల నీళ్ళుబోసి నాలవపాలు మిగులునటుల కాచబడినకషాయమును శరీరబలము, అగ్నిదీప్తియు గలరోగికి పానముచేయించవలయును,

మూ. అన్యేత్వర్థం పరిత్యజ్య ప్రిసృతన్తు చికిత్సకాః
క్వాథత్యాగ మనిచ్ఛన్త స్త్వష్టభాగావశేషితమ్. ౧౦౪౯-బి

తా:—కొందఱు వైద్యులు సగముకషాయమును త్యజించి మిగిలిన సగమును అనగా రెండు పలముల కషాయమును త్రాగవలయునని వచించిరి.

కొందఱు వైద్యులు కషాయమును పరిత్యజించుటకు యిష్టములేక కషాయమును కాచునప్పుడే అష్టభాగావశేషముగ కాచుకొనినచో రెండు పలముల కషాయమే మిగులును కాబట్టి ఎనిదవ పాలు మిగులునటుల కాచుకొని సేవించుట యుక్తమని వచించిరి.

మూ. క్వాథే క్షిపే త్సితామంశై శ్చతుర్థాష్టమషోడశైః
పిత్తవాత కఫాతఙ్కే విపరీతం మధుస్మృతమ్. ౧౦౫౦

తా:—పైకషాయమునందు చక్కెరను కలుపవలయునేని పిత్తరోగమునందు కషాయములో నాల్గవపాలును, వాతరోగమునందు యెనిమిదవపాలును, కఫరోగమునందు పదునారవపాలును కలుపవలయును. తేనెను చేర్చవలయునేని పిత్తరోగమునందు కషాయములో పదునారవపాలును వాతరోగమునందు యెనిమిదవపాలును, కఫరోగమునందు నాల్గవపాలును చేర్చుకొనవలయును.

మూ. జీరకం గుగ్గులుం క్షారం లవణాని శిలాజతు
హింగు త్రికటుకం చైవ క్వాథే శాణమితం క్షిపేత్. ౧౦౫౧

తా:—కషాయమునందు జిలకర, గుగ్గులు, ఉత్తరేణు మొదలగు వానిక్షారములు, లవణములు శిలాజతు, ఇంగువ, త్రికటుకములు వీనిలో దేనినేని చేర్చుకొనవలయునేని శాణపరిమాణము చేర్చుకొనవలయును.

మూ. క్షీరం ఘృతం తైల మూత్రే చాన్య ద్ద్రవ్యం తథాక్షిపేత్
కల్క చూర్ణాదికం క్వాథే నిక్షిపేత్కర్షసమ్మితమ్. ౧౦౫౨

తా:—పాలు, నెయ్యి, తైలము, మూత్రము, ఇతర ద్రవ్యములయొక్క కల్కము, చూర్ణము మొదలగు వానిని కషాయమునందు చేర్చుకొనవలయునేని కర్షప్రమాణము గ్రహించవలయును.

మూ. గుడూచీ ధాన్యకారిష్ట రక్తచన్దన పద్మకైః
గుడూచ్యాదిరయంక్వాథః సర్వజ్వరహరస్స్మృతః ౧౦౫౩

తా:—తిప్పతీగె, ధనియాలు, వేపచెక్క, పద్మకొష్ఠము, రక్తచందనము వీనన్నిటిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి ఒకపలము చూర్ణములో పదునారు పలముల నీళ్లుపోసి యెనిమిదవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి నులివెచ్చగనుండునపుడు సేవించిన యెడల సమస్త జ్వరములు నశించును.

హిమకల్పనా

మూ. క్షుణ్ణద్రవ్యపలం సమ్యక్షడ్భిర్నీరపలైః ప్లుతమ్

నిశోషితం హిమ స్స స్స్యా త్తథాశీతకషాయకః
తన్మానం ఫాణ్టవ ద్జ్ఞేయంసర్వత్రైవైష నిశ్చయః. ౧౦౫౪

తా:—పలప్రమాణముగల ద్రవ్యమును నొక మట్టికుండయందుంచి అందారుపలముల నీటిని బోసి రాత్రియంతయు నానబెట్టి తెల్లవారి వడియగట్టినయెడల నయ్యది హిమమనియు శీతకషాయ మనియు చెప్పబడును. దీనిని ఫాణ్టమునుబోలె రెండుపలములు సేవించవలయును.

మూ. ఆమ్రం జమ్బ్వాశ్చ కకుభం చూర్ణీకృత్య జలే క్షిపేత్
హిమంతస్యపిబేత్ప్రాతస్సక్షౌద్రం రక్తపిత్తజిత్. ౧౦౫౫

తా:—మామిడిపట్ట, నేరేడుపట్ట, మద్దిపట్ట వీనిని చూర్ణించి పైనచెప్పబడిన ప్రకారము హిమమును సిద్ధముచేసి అందు తేనెనుచేర్చి ప్రాతఃకాలమున సేవించిన యెడల రక్తపిత్తము నశించును.

ఫాణ్టకల్పనా

మూ. క్షుణ్ణద్రవ్యపలే సమ్యగ్జలముష్ణం వినిక్షిపేత్
మృత్పాత్రే కుడవోన్మానం తతస్తు స్రావయేత్పటాత్. ౧౦౫౬

సస్స్యాచ్చూర్ణద్రవః ఫాణ్ట స్తన్మానం ద్విపలోన్మితమ్
మధుశ్వేతాగుడాదీం శ్చక్వాథవత్తత్ర నిక్షిపేత్. ౧౦౬౭

తా:—ఒకపల ప్రమాణముగల ద్రవ్యమును చక్కగాదంచి కుండలోనుంచి అందు నాలుగుపలములు బాగుగ కాచిన నీటినిపోసి వడియగట్టినచో నయ్యది చూర్ణమునుండి స్రవించినందున చూర్ణద్రవమనియు, ఫాంటమనియు చెప్పబడును. దీనిని రెండుపలములప్రమాణము సేవించవలయును. దీనియందు తేనె, చక్కెర, బెల్లము మొదలగువానిని చేర్చవలయునేని క్వాథమునందువలె చేర్చుకొనవలయును.

మూ. మధూక పుష్పం మధుకం చన్దనం *సాటరూపకమ్
మృణాలం కమలం లోధ్రం గమ్భారీం నాగకేసరమ్॥ ౧౦౫౮

త్రిఫలా సారిబా ద్రాక్షా లాజా నోష్ణ జలే క్షిపేత్
సితామధుయుతః పేయః ఫాణ్టోవాసౌ హిమోఽథవా. ౧౦౫౯

వాతపిత్తజ్వరం దాహం తృష్ణామూర్ఛాఽరతిభ్రమాన్
రక్తపిత్తం మదం హన్యా న్నాత్రకార్యా విచారణా. ౧౦౬౦

తా:—ఇప్పపూలు, అతిమధురము, రక్తచందనము, అడ్డసరము, తామరతూండ్లు, తామర

---

*1. :— సపరూపకమ్.

పూలు, లొద్దుగపట్ట, పెగ్గుమ్మడు, నాగకేసరములు, త్రిఫలములు, సుగంధిపాల, ద్రాక్ష, పేలాలు వీనినన్నింటిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఒకపలము చూర్ణములో నాలుగు పలములు వేడి నీటినిబోసి వడియగట్టి చల్లారినపిదప చక్కెర, తేనె వీనినిచేర్చి పానము చేయువలయును, లేక పైద్రవ్యములను పూర్వోక్త ప్రకారము హిమముగనైనను చేసికొని సేవించనగును.

పైప్రకారము సిద్ధము చేయబడిన ఫాణ్డముగాని హిమముగాని వాతపిత్తజ్వరము, తాపము, దప్పి, మూర్ఛ, అరతి, భ్రమ, రక్తపిత్తము, మదము ఈరోగములను నిస్సంశయముగ బోగొట్టును.

చూర్ణ కల్పనా

మూ. అత్యన్తశుష్కం యద్ద్రవ్యం సుపిష్టం వస్త్రగాలితమ్
తత్స్యాచ్చూర్ణం రజః క్షోద స్తన్మాత్రా కర్షసమ్మితా. ౧౦౬౧

తా:—మిక్కిలి యెండిన ద్రవ్యమును చక్కగదంచి చూర్ణించి వస్త్రగాలితము చేసినచో నయ్యది చూర్ణమనియు, రజమనియు, క్షోదమనియు చెప్పబడును. దీనిని కర్షప్రమాణము సేవించవలయును.

మూ. చూర్ణే గుడ స్సమో దేయ శ్శర్కరా ద్విగుణా భవేత్
చూర్ణేషు భర్జితం హిజ్గు జీరకం చేతికేచన. ౧౦౬౨

తా:—చూర్ణమునందు బెల్లమును కలుపవలయునేని సమానముగను, చక్కెరను కలుపవలయునేని ద్విగుణముగను చేర్చుకొనవలయును, చూర్ణమునందు ఇంగువ, జిలకర వీనిని చేర్చవలసిన యెడల వేయించి చేర్చుకొనవలయునని కొందరు వృద్ధవైద్యులు వచించిరి.

వటక కల్పనా

మూ. వటకా అథకథ్యన్తే తన్నామ గుటికా వటీ
మోదకో వటికా పిణ్డీ గుడో వర్తి స్తథోచ్యతే. ౧౦౬౩
లేహవత్సాధ్యతే వహ్నౌ గుడో వా శర్కరాఽథవా
గుగ్గులుర్వాక్షిపే త్తత్ర చూర్ణంతన్నిర్మితా వటీ. ౧౦౬౪
కుర్యాదవహ్నిసిద్ధేన క్వచిద్గుగ్గులునా వటీమ్
ద్రవేణ మధునా వాపి గుటికాం కారయే ద్బుధః. ౧౦౬౫

తా:—గుటిక, వటి, మోదకము, వటిక, పిండి, గుడము, వర్తి ఇవన్నియు వటకములకు పర్యాయపదములు.

బెల్లమునైనను, చక్కెరనైనను, గుగ్గులునైనను, ముందుగ పాకముబట్టి దానిలో నౌషధద్రవ్య చూర్ణమునుపోసి లేహమును బోలెపక్వముజేసి గుటికలను జేయవలయును. కొన్ని సమయములయందు గుగ్గులను పాకము బట్టకయే ఔషధచూర్ణమును కలిపి తేనె, నెయ్యి మొదలగు ద్రవపదార్థములతో చేర్చి మర్దించి వటికలను చేయుటయు సంప్రదాయముగ నున్నది.

మూ. సితా చతుర్గుణా దేయా వటీషు ద్విగుణో గుడః
సర్వచూర్ణ సమః కార్యో గుగ్గులు ర్మధు తత్సమమ్. ౧౦౬౬

తా:—చక్కెరతో గుటికలను చేయునెడల ఔషధ చూర్ణమునకంటె నాలుగింతలు చక్కెరను చేర్చుకొనవలయును. బెల్లముతో చేయునెడల చూర్ణమునకంటె రెండింతలు బెల్లమును చేర్చవలయును. గుగ్గులుతోనైనను తేనెతోనైనను గుటికలను చేయునెడల చూర్ణమునకు సమానముగ గుగ్గిలమునుగాని తేనెనుగాని చేర్చుకొనవలయును.

మూ. ద్రవశ్చ ద్విగుణం దేయం మోదకేషు భిషగ్వరైః
కర్షప్రమాణాంతన్మాత్రాం బలందృష్ట్వా ప్రయోజయేత్. ౧౦౬౭

తా:—నీళ్లు పాలు మొదలగు యితర ద్రవపదార్థములతో పటకములను చేయు నెడల ఆ ద్రవపదార్థములను చూర్ణమునకంటె ద్విగుణముగ చేర్చవలయును. పటకములను కర్షప్రమాణముగనైనను, దేశ, కాల, రోగి, రోగబలముల ననుసరించియైనను ప్రయోగించవలయును.

మూ. కర్షశ్చూర్ణస్య కల్కస్య గుటికానాఞ్చ సర్వశః
ద్రవ శ్శుక్త్యాఽవలేఢవ్యః పాతవ్యశ్చ చతుర్ద్రవః ౧౦౬౭-౧

తా:—చూర్ణము, కల్కము, గుటికలు, వీనిని సేవించునెడ కర్షప్రమాణము సేవించవలయును. పై చూర్ణాదులను తేనె మొదలగు పదార్థములతో కలిపి లేహ్యమువలెజేసి సేవించవలయునేని తేనె మొదలగు ద్రవపదార్థములు రెండు కర్షములుండవలయును; ద్రవములతో కలిపిసేవించవలయునేని ఆద్రవములు పలప్రమాణముండవలయును. అనగా చూర్ణమునకు నాలుగింత లుండవలయును.

అవలేహాః

మూ. క్వాథాదేర్యత్పునఃపాకా ద్ఘనత్వం *సా రస క్రియా
సోఽవలేహశ్చ లేహశ్చ తన్మాత్రాస్యాత్పలోన్మితా. ౧౦౬౮

తా:—క్వాథము మొదలగు వానిని మరల చిక్కని పాగువలె నగువరకు కాచినచో నయ్యది రసక్రియయనియు, అవలేహమనియు, లేహమనియు చెప్పబడును; దీనిని పలప్రమాణము, సేవించవలయును.

మూ. సితా చతుర్గుణా కార్యా చూర్ణాచ్చ ద్విగుణో గుడః
ద్రవం చతుర్గుణం దద్యాదితి సర్వత్ర నిశ్చయః. ౧౦౬౯

తా:—అవలేహమును చేయునపుడు చక్కెరను చేర్చవలయునేని చూర్ణమునకు నాలుగింతలును, బెల్లమును చేర్చుపక్షమున చూర్ణమునకు రెండింతలును, నీరు పాలు మొదలగు ద్రవపదార్థములను చూర్ణమునకు నాలుగింతలును చేర్చుకొనవలయును.

---

* పా:—సరసశ్చయత్

మూ. దుగ్ధ మిక్షురసో యూషః పఞ్చమూలకషాయకః
వాసాక్వాథో యథాయోగ్య మనుపానం ప్రశస్యతే. ౧౦౨౦

తా:—అవలేహమును సేవించునపుడు ఆయారోగము ననుసరించి పాలు, చెఱకురసము పెసలు మొదలగు వానికట్టు (యూషములు) పంచమూలకషాయము, అడ్డసరపుకషాయము వీనిలో, దేని నేని నొకదానిని అనుపానముగా నుపయోగించుకొనవలయును.

స్నేహపాకవిధిః

మూ. ఆదౌ సఞ్చారయే త్క్వాథం దుగ్ధం కల్కం తతః క్రమాత్
తతో ఽన్యత్సురభిద్రవ్య మేష స్నేహవిధిః క్రమాత్. ౧౦౨౧
— ఇతి మాలతీముకురాత్.

తా:—తైలములను కాచునప్పుడు మొదట స్వరసము క్వాథము మొదలగు ద్రవపదార్థములను, తరువాత పాలను, పిమ్మట కల్కమును, పిమ్మట సుగంధ ద్రవ్యములను చేర్చి కాచవలయును, ఇది తైలపాకక్రమము.

తైలమూర్ఛావిధిః

మూ. తైలంకృత్వా కటాహే దృఢతరవిమలే మన్దమన్దానలే తత్
పక్వం నిష్ఫేన భావం గతమిహహి యదా శైత్యభావం సమేత్య
మఞ్జిష్ఠా రాత్రి లోధ్రై ర్జలధర నలదై స్సామలై స్సాక్ష పథ్యైః
సూచీపుష్పాఙ్ఘ్రినీరై రుపహితమథితై స్తైలగన్ధం జహాతి. ౧౦౨౨

తా:—తైలమును దృఢమైనదియు నిర్మలమైనదియునగు కటాహమునందుబోసి మందాగ్నిచే నురుగుబోవువరకుకాచి చల్లారినపిమ్మట మంజిష్ఠ, పసుపు, లొద్దుగ, తుంగగడ్డలు, జటామాంసి, ఉసిరిక, తాడి, ఉశిరిక, వీనిపలుపు, మొగలివేరు, కురువేరు వీనికల్కమును తైలమునందుచేర్చి మూర్ఛనుగావించిన తైలమునందలి స్వాభావికమైన గంధము నశించును.

మూ. తైలస్యాంను కలాంశకేన వికసాగ్రాహ్యాతు మూర్ఛా విధౌ
యేచాన్యే త్రిఫలా పయోద రజనీహ్రీబేర లోధ్రాన్వితాః
సూచీపుష్ప వటావరోహ నలికా స్తస్యాథపాదాంశకాః
పాచ్యాస్తైలజ గన్ధదోషహృతయే కల్కీకృతా స్తద్విదైః. ౧౦౨౩

తా:—తైలము ఒకభాగము, మంజిష్ఠ తైలములో పదునారవభాగము, కరకకాయవలుపు, తాడికాయవలుపు, ఉసిరికవరుగు, తుంగగిడ్డలు, పసుపు, కురువేరు, లొద్దుగ, మొగలిపూలు, మట్టియూడలు, నళికయను గంధద్రవ్యము ఇవిఅన్నియు చేరి తైలములో నాలవపాలుగను గ్రహించి కల్కము

చేసి తైలమునందుచేర్చి మృద్వగ్నిచే కాచినయెడల తైలము మూర్ఛితమగును. తైలమునందలి స్వాభావికమైన గంధము నశించును.

ఇచ్చట సంప్రదాయము పైన చెప్పబడిన ప్రకారము తైలమును ముందుగ నురుగువచ్చినిలుచువరకు కాచి పొయిమీదనుండిదించి వెచ్చగనుండునపుడే మంజిష్ఠాది ద్రవ్యములను సూక్ష్మచూర్ణముగా జేసి నీటితోనూరి కల్కము చేసికొనియుంచిన ముద్దను తైలమునందు కొంచెము కొంచెము వేయుచు కలియబెట్టవలయును, పిమ్మటనూనెకు సమముగ నీటినిచేర్చి ఏడుదినములుంచి ఎఱ్ఱగను, పల్చగను, గంధరహితముగను నుండి పైకితేలిన తైలమును గ్రహించవలయును. దీనినిమరల జలాంశము హరించువరకు యెండలో నుంచవలయును.

మఱికొందరి మతమున తైలములో చేర్చిననీరు మూడుభాగములు యిగిరిపోవువరకు మరల తైలమునుకాచి యేడుదినములుంచి పూర్వోక్తప్రకారము పైకితేలిన తైలమును గ్రహించుటయు నాచారముగలదు.

మూ. అమ్ర జమ్బూ కపిత్థానాం బీజ పూరక బిల్వయోః
శోధనం తిల తైలస్య పల్లవానాం తు పఞ్చకమ్. ౧౦౭౪

తా:—తిలతైలమునకు శోధనము లేక విశేషమూర్ఛనము జేయవలయునేని మామిడి, నేరేడు వెలగ, మాతులుంగము, మారేడు వీనిఇగుళ్లను ఉపయోగించవలయును.

మూ. కల్కా చ్చతుర్గుణ స్స్నేహః స్నేహాత్క్వాథ శ్చతుర్గుణః
క్వాథ్యా చ్చతుర్గుణం వారి క్వాథః క్వాథ్య సమో మతః. ౧౦౭౫

తా:—తైలయోగములయందు కల్కముల పరిమాణమును కంఠోక్తిగ చెప్పనియెడల స్నేహద్రవ్యమును కల్కమునకంటె నాలుగింతలుగను, స్నేహద్రవ్యమునకంటె కషాయమును నాల్గింతలుగను గ్రహించి తైలము మాత్రము మిగులునటుల కాచవలయును.

కేవల క్వాథముతోనే తైలమును కాచవలయునేని కషాయ ద్రవ్యమునకంటె నాలుగింతలు నీటిని చేర్చి నాలవ భాగము మిగులునటుల కషాయమునుకాచి ఆకషాయమును తైలముతోచేర్చి కాచవలయును. కషాయము కషాయద్రవ్యముతో సమాన పరిమాణము గలదిగ నుండవలయును.

మూ. మృదా చతుర్గుణం దేయం కఠినేఽష్టగుణం జలమ్
కఠినాత్కఠినే ద్రవ్యే వారి షోడశ భాగికమ్. ౧౦౭౬.

తా:—మృదు ద్రవ్యములయందు ద్రవ్యమునకంటె నాలుగింతలు జలమును చేర్చి కషాయమును కాచవలయును. కఠిన ద్రవ్యములయందు ద్రవ్యమునకంటె యెనిమిదింతలు నీటిని చేర్చుకొనవలయును. అత్యంతకఠిన ద్రవ్యములయందు ద్రవ్యములకంటె పదునారింతలు నీటిని చేర్చి కషాయము కాచవలయును.

మూ. కర్షాదితః పలం యావ ద్వారి షోడశకం క్షిపేత్

తదూర్ధ్వం కుడవం యావత్క్షిపే దష్టగుణం జలమ్
ప్రస్థాదితః క్షిపేన్నీరం ఖారీ యావచ్చతుర్గుణమ్. ౧౦౭౭

తా:—కర్ష ప్రమాణము మొదలుకొని పలప్రమాణమువరకు కషాయ ద్రవ్యమునకంటె పదునారు రెట్లుగను, పలము మొదలుకొని కుడవ ప్రమాణమువరకు యెనిమిది రెట్లుగను జలమునుచేర్చి కషాయమును కాచవలయును.

ప్రస్థము మొదలుకొని ఖారివరకు కషాయ ద్రవ్యమునకంటె నాలుగింతలు జలమునుచేర్చి కషాయమును కాచవలయును.

మూ. శబ్దహీనోఽగ్ని నిక్షిప్తః స్నేహ స్సిద్ధో భవే త్తదా
యదా ఫేనోద్గమ స్తైలే ఫేనశాన్తి శ్చ సర్పిషి
వర్ణగన్ధరసోత్పత్తిః స్నేహసిద్ధి స్తదా భవేత్. ౧౦౭౮

తా:—తైలమును నిప్పుమీద వైచిన చిటచిటమను శబ్దము లేనిచో తైలము పక్వమైనదని తెలియవలయును. తైలము పక్వమైనయెడల నురుగు కట్టుటయు, ఘృతము పక్వమైనయెడల నురుగుఅణి పోవుటయు, మంచివర్ణము, పరిమళము, రుచి అను నీ లక్షణములును గలుగును.

మూ. అకల్కద్రవ్య యోగ్యానాం కఠినానాం విచారతః
క్వాథో విధీయ తేఽన్యేషాం కల్కఏవ భిషజ్మతః. ౧౦౭౯

తా:—యోగమునందలి కల్కద్రవ్యములలో కల్కముగ చేయుటకు వీలుపడని అత్యంత కఠినద్రవ్యములను కషాయముగ చేసియు, ఇతర ద్రవ్యములను కల్కముగనే చేసియు ఉపయోగించుట వృద్ధవైద్య సంప్రదాయముగ నున్నది.

మూ. ఈషత్పిష్టో భవే త్కల్కః క్వాథోఽగ్నిక్వథితో మతః
స్నేహపాక స్త్రిధాప్రోక్తో మృదు ర్మధ్యో ఖర స్తథా. ౧౦౮౦
ఈష త్సరసకల్కస్తు స్నేహపాకో మృదు ర్భవేత్
మధ్యపాకస్యసిద్ధిశ్చ కల్కే నీరస కోమలే. ౧౦౮౧
ఈష త్కఠిన కల్కశ్చ స్నేహపాకో భవే త్ఖరః
తదూర్ధ్వం దగ్ధపాకస్స్యా ద్దాహకృ న్నిష్ప్రయోజకః. ౧౦౮౨
ఆమపాకశ్చ నిర్వీర్యో వహ్నిమాన్ద్యకరో గురుః
నస్యార్థం స్యాన్మృదుః పాకో మధ్యమ స్సర్వకర్మసు. ౧౦౮౩
అభ్యఙ్గార్థం ఖరః ప్రోక్తో యుంజ్యాదేవం యథోచితమ్
ఘృతతైలగుడాదీంశ్చ సాధయే న్నైకవాసరే
ప్రకుర్వన్త్యుషితా శ్చైతే విశేషా ద్గుణసఞ్చయమ్. ౧౦౮౪

తా:—ఔషధద్రవ్యమును జలముతో నూరిచేసిన ముద్ద కల్కమనబడును. ఔషధద్రవ్యము నందు పరిభాషాను సారముగ జలమునుపోసి కాచినచో నయ్యది క్వాథమనబడును. మృదుపాకమనియు, మధ్యమ పాకమనియు, ఖరపాకమనియు స్నేహపాకము మూడువిధములు.

కల్కమునందు కొంచెముగ జలాంశమున్నచో మృదుపాకమనియు, కల్కమును వత్తివలె చేసి చేతితో తాకిచూచిన మృదువుగను, జలాంశ రహితముగనున్నచో మధ్యమపాకమనియు, కల్కము కఠినముగ నున్నచో ఖరపాకమనియు నెఱుంగ వలయును. ఖరపాకమునకంటె ముదిరినచో దగ్ధపాకమనబడును. అట్టితైలము తాపమును కలిగించునదిగను, నిరుపయోగముగను ఉండును.

ఆమపాకము (లేపాకము) నిర్వీర్యముగను అగ్నిమాంద్యమును కలిగించునదిగను, గురుత్వము చేయునదిగను ఉండును.

నస్యకర్మయందు మృదుపాకమును, సర్వకర్మలయందును మధ్యపాకమును, అభ్యంగమునందు ఖరపాకమును యథోచితముగ నుపయోగించుకొనవలయును.

ఘృతము తైలము గుడము మొదలగువానిని ఒకదినముననే సిద్ధముచేయరాదు, ఘృతతైలాదులు కషాయాదులయందు ఊరినచో విశేషగుణముగలవి యగును.

మూ. తైలంసంస్థాప్యపాత్రే విధివ దథపచే ద్వ్యాసరా దగ్నిమానాత్
క్వాథై ర్దుగ్ధైశ్చ కల్కై స్తదను సురభిభి శ్శోధనీయై ర్విశుద్ధైః
కస్తూరీ చన్దన గ్లౌ జల జలద సతీ రక్తపాటీర కుష్ఠ
త్వఙ్మంజిష్ఠా తురుష్కాగరునఖరదలైఃపీతకజ్కోలముఖ్యైః. ౧౦౮౫

తా:—తైలమును పాత్రయందుబోసి మూడుదినములు క్రమముగ క్వాథములు, పాలు, కల్కద్రవ్యములు వీనినిచేర్చి పక్వము చేయుచు పాకావసానమున కస్తూరి, చందనము, పచ్చకప్పూరము, కురువేరు, తుంగగడ్డలు, కచోరములు, రక్తచందనము, చెంగల్వకోష్టు, లవంగపట్ట, మంజిష్ఠ తురుష్కమను గంధద్రవ్యము, అగరు, నఖముచిప్పలు, లవంగపత్రి లేక పచ్చాకు, కుంకుమపూవు, తక్కోలములు మొదలగు సుగంధద్రవ్యములను జేర్చుకొనవలయును.

మూ. ఉత్తమస్య పలంమాత్రా త్రిభిరక్షైశ్చ మధ్యమా
జఘన్యస్య పలార్ధేన స్నేహక్వాథౌషధేషు చ. ౧౦౮౫-ఎ

తా:—తైలము మొదలగు స్నేహపదార్ధములు, క్వాథములు వీనిని సేవించునెడల ఒకపలము ఉత్తమమాత్రయనియు, ముక్కాలుపలము అనగా మూడుకర్షములు మధ్యమమాత్రయనియు, అరపలము అధమమాత్రయనియు నెఱుంగవలయును.

మూ. మాత్రా మధు ఘృతాదీనాం క్వాథే స్నేహేషు చూర్ణవత్
ద్విచత్వారింశతా మాషై రష్టాదశక బద్ధకైః
పలం ద్వాదశబద్ధం స్యా ద్గుఞ్జాషట్క సమన్వితమ్. ౧౦౮౫-బి

తా:—కషాయములయందును, స్నేహపదార్థములయందును తేనె, నెయ్యి మొదలగువానిని కలిపి సేవించవలయునేని కర్షప్రమాణముగ చేర్చుకొనవలయును.

మూ. క్వాథస్య కల్కస్య రసస్య యామమ్
మాస త్రియఞ్చాఞ్జన చూర్ణ వీర్యమ్
షణ్మాసవీర్యంగుడలేహమో శ్చ
సంవత్సరం తైల ఘృతస్య వీర్యమ్. ౧౦౮ ౫-౬

తా:—క్వాథములు, కల్కములు. స్వరసములు ఇవి ఒకజాముగడచిన పిమ్మటను, అంజనములు, చూర్ణములు ఇవిమూడు మాసములుగడచిన పిమ్మటను, గుటికలు. లేహములు ఇవి ఆరుమాసములకు పిమ్మటను, తైలములు, ఘృతములు యివిసంవత్సర కాలమునకు పైనను నిర్వీర్యములగును. కాని "ఫురాణా స్యుర్గుణైర్యుక్తా ఆసవాధాతవోరసాః" అను ప్రమాణమునను సరించి ఆసవములు, అరిష్టములు, స్వర్ణాదిధాతు భస్మములుమొదలగునవియు యెంతప్రాతవియైన అంత వీర్యవంతములుగ నుండును.

లాక్షారసవిధిః

మూ. దశాంశం లోధ్ర మాదాయ తద్దశాంశేఞ్చ సర్జికామ్
కిఞ్చిచ్చబదరీపత్రం వారి షోడశధా స్మృతమ్
వస్త్రపూతో రసోగ్రాహ్యః లాక్షాయాః పాదశేషితః. ౧౦౮ ౬

వా:—లక్కకు పదియవభాగము లొద్దుగచెక్క, లొద్దుగచెక్కలో పదియవభాగము సర్జక్షారము, కొంచెము రేగాకు, లక్కకంటె పదునారింతలునీళ్లు వీనినన్నిటి నొకటిగ చేర్చి నాలవభాగము మిగులునటుల కాచి వడియగట్టిన రసము లాక్షారస మనబడును.

ఆసవారిష్టాదయః

మూ. ద్రవేషు చిరకాలస్థం ద్రవ్యం యత్సంధితం భవేత్
ఆసవారిష్టభేదైస్త త్ప్రోచ్యతే భేషజోచితమ్. ౧౦౮ ౭

తా:—ఔషధద్రవ్యములను ద్రవద్రవ్యములయందుచేర్చి సంధి బంధనముచేసి చిరకాల ముంచినయెడల నయ్యవి ఆసవములనియు, అరిష్టములనియు చెప్పబడును. వీనిని ఔషధములుగా నుపయోగించదగును.

మూ. యదపక్వౌషధాంబుభ్యాం సిద్ధం మద్యం స ఆసవః
అరిష్టః క్వాథసిద్ధ స్స్యా త్తయో ర్మానం పలోన్మితమ్. ౧౧ ౮

తా:—ఓషధులను కాచబడని జలము మొదలగు ద్రవములందుచేర్చి సంధి బంధనముచేసి సిద్ధముచేయబడిన మద్యము ఆసవమనబడును. కషాయమునుగాచి అందు ఓషధులనుచేర్చి సంధి బంధనమొ

నర్చి సిద్ధము చేయబడినచో నయ్యది అరిష్టమనబడును, ఇట్టి ఆసవారిష్టములను పలప్రమాణము సేవింప వలయును.

మూ. అనుక్తమానారిష్టేషు ద్రవద్రోణె గుడాత్తులామ్
క్షౌద్రం క్షిపేద్గుడాదర్ధం ప్రక్షేపం దశమాంశకమ్. ౧౦౨౯

తా:—ఆసవారిష్టములయందు ద్రవ్యములయొక్క పరిమాణమును చెప్పనియెడల ద్రోణపరిమితిగల ద్రవపదార్థమునందు నూరుపలముల బెల్లమును, బెల్లములో సగము తేనెను, బెల్లమునకు పదియవ అంశము ప్రక్షేప ద్రవ్యమును చేర్చి సంధిబంధనము చేయవలయును.

మూ. జ్ఞేయ శ్శీతరస శ్శీధు రపక్వమధురద్రవైః
సిద్ధః పక్వరస శ్శీధు స్సంపక్వమధురద్రవైః. ౧౦౩౦

తా:—అపక్వములైన మధురరసములనుండి సిద్ధముచేయబడిన నయ్యది శీతరసశీధువనబడును. పక్వములైన మధురద్రవపదార్థములచేసిద్ధమైన మద్యము పక్వరసశీధువనబడును.

మూ. పరిపక్వాన్న సన్ధాన సముత్పన్నాం సురాం జగుః
సురామణ్డః ప్రసన్నాస్యా స్తతః కాదమ్బరీ ఘనా. ౧౦౩౧

తదధో జగలో జ్ఞేయో మేదకో జగలా ద్ఘనః
పక్వోఽసౌ హృతసారస్స్యా త్సురాబీజఞ్చ కిణ్వకమ్. ౧౦౩౨

తా:—పక్వమైన అన్నమునుండి తీయబడిన మద్యమునకు సురయనిపేరు. సురపైనుండు తేటకు ప్రసన్నయనిపేరు. అందు కొంచెము చిక్కగనుండునది కాదంబరియనియు, కాదంబరికి అధోభాగమున నుండునది జగలమనియు, జగలమునకంటె గట్టిగనుండునది మేదకమనియు జెప్పబడును. మేదకమును పక్వముజేసి సారమును గ్రహించినపిమ్మట నిలిచియుండు పిప్పికి సురాబీజమనియు కిణ్వకమనియు పేరు.

మూ. యత్తాల ఖర్జూర రసై స్సన్ధితం సాహి వారుణీ. ౧౦౩౩

తా:—తాటిచెట్లు ఖర్జూరపుచెట్లు మొదలగువాని రసముల (కల్లు) నుంచి సిద్ధముచేయబడిన మద్యము వారుణి యనబడును.

మూ. కన్దమూల ఫలాదీని సస్నేహ లవణాని చ
యత్ర ద్రవేఽభిషూయన్తే తత్సూక్త మభిధీయతే. ౧౦౩౪

వినష్ట మమ్లతాం యాతం మధువా మధురద్రవః
వినష్ట స్సన్ధితో యస్తు తచ్చుక్ర మభిధీయతే. ౧౦౩౫

గుడామ్బునా సతైలేన కన్ద శాక ఫలై స్తథా
సాధితం చామ్లతాం యాతం గుడసూక్తం ప్రచక్షతే
ఏవ మేవేక్షుసూక్తంస్యా న్మృద్వీకా సమ్భవం తథా. ౧౦౩౬

తా:— గడ్డలు, వేళ్ళు, పండ్లు, స్నేహపదార్థములు, లవణములు మున్నగువానిని మద్యమునందు చేర్చి సంధానముచేసిన సూక్తమనబడును.

చెడి పులుసెక్కిన తేనెను గాని, చెఱకురసము మున్నగు మధురద్రవ్యములను గాని కుండలోఁ బోసి సంధిబంధనముగావించి సిద్ధముచేయబడిన నది శుక్తమనియు, చుక్రమనియు చెప్పబడును.

బెల్లము, నీళ్ళు, తైలము, కందములు, శాకములు, పండ్లు వీనినన్నింటిని ఒక పాత్రలోవైచి సంధిబంధనము గావించి కొంతకాలముంచిన నయ్యది పులుపెక్కును దానిని గుడసూక్తమందురు. ఇటులనేచెఱకుపాలను ద్రాక్షారసమునుగూడ శూక్తముజేయవచ్చును.

మూ. తుషామ్బు సన్ధితం జ్ఞేయ మామై ర్విదలితై ర్యవైః
యవై స్సుని స్తుషైః పక్వై స్సౌవీరం సన్ధితం భవేత్. ౧౯౭

కుల్మాషధాన్య మణ్డాది సన్ధితం కాఞ్జికం విదుః
సణ్డాకీ సన్ధితా జ్ఞేయా మూలకై స్సర్షపాదిభిః. ౧౯౮

తా:— పచ్చియవలను నలియగొట్టి అందు నీళ్లుబోసి సంధిబంధనము గావించి యొకటి రెండు దినములుంచిన నయ్యది తుషామ్బువనబడును. యవలపై పొట్టుతీసి నీళ్లుపోసి ఉడికించి ఒక కుండయందుంచి సంధిబంధనము గావించి ఒకటి రెండు దినములుంచిన నయ్యది సౌవీరమనబడును.

కుల్మాషము (అర్ధపక్వములైన గోధూమాది ధాన్యము)లను కుండయందుంచి నీటినిపోసి సంధిబంధనముగావించి నాలుగైదుదినములుంచిన నయ్యది కాంజిక మనబడును. ముల్లంగియందు నీళ్ళుబోసి తెల్లావాలు, ఇంగువ, జిలకర్ర శుంఠి, పసుపు, సైంధవలవణము మొదలగువాని చూర్ణమును కలిపి పాత్రపైన మూతనిడి సంధిబంధనముగావించి మూడుదినములు గాని నాలుగుదినములుగాని ఉంచిన నయ్యది సండాకి యనబడును.

ధాత్వాదీనాం లక్షణ శోధన మారణ గుణాః

మూ. స్వర్ణం తారార తామ్రాణి నాగ వఙ్గా చ తీక్ష్ణకమ్
ధాతవ స్సప్త విజ్ఞేయా అష్టమః క్వాపి పారదః. ౧౯౯

స్వర్ణం తారశ్చ తామ్రశ్చ వఙ్గో నాగ స్తు పఞ్చమః
రీతికాచ తథా ఘోషో లోహం చేత్యష్టధాతవః. ౨౦౦

తా:— స్వర్ణము, వెండి, ఇత్తడి, రాగి, నాగము, వంగము, తీక్ష్ణలోహము నను నీయేడును ధాతువులనబడును. కొందరు పాదరసమును కూడచేర్చి ధాతువులెనిమిదియని వచించెదరు. కొందరు స్వర్ణము, రజతము, తామ్రము, వంగము, నాగము, ఇత్తడి, కంచు, లోహము నను నీయెనిమిదింటిని అష్టధాతువులని వచించెదరు.

ఈధాతూపధాతు విభాగమును భావమిశ్రామలీక్రిందివిధముగ వివరించిరి.

ధాతవః

మూ. స్వర్ణం రూప్యఞ్చ తామ్రఞ్చ రఙ్గం జశద మేవచ
సీసం లోహఞ్చ సప్తైతే ధాతవో గిరి సమ్భవాః. భా. ప్ర.

తా:— స్వర్ణము, రజతము, తామ్రము, వంగము, యశదము, సీసము, లోహము ననుయేడును ధాతువులనబడును.

ఉపధాతవః

మూ. సప్తోపధాతవః స్వర్ణమాక్షికం తారమాక్షికం
తుత్థం కాంస్యఞ్చ రీతి శ్చ సిందూర శ్చ శిలాజతు.

తా:— స్వర్ణమాక్షికము తారమాక్షికము, మైలుతుత్థము, కంచు, ఇత్తడి, సిందూరము, శిలాజతు అనునీయేడును ఉపధాతువులనబడును.

భావమిశ్రాదులచే ఉపధాతువులందు పేర్కొనబడిన రీతి (ఇత్తడి), కాంస్యము (కంచు) లను ఈ గ్రంథకర్త ధాతువులందు చేర్చెను. భావమిశ్రాదులచే ధాతువులందు పేర్కొనబడిన జసదమును ధాతువులందు చేర్చక విడిచి స్వర్ణము, రజతము, తామ్రము, వంగము, నాగము, ఇత్తడి, కంచు, లోహము అను నీయెనిమిదియుచేరి అష్టధాతువులని మతాంతరముగ నుడివెను. మరియు స్వర్ణము, రజతము, ఇత్తడి, తామ్రము, నాగము, వంగము, లోహము అను నీయేడును సప్తధాతువులనియు, పారదమునుజేర్చి కొందఱు అష్టధాతువులనియెదరనియు వచించెను. భావమిశ్రుని మతమునను సరించి ధాతూపధాతు విభాగమును గ్రహించుట యుక్తముగ తోచుచున్నది.

సర్వధాతు శోధనప్రకారః

మూ. తైలే తక్రే గవాం మూత్రే కాంజికే చ కులుత్థకే
సప్తధా తప్తనిర్వాపా త్సప్తలోహం విశుధ్యతి. ౧౧౦౧

తా:— స్వర్ణాది ధాతువులను కొలిమిలో కాల్చి తైలము, మజ్జిగ, గోమూత్రము, కాంజికము, ఉలవల కషాయము వీనిలో ఒక్కొక్కదానియందు యేడేసి పర్యాయములు ముంచిన శుద్ధియగును.

సర్వధాతు సామాన్యమారణమ్

మూ. శిలార్కదుగ్ధగన్ధకై ర్యుతా శ్చ సప్త ధాతవః
పుటై శ్చ ద్వాదశైః పరం వ్రజన్తి భస్మతాం సదా. ౧౧౦౨

తా:— మనశ్శిల, జిల్లేడుపాలు, గంధకము వీనితోకలపి పండ్రెండు పుటములు వేసిన యెడల సప్తధాతువులును భస్మములగును.

స్వర్ణమ్

మూ. దాహే రక్తం సితం ఛేదే నికషే కుఙ్కుమ ప్రభమ్
తార శుల్బోజ్ఝితం స్నిగ్ధం మృదు హేమ గురూత్తమమ్. ౧౧౦౩

శ్వేతాఙ్గం కఠినం రూక్షం విపర్ణం సమలందలమ్
దాహే ఛేదే సితం శ్వేతం కషే లఘు చ తత్త్యజేత్. ౧౧౦౪

తా:—ఉత్తమమైవ స్వర్ణము కాల్చినపుడెఱ్ఱగను. తెగగొట్టినపుడు పసుపుకలసిన తెలుపు వర్ణముగను ఒఱుపురాతిమీద గీచినపుడు కుంకుమవర్ణముగను, రజత తామ్రాంశములు లేనిదిగను, స్నిగ్ధముగను, మృదువుగను. బరువుగను ఉండును.

తెల్లగను, కఠినముగను, గరుకుగను, వర్ణ హీనముగను, మలయుక్తముగను, పొరలు పొరలుగను, కాల్చినను, తెగగొట్టినను, ఒఱుపు మాచినను తెల్లగను, తేలికగను నుండు స్వర్ణమును ఔషధయోగములయందు చేర్చరాదు.

శోధనమ్

మూ. సువర్ణముత్తమం వహ్నౌ విద్రుతం నిక్షిపేత్త్రిశః
కాఞ్చనారద్రవే శుద్ధం కాఞ్చనం జాయతే భృశమ్. ౧౧౦౫

తా:—ఉత్తమమైనస్వర్ణమును అగ్నిమీదనుంచి కరగించి దేవకాంచనపు పట్టకషాయమునందు మూడుమారులుబోసిన శుద్ధమగును.

మారణమ్

మూ. కాఞ్చనే గలితే నాగం షోడశాంశేన నిక్షిపేత్
చూర్ణయిత్వా తథామ్లేన ఘృష్ట్వా కృత్వాచ గోలకమ్. ౧౧౦౬
గోలకేన సమం గన్ధం దత్త్వా చైవాధరోత్తరమ్
శరావ సమ్పుటే ధృత్వా: పుటేద్వింశద్వనోత్పలైః
ఏవం సప్తపుటైర్హేమ నిరుత్థం భస్మ జాయతే. ౧౧౦౭

తా:—శుద్ధస్వర్ణమును కరగించి సువర్ణములో పదునారవపాలు శుద్ధసీసమును వైచి రెంటిని చూర్ణించి పిమ్మట అమ్లవర్గములో ని యేవస్తువుయొక్క రసమునైనను పోసి చక్కగ మర్దించి గోళకము చేయవలయును; పిదప ఆగోళకమునకు సమభాగముగ గంధకమును గ్రహించి సగముగంధకము నొక మూకిటిలో పఱచి దానిపై సువర్ణగోళకమునుంచి దానిపైన తక్కినసగము గంధకమును పఱచి పైన మఱియొక మూకుడుమూసి సంధిబంధముగావించి ఇరువది యెరుపిడకలతో పుటము వేయవలయును. ఈప్రకారము యేడు పుటములువేసినచో సువర్ణము నిరుత్థముగ భస్మమగును.

మూ. స్వర్ణ పత్ర సమం నాగభస్మ నిమ్బూవిలేపితమ్
త్రివారం వైగజపుటే సువర్ణం భస్మతాం వ్రజేత్. ౧౧౦౮

తా:—బంగారు రేకులకు సమభాగముగ సీసభస్మమును గ్రహించి నిమ్మకాయరసముతో చక్కగ మర్దించి బంగారు రేకులకుపైన లేపము చేసి గజపుటము పెట్టినయెడల సువర్ణము భస్మమగును. ఈవిధముగ మూడుపుటములు వేయవలయును.

(అన్యచ్చ)

మూ. పారావత మలై ర్లేప్యా న్యథవా కుక్కుటోద్భవైః
హేమ పత్రాణి లేప్యాని ప్రదద్యా దుత్తరోత్తరమ్. ౧౧౦౯

గన్ధచూర్ణం సమం కృత్వా శరావ యుత సమ్పుటే
ప్రదద్యా త్కుక్కుట పుటం పఞ్చభి ర్గోమయోత్పలైః. ౧౧౧౦

ఏవం నవపుటం దద్యా ద్దశమఞ్చ మహాపుటమ్
త్రింశద్వనోత్పలై ర్దేయం జాయతే హేమ భస్మతు. ౧౧౧౧

తా:—బంగారు రేకులకు పావురము మలమునుగాని కోడిమలమునుగాని లేపముచేసి బంగారు రేకులకు సమభాగముగ గంధకమును గ్రహించి ఒకశరావములో సగము గంధకమును బఱచి దానిపై బంగారు రేకులనుంచి ఆపైన తక్కినగంధకమును పఱచి పైన మఱియొక శరావమును బోర్లించి సంధిబంధముగావించి అయిదు యేరుదు పిడకలతో కుక్కుటపుటము వేయవలయును. ఈప్రకారము తొమ్మిది పుటములు వేసినపిమ్మట ముప్పది పిడకలతో మహాపుటము వేయవలయును. ఇట్లు చేసినచో సువర్ణము భస్మమగును.

మూ. కుఠేరికాయా స్స్వరసేన సమ్యక్
స్వర్ణాదికానా ఞ్చ భవేచ్చ భస్మ
వాన్త్యాదిదోషం నకరోతితత్తు
వన్యోపలాభి ర్గజసంజ్ఞకంపుటమ్. ౧౧౧౧-౨

తా:—స్వర్ణాది ధాతువులను నల్లగగ్గర స్వరసముతో చక్కగ మర్దించి యేరుపిడకలతో గజపుటమిడినయెడల భస్మములగును. ఈభస్మములు వాంతి, భ్రాంతి మొదలగు దోషములను కలిగించవు.

గుణాః

మూ. స్వర్ణం శీతం పవిత్రం క్షయ వమి కసన శ్వాస మేహాస్రపిత్త
క్షైణ్యా క్ష్వేడ క్షతాస్ర ప్రదరగద హారం స్వాదు తిక్తం కషాయమ్

వృష్యం మేధాగ్ని కాన్తిప్రద మధుర సరం కార్శ్యహారి త్రిదోషో-
న్మాదాపస్మార శూల జ్వరజయి వపుషో బృంహణం నేత్రపథ్యమ్.
౧౧౧౨

తా:—స్వర్ణభస్మము శీతవీర్యముగను, పవిత్రమైనదిగను, క్షయ, వాంతి, దగ్గు, ఉబ్బసము, మేహము, రక్తపిత్తము, క్షీణత్వము, విషదోషము, ఉరఃక్షతము. రక్తప్రదరము వీనిని హరించునదిగను, మధుర తిక్త కషాయ రసములుకలదిగను, వృష్యముగను, ధారణాశక్తిని జఠరాగ్నిని శరీరమునకు కాంతిని ఒసంగునదిగను, మధురముగను, సరగుణముగలదిగను, కృశత్వము, త్రిదోషప్రకోపము, పిచ్చి, అపస్మారము, శూల, జ్వరము వీనిని పోగొట్టునదిగను, దేహపుష్టికరముగను, నేత్రములకు హితకరముగను ఉండును.

మూ. ఏత ద్భస్మ సువర్ణజం మధుఘృతోపేతం ద్విగుంజోన్మితమ్
లీఢం హన్తి నృణాం క్షయాగ్నిసదనం శ్వాసఞ్చ కాసారుచీ
ఓజో ధాతు వివర్ధనం బలకరం పాణ్డ్వామయ ధ్వంసనమ్
పథ్యం సర్వవిషాపహం గరహారం దుష్టగ్రహణ్యాది హృత్ ౧౧౧౩

తా:—రెండు గురిగింజలయెత్తు స్వర్ణభస్మమును తేనె నెయ్యి వీనిఅనుపానముతో సేవించిన యెడల క్షయ, అగ్నిమాంద్యము, ఉబ్బసము, దగ్గు, అరోచకము అనునివి నశించును. మఱియు ఓజస్సు, సప్తధాతువులు బలము ఇవి వృద్ధియగును. పాండురోగము, సమస్త విషదోషములు, గరదోషము, గ్రహణీదోషము మొదలగు వికారములు ఇవియునశించును.

అశుద్ధాపక్వస్వర్ణభస్మదోషాః

మూ॥ బలఞ్చ వీర్యం హరతే నరాణామ్
రోగ వ్రజా న్పోషయతీహ కాయే
అసౌఖ్య కార్యేవ సదైవ హేమా
పక్వం సదోషం మరణం కరోతి. ౧౧౧౪

తా:—దోషయుక్తమును అపక్వమునునగు స్వర్ణభస్మము మానవులయొక్క బలవీర్యములను హరించునదిగను, శరీరమునందలి రోగములను పెంపొందించునదిగను, ఎల్లప్పుడు దుఃఖప్రదమైనదిగను, మరణమును కలిగించునదిగను ఉండును.

శుద్ధస్వర్ణదలగుణాః

మూ. శుద్ధం స్వర్ణదలం సమస్తవిషహృ చ్ఛూలామ్లపిత్తాపహమ్
హృద్యం పుష్టికరం క్షయవ్రణ హారం కాయాగ్నిమాన్ద్యం జయేత్

హిక్కానాహహారం పరం కఫహారం నృణాం హితం సర్వదా
తత్తద్రోగహరానుపాన సహితం సర్వామయ ధ్వంసనమ్. ౧౧౫

తా:—బంగారువరఖు (పలుచని రేకు) సమస్తవిషములను, శూలను, అమ్లపిత్తమును పోగొట్టునదిగను, హృదయమునకు మేలుచేయునదిగను, పుష్టికరముగను, క్షయా, వ్రణములు, అగ్నిమాంద్యము, ఎక్కిళ్ళు, ఆనాహము, కఫము వీనిని హరించునదిగను, సర్వకాలములయందును హితకరముగను, అనుపానవిశేషములచే సర్వరోగములను హరించునదిగను నుండును.

రౌప్యమ్

మూ. గురు స్నిగ్ధం మృదు శ్వేతం దాహే ఛేదే చ యత్క్షమమ్
వర్ణాగ్ర్యం చన్ద్రవత్స్వచ్ఛం తార మత్రి గుణాన్వితమ్. ౧౧౬

తా—బరువుగను, నునుపుగను, మృదువుగను, తెల్లగను, కాల్చినను తెగగొట్టినను వన్నెతగ్గిపోకుండునదిగను, తళతళలాడుచుండునదిగను, చంద్రునివలె స్వచ్ఛమైనదిగను నుండు వెండి గుణయుక్తముగ నుండును.

మూ. కృత్రిమం కఠినం రూక్షం రక్త పీత దలం లఘు
దాహ ఛేద *ఘనై ర్నష్టం రూప్యే దోషా దశ స్మృతాః. ౧౧౭

తా:—కృత్రిమత్వము (కల్పితము), కఠినత్వము, గరుకుగనుండుట, ఎఱుపు పసిమి రంగులు గలిగియుండుట, పొరలు పొరలుగ నుండుగ, తేలికగనుండుట, కాల్చినను తెగగొట్టినను కరగిపోసినను తరుగుపోవుట అనునీపది దోషములు రజతము నందుండునని చెప్పబడినవి.

శోధనమ్

మూ. పత్రీకృతన్తు రజతం సంతప్తం జాతవేదసి
నిర్వాపితే మగస్త్యస్య రసే వారత్రియం శుచి. ౧౧౮

తా:—వెండిని రేకులుగజేసి అగ్నియందు కాల్చి అవిశాకురసమునందు ముంచవలయును. ఇటుల మూడుపర్యాయములు చేసినయెడల వెండిశుద్ధమగును.

మారణమ్

మూ. తారపత్రాణి సూక్ష్మాణి కృత్వా తత్తుల్యయోః పృథక్
సూత గన్ధకయో స్తుల్య తాలయోః ఖల్వ సంస్థయోః. ౧౧౯

---

*పా:—ద్రవైః.

మూ. కల్కం కృత్వా కుమార్యద్భి స్తేన తాని ప్రలేపయేత్
శరావ సమ్పుటే రుద్ధం త్రింశ ద్వనోత్పలైః పుటేత్
ఏవం రజత మాప్నోతి మృతిం వారద్వయేనవై. ౧౧_౨౦

తా:—మిక్కిలి పలచగ సాగగొట్టబడిన వెండిరేకులకు రసము, గంధకము, తాళకము వీని నన్నింటిని సమభాగములుగ గ్రహించి ఖల్వమునందుంచి కలబందరసముతో నూరి కల్కముచేసి, ఈ కల్కమును వెండిరేకులకుపైన దట్టముగపట్టించి శరావ సంపుటమున నునిచి సంధిబంధనముచేసి ముప్పది ఏరుపిడకలతో పుటము వేయవలయును. ఇట్లురెండు పుటములు వేసినయెడల రజతము భస్మమగును.

(అన్యచ్చ)

మూ. విధాయ పిష్టం సూతేన రజతస్యాథ మేలయేత్
తాలగన్ధం సమం పశ్చా న్మర్దయే న్నిమ్బుక ద్రవైః
ద్విత్రైః పుటై ర్భవే ద్భస్మ యోజ్య మేత ద్రసాదిషు. ౧౧_౨౧

తా:—పాదరసమును వెండిని సమభాగములుగ గ్రహించి చక్కగ మర్దించి పిష్టమునుజేసి కొనవలయును; పిమ్మట గంధకమును తాళకమును ప్రత్యేకముగ వెండికి సమముగజేర్చి వీనినన్నింటిని నిమ్మకాయరసముతో మర్దించి శరావ సంపుటమున నునిచి పుటమువేయ వలయును, ఇట్లురెండు మూడు పుటములు వేసినయెడల వెండి నిర్జీవితముగ భస్మమగును. దీనిని రసౌషధములయందు చేర్చుకొన దగును.

(అన్యచ్చ)

మూ. మాక్షికం దరద నిమ్బుజ ప్లుతమ్
సూక్ష్మ రౌప్య దల సఞ్చయం పుటేత్
ద్విత్రివార మథ భస్మతాం వ్రజే
త్పాతకౌఘఇవ శఙ్కర స్మృతేః. ౧౧_౨౨

తా,—స్వర్ణమాక్షికభస్మము, ఇంగిలీకము వీనిని నిమ్మకాయ రసముతో మర్దించి వెండి రేకులకుపైన దట్టముగ పట్టించి రెండుమూడు పుటములిడిన రజతము భస్మమగును.

రౌప్య భస్మగుణాః

మూ. తారం శీతకషాయ మమ్ల మధురం దోషత్రయచ్ఛేదనమ్
స్నిగ్ధం దీపన మక్షి కుక్షి గదజి ద్దాహం విషార్తిం హరేత్
మేదోచ్ఛేది మదాత్యయాత్యయకరం కాన్త్యాయు రారోగ్యకృ
ద్వృక్ష్మాపస్మృతి శూల పాణ్డు పలిత ప్లీహజ్వరఘ్నం పరమ్. ౧౧_౨౩

తా:—రజతభస్మము శీతవీర్యముగను, వగరుగను, పుల్లగను, మధురముగను, త్రిదోషహరముగను, స్నిగ్ధముగను, అగ్నిదీప్తి కరముగను, నేత్రరోగములు, ఉదరరోగములు, తాపము, విషదోషము, మేదోద్దోషము, మదాత్యయము వీనినిహరించునదిగను, కాంతి, ఆయుస్సు, ఆరోగ్యము వీనినికలిగించునదిగను, క్షయ, అపస్మారము, శూల, పాండురోగము, అకాలపలితము, ప్లీహోదరము, జ్వరము వీనిని పోగొట్టునదిగను, సరగుణము గలదిగను ఉండును.

మూ. అశుద్ధం రజతం కుర్యా త్పాణ్డు కణ్డూ గలగ్రహాన్
విబన్ధం వీర్యనాశఞ్చ బలహానిం శిరోరుజమ్. ౧౧-౨౪

తా:—అశుద్ధ రజతభస్మమును సేవించినయెడల పాండువు, దురద, గలగ్రహము, మలబంధము, వీర్యనాశము, దౌర్బల్యము, శిరశ్శూల అను నీవ్యాధులు జనించును.

తామ్రమ్

మూ. నవిషం విష మిత్యాహు స్తామ్రన్తు విష ముచ్యతే
ఏకోదోషో విషే తామ్రే త్వష్టౌ దోషాః ప్రకీర్తితాః. ౧౧-౨౫
భ్రమో మూర్ఛా విదాహశ్చ స్వేద క్లేదన వాన్తయః
అరుచి శ్చిత్తసన్తాప ఏతేదోషా విషోపమాః
తస్మా త్సంశోధయే త్తామ్రం తద్దోషవినివృత్తయే. ౧౧-౨౬

తా:—విషము విషముకాదనియు తామ్రమే విషమనియు చెప్పెదరు. ఏలయనగా విషమునందు ఒక విషదోషమేగలదు, తామ్రమునందు భ్రమ, మూర్ఛ, విదాహము, స్వేదము, క్లేదము, వాంతి, అరుచి, చిత్తసంతాపము నను విషతుల్యములైన యెనిమిదిదోషములు గలవు, కాబట్టి పైదోషములు పోవుటకొఱకు తామ్రమును శుద్ధిజేయవలయును.

శోధనమ్

మూ. వజ్రీ దుగ్ధై స్సలవణై స్తామ్ర పత్రం విలేపయేత్
అగ్నౌ సన్తాప్య నిర్గుణ్డీరసై స్సంసేచయే త్త్రిశః
స్నుహ్యర్కక్షీరసేకై ర్వా శుల్బశుద్ధిః ప్రజాయతే. ౧౧-౨౭

తా:—సైంధవ లవణమును బొంతజెముడు పాలతోనూరి రాగిరేకులకుపూసి అగ్నియందు కాచి వావిలియాకు రసములో చల్లార్చవలయును; ఇట్లుముమ్మారుచేసిన తామ్రము శుద్ధమగును లేక పైవిధముననే తామ్రమునుకాచి బొంతజెముడు పాలలోగాని జిల్లేడు పాలలోగాని చల్లార్చినను శుద్ధియగును.

(అన్యచ్చ)

మూ. గోమూత్రేణ పచేద్యామం తామ్రపత్రం దృఢాగ్నినా
సామ్లక్షారేణ సంశుద్ధం తామ్రం ప్రాప్నోతి సర్వథా. ౧౧-౨౮

తా:—గోమూత్రమునందు అమ్లమును క్షారమును కలిపి అందు రాగిరేకులను వైచి ఒక జాము వండినచో సర్వదోషములు నశించి శుద్ధి యగును.

మారణమ్

మూ- చూర్ణం శుద్ధస్య తామ్రస్య సమసూతం విమర్దయేత్
ఖల్వే జమ్బీర నీరేణ తయోస్తుల్యన్తు గన్ధకమ్
దినం గజపుటే పాచ్యం తామ్రం భస్మ ప్రజాయతే. ౧౧౨౯

తా:—శుద్ధిచేసిన తామ్రపత్రములను చిన్నచిన్న తునకలుగ కత్తిరించి దానికి సమముగ పాదరసమును, తామ్రపాదరసములకు రెంటికి సమముగ గంధకమును జేర్చి కజ్జలిచేసి పై తామ్రపత్రముల నందు చేర్చి నిమ్మపండ్లరసముతో చక్కగ మర్దించి గజపుటమువైచిన తామ్రము భస్మమగును.

మూ. తిలపర్ణీ రసైస్తామ్ర పత్రాణి పరి లేపయేత్
శుభ్రవర్ణం భవేత్క్షిప్రం నాత్ర కార్యా విచారణా. ౧౧౩౦

తా:—బొడ్డుపావిలాకురసమును తామ్రపత్రములకు లేపము చేసి గజపుటమిడిన తామ్రము తెల్లని భస్మమగును.

త్రపుతామ్రమ్

మూ. శుద్ధ తామ్రస్య పత్రాణి శుక్తిద్వయ మితాని చ
త్రపుశుక్తి మితం తేన వేష్టయిత్వాథ తాని తు. ౧౧౩౧
యామం పచేద్ఘటీయన్త్రే యదా త్రపు మయం తదా
తత్స్వాఙ్గశీతం నిష్కాస్య భక్షయేద్వల్ల సమ్మితమ్. ౧౧౩౨

శృఙ్గబేర యవక్షార శోషణైస్తన్నిహన్తి చ
కఫా మయారుచి ప్లీహ్న త్రపు తామ్రమిదం క్షణాత్. ౧౧౩౩

తా:—శుద్ధిచేసిన రాగిరేకులు రెండుభాగములు, శుద్ధవంగము ఒకభాగము. వంగమును పలచగ సాగగొట్టి దానితో రాగిరేకులను చుట్టి ఘటీయంత్రమున నుంచి ఒకజాముసేపు వండినయెడల తామ్రవంగములు రెండును కలిసి భస్మరూపమునొందును. స్వాంగ శీతలమైనపిమ్మట దానిని గ్రహించి వల్లప్రమాణము భస్మమును శుంఠి, యవక్షారము, పిప్పళ్ళు వీనియనుపానముతో సేవించిన కఫరోగము, అరోచకము, ప్లీహోదరము అను వీనిని క్షణకాలములోపల హరించును. ఈ యౌషధమును చేయునపుడు తామ్రపత్రములకు బదులుగ రాగి అర్ధణాలను కాలణాలను శుద్ధిజేసి ఉపయోగించుటయు. లవణ సంపుటియందునిచి పుటమువేయుటయు కూడ సంప్రదాయముగనున్నది.

సోమనాథ తామ్రమ్

మూ. శుల్బతుల్యేన సూతేన బలినా తత్సమేన చ
తదర్ధాంశేన తాలేన శిలయా చ తదర్ధయా. ౧౧౩౪
విధాయ కజ్జలీం శ్లక్ష్ణాం సూక్ష్మ కజ్జల సన్నిభామ్
కజ్జల్యా తామ్ర పత్రాణి పర్యాయేణ విలేపయేత్. ౧౧౩౫
యన్త్రాధ్యాయ వినిర్దిష్ట వాలుకా యన్త్రగం పచేత్
ప్రపచే ద్యుగయామన్తు స్వాఙ్గశీతం సముద్ధరేత్. ౧౧౩౬
తత్తద్రోగహరానుపాన సహితం తామ్రం ద్వివల్లోన్మితమ్
తల్లీఢం పరిణామశూల ముదరం శూలఞ్చ పాణ్డు జ్వరమ్
గుల్మప్లీహ క్షయాగ్నిసాద సదనం శ్వాసఞ్చ కాసం తథా
దుష్టాఞ్చ గ్రహణీం హరే ద్ధ్రువమిదం తత్సోమనాథాభిధమ్. ౧౧౩౭

తా:—శుద్ధిచేసిన రాగిరేకులు ఒకభాగము, రసము ఒకభాగము, గంధకము ఒకభాగము తాలకము అర్ధభాగము, మనశ్శిల నాల్గవభాగము ఇటుల గ్రహించి ముందుగ రసగంధకములను కజ్జలి, చేసి పిమ్మట తాళకమును మనశ్శిలను కలిపి నూరి ఒకశరావమునందు సగము చూర్ణమును బరచి తానిపై శుద్ధతామ్ర పత్రములనుపెట్టి మిగిలినచూర్ణమును తామ్రపత్రముల పైనపరచి సంధిబంధనమొనర్చి వాలుకాయంత్రమునందు రెండుయామములువండి స్వాంగశీతలమైనపిమ్మట అందలిభస్మమును గ్రహించవలయును, ఇట్లు సిద్ధముచేయబడిన తామ్రభస్మమును రెండువల్లములయెత్తు ఆయారోగోచితములైన అనుపానములతో సేవించినయెడల పరిణామశూల, ఉదరరోగములు, శూల, పాండువు, జ్వరము, గుల్మము, ప్లీహము, క్షయ, అగ్నిమాంద్యము, కార్శ్యము, శ్వాస, కాస, గ్రహణి మొదలగురోగములు నిస్సంశయముగ నశించును. దీనిని సోమనాథ తామ్రమందురు.

(అన్యచ్చ-యోగరత్నసముచ్చయే పాఠాన్తరమ్.)

మూ. నేపాళం సమరుద్ర బీజ మసుర స్తుల్య స్తయో స్తాలక
స్తస్యార్ధో ఽర్ధశిలాం విధాయ విధినా శ్లక్ష్ణాం పరాం కజ్జలీమ్
లిప్త్వా తామ్ర దలాన్యధోర్ధ్వ మనయా భాణ్డే పచే ద్యామకమ్
యన్త్రాధ్యాయ సముక్త శాస్త్రవిధినా తత్స్వాఙ్గశీతం
హరేత్. ౧౧౩౮

తా:—శుద్ధతామ్రము ఒకభాగము, రసము ఒకభాగము, గంధకము రెండుభాగములు తాళకము ఒకభాగము, మనశ్శిల అర్ధభాగము వీనిలో ముందుగ రసగంధకములను కజ్జలిచేసి తాళకమును మనశ్శిలను కలిపి నూరి శరావమునందు సగము చూర్ణమును పరచి పైన తామ్రపత్రములనునిచి

గోరవమార్గమును రాగిరేకుల పైన పరచి సంధిబంధనముచేసి వాలుకాయంత్రమునందు రెండుయామములువండి చల్లారినపిమ్మట భస్మమును గ్రహించవలయును.

తామ్రగుణాః

మూ. తామ్రం శీతం నిహన్యాద్ర్వణ కృమి జఠరానాహ సంప్లీహ పాణ్డు
శ్వాస శ్లేష్మాస్ర వాత క్షయ పవన గదం శూలయుగ్మంచ గుల్మమ్
కుష్ఠాన్యష్టాదశాపి స్మర బల రుచికృద్రక్తమేదోమ్ల పిత్త
చ్ఛేది ప్రోక్తం త్వశుద్ధం కృమి ముదరగదాధ్మాన కుష్ఠాని
కుర్యాత్. ౧౧౩౯

తా:—శుద్ధమైన తామ్రభస్మము శీతవీర్యముగను, వ్రణములు, క్రిములు, ఉదరము, ఆనాహము, ప్లీహరోగము, పాండువు, శ్వాసరోగము, కఫరోగము, వాతరక్తము, క్షయ, వాతవ్యాధి. పరిణామశూల, శూల, గుల్మము, అష్టాదశ కుష్ఠరోగములు రక్తదోషము, మేదస్సు, అమ్లపిత్తము వీనిని పోగొట్టునదిగను, కామము, బలము, రుచి వీనిని కల్గించునదిగను నుండును. అశుద్ధతామ్రభస్మము క్రిమిరోగము, ఉదరరోగములు, ఆనాహము, కుష్ఠరోగము మొదలగు నానావిధములైన వ్యాధులను కలిగించును.

వఙ్గమ్

మూ. ఖురకం మిశ్రక ఇచ్చేతి ద్వివిధం వఙ్గ ముచ్యతే
ఖురం తత్ర గుణైః శ్రేష్ఠం మిశ్రకం న హితంమతమ్. ౧౧౪౦

తా:—ఖురకమనియు, మిశ్రకమనియు వంగము (తగరము) రెండువిధములు; అందు ఖురకము గుణాధికమగుటచే శ్రేష్ఠమైనదిగనుండును. మిశ్రకము గుణహీనమైనందున అహితమైనదిగ నుండును.

మూ ధవలం మృదులం స్నిగ్ధం ద్రుతద్రావం సగౌరవమ్
నిశ్శబ్దం ఖురవఙ్గం స్యాన్మిశ్రకం శ్యామ శుభ్రకమ్. ౧౧౪౧

తా:—ఖురవంగము తెల్లగను, మృదువుగను, స్నిగ్ధముగను, శీఘ్రముగ కరగునదిగను, బరువుగను, శబ్దరహితముగను ఉండును. మిశ్రవంగము నలుపుతో గలసిన తెలుపురంగు గలదిగ నుండును.

వఙ్గ శోధనమ్

మూ ద్రావయిత్వా నిశాయుక్తే క్షిప్తం నిర్గుణ్డికా రసే.
విశుధ్యతి త్రివారేణ ఖురవఙ్గం నసంశయః. ౧౧౪౨

తా:—ఖురవంగమును శరావములోనుంచి పొయిమీద బెట్టి కరగించి పసుపుచూర్ణమును కలిపి యుంచిన వావిలాకురసములో మెల్లగ బోయవలయును, ఇటుల ముమ్మారుచేసిన ఖురవంగము నిస్సంశయముగ శుద్ధమగును.

ఇటుల యేడు పర్యాయములు చేయుట సంప్రదాయముగ నున్నది.

వఙ్గ మారణమ్

మూ. శాణమాత్రం భవేద్వఙ్గం భుజఙ్గో రక్తికామితః
ఖర్పరే గలితం సర్వం లోహదర్వ్యా విఘర్షయేత్. ౧౧౪౩
ప్రహరాజ్జాయతే భస్మ భిన్నకజ్జల సన్నిభమ్
శుక్లతాం యాతి తద్భస్మ తీవ్ర ఖర్పర వహ్నినా. ౧౧౪౪

తా:—వంగము ఒకశాణము నాగము ఒకగురిగింజయెత్తు ఈరెంటిని లోహపాత్రయందుంచి కరగించి ఇనుపగరిటెతో నొకయామము రుద్దుచు నుండినయెడల కాటుకవలె నల్లనిభస్మమగును. ఆభస్మమును మరల తీవ్రాగ్నిచే పక్వముచేయుచు పైవిధముగ ఇనుపగరిటెతో రుద్దుచుండిన యెడల తెల్లని భస్మమగును.

(అన్యచ్చ)

మూ. పలాశ ద్రవయుక్తేన వఙ్గపత్రాణి లేపయేత్ ౧౧౪౫
తాలేన పుటితం భస్మ త్రివారం జాయతే ధ్రువమ్.

తా:—వంగపత్రములకు సమభాగము తాళకమును గ్రహించి మోదుగచెక్కరసముతో తాళకమును మెత్తగ నూరి వంగపత్రముల (తగరపు రేకుల) కు పైన లేపనముచేసి ఎండించి గజపుటము వేయవలయును ఇటుల ముమ్మారు చేసినచో వంగము భస్మమగును.

(అన్యచ్చ).

మూ. భల్లాత తైల సంలిప్తం వఙ్గం వస్త్రేణ వేష్టితమ్
చిఞ్చా పిప్పల పాలాశ కాష్ఠాగ్నౌ యాతి పఞ్చతామ్. ౧౧౪౬

తా:—జీడిగింజలలోని నూనెను వంగపత్రములకు పైన లేపనముచేసి గుడ్డతోచుట్టి చింత' రాగి, మోదుగ ఈ చెట్లలో దేనియొక్క-- పట్టలనైనను చిన్న తునకలుగ జేసి ఒకగోతము పట్టపైపరచి దానిపై వంగపత్రములను ఉనిచి, మరల పైచెక్కలను పరచి చుట్టి చీరమన్నులిచ్చి ఎండించి నిప్పు అంటించవలయును కాలిచల్లారిన పిమ్మట బొరుగులవలె నుండువంగపత్రములను గ్రహించవలయును.

(అన్యచ్చ)

మూ. మృత్పాత్రే ద్రావితే వఙ్గే చిఞ్చాశ్వత్థ త్వచో రజః
క్షిప్త్వా క్షిప్త్వా చతుర్థాంశం లోహదర్వ్యా విచాలయేత్
తతో ద్వియామ మాత్రేణ వఙ్గం భస్మ ప్రజాయతే. ౧౧౪౭

మూ. అథభస్మసమం తాలం క్షిప్త్వామ్లేన ప్రమర్దయేత్
తతోగజపుటే పక్త్వా పునరమ్లేన మర్దయేత్. ౧౧౮౮
తాలేన దశమాంశేన యామమేకం తతః పుటేత్
ఏవం దశపుటైః పక్వం వఙ్గం తు మ్రియతే ధ్రువమ్. ౧౧౮౯

తా:—శుద్ధిచేసిన వంగమును మృత్పాత్రయందుంచి పొయిమీద బెట్టి కరగించి వంగమునకు నాలవపాలు చింతచెక్క, రాగిపట్ట వీనిచూర్ణమును వేయుచు ఇనుపగరిటెతో రుద్దుచుండిన యెడల రెండుజాములలో వంగము భస్మమగును. పిమ్మట వంగభస్మమునకు సమముగ శుద్ధతాళకమునుచేర్చి అమ్లవర్గములోని యేరసముచేనైనను ఎక్కగమర్దించి గజపుటము వేయవలయును.

మరల వంగమునకు పదియవపాలు తాళకమునుచేర్చి అమ్లరసముతో నొకయామము మర్దించి గజపుటము వేయవలయును. ఈవిధముగ పదిగజపుటము లిడినచో వంగము నిర్జీవితముగ భస్మమగును.

వఙ్గగుణాః

మూ. వఙ్గం తిక్తోష్ణకం రూక్ష మీష ద్వాత ప్రకోపనమ్
మేహ శ్లేష్మామయఘ్నఞ్చ మేదోఘ్నం కృమినాశనమ్. ౧౧౯౦

తా:—వంగభస్మము చేదుగను, ఉష్ణవీర్యము గలదిగను, రూక్షగుణము గలదిగను, కొంచెము వాతమును ప్రకోపింప చేయునదిగను, మేహము, కఫరోగము, మేదస్సు, క్రిమిరోగము వీనినిహరించునదిగను ఉండును.

మూ. అశుద్ధ మమృతం వఙ్గం ప్రమేహాది గదప్రదమ్
గుల్మ హృద్రోగశూలార్శః కాస శ్వాస వమి ప్రదమ్. ౧౧౯౧

తా:—శుద్ధిచేయనిదియు. చక్కగ మృతముకానిదియునగు వంగభస్మము గుల్మము, హృద్రోగము, శూల, అర్శస్సు, కాస, శ్వాస, వాంతి, ప్రమేహము మొదలగు నానావిధములైన రోగములను కలిగించును.

యశదమ్

మూ. జశదం గిరిజం తస్య దోషా శ్శోధన మారణే
వఙ్గస్యేవహిబోద్ధవ్యా గుణాంస్తు గణయామ్యథ. ౧౧౯౨

తా:—జశదమనగా సత్తు; దీనియందు వంగమునందుండు దోషములేఉండును కాబట్టి, శుద్ధి భస్మవిధానములను వంగమునకు చెప్పిన విధముననే చేయవలయునని యెఱుంగవలయును.

మూ. జశదంచ పరం తిక్తం శీతలం కఫ పిత్త హృత్
చక్షుష్యం పరమం మేహాన్ పాణ్డుం శ్వాస ఞ్చ నాశయేత్. ౧౧౯౩

తా:—యశదభస్మము సరగుణముగలదిగను, చేదుగను, శీతవీర్యముగలదిగను, నేత్రములకు మిక్కిలి హితకారిగను, కఫము, పిత్తము, మేహములు, పాండువ్యాధి, శ్వాసము వీనిని హరించునదిగను ఉండును.

నాగమ్

మూ. ద్రుతద్రావం మహాభారం ఛేదే కృష్ణం సముజ్జ్వలమ్
పూతిగన్ధం బహిః కృష్ణం శుద్ధం సీస మతోన్యథా. ౧౧౫౪

తా:—ఉత్తమమైనసీసము శీఘ్రముగ కరగునదిగను, మిక్కిలి బరువుగను, తెగగొట్టినచోట నిగనిగలాడు నల్లనికాంతిగలదిగను, దుర్గంధయుక్తముగను, చూచుటకు నల్లగను ఉండును. ఇందుకు విపరీతలక్షణములు గలసీసము అధమమైనదని తెలియవలయును.

నాగశోధనమ్

మూ. నాగోద్రుతోఽగ్నిసంయోగా ద్రవిదుగ్ధే నిపాతితః
సచ్ఛిద్రహాణ్డికాసంస్థ స్త్రివారం శుద్ధి మాప్నుయాత్. ౧౧౫౫

తా:—సీసమును పొడవగు కాడగల పాత్రలోనుంచి అగ్నిపై కరగించి సన్నని రంధ్రముగల మరియొక భాండమునందు జిల్లేడుపాలుబోసి కరగించిన సీసమును మెల్లగ రంధ్రముగుండ జిల్లేడు పాలలో పడునటుల బోయవలయును. ఇటుల మూడు పర్యాయములు చేసినచో నాగము శుద్ధమగును.

నాగమారణమ్

మూ. అశ్వత్థ చిఞ్చా త్వ క్చూర్ణం నాగస్య చతురంశతః
క్షిపే న్నాగం పచే త్పాత్రే చాలయే ల్లోహ ఘాటునా. ౧౧౫౬

యామా ద్భస్మ తదుద్ధృత్య భస్మతుల్యాం మనశ్శిలామ్
జమ్బీరై రారనాలై ర్వా పిష్ట్వా రుద్ధ్వా పుటే పచేత్. ౧౧౫౭

స్వాఙ్గశైత్యం పునఃపిష్ట్వా వింశత్యంశ శిలాయుతమ్
అమ్లేనైవతు యామైకం పూర్వవత్పాచయే త్పుటే
ఏవం షష్టిపుటైః పక్వో నాగ స్స్యా త్సునిరుత్థితః. ౧౧౫౮

తా:—సీసమును ఒకపాత్రయందుంచి కరగించి సీసమునకు నాలవపాలు రాగిచెక్క చింతచెక్క వీనిచూర్ణమును వేయుచు ఇనుపగరిటెతో రుద్దుచు నుండినయెడల నొకయామములోపల సీసము భస్మమగును. పిమ్మట ఆభస్మమునకు సమమముగ మనశ్శిలను చేర్చి నిమ్మపండ్లరసముతో గాని అరనాళముతో గాని చక్కగ మర్దించి బిళ్ళచేసి యెండించి దానిని శరావ సంపుటమునసునిచి సంధి

బంధము గావించి గజపుటము వేయవలయును. స్వాంగశీతలమైన పిమ్మట నాగభస్మమునకు ఇరువది యవపాలు మనశ్శిలను చేర్చి నిమ్మపండ్లరసముతో నొక యామము మర్దించి పూర్వమువలెనే గజపుటము వేయవలయును. ఇటుల అరువది పుటము లిడినచో నాగము (సీసము) నిరుత్థముగ భస్మమగును.

(అన్యచ్చ)

మూ. మనశ్శిలా గన్ధయుతా టరూష
పరిప్లుతం నాగదలం విమృష్టమ్
పుటై స్త్రిభిః కుమ్భమితైః ప్రయాతి
భస్మత్వ మేతత్ప్రవదన్తి తజ్జ్ఞాః. ౧౧౫౯

తా:—శుద్ధమనశ్శిల, శుద్ధగంధకము వీనిని అడ్డసరపురసముతో చక్కగ మర్దించి సీసపురేకులపైన లేపనముచేసి గజపుటము వేయవలయును. ఇట్లు మూడు పుటములిడిన సీసము భస్మమగునని రసశాస్త్రజ్ఞులు వచించిరి.

(అన్యచ్చ)

మూ. తామ్బూలీరస సంపిష్ట శిలాలేపా త్పునః పునః
ద్వాత్రింశద్భిః పుటై ర్నాగో నిరుత్థో జాయతే ధ్రువమ్. ౧౧౬౦

తా:—సీసపురేకులకు సమముగ మనశ్శిలను గ్రహించి తమలపాకులరసముతో మర్దించి సీసపురేకులపైన లేపనము చేసి శరావసంపుటముననుంచి సంధిబంధనము గావించి గజపుటము వేయవలయును. ఇటుల ముప్పదిరెండు పుటములిడినచో సీసము నిరుత్థముగ భస్మమగును.

నాగగుణాః

మూ. అత్యుష్ణం సీసకం స్నిగ్ధం తిక్తం వాతకఫాపహమ్
ప్రమేహతోయదోషఘ్నం దీపనం చామవాతనుత్. ౧౧౬౧

తా:—సీసము మిక్కిలి ఉష్ణవీర్యముగలదిగను, స్నిగ్ధగుణముగలదిగను, చేదుగను, వాతము, కఫము, ప్రమేహము, జలదోషము వీనిని హరించునదిగను, అగ్నిదీప్తికరముగను, ఆమవాతమును హరించునదిగను ఉండును.

మూ. అశుద్ధః కురుతే నాగః ప్రమేహ క్షయ కామలాః
తస్మాత్సంశుద్ధ ఏవాయం మారణీయో భిషగ్వరైః. ౧౧౬౨

తా:—అశుద్ధనాగభస్మము, ప్రమేహము, క్షయ, కామల మొదలగు రోగములను బుట్టించును. కాబట్టి బుద్ధిమంతులగు వైద్యులు సీసమును ముందు చక్కగ శుద్ధిజేసి పిమ్మట భస్మము చేయవలయును.

లోహమ్

మూ. ముణ్డం తీక్ష్ణం తథాకాన్త మితిలోహం త్రిధా స్మృతమ్
ముణ్డాచ్ఛతాధికం తీక్ష్ణం తీక్ష్ణాత్కాన్తం శతాధికమ్. ౧౧౬౩

తా:—ముండమనియు, తీక్ష్ణమనియు, కాంతమనియు లోహము మూడువిధములు. ముండమునకంటె తీక్ష్ణలోహమును, తీక్ష్ణమునకంటె కాంతలోహమును శతాధికగుణముగలవిగ నుండును.

మూ. ముణ్డన్తు వర్తులం భూమౌ పర్వతేషుచ జాయతే
గజబల్యాదితీక్ష్ణం స్యాత్కాన్తం చుమ్బక సమ్భవమ్. ౧౧౬౪

తా:—వర్తులాకారముగనుండు చిట్టెపురాళ్లు భూగర్భమునందును పర్వతములయందును పుట్టుచున్నవి. వీనిని ముండలోహము (మండూరము) అందురు. గజబలి మొదలగు లోహజాతులను తీక్ష్ణలోహమందురు. సూదంటురాళ్ళనుండి జనించిన లోహమును కాంతలోహమందురు.

మూ. యత్రాఙ్గం దృశ్యతే లోహే తీక్ష్ణం లోహం తదుత్తమమ్
కాసీసామలకల్కాక్తే లోహేఽఙ్గం దృశ్యతే ముఖమ్. ౧౧౬౫

తా:—ఏలోహమునందు ప్రతిబింబముకనబడునో అది యుత్తమమైన తీక్ష్ణలోహము. అన్నభేది ఉసిరిక ఈరెంటిని నీటితోనూరిన కల్కమును లోహముపై లేపనముచేసి కొంచెముకాలముంచి పిమ్మట తుడిచివైచి చూచిన ప్రతిబింబమగపడును.

కాన్తలక్షణమ్

మూ. యత్పాత్రస్థే ప్రసరతిజలే తైలబిందు ర్నదత్తో
హిఙ్గుర్గన్ధంవిసృజతి నిజం తిక్తతాం నిమ్బకల్కః
పాచ్యం దుగ్ధం భవతి శిఖరాకారకం నైతి భూమిమ్
దగ్ధాఙ్గాస్స్యుః సజలచణకాః కాన్తలోహం తదుక్తమ్. ౧౧౬౬

తా:—కాంతపాత్రమునందలి నీటిపైన తైలబిందువును వైచినచో నయ్యది అటునిటు ప్రసరించక స్థిరముగనుండును. మరియు కాంతపాత్రమునందు ఇంగువనుంచినచో ఇంగువయందలివాసన నశించును. నిమ్బకల్కమునుంచినచో చేదుపోవును. కాంతపాత్రయందు పాలుబోసి కాచినయెడల పొంగువచ్చినను చక్కగ శిఖరాకారముగ పైకిపోవునేగాని పాలుభూమిమీద పడవు. కాంతపాత్రమునందు తడిసినశనగల నుంచినచో నయ్యవి వేయించిన గింజలవలెనగును. ఈలక్షణములచే కాంతలోహమును నిర్ణయించుకొనవలయును.

లోహశోధనమ్

మూ. శశరక్తేన సంలిప్తం కించార్కపయసాఽయసః

దలం హుతాశనేధ్మాతం సిక్తం త్రైఫలవారిణా
ఏవంత్రిశః కృతేలోహాం శుద్ధి మాప్నోత్యసంశయమ్. ౧౧౬౭

తా:—లోహపత్రములకు పైన కుందేటిరక్తమునుపూసి దానిపైన మరల జిల్లేడుపాలను దట్టముగ పట్టించి కొలిమిలోకాల్చి త్రిఫలాకషాయములో చల్లార్చవలయును. అటుల ముమ్మారు చేసినచో లోహము శుద్ధమగును.

(అన్యచ్చ)

మూ. క్వాథ్యమష్టగుణే తోయే త్రిఫలాషోడశం పలమ్
తత్క్వాథే పాదశేషే తు లోహస్య పలపఞ్చకమ్. ౧౧౬౮
కృత్వాపత్రాణి తప్తాని సప్తవారం నిషేచయేత్
ఏవం ప్రలీయతే ధాతు ర్గిరిజో లోహసమ్భవః. ౧౧౬౯

తా;—పదునారుపలముల త్రిఫలములను యెనిమిది రెట్లనీళ్లలో వైచి నాలవపాలు మిగులునటుల కషాయముగాచి అయిదుపలముల లోహపత్రములను కొలిమిలోకాల్చి పైకషాయములో ముంచవలయును. ఇటుల నేడుమారులు చేసినయెడల లోహములోకలిసియున్న యితరధాతుదోషమునశించి లోహము శుద్ధమగును.

లోహ మారణమ్

మూ. లోహానాం మారణం శ్రేష్ఠం సర్వేషాం రసభస్మనా
మధ్యమం మూలికాభిశ్చ కనిష్ఠం గన్ధకాదిభిః. ౧౧౭౦

తా:--లోహములను రసభస్మముతోకలిపి మారణము (భస్మము) చేయుట ఉత్తమము, మూలికాదులనుచేర్చి మారణముచేయుట మన్యమము, గంధకాదులనుచేర్చి మారణముచేయుట అధమము

మూ. శుద్ధస్య సూతరాజస్య భాగో భాగద్వయం బలేః
ద్వయో స్సమం సారచూర్ణం మర్దయే త్కన్యకామ్బునా. ౧౧౭౧
యామద్వయం తస్యగోలం సంవేష్ట్యైరణ్డజై ర్దలైః
తత స్సూత్రేణ సంబధ్య స్థాపయేత్తామ్ర సమ్పుటే. ౧౧౭౨
ముద్రయేద్వదనం తస్య మృదా సంశోష్య తత్పునః
త్రిదినం ధాన్యరాశిస్థం తత ఉద్ధృత్య మర్దయేత్. ౧౧౭౩
రజ స్తద్వస్త్రగలితం నీరే తరతి హంసవత్
సోమామృతాభిధమిదం లోహభస్మ ప్రకీర్తితమ్. ౧౧౭౪

తా:--శుద్ధపాదరసము ఒకభాగము, శుద్ధగంధకము రెండుభాగములు, లోహచూర్ణము మూడుభాగములు వీనినన్నిటిని కలబంధరసముతో రెండుయామములు మర్దించి ముద్దచేసి ఆముదపుఆకులతో చుట్టి దారములోకట్టి తామ్రసంపుటముననుంచి సంధిబంధము గావించి అర్ధయామము యెండలో బెట్టి మరలదానిని మూడుదినములు ధాన్యరాశియందుంచి పిమ్మట దీసి చక్కగనూరి వస్త్రగాలితముజేసిన యెడల లోహము వారితరమగును. ఈలోహభస్మమును సోమామృతమని వైద్యులు వచించెదరు.

(అన్యచ్చ)

మూ. ద్వాదశాంశేన దరదం తీక్ష్ణచూర్ణస్య మేలయేత్
కన్యానీరేణ సమ్మర్ద్య యామయుగ్మం తు తత్పునః. ౧౧౭౪
శరావసమ్పుటే కృత్వా పుటే ద్గజపుటేన వై
సప్తధైవం కృతం లోహారజో వారితరం భవేత్. ౧౧౭౫

తా:—లోహచూర్ణమునకు పండ్రెండవభాగము ఇంగిలీకమును కలిపి కలబందరసముతో రెండుజాములు మర్దించి ఆరనిచ్చి శరావ సంపుటముననిడి సంధిబంధముజేసి గజపుటము వేయవలయును. ఇటుల యేడు సారులు చేసిన యెడల లోహము వారితరమగు భస్మమగును.

(అన్యచ్చ)

మూ. లోహచూర్ణం పలం ఖల్వే స్సోరకస్య పలం తథా
అశ్వగన్ధా పలం చాపి సర్వ మేకత్ర మర్దయేత్. ౧౧౭౬
కుమార్యద్భి ర్దినం పశ్చా ద్గోలకం రుబు పత్రకైః
సంవేష్ట్యచ మృదా లిప్త్వా పశ్చాత్ గజపుటే పచేత్. ౧౧౭౭
స్వాఙ్గ శీతం సముద్ధృత్య సిన్దూరాభమయో రజః
మృతం వారితరం గ్రాహ్యం సర్వకార్యకరం పరమ్. ౧౧౭౮

తా:—సురాకారము ఒకపలము, లోహచూర్ణము ఒకపలము, పెన్నేరుగడ్డలచూర్ణము ఒకపలము వీనిని ఖల్వమునందువైచి కలబందరసముతో నొకదినమంతయు మర్దించి ముద్దజేసి ఆముద పాకులతో చుట్టి, చీర మన్ను లేపనముచేసి గజప్రుటమిడి స్వాంగశీతలమైన పిమ్మట నూరి శరావము నందుంచి గాఢాగ్నిచే నెఱ్ఱగ వచ్చువరకు వండి దానిని గ్రహించి మెత్తగ నూరుకొనవలయును. ఇయ్యది చక్కగ మృతమై సింహూరమువలె నెఱ్ఱగను నీటిపై తేలువదిగను సమస్తవ్యాధులయందును ఉపయోగించుకొన తగినదిగను నుండును

(అన్యచ్చ)

మూ. దాడిమీపత్రజరసై ర్లోహచూర్ణఞ్చ భావితమ్
ఆతపే సప్తధా తేన పునర్గజపుట ద్వయం ౧౧౮౧

ఇత్థం కృతశ్చ తద్భస్మ శుద్ధం వారితరం భవేత్
యోజయే త్సర్వరోగేషు సత్యం గురువచో యథా. ౧౧౮౧

తా:—లోహచూర్ణమును దానిమ్మ ఆకురసముతో యేడుసారులు భావనచేసి యెండించి మరల దానిమ్మ ఆకురసముతో నే నూరి యెండించి రెండు గజపుటములు వేయవలయును. ఇట్లు చేసినచో లోహభస్మము వారితరమగును. దీనిని సర్వరోగముల యందు నుపయోగించ వచ్చును.

(అన్యచ్చ)

మూ. గృహీత్వా తీక్ష్ణజం చూర్ణం తథైవచ గవాందధి
ఏకత్ర కారయే ద్భాణ్డే యావచ్ఛోషత్వ మాప్నుయాత్. ౧౧౮౨

ఉద్ధృత్య గాలయే దగ్నా త్రిఫలాయాః పుటత్రయమ్
దేయం వారితరం సద్యో జాయతే నాత్ర సంశయః. ౧౧౮౩

తా:—లోహచూర్ణమును ఆవుపెరుగుతో కలిపి ఒక పాత్రయందుంచి పెరుగు శుష్కించు వరకుయెండించి పిమ్మట అగ్నిమీద నుంచి కాల్చి త్రిఫల కషాయముతో నూరి మూడు గజపుటములిడిన నిస్సంశయముగ లోహము వారితరమగు భస్మమగును.

(అన్యచ్చ)

మూ. ఏకభాగం లోహచూర్ణం తత్సమో నవసాగరః
కిఞ్చి త్తప్తోదకం గ్రాహ్యం సర్వం వస్త్రే నిబధ్యచ. ౧౧౮౪

యామమాత్రే ఘర్షయే త్పాణౌ సద్యో వారితరం భవేత్
యోజయే త్సర్వరోగేషు సర్వ రోగాపనుత్తయే. ౧౧౮౫

తా:—లోహచూర్ణమును నవాసారమును సమభాగములుగ గ్రహించి కొంచెము వేడినీటితో తడిపి గుడ్డలోగట్టిగమూటకట్టి ఒకయామముంచి పిమ్మట ఆమూటను అరచేతులతో నలిపిన యెడల లోహము వారితమగును. దీనిని సమస్తరోగముల యందును ఉపయోగించ వచ్చును.

నిరుత్థానమ్

మూ. సర్వమేతన్మృతం లోహం ధ్మాతవ్యం మిత్రపఞ్చకైః
ఇత్యేవం స్యాన్నిరుత్థానం సేవ్యం వారితరం భవేత్. ౧౧౮౬

తా:—మృతలోహముల నన్నింటిని మిత్రపంచకములో బెట్టి అగ్నియందూదిన యెడల మరల లోహముగా మారకను వారితరముగను నుండెనేని ఆట్టిలోహములను నిరుత్థమైనవని యెఱింగి సేవింపవలయును.

(మిశ్రపఞ్చకం)

మూ. మధు గుడ ఘృత గుఞ్జా టఙ్కణాం పఞ్చమిశ్రమ్. ౧౧౮౭

తా:— తేనె, బెల్లము, నెయ్యి, గురిగింజలు, వెలిగారము నను నీ యైదింటికి మిశ్రపంచకమనిపేరు.

(అన్యచ్చ)

మూ. రక్తికా ఘృతం లాక్షయా యుతమ్
క్షౌద్ర మిశ్రితం టఙ్కణాన్వితమ్
ఊర్ణయా తథాధ్మాతతాం గతా
*స్వస్థ ధాతవో యాన్తి జీవతామ్. ౧౧౮౮

తా:— లోహములు మృతముగానియెడల గురిగింజలు, నెయ్యి, లక్క, తేనె, వెలిగారము, గొఱ్ఱె మొదలగువాని వెండ్రుకలు, ఈవస్తువులతో లోహములనుచేర్చి కొలిమిలో ఊదినయెడల మరల లోహములుగా మారును.

మూ. గన్ధకం చోత్థితం లోహం తుల్యం క్షిప్త్వా విమర్దయేత్
దినైకం కన్యకాద్రావై రుద్ధ్వా గజపుటే పచేత్
ఇత్యేవం సర్వలోహానాం కర్తవ్యం తన్నిరుత్థితమ్. ౧౧౮౯

తా:— లోహభస్మమును మిత్రపఞ్చకముతో చేర్చి నిప్పుమీద బెట్టి కాచినయెడల లోహము పునర్జీవితమగుచేసి ఆలోహభస్మమునకు సమముగ శుద్ధిచేసిన గంధకమునుచేర్చి కలబంద రసముతో నొకదినమంతయు చక్కగ మర్దించి యెండబెట్టి శరావసంపుటమునం దుంచి సంధిబంధముచేసి గజపుటమిడినయెడల లోహము నిరుత్థముగ భస్మమగును. నిరుత్థముగ భస్మముగాకుండు యేలోహమునైనను పైవిధముగ చేసినయెడల నిరుత్థమగును.

కాంత లోహ గుణాః

మూ. కాన్తం తు శీతం మధురం కషాయమ్
ఆయుష్కరం ధాతు వివర్ధనఞ్చ
హన్యాత్త్రిదోష వ్రణ మేహ కుష్ఠ
ప్లీహోదరగ్రన్థి విష కృమీంశ్చ. ౧౧౯౦

తా:— కాంత భస్మము శీతవీర్యము మధుర కషాయ రసములు ఇవి గలదిగను, ఆయుష్కరముగను, ధాతువృద్ధికరముగను, త్రిదోషములు, వ్రణములు, మేహము, కుష్ఠము, ప్లీహరోగము, ఉదరరోగము గ్రంథులు, విషదోషము, క్రిమిరోగము వీనిని హరించునదిగను ఉండును.

---

* పా:— జీవితం,

మూ. పాణ్డుం పీడయతి క్షయం క్షపయతి క్షైణ్యాం క్షిణోతి క్షణాత్
కాసం నాశయతి భ్రమం శమయతి శ్లేష్మామయా న్ఖాదతి
అస్రం గుల్మ సశూల పీనస వమి శ్వాస ప్రమేహా రుచీ
రాశూన్మూలయతి ప్రకమ్పనహరం లోహం హిమం
చాక్షుషమ్. ౧౧౯౧

తా:— లోహభస్మము పాండువు, క్షయ, ధాతుక్షైణ్యము, దగ్గు, భ్రమ, కఫరోగములు, రక్తదోషము, గుల్మము, శూల, పీనస, వాంతి, శ్వాస, ప్రమేహము,అరోచకము, వాతము వీనిని నిర్మూలము చేయునదిగను, శీతవీర్యము గలదిను నేత్రములకు హితకారిగను ఉండును.

మూ. శుద్ధం పిత్త కఫానిల మోహాన్
హన్తి హితంశివ శక్త్యాలోహమ్
పాణ్డు గదామయ శూలవినాశి
ప్రోక్త మశుద్ధం రోగ వికాసి. ౧౧౯౨

తా:— శుద్ధలోహ భస్మము పిత్తము, కఫము, వాతము, మోహము, పాండు, అవశూల వీనిని హరించును. అశుద్ధ లోహభస్మము సమస్త రోగములను బుట్టించును.

మూ. యేగుణామృతరూప్యస్య తే గుణాః కాన్త భస్మనః
కాన్తాభావే ప్రదాతవ్యం రూప్య మిత్యాహ భైరవః. ౧౧౯౩

తా:— రజతభస్మము, కాంతభస్మము అను నీరెండును సమానగుణములు గలిగియుండును. కాబట్టి కాంతభస్మములేనిచో రజతభస్మమును చేర్చుకొనవచ్చునని భైరవుడు వచించెను.

మూ. కూష్మాణ్డం తిలతైలఞ్చ మాషాన్నం రాజికాం తథా
మద్య మమ్లరసం చైవ త్యజేల్లోహస్య సేవకః. ౧౧౯౪
మత్స్యం జీవక మాషంచ వార్తాకం కారవేల్లకమ్
వ్యాయామం తీక్ష్ణకం మద్యం తైలామ్లం దూరత స్త్యజేత్. ౧౧౯౫

తా:— లోహభస్మమును సేవించునప్పుడు బూడిద గుమ్మడికాయ, నువ్వులనూనె, ఆవాలు, మద్యము, పులుసు అనువీనిని విడువవలయును.

మఱియు మత్స్యములు, జీవక పక్షిమాంసము, మినుములు, వంకాయలు, కాకరకాయలు, వ్యాయామము, తీక్ష్ణములైన మద్యములు, నూనె, పులుసు వీనినికూడ లోహభస్మమును సేవించువాడు విడువవలయును.

లోహానుపానాని

మూ. వల్లం వల్లార్ధమానంచ యథాయోగేన యోజయేత్
త్రిఫలా లోహచూర్ణఞ్చ వలీ పలిత నాశనమ్. ౧౧౯౬

వ్యోషం భార్గీచ మధునా లోహం శ్వాస రుజాపహమ్
కజ్జలీ మధుకృష్ణాభ్యాం శ్లేష్మరోగ నివారణమ్. ౧౧౯౭
శర్కరాచ చతుర్జాతం రక్తపిత్త రుజాపహమ్
పునర్నవాచ గోక్షీరై ర్బలవృద్ధికరం పరమ్. ౧౧౯౮

పునర్నవా రసేనైవ పాణ్డురోగ నిషూదనమ్
హారిద్రా లోహ చూర్ణ ఞ్చ పిప్పలీ మధునా సహ
వింశతిం చ ప్రమేహానాం నాశయే న్నాత్ర సంశయః. ౧౧౯౯

శిలాజతు సమాయుక్తం మూత్రకృచ్ఛ్ర నివారణమ్
వాసకః పిప్పలీ ద్రాక్షా లోహం చ మధునా సహ. ౧౨౦౦

గుటికాం భక్షయే త్ప్రాతః పఞ్చకాస నివారణమ్
తామ్బూలేన సమాయుక్తం భక్షయే ల్లోహముత్తమమ్. ౧౨౦౧

అగ్నిదీప్తికరం వృష్యం దేహకాన్తి వివర్ధనమ్
కిమత్ర బహునోక్తేన దేహలోహకరం మతమ్. ౧౨౦౨

అల్పౌషధై స్తోకపుష్టై ర్హీనం గన్ధక పారదైః
అపక్వం లోహజం చూర్ణ మాయుః క్షయకరం నృణామ్. ౧౨౦౩

తా:—వల్లమునుగాని వల్లార్ధమును గాని రోగబలమున ననుసరించి అనుపాన విశేషములచే లోహభస్మము నుపయోగించవలయును, లోహభస్మమును త్రిఫలచూర్ణానుపానముతో సేవించినయెడల వలీపలితములు నశించును. త్రికటుకములు భారంగి వీనిచూర్ణము తేనె అనుపానముతో లోహభస్మమును సేవించినయెడల శ్వాసరోగము నశించును.

లోహభస్మమును కజ్జలి, పిప్పలిచూర్ణము, తేనె వీనియనుపానముతో సేవించినయెడల కఫ వ్యాధులు నశించును.

చాతుర్జాతక చూర్ణము, చక్కెర వీని యనుపానముతో లోహభస్మమును సేవించినయెడల రక్తపిత్తమును నశించును.

గలిజేరు చూర్ణము, ఆవుపాలు, వీని యనుపానముతో సేవించినయెడల బలమును వృద్ధిచేయును.

తెల్లగలిజేరు రసముతో లోహభస్మమును సేవించినయెడల పాండురోగము నశించును.

పసుపు, పిప్పళ్లు, తేనె వీని యనుపానముతో సేవించినయెడల వింశతి మేహములు నశించును.

శిలాజతు అనుపానముతో లోహభస్మమును సేవించినయెడల మూత్రకృచ్ఛ్రము నశించును.

అడ్డసరము, పిప్పళ్లు, ద్రాక్ష, లోహభస్మము వీనిని తేనెతో మర్దించి మాత్రిగాజేసి ప్రాతః కాలమున సేవించుచుండినయెడల పంచకాసలు నశించును.

తాంబూలముతో లోహభస్మమును సేవించుచుండినయెడల అగ్నిదీప్తిని వీర్యవృద్ధిని దేహ కాంతిని గలిగించును. దేహమును లోహతుల్యముగ జేయును.

స్వల్పమైన ఓషధులతో నూడినదియు, స్వల్పపుటములు వేయబడినదియు, రసగంధకములతో చేర్చబడనిదియు, అపక్వమైనదియునగు లోహభస్మము ఆయువును క్షీణింపజేయును.

మణ్డూరకరణమ్

మూ. శతాబ్ద ముత్తమం కిట్టం మధ్యఞ్చాశీతివార్షికమ్
అధమం షష్టివర్షీయం తతోహీనం విషోపమమ్. ౧ ౨౦౪

తా:— నూరేండ్లనాటి యినుప చిట్టెము ఉత్తమమైనది. ఎనుబదియేండ్లనాటిది మధ్యమమైనది. అరువదేండ్లనాటి చిట్టెము అధమమైనది. అరువదేండ్లకంటె తక్కువకాలపుచిట్టెము విషతుల్యముగ నుండును.

మూ. అక్షాఙ్గారై ర్ధమే త్కిట్టం లోహజం తద్గవాంజలైః
సేచయే దక్షపాత్రాన్తః సప్తవారం పునః పునః. ౧ ౨౦౫

చూర్ణయిత్వా తతః క్వాథై ర్ద్విగుణై స్త్రిఫలోద్భవైః
ఆలోడ్య భర్జయే ద్వహ్నౌ మణ్డూరం జాయతే వరమ్. ౧ ౨౦౬

తా:— తాండ్రకొయ్యను తొట్టిగజేసి ఆతొట్టిలో గోమూత్రమునుబోసి తాండ్రబొగ్గుల కొలిమిలోగాల్చిన చిట్టెపురాళ్ళను పైగోమూత్రమునందు ముంచవలయును. ఇటుల నేడుమారులు కాల్చుచు గోమూత్రమునంధు ముంచుచుండవలయును.

పిమ్మట ఆచిట్టెమును చూర్ణముచేసి చూర్ణమునకు రెండింతలు త్రిఫల కషాయమును చేర్చి పొయిమీదనుంచి పక్వముజేసిన యెడల శుద్ధమైన మండూర మేర్పడును.

మూ. మణ్డూరం శిశిరం రుచ్యం పాణ్డు శ్వయథు శోష జిత్
హాలీమకం కామలాఞ్చ ప్లీహానం కుమ్భకామలామ్. ౧ ౨౦౭

తా:— మండూరము శీతవీర్యముగను, రుచికరముగను, పాండువు, వాపు, క్షయ, హాలీమకము, కామలా, ప్లీహావృద్ధి, కుంభకామల వీనిని హరించునదిగను ఉండును.

ఉపధాతవః

మూ. అభ్రకం మాక్షికం తాలం శిలా నీలాఞ్జనం తథా
తుత్థకం రసక శ్చైవ ప్రోక్తా స్సప్తోప ధాతవః. ౧ ౨౦౮

తా:—అభ్రికము, స్వర్ణమాక్షికము, తాలకము, మనశ్శిల, నీలాంజనము, మైలతుత్థము, కఫరి ఈయేడును ఉపధాతువు లనబడును. ఈఉపధాతు విభాగమునందు కొన్ని మహారసములును కొన్ని ఉపరసములును కొన్ని సాధారణరసములును చేరియున్నందున పూర్వాచార్య సంప్రదాయమునకు విరుద్ధముగను సంకీర్ణముగను కన్పట్టుచున్నది. కాబట్టి ఈయుపధాతు విభాగమునుగూడ భావమిశ్రుని గ్రంథము ననుసరించి యీ క్రిందవిధముగ వివరించుచున్నారము.

మూ. సప్తోపధాతవ స్స్వర్ణమాక్షికం తారమాక్షికమ్
తుత్థం కాంస్య శ్చ రీతి శ్చ సిందూర శ్చ శిలాజతు. ౧౨౦౯

తా:—స్వర్ణమాక్షికము, తారమాక్షికము, మైలుతుత్థము, కంచు, ఇత్తడి, సిందూరము, శిలాజతు అనునీయేడును ఉపధాతువులుగా పరిగణింపబడినవి.

స్వర్ణమాక్షికమ్

మూ. స్వర్ణవర్ణం గురు స్నిగ్ధ మీష న్నీలచ్ఛవి చ్ఛటమ్
కషే కనకవ ద్ఘృష్టం తద్వరం హేమమాక్షికమ్. ౧౨౧౦

తా:—స్వర్ణవర్ణముగలదిగను, బరువుగను, నునుపుగను, కొంచము నీలవర్ణముగలదిగను, ఒఱపుఱాతిపై గీచినయెడల బంగారువలెనుండు స్వర్ణమాక్షికము ఉత్తమమైనది.

శోధనమ్

మూ. అశుద్ధం మాక్షికం కుర్యాదాన్ధ్యం కుష్ఠం క్షయం కృమీన్
శోధనీయం ప్రయత్నేన తస్మాత్కనక మాక్షికమ్. ౧౨౧౧

తా:—శుద్ధిచేయని స్వర్ణమాక్షికము గ్రుడ్డితనము, కుష్ఠము, క్షయ, క్రిములు వీనిని కలిగించును కాబట్టి స్వర్ణమాక్షికమును చక్కగా శుద్ధిచేయవలయును.

మూ. త్రిభాగం మాక్షికం గ్రాహ్యం చతుర్థాంశేన సైన్ధవమ్
జమ్బీరజరసై ర్వాపి బీజపూరద్రవైః పచేత్. ౧౨౧౨

ఘర్షితం లోహపాత్రేచ యాతిపాత్రంచ రక్తతామ్
తత శ్శుద్ధత్వ మాయాతి స్వర్ణమాక్షిక మీదృశమ్. ౧౨౧౩

తా:—స్వర్ణమాక్షికము మూడుభాగములు, సైంధవలవణము ఒకభాగమును గ్రహించి నిమ్మపండ్లరసముతోనైనను మాదీఫలముల రసముతోనైనను కలిపి ఒక లోహపాత్రమునందుంచి కొలిమిలోనూదుచు లోహపాత్రి ఎఱ్ఱగనగువఱకు ఇనుపగరిటెతో రుద్దుచుండినయెడల స్వర్ణమాక్షికము శుద్ధమగును.

(అన్యచ్చ)

మూ. ఏరణ్డతైల లుఙ్గామ్బు సిద్ధం శుధ్యతి మాక్షికమ్
శుద్ధం వా కదలీకన్దతోయేన ఘటికాద్వయమ్
తప్తం క్షిప్తం వరాక్వాథే శుద్ధిమాయాతి మాక్షికమ్. ౧_౨౧౪

తా:— ఆముదము, మాజీఫలములరసము వీనియందు మాక్షికమును పైప్రకారమే పక్వము చేసిన యెడల శుద్ధియగును. లేక అరటిగడ్డరసమునందు మాక్షికమును రెండుగడియలకాలము పక్వము చేసినను శుద్ధమగును, లేక మాక్షికమును కొలిమిలో గాల్చి త్రిఫలాక్వాథమునందు ముంచినను శుద్ధమగును.

(అన్యచ్చ)

మూ. అగస్తిపత్రనిర్యాసై శ్శిగ్రుమూలం సుపేషితమ్
తన్మధ్యే పుటితం శుద్ధం నిమ్బూబజామ్లేన పాచితమ్. ౧_౨౧౫

తా:— మునగవేళ్ళను అవిశఆకు రసముతో నూరి ముద్దజేసి ఆముద్దనడుమ స్వర్ణమాక్షికమును బెట్టి నిమ్మపండ్లరసమునందు ఆముద్దనుంచి పక్వముచేసినయెడల శుద్ధమగును.

మారణమ్

మూ. మాక్షికస్య చతుర్థాంశం దత్వా గన్ధం విమర్దయేత్
ఉరుబూకస్య తైలేన తతః కార్యా సుచక్రికా. ౧_౨౧౬
శరావసమ్పుటే కృత్వా పుటే ద్గజపుటేన చ
ధాన్యస్య తుష మూర్ధ్వాధో దత్వా శీతం సముద్ధరేత్
సిన్దూరాభం భవే ద్భస్మ మాక్షికస్య నశంయః. ౧_౨౧౭

తా:— స్వర్ణమాక్షికమునకు నాలవపాలు గంధకమును చేర్చి ఆముదముతో మర్దించి బిళ్లలను చేసి శరావసంపుటము నందుంచి సంధిబంధముగావించి గజపుటము వేయదగిన గుంటద్రవ్వి అడుగున వరిపొట్టు సగమువరకు పోసి దానిపై శరావసంపుటమునుంచి పైన మరల వరిపొట్టును బోసి గజపుటమిడి స్వాంగ శీతలమైనపిమ్మట గ్రహించవలయును. ఇట్లు చేసినచో మాక్షికము సిందూరమువలె నెఱ్ఱని భస్మమగును.

(అన్యచ్చ)

మూ. అజామూత్రేఽథవా తైలే కషాయే వా కులుత్థజే
తక్రే వా ఘర్షితం పక్వం మ్రియతే స్వర్ణమాక్షికమ్. ౧_౨౧౮

తా:— ఒక పాత్రమునందు మాక్షికమునుంచి మేకమూత్రమునుగాని తైలమునుగాని ఉలవలకషాయమునుగాని-మజ్జిగనుగాని పోసి పొయిమీద పెట్టి పక్వముచేయుచు చక్కగ రుద్దుచుండిన యెడల భస్మమగును.

స్వర్ణమాక్షికగుణాః

మూ. మాక్షికం తిక్తమధురం మేహార్శః క్షయ కుష్ఠనుత్
కఫపిత్తహరం శీతం యోగవాహి రసాయనం. ౧-౨-౧౯

తా:—స్వర్ణమాక్షికము చేదుగను, మధురముగను, మేహము, అర్శస్సు, క్షయ, కుష్ఠము, కఫము, పిత్తము వీనిని పోగొట్టునదిగను, శీతవీర్యముగలదిగను, యోగవాహి (ఏద్రవ్యముతో చేరిన నాద్రవ్యగుణముల నధికముచేయుచు తానును ఆగుణములనే చేయునది)గను, రసాయన గుణముగలదిగను ఉండును.

మూ. మాక్షికో రజత హాటక ప్రభః
శోధితోఽతిగుణద స్సుసేవితః
మేహ కుష్ఠ కృమి శోఫ పాణ్డుతా
పస్మృతీ ర్హరతి సోఽశ్మరీ జ్జయేత్. ౧-౨-౨౦

తా:—స్వర్ణవర్ణము రజతవర్ణము గలిగియుండు మాక్షికమును శుద్ధిచేసి భస్మరూపమునొందించి సేవించిన యెడల మిక్కిలి గుణకారిగను, మేహము, కుష్ఠము, కృమిరోగము, వాపు, పాండువు, అపస్మారము, ఆశ్మరి అను వీనిని హరించునదిగను ఉండును.

మూ. మాక్షీకధాతుః సకలామయఘ్నః ప్రాణో రసేన్ద్రస్య పరం హి
వృష్యః
దుర్మేలలోహద్వయమేలకశ్చ గుణోత్తర స్సర్వరసాయ
నాగ్ర్యః. ౧-౨-౨౧

తా:—స్వర్ణమాక్షికము సమస్తరోగములను హరించునదిగను, పాదరసమునకు ప్రాణము నొసంగునదిగను, మిక్కిలి వృష్యముగను, ఒండొంటితోకలియని రెండుధాతువుల నొకటిగ కలుపుశక్తి గలదిగను, అధికగుణముగలదిగను, రసాయనములలో నెల్ల శ్రేష్ఠమైనదిగను నుండును.

అపక్వ స్వర్ణమాక్షికదోషాః

మూ. మన్దానలత్వం బలహాని ముగ్రాం విష్టమ్భతా మన్యగదాం శ్చదుష్టాన్
కరోతి మాలాం వ్రణపూర్వికాంచ మాక్షీకధాతు ర్గురు
రప్యపక్వః. ౧-౨-౨౨

తా:—చక్కగ మృతముగానిదియు, బరువుగనుండునది (వారితరముకానిది) యునగు స్వర్ణమాక్షికము అగ్నిమాంద్యము, బలహాని, అధికమైన మలబంధము, నానావిధములైన దుష్టరోగములు, గండమాల మొదలగు రోగములను కలిగించును.

తారమాక్షికమ్

మూ. కాంస్యవ త్తారమాక్షీకం కషే ఘృష్టస్తు రూప్యవత్
గురు స్నిగ్ధం సితం య త్తచ్ఛ్రేష్ఠం స్యా త్తారమాక్షికమ్. ౧౧-౨౩

తా:—చూచుటకు కంచువలెను, ఒఱపురాతిపై గీచినచో వెండిరంగువంటి రంగుగలదిగను, బరువుగను, స్నిగ్ధముగను, తెల్లగను ఉండునట్టి తారమాక్షికము శ్రేష్ఠమైనది,

మూ. స్వర్ణమాక్షికవ ద్దోషా విజ్ఞేయా స్తారమాక్షికే
అత స్తద్దోష శాన్త్యర్థం శోధనం కథ్యతే యథా. ౧-౨౪

తా,—అశుద్ధ స్వర్ణమాక్షికమునందుండు దోషములన్నియు అశుద్ధ తారమాక్షికమునందును ఉండును. కావున ఆదోషములను హరించుటకై తారమాక్షికమును శుద్ధిచేయుపద్ధతి చెప్పబడుచున్నది.

శోధనమ్

మూ. కర్కోటీ మేషశృఙ్గీజై రసై ర్జమ్బీరజై ర్దినమ్
ఆతపే భావనా దేయా శుద్ధం స్యా త్తారమాక్షికమ్. ౧-౨౫

తా.—కర్కోటి (కాకరాకు) రసము, దుష్టపాకురసము, నిమ్మపండ్లరసము వీనితో ఒక్కొక్కరసమునం దొక్కొక్క దినము భావనజేయుచు నెండలో బెట్టుచుండినయెడల తారమాక్షికము శుద్ధమగును.

మారణం, గుణాశ్చ

మూ. స్వర్ణమాక్షికవ ద్జ్ఞేయం తారమాక్షిక మారణమ్
విమలాయా గుణాఃకిఞ్చి న్న్యూనాః కనక మాక్షికాత్. ౧-౨౬

తా;—స్వర్ణమాక్షికమును మారణముజేయునటులనే తారమాక్షికమునుగూడ మారణము జేయవలయును. స్వర్ణమాక్షికమునకంటె తారమాక్షికము అల్పగుణము గలదిగ నుండును.

తుత్థమ్

మూ. విష్ఠయా మర్దయే త్తుత్థం మార్జారక కపోతయోః
దశాంశం టఙ్కణం దత్వా పచేల్లఘుపుటే తతః
పుటం దధ్నా పుటం క్షౌద్రై ర్దేయం తుత్థం విశుధ్యతి. ౧-౨౭

తా:—మైలతుత్థమునకు పదియవభాగము టంకణమును చేర్చి మార్జాలమలముతోడను పావురము మలముతోడను నూరి లఘుపుటము వేయవలయును. మరల పెరుగుతో నూరి ఒకపుటమును, తేనెతో నూరి యొకపుటమును వేసినయెడల మైలతుత్థము శుద్ధియగును.

(అన్యచ్చ)

మూ. ఓతో ర్విశాసమం తుత్థం సక్షౌద్రం టఙ్కణాఙ్ఘ్రియుక్
త్రిధైవం పుటితం శుద్ధం వాన్తి భ్రాన్తి వివర్జితమ్. ౧౨౨౮

తా:—మార్జాలమలము ఒకభాగము, మైలతుత్థము ఒకభాగము, వెలిగారము నాల్గవభాగము వీనిన్ని తేనెతో మర్దించి మూడు లఘుపుటములనిడినచో తుత్థము శుద్ధమగును. ఇది వాంతి భ్రాంతులను కలిగించదు.

గుణాః

మూ. తుత్థకం కటుకం క్షారం కషాయం విశదం లఘు
లేఖనం భేది చక్షుష్యం కణ్డూ కృమి విషాపహమ్
కఫాస్ర పిత్త కుష్ఠఘ్నం మేహ మేదో వినాశనమ్. ౧౨౨౯

తా:—తుత్థము కటు కషాయ రసములు గలదిగను, క్షారయుక్తముగను, విశదము, లఘుత్వము నను గుణములు గలదిగను, లేఖనకారిగను, మలములను భేదించునదిగను, నేత్రములకు హితకారిగను, దురద, క్రిములు, విషదోషము కఫము, రక్తపిత్తము, కుష్ఠము, మేహము, మేదోదోషము వీనిని పోగొట్టునదిగను ఉండును.

కాంస్యం

మూ. కాంస్యంచ ద్వివిధం ప్రోక్తం పుష్పతైలిక భేదతః
పుష్పం శ్వేతతమం తత్ర తైలికం కపిశప్రభమ్
ఏతయోః ప్రథమం శ్రేష్ఠం సంసేవ్యం రోగశాన్తయే. ౧౨౩౦

తా:—పుష్పకాంస్య మనియు, తైలికకాంస్య మనియు కంచు రెండువిధములు. అందు పుష్పకాంస్యము మిక్కిలి తెల్లగనుండును. తైలిక కాంస్యము కపిశవర్ణముకలదిగనుండును. వీనిలో శ్రేష్ఠమైనది పుష్పకాంస్యముగనుక రోగనివారణ కొరకు దీనినే సేవించవలయును.

కాంస్యగుణాః

మూ. కాంస్యం కషాయం తిక్తోష్ణం లేఖనం విశదం సరమ్
రూక్షం గురుచ చక్షుష్యం కఫ పిత్త హరం పరమ్. ౧౨౩౧

తా:—కంచు కషాయ తిక్త రసములు గలదిగను, ఉష్ణవీర్యము గలదిగను, లేఖనకారిగను, విశదగుణముగలదిగను, సరగుణముగలదిగను, రూక్షముగను, గురుగుణముగలదిగను, నేత్రములకు హితకారిగను, కఫపిత్తములను హరించునదిగను నుండును.

రీతికా

మూ. రీతికా ద్వివిధా జ్ఞేయా తత్రాద్యా రాజరీతికా
కాకతుణ్డీ ద్వితీయా సా తయో రాద్యా గుణాధికా. ౧౨౩౨

తా:—రాజరీతికయనియు, కాకతుండి యనియు ఇత్తడి రెండువిధములు. అందు రాజరీతిక యను ఇత్తడి శ్రేష్ఠమైనది.

రీతికాగుణాః

మూ. రీతికా యుగళం రూక్షం సతిక్తం లవణం సరమ్
శోధనం పాణ్డురోగఘ్నం కృమిఘ్నం లేఖనం హిమమ్. ౧౨౩౩

తా:—రెండువిధములైన ఇత్తడి రూక్షముగను, తిక్త లవణ రసములు గలదిగను, సరగుణము గలదిగను, శోధనను చేయునదిగను, పాండురోగము క్రిమిరోము వీనిని హరించునదిగను, లేఖనకారిగను, శీతవీర్యముగను ఉండును.

శోధనం

మూ. సన్తప్తా కాంజికే క్షిప్తా తామ్రా స్యా ద్రాజరీతికా
కాకతుణ్డీతు కృష్ణా స్యా న్నాసౌ సేవ్యా విజానతా. ౧౨౩౪

తా:—రాజరీతికయను ఇత్తడిని నిప్పులోకాచి కాంజికములో వైచినయెడల తామ్రవర్ణము గలదియగును. కాకతుండిని నిప్పులోకాచి కాంజికములో ముంచినయెడల నల్లని రంగుగలదియగును. దీనిని బుద్ధిమంతులు సేవించకూడదు.

రీతికాంస్యయో శ్శోధనమారణే

మూ. రాజరీతి స్తథా ఘోషం తామ్రవ చ్ఛోధయే ద్భిషక్
తామ్రవ న్మారణఞ్చాపి తయో రుక్తం బిషగ్వరైః. ౧౨౩౫

తా:—రాజరీతికయను ఇత్తడిని, పుష్పకాంస్యమను కంచును తామ్రమును వలె శోధనము చేసి భస్మము చేయవలయును.

సిన్దూరమ్

సిన్దూరం నిమ్బుకద్రావైః పిష్ట్వా వహ్నౌ విశోషయేత్
తత స్తణ్డుల తోయేన తథాభూతం విశుధ్యతి. ౧౨౩౬

సిన్దూర ముక్తం వీసర్ప కుష్ఠ కణ్డూ విషాపహమ్
భగ్నసన్ధాన జననం వ్రణశోధన రోపణమ్. ౧-౨౩౭

తా:—సిందూరమును నిమ్మకాయరసముతో నూరి ముద్దజేసి ఒకపాత్రయందుంచి పొయి మీదబెట్టి శోషింపజేయవలయును. అనగా నీరు యిగిరిపోవువరకు నిప్పులమీద నుంచవలయునని భావము. పిమ్మట తండులోదకముతో నూరి పైవిధముననే చేసిన యెడల సిందూరము శుద్ధమగును. సిందూరము విసర్పము, కుష్ఠము, దురద, విషదోషము వీనిని హరించునదిగను, విరిగిన యెముకలను అతుకొనునటుల చేయునదిగను, వ్రణములను శోధించునదిగను, మాన్పునదిగను ఉండును.

శిలాజతు

మూ. నిదాఘే ఘర్మసన్తప్తా ధాతుసారం ధరాధరాః
నిర్యాసవ త్ప్రముఞ్చన్తి తచ్ఛిలాజతు కీర్త్యతే. ౧-౨౩౮

తా:—గ్రీష్మఋతువునందు పర్వతములు సూర్యరశ్మిచే తపింపబడి శిలలనుండి హేమాది ధాతువులయొక్క సారమును చెట్లనుండి నిర్యాసము (బంక) స్రవించు విధమున నొకవిధమైన జిగురుగల పదార్థమును వెలికిగ్రక్కుచుండును దీనిని శిలాజతు అందురు.

శిలాజతు కరణమ్

మూ. ముఖ్యాం జిలాజతుశిలాం సూక్ష్మఖణ్డాం ప్రకల్పయేత్
నిక్షిప్యాత్యుష్ణపానీయే యామైకం స్థాపయే త్సుధీః. ౧-౨౩౯

మర్దయిత్వా తతోనీరం గృహ్ణీయా ద్వస్త్ర గాలితమ్
స్థాపయిత్వాచ మృత్పాత్రే ధారయేదాతపే బుధః. ౧-౨౪౦

ఉపరిస్థం ఘనం యత్స్యాన్నిక్షిపే దన్యపాత్రకే
ధారయే దాతపే తస్మా దుపరిస్థం ఘనం నయేత్. ౧-౨౪౧

అథ స్థితఞ్చ యచ్ఛేషం తస్మి న్నీరం వినిక్షిపేత్
విమర్ద్య ధారయేద్ఘర్మే పూర్వవచ్చైవ తన్నయేత్. ౧-౨౪౨

ఏవం పునః పున ర్నీత్వా ద్విమాసాభ్యాం శిలాజతు
భూయా త్కార్యక్షమం వహ్నౌ క్షిప్తం లిఙ్గోపమం భవేత్
నిర్ధూమఞ్చ తతశ్శుద్ధం సర్వకార్యేషు యోజయేత్. ౧-౨౪౩

తా:—శిలాజతుముక్కలను సూక్ష్మచూర్ణముచేసి దానిని ఉష్ణోదకము నందువైచి మూడు గంటలకాలము ఉంచవలయును. పిమ్మట ఆనీటిని చక్కగాపిసికి వస్త్రగాలితముచేసి మృత్పాత్రయం

దుంచి యెండలో బెట్టవలయును. పైవిధమున నెండలో బెట్టినపాత్రలో పైభాగమున ఘనీభవించి యుండుదానిని యెత్తి వేరొక పాత్రయందుంచుకొనవలయును. మరల దాని నెండలో బెట్టవలయును. పూర్వోక్తప్రకారము శిలాజతును తీసికొనగా నడుమున శేషించియుండుదానిలో మరల వేడినీళ్ళుపోసి పిసికి వడబోసి యెండలో బెట్టుచు పైవిధముననే శిలాజతును గ్రహించవలయును. ఇటుల మాటి మాటికి ఎండలో బెట్టుచు పైభాగమున ఘనీభవించి యుండుదానిని గ్రహించుచు రెండుమాసముల కాలము ఇటులచేయుచుండినయెడల శిలాజతు సిద్ధమగును. దీనిని అగ్నిపైనుంచిన పొగలేకుండ లింగాకారమును జెందును. ఇట్టి శిలాజతును శుద్ధిజేసి సమస్తవ్యాధులయందు నుపయోగించ తగియుండును.

శోధనమ్

మూ. అథోష్ణకాలే రవితాపయుక్తే వ్యభ్రే నివాతే సమభూమిభాగే
చత్వారి పాత్రాణ్యసితాయసాని న్యస్యాతపే దత్తమనోవధానః.

శిలాజతుశ్రేష్ఠ మవాప్య పాత్రే ప్రక్షిప్య తోయం ద్విగుణం తతోఽస్మాత్
ఉష్ణం తదర్ధం శ్రిత మత్ర దత్త్వా విశోధయే త్తన్మృదితం యథావత్.

తతస్తు యత్కృష్ణ ముపైతి చోర్ధ్వం సన్తానికా వ ద్రవిరశ్మి యోగాత్
పాత్రాత్త దన్యత్ర తతో నిదధ్యాత్ తస్యాన్తరే చోష్ణజలం నిధాయ.

తతశ్చ తస్మా దపరత్ర పాత్రే తస్మాచ్చ పాత్రా దపరత్ర భూయః
పున స్తతోఽన్యత్ర నిధాయ కృష్ణం యత్సంహృతం తత్పున రాహరేచ్చ.

యదా విశుద్ధం జల మచ్ఛ మూర్ధ్వమ్ ప్రసన్నభావా న్మల మేత్యధస్తాత్
తదా త్యజే త్తత్సలిలం మలఞ్చ శిలాజతు స్యా జ్జలశుద్ధ మేవమ్. ౧౨౪౮

తా:— వేసవికాలమునందు ఆకాశము మేఘరహితముగనుండి సూర్యుడు ప్రకాశించుచున్నపుడు గాలిలేని సమప్రదేశమునందు నాలుగు నల్లని యినుపపాత్రములను చక్కగ ఎండతగులునటుల నుంచుకొనవలయును. పిమ్మట పూర్వోక్తశిలాజతును ఒకపాత్రయందుంచి శిలాజతుకు రెండింతలు వేడినీటినిబోసి ఆనీటిలో సగము మిగులునటుల కాచి పిసికి మరియొక పాత్రలోనికి వడబోసి ఎండలో నుంచవలయును. అట్లుచేయగా మీగడవలె పైన నల్లగకట్టియుండుదానిని తీసి వేరొక పాత్రయందుంచి అందు వేడినీటినిపోసి పిసికి ఎండలో బెట్టవలయును. మరల నాపాత్రలో సయితము యెండవేడిమివలన మీగడవలె శిలాజతు నీటిమీద తేలుచుండును దానిని వేరొకపాత్రయందుంచి మరల దానిలో నుష్ణోదకమునుబోసి ఎండలోనుంచవలయును.

ఇటులచేయగా నీటిమీద మీగడవలె తేలుచునుండు శిలాజతును మాత్రము గ్రహించవలయును. ఈ విధముగ జలముస్వచ్ఛముగనగువరకు వేడినీటిని బోయుచు నెండలోబెట్టుచు పైకి తేలిన శిలాజతును వేరొకపాత్రలోనికిజేర్చుచు నుండవలయును.

పాత్రియందలి జలము స్వచ్ఛమై మలము పాత్రియొక్క అడుగు భాగమున ఎప్పుడు చేరునో అప్పుడు జలముపైన తేలియుండు శిలాజతును మాత్రము శుద్ధమైనదని గ్రహించి జలమును, అధోభాగమునందుండు మలమును విసర్జించవలయును.

శుద్ధశిలాజతు పరీక్షా

మూ. వహ్నౌ క్షిప్తస్తు నిర్ధూమం యత్తు లిఙ్గోపమం భవేత్
తృణాగ్రేణామ్భసి క్షిప్త మధోగలతి తన్తువత్
గోమూత్రగన్ధి మలినం జ్ఞేయం శుద్ధం శిలాజతు. ౧౨౯

తా:—శుద్ధ శిలాజతును అగ్నిపైవైచిన యెడల లింగాకారముగను, నిర్ధూమముగను ఉండును, మఱియు గడ్డిపరకతో కొంచెము శిలాజతును యెత్తి నీటిలోవైచినయెడల దారమువలె క్రిందకుదిగిపోవును. గోమూత్రమువాసనవంటివాసన గలిగి నల్లగనుండు శిలాజతును శుద్ధమైనదని తెలియవలయును.

శిలాజతుగుణాః

మూ. శిలాజతు రసాయనం కటుక తిక్త ముష్ణం కృమి
క్షయోదరభి దశ్మరీ శ్వయథు పాణ్డు కణ్డూహరమ్
ప్రమేహ వమి కుష్ఠజి త్కఫ సమీర దుర్నామహృద్వలీ
పలితమానసానపి సకాసకృచ్ఛ్రప్రణుత్. ౧౩౦

తా:—శిలాజతు రసాయనగుణముగలదిగను, కటుతిక్తరసములు గలదిగను, ఉష్ణవీర్యముగలదిగను, కృమిరోగము, క్షయ, ఉదరము, అశ్మరి, వాపు, పాండువు, దురద, ప్రమేహము, వాంతి కుష్ఠము, కఫము, వాతము, అర్శస్సు, శరీరము ముడతలుపడుట, వెంట్రుకలు నెరయుట, ఉన్మాదము మొదలగు మానసికరోగములు, దగ్గు, మూత్రకృచ్ఛ్రము వీనిని హరించునదిగను నుండును.

అశుద్ధశిలాజతుదోషాః

మూ. అశుద్ధం దాహ మూర్ఛ్ఛచ భ్రమ పిత్తాస్ర శోషతాః
శిలాజతు ప్రకురుతే మాన్ద్యమగ్నేశ్చ విడ్గ్రహమ్. ౧౩౧

తా—శుద్ధిజేయని శిలాజతు తాపము, మూర్ఛ, భ్రమ, రక్తపిత్తము, శోష, అగ్నిమాన్ద్యము మలబంధము వీనిని కలిగించును.

పారదః

మూ. రసో విప్రః సితో రక్తః క్షత్రియః పీత ఊరుజః
శూద్రః కృష్ణ ఇతి ప్రోక్తో వర్ణభేదా చ్చతుర్విధః. ౧౩౨

తా:—శ్వేత (బ్రాహ్మ) రక్త (క్షత్రియ) పీత (వైశ్య) కృష్ణ (శూద్ర) భేదములచే రసము నాలుగువిధములుగ నుండును.

మూ. బ్రాహ్మణః కల్ప్యతే కల్పే గుటికాయాం చ బాహుజః
ధాతువాదే తథా వైశ్యః శూద్ర శ్చేతరకర్మణి. ౧-౨౫౩

తా:—బ్రాహ్మజాతిరసమును రసకల్పములయందును, క్షత్త్రిజాతిరసమును రసగుటికలు జేయుటయందును, వైశ్యజాతిరసమును రసవాదమునందును, శూద్రజాతిరసమును ఇతర కార్యములయందును ఉపయోగించ వలయును.

మూ. అన్తస్సునీలో బహి రుజ్జ్వలాఙ్గో
మధ్యాహ్నసూర్య ప్రతిమప్రకాశః
శస్తో ఽథధూమ్రః పరిపాణ్డుర శ్చ
చిత్రో న యోజ్యో రసకర్మసిద్ధ్యై. ౧-౨౫౪

తా:—లోపల నీలవర్ణము గలదియు, వెలుపల మిక్కిలి తెల్లని ప్రకాశము గలదియు, పట్టపగటి సూర్యునివలె ప్రకాశించుచుండు నట్టిదియునగు రసము శ్రేష్ఠమైనదిగ నుండును, ధూమ్రవర్ణము గలదియు, మిక్కిలి తెల్లనిదియు, నానావర్ణములు గలదియు నగు రసమును రసకర్మలయం దుపయోగించరాదు.

మూ. పూర్వై ర్దోషా రసేన్ద్రస్య యే చ ప్రోక్తా మనీషిభిః
అత స్తేషాం ప్రశా న్త్యర్థం ప్రోచ్యతే కర్మ సాంప్రతమ్. ౧-౨౫౫

తా:—పూర్వాచార్యులు రసమునందు యేయేదోషములు గలవని వచించిరో ఆయాదోషములు హరించుటకొఱకు శోధనకర్మను చెప్పెదను.

మూ. మల శిఖి విషనామానో రసస్య నైసర్గికా స్త్రయో దోషాః
మూర్ఛాం మలేన కురుతే శిఖినా దాహం విషేణ మృత్యుఞ్చ. ౧-౨౫౬

(అన్యచ్చ)

మూ. మలేన మూర్ఛాం దహనేన దాహమ్
విషేణ మృత్యుం వితనోతి సూతః
మలాది దోషత్రయ మేత దత్ర
నైసర్గికం శుద్ధి మతో ఽభిధాస్యే. ౧-౨౫౭

తా:—పాదరసమునందు మలదోషము, విషదోషము, వహ్నిదోషము నను మూడు అతితీవ్రములైన నైసర్గికదోషములు గలవు. అందు మలదోషము మూర్ఛను, వహ్నిదోషము తాపమును, విషదోషము మరణమును కలిగించును.

ఇచ్చట వివరింపబడిన వహ్ని, మల, విషదోషములు మూడును క్రిందజెప్పబోవు సప్తదోషములలో చేర్పబడియున్నను ఈమూడుదోషములు అత్యంతహానికరములైనందున ప్రత్యేకముగ జెప్పబడినటుల తోచుచున్నది. ఈవిషయమున భావమిశ్రులు.

వహ్ని ర్విషం మలశ్చేతి ముఖ్యా దోషా స్త్రయో రసే
ఏ తే కుర్వన్తి సన్తాపం మృతిం మూర్ఛాం నృణాం క్రమాత్
అన్యేపి కథితా దోషా భిషగ్భిః పారదే యది
తథాప్యేతే త్రయో దోషా హరణీయా విశేషతః.

పారదమునందు గలదోషములలో వహ్ని, విష, మల దోషములు మూడును వరుసగా సంతాపమును, మరణమును, మూర్ఛను కలిగించును. పారదమునందితర దోషములుండినను ఇవి మూడును ముఖ్యముగ హానిని కలుగజేయును. కావున జాగరూకతతో పైదోషములను పోగొట్టవలయునని వచించిరి.

మూ. నాగో వఙ్గో మలో వహ్ని శ్చాఞ్చల్య ఞ్చ గిరి ర్విషమ్
పారదే కఞ్చుకా స్సప్త సన్తి నైసర్గికా ఇమే. ౧౨౫౮

తా:—పారదమునందు నాగదోషము, వంగదోషము, మలదోషము, వహ్నిదోషము, చాంచల్యము, గిరిదోషము, విషదోషమునను నీయేడును నైసర్గికదోషములనియు ఇవియే సప్తకఞ్చుక దోషములనియు, ఈ గ్రంథకర్తనుడిజెను. కాని ఇయ్యది రసతంత్ర సంప్రదాయములకు విరుద్ధముగనున్నది.

ఈశ్లోకమునందు చెప్పబడిన ఏడుదోషములలో మలదోషము, వహ్నిదోషము, చాంచల్యము, గిరిదోషము, విషదోషము నను నీయైదును నైసర్గికదోషములనియు, నాగ వంగ దోషములు రెండును ఔపాధిక దోషములనియు,

"మలం విషం వహ్నిగిరిత్వ చాపలం నైసర్గికం దోష ముశన్తి పారదే
ఉపాధిజౌ ద్వౌ త్రపు నాగయోగజౌ దోషౌ రసేన్ద్రే కథితౌ మునీశ్వరైః"

అనుశ్లోకముచే భావప్రకాశమునందు వివరింపబడియున్నది. ఇతర తంత్రములయందు ఈ క్రిందివిధముగ:

"విషం వహ్ని ర్మల శ్చేతి దోషా నైసర్గికా స్త్రయః
రసే మరణ సన్తాప మూర్ఛానాం హేతవః క్రమాత్.
యౌగికౌ నాగ వఙ్గౌ ద్వౌ తౌ జాడ్యాధ్మాన కుష్ఠదౌ
ఔపాధికాః పున శ్చాన్యే కీర్తితా స్సప్త కఞ్చుకాః"

అని పారదమునందు నైసర్గికదోషములు, ఔపాధికదోషములు, కంచుకదోషములు ప్రత్యేకముగనున్నటుల వివరింపబడియున్నవి.

సప్తకంచుక దోషములేవన:—

పర్పటీ పాటనీ భేదీ ద్రావీ మలకరీ తథా
అన్ధకారీ తథాధ్వాంక్షీ విజ్ఞేయా స్సప్త కఞ్చుకాః.

పర్పటి, పాటని, భేదిని, ద్రావి, మలకరి, అంధకారి ధ్వాంక్షి, అనుయేడును కంచుక దోషములని రసేంద్రభాస్కరమునందు జెప్పబడియున్నవి.

రసస్యసాధారణశోధనమ్.

మూ. రక్తేష్టికా నిశా ధూమసారోర్ణా భస్మ చూర్ణకైః
జమ్బీర ద్రవ సంయుక్తై ర్నాగ దోషాపనుత్తయే. ౧౨౬౧

తా:—ఇటుకరాతిపొడి, పసుపు, కరిదుమ్మ, వెంట్రుకలతుట్టెలు, సున్నము, వీనినిఒక్కొక్కదానిని పాదరసమునకు పదునారవభాగముగ గ్రహించి ఖల్వమునందు వైచి నిమ్మకాయల రసముతో ప్రత్యేకముగ నొక్కొక్కడనము మర్దించి ఆమ్లజలముతో కడిగినయెడల నాగదోషము నశించును.

మూ. విశాలాఙ్కోలమూలానాం రజసా కాఞ్జికేన చ
శనై శ్శనై స్స్వహస్తేన వఙ్గదోష విముక్తయే. ౧౨౬౨

తా:—పాపరవేరు, ఊడుగవేళ్ళు వీని చూర్ణమును పాదరసమునకు ప్రత్యేకముగ పదునారవపాలు గ్రహించి కాంజికముచే మర్దించి నీటితో కడిగిన యెడల వంగదోషము నశించును.

మూ. రాజవృక్షస్య మూలోత్థ చూర్ణేన సహ కన్యకా
మలదోషాపనుత్త్యర్థం చిత్రకో వహ్నిదూషణమ్. ౧౨౬౩

తా:—పాదరసమునకు పదునారవపాలు రేలవేరుచూర్ణమును చేర్చి కలబందరసముతో మర్దించి పైవిధముగ క్షాళన మొనర్చినచో మలదోషము నశించును. చిత్రమూల చూర్ణమును చేర్చి మర్దించినచో వహ్నిదోషము నశించును.

మూ. చాఞ్చల్యం కృష్ణధత్తూరో గిరిం హన్తి కటుత్రయమ్.
త్రిఫలా విషనాశాయ కన్యకా సప్త కఞ్చుకాన్. ౧౨౬౪

తా:—పాదరసమును నల్లయుమ్మెత్తాకురసముతో మర్దించినయెడల చాంచల్యదోషము త్రికటుకచూర్ణమును చేర్చి మర్దించినచో గిరిదోషము, త్రిఫలాచూర్ణముతో మర్దించిన విషదోషము కలబందరసముతో మర్దించిన సప్తకంచుకదోషములు నశించును.

అన్యఃప్రకారః

మూ. ఆరగ్వధో హన్తి మలం ప్రయత్నాత్
కుమారికా సప్త హి కఞ్చుకాంశ్చ

అఙ్కోలమూలశ్చ విషం నిహన్యా
ద్రసస్య వహ్నిః కిల పావక శ్చ. ౧_౨౬౫

ప్రత్యేకం సప్తవారశ్చ మర్దితః పారదో భవేత్
తదావిశుద్ధతాం యాతి సర్వయోగార్హితో భవేత్. ౧_౨౬౬

తా:—రేలవేరు మలదోషములను, కలబంద సప్తకంచుక దోషములను, ఊడుగవేరు విషదోషమును, చిత్రమూలము వహ్నిదోషమును బోగొట్టును.

పై ద్రవ్యములతో నొక్కొక్కదానితో నేడేసిసారులు మర్దించిన యెడల రసము శుద్ధమై సర్వయోగములయందును చేర్చుకొనతగినదగును.

(అన్యచ్చ)

మూ. కుమారీ త్రిఫలా వ్యోష చిత్రకం నిమ్బుకం రసమ్
దినైకం మర్దితం కృత్వా శుద్ధో భవతి పారదః. ౧_౨౬౭

ఆరనాళేన చోష్ణేన క్షాళయే త్ప్రతిమర్దనమ్
రసం తత్ర ప్రయాతన్తు శోషయిత్వాథ పాతయేత్
గృహీత్వా ప్రక్షిపే త్పూతం స్యాదేవం పారద శ్శుచిః. ౧_౨౬౮

తా:—కలబంద, త్రిఫలములు త్రికటుకములు, చిత్రమూలము, నిమ్మకాయరసము వీనితో ప్రత్యేకముగ నొక్కొక్క దినము మర్దించుచు వేడిగనుండు పుల్లని గంజితో క్షాళనముచేయుచుండవలయును. పిమ్మట రసమును యెండలోనునిచి పాతనా సంస్కారమును చేయవలయును.

పాతనసంస్కారములనుచేసి గ్రహింపబడినరసము శుద్ధమైనదని తెలియవలయును.

మూ. పారదా త్షోడశాంశం తు మిలిత్వా సకలం భిషక్
చూర్ణం ప్రదేయ శ్చ పలం మర్దనే తప్తఖల్వకే. ౧_౨౬౯

తా:—పారదశోధనమునకై చేర్చబడుద్రవ్యముల చూర్ణమును రసమునకు పదునారవపాలు చేర్చవలయును. (పదునారుపలముల రసముతో నొకపలము శోధన ద్రవ్యచూర్ణమును చేర్చవలయును) మఱియు రసమును మర్దించునపుడు తప్తఖల్వమునందువైచి మర్దించవలయును.

మూ. అజాశకృ త్తుషాగ్ని శ్చ ఖనిత్వా భూమి మావపేత్
తస్యోపరి స్థితం ఖల్వం తప్తఖల్వం జగు ర్బుధాః
ఏతన్మర్దనమాఖ్యాతం రససంశుద్ధయే బుధైః. ౧.౨౭౦

తా:—ఒకగుంటత్రవ్వి ఆగుంటలో మేకయెరువు వరిపొట్టు వీనినిచేర్చి నిప్పంటించి దానిపై ఖల్వమునుంచి తప్తముచేయవలయును. దీనిని వైద్యులు తప్తఖల్వమనియు రసమును శుద్ధిచేయునప్పుడు మర్దన సంస్కారము నీఖల్వమునందే చేయవలయుననియు వచించిరి.

శోధనార్థేరసపరిమాణం దేశకాలౌచ

మూ. పలాదూనస్య సూతస్య శతపలాదధికస్య చ
న సంస్కారః ప్రకర్తవ్యః సంస్కారస్స్యాత్తతోఽపరః
శుభేఽహని ప్రకర్తవ్య ఆరమ్భో రసశోధనే
ఏకాన్తే ధామని శుభే పురాభ్యర్చ్య హి భైరవః. ౧౨౦-౧

తా:—రససంస్కారము చేయునప్పుడు పలమునకంటె తక్కువగాని నూరుపలములకంటె నెక్కువగాని రసమును గ్రహించకూడదు. ఇరువదియైదు పలములనుగాని ఏబదిపలములనుగాని నూరుపలములను గాని గ్రహించవలయును. పంచాంగశుద్ధిగల శుభదినమునందు పాదరసమును సంస్కరించుటకు నారంభించవలయును. పాదరసమును సంస్కరించుటకుపూర్వము భైరవునిపూజించి శుభకరమును ఏకాంతమునునగు రసశాలయందు రససంస్కారముల చేయనారంభించవలయును.

పారదస్య అష్టసంస్కారాః

మూ. స్వేదనం మర్దనఞ్చైవ మూర్ఛనోత్థాపనే తథా
పాతనత్రితయఞ్చాథ బోధనం సునియామనమ్
సుప్రదీపన మిత్యష్టౌ ప్రోక్తాస్సర్వోపయోగినః
సంస్కారా రసరాజస్య రసశాస్త్ర విశారదైః. ౧౨౧

—రసతరంగిణి.

తా:—స్వేదనము, మర్దనము, మూర్ఛనము, ఉత్థాపనము, పాతనము, బోధనము, నియమనము దీపనమునను నీయెనిమిది విధములగు సంస్కారములను రసమునకు చేయవలయునని రసశాస్త్రజ్ఞులు వచించిరి.

స్వేదనమ్

మూ. రసం చతుర్గుణే వస్త్రే రసోనక శరావకే
నియన్త్ర్య దోలాయన్త్రే తు ప్రకల్ప్య దివసం పచేత్. ౧౨౨

సవ్యోష త్రిఫలా వహ్ని కన్యాకల్కే తుషామ్బుని
శేషదోషాపనుత్త్యర్థ మిదం స్వేదన మీరితమ్. ౧౨౩

తా:—తెల్లపాయలనునూరి దొప్పగ చేసి ఆ దొప్పయందు రసమునునిచి నాలుగుపొరల నొకటిగమడచిన వస్త్రముతో కట్టి డోలాయంత్రమున నొకదినమంతయు పక్వము చేయవలయును.

పైప్రకారము పక్వము చేయునపుడు డోలాయంత్రమున స్వేదనముచేయుటకు త్రిఫలములు,

త్రికటుకములు, చిత్రమూలము, కలబంద వీని కల్కమును కడుగునీటితో కలిపి ద్రవద్రవ్యముగ నుపయోగించవలయును. ఇట్లు చేసినచో శేషించినదోషములన్నియు నశించును.

మర్దనమ్

మూ. గృహధూమేష్టికాచూర్ణం తథా దధి గుడాన్వితమ్
లవణాసురి సంయుక్తం క్షిప్త్వా సూతం విమర్దయేత్. ౧౨౮౪

షోడశాంశం ప్రతిద్రవ్యం సూతమానాన్నియోజయేత్
సూతం క్షిప్త్వా సమం తేన దినాని త్రీణి మర్దయేత్. ౧౨౮౫

తా:—కరిదువ్వ, ఇటుకరాయి పొడి, పెరుగు, బెల్లము, సైంధవలవణము, ఆవాలు వీనిని ఒక్కొక్కదానిని పాదరసమునకు పదునారవభాగము చేర్చి మూడు దినములు మర్దించవలయును.

మూర్ఛనమ్

మూ. త్ర్యూషణం త్రిఫలా వన్ధ్యా కన్ద క్షుద్రాద్వయాన్వితమ్
చిత్రకేణ నిశా క్షార కన్యార్క కనకద్రవైః. ౧౨౮౬

సూతం కృతేన క్వాథేన వారాన్సప్త విమర్దయేత్
ఇత్థం సంమూర్ఛిత స్సూతో జహ్యాత్సప్తాపి కఞ్చుకాన్. ౧౨౮౭

తా:—త్రికటుకములు, త్రిఫలములు, అగాకరవేరు, వాకుడు, ములక, చిత్రమూలము, పసుపు, యవక్షారము, వీని చూర్ణములను పాదరసమునందు చేర్చి కలబందరసము, జిల్లేడుపాలు, ఉమ్మెత్తాకు రసము వీనిచే ఏడేసిదినములు మర్దించవలయును. ఇట్లు చేయుటచే రసము మూర్ఛితమై సప్తకంచుక దోషరహితమగును.

ఉత్థాపనమ్

మూ. తత ఉత్థాపయేత్సూత మాతపే నిమ్బుకార్దితమ్
ఉద్ధాపనం విశిష్టన్తు ఊర్ధ్వపాతన యన్త్రకే
ధృత్వాగ్నా వూర్ధ్వభాణ్డస్థం సంగ్రహేత్పారదం శుచిం. ౧౨౮౮

తా:—పైవిధముగ మూర్ఛితమైన పాదరసమును నిమ్మకాయరసముతో మర్దించి యెండలో బెట్టినయెడల ద్రవించి చలించును. దీనిని వస్త్రమునందుంచి పిండవలయును. దీనిని సామాన్యోత్థాపనమందురు.

మూర్ఛితరసమును ఒక భాండమునందుంచి దానిపై నొకభాండమును బోర్లించి సంధిబంధముగావించి పొయ్యిమీదనుంచి రెండుమూడుఝాములు మంటవేసిన క్రింది కుండలోని రసమంతయు ఆవి

రియై పైకుండకు అంటుకొనును. ఈసంస్కారమును చేయునప్పుడు ఒకగుడ్డను చన్నీటిలోతడిపి పైకుండపైన వేయుచుండవలయును. స్వాంగశీతలమైనపిమ్మట పైకుండకు అంటుకొనియుండు శుద్ధరసమును గ్రహించవలయును. దీనిని విశిష్టోత్థాపన సంస్కారమందురు.

ఊర్ధ్వపాతనమ్

మూ. తామ్రేణ పిష్టికాం కృత్వా పాతయే దూర్ధ్వభాజనే
నాగ వఙ్గౌ పరిత్యజ్య శుద్ధో భవతి సూతకః. ౧౨౯

తా:—పైరసమును తామ్రభస్మముతోచేర్చి కాంజికముచే నూరి పిష్టినిచేసి ఒక కుండయందుంచి పైన నొకకుండనుమూసి సంధిబంధముగావించి పొయ్యిమీద బెట్టి క్రింద మంటవైచిన ఆరసము ఆవిరియై పైకుండకు అంటుకొనును; స్వాంగశీతలమైనపిమ్మట నారసమును గ్రహించవలయును. ఇట్లుచేయుటచే రసమునందలి నాగవంగదోషములు నశించి రసము శుద్ధమైనదగును. దీనినే ఊర్ధ్వపాతనమందురు. ఇచ్చట మూడుభాగములు పాదరసమును ఒకభాగము తామ్రభస్మమును కలిపి నిమ్మకాయరసనూరవలయునని కొన్ని రసతంత్రములయందు చెప్పబడియున్నది.

అధఃపాతనమ్

మూ. త్రిఫలా శిగ్రు శిఖిభి ర్లవణా సురి సంయుతైః
నష్ట పిష్ట రసం కృత్వా లేపయే చ్చోర్ధ్వభాజనమ్
తతో దీప్తై రధఃపాత ముత్పలై స్తత్ర కారయేత్ ౧౩౦

తా:—పాదరసమునకు ప్రత్యేకముగ పదహారవభాగము త్రిఫలములు, మునగవిత్తనములు, చిత్రమూలము, సైంధవలవణము, ఆవాలు వీనిని కలిపి కాంజికముతో నూరి ఒకకుండకులోపల పూసి ఆరనిచ్చి ఆకుండను మరియొకకుండపైన బోర్లించి గట్టిగ సంధిబంధముచేసి ఈయంత్రమును క్రింది కుండ మునుగునటుల బురదతోనిండిన గోతియందుంచి పైకుండపై సంప్రదాయానుసారముగ ఏరుడ పిడకలచే పుటముబెట్టినయెడల పైకుండనంటుకొని యుండు రసము క్రిందికుండలోనికి చేరును; దీనినే అధఃపాతన సంస్కారమందురు.

తిర్యక్పాతనమ్

మూ. శ్లక్ష్ణీకృత మభ్రదలం రసేన్ద్రయుక్తం తథారనాలేన
ఖల్వే దత్వా మృదితం యావత్తన్నష్ట పిష్టతా మేతి
కుర్యా త్తిర్యక్పాతన పాతిత సూతం క్రమేణ దృఢవహ్నామ్. ౧౩౧

తా:—పారదమునకు సమముగ ధాన్యాభ్రకమునుచేర్చి కాంజికముచే నూరి ముద్దచేయవలయును. దీనినొకకుండలోనునిచి వేరొకకుండలో చల్లని నీటిని కొంతవరకుపోసి ఈ రెండుకుండల నడ్డము

గవాల్చి వానిముఖములకు చీరమన్నులిచ్చి ఎండించి రసముగలకుండ నడ్డముగనే పొయిమీద బెట్టి పెద్దమంట వేసినయెడల రసము ఎగిరి రెండవకుండలోనుండు నీటిలో చేరును ఈసంస్కారమునే తిర్యక్పాతనమందురు.

బోధనమ్

మూ. భూర్జపత్రే నిధాయాథ రసరాజం నిరోధయేత్
ప్రక్షిప్య సైన్ధవం తోయే దోలాయన్త్రే పచే ద్బుధః. ౧౨౮౨

ఏవం సంస్వేదిత స్సూతో భృశ మాప్యాయితో భవేత్
జాతవీర్యప్రకర్షోహి షణ్డతా మిహాముఞ్చతి. ౧౨౮౩

తా. —రసమునకు పైసంస్కారములవలనగలిగిన షండత్వదోషమునుపోగొట్టుటకై రసమును భూర్జపత్రమునందుంచి గుడ్డనమూటగట్టి సైంధవలవణమును నీటిని కలిపిన ఒక కుండయందు డోలాయంత్రముచే పక్వముచేసినయెడల రసము షండత్వదోషము లేనిదై వీర్యవంతమగును. దీనినే బోధన సంస్కారమనియు, రోధనసంస్కారమనియు వచించెదరు.

నియమనమ్

మూ. నియమ్యో౽సౌ తత స్సమ్య క్చపలత్వనివృత్తయే
కర్కోటీ ఫణినేత్రాభ్యాం వృశ్చికామ్బుజ మార్కవైః
సమంకృత్వారనాలేన స్వేదయేచ్చ దినత్రియమ్. ౧౨౮౪

తా:—రసమునకు స్వేదనాది బోధనాంతములగు సంస్కారములను చేయుటవలన రసము వీర్యవంతమైనదైనను చాపల్యగుణ మధికముగనుండును. కాబట్టి చాపల్యము నివర్తించుటకై నియమన సంస్కారమును చేయవలయును; ఎట్లన:— గొడ్డుకాకరదుంప, సర్పాక్షివేరు, గలిజేరువేరు, తామరదుంప, గుంటగలగరఆకు వీనిని రసమునకు సమముగజేర్చి స్వేదన సంస్కారమునందు జెప్పబడిన విధముగనే డోలాయంత్రమున ఆరనాళముతో మూడు దినములు స్వేదనము చేయవలయును. దీనిని నియమన సంస్కారమందురు.

దీపనమ్

మూ. కాసీసం పఞ్చలవణం రాజికా మరిచాని చ
భూశిగ్రుబీజ మేకత్ర టఙ్కణేన సమన్వితమ్
ఆలోడ్య కాఞ్జికే దోలాయన్త్రేపాకాద్దినై స్త్రిభిః
దీపనం జాయతేసమ్య క్సూతరాజస్య జారణే. ౧౨౮౫

తా:—అన్నభేది, పంచలవణములు, ఆవాలు, మిరియాలు, మునగవిత్తనములు, వెలిగారము వీనిని కాంజికమునందుకలిపి పారదమును డోలాయంత్రమునందు మూడుదినములు వండిన యెడల రసముదీప్తిగలదియై స్వర్ణాది ధాతువులను జీర్ణించుకొనుటకు సమర్థమైనదగును. దీనినే దీపనసంస్కారమనియెదరు.

సంస్కృతరసాభావే హింగులాకృష్టరసః

మూ. అథవా దరదాకృష్టం స్విన్నం లవణామ్బుభాజి దోలాయామ్
రసమాదాయ యథేచ్ఛం కర్తవ్యస్తేన భైషజో యోగః. ౧-౨౮౬

తా:—స్వేదనమర్దనాద్యష్టవిధసంస్కారములచే రసమును శోధనము చేయనోపికలేనివారు ఇంగిలీకమునుండి తీయబడిన రసమును లవణమిశ్రితమైన జలముగల డోలాయంత్రమునందు స్వేదనము చేసి యథేచ్ఛముగ నౌషధయోగములం దుపయోగించుకొనవచ్చును.

హింగులాద్రసాకృష్టిః

మూ. నిమ్బూరసేన సంపిష్టం దరదం ప్రహరం దృఢమ్
ఊర్ధ్వపాతనయన్త్రేణ సఙ్గ్రాహ్యో నిర్మలో రసః. ౧-౨౮౭

తా:—ఇంగిలీకమును నిమ్మకాయరసముతో మర్దించి యెండించి యొక భాండమునందుంచి దానిపైన మరియొక భాండమును బోర్లించి సంధిబంధముగావించి పొయిమీదబెట్టి పక్వముచేసిన యెడల క్రిందికుండలోని ఇంగిలీకములోనుండు రసమంతయు యెగిరి పైకుండయొక్క లోపలి భాగమున అంటుకొనియుండును. ఈ విధముగా నింగిలీకమునుండి రసమును తీయునపుడు బోర్లించిన కుండపైన పేడతోగాని మినపపిండితోగాని కుదురుకట్టి దానిలో చల్లని నీటినిపోయుచుండవలయును. లేక గుడ్డను చన్నీటితోతడిపి కుండపైనవైచి అప్పుడప్పుడు ఆగుడ్డను చన్నీటితో తడుపుచుండవలయును. ఈ విధముగ నింగిలీకమునుండి తీయబడిన రసము నిర్మలమైనదిగనుండును. కాబట్టి దీనిని పైనజెప్పబడిన ప్రకారము స్వేదనముచేసి ఉపయోగించుకొనవచ్చును. దీనినే బాలరసమందురు.

గుణాగుణాః

మూ. సూతోఽశుద్ధతయా గుణంనకురుతే కుష్ఠాగ్నిమాన్ద్యకృమీన్
ఛర్ద్యారోచక జాడ్యదాహమరణం ధత్తే నృణాం సేవనాత్
శుద్ధ స్స్యాత్సకలామయౌఘశమనో యో యోగవాహీ మృతో
యుక్త్యాషడ్గుణగన్ధయు గ్గదహరో యోగేనధాత్వాదిభుక్. ౧-౨౮౮

తా:—అశుద్ధమైన పాదరసము గుణకారికాకపోవుటయేగాక కుష్ఠము, అగ్నిమాంద్యము, కృమిరోగము, వాంతి, అరోచకము, ఆలస్యము, తాపము, మరణము వీనిని గలిగించును. శుద్ధరసమును భస్మముచేసి ఉపయోగించినను సిందూరముచేసి ఉపయోగించినను యోగవాహిగను సమస్తరోగములను

హరించునదిగను ఉండును. షడ్గుణబలిజారితమైన రసము సర్వరోగములను హరించునదిగను సంయోగము వలన స్వర్ణాది ధాతువులను భక్షించు శక్తికలదిగనుఉండును.

మూ. మూర్ఛాభర్తో గదహృత్త్వథైవఖగతిం దత్తే నిబద్ధో ర్ధదః
తద్భస్మా మయవార్ధకాదిహరణం దృక్పుష్టికాన్తిప్రదమ్
వృష్యం మృత్యువినాశనం బలకరం కాన్తాజనానన్దదమ్
శార్దూలాతులసత్త్వకృత్క్రమభుజాం యోగానుసారి స్ఫుటమ్.౧౨౮౯

తా:—మూర్ఛితమైనరసము సర్వరోగములను హరించునదిగను, బద్ధమైనరసము ఆకాశగమనాదిశక్తులను గలిగించునదిగను, ఐశ్వర్యప్రదమైనదిగనునుండును, రసభస్మమును క్రమముగ సేవించిన నానా విధములైన రోగములు ముసలితనము మొదలగువానిని హరించునదిగను, చక్షునిదృష్టి, శరీరకాంతి, పుష్టి వీనిని వృద్ధిచేయునదిగను, వృష్యముగను, మృత్యువును హరించునదిగను, బలకరముగను, స్త్రీలకు ఆనందప్రదముగను. పులియొక్క బలముతో సమానమైన బలము నొసంగునదిగను, యోగవాహిగను నుండును.

(అన్యచ్చ)

మూ. మూర్ఛాం గతో యో హరతే చ రోగాన్
బద్ధో యదా ఖేచరతా ముపైతి
లీనో భవేత్సర్వసమృద్ధిదాయీ
విరాజతే ఽసౌ నితరాం రసేన్ద్రః ౧౨౯౦

తా:— మూర్ఛితమైనరసము సర్వరోగహరముగను, బద్ధమైనరసము ఆకాశగమనాదిసిద్ధుల నొసంగునదిగను, మృతమైనరసము సర్వసమృద్ధిని కలిగించునదిగను నుండును.

మూ. మూర్ఛిత్వా హరతి రుజం బన్ధన మనుభూయ ముక్తిదో భవతి
అమరీకరోతి హి మృతః కోఽన్యః కరుణాకర స్సూతాత్ . ౧౨౯౧

తా:— మూర్ఛితమైనరసము రోగములను హరించునదిగను, బద్ధమైన రసము ముక్తిప్రదముగను, రసభస్మము జరామరణములను హరించునదిగనునుండును, కాబట్టి రసమునకంటె దయాళువగునదెద్దియు లోకమునలేదు.

మూ. అర్థా స్సహాయా నిఖిలఞ్చ శాస్త్రమ్
హాస్తక్రియాకర్మణి కౌశల ఞ్చ
నిత్యోద్యమ స్తత్పరతా చ వహ్నౌ
శేభి ర్గుణై స్సిధ్యతి సూతకేన్ద్రః. ౧౨౯౨

తా:—ద్రవ్యసంపద, సహాయులు, శాస్త్రమున పూర్ణమైనప్రజ్ఞ, హస్తకౌశలము, క్రియాకౌశలము, నిరంతరప్రయత్నము, రససిద్ధియం దాసక్తికలిగియుండుట, పుటపాకాదులయందు యథాశాస్త్రముగ నగ్నిని ప్రయోగింప నెరింగియుండుట అను నీగుణసంపదగలవానికి రససిద్ధిగలుగును.

రసస్య ముఖకరణమ్

మూ. సాస్యోరస స్స్యాత్పటుశిగ్రుతుత్థైః
సరాజికై శ్శోషణకై స్త్రిరాత్రిమ్
పిష్ట స్తత స్స్విన్నతను స్సువర్ణ
ముఖ్యా నయం ఖాదతి సర్వధాతూన్. ౧౨౯౩

తా:—ఉప్పు, మునగపట్ట, మైలుతుత్థము, ఆవాలు, శుంఠి, వీనితో పాదరసమును మూడు దినములు మర్దించి స్వేదన సంస్కారమునుచేసినయెడల రసమునకు స్వర్ణాదిధాతుభక్షణశక్తిగలుగును.

(అన్యచ్చ)

మూ. అథవా బిన్దులీకీశ్చై రసో మర్ద్య స్త్రివాసరమ్
లవణామ్లై ర్ముఖం తస్య జాయతే ధాతుభక్షకమ్. ౧౨౯౪

తా:—పాదరసము, ఆర్ద్రిపురుగులు సైంధవలవణము వీనిని అమ్లవర్గములోని ఏరసముచేతనైనను మూడుదినములు మర్దించిన యెడల పాదరసమునకు ధాతుభక్షణశక్తి కలుగును.

షడ్గుణగన్ధక జారణమ్

మూ. తప్తఖల్వే రసం క్షిప్త్వా అధశ్చుల్యా స్తుషాగ్నిభిః
స్తోకం స్తోకం క్షిపేద్గన్ధ మేవం వై షడ్గుణం చరేత్. ౧౨౯౫

తా:—తప్తఖల్వమునందు రసమునుబోసి కొంచము కొంచముగ గంధకమును వేయుచు ఇట్లు రసమునకు ఆరురెట్లు గంధకమును జీర్ణింపజేయవలెను.

మూ. అథవా కాచ్ఛపే యన్త్రే కార్యం గన్ధక జారణమ్
మృత్కుణ్డే నిక్షిపేన్నీరం తన్మధ్యేచ శరావకమ్. ౧౨౯౬
మహత్కుణ్డ పిధానాభం మధ్యేమేఖలయా యుతమ్
క్షిప్త్వాచ మేఖలామధ్యే సంశుద్ధం రసముత్తమమ్. ౧౨౯౭
రసస్యోపరి గన్ధస్య రజోదద్యా త్సమాంశకమ్
దత్వోపరి శరావఞ్చ భస్మముద్రాం ప్రదాపయేత్. ౧౨౯౮
తస్యోపరి పుటందద్యా చ్చతుర్భి ర్గోమయోత్పలైః
ఏవం పునఃపున ర్గన్ధం షడ్గుణం జారయే ద్బుధః
గన్ధే జీర్ణే భవేత్సూత స్తీక్ష్ణాగ్ని స్సర్వకర్మసు. ౧౨౯౯

తా:—కచ్ఛపయంత్రము నందైనను ఈ క్రింది విధమున గంధకజారణమును జేయవలయును. కంఠమునందు పెద్దదిగనుండు బొద్దు (మేఖల) గల మృత్పాత్రమునందు నీళ్లుపోసి భూమిలోపాతి

బొద్దుసుపైన సరిపోవు మూకుడునుంచి దానియందు పారదమును, పారదమునకు సమముగ గంధకమును పోసి మఱియొక శరావమునుమూసి భస్మముద్రనిడి దానిపై ఆవుపేడతో చేయబడిన నాలుగుపిడకలతో లఘుపుటము వేయవలయును. ఇటుల మాటిమాటికి గంధకమునుజేర్చుచు ఆరుసారులు జీర్ణింపజేయవలయును. ఇట్లుషడ్గుణబలిజారితమైన రసము తీక్ష్ణాగ్నికలదియై సమస్తరసకర్మలయందును ఉపయుక్తముగనుండును.

తద్గుణాః

మూ. సమేగన్ధేతు రోగఘ్నో ద్విగుణే రాజయక్ష్మనుత్
జీర్ణేతు త్రిగుణే గన్ధే కామినీదర్పనాశనః. ౧౩౦౦

చతుర్గుణేతు తేజస్వీ సర్వశాస్త్ర విశారదః
భవేత్పఞ్చగుణే సిద్ధః షడ్గుణే మృత్యు నాశనః. ౧౩౦౧

దినమేకం రసేన్ద్రస్య యోదదాతి హుతాశనమ్
ద్రివన్తి తస్యపాపాని కుర్వన్నపి నలిప్యతే. ౧౩౦౨

తా:—సమభాగగంధకముచే జారితమైనరసము సర్వరోగములను హరించును. ద్విగుణగంధకజారితమైన రసము రాజయక్ష్మను హరించును. త్రిగుణగంధకజారితమైన రసము కామినుల గర్వమునణచును (మిక్కిలి వీర్యవర్ధకముగ నుండునని భావము.) చతుర్గుణగంధక జారితమైన రసమును సేవించినమనుజుడు తేజోవంతుడును సర్వశాస్త్రముల యందుప్రవీణుడును అగును. పంచగుణగంధకజారితమైన రసమును సేవించినమనుజుడు అణిమాద్యష్టసిద్ధులు గలవాడగును. షడ్గుణ బలిజారితమైనరసము మృత్యునాశకముగనుండును. రసమును యథావిధిగ నొకదినము పక్వముజేసినను సమస్తపాపములు నశించును; మఱియు చికిత్సలకొఱకు తానుచేయు పాపకర్మలఫలము వీని నంటదు

రసబన్ధనమ్

మూ. రమ్భా వీరా స్నుహీచైవ క్షీరకఞ్చుకి రేవచ
దినారిశ్చైవ గోరమ్భా మీనాక్షీ కాకమాచికా
ఏభిస్తు మర్దిత సూతః పునర్జన్మ నవిన్దతే. ౧౩౦౩

తా:—అరటిగడ్డరసము, తెల్లగన్నేరు, బొంతజెముడుపాలు, క్షీరకంచుకి, పసుపు, గోరంభ, పొన్నగంటి, కాచాకు వీనితో పాదరసమును మర్దించినయెడల బద్ధమగును.

(అన్యచ్చ)

మూ. పుష్పితమనోజ మన్దిరమధ్యే సూతో నియోజితో యుక్త్యా
బద్ధోభవతి కియద్భిర్దివసైః పుష్ప ప్రభావేణ. ౧౩౦౪

తా:—ఋతుమతియైన స్త్రీయొక్క యోనియందు రసమును యుక్తిగ కొన్ని దినములుంచిన యెడల ఆర్తవపరిభావమువలన పాదరసము బద్ధమగును.

(అన్యచ్చ)

మూ. భూలతా పీవరీమూలం వారిణా మర్దయే ద్దృఢమ్
తన్మూషాం లేపయేన్మధ్యే తన్మధ్యే నిక్షిపే ద్రసమ్. ౧౩౦౫
పఞ్చ టఙ్క పరిమాణాంతాం మూషామఙ్గారకే క్షిపేత్
ఏవం బద్ధోభవే త్సూతో మూషా న్తస్థో దృఢోభవేత్. ౧౩౦౬

తా:— భూలతా (ఎఱ్ఱలు) శతావరి ఈరెంటిని నీటితో మర్దించి అయిదుటంకముల యెత్తుండునటుల రెండు మూసలనుచేసి అందొక దానిలో శుద్ధరసమునుబోసి రెండవమూసను దానిపై బోర్లించి పై కల్కముచేతనే దృఢముగ సంధిబంధముగావించి నిప్పులోబెట్టి యూదినచో రసము బద్ధమగును.

మూ. ముఖమధ్యగత స్తిష్ఠే న్ముఖరోగ వినాశనః
శరీరే క్రిమితే సూతే జరాపలితజిన్నరః. ౧౩౦౭
స్తంభయేచ్ఛస్త్రసఙ్ఘాతం కామోత్పాదనకారకః
పునర్నవం వయఃకుర్యా త్సాధకానాం నసంశయః. ౧౩౦౮

తా:—పైప్రకారము బద్ధమైన రసగుళికను నోటియందుంచుకొనిన ముఖరోగములు నశించును. శరీరమున ధరించినచో ముదిమినశించి వయఃస్థాపనము కలుగును, మఱియు శస్త్రక్షతములనుండి రక్షించును. కామోద్దీపనమును కలిగించును. సాధకులకు నూతన యౌవనమును కలిగించును.

రసమారణమ్

మూ. అపామార్గస్య బీజానాం మూషాయుగ్మం ప్రకల్పయేత్
తత్సమ్పుటే న్యసేత్సూతం మలయూదుగ్ధ మిశ్రితమ్ ౧౩౦౯
ద్రోణపుష్పీ ప్రసూనాని విడఙ్గ మరిమేదకః
ఏతచ్చూర్ణ మధశ్చోర్ధ్వం దత్వా ముద్రాం ప్రదాపయేత్. ౧౩౧౦
తంగోలం ముద్రయేత్సమ్య ఙ్మృణ్మూషాసమ్పుటే సుధీః
ముద్రాం దత్వా శోషయిత్వా తతోగజపుటే పచేత్
ఏవమేకపుటేనైవ జాయతే సూతభస్మకమ్. ౧౩౧౧

తా:—ఉత్తరేణిగింజలను నీటితో మెత్తగనూరి రెండుమూసలను జేసియుంచుకొని అందొక మూసలో తుమ్మిపూలు, వాయువిడంగములు, తెల్లతుమ్మపట్ట వీనిచూర్ణమును సగమువరకుపోసి దానిపైన బ్రహ్మమేడిపాలతోనూరి ముద్దగజేసిన పాదరసమునుంచి మరల దానిపైన పైచూర్ణమునుపోసి

రెండవ మూసను పైనబోర్లించి సంధిబంధముగావించి దీనిని వేరొక మట్టిమూసయందుంచి మరియొక మట్టిమూసను పైనబోర్లించి సంధిబంధముగావించి యెండబెట్టి గజపుటమిడిన యెడల ఒకేపుటముతో రసము చక్కగ భస్మమగును.

(అన్యచ్చ)

మూ. శుద్ధసూతం సమం గన్ధం వటక్షీరై ర్విమర్దయేత్
పాచయే న్మృత్తికాపాత్రే వటకాష్ఠై ర్విఘట్టయేత్. ౧౩౧౨

మూ. లఘ్వగ్నినా దినం పాచ్యం భస్మ సూతం భవేద్ధ్రువమ్
ద్విగుఞ్జం పర్ణఖణ్డేన పుష్టి మగ్ని ఞ్చ వర్ధయేత్. ౧౩౧౩

తా:—శుద్ధరసమొకభాగము శుద్ధగంధకమొకభాగము, ఈరెంటిని మఱ్ఱిపాలతో నూరి మృత్పాత్రమునందుంచి పొయిమీదబెట్టి ఒకదినమంతయు సన్నమంట వేయుచు మఱ్ఱికఱ్ఱతో రుద్దుచుండినయెడల రసము భస్మమగును.

ఈ రసభస్మమును ఒక గురిగింజయెత్తు మొదలు రెండుగురిగింజలవరకును తమలపాకులో పెట్టి మడచి సేవించిన యెడల దేహపుష్టియు అగ్నిదీప్తియు కలుగును.

రససిన్దూరః

మూ. పలద్వయం శుద్ధరసం పలార్ధం శుద్ధగన్ధకమ్
కర్షార్ధం నవసారఞ్చ జమ్బీరేణ విమర్దయేత్. ౧౩౧౪

కాచకూప్యాం క్షిపే చ్చైవ సప్తధా మృదకర్పటైః
విలేప్య కాచకూపీం తా మాతపే శోషయే ద్దృఢమ్. ౧౩౧౫

ఛిద్రభాణ్డే తతః కూపీం న్యసే త్సికతయన్త్రకే
కూపికా కణ్ఠమానేన పూరయే దిష్టవాలుకాః. ౧౩౧౬

పఞ్చ పూజ్యాః కుమార్యశ్చ తతశ్చుల్యాం వినిక్షిపేత్
పచేద్యామాష్టకంచైవ కూపికాంచ క్షణే క్షణే. ౧౩౧౭

సంశోధ్య పాచయే ద్యన్త్రే స్వాఙ్గశీతంసముద్ధరేత్
గ్రాహ్యఞ్చ దరదాకారం దేవదానవదుర్లభమ్. ౧౩౧౮

సేవయే ద్రోగనాశాయ తత్తద్రోగానుపానతః
వల్లంవా వల్లయుగ్మంవా కణయా మధునాసహ. ౧౩౧౯

సేవితం కామినీకామం దర్శయే ద్రతికౌతుకమ్
వీర్యబన్ధకరం శీఘ్రం యోషామదవినాశనమ్. ౧౩౨౦

సిన్దూరం హరవీర్యసమ్భవమిదం రూక్షాగ్నిమాన్ద్యాఽపహమ్
యక్ష్మాది క్షయ పాణ్డు శోఫ ముదరం గుల్మ ప్రమేహాపహమ్
శూలప్లీహ వినాశనం జ్వరహరం దుష్టవ్రణాన్నాశయే
దర్శాంసి గ్రహణీ భగన్దరహరం ఛర్ది త్రిదోషాపహమ్ ౧౩-౨౧

తా:—శుద్ధరసము రెండుపలములు, శుద్ధగంధకము ఒకటిన్నరపలము, నవాసారముఒకటిన్నరకర్షము ఇటులగ్రహించి మొదట రసగంధకములను కజ్జలిచేసి పిమ్మట నవాసారమును అందుచేర్చి నిమ్మకాయరసముతో నన్నింటిని చక్కగ మర్దించి యెండించి గాజుకుప్పెలోబోసి కుప్పెకు ఏడు చీరమన్నులుచేసి యెండబెట్టి అడుగున బెజ్జముగల కుండయందాకుప్పెనుంచి కంఠమువరకు యిసుకనుపోసి అయిదుగురు కన్యలను పూజించి పిమ్మట భాండమును పొయిమీదనుంచి మంటవేయుచు అప్పుడప్పుడు లోహశలాక (ఇనుపకడ్డీ) తో కలియబెట్టుచు యెనిమిదిజాములుగాని, లేక గంధకమంతయు జీర్ణమగువరకుగాని పక్వము చేయవలెను. స్వాంగశీతలమైన పిమ్మట దేవాసురులకు సైతము దుర్లభమైనట్టియు ఇంగిలీకమువలె నెఱ్ఱగ తళతళలాడుచుండునట్టియు సిందూరమును గ్రహించవలయును. పూర్వోక్త రససిందూరమును ఆయారోగములకు తగిన అనుపానములతో సేవించిన యెడల సమస్తరోగములను హరించును. మరియు పైరససిందూరమును వల్లప్రమాణముగాని రెండువల్లములనుగాని పిప్పళ్ళచూర్ణము తేనె ఈయనుపానముతో సేవించిన స్త్రీసంభోగమునం దత్యుత్సాహమును కలిగించును. వీర్యమును బంధించును. స్త్రీలగర్వము నణచును. మరియు రససిందూరము రౌక్ష్యము, అగ్నిమాంద్యము. క్షయ, పాండురోగము, వాపు, ఉదరము, గుల్మము. ప్రమేహము, శూల, ప్లీహరోగము, జ్వరము, దుష్టవ్రణములు. అర్శస్సు గ్రహణి, భగందరము, వాంతి, త్రిదోష ప్రకోపము వీనిని పోగొట్టును.

రససిందూరమును చేయుటయందు సంప్రదాయభేదములు గన్పట్టుచున్నవి. ఇందు గంధక నవాసారములయొక్క భాగవిషయమున "పలార్ధం" "కర్షార్ధం" అనుచోట అరపలమని, అర్ధకర్షమని కొందఱును ఒకటిన్నరపలము ఒకటిన్నరకర్షము అని మఱికొందఱును చెప్పుచున్నారు. ఈరెండును సంప్రదాయమున ఈ క్రిందివిధముగనున్నవి. అరపలము గంధకముతో రెండుపలములరసము ఎప్పుడును మేళనముకాదు కావున అట్టిదానిని కుప్పెయందు పక్వముచేయుట అసాధ్యము. కాబట్టి కుప్పెయందు పక్వముచేయువారు ఒకటిన్నరపలము గంధకము నేజేర్చి కజ్జలిచేసి అందు ఒకటిన్నర కర్షము నవాసారమును కలిపి మర్దించి సిందూరమును చేయుచున్నారు. అరపలమనిచెప్పువారు మొదట అరపలము గంధకమును అర్ధకర్షము నవాసారమును నిమ్మకాయరసముతో నూరి చిన్న మట్టిపిడతకును దానిమూతకును పూసి ఎండించి ఆమట్టిపిడతలో రెండుపలముల పారదమునుపోసి పైమూతమూసి సంధిబంధము కడుజాగరూకతోచేసి వాలుకాయంత్రమున నే యెనిమిదియామములు పక్వముచేయుదురు స్వాంగశీతలమైనపిమ్మట తీసిచూచిన మట్టిపిడతమూతకు ఇంగిలీకమువలె నంటియుండును. ఇయ్యది మిక్కిలి వీర్యవంతముగనుండును. ఈరెండు సంప్రదాయములును వాడుకలోనున్నవి. మట్టిపిడతలలో చేయుసిందూరము తూకమునకు చాలవరకు తగ్గిపోవును.

(అన్యచ్చ) మఱియొకవిధము

మూ. సూతః పఞ్చపల స్స్వదోషరహిత స్తత్తుల్యభాగో బలిః

ద్వా చైతౌ నవసార పాదకలితౌ సమ్మర్ద్యకూప్యాం న్యసేత్
తాంయం త్రేసికతాఖ్యకే తలబిలే పక్త్వార్కయామం హిమమ్
భిత్వా కుఙ్కుమఃఞ్జరం రసవరం భస్మాఽఽదదే
ద్వైద్యరాట్. ౧౩౨౨

మూ. వాతే సక్షౌద్రపిప్పల్యపిచ కఫరుజి త్ర్యూషణం సాగ్నిచూర్ణమ్
పిత్తే సైలా సితాస్యా ద్వ్రిణవతి బృహతీనాగరార్ద్రామృతామ్బు
పుష్టౌసాజ్యత్రియామా హార నయనఫలాశాల్మలీపుష్పవృన్తమ్
కింవా కాన్తాలలాటాభరణరసపతేః స్యాదనూపానమేతత్. ౧౩౨౩

తా:—శుద్ధరసము అయిదుపలములు, శుద్ధగంధకము అయిదుపలములు, నవాసారము రెండున్నరపలము వీనిని నిమ్మకాయ రసముతో నూరి యెండించి కుప్పెలోబోసి వాలుకా యంత్రమున పండ్రెండు యామములు పక్వముజేసి స్వాంగశీతలమైనపిమ్మట కుప్పెనుపగులగొట్టి కుంకుమపువ్వువలె నెఱ్ఱగనుండు సిందూరమును గ్రహించవలయును.

పైసిందూరమును వాతవ్యాధులయందు పిప్పలిచూర్ణము తేనె యనుపానముతోడగు, కఫరోగమునందు త్రికటుకములు, చిత్రమూలము వీని చూర్ణానుపానముతోడను, పిత్తరోగమునందు ఏలకులు చక్కెర వీనితోడను, వ్రణరోగమునందు ములక, శుంఠి, అల్లము, తిప్పతీగ, కురువేరు వీనియనుపానముతోడను, పుష్టికొరకీసిందూరమును సేవించునెడల పసుపు, త్రిఫలములు, బూరుగపుష్పముల తొడిమెలు వీనిచూర్ణము నెయ్యి ఈ యనుపానముతోడను సేవించవలయును.

(అన్యచ్చ)

మూ. భాగోరసస్యత్రియ ఏవభాగా గన్ధస్యమాషఃపవనాశనస్య
సమ్మర్ద్య గాఢం సకలం సుభాణ్డే తాం కజ్జలీం
కాచకృతే నిదధ్యాత్. ౧౩౨౪

సంరుధ్య మృత్కర్పటకైర్వటీనామ్ ముఖే సచూర్ణాం గుటికాఞ్చదత్వా
క్రమాగ్నినాత్రీణిదినాని పక్త్వా తాం వాలుకాయంత్రగతాం.
తతస్స్యాత్. ౧౩౨౫

బన్ధూక పుష్పారుణ మీశజస్య భస్మప్రయోజ్యఞ్చకిలామయేషు
నిజానుపానైర్మరణం జరాఞ్చ హన్త్యస్య వల్లః క్రమసేవనేన. ౧౩౨౬
అపహరతిరోగ బృన్దం ద్రఢయతికాయం మహద్బలం కురుతే
శుక్రశతానిచసూతే సిన్దూరాఖ్యోరసః పుంసామ్. ౧౩౨౭

నిఖిలక్షయ భక్షణ దక్షతరమ్ వ్రణకుష్ఠ భగన్దరమేహహరమ్
బల దీధితి శుక్ర సమృద్ధికరమ్ రసభస్మసమ స్తగదాపహరమ్. ౧౩౨౮

తా:— శుద్ధపాదరసము ఒకపాలు, శుద్ధగంధకము మూడుపాళ్ళు, శుద్ధసీసము లేకసీస భస్మము ఒకపాలు వీనిలో మొదట సీసమును పొయిమీద బెట్టి కరగించి కొంచెము వేడిగనుండునపుడు అందు పాదరసమును బోయవలయును. పిమ్మట దీనిని నూరుకొని గంధకమునుచేర్చి మరల బాగుగ మర్దించి ఈకజ్జలిని గాజుకుప్పెలోబోసి యేడు చీరమన్నులుచేసి ఆకుప్పెయొక్క ముఖమును సున్నముతో చేయబడిన బిరడాతోమూసి మన్ద మధ్యమ తీక్ష్ణాగ్నులచే క్రమముగ మూడుదినములు వాలుకాయంత్రమునందు వండి స్వాంగశీతలమునదీసి మంకెనపువ్వువలె నెఱ్ఱగనుండు రససిందూరమును గ్రహించి వల్లప్రమాణము యుక్తానుపానముతో సేవించినచో సర్వరోగములను హరించును. మరియు జరామరణములనుసయితము రానీయనాపును — ఇచ్చట సీసభస్మమును చేర్చుకొనుపక్షమున ముందుగ రసగంధకములను కజ్జలిచేసి పిమ్మటసీసభస్మమును చేర్చవలయును.

మఱియు ఈరససిందూరము సమస్తరోగములను పోగొట్టి శరీరదార్ఢ్యమును బలమును మిక్కిలివీర్యవృద్ధిని కలిగించును. ఈ రససిందూరము సమస్త క్షయవ్యాధులను పోగొట్టుటయందు సమర్థమైనదిగను, వ్రణములు, కుష్ఠము, భగందరము, మేహము వీనిని హరించునదిగను, దేహబలము, కాంతి, శుక్రము, వీనిని వృద్ధిచేయునదిగను, సర్వరోగహారముగను నుండును

(అన్యచ్చ)

మూ. పలమాత్రం రసంశుద్ధం తావన్మాత్రన్తుగన్ధకమ్
విధివత్కజ్జలీం కృత్వాన్యగ్రోధాఙ్కురవారిణా. ౧౩౨౯
భావనాత్రితయం దత్త్వాస్థాలీమధ్యే నిధాపయేత్
విధాయకాచ్ఛపం యన్త్రం వాలుకాభిః ప్రపూరయేత్. ౧౩౩౦
దద్యాత్తదనుమన్దాగ్నిం భిషగ్యామ చతుష్టయమ్
జాయతే రససిన్దూరం తరుణారుణ సన్నిభమ్. ౧౩౩౧
అనుపాన విశేషేణ కరోతి వివిధాన్గుణాన్
క్షయ కుష్ఠ మరుత్ప్లీహ మేహఘ్నం పాణ్డునాశనమ్. ౧౩౩౨

తా:— పాదరసమొకపాలు, గంధకమొకపాలు వీనిని కజ్జలిచేసి మఱ్ఱియూడలరసముతో మూడుభావనలుచేసి ఎండించి మట్టిపిడతయందుగాని గాజుకుప్పెయందుగాని పోసి కచ్ఛపయంత్రమునందుంచి ఇసుకపోసి మన్దాగ్నిచే నాలుగుయామములు వండినయెడల బాలసూర్యునివలె నెఱ్ఱగ సిందూరించును. కచ్ఛపయంత్రమునకుబదులు వాలుకాయంత్రము నుపయోగించుటయు సంప్రదాయమైయున్నది. పైరససిందూరమును అనుపాన విశేషములతో సేవించిన సర్వరోగహరముగను, క్షయ, కుష్ఠము, వాతరోగము ప్లీహోదరము, మేహము, పాండురోగము వీనిని ముఖ్యముగ హరించునదిగనుఉండును.

విశిష్టానుపానాని

మూ. యథాజల గతం తైలం తత్క్షణాదేవ సర్పతి
ఏవమౌషధమఙ్గేషు ప్రసర్పత్యను పానతః. ౧౩౩౩

తా:—నీటిమీద వైచిన తైలబిందువు వెంటనే అంతటనువ్యాపించుచందంబున అనుపానముతోకూడిన యౌషధము శరీరమునందు శీఘ్రముగ వ్యాపించును.

మూ. పిప్పలీమధునాసార్ధం వాతమేహం హినస్తిచ
త్రిఫలాశర్కరాసార్ధం పిత్తమేహహరఃస్మృతః. ౧౩౩౪

తా:— రససిందూరమును పిప్పలిచూర్ణము తేనె వీనిఅనుపానముతో సేవించిన వాతమేహము నశించును. త్రిఫలాచూర్ణము, చక్కెర వీని యనుపానముతో సేవించిన పిత్తమేహము నశించును.

మూ. పిప్పలీమరిచం శుణ్ఠీ భార్ఙ్గీచ మధునాసహ
కాస శ్వాస ప్రశమనః శూలస్యచ వినాశనః. ౧౩౩౫

తా:—రససిందూరమును పిప్పళ్లు, మిరియాలు, శుంఠి, గంటుభారంగి వీనిచూర్ణము, తేనె వీని అనుపానముతో సేవించినయెడల కాస, శ్వాస, శూల ఈరోగములను హరించును.

మూ. హరిద్రాశర్కరా సార్ధం రుధిరస్య వికారనుత్
త్ర్యూషణం త్రిఫలా వాసా కామలా పాణ్డు మాన్ద్యహృత్. ౧౩౩౬

తా:—రససిందూరమును పసుపు, చక్కెర వీని యనుపానముతో సేవించిన రక్తదోషమును హరించును. త్రికటుకములు, త్రిఫలములు, అడ్డసరము వీని యనుపానముతో సేనించిన కామల, పాండువు, అగ్నిమాంద్యము వీనిని పోగొట్టును.

మూ. పిప్పలీ చిత్రకం పథ్యాతథా సౌవర్చలం క్షిపేత్
అగ్నిమాన్ద్య బద్ధకోష్ఠ హృద్వ్యథా నాశనంపరమ్. ౧౩౩౭

తా:—రససిందూరమును పిప్పళ్ళు. చిత్రమూలము, కరకవలుపు, సౌవర్చలలవణము వీనియనుపానముతో సేవించినయెడల అగ్నిమాన్ద్యము, మలబంధము గుండెనొప్పి ఇవి నశించును.

మూ. శిలాజతు తథైలాచ సితోపల సమన్వితమ్
మూత్రకృచ్ఛ్రే ప్రశస్తోఽయం సత్యం నాగార్జునోదితమ్. ౧౩౩౮

తా:—రససిందూరమును శిలాజతు, ఏలకులు, కలకండ వీని యనుపానముతో సేవించినచో మూత్రకృచ్ఛ్రము నశించును. ఈప్రయోగము నాగార్జునోక్తము.

మూ. లవఙ్గం కుఙ్కుమం పత్రీ హిఙ్గులం కరహాటికా
పిప్పలీ విజయాచైవ సమానీమానికారయేత్. ౧౩౩౯

కర్పూరాదహిఫేనాచ్చ నాగాద్భాగార్ధకం క్షిపేత్
సర్వమేకత్ర సంమర్ద్య ధాతువృద్ధౌ ప్రదాపయేత్. ౧౩౪౦

తా:—లవంగాలు, కుంకుమపువ్వు, ఆకుపత్రి, ఇంగిలీకము, అక్కలకర్ర, పిప్పళ్లు, బంగియాకు వీనిని ఒక్కొక్కభాగముగను, పచ్చకర్పూరము, నల్లమందు, నాగభస్మము వీనినొక్కొక్కదానిని అర్ధభాగముగను గ్రహించి చక్కగ మర్దించి యీయనుపానముతో రససిందూరమును సేవించినయెడల ధాతువృద్ధికలుగును.

మూ. సౌవర్చలం లవఙ్గఞ్చ భూనిమ్బశ్చ హరీతకీ
అస్యానుపానయోగేన సర్వజ్వర వినాశనః. ౧౩౪౧

తా:—రససిందూరము-సౌవర్చలలవణము, లవంగాలు, నేలవేము, కరక్కాయ వీనియనుసాముతో సేవింనదిన సర్వజ్వరములను హరించును.

మూ. తథా రేచకరః ప్రోక్తః సౌవర్చలఫలత్రికాత్
లవఙ్గం కుఙ్కుమఞ్చైన దరదేన చ సంయుతః. ౧౩౪౨
తామ్బూలేన సమంభక్ష్యో ధాతువృద్ధికరః పరః
విదారీ చూర్ణయోగేన ధాతువృద్ధికరో మతః
విజయాదీప్యసంయుక్తో వమనస్య వికారనుత్. ౧౩౪౩

తా:—మరియు సౌవర్చలలవణము, త్రిఫలములు వీనియనుపానముతో సేవించినయెడల విరేచనములను చేయును. లవంగాలు, కుంకుమపువ్వు, ఇంలీకము వీనియనుపానముతో తాంబూలమునందు సేవించిన ధాతువృద్ధికరముగ నుండును, నేలగుమ్మడుగడ్డ చూర్ణానుపానముతో సేవించినను దాతువృద్ధికరముగ నుండును.

బంగియాకు, వాము వీనియనుపానముతో సేనించినచో వాంతులను నిలుపును.

మూ. సౌవర్చలం హరిద్రా చ విజయాదీప్యకస్తథా
అనేనోదరపీడాఞ్చ సద్యోజాతాం వినాశయేత్. ౧౩౪౪

తా:—సౌవర్చలలవణము, పసుపు, బంగియాకు, వాము వీనియనుపానముతో సేవించిన తాత్కాలికమైన కడుపునొప్పిని హరించును.

మూ. చతుర్వల్లం పలాశస్య బీజాచ్చ ద్విగుణం గుడాత్
అస్యానుపానయోగేన కృమిదోష వినాశనః. ౧౩౪౫

తా:—మోదుగగింజలు నాలుగువల్లములు, బెల్లము యెనిమిది వల్లములు గ్రహించి వీనియనుపానముతో రససిందూరమును సేవించినయెడల క్రిమిరోగము నశించును.

మూ. అహిఫేనం లవఙ్గఞ్చ దరదం విజయాతథా
అస్యానుపానత స్సద్య స్సర్వాతీసారనాశనః. ౧౩౪౬

తా:—నల్లమందు, లవంగాలు, ఇంగిలీకము, బంగియాకు వీనియనుపానముతో సేవించినచో సర్వాతిసారములు నశించును.

మూ. సౌవర్చలేన దీప్యేన చాగ్నిమాన్ద్యహరః పరః
క్షుద్బోధజనకశ్చైవ సిద్ధనాగేశ్వరోదితమ్. ౧౩౪౭

తా;—సౌవర్చలలవణము, వాము వీనియనుపానముతో రససిందూరమును సేవించిన యెడల అగ్నిమాంద్యము నశించును. ఆకలిని కలిగించును అని సిద్ధనాగేశ్వరుడు వచించెను.

మూ. గుడూచీ సత్వయోగేన సర్వపుష్టికరః స్మృతః
యుక్తానుపానసహితః సర్వాన్రోగా న్వినాశయేత్: ౧౩౪౮

తా:—తిప్పసత్తుతో సేవించినచో పుష్టిని కలిగించును. మఱియు యుక్తానుపానములతో సేవించిన యెడల సర్వరోగములను హరించును.

రసేన్ద్రస్యపథ్యాపథ్యాని

మూ. సైన్ధవామృత ధాన్యాక జీర కార్ద్రకసంయుతమ్
తణ్డులీయక వార్తాక *పటోలాలాబు సాధితమ్. ౧౩౪౯

తా—సైంధవలవణము, నెయ్యి, ధనియాలు. జిలకర, అల్లము వీనిచేసంస్కరింపబడిన చిఱ్ఱికూర వంకాయలు, పొట్లకాయలు, సొరకాయలు ఇవి రసమును సేవించువానికి హితకరములు.

మూ. గోధూమ జీర్ణశాల్యన్నం గవ్యం క్షీరం ఘృతం దధి
హంసోదకం ముద్గరసం రసేన్ద్రేచ హితం విదుః. ౧౩౫౦

తా:—మరియు గోధుమలు, ప్రాతబియ్యము, ఆవుపాలు, ఆవునెయ్యి, ఆవుపెరుగు, హంసోదకము, పెసలకట్టు ఇవియును రససేవనమునందు హితకరములు.

గ్రన్థాన్తరే

మూ. §అభ్యజ్గ మనిలక్షోభే తైలై ర్నారాయణాదిభిః
అరతౌ శీతతోయేన మస్తకే పరిషేచయేత్. ౧౩౫౧

తా:—రససేవనవలన శరీరమునందు వాతవికారము గలిగెనేని దానిని పోగొట్టుకొనుటకు నారాయణాది తైలములతో అభ్యంగముచేసికొనవలయును.

రససేవనకాలమునందు తాపముచే మనస్సుకు నిలుకడలేనియెడల చల్లని నీటితో శిరస్స్నానమాచరించవలయును.

---

* పా:—పటోలం లాజసాధితం

§ పా:—అభ్యజ్గం మలినే యోజ్యం

మూ. తృష్ణాయాం నారికేలామ్బు ముద్గయూషం సశర్కరమ్
ద్రాక్షా దాడిమ ఖర్జూర కదలీనాంఫలం భజేత్. ౧౩౫౨

తా:—రసమును సేవించుకాలమున రసముయొక్క ప్రభావముచేత దప్పిజనించెనేని టెంకాయనీటినిగాని చక్కెరను కలిపిన పెసలకట్టునుగాని త్రాగవలయును. మఱియు ద్రాక్ష, దానిమ్మపండు, ఖర్జూరపుపండు, అరటిపండ్లు వీనినికూడ సేవించవలయును.

మూ. బృహతీ బిల్వ కూష్మాణ్డం వంశాగ్రం కారవేల్లకమ్
మాషాన్మసూరనిష్పావం కులుత్థాన్లవణం తిలాన్. ౧౩౫౩
లఙ్ఘనోద్వర్తనం స్నానం తామ్రచూడసురానవమ్
అనూపమాంసం ధాన్యామ్లం భోజనం కదలీదలే. ౧౩౫౪
కాంస్యకే గురువిష్టమ్భి తీక్ష్ణంచోష్ణం భృశం తథా
అపథ్యం సూతరాజస్య పురాప్రోక్తం మహర్షిభిః. ౧౩౫౫
కూష్మాణ్డం కర్కటీ కోలం కలిఙ్గం కరమర్దకమ్
కరీరశ్చేతి షట్కాదీ న్రసభుగ్వర్జయేన్నరః. ౧౩౫౬

తా:—ములక, మారేడు, గుమ్మడికాయ, వెదురుమోపు, కాకరకాయ, మినుములు, చిరుశనగలు, అనుములు, ఉలవలు, ఉప్పు, నువ్వులు, లంఘనము, నలుగుబెట్టుకొనుట, స్నానము, కోడిమాంసము, కల్లు, సారాయి మొదలగు మత్తుపదార్థములు, జలప్రాయమగు ప్రదేశమునందు సంచరించు జంతువులమాంసము, పుల్లనీళ్లు, అరటియాకులలోగాని కంచుకంచములోగాని భోజనముచేయుట, గురుపదార్థములు, మలబంధమును గలిగించు పదార్థములు, తీక్ష్ణద్రవ్యములు, ఉష్ణవీర్యములగు ద్రవ్యములు ఇవియన్నియు రససేవమునందపథ్యములని మహర్షులు వచించిరి.

కూష్మాండము (బూడిద గుమ్మడికాయ) కర్కటీ (దోసపండు) కోలము (రేగుకాయలు) కలింగము (కొడిశపాల లేకపుచ్చపండు) కరమర్దకము (పేము) కరీరము (వెదురుమోపు) ననునీ కకారాది ద్రవ్యములారింటినికూడ రసమును సేవించువాడు వర్జించవలయును.

గన్ధకః

మూ. చతుర్ధా గన్ధకః ప్రోక్తో రక్తః పీత స్సితోఽసితః
రక్తోహేమక్రియాసూక్తః పీతశ్చైవ రసాయనే
వ్రణాదిలేపనే శ్వేతశ్శ్రేష్ఠః కృష్ణ స్సుదుర్లభః. ౧౩౫౭

తా:—రక్తవర్ణము, పీతవర్ణము, శ్వేతవర్ణము, కృష్ణవర్ణమునను భేదములచే గంధకము నాలుగు విధములుగ నుండును. ఇందు రక్తవర్ణముగల గంధకము రసవాదమునందును, పీతవర్ణముగల గంధకము రసాయనౌషధములయందును, శ్వేతవర్ణముగల గంధకము వ్రణాదులపైన లేపనముచేయుట యం

దును ఉత్తమములుగ నుండును. కృష్ణవర్ణముగల గంధకము సర్వశ్రేష్ఠముగ నుండును కాని, సులభముగ దొరుకునది కాదు.

గన్ధకశోధనమ్

మూ. సదుగ్ధభాణ్డస్య పటస్థితోఽయం శుద్ధో భవేత్కూర్మపుటేన గన్ధః
ఆభ్యాం కృతాకజ్జలికానుపానైస్సర్వామయఘ్నీ రసగన్ధకాభ్యామ్.

తా:— ఒక భాండములో పాలుబోసి ఆ భాండమునకొక గుడ్డతో వాసనకట్టుకట్టి ఆగుడ్డపై గంధకమును బఱచి దానిపై మూకుడును బోర్లించి సంధిబంధము చేసి పైమూకుడు మాత్రము కనబడుచుండునటుల నొకగుంటలో నా భాండమును పూడ్చి పైన బోర్లించిన మూకుడుపైన లఘుపుటము వేసిన యెడల గంధకమంతయు కరగి కుండలోని పాలలో పడును. స్వాంగశీతలమైన పిమ్మట నాగంధకమును కడిగి గ్రహించవలయును. ఇటుల శుద్ధమైన గంధకమును సర్వౌషధయోగములయందును చేర్చుకొనదగియుండును.

శుద్ధములైన రసగంధకముల కజ్జలి అనుపానవిశేషములచే సమస్తరోగములను హరించును.

గన్ధకగుణాః

మూ. గన్ధకః కటుక స్తిక్తో వీర్యోష్ణ స్తువర స్సరః
పిత్తలః కటుకః పాకే కణ్డూ వీసర్ప జన్తుజిత్. ౧౩౫౯
హన్తి కుష్ఠ క్షయ ప్లీహకఫ వాతా న్రసాయనమ్
అశోధితో గన్ధ ఏష కుష్ఠసన్తాపకారకః
శుక్రౌజఃక్షయ మాబల్యం కరోతి చ రుచిప్రణుత్. ౧౩౬౦

తా:— గంధకము కటు, తిక్త, కషాయ రసములుగలదిగను, ఉష్ణవీర్యముగను, సరగుణము గలదిగను, పిత్తప్రకోపమును కలిగించునదిగను, కటువిపాకముగలదిగను, దురద, విసర్పము, క్రిములు, కుష్ఠము, క్షయ, ప్లీహరోగము, కఫము, వాతము వీనిని బోగొట్టునదిగను, రసాయనగుణముగలదిగను ఉండును. అశుద్ధగంధకము కుష్ఠము, సంతాపము, శుక్రక్షయము, ఓజఃక్షయము, దౌర్బల్యము అరోచకము వీనిని కలిగించును.

హింగులః

మూ. దరద స్త్రివిధః ప్రోక్త శ్చర్మార శ్శుకతుణ్డకః
హంసపాద స్తృతీయస్తు గుణవా నుత్తరోత్తరమ్. ౧౩౬౧
* చర్మార శ్శుక్లవర్ణ స్స్యాత్కిఞ్చిత్పీత శ్శుకాస్యకః
శ్వేతరేఖః ప్రవాలాభో హంసపాద స్స ఉచ్యతే. ౧౩౬౨

---

*పా:— చర్మార స్త్వతిరక్తస్స్యాత్.

తా:— చర్మారమనియు. శుకతుండమనియు, హంసపాదమనియు ఇంగిలీకము మూడు విధములు. అందు చర్మారమునకంటె శుకతుండమును, శుకతుండమునకంటె హంసపాదమును గుణవత్తరములుగానుండును.

చర్మారము తెల్లగను, శుకతుండము కొంచము పచ్చగను, హంసపాదము పగడమువలె నెఱ్ఱగనుండి తెల్లని రేఖలు గలదిగను ఉండును.

ఇంగిలీకము మూడువిధములుగ యీగ్రంథకర్త వివరించియున్నాడు. కాని రసతంత్రప్రవర్తకులు కొందరు హింగుళము రెండువిధములనియే వచించిరి. ఎటులన;— చర్మారము అనునది శుకతుండమను హింగుళమునకు పర్యాయపదమని "రసరత్నసముచ్చయము"

అశుద్ధహిఙ్గులదోషాః

మూ. అశుద్ధోదరదః కుర్యాదాన్ధ్యం క్షైణ్యం క్లమం భ్రమమ్
మోహం మేహఞ్చ సంశోధ్యః క్రమాద్వైద్యైస్తు హిఙ్గులః. ౧౩౬౩

తా:— శుద్ధిచేయని ఇంగిలీకము గ్రుడ్డితనము, ధాతుక్షైణ్యము, క్లమము, భ్రమ, మోహము, మేహము వీనిని కలిగించును. కాబట్టి వైద్యులు ఇంగిలీకమును యథావిధిగ శోధనము చేసియే ఉపయోగించవలయును.

హిఙ్గులశోధనమ్

మూ. మేషీక్షీరేణ దరదం అమ్లవర్గైశ్చ భావితమ్
సప్తవారం ప్రయత్నేన శుద్ధి మాయాతి నిశ్చితమ్. ౧౩౬౪

తా:— మేకపాలతోడను అమ్లవర్గముతోడను యేడేసిభావనలు చేసినయెడల ఇంగిలీకము నిస్సంశయముగ శుద్ధమగును.

మారణమ్

మూ. వల్లమాత్రం తాలపిష్టం శరావే స్థాపయేత్తతః
తస్మిన్నర్కసమం దేయం శకలం దరదస్యచ. ౧౩౬౫
పూరయే దార్ద్రకరసం ద్విగుణం తత్ర బుద్ధిమాన్
పుష్పాణి మాషమాత్రాణి పరితః స్థాపయేత్తతః. ౧౩౬౬
శరావసమ్పుటే దత్వా చుల్ల్యాం మధ్యాగ్నినా పచేత్
ఘటికాత్రయ పర్యన్తం తత ఉత్తార్య పేషయేత్. ౧౩౬౭
తామ్బూలే గుఞ్జమాత్ర స్తుదేయం పుష్టికరం మతమ్
పాణ్డౌ క్షయే చ శూలే చ సర్వరోగేషు యోజయేత్. ౧౩౬౮

తా:—వల్లప్రమాణము శుద్ధతాళక చూర్ణమును శరావమునందుంచి దానిమధ్య కర్షప్రమాణముగల ఇంగిలీకపు ముక్కనుంచి దానిపై ఇంగిలీకమునకు రెండింతలు అల్లపురసమును, మాషప్రమాణముగల లవంగచూర్ణమును ఇంగిలీకముపైపోసి మరియొక శరావమును పైన బోర్లించి పొయిమీదబెట్టి మూడుఘడియలు మధ్యాగ్నితో పక్వముచేసి పొయిమీదనుండి దించి స్వాంగశీతలమైనపిమ్మట అందలి ఇంగిలీకపుముక్కను నూరుకొని గురిగింజప్రమాణము తాంబూలముతో సేవించినయెడల శరీరమునకు పుష్టికలుగును. మఱియు నియ్యది పాండువు, క్షయ, శూల మొదలగు సమస్తరోగములయందును అనుపాన విశేషములచే ఉపయోగించదగియుండును.

హింగుళమారణమును గురించి ఈ గ్రంథకర్త వివరించినటుల చేసినపిమ్మటగూడ మఱియొక సంస్కారమును ఈక్రింద వివరించినటుల కొందరు చేయుచున్నారు అల్లపురసమును శుష్కమగువరకు మధ్యాగ్నిచేవండి పిమ్మట జీడిగింజలును, లవంగచూర్ణమును, ఘృతమునుపోసి దగ్ధముచేసి చల్లారిన పిమ్మట ఇంగిలీకపు ముక్కనుతీసి చూర్ణముచేసి అనుపానవిశేషములచే నుపయోగించెదరు.

తాలకమ్

మూ. హరితాలం ద్విధాప్రోక్తం పత్రాఖ్యం పిణ్డసంజ్ఞకమ్
స్వర్ణపత్రం గురు స్నిగ్ధం తనుపత్రంచ భాసురమ్
తత్పత్రతాళకం ప్రోక్తం బహుపత్రం రసాయనమ్. ౧౩౬౯
నిష్పత్రం పిణ్డసదృశం స్వల్పపత్రం తథా లఘు
స్త్రీపుష్పహరణం తత్తు గుణాల్పం పిణ్డతాలకమ్. ౧౩౭౦

తా:—తాళకము పత్రతాళకమనియు పిండతాళకమనియు రెండువిధములుగ నుండును. అందు పత్రతాళకము బంగారురేకులవంటి రేకులు గలదిగను బరువుగను, మెరుపుగలదిగను, పలుచని రేకులు గలదిగను, అనేక పొరలుగలదిగను, రసాయన గుణముగలదిగను ఉండును. పిండతాళకము రేకులులేనిదిగను, పిండాకృతిగను, పొరలు స్వల్పముగ గలదిగను, తేలికగను ఉండును. ఇయ్యది అల్పగుణముగలదిగను, స్త్రీల ఋతురక్తమును హరించునదిగను ఉండును.

అశుద్ధతాలకదోషాః

మూ. అశుద్ధం తాల మాయుర్హృత్కఫ మారుత మేహకృత్
తాపస్ఫోటాఙ్గసఙ్కోచాన్కురుతే తేన శోధయేత్. ౧౩౭౧

తా:—అశుద్ధతాళకము ఆయువును హరించునదిగను కఫము, వాతము, మేహము, తాపము, బొబ్బలు, అవయవములు ముడుచుకొనుట అను నీవికారములను గలిగించునదిగనునుండును. కాబట్టి తాళకమును శుద్ధిజేసియే ఉపయోగించవలయును.

తాలకశోధనమ్

మూ తాలకం కణశః కృత్వా తచ్చూర్ణం కాఞ్జికే క్షిపేత్
దోలాయన్త్రేణ యామైకం తతః కూష్మాణ్డజద్రవైః. ౧౩౭౨

తిలతైలే పచేద్యామం యామఞ్చ త్రిఫలాజలే
చూర్ణోదకే చ యామైకం పక్వం శుధ్యతి తాలకమ్. ౧౩౭౩

తా:—తాళకమును చిన్నచిన్నకణములుగ చేసి వస్త్రమునందుమూటగట్టి డోలాయంత్రమున కాంజికములో నొకజామును, బూడిదగుమ్మడికాయ రసములో నొకజామును, నువ్వులనూనెలో నొకజామును, త్రిఫలాకషాయమున నొకజామును, సున్నపుతేటలో నొకజామును పక్వముచేసినయెడల తాళకము శుద్ధమగును.

శుద్ధతాళకగుణాః

మూ. తాలకం హరతే రోగాన్కుష్ఠం మృత్యుజరాపహమ్
శోధితం కురుతే వీర్యం కాన్తిం వృద్ధిం తథాఽఽయుషః. ౧౩౭౪

తా:—శుద్ధతాళకము సర్వరోగహరముగను, విశేషముగ కుష్ఠరోగమును హరించునదిగను జరామరణములను పోగొట్టునదిగను. వీర్యము, కాంతి, ఆయుస్సు వీనిని వృద్ధిచేయునదిగను నుండును.

తాలకమారణమ్

మూ. సదలం తాలకం శుద్ధం పౌనర్నవ్యా రసేన తు
ఖల్వే విమర్దయే దేకదినం పశ్చాద్విశోషయేత్. ౧౩౭౫

సంశోష్య గోలకం తస్య కుర్యాత్తచ్చ విశోషయేత్
తతః పునర్నవాక్షారైః స్థాల్యర్ధన్తు ప్రపూరయేత్. ౧౩౭౬

తత్ర తద్గోలకం ధృత్వా పున స్తేనైవ పూరయేత్
ఆకణ్ఠం పిఠరం తస్య పిధానం ధారయే న్ముఖే. ౧౩౭౭

స్థాలీం చుల్ల్యాం సమారోప్య క్రమాద్వహ్నిం వివర్ధయేత్
దినాన్య న్తరశూన్యాని పఞ్చ వహ్నిం ప్రదీపయేత్. ౧౩౭౮

ఏవం తు మ్రియతే తాలం మాత్రా తస్యైకరక్తికా
అనుపానాన్యనేకాని యథాయోగ్యం ప్రయోజయేత్. ౧౩౭౯

తా:—శుద్ధిజేసిన పత్రితాళకమును ఖల్వమునందుంచి తెల్లగలిజేరురసముతో నొకదినము మర్దించి గోళకముచేసి యెండించి తెల్లగలిజేరు బూడిదెను ఒక సన్నమూతిగల చిన్నకుండను సగము వరకుపోసి దానిపైన తాళకగోళమునుంచి దానిపైన కుండయొక్క మూతివరకు మరల గలిజేరు బూడిదనుపోసి మూతబెట్టి ఆకుండను పొయిమీదనుంచి ఐదుదినములు రాత్రియు పగలును ఎడతెగకుండ సన్ననిమంటవేయుచు క్రమముగ అగ్నిని వృద్ధిజేయుచు పక్వముచేయవలయును. పక్వముచేయునప్పుడు మూతదీసిచూచుచు పొగ వెడలుచున్నచో ఆచోట గలిజేరుబూడిదను పైన పొగ నిలుచునటుల వేయు

చుండవలయును. ఇటుల చేసిన యెడల తాళకము భస్మమగును. దీనిని గురిగింజ ప్రమాణము గ్రహించి అనుపాన విశేషములచే యథాయోగ్యముగ నుపయోగించవలయును.

మృతతాలకగుణాః

మూ. హరితాలం కటుస్స్నిగ్ధం కషాయోష్ణం హరేద్విషమ్
కణ్డూ కుష్ఠాఖ్యరోగాస్రవాత పిత్త కఫ వ్రణాన్. ౧౩౮౦

తా:—తాళకభస్మము తీక్ష్ణముగను, స్నిగ్ధముగను, వగరుగను, ఉష్ణవీర్యముగను, విషహరముగను, దురద, కుష్ఠము, రక్తదోషము, వాతము, పిత్తము, కఫము, వ్రణములు వీనిని హరించునదిగను ఉండును.

అశుద్ధమనశ్శిలాదోషాః

మూ. మనశ్శిలా మన్దబలం కరోతి జన్తుం ధ్రువం శోధనమన్తరేణ.
మలస్యబన్ధం కిల మూత్రరోగం సశర్కరం కృచ్ఛ్రగదఞ్చ
కుర్యాత్. ౧౩౮౧

తా:—శుద్ధిచేయని మనశ్శిల బలక్షీణము, మలబంధము, శర్కరాశ్మరి యను మూత్రరోగము మూత్రకృచ్ఛ్రము వీనిని గలిగించును. కావున మనశ్శిలను శుద్ధిచేసియే ప్రయోగించవలయును.

మనశ్శిలాశోధనమ్

మూ. పచేత్త్ర్యహమజామూత్రే దోలాయన్త్రే మనశ్శిలామ్
భావయేత్సప్తధా మూత్రైరజాయాశ్శుద్ధిమృచ్ఛతి. ౧౩౮౨
అగస్తిపత్రతోయేన భావితా సప్తవారకమ్
శృఙ్గబేరరసేవాపి విశుధ్యతి మనశ్శిలా. ౧౩౮౩

తా:—మనశ్శిలను చిన్నచిన్న పెళ్ళలుగా నలియగొట్టి గుడ్డనమూటగట్టి మేకపంచితమునందు డోలాయన్త్రమున మూడుదినములు వండి పిమ్మట మేకపంచితముతో యేడుమార్లు భావనచేసిన యెడల మనశ్శిల శుద్ధియగును.

అవిశాకురసమునందుగాని అల్లపురసమునందుగాని యేడు భావనలు చేసినను మనశ్శిల శుద్ధియగును.

మనశ్శిలాగుణాః

మూ. మనశ్శిలా గురుర్వర్ణ్యా సరోష్ణా లేఖనీ కటుః
తిక్తా స్నిగ్ధా విష శ్వాస కాస భూత *కఫాస్రనుత్. ౧౩౮౪

---

*. పా.:—విషాస్రనుత్

తా:—మనశ్శిల బరువుగను, శరీరమునకు కాంతిని కలిగించునదిగను, సరగుణముగలదిగను, ఉష్ణవీర్యముగలదిగను, లేఖనకారిగను, కటురసముగలదిగను. చేదుగను, స్నిగ్ధగుణముగలదిగను, విషదోషము, శ్వాస, కాస, భూతదోషము, కఫము, రక్తదోషము వీనిని పోగొట్టునదిగను ఉండును.

అభ్రకమ్

మూ. శుక్లం రక్తం తథా పీతం కృష్ణంచైవ యథాక్రమమ్
పినాకం దర్దురం నాగం వజ్రం చేతి చతుర్విధమ్. ౧౩౮౫

తా:—శ్వేతాభ్రకమనియు, రక్తాభ్రకమనియు, పీతాభ్రకమనియు కృష్ణాభ్రకమనియు, అభ్రకము వర్ణభేదములచే నాలుగువిధములుగ నుండును. అందుకృష్ణాభ్రకము పినాకమనియు, దర్దురమనియు, నాగాభ్రకమనియు, వజ్రాభ్రకమనియు నాలుగువిధములుగ నుండును.

మూ. దలాని ముఞ్చత్యనలే పినాకం భేకం స్వరావం కురుతేఽనలస్థమ్
ఫూత్కారరావం భుజగః కరోతి హ్యవిక్రియం వహ్నిగతం
సువజ్రం. ౧౩౮౬

తా:—పినాకమను అభ్రకము నిప్పుమీద వైచినయెడల రేకులు రేకులుగ విడిపోవును. దర్దురమను అభ్రకము నిప్పుమీద వైచినయెడల కప్పఅఱుపు వంటిధ్వనిని చేయును. నాగాభ్రకమును నిప్పుమీద వైచినచో పాము బుసబెట్టినటుల ధ్వనిని చేయును వజ్రాభ్రకమును నిప్పుమీదనుంచినచో యేమార్పును బొందక స్థిరముగ నుండును.

మూ. పినాకం కురుతే కుష్ఠం దర్దురం మృత్యుదాయకమ్
నాగం భగన్దరం కుర్యాద్వజ్రాభ్రం గదబృన్దజిత్. ౧౩౮౭

తా:—పినాకమను అభ్రకము కుష్ఠరోగమును, దర్దురమను అభ్రకము మరణమును నాగాభ్రకము భగన్దరమును కలిగించును. వజ్రాభ్రకము సర్వరోగములను హరించును

అభ్రకశోధనమ్

మూ. ప్రతప్తం సప్తవారాణి నిక్షిప్తం కాఞ్జికేఽభ్రకమ్
నిర్దోషం జాయతే నూనం ప్రక్షిప్తం వాపి గోజలే
త్రిఫలాక్వథితే వాపి గవాందుగ్ధే విశేషతః. ౧౩౮౮

తా:—కృష్ణాభ్రకమును నిప్పుమీదనుంచి కాచి కాంజికములో గాని గోమూత్రములో గాని త్రిఫలాకషాయములో గాని ఆవుపాలలో గాని ముంచవలయును. ఇట్లు యేడుపర్యాయములు చేసినచో కృష్ణాభ్రకము శుద్ధమగును.

(అన్యచ్చ)

మూ. కృష్ణాభ్రకం ధమేద్వహ్నౌ తతః క్షీరే వినిక్షిపేత్
భిన్నపత్రం తతః కృత్వా తణ్డులీయామ్లయోర్ద్రవైః
భావయే దష్టయామం తు ఏవం శుధ్యతి చాభ్రకమ్. ౧౩౫౯

తా:—కృష్ణాభ్రకమును నిప్పుమీదనుంచి కాచి ఆవుపాలలో ఏడుసార్లుముంచవలయును. పిమ్మట రేకులు రేకులుగ విడదీసి చిఱ్ఱియాకురసము, ఏదేని ఆమ్లరసము వీనిలో నొక్కొక్క దానితో యెనిమిదేసిజాములు భావనజేసినయెడల కృష్ణాభ్రకము శుద్ధమగును.

ధాన్యాభ్రకమ్

మూ. పాదాంశశాలిసంయుక్తమభ్రం బద్ధ్వాథ కమ్బలే
త్రిరాత్రం స్థాపయేన్నీరే తత్క్లిన్నం మర్దయేత్కరైః. ౧౩౬౦
కమ్బలాద్గలితం సూక్ష్మం వాలుకాసదృశఞ్చ యత్
తద్ధాన్యాభ్రమితి ప్రోక్తమథ మారణసిద్ధయే. ౧౩౬౧

తా:—కృష్ణాభ్రకమునకు నాలవపాలు శాలిధాన్యమునుచేర్చి రెంటిని కంబళిలో మూటగట్టి మూడుదినములు నీటియందుంచవలయును. బాగుగా నానిన పిమ్మట ఆమూటను చేతితోమర్దించవలయును. ఇటులచేయుగా కంబళినుండి నీటిలోనికిరాలి సన్నని ఇసుకరేణువులవలె నుండెడు దానిని ధాన్యాభ్రకమందురు. దీనిని భస్మముచేయుటకు ఉపయోగించుకొనవలయును.

అభ్రకమారణమ్

మూ. కృత్వా ధాన్యాభ్రకం తచ్చ శోషయిత్వాథ మర్దయేత్
అర్కక్షీరైర్దినం ఖల్వే చక్రాకారఞ్చ కారయేత్. ౧౩౬౨

వేష్టయేదర్కపత్రైశ్చ సమ్యగ్గజపుటే పచేత్
పునర్మర్ద్యం పునః పాచ్యం సప్తవారం పునఃపునః. ౧౩౬౩

తతో వటజటాక్వాథైస్తద్వద్దేయం పుటత్రయమ్
మ్రియతే నాత్ర సన్దేహః సర్వరోగేషు యోజయేత్. ౧౩౬౪

తా:—వజ్రాభ్రకమును ధాన్యాభ్రకముగచేసి దానిని యెండబెట్టి జిల్లేడుపాలతో ఒకదినము మర్దించి చక్రాకారముగ పలుచని బిళ్ళలు చేసి పిమ్మట ఆచక్రికలను జిల్లేడు ఆకులతో బాగుగచుట్టి దారముతో గట్టిగాకట్టి గజపుటము వేయవలయును. ఈ ప్రకారము జిల్లేడుపాలతో మర్దించుచు జిల్లేడుఆకులతో చుట్టుచు యేడు గజపుటములు వేయవలయును.

పిమ్మట మఱ్ఱియూడల కషాయముతో మర్దించుచు మఱ్ఱియాకులతో చుట్టుచు మూడు పుటములు వేయవలయును. ఇటుల చేసినచో అభ్రకము నిస్సంశయముగ భస్మమగును. దీని సర్వరోగములయందును ప్రయోగించనగును.

(అన్యచ్చ) మఱియొకవిధము

మూ. ధాన్యాభ్రకం రవిక్షీరై రవిమూలద్రవేణ వా
పిష్ట్వా పిష్ట్వా పుటేత్పాకాత్సప్తధా మ్రియతేఽభ్రకః. ౧౩౯-౫

తా:—ధాన్యాభ్రకమును జిల్లేడుపాలతోగాని జిల్లేడువేళ్ళరసముతోగాని నూరుచు యేడు గజపుటములిడిన అభ్రకము భస్మమగును.

(అన్యచ్చ) మఱియొకవిధము

మూ. ధాన్యాభ్రం మేఘనాదైః కదళిఘనజలైః ష్టంకణాఙ్కోలతోయైః
ఖల్వే సమ్మర్ద్యగాఢం తదను గజపుటాన్ద్వాదశైవం ప్రదద్యాత్
మీనాక్షీ భృఙ్గతోయైస్త్రిఫలజలయుతైర్మర్దయేత్సప్తవారమ్
గన్ధం తుల్యఞ్చ దత్వా ప్రవరగజపుటాత్పఞ్చతాంయాతి మేఘః.

తా:—ధాన్యాభ్రకము చిఱ్ఱియాకురసము, అరటిగడ్డరసము, తుంగగడ్డలకషాయము, వెలిగారము, ఊడుగవేళ్లకషాయము వీనిలో నొక్కొక్కదానితో మర్దించుచు పండ్రెండు గజపుటములు వేయవలయును. పిమ్మట అభ్రకమునకు సమముగ గంధకమును జేర్చి పొన్నగంటిఆకురసము, గుంటగలగరాకురసము, త్రిఫలకషాయము వీనితో ఏడేసిదినములు మర్దించి గజపుటమిడిన అభ్రకము భస్మమగును.

(అన్యచ్చ) మఱియొకవిధము

మూ. దుగ్ధత్రయం కుమార్యమ్బు గజమూత్రం నృమూత్రకమ్
వట భృఙ్గ మజారక్తమేభిరభ్రం సుమర్దితమ్
శతధా పుటితం భస్మ జాయతే పద్మరాగవత్. ౧౩౯-౭

తా:—జిల్లేడుపాలు, బొంతజెముడుపాలు, మఱ్ఱిపాలు, కలబందరసము, ఏనుగమూత్రము, నరమూత్రము, మఱ్ఱియూడలకషాయము, గుంటగలగరాకురసము, మేకనెత్తురు వీనిచే అభ్రకమును బాగుగమర్దించుచు నూరు గజపుటములిడినచో అభ్రకము పద్మరాగమువలె నెఱ్ఱగ సిందూరించును.

(అన్యచ్చ) మఱియొకవిధము

మూ. ధాన్యాభ్రకం సమాదాయ ముస్తాక్వాథైః పుటత్రయమ్
తద్వత్పునర్నవానీరైః కాసమర్దరసైస్తథా. ౧౩౯-౮
నాగవల్లీదలైస్స్నుహీక్షీరైర్దేయం పృథక్ పృథక్
దినే దినే మర్దయిత్వా క్వాథైర్వటజటోద్భవైః ౧౩౯-౯

దత్వా ఫుటత్రయం పశ్చాత్త్రిపుటం ముసలీద్రవైః
త్రిర్గోక్షురకషాయేణ త్రిః ఫుటే ద్వానరీరసైః ౧౮౦౦

మోచాకన్దరసైః పాచ్యం త్రివారం కోకిలాక్షజైః
రసైః ఫుటేత్తతో ధేనుక్షీరాదేకం ఫుటం మృదు. ౧౮౦౧

దధ్నా ఘృతేన మధునా స్వచ్ఛయా సితయా తథా
ఏకమేకం పుటం దద్యాదభ్రస్యైవం మృతిర్భవేత్. ౧౮౦౨

తా:—ధాన్యాభ్రకమును తుంగగడ్డలకషాయము, గలిజేరురసము, కసివిందాకురసము, తమలపాకులరసము, నెయ్యి, ఆవుపాలు, మఱ్ఱియూడలకషాయము, ముసలీకందరసము, పల్లేరుకషాయము, దురదగొండిరసము, అరటిగడ్డరసము, నీరుగొబ్బిరసము వీనిలో నొక్కొక్కదానితో మర్దించుచు మూడేసిగజపుటములిడి పిమ్మట ఆవుపాలతోనొక యొక లఘుపుటము వేయవలయును. పిమ్మట పెరుగు, నెయ్యి, తేనె, చక్కెర వీనితో మర్దించుచు నొక్కొక్కదానితో నొక్కొక పుటము వేయవలయును. ఇట్లు చేసినచో అభ్రకము నిశ్చంద్రికముగ భస్మమగును.

(అన్యచ్చ)

మూ. ధాన్యాభ్రకస్య భాగైకం ద్వా భాగా టఙ్కణస్య చ
పిష్ట్వా తదన్ధమూషాయాం రుద్ధ్వా తీవ్రాగ్నినా పచేత్
స్వభావశీతలం చూర్ణం సర్వరోగేషు యోజయేత్. ౧౮౦౩

తా:—ధాన్యాభ్రకము ఒకభాగము వెలిగారము రెండుభాగములు, ఈరెంటిని చక్కగ మర్దించి అంధమూషయందుంచి సంధిబంధముగావించి కొలిమిలోబెట్టి గాఢాగ్నితో పక్వముచేసినయెడల అభ్రకము భస్మమగును. దీనిని స్వాంగశీతలమైనపిమ్మట గ్రహించి సర్వరోగములయందును ప్రయోగించవలయును.

మూ. నిశ్చన్ద్రికం భజేత్తత్తు శుద్ధదేహో రసాయనమ్
నచన్ద్రిం విషవద్జ్ఞేయం మృత్యుకృద్వ్యాఘ్రరోమవత్. ౧౮౦౪

తా:—వమనవిరేచనాది పంచకర్మలచే శుద్ధమైన శరీరముగలమనుజుడు నిశ్చంద్రికమైన అభ్రకభస్మమును సేవించవలయును. ఇయ్యది రసాయనగుణముగలదిగనుండును. సచంద్రికమైన (తళుకుగల) అభ్రకభస్మము పులిమెంట్రుకలవలె విషతుల్యముగను మరణమును గలిగించునదిగను నుండును.

అభ్రకభస్మనోఽమృతీకరణమ్

మూ. వరామ్బు గోఘృతఞ్చాభ్రం కలాపడ్దిక్సమాంశకమ్
మృద్వగ్నినా పచేల్లోహే హ్యమృతీకరణంత్విదమ్. ౧౮౦౫

తా:—త్రిఫలాకషాయము పదునాలుభాగములు ఆవునెయ్యి ఆరుభాగములు, అభ్రిక భస్మము పదిభాగములు వీనినన్నింటిని లోహపాత్రమునందుఁబైచి పొయిమీదబెట్టి మృద్వగ్నిచే కషాయము, ఘృతము ఇగిరిపోవువరకు పక్వముచేయుట అమృతీకరణమనబడును.

(అన్యచ్చ)

మూ. తుల్యం ఘృతం మృతాభ్రేణ లోహపాత్రే విపాచయేత్
ఘృతే జీర్ణే తదభ్రన్తు సర్వరోగేషు యోజయేత్. ౧౪౦౬

తా:—అభ్రికభస్మమునకు సమముగ నేతినిజేర్చి లోహపాత్రమునందుఁబైచి ఘృతముజీర్ణించువరకు పక్వముజేసియైనను సర్వరోగములయందును ఉపయోగించవలయును.

అభ్రికభస్మగుణాః

మూ. గౌరీతేజః పరమమమృతం వాతపిత్తక్షయఘ్నమ్
ప్రజ్ఞాబోధి ప్రశమితజరం వృష్యమాయుష్యమగ్ర్యమ్
బల్యం స్నిగ్ధం రుచిదమకఫం దీపనం శీతవీర్యమ్
తత్తద్యోగైస్సకలగదహృద్యోవ్యమ సూతేన్ద్రబన్ధి. ౧౪౦౭

తా:—అభ్రికభస్మము అమృతతుల్యముగను, వాతము పిత్తము క్షయ వీనిని హరించునదిగను, ప్రజ్ఞను వృద్ధిచేయునదిగను, ముదిమిని పోగొట్టునదిగను, వృష్యముగను, ఆయుర్వృద్ధికరముగను, బలవర్ధకముగను, స్నిగ్ధగుణముగలదిగను. రుచికరముగను, కఫహారముగను, అగ్నిదీప్తికరముగను, శీతవీర్యముగలదిగను అనుపానవిశేషములచే నొసంగినచో సర్వరోగహారముగను, రసమును బంధించునదిగను ఉండును.

అభ్రికానుపానాని

మూ. అభ్రికఞ్చ నిశాయుక్తం పిప్పలీ మధునా సహ
వింశతిఞ్చ ప్రమేహానాం నాశయేన్నాత్రసంశయః. ౧౪౦౮

తా:—అభ్రికభస్మమును పసుపు, పిప్పలిచూర్ణము, తేనె వీనియనుపానముతో సేవించిన ఇరువది మేహములు నిస్సంశయముగ నశించును.

మూ. అభ్రకం హేమ సంయుక్తం క్షయరోగవినాశనమ్
రౌప్యహేమాభ్రికఞ్చైవ ధాతువృద్ధికరం పరమ్. ౧౪౦౯

తా:—అభ్రకభస్మమును స్వర్ణభస్మముతో కలిపి సేవించిన క్షయరోగము నశించును. రజతభస్మము స్వర్ణభస్మము వీనితో అభ్రికభస్మమును కలిపి సేవించినయెడల ధాతువృద్ధికలుగును.

మూ. అభ్రకఞ్చ హారీతక్యా గుడేన సహ యోజితమ్
ఏలా శర్కరయా యుక్తం రక్తపిత్త వినాశనమ్. ౧౪౧౦·

తా:—అభ్రకభస్మమును కరకవలపుచూర్ణము, బెల్లము వీనితో కలిపిగాని ఏలకులు, చక్కెర వీనితో కలిపిగాని సేవించిన యెడల రక్తపిత్తము నశించును.

మూ. త్రికటు త్రిఫలాశ్చైవ చాతుర్జాతం సశర్కరమ్
మధునా లేహయేత్ప్రాతః క్షయార్శఃపాణ్డునాశనమ్. ౧౪౧౧

తా:—త్రికటుకములు, త్రిఫలములు, ఏలకులు, లవంగపట్ట, ఆకుపత్రి, నాగకేసరములు, చక్కెర, తేనె వీనియనుపానముతో అభ్రకభస్మమును ప్రాతఃకాలమున సేవించినచో క్షయ, పాండు, అర్శస్సు ఈరోగములు నశించును.

మూ. గుడూచీసత్త్వఖణ్డాభ్యాం మిశ్రితం మేహనాశనమ్
ఏలాగోక్షురభూధాత్రీసితాగవ్యేన మిశ్రితమ్. ౧౪౧౨
ప్రాతస్సంసేవనాన్నిత్యం మేహకృచ్ఛ్ర నివారణమ్
పిప్పలీ మధుసంయుక్తం భ్రమ జీర్ణజ్వరాపహమ్. ౧౪౧౩

తా:—అభ్రకభస్మమును తిప్పసత్తు, కలకండపొడి వీని యనుపానముతో సేవించిన మేహరోగములు నశించును. ఏలకులు, పల్లేరుకాయలు, నేలఉసిరిక, చక్కెర, ఆవునెయ్యి వీనియనుపానముతో ప్రాతఃకాలమున నిత్యము సేవించుచుండినయెడల ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము నశించును. పిప్పలిచూర్ణము తేనె వీని యనుపానముతో సేవించినయెడల భ్రమ జీర్ణజ్వరము నశించును.

మూ. మధుత్రిఫలయా యుక్తం దృష్టిపుష్టికరం మతమ్
మూర్వాసత్త్వయుతం వ్యోమ వ్రణానాఞ్చ వినాశనమ్. ౧౪౧౪

తా:—త్రిఫలాచూర్ణము తేనె వీని యనుపానముతో అభ్రకభస్మమును సేవించినయెడల నేత్రములకు దృష్టిపాటవము గలుగును. మూర్వాసత్త్వముతో కలిపి సేవించినచో వ్రణములు నశించును

మూ. గోక్షీరక్షీరకన్దాభ్యాం బలవృద్ధికరం పరమ్
భల్లాతకయుతం వ్యోమ త్వర్శోదోష నివారణమ్. ౧౪౧౫

తా:—ఆవుపాలు, నేలగుమ్మడుగడ్డ వీనియనుపానముతో అభ్రకభస్మమును సేవించినయెడల బలము వృద్ధియగును. భల్లాతక రసాయనముతో సేవించినయెడల మూలవ్యాధి నశించును.

మూ. నాగరం పౌష్కరం భార్గీ గగనం మధునా సహ
అశ్వగన్ధాయుతం ఖాదే ద్వాతవ్యాధినివారణమ్. ౧౪౧౬

తా:—అభ్రకభస్మమును శుంఠి, పుష్కరమూలము, భారంగి, పెన్నేరుగడ్డ, తేనె వీనియనుపానముతో సేవించినయెడల వాతవ్యాధులు నశించును.

మూ. చాతుర్జాతం సితాచాభ్రం పిత్తరోగ నివారణమ్
కట్ఫలం పిప్పలీ క్షౌద్రాభ్రం శ్లేష్మరోగ నివారణమ్. ౧౪౧౭

తా:—అభ్రకభస్మమును చాతుర్జాతక చూర్ణము, చక్కెర వీనియను పానముతో సేవించిన యెడల పిత్తరోగములును, కాయఫలము లేక తక్కోలాలు, పిప్పళ్లు, తేనె వీనియనుపానముతో సేవించినచో కఫరోగములును నశించును.

మూ. సర్వక్షారయుతం చాభ్రమగ్ని వృద్ధికరం పరమ్
మూత్రాఘాతం మూత్రకృచ్ఛ్రమశ్మరీమపి నాశయేత్. ౧౪౧౮

తా:—అభ్రకభస్మమును అపామార్గాది క్షారములతో కలిపి సేవించినచో అగ్ని దీప్తికలుగును మరియు మూత్రాఘాతము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి యీరోగములు నశించును.

మూ. విజయా రససంయుక్తం శుక్రస్తమ్భకరం పరమ్
లవఙ్గమధుసంయుక్తం ధాతువృద్ధికరం పరమ్
గోక్షీర శర్కరాయుక్తం పిత్తరోగ వినాశనమ్. ౧౪౧౯

తా:—అభ్రకభస్మమును బంగియాకురసము లేక బంగియాకు చూర్ణము అనుపానముతో సేవించిన శుక్రస్తంభనముగలుగును. లవంగాలు, తేనెవీనియనుపానముతో సేవించినయెడల ధాతు వృద్ధి కలుగును. ఆవుపాలు చక్కెర వీనితో కలిపి సేవించినయెడల పిత్తరోగములు నశించును.

మూ. వేల్లవ్యోష సమన్వితం ఘృతయుతం వల్లోన్మితం సేవితమ్
దివ్యాభ్రం క్షయపాణ్డుసంగ్రహణికాశూలఞ్చ కుష్ఠామయమ్
సర్వశ్వాసగడం ప్రమేహమరుచిం కాసామయం దుర్ధరమ్
మన్దాగ్నిం జఠరవ్యథాం పరిహరేచ్ఛ్లేష్మామయాన్నిశ్చితమ్. ౧౪౨౦

తా:—అభ్రకభస్మమును వాయువిడంగములు త్రికటుకములు వీనిచూర్ణము, నెయ్యి, ఈయనుపానముతో వల్లప్రమాణమును సేవించినచో క్షయ, పాండు, గ్రహణి, శూల, కుష్ఠరోగము, పంచశ్వాసలు, ప్రమేహము, అరుచి, దగ్గు, అగ్నిమాంద్యము, ఉదరరోగము, కఫరోగములు మొదలగు సర్వరోగములు నశించును.

మూ. అభ్రకం సేవతే యస్తు పథ్యయోగేన మానవః
వలీపలితనిర్ముక్త స్స జీవేచ్ఛరదాం శతమ్
నాతః పరతరం కిఞ్చిత్ జరామృత్యు వినాశనమ్. ౧౪౨౧

తా:—అభ్రకభస్మమును సేవించువాడు వలీపలితములు లేనివాడై నూరేండ్లు జీవించును. జరామరణములను పోగొట్టుటకు అభ్రక భస్మమునకంటె వేరొండు రసాయనము లేదు.

అభ్రకసేవనే వర్జనీయాని

మూ. క్షారామ్లం ద్విదలం కోలం కర్కటీం కారవేల్లకమ్
వృన్తాకఞ్చ కరీరఞ్చ తైలఞ్చాభ్రే వివర్జయేత్. ౧౪౨౨

తా:—అభ్రకమును సేవించువారు క్షారయుక్తములగు పదార్థములు, పులుసు, పప్పులు, రేగు, దోసకాయ, కాకరకాయ, వంకాయ, వెదురుమోవులు, నూనె వీనిని వర్జించవలయును,

కాసీసమ్

మూ. కాసీసం వాలుకం పుష్పపూర్వమథాపరమ్
క్షారామ్ల గురుధూమాభం సోష్ణవీర్యం విషాపహమ్
వాలుకాపుష్పకాసీసం శ్విత్రఘ్నం కేశరఞ్జనమ్. ౧౪-౨౩
పుష్పాది కాసీసమతిప్రశస్తం సోష్ణం కషాయామ్ల మతీవనేత్ర్యమ్
విషానిలశ్లేష్మగదవ్రణఘ్నం శ్విత్రక్షయఘ్నం కచరఞ్జనఞ్చ. ౧౪-౨౪

తా:—కాసీసము (అన్నభేది) వాలుకాకాసీసమనియు పుష్పకాసీసమనియు రెండువిధములుగ నుండును. ఈరెండును క్షారముగను, అమ్లకషాయరసములు గలవిగను, గురుగుణముగను, పొగవర్ణముగను, ఉష్ణవీర్యముగను, విషహరముగను, శ్విత్రహరముగను. కేశములను నలుపుజేయు నవిగను, నేత్రములకు హితకరముగను, వాతము, కఫము, వ్రణములు, క్షయ వీనిని పోగొట్టునవిగను ఉండును. ఈరెంటిలో పుష్పకాసీసము మిగుల ప్రశస్తమైనదిగ నుండును.

కాసీసమును గుంటగలగరాకు రసమున స్వేదముచేసి ఉష్ణోదకముచే కడిగి నిమ్మకాయరసముతో నూరి ఆరనిచ్చి లఘుపుటమువేసిన సిందూరించును. ఇట్టుల ఒకటి లేక రెండుపుటములు వేయవలయును.

మఱియొకవిధము:— శుద్ధిజేసిన అన్నభేది ఒకభాగము, సురాకారము రెండుభాగములు వీనిని ఖల్వమునందు వైచి నిమ్మపండ్లరసముతో బాగుగ మర్దించి పైప్రకారముగనే పుటమిడిన సిందూరించును. దీనిని సురాక్షార కాసీస సిందూరమందురు. దీనిని జలోదరము, వాపు, మూత్రకృచ్ఛ్రము, మూత్రాఘాతము, ప్లీహవృద్ధి, యకృద్వృద్ధి, పాండువు మొదలగు వ్యాధుల నుం దుపయోగించెదరు.

గైరికమ్

మూ. గైరికం ద్వివిధం ప్రోక్తం రసతన్త్రవిశారదైః
పాషాణగైరికన్త్వాద్యం ద్వితీయం స్వర్ణగైరికమ్
సువర్ణగైరికం శ్రేష్ఠం గుణైః పాషాణగైరికాత్. ౧౪-౨౫

తా:—గైరికము పాషాణగైరికమనియు స్వర్ణగైరికమనియు రెండువిధములు, అందు స్వర్ణగైరికము శ్రేష్ఠమైనదని రసతంత్రవేత్తలు వచించిరి.

గైరికస్యశోధనం గుణాశ్చ

మూ. గైరికం కిఞ్చిదాజ్యేన భృష్టం శుద్ధం ప్రజాయతే
కాయకాన్తి వయస్థైర్య బలౌజోవృద్ధి కారకమ్
ప్రమేహకుష్ఠపిటికా సర్వవ్రణవిషాపహమ్. ౧౪-౨౬

తా:—కావిరాయిని చూర్ణించి నేతిలో కొంచముగ వేయించినయెడల శుద్ధమగును. ఇది, దేహకాంతి వయస్థాపనము, ఓజోవృద్ధి వీనిని కలిగించునదిగను, ప్రమేహము, కుష్ఠము, మేహపిటికలు, సమస్తవ్రణములు, విషదోషము వీనిని పోగొట్టునదిగను నుండును.

శఙ్ఖః

మూ. శఙ్ఖః క్షారో హిమో గ్రాహీ గ్రహణీ రేకనాశనః
నేత్రపుష్పహరో వర్ణ్యస్తారుణ్యపిటికా ప్రణుత్
అశుద్ధో గుణదో నైష శుద్ధోఽమ్లై స్స గుణప్రదః. ౧౪౨౭

తా:—శంఖము క్షారయుక్తముగను, శీతవీర్యము గలదిగను, గ్రాహిగను, గ్రహణి, అతిసారము వీనిని పోగొట్టునదిగను, కంటిలోనిపువ్వులను హరించునదిగను, శరీరమునకు మంచివర్ణమును కలిగించునదిగను, మొటిమలను పోగొట్టునదిగను ఉండును. దీనిని శుద్ధిచేయకయే ఉపయోగించినయెడల గుణకారిగ నుండదు కాబట్టి శుద్ధిచేయవలయును. నిమ్మకాయపులుసులో నానబెట్టి కడిగినచో శుద్ధమై గుణప్రదముగ నుండును,

మూ. దక్షిణావర్తశఙ్ఖస్తు త్రిదోషఘ్నశ్శుచిర్నిధిః
గ్రహాలక్ష్మీ క్షయక్ష్వేడక్షామ శూల కృమీఞ్జయేత్. ౧౪౨౮

తా:—శంఖములలో దక్షిణావర్తశంఖము త్రిదోషహరముగను, దోషరహితముగను, లక్ష్మీప్రదముగను, గ్రహబాధ, దారిద్ర్యము, క్షయ, విషదోషము, కృశత్వము, పరిణామశూల క్రిములు వీనిని హరించునదిగను నుండును.

వరాటికా

మూ. వరాటికా త్రిధా ప్రోక్తా పీతా శ్వేతా చ ధూసరా
పీతోత్తమా మధ్యమా తు శ్వేతా న్యాచాధమా మతా. ౧౪౨౯

తా:—గవ్వలు పీత, శ్వేత, ధూసర వర్ణభేదములచే మూడువిధములుగ నుండును. అందు పీతవర్ణముగలవి శ్రేష్ఠములుగను, తెల్లనిగవ్వలు మధ్యమములుగను, ధూసరవర్ణముగలగవ్వలు అధమములుగను నుండును.

గవ్వలను నిమ్మపండ్లరసములో నానబెట్టి వేడినీటితో కడిగి ఆరనిచ్చి శరావసంపుటమునందుంచి సంధిబంధనముచేసి గజపుటము వేసినభస్మమగును.

మూ. వరాటీ దీపనీ చోష్ణా నయనాతఙ్కహారిణీ
కర్ణస్రావహరాఽత్యర్థం వహ్నిమాన్ద్య వినాశినీ
పక్తిశూలాదిశమనీ గ్రహణీగజసింహికా
క్షయస్ఫోటాపహా వృష్యా మాత్రా రక్తిద్వయోన్మితా. ౧౪౩౦

---

౧ పా:—తిక్తక్షుధాత్మిమా.

తా:—పైప్రకారము చేయబడిన వరాటికాభస్మము రెండుగురిగింజలయెత్తు గ్రహించి తత్తద్రోగానుపానయుక్తముగ నొసంగవలయును. అగ్నిదీపనమును కలిగించును. ఉష్ణవీర్యముగలదిగను. నేత్రవ్యాధులు, కర్ణస్రావము, అగ్నిమాంద్యము. పరిణామశూల, గ్రహణీవ్యాధి, క్షయ, బొబ్బలు వీనిని పోగొట్టునదిగను, వీర్యవృద్ధిని చేయునదిగను ఉండును. నేత్రవ్యాధులయందుపయోగించునప్పుడు శుద్ధిచేసిన గవ్వలనుమాత్రమే,ఉపయోగించవలయును. అటుగాక వరాటికాభస్మము నుపయోగించినచో నయ్యది సున్నమగుటచే నేత్రములకు హానిని కలిగించును. ఇట్లేశంఖము మొదలగువానినిగూడ నుపయోగించనగును:

ఖర్పరమ్

మూ. నృమూత్రే వాథ గోమూత్రే సప్తాహం రసకం పచేత్
డోలాయన్త్రేణ శుద్ధం స్యాత్తతః కార్యేషు యోజయేత్. ౧౪౩౦

తా:—కఫరి దర్దురము (పలుచని బిళ్ళలుగలది) అనియు, కారవేల్లము (లావుగనుండునది) అనియు రెండువిధములు. అందు దర్దురము సత్త్వపాతనములందును, కారవేల్లము ఔషధములందును చేర్చుకొనదగును.

కఫరిని నరమూత్రమునందుగాని గోమూత్రమునందుగాని డోలాయంత్రమున నేడుదినములు వండినచో శుద్ధియగును. లేక కఫరిని కొలిమియందుకాల్చి నిమ్మపండ్లరసములో ముంచవలెను. ఇట్లు ఏడుసార్లు చేసినను శుద్ధమగును.

మూ. ఖర్పరం కటుకం క్షారం కషాయం వామకం లఘు
లేఖనం భేదనం శీతం చక్షుష్యం కఫపిత్తనుత్
విషాస్రకుష్ఠకణ్డూనాం నాశనం పరమం మతమ్. ౧౪౩౨

తా.—కఫరి కటుకషాయరసములుగలదిగను, క్షారముగలదిగను, వమనకారిగను, లఘుగుణముగలదిగను, లేఖనకారిగను, మలములను భేదించునదిగను, నేత్రములకుహితకరమైనదిగను, కఫపిత్తములు, విషదోషము, రక్తదోషము, కుష్ఠరోగము, దురద వీనిని హరించునదిగను ఉండును.

టఙ్కణశోధనమ్

మూ. అశుద్ధష్టఙ్కణో వాన్తిభ్రాన్తికారీ ప్రయోజితః
అతస్తం శోధయేదేవం గోమయేనాఽఽప్లుతశ్శుచిః. ౧౪౩౩

తా:—అశుద్ధమైన వెలిగారమును సేవించినచో వాంతి, భ్రాంతి కలుగును. కాబట్టి దానిని శుద్ధిజేయవలయును. వెలిగారమును ఆవుపేడలో కొంతసేపు నానబెట్టి వేడిసీటకడిగి పొంగించినయెడల శుద్ధమగును.

మూ. టఙ్కణో వహ్నికృత్స్వర్ణరూప్యయోః శోధనస్సరః
విషదోషహరో హృద్యో వాతశ్లేష్మవికారనుత్. ౧౪౩౪

తా:— వెలిగారము అగ్నిదీప్తికరముగను, బంగారు, వెండి వీనిని శుద్ధిజేయునదిగను, స్రోతస్సులయందు శీఘ్రముగ వ్యాపించు స్వభావముగలదిగను, విషదోషహరముగను, హృదయమునకు హితకారిగను, వాతశ్లేష్మవ్యాధులను హరించునదిగను ఉండును.

అఞ్జనమ్ (సుర్మారాయి)

మూ. అఞ్జనం ద్వివిధం ప్రోక్తం స్రోతోజం చ సువీరజమ్
త్రిఫలావారిణా స్విన్నం తద్ద్వయం శుద్ధిమృచ్ఛతి. ౧౪౩౫

తా:— స్రోతోంజనమనియు, సౌవీరాంజనమనియు అంజనములు రెండువిధములు. రెండువిధములైన అంజనములును త్రిఫలాకషాయముతో స్వేదనము చేసినయెడల శుద్ధిని పొందును.

గుణాః

మూ. సౌవీరం మధురం గ్రాహి చక్షుష్యం కఫపిత్తజిత్
హిధ్మా క్షయాస్రనుచ్ఛీతం స్రోతోఽఞ్జనమపీదృశమ్. ౧౪౩౬

తా:— సౌవీరాంజనము స్రోతోంజనము అనురెండును మధురముగను, గ్రాహిగను, నేత్రములకు హితకరముగను, కఫపిత్తములను హరించునవిగను, హిధ్మ (ఎక్కిళ్ళు) క్షయ, రక్తస్రావము వీనిని హరించునవిగను, శీతవీర్యముగను ఉండును.

సప్తధాతుభస్మవర్ణాః

మూ. స్వర్ణం చమ్పక పర్ణాభం కృష్ణత్వం తార తామ్రయోః
కాంస్యం ధూసరవర్ణంస్యా న్నాగః పారావత ప్రభః. ౧౪౩౭
వఙ్గం శుభ్రిత్వ మాయాతి తీక్ష్ణం జమ్బూఫలోపమమ్
అభ్రికం చేష్టికాభంస్యా ద్ధాతూనాం వర్ణనిర్ణయః. ౧౪౩౮

తా:— స్వర్ణభస్మము సంపెంగపూవువంటి వర్ణముగలదిగను, వెండిభస్మము తామ్రభస్మము నల్లగను, కాంస్య భస్మము బూడిదవర్ణముగలదిగను, నాగభస్మము పావురమువంటి రంగుగలదిగను, వంగభస్మము తెల్లగను, లోహభస్మము నేరేడుపండు వర్ణముగను, అభ్రకభస్మము ఇటుకరాయివర్ణముగను ఉండును. ఇటుల మృతమైనధాతులోహముల యొక్క వర్ణమును నిర్ణయించవలెను.

అథసత్త్వాని

అభ్రికసత్త్వం

మూ. భావయేచ్చూర్ణితం త్వభ్రం దినైకం కాఞ్జికేన చ
రమ్భా సూరణజైర్క్షీరైర్మాలకైశ్చ సుమేలయేత్. ౧౪౩౯

తుర్యాంశటఙ్కణేనైవ క్షుద్రమత్స్యై స్సమం పునః
మహిషీమల సమ్మిశ్రాన్విధాయాస్యాథ గోలకాన్. ౧౪౪౦
ఖరాగ్నినా ధమేద్గాఢం సత్త్వం ముఞ్చతి కాంస్యవత్
మారితం తామ్రవత్త్వాభ్రపారదాభ్యాం నిషేవయేత్. ౧౪౪౧

తా:—అభ్రకచూర్ణమును కాంజికమునందొక దినము భావనచేసి అరటిగడ్డరసము, అడవి కందరసము, ముల్లంగిగడ్డలరసము వీనిచే మర్దించి అభ్రకమునకు నాల్గవభాగము టంకణమును, చిరుచేపలును చేర్చి బఱ్ఱెపేడలోకలిపి ఉండలుజేసి అరనిచ్చు కొలిమిలోపెట్టి గాఢాగ్నిచే నూదినచో కంచువంటి సత్త్వము వెడలును. ఇట్టి సత్త్వమును తామ్రమువలె భస్మముచేసి అభ్రకభస్మ పారదభస్మ వీనితోడ సేవించవలయును.

అభ్రకసత్త్వగుణాః

మూ. సత్త్వమభ్రస్య శిశిరం త్రిదోషఘ్నం రసాయనమ్
విశేషాత్పుంస్త్వజననం వయసస్స్తమ్భనం పరమ్. ౧౪౪౨

తా:—అభ్రకసత్త్వము శీతవీర్యముగలదిగను, త్రిదోషహరముగను, రసాయనగుణముగలదిగను, పుంస్త్వమును మిక్కిలి వృద్ధిగజేయునదిగను, వయస్స్తంభనకారిగను నుండును.

అభ్రకదృతిః

మూ. అగస్త్యపత్రనిర్యాసమర్దితం సూరణస్థితమ్
అభ్రం గోష్ఠగతం మాసం జాయతే పారదోపమమ్. ౧౪౪౩

తా:—అభ్రకమును అగసియాకురసముచే మర్దించి అడవి కందగడ్డ లోపలనుంచి అనగా కందగడ్డకు రంధ్రముచేసి ఆరంధ్రములో అభ్రకమునుంచి పైరంధ్రము కందగడ్డ తోనే మూసి ఒకమాసము ఆవులదొడ్డిలో పూడ్చియుంచిన యెడల అభ్రకము పాదరసమువలె ద్రవరూపము నొందును.

తాలకసత్త్వం

మూ. లాక్షా రాజి తిలాన్ శిగ్రుం టఙ్కణం లవణంగుడమ్
తాలకార్ధేనసమ్మిశ్రం మూషాయాం స్థిరభాజనే
రుద్ధ్వా పుటే దధోయన్త్రే సత్త్వం ముఞ్చతి సర్వదా. ౧౪౪౪

తా:—తాళకము ఒకభాగము లక్క, ఆవాలు, నువ్వులు, మునగవిత్తనములు, వెలిగారము, సైంధవలవణము, బెల్లము వీనిని ఒక్కొక్కదానిని తాలకమునకు అర్ధభాగముగను చేర్చి దృఢమైన మూసయందుంచి మూసను సంధిబంధనముచేసి అధఃపాతనయంత్రమునందు పుటముబెట్టినయెడల తాళకము సత్త్వమును విడచును.

భూనాగసత్త్వ మయూరపక్షసత్త్వగుణాః

మూ. తామ్రభూధవభూనాగాం స్త్రింశత్పిష్యాన్సమేన తాన్
పుర లాక్షోర్ణనాభిస్వ్యాన్మత్స్య పిణ్యాక టఙ్కణైః. ౧౪౪౫
ద్రవమేతైశ్చ సంయోజ్య మర్దయిత్వా ధమేత్సుఖమ్
ముఞ్చన్తి తామ్రవత్సత్త్వం తత్పక్షా అపి బర్హిణామ్. ౧౪౪౬

తా:—తామ్రము జనించు నేలయందుపుట్టిన యెర్రలను ముప్పదింటిని గ్రహించి వీనికి సమముగ గుగ్గిలము, లక్క, సాలెపురుగు, చేపలు, నువ్వులపిండి, వెలిగారము.వీనిని చేర్చి, ఏదేని ద్రవపదార్థముతో మర్దించి కొలిమిలోనుంచి ఊదినయెడల రాగివంటి సత్త్వమును విడచును. ఇదేవిధముగ నెమలియీకలనుండియు సత్త్వమును తీయవచ్చును.

మూ. భూనాగసత్త్వం శిశిరం సర్వకుష్ఠవ్రణాపహృత్
తత్సృష్టజలపానేన స్థావరఞ్చాపి జఙ్గమమ్. ౧౪౪౭
విషంనశ్యతి తత్పాత్రగతసూతోఽగ్నితో దృఢః
ఏవం మయూరపక్షోత్థ సత్త్వస్యాపి గుణో మతః. ౧౪౪౮

తా:—భూనాగసత్త్వము శీతవీర్యముగను. సమస్తకుష్ఠములు, వ్రణములు వీనిని పోగొట్టునదిగను ఉండును. మఱియు నీసత్త్వముచే చేయబడిన పాత్రమునందలిజలము స్థావర జంగమ విషములను హరించును. ఆపాత్రమునందు పాదరసమును బోసి అగ్నిపైనుంచినయెడల పాదరసము బంధింపబడి అగ్నిసహముగ నుండును. మయూరపక్షము (నెమలిఈకల) నుండి జనించిన సత్త్వమునందు సయితమీగుణములే ఉండును.

వజ్రశోధనమ్

మూ. వజ్రం గారుత్మతం పుష్పరాగో మాణిక్యమేవ చ
ఇన్ద్రనీలశ్చ గోమేద స్తథా వైడూర్య మిత్యపి
మౌక్తికం విద్రుమశ్చేతి రత్నాన్యుక్తాని వై నవ.—భా. ప్ర. ౧౪౪౯

తా:—వజ్రము, గరుడపచ్చ, పుష్పరాగము, మాణిక్యము, ఇంద్రనీలము, గోమేదము, వైడూర్యము, ముత్యములు, పగడములు అను తొమ్మిదియు నవరత్నములనబడును.

మూ. సుజాతి గుణసమ్పన్నం రత్నం సర్వార్థ సిద్ధిదమ్
దానే రసాయనే చైవ ధారణే దేవతార్చనే. —ర. ప్ర. సు. ౧౪౭౦

తా:—దోషరహితములైన జాతిరత్నములు దానమునందును, రసాయనోపయోగమునందును, ధరించుటయందును, దేవతారాధనము నందును సిద్ధిప్రదముగ నుండును.

మూ. వ్యాఘ్రీకన్దగతం వజ్రం డోలాయన్త్రేణ పాచయేత్
సప్తాహం కోద్రవక్వాథైః కులిశం విమలం భవేత్. ౧౪౫౧

తా:—వజ్రమును వాకుడువేళ్ళకల్క మధ్యమునవుంచి కోద్రవ (అల్లు) కషాయముతో నేడు దినములు డోలాయంత్రమున పక్వముచేసినచో శుద్ధమగును.

వజ్రమారణమ్

మూ. త్రివర్షారూఢకార్పాసీమూలమాదాయ పేషయేత్
త్రివర్షనాగవల్ల్యా వా నిజద్రావైః ప్రపేషయేత్ ౧౪౫౨
తద్గోలకే క్షిపేద్వజ్రం రుద్ధ్వా గజపుటే పచేత్
ఏవం సప్తపుటైర్మ్లానం కులిశం మృతిమృచ్ఛతి. ౧౪౫౩

తా:—మూడేండ్లవయస్సుగల పత్తిచెట్టువేరును గాని, తమలపాకు వేరును గాని ఆచెట్టు యాకుల రసములతోనే నూరి ముద్దజేసి ఆముద్దనడుమ వజ్రమును బెట్టి ఆముద్దను శరావసంపుటమునందుంచి సంధిబంధమునుచేసి గజపుటము వేయవలయును ఇట్లు. యేడుపుటములిడినచో వజ్రము భస్మమగును.

అన్యచ్చ

మూ. త్రిస్సప్తకృత్వ స్సన్తప్తం ఖరమూత్రేణ సేచితమ్
మత్కుణైస్తాలకం పిష్ట్వా తద్గోలే కులిశం క్షిపేత్. ౧౪౫౪
ప్రధ్మాతం వాజిమూత్రేణ సిక్తం పూర్వక్రమేణ వై
భస్మీభవతి తద్వజ్రం శఙ్ఖ శీతాంశు సున్దరమ్. ౧౪౫౫

తా:—వజ్రమును కాల్చుచు గాడిదమూత్రమున నిరువదియొక్కమారు ముంచినయెడల శుద్ధమగును. పిమ్మట నల్లినెత్తురుతో తాళకమును నూరి ముద్దజేసి దానియందు వజ్రమునుంచి మరల కొలిమిలోనూదుచు అశ్వమూత్రమున నిరువదియొక్కమారు ముంచుచుండినచో వజ్రము తెల్లని భస్మమగును.

అన్యచ్చ

మూ. హిఙ్గుసైన్ధవసంయుక్తక్వాథే కౌలుత్థజే క్షిపేత్
తప్తం తప్తం పునర్వజ్రం భూయాచ్చూర్ణం త్రిస్సప్తధా. ౧౪౫౬

తా:—వజ్రమును కాల్చుచు ఇంగువ సైంధవలవణము వీనినికలపిన ఉలవకషాయములో చల్లార్చుచుండవలయును. ఇట్టుల ఇరువదియొకమారు చేసినచో వజ్రము భస్మమగును.

మూ. మణ్డూకం కాంస్యజే పాత్రే నిగృహ్య స్థాపయేత్సుధీః
సభీతో మూత్రయేత్తత్ర తన్మూత్రే వజ్రమావపేత్
తప్తం తప్తఞ్చ బహుధా వజ్రస్యైవం మృతిర్భవేత్. ……౧౪౫౭

తా:—కప్పనొకదానిని తెచ్చి కంచుపాత్రమున బంధించి యుంచినచో నాకప్ప భయపడి మూత్రమును విడచును. పిమ్మట వజ్రమును కాల్చుచు పైమూత్రమునందు చల్లార్చుచుండవలయును ఇటులన నేకపర్యాయములు చేసినయెడల వజ్రము భస్మమగును.

మూ వజ్రం సమీరకఫపిత్త గదాన్నిహన్తి
వజ్రోపమఞ్చ కురుతే వపురుత్తమశ్రీ
శోషక్షయభ్రమ భగన్దర మేహమేదః
పాణ్డూదరశ్వయథుహారి చ షణ్డపాణ్డ్యమ్. ౧౪౫౮

తా:—వజ్రభస్మము వాతరోగములను పిత్తరోగములను కఫరోగములను హరించునదిగను, శరీరమును వజ్రతుల్యముగను మంచికాంతిగలదిగను జేయునదిగను, శోష క్షయ భ్రమ భగందరము మేహము మేదస్సు పాండురోగము ఉదరరోగము వాపు నపుంసకత్వము వీనిని పోగొట్టునదిగను ఉండును.

శేషరత్న శోధనమారణాని

మూ. శుధ్యత్యమ్లేన మాణిక్యం జయన్త్యా మౌక్తికం శుచి
విద్రుమం క్షారవర్గేణ తార్క్ష్యం గోదుగ్ధతశ్శుచి. ౧౪౫౯

మూ. పుష్పరాగఞ్చ కౌలుత్థక్వాథయోగేన శుధ్యతి
రోచనాభిశ్చ గోమేదం వైడూర్యం త్రిఫలాజలైః
తణ్డులీయకజైర్వజ్రం నీలం నీలీరసేనచ ౧౪౬౦

తా:—మాణిక్యమును అమ్లరసమునందును, ముత్యములను హరనెల్లి (తక్కిలియాకు) రసమునందును. పగడమును క్షారమిశ్రితమైన జలమునందును, గరుడపచ్చను ఆవుపాలయందును, పుష్యరాగమును ఉలవలకషాయమునందును. గోమేదమును గోరోచనమునుకలిపినజలమునందును, వైడూర్యమును త్రిఫలాకషాయమునందును, వజ్రమును చిట్రియాకురసమునందును, నీలమును నీలియాకురసమునందును డోలాయంత్రమునందు శుద్ధిచేయవలయును.

(అన్యచ్చ)

మూ. స్వేదయేద్దోలికాయన్త్రే జయన్త్యాస్వరసేనచ
మణిముక్తాప్రవాళాని యామైకం శోధనం భవేత్. ౧౪౬౧

తా:—మణులు, ముత్యములు, ప్రవాళములు వీనిని తక్కిలియాకురసముతో డోలాయంత్రమున నొకజాము స్వేదనముచేసినచో శుద్ధములగును.

మారణమ్

మూ. లకుచద్రావసంపిష్టై శ్శిలాతాలకగన్ధకైః
వజ్రం వినాఽన్యరత్నాని మ్రియన్తేఽష్టపుటైః ఖలు. ౧౪౬౨

తా:—వజ్రము తప్ప తక్కినరత్నములనన్నింటిని మనశ్శిల గంధకము తాళకము అను వీనిని నిమ్మకాయరసముతో నూరి ఆపిష్టముచే లేపముచేసి యెండించి యెనిమిదిపుటములిడిన భస్మములగును.

(అన్యచ్చ)

మూ. కుమార్యా తణ్డులీయేన స్తన్యేన చ నిషేచయేత్
ప్రత్యేకం సప్తవేలఞ్చ తప్తతప్తాని కృత్స్నశః. ౧౪౬౩-శా.ధ.
మౌక్తికాని ప్రవాళాని తథా రత్నాన్యశేషతః
క్షణాద్వివిధవర్ణాని మ్రియన్తే నాత్ర సంశయః. ౧౪౬౪-శా.ధ.

తా:—ముత్యములను, పగడములను, రత్నములనన్నింటిని ఒక ప్రమిదెయందుంచి కొలిమిలో పెట్టి కాల్చుచు కలబందరసము, చిట్టియాకురసము, చనుబాలు వీనితో నేడేసిమారులు సేచనము చేయుచున్నయెడల నిస్సంశయముగ భస్మములగును.

మూ. ఉక్తమాక్షికవన్ముక్తా ప్రవాలానిచ మారయేత్
వజ్రవత్సర్వరత్నాని శోధయేన్మారయేత్తథా ౧౪౬౫-శా.ధ.

తా:—స్వర్ణమాక్షికమును భస్మముచేసినట్లే ముత్యములను పగడములను కూడ భస్మము చేయవలయును.

సమస్తరత్నములయొక్క శోధనమారణములను వజ్రముయొక్క శోధనమారణములవలెనే చేయవగును.

గుణాః

మూ. రత్నాని చోపరత్నాని చక్షుష్యాణి సరాణిచ
శీతలాని కషాయాణి మధురాణి శుభానిచ. ౧౪౬౬

వృష్యాణి మఙ్గలాన్యాయుస్తుష్టి పుష్టికరాణి చ
గ్రహాలక్ష్మీవిషక్షైణ్య పాపసన్తాపనాని చ. ౧౪౬౭

యక్ష్మపాణ్డు ప్రమేహార్శః కాసశ్వాసభగన్దరాన్
జ్వరవీసర్పకుష్ఠాని శూలకృచ్ఛ్ర వ్రణామయాన్
ఘ్నన్తి పుష్టిం యశః కాన్తిం పుణ్యాని చ నృణాం భృశమ్. ౧౪౬౮

తా:—రత్నములును ఉపరత్నములును నేత్రములకు హితకరములుగను, శరీరమున శీఘ్రముగ వ్యాపించు స్వభావము గలవిగను, శీతవీర్యములుగను, కషాయ మధురరసములు గలవిగను, సంభోగ శక్తిని వృద్ధిచేయునవిగను, మంగళకరములుగను, ఆయువు, పుష్టి, సంతోషము వీనిని వృద్ధిచేయునవిగను, గ్రహబాధ, దారిద్ర్యము, విషదోషము, ధాతుక్షైణ్యము, పాపము, క్షయ, పాండువు, ప్రమే

హము, అర్శస్సు, కాస, శ్వాస, భగందరము, జ్వరము, విసర్పము, కుష్ఠము, శూల, మూత్రకృచ్ఛ్రము, వ్రణములు వీనిని పోగొట్టునవిగను, దేహపుష్టి, కీర్తి, కాంతి, పుణ్యము వీనిని కలిగించునవిగను ఉండును.

వైక్రాన్తమ్

మూ. వైక్రాన్తం వజ్రవచ్ఛోధ్యం నీలం వా లోహితం తథా
హయమూత్రేణ సిఞ్చేత తప్తం తప్తం ద్విస్సప్తధా ౧౪౬౯

తా:— నీలవర్ణముగల వైక్రాంతమునుగాని ఎఱ్ఱని వైక్రాంతమునుగాని వజ్రమును శుద్ధిచేసినటులనే శుద్ధిచేయవలెను, మఱియు వైక్రాంతమును మాటిమాటికి కాల్చుచు అశ్వమూత్రమునందు చల్లార్చుచుండవలయును. ఇటుల పదునాలుగుమారులు చేసినను వైక్రాంతము శుద్ధమగును.

మూ. తతస్తు మేషశృఙ్గ్యాస్తు పఞ్చాఙ్గే గోలకే క్షిపేత్
పుటేన్మహాపుటే రుద్ధ్వా కుర్యాదేవఞ్చ సప్తధా
వైక్రాన్తం భస్మతాం యాతి వజ్రస్థానే నియోజయేత్. ౧౪౭౦

తా:—దుష్టుపుతీగ యొక్క పంచాంగములను నూరిముద్దజేసి శుద్ధవైక్రాంతమును అందుంచి మూసలోపెట్టి సంధిబంధముగావించి పుటము వేయవలయును ఇటుల యేడుపుటములిడిన వైక్రాంతము భస్మమగును. దీనిని వజ్రభస్మమునకు బదులుగనుపయోగించవచ్చును,

మూ. వాతపిత్తామయధ్వంసి షడ్రసం దేహదార్ఢ్యకృత్
పాణ్డూదరజ్వర శ్వాస కాసయక్ష్మ ప్రమేహనుత్. ౧౪౭౧

తా:—వైక్రాంతభస్మము వాతపిత్తములను హరించునదిగను, మధురాది షడ్రసములు గలదిగను, దేహమునకు దార్ఢ్యమును కలిగించునదిగను, పాండువు ఉదరము, జ్వరము, శ్వాస, కాస, క్షయ, ప్రమేహము వీనిని పోగొట్టునదిగను ఉండును.

వైక్రాంతము ఉపరత్నములలో చేరినది. ఈ గ్రంథకర్త ఉపరత్నముల నన్నింటిని జెప్పక వైక్రాంతము నొక్కదానిని మాత్రమే జెప్పియుండెను. ఇట్లు జెప్పుటకు అభావప్రతినిధియందు వజ్రస్థానమునందు వైక్రాంతము నుపయోగించు సంప్రదాయముండుటయే కారణముగా గన్పట్టుచున్నది.

విషమ్

మూ. కాలకూటో వత్సనాభః శృఙ్గకశ్చ ప్రదీపనః
హాలాహలో బ్రహ్మపుత్రో హారిద్ర స్సక్తుక స్తథా
సౌరాష్ట్రిక ఇతి ప్రోక్తా విషభేదా అమీ నవ. ౧౪౭౨

తా:—కాలకూటము, వత్సనాభము, శృంగికము, ప్రదీపనము, హాలాహలము, బ్రహ్మపుత్రము, హారిద్రము, సక్తుకము, సౌరాష్ట్రికము నని విషము తొమ్మిది విధములుగ నుండును.

మూ. బ్రాహ్మణః పాణ్డురస్తేషు క్షత్త్రియో రక్తవర్ణకః
వైశ్యః పీతప్రభశ్శూద్రః కృష్ణాభ స్స తు నిన్దితః. ౧౪౭౩

తా:—పూర్వోక్తవిషములు బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర భేదములచే ప్రత్యేకముగ నాలుగు విధములుగ నుండును. అందు బ్రహ్మజాతి విషము తెల్లగను, క్షత్రిజాతివిషము యెఱ్ఱగను, వైశ్యజాతివిషము పచ్చగను, శూద్రజాతివిషము నల్లగనుఉండును. శూద్రజాతివిషము ధాతువాదమునందు దక్క ఇతర ప్రయోగములందు నింద్యముగనుండును.

మూ. రసాయనే విషం విప్రం దేహపుష్టౌ తు బాహుజమ్
కుష్ఠనాశే ప్రయుఞ్జీత వైశ్యం శూద్రన్తు ధాతుషు. ౧౪౭౪

తా:—బ్రహ్మజాతి విషమును రసాయనయోగములందును, క్షత్రజాతివిషమును పౌష్టికయోగములందును, వైశ్యజాతివిషమును కుష్ఠహరయోగములందును, శూద్రజాతివిషమును ధాతువాదమునందును ఉపయోగించవలయును.

మూ. విషం ప్రాణహరం యుక్త్యా ప్రాణకృచ్చ రసాయనమ్
యోగవాహి పరం శ్లేష్మవాతహృత్సన్నిపాతజిత్. ౧౪౭౫

తా:— విషము స్వభావముచే ప్రాణహరమైనదైనను యుక్తియుక్తముగ నొసంగినచో ప్రాణము నొసంగునదిగను, రసాయన గుణముగలదిగను, యోగవాహిగను, విశేషముగ కఫవాతములను సన్నిపాతమును హరించునదిగను ఉండును.

విషశోధనమ్

మూ. విషన్తు ఖణ్డశః కృత్వా వస్త్రఖణ్డేన బన్ధయేత్
గోమూత్రమధ్యే నిక్షిప్య స్థాపయేదాతపే త్ర్యహమ్. ౧౪౭౬

గోమూత్రన్తు ప్రదాతవ్యం నూతనం ప్రత్యహం బుధైః
త్ర్యహేఽతీతే తదుద్ధృత్య శోషయేన్మృదు పేషయేత్
శుధ్యత్యేవం విషం సేవ్యం యోగ్యం భవతి చార్తిజిత్. ౧౪౭౭

తా:—విషమును ముక్కలు ముక్కలుగ జేసి వస్త్రమున మూటగట్టి గోమూత్రమునందు వైచి మూడుదినములు యెండలో పెట్టుచుండవలయును. ప్రతిదినము గోమూత్రమును క్రొత్తగాపోయుచుండవలయును. మూడుదినములు గడచిన పిమ్మట అందలి విషమును గ్రహించి కడిగి యెండపెట్టి సూక్ష్మచూర్ణమును చేయవలయును. ఇటుల చేసినచో విషము శుద్ధమై సేవించదగినదిగను, వ్యాధులను పోగొట్టునదిగను, ఔషధయోగములందు చేర్చుకొనదగినదిగను ఉండును,

(అన్యచ్చ)

మూ. ఖణ్డీకృత్య విషం వస్త్రపరిబద్ధన్తు డోలయా
అజాపయసి సంస్విన్నం యామతశ్శుద్ధిమాప్నుయాత్
అజాదుగ్ధాభావతస్తు గవ్యక్షీరేణ శోధయేత్. ౧౪౮

తా:—విషమును చిన్నచిన్న ముక్కలుగజేసి గుడ్డలో మూటగట్టి మేకపాలచే డోలా యంత్రమున స్వేదనము చేసినచో శుద్ధమగును. మేకపాలు దొరకనియెడల ఆవుపాలచేనైనను స్వేదనము చేయదగును.

(అన్యచ్చ)

మూ. విషగ్రన్థిం మలే న్యస్య మాహిషే దృఢముద్రితమ్
కరీషాగ్నౌ పచేద్యామం వస్త్రపూతం విషం శుచి. ౧౪౯

తా:—నాభిముక్కలను గుడ్డలో మూటగట్టి బఱ్ఱెపేడనుముద్దజేసి ఆముద్దలో పై మూటను బెట్టి దానిపై యెఱ్రమట్టిగుడ్డను చుట్టి కరీషాగ్ని (పొడిపొడిగనుండు యెరువు లేక వాలుయెరువు) నందొక యామము పుటపాక పద్ధతిచే పాకముజేసి స్వాంగశీతలమైన పిమ్మట పుటపాకము వలన శుద్ధమైన విషమును గ్రహించి యెండించి సూక్ష్మచూర్ణముచేసి వస్త్రగాలితముచేసి యుంచవలయును.

(అన్యచ్చ)

మూ. కణశో వత్సనాగఞ్చ కృత్వా బద్ధ్వా చ కర్పటే
దోలాయన్త్రే జలక్షీరే ప్రహరాచ్ఛుద్ధిమృచ్ఛతి. ౧౫౦

తా:—వత్సనాభిని ముక్కలుముక్కలుగజేసి గుడ్డన మూటగట్టి జలయుక్తమైన పాలచే డోలాయంత్రమున నొకజాము స్వేదనము చేసిన యెడల శుద్ధమగును.

విషమారణమ్

మూ. తుల్యేన టఙ్కణేనైవ ద్విగుణేనోషణేనచ
విషం సంయోజితం శుద్ధం మృతం భవతి సర్వథా. ౧౫౧

తా:—విషము ఒకపాలు, వెలిగారము ఒకపాలు, మిరియాలు రెండుభాగములు వీనినన్నింటిని ఒకటిగ జేర్చి మర్దించినచో విషము మృతమగు.

గుణాః

మూ. విషం రసాయనం బల్యం వాతశ్లేష్మవికారనుత్
కటుతిక్తకషాయఞ్చ మదకారి సుఖప్రదమ్. ౧౫౨

తా:—శుద్ధిచేసినవిషము రసాయనగుణము గలదిగను. బలవర్ధకముగను, వాతశ్లేష్మరోగము

లను హరించునదిగను, కటుతిక్తకషాయ రసములు గలదిగను, మదకారి (బుద్ధిని లోపింపజేయునది) గను, సుఖప్రదమైనదిగను ఉండును.

మూ. వ్యవాయి శీతనుద్దాహి కుష్ఠవాతాస్రనాశనమ్
అగ్నిమాన్ద్యశ్వాసకాసప్లీహోదర భగన్దరాన్
గుల్మపాణ్డువ్రణార్శాంసి నాశయేత్క్రమశో నృణామ్. ౧౮౭౩

తా:—మఱియు విషము వ్యవాయి (ముందు శరీరమునందంతటను వ్యాపించి పిమ్మట నాలస్యముగ జీర్ణమగునది) గను, శైత్యహరముగను, తాపమును గలిగించునదిగను, కుష్ఠము, వాతరక్తము, అగ్నిమాంద్యము, శ్వాసము, కాసము, ప్లీహరోగము, ఉదరరోగము, భగందరము, గుల్మము, పాండువు, వ్రణములు, అర్శస్సు వీనిని పోగొట్టునదిగను ఉండును.

గౌరీపాషాణభేదః

మూ. గౌరీపాషాణకః ప్రోక్తో ద్వివిధశ్శ్వేత రక్తకః
శ్వేతశ్శఙ్ఖసదృక్ప్రోక్తో దాడిమాభః ప్రకీర్తితః. ౧౮౭౪

తా:—శ్వేత రక్త భేదములచే గౌరీపాషాణము రెండువిధములుగ నుండును; అందు శ్వేత పాషాణము శంఖమువలె తెల్లగను, రక్తపాషాణము దానిమ్మపండువలె నెఱ్ఱగను నుండును.

మూ. శ్వేతః కృత్రిమకః ప్రోక్తో రక్తః పర్వతసమ్భవః
విషరూపధరౌ తౌ హి రసకర్మణి పూజితౌ. ౧౮౭౫

తా:—అందు శ్వేతపాషాణము కృత్రిమపాషాణమనియు, రక్తపాషాణము పర్వతములయందు బుట్టుననియు జెప్పుదురు. ఇవి రెండును విషతుల్యములుగను, రసప్రయోగములయం దుపయోగించ తగినవిగను ఉండును.

మూ. గౌరీపాషాణకశ్చాన్యో వికటో రక్తచూర్ణకః
రసబన్ధకరస్స్నిగ్ధో దోషఘ్నో రసవీర్యకృత్. ౧౮౭౬

తా:—గౌరీపాషాణము, వికటము, రక్తచూర్ణకము అనునివి పర్యాయపదములు; గౌరీపాషాణము రసమును బంధించునదిగను, స్నిగ్ధగుణము గలదిగను, దోషములను హరించునదిగను రసమునకు వీర్యమును కలిగించునదిగను ఉండును.

శోధనమ్

మూ. ఘననాదరసాన్వితే చ మల్లః పరిపాచ్యః కిల దోలకాహ్వయయన్త్రే
శుభవహ్నిరథో దినఞ్చ మన్దః పరిదేయః పరిజాయతే సశుద్ధః.

తా:—గౌరీపాషాణమును చిఱ్ఱియాకు రసముచే డోలాయంత్రమునందు ఒకదినము మందాగ్నిచే పక్వము చేసినయెడల శుద్ధమగును.

(అన్యచ్చ)

మూ. ఉల్లీపాషాణసంశుద్ధిర్వక్ష్యతే శాస్త్రసమ్మతమ్
చూర్ణీకృతం పటే బద్ధ్వా శిలాక్షారోదకేవచ. ౧౪౮
దోలాయన్త్రే దినైకన్తు పాచితశ్శుద్ధిమాప్నుయాత్
వికటం పోటలీం బద్ధ్వా దోలాయన్త్రేణ కాఞ్జికే. ౧౪౯
టఙ్కణే వా గవాం దుగ్ధే పాచయేద్ఘటికాద్వయమ్
ఆజమాంసరసే వాపి శుద్ధో భవతి నిశ్చయాత్. ౧౫౦

తా:—ఉల్లిపాషాణమును చూర్ణించి వస్త్రమునందు మూటగట్టి సున్నపునీటిలో నొకదినము డోలాయంత్రమునందు వండిన యెడల శుద్ధమగును. వికటమను పాషాణమును పైవిధముగ గుడ్డలో మూటగట్టి కాంజికమందుగాని, వెలిగారముకలపిన నీటియందుగాని, ఆవుపాలలోగాని, మేకమాంసరసములోగాని డోలాయంత్రమునందు రెండు ఘడియలు పక్వముచేసినచో నిశ్చయముగ శుద్ధమగును.

మూ. ఉల్లీపాషాణమల్లఞ్చ కేచిన్నామాన్తరం విదుః
వాతే కఫే తథా శీతే యోజయన్తి చికిత్సకాః. ౧౫౧

తా.—ఉల్లిపాషాణము, మల్లము అనునివి రెండును గౌరీపాషాణమునకు పర్యాయపదములని కొందఱి యభిప్రాయముగ నున్నది. దీనిని వాతకఫవ్యాధులయందును శైత్యమునందును వైద్యు లుపయోగించెదరు.

ఉపవిషాణ్యాహ

మూ. అర్కస్నుగ్లాఙ్గలీగుఞ్జాహయారి విషముష్టయః
ధూర్తోఽహిఫేన జైపాలా నవోపవిషజాతయః. ౧౫౨

తా:—జిల్లేడుపాలు, బొంతజెముడుపాలు, నాగేటిపణతగడ్డ, గురిగింజలు, గన్నేరు, విషముష్టి, ఉమ్మెత్త, నల్లమందు, నేపాళములు ఈతొమ్మిదియు ఉపవిషము లనబడును.

మతాన్తరం

మూ. అర్కక్షీరస్నుహీక్షీరలాఙ్గలీ కరవీరకాః
గుఞ్జాహిఫేన ధుత్తూరాః సప్తోపవిషజాతయః. ౧౫౩

తా.—జిల్లేడుపాలు, బొంతజెముడుపాలు, నాగేటిపణతగడ్డ, గన్నేరు, గురిగింజలు, నల్లమందు, ఉమ్మెత్త ఈయేడును ఉపవిషములని కొందఱిమతము.

అర్కః

మూ. అర్కద్వయం సరం వాతకుష్ఠకణ్డూవిషాపహమ్
నిహన్తి ప్లీహగుల్మార్శోయకృచ్ఛ్లేష్మోదర కృమీన్. ౧౫౪

తా:— తెల్లజిల్లేడు ఎఱ్ఱజిల్లేడు ఇవి రెండును సరగుణము గలవిగను, వాతము. కుష్ఠము, దురద, విషదోషము, ప్లీహోదరము, గుల్మము అర్శస్సు, యకృద్వృద్ధి, శ్లేష్మము, ఉదరరోగము, క్రిములు వీనిని హరించునవిగను ఉండును.

స్నుక్

మూ. సేహుణ్డో రేచన స్తీక్ష్ణో దీపనః కటుకో గురుః
శూలమష్ఠీలికాధ్మానగుల్మశోఫోదరానిలాన్. ౧౪౯ ౫
హన్తి దోషాన్యకృత్ప్లీహకుష్ఠోన్మాదాశ్మపాణ్డుతాః
అర్క సేహుణ్డయోర్దుగ్ధం తత్స్వయం శుద్ధముచ్యతే. ౧౪౯ ౬

తా:— బొంతజెముడుపాలు విరేచనకారిగను, తీక్ష్ణగుణముగలవిగను, అగ్నిదీప్తికరముగను కటురసముకలవిగను, గురుగుణముకలవిగను, శూల, అష్ఠీల, కడుపుబ్బరము, గుల్మము, వాపు, ఉదరము వాతవ్యాధులు, యకృద్వ్యాధులు, ప్లీహరోగము, కుష్ఠము, పిచ్చి, అశ్మరి, పాండువు వీనిని హరించునవిగను ఉండును. జిల్లేడుపాలు బొంతజెముడుపాలు ఇవి రెండును స్వభావముచేతనే శుద్ధములుగ నుండును. కావున వీనికి శోధనము చెప్పబడలేదు.

లాఙ్గలీ

మూ. లాఙ్గలీ శుద్ధిమాయాతి దినం గోమూత్రసంస్థితా
కలికారీ సరా కుష్ఠశోఫార్శోవ్రణశూలజిత్
తీక్ష్ణోష్ణా కృమినుల్లఘ్వీ పిత్తలా గర్భపాతినీ. ౧౪౯ ౭

తా:— నాగేటిపణతగడ్డను గోమూత్రమున నొకదినము భావనజేసిన యెడల శుద్ధమగును. ఇయ్యది సరగుణముగలదిగను, కుష్ఠము, వాపు, అర్శస్సు, వ్రణము, శూల వీనిని హరించునదిగను. తీక్ష్ణగుణముగలదిగను, ఉష్ణవీర్యముగలదిగను కృమిహరముగను, లఘుగుణముగలదిగను, పిత్తప్రకోపమునుకలిగించునదిగను, గర్భపాతమును గలిగించునదిగను ఉండును.

గుఞ్జా

మూ. గుఞ్జా కాఞ్జికసంస్విన్నా శుద్ధిమాయాతి యామతః
గుఞ్జా లఘుర్హిమారూక్షా భేదినీ శ్వాసకాసజిత్
క్ణోష్ణా వృష్యా కుష్ఠకణ్డూశ్లేష్మపిత్తవ్రణాపహా. ౧౪౯ ౮

తా:— కాంజికముచే డోలాయంత్రమున నొకయామము స్వేదనము చేసినచో గురిగింజలు శుద్ధములగును. ఇవి లఘుగుణముగలవిగను, శీతవీర్యముగలవిగను, రూక్షగుణముగలవిగను, మలములను భేదించునవిగను, శ్వాసకాసలను హరించునవిగను, కొంచెము వెచ్చజేసి ఉపయోగించినయెడల వృష్యములుగను, కుష్ఠము, దురద, కఫపిత్తములు, వ్రణములు వీనిని హరించునవిగను నుండును.

హయమారిః

మూ. హయమారిర్విషవచ్ఛోధ్యో గోదుగ్ధే దోలకేన తు
కరవీరద్వయం నేత్రరోగకుష్ఠవ్రణాపహమ్
లఘూష్ణం కృమికణ్డూఘ్నం భక్షితం విషవన్మతమ్. ౧౪౯

తా:—గన్నేరును ఆవుపాలచే డోలాయన్త్రమున విషమును స్వేదనము చేసినటులనే చేసినచో శుద్ధమగును. తెల్లగన్నేరు, పచ్చగన్నేరు ఇవి రెండును నేత్రరోగము, కుష్ఠము, వ్రణములు వీనిని హరించునవిగను. లఘుగుణము గలవిగను, ఉష్ణవీర్యము గలవిగను, క్రిములు, దురద వీనిని పోగొట్టునవిగను, శుద్ధిచేయకనే భక్షించినయెడల విషమువలె మరణమును గలిగించునవిగను ఉండును.

విషతిన్దుకః

మూ. కిఞ్చిదాజ్యేన సమ్భ్రష్టో విషముష్టిర్విశుధ్యతి
విషముష్టిస్తిక్తకటుస్తీక్ష్ణోష్ణః శ్లేష్మవాతహా
సారమేయవిషోన్మాదహరో *మదకరస్స్మృతః. ౧౫౦

తా.—నేతితో కొంచెముగ వేయించినచో విషముష్టిగింజలు శుద్ధములగును. ఇవి చేదుగను, కటురసము తీక్ష్ణగుణము ఉష్ణవీర్యము అనుగుణములు కలవిగను, శ్లేష్మవాతములను, కుక్క విషమును ఉన్మాదమును హరించునవిగను, మత్తును కలిగించునవిగను నుండును.

ఉన్మత్తః

మూ. ధుత్తూరబీజం గోమూత్రే చతుర్యామోషితం పునః
కణ్డితం నిస్తుషం కృత్వా శుద్ధం యోగేషు యోజయేత్. ౧౫౧

తా:—ఉమ్మెత్తగింజలను గోమూత్రమునందు నాలుగుజాములు నానబెట్టి పిమ్మట కడిగి ఆరనిచ్చి బరువులేని తిరుగలిలోబోసి విసరి పొట్టును తీసి పారవైచి పప్పును మాత్రము గ్రహించవలయును. ఈవిధముగ శుద్ధములైన ఉమ్మెత్తగింజలనే ఔషధయోగములయందు చేర్చుకొనవలయును. లేనిచో వాంతి మొదలగు దుర్గుణములను కలిగించును.

మూ. ధత్తూరో మదవర్ణాగ్నివాతకృజ్జ్వరకుష్ఠనుత్
ఉష్ణో గురుర్వ్రణశ్లేష్మకణ్డూకృమివిషాపహః. ౧౫౨

తా:—ఉమ్మెత్తగింజలు మత్తు, శరీరవర్ణము, అగ్నిదీప్తి, వాతప్రకోపము వీనిని కలిగించునవిగను, జ్వరము, కుష్ఠము వీనిని పోగొట్టునవిగను, ఉష్ణవీర్యముగలవిగను, గురుగుణము గలవిగను, వ్రణములు, కఫము, దురద, క్రిములు, విషదోషము వీనిని హరించునవిగను ఉండును.

---

* పా:—మేదోహరస్స్మృతః.

అహిఫేనమ్

మూ. అహిఫేనం శృఙ్గబేరరసైర్భావ్యం త్రిసప్తధా
శుధ్యత్యుక్తేషు యోగేషు యోజయేత్తద్విధానతః. ౧౪౦౩

తా:—నల్లమందును ఇరువదియొక్కసారి అల్లపురసముచే భావన చేసినచో శుద్ధమగును. శుద్ధమైన నల్లమందునే ఔషధయోగములయందు జేర్చుకొనవలయును.

మూ. అఫుకం శోషణం గ్రాహి శ్లేష్మఘ్నం వాతపిత్తలమ్
మదతృడ్దాహకృచ్ఛుక్రస్తమ్భనాయాసమోహకృత్. ౧౪౦౪
అతిసారే గ్రహణ్యాఞ్చ హితం దీపనపాచనమ్
సేవితం దివసైః కైశ్చిద్భ్రమయత్యన్యథార్తికృత్. ౧౪౦౫

తా:— నల్లమందు శోషింపజేయునదిగను, గ్రాహిగను, కఫహారముగను, వాతపిత్తములను ప్రకోపింపజేయునదిగను, మత్తు, దప్పి, తాపము, శుక్రస్తంభనము, ఆయాసము, మోహము వీనిని కలిగించునదిగను, గ్రహణ్యతిసారములయందు మిక్కిలి హితకారిగను, దీపనపాచనములను జేయునదిగను, విడువక కొన్నిదినములు సేవించినచో భ్రమను గాని ఇతరరోగములనుగాని కలిగించునదిగను ఉండును.

జైపాలశోధనమ్

మూ. జైపాలం రహితం త్వగఙ్కురరసజ్ఞాభిర్మలే మాహిషే
నిక్షిప్తం త్ర్యహముష్ణతోయవిమలం ఖల్వే సవాసోర్దితమ్
లిప్తం నూతనఖర్పరేషు విగతస్నేహం రజస్సన్నిభమ్
నిమ్బూకామ్బువిభావితఞ్చ బహుశశ్శుద్ధం గుణాఢ్యం భవేత్. ౧౪౦౬

తా:— నేపాళపు గింజలకు పైచెక్కులను తీసి గుడ్డతో మూటగట్టి బఱ్ఱెపేడలో మూడు దినములుంచి పిమ్మట వేడినీటితో కడిగి నాలుకలను అంకురములను తీసివైచి మరల నుష్ణోదకముతో కడిగి అపప్పును ఖల్వమునందువైచి మెత్తగానూరి క్రొత్తమూకుడుకు లేపనముచేసి అందలి స్నేహపదార్థము నశించువరకు ఉంచి పిమ్మట నాచూర్ణమును గ్రహించి నిమ్మకాయరసముతో పలుమారు భావనచేసినచో నయ్యవి శుద్ధములగును.

(అన్యచ్చ)

మూ. జైపాలం నిస్తుషం కృత్వా దుగ్ధే దోలాయుతం పచేత్
అన్తర్జిహ్వాం పరిత్యజ్య యుఞ్జ్యాచ్చ రసకర్మణి. ౧౪౦౭

తా:— నేపాళపుగింజల పైపొట్టుతీసి, గుడ్డలో మూటగట్టి ఆవుపాలతో డోలాయంత్రమున నొకయామము వండి నాలుకలను అంకురములను తీసివైచి ఔషధయోగములయందు చేర్చుకొనదగును.

(అన్యచ్చ)

మూ. వస్త్రే బద్ధ్వా తు జైపాలం గోమయస్యోదకే న్యసేత్
పాచయేద్యామమాత్రన్తు జైపాలశ్శుద్ధతాం వ్రజేత్. ౧౫౦౮

తా:—పైపొట్టుతీసిన నేపాళపు గింజలను వస్త్రమున మూటగట్టి ఆవుపేడరసమునందొక జాము వండినచో శుద్ధములగును. పిమ్మట నాలుకలను అంకురములను తీసివైచి నిమ్మకాయరసమున భర్జనము చేసి ఉపయోగించుకొనవలయును.

జైపాలగుణాః

మూ. జైపాలోఽస్తి గురుస్తిక్తో వాన్తికృజ్జ్వరకుష్ఠనుత్
ఉష్ణస్సరో వ్రణశ్లేష్మకణ్డూ కృమివిషాపహః. ౧౫౦౯

తా:—నేపాళపుగింజలు గురుగుణముగలవిగను, చేదుగను, వాంతిని కలిగించునవిగను, జ్వరము కుష్ఠము వీనిని హరించునవిగను, ఉష్ణవీర్యము గలవిగను, సరగుణము గలవిగను, వ్రణములు, శ్లేష్మము, దురద, క్రిములు, విషదోషము వీనిని హరించునవిగను ఉండును.

ఉపవిషాణాం విశేషోపయోగః

మూ. నవభిర్మర్దితస్సూతః ఛిన్నపక్షః ప్రజాయతే
ముఖశ్చ జాయతే తస్య ధాతూంశ్చ గ్రసతేతరామ్. ౧౫౧౦

తా:—పూర్వోక్తములైన తొమ్మిది ఉపవిషములచే పాదరసమును మర్దించినయెడల పక్షచ్ఛేదనై ముఖముకలిగి స్వర్ణాదిధాతువులను గ్రసించుశక్తి కలదియగును.

భఙ్గా

మూ. భఙ్గికా పిత్తలా తిక్తా తీక్ష్ణోష్ణా గ్రాహిణీ లఘుః
కర్షణీ దీపనీ రుచ్యా మదకృత్కఫవాతహృత్. ౧౫౧౧

తా:—గంజాయాకు పిత్తప్రకోపకరముగను, చేదుగను, తీక్ష్ణమైనదిగను, ఉష్ణవీర్యముగలదిగను, గ్రాహిగను, లఘువుగను, కార్శ్యమును కలిగించునదిగను, అగ్నిదీప్తికరముగను, రుచికరముగను, మదకారిగను, కఫవాతములను హరించునదిగను ఉండును.

మూ. బబ్బూలత్వక్కషాయేణ భఙ్గాం సంస్వేద్య శోషయేత్
గోదుగ్ధభావనాం దత్వా శుష్కాం సర్వత్ర యోజయేత్. ౧౫౧౨

తా:—గంజాయియాకును తుమ్మపట్టకషాయముచే డోలాయంత్రమున స్వేదనముచేసి యెండించి పిమ్మట ఆవుపాలయందు భావనజేసి మరల యెండించిన శుద్ధమగును. ఇట్లు శుద్ధము చేసినదానినే ఔషధయోగములయందు చేర్చుకొనవలయును.

క్షారకల్పనా

మూ. క్షారవృక్షస్య కాష్ఠాని శుష్కాణ్యాగ్నౌ ప్రదీపయేత్
నీత్వా తద్భస్మ మృత్పాత్రే క్షిప్త్వా నీరే చతుర్గుణే ౧౫౧౩
విమర్ద్య ధారయేద్రాత్రౌ ప్రాతరచ్ఛం జలం నయేత్
తన్నీరం క్వాథయేద్వహ్నౌ యావత్సర్వం విశుష్యతి. ౧౫౧౪

తతః పాత్రాత్సముద్ధృత్య క్షారో గ్రాహ్యస్సితప్రభః
చూర్ణాభః ప్రతిసార్యస్స్యాత్తైజసః క్వాథవత్ స్థితః
ఇతి క్షారద్వయం ధీమాన్యుక్త్యా కార్యేషు యోజయేత్. ౧౫౧౫
ఇతి రసోపరస విషోపవిష క్షారకల్పనా కథనమ్.

తా:—క్షారముగల నువ్వు, ఉత్తరేణి మొదలగు చెట్లయొక్క కాష్ఠములను చక్కగ యెండించి కాల్చి బూడిదజేసి ఆబూడిద నొక కుండలోబోసి దానికి నాలుగురెట్లు నీళ్ళుబోసి బాగుగ పిసికి ఒక రాత్రి యంతయు ఉంచి మరుసటిదినమున పైతేటను వేరొక పాత్రలోనికి వడియకట్టి పొయిమీద బెట్టి నీరు యిగిరిపోవువరకు కాచవలయును. ఇట్లుచేయగా పాత్రయొక్క అడుగుభాగమున తెల్లని చూర్ణరూపముగ నేర్పడిన క్షారమును గ్రహించవలయును. ఈ క్షారమును ప్రతిసార్యమందురు. పైవిధముగ కాచుటకు ముందుండిన క్షారోదకమును తైజసక్షారమందురు. ఈ రెండు విధములైన క్షారములలో ప్రతిసార్యక్షారమును వ్రణాదులయందును, తైజసక్షారమును గుల్మాదులందును యుక్తియుక్తముగ కుశలురగు వైద్యులుపయోగించుకొనవలయును.

రసోపరస విషోపవిష క్షారకల్పనాకథనము ముగిసినది.

కేషాంచిద్ద్రవ్యాణాంశోధనమ్

సముద్రఫేనః

మూ. సముద్రఫేనశ్చక్షుష్యో లేఖనశ్శీతలస్సరః
కర్ణస్రావరుజాగూఢహరః పాచనదీపనః ౧౫౧౬

అశుద్ధస్సకరోత్యఙ్గభఙ్గం తస్మాద్విశోధయేత్
సముద్రఫేనస్సంపిష్టో నిమ్బుతోయేన శుద్ధ్యతి. ౧౫౧౭

తా:—సముద్రపునురుగు నేత్రములకు హితకారిగను, లేఖనకారిగను, శీతవీర్యము గలదిగను, శీఘ్రముగ వ్యాపించు స్వభావముగలదిగను, చెవినుండి చీముగారుట, చెవినొప్పి, కర్ణగూఢమను రోగము వీనిని హరించునదిగను, ఆహారమును పచింపజేయునదిగను. అగ్నిదీప్తిని కలిగించునదిగను ఉండును. శుద్ధిచేయని సముద్రపునురుగు అంగభంగమును కలిగించును. కాబట్టి శోధనము చేయవలయును. సముద్రపునురుగును ఖల్వమునందుంచి నిమ్మకాయరసముతో మర్దించిన యెడల శుద్ధమగును.

కర్పూరశుద్ధిః

మూ. గోదుగ్ధే త్రిఫలాక్వాథే భృఙ్గద్రావే సమాంశకే
మర్దయేద్యామమాత్రన్తు కర్పూరం శుద్ధిమాప్నుయాత్. ౧౫౧౮

తా:—ఆవుపాలు, త్రిఫలాకషాయము, గుంటగలగరాకురసము వీనిని కర్పూరమునకు సమభాగముగ గ్రహించి ఒక్కొక్కదానితో నొక్కొక్క జాము మర్దించిన కర్పూరము శుద్ధియగును.

ఏరణ్డబీజశుద్ధిః

మూ. గన్ధర్వహస్తబీజానాం నారికేళోదకేనచ
యామమాత్రాద్భవేచ్ఛుద్ధిరన్తిబీజం పచేద్యథా. ౧౫౧౯

తా:—ఆముదపుగింజలను పైపొట్టుతీసి టెంకాయనీటియందు డోలాయంత్రమున నొక యామము నేపాళపుగింజలను వండువిధమున వండినయెడల శుద్ధములగును.

మరీచశుద్ధిః

మూ. మరీచం చామ్లతక్రేణ భావితం ఘటికాత్రయమ్
మరీచం నిస్తుషం కృత్వా శుద్ధం భవతి నిశ్చితమ్. ౧౫౨౦

తా:—మిరియాలను పుల్లనిమజ్జిగలో మూడుగడియలు నానబెట్టి పైపొట్టుదీసి యెండించినచో శుద్ధములగును.

పిప్పలీశుద్ధిః

మూ. వైదేహీ చిత్రకరసైరాతపే భావయేత్పుటే
సమ్యక్ శుద్ధా భవత్యత్ర రసయోగేషు యోజయేత్. ౧౫౨౧

తా:—చిత్రమూలమురసమునందుగాని కషాయమునందుగాని భావనజేసి యెండబెట్టినయెడల పిప్పళ్ళు శుద్ధియగును. వీనినే రసయోగములయందు చేర్చుకొనవలయును.

హిఙ్గుశుద్ధిః

మూ. పద్మపత్రరసే యామమాతపే భావితంయది
రామఠం శుద్ధిమాప్నోతి రసయోగేషు యోజయేత్. ౧౫౨౨

తా:—తామరాకురసమునందు ఒకయామము భావనజేసి యెండించినయెడల ఇంగువ శుద్ధియగును. దీనినే రసయోగములయందు చేర్చుకొనవలయును.

అభావప్రతినిధివర్గః

మూ. సత్త్వాభావే గుడూచ్యాస్తు అమృతాఖ్యా రసస్స్మృతః
చిత్రకాభావతో దన్తీ క్షారశ్శిఖరిజోఽథ వా. ౧౫-౨౩

తా:— తిప్పసత్తు లేనియెడల తిప్పతీగ స్వరసమును గ్రహించవలయును. చిత్రమూలము దొరుకనియెడల దన్తీమూలమునుగాని, అపామార్గక్షారమునుగాని చేర్చుకొనవలయును.

మూ. అభావే ధన్వయాసస్య ప్రక్షేప్యాఽథ దురాలభా
తగరస్యాప్యభావేతు కుష్ఠం దేయం భిషగ్వరైః. ౧౫-౨౪

తా:— ధన్వయాసము (పెద్ద దురదగొండి) దొరకనియెడల చిన్నదురదగొండిని గ్రహించవలయును. గ్రంథితగరము దొరుకనిచో చెంగల్వకోష్ఠును చేర్చుకొనవలయును.

మూ. మూర్వాభావే త్వచా గ్రాహ్యా జిఙ్గినీ ప్రభవా బుధైః
అహింస్రాయా అభావే తు మానకన్దః ప్రశస్యతే. ౧౫-౨౫

తా:— మూర్వదొరకనిచో లింగదొండపట్టను, తెలుకొండిచెట్టు దొరకనిచో మానకందమను గడ్డను గ్రహించవలయును.

మూ. లక్ష్మణాయా అభావే తు నీలకణ్ఠశిఖా మతా
వకులాభావతో దేయం కహ్లారోత్పలపఙ్కజమ్. ౧౫-౨౬

తా:— లక్ష్మణామూలము దొరుకనియెడల మయూరశిఖ (నెమలిజుట్టుఆకు)ని చేర్చుకొనవలయును. పొగడపుష్పములు దొరుకనియెడల తెల్లతామర, కలువ, ఎఱ్ఱతామర అను వీనిలో దేని పుష్పములనైనను చేర్చుకొనవలయును.

మూ. నీలోత్పలస్యాభావేతు కుముదం తత్ర దీయతే
కమలస్యాప్యభావేతు కమలాక్ష ఇతి స్మృతః. ౧౫-౨౭

తా:— నల్లకలువ దొరుకనియెడల దానికిబదులు తెల్లకలువను చేర్చుకొనవలయును. తామర పుష్పములు దొరుకనియెడల దానికిబదులు తామరబీజములను గ్రహించవలయును.

మూ. వకులస్యాప్యభావే తు ఆభాత్వక్తత్ర దీయతే
జాతీపత్రం నయత్రాస్తిలవఙ్గం తత్ఫలంస్స్మృతమ్. ౧౫-౨౮

తా:— పొగడపట్ట దొరుకనియెడల తెల్లతుమ్మపట్టను చేర్చుకొనవలయును. జాపత్రి దొరకనియెడల లవంగములనుగాని జాజికాయనుగాని గ్రహించవలయును.

మూ. అర్కపర్ణ్ణాదిపయసో హ్యభావే తద్రసో మతః
పౌష్కరాభావతః కుష్ఠం తథైరణ్డజటా మతా. ౧౫-౨౯

తా:— జిల్లేడు మొదలగు క్షీరవృక్షములయొక్క పాలు దొరుకనియెడల వాటిఆకుల స్వర

సమును గ్రహించవలెను. పుష్కరమూలము లేనిచో చెంగల్వకోష్ఠును గాని ఆముదపుచెట్టు వేళ్ళను గాని చేర్చుకొనవలయును.

మూ. స్థౌణేయకస్యాభావే తు భిషగ్భిర్ద్రియతే గదః
చవికా గజపిప్పల్యో పిప్పలీమూలవత్స్మృతే. ౧౫౩౦

తా:—స్థౌణేయకము (చామంతి) ధొరకనియెడల చెంగల్వకోష్ఠును చేర్చుకొనవలయును. చవ్యము, గజపిప్పళ్లు ఈ రెంటిలో నేదిలేకున్నను లేనిదానికి బదులు మోడిని చేర్చుకొనవలయును.

మూ. అభావే సోమరాజ్యాస్తు ప్రపున్నాటఫలం మతమ్
యత్ర నస్యాద్దారునిశా తదా దేయా నిశా బుధైః. ౧౫౩౧

తా:—బావంచాలకు బదులు తగిరసగింజలును, మ్రానిపసుపునకు బదులు పసుపును చేర్చుకొనవలయును.

మూ. రసాఞ్జనస్యాభావే తు సమ్యగ్దార్వీ ప్రయుజ్యతే
సౌరాష్ట్ర్యభావతో జ్ఞేయా స్ఫటికా తద్గుణా జనైః. ౧౫౩౨

తా:—రసాంజనము లేనపుడు మ్రానిపసుపును దానికిబదులుగ చేర్చుకొనవలయును. సౌరాష్ట్రీమృత్తిక దొరకనిచో స్ఫటికము (పటిక) ను చేర్చుకొనవలయును.

మూ. తాలీసపత్రకాభావే స్వర్ణతాలీ ప్రశస్యతే
భార్గ్యభావే తు తాలీసం కణ్టకారీజటాఽథ వా. ౧౫౩౩

తా:—తాలిసపత్రిలేనిచో స్వర్ణతాలిని, గంటుభారంగి దొరకనియెడల తాలిసపత్రినిగాని వాకుడువేరునుగాని చేర్చుకొనవలయును.

మూ. రుచకాభావతో దద్యాల్లవణం పాంసుపూర్వకమ్
లవణానామభావే చ సైన్ధవం తత్ర దీయతే. ౧౫౩౪

తా:—సౌవర్చలలవణము ధొరకనియెడల ఔద్భిదలవణమును చేర్చుకొనవలయును. పంచలవణములలో నేది దొరకకపోయినను దానికి బదులు సైంధవలవణమును చేర్చుకొనవలయును.

మూ. అభావే మధుయష్ట్యాస్తు ధాతకీఞ్చ ప్రయోజయేత్
ఆమ్లవేతసకాభావే చుక్రం దాతవ్యమిష్యతే. ౧౫౩౫

తా:—అతిమధురము దొరకనియెడల ధాతకీసుమమును, పుల్లప్రబ్బలి దొరకనియెడల చుక్కకూరను చేర్చుకొనవలయును.

మూ. తదభావేతు సర్వత్ర జమ్బీరాదిరసః స్మృతః
ద్రాక్షా యది న లభ్యన్తే ప్రదేయం కాశ్మరీఫలమ్. ౧౫౩౬

తా:—చుక్కాకు దొరకనియెడల నిమ్మకాయలు మొదలగు ఆమ్లవర్గములోని ద్రవ్యముల

రసములలో దేనినైనను చేర్చుకొనవలయును. ద్రాక్షపండ్లు దొరకనియెడల పెగ్గుమ్మడిపండును ఉపయోగించుకొనవలయును.

మూ. తయోరభావే కుసుమం మధుకస్య మతం బుధైః
లవఙ్గకుసుమం దేయం నఖస్యాభావతః పునః. ౧౫౩౭

తా:— ద్రాక్ష, పెగ్గుమ్మడు ఇవి రెండును దొరకనియెడల ఇప్పపూలను, నఖముచిప్పలు (సుగంధద్రవ్యము) దొరకనియెడల లవంగములను ఉపయోగించవలయును.

మూ. వరీ విదారీ ముసలీ జీరకశ్చ నిశాద్వయమ్
దీప్యకం దేవదారోశ్చాభావే త్వేకం ప్రయోజయేత్. ౧౫౩౮

తా:— శతావరి, నేలగుమ్ముడు; నేలతాడి, జిలకర; పసుపు, మ్రానిపసుపు; ఓమము, దేవదారు ఈవస్తువుల జతలలో నేది దొరకకున్నను రెండవదానిని దానికి బదులుపయోగించుకొనవలయును. అనగా- శతావరి దొరకనియెడల నేలగుమ్ముడును, నేలగుమ్ముడు దొరకనియెడల శతావరిని, నేలతాడికి బదులు జిలకరను, జిలకరకు బదులు నేలతాడిని ఈవిధముగ చేర్చుకొనవలయునని భావము.

మూ. కణ్టకారీయుగఞ్చైవ ధావనీయుగమేవ చ
శతపుష్పాద్వయఞ్చైవ ఉశీరయుగలం తథా. ౧౫౩౯
ముద్గపర్ణీ మాషపర్ణీయుగ్మఞ్చైవ తతో భవేత్
తర్కారీయుగలఞ్చైవ సర్వత్రేతి వినిశ్చయః. ౧౫౪౦
పృథక్పృథగ్ద్వయస్య మధ్యేఽభావే తత్ర ప్రయోజయేత్
పరస్పరస్యాభావేతు ఏకం తత్ర ప్రయోజయేత్. ౧౫౪౧

తా:— వాకుడు, ములక; నక్కశోకపొన్న, ముయ్యాకుపొన్న; పిన్నసదాప, పెద్దసదాప; వట్టివేరు, కురువేరు; అడవిపెసర, అడవిమినుము; కూరనెల్లి. రాచఉసిరిక ఈవస్తువుల జంటలలో నొకదానికొకటి ప్రతినిధిగ నుపయోగించుకొనవచ్చును.

మూ. కస్తూర్యభావే కఙ్కోలం దేయం తత్ర భిషగ్వరైః
కఙ్కోలస్యాప్యభావే తు జాతీపుష్పం ప్రదీయతే. ౧౫౪౨
అథవా మాలతీపుష్పం పత్రం వా దీయతే బుధైః
కర్పూరాభావతో దేయం సుగన్ధిముస్తకం తథా. ౧౫౪౩

తా:— కస్తూరి దొరకనియెడల తక్కోలములను, తక్కోలములు దొరకనియెడల జాపత్రినిగాని, మాలతీపుష్పమునుగాని, మాలతీపత్రమునుగాని చేర్చుకొనవలయును. కర్పూరము దొరకనియెడల మంచి పరిమళముగల తుంగగడ్డలను చేర్చుకొనవలయును.

మూ. కర్పూరాభావతో దేయం గ్రన్థిపర్ణం విశేషతః
కుఙ్కుమాభావతో దద్యాత్కుసుమ్భకుసుమం నవమ్. ౧౫౪౪

తా:—మఱియు కర్పూరము దొరకనియెడల గ్రంథితగరమును, కుంకుమపుష్ప దొరకనియెడల క్రొత్తవియగు కుసుమ్భపుష్పములను ఉపయోగించుకొనవలయును.

మూ. శ్రీఖణ్డ చన్దనాభావే కర్పూరం దేయమిష్యతే
అభావే చ తతో వైద్యః ప్రక్షిపేద్రక్తచందనమ్. ౧౫౪౫
రక్తచన్దనకాభావే నవోశీరం విదుర్బుధాః
నిర్గన్ధఞ్చ సగన్ధఞ్చ ద్వివిధం రక్తచన్దనమ్. ౧౫౪౬
అన్యోన్యస్యాప్యభావే తు యోజయేన్మతిమాన్భిషక్
పరస్పరస్యాభావే తు యోజయేచ్చన్దనత్రయమ్. ౧౫౪౭

తా.—శ్రీఖండమును చందనము దొరకనియెడల కర్పూరమును, కర్పూరముకూడ దొరకనియెడల రక్తచందనమును, రక్తచందనముకూడ దొరకనిచో క్రొత్తవియగు వట్టివేళ్ళను చేర్చుకొనవలయును. నిర్గంధము (పరిమళములేనిది) అనియు సగంధము (పరిమళముగలది) అనియు రక్తచందనము రెండువిధములు. ఈరెంటిలో నేదిలేకున్నను, రెండవదానిని చేర్చుకొనవలయును. మరియు శ్వేత, రక్త, పీత భేదములచే మూడువిధములగు చందనములలో నొకదానికి బదులు మఱియొకదానిని చేర్చుకొనవలయును.

మూ. ముస్తా చాతివిషాభావే దేయా తత్ర శివా మతా
అభావే చ హరీతక్యా మతా కర్కటశృఙ్గికా. ౧౫౪౮

తా:—అతివస లేనియెడల తుంగగడ్డలనుగాని, కరకకాయనుగాని చేర్చుకొనవలయును. కరకకాయలు దొరకనియెడల కర్కాటకశృంగిని జేర్చుకొనవలయును.

మూ. అభావే నాగపుష్పస్య పద్మకేసరమిష్యతే
భల్లాతకస్యాభావే తు నదీభల్లాతకో మతః. ౧౫౪౯
భల్లాతాభావతశ్చిత్రం నలశ్చేక్షోరభావతః
కుశస్య చాప్యభావే తు కాశో గ్రాహ్యః ప్రయత్నతః. ౧౫౫౦

తా:—నాగకేసరములు లేనియెడల పద్మకేసరములను చేర్చుకొనవలయును. జీడిగింజలు లేనియెడల నదీభల్లాతకమునుగాని చిత్రమూలమునుగాని చేర్చుకొనవలయును. చెఱకు దొరకనియెడల నలమను తృణమును చేర్చుకొనవలయును. కుశవేళ్ళు దొరకనియెడల కాశ (రెల్లు) వేళ్ళ నుపయోగించుకొనవలయును.

మూ మేదాజీవకకాకోలీఋద్ధిద్వన్ద్వేఽపి వాఽసతి
వరీవిదార్యశ్వగన్ధావారాహీశ్చ క్రమాత్క్షిపేత్. ౧౫౫౧

తా:—మేద, మహామేద, జీవకము, ఋషభకము, కాకోలి, క్షీరకాకోలి, ఋద్ధి, వృద్ధి, యీ వస్తువులయొక్క అభావమునందు మేద మహామేదలకు బదులు శతావరిని, జీవకఋషభకములకు బదులు

నేలగుమ్మడిని, కాకోలి క్షీరకాకోలులకు బదులు పెన్నేరుగడ్డను, ఋద్ధి వృద్ధులకు బదులు నేలతాడి గడ్డలను ఉపయోగించుకొనవలయును.

మూ. వారాహ్యాశ్చ తథాఽభావే చర్మకారాలుకో మతః
వారాహీకన్దకః ప్రోక్తః పశ్చిమే గృష్టిసంజ్ఞకః. ౧౫౫౨

తా:— నేలగుమ్మడిగడ్డ లేనియెడల నేలతాడిగడ్డను చేర్చుకొనవలయును. పశ్చిమదేశము నందు నేలగుమ్మడిగడ్డ (వారాహి) ను గృష్టియని యందురు.

మూ. బిల్వకాశ్మర్యతర్కారీ పాటలాటుణ్డుకైర్మహత్
హ్రస్వం బృహత్యంశుమతీద్వయగోక్షురకైర్భవేత్. ౧౫౫౩
ఏతేషాం దశమూలానామేకమూలం ప్రయోజయేత్
అభావే తద్గుణం మూలం యోజ్యం వైద్యవిశారదైః. ౧౫౫౪

తా:— మారేడు, పెగ్గుమ్మడు, తక్కిలి, కలిగొట్టు, దుండిగము ఈయైదునుచేరి మహాపంచమూలములనబడును. వాకుడు, పెద్దములక, కోలపొన్న, ముయ్యాకుపొన్న, పల్లేరు ఈయైదునుచేరి హ్రస్వపంచమూలము లనబడును. ఈపదింటిసముదాయమునకే దశమూలములని పేరు. ఈదశమూలములలో నేదేని ఒకమూలము దొరకనియెడల తక్కిన తొమ్మిదింటిలో దానికి సమానమైన గుణముగల దేనినైన నొకదానిని గ్రహించవలయును.

మూ. మధు యత్రనలభ్యేత తత్ర జీర్ణగుడో మతః
మత్స్యణ్డికాఖణ్డసితాః క్రమేణ గుణవత్తరాః. ౧౫౫౫
మత్స్యణ్డ్యాభావతో దేయం ఖణ్డశ్చ పరికీర్తితమ్
తదభావే సితా యోజ్యా బుధైస్సర్వత్ర నిశ్చయః. ౧౫౫౬

తా:— తేనెదొరకనియెడల ప్రాతబెల్లమును చేర్చుకొనవలయును. మత్స్యండిక (కలకండ) ఖండశర్కర, చక్కెర ఈమూటిలో నొకటికన్న నొకటి గుణవత్తరములుగ నుండును. మత్స్యండిక దొరకనియెడల ఖండశర్కరను, ఖండశర్కర లేనియెడల చక్కెరను ఉపయోగించుకొన వలయునని వైద్యశాస్త్రజ్ఞులు నిర్ణయించిరి.

మూ. నిర్గుణ్డ్యాశ్చాప్యభావే తు సురసా దీయతే బుధైః
తులస్యా అప్యభావే తు నిర్గుణ్డీం యోజయేత్తతః. ౧౫౫౭

తా:— వావిలికి బదులు తులసిని, తులసికిబదులు వావిలిని చేర్చుకొనవలయును.

మూ. కుఠేరకాయాశ్చాభావే తులసీం తత్ర యోజయేత్
పునర్నవాయాశ్చాభావే రక్తాసాచపరికీర్తితా. ౧౫౫౮

తా:— నల్లగగ్గరలేనిచో తులసిని, తెల్లగలిజేరు లేనిచో ఎఱ్ఱగలిజేరును ఉపయోగించుకొన వలయును.

మూ. రాస్నా యది న లభ్యేత కోలాఞ్జనమితి స్మృతమ్
సువర్ణస్యాప్యభావే తు స్వర్ణమాక్షికముచ్యతే. ౧౫౫౯

తా:—రాస్న లేనిచో కోలాంజనమును, సువర్ణములేనియెడల స్వర్ణమాక్షికమును చేర్చుకొనదగును.

మూ. తారమాక్షికమాయోజ్యం తారాభావే తు యత్నతః
మాక్షికస్యాప్యభావే తు ప్రదద్యాత్స్వర్ణగైరికమ్. ౧౫౬౦

తా:—రజతము దొరుకనియెడల తారమాక్షికమును చేర్చుకొనవలయును, స్వర్ణమాక్షికముగాని తారమాక్షికముగాని దొరుకనియెడల స్వర్ణగైరికమును చేర్చుకొనందగును.

మూ. ‡సువర్ణమథవా రౌప్యం యోగే యత్ర న లభ్యతే
తత్ర లోహేన కర్మాణి భిషక్కుర్యాద్విచక్షణః. ౧౫౬౧

తా:—స్వర్ణభస్మముగాని వెండిభస్మముగాని దొరుకనియెడల వీనికి బదులు లోహభస్మమునుపయోగించుకొనవలయును.

మూ. కాన్తాభావే తీక్ష్ణలోహం యోజయేద్వైద్యసత్తమః-
అభావే మౌక్తికస్యాపి ముక్తాశుక్తిం ప్రయోజయేత్. ౧౫౬౨

తా:—కాన్తము దొరుకనియెడల తీక్ష్ణలోహమును, ముత్యములు లేనిచో ముత్యపు చిప్పలను గ్రహించవలయును.

మూ. వైదూర్యాదీని రత్నాని న లభ్యన్తేఽత్ర ధీమతా
తత్ర ముక్తాదిభూతిఞ్చ యోజయేచ్చ భిషగ్వరః. ౧౫౬౩

తా:—వైడూర్యము మొదలగు రత్నములు దొరుకనిచో ముత్యములు మొదలగువాని భస్మములను చేర్చుకొనవలయును.

మూ. అభావే రసభూత్యాశ్చ సిన్దూరం రసపూర్వకమ్
తదభావే తు దరదం యోజయేత్తత్రబుద్ధిమాన్. ౧౫౬౪

తా:—రసభస్మము లేనియెడల రససిందూరమును, రససిందూరము లేనిచో ఇంగిలీకమును చేర్చుకొనవలయును.

మూ. గోక్షీరాభావతశ్ఛాగం పయస్సర్వత్ర దీయతే
గోఘృతస్యాప్యభావే తు చాఽజం సర్వత్ర దీయతే
క్షీరాభావే రసో మౌద్గో మాసూరో వా ప్రయుజ్యతే. ౧౫౬౫

---

‡ పా:—"శుద్ధోరసోహాటకాదిమృతం యత్రనలభ్యతే" అని కొన్ని ప్రతులలో పాఠాంతరమున్నది.

తా:—ఆవుపాలు దొరుకనియెడల మేకపాలను, ఆవునెయ్యిదొరుకనియెడల మేకనేయిని ఉపయోగించుకొనవలయును. పాలు దొరుకనియెడల పెసలకట్టునుగాని, చిరుశెనగలకట్టునుగాని ఉపయోగించవలయును.

మూ. యత్ర యద్ద్రవ్యముప్రాప్తం భేషజే హరపూర్వతః
గ్రాహ్యం తద్గుణసామ్యాత్తు న తత్ర క్వాపి ధూషణమ్. ౧౫౬౬
రసవీర్యవిపాకాద్యైః సమం ద్రవ్యం విచిన్త్య చ
యుఞ్జ్యాత్తద్విధమన్యచ్చ ద్రవ్యాణాఞ్చరసాదికమ్. ౧౫౬౭

తా:—ఏయౌషధయోగము నందైనను ఒక ద్రవ్యము దొరుకనియెడల ఆద్రవ్యమునకు సమానగుణముగల మఱియొక ద్రవ్యమును చేర్చుకొనుట దూష్యముకాదు.

ఆయాయోగములయందు జెప్పబడిన ద్రవ్యములయొక్క రసవీర్యవిపాకప్రభావములను చక్కగ తెలిసికొని యేదేని యొక ద్రవ్యము దొరుకనియెడల దానితో సమానమైన రసవీర్యవిపాకములుగల ద్రవ్యములయొక్క స్వరసాదులను పైవానికి బదులుగ జేర్చుకొనవలయును.

మూ. యోగే యదప్రధానం స్యాత్తస్య ప్రతినిధిర్మతః
యత్తు ప్రధానం తస్యాపి సదృశం నైవ గృహ్యతే. ౧౫౬౮

తా:—ఔషధయోగములయందు ప్రధానద్రవ్యములకు ప్రతినిధి ద్రవ్యముల నుపయోగించరాదు. అప్రధానములగు ద్రవ్యములకు మాత్రము ప్రతినిధిద్రవ్యముల నుపయోగించుకొనవచ్చును.

వీర్యవిపాకౌ

మూ. ఉష్ణశీతగుణోత్కర్షాత్తత్ర వీర్యం ద్విధా స్మృతమ్
త్రిధా విపాకో ద్రవ్యస్య స్వాద్వమ్లకటుకాత్మకః. ౧౫౬౯

తా:—ఉష్ణగుణాధిక్యమువలన ఉష్ణవీర్యమనియు, శీతగుణము అధికముగనుండుటవలన శీతవీర్యంబనియు వీర్యము రెండువిధములు.

మధురవిపాకమనియు, ఆమ్లవిపాకమనియు, కటువిపాకమనియు, ద్రవ్యముల విపాకము మూడువిధములు.

(ద్రవ్యములకు జఠరాగ్నిసంబంధమువలన జీర్ణాంతమున కలుగు రసాంతర పరిణామము విపాకమనబడును.)

చరకాచార్యస్తు॥

మూ. తీక్ష్ణం రూక్షం లఘు స్నిగ్ధం మృదూష్ణం గురు శీతలమ్
వీర్యమష్టవిధం కేచిద్ద్వివిధం ప్రాహురత్రయః. ౧౫౭౦

తా:—తీక్ష్ణగుణము, రూక్షగుణము, లఘుగుణము, స్నిగ్ధగుణము, మృదుగుణము, ఉష్ణగుణము

గురుగుణము నని వీర్యము యెనిమిదివిధములని కొందఱు వచించిరి. ఆత్రేయులు ఉష్ణవీర్యమనియు శీత వీర్యమనియు వీర్యము రెండువిధములని చెప్పిరి.

అన్నవిపాచనక్రియా

మూ. ఆదౌ షడ్రసమప్యన్నం మధురీభూతమీరయేత్
ఫేనీభూతం కఫం యాతం విదాహాదమ్లతాం తతః. ౧౫౭౧
పిత్త మామాశయాత్కుర్యాత్ చ్యవమానం చ్యుతం పునః
అగ్నినా శోషితం పక్వం పిణ్డితం కటు మారుతాత్. ౧౫౭౨

తా:—మనము భుజించిన షడ్రసరూపమైన ఆహారమంతయు భుజించిన వెంటనే అన్ననాడి యందు కొంతద్రవమై నురుగుగ మధురముగ పాలవలె మారి ఆమాశయమునందు చేరి కఫమును ప్రకోపింపజేసి ఆమాశయమునుండి క్రిందికి స్రవించి అమ్లపాకమును పొంది అమ్లగుణము కలిగియుండు పిత్తమును ప్రకోపింపజేసి విదాహమును పొంది పక్వాశయమున జఠరాగ్నిచే శోషింపబడి పక్వమై కటు కావస్థను పొంది వాతమును ప్రకోపింపజేసి సారకిట్టములుగ విభాగమగు చుండును. కాబట్టి ఆహారము పరిణామమునందు మధురామ్లకటురసములను, త్రివిధ విపాకములను పొందుచుండును.

అథ దేహశోధనాని

మూ. వమనం రేచనం నస్యం కర్ణపూరణమేవ చ
రక్తస్రుతిస్సమాసేన కథ్యతే నాతివిస్తరమ్. ౧౫౭౩

తా:—వమనము, విరేచనము, నస్యము, కర్ణపూరణము, రక్త మోక్షణము అనునీచికిత్సలను సంగ్రహముగ వివరించెదము. ఇచ్చట కర్ణపూరణముతప్ప మిగిలిన నాల్గును శోధనచికిత్సలుగా నున్నవి. కాని ప్రాచీనగ్రంథకర్తలగు వాగ్భటాదులు.

శ్లో. యదీరయేద్బహిర్దోషాన్పఞ్చధా శోధనం హి తత్
నిరూహో వమనం కాయశిరోరేకోఽస్రవిస్రుతిః.

నిరూహవస్తి, వమనము, విరేచనము, నస్యము, రక్తమోక్షణము ననునీయైదును శోధన చికిత్సలనియు;

శ్లో. వమనం విరేచనం నస్యం నిరూహశ్చానువాసనమ్
జ్ఞేయం పఞ్చవిధం కర్మ"

వమనము, విరేచనము, నస్యము, నిరూహవస్తి, అనువాసనవస్తి అనునీయైదును పంచకర్మలనియు నిరూపించిరి. ఈగ్రంథకర్త శోధన పంచకమునుగాని, పంచకర్మలనుగాని వివరించక శోధన పంచకమునందు వస్తికర్మను వదలి కర్ణపూరణము నొకదానిని స్వతంత్రముగ చేర్చెను. కర్ణపూరణ స్థానమున నిరూహవస్తిని చేర్చియుండిన బాగుండెడిది ఈగ్రంథమునందు వస్తికర్మను వివరించక పోయినను—

శ్లో. ఉపక్రమాణాం సర్వేషాం సోగ్రణీః త్రివిధశ్చ సః

అను ప్రమాణము ననుసరించి వస్తికర్మ అన్ని చికిత్సలలోను అగ్రగణ్యమైన దైనందున చికిత్సా సౌకర్యముకొఱకు ఇట క్రమముగ వివరించెదము.

వమనమ్

మూ. శరత్కాలే వసన్తే చ ప్రావృట్కాలే చ దేహినామ్
వమనం రేచనం చైవ కారయేత్కుశలో భిషక్. ౧౫౭౪

తా:—నేర్పరియగు వైద్యుడు శరదృతువునందును, వసంత ఋతువునందును వర్ష ఋతువునందును వమనవిరేచనములను చేయించవలయును.

వమనార్హాః

మూ. బలవన్తం కఫవ్యాప్తం హృల్లాసాది నిపీడితమ్
తథా వమనసాత్మ్యఞ్చ ధీరచిత్తఞ్చ వామయేత్. ౧౫౭౫
విషదోషే స్తన్యరోగే మన్దాగ్నౌ శ్లీపదేఽర్బుదే
హృద్రోగకుష్ఠవీసర్పమేహాజీర్ణభ్రమేషు చ. ౧౫౭౬
విదారికాపచీకాసశ్వాస పీనసవృద్ధిషు
అపస్మారే జ్వరోన్మాదే తథా రక్తాతిసారిషు. ౧౫౭౭
నాసాతాల్వోష్ఠపాకే చ కర్ణస్రావేఽధిజిహ్వాకే
గలశుణ్డ్యామతీసారే పిత్తశ్లేష్మగదే తథా
మేదోదోషేఽరుచౌ చైవ వమనం కారయేద్భిషక్. ౧౫౭౮

తా:—బలముగలవారికిని, కఫప్రకోపము గలవారికిని, హృల్లాసముగలవారికిని, వమనము చేసికొన నలవాటుగలవారికిని, ధైర్యముగలవారికిని, విషదోషము, స్తన్యరోగము, అగ్నిమాంద్యము, బోదకాలు, అర్బుదము, హృద్రోగము. కుష్ఠము, విసర్పము, ప్రమేహము, ఆజీర్ణము, భ్రమ, విదారిక, అపచి, కాస, శ్వాస, పీనస, వృద్ధి, అసస్మారము, జ్వరము, ఉన్మాదము, రక్తాతిరసాము, నాసాపాకము (ముక్కులో పుండగుట,) తాలుపాకము, ఓష్ఠపాకము, కర్ణస్రావము, అధిజిహ్వాకము, గలశుండి, అతిసారము, పిత్తశ్లేష్మరోగము, మేదోరోగము, అరుచి యీరోగములు గలవారికి వైద్యుడు వమనౌషధము నిప్పించవలయును,

వమనానర్హాః

మూ. న వామనీయస్తిమిరీ న గుల్మీ నోదరీ కృశః
నాతివృద్ధో గర్భిణీ చ నస్థూలో న క్షతాతురః. ౧౫౭౯

మదార్తో బాలకో రూక్షః క్షుధితశ్చ నిరూహితః
ఉదావర్త్యూర్ధ్వరక్తీ చ దుశ్ఛర్ద్యః కేవలానిలీ. ౧౫౪౦

పాణ్డురోగీ కృమివ్యాప్తః పఠనాత్స్వరఘాతవాన్
ఏతేఽప్యజీర్ణవ్యథితా వామ్యా యే విషపీడితాః
కఫవ్యాప్తాశ్చ తే వామ్యా మధుకక్వాథపానతః. ౧౫౪౧

తా:—తిమిరరోగము (నేత్రరోగములు,) గుల్మరోగము, ఉదరరోగము, కార్శ్యము ఈరోగములు గలవారు, అతివృద్ధుడు! గర్భవతి, అతిస్థూలుడు, గాయముచే బాధపడువాడు, మత్తుడు. బాలుడు, రూక్షశరీరము గలవాడు. ఆకలిగొనినవాడు. నిరూహవస్తిని చేసికొనినవాడు, ఉదావర్తము ఊర్ధ్వగతరక్తపిత్తము ఈవ్యాధులు గలవారు, వమనము నతికష్టముమీద చేసికొనువారు, కేవలవాతరోగము, పాండురోగము, క్రిమిరోగము గలవారు, పెద్దగ చదువుటచే గొంతురాపు గలిగినవారు, అను వీరలు వమనకర్మకు అనర్హులు. ఈ చెప్పబడినవారు వమనముచేయించుట కనర్హులైనను అజీర్ణము, విషదోషము, కఫప్రకోపము; వీనిచే బాధితులగునపుడు మాత్రము వీరకి అతిమధురకషాయము నొసంగి మృదువుగ వమనము చేయించ వలయును.

వమనవేగాః

మూ. వమనే చాపి వేగాః స్యురష్టౌ పిత్తాన్తఉత్తమాః
షడ్వేగా మధ్యమా వేగాశ్చత్వార స్త్వవరా మతాః. ౧౫౪౨

తా:—వమనౌషధమును సేవించినవానికి యెనిమిదిసారులు వమనమై పిత్తము వెడలెనేని ఉత్తమమాత్రయనియు, ఆరుసారులు వమనములాయెనేని మధ్యమమాత్రయనియు, నాలుగుపర్యాయములు వమనమాయెనేని అధమమాత్రయనియు వృద్ధవైద్యులు వచించెదరు.

వమనౌషధాని

మూ. కృష్ణా రాఠఫలం సిన్ధుం కఫే కోష్ణజలైః పిబేత్
పటోలవాసానిమ్బైశ్చ పిత్తే శీతజలం పిబేత్. ౧౫౪౩

సశ్లేష్మవాతపీడాయాం సక్షీరం మదనం పిబేత్
అజీర్ణే కోష్ణపానీయైః సిన్ధుం పీత్వా వమేత్సుధీః. ౧౫౪౪

తా:—కఫప్రకోపమునందు పిప్పళ్ళు, మ్రంగకాయ, సైంధవలవణము వీనిచూర్ణమును నులివెచ్చనినీటితో కలిపి త్రాగినయెడల వమనములగును. పిత్తప్రకోపమునందు చేదుపొట్ల, అడ్డసరపాకు, వేపయాకులు వీని చూర్ణమును శీతోదకములో కలిపి త్రాగినయెడల సుఖముగ వమనములగును.

వాతశ్లేష్మప్రకోపమునందు మ్రింగ కాయచూర్ణమును ఆవుపాలలో కలిపి త్రాగవలయును. అజీర్ణమునందు సైంధవలవణమును నులివెచ్చనినీటిలో కలిపి త్రాగి వమనము చేసికొనవలయును.

గ్రన్థాన్తరే

మూ. పటోలనిమ్బసలిలం చామ్లపిత్తే చ వాన్తికృత్
లవణం ఘృతయుక్తఞ్చ వమనార్థం సుఖావహమ్. ౧౫౮౫

తా:—చేదుపొట్ల వేపయాకులు వీనికషాయమును అమ్లపిత్తమునందు వమనార్థ మొసంగవలయును. సైంధవలవణము, నెయ్యి యీరెంటిని కలిపి పుచ్చుకొన్నను సుఖముగ వమనములగును.

సమ్యగ్వాన్తస్యలక్షణమ్

మూ. హృత్కణ్ఠశిరసాం శుద్ధి ర్దీప్తిరగ్నేశ్చ లాఘవమ్
కఫపిత్తవినాశశ్చ సమ్యగ్వాన్తస్య చేష్టితమ్. ౧౫౮౬

తా:—కఫస్థానములగు హృదయము, కంఠము, శిరస్సు ఇవి శుద్ధములగుట, అగ్నిదీప్తిగలుగుట, శరీరము తేలికగనుండుట, కఫపిత్తములు హరించుట ఈలక్షణములు బాగుగ వమనమైనవానికి కలుగు.

వాన్తస్య పథ్యాపథ్యాని

మూ. తతోఽపరాహ్ణే దీప్తాగ్నిం ముద్గషష్టికశాలిభిః
హృద్యైశ్చ జాఙ్గలరసైః కృత్వా యూషఞ్చ భోజయేత్. ౧౫౮౭

తా:—బాగుగ వమనమైనపిదప అపరాహ్ణమునందు (మూడవయామమున) అగ్నిదీప్తిగలవానికి అరువదిదినములకు ఫలించు వడ్లబియ్యపుఅన్నమును పెసరకట్టుతో గాని హృద్యములగు మాంసరసములతో గాని భుజించునటుల చేయవలయును.

మూ. అజీర్ణం శీతపానీయం వ్యాయామం మైథునం తథా
స్నేహాభ్యఙ్గం ప్రకోపఞ్చ దినైకం వర్జయేత్సుధీః. ౧౫౮౮

తా:—అజీర్ణకరములగు పదార్థములను తినుట, శీతోదకపానము, దేహపరిశ్రమ. స్త్రీ సంభోగము, తైలాభ్యంగము, కోపము వీనిని వమనౌషధమును సేవించినవారు ఒకదినము వర్జించవలయును.

విరేచనమ్

మూ. స్నిగ్ధస్విన్నాయ వాన్తాయ దద్యాత్సమ్యగ్విరేచనమ్
అవాన్తస్య త్వధః స్రస్తో గ్రహణీం ఛాదయేత్కఫః. ౧౫౮౯

మన్దాగ్నిం గౌరవం కుర్యాజ్జనయేద్వా ప్రవాహికామ్
అథవా పాచనేనైవ బలాసం చాపి పాచయేత్. ౧౫౯౦

స్నిగ్ధస్య స్నేహనైః కార్యం స్వేదైః స్విన్నస్య రేచనమ్
శరదృతౌ వసన్తే చ దేహశుద్ధ్యై విరేచయేత్. ౧౫౯౧

అన్యదాత్యయికే కాలే శోధనం శీలయేద్బుధః
పిత్తే విరేచనం యుఞ్జ్యాదామోద్భూతే గదే తథా.
ఉదరేచతథాధ్మానేకోష్ఠాశుద్ధా విశేషతః ౧౫౯౨

తా:—విరేచనౌషధము నొసంగుటకు ముందు స్నేహపానమును, స్వేదనమును, వమనమును చేయించి పిమ్మట విరేచనౌషధము నొసంగవలయును. వమనమును చేయించకనే విరేచనమును చేయించినయెడల ఆమాశయమునందలి కఫము అధోభాగమును జెంది గ్రహణిని ఆవరించి అగ్నిమాంద్యము, శరీరగౌరవము వీనిని కలిగించును. లేక ప్రవాహికనైనను కలిగించును. అనఃప్రస్తమైన కఫమే ఆమరూపమును చెందును. కాబట్టి పాచనౌషధములచే కఫమును పచింపజేయవలయును. పూర్వోక్తప్రకారము తొలుత స్నేహపానము చేయించి పిమ్మట స్వేదనము చేయించి తనుపరి విరేచనము చేయించవలయును. శరద్వసంతఋతువులయందు దేహశోధనముకొరకు విరేచనము చేయించవలయును. విరేచనసాధ్యమైన వ్యాధులు జనించెనేని యితరకాలములయందును విరేచనము చేయించవలయును. పిత్తరోగము, ఆమవాతము, ఉదరరోగము, ఆధ్మానవాతము (పొట్టను ఉబ్బునట్లుచేయునది) ఈరోగములయందును, కోష్ఠము అశుద్ధముగ నుండునపుడును ముఖ్యముగ విరేచనౌషధమును సేవించవలయును.

మూ. దోషాః కదాచిత్కుప్యన్తి జితా లఙ్ఘనపాచనైః
యే తు సంశోధనైశ్శుద్ధా న తేషాంపునరుద్భవః. ౧౫౯౩

తా:—లంఘనపాచనములచే శమించిన వాతాదిదోషములు ఒకానొక సమయమున మరల ప్రకోపమునొందుచున్నవి. వమనవిరేచనాది శోధనచికిత్సలచే హరింపబడిన దోషములు మరల జనించనేరవు.

విరేచనార్హాః

మూ. జీర్ణజ్వరీ గరవ్యాప్తో వాతరక్తీ భగన్దరీ
అర్శః పాణ్డూదర గ్రన్థిహృద్రోగా రుచిపీడితః
యోనిరోగ ప్రమేహార్తో గుల్మప్లీహవ్రణార్దితః. ౧౫౯౪
విద్రధిచ్ఛర్దివిస్ఫోటవిషూచీకుష్ఠసంయుతాః
కర్ణనాసాశిరోవక్త్రగుదమేఢ్రామయాన్వితాః. ౧౫౯౫
*యకృచ్ఛోఫాక్షిరోగార్తాః కృమిక్షారానలార్దితాః

---

*పా:— ప్లీహశోఫాక్షిరోగార్తాః

శూలినో మూత్రఘాతార్తా విరేకార్హా నరా మతాః. ౧౫౯౬

తా:—జీర్ణజ్వరము, గరదోషము, వాతరక్తము, భగందరము, అర్శస్సు, పాండురోగము, ఉదరరోగము, గ్రంథులు, హృద్రోగము, అరుచి, యోనిరోగము, ప్రమేహము, గుల్మము, ప్లీహరోగము, వ్రణము, విద్రధి, ఛర్ది, విస్ఫోటము, విషూచి, కుష్ఠము, కర్ణరోగము, నాసారోగము, శిరోరోగము, ముఖరోగము, గుదరోగము, మేఢ్రరోగము, యకృత్ వృద్ధి, నేత్రరోగము, క్రిమిరోగము, క్షారాగ్నికర్మలచే దహింపబడిన వ్రణము, శూల, మూత్రాఘాతము, ఈరోగములుగలవారు విరేచనమున కర్హులని యెఱుంగునది.

విరేకానర్హాః

మూ. బాలవృద్ధావతిస్నిగ్ధః క్షతక్షీణో భయాన్వితః
శ్రాన్తస్తృషార్తః స్థూలశ్చ గర్భిణీ చ నవజ్వరీ. ౧౫౯౭
నవప్రసూతా నారీ చ మన్దాగ్నిశ్చ మదాత్యయీ
శల్యార్దితశ్చ రూక్షశ్చ న విరేచ్యా విజానతా. ౧౫౯౮

తా:—బాలుడు, వృద్ధుడు, అతిస్నిగ్ధుడు, గాయముచే క్షీణించినవాడు, భయమునొందినవాడు, బడలినవాడు, దప్పిగొనినవాడు, స్థూలుడు, గర్భిణి, నవజ్వరపీడితుడు, బాలింత, అగ్నిమాంద్యముగలవాడు, శల్యపీడితుడు, రూక్షమైన శరీరముగలవాడు అను వీరు విరేచన కర్మకనర్హులని తెలిసికొని విజ్ఞుడగు వైద్యుడు విరేచనౌషధము నియ్యరాదు.

రేచనౌషధాని

మూ. ఏరణ్డతైలం త్రిఫలాక్వాథేన ద్విగుణేన చ
యుక్తం పీత్వా పయోభిర్వా న చిరేణవిరిచ్యతే. ౧౫౯౯

తా:—ఆముదమును రెండురెట్లు త్రిఫలాకషాయములోగాని అవుపాలలోగాని కలిపిత్రాగిన యెడల శీఘ్రముగ విరేచనములగును.

మూ. త్రివృతా కౌటజంబీజం పిప్పలీ విశ్వభేషజమ్
సమృద్వీకారసం క్షౌద్రం వర్షాకాలే విరేచనమ్. ౧౬౦౦

తా:—తెల్లతెగడ, కొడిశపాలగింజలు, పిప్పళ్ళు, శుంఠి వీనిచూర్ణమును, ద్రాక్షపండ్లరసము లేక ద్రాక్షకషాయము తేనె ఈరెంటిలో కలిపి వర్షాకాలమునందు విరేచనౌషధముగ పుచ్చుకొనవలయును.

మూ. త్రివృద్దురాలభా ముస్తా శర్కరోదీచ్యచన్దనమ్
ద్రాక్షామ్బునా సయష్ట్యాహ్వం శీతలఞ్చ ఘనాత్యయే. ౧౬౦౧

తా:— తెల్లతెగడ, దురదగొండివేరు, తుంగగడ్డలు, చక్కెర, కురువేరు, చందనము, అతిమధురము, వీనిలో చక్కెర తప్ప తక్కినవానిని సూక్ష్మచూర్ణము చేసికొని పిమ్మట చక్కెరగలిపి ఈ చూర్ణమును ద్రాక్షాకషాయముతో సేవించిన విరేచనములగును. ఇయ్యది శీతవీర్యము గలదగుట వలన శరదృతువునందు హితకరముగనుండును.

మూ. త్రివృతాం చిత్రకం పాఠా మజాజీం సరళాం వచామ్
హేమక్షీరీఞ్చ హేమన్తే సంచూర్ణ్యోష్ణామ్బునా పిబేత్. ౧౬౦౨

తా:— తెగడవేరు, చిత్రమూలము, విషబొద్ది, జిలకర, దేవదారు, వస, రేవలచిన్ని వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి వేడినీటిలో కలిపి హేమంతఋతువునందు విరేచనము కొరకు త్రాగవలయును.

మూ. పిప్పలీ నాగరం సిన్ధు శ్యామాఞ్చ త్రివృతా సహ
లిహేత్క్షౌద్రేణ శిశిరే వసన్తే చ విరేచనమ్. ౧౬౦౩

తా:— పిప్పళ్ళు, శుంఠి, సైంధవలవణము, నల్లతెగడ, తెల్లతెగడ వీని చూర్ణమును తేనెతో కలిపి శిశిరవసంతఋతువులయందు సేవించినయెడల సుఖముగ విరేచనములగును.

మూ. త్రివృతా శర్కరా తుల్యా గ్రీష్మకాలే విరేచనమ్. ౧౬౦౪

తా:— తెల్లతెగడ చూర్ణము చక్కెర వీనిని సమభాగములుగ కలిపి గ్రీష్మకాలమునందు విరేచనౌషధముగ సేవించవలయును.

గ్రన్థాన్తరే

మూ. ఏరణ్డతైలం పవనే విరేచనమ్ *పయశ్చ ద్రాక్షామ్బుఘృతఞ్చ పిత్తే
క్వాథః కఫే త్రైఫలకో గుడేన దుగ్ధాభయా సర్వమలే
తథైవ. ౧౬౦౫

తా:— వాతవ్యాధియందు ఆముదమును, పిత్తరోగమునందు పాలు ద్రాక్షాకషాయము ఘృతము ఈ వస్తువులను, కఫరోగమునందు బెల్లముతో చేర్చిన త్రిఫలాకషాయమును, త్రిదోష ప్రకోపమునందు కరకకాయచూర్ణమును పాలలోకలిపియు విరేచనౌషధముగ నుపయోగించవలయును.

(అన్యచ్చ)

మూ. పిప్పలీ పిప్పలీమూలమభయా ద్విగుణోత్తరమ్
చూర్ణముష్ణామ్బునా పేయం స్వస్థే సుఖవిరేచనమ్. ౧౬౦౬

తా:— పిప్పళ్ళు ఒకభాగము, మోడి రెండుభాగములు, కరక్కాయ నాలుగుభాగములు, వీనిచూర్ణమును ఉష్ణోదకముతో కలిపి ఆరోగ్యవంతులకు సుఖవిరేచనముకొరకు నొసంగవలయును.

---

* పా:— ద్రాక్షాపయశ్చామ్బుఘృతంచపిత్తే.

(అన్యచ్చ)

మూ. పాదమదకర్ణహాస్తైః పథ్యా త్రివృతశ్చ నాగరం లవణమ్
నిష్క్వథితపీతసారం నరపతియోగ్యం విరేచనం భవతి. ౧౬.౦౭

తా:—కరకకాయ రెండుభాగములు, తెగడ యెనిమిదిభాగములు, శుంఠి రెండుభాగములు సైంధవలవణము రెండుభాగములు, ఇటుల వీనిని గ్రహించి కషాయముగాచి వడియగట్టి పానముచేసిన యెడల చక్కగ విరేచనములగును. ఇయ్యది రాజయోగ్యమైన విరేచనౌషధము.

(అన్యచ్చ)

మూ. పథ్యాసైన్ధవకణాచూర్ణముష్ణామ్బునా సహ
ఏతన్నారాచకం ఖ్యాతం రేచనఞ్చ హితావహమ్. ౧౬.౦౮

తా:— కరకకాయవలుపు, సైంధవలవణము, పిప్పళ్ళు వీనిచూర్ణమును వేడినీటితో కలిపి పానముచేసిన యెడల విరేచనములగును. ఇయ్యది మిక్కిలి హితకరమైనది. దీనికే నారాచచూర్ణమని పేరు.

(అన్యచ్చ)

మూ. నరామ్బునా దేశసమాఖ్యబీజమ్ సువర్ణమిత్రం కుసుమాభిదానమ్
విచిత్రవిద్యాధరనామకోఽయమ్ మలం వినా ముఞ్చతి
చామమేవ. ౧౬.౦౯

తా:— కొడిశపాలగింజలు, వెలిగారము, లవంగాలు వీని చూర్ణమును త్రిఫలాకషాయముతో సేవించిన యెడల మలమును అధికముగ వెడలింపకయే ఆమదోషమును మాత్రము వెడలింప జేయును. కావుననే దీనిని విచిత్ర విద్యాధరచూర్ణమందురు.

మేఘనాదరేచనరసః

మూ. దరదం టఙ్కణం చైవ సైన్ధవఞ్చ కటుత్రయమ్
త్రిఫలా హారహూరా చ కృమిఘ్నం రామఠం తథా. ౧౬ ౧౦

దస్యుదీప్యం సమానఞ్చ దన్తీ సర్వార్ధభాగికా
జమ్బీరవారా సమ్మర్ద్య చణకస్య ప్రమాణతః. ౧౬.౧౧

ఉష్ణోదకానుపానేన కృమ్యామాన్తం విరేచనమ్
తస్యోపరి హితం దేయం పథ్యం దధ్యోదనం పరమ్. ౧౬.౧౨

ఉదరే పాణ్డుశోఫే చ శోఫోదరజలోదరే
సర్వజ్వరే చ విషమే మేఘనాదః ప్రశస్యతే. ౧౬.౧౩

తా:— శుద్ధిచేసిన ఇంగిలీకము, పొంగించిన వెలిగారము, సైంధవలవణము, త్రికటుకములు

(శుంఠి పిప్పళ్ళు మిరియాలు) త్రిఫలములు (కరక తాడి ఉసిరికలు) ద్రాక్ష, వాయువిడంగములు, ఇంగువ, చోరీవామము అనునివి ఒక్కొక్క భాగము, వీనికన్నింటికి సగము శుద్ధిచేసిన నేపాళబీజములు వీనినన్నింటిని చూర్ణించి ఖల్వమునందు వైచి నిమ్మకాయరసముతో మర్దించి శనగగింజలంత మాత్రలుచేసి ఉష్ణోదకానుపానముతో నొకమాత్రను సేవించినయెడల నులిపురుగులు ఆమము పడిపోవువరకు విరేచనములగును. విరేచనములైన పిమ్మట పెరుగన్నమును భుజింపజేయుట మిక్కిలి హితకరము. ఈ యౌషధము ఉదరవ్యాధి, పాండు, శోఫ, శోఫోదరము, జలోదరము, సమస్త జ్వరములు, విషమ జ్వరము ఈరోగములయందు ఉపయోగింపతగినది.

ఉపచారః

మూ. పీత్వా విరేచనం శీతజలైస్సంసిచ్య చక్షుషీ
సుగన్ధి కిఞ్చిదాఘ్రాయ తామ్బూలం శీలయేద్వరమ్. ౧౬౧౪

తా:—విరేచనౌషధమును సేవించిన వెంటనే చన్నీటితో నేత్రములనుతుడుచుకొని యేదేని సుగంధద్రవ్యము నాఘ్రాణించి తాంబూల చర్వణము చేయవలయును.

పథ్యాపథ్యాని

మూ. శాలిషష్టికముద్గాద్యైః యవాగూం భోజయేత్కృతామ్
జాఙ్గలైర్విష్కిరాణాం వా రసైశ్శాల్యోదనం హితమ్. ౧౬౧౫

తా:—విరేచనౌషధమును సేవించినవానికి శాలిధాన్యము, అరువది దినములకు ఫలించు ధాన్యము, పెసలు మొదలగువానిచే చేయబడిన యవాగు (గంజి) ను గాని, జాంగలమాంసరసమును గాని, పిట్టల మాంసరసమునుగాని శాల్యోదనముతోడ చేర్చియైనగాని భుజింపజేయుట హితకరముగ నుండును

మూ. న వాతస్థో న వేగాంశ్చ ధారయేన్న స్వపేత్తథా
శీతామ్బు న స్పృశేత్క్వాపి కోష్ణం నీరం పిబేన్నరః. ౧౬౧౬

తా:—విరేచనౌషధమును సేవించినవాడు గాలిలో తిరుగుట, మలమూత్రవేగములను నిరోధించుట, నిద్రపోవుట, చన్నీటిని తాకుట యను వీనిని వర్జించవలయును. సుఖోష్ణమైన జలమునే త్రాగవలయును.

మూ. ప్రవాతసేవాం శీతామ్బు స్నేహాభ్యఙ్గమజీర్ణతామ్
వ్యాయామం మైథునం చైవ న సేవేత విరేచితః. ౧౬౧౭

తా:—మఱియు విరేచనౌషధమును సేవించినవాడు గాలిలో సంచరించుట, చల్లనినీటిని స్పృశించుట తైలాభ్యంగము, అజీర్ణకరములగు పదార్థములను భుజించుట, వ్యాయామము, మైథునము వీనినికూడ వర్జించవలయును.

విరేచనగుణాః

మూ. ఇన్ద్రియాణాం బలం బుద్ధేః ప్రసాదో వహ్నిదీప్తితా
ధాతుస్థైర్యం వయఃస్థైర్యం భవేద్రేచనసేవనాత్. ౧౬౧౮

తా:—విరేచనౌషధమును సేవించుటవలన ఇంద్రియములకు బలము, బుద్ధి నిర్మలముగ నుండుట, అగ్నిదీప్తి, ధాతువులకు స్థిరత్వము, వయఃస్థైర్యము నను నీగుణములు గలుగును.

విరేకాతియోగలక్షణమ్

మూ. విరేకస్యాతియోగేన మూర్ఛా భ్రంశో గుదస్య చ
శూలం కఫాతియోగః స్యాన్మాంసధావనసన్నిభమ్
మేదోనిభం జలాభాసం రక్తం వాపి విరిచ్యతే ౧౬౧౯

తా:—విరేచనము లెక్కువగనైన యెడల మూర్ఛ, గుదభ్రంశము, శూల, కఫము యెక్కువగ వెడలుట, మలము మాంసము కడిగిన నీటివలెను, క్రొవ్వువలెను, నీటివలెను వెడలుట, రక్తము వెడలుట ఈ లక్షణములు గలుగును.

విరేకాతి యోగచికిత్సా

మూ. తస్య శీతామ్బుభి స్సిక్త్వా శరీరం తణ్డులామ్బుభిః
మధుమిశ్రై స్తథా శీతైః కారయేద్వమనం భిషక్. ౧౬ ౨౦
సహకారత్వచాకల్కో దధ్నా సౌవీరకేణ వా
పిష్ట్వా నాభిప్రలేపేన హన్త్యతీసారముల్బణమ్. ౧౬ ౨౧

ఇతి రేచన విధిః.

తా:—విరేచనము లధికముగ నైనయెడల చల్లని నీటితో శరీరమును తడిపి తేనెను కలిపిన తండులోదకముతో మృదువుగ వమనమును చేయించవలయును. పిమ్మట తియ్యమామిడిపట్టను పెరుగుతో గాని సౌవీరము (అమ్లకాంజికము) తో గాని నూరి కల్కముచేసి ఆకల్కమును నాభిపై లేపముచేసినయెడల తీవ్రమైన అతిసారము నివర్తించును.

నస్యమ్.

మూ. నస్యం విధేయం గుడనాగరాభ్యాం జలేన వా సైన్ధవ పిప్పలీభ్యామ్
ఘ్రాణాస్యమన్యాహనుబాహుపృష్ఠశిరోక్షికర్ణ శ్రవణామయేషు.

తా:—శుంఠిని బెల్లమును నీటితోనూరిగాని, పిప్పళ్లను సైంధవలవణమును నీటితోనూరిగాని గుడ్డలోవేసి ముక్కులో పిండినయెడల నాసారోగములు, ముఖరోగములు (నోటిపూత మొదలగునవి) మన్యాస్తంభము, హనుస్తంభము, బాహురోగము, వెన్నెముకయందలి రోగములు, శిరోరోగములు, అక్షిరోగములు, కంఠరోగములు, కర్ణరోగములు అనునివి నశించును.

మూ. భుక్తవత్యథవా స్నాతే నస్యం యోజ్యం న కర్హిచిత్
‡కృతే నస్యే శిరస్స్నానం క్రోధాదీంశ్చ వివర్జయేత్. ౧౬-౨౩

తా:—భోజనము చేసినవానికిని స్నానము చేసినవానికిని వెంటనే నస్యకర్మ చేయరాదు. నస్యకర్మ చేసికొనినవాడు శిరస్స్నానము క్రోధము మొదలగు వానిని వర్జించవలయును.

కర్ణపూరణమ్.

మూ. రసాద్యైః పూరణం కర్ణే భోజనాత్ప్రాక్ప్రశస్యతే
తైలాద్యైః పూరణం కర్ణే భాస్కరేఽస్తముపాగతే. ౧౬-౨౪

తా:—చెవిలో నేదేని స్వరసము మొదలగువానిని వేయవలయునేని భోజనమునకుముందే అనగా పూర్వాహ్ణముననే వేయవలయును. తైలాదులచే కర్ణపూరణము చేయవలయునేని సూర్యాస్తమయానంతరము చేయవలయును.

మూ. స్వేదయేత్కర్ణదేశన్తు పరివర్తనశాయినః
మూత్రైః స్నేహై రసైః కోష్ణైః పూరయేచ్చ తతోభిషక్.

తా:—కర్ణరోగము గలవానిని ఒకప్రక్కకు ఒత్తిగిలునట్లు పరుండబెట్టి చెవిచుట్టును స్వేదనముచేసి పిమ్మట మూత్రములనుగాని, తైలములనుగాని, స్వరసములనుగాని నులివెచ్చగనుండునటుల జేసి కర్ణపూరణము చేయవలయును.

మూ. స్వస్థస్య పూరణే స్నేహైర్మాత్రాశతమవేదనే
శతత్రయం శ్రోత్రగదే శిరోరోగే తథైవ చ. ౧౬-౨౬

తా:—కర్ణరోగములు జనించకుండుటకై స్వస్థులు (ఆరోగ్యవంతులు) తైలముచే చేసికొను కర్ణపూరణమును నూరు మాత్రల కాలము ధరించవలయును. కర్ణరోగముగలవారును, శిరోరోగముగలవారును తైలాదులచే చేసికొను కర్ణపూరణమును మున్నూరు మాత్రలకాలము ధరించవలయును.

మూ. కర్ణం ప్రపూరయేత్సమ్యక్ స్నేహాద్యైర్మాత్రయోక్తయా
నోచ్చైశ్శ్రుతి ర్న బాధిర్యం స్యాన్నిత్యం కర్ణపూరణాత్ ౧౬-౨౭

---

‡ పా:—కృతే నస్యే శిరఃస్నానే రోగాదీంశ్చ వియోజయేత్.

తా:—ప్రతిదినము తైలముచే కర్ణపూరణము చేసికొనుచున్న యెడల చెవుడు, శబ్దము చిన్నదయ్యును పెద్దగ వినబడుట అను నివి రాకుండును. కావున నిరంతరమునుపూర్వోక్త మాత్రానుసారముగ తైలాదులచే కర్ణపూరణము చేసికొనుచుండవలయును.

మాత్రాలక్షణమ్

మూ. దక్షజానుకరావర్త చ్ఛోటికా వాఽఙ్గులిద్వయాత్
నిమేషోన్మేషకాలో వా వస్తౌ మాత్రా కృతా బుధైః ౧౬-౨౮

తా:— కుడిమోకాటిచిప్పను హస్తముచే స్పృశించుచు ఒకపర్యాయము చుట్టుకాలముగాని, చిటికవేయునంత కాలముగాని, కన్నుమూసి తెరచునంతికాలముగాని మాత్రయనబడును.

ఈ శ్లోకము వస్తికర్మలయందు చెప్పబడినదైనను మాత్రాకాలనిర్ణయముకొరకు ఇట వ్రాయబడినది.

రక్తస్రావవిధిః

మూ. శరత్కాలే స్వభావేన కుర్యాద్రక్తస్రుతిం నరః
త్వగ్దోషగ్రన్థిశోథాద్యా న స్యూ రక్తసృజో యతః ౧౬-౨౯

తా:—శరత్కాలమునందు స్వభావముగనే పిత్తప్రకోపమువలన రక్తము చెడును కాబట్టి రక్తమోక్షణమును చేసికొనవలయును. అట్లు రక్తమోక్షణము చేసికొనుటవలన చర్మరోగములు, గ్రంథులు, వాపు మొదలగు రక్తదోషమువలన గలుగు వ్యాధులు కలుగకుండును.

శుద్ధరక్తలక్షణమ్.

మూ. ఇన్ద్రగోపనిభం జ్ఞేయం ప్రకృతిస్థమసంహతమ్. ౧౬-౩౦

తా:—నిర్దుష్టమైన రక్తము ఆర్ద్రపురుగులవలె నెఱ్ఱగను పలుచగను ఉండును.

రక్తస్రావార్హారోగాః

మూ. శోథే దాహేఽఙ్గపాకే చ రక్తవర్ణేఽసృజః స్రుతౌ
వాతరక్తే తథా కుష్ఠే సపీడే దుర్జయానిలే
పాణిరోగే శ్లీపదే చ విషదుష్టే చ శోణితే. ౧౬-౩౧

గ్రన్థ్యర్బుదాపచీ క్షుద్రరోగ రక్తాధిమన్థిషు
విదారీ స్తనరోగేషు గాత్రాణాం సాదగౌరవే. ౧౬-౩౨

రక్తాభిష్యన్దతన్ద్రామూం పూతిఘ్రాణాస్య దేహకే
యకృత్ప్లీహవిసర్పేషు విద్రధౌ పిటకోద్గమే. ౧౬ ౩౩

కర్ణౌష్ఠఘ్రాణవక్త్రాణాం పాకే దాహే శిరోరుజి
ఉపదంశే రక్తపిత్తే రక్తస్రావః ప్రశస్యతే. ౧౬. ౩౪

తా:— వాపు, తపము, శరీరపాకము, శరీరము రక్తాతివృద్ధిచే నెఱ్ఱనగుట, నాసాద్వారములనుండి రక్తము స్రవించుట, వాతరక్తము, కుష్ఠము, బాధతో కూడినదియు దుస్సాధ్యము నగువాతరోగము, పాణిరోగము, శ్లీపదము, విషదోషముచే రక్తముచెడిపోవుట, గ్రంథి, అర్బుదము, అపచి, క్షుద్రరోగములు, రక్తాధిమంథమను నేత్రరోగము, విదారి, స్తనరోగము, శరీరశైథిల్యము, శరీరగురుత్వము, రక్తాభిష్యందమను నేత్రరోగము, తంద్రి, పూతినాస, ఆస్యదౌర్గంధ్యము దేహదౌర్గంధ్యము, యకృద్వృద్ధి, ప్లీహవృద్ధి, విసర్పము, విద్రధి, పిటకలు, కర్ణపాకము, ఓష్ఠపాకము, నాసాపాకము, ఆస్యపాకము, దాహము, శిరశ్శూల, ఉపదంశము, రక్తపిత్తము ఈరోగములయందు రక్తమోక్షణము హితకరమైనది.

రక్తస్రావక్రమః

మూ. గోశృంగేణ జలౌకాభిరలాబుభిరపి త్రిధా
వాతపిత్తకఫైర్దుష్టం శోణితం స్రావయేద్బుధః. ౧౬ ౩౫

తా:— రక్తము వాతముచే దూషితమైనపుడు గోశృంగముచేతను, పిత్తముచే దూషితమైనపుడు జలగలచేతను, కఫముచేదూషితమైనపుడు సొరకాయబుఱ్ఱలచేతను రక్తమోక్షణమునుచేయవలయును.

మూ. ద్విదోషాభ్యాఞ్చ సందుష్టం త్రిదోషైరపి దూషితమ్
శోణితం స్రావయేద్యుక్త్యా శిరామోక్షైః పదైస్తథా. ౧౬ ౩౬

తా:— రెండేసి దోషములచే చెడిన రక్తమును సిరావ్యధనముచేతను, త్రిదోషదూషితమైన రక్తమును కాకపదాదులచేతను యుక్తిగా స్రవింపజేయవలయును.

మూ. గృహ్ణాతి శోణితం శృఙ్గం దశాఙ్గులమితం బలాత్
జలౌకా హస్తమాత్రన్తు తుమ్బ్యా చ ద్వాదశాఙ్గులమ్
పదమఙ్గులమాత్రంస్యాచ్ఛిరా సర్వాఙ్గశోధినీ. ౧౬ ౩౭

తా:— గోశృంగము పదియంగుళముల దూరమునందలి రక్తమును, జలగలు హస్తప్రమాణదూరమునందలి రక్తమును, సొరకాయబుఱ్ఱ పండ్రెండంగుళముల దూరముననున్న రక్తమును, కాకపదాదులు అంగుళమాత్రము దూరమునందలి రక్తమును, సిరావ్యధనము సర్వాంగములయందు వ్యాపించియుండెడి చెడురక్తమును, బలాత్కారముగ గ్రహించి బయలువెడలింపజేయును.

స్రుతరక్తస్యహితాహితాని

మూ. శీతోపచారైః కుపితే స్రుతరక్తస్యమారుతే
కోష్ణేన సర్పిషా శోథం శనకైః పరిషేచయేత్. ౧౬౩౭

తా:—రక్తమోక్షణము చేసికొనినవానికి శీతోపచారముల నెక్కువగ జేయుటవలన వాతము ప్రకోపించెనేని సుఖోష్ణమైన నేతితో వాపుగల ప్రదేశమును తడుపుచుండవలయును.

మూ. క్షీణస్యైణశశోరభ్రహరిణచ్ఛాగమాంసజః
రస స్సముచితః పానే క్షీరం వా షష్టికా హితాః. ౧౬౩౮
వ్యాయామమైథునక్రోధశీతస్నానప్రవాతకాన్
ఏకాసనం దివానిద్రాం క్షారామ్లకటుభోజనమ్
శోకం వాద మజీర్ణఞ్చ త్యజేద్యావద్బలం భవేత్. ౧౬౪౦

తా:-రక్తస్రావముచే క్షీణించినవానికి షష్టికధాన్యముయొక్క అన్నమును లేడి, కుందేలు, ఉరభ్రము(పొట్టేలుజాతి),జింక.మేకపోతు వీనిమాంసరసముతోగాని పాలతోగాని భుజింపజేయవలయును.

రక్తమోక్షణము జేసికొనినవాడు వ్యాయామము, మైథునము, క్రోధము, శీతలపదార్థసేవ, స్నానము, అధికమైనగాలి, ఒకేఆసనమునందెక్కువ కాలము కూర్చొనియుండుట, పగటినిద్ర, క్షారము, పులుసు, కారము ఈరసములతోకలసిన భోజనము, దుఃఖము, వివాదము, అజీర్ణకరపదార్థములు వీనిని సంపూర్ణబలము కలుగువరకు విసర్జించవలయును.

అథవస్తి విధిః

మూ. ఉపక్రమాణాం సర్వేషాం సోఽగ్రణీ స్త్రివిధశ్చ సః
నిరూహోఽన్వాసనో వస్తిరుత్తరస్తేన సాధయేత్. ౧౬౪౧

తా:—చికిత్సలలోనెల్ల వస్తికర్మ ప్రధానమైనది. ఇయ్యది నిరూహవస్తి, అనువాసనస్తి ఉత్తరవస్తి అని మూడువిధములుగనుండును. దీనిచే వస్తిసాధ్యములగు వ్యాధులను చికిత్సించవలెను.

నిరూహవస్తి

మూ. కషాయక్షీరతైలైర్యో నిరూహ స్స నిగద్యతే. ౧౬౪౨

తా:—కషాయము, క్షీరము, తైలము వీనిచే చేయబడునది నిరూహవస్తియనబడును.

నిరూహ్యాః

మూ. వాతవ్యాధావుదావర్తే వాతాసృగ్విషమజ్వరే
మూర్ఛాతృష్ణోదరానాహమూత్రకృచ్ఛ్రాశ్మరీషుచ. ౧౬౪౩

వృద్ధ్యసృగ్దరమన్దాగ్ని ప్రమేహేషు నిరూహణమ్
శూలేఽమ్లపిత్తేహృద్రోగే యోజయేద్విధివద్బుధః. ౧౬౪౪

తా:—వాతవ్యాధి, ఉదావర్తము, వాతరక్తము, విషమజ్వరము, మూర్ఛ, దప్పి, ఉదర రోగము, ఆనాహము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, వృద్ధి, రక్తప్రదరము, అగ్నిమాంద్యము, ప్రమేహము, శూల, అమ్లపిత్తము, హృద్రోగము అను నీవ్యాధులయందు సమర్థుడగు వైద్యుడు నిరూహవస్తిని యథావిధిగ జేయవలయును. ఇట వస్తియంత్రమునకు బదులుగ ప్రస్తుతము సులభముగనుండు ఎనీమా కాన్‌ను ఉపయోగించుకొనదగును. అందుచే వస్తియంత్రమిట వివరింపబడలేదు.

అనిరూహ్యాః

మూ. అతిస్నిగ్ధోత్క్లిష్టదోషాక్షతోరస్కః కృశ స్తథా
ఆధ్మానచ్ఛర్దిహిక్కార్శఃకాసశ్వాస ప్రపీడితః. ౧౬౪౫
గుదశోథాతిసారార్తో విషూచీకుష్ఠసంయుతః
గర్భిణీ మధుమేహీ చ నాస్థాప్యశ్చ జలోదరీ. ౧౬౪౬

తా:—అతిస్నిగ్ధుడు, ఊర్ధ్వగతమైనదోషములుగలవాడు, ఉరఃక్షతము, కృశత్వము, ఆధ్మానము, వాంతి, ఎక్కిళ్ళు, మూలవ్యాధి, కాస, శ్వాస, గుదమునందువాపు, అతిసారము, విషూచి, కుష్ఠము అను నీరోగములుగలవారును, గర్భిణీస్త్రీలును, మధుమేహరోగులును, జలోదరరోగముగలవారును, నిరూహవస్తికర్మకు అనర్హులని యెరుఁగవలయును.

నిరూహస్య సమ్యగ్యోగలక్షణమ్

మూ. యస్య క్రమేణ గచ్ఛన్తి విట్పిత్త కఫ వాయవః
లాఘవం చోపజాయేత సునిరూహం తమాదిశేత్. ౧౬౪౭

తా;—నిరూహవస్తి చేసికొనినవానికి మలము, పిత్తము, కఫము, వాతము అను నివి క్రమముగ బయలువెడలి శరీరము చులకనగ నుండెనేని వస్తికర్మ బాగుగ జేయబడినటుల యెరుంగవలయును.

నిరూహస్యహీనయోగలక్షణమ్

మూ. యస్య స్యాద్వస్తిరల్పాల్పవేగో హీనమలానిలః
మూత్రార్తిజాడ్యారుచిమా న్దుర్నిరూహం తమాదిశేత్. ౧౬౪౮

తా:—నిరూహవస్తి చేయబడినవానికి మలాదులు స్వల్పముగ వెడలుట, పలుమారు కొంచెము కొంచెముగ వెడలుట, మూత్రవ్యాధి, శరీరము మొద్దుబారుట, అరుచి అనునీలక్షణములుకలిగెనేని నిరూహవస్తి చక్కగ చేయబడలేదని యెఱుంగవలయును.

అనువాసనమ్

మూ. యస్స్నేహైర్దీయతే స స్యాదనువాసననామకః. ౧౬.౪౯

తా:— తైలాదులచే నొసంగబడు వస్తికి అనువాసనవస్తియని పేరు. వస్తియంత్రమునకు బదులు సులభముగ దొరకు గ్లిజరిన్ సిరంజిని ఉపయోగించ దగును. ఈవస్తియందుపయోగించు తైలాదులను ఒకపలము మొదలు రెండుపలములవరకును ఉపయోగించదగును.

అనువాస్యాః- అననువాస్యాశ్చ

మూ. అస్థాప్యా ఏవచాన్వాస్యా విశేషాదతిపహ్నయః
రూక్షాః కేవల వాతార్తా నానువాస్యాస్త ఏవచ
యేఽనాస్థాప్యాస్తథా పాణ్డుకామలా మేహపీనసాః ౧౬.౫౦
నిరన్నప్లీహా విడ్భేది గురుకోష్ఠ కఫోదరాః
అభిష్యంది భృశస్థూల కృమికోష్ఠాఢ్య మారుతాః
పీతేవిషేగరేఽపచ్యాం శ్లీపదీ గలగణ్డవాన్. ౧౬.౫౧

తా:— నిరూహవస్తికి అర్హులగువారు అనువాసన వస్తికిని అర్హులుగనుందురు. తీక్ష్ణాగ్ని. రూక్షకోష్ఠము, కేవలవాతవ్యాధి ఇవిగలవారు విశేషముగ అనువాసనవస్తికి అర్హులుగ నుందురు. నిరూహవస్తికి అనర్హులుగ నుండువారును, పాండు, కామల, మేహము, పీనస, ప్లీహరోగము, విడ్భేదము, గురుకోష్ఠము, కఫోదరము, స్రోతోరోధము, అతిస్థౌల్యము, కృమికోష్ఠము, ఆఢ్యవాతము విషదోషము, గరదోషము, అపచి, శ్లీపదము. గలగండము అనునీవ్యాధులు గలవారును, ఆహారమును భుజించని వారును అనువాసనవస్తికి అనర్హులుగ నుందురు.

అనువాసనసమ్యగ్యోగలక్షణమ్

మూ. సానిలస్సపురీషశ్చ స్నేహః ప్రత్యేతి యస్య తు
ఉపద్రవం వినా శీఘ్రం స సమ్యగనువాసితః. ౧౬.౫౨

తా:— వాతము, మలము వీనితోకూడి బాధలేకుండ స్నేహపదార్థము శీఘ్రముగ వెడలెనేని అనువాసనవస్తి బాగుగ జేయబడినదని యెరుంగవలయును.

హీనమాత్రాతిమాత్రే

మూ. హీనమాత్రావుభౌవస్తీ నాతికార్యకరౌ స్మృతౌ
అతిమాత్రం తథానాహక్లమాతీసారకారకౌ. ౧౬.౫౩

తా:— నిరూహ అనువాసనవస్తులను రెంటిని అల్పప్రమాణముగ ప్రయోగించినయెడల రోగములను హరింపజాలవు. అతిమాత్రముగ ప్రయోగించినయెడల ఆనాహము, బడలిక, అతిసారము అను నీరోగములను కలిగించును.

వథ్యాపథ్యాని

మూ. పానాహారవిహారాశ్చ పరిహారశ్చ కృత్స్నశః
స్నేహపానసమాః కార్యా నాత్రకార్యా విచారణా ౧౬౫౪
స్నానముష్ణోదకైః కుర్యాద్దివాస్వప్నమజీర్ణతామ్
వర్జయేదపరం సర్వమాచరేత్స్నేహవస్తివత్. ౧౬౫౫

తా:— స్నేహపానవిధియందు ఆచరించదగిన ఆహారవిహారములనే ఈ అనువాసనవస్తి చేసికొనినవారును ఆచరించవలయును. నిరూహవస్తిని చేసికొనినవారు మాత్రము ఉష్ణోదకముచే స్నానము చేయవలయును. మఱియు పగటినిద్రను అజీర్ణపదార్థములను వర్జించవలయును. అనువాసనవస్తియందు చెప్పబడిన ఆహారవిహారములనే అనుసరించవలయును.

శ్లో. స్నేహీ వ్యాయామ సంశీత వేగఘాత ప్రజాగరాన్
దివాస్వప్నమభిష్యన్ది రూక్షాన్నఞ్చ వివర్జయేత్.

తా:— స్నేహపానముచేసినవారు వ్యాయామము, శీతలపదార్థసేవనము, మలమూత్రాదివేగములను ఆపుట. రాత్రిమేల్కొనుట, పగలు నిదురించుట, స్రోతోబంధనమును కలిగించు పదార్థములను భుజించుట, రూక్షాన్నమును భుజించుట అను వీనిని వర్జించవలయునని స్నేహపానవిధియందు చెప్పబడియున్నది. కావున వస్తికర్మను చేసికొనినవారును పైనియమములనే పాటించవలయును.

ఉత్తరవస్తి

మూ. నిరూహాదుత్తరశ్చైవ వస్తిస్స్యాదుత్తరాభిధః ౧౬౫౬

తా:— నిరూహవస్తి చేసిన పిమ్మట చేయబడునది గనుక ఉత్తరవస్తియనియు, "ఉత్తరేణ మార్గేణ దీయత ఇత్యుత్తరః" అను వ్యుత్పత్తిచే ఉత్తరమార్గంబులగు యోనిమేఢ్రమార్గములద్వారా ప్రయోగింపబడునదగుటచే ఉత్తరవస్తియనియు, ఇటుల ఉత్తరవస్తి రెండువిధములుగ నిర్వచింపబడినది. ఉత్తరవస్తి చేయుట కుపయోగించు వస్తియంత్రము నిట వివరించలేదు. ప్రస్తుతములభించు పిచికారి పురుషులకును, వెజీనాల్ సిరంజి స్త్రీలకును ఉపయోగించుకొనవచ్చును. ఉత్తరవస్తిని పూయమేహము (గనోరియా) శుక్రదోషము, మూత్రాఘాతము, యోనిదోషము, ప్రదరము, ప్రమేహము మొదలగు వ్యాధులయందుపయోగించవలయును.

శబ్దపరిభాషాకథనమ్

* * *

తత్ర సహేతుకాన్సలక్షణాన్కతిచిద్వికారానాహ
సుశ్రుతే తన్ద్రాలక్షణమ్.

మూ. ఇన్ద్రియార్థేష్వసంవిత్తిర్గౌరవం జృమ్భణం క్లమః
నిద్రార్తస్యేవ యస్యైతే తస్య తన్ద్రాం వినిర్దిశేత్. ౧౬.౫౭

తా:—శ్రోత్రాది ఇంద్రియములు శబ్దాది విషయములను తెలిసికొనలేకపోవుట, శరీరము బరువుగనుండుట, ఆవలింతలు, బడలిక ఈ లక్షణములు నిద్రాపీడితునికివలె గల్గిన నయ్యది .తంద్రయనబడును.

జృమ్భాలక్షణమ్

మూ. పీత్వైకమనిలోచ్ఛ్వాసముద్వమేద్వివృతాననః
యం ముఞ్చతి సనేత్రాశ్రు స జృమ్భ ఇతి సంజ్ఞితః. ౧౬-౫౮

తా:—ఒకపర్యాయము శ్వాసమును నోటిచే లోనికి పీల్చి మరల ఆశ్వాసము నోరు తెరచి కన్నీరు వెడలుచుండ బయల్వెడలించిన నయ్యది జృంభ యనబడును. దీనినే ఆవలింతయందురు.

క్లమః

మూ. యోఽనాయాసశ్రమో దేహే ప్రవృద్ధశ్వాసవర్జితః
క్లమ స్స ఇతి విజ్ఞేయ ఇన్ద్రియార్థ ప్రబాధకః. ౧౬-౫౯

తా:—శరీరపరిశ్రమలేకనే బడలిక గలిగినటులుండుట, దీర్ఘమైన నిట్టూర్పులు లేకుండుట శబ్దాది విషయజ్ఞానము లేకుండుట అను ఈలక్షణములు గలది క్లమమనబడును.

క్షవథుః

మూ. ప్రాణోదానౌ సమౌస్యాతాం మూర్ధ్నిస్రోతః పథేస్థితే
నస్తః ప్రవర్తతే శబ్దః క్షవథుం తం వినిర్దిశేత్. ౧౬ ౬౦

తా:—ప్రాణోదాన వాయువులు రెండును సమానములై శిరస్సున చేరి స్రోతోమార్గములయందుండి నాసారంధ్రములద్వారా బైట వెడలింపజేయు శబ్దము తుమ్ము అనబడును.

ఆలస్యమ్

మూ. సుఖస్పర్శాప్రసఙ్గిత్వం దుఃఖద్వేషేష్వలోలతా
శక్తస్య చాప్యనుత్సాహః కర్మస్వాలస్యముచ్యతే. ౧౬౬౧

తా:— సుఖసంపాదనము నందుగాని దుఃఖనివారణము నందుగాని కోరికలేకుండుట, శక్తియుండియు పని జేయుటయందుత్సాహము లేకుండుట, ఈలక్షణములు కలిగిన నయ్యది ఆలస్యమనఁబడును. ఆలస్యమనగా సోమరితనము.

ఉత్క్లేశః

మూ. ఉత్క్లిశ్యాన్నం న నిర్గచ్ఛేత్ప్రసేకష్ఠీవనేరితమ్
హృదయం పీడ్యతే చాస్య తముత్క్లేశం వినిర్దిశేత్. ౧౬౬౨

తా:— కడుపులో త్రిప్పుచు నోటనీరు వెడలుచు హృదయమునందు వేదనకలిగి ఆహారము బయట వెడలకున్న నయ్యది ఉత్క్లేశమనబడును.

గ్లానిః

మూ. వక్త్రే మధురతా తన్ద్రా హృదయోద్వేష్టనం భ్రమః
నచాన్యదభికాంక్షేత గ్లానిం తస్య వినిర్దిశేత్. ౧౬౬౩

తా:— నోరు తియ్యగనుండుట, కునికిపాటు, రొమ్మునందు ఈడ్చునట్లుండుట, భ్రమ, దేనియందును ఇచ్ఛలేకుండుట ఇట్టిలక్షణములు గలిగనేని అయ్యది గ్లానియనఁబడును.

గౌరవమ్

మూ. ఆర్ద్రచర్మాననద్ధఞ్చ యోగాత్రం మన్యతే నరః
తథా గురు శిరోఽత్యర్థం గౌరవం తద్వినిర్దిశేత్. ౧౬౬౪

తా:— శరీరము తడిచర్మముతో కప్పబడినట్లుండుట, తల బరువుగ నుండుట ఈలక్షణములు గలిగిన నయ్యది గౌరవమనబడును.

హృల్లాసః

మూ. హృల్లాసో హృదయాదీషద్వ్యథః పట్వమ్బునిర్గమః. ౧౬౬౫

తా:— హృదయమునందు కొంచెము బాధతోగూడి నోట ఉప్పగనుండు నీరు వెడలుచున్న నయ్యది హృల్లాస మనబడును.

ఇతి శ్రీయోగరత్నాకరే పూర్వఖణ్డస్సమాప్తః॥

ఇట్లు శ్రీ సింహపురీ నగర్య విద్యోతమాన స్వీయాయుర్వేద భైషజ్య నిలయాధ్యక్ష, స్వీయాయుర్వేద వైద్యశాలా ప్రధానచికిత్సక, ఆయుర్వేదభూషణ భిషగ్వ రేత్యాది బిరుదాంచిత శ్రీమాన్ పండిత యేటూరు శ్రీనివాసాచార్య విరచిత "అమృతకర"మనుయోగరత్నాకరాంధ్ర వ్యాఖ్యయందు—సకల పురుషార్థసాధనాయుర్వేదావశ్యకతయు, తన్మహిమంబును, వైద్యప్రశంసయు, స్వాస్థ్య రక్షణోపాయంబులును, దీర్ఘాయురల్పాయుర్లక్షణంబులును, కాలజ్ఞానంబును, కర్మజాదివ్యాధి త్రైవిధ్యంబును. దోషాదివిజ్ఞానంబును, పంచలక్షణ నిదానాష్ట స్థాన పరీక్షాదులును, దిన రాత్రి ఋతుచర్యాదులును, మాన పరిభాషయు, ధాన్య, ఫల, కంద, శాక, మాంస, మత్స్యాదిగుణంబులును, సిద్ధాన్న పాకాద్యాహార విశేషంబులును, జల క్షీర తక్రాది సమస్తద్రవద్రవ్య విజ్ఞానంబును, మధు గుడ శర్కరాది గుణంబులును, మూత్రవర్గంబును, త్రికటు త్రిఫలాది సమస్త వస్తుగుణంబులును, గుడూచీసత్త్వంబును, పుటపాక, స్వరస, కల్క, క్వాథ, చూర్ణ, వటక, లేహ్య, స్నేహపాక, తైలమూర్ఛా, లాక్షా రసాసవారిష్టాద్యౌషధ కల్పనలును, ధాతూపధాతు, రసోపరస, విషోపవిష, సర్వరత్నాది శోధన మారణ విశిష్టానుపానంబులును, హింగులాకృష్టరస, పారదశోధన, విశిష్టాష్టసంస్కార, భస్మ సిందూరాది విధానంబులును, సత్త్వపాతన క్షారకల్పనాఽభావ ప్రతినిధి ద్రవ్యములును, ఆహారపరిణామంబును. వమన, విరేచన. నస్య, కర్ణపూరణ, రక్తస్రావ, వస్తివిధ్యాది శరీరశోధనంబులును, శబ్దపరిభాషాదులునుం గల పూర్వఖండము సంపూర్ణము.

శ్రీరస్తు.

యోగరత్నాకరము

మధ్యమఖండము

అకారాది విషయసూచి

అ

విషయము	పుట
అగస్త్యవలేహః	౩౧౧
అగస్త్యసూతరాజరసః	౧౭౩
అగస్తిమోదకః	౧౯౭
అగ్నిమాంద్యనిదానం	౨౧౦
అగ్నిముఖచూర్ణం	౨౨౩
అగ్నికరంఘృతం	౨౨౯
అగ్నికుమారరసః (రసేంద్రచింతామణేః)	౨౩౨
అగ్నికుమారః ద్వితీయః	౨౩౩
అగ్నిసూనురసః	౧౭౩
అగ్నిముఖరసః	౨౩౬
అఙ్గారక తైలమ్	౯౫
అజమోదాదివటి	౫౮౭
అజమోదాద్యం చూర్ణం	౬౧౯
అజీర్ణౌషధలక్షణం	౩౫
అజీర్ణోపద్రవానాహ	౨౧౮
అజీర్ణనిదానం	౨౧౫
అజీర్ణ సామాన్యలక్షణం	౨౧౬
అజీర్ణజన్యస్యఆమస్యకార్యాంతరం	౨౧౯
అజీర్ణ చికిత్సా	౨౨౦
అజీర్ణకులకండనగణః	౨౩౦
అజీర్ణహరీవటీ	౨౩౨
అజీర్ణేయోగః	౨౩౫
అజీర్ణారిరసః	౨౩౮
అజీర్ణహరోరసః	౨౩౮
అజీర్ణకంటకరసః	౨౪౦
అతిసారనిదానం	౧౨౧
అతిసారసంప్రాప్తిః	౧౨౧
అతిసారపూర్వరూపం	౧౨౨
అతిసారే అసాధ్యలక్షణం	౧౨౪
అతిసారోపద్రవాః	౧౨౫
అతిసారనివృత్తిలక్షణం	౧౨౮
అతిసార చికిత్సా	౧౨౮
అతిసారేపథ్యాని	౧౬౦
అతిసారే అపథ్యాని	౧౬౧
అతిలంఘితలక్షణం	౩౦
అధిక వాత హీనపిత్త మధ్యకఫసన్నిపాతః	౧౮
అధ్వశోషిణమాహ	౨౯౮
అన్తకసన్నిపాతః	౯
అనన్తాదిచూర్ణం	౭౩
అన్నజాహిక్కా	౩౭౪
అన్యక్షయమాహ	౨౯౬
అన్యేలౌహయోగాః	౨౫౭
అనుక్తవాతరోగసంగ్రహః	౫౩౧
అపరాజితలేహః	౩౫౪
అపబాహుకచికిత్సా	౫౩౭
అపస్మారనిదానం	౫౦౩
అపస్మార సామాన్యలక్షణం	౫౦౩
అపస్మారచికిత్సా	౫౦౫
అపస్మార పూర్వరూపం	౫౦౪
అపస్మారే అంజనధూపనే	౫౦౬
అపస్మారే బ్రాహ్మీఘృతం	౫౦౭
అపస్మారే పథ్యాపథ్యం	౫౧౨

విషయము పుట
అపతానకస్య అసాధ్యత్వం ౫౨౧
అపామార్గబీజయోగః ౨౦౩
అపూర్వమాలినీవసంతః ౧౦౯
అభక్తఛందః ౪౧౫
అభక్తఛందే కవలధారణం ౪౧౬
అభిన్యాససన్నిపాతః ౧౨
అభిన్యాసచికిత్సా ౬౬
అభిషంగజ్వరః ౨౧
అమృతాద్యంఘృతం ౯౨
అమృతకలానిధిరసః ౧౦౬
అమృతహరీతకీ ౨౨౮
అమృతప్రాశ్యావలేహః ౩౪౭
అమృతాద్యంఘృతం ౯౨
అమృతాగుగ్గులుః ౫౯౭
అర్శసాంసంఖ్యా ౧౭౫
అర్శసాంసంప్రాప్తిః ౧౭౬
అర్శసాంహేతుః ౧౭౬
అర్శసాంపూర్వరూపం ౧౭౮
అర్శసిసర్వకోషకోపిత్వం ౧౯౧
అర్శసిసుఖసాధ్యత్వం ౧౯౧
అర్శసికృఛ్రసాధ్యత్వం ౧౯౨
అర్శసాంఅసాధ్యత్వం ౧౯౨
అర్శసిఉపద్రవాదసాధ్యత్వం ౧౯౨
అర్శశ్చికిత్సా ౧౯౩
అర్శసి శర్కరాసవః ౨౦౦
అర్శసాంలేపాః ౨౦౮
అర్శసి ధూపాః ౨౦౭
అర్శఃకుఠారోరసః ౨౦౯
అర్శసిపథ్యాపథ్యం ౨౦౯
అరణ్యత్రపుసీనస్యం ౫౦౮
అర్కాదిక్వాథః ౫౫
,, (అన్యః) ,,
అర్దితస్య అసాధ్యలక్షణం ౫౨౪
అర్దితస్యచికిత్సా ౫౩౭
అర్దితనాతలక్షణం ౫౨౩
అరుచౌ కవలగ్రహః ౪౧౮
అరుచౌ కారవ్యాదిగుటికా ౪౧౭
అరుచౌ యవానీఖాండవచూర్ణం ౪౧౭
అరుచౌ ఖాండవచూర్ణం ౪౧౯
అరుచౌ ఆమలక్యాదిచూర్ణం ౪౧౯
అరుచౌపథ్యాని ౪౨౪
అరుచౌ అపథ్యాని ౪౨౪
అరోచకరోగనిదానం ౪౭౫
అరోచకనిదానం ౪౧౩
అరోచకచికిత్సా ౪౧౫
అరోచకేముఖధావనం ౪౧౬
అరోచకేగండూషః ౪౧౬
అలసకలక్షణం ౨౧౭
అలంబుషాదిచూర్ణం ౬౨౧
అవశిష్టానాంవాతరోగాణాంప్రతీకారః ౫౪౮
అవిధిమద్యపానస్య వికారకారణత్వం ౪౬౭
అశ్వగంధాదిచూర్ణం ౩౦౪
అశ్వగంధాదితైలం ౯౩
అష్టాదశాంగకషాయః సన్నిపాతే ౫౩
అష్టాదశాంగచూర్ణం జీర్ణజ్వరే ౭౪
అసాధ్యసన్నిపాతజ్వరలక్షణం ౧౯
అసాధ్యలక్షణం గ్రహణ్యాం ౧౬౮
అసాధ్యస్వరభేదః ౪౦౭
అసాధ్యాంఛర్దిమాహ ౪౨౮
అసాధ్యాతృష్ణా ౪౪౫
అంసశోషపబాహుకా ౫౨౭

ఆ

ఆగన్తుజ్వరలక్షణం ౨౧
ఆగన్తుజ్వరచికిత్సా ౮౧
ఆగన్తుజ్వరే హితాని ౧౨౦
ఆగన్తుజత్రిదోషజారోచకా ౪౧౪
ఆగన్తుజాశ్ఛర్దయః ౪౨౮

విషయము పుట

ఆదిత్యరసః ౨౩౯
ఆధ్మాతవాతచికిత్సా ౫౪౩
ఆధ్మానవాతః ౫౨౯
ఆభాదిచూర్ణం ౫౫౩
ఆమజ్వరలలక్షణం ౨౭
ఆమమలలక్షణం ౧౨౪
ఆమవాత నిగానమ్ ౬౧౪
ఆమవాతలక్షణం ౬౧౪
ఆమవాతస్యపిత్తాదియుక్తస్య విశేషలక్షణం ౬౧౫
ఆమవాతస్యసాధ్యాసాధ్యత్వం ౬౧౬
ఆమవాతచికిత్సా ౬౧౬
ఆమవాతేశుంఠ్యాదిక్వాథః ౬౧౭
ఆమవాతే శఠ్యాదిక్వాథః ౬౧౭
ఆమవాతేపిప్పల్యాదిక్వాథః ౬౧౭
ఆమవాతేదశమూలాదియోగః ౬౧౮
ఆమవాతేరాస్నాదిపంచదశక్వాథః ౬౧౮
ఆమవాతేమహౌషధాదికషాయః ౬౧౮
ఆమవాతేపంచకోలాదిచూర్ణం ౬౨౦
ఆమవాతేలేపా ౬౨౬
ఆమవాతేపానీయం ౬౨౭
ఆమవాతవిధ్వంసనరసః ౬౨౭
ఆమవాతేపథ్యాపథ్యం ౬౨౭
ఆమలక్యవలేహః ౨౬౬
ఆమజాతృష్ణా ౪౪౪
అమతృష్ణాచికిత్సా ౪౫౩
ఆమాద్యజీర్ణలక్షణాని ౨౧౬
ఆమాశయగతవాతలక్షణం ౫౧౫
ఆమాశయగతవాతచికిత్సా ౫౩౪
ఆమాశయగతజ్వరచికిత్సా ౧౧౩
ఆమాతీసారలక్షణం ౧౨౩
ఆమాతీసారచికిత్సా ౧౨౮
ఆర్ద్రికావలేహః ౩౬౯
ఆర్ద్రికమాతులుంగావలేహః ౪౨౦
ఆర్ద్రికయోగః ౪౨౧
ఆర్ద్రికదాడిమయోగద్వయం ౪౨౨
ఆక్షేపకాదిరోగలక్షణం ౫౧౯

ఉ

ఉన్మత్తభైరవరసః ౩౮౨
ఉన్మాదనిదానం ౪౮౫
ఉన్మాదపూర్వరూపం ౪౮౬
ఉన్మాదకారణసంప్రాప్తి ౪౮౬
ఉన్మాదసామాన్యలక్షణం ౪౮౭
ఉన్మాదఅసాధ్యలక్షణం ౪౮౯
ఉన్మాదచికిత్సా ౪౮౯
ఉన్మాదగజకేసరీరసః ౪౯౫
ఉన్మాదే పథ్యాపథ్యం ౪౯౫
ఉపసర్గజాతృష్ణా ౪౪౫
ఉపసర్గతృష్ణాయాంధాన్యాంబు ౪౫౨
ఉరఃక్షతనిదానం ౩౪౩
ఉరఃక్షతసాధ్యాసాధ్యలక్షణం ౩౪౫
ఉరఃక్షతచికిత్సా ౩౪౫

ఊ

ఊర్ధ్వశ్వాసలక్షణం ౩౯౫
ఊర్ధ్వవాతమాహ ౫౨౯
ఊరుస్తంభేపిప్పల్యాదికల్కః ౫౪౩
ఊరుస్తంభనిదానం ౬౦౬
ఊరుస్తంభపూర్వరూపం ౬౦౭
ఊరుస్తంభచికిత్సా ౬౦౮
ఊరుస్తంభేపునర్నవాదిక్వాథః ౬౦౯
ఊరుస్తంభేస్వేదనలేపనసేచనాని ౬౧౨
ఊరుస్తంభేగుంజాగర్భరసః ౬౧౨
ఊరుస్తంభేపథ్యాపథ్యం ౬౧౩

ఏ

ఏకాదశరూపాణియక్ష్మణః ౨౯౫
ఏకాహికాదిజ్వరచికిత్సా ౭౪
ఏరండాదిక్వాథః ౫౫౨
ఏరండపాకః ౫౮౨

విషయము పుట

ఏరణ్డబీజపాయసయోగః ౬౪౨
ఏలాదిగుటికా ౨౭౫
ఏలాదిచూర్ణం (క్షయే) ౩౦౪
ఏలాదిచూర్ణం ౪౩౩
ఏలాదితైలం ౫౬౬

ఔ

ఔషధాద్యజీర్ణేఅన్నస్యగ్రాహ్యాగ్రాహ్య విచారః ౩౫
ఔషధగ్రహణవిచారః ౩౬

క

కటిశూలే ఏరండతైలయోగః ౫౪౬
కటుకాదిః ౩౮౨
కనకసుందరసః ౩౨౮
కనకసుందరరసః గ్రహణ్యాం ౧౭౨
కపిత్థాదిః (హిక్కాయాం) ౩౮౧
కఫజకాసమాహ ౩౫౧
కఫజక్రిమిస్వరూపం ౨౪౫
కఫకాస చికిత్సా ౩౫౭
కఫకుంజరరసః ౩౭౧
కఫరోగే నాగరరసః ౩౭౨
కఫజ స్వరభేదః ౪౦౯
కఫజాః ఛర్దయః ౪౨౬
కఫజఛర్దిచికిత్సా ౪౩౧
కఫతృష్ణాచికిత్సా ౪౪౯
కఫపానాత్యయచికిత్సా ౪౯౨
కఫజమదాత్యయే అష్టాంగ లవణం ౪౯౩
కఫాధిక వాతరక్తమాహ ౫౮౧
కఫోన్మాదలక్షణం ౪౭౭
కర్ణశూల లక్షణం ౫౩౨
కర్పూరాద్యంచూర్ణం ౩౦౪
,, అన్యత్ ౪౨౦
కరంజాదియోగః ౦౬౫
కరంజాదికషాయః ౨౪౨

విషయము పుట

కలాయఖంజవాతం ౫౨౯
కల్యాణకంచూర్ణం ౫౧౦
కల్యాణఘృతం ౪౮౩
కల్యాణకావలేహః ౫౪౫

కా

క్వాథః హిక్కాయాం ౩౭౭
కామలానిదానం ౨౫౫
కామలాలక్షణం ౨౫౫
కామలాచికిత్సా ౨౬౨
కాలనియమః (అపస్మారస్య) ౫౦౫
కాసనిదానసంప్రాప్తి ౩౪౮
కాససంఖ్యా ౩౫౦
కాసరోగపూర్వరూపాణి ౩౫౧
కాససాధ్యాసాధ్యత్వం ౩౫౨
కాసచికిత్సా ౩౫౩
కాసశ్వాసచికిత్సా ౩౬౨
కాసకండనావలేహః ౩౯౦
కాసహరరసాదిగుటికా ౩౯౪
కాసశ్వాసవిధూననోరసః ౩౯౫
కాసరోగేపథ్యాపథ్యం ౩౭౩
కాసమర్దఘృతం ౪౦౭

కు

కుబ్జవాతచికిత్సా ౫౪౨
కుబ్జవాతలక్షణం ౫౨౫
కుముదేశ్వరరసః ౩౩౮
కులత్థాదిక్వాథః ౩౮౮
కుశాద్యైతైలఘృతే ౪౭౪
కుష్ఠాదితైలం ౬౧౧

కూ

కూష్మాండాదిః (అపస్మారే) ౫౦౭
కూష్మాండాదిఘృతం ౫౦౮
కూష్మాండశిఫాచూర్ణం ౪౦౧

విషయము	పుట
కృమి భేదాః	౨౪౩
కృమినిదానం	౨౪౩
కృమిచికిత్సా	౨౪౬
కృమిముద్గరోరసః	౨౫౦
కృమిపుతారః	౨౫౦
కృమిషువర్జ్యాని	౨౫౧
కృమిజాయాం ఛర్ద్యాం విశేషలక్షణం	౨౪౮
కృమీణాంనిదానం	౨౪౪
కేవలరసోనకల్కః	౫౭౨
కోద్రవ ధత్తూరప్రతీకారః	౪౮౬
కోలాద్యంఘృతం	౩౧౮
కోష్ఠగతవాతచికిత్సా	౫౩౪
కోష్ఠజదాహః	౪౮౭
క్రోష్టుకశీర్షం	౫౨౮
క్రోష్టుకశీర్షేగుడూచ్యాదిక్వాథః	౫౪౮
కంటకార్యవలేహః	౩౫౫
కంటకార్యవలేహః	౩౮౧
కంటకారీఘృతం	౩౮౩
కంటకారీఘృతం (ద్వితీయం)	౩౮౩
కంటకార్యాదపాచనమ్	౪౮

ఖ

విషయము	పుట
ఖదిరాదిక్వాథః	౨౪౮
ఖదిరాదిగుటికా	౩౬౭
ఖర్జూరాదిచూర్ణం	౪౭౩
ఖర్జూరాసవః	౩౨౧
ఖండకూష్మాండకః	౨౭౬
ఖండకాద్యవలేహః	౨౭౭
ఖండపిప్పల్యవలేహః	౩౦౦
ఖంజపంగ్వోర్లక్షణం	౫౨౮
ఖండార్ద్రకయోగః	౪౨౧

గ—గ్ర

విషయము	పుట
గ్రహణీనిదానం	౧౬౨
గ్రహణీపూర్వరూపం	౧౬౩
గ్రహణీచికిత్సా	౧౬౮
గ్రహణ్యాం తక్రసేవనం	౧౮౧
గ్రహణీకపాటరసః	౧౮౯
గ్రహణీకపాటరసః (అన్యః)	౧౭౦
గ్రహణీకపాటరసః (రసరాజలక్ష్మ్యాః)	౧౭౦
గ్రహణీగజకేసరీరసః	౧౭౦
గ్రహాణాంగ్రహణకాలః	౪౯౯
గుడాదిచూర్ణం	౪౦౧
గుడావలేహః	౪౦౨
గుడూచీఘృతం	౨౬౫
గుడూచ్యాదిమోదకం	౩౨౨
గుడూచ్యాదిఘృతం	౩౮౨
గుడూచ్యాదితైలం	౬౦౧
గండీరాద్యరిష్టం	౬౧౦
గుదస్థానగతవాతలక్షణం	౫౧౫
గుదాశ్రితవాతచికిత్సా	౫౩౪
గుల్మోదరాదిషు నాదేయావిక్షారః	౫౪౧
గృధ్రసీవాతం	౫౨౬
గృధ్రస్యాంపంచమూలీకషాయః	౫౪౪
గృధ్రస్యాంశికోవేధపాదదాహౌ	౫౪౪
గృధ్రసీ కలాయఖంజ పంగుషు చికిత్సా	౫౪౫
గృధ్రస్యాం ఏరండతైలయోగః	౫౪౬
గోరక్షవటీ	౪౧౨
గోక్షురాద్యంఘృతం	౩౧౮
గంధర్వజుష్టోన్మాదః	౪౯౮
గంభీరా హిక్కా	౩౭౫

ఘ

విషయము	పుట
ఘటీయంత్రగ్రహణీలక్షణం	౧౬౬

చ

విషయము	పుట
చతుర్దశాంగలోహం	౩౦౬
చతుర్ముఖరసః	౩౨౩
చతుర్మూర్తిరసః	౧౮[illegible]
చతుస్సమగుటికా	౧౪౩
చర్మకీల లక్షణం	౧౯౩

విషయము	పుట
చర్మకీలస్యవాతాదిభేదేన లక్షణం	౧౯౩
చ్యవనప్రాశ్యావలేహః	౩౦౯
చవ్యాదిచూర్ణం	౧౭౧
చవ్యాదిఘృతం	౨౦౫
చాతుర్భద్రావలేహికా	౪౧
చిత్తవిభ్రమసన్నిపాతః	౯
చిత్తవిభ్రమచికిత్సా	౫౮
చిత్రకాదిగుటికా	౧౭౦
చిత్రకాదిచూర్ణం	౬౨౧
చిత్రకాదియవాగూః	౨౨౮
చిత్రకహరీతక్యవలేహః	౪౦౪
చింతామణిరసః	౩౩౫
చుక్రాద్యం తైలం	౨౪౨
చైతసఘృతం	౪౯౪
చంద్రకళారసః	౧౧౦
చంద్రశేఖరరసః	౧౦౬
చంద్రప్రభావటి	౧౬౦
చందనబలాలాక్షా తైలం	౯౬
చందనాదిచూర్ణం	౨౮౪
చందనాది తైలం	౩౧౮
చందనాదిచూర్ణం	౪౮౨
ఛ	
ఛర్ద్యతీసారచికిత్సా	౧౪౬
ఛర్దినిదానం	౪౨౪
ఛర్దిసంప్రాప్తిః	౪౨౫
ఛర్దిపూర్వరూపం	౪౨౫
ఛర్దిచికిత్సా	౪౨౮
ఛర్ద్యంతకరసః	౪౪౦
ఛర్దేరుపద్రవాః	౪౨౮
ఛర్దాముద్గకషాయః	౪౩౦
ఛర్దాపర్పటక్వాథః	౪౩౦
ఛర్దామక్షికావిడవలేహః	౪౩౦
ఛర్దాలాజసక్త్వవలేహికా	౪౩౧
ఛర్దాగుడూచ్యాదిక్వాథః	౪౩౧
ఛర్దావిడంగాదిచూర్ణం	౪౩౧
ఛర్దారక్తశాల్యాదియోగః	౪౩౨
ఛర్దాబిల్వాదిః	౪౩౩
ఛర్దాకోలాద్యవలేహః	౪౩౩
ఛర్దాఅశ్వత్థపల్లవాదిః	౪౩౪
ఛర్దాలాజాదియోగత్రయం	౪౩౪
ఛర్దాఆమ్రాస్థ్యాదియోగః	౪౩౪
ఛర్దాజంబూపల్లవాదిః	౪౩౪
ఛర్దాపద్మకాద్యంఘృతం	౪౩౫
ఛర్దామయూరపక్షభస్మావలేహః	౪౩౫
ఛర్దాగోణీభస్మయోగః	౪౩౫
ఛర్దాజాతీపత్రాదిః	౪౩౫
ఛర్దాకోలమజ్జాదిః	౪౩౫
ఛర్దాబీజపూరాదిః	౪౩౬
ఛర్దాజంబ్వామ్రపల్లవాదిః	౪౩౬
ఛర్దాపటోలాద్యంఘృతం	౪౩౬
ఛర్దాహింగ్వాదిః	౪౩౬
ఛర్దా దధిత్థరసాదిః	౪౩౭
ఛర్థాకలంజాదిః	౪౩౭
ఛర్దాకరంజబీజాదిః	౪౩౭
ఛర్దాశంఖపుష్పీరసాదిః	౪౩౭
ఛర్దాహరీతక్యవలేహః	౪౩౮
ఛర్దాజీరకాద్యో ధూపః	౪౩౮
ఛర్దాపారదాదిచూర్ణం	౪౩౯
ఛర్దాజీరకాదిగసః	౪౩౯
ఛర్దాపథ్యాపథ్యం	౪౪౧
జ	
జరాశోషిలక్షణం	౨౯౭
జలమృతలక్షణం	౫౧౧
జాత్యాదిధూమః	౩౬౫
జామ్బ్వాదియోగః	౪౩౨
జాతీఫలాద్యంచూర్ణం	౧౭౫

విషయము	పుట
జిహ్వాకచికిత్సా	౬౫
జిహ్వాకసన్నిపాతః	౧౨
జిహ్వాస్తంభవాతః	౫౨౫
జిహ్వాస్తంభచికిత్సా	౫౪౫
జీరకాదిచూర్ణం	౨౧౧
జీర్ణాహారలక్షణం	౨౨౦
జీవంత్యాదిఘృతం	౩౧౭
జీరకాద్యంఘృతం	౪౨౩
జీర్ణౌషధలక్షణం	౩౫
జీర్ణజ్వరాంకుశరసః	౧౦౦
జ్వరఘ్నీగుటికా	౧౦౩
జ్వరస్యసంప్రాప్తిః	౨
జ్వరస్యపూర్వరూపం	౩
జ్వరస్యసామాన్యలక్షణం	౩
జ్వరోపద్రవాః	౨౮
జ్వరముక్తస్యలక్షణం	౨౭
జ్వరేపాచనం	౩౬
జ్వరే ఘృతాని	౯౧
జ్వరమురారిః	౧౦౬
జ్వరేపథ్యాని	౧౦౮
జ్వరాతీసారలక్షణం	౧౨౮
జ్వరాతీసారచికిత్సా	౧౫౦
త	
తక్రహరీతకీ	౧౮౨
తక్రయోగః	౨౦౪
తరుణజ్వరేపాచనాని	౧౧౭
తరుణజ్వరేఅహితాని	౧౧౭
తమకశ్వాసలక్షణం	౩౯౬
తమకస్త్యైవపిత్తానుబంధాదినాప్రతమక శ్వాసలక్షణమాహ	౩౯౮
తాన్ద్రికసన్నిపాతః	౧౦
తాన్ద్రికచికిత్సా	౫౯
తామ్రపర్పటీరసః	౩౨౬
తాలీసాద్యంచూర్ణం (జ్వరే)	౭౪
తాలీసాదిచూర్ణం (గ్రహణ్యాం)	౧౮౫
తాలీసాద్యంచూర్ణం	౩౦౨
తిక్తాదిక్వాథః (పునరావర్తకజ్వరే)	౪౫
తిలాదిమోదకః	౧౯౪
త్రిదోషజపాండురోగమాహ	౨౫౨
త్రిజాతగుటికా	౩౬౮
త్రిదోషాతీసారలక్షణం	౧౨౩
త్రిదోషజఛర్దయః	౪౨౬
త్రిదోజసహజార్శసోర్లక్షణం	౧౯౦
త్రిఫలాదిక్వాథః	౨౫౮
త్రిఫలాదిక్వాథః	౨౬౬
త్రిఫలామోదకం (వాతజ్వరే)	౩౭
త్రిభువనకీర్తిరసః	౧౦౨
తులస్యాదికషాయః	౪౪౭
తూనీప్రతూన్యోశ్చికిత్సా	౫౪౨
తూనీవాతలక్షణం	౫౨౯
తృష్ణానిదానం	౪౪౨
తృష్ణాసంప్రాప్తిః	౪౪౨
తృష్ణాపూర్వరూపం	౪౪౩
తృష్ణాయాముపద్రవాః	౪౪౫
తృష్ణాచికిత్సా	౪౪౬
తృష్ణాయాంసామాన్యవిధిః	౪౪౮
తృష్ణాయాంక్షీరం పానాదిషు	౪౪౭
తృష్ణాయాంజీరకాదియోగః	౪౪౯
తృష్ణాయాంలఘుమధూకాదిఫాంటః	౪౫౦
తృష్ణాయాంగండూషః	౪౫౦
తృష్ణాయాంక్షీరాదిగండూషః	౪౫౦
తృష్ణాయాంలేపాః	౪౫౦
తృష్ణాయాంఅరుణచందనాదిలేపః	౪౫౧
తృష్ణాయాందాడిమాదిలేపః	౪౫౧
తృష్ణాయాంనీలాంబుజాదిగుటికా	౪౫౧
తృష్ణాయాంవటప్రరోహాదిగుటికా	౪౫౧
తృష్ణాయాంరుగాదివటికా	౪౫౨

విషయము పుట

తృష్ణాయాంజలస్యసర్వథానిషేధః ౪౫౩
తృష్ణాయాంరసాదిచూర్ణం ౪౫౪
తృష్ణాయాం పథ్యాపథ్యమ్ ౪౫౪
తృష్ణానిరోధజదాహః ౪౮౭
త్రయోదశాంగ గుగ్గులుః ౫౫౩
త్వగ్గత వాత లక్షణం ౫౧౬
త్వఙ్మాంసాసృక్సిరాగతవాత చికిత్సా ౫౩౬
త్ర్యూషణాదిఘృతం ౩౮౨
త్ర్యూషణాదివర్తిః ౪౯౧
త్రైలోక్యనాథరసః ౨౬౭
త్రైలోక్య చింతామణిః ౩౩౨
త్రైలోక్య తాపహర రసః ౧౦౫

ద

దశమూలాదితైలం ౫౬౬
దశమూలక్వాథః (పాండురోగే) ౨౫౮
దశమూలఘృతం ౨౨౯
దశమూల ఘృతాద్రప్రయోగః ౩౦౯
దశమూలాదిఘృతం ౩౫౫
దశమూలక్వాథః ౩౯౯
దశసార మోదకః ౪౭౧
దశమూలాదియోగః ౪౯౩
దశమూలాద్యష్టాదశాంగ కషాయః ౫౫
దాడిమావలేహః ౧౫౪
దాడిమాష్టక చూర్ణం ౧౫౮
దాడిమపుటపాకః ౧౫౮
దాడిమపుటపాకః అన్యఃప్రకారః ౧౫౮
దాడిమక్వాథః ౨౪౮
దాహనిదానం ౪౮౮
దాహచికిత్సా ౪౮౯
దాహరోగే పథ్యాపథ్యం ౪౭౫
దార్వ్యాదికషాయః (సన్నిపాతే) ౫౪
దుగ్ధాదియోగః (రక్తపిత్తే) ౨౮౫
దుర్జలజేతారసః ౧౧౫
దుర్జల జనితజ్వర చికిత్సా ౧౧౪

విషయము పుట

దురాలభాదిక్వాథః పిత్తజ్వరే ౩౭
దూర్వాద్యం ఘృతం ౨౭౨
దేవదార్వాదిక్వాథః ౪౦౦
దేవజుష్టోన్మాదః ౪౯౬
దోషపాక ధాతుపాక లక్షణం ౨౧
దండాపతానక ధనుస్తంభయోర్లక్షణాని ౫౨౦
ద్వంద్వకాస చికిత్సా ౩౫౯
ద్వాత్రింశకో గుగ్గులుః ౫౬౪
ద్వాత్రింశదంగకషాయః (సన్నిపాతే) ౫౩
ద్రాక్షాదిచూర్ణం ౩౦౫
ద్రాక్షాసవః ౩౨౦
ద్రాక్షాద్యంఘృతం ౩౪౮
ద్రాక్షామలకాదలేహః ౩౫౭
ద్రాక్షాదిక్వాథః ౪౦౧
ద్రాక్షాదిలేహః ౪౦౪
ద్రాక్షాదిక్వాథః (పిత్తజ్వరే) ౩౭
ద్వితీయ త్రైలోక్యచింతామణిః ౩౩౪
ద్విదోషజ త్రిదోషజ మదాత్యయమాహ ౪౮౦

ధ

ధనంజయవటి ౨౨౫
ధాత్రీఫలాదిపానకం ౪౩౨
ధాతుక్షయజదాహః ౪౮౭
ధాత్ర్యాదిచూర్ణం (జీర్ణజ్వరే) ౭౪
ధాన్యాదిచూర్ణం (విషమజ్వరే) ౭౨
ధూపనం (అపస్మారే) ౫౧౦

న

నవనీతయోగః ౩౧౨
నవరత్నరాజమృగాంకః ౩౨౬
నవజ్వరేభాంకుశరసః ౯౯
నవాయసచూర్ణం ౨౫౭
నవాంగయూషః ౩౫౭
నస్యం సన్నిపాతే ౪౮
నాగరాద్యంచూర్ణం (గ్రహణ్యాం) ౧౬౯
నారాయణ జ్వరాంకుశరసః (తరుణజ్వరే) ౯౯

విషయము పుట
నారాయణతైలం ౫౬౨
నాసికాప్రవృత్తే రుధిరే యోగాః ౨౭౧
నస్యే శ్వాశృగాలాదిపిత్తం ౫౦౮
నాగరాదిచూర్ణం ౬౨౦
నాగవల్లభరసః ౩౮౮
నింబపట్కచూర్ణం ౨౪౮
నింబపావకం ౪౧౮
నిమిత్తభేదేన చతుర్థాక్షేపకమాహ ౫౨౧
నిత్యోదితరసః ౨౦౭
నిర్గుండ్యాదినావనం ౫౦౬

ప

పక్వజ్వరలక్షణం ౨౭
పక్వమలలక్షణం ౧౨౪
పక్వాతీసారచికిత్సా ౧౩౪
పక్వాశయగతవాతలక్షణం ౫౧౫
పక్వాశయగతతవాచికిత్సా ౫౩౫
పచ్యమాన జ్వరలక్షణం ౨౮
పంచముష్టిక యూషః ౫౨
పంచామృతరసః జ్వరే ౧౦౦
పంచతిక్తకషాయః ౫౪
పంచతిక్తఘృతం ౬౨
పంచవక్త్రరసః ౧౦౯
పంచమూలాదిః ౫౫౧
పంచసమచూర్ణం ౬౧౯
పంచామృతాఖ్యోరసః క్షయే సాగసంగ్రహాత్ ౩౩౯
పంచతిక్తఘృతం వాతవ్యాధా ౫౮౮
పంచామృత పర్పటీరసః గ్రహణ్యాం ౧౭౧
పంచమూలాద్యంఘృతం ౧౬౭
పథ్యాపథ్యం గ్రహణ్యాం ౧౭౫
పాదకంటకవాతలక్షణం ౫౨౮
పాదదాహ వాతలక్షణం ౫౨౭
పాదహర్ష వాతలక్షణం ౫౨౭

విషయము పుట
పాండురోగ నిదానం ౨౫౧
పాండురోగ పూర్వరూపం ౨౫౧
పాండురోగసాధ్యలక్షణం ౨౫౪
పాండురోగావస్థాయాం హలీమకమాహ ౨౫౬
పాండురోగ చికిత్సా ౨౫౬
ప్రాణదాపర్పటీ ౩౩౭
పానాత్యయ పరమదపానాజీర్ణ పానవిభ్రమ నిదానం ౪౬౪
పానాజీర్ణం ౪౮౦
పానవిభ్రమం ౪౮౦
పానకీలక్షణమాహ ౨౫౬
పానాత్యయాదీనాం చికిత్సా ౪౮౨
పానాత్యయే చవ్యాదిచూర్ణం ౪౮౪
పానాత్యయే మధితయోగః ౪౮౪
పానాత్యయే శతావరీ పునర్నవ్యాదిసర్పిః ౪౮౪
పానాత్యయానధిః ౪౮౫
పాశుపతోరసః ౨౩౭
పిత్తగ్రహణ్యాం రసాంజనాదిచూర్ణం ౧౬౭
పిత్తకాసేబలాదిక్వాథః ౩౫౬
పిత్తకాసహరయోగాః ౩౫౮
పిత్తజ స్వరభేదచికిత్సా ౪౦౯
పిత్తజకఫజారోచకా ౪౧౪
పిత్తజఛర్దయః ౪౨౬
పిత్తఛర్దాచందనపానకమ్ ౪౨౯
పిత్తఛర్దాఉదీచ్యాదిః ౪౩౦
పిత్తఛర్దాచందనావలేహః ౪౨౯
పిత్తఛర్దాలాజాదియూషః ౪౨౯
పిత్తజాతృష్ణా ౪౪౩
పిత్తజతృష్ణాచికిత్సా ౪౪౬
పిత్తతృష్ణాయాంకాశ్మర్యాదిః ౪౪౬
పిత్తజామూర్ఛా ౪౫౮
పిత్తపానాత్యయచికిత్సా ౪౮౨
పిత్తజదాహమాహ ౪౮౮
పిత్తజోన్మాదలక్షణం ౪౭౮

విషయము	పుట
పిత్తజ్వరలక్షణం	౪
పిత్తశ్లేష్మజ్వరలక్షణం	౫
పిత్తకఫోల్బణసన్నిపాతః	౧౪
పిత్తజ్వరే కట్ఫలాదిపాచనం	౩౮
పిత్తశ్లేష్మజ్వరేఅమృతాష్టకకషాయః	౪౪
పిత్తకఫోల్బణసన్నిపాతచికిత్సా పర్పటాదిక్వాథః	౭౦
పిత్తకఫావృతవాతలక్షణం	౫౧౮
పిత్తాతీసారలక్షణం	౧౨౨
పిత్తాతీసారచికిత్సా	౧౩౬
పిత్తాధికవాతరక్తం	౫౯౧
పిత్తార్శోలక్షణం	౧౮౮
పిత్తోల్బణసన్నిపాతః	౧౩
పిత్తగ్రహజుష్టోన్మాదః	౪౯౭
పిప్పలీపాకః	౯౮
పిప్పల్యరిష్టః	౩౨౦
పిప్పల్యాద్యవలేహః	౩౬౧
పిప్పల్యాద్యవలేహఃఅన్యః	౩౬౧
పిప్పల్యాదిచూర్ణం	౪౧౦
పిశాచజుష్టోన్మాదః	౪౯౮
పిశాచోన్మాదాసాధ్యలక్షణం	౪౯౯
పిండతైలం	౬౦౦
పిచ్ఛావస్తిః	౧౪౧
పునర్నవాష్టకక్వాథః	౨౫౭
పురాణజ్వరేహితాని	౧౧౯
పురీషజ రక్తజ కఫజ కృమిణాంనిదానం	౨౪౪
పురీషజకృమిలక్షణం	౨౮౬
పురీషక్షయచికిత్సా	౧౪౯
పూగమదప్రతీకారః	౪౭౫
పృథక్చరణత్రయక్వాథః	౪౨
పైత్తికమదాత్యయః	౪౬౯
పైత్తికాపస్మారమాహ	౫౦౪
పైత్తికపాండురోగమాహ	౨౫౨
పైత్తికరక్తపిత్తమాహ	౨౭౧
పైత్తికకాసమాహ	౩౫౧
పైత్తికస్వరభేదః	౪౦౭
పైత్తికగ్రహణీలక్షణం	౧౬౪
ప్రవాహికాచికిత్సా	౧౪౮
ప్రవాహికాలక్షణం	౧౨౬
ప్రతూనీలక్షణం	౫౨౯
ప్రత్యష్ఠీలామాహ	౫౩౦
ప్రత్యష్ఠీలాష్ఠీలికయోఃచికిత్సా	౫౪౦
ప్రత్యాధ్మానోపస్తంభయోఃచికిత్సా	౫౪౬
ప్రతాపాగ్నికుమారరసః	౫౮౩
ప్రత్యాధ్మానవాతః	౫౩౦
ప్రలాపకచికిత్సా	౬౫
ప్రలాపసన్నిపాతః	౧౨
పరిసారిణీతైలం	౫౬౧
ప్రాణదోమోదకః	౧౯౪
పథ్యాపథ్యావశ్యకతా జ్వరాదిషు	౧౧౬
పక్షవధమాహ	౫౨౧
పథ్యాదిచూర్ణం	౨౨౧
పథ్యాపథ్యం పాండౌ	౨౬౯
పద్మకాదితైలం	౬౨౧
పర్పటీరసః	౩౭౪
పక్షాఘాతవాత చికిత్సా	౫౩౭
బ	
బలాద్యంఘృతం యక్ష్మణి	౩౧౬
బలాద్యంఘృతం ఉరఃక్షతే	౩౪౬
బహిరాయామవాతలక్షణం	౫౨౧
బాధిర్యవాతలక్షణమ్	౪౨౯
బాహుశాలగుడః	౧౯౭
బాహ్యకృమిలక్షణం	౨౪౪
బిల్వాదిసిద్ధపయః	౧౭౪
బిల్వాద్యంఘృతం	౧౭౬
బృహత్త్రైలోక్యాదరసః మన్థానభైరవాత్	౨౩౪
బృహన్నవాయసచూర్ణం	౩౦౭

విషయము పుట

బృహన్మంజిష్ఠాదిక్వాథః ౫౯౬
బృహమన్మరీచాద్యం తైలం ౫౯౯
బృహల్లాక్షాది తైలం ౯౫
బృహద్భల్లాతక తైలం ౧౯౯
బోలపర్వటీరసః ౨౯౦
బాహ్మ్యాదిస్వరసః ౪౯౧
బాహ్మ్యాదికల్కః ౪౯౧

భ

భక్తోద్భవాతృష్ణా ౪౪౫
భయశోకాతీసారచికిత్సా ౧౪౮
భల్లాతకక్షారః ౧౮౧
భల్లాతకాదిచూర్ణం ౧౫౭
భల్లాతకాదిచూర్ణం ౬౧౭
భస్మకసంప్రాప్తిః ౨౧౧
భస్మకరోగః చరకపాఠే ౨౧౨
భస్మకచికిత్సా ౨౧౩
భార్జ్ఞ్యాదిలేహః ౩౫౪
భార్జ్ఞ్యాదిక్వాథః ౪౦౦
భార్జ్ఞ్యాదిః ౪౦౩
భార్జ్ఞ్యాదిచూర్ణం ౭౩
భార్జీహరీతక్యవలేహః ౪౦౩
భాస్కరలవణచూర్ణం ౨౨౩
భీభత్సాదివమిషుక్రియాక్రమః ౪౩౭
భుగ్ననేత్రిసన్నిపాతః ౧౧
భుగ్ననేత్రి చికిత్సా ౬౩
భూతభైరవరసః ౫౦౩
భూతోన్మాదనిదానం ౪౯౬
భూతజోన్మాద చికిత్సా ౫౦౦
భూనింబాదిచూర్ణః అన్యః ౧౮౩
భ్రమరోగే శతావర్యాదిపయః ౪౬౧
భ్రమరోగేదురాలభాద కషాయః ౪౬౨

మ

మజ్జాస్థిగతవాతలక్షణం ౫౧౬
మదమూర్ఛాదిషు దినరాత్ర్యోః
యోగమాహ ౪౬౨
మదాత్యయాసాధ్యలక్షణం ౪౮౧
మదాత్యయస్య ఉపద్రవాః ౪౮౧
మదాత్యయేకజ్జలీయోగః ౪౮౬
మదాత్యయేపథ్యాపథ్యం ౪౮౬
మదేభసింహసూతోరసః ౨౬౭
మద్యస్య ప్రథమ మదమాహ ౪౬౮
మద్యస్య ద్వితీయ మదమాహ ౪౬౮
మద్యస్య తృతీయ మదమాహ ౪౬౮
మద్యవికార వివరణం ౪౬౯
మద్యవికారే ఖర్జూరాదిమన్థః ౪౮౪
మద్యగంధనాశకకట్ఫలాదిఘృతం ౪౮౫
మద్యపానస్య ఉపాయః ౪౮౫
మద్యజదాహమాహ ౪౮౮
మధ్యవాతఅధికపిత్త హీనకఫసన్నిపాతః ౧౬
మధ్యవాతహీనపిత్త అధిక కఫసన్నిపాతః ౧౮
మధ్యమలాక్షా తైలం ౯౬
మత్స్యమజ్జ్వరేహితాని ౧౧౯
మధుమండూరః ౨౬౧
మధుకాదిచూర్ణమ్ ౩౬౦
మధువచాయోగః ౫౦౮
మనశ్శిలాదియోగః ౪౩౮
మనోదుఃఖజోన్మాదం ౪౭౭
మనోహ్యాద్యంజనం ౫౦౮
మన్యాస్తంభవాతం ౫౨౫
మరీచాదిచూర్ణం (హతజ్వరే) ౩౭
మరీచాదిమోదకం ౧౯౪
మరీచాదిగుటికా ౩౬౬
మర్కటబీజచూర్ణం ౪౦౨
మర్మాభిఘాతజదాహమాహ ౪౮౯
మలపాకధాతుపాకలక్షణే ౨౦
మహారసక్తుః ౪౩౨

విషయము పుట
మహతీహిక్కా ౩౭౫
మహాషట్పలంఘృతం (జీర్ణజ్వరాదిషు) ౯౩
మహాజ్వరాంకుశరసః ౧౦౨
మహాబలాదిక్వాథః ౫౫౧
మహారాస్నాదిః (శార్ఙ్గధరాత్) ౫౫౦
మహారాస్నాదిక్వాథః ౫౪౯
మహాకనకసిందూరరసః ౩౨౭
మహాహేమగర్భరసః ౩౭౦
మహాశ్వాసలక్షణం ౩౯౫
మహావిషగర్భతైలం ౫౬౦
మహాపైశాచికంఘృతం ౫౦౨
మహాలక్ష్మీనారాయణతైలం ౫౬౮
మహావరాహతైలం ౫౮౩
మహాశాల్వణయోగః ౫౮౯
మహాతిక్తఘృతం ౬౦౨
మహారసోనపిండః ౬౨౩
మాతులుంగరసాదిః ౩౯౧
మాతులుంగాదియోగః ౪౨౨
మాతులుంగకేసరయోగః ౪౨౨
మాలినీవసంతయోగః ౧౦౭
మాషతైలం (సాగసంగ్రహాత్) ౫౩౮
మాషతైలం ౫౮౩
మాషాద్యం తైలం ౫౩౯
మాషాదిసప్తకక్వాథః ౫౩౮
మాహేశ్వరధూపః ౫౦౧
మిమ్మిణవాతచికిత్సా ౫౪౨
ముక్తాపంచామృతరసః ౧౦౧
ముస్తకమూలయోగః ౫౦౮
మూకమిమ్మిణగద్గదాః ౫౨౭
మూర్ఛానిదానం ౪౫౫
మూర్ఛాపూర్వరూపం ౪౫౬
మూర్ఛాభ్రమతంద్రానిద్రాభేదః ౪౫౯
మూర్ఛాచికిత్సా ౪౬౧
మూర్ఛాయాంమహౌషధాదిక్వాథః ౪౬౧

విషయము పుట
మూర్ఛాదిషు నారికేళాంబ్వాదిః ౪౬౧
మూర్ఛాదిషుస్విన్నామలకాదియోగః ౪౬౨
మూర్ఛాదిషు ఘృతం ౪౬౨
మూర్ఛాయాం రససిందూరం ౪౬౩
మూర్ఛాయాంపథ్యం ౪౬౪
మృతసంజీవనీవటికా ౪౭౨
మృతసంజీవనోరసః ౧౫౯
మృత్యుంజయరసః ౧౦౫
మృత్యుంజయరసః ౩౪౧
మృద్భక్షణజనితపాండురోగసంప్రాప్తిః ౨౫౩
మృద్భక్షణజనితపాండురోగలక్షణం ౨౫౩
మేదోజ్వరభేదః ౪౦౭
మండూరయోగః ౨౫౭
మండూరవటకాః ౨౫౯
మండూరవజ్రవటకాః ౨౬౦
మండూరలవణం ౨౬౦
మండూరాద్యరిష్టః ౨౬౧
మంథరజ్వరలక్షణం ౧౧౩
మంథరజ్వరచికిత్సా ౧౧౩
మాంసయూషః ౩౦౦
మాంసమేదోగతవాతలక్షణం ౫౧౬
మాంసమేదోమజ్జాస్థిగతవాతచికిత్సా ౫౩౬

య

యమలాహిక్కా ౩౭౫
యవాగూః (హిక్కాయాం) ౩౭౭
యష్ట్యాద్యంఘృతం ౩౪౬
యష్ట్యాహ్వాదినావనాంజనే (అపస్మారే) ౫౦౬
యక్షగ్రహజుష్టోన్మాదః ౪౬౮
యక్ష్మపదూ్రపాణి ౨౯౫
యూకాపాతనయోగాః ౨౪౯
యూషః హిక్కాయాం ౩౭౭
యోగరాజగుగ్గులుః ౫౫౫

ర

విషయము	పుట
రక్తష్ఠీవి సన్నిపాతలక్షణం	౧౨
రక్తష్ఠీవి చికిత్సా	౬౪
రక్తజ క్రిమిస్వరూపం	౨౪౫
రక్తగతవాతలక్షణం	౫౧౬
రక్తపిత్తనిదానం	౨౬౯
రక్తపిత్త పూర్వరూపం	౨౮౦
రక్తపిత్తస్యసాధ్యాసాధ్యత్వం	౨౮౧
రక్తపిత్తోపద్రవాః	౨౮౨
రక్తపిత్తచికిత్సా	౨౮౩
రక్తపిత్తేరక్తపానం	౨౭౦
రక్తపిత్తకులకుఠారః	౨౭౯
రక్తపిత్తేపథ్యాని	౨౯౧
రక్తపిత్తేఅపథ్యాని	౨౯౨
రక్తవర్ణహేమగర్భరసః	౩౪౨
రక్తగంధజమూర్ఛా	౪౫౭
రక్తజదాహః	౪౮౮
రక్తాధిక వాతరక్తలక్షణం	౫౯౧
రక్తాతీసారలక్షణం	౧౨౬
రక్తాతీసారచికిత్సా	౧౩౭
రక్తార్శసి వాతశ్లేష్మానుబంధమాహ	౧౯౦
రక్తార్శోలక్షణం	౧౯౦
రత్నగర్భపోటలీరసః	౩౨౩
రసపర్పటి (గ్రహణ్యాం)	౧౭౧
రసశేషలక్షణం	౨౧౮
రసగతవాతలక్షణం	౫౧౬
రసరత్నప్రదీపాత్ మృగాంకః	౩౨౫
రసరాజః	౩౪౯
రసాదిసప్తధాతుగతజ్వరాణాంలక్షణం	౧౧౧
రసాయనభైరవః	౫౦౭
రసాదిలేపః (క్రిమిషు)	౨౫౦
రసాదిగుటికా	౪౫౪
రసాదిగుటికా	౪౭౫
రసాంజనాదిచూర్ణం	౧౩౮

విషయము	పుట
రాజయక్ష్మనిదానం	౨౯౨
రాజయక్ష్మణికారణచతుష్టయం	౨౯౩
రాజయక్ష్మణఃపూర్వరూపం	౨౯౪
రాజయక్ష్మసామాన్యలక్షణం	౨౯౪
రాజయక్ష్మచికిత్సా	౨౯౭
రాజమృగాంకః (వైద్యవిలాసాత్)	౩౨౬
రాజమృగాంకః	౩౨౪
రాస్నాదిచూర్ణం (శ్లేష్మగ్రహణ్యాం)	౧౮౦
రాస్నాదిచూర్ణం	౫౫౨
రాస్నాదిగుగ్గులుః	౫౫౭
రాస్నాపూతికతైలం	౫౮౫
రాస్నాపంచకక్వాథః	౬౧౬
రాస్నాసప్తకక్వాథః	౬౧౬
రాస్నాద్వాదశకక్వాథః	౬౧౮
రాక్షసజుష్టోన్మాదః	౪౯౭

ల

విషయము	పుట
లక్ష్మీవిలాసతైలం	౩౧౯
లక్ష్మీవిలాసః	౩౩౧
లక్ష్మీనారాయణరసః	౫౭౬
లఘుచవ్యాదిఘృతం	౨౦౬
లఘువైశ్వానరచూర్ణం	౨౨౨
లఘుక్రవ్యాదః	౨౩౩
లఘుశివగుటికా	౩౧౪
లఘుమక్రసంధానం	౪౨౩
లఘువిషగర్భతైలం	౫౫౯
లఘువిషగర్భతైలం ద్వితీయం	౫౫౯
లఘునారాయణతైలం	౫౬౪
లఘుమంజిష్టాదిక్వాథః	౫౯౬
లఘుమరీచాదితైలం	౫౯౯
లఘుసుదర్శనచూర్ణం	౭౬
లఘులాక్షాదితైలం	౯౫
లఘుమాలినీవసంతః	౦౦౮
లఘుగంగాధరచూర్ణం (అతిసారే)	౧౩౪
లఘులాయి (నాయి) కాచూర్ణం	౧౫౯

విషయము	పుట
లఘుసూరణమోదకః	౧౯౯
లఘుమరిదాద్యం తైలం	౫౯౯
లవంగాదిచూర్ణం (శార్ఙ్గధరాత్)	౯౦
లవంగాదిచూర్ణం (జ్వరే)	౮౯
లవంగాదిచూర్ణం క్షయే	౩౦౩
లవంగాదివటి	౩౬౮
లశునకల్కః	౫౮౧
లాజమండః (శ్లేష్మజ్వరే)	౪౬
లాజమంథః	౪౪౬
లోకేశ్వరరసః	౩౩౬
లోకేశ్వరపోటలీరసః	౩౩౭
లోహపాత్రస్థక్షీరగుణాః	౨౫౮

వ

విషయము	పుట
వక్షోమన్యాగతవాత చికిత్సా	౫౩౭
వమనామృతయోగః	౪౩౯
వస్తిగతవాత చికిత్సా	౫౩౪
వసన్తకుసుమాకరః	౩౩౫
వాతరక్తే పథ్యం	౬౦౫
వాతరక్తే అపథ్యం	౬౦౬
వాతజఛర్దయః	౪౨౫
వాతవ్యాధి చికిత్సా (ధాన్యకాదియోగః)	౪౨౮
వాతఛర్ద్యాం లవణాదియోగః	౪౨౯
వాతజాతృష్ణా	౪౪౩
వాతజామూర్ఛా	౪౫౬
వాతజ్వరలక్షణం	౩
వాతపిత్తజ్వరలక్షణం	౫
వాతశ్లేష్మజ్వరలక్షణం	౫
వాతపిత్తోల్బణ సన్నిపాత చికిత్సా	౭౦
వాతకఫోల్బణ సన్నిపాతః	౧౪
వాతపిత్తకఫోల్బణ సన్నిపాతః	౧౫
వాతజ్వరేనస్యం	౩౭
వాతపిత్తజ్వరహరక్వాథః	౪౩
వాతశ్లేష్మ జ్వరహర క్వాథః	౪౩
వాతపిత్తకఫోల్బణ సన్నిపాత చికిత్సా	౭౦
వాతపిత్తాతీసార చికిత్సా	౧౪౫
వాతశ్లేష్మాతీసార చికిత్సా	౧౪౫
వాతరక్తే అమృతాదికల్కః	౬౦౩
వాతరక్తే గుడూచీయోగః	౬౦౩
వాతరక్తస్యాసాధ్య యాప్య లక్షణమాహ	౫౯౨
వాతరక్త చికిత్సా	౫౯౩
వాతరక్తే వాసాదిక్వాథః	౫౯౪
వాతరక్తే నవకార్షికక్వాథః	౫౯౪
వాతరక్తే గుడూచ్యాదిః	౫౯౫
వాతవ్యాధి చికిత్సా	౫౩౩
వాతరోగే లశునవిధిః	౫౩౮
వాతహాపోటలీ	౫౮౦
వాతవిధ్వంసనోరసః	౫౮౩
వాతరాక్షసరసః	౫౮౪
వాతరోగేపథ్యం	౫౮౭
వాతరోగే అపథ్యం	౫౮౮
వాతరక్త నిదానం	౫౮౯
వాతరక్త సంప్రాప్తిః	౫౮౯
వాతరక్త పూర్వరూపం	౫౯౦
వాతరక్తే కాశ్మర్యాదిః	౫౯౫
వాతరక్తే శిలాజతుయోగః	౬౦౨
వాతరక్తే కోకిలాక్షాదిక్వాథః	౫౯౫
వాతరక్తే కైశోరగుగ్గులుః	౫౯౭
వాతవ్యాధి నిదానం	౫౧౨
వాతవ్యాధేః సంప్రాప్తిపూర్వక నిదానం	౫౧౩
వాతవ్యాధేః పూర్వలక్షణ లక్షణే	౫౧౩
వాతస్యస్థానవిశేషగతస్యలక్షణం	౫౮౪
వాతకంటక మాహ	౫౨౭
వాతరక్తే పటోలాదిః	౫౯౫
వాతరక్తే లేపః	౬౦౩
వాతరక్తే పంచామృతరసః	౬౦౫
వాతార్శసోలక్షణం	౧౮౭

విషయము	పుట
వాతాతీసారలక్షణం	౧౨౨
వాతాతీసారచికిత్సా	౧౩౬
వాతాష్ఠీలాలక్షణం	౫౩౦
వాతికస్వరభేధః	౪౦౮
వాతికారోచకం	౪౧౩
వాతికమదాత్యయః	౪౬౯
వాతికగ్రహణీలక్షణం	౧౬౩
వాతికాపస్మారం	౫౦౫
వాతికపాండురోగమాహ	౨౫౨
వాంతిహృద్రసః	౪౪౦
వాతికకాసమాహ	౩౭౦
వాతేకధికా	౫౮౭
వాతేస్వేదలేపవిధిః	౫౮౯
వాతేగుంజాఫలలేపః	౫౭౦
వాతోన్మాదలక్షణం	౪౭౮
వాతోల్బణ సన్నిపాతః	౧౩
వాతోల్బణ సన్నిపాత చికిత్సా	౬౯
వాజిగంధాధితైలం	౫౪౪
వాజిగంధాదిగణః	౫౫౨
వాసకాదికషాయః	౩౫౯
వాసాధిక్వాథః	౪౦౦
వాసాదిః (రక్తపిత్తే)	౨౮౬
వాసాప్రభవః	౨౮౮
వాసాదిఘృతం	౨౭౩
వాసాఖండః	౨౭౮
వాసానూతః	౨౯౦
వాసావలేహః	౩౧౦
విచ్ఛిన్నశ్వాసలక్షణం	౩౯౬
విజయభైరవతైలం	౫౮౪
విడంగాసవః	౫౪౧
విడంగాద్యవలేహః	౨౨౭
విడంగాదితైలం	౨౪౯
విదగ్ధాజీర్ణలక్షణం	౨౧
విధినోపయుక్తస్యమద్యస్యఫలం	౪౬౬

విషయము	పుట
విభీతకావలేహః	౩౮౧
విలంబికామాహ	౨౧౯
విశాలాఘూపః	౨౪౯
విశ్వాదిలేహః	౩౫౪
విశ్వాచీవాతచికిత్సా	౫౪౨
విశ్వాచీవాతమాహ	౫౨౬
విషమజ్వరస్య నిత్యానుబంధిత్వం	౨౬
విషమజ్వరే వాతస్యప్రాధాన్యం	౨౫
విషమజ్వరబేధాః	౨౩
విషమజ్వర సంప్రాప్తిః	౨౩
విషమజ్వరనిరుక్తిః	౨౩
విషజోన్మాదః	౪౭౯
విషమద్యజేమూర్ఛే	౪౫౭
విషమజ్వరేహితాని	౧౨౦
విషాదిజన్య జ్వర లక్షణాని	౨౨
విషూచీమాహ	౨౧౭
విషూచీలక్షణం	౨౧౭
విషూచ్యాఅసాధ్యలక్షణం	౨౧౯
విషూచ్యుపద్రవాః	౨౧౯
విషూచ్యాః చికిత్సా	౨౪౧
విషూచ్యాంపిపాసాహరయోగాః	౨౪౨
వృద్ధగంగాధరచూర్ణం	౧౮౪
వృద్ధగంగాధరచూర్ణం	౧౩౪
వైశ్వానరచూర్ణం	౬౨౧
వ్యవాయశోషిలక్షణం	౨౯౬
వ్యాయామశోషిలక్షణం	౨౯౮
వ్యాఘ్రీహరీతకీలేహః	౩౬౯
వ్యాఘ్ర్యాదిఘృతం	౩౮౧
వ్యోషాదిచూర్ణం	౨౨౪
వ్యోషాదిఘృతం	౨౬౫
వ్యోషాదిచూర్ణం (గ్రహణ్యాం)	౧౮౪
వ్యోషాద్యంచూర్ణం (అర్శసి)	౨౦౨
వ్యోషాదిగుటికా	౨౦౨
వ్రణశోషిలక్షణం	౨౯౭

శ

విషయము	పుట
శఠ్యాదిచూర్ణం	౪౦౧

విషయము	పుట
శత్యాదిక్వాథః	౩౫౬
శతావరీఘృతం	౨౭౩
శతావరీ నారాయణతైల	౫౬౪
శతావరీతైలం	౫౬౫
శతాహ్వాది తైలయోగః	౬౦౧
శంఖవటి	౧౭౨
శంఖచూలోరసః	౩౯౨
శంఖవటి	౬౭౨
శంఖోదరోరసః	౧౫౭
శ్వదంష్ట్రాద్యంఘృతం	౩౪౮
శాలిపర్ణ్యాదిక్వాథః	౩౮
శ్వాసనిదానం	౩౯౪
శ్వాసపూర్వరూపం	౩౯౪
శ్వాససంప్రాప్తిః	౩౯౫
శ్వాససాధ్యాసాధ్యత్వం	౩౯౭
శ్వాసచికిత్సా	౩౯౯
శ్వాసకుఠారరసః	౪౦౫
శ్వాసరోగపథ్యాపథ్యం	౪౦౬
శిరాగతవాతలక్షణం	౫౧౮
శిరీషాదిః	౪౯౨
శిరోగ్రహవాతం	౫౨౫
శిలాజతుయోగః	౩౦౮
శిలాజత్వాదిలోహం	౩౪౦
శివగుటిక	౩౧౨
శీతవాత స్పర్శవాత రక్తవాత లక్షణాని	౫౩౧
శీతాంశురసః	౧౦౨
శీతాంగస్యచికిత్సా	౫౯
శీతాంగసన్నిపాతః	౧౦
శ్రీఫల కల్కః	౧౬౯
శుక్రగతవాతలక్షణం	౫౧౮
శుంఠ్యాదిచూర్ణం	౪౦౨
శుంఠీఘృతం	౪౦౯
శుంఠీపుటపాకః	౬౨౫
శుంఠీఘృతం	౬౨౫

విషయము	పుట
శుంఠ్యవలేహః	౬౨౬
శుంఠీఘృతం	౧౬౭
శుంఠీఘృతం (అర్శసి)	౨౦౬
శృంగ్యాదిచూర్ణం	౪౦౧
శ్లేష్మపిత్తాతీసారచికిత్సా	౧౪౪
శ్లేష్మగ్రహణీచికిత్సా	౧౮౦
శ్లేష్మజామూర్ఛా	౪౫౮
శ్లేష్మజ్వరలక్షణం	౪
శ్లేష్మజాతృష్ణా	౪౪౩
శ్లేష్మాతీసారలక్షణం	౧౨౩
శ్లేష్మాతీసారచికిత్సా	౧౪౨
శ్లేష్మికపాండురోగః	౨౫౨
శ్లేష్మిక వాతిక రక్తపిత్తలక్షణం	౨౮౦
శ్లేష్మికాపస్మారః	౫౦౪
శ్లేష్మికమదాత్యయః	౪౬౯
శోకశోషిలక్షణం	౨౯౮
శోకాతీసారలక్షణం	౧౨౩
శోఘాతీసారచికిత్సా	౧౪౮
శ్రోత్రాదిగతవాతలక్షణం	౫౧౫
శ్రోత్రాదిగతవాతచికిత్సా	౫౩౬

ష

షట్చరణయోగః	౫౩౫
షట్చగణం తైలం	౯౫
షట్తక్రతైలం	౯౪
షట్పలఘృతం	౯౨
షట్ప్రస్థంఘృతం	౩౫౮
షడశీతిగుగ్గులుః	౩౫౬
షడంగయూషః (అతిసారే)	౧౨౮
షడంగయూషః యక్ష్మణి	౩౦౧

స

సక్తుమంథః	౪౭౧
సన్యాసలక్షణం	౪౬౦

విషయము	పుట
సన్యాస అసాధ్యలక్షణం	౪౬౦
సన్యాసస్య మూర్ఛాదిభ్యో భేదః	౪౬౦
సన్నిపాతజా మూర్ఛా	౪౫౭
సన్నిపాతజ్వరలక్షణం	౫
సన్నిపాతభేదాః	౭
సన్నిపాతజ్వరాణాం తన్త్రాంతరనామాని	౭
సన్నిపాతేషు నవమర్యాదా	౭
సన్నిపాతే దినమర్యాదామాహ	౨౦
సన్నిపాతచికిత్సా	౪౬
సన్నిపాతే ష్ఠీవనం	౪౮
సన్నిపాతభైరవరసః	౧౦౩
సన్నిపాతే అష్టాంగావలేహికా	౪౮
సన్నిపాతభైరవరసః	౧౦౪
సన్నిపాతే అంజనం నస్యంచ	౪౯
సన్నిపాతే అంజనోద్ధూలనే	౪౯
సన్నిపాతే జిహ్వాయాం లేపః	౫౧
సన్నిపాత స్వరభేదచికిత్సా	౪౧౦
సన్నిపాతాతీసారచికిత్సా	౧౪౩
సన్నిపాతగ్రహణీలక్షణం	౧౬౫
సప్తముష్టికయూషః	౫౨
సప్తధాతుగతజ్వరచికిత్సా	౧౧౨
సమశర్కరచూర్ణం	౨౦౧
సమవిషమాద్యగ్నిలక్షణాని	౨౧౦
సమవిషమాద్యగ్నీనాంచికిత్సా	౨౧౧
సమ్యగ్లంఘితలక్షణం	౩౦
సర్పగ్రహజుష్టోన్మాదః	౪౯౮
సర్వజ్వరహరక్వాథః	౪౨
సర్వశరీరపరిస్రుత్తే రుధిరే యోగః	౨౮౨
సర్వకాసేషు పిప్పల్యాదిగుటికా	౩౬౩
సర్వాతీసారేషు ఉష్ణోదకపానం	౧౫౩
సర్వదేహానాత్యయేచికిత్సా	౪౭౩
సర్వాంగకంపవాతలక్షణం	౫౩౧
సర్వాంగవాతలక్షణం	౫౧౪
సమీరదావానలః	౫౫౨
సంహారపన్నగరసః	౫౮౩
సహచరాదిక్వాథః	౫౪౯
సంజీవనీగుటికా	౨౨౫
సంజాతకృమిలక్షణం	౨౪౫
సంధికసన్నిపాతః	౮
సంతతాదిజ్వరలక్షణం	౨౪
సంతతజ్వరచికిత్సా	౭౩
సంధికాదీనాంచికిత్సా	౫౬
సంసర్గజ సన్నిపాతజ రక్తపిత్తం	౨౭౧
సంగ్రహగ్రహణీలక్షణం	౧౬౬
స్వచ్ఛందభైరవః	౫౮౩
స్వర్ణముక్తాదిగుటికా	౫౧
స్వర్ణమాలినీవసంతః	౧౦౭
స్వరభేదనిదానం	౪౦౬
స్వరభేదచికిత్సా	౪౦౮
స్వరభేదే సామాన్యవిధిః	౪౧౧
స్వల్పపంచగవ్యఘృతం	౫౦౯
స్వరభేదే వ్యాఘ్రీఘృతం	౪౧౧
స్వరభేదే కలితర్వాదిచూర్ణం	౪౧౧
స్వరభేదే వాతాదిభేదేన ఉపాయః	౪౧౨
స్వరభేదేపథ్యం	౪౧౩
స్వరభేదేఅపథ్యం	౪౧౩
సాధ్యాసాధ్యత్వమాహ యక్ష్మణః	౨౯౫
సాన్నిపాతికోన్మాదః	౪౮౮
సాన్నిపాతికాపస్మారః	౫౦౫
సాన్నిపాతికస్వరభేదః	౪౦౭
స్థానాంతరేఅర్శాంస్యాహ	౧౯౩
సాముద్రాద్యంచూర్ణం	౨౨౪
సాగ్నపం తైలం	౫౧౦
సారిబాద్యం తైలం	౬౦౦
స్నాయుసంధిగతవాతలక్షణం	౫౧౭
స్నాయుసంధ్యస్థిగతవాతచికిత్సా	౫౩౬
సితకుసుమబలాదియోగః	౪౯౩
సితోపలాదిచూర్ణం	౮౫
సితోపలాద్యంచూర్ణం	౩౦౩
సిద్ధార్థకాదియోగః	౪౯౨
సిద్ధార్థాదిపరిలేపః	౫౨

విషయము	పుట
సింహనాదగుగ్గులుః	౬౨౨
సింహనాదగుగ్గులుః అన్యః	౬౨౩
సింహ్యాదిక్వాథః	౪౦౦
సుగంధోధూపః	౨౪౭
సుగంధితైలం	౫౬౬
సుదర్శనచూర్ణం	౭౬
సుదర్శనచూర్ణం	౭౭
సుధానిధిరసః	౨౯౦
సువర్ణపర్పటీరసః	౩౪౧
సువర్ణభూపతిః	౩౩౦
సువర్ణరసపర్పటి	౧౮౭
సుశ్రుతోక్తం చతుర్థ మద మాహా	౪౬౮
సూతాదిగుటిక	౪౨౩
సూతికాభరణరసః	౫౭౫
సూర్యప్రభాగుటికా	౩౧౫
సూరణమోదకః	౧౯౬
సూరణమోదకః ద్వితీయః	౧౯౬
సూరణపుటపాకః	౧౯౮
స్మృతిసాగరరసః	౫౧౧
సేవంతీపాకః	౯౮
సైంధవాద్యం తైలం	౫౪౪
సైంధవాద్యం ఘృతం	౫౦౯

హ

విషయము	పుట
హనుస్తంభపాతః	౫౨౪
హనుస్తంభాదీనాంసాధ్యాసాధ్యత్వం	౫౩౨
హంసమండూరః	౨౬౮
హరిద్రాదిః	౪౦౨
హరీతక్యాదిచూర్ణం	౨౪౭
హిక్కానిదానం	౩౭౩
హిక్కాసంప్రాప్తిః	౩౭౪
హిక్కాపూర్వరూపం	౩౭౪
హిక్కానామాని	౩౭౪
హిక్కాసాధ్యలక్షణం	౩౭౬
హిక్కాచికిత్సా	౩౭౮
హిక్కాదిహారచూర్ణం	౩౭౯
హిక్కానాంసామాన్యప్రతీకారః	౩౯౦
హిక్కాసుసామాన్యోపాయః	౩౯౮
హిక్కారోగాణాంపథ్యాపథ్యం	౩౯౩
హింగ్వష్టకచూర్ణం	౨౨౨
హింగ్వాదిచూర్ణం	౫౪౦
హింగ్వాదిచూర్ణం (యోగశతాత్)	౫౪౦
హింగ్వాదిచూర్ణం (ఆమవాతే)	౬౨౦
హింగ్వాదిచూర్ణం	౨౨౨
హింగ్వాదిఘృతం	౪౯౩
హీనవాతమధ్యపిత్తఅధికకఫసన్నిపాతః	౧౭
హీనవాతఅధికపిత్తమధ్యకఫసన్నిపాతః	౧౮
హ్రీబేరాదిఘృతం	౨౦౬
హుతాశనరసః	౨౪౧
హుతాశనరసః అన్యః	౨౪౦
హృదయపరివృత్తే- క్తేచికిత్సా	౨౭౦
హేమగర్భపోటలీరసః	౩౮౮
హేమగర్భపోటలీరసః (ద్వితీయః)	౩౮౭
హేమగర్భపోటలీరసః అన్యప్రకారః	౩౭౦
హేమగర్భపోటలీరసః అన్యప్రకారః	౩౮౯
హేమాభ్రకసిందూరం	౩౪౦
హేమాద్రిజ్వరాదిరోగోద్దేశః	౧

క్ష

విషయము	పుట
క్షతకాసమాహ	౩౫౧
క్షతకాసచికిత్సా	౩౫౯
క్షతజాతృష్ణా	౪౪౪
క్షతక్షయోద్భవతృష్ణయోశ్చికిత్సా	౪౫౨
క్షతజదాహః	౪౮౭
క్షయకాసః	౩౫౨
క్షయకాసచికిత్సా	౩౬౦
క్షయస్వరభేదః	౪౦౮
క్షయమేదః స్వరభంగయోశ్చికిత్సా	౪౧౦
క్షయజాతృష్ణా	౪౪౪
క్షయేహితాని	౩౦౦
క్షయేఅహితాని	౩౦౦
క్షయేపశుపక్షిగ్రహణప్రచారః	౩౦౧
క్షారతామ్రరసః	౧౭౪
క్షీరఘృతం	౩౫౮
క్షీరామలకఘృతం	౩౫౮
క్షుద్రశ్వాసలక్షణం	౩౯౭
క్షుద్రావలేహః	౪౦౩
క్షుద్రాహిక్కా	౩౭౫
క్షున్నివారణయోగః	౨౧౪

శ్రీరస్తు.

శ్రీధన్వన్తరయేనమః

యోగరత్నాకరము

ఆంధ్ర తాత్పర్యసహితము.

మధ్యమఖణ్డము.

హేమాద్రౌ జ్వరాదిరోగోద్దేశః.

మూ. జ్వరాతిసారా గ్రహణీ హ్యర్శోఽజీర్ణం విషూచికా
సాలసా చ విలమ్బీ చ కృమిరుక్పాణ్డుకామలాః. ౧

హాలీమకం రక్తపిత్తం రాజయక్ష్మా ఉరఃక్షతమ్
కాసో హిక్కా తథా శ్వాసః స్వరభేదస్త్వరోచకః. ౨

ఛర్దిస్తృష్ణా చ మూర్ఛా చ తథా పానాత్యయాదయః
దాహాఖ్యశ్చ తథోన్మాదో హ్యపస్మారోఽనిలామయః. ౩

వాతరక్త మూరుస్తమ్భ ఆమవాతోఽథశూలరుక్
పక్తిశూల ముదావర్త ఆనాహశ్చాథ గుల్మరుక్. ౪

హృద్రోగో మూత్రకృచ్ఛ్రశ్చ మూత్రాఘాతస్తథాశ్మరీ
ప్రమేహో మధుమేహశ్చ పిటికాశ్చ ప్రమేహజాః. ౫

మేదోదోషోదరం శోథో వృద్ధిశ్చ గలగణ్డకః
గణ్డమాలాఽపచీ గ్రన్థిరర్బుదం శ్లీపదం తథా ౬

విద్రధిర్వ్రణశోథశ్చ ద్వౌ వ్రణౌ భగ్ననాడికా
భగన్దరోపదంశౌ చ శూకదోషస్త్వగామయః. ౭

మూ. శీతపిత్తముదర్దశ్చ ఉత్కోఠశ్చామ్లపిత్తకమ్
విసర్పశ్చ సవిస్ఫోటస్తథైవ చ మసూరికాః. ౮

క్షుద్రాస్యకర్ణనాసాక్షిశిరఃస్త్రీబాలకామయాః
విషఞ్చేత్యేవముద్దేశః సఙ్గ్రహే ఽస్మిన్ప్రకీర్తితః. ౯

తా:— జ్వరము, అతిసారము, గ్రహణి, అర్శస్సు, అజీర్ణము, విషూచి, అలసకము, విలంబిక, కృమిరోగము, పాండురోగము, కామల, హలీమకము, రక్తపిత్తము, రాజయక్ష్మ, ఉరఃక్షతము, కాస, హిక్కా, శ్వాస, స్వరభేదము, అరోచకము, ఛర్ది, తృష్ణ, మూర్ఛ, పానాత్యయము, పరమదము, పానాజీర్ణము, పానవిభ్రమము, దాహము, ఉన్మాదము, అపస్మారము, వాతరోగము, వాతరక్తము, ఊరుస్తంభము, ఆమవాతము, శూల, పక్తిశూల, ఉదావర్తము, ఆనాహము గుల్మము, హృద్రోగము, మూత్రకృచ్ఛ్రము, మూత్రాఘాతము, అశ్మరి, ప్రమేహము, మధుమేహము, ప్రమేహపిటికలు, మేదోరోగము ఉదరము, శోథ, వృద్ధి, గలగండము, గండమాల, అపచి, గ్రంధి, అర్బుదము, శ్లీపదము, విద్రధి, వ్రణశోథ, భగ్నవ్రణము, నాడీవ్రణము, స్నాయుకవ్రణము, భగందరము, ఉపదంశము, శూకదోషము, కుష్ఠము, శీతపిత్తము, ఉదర్దము, ఉత్కోఠము, అమ్లపిత్తము, విసర్పము, విస్ఫోటము, మసూరిక, క్షుద్రరోగములు, ముఖరోగములు, కర్ణరోగములు, నాసారోగములు, నేత్రరోగములు, శిరోరోగములు, స్త్రీరోగములు, బాలరోగములు, విషదోషము, అనునీవ్యాధులయొక్క నిదానలక్షణ చికిత్సలు క్రమముగా యీసంగ్రహగ్రంథమునందు జెప్పబడుచున్నవి

క్రమప్రాప్తం ప్రథమం జ్వరలక్షణమ్.

మూ. దక్షాపమాన సంక్రుద్ధరుద్ర నిశ్వాస సమ్భవః
జ్వరోఽష్టధా పృథగ్ద్వన్ద్వ సఙ్ఘాతాగన్తుజఃస్మృతః. ౧౦

తా:—దక్షప్రజాపతిచే నవమానింపబడి క్రుద్ధుడైన ఈశ్వరుని నిశ్వాసరూపమైన వేడి జ్వరమనబడుచున్నది. అది వాత పిత్త కఫదోషములచేతను, దోషద్వయ సంసర్గమువలనను, సన్నిపాతమువలనను, అభిఘాతాద్యాగంతుక కారణములవలనను యెనిమిదివిధములుగ జెప్పబడెను.

జ్వరస్యసమ్ప్రాప్తిః

మూ. మిథ్యాహార విహారాభ్యాం దోషాహ్యామాశయాశ్రయాః
బహిర్నిరస్య కోష్ఠాగ్నిం జ్వరదాస్స్యూరసానుగాః॥ ౧౧

తా:—అహితాహార విహారములవలన వాతాదిదోషములు ఆమాశయమున జేరి జఠరాగ్నిని వెలుపలికి ద్రోసి రసధాతువుతోచేరి జ్వరమును కలిగించుచున్నవి.

పూర్వరూపమాహ.

మూ. శ్రమోఽరతిర్వివర్ణత్వం వైరస్యం నయనప్లవః
ఇచ్ఛాద్వేషౌ ముహుశ్చాపి శీతవాతాతపాదిషు. ౧౨

జృమ్భాఙ్గమర్దో గురుతా రోమహర్షోఽరుచిస్తమః
అప్రహర్షశ్చ శీతఞ్చ భవత్యుత్పత్స్యతి జ్వరే. ౧౩

సామాన్యతో, విశేషాత్తు జృమ్భాత్యర్థం సమీరణాత్
పిత్తాన్నయన యోర్దాహః కఫాన్నాన్నాభి నన్దనమ్. ౧౪

రూపైరన్యతరాభ్యాన్తు సంసృష్టైర్ద్వంద్వజం విదుః
సర్వలిఙ్గ సముచ్ఛ్రాయః సర్వదోష ప్రకోపజే. ౧౫

తా:—బడలిక, అరతి, శరీరవర్ణముమారుట, నాలుకకు రుచితెలియకుండుట, కండ్లనీరుగ్రమ్ముట, చలి గాలి ఎండ మొదలగువానియందు మాటి మాటికి ఇచ్ఛయు ద్వేషమును గలుగుట, ఆవలింతలు, ఒడలునొప్పులు, శరీరము బరువుగనుండుట, గగుర్పాటు, అరుచి, చీకటులు గ్రమ్మినట్లుండుట, సంతోషములేకుండుట, చలి ఈలక్షణములు జ్వరమువచ్చుటకు పూర్వము సామాన్యముగ కలుగుచుండును. దీనినే సామాన్య పూర్వరూపమందురు. వాతజ్వరమునకు ముందువిశేషముగ ఆవలింతలు, పిత్తజ్వరమునకుముందు కండ్లుమంట, కఫజ్వరమునకుముందు అన్నమునందిచ్ఛలేకుండుట సన్నిపాతజ్వరమునకుముందు వాతాదిదోషములందు జెప్పబడినలక్షణములన్నియును, ద్విదోషజ్వరమునకుముందు రెండేసి దోషముల లక్షణములును, కలుగును. ఈలక్షణములనే విశేష పూర్వరూపమందురు.

సామాన్యజ్వరలక్షణమ్.

మూ. స్వేదావరోధస్సన్తాప స్సర్వాఙ్గగ్రహణం తథా
యుగపద్యత్రరోగేతు స జ్వరో వ్యపదిశ్యతే. ౧౬

తా:—చెమట బయటవెడలకుండుట, శరీరమున తాపము, సమస్త అవయవములు బిగిసికొనినటులుండుట యను నీమూడులక్షణములు యేరోగమునందుండునో నయ్యది జ్వరమనబడును.

వాతజ్వర లక్షణమ్.

మూ. వేపథుర్విషమోవేగః కణ్ఠోష్ఠముఖశోషణమ్
నిద్రానాశః క్షవస్తమ్భో గాత్రాణాం రౌక్ష్యమేవచ. ౧౭

మూ. శిరోహృద్గాత్రరుగ్వక్త్రవైరస్యం బద్ధవిట్కతా
శూలాధ్మానే జృమ్భణఞ్చ భవత్యనిలజే జ్వరే. ౧౮

తా:—శరీరము వణకుట, జ్వరవేగము ఒకప్పుడు హెచ్చుగను, ఒకప్పుడు తక్కువగనుండుట, గొంతు, పెదవులు, నోరు, అనునివి ఆరిపోవుట, నిదురపట్టకుండుట, తుమ్ము రాకుండుట, శరీరావయవములు రూక్షముగనుండుట, శిరస్సు, హృదయము వీనియందధికముగను ఇతర శరీరాపయవములయందు సామాన్యముగను నొప్పులు గలిగియుండుట, నోటియందరుచి, మలబంధము, కడుపునొప్పి, కడుపుబ్బరము, ఆవలింతలు ఈలక్షణములు వాతజ్వరమునందు కలుగును.

పిత్తజ్వర లక్షణమ్.

మూ. వేగ స్తీక్ష్ణోఽతిసారశ్చ నిద్రాల్పత్వం తథా వమిః
కణ్ఠోష్ఠముఖనాసానాం పాకః స్వేదశ్చజాయతే. ౧౯

ప్రలాపో వక్త్రకటుతా మూర్ఛా దాహో మద స్తృషా
పీతవిణ్మూత్రనేత్రత్వం పైత్తికే భ్రమఏవచ. ౨౦

తా:—జ్వరవేగము తీవ్రముగనుండుట, అతిసారము, నిదుర స్వల్పముగబట్టుట, వాంతి, గొంతు, పెదవులు, నోరు, ముక్కు వీనియందు పుండగుట, చెమటబట్టుట, ప్రలాపము, నోరు చేదుగనుండుట, మూర్ఛ, తాపము, మత్తు, దప్పి అనునివి కలిగియుండుట, మలము, మూత్రము, నేత్రములు, చర్మము ఇవి పచ్చగనుండుట, భ్రమ అను నీలక్షణములు పిత్తజ్వరమునందు కలుగును.

శ్లేష్మజ్వర లక్షణమ్.

మూ. స్తైమిత్యం స్తిమితోవేగ ఆలస్యమ్మధురాస్యతా
శుక్లమూత్రపురీషత్వక్ స్తమ్భస్తృప్తిరథాపి చ. ౨౧

గౌరవం శీతముత్క్లేదో రోమహర్షోఽతినిద్రతా
స్రోతోరోధో విడల్పత్వం ప్రసేకో బహుమూత్రతా. ౨౨

నాత్యుష్ణగాత్రతా ఛర్దిరగ్నిసాదో ఽవిపాకితా
ప్రతిశ్యాయో ఽరుచిః కాసః కఫజేఽక్ష్ణోశ్చశుక్లతా. ౨౩

య.—శరీరముపై తడిగుడ్డ కప్పినట్లుండుట, జ్వరవేగము మందముగనుండుట. సోమరితనము, నోరు తియ్యగనుండుట, మూత్రము, పురీషము, చర్మము, ఇవి తెల్లగనుండుట, శరీరము స్తంభించుకొనియుండుట, భుజించినట్లు తృప్తిగనుండుట, శరీరము బరువుగనుండుట, చలి, ఉత్క్లేదము (వమనము

వచ్చినటులుండుట) శరీరము గగుర్పొడుచుట, అతినిద్ర, స్రోతస్సులు బంధింపబడుట, మలము అల్పముగ వెడలుట, నోటనీరూరుట, మూత్రము అధికముగ అనేకమారులు వెడలుట, శరీరమునవేడిమి కొలదిగ నుండుట, వాంతి, అగ్నిమాంద్యము, ఆహారము జీర్ణముగాకుండుట, పడిసెము, అరుచి, దగ్గు, కన్నులు తెల్లగనుండుట ఈలక్షణములుగలది శ్లేష్మజ్వరమనబడును.

వాతపిత్త జ్వరలక్షణమ్.

మూ. తృష్ణా మూర్ఛా భ్రమో దాహః స్వప్ననాశశ్శిరోరుజా
కణ్ఠాస్యశోషోవమథూ రోమహర్షో ఽరుచిస్తమః
పర్వభేదశ్చ జృమ్భాచ వాతపిత్తజ్వరాకృతిః. ౧౪

తా:— దప్పి, మూర్ఛ, భ్రమ, తాపము, నిదురలేకుండుట, తలనొప్పి, గొంతు నోరు ఆరిపోవుట, వాంతి, గగుర్పాటు, అరుచి, చీకట్లుగ్రమ్మినట్లుండుట, వ్రేలిగణుపులయందు నొప్పి, ఆవలింతలు ఈలక్షణములుగలది వాతపిత్తజ్వరమనబడును.

వాతశ్లేష్మ జ్వరలక్షణమ్.

మూ. స్తైమిత్యం పర్వణాంభేదో నిద్రా గౌరవమేవ చ
శిరోగ్రహః ప్రతిశ్యాయః కాసః స్వేదాప్రవర్తనమ్
సన్తాపో మధ్యవేగశ్చ వాతశ్లేష్మజ్వరాకృతిః. ౧౫

తా:— శరీరముపై తడిగుడ్డ గప్పినట్లుండుట, వ్రేలిగణుపులయందునొప్పి, అతినిద్ర, శరీరము బరువుగనుండుట, తలలో పట్టుకొనినట్లుండుట, జలుబు, దగ్గు, చెమటపట్టకుండుట, సంతాపము, జ్వర వేగము మధ్యమముగనుండుట ఈలక్షణములుగలది వాతకఫజ్వరమనబడును.

పిత్తశ్లేష్మ జ్వరలక్షణమ్.

మూ. లిప్తతిక్తాస్యతా తన్ద్రా మోహః కాసోఽరుచిస్తృషా
ముహుర్దాహో ముహుశ్శీతం పిత్తశ్లేష్మజ్వరాకృతిః. ౧౬

తా.— నోరుజిగురుగను చేదుగను ఉండుట, కునికిపాటు, మోహము, దగ్గు, అరుచి, దప్పి, ఒకప్పుడుతాపము ఒకప్పుడుచలియు గలుగుట, ఈలక్షణములుగలది పిత్తశ్లేష్మ జ్వరమనబడును.

సన్నిపాత జ్వరలక్షణమ్.

మూ. వైరోధికైరన్నపానై రజీర్ణాభ్యసనేనచ
వ్యామిశ్ర సేవనాచ్చాపి సన్నిపాతః ప్రకుప్యతి. ౧౭

మూ. క్షణే దాహః క్షణే శీతమస్థి సన్ధిశిరోరుజా
సాస్రావే కలుషే రక్తే నిర్భుగ్నే చాపి లోచనే. ౨౮

సస్వనౌ సరుజౌ కర్ణౌ కణ్ఠశ్శూకై రివావృతః
తన్ద్రా మోహః ప్రలాపశ్చ కాసః శ్వాసోఽరుచిర్భ్రమః. ౨౯

తద్వచ్ఛీతం మహానిద్రా దివా జాగరణం నిశి
సదా వా నైవ వా నిద్రా మహాస్వేదోఽతినైవ వా. ౩౦

గీతనర్తన హాస్యాదివికృతేహాప్రవర్తనమ్
పరిదగ్ధా ఖరస్పర్శా జిహ్వా స్రస్తాంగతా పరమ్. ౩౧

ష్ఠీవనం రక్తపిత్తస్య కఫేనోన్మిశ్రితస్య చ
శిరసో లోఠనం తృష్ణా నిద్రానాశో హృదివ్యథా. ౩౨

స్వేదమూత్ర పురీషాణాం చిరాద్దర్శనమల్పశః
కృశత్వం నాతిగాత్రాణాం ప్రతతం కణ్ఠకూజనమ్. ౩౩

కోఠానాం శ్యావరక్తానాం మణ్డలానాఞ్చ దర్శనమ్
మూకత్వం స్రోతసాం పాకో గురుత్వముదరస్య చ
చిరాత్పాకశ్చ దోషాణాం సన్నిపాత జ్వరాకృతిః. ౩౪

తా:—పరస్పర విరుద్ధములైన అన్నపానములను సేవించుట, అజీర్ణకరములగు పదార్థములను వివిధవస్తువులనొకటిగజేర్చిన మిశ్రపదార్థములను సేవించుట అనువీనివలన దోషత్రయము ప్రకోపించి సన్నిపాతజ్వరమును కలిగించును.

కొంచెముసేపు తాపము, కొంచెముసేపు చలి, ఎముకలు, కీళ్ళు, శిరస్సు వీనియందునొప్పి, కండ్లనుండి నీరుగారుట, కండ్లు కలకబారుట, యెఱ్ఱగనుండుట, కన్నులు లోపలికి పోయినట్లుండుట, చెవులయందు ధ్వని నొప్పియును గలుగుట, గొంతులో ముళ్ళుగ్రుచ్చుకొనినట్లుండుట, కునికిపాటు, మోహము, అసంబద్ధముగ మాటలాడుట, కాస, శ్వాస, అరుచి, భ్రమ, చలి, పగలు అధికముగ నిదురవచ్చుట, రాత్రులయందు నిదురపట్టకుండుట, అహోరాత్రముల యందెల్లప్పుడును నిదురించుట, లేక నిదురపట్టకుండుట, చెమట అధికముగబట్టుట లేక బొత్తుగా చెమటబట్టకుండుట, పాడుట, ఆడుట, నవ్వుట మొదలగు వికృత చేష్టలను చేయగోరుట, నాలుక కాలినటుల నల్లగను గరుకుగను నుండుట, శరీరావయవములు జారినటులుండుట, కఫయుక్తమైన రక్తమును ఉమియుట, తలను యిటునటువిసరుట, దప్పి, నిదురపట్టకుండుట, హృదయమునందు వేదన, చెమట, మూత్రము, పురీషము ఇవి ఆలస్యముగను స్వల్పముగను వెడలుట, శరీరావయవములు ఎక్కువగ కృశించకుండుట, నిరంతరము కంఠమునందు ధ్వనిగలిగియుం

డుట, ఎఱుపు నలుపు రంగులుగల దద్దులు మచ్చలు శరీరముననేర్పడుట, మూగవానివలె మాట్లాడజాలకుండుట, పేగులు మొదలగు స్రోతస్సులయందు పుండుయేర్పడుట, పొట్ట బరువుగనుండుట, దోషములు చిరకాలమునకు పక్వములగుట, ఈలక్షణములు గలది సన్నిపాతజ్వరమనబడును.

గ్రన్థాన్తరాత్సన్నిపాతభేదాః.

మూ. అమ్లస్నిగ్ధోష్ణతీక్ష్ణైః కటుమధుర సురాతాపసేవాకషాయైః
కామక్రోధాతిరూక్షైర్గురుతర పిశితాహార సౌహిత్య శీతైః
శోకవ్యాయామచిన్తాగ్రహగణ వనితాత్యన్త సఙ్గప్రసఙ్గైః
ప్రాయః కుర్వన్తి పుంసాం మధుసమయ శరద్వర్షణే సన్నిపాతాః. ౩౫

తా:—పులుసు, స్నిగ్ధపదార్థములు, ఉష్ణపదార్థములు, తీక్ష్ణగుణముగలపదార్థములు, కారము తీపుగల పదార్థములు, సారాయము, వీనిని యెక్కువ సేవించుట, నిప్పుసెగనుండుట, ఎండయందు విశేషముగ సంచరించుట, వగరుగల పదార్థములను యెక్కువగ సేవించుట, కామము, క్రోధము గలిగియుండుట, గురుత్వగుణముగల మాంసాహారములను అతితృప్తిగ భుజించుట, చల్లనివస్తువులను ఎక్కువగ సేవించుట, శోకము, అధికముగ దేహపరిశ్రమముచేయుట, చింత, గ్రహదోషము, అధికముగ స్త్రీసంభోగముచేయుట, ఈకారణములవలనను, వసంతఋతువునందును, శరదృతువునందును, వర్షఋతువునందును ప్రాయికముగ మానవులకు సన్నిపాతవ్యాధులు కలుగుచుండును.

తేషాం తన్త్రాన్తరేనామాని.

మూ. సన్ధికశ్చాన్తకశ్చైవ రుగ్దాహశ్చిత్తవిభ్రమః
శీతాఙ్గస్తాన్ద్రికః కణ్ఠకుబ్జశ్చ కర్ణక. ౩౬

విఖ్యాతో భుగ్ననేత్రశ్చ రక్తష్ఠీవీ ప్రలాపకః
జిహ్వాకశ్చేత్యభిన్యాస స్సన్నిపాతాస్త్రయోదశ. ౩౭

తా:—సంధికము, అంతకము, రుగ్దాహము, చిత్తవిభ్రమము, శీతాంగము, తంద్రికము, కంఠకుబ్జము, కర్ణకము, భుగ్ననేత్రము, రక్తష్ఠీవి, ప్రలాపకము, జిహ్వాకము, అభిన్యాసము, అని సన్నిపాతజ్వరములు పదమూడు విధములుగ నుండును.

తేషాందినమర్యాదామాహ.

మూ. సన్ధికే వాసరాస్సప్త చాన్తకే దశవాసరాః
రుగ్దాహే వింశతిర్జ్ఞేయా వహ్న్యష్టౌ చిత్తవిభ్రమే. ౩౮

మూ. పక్షమేకన్తు శీతాఙ్గే తన్ద్రికే పఞ్చవింశతిః
విజ్ఞేయా వాసరాశ్చైవ కణ్ఠకుబ్జే త్రయోదశ. ౩౯

కర్ణకే చ త్రయోమాసా భగ్ననేత్రే దినాష్టకమ్
రక్తష్ఠీవిని దిగ్ఘస్రాః ప్రలాపే స్యుశ్చతుర్దశ. ౪౦

జిహ్వకే షోడశాహాని పక్షోఽభిన్యాసలక్షణే
పరమాయురిదం ప్రోక్తం మ్రియతే తత్క్షణాదపి. ౪౧

తా:—సంధిక సన్నిపాతమునందు ఏడుదినములు, అంతక సన్నిపాతమునందు పదిదినములు, రుగ్దాహమునందు ఇరువది దినములు, చిత్తవిభ్రమమునందు ఇరువదినాలుగు దినములు, శీతాంగమునందు పదునైదుదినములు, తంద్రికమునందు ఇరువదియైదు దినములు, కంఠకుబ్జమునందు పదమూడు దినములు, కర్ణక సన్నిపాతమునందు మూడునెలలు, భగ్ననేత్రమునందు ఎనిమిది దినములు, రక్తష్ఠీవిసన్నిపాతమునందు పదిదినములు, ప్రలాపక సన్నిపాతమునందు పదునాలుగుదినములు, జిహ్వకమునందు పదునారు దినములు, అభిన్యాసమునందు పదునైదుదినములు. ఈవిధముగ వృద్ధవైద్యులు ఆయాసన్నిపాత జ్వరములకు కాలనిర్ణయమును నిరూపించిరి. ఒకప్పుడు జ్వరము ఉపద్రవ సహితమైనచో నెంటనే మరణము సంభవించినను సంభవించవచ్చును.

సాధ్యాసాధ్యానాహ.

మూ. సన్ధికస్తాన్ద్రికశ్చైవ కర్ణకః కణ్ఠకుబ్జకః
జిహ్వకశ్చిత్త విభ్రంశః షట్ సాధ్యాః సప్త మారకాః. ౪౨

తా:—సంధికము, తాంద్రికము, కర్ణకము, కంఠకుబ్జకము, జిహ్వకము, చిత్తవిభ్రమము ఈయారుసన్నిపాతములు సాధ్యములు. మిగిలినయేడు సన్నిపాతములును అసాధ్యములు.

తేషాంపృథగ్లక్షణాన్యాహ.

సన్ధిక సన్నిపాతః.

మూ. పూర్వరూపకృత శూల సమ్భవం శోఫవాత బహువేదనాన్వితమ్
శ్లేష్మతాపబలహాని జాగరం సన్నిపాతమితి సన్ధికం వదేత్. ౪౩

తా:—జ్వరము జనించుటకు పూర్వము కడుపునొప్పికలుగుట, శోఫ, వాతమువలన నధికముగ వేదనకలుగుట, కఫము మిక్కిలి ప్రకోపము నొందుట, తాపము, దౌర్బల్యము, నిద్రబట్టకుండుట, అను నీలక్షణములుగలది సంధికసన్నిపాతజ్వరమని యెరుంగవలయును.

అన్తక సన్నిపాతః.

మూ. దాహం కరోతి పరితాపనమాతనోతి
మోహం దదాతి విదధాతి శిరఃప్రకమ్పమ్
హిక్కాం తనోతి కసనఞ్చ సమాజుహోతి
జానీహి తం విబుధవర్జితమన్తకాఖ్యమ్. ౪౪

'ఇత్యన్తకస్యాసాధ్యత్వాదౌషధం నాస్తి'

తా:—దాహము, సంతాపము, మోహము, తలవణకుట, ఎక్కిళ్ళు, విశేషముగ దగ్గు, ఈలక్షణములుగలది అంతకసన్నిపాత జ్వరమనియు తెలిసినవైద్యులు దీనిని చికిత్సించక వదలిపెట్టవలయుననియు యెరుంగునది.

రుగ్దాహ సన్నిపాతః.

మూ. ప్రలాపపరితాపన ప్రబలమోహమాన్ద్యశ్రమః
పరిభ్రమణ వేదనావ్యథితకణ్ఠమన్యాహనుః
నిరన్తరతృషాకరః శ్వసనకాసహిక్కాకులః
స కష్టతరసాధనో భవతి హన్తి రుగ్దాహకః. ౪౫

తా:—మిక్కిలి యసంబద్ధముగ మాటలాడుట, సంతాపము, ఇంద్రియజ్ఞానము నశించుట, మైకము, బడలిక, బాధచే ఇటునటుపొరలాడుట, కంఠము, పెడతల నరము, దౌడలు వీనియందు మిక్కుటమైన బాధ, నిలుపులేనిదప్పి, శ్వాస, దగ్గు, ఎక్కిళ్ళు ఈలక్షణములుగలది రుగ్దాహసన్నిపాతము. ఇది అసాధ్యమనిగాని లేక కష్టసాధ్యమనిగాని తెలియవలయును.

చిత్తవిభ్రమ సన్నిపాతః.

మూ. యది కథమపి పుంసాం జాయతే కాయపీడా
భ్రమమద పరితాపో మోహవైకల్యభావః
వికలనయనహాసో గీతనృత్యప్రలాపోఽ
భిదధతి తమసాధ్యం కేఽపి చిత్తభ్రమాఖ్యమ్ ౪౬

తా:—శరీరమునందు నొప్పి, భ్రమ, మత్తు, సంతాపము, అజ్ఞానము, అంగవైకల్యము, విశేషముగ కన్నులు అస్వాభావికముగనుండుట, అస్వాభావికముగ నవ్వుట, పాడుట, ఆడుట, అసంబద్ధముగ మాటలాడుట, ఈలక్షణములుగలది చిత్తవిభ్రమసన్నిపాతము. వృద్ధవైద్యులు కొందఱు దీనిని సాధ్యమనియు మఱికొందఱు అసాధ్యమనియు వచించుచున్నారు.

శీతాఙ్గ సన్నిపాతః.

మూ. హిమసదృశశరీరో వేపథుశ్శ్వాసహిక్కా-
శిథిలితసకలాఙ్గో భిన్ననాదోగ్రతాపః
క్లమథుదవథుకాస చ్ఛర్ద్యతీసారయుక్తః
త్వరితమరణహేతుః శీతగాత్రః ప్రభావాత్. ౪౭

తా:—శరీరముమంచువలె చల్లగనుండుట, వణకు, శ్వాస, ఎక్కిళ్ళు, శరీరావయవములు సడలినట్లుండుట, స్వరమునందు దీనత్వము, మిక్కిలితాపము, క్లమము, కండ్లు, నాసారంధ్రములు చెవులు మొదలగు స్రోతస్సులనుండి పొగవెడలినట్లుండుట, దగ్గు, వాంతి, అతిసారము ఈలక్షణములుగలది శీతాంగ సన్నిపాతము. ఇయ్యది వ్యాధిప్రభావమువలన వెంటనే మరణమును కలిగించును. కాబట్టి అసాధ్యము.

తాన్ద్రిక సన్నిపాతః.

మూ. ప్రభూతా తన్ద్రార్తిర్జ్వరకఫపిపాసాకులతరో
భవేచ్ఛ్యామా జిహ్వా పృథులకఠినా కణ్టకవృతా
అతీసారశ్శ్వాసక్లమథుపరితాప శ్రుతిరుజో
భృశం కణ్ఠే జాడ్యం శయనమనిశం తాన్ద్రికగదే. ౪౮

తా:—మిక్కిలికునికిపాటు, శరీరమునబాధ, జ్వరము అధికముగనుండుట, కఫముమిక్కిలిగనుండుట, దప్పి వ్యాకులము, నాలుక నల్లగను కఠినముగను ముల్లుబారినదిగను ఉండుట, అతిసారము, శ్వాస, క్లమము, తాపము, చెవులయందునొప్పి, కంఠమునందు జడత్వము, అతినిద్ర ఈలక్ష్ణములుగలది తాంద్రికసన్నిపాతము.

కణ్ఠకుబ్జ సన్నిపాతః.

మూ. శిరోర్తికణ్ఠగ్రహదాహమోహః కమ్పజ్వరా రక్తసమీరణార్తిః
హనుగ్రహస్తాప విలాపమూర్ఛాః స్యాత్కణ్ఠకుబ్జః ఖలు కష్టసాధ్యః ౪౯

తా:—తలనొప్పి, గొంతులో పట్టుకొనినట్లుండుట, తాపము, మోహము, వణకు, మిక్కిలి జ్వరము, రక్తవాతముల ప్రకోపమువలన అధికముగ బాధగలుగుట, దౌడలుపట్టుకొనిపోవుట, శరీరమునందు మంట, అసంబద్ధముగ మాటలాడుట, మూర్ఛ యీలక్షణములుగల జ్వరమును కంఠకుబ్జసన్నిపాతమని వచించెదరు. ఇయ్యది కష్టసాధ్యము.

కర్ణక సన్నిపాతః

మూ. ప్రలాపశ్రుతిహాస కణ్ఠగ్రహాఙ్గ వ్యథాశ్వాస కాసప్రసేక ప్రభావమ్
జ్వరం తాపకర్ణాన్త యోర్గల్లపీడా బుధాః కర్ణకం కష్టసాధ్యంవదన్తి. ౫౦

తా:—అసంబద్ధముగ మాటలాడుట, చెవుడు, గొంతుపట్టుకొనుట, శరీరమున వేదన, శ్వాస, కాస, నోటనీరూరుట, జ్వరవేగమధికముగ నుండుట, తాపము, చెవికొనలయందును చెక్కిళ్ళయందును బాధ, ఈలక్షణములు కలది కర్ణకసన్నిపాతజ్వరమనబడును. ఇది కష్టసాధ్యమని బుధులు వచించెదరు.

మూ. సన్నిపాత జ్వరస్యాన్తే కర్ణమూలే సుదారుణః
శోథస్సఞ్జాయతే తేన కశ్చిదేవ ప్రముచ్యతే. ౫౧

తా:—సన్నిపాత జ్వరాంతమున కర్ణమూలమునందు వాపుజనించినయెడల దానినుండి ఒకానొకడే జీవించును. జీవించుట అరుదని భావము.

మతాన్తరే.

మూ. జర్వస్యపూర్వం జ్వరమధ్యతో వా జ్వరాన్తతో వా శ్రుతిమూలశోథః
* సుఖేన సాధ్యః ఖలు కష్టసాధ్యః క్రమాదసాధ్యో మునిభిఃప్రదిష్టః. ౫౨

తా:—పైన చెప్పబడిన కర్ణమూలమునందలి వాపు సన్నిపాతజ్వరమునకు ముందు జనించెనేని సుసాధ్యమనియు, జ్వరమధ్యమున జనించెనేని కష్టసాధ్యమనియు, జ్వరాంతమున జనించెనేని అసాధ్యమనియు మఱికొందఱు మునులు వచించిరి.

భుగ్న నేత్ర సన్నిపాతః

మూ. జ్వరబలాపచయః స్మృతిశూన్యతా శ్వసనభుగ్న విలోచన మోహితః
ప్రలపన భ్రమకమ్పన శోఫవాం స్త్యజతిజీవితమాశు స భుగ్నదృక్. ౫౩

తా:—జ్వరవేగ మధికముగనుండుట, బలక్షయము, జ్ఞాపకశక్తినశించుట, శ్వాస, కన్నులు లోపలికి పోయినటులుండుట, మోహము, ప్రలాపము, భ్రమ, వణకు, వాపు ఈలక్షణములుగలది భుగ్ననేత్రసన్నిపాతము. ఈసన్నిపాతముచే పీడింపబడిన మనుష్యుడు శీఘ్రముగ మృతినొందును.

---

* పా. స్సుఖేన సాధ్యో మునిభిఃప్రదిష్టః
క్రమాద సాధ్యః ఖలు కష్టసాధ్య

రక్తష్ఠీవీ సన్నిపాతః

మూ. రక్తష్ఠీవీ జ్వరవమితృషామోహశూలాతిసారా
హిక్కాధ్మానభ్రమణదవథుశ్వాససంజ్ఞాప్రణాశాః
శ్యామారక్తాధికతరరసనా మణ్డలోత్థానరూపా
రక్తష్ఠీవీ నిగదిత ఇహ ప్రాణహన్తా ప్రసిద్ధః. ౫౪

తా:— రక్తమును ఉమియుట, జ్వరము, అధికమగనుండుట, వాంతి, దప్పి, మోహము, కడుపునొప్పి, అతిసారము, ఎక్కిళ్లు, కడుపుబ్బరము, భ్రమ, నాసారంధ్రములు మొదలగుస్రోతస్సుల నుండి ఆవిరివెడలినట్లుండుట, శ్వాస, ప్రజ్ఞనశించుట, నాలుక నల్లగను మిక్కిలి ఎఱ్ఱగను ఉండుట, శరీరమున మచ్చలుకలుగుట ఇట్టి లక్షణములుగలది రక్తష్ఠీవిసన్నిపాత మనబడును. ఇయ్యది ప్రాణములను హరించును.

ప్రలాపసన్నిపాతః

మూ. కమ్పప్రలాపపరితాపనశీర్షపీడా
ప్రౌఢప్రభావపవమానపరోఽన్యచిన్తా
ప్రజ్ఞాప్రణాశవికలః ప్రచురప్రవాదః
క్షిప్రం ప్రయాతి పితృపాలపదం ప్రలాపీ. ౫౫

తా:— వణకుట, ప్రలాపము, సంతాపము, శిరశ్శూల, వాతము మిక్కిలి ప్రకోపించుట, ఇతరచింతచే నేమియు తోచకుండుట, ప్రజ్ఞనశించుట, మనస్సు వికలముగనుండుట, అధికముగ మాటలాడుట, ఇట్టి లక్షణములుగలది ప్రలాపసన్నిపాతమనబడును. ఇయ్యది రోగిని వెంటనే యమమందిరమునకు చేర్చును.

జిహ్వాకసన్నిపాతః

మూ. శ్వసనకాసపరితాపవిహ్వలః కఠినకణ్టకవృతాతిజిహ్వాకః
బధిరమూకబలహానిలక్షణో భవతి కష్టతరసాధ్య జిహ్వాకః. ౫౬

తా:— శ్వాస, కాస, సంతాపము, నాలుక కఠినముగను, ముల్లుబారినదిగను నుండుట, చెవుడు, మూగతనము, దౌర్బల్యము ఈలక్షణములుగల సన్నిపాతము జిహ్వాకమనబడును. ఇయ్యది కష్టసాధ్యము.

అభిన్యాససన్నిపాతః

మూ. దోషత్రయస్నిగ్ధముఖత్వనిద్రా వైకల్యనిశ్చేతనకష్టవాగ్మి
బలప్రణాశః శ్వసనాదినిగ్రహోఽభిన్యాసయుక్తో ననుమృత్యుకల్పః. ౫౭
ఇతి త్రయోదశ సన్నిపాతాః.

తా :— వాతాదిదోషములు మూడును అధికముగ ప్రకోపించుట, ముఖము జిడ్డుగనుండుట, అతినిద్ర, శరీరవైకల్యము, ప్రజ్ఞనశించుట, అతికష్టముతో మెల్లగ మాటలాడుట, బలమునశించుట, ఉచ్ఛ్వాసనిశ్వాసములడ్డగింపబడుట, ఇట్టి లక్షణములుగలది అభిన్యాససన్నిపాతము. ఇయ్యది మృత్యుతుల్యమైనది. ఇటుల పదమూడు సన్నిపాతములు వివరింపబడినవి.

అథ వాతోల్బణాదిసన్నిపాతలక్షణాని.

వాతోల్బణసన్నిపాతః.

మూ. శ్వాసః కాసో భ్రమో మూర్ఛా ప్రలాపో మోహా వేపథూ :
పార్శ్వయోర్వేదనా జృమ్భా కషాయత్వం ముఖస్య చ. ౫౮

వాతోల్బణస్యలిఙ్గాని సన్నిపాతస్యలక్షయేత్
ఏష విస్ఫారకో నామ్నా సన్నిపాతస్సుదారుణః. ౫౯

తా :— శ్వాస, కాస, భ్రమ, మూర్ఛ, అసంబద్ధముగ మాటలాడుట, మోహము, వణకుట, ప్రక్కలయందు నొప్పి, ఆవలింతలు, నోరువగరుగనుండుట, ఈలక్షణములుగలది వాతోల్బణసన్నిపాతమనబడును. దీనికివిస్ఫారకము విస్ఫోరకము అను నామాంతరములు గలవు.

పిత్తోల్బణసన్నిపాతః

మూ. అతిసారో భ్రమో మూర్ఛా ముఖపాకస్తథైవ చ
గాత్రే చ బిన్దవో రక్తా దాహోఽతీవ ప్రజాయతే. ౬౦

పిత్తోల్బణస్య లిఙ్గాని సన్నిపాతస్య లక్షయేత్
భిషగ్భిస్సన్నిపాతోఽయమాశుకారీ ప్రకీర్తితః ౬౧

తా :— పిత్తోల్బణసన్నిపాతమునందు అతిసారము, భ్రమ, మూర్ఛ, నోరుపుండగుట, శరీరమ్మునందు యెఱ్ఱని మచ్చలు యేర్పడుట, మిక్కిలితాపము యీలక్షణములు కలుగును. దీనిని ఆశుకారియను సన్నిపాతమనియు వైద్యులు వచించెదరు.

కఫోల్బణసన్నిపాతః

మూ. జడతా గద్గదా వాణీ రాత్రౌ నిద్రా భవత్యపి
ప్రస్తబ్ధే నయనే చైవ ముఖమాధుర్యమేవ చ. ౬౨

మూ. కఫోల్బణస్య విజ్ఞాని సన్నిపాతస్య లక్షయేత్
మునిభిస్సన్నిపాతోఽయము క్తః కమ్పనసంజ్ఞకః. ౬౩

తా:— శరీరమున జడత్వము, డగ్గుత్తికగ మాటలాడుట, రాత్రియందు నిదురించుచున్నను నేత్రములు రెప్పవాల్చక స్తబ్ధముగనుండుట, నోరు తీపుగనుండుట ఈలక్షణములు కఫోల్బణసన్నిపాతమునందు కలుగును. దీనిని కంపనసన్నిపాతమని మునులు వచించిరి.

వాతపిత్తోల్బణసన్నిపాతః

మూ. వాతపిత్తాధికో యస్తు సన్నిపాతః ప్రకుప్యతి
తస్య జ్వరో మదస్తృష్ణా ముఖశోషః ప్రమీలకః. ౬౪

ఆధ్మానారుచితన్ద్రాశ్చ కాసశ్వాసభ్రమశ్రమాః
మునిభిర్బభ్రునామాఽయం సన్నిపాత ఉదాహృతః. ౬౫

తా:— వాతపిత్తోల్బణసన్నిపాతమునందు జ్వరము, మత్తు, దప్పి, నోరుయెండిపోవుట, రెప్పలార్చుట, కడుపుబ్బరము, అరుచి, కునికిపాటు, కాస, శ్వాస, భ్రమము, బడలిక అనునీలక్షణములు కలిగియుండును. దీనినే మునులు బభ్రుసన్నిపాతమని వచించిరి.

వాతకఫోల్బణసన్నిపాతః

మూ. వాతశ్లేష్మాధికో యస్య సన్నిపాతః ప్రకుప్యతి
తస్య శీతజ్వరో మూర్ఛా క్షుత్తృష్ణా పార్శ్వనిగ్రహః. ౬౬

శూలమస్విద్యమానస్య తన్ద్రా శ్వాసశ్చ జాయతే
అసాధ్యస్సన్నిపాతోఽయం శీఘ్రకారీతి కథ్యతే. ౬౭
న హి జీవత్యహోరాత్రమేతేనావిష్టవిగ్రహః.

తా:— వాతకఫోల్బణసన్నిపాతమునందు చలిజ్వరము, మూర్ఛ, ఆకలి, దప్పి, ప్రక్కలు పట్టుకొనినటులుండుట, స్వేదనము చేయనియెడల శూలజనించుట, కునికిపాటు, శ్వాస ఇవి వృద్ధియగుట అనునీలక్షణములు కలుగును. దీనిని శీఘ్రకారిసన్నిపాతమందురు. ఈసన్నిపాతగ్రస్తుడు యెనిమిదియామములలో మృతిజెందును.

పిత్తకఫోల్బణసన్నిపాతః

మూ. పిత్తశ్లేష్మాధికో యస్య సన్నిపాతః ప్రకుప్యతి
అన్తర్దాహో బహిశ్శీతం తస్య తృష్ణాప్రవర్ధతే. ౬౮

తుద్యతే దక్షిణం పార్శ్వం ఉరః శీర్షగలగ్రహః
ష్ఠీవతి శ్లేష్మపిత్తఞ్చ కృచ్ఛ్రాత్కోఠశ్చ జాయతే. ౧౯

విడ్భేదశ్వాసహిక్కాశ్చ వర్ధన్తే సప్రమీలకాః
ఋషిభిర్భల్లునామాయం సన్నిపాత ఉదాహృతః. ౨౦

తా ;— పిత్తకఫోల్బణసన్నిపాతమునందు అంతర్దాహము బహిశ్శీతము, అధికముగ దప్పికలుగుట, కుడిప్రక్కన పొడిచినటులబాధ, రొమ్ము, తల, కంఠము వీనియందు పట్టుకొనినటులుండుట, కఫపిత్తములను కష్టముగ నుమియుట, దద్దులు లేచుట, మలము పలచగ కొంచెముకొంచెముగ వెడలుట, శ్వాస, యెక్కిళ్లు, రెప్పలార్చుట, అను లక్షణములు కలిగియుండును. దీనినే ఋషులు భల్లుసన్నిపాత మనిరి.

వాతపిత్త కఫోల్బణసన్నిపాతః

మూ. సర్వదోషోల్బణో యస్య సన్నిపాతః ప్రకుప్యతి
త్రయాణా మపి దోషాణాం తస్య రూపాణి లక్షయేత్. ౨౧

వ్యాధిభ్యో దారుణశ్చైవ వజ్రశస్త్రాగ్ని సన్నిభః
కేవలోచ్ఛ్వాస పరమః స్తబ్ధాఙ్గః స్తబ్ధలోచనః. ౨౨

త్రిరాత్రాత్పరమేతస్య జన్తోర్హరతి జీవితమ్
తదవస్థన్తు తం దృష్ట్వా మూఢోవ్యాహరతే జనః. ౨౩

ధర్షితో రాక్షసైర్నూన మవేలాయాం చరన్తి యే
అథవాబ్రువతే కేచిద్యక్షిణ్యా బ్రహ్మరాక్షసైః. ౨౪

పిశాచైర్గుహ్యకైశ్చైవ తథాన్యైర్మస్తకే హతమ్
కులదేవార్చనాహీనం ధర్షితం కులదైవతైః. ౨౫

నక్షత్రపీడామపరే గరకర్మేతి చాపరే
సన్నిపాతమిమం ప్రాహుర్భిషజః కూటపాకలమ్. (పాలకమ్) ౨౬

తా:—త్రిదోషోల్బణ సన్నిపాతమునందు మూడుదోషములయొక్క ఉల్బణమునందగపడు లక్షణములన్నియు కన్పట్టుచుండును. ఇయ్యది అన్నివ్యాధులకంటె భయంకరమైనదిగను, పిడుగు, శస్త్రము, అగ్ని వీనితో సమానమైనదిగను ఉండును. ఈసన్నిపాత పీడితుడగురోగి అధికశ్వాసము, శరీరావయములు మెద్దుబారుట, నేత్రములు రెప్పపాటు లేనివిగనుండుట అను నీలక్షణములు గలిగి మూడురాత్రులలో మరణించును. మూఢజనులు యీరోగిని చూచి రక్షోగ్రహములు, యక్షగ్రహములు

బ్రహ్మరాక్షసులు, పిశాచములు మొదలగునవి నెత్తికొట్టినవనియు, కులదేవతల నారాధించనికారణముచే వారికి కోపముకలిగి శపించిరనియు, మఱికొందరు నక్షత్రపీడయనియు, మఱికొందరు పెట్టుమందును పెట్టిరనియు తలంచెదరు. వైద్యులుమాత్రము దీనిని కూటపాకల(పాలక)మను సన్నిపాతమని వచించెదరు.

అధికవాతమధ్యపిత్తహీనకఫసన్నిపాతః

మూ. ప్రవృద్ధమధ్య హీనైస్తు వాతపిత్తకఫైశ్చయః
తేన రోగాస్తఏవోక్తా యథాదోషబలాశ్రయాః. ౭౭

ప్రలాపాయాససంమోహా కమ్పమూర్ఛారతి భ్రమాః
ఏకపక్షాభిఘాతశ్చ తత్రాప్యేతే విశేషతః
ఏష సంమోహకో నామ్నా సన్నిపాతస్సుదారుణః. ౭౮

తా:—వాతము అధికముగను పిత్తము మధ్యమముగను కఫము హీనముగను నుండు సన్నిపాతమునందు ఆయాదోషబలముల ననుసరించి ప్రలాపము, శ్రమము, మోహము, వణకు, మూర్ఛ, దేనియందును ఆసక్తిలేకుండుట, భ్రమ, పక్షవాతము ఈలక్షణములు కలుగును. ఇయ్యది భయంకరమైన సంమోహక సన్నిపాతమని వైద్యులు వచించెదరు.

మధ్యవాత అధికపిత్త హీనకఫసన్నిపాతః

మూ. మధ్యప్రవృద్ధహీనైస్తు వాతపిత్తకఫైశ్చయః
తేన రోగాస్త ఏవోక్తా యథాదోష బలాశ్రయాః. ౭౯

మోహప్రలాప మూర్ఛాః స్యుర్మన్యాస్తమ్భశ్శిరోగ్రహః
కాసశ్శ్వాసో భ్రమస్తన్ద్రా సంజ్ఞానాశోహృదివ్యథా. ౮౦

ఖేభ్యో రక్తం విసరతి సంరక్త స్తబ్ధనేత్రతా
తత్రాప్యేతే విశేషాస్స్యుర్మృత్యు రర్వాక్త్రివాసరాత్
భిషగ్భిస్సన్నిపాతోఽయం కథితఃపాకలాభిధః. ౮౧

తా:—వాతము మధ్యమముగను పిత్తముఅధికముగను, కఫము హీనముగను నుండు సన్నిపాతమునందు ఆయాదోషలక్షణములు కలుగుటయేగాక మోహము, ప్రలాపము. మూర్ఛ, మన్యాస్తంభము, శిరోగ్రహము, కాస, శ్వాస, భ్రమ, కునికిపాటు, స్మృతితప్పుట, హృదయమునందు బాధ, నాసాదీంద్రియ ద్వారములగుండ రక్తము స్రవించుట, శరీరమంతయు కందినట్లు నెఱ్ఱగనుండుట, నేత్రములు నిశ్చలముగనుండుట, అను నీవిశేషలక్షణములుకూడ కలుగును. ఈసన్నిపాతరోగి మూడుదినములలో మృతినొందును. దీనిని పాకల సన్నిపాతమనియెదరు.

హీనవాత - అధికపిత్త - మధ్యకఫసన్నిపాతః.

మూ. హీన ప్రవృద్ధ మధ్యైస్తు వాత పిత్త కఫైశ్చయః
తేన రోగా స్తఏవోక్తా యథా దోష బలాశ్రయాః. ౮౨

హృదయం దహ్యతే చాస్య యకృత్ప్లీహా న్త్రపుప్ఫుసాః
పచ న్త్యత్యర్థమూర్ధ్వాధః పూయశోణితనిర్గమః. ౮౩

శీర్ణా దన్తాశ్చ మృత్యుశ్చ తత్రాప్యేతద్విశేషతః.
భిషగ్భిస్సన్నిపాతోఽయం యామ్యో నామ్నా ప్రకీర్తితః ౮౪

తా:—వాతము హీనముగను ఫిత్తము అధికముగను కఫము మధ్యమముగను నుండు సన్నిపాతము నందు వైవిధముగనే ఆయాదోషలక్షణములుకలుగుటయెగాక హృదయమునందు తాపము, యకృత్ ప్లీహ ముపుప్ఫుసము వీనియందు మిక్కిలి పుండగుట, ఊర్ధ్వాధోమార్గములనుండి రక్తము చీము వెడలుట, దంతము లూడుట అను నీవిశేషలక్షణములు కలిగి రోగిని చంపును. దీనిని వైద్యులు యామ్యసన్నిపాతమనియు సంగ్రామసన్నిపాతమనియు వచించెదరు.

అధికవాత - హీనపిత్త - మధ్యకఫ సన్నిపాతః.

మూ. ప్రవృద్ధహీనమధ్యైస్తు వాతపిత్తకఫైశ్చ యః
తేన రోగాస్తఏవోక్తా యథాదోషబలాశ్రయాః. ౮౫

ప్రలాపాయాససంమోహకమ్పమూర్ఛారతిభ్రమాః.
మన్యాస్తమ్భేన మృత్యుః స్యాత్తత్రాప్యేతద్విశేషతః
భిషగ్భిస్సన్నిపాతోఽయం క్రకచస్సమ్ప్రకీర్తితః. ౮౬

తా:—వాతము అధికముగను పిత్తము హీనముగను కఫము మధ్యమముగను నుండు సన్నిపాతమునందు ఆయాదోషలక్షణములుగాక ప్రలాపము, ఆయాసము, సంమోహము, వణకు, మూర్ఛ, అరతి, భ్రమము, మన్యాస్తంభము అను విశేషలక్షణములు గలిగి రోగి మృతినొందును. దీనిని వైద్యులు క్రకచసన్నిపాతమందురు.

మధ్యవాత - హీనపిత్త - అధికకఫసన్నిపాతః.

మూ. మధ్యహీనప్రవృద్ధైస్తు వాత పిత్త కఫైశ్చ యః
తేన రోగా స్త ఏవోక్తా యథాదోషబలాశ్రయాః. ౮౭

మూ. అన్తర్దాహో విశేషోఽత్ర న చ వక్తుం స శక్యతే
రక్తమాలక్తకేనేవ లక్ష్యతే ముఖమణ్డలమ్. ౭౮

పిత్తేనాకర్షితః శ్లేష్మా హృదయాన్నప్రసిచ్యతే
ఇషుణేవాహతం పార్శ్వం తుద్యతే ఖన్యతే హృది. ౭౯

ప్రమీలక శ్వాస హిక్కా వర్ధన్తే తు దినేదినే
జిహ్వా దగ్ధా ఖరస్పర్శా గల శ్శూకై రివావృతః. ౮౦

విసర్గం నాభిజానాతి కూజేచ్చాపి కపోతవత్
అతీవ శ్లేష్మణాపూర్ణః శుష్కరక్తోష్ఠతాలుకః. ౮౧

తన్ద్రా నిద్రాతియోగార్తో హతవాఙ్నిహతద్యుతిః
న రతిం లభతే నిత్యం విపరీతాసి చేచ్ఛతి. ౮౨

ఆయమ్యతే చ బహుశో రక్తం ష్ఠీవతి చాల్పశః
ఏష కర్కటకో నామ్నా సన్నిపాత స్సుదారుణః. ౮౩

తా.—వాతము మధ్యమముగను పిత్తము హీనముగను కఫము అధికముగను నుండు సన్నిపాతమునందు ఆయాదోషోల్బణలక్షణములుగాక శరీరములోపల చెప్పనలవిగాని తాపము, లాక్షారసముచే పూయబడినటుల ముఖమండలమెఱ్ఱగనుండుట, ఆమాశయమునందుండుకఫము పిత్తముచే నాకర్షింపబడుటచే నోటినుండి వెడలకుండుట, పార్శ్వములయందు బాణములచే గ్రుచ్చినటుల నొప్పి గలుగుట, హృదయమునందు పొడిచినటుల బాధగలుగుట, రెప్పలార్చుచుండుట, శ్వాసము, ఎక్కిళ్ళు ఈమూడును దినదినమునకు వృద్ధియగుచుండుట, నాలుక కాలినటుల నల్లగను గఱుకుగను ఉండుట, గొంతులో ముళ్ళుగ్రుచ్చుకొనినటులుండుట, మలమూత్రములు రోగికి తెలియకనే వెడలుచుండుట, పావురపు ధ్వనివలె కంఠమునందు శబ్దముగలుగుట, శ్లేష్మము మిక్కిలి వృద్ధియగుట, నోరు, పెదవులు, దవుడలు ఇవి శుష్కించుట, కునికిపాటు, అతినిద్ర, మాటలాడలేకుండుట, తేజస్సునశించుట, దేనియందిచ్ఛలేకుండుట, విరుద్ధమైనవిషయములయందు కోరికగలుగుట, శరీరము ముందుకుగాని వెనుకకుగాని వంగిపోవుట, స్వల్పముగ రక్తమునుమియుట అను నీలక్షణములుకూడ కలుగును. దీనిని కర్కటకసన్నిపాతమందురు.

హీనవాత - మధ్యపిత్త - అధికకఫసన్నిపాతః

మూ. హీన మధ్య ప్రవృద్ధైస్తు వాత పిత్త కఫైస్త్రయః
తేన రోగా స్తవోక్తా యథాదోషబలాశ్రయాః. ౮౪

మూ. అల్పశూలం కటీతోదో మధ్యే దాహో రుజా భ్రమః
భృశం క్లమః శిరో వస్తి మన్యా హృదయ వాగ్రుజః. ౯౫

ప్రమీలక శ్వాస కాస హిక్కాజాడ్యం విసంజ్ఞతా
ప్రథమోత్పన్నమేనన్తు సాధయన్తి కదాచన. ౯౬

ఏతస్మి న్సన్నివృత్తే తు కర్ణమూలే సుదారుణః
పిడకో జాయతే జన్తోర్యదా కృచ్ఛ్రేణజీవతి. ౯౭

స వైదారికసంజ్ఞోఽయం సన్నిపాతస్సుదారుణః
త్రిరాత్రాత్పరమేతస్య వ్యర్థ మౌషధకల్పనమ్. ౯౮

తా:—వాతము హీనముగను, పిత్తము మధ్యముగను, కఫముఅధికముగను నుండు సన్నిపాతమునందు ఆయాదోషోల్బణలక్షణములు కలిగియుండుటయేగాక స్వల్పముగ కడుపునొప్పి, పొడిచినటుల నడుమునొప్పి. మధ్యశరీరమునందధికతాపము, శరీరమునందంతటను నొప్పి, భ్రమము, విశేషముగ క్లమము, శిరస్సు, పొత్తికడుపు, మన్య, హృదయము, నోరు వీనియందు విశేషముగ నొప్పిగలుగుట, కన్నులార్పుచుండుట, శ్వాసము, కాసము, ఎక్కిళ్లు, శరీరము మొద్దుబారుట, స్మృతితప్పుట అను నీలక్షణములుగూడ గలుగును, ఈ వ్యాధి జనించినవెంటనే చికిత్సించినయెడల ఒకప్పుడు రోగికి ఆరోగ్యము కలిగినను కలుగవచ్చును. అట్లు వ్యాధి నివర్తించినపిమ్మట కర్ణమూలమునందు భయంకరమైన కురుపు జనించును. ఇయ్యది కృచ్ఛ్రసాధ్యముగ నుండును. దీనిని వైదారిక సన్నిపాతమందురు: ఈవ్యాధిని కనుగొనక మూడురాత్రులు గడచినయెడల చికిత్సచేయుట వ్యర్థము.

అసాధ్య సన్నిపాతజ్వరలక్షణమ్.

మూ. * దోషే వివృద్ధే నష్టేఽగ్నౌ సర్వసంపూర్ణలక్షణః
సన్నిపాతజ్వరోఽసాధ్యః కృచ్ఛ్రసాధ్యస్తతోఽన్యథా. ౯౯

తా:—వాతాదిదోషములు అధికముగ వృద్ధిబొంది జఠరాగ్ని నశించి సన్నిపాతజ్వరమునకు జెప్పబడిన లక్షణములన్నియు కలిగియుండు సన్నిపాతజ్వరము అసాధ్యము. దోషప్రకోప మల్పముగ నుండి అగ్నినశించక కొన్నిలక్షణములుమాత్రము కలిగియుండు సన్నిపాతజ్వరము కష్టసాధ్యమని యెరుంగవలయును. ఇందువలన సన్నిపాతజ్వరము యెల్లప్పుడును అసాధ్యముగనో కష్టసాధ్యముగనో నుండును గాని యెప్పుడును సుఖసాధ్యముగ నుండదని తెలియుచున్నది.

---

* దోషేవిబద్ధే ॥పా॥

సన్నిపాతే దిన మర్యాదా మాహ.

మూ. సప్తమేదివసే ప్రాప్తే దశమే ద్వాదశేఽపి వా
పునర్ఘోరతరో భూత్వా ప్రశమం యాతి హన్తి వా. ౧౦౦

సప్తమీ ద్విగుణా చైవ నవమ్యేకాదశీ తథా
ఏషా త్రిదోషమర్యాదా మోక్షాయ చ వధాయ చ. ౧౦౧

తా:—సన్నిపాతజ్వరము యేడవదినమున నైనను, పదియవదినమున నైనను, పండ్రెండవ దినమున నైనను, పదునాలుగవ దినమందైనను, పదునెనిమిదవ దినమందైనను, ఇరువదిరెండవ దినమందైనను మిక్కిలి ఘోరరూపమును దాల్చి శాంతినైన పొందును లేక రోగినిజంపును. త్రిదోషజ్వరములు శాంతించుటకుగాని రోగినిచంపుటకుగాని పైదినములు ముఖ్యములు. మూలములోని 'మర్యాదా' శబ్దమునకు గడువని యర్థము.

మూ. పిత్తకఫానిలవృద్ధ్యా దశదివసద్వాదశాహ సప్తాహాత్
హన్తి విముఞ్చతి పురుషం త్రిదోషజో ధాతుమలపాకాత్. ౧౦౨

తా:—సన్నిపాతజ్వరమునందు త్రిదోషములలో వాతశ్లేష్మములకంటె పిత్తము వృద్ధినొంది మలములు పక్వములైన యెడల పదిదినములు గడచినపిమ్మట జ్వరమువిడచును. మలములు పక్వముగాక ధాతువులే పక్వమగుచుండెనేని రోగిని చంపును. అటులనే వాత పిత్తములకంటే శ్లేష్మము వృద్ధినొంది మలములు పక్వములై యుండెనేని పండ్రెండుదినములు గడచిన పిమ్మట జ్వరము నివర్తించును. లేక ధాతువులు పక్వములగుచుండెనేని రోగినిచంపును. పిత్తశ్లేష్మములకంటె వాతము వృద్ధినొందియుండి మలములు పక్వములైనచో యేడుదినములు గడచినపిమ్మట జ్వరము విడుచును. అట్లుగాక ధాతువులు పక్వములైయుండెనేని రోగినిచంపును.

అథమలపాక ధాతుపాకలక్షణే.

మూ. దోషప్రకృతి వైశద్యం లఘుతా జ్వరదేహయోః
ఇన్ద్రియాణాఞ్చ వైమల్యం దోషాణాం పాకలక్షణమ్. ౧౦౩

తా:—దోషప్రకృతులు నిర్మలముగనుండుట, జ్వరము తగ్గిపోవుట, దేహము తేలికగనుండుట, చక్షురాదీంద్రియములు నిర్మలములుగా నుండుట ఈ లక్షణములు దోషములు పక్వము లైనపుడు కలుగును.

మూ. నాభేరూర్ధ్వం హృదోఽధస్తాత్పీడితే చేద్వ్యథా భవేత్
ధాతోః పాకం విజానీయాదన్యథా తు మలస్యచ. ౧౦౪

తా:—హృదయమునకును నాభికిని మధ్యభాగమున చేతితో నొత్తిన యెడల బాధకలిగెనేని ధాతువులు పక్వములైనవని తెలియవలయును. లేనియెడల మలములు పక్వములైనవని తెలిసికొనవలయును.

అన్య ద్దోషపాక ధాతుపాకలక్షణమ్.

మూ. శబ్దాదీన్ద్రియ పఞ్చకస్య పటుతా వహ్నేశ్చ యత్ర క్రమాత్
తృష్ణాదిప్రశమో జ్వరస్య మృదుతా తం దోషపాకం వదేత్
హృన్నాభ్యోరతివేదనాతిసరణం తీవ్రో జ్వర స్తృట్ క్లమః
శ్వాసాధిక్య మరోచకోఽరతి రితి స్యాద్ధాతు పాకాకృతిః, ౧౦౫

తా:—చక్షురాది జ్ఞానేంద్రియములైదును తమతమకార్యములను చక్కగ నెరవేర్పగలిగియుండుట, జఠరాగ్ని తీవ్రముగనుండుట, దప్పి మొదలగు ఉపద్రవములు శమించుట, జ్వరవేగము తక్కువగనుండుట ఈలక్షణములవలన దోషములు పక్వములైనవని యెరుంగవలయును.

హృదయమునకును నాభికిని మధ్యనుండు ప్రదేశమున మిక్కిలి వేదన, అతిసారము, జ్వరము తీవ్రముగనుండుట, దప్పి, క్లమము, అధికముగ శ్వాసవెడలుట, అరోచకము, దేనియందును ఇష్టములేకుండుట, అనునీలక్షణములు కలిగియుండినయెడల ధాతువులు పక్వములైనవని తెలియవలయును.

ఆగన్తుజ్వరః

మూ. అభిచారాభిఘాతాభ్యామభిషఙ్గాభిశాపతః
ఆగన్తు ర్జాయతే దోషై ర్యథాస్వం తం విభావయేత్. ౧౦౬

తా:—శత్రువులు జేయు అనిష్టప్రయోగముల వలనను, ఎత్తుప్రదేశములనుండి పడుట, రాళ్ళు మొదలగువానిచే దెబ్బలుతగులుట ఈకారణముల వలనను, ఋషులుమొదలగువారు శపించుటవలనను, భూతాదులయొక్క ఆవేశమువలనను, ఆగంతుజ్వరము కలుగుచున్నది. ఈ జ్వరము జనించినపిమ్మట దోషములు ప్రకోపించును గనుక ఆయా దోషలక్షణముల ననుసరించి యేదోషము ప్రకోపించినదో తెలిసికొనవలయును.

అభిషఙ్గజ్వరః

మూ. భూతాదౌషధిగన్ధాచ్చ భయాచ్ఛోకాద్విషేణ చ
కామాత్క్రోధాచ్చ జాతో యః సోఽభిషఙ్గజ్వరః స్మృతః ౧౦౭

తా:—భూతావేశమువలనను, ఉగ్రములైన ఓషధులను ఆఘ్రాణించుటవలనను, భయమువలనను, అతిశోకమువలనను, విషదోషమువలనను, కామాతిశయమువలనను, క్రోధాతిశయమువలనను, కలిగిన జ్వరము అభిషఙ్గజ్వర మనబడును.

విషాదిజన్య జ్వరలక్షణాని.

మూ. శ్యావాస్యతా విషకృతే తథాతీసార ఏవ చ
భక్తారుచిః పిపాసా చ తోదశ్చ సహ మూర్ఛయా. ౧౦౮

తా:—విషము వలన కలిగినజ్వరమునందు ముఖము నల్లగనుండుట, అతిసారము, అన్నమునం దరుచి, దప్పి, దేహమునందు సూదులతో పొడిచినట్లు నొప్పి, మూర్ఛ ఈలక్షణములు గలుగును.

మూ. ఓషధీగన్ధజే మూర్ఛా శిరోరుగ్వమథు స్తమః
కామజే చిత్తవిభ్రంశ స్తన్ద్రాలస్య మరోచకమ్. ౧౦౯

హృదయే వేదనా చాస్య గాత్రఞ్చ పరిశుష్యతి
భయా త్ప్రలాప శ్శోకాచ్చ భవేత్కోపాచ్చ వేపథుః. ౧౧౦

అభిచారాభిశాపాభ్యాం మోహస్తృష్ణా చ జాయతే
భూతాభిషఙ్గాదుద్వేగో హాస్య * రోదన కమ్పనమ్. ౧౧౧

తా:—ఉగ్రములైన ఓషధులను ఆఘ్రాణించుట వలన గలిగిన జ్వరమునందు మూర్ఛ, తల నొప్పి, వాంతి, తుమ్ములు ఈలక్షణములు కలుగును.

కామాతిశయమువలన కలిగిన జ్వరమునందు చిత్తచాంచల్యము, కునికిపాటు, సోమరితనము అన్నమునందిచ్ఛలేకుండుట, హృదయమునందు వేదన, శరీరము శుష్కించుట అను నీలక్షణములు కలుగును.

భయమువలన కలిగిన జ్వరమునందును దుఃఖమువలన గలిగినజ్వరమునందును ప్రలాపము గలుగును.

కోపమువలన గలిగిన జ్వరమునందు వణకుగలుగును. అభిచారము (శత్రువులుచేయు క్రూర గ్రహప్రయోగము) వలనను, అభిశాపము (ఋషులు మొదలగువారిశాపము) వలనను కలిగిన జ్వరమునందు మూర్ఛయు, దప్పియు జనించును. భూతాదులయొక్క ఆవేశమువలన కలిగిన జ్వరమునందు హృదయమునందదురుపాటు, నవ్వుట, ఏడ్చుట, వణకుట ఈలక్షణములు కలుగును.

మూ. కామశోకభయాద్వాయుః క్రోధాత్పిత్తం త్రయోమలాః
భూతాభిషఙ్గాత్కుప్యన్తి భూతసామాన్యలక్షణః. ౧౧౨

తా:—కామము, శోకము, భయము ఈకారణముల వలన గలిగిన జ్వరమునందు వాతము ప్రకోపించును, క్రోధమువలన జనించిన జ్వరమునందు పిత్తము ప్రకోపించును. భూతావేశమువలన కలిగిన జ్వరమునందు త్రిదోషములును ప్రకోపమునొంది భూతసంబంధములగు లక్షణములుండును.

---

* రోదన గౌరవమ్ ॥పా॥

మూ. పరిశాపాచ్చాభిఘాతోత్థశ్చేతనా ప్రభవస్తు యః
రాత్ర్యహ్నోః షట్సు కాలేషు ప్రేరితేషు యథా పురా. ౧౧౩

తా:—ఋషులు మొదలగువారి శాపమువలనను, అభిఘాతమువలనను, భూతావేశమువలనను, కలిగిన జ్వరము రాత్రింబవళ్ళు ఆరుకాలములయందును యెడతెగక నుండును.

విషమజ్వరనిరుక్తిః

మూ. క్వచిదుష్ణేన శీతేన క్వచిద్రాత్రౌ క్వచిద్దివా
ప్రశమం యాతి కోపశ్చ జ్వర స్స విషమః స్మృతః. ౧౧౪

తా:—ఒకప్పుడు ఉష్ణమువలన ప్రకోపించుటయు, ఒకప్పుడు శమించుటయు, ఒకప్పుడు శీతమువలన ప్రకోపించుటయు ఒకప్పుడు శమించుటయు, ఒకప్పుడు రాత్రులయందు ప్రకోపించుటయు ఒకప్పుడు శమించుటయు, ఒకప్పుడు పగలు ప్రకోపించుటయు, ఒకప్పుడు శమించుటయు, ఇట్లు నియమము లేకనుండు జ్వరము విషమజ్వరమనబడును.

మూ. య స్స్యా దనియతాత్కాలాచ్ఛీతోష్ణాభ్యాం తథైవ చ
వేగతశ్చాపి విషమో జ్వర స్స విషమః స్మృతః. ౧౧౫

తా:—కాలనియమము, శీతోష్ణములనియమము, వేగనియమము లేక విషమముగ జనించు జ్వరము విషమజ్వర మనబడును.

విషమజ్వరసమ్ప్రాప్తిః

మూ. దోషోఽల్పోఽహితసమ్భూతో జ్వరోత్సృష్టస్యవాపునః
ధాతు మన్యతమం ప్రాప్య కరోతి విషమజ్వరమ్. ౧౧౬

తా:—జ్వరవిముక్తుడైన మనుజుని శరీరమునందు అల్పముగ ననుసరించియుండు వాతాది దోషములు అహితాహారవిహారములవలన వృద్ధినొంది రసాదిధాతువులలో నేదేని ఒకధాతువు నాశ్రయించి విషమజ్వరమును కలిగించును. మూలమునందు "జ్వరోత్సృష్టస్య వా" అని చెప్పుటవలన జ్వరముచే విడువబడిన వారికే గాక అంతకుముందు జ్వరము లేకున్నను అహితాహారవిహారములవలన దోషములు ప్రకోపమునొంది పైవిధముగ ప్రారంభముననే విషమజ్వరమును కలిగించునని తెలియవలయును.

విషమజ్వరభేదాః

మూ. సన్తత స్సతతోఽన్యేద్యు స్తృతీయకచతుర్థకా
పఞ్చైతే విషమాః ఖ్యాతాస్సన్నిపాతోద్భవా జ్వరాః. ౧౧౭

తా:—సంతతము, సతతము, అన్యేద్యుష్కము, తృతీయకము, చతుర్థకము అను ఐదుజ్వరములును త్రిదోషప్రకోపమువలన గలుగు విషమజ్వరములని వ్యవహరింపబడుచున్నవి.

మూ. సన్తతో రసధాతుస్థో రక్తస్థ స్సతతో మతః
జ్వరస్సమభవన్నృణాం సోఽన్యేద్యుః పిశితాశ్రితః. ౧౧౮

మేదోగత స్తృతీయేఽహ్ని అస్థిమజ్జాగతః పునః
కుర్యాచ్చతుర్థకం ఘోరమన్తకం రోగసఙ్కరమ్. ౧౧౯

తా:—సంతతజ్వరము రసధాతువు నాశ్రయించియు, సతతజ్వరము రక్తధాతువు నాశ్రయించియు, అన్యేద్యుష్కజ్వరము మాంసధాతువు నాశ్రయించియు, తృతీయకజ్వరము మేదస్సు నాశ్రయించియు, చతుర్థకజ్వరము అస్థిమజ్జల నాశ్రయించియు జనించును. వీనిలో చతుర్థకజ్వరము భయంకరమై ప్రాణములను హింసించుచు నానావిధములైన రోగములను కలిగించును.

సన్తతాదిజ్వరలక్షణమ్.

మూ. సప్తాహం వా దశాహం వా ద్వాదశాహమథాపి వా
సన్తత్యా యోఽవిసర్గీ స్యాత్సన్తత స్స నిగద్యతే. ౧౨౦

తా:—ఏడుదినములుగాని పదిదినములుగాని పండ్రెండుదినములుగాని యెడతెగక జ్వరవేగమును కలిగించు జ్వరము సంతత జ్వరమనబడును.

మూ. అహోరాత్రే సతతకో ద్వౌ కాలావనువర్తతే
అన్యేద్యుష్క స్త్వహోరాత్రాదేకకాలం ప్రవర్తతే. ౧౨౧
తృతీయక స్తృతీయేఽహ్ని చతుర్థేఽహ్ని చతుర్థకః
ఇత్యాదయస్తు విజ్ఞేయా జ్వరా నానావిధా బుధైః
యథాదోష ప్రకోపస్తుతథామన్యేత తం జ్వరమ్ ౧౨౨

తా.—పగటియందు జ్వరము వ్యాపించి సాయంకాలమున శమించి మరల రాత్రియందు జ్వరవేగమును జూపి తెల్లవారులోపల మరల శమించుచు ఇట్లుపగటియందొకసారి, రాత్రికాలమున నొక సారియు జ్వరవేగమును కలిగించునది సతతక జ్వరమనబడును.

రాత్రియందుగాని పగటియందుగాని ఒకకాలమున మాత్రము వ్యాపించునది అన్యేద్యుష్కజ్వరమనబడును.

జ్వరవేగము కలిగిన దినము మొదలు మూడవనాడు మరల వ్యాపించు జ్వరము తృతీయకజ్వరమనబడును.

జ్వరవేగము కలిగినదినము మొదలు నాలుగవదినమున వ్యాపించు జ్వరము చతుర్థకజ్వరమనబడును. ఇట్లు తృతీయక విపర్యయము, చతుర్థక విపర్యయము మొదలగు నానావిధములైన జ్వరములును జనించునని బుద్ధిమంతు లెరుంగవలయును. ఏదోష ప్రకోపమువలన జ్వరము జనించునో ఆదోషము యొక్క పేరుతోడ నాజ్వరము వ్యవహరింపబడును.

మూ. శ్లేష్మప్రాయస్తు పూర్వాహ్ణే ప్రదోషేచ ప్రజాయతే
పిత్తప్రాయస్తు మధ్యాహ్నే త్వర్ధరాత్రౌ ప్రవర్తతే
అపరాహ్ణేఽనిలప్రాయః ప్రత్యూషేచ ప్రవర్తతే ౧౨౩

తా:—కఫప్రధానమైన జ్వరము పూర్వాహ్ణమునందును సాయంకాలమునందును కలుగును. పిత్తప్రధానమైన జ్వరము మధ్యాహ్నమునందును అర్థరాత్రిమునందునుకలుగును. వాతప్రధానమైన జ్వరము అపరాహ్ణమునందును ఉషఃకాలమునందును కలుగును.

మూ. శ్లేష్మప్రాయస్తు విషమ శ్శీతపూర్వః ప్రజాయతే
పిత్తప్రాయస్తు విషమో దాహపూర్వః ప్రజాయతే
వాతప్రాయ స్త్వనియతే కాలే సముపజాయతే. ౧౨౪

తా:—శీతపూర్వజ్వరమనియు దాహపూర్వ జ్వరమనియు విషమజ్వరము రెండు విధములు. ముందు చలినిగలిగించి పిమ్మట తాపమును గలిగించునది శీతపూర్వజ్వరమనబడును. ముందుతాపమును గలిగించి పిమ్మట చలిని కలిగించునది దాహపూర్వ జ్వరమనబడును. కఫము ప్రధాన దోషముగ నున్నపుడు శీతపూర్వజ్వరమును, పిత్తము ప్రధానముగ నున్నపుడు దాహపూర్వజ్వరమును కలుగుచుండును. వాతప్రధానమైన జ్వరము అనియతకాలముగ వచ్చుచుండును.

దాహపూర్వ జ్వరము కష్టసాధ్యముగను శీతపూర్వజ్వరము సుసాధ్యముగను నుండును.

విషమజ్వరే వాతస్య ప్రాధాన్యమ్.

మూ. నర్తే వాతాత్తు విషమో జ్వర స్సముపజాయతే
కఫపిత్తే చ నిశ్చేష్టే చేష్టయత్యనిలో యతః
తస్మాన్నర్తేఽనిలా ద్రోగాస్సమ్భవంతి జ్వరాదయః. ౧౨౫

తా:—చలనశక్తిలేక నిశ్చేష్టములుగనుండు కఫపిత్తములకు వాతము చలనశక్తిని గలిగించుచున్నది. కాబట్టి వాతసంబంధములేక విషమజ్వరము మొదలగు వ్యాధులేవియు జనించవు.

మూ. కృత్వా చిరాద్ధి దేహస్య క్షిప్రవేపథుముత్తమమ్
శ్లేష్మపిత్తే విదహ్యేత రసస్థానే యదాఽనిలః
తస్మిన్కాలే మనుష్యాణాం జాయతే విషమజ్వరః. ౧౨౬

తా:—వాతము చాలకాలము శరీరమున వణకును పుట్టించి రసస్థానమునందలి కఫపిత్తములను ఎప్పుడు దహింపజేయునో అపుడు మనుష్యులకు విషమజ్వరము సంభవించుచున్నది.

మూ. యథా వేగాగమే వేలాం ఛాదయిత్వా మహోదధేః
వేగహానౌ తదేవామ్భ స్తత్రైవాన్తర్విలీయతే. ౧౨౭
దోషవేగోదయే తద్వదుదీర్యేఽత జ్వరోఽస్య తు
వేగహానౌ ప్రశామ్యేత తథామ్భస్సాగరే యథా. ౧౨౮

తా:—సముద్రమునందు పోటుకలిగినప్పుడు జలము చెలియలికట్టవరకు వ్యాపించి పోటుతగ్గినపుడు మరల నాజలము సముద్రములోనెట్లు లీనమగునో అదేవిధముగ వాతాది దోషములయొక్క వేగమునందు (ప్రకోపమునందు) జ్వరము పైకికనుబడి దోషవేగము తగ్గగనే సముద్రమునందు జలము లీనమైనటుల మరల శరీరమునందు విలీనమగుచున్నది.

విషమజ్వరస్య నిత్యానుబన్ధిత్వమ్.

మూ. పరిసహ్య విషమోఽభ్యేతి మానవం బహుధా జ్వరః
స చాపి విషమో దేహం న కదాచిద్విముఞ్చతి. ౧౨౯

తా:—మానవులకు విషమజ్వరము చాలమట్టుకు ఆకస్మికముగ సంభవించుచుండును ఆవిషమజ్వరము ఎప్పుడును శరీరమును వదలిపెట్టదు.

మూ. గ్లానిగౌరవవైవర్ణ్యకార్శ్యేభ్యో న విముచ్యతే
వేగే తు సమతిక్రాన్తే గతోఽయమితి లక్ష్యతే. ౧౩౦

తా:—గ్లాని, శరీరము బరువుగ నుండుట, వర్ణము మారియుండుట, కృశత్వము ఈలక్షణములు విషమజ్వరము గలవానిని ఎప్పుడును అనుసరించి యుండును. జ్వరవేగము తగ్గినపుడు జ్వరము వదలిపెట్టినటుల తలచెదరు గాని జ్వరము అనుసరించియే యుండును.

మూ. శిరసో గౌరవం గ్లాని ర్నాతిశ్రద్ధా చ భోజనే
మాధుర్యమతివైరస్యం తిక్తత్వమథవా పునః. ౧౩౧
వక్త్రస్య జాయతే యస్మాత్ప్రవేశే విగతే సతి
తస్మాత్తు నియతో జుష్టః శరీరే విషమజ్వరః. ౧౩౨

తా:—జ్వరవేగము తగ్గినను తల బరువుగనుండుట, గ్లాని, అన్నమునందిచ్ఛ లేకుండుట, నోరు తియ్యగను, విరసముగను, చేదుగను ఉండుట అనునీలక్షణములు రోగిని వదలిపెట్టు వరకును విషమజ్వరము శరీరమును వదలిపెట్టదు.

మూ. ధాత్వన్తరస్థో లీనత్వాత్సూక్ష్మత్వాన్నోపలభ్యతే
అల్పదోషేన్ధనః క్షీణః క్షీణేన్ధన ఇవానలః. ౧౩౩

తా:—విషమజ్వరము ధాతువులయందు లీనమై యుండుటచేతను, అతిసూక్ష్మమైన దగుటచేతను, శరీరమునందెల్లపుడు ననుసరించియుండును. దోషప్రాబల్యము తగ్గినప్పుడు కట్టెలు లేనిచో అగ్నియెటుల చల్లారునో అట్లే జ్వరముకూడ క్షీణించును.

జ్వరోపద్రవాః.

మూ. కాసో మూర్ఛారుచి శ్ఛర్ది స్తృష్ణాతీసారవిడ్గ్రహాః
హిక్కా శ్వాసోఽఙ్గభేదశ్చ జ్వరస్యోపద్రవా దశ. ౧౩౪

తా:—కాస, మూర్ఛ. అరుచి, వాంతి. దప్పి, అతిసారము, మలబంధము, ఎక్కిళ్లు, శ్వాస, దేహమునందు నొప్పులు ఈ పది ఉపద్రవములు జ్వరమునందు కలుగునవి.

ఆమజ్వర లక్షణమ్.

మూ. లాలా ప్రసేకో హృల్లాసో హృదయాశుద్ధ్యరోచకాః
తన్ద్రాలస్యావిపాకాస్యవైరస్యం గురుగాత్రతా. ౧౩౫
క్షున్నాశో బహుమూత్రత్వం స్తబ్ధతా బలవాఞ్జ్వరః
ఆమజ్వరస్య లిఙ్గాని న దద్యాత్తత్ర భేషజమ్. ౧౩౬
భేషజం హ్యామదోషస్య భూయో జ్వలయతిజ్వరమ్
శోధనం శమనీయం వా కరోతి విషమజ్వరమ్. ౧౩౭

తా:—నోటనీరూరుట, ఓకరించుట, హృదయము అశుద్ధముగనుండుట, అరుచి, కునికిపాటు, పనులయందుత్సాహములేకుండుట, అజీర్ణము, నోరు విరసముగనుండుట, శరీరము బరువుగనుండుట, ఆకలి నశించుట, మూత్రమధికముగవెడలుట, శరీరము స్తంభించుట, జ్వరవేగమధికముగనుండుట, ఈలక్షణములుగలది ఆమజ్వరమనబడును. ఈజ్వరమునందు ఔషధమునియ్యరాదు. ఆమజ్వరమునందు ఔషధము నొసంగినయెడల జ్వరమును అధికముగ జ్వలింపజేయును. మఱియు ఈజ్వరమునందు శోధన చికిత్సనుగాని శమన చికిత్సనుగాని చేసినచో నది విషమజ్వరముగా పరిణమించును.

పచ్యమాన జ్వరలక్షణమ్.

మూ. జ్వరవేగోఽధికస్తృష్ణా ప్రలాపశ్శ్వసనం భ్రమః
మలప్రవృత్తిరుత్క్లేశః పచ్యమానస్య లక్షణమ్. ౧౩౮

తా:—జ్వరవేగ మెక్కువగనుండుట, దప్పి, అసంబద్ధముగ మాటలాడుట, శ్వాస, భ్రమ, మలమువెడలుట, ఒకరింతవచ్చుట ఈలక్షణములు జ్వరము పక్వమగుచున్నపుడు కలుగును.

పక్వజ్వరస్య లక్షణమ్.

మూ. క్షుత్క్షామతా లఘుత్వఞ్చ గాత్రాణాం జ్వరమార్దవమ్
దోషప్రవృత్తిరుత్సాహో నిరామజ్వరలక్షణమ్. ౧౩౯

తా.—ఆకలిచే కృశించుట, శరీరము తేలికగ నుండుట, జ్వరవేగము తగ్గుట, వాతాదిదోషముల ప్రవృత్తి చక్కగా నుండుట, ఉత్సాహము ఈలక్షణములు గలది నిరామజ్వరమనబడును.

జ్వరముక్తస్యలక్షణమ్.

మూ. స్వేదో లఘుత్వం శిరసః కణ్డూః పాకో ముఖస్య చ
క్షవథుశ్చాన్నకాంక్షా చ జ్వరముక్తస్య లక్షణమ్. ౧౪౦

తా:—చెమటబట్టుట, శరీరము తేలికగనుండుట, తలలో దురదపుట్టుట, నోరు పుండగుట, తుమ్ములు వచ్చుట, అన్నమునందిచ్ఛగలుగుట, ఈ లక్షణములు త్రిదోషజ్వరముచే విడువబడినవానికి గలుగును. సామాన్యజ్వరము విడుచునపుడు స్వేదము మాత్రము కలుగునని భాలుకి తంత్రమున చెప్పబడియున్నది.

మూ. విగతక్లమ మోహఞ్చ అత్యర్థం విమలేన్ద్రియమ్
యుక్తం ప్రకృతిసత్త్వాభ్యాం తం విద్యాద్విగత జ్వరమ్. ౧౪౧

తా:—క్లమము, మోహము యివి నశించుట, చక్షురాదీంద్రియములు నిర్మలములుగ నుండుట, దోషములు ప్రకృత్యనుగుణముగ నుండుట బలముకలుగుట, ఈ లక్షణములు గలవానిని జ్వర విముక్తునిగా నెరుంగవలయును.

మూ. జ్వరముక్తస్య యస్యాపి శిరోరుజ్నైవ ముఞ్చతి
అవిముక్తస్సవిజ్ఞేయో జ్వరః పునరుపైతితమ్. ౧౪౨

తా:—జ్వరవిముక్తుడైన పిమ్మట యెవనికి తలనొప్పి విడువక అనుసరించి యుండునో అట్టివాడు జ్వరవిముక్తుడు కాడనియు అతనికి మరల జ్వరము వచ్చుననియు నెరుగునది.

అథక్రమప్రాప్తస్యజ్వరస్యచికిత్సా

మూ. జ్వరాదౌ లఙ్ఘనం శస్తం జ్వరమధ్యే తు పాచనమ్
జ్వరాన్తే రేచనం ప్రోక్తమేతజ్జ్వరచికిత్సితమ్. ౧౪౩

తా:—జ్వరారంభమునందు లంఘనము చేయుటయు, జ్వరమధ్యమందు పాచనౌషధమును సేవించుటయు, జ్వరాంతమునందు విరేచనౌషధమును సేవించుటయు, ఉత్తమమైన జ్వరచికిత్సాక్రమమైయున్నది.

మూ. జ్వరే లఙ్ఘనమేవాదావుపదిష్టమృతే జ్వరాత్
క్షయానిలభయక్రోధకామశోకశ్రమోద్భవాత్. ౧౪౪

తా:—క్షయ, శుద్ధవాత ప్రకోపము, భయము, శోకము, కోపము, కామము, శ్రమ అనునీ కారణములవలన జనించిన జ్వరములయందు దప్ప తక్కిన జ్వరములందు ఆరంభమున లంఘనము చేయించుటయే ఉత్తమ చికిత్సయని మునులుపదేశించిరి.

మూ. నలఙ్ఘయేన్మారుతజే జ్వరే చ క్షయోద్భవే చ క్షుధితే చ జన్తౌ
న గుర్విణీదుర్బల బాల వృద్ధాన్భీతాన్తృషార్తానపి సోర్ధ్వవాతాన్. ౧౪౫

తా:—శుద్ధవాతజ్వరమునందును, క్షయ జ్వరమునందును, స్వాభావికమైన ఆకలి జనించినవానికిని, గర్భిణీస్త్రీకిని, దుర్బలునికిని, బాలురకును, వృద్ధులకును, భీతిజెందినవారికిని, దప్పిచే బాధపడు వారికిని, ఊర్ధ్వవాతవ్యాధి గలవారికిని లంఘనము చేయించరాదు.

మూ. ఆమాశయస్థో హత్వాగ్నిం సామో మార్గాన్పిధాపయన్
విదధాతి జ్వరం దోషస్తస్మాత్కుర్వీత లఙ్ఘనమ్. ౧౪౬
ప్రాగ్రూపేషు జ్వరాదౌ వా బలం యత్నేన పాలయన్
బలాధిష్ఠానమారోగ్యమారోగ్యార్థః క్రియాక్రమః. ౧౪౭

తా:—అహితాహార విహారములవలన వాతాదిదోషములు ప్రకోపించి ఆమాశయమున జేరి జఠరాగ్నిని చెఱచి ఆమదోషముతో కూడుకొని స్రోతస్సులను బంధించి జ్వరమును కలిగించుచున్నవి. కాబట్టి లంఘనమును చేయించవలయును. ఈలంఘనము జ్వర పూర్వరూపమునందుగాని జ్వరారంభమునగాని రోగియొక్క బలమునకు హానిలేకుండునట్లు చేయించవలయును. ఏలయన ఆరోగ్యము బలాధీనమైయున్నది. కాబట్టి ఆరోగ్యముకొఱకుజేయు చికిత్సాక్రమము బలమునకు హానికలిగించునదిగనుండరాదు.

మూ. అనవస్థితదోషాగ్నేర్లఙ్ఘనం దోషపాచనమ్
జ్వరఘ్నం దీపనం కాంక్షా రుచి లాఘవకారణమ్. ౧౪౮

తా:—వాతాదిదోషములు జఠరాగ్ని ఇవి సమానస్థితియందు లేనివానికి లంఘనమును చేయించినయెడల దోషములు పక్వములగుట, జ్వరము హరించుట, అగ్నిదీప్తి, ఆహారమునందిచ్ఛ, రుచి, శరీరలాఘవము ఈ లక్షణములు కలుగును.

మూ. దోషాణామేవ సా శక్తిర్లఙ్ఘనే యా సహిష్ణుతా
న హి దోషక్షయే కశ్చిత్సహతే లఙ్ఘనం మహత్. ౧౪౯

తా:—దోషప్రాబల్యము గలవారే లంఘనమును ఓర్చుకొనగలరు. ఆమదోషము క్షీణించిన పిమ్మట లంఘనమును యేరోగియు నోర్చుకొనజాలడు.

సమ్యగ్లఙ్ఘిత లక్షణమ్.

మూ. ప్రకాంక్షా లాఘవం గ్లానిః స్వస్థతా సుప్రసన్నతా
ఉపద్రవ నివృత్తిశ్చ సమ్యగ్లఙ్ఘితలక్షణమ్. ౧౫౦

తా:— ఆహారమునందిచ్ఛ బొడముట, శరీరము తేలికగ నుండుట, గ్లాని, దోషధాత్వాదులు సమానస్థితియందుండుట, ప్రసన్నముగ నుండుట, శ్వాసాద్యుపద్రవములు లేకుండుట ఈ లక్షణములు శాస్త్రోక్తముగ లంఘనము చేసినవానికి కలుగును.

అతి లఙ్ఘితలక్షణమ్.

మూ. నిద్రా తన్ద్రా క్లమో భ్రాన్తిస్తృష్ణాశోషో బలక్షయః
ఉపద్రవాశ్చ శ్వాసాద్యాస్సమ్భవన్త్యతిలఙ్ఘితే. ౧౫౧

తా:—అతిలంఘితునకు, నిద్ర, కునికిపాటు, క్లమము, భ్రాంతి, దప్పి, శోషము, బలహాని, శ్వాసాద్యుపద్రవములు అను లక్షణములు కలుగును.

మూ. వాతజస్సప్తరాత్రేణ దశరాత్రేణ పిత్తజః
శ్లేష్మజో ద్వాదశాహేన జ్వరః పాకం ప్రపద్యతే. ౧౫౨
వాతే ద్వే పిత్తజే చైకం కఫే దినచతుష్టయమ్
సప్తాహం వాతపిత్తే చ కఫపిత్తే దశ స్మృతాః
కఫవాతే ద్వాదశాహం త్రిదోషే చైకవింశతిః. ౧౫౩

తా:—వాతాధికజ్వరము యేడుదినములకును, పిత్తాధికజ్వరము పదిదినములకును, కఫాధికజ్వరము పండ్రెండుదినములకును పక్వమునొందును. కేవలవాతజ్వరము రెండుదినములకును, కేవలపిత్తజ్వరము ఒకదినమునకును, కేవల కఫజ్వరము నాలుగుదినములకును, వాతపిత్తజ్వరము యేడుదినములకును, కఫపిత్తజ్వరము పదిదినములకును, కఫవాతజ్వరము పండ్రెండుదినములకును,, త్రిదోషజ్వరము ఇరువదియొక్క దినమునకును పాకమునొందును.

మూ. ఆసప్తరాత్రం తరుణం జ్వరమాహుర్మనీషిణః
మధ్యం ద్వాదశరాత్రంతు పురాణమత ఉత్తరమ్. ౧౫౪

తా:—జ్వరారంభదినము మొదలుకొని యేడుదినములవరకు తరుణజ్వరమనియు, ఏడవదినము మొదలుకొని పండ్రెండుదినములవరకు మధ్యమజ్వరమనియు, పండ్రెండుదినములు గడచినపిమ్మట పురాణజ్వరమనియు విద్వాంసులు వచించుచున్నారు.

మూ. సప్తాహేన తు పచ్యన్తే సప్తధాతుగతా మలాః
నిరామశ్చాప్యతః ప్రోక్తో జ్వరః ప్రాయోఽష్టమేహని. ౧౨౫

తా:—రసాది సప్తధాతువులయందుగల మలములు యేడుదినములకు పక్వములగును. ప్రాయికముగ యెనిమిదవదినమునందు జ్వరము నిరామము (ఆమదోషములేనిది) అగును. ఇది ఖరవాదునిమతము.

అత్రవిదేహః—సర్వజ్వరేషు దాతవ్యః కషాయస్సప్తమేఽహని
అథవా లఙ్ఘయే త్తావ ద్యావ దారోగ్యదర్శనమ్. ౧౨౬

తా:—సమస్త జ్వరములయందును యేడవదినమున జ్వరఘ్నమైన కషాయము నియ్యవలయును. లేక సంపూర్ణారోగ్యము కలుగువరకు ఉపవాసము చేయించవలయును-

మూ. న కషాయం ప్రశంసన్తి కదాచి త్తరుణే జ్వరే
కషాయేణాకులీభూతా దోషా జేతుం సుదుస్తరాః ౧౨౭

తా.—తరుణ జ్వరమునందు కషాయరసప్రధానమైన కషాయము నొసంగరాదు- కషాయరసము [వగరు) వలన దోషములు స్తంభింపబడి దుస్సాధ్యములగును-

అత్రచవిదేహః—సర్వజ్వరేషు సప్తాహే మాత్రయా లఘుభోజయేత్
వేగాపాయేఽన్యథా తద్ధి జ్వరవేగం వివర్ధయేత్. ౧౨౮

తా:—సమస్త జ్వరములయందును జ్వరవేగము ఉపశమించిన యెడల యేడవరోజున మితముగను లఘువుగను ఆహారము నొసంగవలయును. అట్లుగాక జ్వరవేగముండగనే ఆహారమునొసంగినచో జ్వరవేగమధికమగును.

మూ. క్షు త్సమ్భవతి పక్వేషు దోషధాతుమలేషు చ
కాలే వా యది వాఽకాలే సోఽన్నకాల ఉదాహృతః. ౧౨౯

తా:—దోషములును ధాతుగతములైన మలములును పక్వములై ఆకలిజనించినయెడల పూర్వోక్తమైన కాలనియమమును అతిక్రమించి వెంటనే ఆహారము నొసంగవలయును. ఇత్యాది విదేహుని మతము.

అథ చ వాగ్భటః:—జ్వరితం జ్వరముక్తం వా దినాన్తే భోజయేల్లఘు ౧౬౦
శ్లేష్మక్షయప్రవృద్ధోష్మా బలవా ననల స్తదా.

తా.—జ్వరితులకు (జ్వరమునందు ఆహారము నియ్యదగినవారికి) గాని, జ్వరముచే విడువబడినవారికిగాని, సాయంకాలమున లఘ్వాహారము నొసంగవలయును. ఏలయన! సాయంకాలమున శ్లేష్మము క్షీణించుటవలన శరీరాంతర్గతోష్ణము వృద్ధినొందును, అందువలన జఠరాగ్ని బలముగలదియై ఆహారమును సులభముగ జీర్ణింపజేయును.

మూ. యథోచితేఽథ వా కాలే దేశసాత్మ్యానురోధతః

కషాయపాన పథ్యాన్నైర్దశాహ ఇతిలఙ్ఘితే
ప్రాగల్పవహ్నిర్భుంజానో నహ్యజీర్ణేన పీడ్యతే. ౧౬౧

తా:-లేక దేశముయొక్క అలవాటుననుసరించి తగినసమయమునందు ఆహారము నొసంగవచ్చును.

జ్వరము ప్రాయికముగ యేడవ దినమునగాని ఎనిమిదవ దినమునగాని పక్వమైనను అగ్నిదీప్తికొరకు కషాయపానము లఘ్వాహార సేవనము వీనిచే ఒకటిరెండు దినములు అనగా పదియవదినమువరకు ఉపవాసముచేయించినయెడల అల్పమైన జఠరాగ్ని గలవాడైనను అజీర్ణముచే బాధనొందడు.

మూ. ఊష్మాపిత్తాదృతే నాస్తి జ్వరో నాస్త్యూష్మణావినా
తస్మాత్పిత్త విరోధీని త్యజేత్పిత్తాధికేఽధికమ్
స్నానాభ్యఙ్గ ప్రదేహాంశ్చ పరిశేషంచ లఙ్ఘనమ్. ౧౬౨

తా:—పిత్తప్రకోపములేక శరీరమునందుష్ణము అధికము కానేరదు. వేడి యెక్కువగానియెడల జ్వరము కలుగనేరదు. కాబట్టి సమస్తజ్వరములయందును పిత్తవిరుద్ధములైన ఆహారవిహారములను వర్జించవలయును. పిత్తము అధికముగనుండెడు జ్వరమునందు పిత్తవిరుద్ధములైన ఆహారాదులను ముఖ్యముగవదలిపెట్టవలయును. మఱియు, స్నానము, అభ్యంగము, అనులేపనము, శుద్ధ్యాది ఏకాదశవిధములైన లంఘనములు వీనిని వదలిపెట్టవలయును. ఉపవాస రూపమైన లంఘనము మాత్రము జ్వరారంభముననే చేయించవలయును.—స్నానాభ్యంగాదులు పిత్తహరములైనను జ్వరవిరుద్ధములైనందున వర్జించవలయును.

మూ. అజీర్ణ ఇవశూలఘ్నం సామే తీవ్రరుజి జ్వరే
న పిబేదౌషధం తద్ధి భూయ ఏవాఽమమావహేత్. ౧౬౩

తా:—శూలతో గూడుకొనిన ఆమాజీర్ణమునందు శూలహరమైన ఔషధము నెటుల సేవింపతగదో అట్లే తీవ్రపీడాకరమైన ఆమజ్వరమునందు ముస్తాపర్పటకాది పాచనకషాయములనైన నీయజనదు. ఆమదోషమధికముగ నున్నపుడు ఔషధమునొసంగినచో ఆమము మఱింతవృద్ధిజేయును.

మూ. తిక్తః పిత్తే విశేషేణ ప్రయోజ్యః కటుకః కఫే
పిత్తశ్లేష్మహరత్వేఽపి కషాయస్తు నశస్యతే. ౧౬౪

తా:— పిత్తజ్వరమునందు తిక్తరసముగల కషాయమును, కఫజ్వరమునందు కటురసముగల కషాయమును, పాచనముకొరకు పానముచేయించవలయును. కషాయరసము ప్రధానముగాగల కషాయము పిత్తశ్లేష్మములను హరించునదైనను తరుణజ్వరమునందు కషాయరసముగల కషాయము నొసంగరాదు.

మూ. నవజ్వరే మలస్తమ్భాత్కషాయో విషమజ్వరమ్
కురుతేఽరుచి హృల్లాసహిధ్మాధ్మానాదికానపి. ౧౬౫

తా:— పైనియమమునకు విరుద్ధముగ వగరుగల ద్రవ్యములచే సిద్ధముచేయబడిన కషాయమును తరుణజ్వరమునందొసంగినచో మలములను స్తంభింపజేసి విషమజ్వరము, అరుచి, నోటనీరూరుట, ఎక్కిళ్ళు కడుపుబ్బరము మొదలగు నానావిధములైన వికారములను కలిగించును.

మూ. సప్తాహాదౌషధం కేచి దాహు రన్యే దశాహతః
కేచి ల్లఘ్వన్న భుక్తస్య దేయ మామోల్బణే నతు. ౧౬౬

తా:— కొందఱాచార్యులు యేడుదినములు గడచినపిమ్మటను, మఱికొందరు పది దినములుగడచినపిమ్మటను, మఱికొందఱు లఘ్వాహారము నొసంగినపిమ్మటను ఔషధము నొసంగవలయునని వచించిరి. ఆమదోష మెక్కువగనున్నపుడు ఔషధమునియ్యరాదనువిషయమునమాత్రముఅందఱును ఏకాభిప్రాయము గలవారుగనున్నారు.

మూ. తీవ్రజ్వరపరీతస్య దోషవేగోదయే యతః
దోషేఽథవాఽతినిచితే తన్ద్రాస్తైమిత్యకారిణి
అపచ్యమానం భైషజ్యం భూయోజ్వలయతిజ్వరమ్. ౧౬౭

తా:— తీవ్రజ్వరము గలవానికి దోషములు మిక్కిలివేగముతో కూడియుండినపుడును, కునికిపాటు స్తబ్ధత్వమునుకలిగి దోషములు వృద్ధినొందియున్నపుడును జ్వరఘ్నములగు కషాయాదుల నొసంగిన యెడల నయ్యవి జీర్ణముగాక జ్వరమును మరింతవృద్ధినొందించును.

మూ. మృదుర్జ్వరో లఘుర్దేహశ్చలితాశ్చ మలా యదా
అచిరజ్వరితస్యాపి భేషజం యోజయేత్తదా. ౧౬౮

తా:— జ్వరము బాగుగతగ్గి, శరీరము తేలికగనుండి మలమూత్రాదులు బంధములేక చక్కగా వెడలుచున్నయెడల పైచెప్పబడిన కాలనియమములేక జ్వరహరములైన కషాయాదుల నొసంగవచ్చును.

వృద్ధవాగ్భటః— షడ్దశద్వాదశాహేషు వ్యతీతేషు క్రమేణవై
వాత పిత్త కఫాతజ్కేష్వన్నకాలా ఇమే త్రయః. ౧౧౯

తా:—వాతజ్వరమునందు ఆరుదినములును, పిత్తజ్వరమునందు పదిదినములును, కఫజ్వరమునందు పండ్రెండు దినములును, గడచినపిమ్మట ఆహారము నొసంగవలయునని వృద్ధవాగ్భటుడువచించెను-

మూ. ద్వన్ద్వజే సన్నిపాతేచ వ్యాధావారోగ్య దర్శనే
సతి యూషయవాగ్వాది కల్పయే దతినైపుణాత్. ౧౨౦

తా;—ద్వంద్వజ్వరముల యందును, సన్నిపాతజ్వరము నందును, ఆరోగ్యమెప్పుడు కలుగునో దానినే అన్నకాలముగ భావించి యవాగువు, యూషము, మొదలగువానిని నేర్పుతో నొసంగవలయును-

మూ. ముద్గాన్మసూరాం శ్చణకాన్కులుత్థా
న్మకుష్ఠకా న్పాచన యూషహేతూన్
హితాన్హితానాం విహితాంశ్చపేయాన్
దద్యాద్యవాగూమపిపాచనైస్స్వైః. ౧౨౧

తా:—పాచనములగు పెసలు, చిఱుసెనగలు, శనగలు, ఉలవలు, అడవిపెసలు, మొదలగువానితో చేయబడిన యూషములనుగాని ఆయా రోగానుసారముగ వేర్వేరు పాచనద్రవ్యకషాయములతో పక్వముచేయబడిన పేయ యవాగు మొదలగువానినిగాని దేశ కాల దేహ ప్రకృతులవనుసరించి యిప్పించవలయును.

చక్రదత్తాత్:— నవజ్వరే దివాస్వాప స్నాన భోజన మైథునమ్
క్రోధ ప్రవాత వ్యాయామ కషాయాంశ్చ వివర్జయేత్. ౧౨౨

తా;—తరుణజ్వరమునందు పగటినిద్ర, స్నానము, భోజనము, మైథునము, కోపము, యెక్కువగాలి, దేహపరిశ్రమ, కషాయరస ప్రధానములైన కషాయాదులు వీనిని వర్జించవలయును-

మూ. నివాతభవనే వాసముష్ణవారి నిషేవణమ్
అభూరిజల్పం నిష్క్రోధ కామ శోకఞ్చ రోగిణమ్
కుర్యాదారోగ్య సమ్పన్నం శీఘ్రం వైద్యో విచక్షణః. ౧౨౩

తా:—గాలియెక్కువగ లేనియింటియందు నివసించుట, ఉష్ణోదకమును త్రాగుట, ఎక్కువగ మాటలాడకుండుట, కామము, క్రోధము,శోకము, మొదలగు మనోవేగములు లేకుండుట అనునీ నియమములచే జ్వరపీడితుడగు రోగినికాపాడి శీఘ్రముగ ఆరోగ్యవంతునిగ జేయుట సమర్థుడగు వైద్యుని ధర్మము-

మూ॰ పారమ్పర్యోపదేశేన వృద్ధవైద్యాః పలద్వయమ్
పాయయన్త్యాతురం సామే పాచనం సప్తమేఽహని. ౧౭౪

తా:—వృద్ధవైద్యులు పరంపరోపదేశము ననుసరించి ఆమజ్వరపీడితునకు ఏడవదినమునందు పాచన కషాయమును రెండుపలములనొసంగుచున్నారు.

ఔషధాద్యజీర్ణే అన్నస్య గ్రాహ్యాగ్రాహ్య విచారః.

మూ. వీర్యాధికంభవతి భేషజ మన్నహీనమ్
హన్యాత్తథాఽఽమయ మసంశయ మాశుచైవ
తద్బాల వృద్ధ యువతీ మృదవో నిపీయ
గ్లానిం పరాం సముపయాన్తి బలక్షయఞ్చ. ౧౭౫

తా:—అహారమును భుజించకమునుపే ఔషధమును సేవించవలయును- సేవించిన ఔషధము జీర్ణముఅగువరకు ఆహారమును భుజించకున్నయెడల నాయౌషధము మిక్కిలి వీర్యవంతమై శీఘ్రముగ రోగములను హరించును, బాలురు, వృద్ధులు, స్త్రీలు, సుకుమారులు అను వీరికిమాత్రము ఆహారమును భుజించినపిమ్మట ఔషధమునుగాని, ఔషధము సేవించినవెంటనే ఆహారమునుగాని ఇప్పించవలయును. లేనిచో వీరికి గ్లాని, బలహానికలుగును.

జీర్ణౌషధలక్షణమ్.

మూ. అనులోమోఽనిలస్స్వాస్థ్యం క్షుత్తృష్ణా సుమనస్కతా
లఘుత్వ మథ చోద్గారశ్శుద్ధో జీర్ణౌషధాకృతిః. ౧౭౬

తా:—వాతము అనులోమముగ సంచరించుట, ఆరోగ్యము, ఆకలి, దప్పి ఇవిగలుగుట మనస్సు నిర్మలముగనుండుట, శరీరము తేలికగనుండుట, త్రేనుపులు శుద్ధముగనుండుట, అను నీలక్షణములు ఔషధము జీర్ణించినప్పుడు కలుగును.

అజీర్ణౌషధలక్షణమ్.

మూ. క్లమోదాహోఽఙ్గ సదనం భ్రమో మూర్ఛా శిరోరుజః
అరతిర్వమనం మోహోహ్యజీర్ణౌషధ వైకృతిః. ౧౭౭

తా;—ఔషధాజీర్ణమునందు క్లమము, తాపము, శరీరము సడలినట్లుండుట, భ్రమ, మూర్ఛ, తలనొప్పి, దేనియందును యిష్టములేకుండుట, వాంతి, మోహము ఈలక్షణములు కలుగును.

మూ. ఔషధశేషే భుక్తం శేషేఽప్యన్నేతథౌషధం పీతమ్
నకరోతిగదోపశమం ప్రకోపయత్యన్యరోగాంశ్చ. ౧౭౮

తా:—ఔషధము నిశ్శేషముగ జీర్ణముగాకముందు ఆహారము భుజించినను ఆహారము నిశ్శేషముగ జీర్ణముగాకముందు ఔషధమును సేవించినను రోగోపశాంతి గలుగకపోవుటయేగాక మిక్కిలి రోగము ప్రకోపమునొంది ఇతరరోగములనుకూడ కలిగించును.

మూ॥ శీఘ్రం విపాక ముపయాతి బలం నహన్యా
దన్నావృతం చ పునర్వదనా న్నిరేతి
ప్రాగ్భక్త సేవిత మథౌషధమేతదేవ
దద్యాచ్చభీరు శిశు వృద్ధ వరాంగనాభ్యః. ౧౮౯

నా:—ఆహారము భుజించుటకుముందు ఔషధమునొసంగి వెంటనే ఆహారము నొసంగినచో నాయౌషధము శీఘ్రముగ జీర్ణమగును. బలక్షయమును కలిగించ నేరదు. మఱియు నాయౌషధము అన్నముచే నావరింపబడి నోటినుండి వమనరూపముగ బయలు వెడలదు. కాబట్టి పిఱికివారు, శిశువులు, ముసలివారు, స్త్రీలు, వీరికిమాత్రము ఔషధము నొసంగినవెంటనే ఆహారము నొసంగవలయును.

ఔషధగ్రహణవిచారః—

మూ. తతోఽపవిశ్య విశ్రాన్తః ప్రసన్నవదనేక్షణః
ఔషధం హేమ రజత మృద్భాజన పరిస్థితమ్. ౧౯౦
పిబేత్ప్రసన్నవదనః పీత్వాపాత్రమధోముఖమ్
నిక్షిప్యపాత్రేసలిలం తామ్బూలాద్యుపకల్పయేత్. ౧౯౧
యమదూతపిశాచాద్యాయక్షగన్ధర్వరాక్షసాః
తే ఘ్నన్త్యౌషధవీర్యాణి తతో గణ్డూషవర్జనమ్. ౧౯౨

తా:—రోగి సుఖముగ కూర్చొని ప్రసన్నమైన ముఖమును దృష్టియు గలవాడై బంగారు పాత్రమునందుగాని వెండిపాత్రమునందుగాని మృత్పాత్రము (గ్లాసు పింగాణి మున్నగువాని) యందుగాని ఉంచబడిన ఔషధమును సేవించి ఔషధ పాత్రమును బోర్లించి పిమ్మట నీటితో పాత్రమును శుద్ధిచేయవలయును. ఔషధసేవానంతరము ఔషధమువలన గలిగిన వైరస్యము పోవుటకు తాంబూల చర్వణాదులను చేయవలయును. యమదూతలు, పిశాచములు, యక్షులు, గంధర్వులు, రాక్షసులు మొదలగువారు ఔషధవీర్యమునుహరించెదరను కారణముచే ఔషధసేవానంతరముగండూషము(పుక్కిలించి ఉమియుట) మొదలగువానిచే ఔషధము నేమాత్రమును వెలుపలవచ్చునటుల చేయరాదు. ఔషధము యొక్క సారము సంపూర్ణముగ శరీరములోనికి పోవుటకై గండూషమును నిషేధించినట్లు తోచుచున్నది.

అథజ్వరేపాచనమ్:—

మూ. యత్పచత్యామ మాహారం పచేదామంరసఞ్చయత్
యదపక్వాన్పచేద్దోషాం స్తద్ధిపాచనముచ్యతే. ౧౯౩

తా:—ఆపక్వమైన ఆహారమును, ఆపక్వమైన అన్నరసమును, ఆపక్వములైన దోషములను నెయ్యదిపక్వముచేయునో నయ్యది పాచనౌషధమనబడును.

మూ. నశోధయతి యద్దోషాన్సమాన్నోదీరయత్యపి
సమీకరోతి విషమాం స్తత్సంశమన ముచ్యతే. ౧౮౪

తా:—వాతాదిదోషములను శోధించి బయలువెడలించక సామ్యావస్థయందున్న దోషములను వృద్ధిపొందించక దోషములయొక్క వైషమ్యమును పోగొట్టి దోషసామ్యమును కలిగించునట్టి ఔషధము సంశమనౌషధమనబడును.

మూ. పాయయేదాతురం సామం పాచనం సప్తమే దినే
శమనేనాథవాదృష్ట్వా నిరామం త ముపాచరేత్. ౧౮౫

తా:—ఆమజ్వరముచే పీడింపబడినవానికి యేడవదినమున పాచనౌషధము నొసంగవలయును. ఆమదోషము లేనియెడల సంశమనౌషధము నొసంగవలయును.

వాతజ్వరే గుడూచ్యాదిపాచనమ్:—

మూ. గుడూచీ పిప్పలీమూలనాగరైః పాచనం స్మృతమ్
దద్యాద్వాత జ్వరేపూర్ణలిఙ్గే సప్తమవాసరే. ౧౮౬

తా:—తిప్పతీగ, మోడి, శుంఠి ఈమూడింటి కషాయమును సంపూర్ణలక్షణములుగల వాతజ్వరముచే పీడింపబడుచున్నవానికి యేడవదినమున నొసంగినయెడల దోషములు పక్వములై జ్వరము విడుచును.

కిరాతాదిక్వాథః:—కిరాతాబ్దామృతోదీచ్య బృహతీద్వయ గోక్షురైః
సస్థిరా కలశీ విశ్వైః క్వాథో వాతజ్వరాపహః. ౧౮౭

తా:—నేలవేము, తుంగగడ్డలు, తిప్పతీగ, కురువేరు, చిన్నములక, పెద్దములక, పల్లేరు, ముయ్యాకుపొన్న, కోలపొన్న శుంఠి వీనికషాయమును సేవించినయెడల వాతజ్వరము నశించును.

శాలిపర్ణ్యాదిక్వాథః:—శాలిపర్ణీ బలా రాస్నా గుడూచీ శారిబాతథా
ఆసాం క్వాథం పిబేత్కోష్ణం తీవ్రవాతజ్వరచ్ఛిదమ్. ౧౮౮

తా.—ముయ్యాకుపొన్న, బలామూలము, రాస్న, తిప్పతీగ, సుగంధిపాలవేరు, వీనికషాయమును కదుష్ణముగ సేవించినచో తీవ్రమైన వాతజ్వరము నశించును.

కాశ్మర్యాదిక్వాథః:—కాశ్మరీశారిబాద్రాక్షా త్రాయమాణామృతోద్భవః
కషాయ స్సగుడఃపీతో వాత జ్వర వినాశనః. ౧౮౯

తా:—పెగ్గుమ్మడు, సుగంధపాల, ద్రాక్ష, కలుక్రానుగపట్ట, తిప్పతీగె వీని కషాయమునందు బెల్లమును కలిపి సేవించినయెడల వాతజ్వరము నశించును.

మరీచాదిచూర్ణమ్:—మరీచం రుచకం శుణ్ఠీ కిరాతశ్చహారీతకీ
పిప్పలీ కటుకాచైవ వాతజ్వర వినాశనమ్. ౧౯౦

తా:—మిరియాలు, సౌవర్చలలవణము, శుంఠి, నేలవేము, కరక్కాయ, పిప్పళ్ళు, కటుక రోహిణి, వీని కషాయమును, సేవించినచో వాతజ్వరము నశించును.

త్రిఫలాదిమోదకమ్:—త్రిఫలా వ్యోష గుడయుక్శర్కరా త్రివృతార్ధకమ్
మోదకంభక్షయిత్వాతు పిబేచ్చోష్ణం జలంపునః
పార్శ్వశూలేఽరుచౌకాసే జ్వరేచానిలసమ్భవే. ౧౯౧

తా:—కరకవలుపు, తాడికాయవలుపు, ఉసిరికవరుగు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, బెల్లము యివి ఒక్కొక్కభాగము, తెగడవేరు, చక్కెర యివి ఒక్కొక్కటి అర్ధభాగము, ఇటుల వీనినన్నింటి నొకటిగజేర్చి చూర్ణించి మోదకములుగజేసి సేవించి వెంటనే ఉష్ణోదకమును పానముచేసినచో ప్రక్కనొప్పి, అరుచి, దగ్గు, వాతజ్వరము యివినశించును. ఇచ్చట మోదకములగుటకు గుడము తక్కువగ నున్నది కాబట్టి గుడమునధికముగగాని తేనెనుగాని చేర్చుకొనవలయును.

పిత్తజ్వరే కట్ఫలాదిపాచనమ్:—

మూ. కట్ఫలేన్ద్ర యవాప్పాఠా తిక్తాముస్తైశ్శృతం జలమ్
పాచనం దశమేఽహ్నిస్యా త్తీవ్రే పిత్తజ్వరే నృణామ్. ౧౯౨

తా:—కాయఫలము, కొడిశపాలగింజలు, విషబొద్ది, కటుకరోహిణి, తుంగగడ్డలు, వీనికషాయమును పిత్తజ్వరపీడితులకు పదియవదినమున నొసంగినయెడల ఆమమును హరించి జ్వరమును పోగొట్టును.

దురాలభాదిక్వాథః:—దురాలభా పర్పటక ప్రియఙ్గు
భూనిమ్బ వాసా కటురోహిణీనామ్
క్వాథం పిబేచ్ఛర్కరయావగాఢమ్
తృష్ణాస్ర పిత్తజ్వర దాహాయుక్తః. ౧౯౩

తా:—దురదగొండవేళ్ళు, పర్పాటకము, ప్రేంకణము, నేలవేము, అడ్డసరము కటుకరోహిణి వీనికషాయమునందు ఎక్కువగ చక్కెరనుకలిపి సేవించినయెడల దప్పి, రక్తపిత్తము, జ్వరము, తాపము ఇవినశించును.

ద్రాక్షాదిక్వాథః:—ద్రాక్షాభయా పర్పటకాబ్దతిక్తా
క్వాథం సశమ్యాకఫలం విదధ్యాత్
ప్రలాప మూర్ఛా భ్రమ దాహశోష
తృష్ణాన్వితే పిత్తభవే జ్వరేచ. ౧౯౪

తా:—ద్రాక్ష, కరకకాయ. పర్పాటకము, తుంగగడ్డలు, కటుకరోహిణి, రేలగుజ్జు, వీనికషాయమును సేవించినయెడల ప్రలాపము, మూర్ఛ, భ్రమ, తాపము, శోష, దప్పి, మొదలగు ఉపద్రవములతో కూడియుండు పిత్తజ్వరము నశించును.

పర్పటాదిక్వాథః బృన్దాత్:—

మూ. ఏకః పర్పటకః శ్రేష్ఠః పిత్తజ్వర వినాశనః
కింపునర్యది యుజ్యేత చన్దనోశీరధాన్యకైః. ౧౯౫

తా:—పిత్తజ్వరమును పోగొట్టుట కొక్క పర్పాటకమే చాలును. దానితో కూడ చందనము, వట్టివేళ్ళు, ధనియాలు, ఈ మూడును చేరించో ఇక చెప్పవలయునా? అనగా పర్పాటకము, చందనము, వట్టివేళ్ళు, ధనియాలు, వీనికషాయము పిత్తజ్వరమును పోగొట్టుటయందు అద్వితీయమైనదని భావము.

మూ. ఔదుమ్బరస్య నిర్యాసః సితయా దాహనాశనః
ఛిన్నాసారస్సితాయుక్తః పిత్తజ్వర నిషూదనః. ౧౯౬

య:—అత్తిచెట్టు బంకయందు చక్కెరనుకలిపి సేవించిన తాపము హరించును. తిప్పసత్తులో చక్కెరనుకలిపి సేవించినయెడల పిత్తజ్వరము నశించును.

మూ. ద్రాక్షా చైవ గుడూచీచ ముస్తా పర్పటకం తథా
కటుకాచ సమైః క్వాథః పిత్తజ్వర వినాశనః.

తా'—ద్రాక్ష, తిప్పతీగ, తుంగగడ్డలు, పర్పాటము, కటుకరోహిణి వీని కషాయము పిత్తజ్వరమును హరించును.

మూ. చన్దనఞ్చ సగన్ధఞ్చ వాలకోశీరపర్పటాః
ముస్తాశుణ్ఠీ సమాయుక్తః పిత్తజ్వర నిషూదనః ౧౯౭

తా:—మంచిపరిమళముగల చందనము, కురువేరు, వట్టివేరు, పర్పాటకము, తుంగగడ్డలు, శొంఠి వీని కషాయము పిత్తజ్వరమును హరించును.

మూ. అహోకిమర్థం బహవో కషాయాః
పరాశరాద్యైర్మునిభిః ప్రదిష్టాః
పిత్తజ్వరధ్వంస కృతేనకింస్యా
త్క్వాథోగుడూచ్యామల పర్పటానామ్. ౧౯౮

తా:—పిత్తజ్వరమను పోగొట్టుటకొరకు పరాశరాది మునులనేక కషాయములను కల్పించిరి.

కాని తిప్పతీగ, ఉసిరికవరుగు, పర్పాటకము, వీని కషాయమొక్కటియే పిత్తజ్వరమును పోగొట్టుటయందు సమర్థముగనున్నది. అన్నిటికంటె నియ్యది శ్రేష్ఠమనిభావము.

మూ. జల జల జలవాహరేణు విశ్వౌషధ శశిరైశ్శిశిరీకృతః కషాయః
ననుఖలు హరతిజ్వరం ప్రకృష్టమ్ న వమి నిదాఘతృష్ణం నిపీయమానః.

తా:—కురువేరు. నీటి ప్రబ్బలివేరు, తుంగగడ్డలు, రేణుకలు, శుంఠి వట్టివేళ్లు, వీనిని కషాయము బెట్టి చల్లారినపిమ్మట సేవించినయెడల వాంతి, తాపము, దప్పి, మొదలగు ఉపద్రవ యుక్తమై ప్రబలముగనుండు పిత్తజ్వరము నశించును.

మూ. అశీతవారిణాసితా సితాయుతా తు రోహిణీ
విదాహతృడ్భ్రమాన్వితమ్ నిహన్తి పిత్తజం జ్వరమ్. ౨౦౧

తా:—బూడిదగుమ్మడికాయ రసమునందుగాని, కదుష్ణోదకమునందుగాని, చక్కెరను కలిపి త్రాగినను, కటుకరోహిణి చూర్ణమును చక్కెరతో కలిపిసేవించినను తాపము, దప్పి, భ్రమవీనితో కూడియుండు పిత్తజ్వరము నశించును.

మూ. నిమ్బపల్లవ సముద్భూత రసఫేనప్రలేపనాత్
తృడ్దాహమోహాః ప్రశమం యాన్తి పిత్తసముద్భవాః. ౨౦౨

తా:—వేపచివుళ్ళను దంచి రసముతీసి చిలికినయెడల నురుగుయేర్పడును, అనురుగును శరీరముపై లేపనముచేసినయెడల పిత్త ప్రకోపమువలన గలిగిన దప్పి, తాపము, మోహము, ఇవినశించును.

మూ. కేసరం మాతులుఙ్గస్య మధుసైన్ధవసంయుతమ్
జిహ్వాతాలుగల క్లోమ శోష మూర్ధని దాపయేత్. ౨౦౩

తా:—మాదీఫలముయొక్క కేసరములు, తేనె, సైంధవ లవణము వీని నన్నింటి నొక్కటిగ జేర్చి ఒసగిన యెడల నాలుక, దౌడలు, కంఠము, క్లోమము, ఇవి యెండిపోవుట, శిరోభ్రమణము (తలతిరుగుట) ఇవి నశించును.

కఫజ్వరే బీజపూరాదిపాచనమ్

మూ. బీజపూర శిఫా పథ్యా నాగరగ్రన్థికైశ్శృతమ్
సక్షారం పాచనం శ్లేష్మ జ్వరే ద్వాదశవాసరే. ౨౦౪

తా:—కఫజ్వరమునందు దోషపాచనముకొరకు మాదీఫలపు వేళ్ళు, కరకకాయ, శుంఠి, మోడి, వీని కషాయమునందు యవక్షారమును కలిపి పండ్రెండవదినమున నొసంగవలయును.

మూ. భూనిమ్బ నిమ్బ పిప్పల్యః శఠీ శుణ్ఠీ శతావరీ
గుడూచీ బృహతీచేతి క్వాథోహన్యాత్కఫజ్వరమ్. ౨౦౫

తా:—నేలవేము, వేపచెక్క, పిప్పళ్ళు, కచోరాలు, శుంఠి, శతావరి (పిల్లిగడ్డలు,) తిప్పతీగ, ములక, వీని కషాయము కఫజ్వరమును పోగొట్టును.

మూ. పటోల త్రిఫలా తిక్తా శఠీ వాసామృతోద్భవః
క్వాథోమధుయుతః పీతో హన్యాత్కఫకృతం జ్వరమ్. ౨౦౬

తా:—చేదుపొట్ల, త్రిఫలములు, కటుకరోహిణి, కచోరాలు, అడ్డసరము, తిప్పతీగ, వీని కషాయములో తేనెను కలిపి సేవించిన కఫజ్వరము నశించును.

మూ. నిదిగ్ధికా ఛిన్నరుహోపకుల్యా
విశ్వౌషధైస్సాధిత మమ్బుపీతమ్
హన్తి జ్వరశ్వాస బలాసకాస
శూలాగ్ని మాన్ద్యం జఠరానిలఞ్చ. ౨౦౭

తా:—వాకుడు, తిప్పతీగ, పిప్పళ్ళు, శుంఠి, వీనికషాయము జ్వరము, శ్వాస, కఫప్రకోపము, దగ్గు, శూల, అగ్నిమాంద్యము, ఉదరగతవాతము వీనిని పోగొట్టును.

చాతుర్భద్రావలేహికా

మూ. శృఙ్గీ కణా కట్ఫల పౌష్కరాణామ్
క్షౌద్రాన్వితానాం విహితోఽవలేహః
శ్వాసేన కాసేన యుతం బలాస
జ్వరం జయేదత్ర నకాఽపిశఙ్కా. ౨౦౮

తా:—కర్కాటకశృంగి, పిప్పళ్ళు, కాయఫలము, పుష్కరమూలము, వీనిని మృదుచూర్ణము చేసికొని తేనెతో అవలేహముగా నొనర్చి సేవించినయెడల శ్వాసకాసాద్యుపద్రవ సహితమైన కఫజ్వరము నిస్సంశయముగ నశించును.

మూ. భార్ఙ్గీ గుడూచీ ఘన దారు సింహీ
శుణ్ఠీ కణా పుష్కరజః కషాయః
జ్వరంనిహన్తి శ్వసనంక్షిణోతి
క్షుధంకరోతి ప్రరుచిం తనోతి. ౨౦౯

తా:—గంటుభారంగి, తిప్పతీగ, తుంగగడ్డలు, దేవదారు, వాకుడు, శుంఠి, పిప్పళ్ళు, పుష్కరమూలము, వీనికషాయము జ్వరమును శ్వాసను పోగొట్టి ఆకలిని రుచిని కలిగించును.

సర్వజ్వర హరక్వాథః

మూ. ఆమలక్యభయా కృష్ణా చిత్రకశ్చే త్యయంగణః
సర్వజ్వర భవాతంకే భేదీ దీపనపాచనః. ౨౧౦

తా:—ఉసిరికవరుగు, కరకకాయ, పిప్పళ్ళు, చిత్రమూలము అను నీగణము సమస్తజ్వరములను హరించునదిగను మలములను భేదించునదిగను, అగ్నిదీప్తిని కలగించునదిగను, ఆహారాదులను పచింపజేయునదిగను నుండును, పై వస్తువులను కషాయముబెట్టిగాని, లేక చూర్ణముచేసికొనిగాని, ఉపయోగించుకొనవలెను.

మూ, అమృతారిష్టక చన్దన పద్మక ధాన్యోద్భవః క్వాథః
జ్వరహృల్లాస చ్ఛర్ది తృష్ణా దాహారుచీ ర్హన్యాత్. ౨౧౧

తా:—తిప్పతీగ, వేపచెక్క, చందనము, పద్మకము, ధనియాలు దీని కషాయము జ్వరము ఓకరింత, వాంతి, దప్పి, తాపము, అరోచకము వీనిని పోగొట్టును.

పృథక్చ్ఛరణత్రయక్వాథాః

మూ. ఛిన్నోద్భవామ్బుధర ధన్వయవాస విశ్వై
ర్దుస్పర్శ పర్పటక మేఘ కిగాత తిక్తైః
ముస్తాటరూషక మహౌషధ ధన్వయాసైః
క్వాథం పిబే దనిల పిత్త కఫజ్వరేషు. ౨౧౨

తా:—తిప్పతీగ, తుంగగడ్డలు, దురదగొండివేళ్లు, శుంఠి వీనికషాయము వాతజ్వరమును, దురదగొండివేళ్ళు, పర్పాటకము, తుంగగడ్డలు, నేలవేము వీని కషాయము పిత్తజ్వరమును, తుంగగడ్డలు, అడ్డసరము, శుంఠి, దురదగొండివేళ్ళు వీని కషాయము కఫజ్వరమును పోగొట్టును.

మూ. ధాన్యత్రికటు సిన్ధూత్థ ముద్గతణ్డుల యోజితః
భృష్టశ్చ హిఙ్గుతైలాభ్యాం సమణ్డో౽ష్టగుణ స్స్మృతః. ౨౧౩

తా:—వేయించిన పెసలు నాలుగు పాళ్ళు, వేయించినబియ్యము యెనిమదిభాగములు, నీళ్ళు పదునాలుగుపాళ్ళు, ఇటుల వీని నన్నింటినొకటిగజేర్చి పక్వముజేయుచు ధనియాలు, త్రికటుకములు, సైంధవలవణము, ఇంగువ వీనిని తైలముచే వేయించి పై మండమునందు కలుపవలయును. దీనిని అష్టగుణమండమందురు.

మూ. దీపనః ప్రాణదో వస్తి శోధనో రక్తవర్ధనః
జ్వరజి త్సర్వదోషఘ్నో మణ్డోఽష్టగుణ ఉచ్యతే. ౨౧౪

తా:—అష్టగుణమండము అగ్నిదీప్తికరముగను, ప్రాణశక్తిని కలిగించునదిగను, వస్తిశోధకముగను, రక్తమును వృద్ధిచేయునదిగను, జ్వరమును పోగొట్టునదిగను, సమస్తదోషములను హరించునదిగను నుండును.

వాతపిత్త జ్వర హరక్వాథాః

మూ. ఛిన్నోద్భవా పర్పటవారివాహ భూనిమ్బ శుణ్ఠీ జనితః కషాయః
సమీర పిత్తజ్వర జర్జరాణామ్ కరోతి భద్రం ఖలు పఞ్చభద్రః. ౨౧౫

తా:—తిప్పతీగ, పర్పాటకము, తుంగగడ్డలు, నేలవేము, శుంఠి, వీనికషాయము వాతపిత్తజ్వరముచే పీడింపబడినవారికి ఆరోగ్యమును కలిగించును. దీనిని పంచభద్రి కషాయమందురు.

మూ. పఞ్చమూల్యమృతా ముస్తా విశ్వాభూనిమ్బసాధితః
కషాయ శ్శమయత్యాశు వాయు మాయుభవం జ్వరమ్. ౨౧౬

ఇతివైద్యజీవనాత్.

తా:—ముయ్యాకుపొన్న, కోలపొన్న, ములక, వాకుడు, పల్లేరు, తిప్పతీగ, తుంగగడ్డలు శుంఠి, నేలవేము, వీనికషాయము వాతపిత్తజ్వరమును శీఘ్రముగ పోగొట్టును.

మూ. త్రిఫలా కాశ్మరీ రాస్నా రాజవృక్షాటరూషకైః
శృతమమ్బుహరే త్తూర్ణం వాతపిత్తోద్భవం జ్వరమ్: ౨౧౭

ఇతిబృన్దాత్.

తా:—త్రిఫలములు, పెగ్గుమ్మడు, రాస్న, రేలగిజరు, అడ్డసరము వీని కషాయము వాతపిత్తజ్వరమును హరించును.

అథవాతశ్లేష్మజ్వరే

మూ. సింహీ యవానీ ఛిన్నానాం క్వాథ శ్చపలయా యుతః
కఫవాత జ్వరశ్వాస శూల పీనస కాసజిత్॥ ౨౧౮

తా:—వాకుడు, ఓమము, తిప్పతీగ, వీనికషాయమునందు పిప్పలి చూర్ణమును చేర్చి సేవించినచో కఫవాతజ్వరము, శ్వాస, శూల, పీనస, దగ్గు ఇవి నశించును.

మూ. క్షుద్రామృతా నాగర పుష్కరాహ్వైః
కృతః కషాయః కఫమారుతోత్తరే
సశ్వాస కాసారుచి పార్శ్వశూలే
జ్వరే త్రిదోష ప్రభవేపి శస్యతే. ౨౧౯

తా:—వాకుడు, తిప్పతీగ, శుంఠి, పుష్కరమూలము, వీని కషాయము శ్వాస, కాస, అరుచి. ప్రక్కనొప్పి, ఈ యుపద్రవములతో కూడుకొనియుండు వాతశ్లేష్మజ్వరమును, త్రిదోషజ్వరమును. హరించును,

మూ. ఆరగ్వధ కణామూల ముస్తా తిక్తాభయాకృతః
క్వాథశ్శమయతి క్షిప్రం జ్వరం వాతకఫోద్భవమ్. ౨౧౯

తా:—రేలగిజరు, మోడి, తుంగగడ్డలు, కటుకరోహిణి, కరకకాయ వీని కషాయము వాత కఫజ్వరమును అతిశీఘ్రముగ హరించును.

మూ. ముస్తా పర్పటకం శుణ్ఠీ గుడూచీ చ దురాలభా
కఫవాతాఽరుచి చ్ఛర్ది దాహ శోష జ్వరాపహా॥ ౨౨౧

తా:—తుంగగడ్డలు, పర్పాటకము, శుంఠి, తిప్పతీగ, దురదగొండివేళ్ళు, వీనికషాయము కఫవాతములు, అరోచకము, వాంతి, తాపము శోష, జ్వరము వీనిని హరించును.

మూ. భూనిమ్బ ముస్తా కటుకీ గుడూచీ
దురాలభా పర్పట నాగరాఖ్యైః
క్వాథం మరుచ్ఛ్లేష్మహరం వదన్తి
సూర్యో యథా నాశయతేఽన్ధకారమ్॥ ౨౨౨

తా:—నేలవేము, తుంగగడ్డలు, కటుకరోహిణి, తిప్పతీగ, దురదగొండివేరు, పర్పాటకము శుంఠి, వీని కషాయము సూర్యుడంధకారమును నశింపజేయునటుల వాత శ్లేష్మజ్వరమును నశింప జేయును.

పిత్తశ్లేష్మజ్వరే అమృతాష్టక కషాయః

మూ. అమృతారిష్టకటుక ముస్తేన్ద్రి యవనాగరైః
పటోల చన్దనాభ్యాఞ్చ పిప్పలీ చూర్ణయుక్ శృతః॥ ౨౨౩
అమృతాష్టక మేతచ్చ పిత్తశ్లేష్మ జ్వరాపహమ్
ఛర్ద్యరోచక హృల్లాస దాహతృష్ణా నివారణమ్. ౨౨౪

తా.—తిప్పతీగ, వేపపట్ట, కటుకరోహిణి, తుంగగడ్డలు, కొడిశపాల, శుంఠి, చేదుపొట్ల, చందనము వీనికషాయమునందు పిప్పలీ చూర్ణమును కలిపిసేవించిన యెడల పిత్తశ్లేష్మజ్వరము, వాంతి. అరోచకము, శీకరింత, తాపము, దప్పి. ఇవి నశించును.

పటోలాదిక్వాథః

మూ. పటోలం చన్దనం మూర్వా పాఠా తిక్తామృతా కణా
పిత్తశ్లేష్మ జ్వరచ్ఛర్ది దాహ కణ్డూ విషాపహః. ౧౧౫

తా:—చేదుపొట్ల, చందనము, చాగ, విషబొద్ది, కటుకరోహిణి, తిప్పతీగ, పిప్పళ్ళు, వీని కషాయము పిత్తశ్లేష్మజ్వరము, వాంతి, తాపము, దురద, విషదోషము అను వీనిని పోగొట్టును.

మూ. పటోలం పిచుమన్దశ్చ త్రిఫలా మధుకం బలా
సాధితోఽయం కషాయస్స్యా త్పిత్తశ్లేష్మభవేజ్వరే. ౧౧౬

తా:—చేదుపొట్ల, వేపపట్ట, త్రిఫలములు, అతిమధురము, బలామూలము, వీనికషాయము పిత్తశ్లేష్మజ్వరమును హరించును.

తిక్తాదిక్వాథః

మూ. తిక్తోశీర బలా ధాన్య పర్పటామ్బోధరైః కృతః
క్వాథః పునస్సమాయాతం జ్వరం శీఘ్రం నివారయేత్ ౧౧౭

తా:—కటుకరోహిణి, వట్టివేళ్ళు, బల, ధనియాలు, పర్పాటకము, తుంగగడ్డలు, వీని కషాయము పునరావర్తక జ్వరమును శీఘ్రముగ హరించును.

మూ. కణ్టకార్యమృతా భార్గీ నాగరేన్ద్ర యవాసకమ్
భూనిమ్బం చన్దనం ముస్తా పటోలం కటురోహిణీ. ౧౧౮
కషాయం పాయయే దేతం పిత్తశ్లేష్మ జ్వరాపహమ్
దాహతృష్ణా రుచీహిక్కా కాసహృ త్పార్శ్వశూలహృత్ ౧౧౯

తా:—వాకుడు, తిప్పతీగ, గంటుభారంగి, శుంఠి, కొడిశపాలగింజలు, దురదగొండివేరు, నేల వేము, చందనము, తుంగగగడ్డలు, చేదుపొట్ల, కటుకరోహిణి, వీనికషాయము పిత్తశ్లేష్మజ్వరము, తాపము, దప్పి, అరోచకము, ఎక్కిళ్ళు, దగ్గు, ప్రక్కనొప్పి, వీనినిహరించును.

మూ. లోహిత చన్దన పద్మక ధాన్య చ్ఛిన్నరుహా పిచుమన్దకషాయః
పిత్తకఫజ్వర దాహపిపాసా వాంతి వినాశ హుతాశకరస్స్యాత్. ౧౨౦

తా:—రక్తచందనము, పద్మకము, ధనియాలు, తిప్పతీగ, వేపపట్ట వీనికషాయము పిత్తశ్లేష్మజ్వరము, తాపము, తప్పి, వాంతి వీనిని హరించి అగ్నిదీప్తిని కలిగించును.

లాజమణ్డః.

మూ. లాజైర్వా తణ్డులైర్భృష్టైర్లాజమణ్డః ప్రకీర్తితః
శ్లేష్మపిత్తహరో గ్రాహీ పిపాసాజ్వరజిన్మతః. ౨౩౧

తా:—వరిపేలాలయందైనను, వేయించిన బియ్యమునందైనను, పదునాలుగుపాళ్లు నీటినిబోసి కాచి వడియగట్టుకొనిన నయ్యది లాజమండమనబడును. లాజమండము శ్లేష్మపిత్తములను హరించునదిగను, గ్రాహిగను, దప్పితోగూడిన జ్వరమును హరించునదిగను నుండును.

సన్నిపాతచికిత్సా.

మూ. సన్నిపాతజ్వరే పూర్వం కుర్యాదాశు కఫాపహామ్
పశ్చాచ్ఛ్లేష్మణి సంక్షీణే శమయేత్పిత్తమారుతౌ. ౨౩౨

తా:—సన్నిపాతజ్వరమునందు తొలుత శీఘ్రముగ కఫహరమైన చికిత్సను చేయవలయును. కఫము హరించిన పిమ్మట పిత్తవాతములను శమింపజేయనలయును.

మూ. లఙ్ఘనం వాలుకాస్వేదో నస్యం నిష్ఠీవనం తథా
అవలేహోఽఞ్జనం చైవ ప్రాక్ప్రయోజ్యం త్రిదోషజే. ౨౩౩

తా:—సన్నిపాతమునందు మొదటనే లంఘనము, ఇసుకతో కాపడము చేయుట, నస్యము, నిష్ఠీవనము, అవలేహము, అంజనము అను నీ చికిత్సలను చేయవలయును.

మూ. త్రిరాత్రం పఞ్చరాత్రం వా దశరాత్ర మథాపివా
లఙ్ఘనం సన్నిపాతేషు కుర్యా దారోగ్య దర్శనాత్. ౨౩౪

తా.—సన్నిపాత జ్వరమునందు మూడు దినములుగాని, అయిదు దినములుగాని, పదిదినములుగాని, జ్వరముతగ్గి ఆరోగ్య లక్షణములు కలుగువరకుగాని లంఘనము చేయించవలయును.

మూ. క్రియాయాస్తు గుణాలాభే క్రియామన్యాం ప్రయోజయేత్
పూర్వస్యాంశాన్త వేగాయాం నక్రియా సఙ్కరోహితః. ౨౩౫

తా:—ఒక చికిత్స వలన గుణము కనపడనిచో నాచికిత్సా వేగము ఉపశమించిన పిమ్మట మరియొక చికిత్సను చేయవలయును. ఏలయన క్రియా సాంకర్యము హితకరమైనదికాదు.

మూ. తప్తాయోలాంఛనం పఞ్చతాల్వాదిషు త్రిదోషజే
రుద్రాభిషేకభూదేవభోజన గ్రహజాప్యతః
మన్త్ర రక్షాదిభిః కార్యా సన్నిపాతే ప్రతిక్రియా. ౧౩౭

తా:—సన్నిపాతజ్వరమునందు కాల్చిన యినుప శలాకతో సంప్రదాయమననుసరించి దౌడలు మొదలగు నైదుచోట్ల రక్షలు వేయుట, రుద్రాభిషేకము, బ్రాహ్మణభోజనము, నవగ్రహజపము, మంత్రప్రయోగములు, రక్షాకర్మ మొదలగు ప్రతిక్రియల నన్నిటిని చేయవలయును.

పాచనమ్.

మూ. కణ్టకారీద్వయం శుణ్ఠీ ధాన్యకం సురదారుచ
ఏభిశ్శృతం పాచనంస్యా త్సర్వజ్వర నివారణమ్.

తా:—వాకుడు, ములక. శుంఠి, ధనియాలు, దేవదారు, వీని కషాయము ఆమమును పచింప జేసి సర్వజ్వరములను పోగొట్టును.

మూ. ఖర్పర భృష్టపటస్థిత కాఞ్జిక సంసిక్త వాలుకాస్వేదః
శమయతి వాతకఫామయ మస్తకశూలాఙ్గభేదాదీన్. ౧౩౮

య:—ఇసుకను బాణలిలో వేయించి గుడ్డలో మూటగట్టి పుల్లనీళ్ళతో తడిపి స్వేదనము చేసినయెడల వాతకఫవ్యాధులు, తలనొప్పి, ఒడలునొప్పులు, ఇవి శమించును.

నస్యమ్.

మూ. మాతులుఙ్గార్ద్రికరసం కోష్ణం త్రిలవణాన్వితమ్
అన్యద్వా సిద్ధవిహితం నస్యం తీక్ష్ణం ప్రయోజయేత్. ౧౩౯

తా:—మాదీఫలములరసము, అల్లపురసము, వీనిని కొంచెము వెచ్చజేసి సైంధవలవణము, బిడాలవణము, సౌవర్చలవణము, వీనినిచేర్చిన నస్యమునుగాని, వృద్ధవైద్యులుపదేశించిన మఱియేయితర తీక్ష్ణమైన నస్యమునుగాని ప్రయోగించవలయును.

మూ. తేన ప్రభిద్యతే శ్లేష్మా ప్రభిన్నస్తు ప్రసిచ్యతే
శిరోహృదయ కణ్ఠాస్య పార్శ్వరుక్చోపశామ్యతి. ౧౪౦

తా:— పూర్వోక్త నస్యకర్మవలన ఘనీభవించియుండు శ్లేష్మముకరిగి స్రవించును. అందువలన శిరస్సు, హృదయము, కంఠము, నోరు, ప్రక్కలు యీప్రదేశములయందలి బాధ తగ్గును.

మూ. మధూకసార సిన్ధూత్థ వచోషణ కణాస్సమాః
శ్లక్ష్ణం పిష్ట్వామ్భసా నస్యం కుర్యాత్సంజ్ఞా ప్రబోధనమ్. ౧౪౧

తా:—ఇప్పచేవ, సైంధవలవణము, వస, మిరియాలు. పిప్పళ్ళు, వీనిని నీటితో మెత్తగనూరి ఆ ముద్దను గుడ్డలోబెట్టి నాలుగైదు చుక్కలు నాసారంధ్రములందు పిండినచో మూర్ఛితుడైనవానికి స్మృతికలుగును.

మూ. సైన్ధవం శ్వేతమరిచం సర్షపాః కుష్ఠపిప్పలీ
బస్తమూత్రేణ పిష్టాని నస్యం తన్ద్రానివారణమ్. ౨౪౧

తా:—సైంధవలవణము, తెల్లమిరియాలు, ఆవాలు, చెంగల్వకోష్టు, పిప్పళ్ళు, వీనిని మేకమూత్రముతో నూరి పై విధముగ నస్యకర్మను చేసినయెడల కునికిపాటుహరించును.

నిష్ఠీవనమ్.

మూ. ఆర్ద్రికస్వరసోపేతం సైన్ధవం సకటుత్రయం
ఆకణ్ఠం ధారయేచ్చాస్యే నిష్ఠీవేచ్చ పునఃపునః. ౨౪౩
తేనాస్య హృదయాచ్ఛ్లేష్మా మన్యాపార్శ్వ శిరోగలాత్
లీనోహ్యాకృష్యతే శుష్కో లాఘవం చాస్య జాయతే. ౨౪౪

తా:—సైంధవలవణము, త్రికటుకచూర్ణము వీనిని అల్లపు రసముతో కలిపి నోటినిండ పోసికొని కొంచెముసేపు అట్లే ఉంచుకొని పిమ్మట ఉమియవలయును. ఇట్లు పలుమారు చేయుచుండవలయును. ఇట్లుచేయుటవలన రొమ్ము, మన్య (పెడతలనరము) శ్వాసకోశములు, శిరస్సు,కంఠము, ఈ ప్రదేశములందు లీనమై శుష్కించియుండు కఫము కరగి బయట వెడలును. అందువలనశరీర లాఘవము కలుగును.

మూ. కట్ఫలం పౌష్కరం శృఙ్గీ కృష్ణాచ మధునా సహ
శ్వాసకాసజ్వరహర శ్రేష్ఠో లేహః కఫాన్తకః ౨౪౫

తా:— కాయఫలము పుష్కరమూలము, కర్కాటకశృంగి, పిప్పళ్ళు వీనిని సూక్ష్మచూర్ణముచేసి తేనెతో కలిపి సేవించినయెడల శ్వాస, కాస, జ్వరము, వీనినిహరించును. కఫమును హరించుటలో నియ్యది అత్యుత్తమమైనది.

అష్టాంగావలేహికా

మూ. కట్ఫలం పౌష్కరం శృఙ్గీ వ్యోషం యాసశ్చ కారవీ
శ్లక్ష్ణం చూర్ణీకృతం చైతన్మధునా సహలేహయేత్. ౨౪౬

ఏషావలేహికా హన్తి సన్నిపాతం సుదారుణమ్
హిక్కాం శ్వాసంచ కాసంచ కణ్ఠరోధంచ ఘుర్ఘురమ్
ఏతద్యోజ్యం కఫోద్రోకే చూర్ణమార్ద్రికజై రసైః. ౨౪౭

తా:— కాయఫలము, పుష్కరమూలము, కర్కాటకశృంగి, త్రికటుకములు, దురదగొండి వేళ్ళు, నల్లజిలకర వీనినిసూక్ష్మచూర్ణముగావించి తేనెతో కలిపి సన్నిపాతరోగులకు యిప్పించవలయును. ఈయవలేహిక భయంకరమగు సన్నిపాతము, ఎక్కిళ్ళు, శ్వాస, కాస, గొంతులో కఫముఅడ్డగించుట గొంతులో గురగురమనుధ్వని అను వీనిని పోగొట్టును. కఫము యెక్కువగనున్నప్పుడీ చూర్ణమును అల్లపు రసముతో కలిపి యిప్పించవలయును. ఈచూర్ణమును అల్లపురసముతో నూరి గుటికలుచేసియుంచుకొని యెప్పటికప్పుడు మాత్రనుపొడిచేసి తేనెలో కలిపిగాని పాలలో చాదిగాని యిప్పించుట సంప్రదాయమై యున్నది.

సన్నిపాతే అఞ్జనం నస్యఞ్చ

మూ. శిరీషబీజ గోమూత్ర కృష్ణా మరిచ సైన్ధవైః
అఞ్జనంస్యా త్ప్రబోధాయ సరసోన శిలా వచైః. ౨౪౮

తా:— దిరిశెనపుగింజలు, పిప్పళ్ళు, మిరియాలు, సైంధవలణము, తెల్లపాయలు, మనశ్శిల, వస వీనిని సూక్ష్మచూర్ణముచేసి గోమూత్రముతో నూరి నేత్రములయందు అంజనము వేయవలయును, పైవస్తువులను గోమూత్రముతో నూరి కణికలుచేసియుంచుకొని యెప్పటికప్పుడు గోమూత్రముతోగాని నీటితోగాని చాది కండ్లలో వేయుట సంప్రదాయమైయున్నది. ఈయంజనమువలన మాంద్యమునశించి చురుకుదనముకలుగును.

మూ. కస్తూరీ మరిచం వాజిలాలాచ మధునాఞ్జనమ్
తన్ద్రాం నివారయత్యాశు వ్యోషప్రధమనం తథా. ౨౪౯

తా:— కస్తూరి, మిరియాలు, వీనినిగుఱ్ఱపుజొల్లుతో నూరి తేనెతో కలిపి నేత్రములయందంజనము వేసినను, త్రికటుకములను సూక్ష్మచూర్ణముగావించి దానిని గొట్టముద్వారా నాసారంధ్రములయందూదినను మత్తుహరించి ప్రబోధముగలుగును.

అఞ్జనోద్ధూలనే

మూ. తురఙ్గలాలాసహితామనశ్శిలా నిహన్తి తన్ద్రాం సకృదఞ్జనేన
బబ్బూలపత్రాణి హరీతకీ చ సంస్వేదితా స్వేదవికార హన్త్రీ. ౨౫౦

తా:— శుద్ధిచేసిన మనశ్శిలను గుఱ్ఱపు జొల్లుతో నూరి నేత్రములకు అంజనమువైచినయెడల కునికిపాటు నశించును. తుమ్మఆకు, ఆవిరినఉడికించియెండించిన కరకకాయలచూర్ణము ఈ రెంటిని శరీరమునకు మర్దనముచేసినయెడల అతిస్వేదము (యెక్కువగ చమటపట్టుట) నశించును.

మూ. భూనిమ్బ కటుకా కుష్ఠం కారవీన్ద్రియవ శ్శటీ
ఏతాని సమభాగాని సూక్ష్మచూర్ణాని కారయేత్. ౨౫౧

ప్రస్వేదే కణ్ఠరోధేచ సన్ధిమర్దనమిష్యతే
ఏతదుద్ధూలనం శ్రేష్ఠం సన్నిపాతహరం పరమ్. ౨౫౨

తా:—నేలవేము, కటుకరోహిణి, చెంగల్వకోష్టు, నల్లజిలకర, కొడిశపాలగింజలు, కచ్చోరాలు వీనిని సమభాగములుగ గ్రహించి సూక్ష్మచూర్ణము చెసి సంధులయందు మర్దనము చేసినయెడల అతిస్వేదము, కంఠరోధము, సన్నిపాతము ఇవి నశించును.

మూ. స్వేదోద్గమే భృష్టకులత్థచూర్ణై రుద్ధూలనం శస్తమితి బ్రువన్తి
జీర్ణం శకృ ద్గో ర్లవణస్యభాణ్డం స్వేదాపహం గుణ్డన ముత్తమంహి.

తా:—అధికముగ చమటపట్టుచుండినయెడల వేయించిన ఉలవల చూర్ణమును శరీరముపై చల్లి రుద్దుచుండవలయును, దానిచే అతిస్వేదము నశించును. పాతదియగు ఆవుపేడ చూర్ణము, పాతదియగు ఉప్పు పోసియుంచిన కుండయొక్క చిల్లపెంకులు వీనిని మెత్తగా నూరి శరీరముపై చల్లి రుద్దినయెడల అతిస్వేదము నశించును.

మూ. పాదయోర్హస్తయోర్మూలే కణ్ఠకూపేచ గణ్డయోః
స్వేదే భృష్టకులత్థానాం చూర్ణ ఘర్షణ మాచరేత్. ౨౫౪

తా:—వేయించిన ఉలవల చూర్ణమును పాదములయందును చేతులయందును కంఠకూపమునందును చెక్కిళ్ళయందును రుద్దవలయునని ఈగ్రంథమునందే స్థలాంతరమున చెప్పబడినదాని నిటవ్రాయడమైనది.

మూ. యవానికా వచా శుణ్ఠీ పిప్పలీ కారవీ తథా
ఏతై రుద్ధూలనం శస్తం త్రిదోషోత్థే జ్వరే నృణామ్. ౨౫౫

తా:—వాము, వస, శుంఠి, పిప్పళ్ళు, నల్లజిలకర వీనిని సూక్ష్మచూర్ణముజేసి శరీరముపై చల్లి రుద్దినయెడల సన్నిపాతజ్వరమునందు కలుగు అతిస్వేదము నశించును.

మూ. కిరాతం కటుకా పథ్యా కణా కాయఫలం వచా
ఉద్ధూలనం త్రిదోషేచ సదా శైత్యేచ శస్యతే ౨౫౬

“ఇతివృద్ధవాగ్భటాత్”

తా:—నేలవేము, కటుకరోహిణి, కరక్కాయవలుపు, పిప్పళ్ళు, కాయఫలము వస వీనిసూక్ష్మచూర్ణము శరీరముపై చల్లిరుద్దినయెడల సన్నిపాతజ్వరమునందు కలుగుచెమట శైత్యము ఇవినశించును

మూ. విషభాగో భవేదేకో మరీచాత్త్రిగుణో మతః
ఆరణ్యోపలజం భస్మ షోడశాంశ సమన్వితమ్. ౨౫౭

ఏకత్ర మిలితం చూర్ణం ధూర్తస్వరస భావితమ్
ఆతపే శోషితం తచ్చ శీతం స్వేదహరం పరమ్. ౨౫౮

తా.—శుద్ధిచేసిన నాభిఒకభాగము, మిరియాలుమూడుభాగములు, ఏరుపిడకలబూడిద పదునారుభాగములు వీనిని సూక్ష్మచూర్ణము చేసి ఉమ్మెత్తఆకురసముతో భావనజేసి ఎండించి శరీరముపై మర్దనము చేసినయెడల సన్నిపాతజ్వరమునందుగలుగు శైత్యము, చెమట ఇవి నశించును.

మూ. అథవా చణకా భృష్టా యవానీ చూర్ణ మిశ్రితాః
వచోషణరజోయుక్తాః స్వేదసంశోషణా మతాః. ౨౫౯

తా:—వేయించిన శనగలు, వాము, వస, మిరియాలు వీనిని సూక్ష్మచూర్ణముచేసి శరీరమునకు మర్దనము చేసినయెడల సన్నిపాతజ్వరమునందుకలుగు అతిస్వేదమునశించును.

సన్నిపాతే జిహ్వాయాం లేపః.

మూ. ఉచ్ఛుష్కాం స్ఫుటితాం జిహ్వాం ద్రాక్షయా మధుపిష్టయా
ప్రలేపయే త్సఘృతయా సన్నిపాతాత్మకే జ్వరే. ౨౬౦

తా:—సన్నిపాతజ్వరమునందు నాలుకయెండి పగుళ్లుబారియున్నయెడల ద్రాక్షను తేనెతో నూరి కొంచెము నేతితోకలిపి నాలుకకు పూయవలయును.

స్వర్ణముక్తాదిగుటిక.

మూ. సువర్ణ ముక్తా రజత ప్రవాలైః కస్తూరికా కుఙ్కుమ రోచనశ్చ
వరాట రుద్రాక్ష మధూక బిల్వం కుష్ఠశ్చ ఖర్జూర పునర్నవాచ. ౨౬౧

ద్రాక్షా కణానాగర పుత్రజీవీ సారఙ్గ శృఙ్గం కతకస్యబీజమ్
ఏరణ్డమూలం శరపఙ్ఖశ్చ మయూరికా శ్వేతపునర్నవాచ.
స్తన్యేన పిష్ట్వా కురు సన్నిపాతే లేపం సదా సర్వగదం నిహన్తి. ౨౬౨

తా:—సువర్ణభస్మము, మంచిముత్యపుభస్మము, రజతభస్మము, ప్రవాళభస్మము, కస్తూరి, కుంకుమపువ్వు, గోరోచనము. వరాటభస్మము, రుద్రాక్ష, అతిమధురము, మారేడు. చెంగల్వకోష్టు, ఖర్జూరపుకాయ, ఎఱ్ఱగలిజేరు, ద్రాక్ష, పిప్పళ్ళు, శుంఠి, పుత్రజీవిగింజలు, శృంగభస్మము, చిల్లగింజ, ఆముదపువేరు, వెంపలివేరు, తెల్లఆవాలు, నెమలిఈకలభస్మము, తెల్లగలిజేరు, వీనిని సమభాగములుగ

గ్రహించి చన్నుపాలతో నూరి నాలుక పైపూయుచుండినయెడల సన్నిపాతజ్వరమువలనగలుగు జిహ్వాదోషములన్నియు నశించును.

పఞ్చముష్టికయూషః.

మూ. యవ కోల కులుత్థానాం ముద్గమూలకయో రపి
ఏకైకం ముష్టిమాదాయ పచేదష్టగుణే జలే. ౨౬౩

పఞ్చముష్టిక ఇత్యేష వాతపిత్తకఫాపహః
శస్యతే గుల్మశూలేచ శ్వాసే కాసే క్షయే జ్వరే. ౨౬౪

తా:—యవలు, రేగుకాయలు, ఉలవలు, పెసలు, ముల్లంగి, వీనిని ఒక్కొకటి పలము వంతున గ్రహించి యెనిమిదిరెట్లనీటిలో వైచి యూషముసవలె కాచవలయును. దీనిని పంచముష్టిక యూషమనియెదరు. దీనిని త్రిదోషప్రకోపము, గుల్మము, శూల, శ్వాస, కాస, క్షయ, జ్వరము వీనియందుపయోగించవలయును.

సప్తముష్టికయూషః

మూ. కులిత్థ యవ కోలైశ్చ ముద్గైర్మూలక శుష్కకైః
శుణ్ఠీ ధాన్యకయుక్తైశ్చ యూషః శ్లేష్మానిలాపహః
సప్తముష్టిక ఇత్యేష సన్నిపాత జ్వరాఞ్జయేత్. ౨౬౫

తా:—ఉలవలు, యవలు, రేగుపండ్లు, పెసలు, ఎండుముల్లంగి, శుంఠి, ధనియాలు, వీనిచే పైవిధముగ సిద్ధముచేయబడినకట్టుకు సప్తముష్టికయూషమని పేరు. ఇది కఫవాతములను సన్నిపాతజ్వరమును పోగొట్టును.

సిద్ధార్థాది ప్రలేపః.

మూ. సిద్ధార్థకో వచాహిఙ్గు కరఞ్జ స్సురదారుచ
మఞ్జిష్ఠా త్రిఫలా శ్వేతా కటభీత్వక్కటుత్రయమ్. ౨౬౬

ప్రియఙ్గుశ్చ శిరీషశ్చ నిశా దార్వీ సమాంశతః
అజామూత్రేణ సంపిష్టో గోమూత్రైర్వాఽథ చూర్ణితః
సర్వజ్వరం నిహన్త్యాశు సిద్ధార్థాది ప్రలేపకః. ౨౬౭

తా:— తెల్లావాలు, వస, ఇంగువ, కానుగ, దేవదారు, మంజిష్ఠ, త్రిఫలములు, తెల్లగరికె, మాల్కాంగినీపట్ట, త్రికటుకములు, ప్రేంకణము, దరిశనపుపట్ట, పసుపు, మానిపసుపు, వీనినన్నింటిని

సమభాగములుగ గ్రహించి మేకసంచితముతోగాని ఆవుపంచితముతోగాని నూరి లేపము చేసినయెడల సన్నిపాతాది సర్వజ్వరములను హరించును.

క్వాథః ద్వాత్రింశదఙ్గకషాయః

మూ. భార్గీ భూనిమ్బ నిమ్బైర్ఘన కటుక వచావ్యోష వాసా విశాలా
రాస్నానన్తా పటోలీ సురతరు రజనీ పాటలాటరూషకైశ్చ
బ్రాహ్మీదార్వీ గుడూచీత్రివృదతివిషా పుష్కర త్రాయమాణైః
వ్యాఘ్రీ సింహీ కలిఙ్గై స్త్రిఫలశఠియుతైః కల్పిత స్తుల్యభాగైః. ౨౬౮

క్వాథో ద్వాత్రింశదాఖ్య స్త్ర్యధికదశమహాసన్నిపాతాన్నిహన్యా-
చ్ఛూలంకాసాదిహిక్కా కసనగుదరుజాధ్మాన విధ్వంసకారీ
ఊరుస్తమ్భాన్త్రవృద్ధిం గలగదమరుచిం సర్వసన్ధిగ్రహార్తిం
మాతఙ్గం యో సిహన్యాన్మృగరిపురివచేద్రోగజాలం తథైవ. ౨౬౯

తా:—గంటుభారంగి, నేలవేము. వేపపట్ట, తుంగగడ్డలు, కటుకరోహిణి, వస, త్రికటుకములు, అడ్డసరము, వెట్టిపుచ్చవేరు, రాస్న, పెద్దసుగంధపాల, చేదుపొట్ల, దేవదారు. పసుపు కలిగొట్టువేరు, దుందిలమువేరు, నల్లారిఆకు, మ్రానిపసుపు, తిప్పతీగ, తెగడ, అతివస, పుష్కరమూలము, కలుక్రానుగ, వాకుడువేరు, ములకవేరు, కొడిశపాలగింజలు, త్రిఫలములు, కచోరాలు వీనిని సమభాగములుగ గ్రహించి క్వాథచూర్ణముచేసి కషాయము పెట్టించి త్రాగించినయెడల త్రయోదశ సన్నిపాతములు, శూల, కాస, ఎక్కిళ్ళు, అర్శస్సు, పొట్టఉబ్బరము, ఊరుస్తంభము, అంత్రవృద్ధి, కంఠరోగము, అరుచి, సంధివాతము ఇవి నశించును.

అష్టాదశాఙ్గకషాయః

మూ. భూనిమ్బ దారు దశమూల మహౌషధాబ్ద
తిక్తేన్ద్రబీజ ధనికేభకణాకషాయః
తన్ద్రా ప్రలాప కసనారుచి దాహ మోహ
శ్వాసాదియుక్తమఖిలజ్వరమాశుహన్యాత్. ౨౭౦

తా:—నేలవేము, దేవదారు, దశమూలములు, శుంఠి, తుంగముస్తలు, కటుకరోహిణి, కొడిశపాల, ధనియాలు, గజపిప్పళ్ళు వీని కషాయము కునికిపాటు, ప్రలాపము, దగ్గు, అరుచి, తాపము మోహము, శ్వాసము మొదలగు నుపద్రవములతో కూడికొనియుండు సన్నిపాతజ్వరమును హరించును

పఞ్చతిక్తకషాయః

మూ. క్షుద్రా పౌష్కర భూనిమ్బ గుడూచీ విశ్వభేషజైః
పఞ్చతిక్తక నామోఽయం క్వాథోహన్త్యష్టధాజ్వరమ్. ౧౨౧

తా:—వాకుడు, పుష్కరమూలము, నేలవేము, తిప్పతీగ, శుంఠి అను నీ యైదింటికషాయము నకు పంచతిక్త కషాయమని పేరు, ఈ కషాయము అష్టవిధ జ్వరములను హరించును.

దార్వ్యాదికషాయః

మూ. దార్వ్యమ్బుద స్తిక్త ఫలత్రికఞ్చ క్షుద్రా పటోలీ రజనీచ నిమ్బః
క్వాథం విదధ్యా జ్జ్వరసన్నిపాతే నిశ్చేతనే పుంసి నిబోధనార్థమ్. ౧౨౨

తా:—మ్రానిపసుపు, తుంగగడ్డలు, కటుకరోహిణి, త్రిఫలములు, వాకుడు, చేదుపొట్ల పసుపు, వేపపట్ట, వీనికషాయము సన్నిపాతజ్వర వేగముచే స్మృతితప్పినవానికి స్మృతినికలిగించును.

గ్రన్థ్యాదిక్వాథః

మూ. గ్రన్థీన్ద్రిజామరతరు కృమిశత్రుభార్ఙ్జీ
భృంగ త్రికట్వనల కట్ఫల పౌష్కరాణామ్
రాస్నాభయా బృహతికాద్వయదీప్యభూత-
కేశీకిరాతక నచా చవికావృకీణామ్. ౧౨3

క్వాథోహన్యా త్సన్నిపాతాన్సమగ్రాన్
బుద్ధిభ్రంశం స్వేదశైత్య ప్రలాపాన్
శూలాధ్మానం విద్రధిం శ్లేష్మవాతాన్
వాతవ్యాధీ న్సూతికానాఞ్చ తద్వత్. ౧౨౪

తా:—మోడి, కొడిశపాల, దేవదారు, విడంగములు, గంటుభారంగి, లవంగపట్ట, త్రికటుకములు, చిత్రమూలము, కాయఫలము లేక తక్కోలములు, పుష్కరమూలము, రాస్నా, కరకవలుపు, ములక, వాకుడు, వాము, జటామాంసి, నేలవేము, వస, చవ్యము, విషబొద్ది వీనికషాయము సన్నిపాత జ్వరములు, సన్నిపాతజ్వరములయందుగలుగు చిత్తవిభ్రమము, అతిస్వేదము, శైత్యము, ప్రలాపము, శూల, కడుపుఉబ్బరము, విద్రధి, కఫవాతములు, సూతికావాతములు వీనినిహరించును.

అర్కాదిక్వాథః

మూ. అర్కానన్తా కిరాతామరతరు రసనా సిన్దువారోగ్రగన్ధా
తర్కారీ శిగ్రు పఞ్చోషణ ఘుణదయితా మార్కవాణాం కషాయః
సద్యస్తీవ్రాం స్త్రిదోషా నపహరతి ధనుర్మారుతం దన్తబన్ధమ్
శైత్యం గాత్రేషు గాఢం శ్వసనకసనకం సూతికావాతరోగాన్. ౧౭౫

తా:—జిల్లేడువేరు, సుగంధపాల, నేలవేము, దేవదారు, రాస్న, వావిలి, వస, తక్కిలి, మునగపట్ట, పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, అతివస, గుంటగలగరాకు అను వీని కషాయము త్రిదోషప్రకోపము, ధనుర్వాతము, దంతబంధము (పండ్లు గిటకరించుకొనిపోవుట) సర్వాంగ శైత్యము, శ్వాస, కాస, సూతికావాతరోగములు వీనిని హరించును.

అన్యచ్చ

మూ. అర్కగ్రన్థిక శిగ్రు దారు చవికా నిర్గుణ్డికా పిప్పలీ
రాస్నాభృఙ్గ పునర్నవానలవచా భూనిమ్బ శుణ్ఠీకృతః
క్వాథస్సంహరతి త్రిదోషమఖిలం స్వాపానిలం సూతికా
నానామారుత శైత్యశాన్తికృదపస్మార స్మరత్ర్యమ్బకః ౧౭౬

తా:—జిల్లేడువేరు, మోడి, మునగపట్ట, దేవదారు, చవ్యము, వావిలి, పిప్పళ్ళు, రాస్న గుంటకలగర, గలిజేరు, చిత్రమూలము, వస, నేలవేము, శుంఠి అను వీని కషాయము సమస్త సన్నిపాతములు,తిమ్మిరి (సుప్తివాతము) సూతికావాతములు, శైత్యము, అపస్మారము వీనిని పోగొట్టును.

దశమూలాద్యష్టాదశాఙ్గకషాయః

మూ. దశమూలీ శఠీ శృఙ్గీ పౌష్కరం సదురాలభమ్
శుణ్ఠీ కుటజబీజఞ్చ పటోలం కటురోహిణీ. ౧౭౭
అష్టాదశాఙ్గఇత్యేష సన్నిపాతజ్వరాపహః
కాసహృద్గ్రహ పార్శ్వార్తి శ్వాసహిక్కా వమీహరః. ౧౭౮

తా:—దశమూలములు, కచోరాలు, కర్కాటకశృంగి, పుష్కరమూలము, దురదగొండివేరు, శుంఠి, కొడిశపాలగింజలు, చేదుపొట్ల, కటుకరోహిణి అను వీని కషాయము సన్నిపాతజ్వరములు, కాస, గుండెపట్టినటులుండుట, పార్శ్వశూల, శ్వాస, ఎక్కిళ్ళు, వాంతి వీనిని బోగొట్టును.

మూ. లశునం తిక్తకం కాణ్డం భార్ఙ్జీచాతివిషా తథా
నరమూత్రేణ చ క్వాథః సన్నిపాతే సుదారుణే. ౧౭౯

తా:—వెల్లుల్లి, నేలవేము, భారంగి, అతివస, వీనిని నరమూత్రమునందు కషాయము పెట్టించి యిప్పించిన భయంకరములగు సన్నిపాతములను హరించును.

సన్ధికాదీనాం చికిత్సా

మూ. సన్ధిసే హితమస్తి లఙ్ఘనవిధి స్స్వేదోపనాహాదికమ్
రూక్షంకర్మ సమగ్రమేవ విహితం కుర్యాద్యవాగూరసమ్
మూలీపఞ్చక కల్కకల్పిత మిదం సన్మాగధీమిశ్రితమ్
కౌలత్థేన రసేన సైన్ధవయుతం పేయఞ్చవిశ్వౌషధమ్. ౨౮౦

తా:—సంధికసన్నిపాతమునందు లంఘనము, రూక్షములగు ఉపనాహాది స్వేదకర్మలు అను నీచికిత్సలను చేసి యవాగువునుగాని, మాంసరసమునుగాని, లఘుపంచమూలకల్కముచే సిద్ధము చేయబడిన ఉలవకట్టునందు శుంఠి, పిప్పళ్ళు, సైంధవలవణము. వీనిచూర్ణమును గలిపిగాని త్రాగించవలయును. "బలాసేరూక్షస్వేదః" అను ప్రమాణము ననుసరించి సంధులయందు కఫమధికముగ చేరియుండు కారణమున రూక్షస్వేదమునే చేయవలయును.

మూ. రాస్నా గుడూచీ శఠివృద్ధదారు సురాహ్వవిశ్వా త్రిఫలావరీభిః
క్వాథం పిబేద్గుగ్గులు సమ్ప్రియుక్తం సమస్తసన్ధిగ్రహ సన్నిపాతే. ౨౮౧

తా:—రాస్న, తిప్పతీగ, కచోరాలు, వృద్ధదారు, దేవదారు, శుంఠి, కరక, తాడి, ఉసిరిక, పిల్లిగడ్డలు, వీనికషాయమునందు శుద్ధగుగ్గులు చూర్ణమునుకలిపి సేవించిన సంధికసన్నిపాతమునశించును.

మూ. రస్నా శుణ్ఠీ గుడూచీ సహచరజలదాభీరుపథ్యాసురాహ్వై
స్తిక్తాకర్చూరవాసానిలరిపుసహితైః పఞ్చమూలీ ద్వయేన
ఏభిర్ద్రవ్యైః కషాయ స్త్వరితమపహరేత్పీతమాత్రః ప్రభాతే
మన్యా స్తమ్భాన్త్రవృద్ధిం జ్వరపిటక కటీసన్ధిసర్వాఙ్గ పీడాః. ౨౮౨

తా:—రాస్నా, శుంఠీ, తిప్పతీగ, గోరింటవేరు, తుంగముస్తలు, పిల్లిగడ్డలు, కరకవలుప్పు దేవదారు, కటుకరోహిణి, కచోరాలు, అడ్డసరము, ఆముదపువేరు, దశమూలములు వీనికషాయమును ప్రాతఃకాలమునసేవించిన మన్యాస్తంభము (మెడప్రక్కనరములుపట్టుట), అంత్రవృద్ధి, జ్వరము, పిటికలు, కటిప్రదేశము, సంధులు వీనియందుగలనొప్పులు, ఒడలునొప్పులు ఇవి నశించును.

మూ. అమృతోరుబూకవిశ్వా సురతరు రాస్నా హరీతకీ క్వాథః
సకలసమీరణరోగా న్ప్రాతస్సద్యో హరేత్పీతః. ౨౮౩

తా:—తిప్పతీగ, ఆముదపువేరు, శుంఠీ, దేవదారు, రాస్న, కరకవలుప్పు, వీనికషాయమును ప్రాతఃకాలమునసేవించిన సమస్తవాతరోగములు నశించును.

మూ. గ్రన్థిక కలితరు పథ్యాకృతమాల శివాటమూషకై ర్విహితః
ఏరణ్డతైలయుక్తః క్వాథో హన్యాన్మరున్మాన్ద్యమ్. ౨౮౪

'అథాన్తకస్యాసాధ్యత్వాదౌషధంనాస్తి.'

తా:—మోడి, తానికాయవలుపు. కరకవలుపు. రేలగుజ్జు, ఉసిరికవరుగు, అడ్డసరము వీని కసాయమునందు ఏరండతైలమును చేర్చి సేవించిన యెడల వాత వ్యాధులు, అగ్నిమాంద్యము ఇవి నశించును అంతక సన్నిపాతము అసాధ్యమగుటవలన చికిత్సలు వివరింపబడలేదు.

రుగ్దాహస్యచికిత్సా

మూ. జలధర మలయజ నాగరసవాలకోశీర పర్పటైః క్వథితమ్
యః పిబతి పయఃశీతం శామ్యతి రుగ్దాహక స్తస్య. ౨౮౫

తా:—తుంగముస్తలు, చందనము, శుంఠి, కురువేరు, వట్టివేరు, పర్పాటకము వీనికసాయము ను శృతశీతముగ సేవించినయెడల రుగ్దాహసన్నిపాతము శమించును.

మూ. బదరీపల్లవలేపః శ్రీఖణ్డారిష్టఫేనసంయుక్తః
దాతవ్యః పదతలయో రుగ్దాహక సన్నిపాతఘ్నః. ౨౮౬

తా:—రుగ్దాహసన్నిపాతమునందు వేపాకును దంచి కొంచెము నీరు పోసి చిలికి తీసిన నురుగతోడ, చందనము, రేగుఇగుళ్ళు వీనిని బాగుగనూరి కలిపి అరకాళ్ళయందు పూసినయెడల రుగ్దాహము శమించును.

మూ. పర్యుషితధాన్యసలిలం ప్రాతః పీతం సశర్కరం పుంసామ్
అన్తర్దాహంశమయతి ప్రవృద్ధమపి తత్క్షణాదేవ. ౨౮౭

తా:—రాత్రులయందు ధనియాలను నీటిలో నానవైచి ఉదయముననే బాగుగపిసికి వడియ గట్టి ఆనీటియందు చక్కెరనుకలిపి త్రాగినయెడల అంతర్దాహము శమించును. దీనినే ధాన్యకహిమ మందురు.

మూ. బ్రాహ్మీ ద్రాక్షా జలధర వచోశీర శమ్పాక తిక్తా
పథ్యా ధాత్రీ కలితరు బలా నిమ్బ కోశాతకీభిః
భూనిమ్బాద్యో భవతి సహితః పఞ్చమూలీద్వయేన
పీతః క్వాథః సకల పవనవ్యాధి రుగ్దాహహన్తా. ౨౮౮

తా:—పల్లారియాకు, ద్రాక్ష, తుంగముస్తలు, వస, వట్టివేరు, రేలగిజురు, కటుకరోహిణి,

కరకవలువు, ఉసిరికవరుగు, తాడివలుపు, బల, వేపపట్ట, చేదుబీర, నేలవేము, దశమూలములు అను వీని కషాయము సమస్త వాతవ్యాధులను, రుగ్దాహసన్నిపాతమును హరించును.

మూ. అగురు ఘనసార సల్లక కరరుహ నత నీర చన్దనై ర్యుక్తః
రుగ్దాహ సన్నిపాతం నిహన్తి మధుమిశ్రితో ధూపః. ౨౮౯

తా:— అగరు, పచ్చకర్పూరము, శిలారసము, నఖముచిప్పలు, గ్రంథితగరము, కురువేరు, చందనము వీని చూర్ణమును తేనెతో కలిపి ధూపము వైచిన రుగ్దాహసన్నిపాతము శమించును.

మూ. నిర్గుణ్డీ పురసహితః సిద్ధార్థక నిమ్బ సంయుక్తః
సర్జరసేన సమేతో ధూపో రుగ్దాహకం హన్తి. ౨౯౦

తా:—వావిలివేరు, గుగ్గులు, తెల్లఆవాలు, వేపఆకు, సర్జరసము, (తెల్లగుగ్గిలము) వీనిని పొడి చేసి ధూపమువైచినయెడల రుగ్దాహసన్నిపాతము శమించును,

మూ. పయోధరాభ్యాం కుశలాం సురూపాం నవయౌవనామ్
ప్రమదాం స్వభుజాశ్లేషై ర్భజేద్రుగ్దాహమూర్ఛితః ౨౯౧
ప్రహ్లాదఞ్చాస్యవిజ్ఞాయ తాం స్త్రీమపనయే త్పునః
హితంచ భోజయేదన్నం యేనాప్నోతి సుఖం మహత్. ౨౯౨
"భావప్రకాశాత్"

తా:—సుస్తనియు, సుందరియునగు యువతిని ఆలింగనము చేసికొనినయెడల రుగ్దాహము నశించును. ఇట్లు ఆలింగనమును ఆహ్లాదము కలుగువరకుచేయించి పిమ్మట రోగికి కామోద్రేకము కలిగినయెడల స్త్రీని వెంటనే అటనుండి వేరుపరచవలయును. హితాహారము నొసంగవలయును. ఇచ్చట మూలమునందుండు "అన్నం" అనుపదమునకుద్రవరూపమైన యవాగ్వాదులనిగ్రహించవలయును. ఇటుల చేయుటవలన రోగికి దాహాదులు శమించి సౌఖ్యము కలుగును.

చిత్తవిభ్రమచికిత్సా.

మూ. పథ్యా పర్పట కటుకా మృద్వీకా దారు జలద భూనిమ్బాః
శమ్యాక పటోల శివా క్వాథ శ్చిత్తభ్రమంహన్తి ౨౯౩

తా:—కరకవలుపు, పర్పాటకము, కటుకరోహిణి, ద్రాక్ష, దేవదారు, తుంగముస్తలు, నేలవేము, రేలగిజరు, చేదుపొట్ల, ఉసిరికవరుగు వీనికషాయము చిత్తవిభ్రమ సన్నిపాతమును హరించును.

మూ. హరీతకీ పర్పట హారహూరా శమ్యాకపుష్పీ కటుకా పయోదైః
శమ్యాక దేవాహ్వయ భారతీభిశ్చిత్తభ్రమం హన్తి కృతః కషాయః

తా:—కరకవలుపు, పర్పాటకము, ద్రాక్ష, శంఖపుష్పి, కటుకరోహిణి, తుంగముస్తలు శెలగిజరు, దేవదారు, వల్లారి ఆకు వీనికషాయము చిత్త విభ్రమసన్నిపాతమును పోగొట్టును.

మూ. కణోషణోగ్రా లవణోత్తమాని కరఞ్జబీజం ప్రమదామలాని
పథ్యాక్ష సిద్ధార్థక హిఙ్గు శుణ్ఠీయుతాని బస్తామ్బువిమిశ్రితాని ౨౯౫
పిష్ట్వా గుటీయం నయనే విధేయా ప్రచేతనేతి ప్రథితాన్వితార్థా
చిత్తభ్రమాపస్మృతి భూతదోష శిరోక్షిరోగభ్రమనాశహేతుః.

తా:—పిప్పళ్ళు, మిరియాలు, వస, సైంధవలవణము, కానుగగింజలు, ప్రియంగు(ప్రేంకణము) కరకవలుపు, తాడివలుపు, తెల్లఆవాలు, ఇంగువ, శుంఠి వీనిని మేకమూత్రముతో నూరి కణికలుచేసి నేత్రములయందంజనమునైచినయెడల చిత్తవిభ్రమ సన్నిపాతము, అపస్మారము, భూతదోషము, శిరోరోగము, నేత్రరోగములు, భ్రమ అనునివినశించును. దీనికి ప్రచేతనగుటికయను పేరు స్మృతిప్రదయగుటచే సార్థకమగుచున్నది.

శీతాఙ్గస్యచికిత్సా

మూ. భాస్వన్మూలం జీరకవ్యోషభార్ఙ్గీ వ్యాఘ్రీశుంఠీ పుష్కరం గోజలేన
సిద్ధంసద్యశ్శీతగాత్రార్తి మోహశ్వాస శ్లేష్మోద్రేకకాసాన్నిహన్తి. ౨౯౬

తా:—జిల్లేడువేరు, జీలకర, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, భారంగి, వాకుడు, శుంఠి, పుష్కరమూలము వీనిని గోమూత్రమునందు నైచి కషాయముకాచి త్రాగించినయెడల శీతాంగసన్నిపాతము, మోహము, శ్వాసము, కఫాధిక్యము, కాస ఈరోగములు నశించును.

మూ. రస విష మరిచ మహేశప్రియఫలభస్మైకభూచతుర్వసుభిః
భాగైర్మిత ముద్ధూలనమిదమతిస్వేదశైత్యహరమ్. ౨౯౭
'భావప్రకాశాత్'

తా.—పాదరసము ఒకభాగము, నాభి ఒకభాగము, మిరియాలు నాలుగు భాగములు, ఉమ్మెత్తకాయలభస్మము యెనిమిదిభాగములు, వీనిని చూర్ణముచేసి శరీరమునందు చల్లిరుద్దినయెడల శీతాంగసన్నిపాతమునందు గలుగు అతిశైత్యము, అతిస్వేదము నశించును.

తాన్ద్రికచికిత్సా.

మూ. జ్వరే ప్రథమముత్పన్నే చక్షుర్భ్యాం నైవ పశ్యతి
తన్ద్రిక సన్నిపాతోఽయం కష్టసాధ్యోభవేత్తతః. ౨౯౮

తా:—తాంద్రిక సన్నిపాతజ్వరము జనించగనే నేత్రములకు మత్తుగలిగి దృష్టినశించును. ఈ సన్నిపాతజ్వరము అటుపిమ్మట కష్టసాధ్యముగనుండును.

మూ. భార్ఙ్గీ పుష్కర పథ్యా నిదిగ్ధికా నాగరామృతాక్వాథః
అపనయతి తన్ద్రిక మిమం నిస్సంశయం ప్రగేపీతః. ౨౯౯

తా:—గంటుభారంగి, పుష్కరమూలము, కరకవలుపు, వాకుడు, శుంఠి, తిప్పతీగ అను వీని కషాయమును ప్రాతఃకాలమున సేవించిన తాంద్రిక సన్నిపాతము నిస్సంశయముగ నశించును.

మూ. రాస్నా మనశ్శిలైలాఞ్జనమేతత్తన్ద్రికేఽపీష్టమ్
అమృతా పటోల వాసా వ్యోషయుత స్తన్ద్రికే క్వాథః. 300

తా:—తాంద్రిక సన్నిపాతమునందు రాస్న, మనశ్శిల, ఏలకులు వీనిని నీటితో నూరి కణికెలుచేసి ఉంచుకొని నేత్రములయందంజనము వేయవలయును. మఱియు తిప్పతీగ, చేదుపొట్ల, అడ్డసరము. శుంఠి, పిప్పళ్ళు. మిరియాలు వీని కషాయమును త్రాగించవలయును.

మూ. కుష్ఠ గవాక్షీ నాగర మరిచ నిశాద్వయ వచాకణాయుక్తమ్
బస్తసలిలేన పిష్టం తన్ద్రికనిఘ్నం భవేన్నస్యమ్. 30౧

తా:—చెంగల్వకోష్టు, పాపరవేరు, శుంఠి, మిరియాలు, పసుపు, మ్రానిపసుపు, వస. పిప్పళ్ళు వీనిని మేకమూత్రముతో నూరి నస్యము చేసినయెడల తాంద్రిక సన్నిపాతము నశించును.

కణ్ఠకుబ్జచికిత్సా.

మూ. త్రికటుక కలిఙ్గ కటుకా హారీతకీ విభీతకామలకైః
ధ్వంసయతి కణ్ఠకుబ్జం వృష రజనీద్వయయుతః క్వాథః. 30౨

తా:—త్రికటుకములు, కొడిశపాలగింజలు, కటుకరోహిణి, కరకవలుపు, తాడివలుపు, ఉసిరికవరుగు, అడ్డసరము, పసుపు, మ్రానిపసుపు వీనికషాయము కంఠకుబ్జ సన్నిపాతమును హరించును.

మూ. శృఙ్గీ వత్సక చేతకీ ఘన శఠీ భూనిమ్బ భార్ఙ్గీ నిశా
తిక్తా పుష్కర చిత్రకైస్సమరిచైర్వ్యాఘ్రీవృషా మిశ్రితైః
ధాత్రీ దారు విభీతకైశ్చ చవికా విశ్వా కణా కట్ఫలైః
పీతః కృన్తతి కణ్ఠకుబ్జమచిరాత్కోష్ణః కషాయస్త్వహా. 303

తా:—కర్కాటకశృంగి, కొడిశపాలగింజలు, కరకవలుపు, తుంగముస్తలు, కచోరాలు, నేలవేము, గంటుభారంగి, పసుపు, కటుకరోహిణి, పుష్కరమూలము, చిత్రమూలము, మిరియాలు, వాకుడు, అడ్డసరము, ఉసిరికవరుగు, దేవదారు, తానికాయవలుపు, చవ్యము, శుంఠి, పిప్పళ్ళు, కాయఫలము వీనికషాయమును కదుష్ణముగ పానముచేసినయెడల కంఠకుబ్జసన్నిపాతము నశించును.

మూ. అవనయతి కర్ణకుబ్జం కృష్ణాపామార్గబీజజనస్యమ్
అథ హన్తి సలిల సహితం త్రికటుక కటుతుమ్బినీ నస్యమ్. ౩౦౪

తా:—పిప్పళ్ళు, ఉత్తరేణిగింజలు, వీనినిగాని, త్రికటుకములు, చేదు సొరగింజలు, వీనిని గాని. నీటితోనూరి నస్యముచేయించినయెడల కంఠకుబ్జ సన్నిపాతము నశించును,

కర్ణకస్యచికిత్సా.

మూ. రక్తస్రావో జలౌకాభి ర్ఘృతపానఞ్చ యుజ్యతే
కర్ణగ్రన్థివినాశార్థ మాయుర్వేదవిదాంవర! ౩౦౫

తత్ర రక్తం హరేత్క్షిప్రం జలౌకాభి రనన్తరమ్
త్రిఫలాసర్పిషఃపానం కార్యం జీర్ణఘృతస్యచ. ౩౦౬

ముద్గపర్ణనిభా పృష్ఠే రక్తవర్ణా తథోదరే
షడఙ్గులప్రమాణేన జలౌకా భద్రికామతా. ౩౦౭

తా:—కర్ణిక సన్నిపాతమునందు జనించు కర్ణమూలమునందలి వాపు నశించుటకు జలగలచే రక్తమును దీయించి త్రిఫలాఘృతమునుగాని పురాణఘృతమునుగాని పానము చేయించవలయును. ఇచ్చట రక్తమును దీయుటకు భద్రికయను జలగను ఉపయోగించవలయును. వీపు పైభాగమున పెసర ఆకువలె పచ్చగను పొట్టక్రింది భాగమున యెర్రగను ఆఱంగుళముల పొడవును గలిగియుండుజలగభద్రిక యనబడును.

మూ. ప్రదేహాః కఫపిత్తఘ్నాః కార్యాస్సంశమనానిచ; ౩౦౮

:తా—కర్ణిక సన్నిపాతమునందు కలుగు కర్ణమూల శోధకు కఫపిత్తములను హరించు లేపములను పైన పూయవలయును.

మూ. రాస్నాబృహతీ పథ్యావ్యోషకటుకా ఘనపుష్కరాహ్వైశ్చ
శృఙ్గీ ధారా బార్ఙ్గీక్వాథః కర్ణకరుజం హరేత్పానాత్. ౩౦౯

తా:—రాస్న, ములక, కగకవలుపు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, కటుకరోహిణి, తుంగముస్తలు, పుష్కరమూలము, కర్కాటక శృంగి, తిప్పతీగె, గంటుభారంగి వీనికషాయము కర్ణిక సన్నిపాతమును హరించును.

మూ. మరీచ దశమూల మగధా ఫలత్రయ నిశా మహౌషధీ తిక్తాః
భూనిమ్బ సైన్ధవయుతః కర్ణకహన్తా భవేత్క్వాథః. ౩౧౦

తా:—మిరియాలు, దశమూలములు, పిప్పళ్ళు, త్రిఫలములు, పసుపు, శుంఠి, కటుకరోహిణి, నేలవేము వీని కషాయమునందు సైంధవలవణము కలిపి సేవించినయెడల కర్ణిక సన్నిపాతమునశించును.

మూ. హిఙ్గు ద్వినిశా విశాలా సైన్ధవ సురదారు కుష్ఠ రవిదుగ్ధైః
దత్తః క్రమేణ లేపో హన్తి మహాకర్ణకగ్రన్థిమ్. ౩౧౧

తా:—ఇంగువ, పసుపు, మ్రానిపసుపు, పాపరవేరు, సైంధవలవణము, దేవదారు, చెంగల్వకోష్టు వీనిని చూర్ణముచేసి జిల్లేడు పాలతోనూరి లేపముచేసినయెడల కర్ణిక సన్నిపాతమునందుజనించు కర్ణమూలగ్రంథి నశించును.

మూ. దశశతకరదుగ్ధారుష్కరత్వక్సమేతమ్
దహన గుడ నికుమ్భాకుష్ఠకాసీనయుక్తమ్
అపనయతి వితీర్ణం లేపనం సప్తరాత్రా-
చ్ఛ్వయథు హరణయుక్తం కర్ణకగ్రన్థిమేతత్. ౩౧౨

తా.—జీడిచెట్టుపట్ట, చిత్రమూలము, బెల్లము, దంతివేరు, చెంగల్వకోష్టు, అన్నభేది వీనిని జిల్లేడుపాలతో నూరి లేపము చేసినయెడల ఏడుదినములలో కర్ణమూలశోధ నశించును,

మూ. అశిశిరజలయుక్తం నావనం కర్ణకార్తా
జనయతి సుఖసిద్ధిం ఘ్రాణరన్ధ్రప్రవేశాత్
లవణపరమకృష్ణా చూర్ణయుక్తం ప్రభాతే
సకల మునిభిరుక్తం వ్యాధివిధ్వంసకారి. ౩౧౩

తా:—సైంధవలవణము పిప్పళ్ళు వీనిచూర్ణమును ఉష్ణోదకముతో కలిపి ప్రాతఃకాలముననే నస్యముచేయించినయెడల కర్ణికసన్నిపాతము నశించును.

మూ. దన్తీ చిత్రకయోర్మూలం స్నుహ్యర్కపయసీ గుడః
భల్లాతకాస్థికాసీసం లేపోభవతి కర్ణకే. ౩౧౪

తా:—నేపాళపువేరు, చిత్రమూలము, బెల్లము, జీడిగింజలు, కాసీసము వీనిని బొంతజెముడుపాలు జిల్లేడుపాలు వీనిచేమర్దించి కర్ణమూలమందు లేపము చేసినయెడల కర్ణమూలశోధ నశించును.

మూ. సనాగరం దేవదారు రాస్నా చిత్రకపేషితమ్
ప్రలేపన మిదం శ్రేష్ఠం గలశోథవినాశనమ్. ౩౧౫

తా:—శుంఠి, దేవదారు, రాస్న, చిత్రమూలము వీనిలేపము గొంతువాపును హరించును.

కులుత్థాది లేపః

మూ. కులుత్థః కట్ఫలం శుణ్ఠీ కారవీచ సమాంశకైః
సుఖోష్ణం లేపనం కార్యం కర్ణమూలే ముహుర్ముహుః, ౩౧౬

తా:—ఉలవలు, కాయఫలము, శుంఠి, నల్లజీలకర వీనిని నీటితోనూరి ఉడికించి సుఖోష్ణముగ లేపము చేసినయెడల కర్ణమూలశోథ నశించును.

మూ. బీజపూరకమూలత్వగ్వహ్నిమన్థస్తథైవచ
శరపుఙ్ఖా శిఖీ తుమ్బీ సకృష్ణావిషముష్టిభిః. ౩౧౭

ప్రలేపోవా హిడిమ్బాభిః శ్వయథౌకర్ణమూలజే
వజ్రముష్టిభవః కన్దః శోథ విధ్వంసనక్షమః ౩౧౮

తా:—మాజీఫలపువేరువలుపు, తక్కలి, తెల్లవెంపలివేరు, చిత్రమూలము, చేదుసొరగింజలు, పిప్పళ్ళు, ముష్టిగింజలు, వీనిలేపము గాని భీమసేనీకర్పూర లేపముగాని కర్ణమూలశోథను హరించును. మఱియు అడవికందను నూరి లేపము చేసినను కర్ణమూలశోథ హరించును.

మూ. కర్కటస్యచ మాంసేన స్వేదనం బన్ధనం తథా
కర్ణమూలభవం శోథం నాశయత్యవిలమ్బితమ్. ౩౧౯

తా:—ఎండ్రకాయ మాంసము నుడికించి దానిచే స్వేదనముచేసి ఆమాంసమునే పైనవేసి కట్టినయెడల కర్ణమూలశోథ నశించును.

మూ. సిద్ధార్థ సైన్ధవవచా గృహధూమవిశ్వైః
పిష్టైర్జలేన నిశయాసహితశ్చ సూక్ష్మమ్
లేపోహితో రుధిరనిష్క్రమణ ప్రతీత
శోఫవ్రణస్య శమనః సరుజశ్చ కర్ణే ౩౨౦

తా:—తెల్లఆవాలు, సైంధవలవణము, వస, కఱదువ్వ, శుంఠి, పసుపు వీనిని నీటితో నూరి లేపముచేసినయెడల రక్తస్రుతిచే గలిగిన వ్రణశోథ నశించును.

భగ్న నేత్రచికిత్సా

మూ. దార్వ్యమ్బుదస్సిక్త ఫలత్రికయష్టి క్షుద్రాపటోలీ రజనీచ నిమ్బః
క్వాథం విదధ్యాజ్జ్వరసన్నిపాతే నిశ్చేతనేపుంసి విబోధనార్థమ్ ౩౨౧

తా:—మానిపసుపు, తుంగముస్తలు, నేలవేము, త్రిఫలములు, వాసదువేళ్ళు, చేదుపొట్ల, పసుపు, వేపపట్ట వీనికషాయము సన్నిపాతజ్వరమును హరించును. మఱియు సన్నిపాతమునందు స్మృతి నిగలిగించును.

మూ. భూనిమ్బ మాక్షీకవచా సహితం హి కుర్యా
ల్లేహం కణోషణ రసోన సురాజికాభిః
నేత్రాఞ్జనఞ్చ లవణోత్తమ పిప్పలీభ్యామ్
నస్యం వచామరిచహిఙ్గు మధూకసారైః ౩౨౨

తా:—నేలవేము, వస, పిప్పళ్ళు, మిరియాలు, వెల్లుల్లి, ఆవాలు వీనిని సూక్ష్మచూర్ణము చేసి తేనెతో కలిపి భగ్ననేత్రసన్నిపాత రోగికి నొసంగవలయును. మఱియు సైంధవలవణమును పిప్పళ్ళను నీటితో నూరి అంజనమును, వస, మిరియాలు, ఇంగువ, ఇప్పచేవ వీనిని నీటితో నూరి నస్యమును జేయవలయును.

మూ. మరిచ తురగగన్ధా మాగధీ సిన్ధుజాతమ్
లశునమధుకసారై రుగ్రగన్ధార్ద్రికాభ్యామ్
ఛగలక జలపిష్టః సంయుత శ్శాస్త్రవిద్భిః
సపదిభవతినస్యో భగ్ననేత్రప్రమాథీ. ౩౨౩

తా:—మిరియాలు, పెన్నేరుగడ్డ, పిప్పళ్ళు, సైంధవలవణము, వెల్లుల్లి, ఇప్పచేవ, వస, అల్లము వీనిని మేకపంచితముతోనూరి నస్యముచేయించిన భగ్ననేత్ర సన్నిపాతము నశించును.

రక్తష్ఠీవిచికిత్సా.

మూ. పర్పట ధన్వయవాసకవాసా భూస్తృణకైః కటుకీ ఫలినీభ్యామ్
శర్కరయా సహితోఽపి కషాయో లోహిత మాస్యగతం వినిహన్తి:

తా:—పర్పాటకము, దురదగొండి, అడ్డసరము, కామంచిగడ్డి, కటుకరోహిణి, ప్రేంకణము, వీనికషాయమునందు చక్కెరనుకలిపి సేవించినయెడల రక్తష్ఠీవి సన్నిపాతమునందు నోటినుండి వెడలు రక్తమును ఆపును.

మూ. జలదాహ్వయ పద్మక పర్పటకై ర్మలయోద్భవ జాతి వరీ మధుకైః
మధు నిమ్బ జలానల చన్దనకైః క్వథితం ముఖరక్తహరం సలిలమ్,౩౨౪

తా:—తుంగముస్తలు, పద్మకాష్టము, పర్పాటకము, రక్తచందనము జాజిపూలు, పిల్లిగడ్డలు అతిమధురము, వేపపట్ట, కురువేరు, చిత్రమూలము, చందనము వీనికషాయమునందు తేనెనుగలిపి సేవించినయెడల రక్తష్ఠీవి సన్నిపాతమునందు కలుగు రక్తవమనమునశించును.

ప్రలాపక చికిత్సా.

మూ. తగర తురగగన్ధా పర్పటీ శఙ్ఖపుష్పీ
త్రిదశ విటపితిక్తా భారతీ భూతకేశీ
జలధరకృతమాల శ్చైతకీ గోస్తనీభ్యామ్
సహ హరతి కషాయో మంక్షు పానా త్ప్రలాపమ్. 3 ౨౬

తా:—గ్రింధితగరము, పెన్నేరుగడ్డ, పర్పాటకము, తెల్లగంటెన, దేవదారు, కటుకరోహిణి, వల్లారిఆకు, జటామాంసి, తుంగముస్తలు, రేల, కరకవలుపు, ద్రాక్ష వీనికషాయము ప్రలాపసన్నిపాతములను శీఘ్రిముగ హరించును.

మూ. జలధర దశమూలం వారి శుణ్ఠీ సమేతమ్
మలయజ కృతమాలం వాసకం పర్పటఞ్చ
సమధరణధృతాంశః క్వాథ ఏష ప్రభాతే
శమయతి సముదీర్ణం పీతమాత్రః ప్రలాపమ్. 3 ౨౭

తా:—తుంగముస్తలు, దశమూలములు, కురువేరు, శుంఠి, చందనము, రేల, అడ్డసరము, పర్పాటకము వీనికషాయమును ప్రాతఃకాలముననే సేవించినయెడల ప్రలాపక సన్నిపాతమునశించును.

జిహ్వాకచికిత్సా

మూ. సింహీ నాగర పుష్కరై స్సకటుకై రాస్నా గుడూచీయుతై
ర్భార్గీ కర్కటశృఙ్గికా శఠిసమై ర్దుస్పర్శవాసాఘనైః
పీతం జిహ్వకహారి వారి భవతి బ్రాహ్మీవచా మిశ్రితైః
ప్రోక్తం వైద్యవరేణ వన్యమునిభి ర్యానిమ్బమిశ్రం శృతమ్. 3 ౨౮

తా:—ములకవేరు, శుంఠి, పుష్కరమూలము, కటుకరోహిణి, రాస్న, తిప్పతీగ, భారంగి, కర్కాటకశృంగి, కచోరాలు, దురదగొండివేళ్ళు, అడ్డసరము, తుంగముస్తలు, వల్లారిఆకు, వస అను వీని కషాయమును పానముచేసినయెడల జిహ్వాక సన్నిపాతము నశించును. ఈ కషాయమునందు వేపవేమునుకూడ చేర్చవలయునని కొందరు మునులు వచించిరి.

మూ. సురతరు కటునిమ్బ రక్ష పథ్యా పటోలీ
రజనియుగలవిశ్వా సింహికా పుష్కరాహ్వాః
సలిలధరగుడూచీ వాసకై స్సర్వమేభిః
ప్రశమయతి కషాయో జిహ్వకం కష్టసాధ్యమ్. 3 ౨౯

తా:—దేవదారు, కటుకరోహిణి, వేపపట్ట, తానికాయవలుపు, కరకవలుపు, చేదుపొట్ల, వసుపు, మ్రానిపసుపు, శుంఠి, ములకవేరు, పుష్కరమూలము, తుంగగడ్డలు, తిప్పతీగ, అడ్డసరము, వీని కషాయము కష్టసాధ్యమైన జిహ్వాక సన్నిపాతమును హరించును.

మూ. తీక్ష్ణద్రవ్యైస్సలవణై ర్మాతులుఙ్గరసప్లుతైః
జిహ్వాయాశ్చ సకృల్లేపః కటుతీక్ష్ణేన సంయుతైః. ౩౩౦

తా:—తీక్ష్ణగుణద్రవ్యములు (అక్కలకర్ర, పిప్పళ్ళు మొదలగునవి) సైంధవలవణము వీనిని మాతులుఙ్గరసముచే నూరి అవనూనెతో కలిపి జిహ్వాయందు లేపముచేసిన యెడల జిహ్వాక సన్నిపాతమందలి జిహ్వాదోషము నశించును.

అభిన్యాసచికిత్సా

మూ. రామఠ నాగరసహితం భృఙ్గరసామ్లం విలేహయేత్ప్రితః
అథ కటుతిక్తోపయుతం భవతి సుఖప్రబోధనం తస్య. ౩౩౧

తా:—ఇంగువ, శుంఠి. మొదలగుకటుద్రవ్యములు, తిక్తరసద్రవ్యములు వీనిని గుంటగలగర రసము, మాతులుంగరసము ఈరెంటితో మర్దించి తేనెతో కలిపి ఒసంగినయెడల అభిన్యాస సన్నిపాతమునందలి మాంద్యము నశించి స్మృతిగలుగును.

మూ. మరిచలవణకృష్ణా భూతకేశీ మధూకైః
కటుఫల మధుకృత్వా కోష్ణనీరేణ నస్యః
ప్రకటయతి వికీర్ణ శ్చాష్టభిర్వా చతుర్భిః
సకల కరణబోధం బిన్దుభి ర్దీయమానః. ౩౩౨

తా:—మిరియాలు, సైంధవలవణము, పిప్పళ్లు, జటామాంసి, ఇప్పచేవ, కాయఫలము, తేనె, వీనిని వెచ్చని నీటిలోకలిపి నాసారంధ్రములయందు నాలుగు బిందువులుగాని యెనిమిది బిందువులుగాని నస్యముచేయించినయెడల అభిన్యాస సన్నిపాత జ్వరమునందు స్మృతిదప్పి యుండువానికి ప్రబోధముకలుగును.

మూ. లశున మరిచ కృష్ణా మాణిమన్థోగ్రగన్ధా
శుకతరుఫలబీజై ర్విశ్వగోమూత్ర పిష్టైః
కఫపవనవికారే రక్తపిత్తప్రభేదే
గదిత మగదవిద్భి ర్నేత్రయోరఞ్జనంస్యాత్. ౩౩౩

తా:—వెల్లుల్లి, మిరియాలు, పిప్పళ్ళు, సైంధవలవణము, వస, దిరిశనపు గింజలు, శుంఠి వీనిని గోమూత్రముతో నూరి కణికలుచేసి యుంచుకొని నేత్రములయందు అంజనము వైచినయెడల కఫవాతములు రక్తపిత్తములు హరించును.

మూ. సంజ్ఞా యస్యనజాయతే చరణయోర్ద్వన్ద్వం సమాదహ్యతే
ఫాలే లోహశలాకయా శశికృతే సర్వక్రియాకర్మణి
శృఙ్గీ ధన్వయవాస పుష్కరజటా భార్ఙ్గీ శఠీ సింహికా
క్వాథః పానవిధానతః కఫహరోఽభిన్యాసవిధ్వంసకః. ౩౩౪

తా:—పూర్వోక్త చికిత్సలవలన అభిన్యాస సన్నిపాత జ్వరపీడితునికి స్మృతికలుగనియెడల పాదములయందు దాహకర్మను చేయవలయును. మరియు ఫాలభాగమునందు అర్ధచంద్రాకృతిగ రక్షచేయవలయును. పిమ్మట కర్కాటకశృంగి, బురదగొండివేరు, పుష్కరమూలము, గంటుభారంగి, కచోరాలు, ములకవేరు వీని కషాయమును పానముచేయించినయెడల కఫము, అభిన్యాస సన్నిపాతము ఇవి నశించును.

మూ, త్రాయన్తీ దశమూల పుష్కరజటావాతారిభిః కారవీ
భార్ఙ్గీస్యా దమృతాటరూషక శఠీ గోమూత్ర సంయోజితః
శృఙ్గీ వ్యోషపునర్నవాభి రచిరా దుష్ణఃకషాయో హరే
త్తోఽభిన్యాసగదం కఫజ్వరహరో నిస్సంశయం పానతః. ౩౩౫

తా:—కలుక్రానుగ, దశమూలములు, పుష్కరమూలము, ఆముదపువేరు, నల్లజిలకర, గంటుభారంగి, తిప్పతీగ, అడ్డసరము, కచోరాలు, కర్కాటకశృంగి, త్రికటుకములు, తెల్లగలిజేరు వీనిని గోమూత్రమునందు కషాయముగాచి సుఖోష్ణముగ సేవించిన యెడల అభిన్యాస సన్నిపాతము కఫజ్వరము ఇవి నశించును.

మూ. మఞ్జిష్ఠా శిఖి బాలబిల్వక శఠీ శుణ్ఠీ కరఞ్జా నిశా
త్రాయన్తీ బృహతీవృషోషణ కణాక్వాథస్తు పేపీయతే
యైః ప్రాతః ప్రణిధాయ లక్షితగదై స్సద్వైద్యరాట్సన్నిధౌ
తస్యాపి ప్రశమం వ్రజన్తి సహసా సర్వాఙ్గజా వ్యాధయః ౩౩౬

తా:—మంజిష్ఠ, చిత్రమూలము, కురువేరు. మారేడుపిందెలు, కచోరాలు, శుంఠి, కానుగ, పసుపు, కలుక్రానుగ, ములకవేరు, అడ్డసరము, మిరియాలు, పిప్పళ్ళు. వీని కషాయమును ప్రాతఃకాలమున సేవించినయెడల అభిన్యాసజ్వరము, సర్వాంగములయందుజనించు యితరవ్యాధులు నశించును.

మూ, సురభిసలిలయుక్త స్సింహికా శ్రీఫలాభ్యామ్
ప్రవరలవణయాసా విశ్వపాషాణ భేదైః
పవనరిపుజటాభి స్సంయుతః క్వాథ ఏషః
ప్రతిదినమపి పీతో హన్త్యభిన్యాస శూలమ్. ౩౩౭

తా:—ములకవేరు, మారేడు, అగరు, సైంధవలవణము, దురదగొండివేరు, శుంఠి, కొండపిండి వేళ్ళు, ఆముదపువేళ్ళు, వీని కషాయమునందు గోమూత్రమును కలిపి ప్రతిదినము పానము చేయుచుండిన యెడల అభిన్యాసజ్వరమునందు గలుగు శూల నశించును.

మూ. శృఙ్గీ భార్గ్యభయాజాజీకణా భూనిమ్బ పర్పటాః
దేవదారు వచాకుష్ఠయాసకట్ఫలనాగరైః ౩౩౮

ముస్త ధాన్యక తిక్తేన్ద్రయవపాఠాహరేణుభిః
హస్తిపిప్పల్యపామార్గ పిప్పలీమూలచిత్రకైః ౩౩౯

విశాలారగ్వధారిష్ట శఠీ బాకుచికాఫలైః
విడంగ రజనీదార్వీ యవానీద్వయ సంయుతైః ౩౪౦

సమాంశై ర్విహితః క్వాథో హింగ్వార్ద్రక రసాన్వితః
అభిన్యాసంజ్వరం ఘోరం హన్తి తన్ద్రాశ్చ తత్క్షణాత్ ౩౪౧

ప్రమేహం కర్ణశూలఞ్చ సన్నిపాతాం స్త్రయోదశ
హిక్కాం శ్వాసఞ్చ కాసఞ్చ తథా సర్వానుపద్రవాన్. ౩౪౨

'అత్ర పూర్వోక్తో భార్గ్యాదిక్వాథః పూర్వోక్తాన్యౌషధానిచ దేయాని'

యావచ్ఛ్వసతే జీవో యావత్క్రామతి భేషజమ్
తావత్క్రియా ప్రకర్తవ్యా దైవస్య కుటిలాగతిః. ౩౪౩

తా:—కర్కాటకశృంగి, గంటుభారంగి, కరకవలుపు, జిలకర, పిప్పళ్ళు, నేలవేము, పర్పాటకము, దేవదారు, వస, చెంగల్వకోష్టు, దురదగొండివేళ్ళు, కాయఫలము, శుంఠి, తుంగగడ్డలు, ధనియాలు, కటుకరోహిణి, కొడిశపాలగింజలు, విషబొద్ది, రేణుకలు, గజపిప్పళ్ళు, ఉత్తరేణువేరు, మోడి, చిత్రమూలము, వెర్రిపుచ్చవేరు, రేలగిజురు, వేపపట్ట, కచోరాలు, బావంచాలు, త్రిఫలములు, వాయువిడంగములు, పసుపు, మానిపసుపు, వాము, కురాసానివాము వీని కషాయమునందు పొంగించిన ఇంగువచూర్ణమును అల్లపు రసమును కలిపి సేవించినయెడల భయంకరమైన అభిన్యాస జ్వరము, కునికిపాటు, ప్రమేహము, కర్ణశూల, త్రయోదశ సన్నిపాతములు, ఎక్కిళ్ళు, శ్వాసము, కాసము, ఇతర జ్వరోపద్రవములు యివి నశించును.

ఈ యభిన్యాసజ్వరమునందు పూర్వోక్తభార్గ్యాది క్వాథమును యితర ఔషధములనుకూడ నుపయోగించవలయును. కాలగతి విపరీతమైనది గనుక ఈ సన్నిపాతజ్వరము అసాధ్యమైనదైనను రోగి ఔషధమును మ్రింగుచుండునంతవరకు చికిత్సలను చేయుచుండవలయును. దైవయోగమువలన రోగి ఒకప్పుడు జీవించినను జీవించ వచ్చును.

వాతోల్బణ సన్నిపాతచికిత్సా-మహాపఞ్చమూలక్వాథః

మూ. పఞ్చమూలీ కషాయన్తు దద్యాద్వాతోల్బణేజ్వరే
భృశోష్ణంవా సుఖోష్ణంవా దృష్ట్వాదోషబలాబలమ్. ౩౪౪

తా:—వాతోల్బణ సన్నిపాతమునందు మహాపంచమూల కషాయమును దోషబలాబలముల ననుసరించి సుఖోష్ణముగ గాని మిక్కిలి ఉష్ణముగగాని యిప్పించవలయును.

పిత్తోల్బణ సన్నిపాత చికిత్సా-పరూషకాదిక్వాథః

మూ. పరూషకఞ్చ త్రిఫలా దేవదారుచ కట్ఫలమ్
చన్దనం పద్మకఞ్చైవ తథాకటుకరోహిణీ. ౩౪౫

పృశ్నిపర్ణీ శృతంస్త్వేభిరుషితం శీతలం జలం
పిత్తోత్తరే నృణామేత త్సన్నిపాతచికిత్సితమ్. ౩౪౬

తా:—చిట్టీతపండ్లు, త్రిఫలములు, దేవదారు, కాయఫలము. రక్తచందనము, పద్మకాష్టము కటుకరోహిణి, మయ్యాకుపొన్న వీనికషాయమును శృతశీతముగ అనగా కాచి చల్లార్చి మరునాడుదయమునవే ఒసంగవలయును.

కిరాతాదిక్వాథః

మూ. కిరాతక్తకం ముస్తం గుడూచీ విశ్వభేషజమ్
పాఠోదీచ్యం మృణాలఞ్చ శృతం పిత్తాధికేపిబేత్. ౩౪౭

తా:—నేలవేము, తుంగముస్తలు, తిప్పతీగ, శుంఠి, విపబొద్ది, కురునేరు, తామరతూడు వీని కషాయము పిత్తోల్బణ సన్నిపాతమును హరించును.

కఫోల్బణ సన్నిపాతచికిత్సా-బృహత్యాదికషాయః

మూ. బృహతీ పౌష్కరం భార్గీ శఠీ శృఙ్గీ దురాలభా
వత్సకస్యతు బీజాని పటోలం కటురోహిణీ. ౩౪౮

బృహత్యాదిగణశ్శస్తస్సన్నిపాతే కఫోత్తరే
శ్వాసాదిషుచ సర్వేషు హితస్సోపద్రవేష్వపి. ౩౪౯

తా:—ములక, పుష్కరమూలము, గంటుభారంగి, కచోరాలు, కర్కాటకశృంగి, దురదగొండి వేరు, కొండిశపాలగింజలు, చేదుపొట్ల, కటుకరోహిణి అను వీని సముదాయమునకు బృహత్యాదిగణమని పేరు. వీనికషాయము శ్వాసాద్యుపద్రవ సహితమైన కఫోల్బణ సన్నిపాతమునుహరించును.

వాతపిత్తోల్బణ సన్నిపాతచికిత్సా-చాతుర్భద్రక క్వాథః

మూ. కిరాతతిక్తకం ముస్తం గుడూచీ విశ్వభేషజమ్
చాతుర్భద్రక మిత్యాహుర్వాతపిత్తోల్బణే జ్వరే. ౩౫౦

తా:—నేలవేము, తుంగముస్తలు, తిప్పతీగ శుంఠి అనునాల్గింటి సముదాయమునకు చాతుర్భద్రికమని పేరు. వీని కషాయము వాతపిత్తోల్బణ సన్నిపాతమును హరించును.

పిత్తకఫోల్బణ సన్నిపాత చికిత్సా-పర్పటాదిక్వాథః

మూ. పర్పటః కట్ఫలం కుష్ఠ ముశీరం చన్దనం జలమ్
నాగరం ముస్తకం శృఙ్గీ పిప్పల్యేషాం శృతం హితమ్
తృష్ణా దాహాగ్నిమాన్ద్యేషు పిత్తశ్లేష్మోల్బణేజ్వరే. ౩౫౧

తా:—పర్పాటకము, కాయఫలము, చెంగల్వకోష్టు, వట్టివేరు, రక్తచందనము, కురువేరు, శుంఠి, తుంగగడ్డలు, కర్కాటకశృంగి, పిప్పళ్ళు వీనికషాయము దప్పి, తాపము, అగ్నిమాంద్యము మొదలగు నుపద్రవములు కలిగియుండు పిత్తశ్లేష్మోల్బణ సన్నిపాతమును హరించును.

వాతపిత్తకఫోల్బణసన్నిపాతచికిత్సా-యోగరాజక్వాథః.

మూ. నాగరం ధాన్యకం భార్ఙ్గీ పద్మకం రక్తచన్దనమ్
పటోలః పిచుమన్దశ్చ త్రిఫలా మధుకం బలా. ౩౫౨

శర్కరా కటుకా ముస్తం గజాహ్వా వ్యాధిఘాతకః
కిరాతతిక్త మమృతా దశమూలీ నిదిగ్ధికా. ౩౫౩

యోగరాజో నిహన్త్యేష సన్నిపాతం త్రికోల్బణమ్
సన్నిపాతసముత్థానం మృత్యుమప్యాగతం జయేత్. ౩౫౪

తా:—శుంఠి, ధనియాలు, గంటుభారంగి, పద్మకాష్టము, రక్తచందనము, చేదుపొట్ల, వేపపట్ట, త్రిఫలములు, అతిమధురము, బల, కటుకరోహిణి, తుంగగడ్డలు, గజపిప్పళ్ళు, రేల. నేలవేము, తిప్పతీగ, దశమూలములు, వాకుడు వీని కషాయమునందు చక్కెరను కలిపి సేవించిన త్రిదోషల్బణ

సన్నిపాతజ్వరము నశించును. ఈ కషాయము మరణావస్థయందుండు రోగినైనను జీవింపకేయును. ఈ కషాయమును యోగరాజ క్వాథమనియెదరు.

వాతోల్బణాది లక్షణములుగల సన్నిపాతములు పదమూడును నిదానమునందు వివరింపబడినవి. కాని చికిత్సలు ఆఱు సన్నిపాతములకు మాత్రమే లభ్యమగుచున్నవి,

అథాఽఽగన్తుజ్వరచికిత్సా

మూ. అభిచారాభిశాపోత్థౌజ్వరౌ హోమాదినాజయేత్
దానస్వస్త్యయనాతిథ్యైరుత్పాతగ్రహపీడనే 3౫౫

తా:—అభిచారజ్వరము, అభిశాపజ్వరము వీనిని హోమాదులచే నివర్తింపజేయవలయును. ఉత్పాతములు, గ్రహబాధలు, వీనివలన గలిగిన జ్వరములను దానము, స్వస్తివాచనము, అతిథిపూజ అను వీనిచే నివర్తింపజేయవలయును.

మూ. భూతవిద్యాసముద్దిష్టై ర్బన్ధావేశన తాడనైః
జయేద్భూతాభిషఙ్గోత్థం మనశ్శాన్త్యాచమానసమ్. 3౫౬

తా:—భూతాభిషంగముచే గలిగిన జ్వరమును భూతవిద్యయందు జెప్పబడిన బంధనము, ఆవేశము, తాడనము, మొదలగు నుపాయములచే పోగొట్టవలయును. మానసిక జ్వరమును మనశ్శాంతికరములగు ఉపాయములచే పోగొట్టవలయును.

మూ. మధూకసారం మరిచం సైన్ధవం పిప్పలీవచా
సంజ్ఞాప్రబోధనం నస్యందేయం భూతజ్వరే సదా. 3౫౭

తా:—భూతజ్వరమునందు స్మృతితప్పియుండువానికి ఇప్పచెక్క, మిరియములు, సైంధవలవణము, పిప్పళ్ళు, వస వీనిచే నస్యము చేయించినయెడల స్మృతిగలిగి భూతజ్వరము నశించును.

మూ. అభిఘాతజ్వరేకుర్యాత్క్రియా ముష్ణవివర్జితామ్
కషాయాన్మధురాన్స్నిగ్ధాన్యథాదోషమథాపివా. 3౫౮

తా:—అభిఘాత జ్వరమునందు ఉష్ణకరములగు ఆహార విహారములను వదలి మధురము, స్నిగ్ధమునగు కషాయములనుగాని, దోషానుగుణములగు కషాయాదులను గాని ఒసంగవలయును.

మూ. అభిఘాతజ్వరో నశ్యేత్పానాభ్యఙ్గేన సర్పిషః
రక్తావసేక మద్యైశ్చ తథా మాంసరసౌదనైః. 3౫౯

తా:—అభిఘాత జ్వరము ఘృతపానమువలనను, ఘృతాభ్యంగమువలనను, రక్తమోక్షణము, మద్యపానము వీని వలనను మాంసరస మిశ్రితములగు ఆహారము వలనను శాంతించును.

మూ. వధబన్ధసమావేశ భగ్ననష్ట సముద్భవాన్
జ్వరానుపాచరేత్పూర్వం మదిరాక్షీరభోజనైః ౩౬౦

తా:—కొట్టుట, కట్టివేయుట, ఆవేశము, విరుగుట, దరివ్యాములు నష్టమగుట మొదలగు కారణములవలన గలిగిన జ్వరములను మద్యపానముచేతను, క్షీరమిశ్రితాహారములచేతను చికిత్సించవలయును.

మూ. ఓషధీగన్ధవిషజౌ విషపిత్తప్రసాదనైః
జయేత్కషాయై ర్మతిమాన్సర్వ గన్ధకృతై ర్భిషక్. ౩౬౧

తా:—ఓషధీగంధమును ఆఘ్రాణించుటవలన గలిగిన జ్వరమును, విషమువలన గలిగిన జ్వరమును, విషహరమైనట్టియు, పిత్తహరమైనట్టియు, చికిత్సలచేతను, సర్వగంధ కషాయములచేతను శమింపజేయవలెను. సర్వగంధకషాయము "చాతుర్జాతకకర్పూర కక్కోలాగరు కుఙ్కుమం లవఙ్గసహితం చైవ సర్వగన్ధంవినిర్దిశేత్" లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, పచ్చకర్పూరము తక్కోలాలు, అగరు, కుంకుమపువ్వు, లవంగాలు అను వీనికి సర్వగంధమని పేరు.

మూ. క్రోధజే పిత్తజిత్కామ్యే నార్య స్సద్వాక్యమేవచ
ఆశ్వాసనేష్టలాభేన వాయోః ప్రశమనేనచ. ౩౬౨

తా:—క్రోధజ్వరమునందు పిత్తహరమైన చికిత్సలను జేయవలయును. కామజ్వరమునందు ప్రియాలింగనము, సద్వాక్యశ్రవణము, ఊరడించుట, ఇష్టప్రాప్తి, వాతహరములగు ఉపచారములు అనునివి హితకరములుగ నుండును.

మూ. హర్షేణచ శమంయాన్తి కామశోక భయజ్వరాః
వ్యాఘ్రచిత్రక ఘాతార్థం స్థాపయే జ్జలమధ్యగమ్
అనయా శీతక్రియయా భయరోగః ప్రశామ్యతి. ౩౬౩

తా:—కామ, శోక, భయ, జ్వరములు మూడును హర్షమును కలిగించుట వలన శమించును, పెద్దపులి, చిరుతపులి వీనిని చూచుటచే గలిగిన భయజ్వరమునందు రోగిని చల్లని నీటియందు కూర్చుండబెట్టవలయును. ఈ శీతోపచారమువలన భయజ్వరమునశించును.

మూ. కామాత్క్రోధజ్వరోనాశం క్రోధాత్కామసముద్భవః
యాతి తాభ్యాముభాభ్యాంవా భయశోకసముత్థితః.
క్షతజే వ్రణజే చాపి క్షతవ్రణచికిత్సితమ్. ౩౬౪

తా:—కామమువలన క్రోధజ్వరమును, క్రోధమువలన కామజ్వరమును, కామక్రోధములు రెంటివలనను భయజ్వరము శోకజ్వరము అనురెండును నశించును. క్షతమువలనను వ్రణమువలనను కలిగినజ్వరమునందు క్షతవ్రణ చికిత్సలను చేయవలయును.

మూ. ఏక ద్వి త్రి చతుర్థఃస్యాద్విషమోఽన్యస్తు జీర్ణకః
ఏతేపఞ్చజ్వరాః పీడాంకుర్వన్తి బహువాసరమ్
విషమజ్వరనాశాయ చికిత్సా వక్ష్యతేఽధునా. ౩౬౫

తా:—ఏకాహికము, ద్వ్యాహికము, తృతీయకము, చతుర్థకము అను విషమజ్వరములును, జీర్ణజ్వరము అను నీయైదును రోగులను చిరకాలము పీడించుచున్నవి. కాబట్టి విషమజ్వర చికిత్సలను జెప్పుచున్నాడను.

మూ. వాతప్రధానం సర్పిర్భి ర్వస్తిభిస్సానువాసనైః
స్నిగ్ధోష్ణైరన్నపానైశ్చ శమయేద్విషమజ్వరమ్. ౩౬౬

తా:—వాతప్రధానమైన విషమ జ్వరముమ ఘృతపానముచేతను, అనువాసన వస్తిప్రయోగముచేతను, స్నిగ్ధములును, ఉష్ణములునగు అన్నపానములచేతను ఉపశమింప చేయవలయును.

మూ. విరేచనేన పయసా సర్పిషా సంస్కృతేన చ
విషమం తిక్తశీతైశ్చ జ్వరం పిత్తోత్తరం జయేత్. ౩౬౭

తా:—పిత్తప్రధానమైన విషమజ్వరమును విరేచనౌషధములు, క్షీరపానను, ఓషధీసంస్కృత ఘృతపానము, తిక్తరసము, శీతవీర్యముగల ద్రవ్యములు వీనిచే శమింపజేయవలయును.

మూ. వమనం పాచనం రూక్ష మన్నపానంచ లఙ్ఘనమ్
కషాయోష్ణంచ విషమజ్వరే శస్తం కఫోత్తరే. ౩౬౮

తా:—కఫప్రధానమైన విషమజ్వరమును వమనము, పాచనౌషధములు, రూక్షములగు అన్నపానములు, లంఘనము, కషాయరసము గలిగియుండు పవార్థములు, వెచ్చని పదార్థములు వీనిచేనుపశమింపజేయవలయును.

సన్తతజ్వర చికిత్సా.

మూ. త్రాయన్తీ కటుకానన్తా సారివాభిః శృతం జలమ్
సన్తతాఖ్యే జ్వరే దేయం వాతాదీనాం నివృత్తయే. ౩౬౯

తా:—కలుకాన్నుగ, కటుకరోహిణి, పెద్దసుగంధిపాల, సుగంధిపాల వీని కషాయము సంతతజ్వరమునందు వాతాదిదోషనివృత్తికొరకుఒసంగవలయును.

ఏకాహికాది జ్వరచికిత్సా.

మూ. వాసా పటోల త్రిఫలా ద్రాక్షా శమ్యాక నిమ్బజః
సమధు స్ససితః క్వాథో హన్యాదై కాహ్నికం జ్వరమ్. ౩౨౦

తా:—అడ్డసరము, చేదుపొట్ల, త్రిఫలములు, ద్రాక్ష, రేలగిజరు, వేపపట్ట వీనికషాయమునందు తేనెను, చక్కెరను చేర్చి సేవించినయెడల ఏకాహికజ్వరమునశించును.

మూ. ఉలూకదక్షిణఃపక్షః సితసూత్రేణ వేష్టితః
ధారణాద్వామకర్ణేతు హరత్యైకాహికం జ్వరమ్. ౩౨౧

తా:—గుడ్లగూబ కుడిప్రక్క రెక్కలోని ఈకెను తెల్లని దారముతోచుట్టి ఎడమ చెవికి కట్టినయెడల ఏకాహిక జ్వరమునశించును.

మూ. ద్రాక్షాపటోలనిమ్బాబ్ద శక్రాహ్వాత్రిఫలామృతాః
జలం జన్తుః పిబేచ్ఛీతమన్యేద్యు ర్జ్వరశాన్తయే. ౩౨౨

తా:—ద్రాక్ష, చేదుపొట్ల, వేపపట్ట, తుంగగడ్డలు, కొడిశపాలగింజలు, త్రిఫలములు, తిప్పతీగ వీనియొక్క చూర్ణమును కషాయముకాచి చల్లార్చిగాని శీతకషాయముగగాని సేవించినయెడల అన్యేద్యుష్కజ్వరము నశించును.

మూ. సశిశిరస్సఘనస్సమహౌషధః సనలదస్సకణస్సనయోధరః
సమధుశర్కరఏషకషాయకో జయతి బాలమృగాక్షి తృతీయకమ్. ౩౨౩

తా:—ఓ బాలమృగాక్షీ! చందనము, తుంగగడ్డలు, శుంఠి, వట్టివేరు, పిప్పళ్ళు, నాగరముస్తలు వీని కషాయమునందు చక్కెరను, తేనెను కలిపి సేవించినయెడల తృతీయకజ్వరము నశించును.

మూ. ఊర్ణనాభిస్థజాలేన కజ్జలంగ్రాహయేత్తతః
అఞ్జయేన్నేత్రయుగలం త్ర్యాహికంతుజ్వరంజయేత్. ౩౨౪

తా:—సాలెవురుగు గూటిదారములను కాల్చి మసిచేసి నీటితో కాటుకవలె నూరి నేత్రములయందు అంజనమువైచినచో త్ర్యాహికజ్వరము నశించును.

మూ. వాసాధాత్రీ స్థిరాదారు ధాన్యనాగరసాధితమ్
సితామధుయుతం కుర్యాచ్చాతుర్థికనివారణమ్. ౩౨౫

తా:—అడ్డసరము, ఉసిరికవరుగు, కోలపొన్న, దేవదారు, ధనియాలు, శుంఠి వీని కషాయమునందు తేనె, చక్కెర వీనిని కలిపి సేవించిన చాతుర్థిక జ్వరము నశించును.

మూ. పథ్యాస్థిరానాగరదేవదారు ధాత్రీవృషైరుత్క్వథితః కషాయః
సితోపలామాక్షికసంప్రయుక్త శ్చాతుర్థికం హన్త్యచిరేణపీతః. ౩౨౬

తా:—కరకవలుపు, కోలపొన్న, శుంఠి, దేవదారు, ఉసిరిక, అడ్డసరము వీని కషాయమునందు తేనెను, కలకండను చేర్చి సేవించినయెడల చాతుర్థికజ్వరము నశించును.

మూ. చాతుర్థికో గచ్ఛతిరామశస్య ఘృతేన జీర్ణేనయుతస్య నస్యాత్
లీలావతీనాం నవయౌవనానాం ముఖావలోకాదివసాధుభావః ౩౨౭

తా:—పొంగించిన యింగువను పురాణఘృతముతో కలిపి నస్యము చేయించినయెడల నూతన యౌవన విలసితలగు విలాసినుల ముఖావలోకనముచే సద్భావము నశించునటుల చాతుర్థికజ్వరము నశించును.

మూ. అఖణ్డిత శరత్కాలకలానిధిసమాననే!
చాతుర్థికహరం నస్యం మునిద్రుమదలామ్బునా. ౩౨౮

తా:—శరత్పూర్ణచంద్రనిభాననా! ఆవిశయాకు రసముచే నస్యముచేయించినయెడల చాతుర్థికజ్వరము నశించును.

మూ. కల్కశ్శిరీషపుష్పస్య రజనీద్వయసంయుతః
నస్యే సర్పిస్సమాయోగా జ్జ్వరం చాతుర్థికంజయేత్: ౩౨౯

తా:—పసుపు, మానిపసుపు, దిరిశనపుపూలు వీనిని ఆవునేతితో నూరి కల్కముచేసి ఒక వస్త్రమునందుంచి నాసారంధ్రములలో పిండినయెడల చాతుర్థికజ్వరము నశించును.

మూ. వినస్త్రేణధృతాదేవీమూలికా కర్ణబన్ధనాత్
చాతుర్థికం జ్వరం హన్తి ద్రోణపుష్పీరసాఞ్జనాత్. ౩౩౦

తా:—వస్త్రములేనివాడై సహదేవియను మూలికను గ్రహించి కర్ణమునందు కట్టుకొనినయెడల చాతుర్థిక జ్వరము నశించును. తుమ్మిపూల రసమును నేత్రములయందంజనము వైచినను చాతుర్థికజ్వరము నశించును.

మూ. కన్యాకర్తితసూత్రేణ త్వపామార్గస్యమూలికా
రవౌ బద్ధా జ్వరంహన్తి తృతీయకచతుర్థకమ్. ౩౩౧

తా:—ఆదివారమునాడు అపామార్గమూలమును గ్రహించి కన్యచే వడుకబడిన సూత్రముచే చుట్టి నడుమునకు కట్టుకొనినయెడల తృతీయకజ్వరము, చాతుర్థికజ్వరము యీ రెండును నశించును.

ఈ యోగమును "అపామార్గజటాకట్యాం లోహితైస్సప్తతన్తుభిః బద్ధావారేరవేస్తూర్ణం జ్వరం హన్తి తృతీయకమ్" ఆదివారమునాడు ఉత్తరేణు వేరును యేడు పేటల యెఱ్ఱదారముచే చుట్టి నడుమునకు కట్టుకొనినయెడల తృతీయకజ్వరము నశించును అని భావప్రకాశమునందును చెప్పబడియున్నది.

మూ. కాకజఙ్ఘా బలా శ్యామా భృఙ్గరాజోఽపమార్గకః
ఏకైకం పుష్యయోగేన బధ్వా చాతుర్థికంహరేత్. ౩౮౨

తా:—వెలమసంధి, బల, పెద్దసుగంధపాల, గుంటగలగర, ఉత్తరేణు వీనిలో దేనినేని పుష్యామీనక్షత్రమునందు గ్రహించి సంప్రదాయానుసారముగ కట్టినయెడల చాతుర్థికజ్వరము నశించును.

మూ. కృష్ణామ్బరే దృఢంబద్ధో గుగ్గులూలూక పుచ్ఛకః
ధూప శ్చాతుర్థికంహన్యా త్తమస్సూర్య ఇవోదితః. ౩౮౩

తా:—తెల్లగుగ్గిలము, గుడ్లగూబతోక ఈ రెంటిని నల్లగుడ్డనకట్టి ధూపము వైచినయెడల సూర్యుడు చీకటిని పోగొట్టునటుల చాతుర్థిక జ్వరమును హరించును.

మూ. కుమారీమూల కర్షైకం పీత్వా కోష్ణజలైర్వమేత్ .
విషమంతు జ్వరంహన్తి వమనేన చిరన్తనమ్. ౩౮౪

తా:—కలబందవేరును ఒక కర్షమెత్తు గ్రహించి కల్కము చేసి నులివెచ్చని నీటిలో కలిపి త్రాగించిన యెడల వాంతియగును. ఇందువలన చిరకాలానుబంధమగు విషమజ్వరము నశించును.

మూ. భవతి విషమహన్త్రీ చేతకీక్షౌద్రయుక్తా
భవతివిషమహన్త్రీ పిప్పలీవర్ధమానా
విషమరుజ మజాజీ హన్తి యుక్తాగుడేన
ప్రశమయతి తథాఽగ్ర్యా సేవ్యమానాగుడేన. ౩౮౫

తా:—కరక్కాయ చూర్ణమును తేనెతో సేవించినను, వర్ధమాన పిప్పలిని సేవించినను, నల్ల జీలకరను బెల్లముతో కలిపి సేవించినను, త్రిఫలచూర్ణమును బెల్లముతో కలిపిసేవించినను విషమ జ్వరము నశించును.

వర్ధమాన పిప్పలీయోగము పరిభాషాప్రకరణమున కల్కకల్పమునందు వివరింపబడియున్నది.

మూ. క్షీరేణ పిప్పలీర్భుక్త్వా క్షీరాన్నం భుఙ్క్తేయతః
దశాహం పఞ్చవృద్ధిఃస్యా దపకర్షస్తథైవచ. ౩౮౬

తా:—విషమజ్వరమునందు వర్ధమాన పిప్పలిని క్షీరానుపానముతో సేవించుచు క్షీరయుక్తాహారమునే భుజించుచుండవలయును.

మూ. సర్పిః క్షౌద్రం శృతంక్షీరం పిప్పల్యా స్సితశర్కరా
పిబేత్ఖజేన మథితం పఞ్చసారమితిస్మృతమ్
విషమజ్వర హృద్రోగ శ్వాస కాస క్షయాపహమ్. ౩౮౬

తా:— నేయి, తేనె, కాచినపాలు, పిప్పళ్లు, తెల్లచక్కెరఅను నీఅయిదింటి నొకటిగచేర్చి బాగుగ కలియునటుల మథించిన యెడల పంచసారమనబడును. ఇయ్యది విషమజ్వరము, హృద్రోగము, శ్వాస, కాస, క్షయ అనువీనినిహరించును.

మూ. నిదిగ్ధికా నాగరకామృతానాం క్వాథంపిబే న్మిశ్రితపిప్పలీకమ్
జీర్ణజ్వరారోచకకాసశూల శ్వాసాగ్నిమాన్ద్యార్దిత పీనసేషు. ౩౮౭

తా:— వాకుడు, శుంఠి, తిప్పతీగ వీనికషాయమునందు పిప్పలీచూర్ణమును కలిపిసేవించినయెడల పురాణ జ్వరము, అరుచి, కాస, శూల, శ్వాస, అగ్నిమాంద్యము, అర్దితవాతము, పీనస ఇవినశించును.

మూ. పటోలయష్టీమధుతిక్తరోహిణీ ఘనాభయాభి ర్విషమజ్వరఘ్నః
కృతఃకషాయ స్త్రిఫలామృతావృషః పృథక్పృథగ్వా విషమజ్వరాపహః
"ఇతి పటోలపంచకం, త్రిఫలాత్రియంచ."

తా:— చేదుపొట్లు, అతిమధురము, కటుకరోహిణి, తుంగగడ్డలు, కరకవలుపు వీని కషాయముగాని, త్రిఫలములు, తిప్పతీగ, అడ్డసరము వీనికషాయముగాని, రెండు కషాయములుచేరిగాని విషమజ్వరమునపహరించును. మొదటి కషాయమునకు పటోల పంచకమనియు, రెండవకషాయమునకు త్రిఫలాత్రియమనియు పేరు.

మూ. ద్రాక్షా లవఙ్గ శుణ్ఠీ త్వగ్ధనికాచ హారీతకీ
మిసీ ముస్తాఽమృతా చైవ కృతమాలకషాయకః. ౩౮౮
వాతపిత్తజ్వరంహన్తి పాచనోలఘుదీపనః
దశభిశ్చైవ ద్రవ్యైస్తై స్సర్వజ్వరవినాశనః. ౩౯౯

తా:— ద్రాక్ష, లవంగములు, శుంఠి, లవంగపట్ట, ధనియాలు, కరకవలుపు, సదాపాకు, తుంగగడ్డలు, తిప్పతీగ, రేలగిజరు, అనునీపది ద్రవ్యములయొక్క కషాయము వాతపిత్తజ్వరమును సమస్త విషమ జ్వరములను హరించును. పాచనము, లఘుత్వము, దీపనము అను వీనిని కలిగించును.

గ్రివ్యాత్తరే

మూ. భార్గ్యబ్ద పర్పటక ధన్వయవాసవిశ్వ
భూనిమ్బ కుష్ఠ కణ సింహ్యామృతా కషాయః
జీర్ణజ్వరం సతతసన్తతకౌ నిహన్యా
దన్యేద్యుకం సహతృతీయ చతుర్థకౌచ. ౦౩౯

తా:—గంటుభారంగి, తుంగగడ్డలు, పర్పాటకము, దురదగొండివేరు, శుంఠి, నేలవేము, చెంగల్వకోష్టు, పిప్పళ్ళు, ములక, తిప్పతీగ అను వీనికషాయము జీర్ణజ్వరమును సతత సంతత అన్యేద్యుష్క తృతీయక చతుర్థక జ్వరములను హరించును.

మూ. భార్ఙీ పర్పట విశ్వ వాసక కణా భూనిమ్బ నిమ్బామృతా
ముస్తా ధన్వయ భేషజై స్తుదశభి ర్హన్తీహ సర్వజ్వరాన్
జీర్ణాన్ధాతుగతాం స్తథాచ విషమాన్సోపద్రవాన్దారుణా
న్క్వాథోఽయం యదియుగ్మ వాసరమితం దత్తోయమాద్రక్షతి, ౩౯౩

తా:— గంటుభారంగి, పర్పాటకము, శుంఠి, అడ్డసరము, పిప్పళ్ళు, నేలవేము, వేపపట్ట, తిప్పతీగ, తుంగముస్తలు, దురదగొండివేరు ఈపదివస్తువుల కషాయము విడువక రెండు దినములు సేవించినయెడల సమస్తజ్వరములు, ధాతుగత జ్వరములు, ఉపద్రవ సహితములైన విషమజ్వరములు అను వీనినిపోగొట్టి మృత్యువునుండి రక్షించును.

మూ. వాఙ్మాధుర్యజితామృతేఽమృతలతా లక్ష్మీశివాభే శివా
విశ్వావిశ్వవరే ఘనోఘనకుచే సింహీచ సింహోదరీ
ఏభిఃపఞ్చభిరౌషధై ర్మధుకణాయుక్తః కషాయఃకృతః
పీతశ్చే ద్విషమజ్వరః కిముతదాతన్వఙ్గినక్షీయతే. ౩౯౪

తా:—తిప్పతీగ, కరక్కాయ, శుంఠి, తుంగగడ్డలు, ములక ఈ యైదింటి కషాయమునందు పిప్పళ్ళచూర్ణము, తేనె వీనిని కలిపి సేవించినయెడల విషమజ్వరములు నశించును.

మూ, అబలే కృతకామబలే చపలే చలదృక్కమలే ఖలురత్నకలే!
అమృతాబ్దశివం మధుమద్విషమే విషమేషువిలాసరతే సుతను! ౩౯౫

తా:—తిప్పతీగ, తుంగగడ్డలు, ఉశిరికవరుగు వీనికషాయమునందు తేనెను కలిపిసేవించినయెడల విషమజ్వరములు నశించును.

మూ. ద్రాక్షామృతా నాగరతోయముష్ణమ్
కృష్ణావిమిశ్రం బహురోగనిఘ్నమ్
శ్వాసఞ్చ శూలం కసనఞ్చ మాన్ద్యమ్
జీర్ణజ్వరఞ్చైవ జలేనతృష్ణామ్. ౩౯౬

తా:—ద్రాక్ష, తిప్పతీగ, శుంఠి వీని కషాయమునందు పిప్పలీ చూర్ణమును కలిపి సేవించినయెడల శ్వాస, శూల, కాస, అగ్నిమాంద్యము, పురాణజ్వరము మొదలగు అనేక వ్యాధులునశించును. ఈ వస్తువులనే షడంగపానీయమువలె సిద్ధముచేసి సేవించినచో దప్పి నశించును.

మూ. దుఃస్పర్శోశీర సింహీఘనమధుకశివాజాజివిశ్వాటరూష
చ్ఛిన్నారేణుకాకషాయ స్సమధుమగధకోవాపితశ్చాష్టమాంశం
దాహం స్వేదఞ్చ శోషం కృమిమసృగ్రుధిరం శైత్యముద్భ్రాన్తచిత్తమ్
శ్వాసం శూలఞ్చ తృష్ణామహరహమసమం హన్తి చాతుర్థికాద్యమ్.

తా:—దురదగొండివేరు, వట్టివేరు, ములకవేరు, తుంగగడ్డలు, అతిమధురము, కరకవలుపు, జిలకర, అడ్డసరము, తిప్పతీగ, రేణుకలు వీనిని ఎనిమిదిరెట్ల నీళ్ళలో వైచి యెనిమిదవభాగము మిగులు నటుల కషాయముగాచి వడకట్టి అందు పిప్పలి చూర్ణమును, తేనెను కలిపి సేవించినయెడల తాపము, అతిస్వేదము, క్షయ, క్రిమిరోగము, రక్తస్రావము, శైత్యము, మనోవ్యాకులము, శ్వాస, శూల, దప్పి, పంచవిధములైన విషమజ్వరములు ఇవి నశించును.

మూ. ముస్తామలకగుడూచీ విశ్వౌషధకణ్టకారికాక్వాథః
పీత స్సకణాచూర్ణ స్సమధుర్విషమజ్వరంహన్తి. ౩౯౮

తా:—తుంగగడ్డలు, ఉసిరికపరుగు, తిప్పతీగ, శుంఠి, వాకుడు వీని కషాయమునందు పిప్పలీ చూర్ణమును, తేనెను కలిపి సేవించినయెడల విషమజ్వరము నశించును.

మూ. దార్వీ దారుకలిఙ్గలోహితలతా శమ్యాకపాఠా శఠీ
శాఙ్గీ విశ్వకిరాతవారణకణా త్రాయన్తికా పద్మకైః
ఉగ్రాధాన్యకనాగరాబ్దసరలైశ్శిగ్రుత్వగమ్భశ్శివా
వ్యాఘ్రీ పర్పట దర్భమూలకటుకానన్తామృతా పౌష్కరైః. ౩౯౯

మూ. క్వాథోహన్తి తృతీయకజ్వరభయం చాతుర్థికంభూతజమ్
ధాతుస్థంవిషమం త్రిదోషజనితం చైకాహికంద్వ్యాహికమ్. ౪౦౦

తా:—మ్రానిపసుపు, దేవదారు, కొడిశపాలగింజలు, మంజిష్ఠ, రేల, విషబొద్ది, కచ్చూరాలు, పిప్పళ్లు, శుంఠి, నేలవేము, గజపిప్పళ్ళు, కానుగపట్ట, పద్మకాష్ఠము, వాము, ధనియాలు, నాగరముస్తలు, సరళదేవదారు, మునగపట్ట, కురువేరు, కరకవలుపు. వాకుడువేరు, పర్పాటకము, దర్భవేళ్ళు కటుకరోహిణి, సుగంధపాల, తిప్పతీగ, పుష్కరమూలము వీని కషాయము, ధాతుగతమైన విషమజ్వరము, త్రిదోషజ్వరము, ఏకాహికజ్వరము, ద్వ్యాహికజ్వరము, తృతీయకజ్వరము, చాతుర్థికజ్వరము భూతజ్వరము వీనినన్నిటిని పోగొట్టును.

మూ. శృఙ్గీ రామఠ రామసేన రజనీ రుగ్రేణుకా రోహిణీ
రాస్నైరణ్డరసోన దారురజనీ రాజద్రుదు రాజీఫలైః
త్రాయన్తీ త్రివృతా హుతాశన నతానన్తామృతాముద్రితా
దన్తీ తుమ్బురు చిత్రతణ్డులతృటీత్వక్తిక్తకనక్తఞ్ఛరైః. ౪౦౧

వాసావత్సకబీజవాసవసురా బల్యావరీవల్లిజం
బ్రాహ్మీ బ్రాహ్మణయష్టివారణకణా విశ్వావయస్థావృషైః
మూర్వామాలవికాసమూలమగధా ముస్తాజమోదాద్వయైః
మిశ్రేయాగురుచన్దనేన్ద్రచవికాస్ఫోతావచా కట్ఫలైః ౪౦౨

ఇత్యేతై ర్దశమూలయుగ్నిగదితః క్వాథశ్చతుష్షష్టికః
శృఙ్గ్యాదిర్మదనాహిసింహభిషజా సర్వామయోన్మూలనే
పుంసామష్టవిధజ్వరార్తిశమనే మన్దాగ్నిసన్ధుక్షణే
సర్వాఙ్గేషు సమీరణద్విపఘటే శార్దూలవిక్రీడితమ్. ౪౦౩

తా:—కర్కాటకశృంగి, ఇంగువ, నేలవేము, పసుపు, చెంగల్వకోష్టు, రేణుకలు, కటుకరోహిణి, రాస్న, ఆముదపువేరు, వెల్లుల్లి, మానిపసుపు, రేలగింజలు, చేమపాట్ల. కలుకారుగ, తెగడవేరు, చిత్రమూలము, గ్రంధితగరము, పెద్దసుగంధపాల, తిప్పతీగ, లక్క, నేపాళపువేరు, తుంబురులు, వాయువిడంగములు, యాలకులు, లవంగపట్ట, వేపపట్ట, మహిషాక్షిగుగ్గులు, అడ్డసరము, కొడిశపాలగింజలు, వాసవ (నల్లపెసలు) దేవదారు, బల, శతావరి, మిరియాలు, వల్లారిఆకు, గంటుభారంగి, గజపిప్పళ్ళు, శుంఠి, కరక్కాయలు, వృషభకము, చాగ, మాళవిక (తెగడవేరు) మోడి, తుంగగడ్డలు, వాము, ఖురాసాని వాము, సోపు, అగరు, చందనము, కొడిశపాలపట్ట, చవ్యము, తెల్లసుగంధపాల, వస, కాయఫలము, దశమూలములు, అను వీని కషాయమునకు శృంగ్యాది చతుష్షష్టిక కషాయమని పేరు. ఇయ్యది మదనాహి సింహుడను వైద్యునిచే చెప్పబడినది. ఈ కషాయము అష్టవిధజ్వరములను, అగ్నిమాంద్యము మొదలగు సర్వవ్యాధులను, సర్వావయవముల నాశ్రయించియుండు వాత వ్యాధులను పోగొట్టును. ఈయోగము నందు ఇంగువను, గుగ్గులును కషాయమునందు చేర్చరాదు. కషాయముకాచి వడగట్టిన పిమ్మట ఇంగువను పొంగించియు, గుగ్గులును శుద్ధిజేసుకొనియు చేర్చుకొనవలయును.

మూ. క్షుద్రా నాగర ముస్త పర్పట ఘనా భూనిమ్బ నిమ్బామృతా
భార్ఙ్గీ చన్దన పుష్కరాహ్వకులకై స్తిక్తాటరూషాన్వితైః
పద్మాక్షేన్ద్రయవాన్వితైశ్చ రచితః క్వాథోసపీతః ప్రగే
శీతాద్యం జ్వరముచ్ఛ్రితంతువిషమం త్రిద్వ్యేకఘస్రోద్భవమ్. ౪౦౪

తా:—వాకుడు, శుంఠి, తుంగగడ్డలు, పర్పాటకము, రుద్రజడాకు, నేలవేము, వేపపట్ట, తిప్పతీగ, గంటుభారంగి, రక్తచందనము, పుష్కరమూలము, చేమపాట్ల, కటుకరోహిణి, అడ్డసరము, తామరగింజలు, కొడిశపాలగింజలు వీని కషాయమును ప్రాతఃకాలముననే పానము చేసినయెడల తీవ్రమైన శీతపూర్వజ్వరము, ఐకాహిక, ద్వ్యాహిక, త్ర్యాహికము లనబడు విషమజ్వరములు నశించును.

మూ. శక్రాహ్వ దద్రుఘ్న వృషామృతానామ్
నిగ్గుణ్డికా భృఙ్గమహౌషధానామ్
క్షుద్రాయవానీసహితః కషాయః
శీతజ్వరారణ్య హిరణ్యరేతాః. ౪౦౫

తా:—కొడిశపాలగింజలు, తగిరిసగింజలు, అడ్డసరము, తిప్పతీగ, వావిలి, గుంటగలగర, శుంఠి, వాకుడు, ఓమము వీనికషాయము శీతజ్వరమను మహారణ్యమునకు దావానలమువంటిది.

మూ. రసోనకల్కం తైలేన సర్పిషావా తిలైరపి
సేవితం విషమం హన్తి వాతశ్లేష్మగదానపి. ౪౦౬

తా:—వెల్లుల్లిపాయలను నూనెతోగాని, నెయ్యితోగాని, నువ్వులతోగాని నూరి కల్కము చేసి సేవించినయెడల విషమజ్వరములును, వాతశ్లేష్మవ్యాధులును నశించును.

మూ. రాస్నా నాగర కృష్ణానాం కల్కముష్ణామ్బునాపిబేత్
శ్వాసకాసాగ్నిమాన్ద్యఘ్నం శీతజ్వరహరం భవేత్. ౪౦౭

తా:—రాస్న, శుంఠి, పిప్పళ్ళు వీని కల్కమును ఉష్ణోదకానుపానముతో త్రాగినయెడల శ్వాస, కాస. అగ్నిమాంద్యము, చలిజ్వరము ఇవినశించును.

మూ. జీరకం లశునం వ్యోషం పాఠాం పిష్ట్వోష్ణవారిణా
శీతజ్వరస్యాఽఽగమనే పిబేద్గుడయుతేనచ. ౪౦౮

తా:—జిలకర, వెల్లుల్లిపాయలు, త్రికటుకములు, విషబొద్ది వీనిని వేడినీటితోనూరి కల్కము చేసి దానియందు బెల్లమునుకలిపి. శీతజ్వరపూర్వరూపమునందు త్రాగవలయును. జ్వర వేగము రాకుండును.

మూ. పీతో మరిచచూర్ణేన తులసీపత్రజోరసః
ద్రోణపుష్పీరసోవాఽపి నిహన్తి విషమజ్వరాన్. ౪౦౯

తా:—తులసిఆకు రసమునందుగాని, తుమ్మిఆకు రసమునందుగాని మిరియాలచూర్ణమును కలిపి త్రాగినయెడల విషమజ్వరమునశించును.

మూ. జ్వరేఽఞ్జనం సిశాతైలకృష్ణా మరిచసైన్ధవైః
వచా హరీతకీ సర్పిర్ధూపఃస్యా ద్విషమజ్వరే. ౪౧౦

తా:—పసుపు, పిప్పళ్ళు, మిరియాలు, సైంధవలవణము వీనిని నూనెతో మర్దించి నేత్రములకు అంజనము వైచినయెడల విషమజ్వరమునశించును. మఱియు వస, కరక్కాయ, నెయ్యి వీనిధూపముకూడ విషమజ్వరమును హరించును.

మూ. అజాయాశ్చర్మరోమాణి వచా కుష్ఠం పలఙ్కషా
నిమ్బపత్రాణి మధుచ ధూపనం జ్వరనాశనమ్. ౪౧౧

తా:—మేకవెంట్రుకలు, వస, చెంగల్వకోష్టు, గుగ్గిలము, వేపాకులు, తేనె వీనియొక్క ధూపము జ్వరమును హరించును.

మూ. సర్పత్వచా సర్షప హిఙ్గు నిమ్బపత్రాణ్యామీషాం సమచూర్ణధూపః
వినిగ్రహం రాక్షసడాకీనీనాం కరోతి రక్షాం విషమజ్వరస్య. ౪౧౨

తా:—పాముకుబుసము, ఆవాలు, ఇంగువ, వేపాకు వీనిని సమభాగములుగ గ్రహించిచూర్ణము చేసి ధూపమువైచిన రాక్షసబాధ, డాకినీమొదలగు గ్రహబాధలు వీనిని తొలగించి విషమజ్వరమును పోగొట్టును.

మూ. పలఙ్కషా నిమ్బపత్రం వచా కుష్ఠం హరీతకీ
సర్షపా స్సయవా స్సర్పి ర్ధూపనం జ్వరనాశనమ్ః ౪౧౩

తా:—గుగ్గులు, వేపాకు, వస, చెంగల్వకోష్టు, కరకవలుపు, ఆవాలు, యవలు, నెయ్యి వీనియొక్క ధూపము జ్వరమును పోగొట్టును.

మూ. కార్పాసాస్థిమయూరపిచ్ఛబృహతీ నిర్మాల్యపిణ్డీతక
త్వఙ్మాంసీ వృషదంశవిణ్ణఖవచాకేశాహినిర్మోచనైః
నాగేన్ద్రద్విజశృఙ్గహిఙ్గుమరిచైస్తుల్యైః కృతం ధూపనమ్
స్కన్దోన్మాద పిశాచరాక్షస సురావేశజ్వరఘ్నంపరమ్. ౪౧౪

తా:—పత్తిగింజలు, నెమలియీకలు, ములక, నిర్మాల్యము (శివనిర్మాల్యము) మంగకాయ, లవంగపట్ట, జటామాంసి, పిల్లిపెంట, నఖముచిప్పలు, వస, వెంట్రుకలు, పాముకుసుమ, ఏనుగదంతము. ఆవుకొమ్ము, ఇంగువ, మిరియాలు వీనియొక్క ధూపము స్కందగ్రహోన్మాదము, పిశాచబాధ, రాక్షసబాధ, దేవగ్రహముల ఆవేశమువలన కలిగిన జ్వరము వీనినిహరించును.

చూర్ణాని - ధాన్యాదిచూర్ణమ్.

యూ. ధాన్యం లవఙ్గం త్రితయాచ. శుణ్ఠీ
కోష్ణామ్బు పీతం తరుణ జ్వరాపహమ్
తేభ్యఃశృతంవారి తథాగ్ని మాన్ద్యం
శ్వాసాద్యజీర్ణం విషమంచ వాతమ్. ౪౧౫

తా:—ధనియాలు, లవంగాలు, శుంఠి వీనిచూర్ణమును నులివెచ్చనినీటితో కలిపి త్రాగినయెడల తరుణజ్వరము నశించును. పైమూడువస్తువుల కషాయము అగ్నిమాంద్యము, ఉబ్బసము మొదలగు శ్వాసకోశవ్యాధులు, అజీర్ణము, విషముజ్వరము, వాతరోగము అనువీనిని పోగొట్టును.

గోరోచనాదిచూర్ణమ్.

మూ. గోరోచనఞ్చ మరిచం రాస్నా కుష్ఠఞ్చ పిప్పలీ
ఉష్ణోదకేన పీతఞ్చ సర్వజ్వర వినాశనమ్. ౪౧౬

తా:—గోరోచనము, మిరియాలు, సన్నరాస్న, చెంగల్వకోష్టు, పిప్పళ్ళు వీని చూర్ణమును ఉష్ణోదకానుపానముతో సేవించినయెడల సర్వజ్వరములు నశించును.

భార్గ్యాదిచూర్ణమ్.

మూ. భార్గీ కర్కటశృఙ్గీచ చవ్యం తాలీసపత్రకమ్
మరీచం మాగధీమూలం ప్రత్యేకం ద్విపలంభవేత్. ౪౧౭

షట్పలం శృఙ్గబేరఞ్చ ద్విపలం పిప్పలీద్వయమ్.
చాతుర్జాతముశీరఞ్చ పలమేకం పృథక్ పృథక్. ౪౧౮

చాతుర్జాత సమావాంశీ శర్కరాసమయోజితా
జ్వరమష్టవిధంహన్తి కాసం శ్వాసఞ్చ దారుణమ్
శోథశూలోదరాధ్మాన దోషత్రయహరంపరమ్. ౪౧౯

తా:—భారంగి, కర్కాటకశృంగి, చవ్యము, తాళిసపత్రి, మిరియాలు, మోడి ఇవి ప్రత్యేకము రెండేసిపలములు, శుంఠి ఆరు పలములు, పిప్పళ్ళు, గజపిప్పళ్ళు ఇవి రెండేసి పలములు, చాతుర్జాతకములు, వట్టివేరు ఇవిప్రత్యేకముఒక్కొకపలము, వెదురుప్పు నాలుగు పలములు, వీనినన్నిటిని సూక్ష్మచూర్ణముచేసి చూర్ణమునకు సమముగ చక్కెరనుకలిపి సేవించినయెడల అష్టవిధజ్వరములు కాస, శ్వాస, శోథ, శూల, ఉదరరోగము, కడుపుబ్బరము, త్రిదోషప్రకోపము వీనినిపోగొట్టును.

అనన్తాదిచూర్ణమ్.

మూ. అనన్తావాలకంముస్తా నాగరం కటురోహిణీ
సుఖామ్బునా ప్రాగుదయా త్పిబేదక్షసమంరవేః
ఏతత్సద్యో జ్వరాన్హన్తి దీపయత్యాశు చానలమ్. ౪౨౦

తా:—పెద్దనుగంధపాల, కురు వేరు, తుంగగడ్డలు, శుంఠి, కటుకరోహిణి వీనిచూర్ణమును ఒక కర్షప్రమాణము సూర్యోదయమునకు పూర్వమే ఉష్ణోదకముతో సేవించినయెడల సమస్తజ్వరములను పోగొట్టి అగ్నిదీప్తిని కలిగించును.

అష్టాదశాఙ్గచూర్ణమ్.

మూ. ద్రాక్షాఽమృతా సటీ శృఙ్గీ ముస్తకం రక్తచన్దనమ్
నాగరం కటుకా పాఠా భూనిమ్బ స్సదురాలభః ౪౧౧

ఉశీరం వద్మకం ధాన్యం వాలకం కణ్టకారికా
పుష్కరం పిచుమన్దశ్చ దశాష్టాఙ్గమిదంస్మృతమ్
జీర్ణజ్వరారుచి శ్వాస కాస శ్వయథు నాశనమ్. ౪౧౨

తా:—ద్రాక్ష, తిప్పతీగ, కచోరాలు, కర్కాటకశృంగి, తుంగగడ్డలు, రక్తచందనము, శుంఠి, కటుకరోహిణి, విషబొద్ది, నేలవేము, దురదగొండి, వట్టివేరు, పద్మకాష్ఠము, ధనియాలు, కురువేరు, వాకుడు, పుష్కరమూలము, వేపపట్ట. అనువీనిచూర్ణము జీర్ణజ్వరము, అరుచి, శ్వాస, కాస, వాపు వీనిని పోగొట్టును. దీనిని అష్టదశాంగచూర్ణమందురు.

ధాత్ర్యాది చూర్ణమ్.

మూ. ధాత్రీ శివా సైన్ధవచిత్రికాణాం కణాయుతానాం సమభాగచూర్ణమ్
జీర్ణజ్వరారోచక వహ్నిమాన్ద్యే విడ్విగ్రహే శస్తమితిప్రతిజ్ఞా. ౪౧౩

తా:—ఉశిరిక వరుగు, కరకవలుపు, సైంధవలవణము, చిత్రమూలము, పిప్పళ్ళు వీనిచూర్ణము జీర్ణజ్వరము, అరుచి, అగ్నిమాంద్యము, మలబంధము వీనిని పోగొట్టును.

తాలీసాదిచూర్ణమ్

మూ. తాలీసం మరిచం శుణ్ఠీ పిప్పలీ వంశరోచనా
ఏక ద్వి త్రి చతు ష్పఞ్చ కర్షై ర్భాగాన్ప్రకల్పయేత్. ౪౧౪

ఏలాత్వచోస్తుకర్షార్ధం ప్రత్యేకం భాగమావహేత్
ద్వాత్రింశత్కర్షతులితా ప్రదేయాశర్కరాబుధైః. ౪౧౫

తాలీసాద్యమిదంచూర్ణం రోచనం పాచనంస్మృతమ్
కాసశ్వాసజ్వరహరం ఛర్ద్యతీసారనాశనమ్. ౪౧౬

శోఫాధ్మానహరం ప్లీహగ్రహణీపాణ్డురోగజిత్
పక్త్వావాశర్కరాంచూర్ణం క్షిపేత్సాగుటికాభవేత్. ౪౨౭

తా:—తాలిసపత్రి ఒకభాగము, మిరియాలు రెండుభాగములు, శుంఠి మూడుభాగములు, పిప్పళ్ళు నాలుగుభాగములు, వెదురుప్పు అయిదుభాగములు, యాలకులు, లవంగపట్ట ఇవి యొక్కొక్కటి అర్ధభాగము వీనిని చూర్ణముచేసి అందు ముప్పదిరెండుభాగములు చక్కెరను చేర్చి సేవించినయెడల రుచిని జీర్ణశక్తిని కలిగించును. కాస, శ్వాస, జ్వరము, ఛర్ది, అతిసారము, వాపు, కడుపుబ్బరము, ప్లీహవృద్ధి, గ్రహణీవ్యాధి, పాండురోగము వీనిని పోగొట్టును. దీనిని తాలీసాదిచూర్ణమందురు. దీనినే చక్కెర పాకముబట్టి పైచూర్ణమును వైచి గుటికలుగజేసి ఉపయోగించవచ్చును. వీనినేతాలీసాదిగుటికలందురు.

సితోపలాదిచూర్ణమ్

మూ. సితోపలా షోడశస్యాదష్టౌస్యా ద్వంశరోచనా
పిప్పలీస్యాచ్చతుష్కర్షా ఏలాచస్యా ద్వికర్షికా. ౪౨౮

ఏకకర్షస్త్వచఃకార్య శ్చూర్ణయేత్సర్వమేకతః
సితోపలాదికం చూర్ణం మధుసర్పిర్యుతం లిహేత్. ౪౨౯

శ్వాస కాస క్షయహరం హస్తపాదాఙ్గదాహజిత్
మన్దాగ్నిం సుప్తజిహ్వాఞ్చ పార్శ్వశూల మరోచకమ్
జ్వరమూర్ధ్వగతం రక్తపిత్తమాశువ్యపోహతి. ౪౩౦

తా:—కలకండ పదునారు భాగములు, వెదురుప్పు యెనిమిదిభాగములు, పిప్పళ్ళు నాలుగు భాగములు, ఏలకులు రెండుభాగములు, లవంగపట్టఒకభాగము, వీనినన్నిటిని సూక్ష్మచూర్ణము చేయవలయును. దీనిని సితోపలాదిచూర్ణమందురు. దీనిని తేనె, నెయ్యి అనుపానముతో సేవించినయెడల శ్వాస, కాస, క్షయ, అరకాలు, అరచేతులు వీనియందలిమంటలు, శరీరతాపము, అగ్నిమాంద్యము, నాలుక మొద్దుబారియుండుట, పార్శ్వశూల, అరుచి, జ్వరము, ఉర్ధ్వగత రక్తపిత్తము ఇవినశించును.

మూ. కాస శ్వాస జ్వరహరా పిప్పలీ త్రిఫలాయుతా
చూర్ణితా మధునాలీఢా భేదనీ చాగ్నిబోధినీ. ౪౩౧

తా:—పిప్పళ్లు, త్రిఫలములు, వీనిని చూర్ణముచేసి తేనెతో సేవించినయెడల కాస, శ్వాస, జ్వరము ఇవినశించును. మఱియునీచూర్ణము మలబంధమును పోగొట్టి అగ్నిదీప్తినికలిగించును.

కట్ఫలాదిచూర్ణమ్.

మూ. కట్ఫలం ముస్తకం తిక్తా శటీ శృఙ్గీచ పౌష్కరమ్
చూర్ణమేషాఞ్చమధునా శృఙ్గబేరరసేనవా. ౪౩౨

మూ. లిహేజ్జ్వరహరంకణ్ఠ్యం కాస శ్వాసారుచీర్జయేత్
వాయుం శూలం తథాఛర్దిం క్షయఞ్చైవ వ్యపోహతి. ౪౩౩

తా:—కాయఫలము, తుంగగడ్డలు, కటుకరోహిణి, కచ్చోరాలు, కర్కాటకశృంగి, పుష్కరమూలము వీనిచూర్ణమును తేనెతోగాని అల్లపురసముతోగాని సేవించినయెడల సమస్తజ్వరములు కాస, శ్వాస, అరుచి, వాతము, శూల, వమనము, క్షయ ఇవినశించును. మరియు నీ చూర్ణము ముఖ్యముగ కంఠరోగమునందు హితకారిగనుండును.

లఘుసుదర్శనచూర్ణమ్-యోగరత్నసముచ్చయే.

మూ. గుడూచీ పిప్పలీమూలం కణాతిక్తాహరీతకీ
నాగరందేవకుసుమం నిమ్బత్వక్చన్దనం తథా. ౪౩౪

సర్వచూర్ణస్య చార్ధాంశం కైరాతం ప్రక్షిపేత్సుధీః
ఏతత్సుదర్శనంనామ్నా లఘుదోష త్రయాపహమ్
జ్వరాంశ్చనిఖిలాన్హన్యా న్నాత్రకార్యావిచారణా. ౪౩౫

తా:—తిప్పతీగ, మోడి, పిప్పళ్ళు, కటుకరోహిణి, శుంఠి, లవంగాలు, వేపపట్ట, రక్తచందనము, ఇవి ఒక్కొకభాగముగను, నేలవేము పైవస్తువులన్నిటికి అర్ధభాగముగను గ్రహించి చూర్ణముచేసి సేవించినయెడల త్రిదోషప్రకోపము, జ్వరములు వీనిని నిస్సంశయముగ పోగొట్టును. ఇయ్యది లఘుసుదర్శనచూర్ణమనబడును.

సుదర్శన చూర్ణం భేడాదిప్రణీతమ్

మూ. తాలీసత్రిఫలా తృటీత్రికటుకం త్వక్త్రాయమాణా త్రివృ
న్మూర్వాగ్రన్థినిశాయుగం శటిబలారుక్కణ్టకారీయుగమ్
ముస్తాపర్పటనిమ్బపుష్కరజటా భార్ఙ్గీ యవానీ హిమమ్
చవ్యం చిత్రక పుణ్డరీక తగరం సేవ్యం విడఙ్గంవచా ౪౩౬

యాసోవత్సకకుణ్డలీన్ద్రియవకం దేవద్రుమం వాలకమ్
బీజం శిగ్రుభవం పటోల కటుకా పద్మాహ్వపత్రం విషా
కాకోలీ మధు కఙ్కుమఞ్చ సతవక్షీరీ లవఙ్గం పృథక్
పర్ణీ శైలజ శాలిపర్ణిసహితం శామన్తకీ పుష్పకమ్ ౪౩౭

మూ. సర్వాంసమంచూర్ణ్య తదర్ధభాగం కైరాతకం శ్రేష్ఠతమంహి చూర్ణమ్
సుదర్శనంనామ మరుద్బలాసమాయూద్భవాన్హన్తి పృథక్కృతాన్జ్వరాన్

సంసర్గజా న్సకలజా న్విషమాన్నిహన్యా
ద్ధాతూద్భవా న్విషకృతా నభిఘాతజాంశ్చ
సామాన్సమానసకృతా నతిదాహయుక్తా
ఇచ్ఛీతాం స్తృతీయక చతుర్థవిపర్యయాంశ్చ. ౪౩౯

ఐకాహికాన్ద్వ్యాహిక సన్నిపాతా న్నానావిధాన్పాక్షిక మాసజాతాన్
తృడ్దాహమోహభ్రమ దైన్యతన్ద్రాసశ్వాసకాసారుచి పాణ్డురోగాన్.

హలీమకం కామలపార్శ్వశూలం పృష్ఠోద్భవం జానుభవం తథైవ
త్రికగ్రహం వాతవికారజాతం వినాశయత్యేవ శిరోగ్రహాశ్చ. ౪౪౧

నానాప్రదేశోద్భవ వారిదోషా న్సూపీవిషాది ప్రభవాన్వికారాన్
స్త్రీణాం రజోదోష సముద్భవాంశ్చ వినాశయే దుష్ణజలేన పీతమ్.

శీతామ్బునా పిత్తభవాన్వికారా న్నానామునీన్ద్రైర్గదితం జగద్ధితమ్
సుదర్శనం దానవనాశనం యథా సుదర్శనం రోగవినాశనం తథా. ౪౪౩

తా:—తాలిసపత్రి, త్రిఫలములు, యాలకులు, త్రికటుకములు, లవంగపట్ట, కలుక్రానుగ, తెల్లతెగడ, చాగవేరు, మోడి, పసుపు, మ్రానిపసుపు, కచ్చోరాలు, బలామూలము, చెంగల్వకోష్టు, వాకుడు, ములక, తుంగగడ్డలు, పర్పాటకము, వేపపట్ట, పుష్కరమూలము, గంటుభారంగి, వాము, రక్తచందనము, చవ్యము, చిత్రమూలము, తామరపూలు, గ్రంథితగరము, వట్టివేరు, వాయువిడంగములు, వస, దురదగొండివేరు, కొడిశపాలపట్ట, తిప్పతీగ, కొడిశపాలగింజలు, దేవదారు, కురువేరు, మునగగింజలు, చేదుపొట్ల, కటుకరోహిణి, పద్మకాష్ఠము, ఆకుపత్రి, అతివస, కాకోలి, అతిమధురము, కుంకుమపువ్వు, వెదురుప్పు, లవంగములు, నక్కతోకపొన్న, రాతిపువ్వు లేక రాతినార, ముయ్యాకుపొన్న, చామంతిపూలు వీనినన్నిటిని సమభాగములుగ చూర్ణించి చూర్ణమునకు అర్ధభాగము నేలవేము చూర్ణముకలిపి ఉష్ణోదకానుపానముచే సేవించినయెడల వాతజ్వరములు, కఫజ్వరములు, పిత్తజ్వరములు, ద్విదోషజ్వరములు, త్రిదోషజ్వరములు, విషమజ్వరములు, ధాతుగత జ్వరములు, విషజన్యజ్వరములు, అభిఘాతజ్వరము, ఆమజ్వరము, మానసికజ్వరము, తాపజ్వరము, శీతజ్వరము, తృతీయక చతుర్థక విపర్యయ జ్వరములు, ఏకాహిక ద్వ్యాహికజ్వరములు, సన్నిపాతములు, పాక్షిక మాసికాది నానావిధజ్వరములు, దప్పి, తాపము, మోహము, భ్రమ, దైన్యము, కునికిపాటు, శ్వాస, కాస, అరుచి, పాండురోగము, హలీకము, కామల, పార్శ్వశూల, వీపునొప్పి, మోకాలునొప్పి, ముడ్డిపూసయందు పట్టినటులుం

డుట, సమస్తవాతవ్యాధులు, శిరోగ్రహము, సమస్తజలదోషములు, దూషీవిషజన్యవికారములు, స్త్రీలకు రజోదోషమువలన జనించు వ్యాధులు ఇవినశింపును. మఱియు ఈచూర్ణమును శీతోదకాను పానముతో సేవించినయెడల పిత్తవికారములునశించును. చక్రాయుధము రాక్షసుల దునిమినటుల సుదర్శన చూర్ణము సమస్తరోగములను హరించును. లోకకళ్యాణముకొరకు మహర్షులు ఈచూర్ణముననుగ్రహించిరి.

సుదర్శనమ్ (శార్ఙ్గధరాత్)

మూ. త్రిఫలా రజనీయుగ్మం కణ్టకారీయుగం శఠీ
త్రికటుగ్రన్థికం మూర్వా గుడూచీ ధన్వయాసకః ౪౪౪

కటుకా పర్పటో ముస్తా త్రాయమాణాచ వాలకమ్
నిమ్బః పుష్కరమూలఞ్చ మధుయష్టీచ వత్సకః. ౪౪౫

యవానీన్ద్రయవా భార్ఙ్గీ శిగ్రుబీజం సురాష్ట్రజా
వచా త్వక్పద్మకోశీర చన్దనాతివిషా బలా. ౪౪౬

శాలిపర్ణీ పృశ్నిపర్ణీ విడఙ్గం తగరం తథా
చిత్రకో దేవదారుశ్చ చవ్యంపత్రం పటోలజమ్. ౪౪౭

జీవకర్షభకౌచైవ లవఙ్గం వరిశలోచనా
పుణ్డరీకఞ్చ కాకోలీ పత్రజం జాతిపత్రకమ్, ౪౪౮

తాలీసపత్రఞ్చ తథా సమభాగాని చూర్ణయేత్
సర్వచూర్ణస్యచార్థాంశం కైరాతం ప్రక్షిపేత్సుధీః ౪౪౯

ఏతత్సుదర్శనంనామ చూర్ణం దోషత్రయాపహమ్
జ్వరాంశ్చ నిఖిలాన్హన్యా న్నాత్రకార్యా విచారణా. ౪౫౦

పృథగ్ద్వన్ద్వాగన్తుజాంశ్చ ధాతుస్థా న్విషమజ్వరాన్
సన్నిపాతోద్భవాంశ్చాపి మానసానపి నాశయేత్ ౪౫౧

జీర్ణజ్వరై కాహికాదీ న్మోహం తన్ద్రాం భ్రమం తృషామ్
శ్వాసం కాసఞ్చ పాణ్డుఞ్చ హృద్రోగం హన్తి కామలామ్. ౪౫౨

త్రిక పృష్ఠ కటీ జాను పార్శ్వశూల నివారణమ్
శీతామ్బునా పిబేద్ధీమా న్సర్వ జ్వరనివృత్తయే ౪౫౩

సుదర్శనం యథాచక్రం దానవానాం వినాశనమ్
తద్వ జ్జ్వరాణాంసర్వేషా మిదం చూర్ణం ప్రణాశనమ్. ౪౫౪

తా:—త్రిఫలములు, పసుపు, మ్రానిపసుపు, వాకుడు, ములక, కచోరాలు, త్రికటుకములు, మోడి, చాగ తిప్పతీగ, దురదగొండివేరు, కటుకరోహిణి, పర్పాటకము, తుంగముస్తలు, కలుక్రామగపట్ట, కురువేరు, వేపపట్ట, పుష్కరమూలము, అతిమధురము, కొడిశపాలపట్ట, వాము, కొడిశపాలగింజలు, భారంగి, మునగవిత్తనములు, సౌరాష్ట్రిమృత్తిక (పటిక భేదము), వస, లవంగపట్ట, పద్మకాష్ఠము, వట్టివేరు, రక్తచందనము, అతివస, బల, ముయ్యాకుపొన్న, నక్కతోకపొన్న, వాయువిడంగములు, గ్రంథితగరము, చిత్రమూలము, దేవదారు, చవ్యము, చేదుపొట్లఆకు, జీవకము, ఋషభకము, లవంగములు, వెదురుప్పు, తామరపూలు, కాకోలి, ఆకుపత్రి, జాపత్రి, తాలిసపత్రి వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఈ చూర్ణమునకు సగము నేలవేము చూర్ణమును చేర్చవలయును, దీనిని సుదర్శన చూర్ణమందురు. ఇయ్యది త్రిదోషప్రకోపము, సమస్తజ్వరములు, ఏకదోష, ద్విదోష, ఆగన్తుక, ధాతుగత, విషమ, సన్నిపాత, మానసిక, పురాణాహికాదిజ్వరములు, మోహము, కునికిపాటు, భ్రమ, దప్పి, శ్వాస, కాస, పాండు, హృద్రోగము, కామల, త్రికము, వెన్ను, నడుము, మోకాళ్ళు, పార్శ్వములు వీనియందలినొప్పి వీనినిపోగొట్టును. మఱియు శీతోదకానుపానముతో సేవించినయెడల సమస్తజ్వరములను హరించును. విష్ణుచక్రము రాక్షసులను సంహరించు తెరంగున నియ్యది సర్వజ్వరములను హరించుటవలన దీనిని సుదర్శనచూర్ణమని పేర్కొనిరి.

లవఙ్గాదిచూర్ణమ్

మూ. లనఙ్గ జాతీఫల పిప్పలీనాం భాగం ప్రకల్ప్యాక్షసమాన మేషామ్
పలార్ధమేకం మరిచస్యదద్యాత్పలాని చత్వారి మహౌషధస్య. ౪౫౫

సితాసమం చూర్ణమిదం ప్రగృహ్యారోగాంశ్చ వాతప్రభవాన్నిహన్తి
కాసజ్వరారోచక మేహ గుల్మశ్వాసాగ్నిమాన్ద్య గ్రహణీ ప్రదోషాన్.

తా:—లవంగములు, జాజికాయలు, పిప్పళ్ళు ఇవి ఒక్కొక్క కర్షము, మిరియాలు రెండు కర్షములు, శుంఠి నాలుగుపలములు వీనిని చూర్ణముగావించి చూర్ణమునకు సమముగ చక్కెరను చేర్చవలయును. ఇయ్యది వాతరోగములు, కాస, జ్వరము, అరుచి, మేహము, గుల్మము, శ్వాసము, అగ్నిమాంద్యము, గ్రహణీదోషము వీనిని హరించును.

లవఙ్గాదిచూర్ణమ్ (శార్ఙ్గధరాత్)

మూ. లవఙ్గం శుద్ధకర్పూర మేలా త్వఙ్నాగకేసరమ్
జాతీఫల ముశీరఞ్చ నాగరం కృష్ణజీరకమ్. ౪౫౭

కృష్ణాగరు స్తుగాక్షీరీ మాంసీ నీలోత్పలం కణా
చన్దనం తగరం వాలం కఙ్కోలంచేతిచూర్ణయేత్ ౪౫౮

సమభాగాని నర్వాణి సర్వేభ్యోఽర్ధాసితాభవేత్
లవఙ్గాద్యమిదంచూర్ణం రాజార్హం వహ్నిదీపనమ్. ౪౫౯

రోచనం తర్పణం వృష్యం త్రిదోషఘ్నం బలప్రదమ్
హృద్రోగం కణ్ఠరోగఞ్చ కాసం హిక్కాఞ్చ పీనసమ్. ౪౬౦

యక్ష్మాణం తమకశ్వాస మతీసార మురఃక్షతమ్
ప్రమేహారుచిగుల్మాదీ న్గ్రహణీమపి నాశయేత్ ౪౬౧

తా:—లవంగములు, కర్పూరము, ఏలకులు, లవంగపట్ట, నాగకేసరములు, జాజికాయలు, వట్టివేరు, శుంఠి, నల్లజిలకర, కృష్ణాగరు, వెదురుప్పు, జటామాంసి, నల్లకలువగడ్డలు, పిప్పళ్ళు, రక్తచందనము, గ్రంధితగరము, కురువేరు, తక్కోలాలు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చూర్ణమునకు సగము చక్కెరను కలుపవలయును. దీనిని లవంగాది చూర్ణమనియెదరు. ఇయ్యది అగ్నిదీప్తిని, రుచిని, తృప్తిని, వీర్యవృద్ధిని, బలమును, కలిగించును. మఱియు త్రిదోషప్రకోపము, హృద్రోగము, కంఠరోగము, కాస, ఎక్కిళ్ళు, పీనస, క్షయ తమకశ్వాసము, అతిసారము, ఉరఃక్షతము, ప్రమేహము అరుచి, గుల్మము, గ్రహణిమున్నగు రోగములను హరించును, ఇయ్యది రాజయోగ్యమైనదిగనుండును.

కురణ్టకాదినామాలేహః

మూ. కురణ్టకంసమూలఞ్చ క్షుణ్ణంప్రస్థం సమాహరేత్
పానీయమష్టప్రస్థంవా క్వాథ్య మష్టావశేషకమ్. ౪౬౨

శేషక్వాథం భాణ్డమధ్యే పునస్తంవహ్నినాపచేత్
క్వాథేత్రిభాగపచితే చూర్ణద్రవ్యాణి నిక్షిపేత్ ౪౬౩

ఏలా లవఙ్గం త్రిఫలా చవ్యం పత్రకకేసరమ్
ద్విర్భాఙ్గీ గ్రన్థికం పాఠామాగధీ చిత్రకుష్ఠకమ్. ౪౬౪

కోలాఞ్జనంచాజమోదా వజ్రవల్లీ విడఙ్గకమ్
జీరద్వయంచేన్ద్రయవం ముస్తాదీప్యక సైన్ధవమ్. ౪౬౫

కటుకాఽతివిషామూర్వా కరఞ్జస్త్వరలూగ్రకమ్
ఏతద్ద్రవ్యం సూక్ష్మచూర్ణం పూర్వక్వాథేన సంయుతమ్. ౪౬౬

లేహపాకఞ్చవిధివ ద్ధాత్రీఫలసమానకమ్
ఉష్ణోదకానుపానేన సేవయేద్దినవింశతిమ్. ౪౬౭

ద్వన్ద్వజ్వరం పురాణఞ్చ హ్యగ్నిమాన్ద్య మరోచకమ్
త్వగ్గతాస్థిగతౌ రక్తగతం మాంసగతం జ్వరమ్. ౪౬౮

సన్ధిజ్వరఞ్చహన్త్యుగ్రం రాత్రిజ్వరమథోహరేత్
త్రిదోషజంజ్వరంహన్తి శ్వాసకాసజ్వరాపహః. ౪౬౯

గలరోగోపశమనో విషమజ్వరనాశనః.
కురణ్టకాదినామాఽయం లేహో రోగాహితస్సదా. ౪౭౦

తా:—గోరింటచెట్టును సమూలముగ ఒకప్రస్థము గ్రహించి అందు యెనిమిదిరెట్లు నీళ్ళుపోసి యెనిమిదవభాగము మిగులునట్లు కషాయముకాచి వడకట్టి ఆకషాయమును మరల పొయిమీద బెట్టి మూడుభాగముల కషాయము ఇగురువరకుకాచి అందు ఏలకులు, లవంగాలు, త్రిఫలములు, చవ్యము, ఆకుపత్రి, నాగకేసరములు. గంటుభారంగి, మాచి, విషబొద్ది, పిప్పళ్ళు, చిత్రమూలము, చెంగల్వకోష్టు కోలాంజనము, కురాసానివాము, నల్లేరు, వాయువిడంగములు, జీలకర, నల్లజీలకర, కొడిశపాలగింజలు, తుంగగడ్డలు, వాము, సైంధవలవణము, కటుకరోహిణి, అతివస, చాగవేరు, కానుగపట్ట, దుండిగపువేరు, చోరీవాము, ఈ వస్తువులు అన్నియు ఒక్కొక్కభాగముగను గంటుభారంగి రెండుభాగములుగను గ్రహించి సూక్ష్మచూర్ణముచేసి పరిభాషననుసరించి పై శేష కషాయమునకు చూర్ణము నాల్గవపాలు ఉండునటులచేర్చి లేహ్యపాకముగజేసి ఆమలకప్రమాణము ఔషధమును ఉష్ణోదకానుపానముతో ఇరువది దినములు సేవించినయెడల ద్వంద్వజ్వరములు, పురాణజ్వరము, అగ్నిమాంద్యము, అరుచి, చర్మగతజ్వరము, అస్థిగతజ్వరము, రక్తగతజ్వరము, మాంసగతజ్వరము, సంధిజ్వరము, రాత్రిజ్వరము, సన్నిపాతజ్వరము, శ్వాస, కాస, సామాన్యజ్వరము, కంఠరోగము, విషమజ్వరము ఇవి నశించును. ఇత్యాది వ్యాధిశత్రువగు కురంటకాది లేహ్యము.

ఘృతాని

మూ. జ్వరాః కషాయై ర్వమనై ర్లఙ్ఘనై ర్లఘుభోజనైః
రూక్షస్యయే న శామ్యన్తి తేషాం సర్పిర్భిషగ్జితమ్. ౪౭౧

తా:—కషాయపానము, వమనము, లంఘనము, లఘ్వాహారము వీనివలన జ్వరముపశమించని యెడల రూక్షమైన శరీరముగలవానికి పంచతిక్తాది జ్వరహరఘృతముల నుపయోగించవలయును.

మూ. సర్పిర్దద్యాత్కఫే మన్దే వాతపిత్తోత్తరే జ్వరే
పక్వేషుదోషేష్వమృతం తద్విషోపమ మన్యథా. ౪౭౨

తా:—ఏజ్వరమునందు వాతపిత్తములు ప్రధానముగను, కఫము అల్పముగను నుండునో అట్టి జ్వరమునందు దోషములు పక్వమైన పిమ్మట ఘృతపానము చేయించిన అమృతమువలె గుణము నిచ్చును. ఆమదోషమునందు ఘృతపానము చేయించెనేని విషతుల్యమగును.

పఞ్చతిక్తం ఘృతమ్.

మూ. విషనిమ్బామృతా వ్యాఘ్రీ పటోలానాం శృతేనచ
కల్కేనపక్వం సర్పిస్తు నిహన్యాద్విషమజ్వరాన్
పాణ్డుం కుష్ఠం విసర్పఞ్చ కృమీనర్శాంసి నాశయేత్. ౪౭౩

తా:—అడ్డసరము, వేపపట్ట, తిప్పతీగ, వాకుడువేరు, చేదుపొట్ల ఈ వస్తువులను సమభాగములుగ గ్రహించి వీనికి నాలుగింతలు నీళ్ళుబోసి నాలవపాలు మిగులునటుల కషాయముగాచి పైవస్తువులనే సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవునేతిని నేతికి నాలుగింతలు పైకషాయమునుచేర్చి నేయిమాత్రము మిగులునటుల కాచవలయును. ఈఘృతము విషమజ్వరములు, పాండువు, కుష్ఠము, విసర్పము, క్రిమిరోగము, అర్శస్సు అను నీరోగములను హరించును.

అమృతాద్యంఘృతమ్.

మూ. అమృతా త్రిఫలా పటోలయాసైస్సపయస్కం విధివద్ఘృతం విపక్వమ్
విషమజ్వరనాశనప్రధానం క్షయగుల్మారుచికామలాపహారి. ౪౭౪

తా:—తిప్పతీగ, త్రిఫలములు, చేదుపొట్ల, దురదగొండివేళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవునేతిని నేతికి నాలుగురెట్లు ఆవుపాలనుచేర్చి ఘృతము మాత్రము మిగులునటుల పక్వముచేయవలయును. ఈఘృతము విషమజ్వరము, క్షయ, గుల్మము, అరుచి, కామల వీనిని పోగొట్టును.

షట్పల ఘృతమ్.

మూ. పిప్పలీ పిప్పలీమూల చవ్య చిత్రకనాగరైః
ససైన్ధవైశ్చపలికైర్ఘృతప్రస్థం విపాచయేత్ ౪౭౫

క్షీరం చతుర్గుణం దద్యాద్ఘృతం ప్లీహవినాశనమ్
విషమజ్వర మన్దాగ్నిహరం రుచికరం పరమ్. ౪౭౬

తా:—పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, సైంధవలవణము వీనిని ప్రత్యేకమొక్కొక్క పలము వంతున గ్రహించి కల్కముచేసి ఒక ప్రస్థము ఆవునేతిలో కలిపి ఘృతమునకు నాలుగురెట్లు గోక్షీరమును పోసి ఘృతపక్వముగ కాచవలయును. ఇయ్యది ప్లీహరోగము, విషమజ్వరము, అగ్ని మాంద్యము, అరుచి వీనిని హరించును.

మహాషట్పలంఘృతమ్

మూ. పూతీకాగ్నిక పఞ్చకోలరుచకై స్సాజాజియుగ్మోద్భిదైః
సక్షారై స్సబిడై స్సహిఙ్గుహపుషా సిన్ధూద్భవైః కల్కితైః ౪౭౭
సూక్తేనాఽఽర్ద్రికసమ్భవేనచ రసేనై తన్మహాషట్పలమ్
సర్పిః పక్వ మరోచకాగ్నిసదన ప్లీహజ్వరశ్వాసజిత్. ౪౭౮

తా:—కానుగపట్ట, చిత్రమూలము, పంచకోలములు, సౌవర్చలవణము. జలకర, నల్లజిలకర, ఔద్భిదవలణము, యవక్షారము, బిడాలవణము, పొంగించినఇంగువ, బోడతరము, సైంధవలవణము ఇవి ప్రత్యేకము అరపలము గ్రహించి (ఇచ్చట పంచకోలములు అయిదును గలసి అరపలముగ గ్రహించవలయును) వీనిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవునేతిని కలిపి ఘృతమునకు నాలుగింతలు సూక్తమును, అల్లపు రసమును పోసి ఘృతపక్వముగ సిద్ధముచేయవలయును. దీనిని మహాషట్పలఘృతమందురు ఇయ్యాది అరోచకము, అగ్నిమాంద్యము, ప్లీహరోగము, జ్వరము, శ్వాస వీనిని హరించును.

తైలాని

అశ్వగన్ధాది తైలమ్

మూ. అశ్వగన్ధా బలా లాక్షా ప్రస్థం ప్రస్థం పృథక్ పృథక్
జలద్రోణే విపక్తవ్యం చతుర్భాగావశేషితమ్. ౪౭౯
తైలం త్రిమానికం దద్యా ద్దధిమస్తు చతుర్గుణం
అశ్వగన్ధా బలా రాస్నా కౌన్తీ కుష్ఠాబ్దచన్దనైః. ౪౮౦
నిశా తిక్తా శతాహ్వాచ లాక్షా మూర్వా సమూలకైః
సురదారుచ మఞ్జిష్ఠా మధుకోశీర సారిబాః. ౪౮౧
భార్ఙ్గీ పుష్కరమూలఞ్చ సరలా గ్రన్థికం తథా
సమభాగానికుర్వీత కల్కీకృత్యవిపాచయేత్. ౪౮౨

సర్వజ్వరం హరత్యాశు సర్వధాతువివర్ధనమ్
ఏతదభ్యఞ్జనేనాఽఽశు క్షయరోగం విముఞ్చతి. ౪౮౩

తా.—పెన్నేరుగడ్డలు, బలామూలము, లక్క ఇవి ప్రత్యేకము పదునారు పలములు గ్రహించి ఒక ద్రోణము జలమునందు వైచి నాల్గవపాలు మిగులునటుల కషాయము కాచి వడియకట్టి అందు తిలతైలము ఒకటిన్నర ప్రస్థము దధిమస్తు (పెరుగు పైతేట) ఆరు ప్రస్థములు పోసి, పెన్నేరుగడ్డ, బలామూలము, రాస్న, రేణుకలు, చెంగల్వకోష్టు, తుంగముస్తలు, చందనము, పసుపు, కటుకరోహిణి, సదాపాకు, లక్క, చాగవేరు, ముల్లంగిగింజలు, దేవదారు, మంజిష్ఠ, అతిమధురము, వట్టివేరు, సుగంధపాల, భారంగి, పుష్కరమూలము, సరళదేవదారు, మోడి వీనిని సమభాగములుగ గ్రహించి అనగా అన్నియు చేరి తైలమునకు నాల్గవ పాలుఉండునటుల కల్కముచేసి, కలిపి తైలపక్వముగ కాచవలయును, దీనిని పాననస్యాభ్యంగములందుపయోగించదగును. దీనిని లోపలికియిచ్చు మోతాదు "పానేపఞ్చాదికావింశత్యన్తాబిన్దవఈరితాః", అను ప్రమాణముననుసరించి ఐదుచుక్కలతో ప్రారంభించి ఇరువది చుక్కల వరకును క్రమాభివృద్ధిగా రోగి రోగబలానుగుణ్యముగ ఒక ఔన్సు వెచ్చని ఆవుపాలలో వైచి త్రాగించవలయును. శిశువులకు మాత్రము ఒకటి మొదలు మూడు చుక్కలవరకును మోతాదునియ్యవలయును. దీనిని సేవించుటవలన సమస్తజ్వరములు నశించును, సప్తధాతువులు వృద్ధిపొందును, దీనిచే నభ్యంగము చేసికొనుట వలన క్షయరోగము నశించును. మఱియు దీనిని శోఫ, పాండువు, అతిసారము పేగులలోనిక్షయ, రక్తదోషము మొదలగు దీర్ఘవ్యాధులయందు సంప్రదాయము నెఱింగిన వైద్యులుపయోగించుచున్నారు, దీనిని సేవించునపుడు క్షారామ్లలవణములను వర్జించి కేవలము క్షీరయుక్తమైన ఆహారమునే ఉపయోగించవలయును.

ఈ తైలయోగకషాయమును కాచునపుడు కొందరు లక్కను ఇతర వస్తువులతో కలిపి కషాయమును కాచుచున్నారు. మఱికొందరు లక్కను గుడ్డన మూటగట్టి కషాయములో వ్రేలాడునటులజేసియు కాచుచున్నారు. ఇటుల చేయుటచే లక్కపలుకులు కషాయద్రవ్యములో నిలిచిపోక లక్క అంతయు కరిగి కషాయములో కలిసి లాక్షారసమువలె వర్ణము బాగుగనుండును.

షట్తక్రతైలమ్

మూ. సువర్చికా నాగర కుష్ఠ మూర్వా లాక్షా నిశా లోహిత యష్టికాభిః
తైలం జ్వరేషడ్గుణతక్రసిద్ధ మభ్యఞ్జనాచ్ఛీత విదాహనుత్స్యాత్. ౪౮౪
దధ్నః ససారకస్యస్యా షట్తక్రే తక్రముత్తమమ్. ౪౮౫

తా:—సౌవర్చలవణము, శుంఠి, చెంగల్వకోష్టు, చాగవేరు, లక్క. పసుపు, మంజిష్ఠ, అతిమధురము వీనిని సమభాగములుగ కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు తిలతైలముబోసి తైలమునకు ఆరింతలు తక్రమును చేర్చి తైలపాకముగ కాచి అభ్యంగమునకుపయోగించినయెడల శీతపూర్వక జ్వరము, దాహపూర్వక జ్వరము నశించును.

ఇందుపయోగించు తక్రము మీగడలో నుండు పెరుగును చిలికినదిగా నుండవలయును.

లఘులాక్షాది తైలమ్

మూ. లాక్షా హరిద్రా మఞ్జిష్ఠా కల్కైస్తైలం విపాచయేత్
షడ్గుణేనాఽఽరనాలేన దాహశీతజ్వరాపహమ్. ౪౮౬

తా:—లక్క, పసుపు, మంజిష్ఠ, వీనిని సమభాగములుగ గ్రహించి కల్కము చేసి కల్కమునకు నాలుగింతలు తైలమును తైలమునకు ఆరింతలు ఆరనాళమును కలిపి తైలపక్వముగ కాచి వడియగట్టి అభ్యంగము చేయించినయెడల శీతపూర్వ దాహపూర్వ జ్వరములు నశించును.

బృహల్లాక్షాది తైలమ్

మూ. తైలం లాక్షారసం క్షీరం పృథక్ప్రస్థం సమంపచేత్
చతుర్గుణేరితేక్వాథే ద్రవ్యైరేతైః పలోన్మితైః. ౪౮౭
లోధ్రకట్ఫలమఞ్జిష్ఠా ముస్త కేసర పద్మకైః
చన్దనోత్పలయష్ట్యాహ్వై స్తైలంగణ్డూషధారణాత్. ౪౮౮
దన్తరోగాః ప్రణశ్యన్తి లేపాత్సర్వజ్వరాన్జయేత్
ఏతల్లాక్షాదికం తైలం బలపుష్టిప్రదాయకమ్. ౪౮౯

తా:—నువ్వులనూనె, లాక్షారసము, ఆవుపాలు అను వీనిని ప్రత్యేకము ఒక ప్రస్థము చొప్పున గ్రహించి లొద్దుగపట్ట, కాయఫలము, మంజిష్ఠ, తుంగగడ్డలు, నాగకేసరములు, పద్మకాష్ఠము, చందనము, కలువగడ్డ, అతిమధురము, అను వీనిని ఒక్కొక్కపలము చొప్పున గ్రహించి నాలుగింతలు జలమునందు వైచి నాలవపాలు మిగులునటుల కాచిన కషాయమును పై ద్రవ్యములందు చేర్చి తైలపక్వముగ కాచి దీనిచే గండూషము చేయించినయెడల దంతరోగములన్నియు నశించును. దీనిని పైన పూయుటచే సర్వజ్వరములు నశించును. బలము, పుష్టియు కలుగును.

షట్చరణం తైలమ్.

మూ. లాక్షా మధుక మఞ్జిష్ఠా మూర్వా చన్దన సారిబాః
తైలం షట్చరణంనామ త్వభ్యఙ్గా జ్వరనాశనమ్. ౪౯౦

తా:—లక్క, అతిమధురము, మంజిష్ఠ, చాగవేరు, చందనము, సుగంధపాల వీనిని కల్కము చేసి కల్కమునకు నాలుగింతలు తైలమును తైలమునకు నాలుగింతలు జలమును చేర్చి తైలపక్వముగకాచి అభ్యంగమునకుపయోగించిన సర్వ జ్వరములు నశించును.

అఙ్గారక తైలమ్.

మూ. లాక్షా మూర్వా హరిద్రేద్వే మఞ్జిష్ఠాచేన్ద్రవారుణీ
బృహతీ సైన్ధవం కుష్ఠం రాస్నా మాంసీ శతావరీ ౪౯౧

ఆరనాలాఢకేనాగ్రే తైలప్రస్థం విపాచయేత్
తైలమఙ్గారకంనామ సర్వజ్వరవిమోక్షణమ్. ౪౯-౨

తా:—లక్క, చాగవేరు, పసుపు, మ్రానిపసుపు, మంజిష్ఠ, వెట్టిపుచ్చవేరు, మూలక, సైంధవ లవణము, చెంగల్వకోష్టు, రాస్నా, జటామాంసి, శతావరి ఇవియన్నియు కలసి నాలుగుపలము లుండు నడుల గ్రహించి కల్కముజేసి అందు తైలమొకప్రస్థము, ఆరనాళము నాలుగుప్రస్థములు పోసి తైల పక్వముగకాచి అభ్యంగమున కుపయోగించినయెడల సమస్తజ్వరములు నశించును. దీనిని అంగారక తైలమనియెదరు.

మధ్యమలాక్షాదితైలమ్.

మూ. తైలంప్రస్థమితం చతుర్గుణజతుక్వాథం చతుర్మస్తురు
గ్యష్టీదారునిశాబ్ద మూర్వకటుకా మిశ్యైశ్చ కౌన్తీ హిమైః
రాస్నాహ్వైః పిచుసమ్మితైః కృతమిదం శస్తన్తు జీర్ణజ్వరే
సర్వస్మిన్విషమేఽపియక్ష్మణి శిశౌ వృద్ధే సగర్భాసుచ. ౪౯-౩

తా:—తిలతైలము ఒకప్రస్థము, లాక్షాకషాయము నాలుగుప్రస్థములు, దధిమస్తు నాలుగుప్రస్థములు, వీనినొక పాత్రమునందుపోసి అందు చెంగల్వకోష్టు, అతిమధురము, మ్రానిపసుపు, తుంగముస్తలు చాగవేరు, కటుకరోహిణి, సదాపాకు, రేణుకలు, రక్తచందనము, రాస్న వీనిని ప్రత్యేక మొకకర్షము చొప్పునగ్రహించి చేసినకల్కమును కలిపి తైలపక్వముగకాచి పానాభ్యంగాదులందుపయోగించినయెడల జీర్ణజ్వరము విషమజ్వరములు క్షయరోగములు గలవారికిని, శిశువులు, వృద్ధులు, గర్భవతులు, వీరికిని మిక్కిలి హితకరముగనుండును.

చన్దనబలాలాక్షాదితైలమ్

మూ. చన్దనఞ్చ బలామూలం లాక్షాలామజ్జకం తథా
పృథక్పృథక్ప్రస్థమాత్రం ద్రోణేచ సలిలే పచేత్.
చతుర్భాగావశేషేఽస్మిం స్తైలంప్రస్థద్వయంక్షిపేత్. ౪౯-౪

చన్దనోశీరమధుకశతాహ్వాః కటురోహిణీ
దేవదారునిశాకుష్ఠమఞ్జిష్ఠాగురువాలకమ్. ౪౯-౫

అశ్వగన్ధా బలా దార్వీ మూర్వా ముస్తా సమూలకః
ఏలా త్వఙ్నాగకుసుమం రాస్నా లాక్షా సుగన్ధికా. ౪౯-౬

చమ్పకం పీతసారఞ్చ సారివా చోరకద్వయమ్.
కల్కైరేతైస్సమాయుక్తం క్షీరాఢక సమన్వితమ్ ౪౯౭

తైలమభ్యఞ్జనేశ్రేష్ఠం సప్తధాతువివర్ధనమ్
కాసశ్వాసక్షయహరం సర్వచ్ఛర్దినివారణమ్. ౪౯౮

అసృగ్దరం రక్తపిత్తం హన్తి పిత్తకఫామయమ్
కాన్తికృద్దాహశమనం కణ్డూవిస్ఫోటనాశనమ్. ౪౯౯

శిరోరోగం నేత్రదాహ మజ్గదాహఞ్చ నాశయేత్
వాతామయహతానాఞ్చ క్షీణానాంక్షీణరేతసామ్. ౫౦౦

బాల మధ్యమ వృద్ధానాం శస్యతే శోఫకామలే
పాణ్డురోగే విశేషణ సర్వజ్వరవినాశనమ్. ౫౦౧

తా:—చందనము, బలామూలము, లక్క, వట్టివేరు వీనిని ప్రత్యేక మొక్కొక్క ప్రస్థము వంతున గ్రహించి ఒక ద్రోణము జలమునందు వైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడగట్టి అందు రెండు ప్రస్థముల నువ్వులనూనెను, నాలుగు ప్రస్థముల ఆవుపాలను చేర్చి పిమ్మట చందనము, వట్టివేరు, అతిమధురము, సదాపాకు, కటుకరోహిణి, దేవదారు, పసుపు, చెంగల్వకోష్టు, మంజిష్ఠ, అగరు, కురువేరు, పెన్నేరుగడ్డలు, బలామూలము, మ్రానిపసుపు, చాగవేరు, తుంగముస్తలు, ముల్లంగి గింజలు, యాలకులు, లవంగపట్ట, నాగకేసరాలు, రాస్న, లక్క, సుగంధిక, (నల్లవావిలి), సంపంగి మొగ్గలు, శిలారసము, సుగంధపాల, కచోరాలు, గంట్లకచోరాలు ఇవన్నియు కలసి తైలమునకు నాల్గవవంతుండునటుల గ్రహించి కల్కముచేసి కలిపి తైలపక్వముగ కాచవలయును. ఈ తైలము అభ్యంగమునకు ప్రశస్తముగను, సప్తధాతువులను వృద్ధిచేయునదిగను, కాస, శ్వాస, క్షయ, వాంతి, రక్తప్రదరము, రక్తపిత్తము, పిత్తశ్లేష్మజన్యవికారములు, తాపము, దురద, విస్ఫోటము, శిరోరోగములు, కండ్లుమంట, శరీరతాపము వీనిని హరించునదిగను, కాంతిప్రదముగను, వాతరోగులు, కృసులు, శుక్రము క్షీణించినవారు, బాలురు, మధ్యమవయస్కులు, వృద్ధులు అను వీరికి హితకరముగను, శోఫ, కామలా, పాండురోగము, ముఖ్యముగ అన్నివిధములైన జ్వరములు వీనిని హరించునదిగను ఉండును.

పాకాః

సేవన్తీపాకః

మూ. శ్వేతపుష్పసహస్రాణి ఘృతప్రస్థే విపాచయేత్
ఘృతపక్వే కృతేతస్మి న్నిక్షిపే దేతదౌషధమ్. ౫౦౨

సితోపలా చతుర్భాగా చాతుర్జాతం పలంపలమ్
మద్వీకా షట్పలఞ్చైవ క్షిపేన్మధుపలాష్టకమ్. ౫౦౩

ధారాసత్వంచార్ధపలం సర్వమేకత్రకారయేత్
కర్షప్రమాణంతత్సేవ్యం సతతఞ్చ గదాతురైః. ౫౦౪

జీర్ణజ్వరే క్షయే కాసే చాగ్నిమాన్ద్యే ప్రమేహకే
ప్రదరం రక్తజాన్రోగా న్కుష్ఠార్శాంసి వినాశయేత్. ౫౦౫

నేత్రరోగాన్సుదుస్సాధ్యాం స్తథా సర్వాన్ముఖోత్థితాన్. ౫౦౬

తా:—వేయి తెల్లచామంతిపూవులను ఒక ప్రస్థము ఆవునేతియందు వైచి పక్వముచేయవలయును. ఘృతము పక్వమైన పిమ్మట కలకండ నాలుగుపలములు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు వీనిచూర్ణము ప్రత్యేకమొక్కొకపలము, ద్రాక్ష ఆఱుపలములు, తేనె యెనిమిది పలములు, తిప్పసత్తు అర్ధపలము వీని నన్నింటిని పై ఘృతమునందు కలిపి కర్షప్రమాణము సేవించవలయును. ఇయ్యది జీర్ణజ్వరము, క్షయ, కాస, అగ్నిమాంద్యము, ప్రమేహము. ప్రదరము, రక్తరోషము, కుష్ఠము, అర్శస్సు, దుస్సాధ్యములగు నేత్రరోగములు, ముఖరోగములు వీనినిహరించును.

పిప్పలీపాకః

మూ. పిప్పలీప్రస్థమాదాయ క్షీరేణైవానుపేషయేత్
అర్ధాఢకంఘృతం గవ్యం శుద్ధం ఖణ్డాఢకం తథా. ౫౦౭

పచేన్మృద్వగ్నినా తావ ద్యావత్పాకముపాగతమ్
శీతీభూతే క్షిపేత్తస్మిం శ్చాతుర్జాతం పలత్రయమ్. ౫౦౮

యోజయేన్మాత్రయాయుక్తం దోషధాత్వగ్నిసామ్యతః
బల్యం వృష్యం తథాహృద్యం తేజోవృద్ధికరం తథా. ౫౦౯

జీర్ణజ్వరే క్షతక్షీణమశ్రాన్తం చైవబృంహయేత్
ఛర్దితృష్ణారుచిశ్వాస శోషహిక్కా స్సకామలాః. ౫౧౦

హృద్రోగం పాణ్డురోగఞ్చ కర్ణరోగం త్రిదోషజమ్
వాతరక్తం ప్రతిశ్యాయ మామవాతం వినాశయేత్. ౫౧౧

సంవత్సరప్రయోగేణ వలీపలితవర్జితః. ౫౧౨

తా:—పిప్పళ్ళను ఒక ప్రస్థము గ్రహించి పాలతో నూరి కల్కముచేసి రెండు ప్రస్థముల ఆవునేతిలో కలిపి అందు నాలుగు ప్రస్థముల కలకండను చేర్చి మృద్వగ్నిచే పాకముచేసి చల్లారిన

పిమ్మట చాతుర్జాతకచూర్ణమును మూడుపలములు కలిపి దేశకాలాదుల ననుసరించి ఉపయోగించవలయును. ఇయ్యది బలమును, వీర్యమును, తేజస్సును వృద్ధిచేయును. హృదయమునకు హితకరముగ నుండును. మఱియు జీర్ణజ్వరమును పోగొట్టును. క్షతక్షీణులకు పుష్టినొసంగును, వాంతి, దప్పి, అరుచి, శ్వాస, క్షయ. ఎక్కిళ్ళు కామల, హృద్రోగము, పాండురోగము, త్రిదోషజన్య కంఠరోగములు, వాతరక్తము, ప్రతిశ్యాయము, ఆమవాతము వీనిని పోగొట్టును. దీనిని సంవత్సరకాలము సేవించినయెడల వలీపలితములు నశించును.

నవజ్వరేభాఙ్కుశోరసః (రసరాజలక్ష్మ్యాః)

మూ. సగన్ధటఙ్కం రసమూషణఞ్చ విమర్దితం భావయమీనపిత్తైః
దినత్రయం వల్లయుగం ప్రదద్యాద్వృన్తాకతక్రౌదనపథ్యమత్ర ౫౧౩
నవజ్వరేభాఙ్కుశనామధేయః క్షణేనఘర్మోద్గమ మాతనోతి. ౫౧౪

తా: —శుద్ధగంధకము, పొంగించిన వెలిగారము, శుద్ధరసము, మిరియాలు వీనినన్నింటిని సమభాగములుగ గ్రహించి ముందుగ రసగంధకములను కజ్జలిచేసి వెలిగారమును మిరియాల చూర్ణమును అందు కలిపి బాగుగ మర్దించి మూడు దినములు మత్స్యపిత్తముచే భావనజేసి రెండు వల్లముల ప్రమాణము నొసంగవలయును. ఇటమూలము ననుసరించి మోతాదు రెండువల్లములని వ్రాయబడినది. కాని యీమోతాదును రోగి రోగబలాదుల నెరింగి వైద్యులు నిర్ణయించుకొనవలయును. ఈ యౌషధమును సేవించునపుడు వంకాయకూరను, మజ్జిగ అన్నమును మాత్రమే భుజించవలయును. ఇయ్యది నవజ్వరేభాంకుశరసమని వ్యవహరింపబడుచున్నది. తరుణజ్వరమునందు దీనిని సేవించినవెంటనే చెమటబట్టి జ్వరము విడచును.

నారాయణజ్వరాఙ్కుశరసః (తరుణజ్వరే)

మూ. సోమలం వత్సనాగఞ్చ సూతగన్ధక తాలకమ్
కటుత్రయం కపర్దీచ బీజాని కనకస్యచ. ౫౧౫

టఙ్కణం సమభాగాని శృఙ్గబేరరసైస్త్ర్యహమ్
శీతజ్వరే సన్నిపాతే విషూచ్యాం విషమజ్వరే, ౫౧౬

నాశయేదతివేగేన ధాన్యమాత్రం ప్రదాపయేత్
వస్త్రమాచ్ఛాదయేత్తేన ప్రస్వేదో యం ప్రజాయతే. ౫౧౭

పథ్యం యదీచ్ఛయాదేయం దధిశీతోదకాదికమ్
రసోనారాయణోనామ సన్నిపాతజ్వరాపహః. ౫౧౮

తా:—శుద్ధిజేసిన శంఖపాషాణము, శుద్ధిచేసిననాభి, శుద్ధ పాదరసము, శుద్ధగంధకము, శుద్ధ తాళకము; త్రికటుకములు, గవ్వలభస్మము, శుద్ధిచేసిన ఉమ్మెత్తగింజలపప్పు పొంగించిన వెలిగారము వీనిని సమభాగములుగ గ్రహించి అల్లపురసముతో మూడుదినములు మర్దించి ధనియపుగింజ ప్రమాణము మాత్రలుజేసి శీతజ్వరము, సన్నిపాతము, విషూచి, విషమజ్వరము ఈరోగములయందుపయోగించవలయును. ఈ యౌషధము నొసంగి రోగికి గుడ్డకప్పినచో వెంటనే చెమటబట్టి జ్వరము విడుచును. పథ్యము పెరుగు అన్నమును పెట్టవలయును. త్రాగుటకు శీతోదకము నొసంగవలయును. శీతలోపచారములు చేయవలయును. మూలమునందు "ధాన్యమాత్రం" అనునది మాషప్రమాణముగ గ్రహించక ఇందు పాషాణము చేరియున్నందున ధాన్యశబ్దమునకు ధనియపుగింజ ప్రమాణమనియే గ్రహించవలెను.

పఞ్చామృతరసః

మూ. స్వర్ణ రౌప్య రవి పన్నగలోహం చన్ద్రదృక్శిఖి చతుశ్శరభాగమ్
మర్దితం తనుతరం దినమేకం భావితం మకరపిత్తరసేన ౫౧౯

వల్లయుగ్మమఖిలజ్వరశాన్త్యై శర్కరార్ద్రిక రసేనదదీత. ౫౨౦

తా:—స్వర్ణభస్మము ఒకభాగము, రజతభస్మము రెండుభాగములు, తామ్ర భస్మము మూడుభాగములు, నాగభస్మము నాలుగుభాగములు, లోహభస్మము అయిదుభాగములు వీని నన్నింటిని ఒకటిగచేర్చి బాగుగ నొకదినము మర్దించి మొసలిపిత్తుచే నొకదినము భావనచేసి రెండు వల్లముల ప్రమాణము ఔషధమును చక్కెర అల్లపు రసము వీని యనుపానముతో నొసంగినయెడల సర్వజ్వరములు శమించును.

జీర్ణజ్వరాఙ్కుశః

మూ. మృతం సూతాభ్రనాగార్క కాన్త వైక్రాన్తమేవచ
హిఙ్గులం టఙ్కణం గన్ధం విషం కుష్ఠం సమాంశకమ్. ౫౨౧

త్రికటు త్రిఫలా ముస్తా భృఙ్గ నిర్గుణ్డికార్ద్రవైః
భావయే త్త్రిదినఞ్చైవ మాషమాత్రానుపానతః. ౫౨౨

జీర్ణజ్వరే క్షయే కాసే దోషేమన్దానలేషుచ
పాణ్డుం హలీమకం గుల్మ ముదరంచార్దితం జయేత్. ౫౨౩

గ్రహణీ మూలరోగాంశ్చ త్వరోచక మనేకధా
సాధ్యాసాధ్యం నిహన్త్యాశు రసో జీర్ణజ్వరాఙ్కుశః
కాన్తిం తేజో బలం పుష్టిం వీర్యవృద్ధిం వివర్ధయేత్. ౫౨౪

తా:—రసభస్మము లేక రససిందూరము, అభ్రకభస్మము, నాగభస్మము, తామ్రభస్మము, కాంతభస్మము, వైక్రాంతభస్మము, శుద్ధిచేసిన ఇంగిలీకము, పొంగించిన వెలిగారము, శుద్ధగంధకము, శుద్ధనాభి, చెంగల్వకోష్టు వీనిని సమభాగములుగ గ్రహించి ఖల్వమునందువైచి త్రికటుక కషాయము, త్రిఫల కషాయము. తుంగగడ్డల కషాయము, గుంటకలగరఆకురసము, వావిలియాకురసము వీనిచే ప్రత్యేకము మూడేసిదినములు భావనచేసి మాషప్రమాణము (మినపగింజలంత) మాత్రలనుచేసి యుక్తానుపానముతో నొసంగినయెడల జీర్ణజ్వరము, క్షయ, కాస, త్రిదోషప్రకోపము, అగ్నిమాంద్యము, పాండువు, హలీమకము, గుల్మము, ఉదరరోగములు, అర్దితవాతము, గ్రహణి, అర్శస్సు, అరుచి ఈరోగములు నశించును. మఱియు నిత్యాది శరీరకాంతిని, తేజస్సును, బలమును, పుష్టిని, వీర్యమును వృద్ధిచేయును.

ముక్తాపఞ్చామృతరసః

మూ. ముక్తాప్రవాళ ఖురవఙ్గక కమ్బు శుక్తి
భూతిం వసూదధిదృగిన్దుసుధాంశుభాగామ్
ఇక్షోరసేన సురభేఃపయసా విదారి
కన్యా వరీ సురస హంసపదీ రసైశ్చ. ౫౨౫

సమ్మర్ద్య యామయుగలఞ్చ వనోపలాభి
ర్దద్యాత్పుటాని మృదులానిచ పఞ్చపఞ్చ
పఞ్చామృతం రసవిభుం భిషజాప్రయుజ్య
గుఞ్జాచతుష్టయమితం చపలారజశ్చ ౫౨౬

పాత్రేనిధాయ చిరసూతపయస్వినీనామ్
దుగ్ధేనచప్రపిబతఃఖలు చాల్పభోక్తుః
జీర్ణజ్వరః క్షయ మియాదథసర్వరోగాః
స్వీయానుపానకలితాశ్చ శమంప్రయాన్తి. ౫౨౭

తా:—ముక్తాభస్మము యెనిమిదిభాగములు, ప్రవాళభస్మము నాలుగుభాగములు, వంగభస్మము రెండుభాగములు, శంఖభస్మము ఒకభాగము, ముత్యపుచిప్పలభస్మము ఒకభాగము, వీనినన్నిటిని ఖల్వమున వైచి చెఱకురసము, ఆవుపాలు, నేలగుమ్మడురసము, కలబందరసము. పిల్లిగడ్డలరసము, తులసియాకురసము, హంసపాదియాకురసము ఈద్రవములలో నొక్కొక్కదానిచే రెండేసి యామములు మర్దించుచు ఐదేసి మృదుపుటములు వేయుచుండవలయును. ఈయౌషధమును నాలుగుగురిగింజలప్రమాణమును, నాలుగు గురిగింజల యెత్తు పిప్పళ్ళ మృదుచూర్ణమును కలిపి ఒక పాత్రమునందువైచి అందు తడిపి యావుపాలను పిండించుకొని సేవించుచు మితాశిగనున్నయెడల జీర్ణజ్వరము, క్షయ, అనుపానవిశేషముచే సర్వరోగములను నశించును.

త్రిభువనకీర్తిరసః.

మూ. హిఙ్గులఞ్చ విషంవ్యోషం టఙ్కణం మాగధీశిఖామ్
సంచూర్ణ్య భావయేత్త్రిధా సురసార్ద్రకహేమభిః. ౫౨౮

రసస్త్రిభువనకీర్తి ర్గుఞ్జైకార్ద్ర రసేనవై
వినాశయేజ్జ్వరాన్సర్వా న్సన్నిపాతాంస్త్రయోదశ. ౫౨౯

తా:—శుద్ధిచేసినఇంగిలీకము, శుద్ధనాభి, త్రికటుకములు, పొంగించినవెలిగారము, మోడి వీనిని ఖల్వమునందువైచి తులసియాకు రసము, అల్లపురసము ఉమ్మెత్తాకు రసము, వీనితో మూడేసి దినములు మర్దించి గురిగింజప్రమాణము మాత్రలుజేసి అల్లపురసానుపానముతో నొసంగినయెడల సర్వజ్వరములు త్రయోదశ సన్నిపాతములు నశించును.

మహాజ్వరాఙ్కుశరసః

మూ. శుద్ధసూతం విషంగన్ధం ధూర్త బీజం త్రిభిస్సమం
చతుర్ణాం ద్విగుణంవ్యోషం హేమక్షీరీవిభావితమ్. ౫౩౦
చతుర్వారం ఘర్మశుష్కం చూర్ణంగుఞ్జాద్వయోన్మితం
పక్వజమ్బీరకద్రావై ర్యుక్తార్ద్రస్యద్రవై ర్యుతః. ౫౩౧
మహాజ్వరాఙ్కుశో నామ జ్వరాణామన్తకో భవేత్
ఏకాహికం ద్వ్యాహికంవా త్ర్యాహికంవా చతుర్థకమ్
విషమంవా త్రిదోషోత్థం నాశయేద్యామమాత్రతః. ౫౩౨

తా:—శుద్ధపాదరసము, శుద్ధనాభి, శుద్ధగంధకము, ఇవిఒక్కొక్క భాగము, శుద్ధిజేసిన ఉమ్మెత్తగింజలలోనిపప్పు మూడుభాగములు, త్రికటుకములు మూడునుచేరి పండ్రెండుభాగములు, మొదట రసగంధకములను కజ్జలిచేసి మిగిలిన వానినన్నిటిని సూక్ష్మచూర్ణముచేసి, ఒకటిగకలిపి హేమక్షీరి (బ్రహ్మదండిచెట్లరసము) చే నాలుగుభావనలుచేసి యెండించవలయును. ఈ యౌషధమును రెండు గురిగింజల ప్రమాణము నిమ్మపండు రసముతోగాని అల్లపురసముతోగాని సేవించినయెడల ఏకాహిక, ద్వ్యాహిక, తృతీయక, చతుర్ధకములనబడు విషమజ్వరములు ఒకయామములోపల నశించును.

శీతాఙ్కుశరసః

మూ. తుత్థం టఙ్కణసూతఖర్పరవిషం స్యాద్గన్ధకంతాలకమ్
సర్వంఖల్వతలేవిమర్ద్య ఘుటికాంతత్కారవల్లీరసైః
గుఞ్జైకాగుటికా సుశర్కరయుతా సజ్జీరకేణాథవా
ఏకద్విత్రిచతుర్థశీతహరణ శ్శీతాఙ్కుశో నామతః. ౫౩౩

తా:—శుద్ధిచేసిన మైలతుత్థము, పొంగించిన వెలిగారము, శుద్ధరసము, శుద్ధిచేసినకఫరి, శుద్ధిచేసిననాభి, శుద్ధగంధకము, శుద్ధతాళకము వీనిని ఖల్వమునందు వైచికాకరాకు రసముచేమర్దించి గురిగింజ పరిమాణము మాత్రలుజేసి చక్కెరతోగాని, జీలకర చూర్ణముతోగాని సేవించినయెడల ఏకాహిక, ద్వ్యాహిక, త్ర్యాహిక చాతుర్థికజ్వరములు నశించును.

జ్వరఘ్నీ గుటికా

మూ. భాగైకఃస్యా ద్రసాచ్ఛుద్ధా ద్దైలేయః పిప్పలీ శివా
ఆకారకరభోగన్ధః కటుతైలేన శోధితః. ౫౩౪

ఫలానిచేన్ద్రివారుణ్యా శ్చతుర్భాగమితా అమీ
ఏకత్ర మర్దయేచ్చూర్ణ మిన్ద్రివారుణికారసైః. ౫౩౫

మాషోన్మితాంగుటీంకృత్వా దద్యాత్సద్యోజ్వరేబుధః
ఛిన్నారసానుపానేన జ్వరఘ్నీ గుటికామతా. ౫౩౬

తా:—శుద్ధరసము, కూతురుబుడమ (నూగుదోస) పిప్పళ్ళు. కరకవలుపు, అక్కలకర, ఆవనూనెతో శుద్ధిచేసిన గంధకము, ఇవన్నియు ఒక్కొకభాగము వెట్టిపుచ్చకాయలలోని గుజ్జు నాలుగు భాగములు వీని నన్నిటిని ఖల్వమునందు వైచి వెట్టిపుచ్చ స్వరసముతోగాని కషాయముతోగాని మర్దించి మినపగింజలంత మాత్రలుజేసి తిప్పతీగ రసముతోనైనను కషాయముతోనైనను సేవించినతరుణజ్వరములను హరించును.

సన్నిపాతభైరవరసః

మూ. రసోగన్ధ స్త్రికర్షఃస్యా త్కుర్యాత్కజ్జలికాం ద్వయోః
1 తారాభ్రతామ్రవజ్రాహి సారాశ్చైకైకకార్షికాః. ౫౩౭

శిగ్రు జ్వాలాముఖీ శుణ్ఠీ బిల్వేభ్యస్తణ్డులీయకాత్
ప్రత్యేకం స్వరసైఃకుర్యా ద్యామైకైకం విమర్దనమ్. ౫౩౮

కృత్వాగోలంవృతంవస్త్రై ర్లవణాపూరితేన్యసేత్
కాచభాణ్డే తతస్థాల్యాం కాచకూపీనివేశయేత్. ౫౩౯

వాలుకాభిః ప్రపూర్యాథ వహ్నిర్యామద్వయంభవేత్
తతఉద్ధృత్య తద్గోలం చూర్ణయిత్వా విమిశ్రయేత్. ౫౪౦

---

1 తాతారతామ్ర

ప్రవాలచూర్ణకర్షేణ శాణమాత్రవిషేణచ
కృష్ణసర్పస్యగరలై ర్ద్వివారం భావయేత్తథా. ౨౪౨
తగరం ముసలీమాంసీ హేమాహ్వావేతసఃకణా
నలినీపత్రకఞ్చైలా చిత్రకశ్చ కుఠేరకః. ౨౪౩
శతపుష్పా దేవదాలీ ధత్తూరాగస్త్యముణ్డికాః
మధూకజాతిమదన రసై రేషాంవిమర్దయేత్. ౨౪౪
ప్రత్యేకమేకవేఽఞ్చ తతస్సంశోష్య ధారయేత్
బీజపూరార్ద్రకద్రావై ర్మరిచైష్షోడశోన్మితైః ౨౪౫
రసోద్విగుఞ్జప్రమిత స్సన్నిపాతేషు దీయతే
ప్రసిద్ధోఽయం రసోనామ్నా సన్నిపాతస్యభైరవః. ౨౪౬

తా:—శుద్ధరసము మూడుకర్షములు, శుద్ధగంధకము మూడుకర్షములు, ఈ రెంటిని కజ్జలిచేసి రజతభస్మము, అభ్రకభస్మము తామ్రభస్మము, వంగభస్మము, నాగభస్మము, లోహభస్మము, ఇవిప్రత్యేక మొక్కొక్కకర్షము గ్రహించి వీని నన్నింటిని పై కజ్జలియందు కలిపి మునగపట్ట, జ్వాలాముఖి (ప్రొద్దుపొడుపుచెట్టు), చిట్టిఆకు వీనిరసములతోడను, శుంఠి, మారేడు వేరు వీనికషాయములతోడను, ఒక్కొక్కయామము మర్దించి ముద్దజేసి వస్త్రముతో చుట్టి ఒక గాజుకుప్పెలో సగమువరకు ఉప్పునుపోసి దాని పైన పై గోళమునుంచి మరల కాచకుప్పె నిండుగ ఉప్పునుపోసి ఆ గాజుకుప్పెను వాలుకాయంత్రము నందుంచి రెండుయామములు పక్వముచేయవలయును. స్వాంగ శీతలమున కుప్పెలోని గోళమును గ్రహించి చూర్ణించి అందు ప్రవాళభస్మము ఒకకర్షము, శుద్ధిచేసిననాభిచూర్ణము ఒక శాణము కలిపి కృష్ణసర్పగరళముతో రెండు భావనలుచేసి పిమ్మట గ్రంథితగరము, నేలతాడి, జటామాంసి, కుసుమవేరు, ప్రబ్బలి, పిప్పళ్ళు, తామరాకు, ఏలకులు, చిత్రమూలము, గగ్గెర, సదాపాకు, దేవదాళి, ఉమ్మెత్త, ఆవిశె, బోడతరము, ఇప్ప, జాజిపూలు, మంగకాయ వీని రసములతో ఒక్కొక్కదినము మర్దించి ఎండించి సీసాలో భద్రపరచి, మాజీఫలరసము, అల్లపురసము, సదహారు మిరియాలచూర్ణము వీని యనుపానముతో రెండు గురిగింజల ప్రమాణము ఔషధమును సన్నిపాతములందొసంగవలయును. ఇయ్యది ప్రసిద్ధమైన సన్నిపాత భైరవము.

అన్యచ్చ.

మూ. సూతం గన్ధం లోహకిట్టం విమర్ద్య
సర్వైస్తుల్యం వత్సనాభం నియుఞ్జ్యాత్
ఆర్ద్రంభృఙ్గం బీజపూరం జయన్త్యా
నిర్గుణ్డీకా 1 కుష్ఠ రాజద్రవైశ్చ. ౨౪౭

---

1 "వ్యస్త" పా.

మూ. యుక్త్వా వైద్యైర్భావయిత్వా విధేయః
* గుఞ్జార్ధార్ధం సన్నిపాతస్యనూనమ్
శీతైర్వాతైర్నిర్మలం స్నానపానం
పథ్యం దుగ్ధం శర్కరాభిర్యుతఞ్చ. ౫౪౭

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, మండూరభస్మము ఇవిఒక్కొక్కభాగము, శుద్ధిజేసిన నాభి మూడుభాగములు వీనినన్నిటిని నొకటిగ ఖల్వమునందునైచి అల్లపురసము, గుంటకలగరాకురసము, మాజీఫల రసము, తక్కలియాకురసము, వావిలాకురసము, చెంగల్వకోష్టుకషాయము, శేలఆకు రసము, వీనిచే ప్రత్యేక మొక్కొక్కదినము భావనచేసి మర్దించి గురిగింజలో నాల్గవవంతు ఔషధమును సన్నిపాతములందు పాలలోకలిపి త్రాగించవలయును. ఇందు విషముయొక్క భాగమధికముగ నుండుటచే రోగికి తాపము కలుగకుండుటకై చల్లనిగాలి, చక్కెరతో కలిపినపాలు, తడిగుడ్డతో శరీరమును తుడచుట. మున్నగుశీతలోపచారములను చేయవలయును. ఈసన్నిపాతభైరవము జ్వరవేగమును వెంటనే తగ్గించును.

దీనిమోతాదును అధికముగనిచ్చినను క్రమమైన మోతాదులైనను యెక్కువ పర్యాయములిచ్చినను హృదయమునకు చెడుపుచేయును. గనుక హృదయమునకు బాధగలుగకుండునటుల నొసంగవలయును.

త్రైలోక్యతాపహారరసః

మూ. సూతశుల్బ త్రివృతా బలితిక్తా దన్తిబీజ చపలావిషతిన్దుః
పథ్యయా సహ విచూర్ణ్యసమాంశం హేమవారిసహితం దినమేకమ్. ౫౪౮

వల్లయుగ్మ గుటికాఽర్ద్రికవారా నాశయే దభినవజ్వరమాశు
విశ్వతాప హరణోఽత్రచపథ్యమ్ ముద్గయూషసహితం లఘుభుక్తమ్

తా:—శుద్ధరసము, తామ్రభస్మము, శుద్ధగంధకము, తెగడవేరు, కటుకరోహిణి, శుద్ధిచేసిన నేపాళాలు, పిప్పళ్ళు, శుద్ధిజేసిన ముష్టిగింజలు, కరకవలుపు వీనిని సమభాగములుగ చూర్ణించి ఉమ్మెత్తాకురసముతో ఒకదినముమర్దించి రెండు వల్లములయెత్తు మాత్రలుజేసి, అల్లపురసముతో నొసంగిన తరుణజ్వరము నశించును. పెసరకట్టుతో కలసినయాహారమును పథ్యముగా నొసంగవలయును. మూలమునందు రెండువల్లములమోతాదు చెప్పబడియుండినను ఒకగురిగింజ యెత్తుమొదలు రెండు గురిగింజల వరకు మోతాదు నొసగుట యుక్తము.

మృత్యుఞ్జయరసః

మూ. వత్సనాభం గన్ధకఞ్చ మరిచం టఙ్కణం కణా
ఏకైకం భాగమాదాయ ద్విభాగం హిఙ్గులంభవేత్. ౫౫౧

---

* శాణార్ధార్ధం ॥పా॥

మూ. ఆర్ద్రికస్వరసేనైవ ముద్గమానాంవటీం చరేత్
మధునాలేహనంప్రోక్తం సర్వజ్వరవినాశనమ్. ౫౫౨

జమ్బీరస్యరసేనైవ జీర్ణజ్వరవినాశనమ్
అజాజీగుడసమ్మిశ్రం విషమజ్వరనాశనమ్ ౫౫౩

ఆర్ద్రికస్యరసేనైవ దారుణంసాన్నిపాతికమ్. ౫౫౪

తా:—శుద్ధిజేసిననాభి, శుద్ధగంధకము, మిరియాలు, పొంగించిన వెలిగారము, పిప్పళ్ళు వీని నొక్కొక్కభాగముగను, శుద్ధహింగుళమును రెండుభాగములుగను గ్రహించి అల్లపురసముతో మర్దించి పెసరగింజలంతమాత్రలను జేసి తేనెతో నొసంగినయెడల సర్వజ్వరములు నశించును. ఈ యౌషధమును నిమ్మపండురసముతో జీర్ణజ్వరమునందును, జిలకరబెల్లము వీని అనుపానముతో విషమజ్వరమునందును, ఆల్లపురసముతో సన్నిపాతములయందును ఉపయోగించవలయును.

అమృతకలానిధిరసః

మూ. అమృతవరాటకమరిచై ర్ద్విపఞ్చనవమాంశైః
ముద్గప్రమాణవటకో జ్వరపిత్తకఫాగ్నిమాన్ద్యహారీస్యాత్. ౫౫౫

తా:—శుద్ధిజేసిననాభి రెండుభాగములు, వరాటభస్మము ఆయిదుభాగములు, మిరియాలు తొమ్మిదిభాగములు వీనిని నీటితోనూరి పెసరగింజలంత మాత్రలుచేసి యుక్తానుపానముతో నొసంగిన యెడల జ్వరము, పిత్తశ్లేష్మములు: అగ్నిమాంద్యము ఇవినశించును.

జ్వరమురారిః

మూ. రస బలి ఫణిలోహ వ్యోమ తామ్రాణి తుల్యా
న్యథ రసదలభాగో వత్సనాభం ప్రఘృష్టమ్
భవతిగదమురారిశ్చాస్యగుఞ్జార్ద్రివారా
క్షపయతి దివసేన ప్రౌఢమామజ్వరాఖ్యమ్. ౫౫౬

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, నాగభస్మము, లోహభస్మము, అభ్రకభస్మము, తామ్రభస్మము ఇవి ఒక్కొక్కభాగము, శుద్ధిజేసిననాభిరసములో అర్ధభాగము, వీనినన్నింటినిచూర్ణించిగురిగింజప్రమాణము ఔషధమును అల్లపురసముతో నొసంగినయెడల తీవ్రమైన ఆమజ్వరము ఒకదినములోపలనశించును.

చన్ద్రశేఖరరసః

మూ. శుద్ధసూతం సమంగన్ధం మరిచం టఙ్కణం తథా
చతుస్తుల్యా సితాయోజ్యా మత్స్యపిత్తేన భావయేత్. ౫౫౭

మూ. ద్విగుఞ్జా మార్ద్రకద్రావై ర్దేయంశీతోదకం పునః
తక్రభక్తఞ్చ వృన్తాకం పథ్యం తత్రవిధాపయేత్
త్రిదినాచ్ఛ్లేష్మపిత్తోత్థ మత్యుష్ణం నాశయేజ్వరమ్. ౫౫౮

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, మిరియాలు, పొంగించినవెలిగారము, ఇవిఒక్కొక్క భాగము, చక్కెర నాలుగుభాగములు వీనినన్నిటిని చూర్ణించి మత్స్యపిత్తముచే భావనజేసి రెండు గురిగింజల పరిమాణము ఔషధమును అల్లపురసముతో నొసంగినయెడల తీవ్రమైన శ్లేష్మపిత్తజ్వరమును మూడు దినములలోపల హరించును. ఈ ఔషధసేవచేయునపుడు తక్రాన్నము, వంకాయకూర, ఆహారార్థముగను, త్రాగుటకు శీతోదకమును ఇప్పించవలయును.

స్వర్ణమాలినీ వసన్తః

మూ. స్వర్ణంముక్తా దరదమరిచం భాగవృద్ధ్యా ప్రదేయమ్
ఖర్పర్యష్టౌ ప్రథమ నవనీతేన నిమ్బామ్బునాచ
యావత్స్నేహో వ్రజతివిలయం మర్దయే *త్తావదేవ
గుఞ్జాద్వన్ద్వం మధుచపలయా సర్వరోగే వసన్తః. ౫౫౮

తా:—స్వర్ణభస్మము ఒకభాగము, ముత్యపుభస్మము రెండుభాగములు, శుద్ధిచేసిన ఇంగిలీకము మూడుభాగములు, మిరియాలు నాలుగుభాగములు, శుద్ధిజేసిన కఫరి యెనిమిదిభాగములు వీని నన్నింటిని ఒకటిగ ఖల్వమునందువైచి ఆవుపాలనుండి తీయబడిన సద్యోనవనీతముచే మర్దించి పిమ్మట వేపచెక్క కషాయముతో జిడ్డుపోవువరకు మర్దించవలయును. పిమ్మట రెండు గురిగింజలయెత్తు ఔషధమును పిప్పలీచూర్ణము, తేనె వీని యనుపానముతో నొసంగినయెడల పురాణజ్వరము, క్షయ, ధాతుగతజ్వరము, విషమజ్వరములు, రక్తాతీసారము మొదలగు సర్వరోగములు నశించును. పచ్చిపాలనుండి తీయబడిన వెన్నకు ప్రథమ నవనీతమని పేరు.

లఘుమాలినీవసన్తః

మూ. రసకయుగలభాగం వల్లిజంభాగమేకమ్
ద్వితయమథసుఖల్వే మర్దయేన్మ్రంక్షణేన
భజతిఘృతవిముక్తో నిమ్బునీరేణయావ
జ్వరరుజిమధుకుల్యా మాలినీప్రాగ్వసన్తః. ౫౫౯

---

* ద్దీయతేఽసౌ ॥పా॥

మూ. జీర్ణజ్వరే ధాతుగతేఽతిసారే రక్తాన్వితే రక్తభవే వికారే
*ఘోరవ్యథే పిత్తభవేచ దోషే వల్లద్వయం దుగ్ధయుతశ్చపథ్యమ్
ప్రదరంనాశయత్యాశు తథాదుర్నామశోణితమ్
విషమంనేత్రరోగఞ్చ గజేన్ద్రమివ కేసరీ. ౫౬౦

వసన్తోమాలినీపూర్వః సర్వరోగహరశ్శిశోః.
గర్భిణ్యైతత్రిదేయో వై జయన్త్యాఃపుష్పకైస్సహ
సర్వజ్వరహర శ్శ్రేష్ఠో గర్భపోషణఉత్తమః. ౫౬౧

తా:—శుద్ధిజేసిన కఘరి రెండుబాగములు, మిరియాలు ఒకభాగము వీనిని ఆవువెన్నతో మర్దించి పిదప వేపపట్ట కషాయముతో జిడ్డునశించువరకు మర్దించి పిప్పలిచూర్ణము తేనె వీనియనుపానముతో రెండువల్లముల ప్రమాణము ఔషధమునొసంగిన, జీర్ణజ్వరము, ధాతుగతజ్వరము, రక్తాతిసారము, రక్తదోషము వలనగలిగినవ్యాధులు, పిత్తరోగములు, ప్రదరవ్యాధులు, రక్తార్శస్సువలనగలుగు రక్తస్రావము, విషమజ్వరము, నేత్రవ్యాధులు అనువీనిని సింహము యేనుగునువలె నశింపజేయును. మఱియు నియ్యది శిశువులకు గలుగుబాలరోగములను హరించును. జయంతి (తక్కిలిచెట్టు) పుష్పరసానుపానముతో గర్భిణులకొసంగిన యెడల గర్భిణీజ్వరములనుహరించి గర్భమునుపోషించును. ఈయౌషధమును సేవించునపుడు క్షారామ్లలవణములనువర్జించి పాలుఅన్నమునే భుజించవలయును.

అన్యోమాలినీవసన్తయోగః

మూ. నరామ్బుమధ్యే రసకస్యచూర్ణందినానిసప్తత్రిగుణానిపూర్వమ్
ధృత్వాఽఽతపే శోషితమేతదేవ నృవారిజీర్ణంభవతీతియావత్: ౫౬౨

పలప్రమాణం మరిచఞ్చ నిస్తుషం పలద్వయంస్యా ద్రసకస్యతస్య
ఏకత్రసంచూర్ణ్య కృతంతదేవ పలార్ధకం గోనవనీతకఞ్చ. ౫౬౩

నిమ్బాబ్ధతోయేన విమర్దనీయం శతైకమానం భిషజావరిష్ఠమ్
వల్లద్వయంచాస్య కణామధుభ్యాం ప్రదాపయే ద్వ్యాధిగజస్య కేసరీ.

నామ్నాప్రసిద్ధో రసరాజఏష సద్యోగ్రహణ్యా మతిసారకేచ.
జ్వరే క్షయేఽర్శస్సు తథైవతాపే శూలాగ్నిమాన్ద్యానిలజే వికారే.
అనమ్లం దధివా దుగ్ధం పథ్యంచాస్మిన్ప్రయోజయేత్. ౫౬౫

---

* ఘోరవ్యథే సూతిభవే ॥పా॥

తా:—రెండుపలముల కఘరిచూర్ణమును నరమూత్రమునందు వైచి ఇరువదియొక్క దినము ఎండలో పెట్టుచు మూత్రమునంతయు శుష్కించునటులజేసి ఆకఘరియందు ఒక పలము పొట్టుతీసిన మిరియాల చూర్ణమును, అరపలము ఆవు వెన్నను జేర్చివేపపట్ట కషాయముతో నూరుదినములు మర్దించి రెండు వల్లముల యెత్తుమాత్రలుజేసి పిప్పలిచూర్ణము తేనె వీని అనుపానముతో నొసంగవలయును. ఈ రసరాజము, గ్రహణి, అతిసారము, జ్వరము, క్షయ, అర్శస్సు, తాపము, శూల, అగ్నిమాంద్యము, వాతరోగములు వీనిని హరించును. ఈ యౌషధము రోగములను గజమును హరించుటయందు సింహ తుల్యమైనది. ఈ యౌషధము సేవించునపుడు తియ్యని పెరుగుతో గాని లేక పాలతోగాని ఆహారమును భుజించుచుండ వలయును. ఈ యౌషధమును చక్కెర అనుపానముతో నిచ్చెడి సంప్రదాయముకూడ గలదు:

అపూర్వమాలినీ వసన్తః

మూ. వైక్రాన్తమభ్రం రవితాప్యరౌప్యం వఙ్గం ప్రవాలం రసభస్మలోహమ్
సుటఙ్కణం కమ్బుకభస్మ సర్వం సమాంశకం సేవ్య వరీ హరిద్రా. ౫౬౬

ద్రవైర్విభావ్యం మునిసంఖ్యయాచ మృగాఙ్కజాశీతకరేణ పశ్చాత్
వల్లప్రమాణో మధుపిప్పలీభి ర్జీర్ణజ్వరే ధాతుగతే నియోజ్యః
గుడూచికా సత్వ సితాయుతశ్చ
సర్వప్రమేహేషు నియోజనీయః. ౫౬౭

కృచ్ఛ్రాశ్మరీంనిహన్త్యాశు మాతులుఙ్గాఘ్రిజైర్ద్రవైః
రసోవసంతనామాఽయ మపూర్వోమాలినీపరః. ౫౬౮

తా:—వైక్రాంతభస్మము, అభ్రకభస్మము, తామ్రభస్మము, స్వర్ణమాక్షికభస్మము, రజతభస్మము, వంగభస్మము, ప్రవాళభస్మము, రసభస్మము లేక రససిందూరము, లోహభస్మము; పొంగించిన వెలిగారము, శంఖభస్మము వీనిని సమభాగములుగ గ్రహించి, వట్టివేరు కషాయము, పిల్లిగడ్డల రసము, పసుపు కషాయము వీనిచే ప్రత్యేకము ఏడేసి దినములు భావన మర్దనలుచేసినపిమ్మట కస్తూరి, పచ్చకర్పూరము. వీనిచే సంప్రదాయానుసారముగ నొక్కొకభావనచేసి వల్లప్రమాణము మాత్రలుచేసి పిప్పలిచూర్ణము, తేనె వీని యనుపానముతో జీర్ణజ్వరమునందును ధాతుగతజ్వరమునందును ఒసంగవలెను. మఱియు నీయౌషధమును ప్రమేహవ్యాధులయందు తిప్పసత్తు చక్కెర వీని అనుపానముతోడను, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి వీనియందు మాదీఫలపు చెట్టుయొక్క వేళ్ళకషాయముతోడను యియ్యవలయును. దీనిని అపూర్వమాలినీవసంతమనియెదరు:

పఞ్చవక్త్రరసః

మూ. శుద్ధసూతం విషంగన్ధం మరీచం టఙ్కణం కణామ్
మర్దయేద్ధూర్తజద్రావై ర్దినమేకఞ్చ శోషయేత్. ౫౬౯

పఞ్చవక్త్రరసోనామ ద్విగుఞ్జస్సన్నిపాతజిత్
అర్కమూలకషాయన్తు త్ర్యూషణంచానుపాయయేత్. ౫౭౦
యుక్తందధ్యోదనంపథ్యం జలయోగఞ్చ కారయేత్
రసేనానేనశామ్యన్తి సక్షౌద్రేణకఫాదయః. ౫౭౧
మధుత్వర్కరసంచాను పిబేదగ్ని వివృద్ధయే
యథేష్టంఘృతమత్యాశు దీప్తోభవతిపావకః. ౫౭౨

తా:—శుద్ధరసము, శుద్ధిచేసిననాభి, శుద్ధగంధకము, మిరియాలు, పొంగించిన వెలిగారము, పిప్పళ్ళు వీనినెల్ల సమభాగములుగ గ్రహించి ఉమ్మెత్తాకు రసముతో ఒక దినము మర్దించి రెండుగురిగింజలయెత్తు మాత్రలుచేసి నీడను ఆరనిచ్చి త్రికటుకచూర్ణము, జిల్లేడువేరు కషాయము వీని అనుపానముతో నొసంగినయెడల సన్నిపాతము నశించును. ఈ ఔషధమును సన్నిపాతహరముగ సేవించునపుడు పెరుగన్నమును భుజింపజేసి త్రాగుటకు చల్లనినీటినొసంగవలయును. ఈ ఔషధమును తేనెతో సేవించినయెడల కఫరోగములు నశించును. జిల్లేడువేళ్ళ కషాయము తేనె ఈ యనుపానముతో సేవించినయెడల జఠరాగ్ని వృద్ధియగును. అగ్నిదీప్తికొరకు ఈ యౌషధము సేవించునపుడు ఘృతమును యథేష్టముగనుపయోగించవలయును.

చన్ద్రికలారసః

మూ. గగనదరదయుక్తం శుద్ధసూతఞ్చగన్ధమ్
ప్రహరమథసుపిష్టం వల్లయుగ్మంనరోఽద్యాత్
జ్వరహరగజసింహః శృఙ్గబేరోదకేన
ప్రథమజనితదాహే తక్రభక్తఞ్చభోజ్యమ్. ౫౭౩
ముస్తాదాడిమ దూర్వోత్థైః కేతకీస్తనజద్రవైః
సహదేవ్యాః కుమార్యాశ్చ పర్పటస్యాపివారిణా. ౫౭౪
రామశీతలికాతోయై శ్శతావర్యారసేనచ
భావయిత్వాప్రయత్నేన దివసే దివసే పృథక్. ౫౭౫
తిక్తా గుడూచికాసత్వం పర్పటోశీర మాధవీ
శ్రీగన్ధం సారివాచైషాం సమానం సూక్ష్మచూర్ణితమ్. ౫౭౬
ద్రాక్షాఫలకషాయేణ సప్తధాపరిభావయేత్
తతో 1 ధాన్యాశ్రయంకృత్వా వట్యఃకార్యాశ్చణోపమాః. ౫౭౭

---

1. పాతాశ్రియం ॥పా॥

అయంచన్ద్రికలానామ్నా రసేన్ద్రఃపరికీర్తితః
సర్వపిత్తగదధ్వంసీ వాతపిత్తగదాపహః. ౫౭౮

అన్తర్బాహ్యమహాదాహ విధ్వంసనమహాఘనః
గ్రీష్మకాలే శరత్కాలే విశేషేణప్రశస్యతే. ౫౭౯

కురుతేనాగ్నిమాన్ద్యఞ్చ మహాతాపజ్వరంహరేత్
భ్రమమూర్ఛాహరశ్చాఽఽశు స్త్రీణాంరక్తంమహాస్రవమ్. ౫౮౦

ఊర్ధ్వాధోరక్తపిత్తంచ రక్తవాన్తిం విశేషతః
మూత్రకృచ్ఛ్రాణిసర్వాణి నాశయేన్నాత్రసంశయః. ౫౮౧

తా:—అభ్రకభస్మము, శుద్ధిచేసినఇంగిలీకము, శుద్ధరసము, శుద్ధగంధము, వీనిని ఒకయామము బాగుగమర్దించి దాహపూర్వ జ్వరమునందు అల్లపు రసానుపానముతో రెండువల్లముల ప్రమాణమును సేవించవలయును. తక్రాన్నమును ఆహారముగభుజించవలయును.

మఱియు నీయౌషధమును తుంగగడ్డలు, దానిమ్మపట్ట వీనికషాయముల చేతను, గరిక, మొగలియూడలు, సహదేవి, కలబంద వీని రసములచేతను, పర్పాటక కషాయముచేతను, రామశీతలి (ఇయ్యది మహారాష్ట్రదేశమున ఆరామశీతలి, లేక రామతాలి అనుపేరుతో దొరకు సుగంధ పత్రశాకము), పిల్లిగడ్డలు వీని రసముచేతను, ఒక్కొక్కదినము భావన చేయవలయును. పిమ్మట కటుకరోహిణి, తిప్పసత్తు, పర్పాటకము, వట్టివేరు, మాధవిలత వేరు (బండిగురివిందతీగె), తెల్లచందనము, సుగంధపాల వీనిసముదాయ చూర్ణమును పైయౌషధమునకు సమముగ కలిపి ద్రాక్షపంచకషాయముతో ఏడుదినములు భావనజేసి ముద్దచేసి వస్త్రముతో చుట్టి, ధాన్యరాశిలో ఒకపక్షముంచి పిమ్మట శనగగింజలంత మాత్రలను చేయవలయును. ఇయ్యది చంద్రకలారసమనబడును, ఈ యౌషధము సమస్తపిత్తరోగములు, వాతపిత్తవ్యాధులు, అంతర్దాహము, బహిర్దాహము వీనిని పోగొట్టును. దీని గ్రీష్మ శరదృతువులయందు విశేషముగనుపయోగించవలయును. ఇయ్యది అగ్నిమాంద్యమును కలిగించక తాపజ్వరములను హరించును. మఱియు భ్రమ, మూర్ఛ, తీవ్రమైనరక్తస్రవము, ఊర్ధ్వగతరక్తపిత్తము, అధోగత రక్తపిత్తము, రక్తవమనము, మూత్రకృచ్ఛ్రము ఈరోగములను నిస్సంశయముగ హరించును.

రసాదిసప్తధాతుగత జ్వరాణాం లక్షణమ్.

మూ. గురుతా హృదయోత్క్లేశ స్సదనంఛర్ద్యరోచకౌ
రసస్థేచ జ్వరేలిఙ్గం దైన్యఞ్చాస్యోపజాయతే. ౫౮౨

రక్తనిష్ఠీవనందాహో మోహశ్ఛర్దన విభ్రమౌ
ప్రలాపః పిటికా తృష్ణా రక్తప్రాప్తేజ్వరే నృణామ్. ౫౮౩

పిణ్డికోద్వేష్టనమూర్ఛా సృష్టమూత్రపురీషతా
ఉష్మాన్తర్దాహవిక్షేపౌ గ్లానిఃస్యా న్మాంసగే జ్వరే. ౫౮౪

భృశంస్వేద స్తృషామూర్ఛా ప్రలాపశ్ఛర్దిరేవచ
దౌర్గన్ధ్యారోచకా గ్లానిర్మేదస్థేచాసహిష్ణుతా. ౫౮౫

భేదోస్థ్నాం కూజనంశ్వాసో విరేక శ్ఛర్దిరేవచ
విక్షేపణఞ్చగాత్రాణాం విద్యాదస్థిగతేజ్వరే. ౫౮౬

తమః ప్రవేశనంహిక్కా కాసశ్శైత్యం వమి స్తథా
అన్తర్దాహో మహాశ్వాసో మర్మభేదశ్చ మజ్జగే. ౫౮౭

మరణం ప్రాప్నుయాత్తత్ర శుక్రస్థానగతేజ్వరే
శేఫసఃస్తబ్ధతా మోక్షః శుక్రస్యచవిశేషతః ౫౮౮

తా:—జ్వరము రసధాతుగతమైనపుడు శరీరము బరువుగనుండుట, వమనమువచ్చినటులుండుట అగ్నిమాంద్యము, హాంతి, అరుచి, దైన్యము ఈలక్షణములు గలుగును. రక్తము ఉమియుట, తాపము, మూర్ఛ, వాంతి, భ్రమ, అసంబద్ధముగ మాట్లాడుట, శరీరమున బొబ్బలు లేచుట, దప్పి ఈ లక్షణములు జ్వరము రక్తధాతుగతమైనపుడు కలుగును. పిక్కలయందు మెలవేసినటుల నొప్పి, మూర్ఛ, మలమూత్రములధికముగవెడలుట, శరీరము మిగుల వేడిగనుండుట, శరీరములోపల తాపము కలుగుట, శరీరావయవములను విదలించుచుండుట, గ్లాని ఈలక్షణములు మాంసగతజ్వరమునందు గలుగును. మిక్కిలి చమటపట్టుట, దప్పి, మూర్ఛ, ప్రలాపము, వాంతి, శరీరమునదుర్గంధముగలుగుట, అరుచి, గ్లాని, బాధల నోర్వజాలకుండుట ఈ లక్షణములు మేదోగతజ్వరమునందు గలుగును. ఎముకలలో విరుగకొట్టినట్లు నొప్పి, కంఠమునందు ధ్వనిబుట్టుట, శ్వాసమధికమగుట, వమనము, శరీరావయవములను ఊరకకదలించుచుండుట ఈలక్షణములు అస్థిగతజ్వరమునందు గలుగును. కన్నులు గానరాకుండుట, ఎక్కిళ్ళు, దగ్గు, శైత్యము వాంతి, శరీరములోపల తాపము, మహాశ్వాస, శరీరమర్మములను భేదించునటుల బాధ, ఈ లక్షణములు మజ్జాగతజ్వరమునందు గలుగును. మేఢ్రము స్తంభించియుండుట, శుక్రము అధికముగ స్రవించుచుండుట, ఈ లక్షణములు జ్వరము శుక్రగతమైనపుడుకలుగును. ఈజ్వరముచే పీడితుడగు మనుజుడు మృతినొందును.

సప్తధాతుగతజ్వరచికిత్సా

మూ. రసస్థేచ జ్వరే తస్మి న్కుర్యాద్వమనలఙ్ఘనే
సేకసంశమనాలేప రక్తమోక్షా న్వసృగ్గతే. ౫౮౯

తీక్ష్ణాన్విరేకాంశ్చ తథాకుర్యాన్మాంసగతే జ్వరే
మేదోగే మేదసోనాశ మస్థిస్థే వాతనాశనమ్. ౫౬౦

వస్తికర్మప్రయోక్తవ్య మభ్యఙ్గోద్వర్తనం తథా
మజ్జాశుక్రేక్రియానోక్తా మరణంతత్రభాషితమ్. ౫౬౧

తా:—జ్వరము రసధాతుగతమైనపుడు వమనమును లంఘనమును చేయించవలయును. జ్వరమురక్తగతమైనపుడు శీతోదకముచే తడుపుట, శమనౌషధముల నొసంగుట, జ్వరహరలేపములను పూయుట, రక్తమును తీయుట అను చికిత్సలను చేయువలయును. జ్వరము మాంసగతమైనపుడు తీక్ష్ణములగు విరేచనౌషధముల నీయవలయును. జ్వరము మేదోగతమైనపుడు మేదస్సును హరించునట్టి చికిత్సలను చేయవలయును. జ్వరము అస్థిగతమైనపుడు వాతహరమైన ఔషధములు, వస్తికర్మ, అభ్యంగము, ఉద్వర్తనము అనునీచికిత్సలను చేయవలయును. జ్వరము మజ్జాగతమైనను శుక్రగతమైనను అసాధ్యములగుటచే ఇచట చికిత్సల వివరించక మరణము గలుగునని వృద్ధవైద్యులు వచించిరి.

ఆమాశయగతజ్వరచికిత్సా.

మూ. కటుకా రోహిణీ ముస్తా పిప్పలీమూలమేవచ
హరీతకీచ తత్తోయ మామాశయగతేజ్వరే. ౫౬౨

తా:—కటుకరోహిణి, పెద్దముమ్మడు, తుంగముస్తలు, మోడి, కరకవలుపు వీని కషాయము ఆమాశయగతజ్వరమునుహరించును.

మధు (న్థ) ర జ్వరలక్షణమ్

మూ. జ్వరో దాహో భ్రమో మోహో హ్యతీసారోవమి స్తృషా
అనిద్రాచ ముఖంరక్తం తాలుజిహ్వాచ శుష్యతి. ౫౬౩
గ్రీవాయాంపరిదృశ్యన్తే స్ఫోటకాస్సర్షపోపమాః
ఏభిస్తులక్షణైర్విద్యా న్మన్థరాఖ్యం జ్వరంన్రుణామ్. ౫౬౪

తా:—జ్వరము, తాపము, భ్రమ, మోహము, అతిసారము, వాంతి, దప్పి, నిద్రలేకుండుట, ముఖమెఱ్ఱబారుట, దవడలు నాలుక యెండినట్లుండుట, మెడచుట్టును ఆవగింజలువంటి బొబ్బలులేచుట ఈ లక్షణములుగలిగియుండిన మంథరజ్వరమని లేక మధుర జ్వరమని యెరుంగవలయును.

మన్థరజ్వరచికిత్సా.

మూ. మస్తాపర్పటకోయష్టీ గోస్తనీ సమభాగతః
అష్టావశేషతఃక్వాథో నిపీతో మధునాసహ
పిత్తభ్రమం జ్వరం దాహం హన్తి ఛర్దిం సమన్థరామ్. ౫౬౫

చన్దనోశీరధాన్యైశ్చ వాలకం పర్పటం తథా
ముస్తా శుణ్ఠీసమంయుక్తం మన్థరజ్వరనాశనమ్. ౫౯౬

మక్షికాగుడసంయుక్తా జ్వరేమన్థరకే హితా
భ్రమమోహాతిసారాంశ్చ నాశయత్యవిలమ్బితః ౫౯౭

తా:—తుంగముస్తలు, పర్పాటకము, అతిమధురము, ద్రాక్ష వీనిని సమభాగములుగ గ్రహించి అందెనిమిదింతలు నీరుపోసి యెనిమిదవపాలు మిగులునటుల కషాయముకాచి వడియకట్టి తేనెను కొంచెము కలిపి సేవించినయెడల మంథరజ్వరమునందు కలుగు పిత్తభ్రమ, తాపము, వాంతి అనునివి నశించును. మరియు చందనము, వట్టివేరు, ధనియాలు, కురువేరు, పర్పాటకము, తుంగగడ్డలు, శొంఠి వీని కషాయము మంథరజ్వరమును హరించును. ఈగను బెల్లమునందు పొదిపి మ్రింగించినయెడల భ్రమ, మోహము, అతిసారము ఈ లక్షణములుగల మంథరజ్వరము నశించును.

మూ. చలదలతరుసేవా హోమమన్త్రాస్త్రినేత్ర
ద్విజ గురుజనపూజా విష్ణునామ్నాంసహస్రం
మణిధృతిరపిదానా న్యాశిషస్తాపసానాం
సకలమిదమరిష్టం స్పష్టమష్టజ్వరాణామ్. ౫౯౮

తా:—అశ్వత్థవృక్షసేవ, హోమము, మృత్యుంజయాది మంత్రానుష్ఠానము, ఈశ్వరుని బ్రాహ్మణులను గురువులను పూజించుట, విష్ణుసహస్రనామస్తోత్ర పారాయణము, మణులను ధరించుట, దానములనిచ్చుట, తపోధనుల యాశీస్సులను పొందుట మొదలగునవన్నియు అష్టవిధజ్వరములను హరించును.

మూ. సముద్రస్యోత్తరేతీరే ద్వరదోనామవానరః
తస్యస్మరణమాత్రేణ జ్వరా యాన్తిదిగన్తరమ్. ౫౯౯

తా:—సముద్రమునకు ఉత్తరతీరమున ద్విరదమను వానరము కలదు. దానిని స్మరించినయెడల సమస్తజ్వరములు నశించును.

దుర్జలజనితస్యజ్వరస్య చికిత్సా.

మూ. హరీతకీ నిమ్బపత్రం నాగరం సైన్ధవోఽనలః
ఏషాంచూర్ణం సదా ఖాదేద్దుర్జల జ్వరశాన్తయే. ౬౦౦

తా:—కరకపలువు, వేపాకు, శుంఠి, సైంధవలవణము, చిత్రమూలము, వీనిచూర్ణమును జలదోషమువలన గలిగిన జ్వరనివృత్తికొరకు సేవించవలయును.

మూ. అరుచిమనలమాన్ద్యం పీనస శ్వాస కాసా
నుదరముదకదోషా నాశుహన్యాదశేషాన్
జనయతి తనుకాన్తిం చిత్తనేత్ర ప్రసాదం
పలపరిమితశుణ్ఠీక్షౌద్రసిద్ధః కషాయః. ౬౦౧

తా;—ఒకపలము శుంఠికషాయమునందు తేనెను కలిపి త్రాగినయెడల అరుచి, అగ్నిమాంద్యము, పీనస, శ్వాస, కాస, ఉదరము, జలదోషము వీనినిపోగొట్టి దేహకాంతిని మనోనైర్మల్యమును దృష్టిప్రసాదమును కలిగించును.

దుర్జలజేతారసః

మూ. విషంభాగద్వయం దగ్ధం కపర్దం పఞ్చభాగకమ్
మరిచం నవభాగఞ్చ చూర్ణంవస్త్రేణశోధయేత్. ౬౦౨

ఆర్ద్రికస్వరసేనాస్య కుర్యాన్ముద్గనిభాం వటీమ్
వారిణావటికాయుగ్మం ప్రాతస్సాయంచ భక్షయేత్. ౬౦౩

అయంరసో జ్వరేయోజ్యః సామేదుర్జలజేపిచ
అజీర్ణాధ్మానవిష్టమ్భశూలేషుశ్వాసకాసయోః. ౬౦౪

తా:—శుద్ధిచేసిననాభి రెండుభాగములు. గవ్వలభస్మము అయిదుభాగములు, మిరియాలు తొమ్మిదిబాగములు వీనిని సూక్ష్మచూర్ణముచేసి అల్లపురసముతోనూరి పెసరగింజలంత మాత్రలుచేసి రెండుమాత్రలను నీటిలోకలిపి ప్రాతస్సాయంకాలములయందు సేవించవలయును. ఈ యౌషధమును అనుపానవిశేషముచే ఆమజ్వరము, జలదోషమువలన గలిగిన జ్వరము, అజీర్ణము, ఆధ్మానము, మలబంధము, శూల, శ్వాస, కాస ఈ రోగములయందుపయోగించదగును.

పటోలాదిక్వాథః

మూ. పటోల ముస్తామృతవల్లివాసకంసనాగరం ధాన్య కిరాతతిక్తకమ్
కషాయమేషాం మధునాపిబేన్నరో నివారయే ద్దుర్జలదోషముల్బణమ్.

తా:—చేదుపొట్ల, తుంగముస్తలు, తిప్పతీగ, అడ్డసరము, శుంఠి, ధనియాలు, నేలవేము, వీనికషాయమును దుష్టజలపానము వలనగలిగిన జ్వరమునందు తేనెతోకలిపి సేవించవలయును-

మూ. భోజనాగ్రే నరైర్భుక్తం శుణ్ఠీరాజ్యభయోత్థితమ్
కల్కాన్తు సహతేనిత్యం నానాదేశోద్భవంజలమ్. ౬౦౬

తా:—భోజనము చేయుటకుముందు శుంఠి, ఆవాలు, కరకవలుపు, వీని కల్కమును భుజించుచుండినయెడల నానాదేశజలపాన దోషములు కలుగకుండును.

మూ. ఆలోక్య వైద్యతన్త్రాణి యత్నాదేష నిబధ్యతే
వ్యాధితానాం చికిత్సార్థం పథ్యాపథ్య వినిశ్చయః ౬౦౭

తా:—వైద్యతంత్రముల నన్నిటిని పరిశీలించి రోగులకు చికిత్సార్థమై పథ్యాపథ్యవిధి చెప్పబడుచున్నది.

మూ. నిదానౌషధపథ్యాని త్రీణియత్నేన చిన్తయేత్
తేనైవ రోగాశ్శీర్యన్తే శుష్కేనీరఇవాఙ్కురాః. ౬౦౮

తా:—చికిత్సావిషయమున ముఖ్యముక రోగ నిదానము, ఔషధము, పథ్యమునను నీమూటిని బాగుగ నాలోచించవలయును, ఈ మూడింటిని చక్కగ తెలిసి చికిత్సించినయెడల నీరు ఎండుటచే అంకురములు నశించువిధమున వ్యాధులు నశించును.

పథ్యాపథ్యవిధిమాహ.

మూ. ఋతుసర్వాస్వపథ్యాని యథాస్వం పరివర్జయేత్
తాస్త్వపథ్యైర్వివర్ధన్తే తోయాద్రైరివ వీరుధః. ౬౦౯

తా:—మేఘములు వర్షించుటచే లతలు వృద్ధినొందు చందమున అపథ్యాహార విహారములచే సమస్తరోగములు వృద్ధినొందును, కాబట్టి సర్వరోగములయందును ఉచితరీతిని అపథ్యాహార విహారములను విడువవలయును

మూ. వినాఽపి భేషజైర్వ్యాధిః పథ్యాదేవ విలీయతే
నతు పథ్యవిహీనస్య భేషజానాంశతైరపి. ౬౧౦

తా:—ఒక్కొకరోగము ఔషధ సేవనము చేయకపోయినను రోగానుగుణమగు పథ్యాచరణముచేతనే శమించుటయుకలదు. కాని పథ్యాచరణము లేక నూరౌషధములను సేవించినను రోగనివృత్తికానేరదు,

మూ. దోషాన్దూష్యాన్దేశకాలౌ సాత్మ్యం సత్వం బలం వయః
వికృతిం భేషజం వహ్నిమాహారఞ్చ విశేషతః. ౬౧౧

నిరీక్ష్యమతిమాన్వైద్య శ్చికిత్సాం కర్తుముద్యతః
పథ్యాని యోజయేన్నిత్యం యథాస్వం సర్వరోగేషు. ౬౧౨

తా:—చికిత్సజేయబూనుకొను వైద్యుడు దోషము, దూష్యము, దేశము, కాలము, సాత్మ్యము, సత్వము, బలము, వయస్సు, వ్యాధి, ఔషధము, జఠరాగ్ని, ముఖ్యముగ నాహారము వీనినన్నింటిని బాగుగ తెలిసికొని రోగులకు తగినటుల పథ్యములగు ఆహారవిహారములను నిర్ణయించవలయును.

మూ. మతస్సర్వేషురోగేషు ప్రాయశ్శ్రేష్ఠతమోజ్వరః
అతస్తస్యైవప్రథమం పథ్యాపథ్యం వదామ్యహం. ౬౧౩

తా:—వ్యాధులన్నిటియందును జ్వరము ప్రధానమైనదగుటచే ముందుగ జ్వరమునందుపయోగించతగిన పథ్యాపథ్యములనే వచించెదను.

జ్వరేపథ్యాని.

మూ. తణ్డులీయకవాస్తూక బాలమూలకపర్పటాన్
పటోలం తిక్తశాకఞ్చ గుడూచీపల్లవాన్యపి ౬౧౪

కాలశాకం సిమ్బపుష్పం మారీషం దార్వికాదలమ్
జీవన్తీచాపి చాఙ్గేరీ సునిషణ్ణకమావికైః
పత్రశాకప్రియాణాన్తు జ్వరితానాం ప్రదాపయేత్. ౬౧౫

ముద్గాన్మసూరాంశ్చణకాన్కులుత్థాంశ్చ మకుష్ఠకాన్
యూషార్థం యూషసాత్మ్యానాం జ్వరితానాం ప్రదాపయేత్. ౬౧౬

లావాన్కపిఞ్జలానేణాన్పృషతాన్శరభాన్శశాన్
కాలపుచ్ఛాన్కురఙ్గాంశ్చ తథైవమృగమాత్రకాన్
మాంసార్థం మాంససాత్మ్యానాం జ్వరితానాంప్రదాపయేత్ ౬౧౭

సారసక్రౌఞ్చశిఖిన స్తథాతిత్తిరకుక్కుటాః
జ్వరితానాం నశస్యన్తే ఇతికేచిద్వ్యవస్థితాః. ౬౧౮

వృన్తాకపీలుకర్కోట పటోలక కఠిల్లకమ్
ఫలశాకకృతేదేయం సర్వంనిస్స్నేహమేవచ. ౬౧౯

వత్సరోషితధాన్యస్య తణ్డులాన్ధో జ్వరేహితమ్
రోటికార్థం ప్రదాతవ్యం ద్వివర్షోషితమల్పశః
గోధూమాది యథాసాత్మ్య మన్యదప్యల్పమర్పయేత్. ౬౨౦

తా:—చిట్టికూర, చక్రవర్తికూర, లేతముల్లంగి, పర్పాటకము, పొట్లఆకు, తిక్తశాకము (ఉలిమిరిఆకు), తిప్పతీగ చిగురుటాకులు, కరివేపాకు, వేపపూవు, మారిషము (స్వనామప్రసిద్ధపత్రశాకము) ఎద్దునాలుకచెట్టుఆకు, మనుబాల, పులిచింత, పులచింతవలెనుండెడు సునిషణ్ణకమనేశాకము, వీనిని మేకపాలు మొదలగువానితోకూడా ఆకుకూరలను ప్రీతిగభుజించుజ్వరితులకు పథ్యమునందొసంగవలయును. యూషములు, (కట్టులు) త్రాగునలవాటుగల జ్వరితులకు పెసలు, చిరుసెనగలు, సెనగలు, ఉలవలు, అలచందలు. వీనియూషముల నిప్పించవలయును. తిత్తిరిపిట్ట, కాజు, లేడి, వీపున తెల్లని మచ్చలుగలజింక, శరభమృగము, కుందేలు, నల్లనితోకగలజింక మఱియు అన్నివిధములైన జింకలువీని యొక్కమాంసరసములను మాంసప్రియులైన జ్వరితులకుయిప్పించవలయును. బెగ్గురుపక్షి, క్రౌంచపక్షి, నెమలి, తిత్తిరిపక్షి, కోడి వీటిమాంసరసము జ్వరితులకు అపథ్యకరమైనదని కొందరాచార్యులు వచించిరి. వంకాయలు, వరగోగు, దోసకాయలు, పొట్లకాయలు, కాకరకాయలు వీనిని నేయిమొదలగు స్నేహపదార్థములను జేర్చకుండ పక్వముజేసి కాయగూరలు అలవాటుగల జ్వరితులకు నొసంగవలయును- సంవత్సరమునాటి ప్రాతబియ్యపు అన్నము జ్వరితులకు హితకరముగనుండును- గోధుమలు మొదలగు వాని రొట్టెలను పెట్టవలయునేని రెండు సంవత్సరములనాటి ధాన్యమునువిసరి ఆపిండితో పలుచని రొట్టెలనుజేయించి యిప్పించవలయును- పైచెప్పబడిన ప్రాతగోధుమలు లభించనప్పుడు ప్రాతవియగు ఇతర ధాన్యములనైనను మితముగనుపయోగించుకొనవచ్చును:

తరుణజ్వరే పాచనాని

మూ. వమనం లఙ్ఘనం కాలో యవాగూః స్వేదనానిచ
కటుతిక్తరసాశ్చైవ పాచనం తరుణేజ్వరే. ౬.౨౧

తా:—వమనము, లంఘనము, కాలము, యవాగు, స్వేదనము, కటుతిక్తరసములు ఇవన్నియు, తరుణజ్వరమును పక్వముచేయును.

తరుణజ్వరేఽహితాని.

మూ. స్నానం విరేకం సురతం కషాయం
వ్యాయామమభ్యఞ్జన మహ్నినిద్రామ్
దుగ్ధం ఘృతం వైదల మామిషంచ
తక్రం సురాం స్వాదుగురుద్రవంచ
అన్నం ప్రవాతం భ్రమణం ప్రకోపమ్
త్యజేత్ప్రియత్నా త్తరుణజ్వరార్తః. ౬.౨౨

తా:—స్నానము, విరేచనౌషధసేవ, సురతము, వగరుగల కషాయములత్రాగుట, వ్యాయామము, అభ్యంగము, పగటినిద్ర, పాలు, నేయి, పప్పులు, మాంసము, మజ్జిగ, కల్లు, మధురపదార్థములు,

గురుపదార్థములు, ద్రవపదార్థములు, అన్నము, పెద్దగాలిలోనుండుట, తిరుగుట, కోపము వీనిని తరుణజ్వరితుడు వర్జించవలయును.

మధ్యమజ్వరేహితాని.

మూ. పురాతనా షష్టికశాలయశ్చ వార్తాక సౌభాంజన కారవేల్లమ్
వేత్రాగ్ర మాషాఢఫలం పటోలం కర్కోటకం మూలకపోతికాచ. ౬౨౩

ముద్గై ర్మసూరై శ్చణకై కులత్థై ర్మకుష్ఠకై ర్వా విహితశ్చ యూషః
పాఠా మృతావాస్తుక తణ్డులీయ జీవన్తి శాకానిచ కాకమాచీ. ౬౨౪

ద్రాక్షా కపిత్థానిచ దాడిమాని వైకఙ్కతాన్యేవ పచేలిమాని
లఘూనిసాత్మ్యానిచ భేషజాని పథ్యాని మధ్యజ్వరిణామమూని. ౬౨౫

తా:—ప్రాతవియగు షష్టిక ధాన్యము, వంకాయలు, మునగకాయలు, కాకరకాయలు, పేము ఇగుళ్ళు, ఆషాఢఫలము, పొట్లకాయ, దోసకాయలు, ముల్లంగి, దుంపబచ్చలి అనునివియు, పెసలు, చిరుసెనగలు, శనగలు, ఉలవలు, అడవిపెసలు వీనియూషములును, బొద్దికూర, తిప్పతీగఆకులు, చక్రవర్తికూర, చిట్టిఆకు; పాలాకు, కామంచిఆకు వీనికూరలును: ద్రాక్ష, వెలగ, దానిమ్మ, కానరేగు వీని ఫలములును, లఘువులును, ప్రకృత్యనకూలములునగు సదార్థములును ఔషధములును మధ్యమజ్వర పీడితులకు పథ్యకరములుగనుండును.

పురాణజ్వరేహితాని.

మూ. విరేచనం ఛర్దన మఞ్జనంచ నస్యఞ్చ ధూమోప్యనువాసనఞ్చ
శిరావ్యధస్సంశమనం ప్రదేహోఽభ్యఙ్గోఽవగాహ శ్శిశిరోపచారః.

ఏణః కలిఙ్గోహరిణో మయూరో లావ శ్శశ స్తిత్తిర కుక్కుటాచ
క్రౌఞ్చః కురఙ్గః పృషతశ్చకోరః కపిఞ్జలో వర్తకకాలపుచ్ఛౌ. ౬౨౬

గవా మజాయాశ్చ పయో ఘృతఞ్చ హరీతకీ పర్వతనిర్ఝరామ్భః
ఏరణ్డతైలం సితచన్దనఞ్చ ద్రవ్యాణి సర్వాణి పురేరితాని
జ్యోత్స్నా ప్రియాలిఙ్గనమప్యయంస్యాద్వర్గః పురాణజ్వరిణాం సుఖాయ.

తా:—విరేచనౌషధమును సేవించుట, వమనము, అంజనము, నస్యము, ధూమపానము, అనువాసనవస్తి, సిరావ్యధనము, శమనౌషధము, అనులేపము, అభ్యంగము, స్నానము, శైత్యోపచారము, లేడి, పిచ్చుక, దుప్పి, నెమలి, లావకపిట్ట, కుందేలు, తీతువుపిట్ట, కోడి, క్రౌంచపక్షి, జింక, పొడలదుప్పి,

చకోరపక్షి, కాజు, వర్తకపక్షి, కాలపుచ్ఛము (నల్లపిచ్చుక) వీని మాంసము, ఆవుపాలు, ఆవునేయి, మేకపాలు, మేకనేయి, కరకకాయలు, సెలయేటినీరు, అముదము, తెల్లచందనము, వెన్నెల, ప్రియాలింగనము, ఇయ్యవి సమయోచితముగ పురాణ జ్వరితులకు హితకరములు.

విషమజ్వరేహితాని

మూ. విష్ణోర్నామసహస్రస్య పఠనం శ్రవణం శ్రుతేః
దేవానాం బ్రాహ్మణానాఞ్చ గురూణామపి పూజనమ్. ౬౨౯
బ్రహ్మచర్యం తపో హోమః ప్రదానం నియమో జపః
సాధూనాందర్శనంశ్రేష్ఠం రత్నౌషధివిధారణమ్
మఙ్గలాచరణంచేతి వర్గస్సర్వజ్వరాఞ్జయేత్. ౬౩౦

తా:—విష్ణుసహస్రనామస్తోత్ర పారాయణము, వేదశ్రవణము, దేవతలను, బ్రాహ్మణులను, గురువులనుపూజించుట, బ్రహ్మచర్యము, తపస్సు, హోమము, దానము, నియమము, జపము, సాధుసందర్శనము, మణులను ఓషధులను ధరించుట, మంగళాచరణము అనునివి సమస్తజ్వరములను హరించును.

మూ. వ్యాయామఞ్చ వ్యవాయఞ్చ స్నానం చఙ్క్రమణానిచ
జ్వరముక్తో నసేవేత యావన్నోబలవాన్భవేత్. ౬౩౧

తా:—వ్యాయామము, మైథునము, స్నానము, విశేషముగ సంచరించుట అను వీనిని జ్వరముక్తుడు యథాపూర్వముగ బలము గలుగువరకును వర్జించవలయును.

ఆగన్తుజ్వరేహితాని.

మూ. అధ్వశ్రాన్తేషుచాభ్యఙ్గం దివానిద్రాంచ కారయేత్
మనఃక్షోభసముత్పన్నే మనసస్సాన్త్వనానిచ. ౬౩౨

తా:—మార్గాయాసమువలన గలిగిన జ్వరమునందు అభ్యంగము, పగటినిద్ర ఈ రెండును హితకరములు. మనస్సుయొక్క క్షోభమువలన కలిగిన జ్వరమునందు మనస్సమాధానము కలుగునటుల జేయవలయును.

మూ. అభిఘాతసముత్థానే పానాభ్యఙ్గౌచ సర్పిషః
మేధ్యైర్ద్రవ్యైశ్చ సాత్మ్యైశ్చ తథా మాంసరసౌదనైః. ౬౩౩

తా:—అభిఘాతజన్యజ్వరమునందు ఘృతపానము, ఘృతాభ్యంగము, సాత్మ్యములును మేధాజనకములునగు ద్రవ్యములనొసంగుట, మాంసరసమిశ్రిత ఆహారములనొసంగుట అనునివి హితకరములు.

మూ: ఇత్యాగన్తుజ్వరేపూర్వం భిషగ్భిః పథ్యమీరితమ్. ౬౪

తా:—ఇట్లుఆగంతు జ్వరములయందు హితకరమైనవానిని వృద్ధవైద్యులు నుడివిరి.

అతిసార నిదానమ్.

మూ, క్షీరమత్స్యాదియద్భుక్తం తద్విరుద్ధాశనంమతం
భుక్తస్యోపరియద్భుక్తం తదధ్యశనముచ్యతే. ౧

గుర్వతిస్నిగ్ధరూక్షోష్ణ ద్రవస్థూలాతిశీతలైః
విరుద్ధాధ్యశనాజీర్ణై ర్విషమై శ్చాతిభోజనైః. ౨

స్నేహాద్యైరతియుక్తైశ్చ మిథ్యాయుక్తై ర్విషైర్భయైః
శోకదుష్టామ్బుమద్యాతిపానై స్సాత్మ్యవిపర్యయైః. ౩

జలాభిరమణై ర్వేగవిఘాతైః కృమిదోషతః
నృణాంభవత్యతీసారో లక్షణం తస్యవక్ష్యతే. ౪

తా:—క్షీరమత్స్యాది పరస్పర విరుద్ధపదార్థములను ఏకకాలమున భుజించుట విరుద్ధాశనమనబడును, భుజించిన ఆహారము జీర్ణముకాకమునుపే మరలభుజించుట అధ్యశన మనబడును. ఇట్టి విషమాశనములు, గురుపదార్థములను, స్నిగ్ధపదార్థములను, రూక్షపదార్థములను, మిక్కిలి వేడిపదార్థములను, అతి ద్రవములును, అతి స్థూలములును, అతిశీతలములును నగు పదార్థములను భుజించుట, విరుద్ధాహారము, అధ్యశనము, అజీర్ణము, అకాలభోజనము, విషమాశనము, అతిభోజనము, స్నేహస్వేదాది కర్మలయొక్క అతియోగము, మిథ్యాయోగము, విషదోషము, భయము, శోకము, జలదోషము, మద్యము నెక్కువగ త్రాగుట, అసాత్మ్యపదార్థసేవనము, నీటిలో ఈదుట, మలమూత్రాది వేగముల నిరోధించుట, కృమిదోషము అను నీకారణములవలనను మానవులకు అతిసారవ్యాధి కలుగుచున్నది. అట్టి అతిసార రోగలక్షణములను క్రమముగ వివరించెదను.

అతిసార సమ్ప్రాప్తి.

మూ. సంశమ్యాపాంధాతురగ్నిం ప్రవృద్ధో
వర్చోమిశ్రో వాయునాఽధః ప్రణున్నః
సరత్యతీవాతిసారం తమాహు
ర్వ్యాధింఘోరం షడ్విధం తం వదన్తి. ౫

ఏకైకశ స్సర్వశశ్చాపిదోషై శ్శోకేనాన్య ష్షష్ఠ ఆమేన చోక్తః
కేచిచ్చాహు ర్నైకరూపప్రకారం నేత్యేవం తం కాశిరాజ స్త్వవోచత్.

తా:—ద్రవరూపములగు రస, జల, మూత్ర, స్వేదాదులు మిగుల వృద్ధినొంది జాఠరాగ్నిని చల్లార్చి మలముతో కలసి అపానవాతముచే ప్రేరేపింపబడి గుదద్వారమునుండి మాటిమాటికి ద్రవరూపముగ వెడలుచుండుదానిని అతిసారమను క్రూరవ్యాధియని వైద్యులు వచించెదరు. ఈవ్యాధి వాతాది దోషములలో నొక్కొక దానిచేతను, త్రిదోషప్రకోపముచేతను, శోకముచేతను, ఆమదోషముచేతను, జనించుటంజేసి ఆరువిధములగుచున్నది. కొందఱు దీని దోషద్వయ సంసర్గముచే జనించుటచేత ననేక భేదములు కలది యగుచున్నదనియు వచించిరి. కాశిరాజగు ధన్వంతరిమాత్రము ఆమతమును అంగీకరించ లేదు.

అతిసార పూర్వరూపము.

మూ. హృన్నాభిపాయూదరకుక్షితోద గాత్రావసాదానిలసన్నిరోధాః
విట్సఙ్గ ఆధ్మానమథావిపాకౌ భవిష్యత స్తస్య పురస్సరాణి. ౭

తా:—హృదయము, బొడ్డు, గుదము, ఉదరము, పొత్తిపొట్ట వీనియందు నొప్పి, శరీరము కృశించుట, అపానవాతము బయలువెడలకుండుట, మలబంధము, కడుపుబ్బరము, అజీర్ణము ఈలక్షణములు అతిసారవ్యాధి జనించుటకుముందు కలుగును.

వాతాతీసార లక్షణమ్.

మూ. అరుణం ఫేనిలం రూక్ష మల్పమల్పం ముహుర్ముహుః
శకృదామం సరుక్శబ్దం మారుతేనాతిసార్యతే. ౮

తా:—వాతాతిసారమునందు అరుణవర్ణము గలదిగను, నురుగుతో కూడినదిగను, రూక్షముగను, అపక్వముగను, బాధతోడను శబ్దముతోడను గూడినదిగనుండు మలము మాటిమాటికి కొంచెము కొంచెముగ వెడలుచుండును.

పిత్తాతీసార లక్షణమ్.

మూ. పిత్తాత్పీతం నీలమాలోహితంవా
తృష్ణామూర్ఛా దాహపాకోపపన్నమ్. ౯

తా:—పిత్తాతిసారమునందు పసుపురంగు గలదిగాని, లేక నీలవర్ణము గలదిగాని, రక్తవర్ణము గలదిగాని ఉండు మలము వెడలుచుండును. ఈయతిసారమునందు దప్పి, మూర్ఛ, తాపము, గుదమునందు పుండగుట అను నీయుపద్రవములు కలుగును.

శ్లేష్మాతీసార లక్షణమ్.

మూ. శుక్లంసాన్ద్రం శ్లేష్మణాశ్లేష్మజుష్టమ్
విస్రంశీతం హృష్టరోమామనుష్యః. ౧౦

తా:—శ్లేష్మాతిసారమునందు మలము తెల్లగను, చిక్కఁగను, కఫముతో కలసినదిగను, దుర్గంధముగను, శీతముగను వెడలుచుండును. ఈ వ్యాధియందు రోగ గగుర్పాటుగల వాడుగనుండును.

త్రిదోషాతీసార లక్షణమ్.

మూ. వరాహస్నేహమాంసామ్బు సదృశం సర్వరూపిణమ్
కృచ్ఛ్రసాధ్యమతీసారం విద్యాద్దోషత్రయోద్భవమ్. ౧౧

తా:—పందికొవ్వు, మాంసముకడిగిననీరు వీనితో సమానముగ మలము వెడలుచు, వాతాది దోషములందు ప్రత్యేకముగ చెప్పబడిన లక్షణములన్నియు గలిగియుండు అతిసారము సన్నిపాతముచే జనించినదనియు, కష్టసాధ్యమనియు ఎఱుంగవలయును.

శోకాతీసార లక్షణమ్.

మూ. తైస్తైర్భావైశ్శోచతోఽల్పాశనస్య బాష్పోష్మావై వహ్నిమావిశ్యజన్తోః
కోష్ఠంగత్వా క్షోభయేత్తస్యరక్తం తచ్చాధస్తాత్కాకణన్తీప్రకాశమ్.

నిర్గచ్ఛేద్వైవిడ్విమిశ్రంహ్యవిడ్వానిర్గన్ధంవాగన్ధవద్వాఽతిసారః
శోకోత్పన్నోదుశ్చికిత్స్యోఽతిమాత్రం రోగోవైద్యైః కష్టఏషః ప్రదిష్టః.

తా:—ధననాశము, బంధుమరణము, మొదలగు కారణములవలన జనించిన దుఃఖముచేత స్వల్పముగ భుజించు మనుష్యునకు కన్నీరు విడుచుటచే కలిగిన ఉష్ణము జఠరాగ్నితో కలసి కోష్ఠమునందు ప్రవేశించి రక్తమును క్షోభింపజేయును. అట్లు క్షోభింపబడిన రక్తము గురిగింజతో సమానమైన వర్ణముగలదియై మలముతోకూడిగాని మలరహితముగగాని, దుర్గంధముతోకూడిగాని, దుర్గంధములేకగాని గుదద్వారమునుండి వెడలుచుండును. దీనినిశోకాతీసారమనియు దుస్సాధ్యమనియు వైద్యులు వచించెదరు.

ఆమాతీసార లక్షణమ్.

మూ. అన్నాజీర్ణాత్ప్రద్రుతాః క్షోభయన్తః కోష్ఠం దోషా ధాతుసఙ్ఘాన్మలాంశ్చ
నానావర్ణం నైకశస్సారయన్తి శూలోపేతం షష్ఠమేనంవదన్తి. ౧౪

తా:—ఆహారము బాగుగ జీర్ణము కానందున వాతాదిదోషములు తమతమ మార్గములను వదలి

యితరమార్గములందు వ్యాపించి కోష్ఠమును రక్తాది ధాతువులను మలములను చెరచి నానావర్ణములు కలదియు శూలతోకూడినదియునగు మలమును మాటిమాటికి స్రవింపజేయును. దీనిని ఆరవదియగు ఆమాతీసారమని వచించెదరు.

ఆమ మల లక్షణమ్.

మూ. ఆమాశయస్థః కాయాగ్నేర్దౌర్బల్యాదవిపాచితః
అపక్వాహారధాతుర్య స్స ఆమఇతి సంజ్ఞితః ౧౫

ఊష్మణోఽల్పబలత్వేన ధాతుమాద్యమపాచితమ్
దుష్టమామాశయగతం రస మామం ప్రచక్షతే. ౧౬

సంసృష్టమేభిర్దోషైస్తు న్యస్తమప్స్వవసీదతి
పురీషం భృశదుర్గన్ధి పిచ్ఛిలఞ్చామసంజ్ఞితమ్. ౧౭

తా:—జఠరాగ్నియొక్క దౌర్బల్యమువలన పక్వముగాక ఆమాశయమునందుండు ఆహారరూపమైన రసధాతువునకు ఆమమని పేరు.

జఠరాగ్ని బలములేనిదగుటచే జీర్ణముకానటువంటి రసధాతువు ఆమాశయముననే దుష్టమగును. దానినే ఆమమని కొందరందురు. పైచెప్పబడిన దోషములతోకూడి పురీషము మిక్కిలి దుర్గంధముగను జిగటగను ఉండి నీటియందు పడవైచిన మునిగిపోయినయెడల అట్టి మలము ఆమమలమని చెప్పబడును

పక్వమలలక్షణమ్

మూ. ఏతాన్యేవతు విజ్గాని విపరీతానియస్య వై
లాఘవఞ్చవిశేషేణ తస్యపక్వం విసిర్దిశేత్ ౧౮

తా:—పై జెప్పబడిన లక్షణములకు విరుద్ధలక్షణములు కలిగియుండినమలము పక్వమైన మలమని యెఱుంగవలయును. మలము పక్వమైన రోగికి శరీరము కోష్ఠము మిక్కిలి తేలికగనుండును.

అసాధ్యలక్షమ్

మూ: నాత్యుపద్రవసంయుక్తో నాతిదుష్టేషుధాతుషు
బాలేవృద్ధేఽప్యసాధ్యోఽయం రూపైశ్శే తైరుపద్రవైః
అపియూనామసాధ్యస్స్యాదతిదుష్టేషుధాతుషు. ౧౯

తా:—ఈయతిసారవ్యాధి సామాన్యోపద్రవములతో కూడినదైనను ధాతువులు మిక్కిలి దుష్టముగానుండినను బాలురకును వృద్ధులకును జనించినయెడల అసాధ్యమని యెఱుంగవలయును. ఈయతి

సారవ్యాధి వయస్కులకుజనించినను పైచెప్పబడిన ఉపద్రవములు కలిగియుండి ధాతువులు మిగులదుష్టములైనచో అసాధ్యమనియే యెరుంగవలయును.

మూ. లశునకుణపగన్ధం పూతిగన్ధం ఘనంవా
పలలజలసమానం పక్వజమ్బూఫలాభమ్
ఘృతమధుపయఆభం తైలశైవాలనీలమ్
సుఘనదధిసవర్ణం వర్జయేచ్చాతిసారమ్. ౨౦

తా:—నెల్లుల్లివాసనవంటి వాసనగలదియు, శవగంధమువంటి వాసనగలదియు, విశేషదుర్గంధముతో గూడినదియు, మిక్కిలిగట్టిగను, మాంసముకడిగిన నీటివలెను, నేరేడుపండువంటి వర్ణముగలదిగను, నెయ్యి, తేనె, పాలు, నూనె వీనివలెనుండునదిగను, నీటిపాచివలె నల్లనైనరంగుగలదిగను, పెరుగు గడ్డవలె తెల్లగనుండునదియునగు మలము వెడలుచుండినయెడల అట్టిఅతిసారము అసాధ్యమని యెరుంగవలయును. అట్టిరోగి చికిత్సకు అనర్హుడు

మూ. స్తమ్భో వేపథు రాధ్మాన ముష్ణగాత్రవిపర్యయః
గతాయుషా మతీసారే వ్యఞ్జనాన్యుపలక్షయేత్. ౨౧

తా:—అతిసారవ్యాధియందు శరీరము స్తంభించుట, వణకు, పొట్టఉబ్బరము, శరీరముశీతముగనుండుట ననునీలక్షణములుగలిగెనేని రోగిమృతిజెందును.

మూ. తృట్కాస శోష జ్వర దాహ మూర్ఛా
హిక్కాన్నవిద్వేషణ వాన్తి శూలైః
యుక్తోఽతిసారీ స్మరతుప్రసహ్య
గోవిన్ద గోపాల గదాధరేతి. ౨౨

తా:—అతిసారరోగికి దప్పి, కాస, శోష, జ్వరము, తాపము, మూర్ఛ, ఎక్కిళ్ళు, ఆహారమునందుద్వేషము, వమనము, శూల అనునీలక్షణములు కలిగినయెడల నారాయణనామస్మరణమే ఔషధమనియెరుంగవలయును. అనగా అసాధ్యము

అతీసారోపద్రవాః

మూ. శోఫం శూలం జ్వరం తృష్ణాం శ్వాసం కాస మరోచకమ్
ఛర్దిం మూర్ఛాఞ్చ హిక్కాఞ్చ దృష్ట్వాఽతీసారిణం త్యజేత్. ౨౩

తా:—శోఫ, శూల, జ్వరము, దప్పి, శ్వాస, కాస, అరుచి, వాంతి, మూర్ఛ, ఎక్కిళ్ళు,

అనునివి అతిసారరోగమునందు ఉపద్రవములు. ఇట్టి ఉపద్రవములు అన్నియు కలిగియుండు రోగిని వైద్యుడు చికిత్స చేయక విడువవలెను.

రక్తాతీసారలక్షణమ్.

మూ. పిత్తకృన్తి యదా౽త్యర్థం ద్రవ్యాణ్యశ్నాతి పైత్తికే
తదోపజాయతే తీవ్రో రక్తాతీసారఉల్బణః ౨౪
దోషలింగేన మతిమాన్ సంసర్గంతత్రలక్షయేత్.

తా:—పిత్తాతీసారము కలుగుటకుముందుగనైనను పిత్తాతీసారము కలిగిన పిదపనైనను పిత్తవర్ధకములైన పదార్థములను భుజించినయెడల తీవ్రమైన రక్తాతీసారము వ్యాధిజనించును. రక్తమునకును పిత్తమునకును భేదములేనందున ఈ రక్తాతీసారము ప్రత్యేకముగ సంఖ్యానము చేయబడలేదు. అనగా అతిసారములు ఆరువిధములనియే తెలియనగును. ఇయ్యది రక్త. పిత్తములయొక్క సంసర్గముచే జనించుచున్నది. కావున రెంటియొక్క లక్షణములను కలిగియుండును.

ప్రవాహికాలక్షణమ్

మూ. వాయుఃప్రవృద్ధో నిచితంబలాసం నుదత్యధస్తా దహితాశనస్య
ప్రవాహతో౽ల్పం బహుశోమలాక్తం ప్రవాహికాంతాం ప్రవదన్తి తద్జ్ఞాః

తా:—అపథ్యములైన ఆహారములను భుజించుమనుష్యునకు వాతము ప్రకోపించి సంచితమైయుండిన కఫమును మలముతోకూడ బలాత్కారముగ ముక్కినప్పుడు అల్పముగగాని అధికముగగాని మాటిమాటికి మలద్వారమునుండి వెడలించును. దానిని ప్రవాహికయని వైద్యవరులు వచించెదరు.

మూ. ప్రవాహికా వాతకృతాసశూలా పిత్తాత్సదాహా సకఫాకఫాచ్చ
సశోణితాశోణితసమ్భవాచ తాః స్నేహరూక్షప్రభవా మతాస్తు
తాసా మతీసారవదాది శేచ్చ లిజ్గంక్రమంచామ విపక్వతాఞ్చ. ౨౬

తా:—వాతముచే జనించిన ప్రవాహికయందు శూలయు, పిత్తముచే జనించిన ప్రవాహికయందు తాపమును, కఫముచే జనించిన ప్రవాహికయందు ఆమమును, రక్తముచే జనించిన ప్రవాహికయందు రక్తమును కలిగియుండును.

ఈప్రవాహికవ్యాధి శ్లేష్మముచే జనించినప్పుడు స్నేహయుక్తముగను. వాతజన్యమైనపుడు రూక్షముగను, రక్తపిత్త ప్రవాహికలు తీక్ష్ణోష్ణములుగను ఉండును. ఈవ్యాధియందు వాతాదిదోషలక్షణములును, ఆమపక్వలక్షణములును చికిత్సావిధానములును అతిసారవ్యాధియందు వలెనే నిర్ణయించుకొనవలయును.

జ్వరాతీసార లక్షణమ్.

మూ. జ్వరాతిసారయోరుక్తం నిదానఞ్చ పృథక్పృథక్
తస్మాజ్జ్వరాతిసారస్య నిదానంనోదితంపునః. ౨౭

:—జ్వరలక్షణములును, అతిసారలక్షణములును కలిగియుండిన యెడల జ్వరాతీసారమని యెరుంగవలయును. ప్రత్యేకముగ జ్వరలక్షణములును, అతిసారలక్షణములును చెప్పబడియున్నందున ఇచ్చట మరల జ్వరాతీసార నిదానాములు వివరింపబడలేదు.

అతీసార నివృత్తిలక్షణమ్.

మూ. యస్యోచ్చారంవినామూత్రం సమ్యగ్వాయుశ్చ గచ్ఛతి
దీప్తాగ్నేర్లఘుకోష్ఠస్య గతస్తస్యోదరామయః. ౨౮

తా:—అతిసారవ్యాధి నివృత్తించినయెడల మలమూత్రములు ఏకకాలమున వెడలకమూత్రము మాత్రమే ప్రత్యేకముగ వెడలుటయు, అపానవాతము వెడలుటయు, అగ్నిదీప్తికలిగి కోష్ఠము తేలికగ నుండుటయు, అను నీలక్షణములు కలుగును.

అతీసార చికిత్సితం వ్యాఖ్యాస్యామః.

మూ. హితం లఙ్ఘనమేవాఽఽదా పూర్వవత్తేన మానవః
షడఙ్గంవాఽథవాయూషం పిప్పల్యాదిం ప్రయోజయేత్. ౨౯

తా:—అతిసారవ్యాధియందు ప్రారంభముననే లంఘనమును చేయించవలయును. లంఘనము నోర్వజాలని వారికి షడంగ యూషమునుగాని పిప్పల్యాది యూషమునుగాని యిప్పించవలయును.

షడఙ్గయూషః

మూ. బిల్వఞ్చ ధాన్యఞ్చ సజీరకఞ్చపాఠాఞ్చ శుణ్ఠీంతిలసంయుతాఞ్చ
పిష్ట్వాషడఙ్గస్సహితో నరాణాం యూషోహ్యతీసారహరః ప్రదిష్టః. ౩౦

తా:—మారేడుగుజ్జు, ధనియాలు, జిలకర, విషబొద్ది, శుంఠి, నువ్వులు, వీనిని నూరి కల్కముచేసి యూషముగ కాచిన నయ్యదియె షడంగయూషమనబడును. ఇయ్యదిఅతిసారమును హరించును.

మూ. తృష్ణాససమనీ లఘ్వీ దీపనీ మలశోధినీ
జ్వరేచైవాతిసారేచ యవాగూస్సర్వదాహితా. ౩౧

తా:—యవాగువుజ్వరమునందును అతిసారమునందును యెల్లప్పుడును హితకారిగనుండును

మఱియు నియ్యది దప్పిని పోగొట్టునదిగను, లఘుగుణముగలదిగను, అగ్నిదీప్తిని కలిగించునదిగను, మలశోధనమును చేయునదిగను ఉండును.

ఆమాతిసారచికిత్సా

మూ. ఆమపక్వక్రమంహిత్వా నాతిసారే క్రియాహితా
అతస్సర్వాతిసారేషు జ్ఞేయం పక్వామలక్షణమ్. ౩౨

తా:—అతిసారవ్యాధియందు ఆమపక్వక్రమము నెఱుంగక చేయు చికిత్సహితకరముగనుండదు. కాబట్టి సర్వాతిసారములయందును ఆమపక్వ లక్షణముల తెలిసికొనియే చికిత్సచేయవలయును.

మూ. ఆమేవిలఙ్ఘనంశస్త మాదౌపాచనమేవచ
కార్యంవాఽనశనస్యాన్తే సద్రవంలఘుభోజనమ్. ౩౩

తా:—ఆమాతీసారమునందు మొదటలంఘనమును పాచనౌషధ ప్రయోగములును హితకరములుగనుండును. లంఘనాంతమున ద్రవయుక్తమైన లఘ్వాహారమునొసంగవలయును.

మూ. లఙ్ఘనమేకంముక్త్వా నాన్యదస్తీహ భేషజం బలినామ్
సముదీర్ణదోషనిచయం శమయతి తత్పాచయత్యేవ. ౩౪

తా:—బలముగల అతిసారరోగికి లంఘనముకంటే వేరొండుఔషధమేదియులేదు. లంఘనము వృద్ధిజెందిన దోషములనుశమింపజేసి ఆమమును పచనముచేయును.

మూ. హ్రీబేరశృఙ్గబేరాభ్యాం ముస్తా పర్పటకేనవా
ముస్తోదీచ్యశృతంతోయం దేయఞ్చాపి పిపాసవే. ౩౫

తా:—అతిసారవ్యాధియందు దప్పిజనించెనేని కురువేరు, శుంఠి అనునీరెంటియొక్క శృతశీతకషాయమునుగాని తుంగగడ్డలు పర్పాటకము వీనికషాయమునుగాని, తుంగగడ్డలు, కురువేరు వీనికషాయమునుగాని యిప్పించవలయును.

మూ. నతుసఙ్గ్రహణందద్యా త్పూర్వమామాతిసారిణామ్
దోషాహ్యాదౌవర్ధమానో జనయత్యామయాన్బహూన్. ౩౬
శోఫపాణ్డ్వామయప్లీహ కుష్ఠగుల్మోదరజ్వరాన్
దణ్డకాలసకాధ్మాన గ్రహణ్యర్శోగదాంస్తథా. ౩౭

తా:—ఆమాతిసారరోగులకు ప్రారంభముననే మలమునుబంధించు నౌషధము నీయంజనదు. అట్లొసంగినయెడల ఆమదోషమువృద్ధిజెంది శోఫ, పాండు, ప్లీహవృద్ధి, కుష్ఠము, గుల్మము, ఉదరము, జ్వరము, దండకాలసకము, ఆధ్మానము, గ్రహణి, అర్శస్సు మొదలగు అనేకవ్యాధులను గలిగించును.

మూ. డిమ్భస్థః స్థవిరస్థోవా వాతపిత్తాత్మకశ్చ యః
క్షీణధాతుర్జ్వరార్తశ్చ బహుదోషోఽతివిస్రుతః
ఆమోపిస్తమ్భనీయస్స్యా త్పాచనాస్మరణంభవేత్. ౩౮

తా.—శిశువులకు, వృద్ధులకు జనించిన అతిసారమునందును, వాతపిత్తములచే జనించిన అతిసారములయందుసు, ధాతుక్షీణము, జ్వరము, మిక్కిలిదోషప్రకోపము కలిగియుండు వారికిజనించిన అతిసారరోగములయందును, అనేకమారులు మలముస్రవించు అతిసారరోగమునందును మాత్రము వెంటనే స్తంభనౌషధముల నొసంగవలయును. అట్లుస్తంభనౌషధములనొసంగక ఆమమును పచింపజేయునౌషధము నొసగినయెడల రోగిమృతిజెందును-

మూ. అతిసారే జ్వరేచైవ రక్తపిత్తే దృగామయే
ఆదా నప్రతికుర్వీత వ్యాధివేగోహి దుస్తరః. ౩౯

తా:—అతిసారము, జ్వరము, రక్తపిత్తము, నేత్రాభిష్యందము వీనియందు ప్రారంభముననే రోగహరమైన చికిత్సల జేయజనదు. వ్యాధివేగమును బలాత్కారముగ నిరోధించిన యెడల ఇతరోపద్రవములను కలిగించును.

మూ. స్తోకంస్తోకం విబద్ధంవా సశూలం యోఽతిసార్యతే
అభయా పిప్పలీ కల్కైస్సుఖోష్ణై స్తం విరేచయేత్. ౪౦

తా:—అతిసారరోగమునందు మలము కొంచెము కొంచెముగను, గట్టిగ బంధింపబడి నొప్పితోకూడినదిగను వెడలుచుండినయెడల కరక్కాయవలుపు పిప్పళ్ళు వీని కల్కమును వెచ్చజేసి సుఖోష్ణముగ నొసంగి విరేచనము చేయించవలయును.

మూ. దీప్తాగ్నిర్బహుదోషో యో విబద్ధమతిసార్యతే
విడఙ్గత్రిఫలాకృష్ణా కషాయై స్తం విరేచయేత్. ౪౧

క్షుత్క్షామస్యవిరిక్తేతు పేయాం యుఞ్జ్యా ద్విచక్షణః
భేషజై ర్మారుతఘ్నైశ్చ దీపనీయైశ్చ కల్పితామ్. ౪౨

తా:—అగ్నిదీప్తి గలిగి దోషప్రకోప మెక్కువగనుండి మలము గట్టిగను కష్టముగను వెడలుచుండిన అతిసార రోగికి వాయువిడంగములు, త్రిఫలములు, పిప్పళ్ళు వీని కషాయముచే విరేచనము చేయించవలెను- విరేచనానంతరను ఆకలికలిగిన యెడల వాతహరములును, అగ్నిదీప్తికరములునగు ఔషధద్రవ్యములచే సిద్ధముచేయబడిన పేయను ఇప్పించవలయును.

మూ. యోఽతిబద్ధం ప్రభూతఞ్చ పురీషమతిసార్యతే
తస్యాదౌ వమనంయోజ్యం పశ్చాల్లఙ్ఘనముచ్యతే. ౪౩

తా:—అతిసార రోగికి మలము కేవలము బంధింపబడినటులను అధికముగను వెడలుచుండిన యెడల మొదట వమనమును చేయించి పిదప లంఘనమును చేయించవలయును.

మూ. దేవదారు వచా ముస్తం నాగరాతివిషాభయమ్
సర్వాజీర్ణ ప్రశమనం పేయ మేతైఃశృతం పయః. ౪౪

తా:—దేవదారు, వస, తుంగగడ్డలు, శుంఠి. అతివస, కరకవలుపు, వీనిచే సిద్ధముచేయబడిన కషాయము సర్వాజీర్ణములను హరించును.

మూ. త్ర్యూషణాతివిషా హిఙ్గు వచా సౌవర్చలాభయాః
పీత్వోష్ణేనామ్భసా జహ్యా దామాతీసారముద్ధతమ్. ౪౫

తా:—త్రికటుకములు, అతివస, పొంగించినఇంగువ, వస, సౌవర్చలవణము, కరకవలుపు, వీనిమృదుచూర్ణమును ఉష్ణోదకమునందుకలిపి పానము జేయించినయెడల తీవ్రమైన ఆమాతీసారము నశించును.

మూ. పాఠాహిఙ్గ్వజమోదోగ్రా పఞ్చకోలాబ్దజం రజః
ఉష్ణామ్బుపీతం సరుజం జయత్యామం ససైన్ధవమ్. ౪౬

తా.—విషబొద్ది, ఇంగువ, వాము, వస, పంచకోలములు, తుంగగడ్డలు, సైంధవలవణము వీనిచూర్ణమును ఉష్ణోదకానుపానముచే సేవించినయెడల శూలతోకూడిన ఆమాతీసారమునశించును.

మూ. చిత్రకం పిప్పలీమూలం వచా కటుకరోహిణీ
పాఠా వత్సకబీజాని హారీతక్యో మహౌషధమ్. ౪౭

ఏతదామసముత్థాన మతిసారం సవేదనమ్
కఫాత్మకం సపిత్తఞ్చ సవాతం హన్తి వైధృవమ్. ౪౮

తా:—చిత్రమూలము, మోడి, వస, కటుకరోహిణి, విషబొద్ది, కొడిశపాలగింజలు, శుంఠి వీనిమృదుచూర్ణమును ఉష్ణోదకానుపానముతో సేవించినయెడల వాతపిత్తకఫములవలన జనించినదియు వేదనతో గూడినదియునగు ఆమాతీసారమునశించును.

మూ. విశ్వాభయా ఘన వచాతివిషాసురాహ్వ
క్వాథోఽథ విశ్వ జలదాతివిషా శృతోవా
ఆమాతిసారశమనః కథితః కషాయః
శుణ్ఠీ ఘన ప్రతివిషామృతవల్లిజోవా. ౪౯

తా:—శుంఠి, కరకవలుపు, తుంగముస్తలు, వస, అతివస, దేవదారు వీనికషాయముగాని శుంఠి, తుంగగడ్డలు, అతివస వీనికషాయముగాని, శుంఠి, తుంగగడ్డలు, అతివస, తిప్పతీగ వీనికషాయముగాని సేవించినయెడల ఆమాతీసారమునశించును.

మూ. ధాన్యవాలకబిల్వాబ్ద నాగరైస్సాధితం జలం
ఆమశూలహరం గ్రాహి దీపనం పాచనం పరం
పిత్తే ధాన్యచతుష్కన్తు శుణ్ఠీత్యాగాద్వదన్తిహి. ౫౦

తా:—ధనియాలు, కురువేరు మారేడుగుజ్జు, తుంగగడ్డలు, శుంఠి వీనికషాయము ఆమశూలను హరించునదిగను. అతిసారమును కట్టునదిగను, దీపనపాచనములను జేయునదిగనుఉండును.

పిత్తాతీసారమునందు మాత్రము శుంఠిని వదలి ధనియాలు మొదలు నాలుగువస్తువుల కషాయమును యిప్పించవలయునని కొందరు వచించుచున్నారు.

మూ. చూర్ణం కిఞ్చిద్ఘృతాభ్యక్తం శుణ్ఠ్యాపరణ్డజైర్దలైః
వేష్టితం పుటపాకేన విపచేన్మన్దవహ్నినా. ౫౧

తతఉద్ధృత్యతచ్చూర్ణం గ్రాహ్యం ప్రాతస్సితాసమం
తేన యాన్తి శమం పీడా ఆమాతీసారసమ్భవాః. ౫౨

తా:—శుంఠి చూర్ణమును నేతితోనూరి ఆముదపు ఆకులతో చుట్టి పుటపాకవిధానముగ మందాగ్నియందు పక్వముచేసి చల్లారిన పిమ్మట చూర్ణముచేసి చూర్ణమునకు సమభాగముగ చక్కెరను కలిపి ప్రాతఃకాలముననే సేవించినయెడల ఆమాతీసారమునందు జనించు బాధలన్నియు నశించును.

మూ. కుక్షిశూలామశూలఘ్నం విబన్ధాధ్మాతిసారజిత్
సేవితం సగుడంబిల్వం బిల్వతుల్యపయోధరే. ౫౩

తా:—మారేడుగుజ్జుచూర్ణమును బెల్లముతో కలిపి సేవించినయెడల కడుపునొప్పి, ఆమశూల, మలబంధము, కడుపుబ్బరము, అతిసారము ఇవి నశించును.

మూ. శుణ్ఠీ జీరం సైన్ధవం హిఙ్గు జాతీ
బీజం తద్వత్సాహకారం ప్రశస్తమ్
జ్ఞేయంసద్భి స్సాఖరూడం సబిల్వం
మార్కణ్డ్యాఖ్యై ర్యోజితం సూక్ష్మచూర్ణమ్. ౫౪

మూ. దధ్నాచవటికాంకుర్యా త్తేనైవ సహ లేహయేత్
ఆమాతీసారమాన్ద్యఞ్చ అరుచిం హన్తిచ క్షణాత్. ౫౫

తా:—శుంఠి, జిలకర, సైంధవలవణము, పొంగించిన ఇంగువ, జాజికాయలు, మామిడిజీడి, పాఖరూడం (గుజరాతి దేశమున సాకురుండ, మను వృక్ష విశేషము) మారేడుగుజ్జు, మార్కండి (కాశ్మీర దేశమునందు దొరకు తరవట్ అను క్షుపము) వీనిని సూక్ష్మచూర్ణముచేసి పెరుగుతోనూరి వటికలుచేసి పెరుగు అనుపానముతోడనే సేవించినయెడల ఆమాతీసారము, అగ్నిమాంద్యము, అరుచి ఇవి నశించును.

మూ. సత్త్వక్శుణ్ఠ్యోషణం భృఙ్గీ సమాంశం సూక్ష్మచూర్ణితమ్
యథాసాత్మ్యం సేవనీయం శీతతోయానుపానతః. ౫౬

సశూల మామదోషఞ్చ నాశ మాయాతి సత్వరమ్
దధ్యోదనం పథ్య మత్ర ఉచితం రోగశాన్తయే. ౫౭

తా:—లవంగపట్ట, శుంఠి, మిరియాలు, అతివస వీనిచూర్ణమును చల్లనినీటితోకలిపి సేవించినయెడల నొప్పితోగూడిన ఆమకోషము వెంటనే నశించును. పెరుగు అన్నమును పథ్యముగ భుజించవలయును.

మూ. జయాఖణ్డం సాఖరూడం జీరకం దధిమిశ్రితమ్
ఆమాతిసారరక్తఞ్చ హన్తి వేగేన కౌతుకమ్. ౫౮

తా:—బంగియాకు, కలకండ, సాఖరూడకు (గుజరాతి దేశములో సాకురుండమని ప్రసిద్ధము) జిలకర, వీనిచూర్ణమును పెరుగుతోకలిపి సేవించినయెడల ఆమాతిసారము, రక్తాతిసారము ఆశ్చర్యముగ వెంటనేనశించును.

మూ. శుణ్ఠీ సాతివిషా హిఙ్గు ముస్తా కుటజ చిత్రకైః
చూర్ణముష్ణామ్బునా పీత మామాతీసారనాశనమ్. ౫౯

తా:—శుంఠి, అతివస, ఇంగువ, తుంగగడ్డలు, కొడిశపాలపట్ట, చిత్రమూలము వీనిచూర్ణమును ఉష్ణోదకముతో సేవించినయెడల ఆమాతిసారమునశించును.

మూ. హారీతకీ ప్రతివిషా సిన్ధు సౌవర్చలం వచా
హిఙ్గుచేతి కృతం చూర్ణం పిబేదుష్ణేన వారిణా
ఆమాతీసారశమనం గ్రాహిచాగ్నిప్రదీపనమ్. ౬౦

తా:—కరకవలుపు, అతివస, సైంధవలవణము, సౌవర్చలవణము, వస, పొంగించినఇంగువ, వీనిచూర్ణమును ఉష్ణోదకముతో సేవించినయెడల ఆమాతిసారమునశించును. మఱియు నియ్యది మలమును బంధించి అగ్నిదీప్తినికలిగించును.

మూ. పయస్యుత్క్వాథ్యముస్తానాం వింశతిం త్రిగుణామ్భసి
క్షీరావశేషం తత్పీతం హన్త్యామం శూలమేవచ. ౬౧

తా:—ఇరువదితుంగగడ్డలను నాలుగింతల పాలలో వైచి పాలకుమూడింతలు నీరునుపోసి పాలుమాత్రము మిగులునటులకాచి వడియగట్టి త్రాగినయెడల ఆమాతిసారము, శూల ఇవినశించును.

మూ. ధాన్యనాగరజఃక్వాథః పాచనో దీపనస్తథా
ఏరణ్డమూలయుక్తశ్చ జయేదామానిలవ్యథామ్. ౬౨

తా:—ధనియాలు, శుంఠి, వీనికషాయము దీపనపాచనములను కలిగించును. ఆముదపువేరు, ధనియాలు, శుంఠి వీనికషాయము ఆమవాతములచే జనించిననొప్పులను పోగొట్టును.

మూ. యవానీనాగరోశీర ధనికాతివిషాఘనైః
బాలబిల్వద్విపర్ణీభిర్దీపనం పాచనం భవేత్. ౬౩

తా:—వాము, శుంఠి, వట్టివేరు, ధనియాలు, అతివస, తుంగగడ్డలు, మారేడుపిందెలు, శాలిపర్ణి, పృశ్నిపర్ణి, వీనికషాయము దీపన పాచనములను కలిగించును.

మూ. కలింగాతివిషాహిఙ్గు పథ్యా సౌవర్చలం వచా
శూలస్తమ్భవిబన్ధఘ్నం దేయం దీపనపాచనమ్. ౬౪

తా:—కొడిశపాలగింజలు, అతివస, కరకవలుపు, వస వీనికషాయమునందు పొంగించిన ఇంగువ సౌవర్చలవణము వీనిని కలిపి సేవించినయెడల శూల, శరీరము స్తభించుకొనినటులుండుట, మలముగట్టిగ స్వల్పముగ వెడలుట అను వీనిని పోగొట్టి దీపనపాచనములను కలిగించును.

మూ. నిరామరూపం శూలార్తం లఙ్ఘనాద్యైశ్చ కర్శితమ్
క్షారనాగరచాఙ్గేరీ కోలదధ్యమ్లసాధితమ్
సర్పిరచ్ఛం పిబేద్వాఽపి శూలాతీసారశాన్తయే. ౬౫

తా:—లంఘనాదులచే కృశించి ఆమదోషము నశించి శూల కలిగియుండు అతిసార రోగికి యవక్షారము, శుంఠి, రేగుపండ్లు వీనిని కల్కము చేసి కల్కమునకు నాలుగింతలు ఆవు నేతిని, నేతికి నాలుగింతలు పులిచింతాకు రసమును, పులిసిన దధిమస్తువు కలిపి ఘృతపక్వముగ కాచి వడియగట్టి సేవించినయెడల శూల, అతిసారము ఇవి నశించును.

పక్వాతీసారచికిత్సా

మూ. సలోధ్రం ధాతకీబిల్వం ముస్తామ్రాస్థి కలిఙ్గకమ్.
పిబేన్మాహిషతక్రేణ పక్వాతీసారనాశనమ్. ౬౬

తా:—లొద్దుగపట్ట, ధాతకీకుసుమము, మారేడుగుజ్జు, తుంగగడ్డలు, మామిడిజీడి, కొడిశపాల గింజలు వీనిని సూక్ష్మచూర్ణము చేసి బఱ్ఱె మజ్జిగతో కలిపి త్రాగినయెడల పక్వాతీసారము నశించును.

మూ: పద్మం సమఙ్గా మధుకం బిల్వజం తు శలాటుచ
పిబేత్తణ్డులతోయేన సక్షౌద్రమగదంపరమ్. ౬౭

తా:—తామరపూలు, మంజిష్ఠ, అతిమధురము, మారేడుపిందెలు వీని చూర్ణమును తేనెతో కలిపి బియ్యపు కడుగునీటితో సేవించినయెడల అతిసారము నశించును.

మూ. కుటజాతివిషాచూర్ణం మధునాసహ లేహితం
చిరోత్థిత మతీసారం పక్వం పిత్తాస్రజం జయేత్. ౬౮

తా:—కొడిశపాలపట్ట, అతివస, వీనిచూర్ణమును తేనెతో కలిపి సేవించినయెడల చిరకాలము నుండి బాధించుపక్వాతీసారము, రక్తపిత్తమునందుకలుగు రక్తస్రావము ఇవినశించును.

లఘుగఙ్గాధరచూర్ణమ్.

మూ. మోచరసముస్తనాగర పాఠారలు ధాతకీకుసుమైః
చూర్ణం మథితసమేతం రుణద్ధి గఙ్గాప్రవాహమపి. ౬౯

తా:—బూరుగబంక, తుంగగడ్డలు, శుంఠి, విషబొద్ది, దుందిలము, ధాతకీపుష్పము వీని సూక్ష్మ చూర్ణమును మజ్జిగతో సేవించినయెడల గంగాప్రవాహమువంటి అతిసారమునైనను ఆపును.

వృద్ధగఙ్గాధరచూర్ణమ్

మూ. ముస్త మోచరస లోధ్ర ధాతకీపుష్ప బిల్వ గిరికాట జైఃఫలైః
చూర్ణితై స్సగుడతక్రసేవితై ర్నిమ్నగా జలరయోఽపి రుధ్యతే. ౭౦

తా:—తుంగగడ్డలు, బూరుగబంక, లొద్దుగపట్ట, ధాతకీపుష్పము, బిల్వమజ్జ, కొడిశపాల గింజలు, వీనిసూక్ష్మచూర్ణమును బెల్లము, మజ్జిగ వీనిఅనుపానముతో సేవించినయెడల నదీవేగమువంటి అతిసారమునైనను ఆపును.

ఈ వృద్ధగంగాధర చూర్ణమునకు సమానముగ బెల్లమును చేర్చి మర్దించి గుటికలుచేసియుంచుకొని తక్రానుపానముగ నొసంగుటయు సంప్రదాయముకలదు.

మూ. అఙ్కోలమూలకల్క స్సక్షౌద్ర స్తణ్డులామ్బునా పీతః
సేతురివవారివేగం ఝడితి నిరున్ధ్యాదతీసారమ్. ౨౧

తా:—ఊడుగవేళ్ళను తణ్డులోదకముచే నూరి కల్కముచేసి అందు కొంచెము తేనెనుకలిపి సేవించినయెడల అతిసారమను ప్రవాహమును ఆనకట్టవలె నిలుపును.

మూ. అజమోదామోచరసం సశృఙ్గబేరం సధాతకీకుసుమం
కరమథిత సమ్ప్రయుక్తం గఙ్గామపివాహినీంరున్ధ్యాత్. ౨౨

తా:—వాము, బూరుగబంక, శుంఠి, ధాతకీకుసుమము వీని చూర్ణమును చేతితో చిలికిన మజ్జిగతో సేవించినయెడల గంగాప్రవాహమువంటి అతిసారమునైననుఆపును.

మూ. విశ్వాజీరకసిన్ధూత్థం హిఙ్గుజాతిఫలానిచ
సామ్రాస్థిశఙ్ఖఖణ్డఞ్చ దధ్నాఽమ్లేన ప్రపేషయేత్. ౨౩

ఈషదఙ్గారకై ర్భృష్టా వటికాకర్ష సమ్మితా
పక్వాపక్వమతీసారం సశూలం గ్రహణీగదమ్
చిరోత్థమచిరోత్థఞ్చ నాశయేన్నాత్రసంశయః. ౨౪

తా:—శుంఠి, జిలకర, సైంధవలవణము, పొంగించినఇంగువ, జాజికాయలు, మామిడిజీడి, శంఖభస్మ, కలకండ వీనిని పుల్లనిపెరుగుతోనూరి కర్షప్రమాణమువటికలుజేసి నిప్పులకుంపటిమీద మృత్పాత్రమునందు కొంచముగ వెచ్చజేసి (ఉడికించి) సేవించినయెడల శూలతోకూడిన పక్వాతిసారమును ఆమాతిసారమును, క్రొత్తగజనించిన గ్రహిణినైనను, పురాణగ్రహిణినైనను నిస్సంశయముగ హరించును.

మూ. వటప్రరోహంసంపిష్టం శ్లక్ష్ణం తణ్డులవారిణా
తం పిబేత్తక్రసంయుక్త మతీసారప్రశాన్తయే. ౨౫

"ఇతిపక్వాతీసారచికిత్సా"

తా:—మఱ్ఱియూడలకొనలను తండులోదకముచేనూరి కల్కముచేసి తక్రానుపానముగ సేవించినయెడల అతిసారము నశించును.

వాతాతీసారచికిత్సా.

మూ. కపిత్థబిల్వచాఙ్గేరీ తక్రదాడిమసాధితా
గ్రాహిణీ పాచనీ పేయా వాతే వా పాఞ్చమూలికా. ౨౬

తా:—వెలగగుజ్జు, మారేడుగుజ్జు, పులిచింతాకు, మజ్జిగ, దానిమ్మపండు వీనిచే సిద్ధముచేయ బడిన పేయనుగాని లఘుపంచమూల కషాయముచే సిద్ధము చేయబడిన పేయనుగాని వాతాతీసారమునం దొసంగినగ్రాహిగను పాచనకారిగను ఉండును.

మూ. పఞ్చమూలబలావిశ్వా ధాన్యకోత్పల బిల్వజా
వాతాతిసారిణే దేయా సక్తునాఽన్యతమేనవా. ౨౭

తా:—పంచమూలములు, బలామూలము. శుంఠి, ధనియాలు, కలువగడ్డలు, మారేడుగుజ్జు వీనిచే సిద్ధముచేయడిన పేయను పేలపిండి మొదలగువానితోకలిపివాతాతిసారమునందొసంగినహితకారిగనుండును.

మూ. వచా ప్రతివిషా ముస్తా బీజానికుటజస్యచ
శ్రేష్ఠో వాతాతిసారేచ యోగోఽయం వైద్యపూజితః. ౨౮

తా:—వస, అతివస, ముస్తలు, కొడిశపాలగింజలు వీని సూక్ష్మచూర్ణము వాతాతిసారమును హరించును. వైద్యులు దీనిని విరివిగ నుపయోగించుచున్నారు.

మూ. ఫూతికం మాగధీ శుణ్ఠీ బలా ధాన్యం హరీతకీ
పక్వామ్బునాపిబేత్సామవాతాతీసారశాన్తయే. "ఇతివాతాతీసారచికిత్సా"

తా:—గబ్బుకానుగ, పిప్పళ్ళు, శుంఠి, బలామూలము, కరకవలుపు వీని చూర్ణమును ఉష్ణోదకానుపానముతో సేవించినయెడల ఆమముతోకూడిన వాతాతీసారము నశించును.

పిత్తాతీసారచికిత్సా

మూ. ఆమాన్వితమతీసారం పైత్తికం లఙ్ఘనైర్జయేత్
లఙ్ఘితస్యయథాసాత్మ్యం యవాగూమణ్డతర్పణైః. ౩౦

తా:—ఆమముతోకూడిన పిత్తాతిసారమునందు మొదట లంఘనము చేయించవలయును. లంఘనముచే ఆమ దోషమునశించిన పిమ్మట ప్రకృత్యనుగుణమైన యవాగు, మండము, లాజతర్పణము మొదలగు లఘ్వాహారముల నిప్పించవలయును.

మూ. శృతాం చన్దనముస్తాభ్యాం పటోలోదీచ్యనాగరైః
పేయా మమ్లా సతక్రాంవా పాచనీం గ్రాహిణీం పిబేత్. ౩౧

తా:—పిత్తాతిసారమునందు చందనము, తుంగగడ్డలు, పాట్లఆకులు, కురువేరు, శుంఠి, వీని కషాయముచే సిద్ధముచేయబడిన పేయయందు దానిమ్మ మొదలగు పుల్లనిద్రవములను చేర్చి పానముచేయించవలయును. ఇందు తక్రమును మాత్రము చేర్చరాదు.

మూ. ధాన్యోదీచ్యశృతంతోయం తృష్ణాదాహాతిసారవాన్
తాభ్యామేవసపాఠాభ్యాం సిద్ధమాహారమాచరేత్. ౮౨

తా:—ధనియాలు, కురువేరు ఈరెంటికషాయమును దప్పి, తాపము, అతిసారము ఈవ్యాధులు గలవారు సేవించవలయును. మఱియు పై రెండింటితో విషబొద్దిని చేర్చి కషాయముకాచి ఆ కషాయముచేతనే సిద్ధముచేయబడిన పేయ మొదలగు వానిని ఆహారార్థముగ నుపయోగించవలయును.

మూ. బిల్వశక్రయవామ్భోద వాలకాతివిషాకృతః
కషాయో హన్త్యతీసారం సామం పిత్తసముద్భవమ్. ౮౩

తా:—మారేడుగుజ్జు, కొడిశపాలగింజలు, తుంగగడ్డలు, కురువేరు, అతివస, వీనికషాయము ఆమముతోకూడిన పిత్తాతిసారమును హరించును.

రసాఞ్జనాదిచూర్ణమ్.

మూ. రసాఞ్జనం ప్రతివిషం కుటజస్యఫలత్వచా
ధాతకీశృఙ్గబేరఞ్చ పాయయేత్తణ్డులామ్బునా. ౮౪
మాక్షికేణయుతంహన్యా త్పిత్తాతీసారముల్బణం
మన్దంసన్దీపయేదగ్నిం శూలంచాశు నివర్తయేత్. ౮౫

తా:—రసాంజనము, అతివస, కొడిశపాలపట్ట, కొడిశపాలగింజలు, ధాతకీపుష్పము, శుంఠి, వీనినిచూర్ణించి తేనెతోకలిపి బియ్యపుకడుగునీటి అనుపానముతో సేవించినయెడల తీవ్రమైన పిత్తాతీసారము, శూల వీనిని వెంటనేపోగొట్టి అగ్నిదీప్తిని కలిగించును.

మూ. మధుకం కట్ఫలం లోధ్రం దాడిమస్యఫలత్వచమ్
పిత్తాతిసారే మధ్వక్తం పాయయేత్తణ్డులామ్బునా. ౮౬

తా:—అతిమధురము, కాయఫలము, లొద్దుగపట్ట, దానిమ్మకాయచెక్కలు, వీనిచూర్ణమును తేనె తండులోదకము వీనియనుపానముతో పిత్తాతిసారమునందొసంగవలయును.

మూ. సమఙ్గా ధాతకీపుష్పం బిల్వం సౌవర్చలం బిడమ్
సక్షౌద్రం దాడిమశ్చైవ పీతం తణ్డులవారిణా
చూర్ణం పిత్తాతిసారఘ్నం శూలంచాశుచ సిర్హరేత్. ౮౭

తా:—మంజిష్ఠ, ధాతకీపుష్పము, మారేడుగుజ్జు, సౌవర్చలవణము, బిడాలవణము, దానిమ్మకాయచెక్కలు, వీనిచూర్ణమునుపై అనుపానములతోడనే సేవించినయెడల పిత్తాతిసారము, శూల ఇవి వెంటనేనశించును.

మూ. సమఙ్గాతివిషాం పిష్ట్వా వత్సకస్యఫలం త్వచమ్
తణ్డులోదకసంయుక్తం పేయం పిత్తాతిసారనుత్. ౮౮

తా:—అతివస, కోడిశపాలగింజలు, కోడిశపాలపట్ట వీని చూర్ణమును తేనె, తండులోదకము వీనియనుపానముతో సేవించిన యెడల పిత్తాతిసారము నశించును.

మూ. కట్ఫలాతివిషామ్భోద వత్సకంనాగరాన్వితమ్
శృతంపిత్తాతిసారఘ్నం పాతవ్యం మధుసంయుతమ్. ౮౯

తా:—కాయఫలము, అతివస, తుంగగడ్డలు, కోడిశపాలపట్ట, శుంఠి, వీనియొక్క శృతశీతకషాయమునందు తేనెనుకలిపి సేవించినయెడల పిత్తాతిసారము నశించును.

మూ. పలంవత్సకసంసిద్ధం చతుర్గుణజలేఘృతమ్
పిత్తాతిసారే భిషజాదేయం దీపనపాచనమ్. ౯౦

“ఇతిపిత్తాతీసారచికిత్సా”

తా:—కోడిశపాలగింజలను కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఘృతమును ఘృతమునకు నాలుగింతలు జలమునుజేర్చి ఘృతపక్వముగకాచి పిత్తాతిసారము నందొసంగిన యెడల దీపన పాచనములను కలిగించును.

రక్తాతీసారచికిత్సా.

యూ. జమ్బ్వామ్రామలకీనాఞ్చ పల్లవైశ్చ రసో జయేత్
మధ్వాజ్యక్షీరసంయుక్తో రక్తాతీసారముల్బణమ్. ౯౧

తా:—నేరేడు, మామిడి, ఉసిరిక వీనిచిగుళ్ళనుదంచి రసముతీసి ఆరసమునందు తేనె, నెయ్యి, పాలు వీనిని కలిపి సేవించిన రక్తాతిసారమునశించును.

మూ. గుడేనఖాదయేద్బిల్వం రక్తాతీసారనాశనమ్
ఆమశూలవిబన్ధఘ్నం కుక్షిరోగవినాశనమ్. ౯౨

తా:—మారేడుగుజ్జునుచూర్ణముజేసి బెల్లముతోకలిపి సేవించినయెడల రక్తాతిసారము, ఆమశూల, కుక్షిరోగము మలము కొంచెముకొంచెముగ వెడలుట, అనునివినశించును.

కుటజాష్టకః

మూ- కుటజాతివిషాముస్తం బాలకం లోధ్రచన్దనమ్
ధాతకీ దాడిమం పాఠా క్వాథం క్షౌద్రయుతం పిబేత్॥ ౯౩

దాహే రక్తే సశూలేచ ఆమరోగేచ దుస్తరే
కుటజాష్టమిదం ఖ్యాతం సర్వాతీసారనాశనమ్॥ ౯౪

తా:—కొడిశపట్ట, అతివస, తుంగగడ్డలు, కురువేరు, లొద్దుగ, చందనము, ధాతకీపుష్పము, దానిమ్మకాయచెక్క, విషబొద్ది వీనికషాయమునందు తేనెనుకలిపి సేవించినయెడల తాపము, రక్తాతిసారము, శూలతోగూడిన ఆమదోషము, సర్వాతిసారములు నశించును- దీనిని కుటజాష్టకక్వాథ మందురు-

మూ. సవత్సక స్సాతివిష స్సబిల్వ స్సోదీచ్యముస్తశ్చ కృతఃకషాయః
సామే సశూలేచ సశోణితేచ చిరప్రవృత్తేపి హితోఽతిసారే. ౯౫

తా:—కొడిశపాలపట్ట, అతివస, మారేడుగుజ్జు, కురువేరు తుంగగడ్డలు వీని కషాయమును సేవించిన యెడల ఆమదోషము, శూల, రక్తస్రావము, ఈ యుపద్రవములతో కూడుకొనియుండినను, చిరకాలముగ బాధించుచున్నదైనను అతిసార వ్యాధి నశించును.

మూ. లఘుచేతికిజీరకేసమే మృదుభృష్టేచ సుచూర్ణితేఽప్పితే
సహతణ్డులవారిణామతేఽతిస్రుతిఘ్నే ఇతిసిద్ధయోగఏషః. ౯౬

తా:—కరకపిందెలు జిలకర వీనిని కొంచెముగ వెచ్చజేసి చూర్ణించి తండులోదకాను పానముతో నొసంగిన అతిసారము నశించును. ఇయ్యది సిద్ధయోగము, అనేక సారులు రోగులకొసంగి పరీక్షింపబడినది.

మూ. అయికన్దుకనిన్దకస్తనిప్రమదారూపమదాపహారిణి
రుధిరాతిస్రుతౌకషాయకః సమధుర్దాడిమవత్సకత్వచః. ౯౭

తా:—అతిసారమునందు రక్తమధికముగ వెడలుచుండిన యెడల దానిమ్మకాయ చెక్కలు, కొడిశపాలపట్ట వీని కషాయమునందు తేనెను కలిపి యిప్పించవలయును-

మూ. చన్దనం విమలతణ్డులామ్బునా సంయుతంమధుయుతం సితాన్వితమ్
తృడ్విఖణ్డన మసృగ్విఖణ్డనం ఖణ్డనం ప్రచురదాహమోహయోః, ౯౮

తా:—తండులోదకమునందు చందనము, తేనె, చక్కెర వీనిని కలిపిసేవించినయెడల దప్పి, రక్తస్రావము, తాపము, మోహము ఇవి నశించును-

మూ. హ్రీబేరాతివిషాముస్తం బిల్వధాన్యకవత్సకమ్
సమఙ్గా ధాతకీ లోధ్రం విశ్వందీపనపాచనమ్- ౯౯

హన్త్యరోచకపిచ్ఛామం విబన్ధఞ్చాతివేదనమ్
సశోణితమతీసారం సజ్వరంవాఽథ విజ్వరమ్- ౧౦౦

తా:—కురువేరు, అతివస, తుంగగడ్డలు, మారేడుగుజ్జు, ధనియాలు, కొడిశపాలగింజలు, మంజిష్ఠ, ధాతకీపుష్పము, లొద్దుగపట్ట, శుంఠి వీనికషాయము అగ్నిదీప్తిని, పాచనమును కలిగించును. అరుచి, జిగటవిరేచనము, మలము కొంచెముకొంచెముగ వెడలుట, శూల, రక్తాతిసారము, జ్వరాతిసారము, జ్వరానుబంధములేని అతిసారము వీనినిహరించును.

మూ. బిల్వం ఛాగపయస్సిద్ధం సితామోచరసాన్వితమ్
కలిఙ్గచూర్ణసంయుక్తం రక్తాతీసారనాశనమ్. ౧౦౧

తా:—మారేడుగుజ్జును మేకపాలతో ఉడికించి అందు చక్కెర, బూరుగబంక, కొడిశపాలగింజలు, వీనిచూర్ణమునుకలిపి సేవించినయెడల రక్తాతిసారము నశించును. పిత్తాతిసారమునందు చెప్పబడిన రసాంజనాదిచూర్ణమును సేవించినను రక్తాతిసారము నశించును.

మూ. జలమష్టగుణందత్త్వా పలం కణ్డితతణ్డులాన్
ధావయిత్వా తతో దేయం తణ్డులోదకకర్మణి. ౧౦౨

తా:—ఒకపలము దంచినబియ్యమునందు ఎనిమిదిపలములనీటినిజేర్చి బాగుగకడిగి వంచబడిననీటిని తండులోదకమనియెదరు. తండులోదకమునుపయోగింపవలసినపుడెల్ల నిటులే సిద్ధముజేసి ఉపయోగించవలయును.

కలిఙ్గషట్కమ్.

మూ. సహరీతకీ ప్రతివిషా రుచకం సవచం సహిఙ్గు సకలిఙ్గయుతం
ఇతితత్కలిఙ్గయుతషట్కమిదం రుధిరాతిసార గుదశూలహరమ్. ౧౦౩

తా:—కరకపలుపు, అతివస, సౌవర్చలవణము, వస, పొంగించినఇంగువ, కొడిశపాలగింజలు, వీనిచూర్ణమును తండులోదకానుపానముతో సేవించినయెడల రక్తాతిసారము, గుదశూలనశించును- దీనిని కలింగషట్కమనియెదరు-

పిచ్ఛావస్తిః

మూ. అల్పాల్పం బహుశోరక్తం సశూలముపవేశ్యతే
యదావాయుర్విబద్ధశ్చ పిచ్ఛావస్తిస్తదా హితః. ౧౦౪

తా:—రక్తాతిసారరోగమునందు శూలతోకూడి కొంచెముకొంచెముగ రక్తము మాటిమాటికి వెడలుచు అపానవాతము వెడలక బంధింపబడియున్నయెడల పిచ్ఛావస్తిని ప్రయోగించవలయును.

మూ. శాల్మలేరార్ద్రపుష్పాణి పుటపాకీకృతానిచ
సఙ్కుట్యోలూఖలేసమ్యగ్గృహ్ణీయాత్పయసిశృతే. ౧౦౫

మూ. గృహీత్వాచపలంతస్య త్రిపలం ఘృతతైలయోః
యుక్తంమధుకకల్కేన మాక్షికత్రిపలేనచ. ౧౦౬

తైలాక్తవపుషోదద్యాద్వస్తిం ప్రత్యాగతేరసే
భోజయేత్పయసావాఽపి పిత్తాతీసారపీడితమ్. ౧౦౭

తా:—బూరుగపూవులను పుటపాకముచేసి దంచి పిండిన రసము ఒకపలము, కాగి చల్లారిన పాలు ఒకపలము, నేయి ఒక్కటిన్నరపలము, నూనె ఒకటిన్నరపలము, తేనె మూడుపలములు వీనియందు కొంచెముగ అతిమధుర కల్కమునుకూడచేర్చి రోగియొక్క గుదభాగమునందు తైలమును రాచి వస్తిప్రయోగమును చేయించవలయును. వస్తియందుపయోగించిన ద్రవము బైటవెడలిన పిమ్మట క్షీర మిశ్రముగ ద్రవాహారము నిప్పించవలయును. ఇయ్యది పిత్తాతిసారమునందును రక్తాతిసారమునందును హితకరముగ నుండును.

ఉక్తఞ్చవాగ్భటే

మూ. పల్లవాఞ్జర్జరీకృత్య శింశపా కోవిదారయోః
పచేద్యవాంశ్చ సక్వాథో ఘృతక్షీరసమన్వితః. ౧౦౮

పిచ్ఛాస్రుతౌ గుదభ్రంశే ప్రవాహణరుజాసుచ
పిచ్ఛావస్తిః ప్రయోక్తవ్యః క్షతక్షీణబలావహః. ౧౦౯

తా:—అశోకపుఇగుళ్ళు, దేవకాంచనపుఇగుళ్ళు, యవలు వీనిని కషాయముకాచి అందు ఘృతక్షీరములను కలిపి పై విధముగ పిచ్ఛావస్తిని చేయవలయును. ఇయ్యదిక్షతక్షీణులకును, జిగటవిరేచనములు, గుదభ్రంశము, ముక్కుటవలనగలిగిన మడ్డినొప్పి అను వ్యాధులు గలవారికినిహితకరముగనుండును.

గుదభ్రంశచికిత్సా

మూ. గుదోబహుభిరుత్థానై ర్యస్యపిత్తేన పచ్యతే
సిఞ్చయేత్తం సుశీతేన పటోలమధుకామ్బునా. ౧౧౦

తా:—అనేకసారులు మలము రక్తము స్రవించినందున పిత్తము ప్రకోపించి గుదము పుండగునటులజేసి వెలుపలికి జారునటులజేయును. దీనిని గుదభ్రంశమనియెదరు. ఈ వ్యాధియందు చేదుపొట్ల, అతిమధురము వీనిని కషాయముకాచి చల్లార్చి గుదము తడుపుచుండవలయును.

మూ. రక్తాతిసారిణామాజం పయ స్సక్షౌద్రశర్కరమ్
గుదప్రక్షాలనే సేకే ప్రశస్తం పానభోజనే. ౧౧౧

తా:—రక్తాతిసార రోగులకు మేకపాలయందు చక్కెర, తేనె, వీనిని కలిపిత్రాగుటకును, భోజనమునందును, గుదప్రక్షాళనమునందును, గుదసేకమునందును ఉపయోగించుటహితకరము.

మూ. స్వేదోఽథ మూషికామాంసై స్తద్వసామ్రక్షణం తథా
గుదనిస్సరణేశస్తం చాఙ్గేరీఘృతముత్తమమ్. ౧౧౨

తా:—గుదభ్రంశమునందు ఎలుకమాంసముచే స్వేదనము చేయుట. ఎలుకకొవ్వును పూయుట, చాంగేరీఘృతపానము చేయుట అనుచికిత్సలు హితకరములు.

మూ. శమ్బూకమాంసం సుస్విన్నం సతైల లవణాన్వితమ్
ఈషద్ఘృతేన చాభ్యక్తం స్వేదయేత్తేనయత్నతః
గుదభ్రంశమశేషేణ నాశయేత్క్షిప్రమేవచ. ౧౧౩

"ఇతిరక్తాతీసారచికిత్సా"

తా:—గుదభ్రంశమునందు ఉడికించిన నత్తగుల్లల మాంసముతోడ సైంధవలవణమును, నువ్వుల నూనెనుచేర్చి గుదస్థానమున నేతినిపూసి పైమాంసముతో స్వేదము చేయవలయును. ఇట్లు చేయుటచే గుదభ్రంశరోగము వెంటనే నశించును.

శ్లేష్మాతీసారచికిత్సా.

మూ. శ్లేష్మాతిసారే ప్రథమం హితం లఙ్ఘనపాచనమ్
యోజ్యశ్చామాతిసారఘ్నో యథోక్తో దీపనోగణః. ౧౧౪

తా:—శ్లేష్మాతిసారమునందు మొదటలంఘనము చేయించి పిమ్మట పాచనౌషధమొసంగవలయును. మఱియు ఆమాతిసారమును హరించునట్టి దీపనౌషధములనుకూడ నీయవలయును.

మూ. ఫూతికవ్యోషబిల్వాగ్ని పాఠా దాడిమ హిఙ్గుభిః
భోజయే త్సంస్కృతైర్యూషైః శ్లేష్మాతీసార పీడితమ్. ౧౧౫

తా:—గబ్బుకానుగ, శుంఠి, మిరియాలు, పిప్పళ్ళు, మారేడుగుజ్జు, చిత్రమూలము, విషబొద్ది, దానిమ్మకాయబెరడు వీనిచేసిద్ధముచేయబడినట్టియు పొంగించినఇంగువచే సంస్కరింపబడినట్టియు యూషములను శ్లేష్మాతిసారరోగికి నాహారముగనిప్పించవలయును.

మూ. గోకణ్టకగుహావ్యాఘ్రీ కషాయంసుశృతంపిబేత్
ఆమశ్లేష్మాతిసారఘ్నం దీపనం పాచనం పరమ్. ౧౧౬

తా:—పల్లేరు, శాలిపర్ణి, వాకుడు, వీని కషాయమును పానముచేసినయెడల ఆమాతిసారము శ్లేష్మాతిసారము నశించును దీపనపాచనములు కలుగును.

మూ. పథ్యా సౌవర్చలం హిఙ్గు సైన్ధవాతివిషా వచా
ఆమాతిసారం సకఫం పీతముష్ణామ్బునాజయేత్. ౧౧౭

తా:—కరకవలుపు, సౌవర్చలవణము, పొంగించిన ఇంగువ, సైంధవలవణము, అతివస, వస, వీని చూర్ణమును ఉష్ణోదకముతో సేవించినయెడల కఫముతోకూడిన ఆమాతిసారము నశించును.

సన్నిపాతాతీసారచికిత్సా

మూ. సమఙ్గాఽతివిషా ముస్తా విశ్వం హ్రీబేర ధాతకీ
కుటజత్వగ్దలైర్బిల్వైః క్వాథస్సర్వాతిసారనుత్. ౧౧౮

తా:—మంజిష్ఠ, అతివస, తుంగగడ్డలు, శుంఠి, కురువేరు, ధాతకీపుష్పము, కొడిశపాలపట్ట, ఆకుపత్రి, మారేడుగుజ్జు వీనికషాయము సన్నిపాతాతిసారమును హరించును,

చతుస్సమగుటికా

మూ. అభయా నాగరం ముస్తం గుడేనసహ యోజితమ్
చతుస్సమేయంగుటికా త్రిదోషఘ్నీప్రకీర్తితా. ౧౧౯
ఆమాతిసారమానాహం సవిబన్ధం విషూచికామ్
కృమీనరోచకంహన్యా ద్దీపయత్యాశుచానలమ్. ౧౨౦

తా:—కరకవలుపు, శుంఠి, తుంగగడ్డలు, బెల్లము, వీనిని సమభాగములుగ గ్రహించి గుటికలుచేసి సేవించిన యెడల త్రిదోషాతిసారము నశించును. దీనిని చతుస్సమగుటికయందురు- ఆమాతి

సారము, కడుపుబ్బరము, మలబంధము, విషూచి, కృమిరోగము, అరుచి, వీనిని పోగొట్టి అగ్నిదీప్తిని కలిగించును-

మూ. అవేదనం సుసంపక్వం దీప్తాగ్నేస్సుచిరోత్థితమ్
నానావర్ణమతీసారం పుటపాకైరుపాచరేత్. ౧౨౧

తా.—చాలకాలముగ పక్వాతిసారముచే బాధింపబడుచు నొప్పిలేక, అగ్నిదీప్తికలిగి మలము నానావర్ణములుగ వెడలుచుండునట్టి రోగిని పుటపాకౌషధములచే చికిత్సించవలయును.

మూ. స్నిగ్ధం ఘనం కుటజవల్క మజన్తుజగ్ధ
మాదాయతత్క్షణ మతీవచపేషయిత్వా
జమ్బూపలాశపుట తణ్డులతోయసిక్తం
బద్ధం కుశేనచ బహిర్ఘనపఙ్కలిప్తమ్. ౧౨౨

సుస్విన్నపిష్ట ముపపీడ్యరసం గృహీత్వా
క్షౌద్రేణయుక్త మతిసారవతే ప్రదద్యాత్
కృష్ణాత్రిపుత్రమతపూజిత ఏషయోగ
స్సర్వాతిసారహరణే స్వయమేవరాజా. “ఇతిసన్నిపాతాతీసారచికిత్సా”

తా:—పుప్పిలేనిముదురుకొడిశపాలపట్టను కడుగునీటితో నూరి ముద్దజేసి నేరేడుఆకుల దొన్నెలోబెట్టి దర్భతోచుట్టి పైనమట్టిని దట్టముగపూసి పుటపాకముజేసి చల్లారినపిమ్మట పైమట్టిని ఆకులను తొలగించి లోపలిముద్దనుతీసి పిండి ఆరసములో తేనెనుకలిపి అతిసారరోగికి యిప్పించవలయును. ఈ యోగము సర్వాతిసారములను హరించుటయందు రాజౌషధమని కృష్ణాత్రేయమహర్షిచే చెప్పబడినది.

శ్లేష్మపిత్తాతిసారచికిత్సా.

మూ. సమఙ్గా ధాతకీపుష్ప మామ్రాస్థి నాగకేసరమ్
బిల్వం మోచరసం లోధ్రం కుటజస్యఫలత్వచమ్. ౧౨౪

పిబేత్తణ్డులతోయేన కషాయం కల్కమేవవా
శ్లేష్మపిత్తాతిసారఘ్నం రక్తంవాఽథ నియచ్ఛతి. ౧౨౫
“ఇతిశ్లేష్మపిత్తాతీసారచికిత్సా”

తా:—మంజిష్ఠ, ధాతకీపుష్పము, మామిడిజీడి, నాగకేసరాలు, మారేడుగుజ్జు, బూరుగబంక, లొద్దుగపట్ట, కొడిశపాలగింజలు, కొడిశపాలపట్ట, వీనికషాయమునుగాని వీనిచూర్ణమునుగాని తండులోదకముచేనూరి కల్కముజేసిగాని సేవించినయెడల శ్లేష్మపిత్తాతిసారము, రక్తాతిసారమునశించును.

వాతశ్లేష్మాతీసారచికిత్సా

మూ. రసైస్స్వాదు కటుప్రాయై రుభౌ వాతకఫౌ నృణామ్
కురుతస్తావతీసారం క్రుద్ధౌ వహ్నిం నిహత్యచ. ౧౨౬

తా:—ప్రాయికముగ మధురకటురసముల నధికముగ సేవించుటవలన కఫవాతములు ప్రకోపించి జఠరాగ్నిని నశింపజేసి అతిసారమును కలిగించును.

మూ. ద్రవం సఫేనం తన్వామం పురీషం మదగన్ధికమ్ .
సశబ్దవేదనావన్తం తత్రసంపరిపచ్యతే- ౧౨౭

నిత్యంగుడగుడాయన్తం తన్ద్రా మూర్ఛా భ్రమ క్లమైః
ప్రసక్తం సక్థికట్యూరు జానుపృష్ఠాసిశూలినః. ౧౨౮

ధాన్యపఞ్చకసంసిద్ధో ధాన్యవిశ్వకృతోఽథవా
ఆహారో భిషజా యోజ్యో వాతశ్లేష్మాతిసారిణే- ౧౨౯

తా:—వాతశ్లేష్మాతిసారమునందు ద్రవముగను, నురుగుగను, పలుచగను, ఆమముగను, మదగంధముగను, శబ్దముతోడను, నొప్పిగలిగి మలమువెడలుచుండినను, ఎప్పుడుగుడగుడమని పేగులుఅరచుచు కునికిపాటు, మూర్ఛ, భ్రమ, క్లమము వీనితోకూడి తొడలు, నడుము, మోకాళ్ళు, వెన్నెముక వీనియందు నొప్పికలిగియుండినను ధాన్యపంచకము (ధనియాలు, కురువేరు, మారేడుగుజ్జు, తుంగముస్తలు శుంఠి) చే గాని, ధనియాలు, శుంఠి వీనిచేగాని సిద్ధముచేయబడిన ఆహారమును ఇప్పించవలయును.

మూ. వాతాతిసారేయచ్చోక్తం పాచనం గ్రాహి భేషజమ్
తదత్రాపిప్రయుఞ్జీతసంచింత్య కఫమారుతౌ. ౧౩౦

తా:—వాతాతిసారమునందు చెప్పబడిన పాచనౌషధములను గ్రాహ్యౌషధములను వాతకఫాతిసారమునందును దోషానుగుణముగ నొసంగవలయును.

వాతపిత్తాతిసారచికిత్సా

మూ. కట్ఫలం మధుకం లోధ్రం త్వగ్దాడిమఫలస్యచ
వాతపిత్తాతిసారఘ్నం పిబేత్తణ్డులవారిణా. ౧౩౧

తా:—కాయఫలము, అతిమధురము. లొద్దుగసట్ట, దానిమ్మకాయ బెరడు వీనిచూర్ణమును తండులోదకముచే సేవించిన వాతపిత్తాతిసారమునశించును.

మూ. ముస్తం సాతివిషా దార్వీ వచా శుణ్ఠీచ తత్సమమ్
కషాయం క్షౌద్రసంయుక్తం పిత్తవాతాతిసారిణే. ౧౩౨

య:—వాతపిత్తాతిసారరోగికి తుంగగడ్డలు, అతివస, మ్రానిపసుపు, వస, శుంఠి వీనికషాయమునందు తేనెనుచేర్చి యిప్పించవలయును.

మూ. పీతదారు వచా లోధ్రం కలిఙ్గఫల నాగరమ్
దాడిమామ్బుయుతందద్యా త్పిత్త వాతాతిసారిణే. ౧౩౩

తా:—మ్రానిపసుపు, వస, లొద్దుగ, కొడిశపాలగింజలు, శుంఠి వీనిచూర్ణమును దానిమ్మపండ్లరసముతో గాని, దానిమ్మకాయబెరడు కషాయముతో గాని యిప్పించినయెడల వాతపిత్తాతిసారము నశించును.

ఛర్ద్యతీసార చికిత్సా.

మూ. బిల్వచూతాస్థినిర్యూహః పీత స్సక్షౌద్రశర్కరః
నిహన్యాచ్ఛర్ద్యతీసారం వైశ్వానరఇవాఽహుతిమ్. ౧౩౪

తా:—మారేడుగుజ్జు, మామిడిజీడి వీని కషాయమునందు తేనె, చక్కెర వీనినికలిపి త్రాగినయెడల ఆజ్యాహుతిని అగ్నిహోత్రుడు హరించినటుల వమనాతిసారమును హరించును.

మూ. పటోలయవధాన్యాకక్వాథఃపీత స్సుశీతలః
శర్కరామధుసంయుక్త శ్ఛర్ద్యతీసారనాశనః. ౧౩౫

తా:—చేదుపొట్ల, యవలు, ధనియాలు వీని శృతశీతకషాయమునందు చక్కెరను తేనెను కలిపి సేవించినయెడల వమనాతిసారము నశించును.

మూ. ప్రియఙ్గ్వఞ్జనముస్తాఖ్యం పాయయేత్తు యథాబలమ్
తృష్ణాతీసారచ్ఛర్దిఘ్నం సక్షౌద్రం తణ్డులామ్బునా. ౧౩౬

తా:—ప్రేంకణపుపువ్వు. రసాంజనము, తుంగగడ్డలు వీని కషాయమునందు తేనెను, తండులోదకమునుకలిపి బలానుసారముగ సేవించినయెడల దప్పి, అతిసారము, వాంతి ఇవి నశించును.

మూ. జమ్బ్వామ్రపల్లవోశీర వటశృఙ్గావరోహకైః
రసః క్వాథోఽథవా చూర్ణం క్షౌద్రేణసహ యోజితమ్. ౧౩౭

ఛర్ది జ్వర మతీసారం మూర్ఛాం తృష్ణాఞ్చదుర్జయామ్
నియచ్ఛత్యచిరాద్రక్తస్రుతిం చానేక హేతుభిః ౧౩౯

తా:— నేరేడుఇగుళ్ళు, మామిడిఇగుళ్ళు, వట్టివేళ్ళు, వత్తిఇగుళ్ళు, మర్రియూడలకొసలు వీనిస్వరసమునుగాని కషాయమునుగాని చూర్ణమునుకాని తేనె అనుపానముతో సేవించినయెడల ఛర్ది, జ్వరము, అతిసారము, మూర్ఛ, తీవ్రమైనదప్పి, అనేకకారణములచేజనించిన రక్తస్రావము ఇవి నశించును-

శోఫాతీసారచికిత్సా.

మూ. సదేవదారు స్సవిష స్సపాఠ స్సజన్తుశత్రు స్సఘన స్సతీక్ష్ణః
సవత్సకః క్వాథ ఉదాహృతోఽసా శోఫాతిసారామ్బుధికుమ్భజన్మా:

తా:— దేవదారు, అతివస, విషబొద్ది, వాయువిడంగాలు, తుంగగడ్డలు, మిరియాలు, కొడిశపట్ట, వీనికషాయము శోఫాతిసారమను సముద్రమును హరించుటయందు అగస్త్యునివంటిది.

మూ. కిరాతాబ్దామృతా విశ్వ చన్దనోదీచ్యవత్సకైః
శోఫాతిసారశమనం విశేషా జ్జ్వరనాశనమ్. ౧౪౦

తా:— నేలవేము, తుంగగడ్డలు, తిప్పతీగ, శుంఠి, చందనము, కురువేరు, కొడిశపాలపట్ట వీని కషాయము శోఫాతిసారమును, జ్వరమునుహరించును.

భయశోకాతీసారచికిత్సా.

మూ. భయశోకా వతీసారౌ భయశోకసముద్భవౌ
తయోర్వాతహరీ కార్యా హర్షణాశ్వాసనక్రియా. ౧౪౧

తా:— భయముచే జనించిన అతిసారమునందు సంతోషమును కలిగించియు, శోకముచేజనించిన అతిసారమునందు ఊరడించియు, వాతహరచికిత్సలచే నుపచరించవలయును.

మూ. ప్రశ్నిపర్ణీ బలా బిల్వ ధాన్యకోత్పల నాగరైః
విడఙ్గాతివిషా ముస్తా దారు పాఠా కలిఙ్గకైః
మరీచేన సమాయుక్తం శోకాతీసార నాశనమ్. ౧౪౨

తా:— ముయ్యాకుపొన్న, బలామూలము. మారేడుగుజ్జు, ధనియాలు, కలువగడ్డలు, శుంఠి, వాయువిడంగములు, అతివస, తుంగముస్తలు, దేవదారు, విషబొద్ది, కొడిశపాలగింజలు, మిరియాలు వీని కషాయము శోకాతి సారమునుహరించును.

ప్రవాహికాచికిత్సా,

మూ. కల్కస్స్యాద్బాలబిల్వానాం తిలకల్కశ్చ తత్సమః
దధ్నస్సరోఽమ్లస్నేహాఢ్య షట్చహన్యా త్ప్రవాహికాః. ౧౪౩

తా:—మారేడుపిందెలకల్కము, నువ్వులకల్కము, ఈరెంటిని పుల్లపెరుగుపైమీగడతో కలిపి సేవించినయెడల ఆరువిధములగు ప్రవాహికలును నశించును.

మూ. ముద్గయూషం రసం తక్రం ధాన్యజీరకసంయుతమ్
షడఙ్గమితిసంప్రోక్తం సైన్ధవేన సమన్వితమ్. ౧౪౪

అగ్నిసన్దీపనంప్రోక్తం గ్రహణీదోషనాశనమ్
అరోచకే జ్వరేచైవ శ్రేష్ఠమేతత్ప్రవాహికే. ౧౪౫

తా:—పెసరకట్టు, మాంసరసము, మజ్జిగ వీనియందు ధనియాలు, జిలకర, సైంధవలవణము వీనిని చేర్చినయెడల షడంగమనబడును. ఇయ్యది అగ్నిదీప్తికరముగను, గ్రహణీదోషహరముగను, అరుచి, జ్వరము, ప్రవాహిక వీనియందు హితకరముగను ఉండును.

మూ. బాలబిల్వం గుడం తైలం పిప్పలీ విశ్వభేషజమ్
లిహ్యాద్వాతే ప్రతిహతే సశూలే సప్రవాహికే, ౧౪౬

తా:—అపానవాతము నిరోధింపబడినపుడును, శూలయుక్తమైన ప్రవాహికయందును, మారేడుపిందెలు, పిప్పళ్ళు, శుంఠి, వీనిచూర్ణమును కరగించిన బెల్లమునందువైచి కొంచెము తైలమును చేర్చి లేహ్యముగచేసి సేవించవలయును.

మూ. పయసా పిప్పలీకల్కః పీతోవా మరిచోద్భవః
త్ర్యహాన్నిర్వాహికాం హన్యా చ్చిరకాలానుబన్ధినీమ్. ౧౪౭

తా:—పాలతోనూరిన పిప్పళ్లకల్కమునుగాని, మిరియాల కల్కమునుగాని త్రాగినయెడల చిరకాలానుబంధమగు ప్రవాహికనశించును-

మూ. తైలం సర్పి ర్దధి క్షౌద్రం విషా విశ్వం సఫాణితమ్
సర్వ మాలోడ్య పాతవ్యం సద్యోనిర్వాహికాం హరేత్. ౧౪౮

తా:—తైలము, నెయ్యి, పెరుగు, అతివస, శుంఠి వీనిచూర్ణము, తేనె, బెల్లపుపాగు వీనినన్నిటినొకటిగ కలిపి సేవించినయెడల వెంటనే ప్రవాహిక నశించును.

మూ: త్ర్యూషణం త్రిఫలాచైవ చిత్రకో గజప్పిలీ
బిల్వకర్కటికా హింస్రా విడఙ్గం సనిదిగ్ధికమ్, ౧౪౯

ఘృతప్రస్థం పచేదేభి ర్గవాంమూత్రే చతుర్గుణే
తత్ప్రయోగం పిబేత్కాలే హన్యాత్తేన ప్రవాహికామ్. ౧౫౦

తా:—త్రికటుకములు, త్రిఫలములు, చిత్రమూలము, గజపిప్పళ్ళు, మారేడుగుజ్జు, దోసగింజఱు, బూరుగబంక, వాయువిడంగాలు, వాకుడువేరు వీనిసముదాయము నాలుగు పలములుండునటుల కల్కముచేసి ఒకప్రస్థము ఘృతిమునందుకలపి ఘృతమునకునాలుగురెట్ల గోమూత్రమునుపోసి ఘృతపక్వముగకాచి సేవించినయెడల ప్రవాహికారోగము నశించును.

పురీషక్షయ చికిత్సా.

మూ. దీప్తాగ్న్యతిపురీషో య స్సార్యతే ఫేనిలంశకృత్
స పిబే త్ఫాణితం శుణ్ఠీ దధి తైలపయోన్వితమ్. ౧౫౧

తా:—అతిసారవ్యాధియందు మలము అధికముగను నురుగుతోగూడినదిగను వెడలుచు రోగి అగ్నిదీప్తికల వాడుగనుండినయెడల ఫాణితము (బెల్లపుపాగు) నందు శుంఠీచూర్ణము. పెరుగు, నూనె, పాలు వీనిని కలిపి త్రాగవలయును.

మూ: దధ్నాససారేణ సమాక్షికేణ భుఞ్జీత నిస్సారకపీడితస్తు
సుతక్ర శుణ్ఠీ క్వథితేనవాపి క్షీరేణ శీతేన మధుప్లుతేన. ౧౫౨

తా:—మిగడతోనుండు పెరుగులో తేనెనుకలిసి సేవించినను, శుంఠిచూర్ణమును మజ్జిగలో కలిపి కొంచెముగవెచ్చజేసి త్రాగినను, కాగి చల్లారినపాలలో తేనెనుకలిపి సేవించినను, అధిక మల నిస్సరణమునశించును.

మూ; బలా విశ్వశృతం క్షీరం గుడతైలానుయోజితమ్
దీప్తాగ్నిం పాయయేత్ప్రాత స్సుఖదం వర్చసఃక్షయే. ౧౫౩

తా:—పురీసము క్షీణించినపుడు బలామూలము, శుంఠి, వీనిని కలిపికాచినపాలలో బెల్లమును తైలమునుచేర్చి అగ్నిదీప్తిగల రోగికి ప్రాతఃకాలముననే యిప్పించవలయును.

మూ. శశమాంసం రుచికరం సఖణ్డాం సఘృతం దధి
విపాచ్యఖాదేత్సేవేచ్చ మృద్వన్నం శకృతఃక్షయే. ౧౫౪

తా:—పురీషక్షయమునందు పక్వముచేసిన కుందేటిమాంసమునుగాని, కలకండపొడి, నెయ్యి, పెరుగు వీనితో లఘ్వాహారమునుగాని భుజింపచేయవలయును.

మూ. విబద్ధవాతో విట్శూలపరీతస్సప్రవాహికః
సరక్తపిచ్ఛశ్చ పయః పిబేత్తృష్ణాసమన్వితః. ౧౫౫

తా:—అపానవాతము వెడలక మలములోపలనిలిచి శూలకలిగి రక్తము, చీము, వెడలుచు ప్రవాహికతోకూడి దప్పి కలిగియుండినయెడల క్షీరపానము చేయించవలయును.

మూ. యథామృతం తథాక్షీర మతిసారేషు పూజితమ్
సరక్తోత్థేషు తత్పేయ మపాంభాగేషు సంస్కృతమ్. ౧౫౬

తా:—రక్తాతిసారరోగులకు క్షీరమమృతతుల్యముగనుండును. కనుక క్షీరపాకవిధిప్రకారము నీటినికలపి కాచినపాలను ఇప్పించవలయును.

జ్వరాతీసారచికిత్సా.

మూ. జ్వరాతిసారయోరుక్తం భేషజం యత్పృథక్పృథక్
నతన్మిలితయోఃకార్య మన్యోన్యం వర్ధయేద్యతః
అతస్తాప్రతికుర్వీత విశేషోక్తచికిత్సితైః. ౧౫౭

తా:—జ్వరాతిసారములకు ప్రత్యేకముగ చెప్పబడిన చికిత్సలను రెంటినికలిపి ప్రయోగించినయెడల నయ్యవి ఒకదానినొకటి వృద్ధిచేయునుకాబట్టి అట్లుచేయక జ్వరాతిసారమునకు ప్రత్యేకముగ చెప్పబోవు చికిత్సలనుచేయవలయును.

మూ. లఙ్ఘనముభయోరుక్తం మిలితేకార్యం విశేషతస్తదను
ఉత్పలషష్టికసిద్ధం లాజకమణ్డాదికం పేయమ్. ౧౫౮

తా:—జ్వరమునందును అతిసారమునందునుకూడ లంఘనము హితకరమైనది. ముఖ్యముగ జ్వరాతిసారమునందు లంఘనమును తప్పక చేయించవలయును. లంఘనానంతరము ఉత్పలాది గణద్రవ్య కషాయమునందు షష్టికధాన్యమును కలిపి సిద్ధముచేయబడిన గంజినిగాని, పేలాలగంజి మొదలగు లఘ్వాహారములనుగాని యిప్పించవలయును. ఉత్పలాదిగణము–"ఉత్పల రక్తోత్పల కుముద సౌగన్ధిక కువలయ పుణ్డరీకాణి మధుకశ్చేతి" కలువ, ఎఱ్ఱకలువ, తెల్లకలువ, కొంచెముఎఱ్ఱగనుండుకలువ, నల్లకలువ, తెల్లదామర, అతిమధురము.

మూ. పృశ్నిపర్ణీ బలా బిల్వ నాగరోత్పలధాన్యకైః
జ్వరాతిసారీపేయాంవా పిబేత్సామ్లాం శృతాంనరః. ౧౫౯

తా:—జ్వరాతిసారరోగమునందు మయ్యాకుపొన్న, బలామూలము, మారేడుగుజ్జు, శుంఠి, కలువగడ్డ, ధనియాలు వీనికషాయముచే సిద్ధముచేయబడిన గంజిలో పుల్లదానిమ్మరసమునుకలిపి త్రాగవలయును.

మూ. ధాతకీక్వాథసంసిద్ధా విశ్వభేజష కల్కితా
దాడిమామ్లయుతా పేయా జ్వరాతీసారశూలినామ్. ౧౬౦

తా:—ధాతకీపుష్పకషాయము, శుంఠిచూర్ణము వీనిచే సిద్ధముచేయబడిన గంజియందు పుల్లదానిమ్మరసమునుచేర్చి జ్వరాతిసారరోగమునందును, శూలరోగమునందును యిప్పించవలయును.

మూ. పాఠేన్ద్రియవభూనిమ్బ ముస్తపర్పటకాశ్శృతాః
జయన్త్యామమతీసారం జ్వరఞ్చ సమహౌషధాః. ౧౬౧

తా:—విషబొద్ది, కొడిశపాలగింజలు, నేలవేము, తుంగగడ్డలు, పర్పాటకము, శుంఠి, వీనికషాయము ఆమాతిసారమును, జ్వరాతిసారమును హరించును.

మూ. నాగరాతివిషా ముస్తా భూనిమ్బామృత వత్సకైః
సర్వజ్వరహరఃక్వాథః సర్వాతీసారనాశనః. ౧౬౨

తా:—శుంఠి, అతివస, తుంగగడ్డలు, నేలవేము, తిప్పతీగ, కొడిశపాలపట్ట వీనికషాయము సమస్తజ్వరములను సర్వాతిసారములను పోగొట్టును.

మూ. ధాన్యకాతివిషా ముస్తా గుడూచీ బిల్వనాగరైః
దత్తఃకషాయశ్శమయే దతిసారం చిరోత్థితమ్
అరోచకామశూలాస్ర జ్వరఘ్నః పాచనస్స్మృతః. ౧౬౩

తా:—ధనియాలు, అతివస, తుంగగడ్డలు, తిప్పతీగ, మారేడుగుజ్జు, శుంఠి వీనికషాయము చిరకాలముగ బాధించు అతిసారము, అరుచి, ఆమశూల, రక్తస్రావము, జ్వరము వీనినిహరించి పాచనమును కలిగించును.

మూ. కలిఙ్గాతివిషా శుణ్ఠీ కిరాతామ్బుయవాసకమ్
జ్వరాతిసారసన్తాపం నాశయే దవికల్పతః. ౧౬౪

తా:—కొడిశపాలగింజలు, అతివస, శుంఠి, నేలవేము, కురువేరు, దురదగొండివేరు వీనికషాయము జ్వరాతిసారమును తాపమును పోగొట్టును.

మూ. గుడూచ్యతివిషా ధాన్య శుణ్ఠీ బిల్వాబ్దవాలకైః
పాఠా కుటజ భూనిమ్బ చన్దనోశీర పర్పటైః. ౧౬౫

పిబేత్కషాయం సక్షౌద్రం జ్వరాతీసార శాన్తయే
హృల్లాసారోచక చ్ఛర్ది పిపాసా దాహ నాశనమ్. ౧౬౬

తా:—తిప్పతీగ, అతివస, ధనియాలు, శుంఠి, మారేడుగుజ్జు, తుంగగడ్డలు, కురువేరు- విషబొద్ది, కొడిశపాలపట్ట, నేలవేము, రక్తచందనము, వట్టివేరు, పర్పాటకము వీనికషాయమునందు తేనెను కలిపి త్రాగినయెడల జ్వరాతిసారము, నోటనీరూరుట, అరుచి, వాంతి, దప్పి, తాపము అనునివి నశించును.

మూ. వత్సకస్యఫలం దారు రోహిణీ గజపిప్పలీ
శ్వదంష్ట్రా పిప్పలీ ధాన్యం బిల్వ పాఠా యవానికాః. ౧౬౭

ద్వావప్యుక్తావిమా యోగా శ్లోకార్ధేనావభాషితా
జ్వరాతీసారశమనా విశేషాద్దాహనాశనా. ౧౬౮

తా:—కొడిశపాలగింజలు, దేవదారు, మంజిష్ఠ, గజపిప్పళ్ళు వీనికషాయమునుగాని, పల్లేరు, పిప్పళ్ళు, ధనియాలు, మారేడుగుజ్జు, విషబొద్ది, వాము వీనికషాయమునుగాని సేవించినయెడల జ్వరాతిసారము, తాపము ఇవినశించును.

మూ. వ్యోషం వత్సకబీజాని నిమ్బ భూనిమ్బ మార్కవమ్
చిత్రకం రోహిణీ పాఠా దార్వీ హ్యతివిషాసమమ్
శ్లక్ష్ణచూర్ణీ కృతానేతాం స్తత్తుల్యాం వత్సకత్వచమ్. ౧౬౯

సర్వమేకత్ర సంయోజ్య పిబేత్తణ్డులవారిణా
సక్షౌద్రంవా లిహేదేవం పాచనం గ్రాహిభేషజమ్ ౧౭౦

తృష్ణారుచిప్రశమనం జ్వరాతీసార నాశనమ్
కామలాం గ్రహణీరోగం గుల్మం ప్లీహానమేవచ
ప్రమేహం పాణ్డురోగఞ్చ శ్వయథుఞ్చ వినాశయేత్. ౧౭౧

తా:—త్రికటుకములు, కొడిశపాలగింజలు, వేపపట్ట, నేలవేము, గుంటగలగర, చిత్రమూలము, మంజిష్ఠ, విషబొద్ది, మ్రానిపసుపు. అతివస వీనిని సమభాగములుగ గ్రహించి సూక్ష్మచూర్ణముచేసి ఈ చూర్ణమునకు సమముగ కొడిశపాలపట్ట చూర్ణమునుచేర్చి తేనె అనుపానముతోగాని తండులోదకానుపానముతోగాని సేవించినయెడల పాచనమునుజేయును. మలమును బంధించును. దప్పి, అరుచి, జ్వరాతిసారము, కామలా, గ్రహణి, గుల్మము, ప్లీహరోగము, ప్రమేహము, పాండురోగము, వాపు వీనిని పోగొట్టును.

మూ. ఉశీరం వాలకం ముస్తం ధాన్యకం బిల్వమేవచ
సమఙ్గా ధాతకీ లోధ్రం విశ్వం దీపనపాచనమ్. ౧౭౨

హన్త్యరోచకపిచ్ఛామం విబన్ధం సాతివేదనమ్
సశోణిత మతీసారం సజ్వరంవాఽథ విజ్వరమ్. ౧౭౩

తా:—వట్టివేరు, కురువేరు, తుంగగడ్డలు, ధనియాలు, మారేడుగుజ్జు, మంజిష్ఠ, ధాతకీపుష్పము, లొద్దుగపట్ట, శుంఠి వీని కషాయము అరుచి, జిగటవిరేచనములు, మలముకొంచెము కొంచెముగ వెడలుట. శూలతోకూడిన రక్తాతిసారము, జ్వరాతిసారము, జ్వరములేని అతిసారము వీనిని పోగొట్టును. దీపనపాచనములను కలిగించును.

మూ. బిల్వ వాలక భూనిమ్బ గుడూచీ ధాన్య నాగరైః
కుటజాబ్దామృతాక్వాథో జ్వరాతీసార శూలనుత్. ౧౭౪

తా:—మారేడుగుజ్జు, కురువేరు, నేలవేము. తిప్పతీగ, ధనియాలు, శుంఠి, కొడిశపాలపట్ట, తుంగగడ్డలు, తిప్పతీగ వీని కషాయము జ్వరాతిసారమును శూలను పోగొట్టును.

మూ. పఞ్చాఙ్ఘ్రి వృక్ష్యబ్ద బలేన్ద్రబీజత్వక్సేవ్యతిక్తామృత విశ్వబిల్వైః
జ్వరాతిసారా న్సవమీన్సకాసాన్ సశ్వాసశూలా న్శమయేత్కషాయః

తా:—ఆముదపువేరు. విషబొద్ది, తుంగగడ్డలు, బలామూలము, కొడిశపాలగింజలు, కొడిశపాలపట్ట, వట్టివేరు, నేలవేము, తిప్పతీగ, శుంఠి, మారేడుగుజ్జు వీని కషాయము వమనము, కాస, శ్వాస, శూల వీనితోకూడియుండు జ్వరాతిసారములను పోగొట్టును.

మూ. అరల్వతివిషా ముస్తా శుణ్ఠీ బిల్వం సదాడిమమ్
సర్వజ్వరహరఃక్వాథః సర్వాతీసార నాశనః. ౧౭౬

తా:—దుండిగపువేరు, అతివస, తుంగగడ్డలు, శుంఠి, మారేడుగుజ్జు, దానిమ్మకాయబెరడు వీనికషాయము సర్వజ్వరములను సర్వాతిసారములను వారించును.

సర్వాతీసారేషు ఉష్ణోదకపానమ్.

మూ. యథాశృతం భవేద్వారి తథాఽతీసార నాశనమ్
అతిసారం నిహన్త్యేవ శతభాగశృతంజలమ్. ౧౭౭

తా:—అతిసారవ్యాధియందొసంగునీటిని ఎంతయెక్కువగ ఇంకునటుల కాచిన నంతహితకరము. శతాంశావశిష్టమైన జలమే అతిసారమును పోగొట్టును.

దాడిమావలేహః

మూ. దాడిమస్యఫలప్రస్థం చతుష్ప్రస్థజలే పచేత్
చతుర్భాగకషాయేఽస్మి న్శర్కరాప్రస్థమేవచ. ౧౭౮

నాగరం పీప్పలీమూలం కణా ధాన్యక దీప్యకమ్
జాతీఫలం జాతిపత్రం మరిచం జీరకం తుగా. ౧౭౯

విజయా నిమ్బపత్రఞ్చ సమఙ్గా కూటశాల్మలీ
అరల్వతివిషా పాఠా లవఙ్గఞ్చ పృథక్పలమ్. ౧౮౦

ఘృతస్య మధునఃప్రస్థం సర్వలేహం విపాచయేత్
దాడిమ్బలేహకంనామ జ్వరాతీసార నాశనమ్. ౧౮౧

ఆమరక్త ఞ్చాఽఽమశూలం మాన్ద్య శోష క్షయాపహమ్
ధాతులీనం ధాతుగత మశ్విభ్యాం నిర్మితంపురా. ౧౮౨

తా:—ఒకప్రస్థము దానిమ్మపండ్ల చెక్కలను నాలుగు ప్రస్థములనీటియందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియకట్టి అందుచక్కెర ఒకప్రస్థమువైచి పాకమగునపుడు శుంఠి, మోడి, పిప్పళ్ళు, ధనియాలు, వాము, జాజికాయలు, జాపత్రి, మిరియాలు, జిలకర, వెదురుప్పు, గంజాయాకు, వేపఇగుళ్ళు, మంజిష్ఠ, నల్లబూరుగచెట్టుబంక, దుండిగపువేరు, అతివస, విషబొద్ది, లవంగాలు వీనిచూర్ణములను ప్రత్యేక మొక్కొక్క పలముచొప్పునను, నేయిఒకప్రస్థమునువైచి లేహ్యపక్వముగ జేసి చల్లారినపిదప ఒకప్రస్థము తేనెను కలుపవలయును, దీనినిదాడిమావలేహమందురు. ఇయ్యది జ్వరాతిసారము, ఆమాతిసారము, రక్తాతిసారము, ఆమశూల, అగ్నిమాంద్యము, శోఫ, క్షయ, పురాణజ్వరము, ధాతుగతజ్వరము, వీనినిపోగొట్టును- ఈయోగము అశ్వినీదేవతలచే నిర్మింపబడినది.

కుటజాద్యవలేహః

మూ. వత్సకస్యామృతాయాశ్చ ద్వేపలే ప్రస్థమమ్భసః
శ్రపయిత్వా రసేతస్మి న్పాదశేషావతారితే. ౧౮౩

అష్టౌపలానిశక్రస్యయవాశ్చూర్ణీకృతాశ్చతే
పక్త్వా పాకం విదిత్వాతు యథావహ్నిచ ఖాదయేత్. ౧౮౪

జయే త్సర్వాతిసారాంశ్చ సర్వాంశ్చ గ్రహణీగదాన్
నాశయేద్దీపయేచ్చాగ్నిం కృష్ణాత్రేయస్యశాసనాత్. ౧౮౫

తా:—కొడిశపాలపట్ట, తిప్పతీగ వీనిని ప్రత్యేకము రెండుపలముల చొప్పున గ్రహించి ఒక ప్రస్థము నీటిలోవైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియకట్టి అందు యెనిమిది పలముల కొడిశపాలగింజల చూర్ణమునువైచి లేహ్యపాకముగ చేసి అగ్నిబలానుసారముగ సేవించవలయును. ఇయ్యది సర్వాతిసారములు, గ్రహణీరోగములు వీనిని నశింపజేసి అగ్నిదీప్తిని కలిగించును ఇయ్యది కృష్ణాత్రేయమహర్షిచే చెప్పబడిన కుటజాద్యవలేహయోగము.

అన్యోకుటజాద్యవలేహః

మూ. శతంకుటజమూలస్య క్షుణ్ణంతోయార్మణే పచేత్
క్వాథేపాదావశేషేఽస్మిన్ లేహం పూతం పునఃపచేత్. ౧౮౬

సౌవర్చల యవక్షార బిడసైన్ధవ పిప్పలీ
ధాతకీన్ద్రయవాజాజీ చూర్ణందత్వా పలద్వయమ్. ౧౮౭

లిహ్యాద్బదరమాత్రన్తు తచ్ఛీతం మధుసంయుతమ్
పక్వాపక్వమతీసారం నానావర్ణం సవేదనమ్.
దుర్వారం గ్రహణీరోగం జయేచ్చైత త్ప్రవాహికామ్. ౧౮౮

తా:—నూరుపలముల కొడిశపాలపట్టను ఒక ద్రోణము జలమునందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియకట్టి మరలదానిని కొంచము గట్టిపడువరకు కాచి అందు సౌవర్చలవణము, యవక్షారము, బిడాలవణము, సైంధవలవణము, పిప్పళ్ళు, ధాతకీపుష్పము, కొడిశపాలగింజలు, జిలకర వీనిచూర్ణమును ప్రత్యేకము రెండేసి పలములు వైచి లేహ్యపాకముగజేసి చల్లారిన పిమ్మట తగుమాత్రము తేనెనుకలిపి అర్ధకర్ష ప్రమాణము లేహ్యమును సేవించవలయును. ఇయ్యది ఆమాతిసారము, పక్వాతిసారము, నానావర్ణములు కలిగి శూలతోకూడియుండు అతిసారము, దుస్తరమైన గ్రహణి, ప్రవాహిక అను వీనిని హరించును-

కుటజాదిరసక్రియా.

మూ. కుటజస్యపలంగ్రాహ్య మష్టభాగజలే శృతమ్
తథైవ విపచేద్భూయో దాడిమోదకసంయుతమ్ ౧౮౯

కుటజక్వాథతుల్యోఽత్ర దాడిమస్య రసో మతః
యావచ్ఛరసికాభాసం శృతం తముపకల్పయేత్. ౧౯౦

తస్యార్ధకర్షం తక్రేణ పిబేద్రక్తాతిసారవాన్
అవశ్యం మరణీయోఽపి నమృత్యోర్యాతిగోచరమ్. ౧౯౧

తా:—ఒకపలము కొడిశపాలపట్టను యెనిమిదిపలముల నీటిలోవైచి యెనిమిదవపాలు మిగులునటుల కషాయము కాచియుంచుకొని ఇటులనే దానిమ్మకాయ చెక్కలనుకూడ కషాయముకాచి ఈరెండుకషాయములను సమభాగములుగకలిపి గట్టిపడువరకు మరలకాచి రసక్రియవలె సిద్ధముజేసి రక్తాతిసార రోగికి అర్ధకర్షప్రమాణము ఔషధమును మజ్జిగఅనుపానముతో సేవింపజేయవలయును, ఈ యౌషధము వలన మరణావస్థయందుండు రోగియైననుజీవించును.

కుటజాష్టకలేహ్యమ్.

మూ. పక్త్వార్ద్రాం కుటజాత్తులాం జలఘటేఽష్టాంశం పునఃపాకైః
పాఠా శాల్మలి ధాతకీ ఘన విషా లజ్జాలు బిల్వైస్సహ

తల్లిహ్యాత్కుటజాష్టకం త్వజ గవాం క్షీరేణ మణ్డానుపోఽ
తీసారం గ్రహణీ మసృగ్దర మసృక్పిత్తాసృగర్శోజయేత్. ౧౯౨

తా:—నూరుపలములు పచ్చికొడిశపాలపట్టను ద్రోణప్రమాణము జలమునందువైచి యెనిమిదవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి మరల చిక్కపడువరకు కాచుచు అందువిషబొద్ది, బూరుగబంక, ధాతకీపుష్పము, తుంగగడ్డలు, వస, అతివస, అత్తిపత్తిఆకు, మారేడుగుజ్జు వీనిచూర్ణములనుప్రత్యేకము ఒక్కొక్కపలముచొప్పునవైచి లేహ్యపాకముగజేసి ఆవుపాలతోగాని మేకపాలతోగాని అగ్నిబలానుసారముగ సేవించి పేలాలుమొదలగువానిచే సిద్ధముచేయబడిన మండమును ఆహారముగనుపయోగించవలయును. ఈలేహ్యము అతిసారము, గ్రహణి, రక్తప్రదరము, రక్తపిత్తము, రక్తార్శస్సు వీనినిహరించును.

కపిత్థాష్టకచూర్ణమ్

మూ. యవానీపిప్పలీమూల చాతుర్జాతకనాగరైః
మరీచాగ్ని జలాజాజీ ధాన్య సౌవర్చలై స్సమైః. ౧౯౩

వృక్షామ్లధాతకీ కృష్ణా బిల్వ దాడిమ దీప్యకైః
త్రిగుణైః షడ్గుణసితైః కపిత్థాష్టగుణీకృతైః. ౧౯౪

చూర్ణోఽతిసార గ్రహణీ క్షయ గుల్మ గలామయాన్
కాస శ్వాసారుచిం హిక్కాం కపిత్థాష్టమిదం జయేత్. ౧౯౫

తా:—వాము, మోడి, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, శుంఠి, మిరియాలు, చిత్రమూలము, కురువేరు, జిలకర, ధనియాలు, సౌవర్చలవణము ఇవి ప్రత్యేకమొక్కొక్క పలము, చింతపండు, ధాతకీకుసుమము, పిప్పళ్ళు, మారేడుగుజ్జు, దానిమ్మకాయబెరడు, కురాసానివాము

ఇవిమూడేసి పలములు, చక్కెర ఆరుపలములు, వెలగపండ్లగుజ్జు యెనిమిదిపలములు, వీనినన్నిటిని బాగుగ చూర్ణించి కలియునటులచేసి సేవించినయెడల అతిసారము, గ్రహణి క్షయ, గుల్మము, కంఠరోగము, కాస, శ్వాస, అరుచి, ఎక్కిళ్ళు ఈరోగములునశించును. దీనినికపిత్థాష్టక చూర్ణమందురు.

దాడిమాష్టకచూర్ణమ్.

మూ. కర్షోన్మితా తుగాక్షీరీ చాతుర్జాతం తు కార్షికమ్
యవానీ ధాన్యకాజాజీ గ్రన్థివ్యోషం పలాంశకమ్. ౧౯౬

పలానిదాడిమస్యాష్టౌ సితాయాశ్చైకతః కృతమ్
గుణైః కపిత్థాష్టకవచ్చూర్ణోఽయం దాడిమాష్టకః. ౧౯౭

తా:—వెదురుప్పు ఒకకర్షము, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి, నాగకేసరములు ఈనాలుగును చేరి ఒక్కకర్షము, వాము, ధనియాలు, జలకర, మోడి, త్రికటుకములు ఇవి ప్రత్యేకమొక్కొక్కపలము, దానిమ్మకాయబెరడు యెనిముదిపలములు, చక్కెర యెనిమిదిపలములు ఇటుల వీనినిచూర్ణించి సేవించినయెడల కపిత్థాష్టక చూర్ణమువలెనే గుణమునొసంగును. దీనిని దాడిమాష్టక చూర్ణమనియెదరు.

దాడిమపుటపాకః

మూ. పుటపాకేన విపచే త్సుపక్వం దాడిమీఫలమ్
తద్రసో మధుసంయుక్త స్సర్వాతీసారనాశనః. ౧౯౮

తా:— బాగుగపండిన దానిమ్మపండును పుటపాకవిధానముచే పక్వముచేసి చల్లారినపిమ్మట అంద లిరసమును పిండుకొని కొంచెము తేనెనుకలిపి సేవించినయెడల సర్వాతిసారములునశించును.

దాడిమపుటపాకోన్యః ప్రకారః

మూ. జాతీఫలం సర్పఫేనం టఙ్కం గన్ధక జీరకే
ఏతాని సమభాగాని బాలదాడిమబీజకైః. ౧౯౯

పేషయేత్తేన కల్కేన పూరయేద్దాడిమీఫలమ్
అఙ్గారే తచ్చగోధూమచూర్ణేనాఽఽలేపయేద్దృఢమ్
అతీసారే స్తమ్భనం స్యా త్పరం దీపన పాచనమ్. ౨౦౦

తా:—జాజికాయ, నల్లమందు, పొంగించిన వెలిగారము, గంధకము, జిలకర. దానిమ్మపిందెలోని గింజలు వీనిని సమభాగములుగ గ్రహించి నూరిన కల్కమును దానిమ్మపండులోపలపెట్టి

గోధుమపిండినిపైనపూసి పుటపాకవిధిచే పక్వముచేసి చల్లారినపిదప పైపిండిని తొలగించి పై ప్రకారమే సేవించినయెడల అతిసారమును హరించి దీపన పాచనములను కలిగించును. ఈపుటపాకమును రసము తీసి కొందరును, అల్లే కాయతోకూడ నూరి మాత్రలుచేసి కొందరును ఉపయోగింపమన్నారు.

భల్లాతాదిచూర్ణమ్

మూ. భల్లాతానాం ద్విఖణ్డానాం ద్వేపలే భర్జితే క్షిపేత్
శుణ్ఠ్యాఃపలన్తు చేతక్యాః పలార్ధం సుమనాఫలమ్. ౨౦౧

కర్షమ్మేథీ వేల్ల జీర సర్షపా న్కోలమాత్రతః
తతోయవాన్యర్ధపలం పిప్పలీరామఠోషణమ్. ౨౦౨

బిడ సైన్ధవ జీరఞ్చ కిర్మాణీ సంజ్ఞకం తథా
కర్షప్రమాణంవిజ్ఞేయం వైద్యవిద్యావిశారదైః. ౨౦౩

సర్వమేకత్రసంచూర్ణ్య యథాసాత్మ్యన్తు భక్షయేత్
దధ్నాసహ తథాఖాదే త్సర్వాతీసారనాశనమ్. ౨౦౪

తా:—శుద్ధిజేసిన జీడిగింజలను వేయించి రెండుపలుకులుగ కత్తిరించినవి రెండుపలములు, శుంఠి ఒక పలము, కరకవలుపు అరపలము, జాజికాయ ఒక కర్షము, మెంతులు, వాయువిడంగములు, జిలకర, ఆవాలు ఇవి ప్రత్యేకము అర్ధకర్షము, వాము అరపలము, పిప్పళ్ళు, పొంగించిన ఇంగువ, మిరియాలు, బిడాలవణము, సైంధవలవణము, నల్లజిలకర, కురాసానివాము ఇవి ప్రత్యేకమొకకర్షము, వీనినన్నిటిని చూర్ణించి ప్రకృత్యనుగుణముగ పెరుగుతో కలిపిసేవించిన యెడల సర్వాతిసారములు నశించును.

శఙ్ఖోదరోరసః

మూ. కమ్బుభస్మచతుష్కర్షం కర్షైక మహిఫేనకమ్
జాతీఫలం టఙ్కణఞ్చ పృథక్కర్షం వినిక్షిపేత్. ౨౦౫

అతిసూక్ష్మం విమర్ద్యాథ నవనీతేనగుఞ్జకమ్
రసశ్శఙ్ఖోదరోనామ సర్వాతీసారనాశనః. ౨౦౬

తా:—శంఖభస్మము నాలుగుకర్షములు, నల్లమందు, జాజికాయలు, పొంగించినవెలిగారము ఇవిప్రత్యేక మొకకర్షము వీనినన్నిటిని అతిసూక్ష్మముగ చూర్ణించి గురిగింజప్రమాణము, ఔషధమును వెన్నతో సేవించవలయును. దీనినిశంఖోదర రసమందురు. ఇయ్యది సర్వాతీసారములను హరించును.

లఘులాయి (నాయికా) చూర్ణమ్.

మూ. సూతం గన్ధం త్రికటుకం దీప్యకం జీరకద్వయమ్
సౌవర్చలం సైన్ధవఞ్చ రామఠం బిడమేవచ. ౨౦౭

శక్రాహ్వయస్యచూర్ణన్తు చూర్ణతుల్యం ప్రదాపయేత్
సంగ్రహం శూలమానాహం హన్యాన్నానాతిసారజిత్. ౨౦౮

తా:—శుద్ధరసము. శుద్ధగంధకము, త్రికటుకములు, వాము, నల్లజిలకర, జిలకర, సౌవర్చలవణము, సైంధవలవణము, పొంగించినఇంగువ, బిడాలవణము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి ఈచూర్ణమునకు సమముగ కొడిశపాలగింజల చూర్ణముకలిపి బలాను గుణముగ యుక్తానుపానముతో సేవించినయెడల సంగ్రహణి, శూల, పొట్టఉబ్బరము, అతిసారములు వీనినిపోగొట్టును.

మృతసఞ్జీవనోరసః

యూ. రసగన్ధౌ విషం సూతాత్పాదభాగం సమఞ్చతత్
గగనంభావయేదేభీ రసైస్సర్వం విచూర్ణయేత్. ౨౦౯

సర్పాక్షీ ధాతకీ స్వర్ణ విషా విశ్వ జయామ్బుదమ్
యవానీ బిల్వ ధాన్యాక జీర పాఠా కణా శివాః. ౨౧౦

కుటజత్వక్కపిత్థఞ్చ దాడిమం సకలిఙ్గకమ్
ఇత్యేషాం గోలకంకృత్వా వాలుకాయన్త్రగం పచేత్. ౨౧౧

మృతసఞ్జీవనోనామ రసస్స్యాదస్యవల్లకః
షట్ప్రకారమతీసారం హన్తి వై చానుశీలితః. ౨౧౨

విశ్వాబ్ద ధాతకీ దారు యవాన్యమ్బ కణా వచాః
కుటజో ధాన్యకం బిల్వం పాఠేన్ద్రయవ శాల్మలీ
విశ్వాభయా సమం చైషాం చూర్ణేన మధునాసహ. ౨౧౩

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, అభ్రకభస్మము ఇవి ఒక్కొక్కభాగము, శుద్ధిచేసిననాభి రసమునకు పాతికభాగము ఇటులగ్రహించి వీనినిచూర్ణించి సర్పాక్షిఆకురసము, ధాతకీపుష్పకషాయము, ఉమ్మెత్తాకురసము, అతివస, శుంఠి, గంజాయిఆకు, తుంగగడ్డలు, వాము, మారేడుగుజ్జు, ధనియాలు, జీలకర, విషబొద్ది, పిప్పళ్ళు, కరకవలుపు, కొడిశపాలపట్ట, వెలగగుజ్జు, దానిమ్మకాయ చెక్కలు,

కొడిశపాలగింజలు వీనికషాయముచేతను ప్రత్యేకముగభావనలుచేసి ముద్దచేసియెండించి వాలుకాయంత్రమున మృదువుగ పక్వముజేసి వల్లప్రమాణముఔషధమును శుంఠి రెండుభాగములుగను, తుంగగడ్డలు, ధాతకీపుష్పము, దేవదారు, వాము, కురువేరు, పిప్పళ్లు, వస, కొడిశపాలపట్ట, ధనియాలు, మారేడుగుజ్జు, విషబొద్ది, కొడిశపాలగింజలు, బూరుగబంక, కరకవలుపు ఇవి ఒక్కొక్కభాగముగను గ్రహించి చూర్ణముచేసి ఈచూర్ణము తేనె వీనిఅనుపానముతో సేవించినయెడల షడ్విధాతిసారములు నశించును. దీనిని మృతసంజీవనరసమందురు.

చన్ద్రప్రభావటీ

మూ. మృతం సూతం మృతం స్వర్ణం మృతఞ్చాభ్రం సమంసమమ్
తుల్యఞ్చఖాదిరంసారం తథామోచరసం క్షిపేత్. ౨౧౪

ద్రవైశ్శాల్మలిమూలోత్థై ర్మర్దయేత్ప్రహరద్వయమ్
చణమాత్రాం వటీంకృత్వా ఖాదేజ్జీరకసంయుతామ్
త్రిదోషోత్థమతీసారం సజ్వరం నాశయేద్ధ్రువమ్. ౨౧౫

తా:—రసభస్మము, స్వర్ణభస్మము, అభ్రకభస్మము, కాచు, బూరుగబంక వీనిని సమభాగములుగ గ్రహించి బూరుగవేళ్ళ స్వరసముతోగాని కషాయముతోగాని రెండు యామములు మర్దించి శనగగింజలంత మాత్రలనుజేసి జలకరపాడితో కలిపి సేవించవలయును. ఇయ్యది సన్నిపాతాతీసారమును, జ్వరాతీసారమును నిస్సంశయముగ హరించును.

అతీసారేపథ్యాని.

మూ. లఙ్ఘనం వమనం నిద్రా పురాణాశ్శాలిషష్టికాః
విలేపీ లాజమణ్డశ్చ మసూరీతువరీరసాః. ౨౧౬

శశైణ లావ హరిణ కపిఞ్జలభవారసాః
సర్వేక్షుద్రఝషాః శృఙ్గీ డిణ్డిశో మధునాలికా. ౨౧౭

తైలం ఛాగఘృతం క్షీరం దధి తక్రం గవామపి
దధిజంవా పయోజంవా నవనీతం గవాజయోః. ౨౧౮

నవం రమ్భాపుష్పఫలం క్షౌద్రం జమ్బూఫలానిచ
భవ్యం మహార్ద్రికం విశ్వం శాలుకఞ్చవికఙ్కతమ్. ౨౧౯

కపిత్థం వకులం బిల్వం తిన్దుకం దాడిమద్వయమ్
1 శాలూకం కంటకాఢ్యాచ చాఙ్గేరీ విజయాఽరుణా. ౨౨౦

జాతీఫలమఫేనఞ్చ జీరకం గిరిమల్లికా
కుస్తుమ్బురుర్మహానిమ్బః కషాయస్సకలోరసః. ౨౨౧

అన్నపానానిసర్వాణి దీపనాని లఘూనిచ
నాభేర్ద్వ్యఙ్గులతోఽధస్తాచ్ఛస్త్రేణార్ధేన్దువద్దహేత్
తథావంశాస్థిమూలేఽపి పథ్యవర్గోఽతిసారిణామ్. ౨౨౨

తా:—లంఘనము, వమనము, నిదురబోవుట, ప్రాతవియగు శాలిధాన్యము, షష్టికదాన్యము, విలేపి, పేలాలగంజి, చిరుశనగలకట్టు, కందికట్టు, కుందేలు, జింక, లావకపిట్ట, లేడి, కౌజు, వీని మాంసరసములు, చిన్నవియగు చేపలు, దుప్పి, డిండిశము (రోమశఫలము) మధునాళికయను మత్స్యములు, తైలము, మేక, ఆవు ఈ జంతువులయొక్క నెయ్యి, పాలు, పెరుగు, మజ్జిగ, పెరుగునుండి తీసిన వెన్న, పాలలోతీసినవెన్న, లేత అగటికాయ, అరటిపువ్వు, తేనె, నేరేడుపండ్లు, అత్తికాయలు అల్లము, శుంఠి, తెల్లతామర గడ్డలు, కానరేగుపండు, వెలగ, పొగడ, మారేడు, తుమికిపండు పుల్లదానిమ్మ, తియ్యదానిమ్మ, ఎఱ్ఱతామరగడ్డ, బూరుగ, పులిచింతాకు, గంజాయిఆకు, మంజిష్ఠ, జాజికాయ, నల్లమందు, జిలకర, కొడిశపాల, ధనియాలు, తురకవేప, వగరుగలపదార్థములన్నియు, అగ్నిదీప్తిని కలిగించునవియు, లఘువుగనుండునవియునగు ఆహారపదార్థములు, నాభికి రెండంగుళముల క్రిందను వెన్నెముకకు మొదటను అర్ధచంద్రాకారముగ రక్షలను వేయుట అనునవియన్నియు అతిసారరోగమునందు హితకరములు.

అతీసారేఽపథ్యాని

మూ. స్వేదోఽఞ్జనం రుధిరమోక్షణ మమ్బుపానమ్
స్నానం వ్యవాయమపి జాగర ధూమ నస్యమ్
అభ్యఞ్జనం సకలవేగవిధారణఞ్చ
రూక్షాణ్యసాత్మ్య 2 మశితఞ్చ విరుద్ధమన్నమ్. ౨౨౩

గోధూమ మాష యవ వాస్తుక కాకమాచీ
నిష్పావకఞ్చ మధుశిగ్రు రసాల పూగమ్
కూష్మాణ్డ తుమ్బి బదరం గురుచాన్నపానమ్
తామ్బూల మిక్షు గుడ మద్య ముపోదకీచ. ౨౨౪

---

1 "తాలంవటఫలంచాపి"॥ పా

2 శయనఞ్చ ॥పా॥

మూ. ద్రాక్షామ్లవేతసఫలం లశునఞ్చ ధాత్రీ
దుష్టామ్బుమస్తు గుహవారిచ నారికేలమ్
సస్నేహనం మృగమదోఽఖిలపత్రశాకమ్
క్షీరం సరాణి సకలాని పునర్నవాచ. ౨౨౫.

ఉర్వారుకం లవణమమ్లమపి ప్రకోపమ్
వర్జ్యోఽతిసారగదపీడిత మానవేషు. ౨౨౬

స్నానావగాహమభ్యఙ్గ గురుస్నిగ్ధాన్నభోజనమ్
వ్యాయామమగ్నిసన్తాప మతీసారీ వివర్జయేత్. ౨౨౭:

తా:—స్వేదనము, అంజనము, రక్తమోక్షణము, ఎక్కువనీటినిత్రాగుట, స్నానము, సంభోగము, రాత్రిజాగరణము, ధూమపానము, నస్యకర్మము, అభ్యంగము, మలమూత్రాది వేగధారణము, రూక్షపదార్థసేవనము. ప్రకృతికి అలవాటులేనివి పరస్పరవిరుద్ధములునగు పదార్థములను భుజించుట, గోధుమలు, మినుములు, యవలు, చక్రవర్తికూర, కాచికూర, అనుములు, ఎఱ్ఱమునగ, మామిడిపండు, వక్కలు, గుమ్మడికాయ, సొరకాయ, రేగుపండ్లు, గురుత్వమునుచేయు అన్నపానములు, తాంబూలము, చెఱకు, బెల్లము, మద్యము, బచ్చలికూర, ద్రాక్షపండ్లు, పుల్లప్రబ్బలిపండ్లు, తెల్లగడ్డలు, ఉశిరికపండ్లు చెడ్డనీరు, పెరుగుపైతేట, ఎండయు గాలియు తగులక గుహలలోనుండు నీరు, కొబ్బరికాయ, స్నేహకర్మ, కస్తూరి, ఆకుకూరలన్నియును, పాలు, సరగుణముగల (కొంచెము రేచనముచేయు) ద్రవ్యములు, గలిజేరుఆకు, దోసకాయలు, ఉప్పు, పులుసు, కోపము, నీటిలోమునుగుట, స్నిగ్ధపదార్థములను భుజించుట, వ్యాయామము, నిప్పుసెగనుండుట వీనిని అతిసారరోగి వర్జించవలయును.

గ్రహణీనిదానమ్.

మూ. అతీసారే నివృత్తేఽపి మన్దాగ్నే రహితాశినః
భూయస్సన్దూషితోవహ్ని ర్గ్రహణీ మభిదూషయేత్. ౧.

తా;—అతిసారవ్యాధి నివర్తించినను అగ్నిమాంద్యము గలరోగి అహితాహారములను భుజించినయెడల జఠరాగ్ని చెడి గ్రహిణిని దూషింపజేయును. దీనినే గ్రహణీవ్యాధియందురు.

మూ. గ్రహణ్యాబలమగ్నిర్హి సచాపిగ్రహణీబలః
తస్మాత్సందూషితేవహ్నౌ గ్రహణీసమ్ప్రదుష్యతి. ౨.

తా:—గ్రహణియు, జఠరాగ్నియు అన్యోన్యాశ్రయములై యుండును. కాబట్టి జఠరాగ్ని దూషితముకాగానే గ్రహణియు దూషింపబడుచున్నది.

మూ. నాభేరుపర్యగ్నిబలేనోప స్తబ్ధోపబృంహితా
షష్ఠీకలాపిత్తధరా యాపూర్వం సముదాహృతా. ౩
పక్వామాశయమధ్యస్థా గ్రహణీ సా ప్రకీర్తితా
అపక్వం ధారయత్యన్నం పక్వం సృజతి పార్శ్వతః. ౪

తా:—నాభికి ఊర్ధ్వభాగమున జఠరాగ్నిసహాయముచే పోషింపబడి బలముగలదియగుచు పక్వామాశయముల మధ్యమందు పిత్తధరయను ఆరవకలయే గ్రహణియనబడుచున్నది. ఇయ్యది అపక్వమైన అన్నమును ఆమాశయమునుండి పక్వాశయములోనికి రానీయక నిలుపుచు పక్వమైనఅన్నరసమును పక్వాశయములోనికి వదలిపెట్టుచుండును.

మూ. ఏకైకశ స్సర్వశశ్చ దోషైరత్యర్థముచ్ఛ్రితైః
సాదుష్టా బహుశోభుక్త మామమేవ విముఞ్చతి. ౫
పక్వంవా సరుజం పూతి ముహుర్బద్ధం ముహుర్ద్రవమ్
గ్రహణీరోగమాహు స్త మాయుర్వేదవిదోజనాః. ౬

తా:—వాతాదిదోషములు ఒక్కొక్కటిగాని అన్నియుగాని మిక్కిలి ప్రకోపమునొంది గ్రహణినిచెరచును. అట్లుదుష్టమైన గ్రహణి భుజించినయాహారము అపక్వముగనైనను పక్వముగనైనను బాధతోడను దుర్గంధయుక్తముగను ఒకప్పుడు గట్టిగను ఒకప్పుడు ద్రవరూపముగను గుదమార్గమునుండి మాటిమాటికి బైలువెడలించుచుండును. దీనిని గ్రహణీరోగమని ఆయుర్వేదవిదులు వచించెదరు.

గ్రహణీపూర్వరూపమ్.

మూ. పూర్వరూపంతు తస్యేదం తృష్ణాఽఽలస్యం బలక్షయః
విదాహోఽన్నస్యపాకస్య చిరాత్కాయస్యగౌరవమ్. ౭

తా:—దప్పి, ఆలస్యము, బలహాని, విదాహము, భుజించినఆహారము చాలకాలమునకు జీర్ణమగుట, శరీరము బరువుగనుండుట అనునీలక్షణములు గ్రహణీవ్యాధి జనించుటకుముందుకలుగును.

వాతికగ్రహణీలక్షణమ్.

మూ. కటుతిక్తకషాయాతిరూక్షసందుష్టభోజనైః
ప్రమితానశనాత్యధ్వ వేగనిగ్రహమైథునైః. ౮
మారుతః కుపితోవహ్నిం సంఛాద్య కురుతేగదాన్
తస్యాన్నం పచ్యతేదుఃఖం శుక్తపాకః ఖరాఙ్గతా. ౯

కణ్ఠాస్యశోషః క్షుత్తృష్ణా తిమిరం కర్ణయోస్స్వనః
పార్శ్వోరువంక్షణగ్రీవా రుగభీక్ష్ణం విషూచికా. ౧౦

హృత్పీడా కార్శ్య దౌర్బల్యం వైరస్యం పరికర్తికా
గృద్ధి స్సర్వరసానాఞ్చ మనస స్సదనంతథా ౧౧

జీర్ణే జీర్యతిచాఽఽధ్మానం భుక్తే స్వాస్థ్య ముపైతిచ
సవాతగుల్మహృద్రోగ ప్లీహాశఙ్కీచ మానవః. ౧౨

చిరాద్దుఃఖం ద్రవం శుష్కం తన్వామం శబ్దఫేనవత్
పునఃపునః సృజేద్వర్చః కాసశ్వాసార్దితోఽనిలాత్. ౧౩

తా:—కటు, తిక్త, కషాయరసములుగల పదార్థములు, అతిరూక్ష పదార్థములు, చెడిపోయినపదార్థములు వీనినిభుజించుట, అత్యల్పముగతినుట, ఉపవాసములుచేయుట, అధికముగ త్రోవనడచుట, మలమూత్రాదివేగములను నిరోధించుట, అతిమైథునము ఈకారణములవలన వాతముప్రకోపించి జఠరాగ్నినిమందముగజేసి వాతగ్రహణిని కలిగించుచున్నది. ఇట్టివ్యాధిగలమనుజునికి భుజించినయన్నము అతికష్టముగ జీర్ణమగుట, పులిత్రేనుపులు వచ్చుట, శరీరము గరుకుగనగుట, కంఠము, నోరు ఇవిఎండుట, ఆకలి, దప్పి, చీకటులుక్రమ్మినటుల కనపడుట, చెవులయందుధ్వనిగలుగుట, ప్రక్కలు, తొడలు, గజ్జలు, మెడ వీనియందు మిక్కిలినొప్పికలుగుట, విషూచి (అపక్వమైన అన్నరసము ఊర్ధ్వాధోమార్గములనుండివెడలుట) రొమ్మునొప్పి, శరీరముకృశించుట, బలహాని, అరుచి, పరికర్తిక (గుదమునందు కత్తిరించునటులబాధ), సర్వరసములయందభిలాష, మనస్సు నొచ్చినటులుండుట, అన్నము జీర్ణమగునపుడును జీర్ణించిన పిమ్మటను కడుపుబ్బరించుట, భోజనముచేసినపుడు స్వాస్థ్యముకలుగుట, వాతగుల్మము, హృద్రోగము, ప్లీహము, ఈరోగములు కలిగినటుల సందేహముకలుగుట, ద్రవముగనైనను, శుష్కముగనైనను, కొంచెముకొంచెముగనైనను, ఆమయుక్తముగనైనను, శబ్దముతోకూడియైనను నురుగుతోగూడియైనను మలము మాటిమాటికి వెడలుచుండుట, కాస శ్వాసలు ఈలక్షణములు కలుగును.

పైత్తికగ్రహణీలక్షణమ్.

కట్వజీర్ణవిదాహ్యామ్ల క్షారాద్యైః పిత్తముల్బణమ్
ఆప్లావయద్ధన్త్యనలం జలంతప్తమివానలమ్. ౧౪

సోఽజీర్ణం నీలపీతాభం పీతాభం సార్యతే ద్రవమ్
పూత్యమ్లోద్గారహృత్కణ్ఠ దాహారుచితృడర్దితః. ౧౫

తా:—కటురసముగల పదార్థములు, అజీర్ణములైన పదార్థములు, విదాహిద్రవ్యములు, పుల్లని పదార్థములు, క్షారపదార్థములు మొదలగువానిని భుజించుటవలన పిత్తము వృద్ధిపొంది వేడియగు జలము

అగ్నిని చల్లార్చువిధమున జఠరాగ్నిని చల్లార్చి పిత్తజగ్రహణిని కలిగించును. అట్టి పిత్తగ్రహణియందు అపక్వమైనదియు, నలుపు పసుపు కలిసిన రంగులుగలదియు, కేవలము పసుపురంగుగలదియు, ద్రవరూపమైనదియునగు మలము మాటిమాటికి వెడలుచుండును. మఱియు దుర్గంధముగ పుల్లత్రేనుపులు వెడలుట హృదయము, కంఠము వీనియందు మంటగలుగుట, అరుచి, దప్పి ఈ లక్షణములుకూడ కలుగును.

కఫగ్రహణీలక్షణమ్

మూ. గుర్వతిస్నిగ్ధశీతాది భోజనా దతిభోజనాత్
భుక్తమాత్రస్యచస్వప్నా ద్ధన్త్యగ్నిం కుపితః కఫః. ౧౬

తస్యాన్నం పచ్యతేదుఃఖం హృల్లాస చ్ఛర్ద్యరోచకాః
ఆస్యోపలేపమాధుర్య కాసష్ఠీవన పీనసాః. ౧౭

హృదయం మన్యతేస్త్యాన ముదరం స్తిమితం గురు
దుష్టో మధురఉద్గార స్సదనం స్త్రీష్వహర్షణమ్. ౧౮

భిన్నామశ్లేష్మ సంసృష్ట గురువర్చఃప్రవర్తనమ్.
అకృశస్యాపి దౌర్బల్య మాలస్యఞ్చ కఫాత్మకే. ౧౯

తా:—గురుపదార్థములు, స్నేహపదార్థములు, శీతవీర్యములును, శీతస్పర్శములునను పదార్థములు వీనిని భుజించుట, అతిభోజనము, భుజించినవెంటనే నిదురించుట, అను నీకారణములవలన కఫము ప్రకోపించి జఠరాగ్నిని నశింపజేసి కఫగ్రహణిని కలిగించును. ఈ వ్యాధిగల మనుజునకు ఆహారము అతికష్టముగ జీర్ణమగుట, నోట నీరు వెడలుట, వాంతి, అరుచి, నోరు జిగటగను, తీపుగనుఉండుట, దగ్గు, కఫమును ఉమియుచుండుట, పీనస, హృదయము నిండినటుల తోచుట, పొట్టగట్టిగ బరువుగనుండుట, దుష్టమైన తియ్యని త్రేపులువచ్చుట, శరీరము నొచ్చినటులుండుట స్త్రీ సంభోగమునం దిచ్ఛలేకుండుట, ఆమము కఫము వీనితోకూడి భారముగ గట్టిగ మలము భిన్నమైవెడలుట, శరీరము కృశించకపోయినను బలముతగ్గుట, పనులయందుత్సాహము లేకుండుట ఈ లక్షణములు కలుగును.

సన్నిపాతగ్రహణీలక్షణమ్.

మూ. పృథగ్వాతాదినిర్దిష్ట హేతులిఙ్గసమాగమే
త్రిదోషగ్రహణీజ్ఞేయా తస్యావక్ష్యామి లక్షణమ్. ౨౦

తా:—వాతాదిదోషజన్యగ్రహణీవ్యాధులకు ప్రత్యేకముగ చెప్పబడిన నిదానలక్షణములు కలిసియుండినయెడల నయ్యది త్రిదోషగ్రహణియని యెఱుంగునది.

సంగ్రహ ఆమ గ్రహణీలక్షణమ్.

మూ. అన్త్రకూజన మాలస్యం దౌర్బల్యం సదనం భవేత్
ద్రవం ఘనం సితం స్నిగ్ధం సకటీవేదనం శకృత్. ౨౧

ఆమం బహు సపైచ్ఛిల్యం సశబ్దం మన్దవేదనమ్
పక్షాన్మాసాద్దశాహాద్వా నిత్యంవాఽపి ప్రముఞ్చతి. ౨౨

దివాప్రకోపమాయాతి రాత్రౌశాన్తిం వ్రజేచ్చ సా
దుర్విజ్ఞేయా దుర్నివారా చిరకాలానుబన్ధినీ
సాభవే దామవాతేన సఙ్గ్రహ గ్రహణీమతా. ౨౩

తా:—ప్రేగులఅరచుట, ఆలస్యము, బలహీనము, అగ్నిమాంద్యము ఈలక్షణములు కలిగి ద్రవముగను, గట్టిగను, తెల్లగను, జిడ్డుగనుఉండుమలము నడుమునొప్పితోకూడివెడలుట, మఱియుఅపక్వముగను, జిగటగను, శబ్దముతోకూడినదిగను,స్వల్పమైన వేదనతోకూడినదిగను ఉండుమలము పదునైదుదినములకొకసారియైనను, నెలకొకసారియైనను, పదిదినములకొకసారియైనను లేక ప్రతిదినముననైనను బయలువెడలుట, పగలుప్రకోపించి రాత్రులందు శాంతినొందుట, ఇట్టిలక్షణములుగల గ్రహణిని సంగ్రహగ్రహణియనివచించెదరు. ఈవ్యాధి ఆమవాతములచే జనించుటవలన కొందరు ఆమగ్రహణియనియు అందురు. ఈ రోగము తెలిసికొనుటకు కష్టముగను చికిత్సించుటకు దుస్సాధ్యముగను, చిరకాలము బాధించునదిగను ఉండును.

ఘటీయన్త్రగ్రహణీలక్షణమ్.

మూ. స్వపతః పార్శ్వయోర్యస్య గలజ్జలఘటధ్వనిః
తం వదన్తి ఘటీయన్త్ర మసాధ్యంగ్రహణీగదమ్. ౨౪

తా:—నిదురించునపుడు ప్రక్కలయందు కదలుచుండు కుండలో నీటివలె ధ్వనించుచుండు గ్రహణీవ్యాధిని ఘటీయంత్ర గ్రహణియనియెదరు, ఇయ్యది అసాధ్యమని యెఱుంగునది.

మూ. అత్యాహారస్య సంక్షోభా ద్విదగ్ధాహార మూర్ఛితాత్
స్థానాత్ప్రముచ్యతే శ్లేష్మా ఆమ మిత్యభిధీయతే
అతిసారాతిదిష్టాని గ్రహణ్యామపి లక్షయేత్. ౨౫

తా:—అత్యాహారమువలన గలుగు సంక్షోభము, విదగ్ధాహారము, వీనివలన కఫము స్వస్థానమునుండి క్రిందికిజారును. దీనినే ఆమమందురు. గ్రహణీరోగమునందు ఆమపక్వలక్షణములును సాధ్యాసాధ్యలక్షణములును అతిసారవ్యాధియందు వలెనే యెఱుంగవలయును.

అసాధ్యలక్షణమ్

మూ. సంసృష్టావ్యాధయోయస్య ప్రతిలోమానులోమగాః
ఆపన్నగ్రహణీరోగః సోఽర్ధమాసం నజీవతి. ౨౬

తా:—అనులోమములైన అతిసారాది వ్యాధులును, ప్రతిలోమములైన వమనాది వ్యాధులును ఏకకాలముననే జనించినయెడల పదునైదు దినములలో మరణించును.

మూ. బాలకేగ్రహణీసాధ్యా యూనికృచ్ఛ్రాసమీరితా
వృద్ధేత్వసాధ్యావిజ్ఞేయా మతంధన్వన్తరేరిదమ్. ౨౭

తా:—బాలురకు జనించిన గ్రహణీవ్యాధి సుసాధ్యమనియు, యువకులకు జనించినయెడల కష్టసాధ్యమనియు, వృద్ధులకు జనించిన గ్రహణి అసాధ్యమనియు యెరుంగవలయును. ఇయ్యది ధన్వంతరి మతము.

గ్రహణీచికిత్సితం వ్యాఖ్యాస్యామః-వాతగ్రహణీ

మూ. గ్రహణీమాశ్రితం దోషమజీర్ణవదుపాచరేత్
అతిసారోక్తవిధినా తస్యామఞ్చ విపాచయేత్ః ౨౮

పేయాదిపఞ్చలవణం పఞ్చకోలాదిభిర్యుతమ్
దీపనానిచ తక్రఞ్చ గ్రహణ్యాం సమ్ప్రయోజయేత్. ౨౯

తా:—గ్రహణిదోషము హరించుటకు అజీర్ణహరమైన చికిత్సలజేయవలయును. ఆమదోషము ఉండినయెడల ఆమాతిసారమునందు చెప్పబడిన పాచనౌషధముల నొసంగవలయును. పంచలవణములు పంచకోలములు వీనిచే సిద్ధముచేయబడిన పేయ మున్నగువానిని, అగ్నిదీప్తికరములైన అన్నపానములను, చిలికిన మజ్జిగను ఆహారముగ నీయవలయును.

మూ. జ్ఞాత్వాతు పరిపక్వఞ్చ వాతజం గ్రహణీగదమ్
దీపనైర్భేషజైఃపక్వైస్సర్పిర్భిస్సముపాచరేత్. ౩౦

తా:—పక్వమైన వాత గ్రహణియందు అగ్నిదీప్తికరములైన ద్రవ్యములచే సిద్ధముచేయబడిన ఘృతములను యిప్పించవలయును.

మూ. ధాన్య బిల్వ బలా శుణ్ఠీ శాలిపర్ణీ శృతంజలమ్
స్యాద్వాతగ్రహణీదోషే సానాహే సపరిగ్రహే. ౩౧

తా:—ధనియాలు, మారేడుగుజ్జు, బలామూలము, శుంఠి, శాలిపర్ణి వీని కషాయమును ఆనాహము మొదలగు ఉపద్రవములతో కూడియుండు వాత గ్రహణియందొసంగవలయును.

పఞ్చమూలాద్యంఘృతమ్

మూ. పఞ్చమూల్యభయావ్యోష పిప్పలీమూలసైన్ధవైః
రాస్నా క్షారద్వయాజాజీవిడఙ్గశఠిభిర్ఘృతమ్. ౩౨
పక్వేనమాతులుఙ్గస్య స్వరసేనాఽఽర్ద్రకస్యచ
శుష్కమూలక కోలామ్బ చుక్రికా దాడిమస్యచ. ౩౩
తక్రమస్తు సురా మణ్డ సౌవీరక తుషోదకైః
కాఞ్జికేనచ తత్పక్త్వా పీత మగ్నికరం పరమ్
శూల గుల్మోదరానాహ కార్శ్యానిలగదాపహమ్. ౩౪

తా:—లఘుపంచమూలములు, కరకపలుపు, త్రికటుకములు, మోడి, సైంధవలవణము, రాస్న, సర్జక్షారము, యవక్షారము, జిలకర, వాయువిడంగములు, కచోరములు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముజేసి కల్కమునకు నాలుగింతలు ఆవు నేతినిచేర్చి మాదీఫలరసము, అల్లపురసము, ముల్లంగి, రేగు, కురువేరు, వీనికషాయములు, పులిచింతాకురసము, దానిమ్మపండ్లరసము, మజ్జిగ, మస్తు, కల్లుపైతేట, కలి, తుషోదకము, కాంజికము, వీనిని ప్రత్యేకముగ నేతికి సమానముగ జేర్చి ఘృతపక్వముగ కాచి సేవించినయెడల శూల, గుల్మము, ఉదరము, కడుపుబ్బరము, కృశత్వము వాతవ్యాధి ఇవి నశించి అగ్నిదీప్తి కలుగును.

శుణ్ఠీఘృతమ్

మూ. ఘృతం నాగరకల్కేన సిద్ధం వాతానులోమనమ్
గ్రహణీ పాణ్డురోగఘ్నం ప్లీహ కాస జ్వరాపహమ్. ౩౫

తా:—శుంఠిని కల్కముచేసి కల్కమునకు నాల్గింతలు ఆవు నేతిని, నేతికి నాలుగింతలు నీటినిజేర్చి ఘృతపక్వముగ కాచవలయును. ఈ ఘృతము గ్రహణి, పాండురోగము, ప్లీహరోగము, కాస జ్వరను వీనిని హరించి వాతమునకు అనులోమగతిని గలిగించును.

పిత్తగ్రహణీ చికిత్సా-రసాఞ్జనాదిచూర్ణమ్

మూ. రసాఞ్జనం ప్రతివిషా వత్సకస్య ఫలత్వచౌ
నాగరం ధాతకీచైవం సక్షౌద్రం తణ్డులామ్బునా
పిత్తగ్రహణీ దోషఘ్నం రక్తపిత్తాతిసారనుత్. ౩౬

తా:—రసాంజనము, అతివస, కొడిశపాలగింజలు, కొడిశపాలపట్ట, శుంఠి, ధాతకీపుష్పము వీని చూర్ణమును తేనె తండులోదకము వీనియనుపానముతో సేవించినయెడల పిత్తగ్రహణి, అర్శస్సు, రక్తపిత్తము, అతిసారము ఇవినశించును.

శ్రీఫలకల్కః

మూ. శ్రీఫల శలాటు కల్కో నాగర చూర్ణేన మిశ్రిత స్సగుడః
గ్రహణీగదమత్యుగ్రం తక్రభుజాశీలితో జయతి. ౩౭

తా:—మారేడుపిండెల కల్కమునందు శుంఠిపొడిని బెల్లమును కలిపి మజ్జిగ అనుపానముతో సేవించినయెడల తీవ్రమైన గ్రహణీవ్యాధి నశించును.

నాగరాద్యంచూర్ణమ్.

మూ. నాగరాతివిషా ముస్తం ధాతకీ సరసాఞ్జనమ్
వత్సకత్వక్ఫలం బిల్వం పాఠా తిక్తకరోహిణీ. ౩౮

పిబేత్సమాంశం తచ్చూర్ణం సక్షౌద్రం తణ్డులామ్బునా
పిత్తజే గ్రహణీదోషే రక్తంయశ్చోపవేశ్యతే. ౩౯

అర్శాంసి హృద్గుదేశూలం జయేచ్చైవ ప్రవాహికామ్
నాగరాద్యమిదంచూర్ణం కృష్ణాత్రేయేణ పూజితమ్. ౪౦

తా:— శుంఠి, అతివస, తుంగగడ్డలు, ధాతకీపుష్పము, రసాంజనము, కొడిశపాలపట్ట, కొడిశపాలగింజలు, మారేడుగుజ్జు, విషబొద్ది, కటుకరోహిణి వీనిని సమాంశములుగ గ్రహించి చూర్ణించి తేనె తండులోదకము వీనియనుపానముతో సేవించినయెడల పిత్తగ్రహణి, రక్తగ్రహణి, అర్శస్సు, హృదయమునందును గుదమునందునుకలుగునొప్పి, ప్రవాహిక అను నీవ్యాధులునశించును. ఇయ్యది కృష్ణాత్రేయునిచే నిర్ణయింపబడిన నాగరాదిదూర్ణము.

భూనిమ్బాదిచూర్ణమ్.

మూ. భూనిమ్బ కటుకా వ్యోష ముస్తా నిన్ద్రయవాన్సమాన్
ద్వౌచిత్రకాద్వత్సకత్వ గ్భాగాన్షోడశ చూర్ణయేత్. ౪౧

గుడశీతామ్బునాపీతం గ్రహణీ పిత్తదోషనుత్
కామలా జ్వరపాణ్డుఘ్నం మేహా తీవ్రాతిసారనుత్. ౪౨

తా:— నేలవేము, కటుకరోహిణి, త్రికటుకములు, తుంగముస్తలు, కొడిశపాలగింజలు ఇవి ప్రత్యేక మొక్కొకభాగము, చిత్రమూలము రెండుభాగములు, కొడిశపాలపట్ట పదునారుభాగములు వీనిని మృదుచూర్ణముచేసి చల్లనినీటిలో బెల్లమునుకలిపిచేసిన పానకముతో సేవించినయెడల పిత్తగ్రహణి, కామల, జ్వరము, పాండురోగము, ప్రమేహము, తీవ్రమైన అతిసారము ఇవినశించును.

శ్లేష్మగ్రహణీచికిత్సా—

శత్యాదిచూర్ణః.

మూ. శఠీ వ్యోషాభయం క్షారా గ్రన్థికం బీజపూరకమ్
లవణామ్లామ్బునాపేయం శ్లైష్మికే గ్రహణీగదే. ౪౩

తా:—కచోరాలు, త్రికటుకములు, కరకవలువు, యవక్షారము, సర్జక్షారము, మోడి. వీనిని చూర్ణముజేసి మాజీఫలరసముతో భావనజేసియుంచుకొని సైంధవలవణమునుకలిపిన పుల్లగంజి అనుపానముతో సేవించినయెడల శ్లేష్మగ్రహణి నశించును.

రాస్నాది చూర్ణః

మూ. రాస్నా పథ్యా శటీ వ్యోషం ద్వ్యాక్షారా లవణానిచ
గ్రన్థికం మాతులుఙ్గస్యరస మేకత్ర చూర్ణయేత్
పిబేదుష్ణేనతోయేన శ్లైష్మికే గ్రహణీగదే. ౪౪

తా:—రాస్న, కరకవలుపు, కచోరాలు, త్రికటుకములు, సర్జక్షారము, యవక్షారము, పంచలవణములు, మోడి, వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి మాతులుఙ్గరసముచేభావనచేసి ఉష్ణోదకాను పానముతో సేవించినయెడల శ్లేష్మగ్రహణి నశించును.

సర్వగ్రహణీచికిత్సా-శుంఠ్యాది క్వాథః

మూ. శుణ్ఠీం సముస్తాతివిషాం గుడూచీం పిబేజ్జలేనక్వథితాం సమాంశాన్
మన్దానలత్వే సతతామవాతే సామానుబన్ధే గ్రహణీగదేచ. ౪౫

తా:—శుంఠి, తుంగగడ్డలు, అతివస, తిప్పతీగ వీని కషాయము అగ్నిమాంద్యము ఆమవాతము, ఆమ దోషముతో గూడిన గ్రహణి వీనిని పోగొట్టును.

చిత్రకాదిగుటికా

మూ. చిత్రకం పిప్పలీమూలం ద్వా క్షారా లవణానిచ
వ్యోషం హిఙ్గ్వజమోదాచ చవ్యమేకత్ర చూర్ణయేత్. ౪౬

గుటికామాతులుఙ్గస్య దాడిమస్యరసేన వా
కృతా విపాచయత్యామం దీపయత్యాశు చానలమ్: ౪౭

తా;—చిత్రమూలము, మోడి, సర్జక్షారము, యవక్షారము, పంచలవణములు, త్రికటుకము, పొంగించిన ఇంగువ; వాము, చవ్యము వీనిని సమభాగములుగ చూర్ణించి మాదీఫలరసముచేగాని పుల్లదానిమ్మ రసముచేగాని నూరి గుటికలుచేసి సేవించినయెడల ఆమ దోషమును హరించి అగ్నిదీప్తిని కలిగించును.

చవ్యాదిచూర్ణమ్

మూ. చూర్ణం చవ్యకచిత్రశ్రీ విశ్వభేషజనిర్మితమ్
తక్రేణ సహితం హన్తి గ్రహణీం దుఃఖకారిణీమ్. ౪౮

తా:—చవ్యము, చిత్రమూలము, మారేడుగుజ్జు, శుంఠి, వీని చూర్ణమును మజ్జిగ అనుపానముతో సేవించినయెడల కష్టసాధ్యమైన గ్రహణీ వ్యాధి నశించును.

భల్లాతకక్షారః

మూ. భల్లాతకం త్రికటుకం త్రిఫలా లవణత్రయమ్
అన్తర్ధూమం ద్విపలికం గోపురీషాగ్నినా దహేత్. ౪౯

సక్షార స్సర్పిషాపీతో భోజ్యేవాఽప్యవచూర్ణితః
హృద్రోగ పాణ్డుగ్రహణీ గుల్మోదావర్త శూలనుత్. ౫౦

తా:—శుద్ధిచేసిన జీడిగింజలు' త్రికటుకములు, త్రిఫలములు, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము వీనిని ప్రత్యేకము రెండేసిపలములు గ్రహించి శరావసంపుటము నందుంచి సంధిబంధనముచేసి వాలుమెరువు (ఎండిన ఆవుపేడపొడి) నందుపుటము వేయవలయును. చల్లారినపిమ్మట అందలి క్షారమునుగ్రహించి నేతిఅనుపానముతోగాని ఆహారమునందుకలిపిగాని సేవించినయెడల హృద్రోగము, పాండురోగము, గ్రహణీవ్యాధి, గుల్మము, ఉదావర్తము, శూల ఈవ్యాధులు నశించును. ఇదియే అంతర్ధూమక్షారవిధానము.

గ్రహణ్యాం తక్రసేవనమ్.

మూ. సప్తాహంవా దశాహంవా మాసం మాసార్ధమేవవా
బలకాలవిభాగజ్ఞో భిషక్తక్రం ప్రయోజయేత్. ౫౧

మూ. గ్రహణీదోషిణాం తక్రందీపనం గ్రాహిలాఘవాత్
పథ్యం మధురపాకిత్వాన్నచ పిత్తప్రదూషణమ్. ౫౨

కషాయోష్ణ వికాసిత్వా ద్రూక్షత్వాచ్చ కఫే హితమ్
వాతే స్వాద్వమ్ల సాన్ద్రిత్వాత్సద్యస్క-మవిదాహితత్. ౫౩

అరుచౌమాతులుఙ్గస్య కేసరం సాజ్యసైన్ధవమ్
దద్యా ద్భోజనకాలేతు ప్రాతస్తక్రఇచ్ఛ రోగిణామ్. ౫౪

తా:—గ్రహణీవ్యాధియందు యేడుదినములుగాని, పది దినములుగాని, మాసముగాని, పక్షము గాని, బలకాలముల నెరింగిన వైద్యుడు తక్ర ప్రయోగమును చేయించవలయును.

తక్రము లఘుగుణముగలదగుటవలనను, దీపనకారిగను గ్రాహిగను ఉండుట వలనను, గ్రహణీరోగులకు పథ్యకరముగ నుండును. మధురవిపాకము గలదగుటవలన పిత్తమును దూషింపజేయదు గనుక పిత్తరోగులకును హితకరముగనుండును. కషాయరసము, ఉష్ణవీర్యము, వికాసిత్వము, రూక్షగుణము కలిగియుండుటవలన శ్లేష్మరోగులకును హితకరముగనుండును. మధురామ్లరసములు గలిగి సాంద్రగుణము గలదగుటవలన వాతరోగులకును హితకరముగనుండును. అప్పుడు చిలికిన మజ్జిగ విదాహమునుకూడ కలిగించదు. తక్రమునందు మాదీఫలరసము, నెయ్యి, సైంధవలవణము వీనిని తగినటుల కలిపి ప్రాతఃకాలమునను భోజనమునందును సేవించినయెడల అరుచి నశించును.

మూ. దహనాజమోద సైన్ధవ నాగర మరిచం పిబేదమ్లతక్రేణ
సప్తాహా దగ్నిబలం గ్రహణ్యతీసార శూలఘ్నం. ౫౫

తా:—చిత్రమూలము, వాము, సైంధవలవణము, శుంఠి, మిరియాలు వీని చూర్ణమును పుల్లని మజ్జిగతో యేడుదినములు సేవించినయెడల గ్రహణ్యతీసారములు శూల ఇవి నశించును. అగ్నిదీప్తి కలుగును.

తక్రహరీతకీ

మూ, త్రికంసే తక్రస్య ద్వికుడవపటోష్షష్టి రభయాః
పచేద్వ్యస్థస్యసార్ధం ఘృతతిలజ విశ్వాగ్నికుడవైః
సమావాప్యాజాజీ మరిచ చపలాదీప్యకపలై
ర్లిహన్నస్నం వహ్నిం ప్రథయతి వికారాంశ్చజయతి. ౫౬

తా:—మూడుద్రోణముల తక్రమునందు యెనిమిదిపలముల సైంధవలవణమునుపోసి అరువది కరక్కాయలను వైచి తక్రము ఇగురువరకు ఉడికించి చల్లారినపిమ్మట కరక్కాయలలోని విత్తనములను

తీసివైచి అందు నెయ్యి, నూనె, శుంఠీచూర్ణము చిత్రమూలచూర్ణము, వీనిని ప్రత్యేకము నాలుగు పలములు వైచి మరల పక్వముచేసి పిమ్మట జిలకర, మిరియాలు, పిప్పళ్ళు, వాము వీనిచూర్ణములను ప్రత్యేక మొక్కొక పలముచొప్పున కలిపిబలానుసారముగ సేవించినయెడలజఠరాగ్నికి బలమునుగలిగించి అగ్నివైషమ్యముచే జనించిన వ్యాధులనన్నిటిని హరించును.

కల్యాణకావలేహః

మూ. పాఠా ధాన్య యవాస్యజాజిహపుషా చవ్యాగ్నిసిన్ధూద్భవైః
సశ్రేయస్యజమోద కీటరిపుభిః కృష్ణాజటా సంయుతైః
సవ్యోషై స్సఫలత్రికై స్సత్రుటిభి స్త్వక్పత్రకై రౌషధై
రిత్యక్షప్రమితై స్సతైలకుడవై స్సార్ధంత్రివృన్ముష్టిభిః. ౫౬

ఏతైరామలకీరసస్యతులయా సార్ధం తులార్ధంగుడా
త్పక్తవ్యం భిషజావలేహవదయం ప్రాగ్భోజనాద్భక్షితః
యే కేచి ద్గ్రహణీగదా స్సగుదజాః కాసా స్సశోషామయాః
సశ్వాసా శ్శ్వయథుస్వరోదరరుజః కల్యాణకస్తాన్జయేత్. ౫౭

తా:—నూరుపలముల ఉసిరికపండ్లరసమునందు ఏబదిపలముల పాతబెల్లమును వైచి పాకము బట్టి పక్వసమయమున నాలుగుపలముల నువ్వులనూనెను, విషబొద్ది, ధనియాలు, వాము, జిలకర, బోడతరము, చవ్యము, చిత్రమూలము, సైంధవలవణము, గజపిప్పళ్ళు, కురాసానివాము, వాయువిడంగాలు, మోడి, త్రికటుకములు, త్రిఫలములు, ఏలకులు, లవంగపట్ట, ఆకుపత్రి ఇవి ప్రత్యేక మొక్కొక కర్షము, తెగడవలుపు, ఒకపలము గ్రహించి చూర్ణించి వైచి లేహ్యపక్వముగ సిద్ధముచేసి భోజనమునకు ముందు సేవించినయెడల గ్రహణీవ్యాధులు, అర్శోరోగములు, కాస, క్షయ, శ్వాస, వాపు, స్వరభంగము, ఉదరరోగములు ఇవి నశించును.

భూనిమ్బాదిః

మూ. భూసిమ్బ కౌటజ కటుత్రిక ముస్తతిక్తాః
కర్షాంశకా స్సశిఖిమూల పిచుద్వయాశ్చ
త్వక్కౌటజా సలచతుష్కమితా గుడామ్భః
పీతం నృణా విహసారే ద్గ్రహణీవికారాన్. ౫౮

తా:—నేలవేము, కొడిశపాలగింజలు, త్రికటుకములు, తుంగముస్తలు, కటుకరోహిణి ఇవి ప్రత్యేక మొక్కొక కర్షము, చిత్రమూలము రెండుకర్షములు, కొడిశపాలపట్ట నాలుగుపలములు గ్రహించి చూర్ణించి బెల్లపుపానకముతో సేవించినయెడల సమస్తగ్రహణీరోగములు నశించును.

బిల్వాదిసిద్ధంపయః

మూ. బిల్వాబ్ద శక్ర యవ వాలక మోచసిద్ధ
మాజం పయః పిబతి యో దివసత్రయంచ
సోఽతిప్రవృద్ధ చిరకృద్గ్రహణీవికారం
మాంసం సశోణిత మసాధ్యమపి క్షిణోతి. ౬౦

తా:—మారేడుగుజ్జు, తుంగగడ్డలు, కొడిశపాలగింజలు, కురువేరు, బూరుగబంక వీని కల్కముచే పక్వముచేయబడిన మేకపాలను మూడుదినములు పానముచేసినయెడల అతి ప్రవృద్ధమైనట్టియు, చిరకాలాను బంధియు, మాంసరక్తములతో కూడినదియునగు గ్రహణివ్యాధి నశించును.

వ్యోషాదిచూర్ణమ్

మూ. వ్యోషం దీప్యాజమోదాకృమిరిపుదహనం రామఠఞ్చాశ్వగన్ధమ్
సిన్ధూత్థం జీరకేద్వే రుచకపలయుతం ధాన్యకం తుల్యభాగమ్
భృఙ్గీచూర్ణం లవఙ్గం ఘృతమధుసహితం శాణమాత్రఞ్చ దద్యా
ద్దీప్తిం పుష్టిఞ్చ కాన్తిం బలమపి కురుతే నాశయే త్సంగ్రహణ్యాః. ౬౧

తా:—త్రికటుకములు, వాము, కురాసానివాము, వాయువిడంగములు, చిత్రమూలము, పొంగించిన ఇంగువ, పెన్నేరుగడ్డలు, సైంధవలవణము, జీలకర, నల్లజిలకర, సౌవర్చలవణము, ధనియాలు, అతివస, లవంగాలు, వీనిని సమభాగములుగ గ్రహించి సూక్ష్మచూర్ణముచేసి శాణప్రమాణము ఔషధమును తేనె, నెయ్యి వీని అనుపానముతో సేవించినయెడల గ్రహణీరోగము పోగొట్టి అగ్నిదీప్తి, పుష్టి, కాంతి, బలము వీనినొసంగును.

వృద్ధగఙ్గాధరచూర్ణమ్

మూ. ముస్తా వాలక లోధ్ర వత్సక వృకీ విశ్వైరలుశ్రీమదా
లజ్జామోచరసామ్ర కౌటజ విషా చూర్ణస్తు గఙ్గాధరః
పీత స్తణ్డులవారి మాక్షికయుతః కర్షోన్మితోవాహికా
ముగ్రాఞ్చ గ్రహణీం నిహన్తి సహసాసర్వాతిసారామయాన్. ౬౨

తా:—తుంగగడ్డలు, కురువేరు, లొద్దుగపట్ట, కొడిశపాలపట్ట, విషబొద్ది, శుంఠి, దుండిగపువేరు, మారేడుగుజ్జు, అత్తపత్తియాకు, బూరుగబంక, మామిడిజీడి, కొడిశపాలగింజలు, అతివస వీని చూర్ణమును ఒకకర్షముగ్రహించి తేనెతోకలిపి తండులోదకానుపానముతో సేవించినయెడల ప్రవాహిక, తీవ్రమైనగ్రహణి, అతిసారములు ఇవినశించును.

తాలీసాద్యంచూర్ణమ్.

మూ. తాలీసోగ్రతుగా షడూషణ నిశా బిల్వాజమోదా శటీ
చాతుర్జాత లవఙ్గ ధాతకి విషా జాతీఫలం దీప్యకమ్
పాఠా మోచ రసాల పఞ్చలవణాజాజీద్వయం వేల్లకమ్
వృక్షామ్లామ్లవరా పలాశ తరుజం మాంస్యమ్బుదం వాలకమ్. ౬౩

ఐన్ద్రీ బ్రహ్మసువర్చలా దృఢపదా కుష్ఠం సమం తైస్సమమ్
బల్యాసర్వసహా జయాఽఖిలసమా మత్స్యణ్డికా వా సితా
చూర్ణోఽయం గ్రహణీక్షయాదికసనశ్వాసారుచిప్లీహహృ
ద్దుర్నామాతిసృతిజ్వరార్తి పవనస్థౌల్యప్రమేహప్రణుత్. ౬౪

తీవ్రాపస్మృతి పాణ్డుగుల్మ జఠరశ్లేష్మోత్థ పిత్తోద్భవో
న్మాదఘ్నం సవిధాయకో విజయతే సర్వామయధ్వంసకః
బాలానాఞ్చ విశేషతోహితకర స్సంస్పష్టవాణీప్రదః
పుష్ట్యాయుర్బలకాన్తిధీస్స్మృతి మహామేధావిలాసప్రదః. ౬౫

తా:—తాళిసపత్రి, వస, వెదురుప్పు, పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, మిరియాలు, పసుపు, మారేడుగుజ్జు, వాము, కచోరాలు, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, లవంగాలు, ధాతకీపుష్పము, అతివస, జాజికాయలు, కురాసానివాము, విషబొద్ది, బూరుగబంక, మామిడిజీడి, పంచలవణములు, జిలకర, నల్లజిలకర, వాయువిడంగాలు, చింతపండు, పుల్లప్రబ్బలి, కరకపలుపు, తాడివలుపు, ఉసిరికవరుగు, మోదుగగింజలు, జటామాంసి, తుంగగడ్డలు, కురువేరు, వెట్టివుచ్చవేరు, వల్లారిఆకు, నేలఉసిరిక, చెంగల్వకోష్టు, వీనిని సమభాగములుగను వీనికన్నిటికిసమముగ బలామూలమును, వీనికన్నిటికి సమముగ శుద్ధిచేసిన గంజాయిఆకును ఈమొత్తమునకంతటికి సమానముగ చక్కెరనుగాని,కలకండనుగాని గ్రహించి సూక్ష్మచూర్ణములను చేసి అన్నిటిని కలుపవలయును ఈచూర్ణము గ్రహణి, క్షయ, కాస, శ్వాస, అరుచి, ప్లీహరోగము, మూలవ్యాధి, అతిసారము, జ్వరము, వాతరోగము, స్థౌల్యము, ప్రమేహము,తీవ్రమైన అపస్మారము, పాండురోగము, గుల్మము, ఉదరవ్యాధి,శ్లేష్మము వలనను పిత్తమువలననుజనించిన ఉన్మాదము మొదలగు సమస్తరోగములు వీనినిహరించును. మఱియునియ్యది బాలురకుమిక్కిలి హితకరముగను, వాక్పాటవమును కలిగించునదిగను, పుష్టి, ఆయువు, బలము, కాంతి, బుద్ధి, జ్ఞాపకశక్తి, ధారణాశక్తి ఆనందము వీనినికలిగించునదిగను ఉండును.

జాతీఫలాద్యంచూర్ణమ్

మూ. జాతీఫల లవఙ్గైలాపత్ర త్వఙ్నాగకేసరైః

కర్పూర చన్దనతిలై స్త్వక్క్షీరీ తగరామలైః. ౬౬

తాలీసపిప్పలీపథ్యా స్థూలజీరక చిత్రకైః
శుణ్ఠీ విడఙ్గ మరిచై స్సమభాగై ర్విచూర్ణితైః ౬౭

యావన్త్యేతాని సర్వాణి దద్యాద్భఙ్గాఞ్చ తావతీమ్
సర్వచూర్ణసమాదేయా శర్కరా సుభిషగ్వరైః. ౬౮

కర్షమాత్రం తతఃఖాదే న్మధునా ప్లావితం సుధీః
అస్యప్రభావాద్గ్రహణీ కాసశ్వాసారుచిక్షయాః
వాతశ్లేష్మప్రతిశ్యాయాః ప్రశమం యాన్తి వేగతః, ౬౯

తా:—జాజికాయలు, లవంగాలు, యాలకులు, ఆకుపత్రి, లవంగపట్ట, నాగకేసరాలు, కర్పూరము, రక్తచందనము, నువ్వులు, వెదురుప్పు, గంధితగరము, ఉసిరికవరుగు, తాళిసపత్రి, పిప్పళ్ళు, కరకవలుపు, పెద్దజిలకర, చిత్రమూలము, శుంఠి, వాయువిడంగములు, మిరియాలు వీనిని సమభాగములుగను, వీని కన్నిటికి సమముగ శుద్ధిచేసిన గంజాయిఆకును, అన్నిటికి సమముగ చక్కెరను గ్రహించి సూక్ష్మచూర్ణములుచేసి అన్నిటి నొకటిగ కలిపి కర్షపరిమాణము ఔషధమును తేనెతో కలిపి సేవించినయెడల గ్రహణి, కాస, శ్వాస, అరుచి, క్షయ, వాతశ్లేష్మవ్యాధులు ప్రతిశ్యాయము, ఇవి వెంటనే నశించును. ఈ యౌషధమును కర్షప్రమాణము నొసంగవలయునని మూలమునందు చెప్పబడి యున్నను కాలానుగుణముగ 5 గ్రెయినులు మొదలు 10 గ్రెయినులవరకు నొసంగుట యుక్తము.

బిల్వాద్యంఘృతమ్

మూ, బిల్వాగ్నిచవ్యార్ద్రక శృఙ్గబేర క్వాథేనకల్కేనచ సిద్ధమాజ్యమ్
సచ్ఛాగదుగ్ధంగ్రహణీగదోత్థే శోఫాగ్నిసాదారుచినుద్వరంతత్. ౭౦

తా:—మారేడుగుజ్జు, చిత్రమూలము, చవ్యము, అల్లము, శుంఠి, వీనిని కషాయము పెట్టి కషాయమునకు నాలుగవవంతు ఆవు నేతినిచేర్చి నేతికి నాలుగవవంతు పైవస్తువులనే కల్కముచేసి కలిపి నేతికి నాలుగింతలు మేకపాలుపోసి ఘృతపక్వముగ కాచి వడియగట్టి బలానుసారముగ సేవించవలయును. ఈ ఘృతము గ్రహణీరోగమునకు ఉపద్రవములైనశోఫ, అగ్నిమాంద్యము అరుచి వీనిని పోగొట్టును.

మూ. కృచ్ఛ్రేణ కఠినత్వేన యః పురీషం విముఞ్చతి
సఘృతం లవణం తస్య పాయయే త్క్లేశశాన్తయే
బిడం యవానీం విష్టమ్భే పిబేదుష్ణేనవారిణా. ౭౧

తా:—గ్రహణీరోగమునందు మలము అతికష్టముగను గట్టిగను వెడలుచుండినయెడల ఘృతమును సైంధవలవణముతో కలిపి పానముచేయించవలయును. ఇట్లుచేయుటవలన కష్టములేక సులభముగ మలము వెడలును. మలము బంధించియుండినయెడల బిడాలవణము, వాము వీనిచూర్ణమును వేడినీటితో కలిపి త్రాగించవలయును.

ద్రాక్షాసవః

మూ. మృద్వీకాయాః పలశతం చతుర్ద్రోణేఽమ్భసః పచేత్
ద్రోణశేషేతు శీతేచ పూతే తస్మిన్ప్రదాపయేత్. ౨౦

ద్విశతే క్షౌద్రఖణ్డాభ్యాం ధాతక్యాః ప్రస్థమేవచ
కక్కోలకలవఙ్గేచ జాతీసస్యం తథైవచ. ౨౧

పలాంశికానిమరిచం త్వగేలాపత్ర కేసరం
పిప్పలీ చిత్రకం చవ్యం పిప్పలీమూలరేణుకమ్. 23

ఘృతభాణ్డస్థితమిదం చందనాగురుధూపితమ్
కర్పూరవాసితో హ్యేష గ్రహణీ దీపనః పరమ్. ౨౪

అర్శసాంనాశనశ్శ్రేష్ఠ ఉదావర్తాస్రగుల్మనుత్
జఠరకృమికుష్ఠాని వ్రణాంశ్చ వివిధాం స్తథా ౨౫

అక్షిరోగ శిరోరోగ గలరోగ వినాశనః
జ్వరమామం మహావ్యాధిం పాణ్డురోగం సకామలమ్.
నామ్నా ద్రాక్షాసవో హ్యేష బృంహణో బలవర్ణకృత్. ౨౬

తా:—నూరుపలముల పెద్దద్రాక్షను నాలుగుద్రోణముల నీటిలోవైచి నాల్గవపాలు మిగులునటుల కషాయముకాచి చల్లారినపిమ్మట వడియబోసి అందుతేనె నూరుపలములు, కలకండపొడి నూరుపలములు, ధాతకీపుష్పములు పదహారుపలములు, తక్కోలాలు, లవంగాలు, జాజికాయలు, మిరియాలు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, పిప్పళ్ళు, చిత్రమూలము, చవ్యము, మోడి, రేణుకలు ఇవి ప్రత్యేకమొక్కొకపలముకలిపి, నేతితోమాగినకుండను చందనము, అగరు మొదలగు సుగంధద్రవ్యములచే ధూపమువైచి ఆభాండమునందుపై ఆసవద్రవమునుబోసి పచ్చకర్పూరముపైనచల్లి సీలుజేసి ఒక మాసము అట్లేయుంచి పిమ్మట ఆసవమును గ్రహించవలయును. ఇయ్యది గ్రహణి, అర్శస్సు, ఉదావర్తము, రక్తగుల్మము, ఉదరరోగము, కృమిరోగము, కుష్ఠము, వివిధవ్రణములు, నేత్రరోగములు, శిరోరోగములు, కంఠరోగములు, ఆమజ్వరము, క్షయాదిమహావ్యాధులు, పాండు, కామలా వీనినిహరించి బలము, పుష్టి, వర్ణము, అగ్నిదీపనము వీనిని కలిగించును.

రసాగి-చతుర్మూర్తి రసః

మూ. సూతకం గన్ధకం లోహం విషం చిత్రకపత్రకమ్
వరాళం రేణుకాముస్తా ఏలాగ్రన్ధిక కేశరమ్. ౭౭

ఫలత్రయం త్రికటుకం శుల్బభస్మ తథైవచ
ఏతాని సమభాగాని సూక్ష్మచూర్ణాని కారయేత్. ౭౮

గ్రహణ్యాం పాణ్డురోగేచ దాతవ్యం మధునాసహ
అతిసారే క్షయే కాసే ప్రమేహే విషమజ్వరే
నానానుపానైర్దాతవ్య శ్చతుర్మూర్తి రసోత్తమః. ౭౯

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, లోహభస్మము, శుద్ధిచేసిననాభి, చిత్రమూలము, ఆకుపత్రి లవంగాలు, రేణుకలు, తుంగముస్తలు, ఏలకులు, మోడి, నాగకేసరములు, త్రిఫలములు, త్రికటుకములు, తామ్రభస్మము వీనిని సమభాగములుగ గ్రహించి సూక్ష్మచూర్ణముచేసి ఒక గురిగింజ యెత్తు ఔషధమును గ్రహణి పాండురోగము వీనియందు తేనెతో నొసంగవలయును, మఱియు దీనిని తత్తదనుపాన విశేషములచే నొసంగిన అతిసారము, క్షయ, కాస, ప్రమేహము, విషమజ్వరము ఇవి నశించును.

సువర్ణరసపర్పటీ.

మూ. శుద్ధసూతం పలమితం తుర్యాంశస్వర్ణసంయుతమ్
మర్దయేన్నిమ్బునీరేణ యావదేకత్వ మాప్నుయాత్. ౮౦

ప్రక్షాళ్యోష్ణామ్బునా పశ్చా త్పలమాత్రేతు గన్ధకే
ద్రుతే లోహమయేపాత్రే బాదరానలయోగతః. ౮౧

ప్రక్షిప్య చాలయేల్లోహ్యాం మన్దం లోహశలాకయా
తతః పాకం విదిత్వాతు రమ్భాపత్రే శనైః క్షిపేత్. ౮౨

గోమయస్థే తదుపరి రమ్భాపత్రేణ యన్త్రయేత్
శీతం తచ్చూర్ణితం గుఞ్జా క్రమవృద్ధం నిషేవయేత్. ౮౩

మాషమాత్రం భవేద్యావ త్తతోమాత్రాం నవర్ధయేత్
సక్షౌద్రేణోషణేనైవ లేహయే ద్భిషగుత్తమః. ౮౪

గ్రహణీం హన్తి శోషఞ్చ సువర్ణరసపర్పటీ
సద్యోబలకరీ శుక్రవర్ధనీ వహ్నిదీపనీ
క్షయకాసశ్వాసమేహ శూలాతీసార పాణ్డునుత్. ౮౫

తా:—శుద్ధరసము ఒక పలము, స్వర్ణపత్రము పాతికపలము వీని రెంటిని వేపచెక్క కషాయముచే బాగుగ కలియువరకు మర్దించి వేడినీటితో కడిగి ఒక పలము గంధకము ఇనుప గరిటెలో వైచి రేగునిప్పులమీద కరగించి అందు స్వర్ణయుక్తమైన రసమును వైచి లోహశలాకతో కలియబెట్టుము పక్వమైన పిదప ఆవుపేడతో కుప్పరుచేసి దానిపై అరటి ఆకును పరచి పై ఔషధమునుపోసి పైన మరల అరటి ఆకును కప్పి ఆవుపేడతో మరల నాచ్ఛాదించి చల్లారినపిమ్మట పర్పటిని గ్రహించి చూర్ణించి గురిగింజయెత్తు ఔషధమును మిరియాలపొడి తేనె వీని యనుపానముతో సేవించవలయును. ఈ యౌషధమును గురిగింజయెత్తు ప్రారంభించి క్రమముగ మాషమెత్తువరకు మోతాదును వృద్ధిచేయవలయును. అంతకు పైన యెప్పుడును సేవించరాదు. ఈ యౌషధము గ్రహణి, క్షయ, కాస, శ్వాస, మేహము, శూల, అతిసారము, పాండురోగము వీనిని హరించి వెంటనే బలము, శుక్రము, జఠరాగ్ని వీనిని వృద్ధిజేయును.

గ్రహణీకపాటరసః

మూ. తారమౌక్తికహేమాని సారశ్చైకైకభాగికమ్
ద్విభాగో గన్ధకస్సూత స్త్రిభాగో మర్దయేదిమాన్. ౮౬

కపిత్థ స్వరసైర్గాఢం మృగశృఙ్గే తతః క్షిపేత్
పుటేన్మధ్యపుటేనైవ తతఉద్ధృత్య మర్దయేత్. ౮౭

బలారసై స్సప్తవేల మపామార్గరసై స్త్రిధా
లోధ్ర ప్రతివిషా ముస్త ధాతకీన్ద్రయవామృతాః. ౮౮

ప్రత్యేకమేతత్స్వరసై ర్భావనా స్యా త్త్రిధా త్రిధా
మాషమాత్రం రసో దేయో మధునా మరిచైస్తథా. ౮౯

హన్యాత్సర్వానతీసారా న్గ్రహణీం సర్వజామపి
కపాటో గ్రహణీరోగే రసోఽయం వహ్నిదీపనః. ౯౦

తా:—రజతభస్మము, ముక్తాభస్మము, స్వర్ణభస్మము, లోహభస్మము ఇవి ప్రత్యేక మొక్కొకభాగము, శుద్ధగంధకము రెండుభాగములు, శుద్ధరసము మూడుభాగములు వీనినన్నిటిని వెలగాయ రసముతో బాగుగనూరి దుప్పికొమ్ములో బెట్టి వస్త్రమృత్తికలచే చుట్టి ఆరనిచ్చి మధ్యమపుటము పెట్టి

చల్లారిన పిమ్మట అందలి ఔషధమును గ్రహించి బలామూలకషాయముచే యేడుపర్యాయములును, అపామార్గస్వరముచేతను, లొద్దుగ, అతివస, తుంగగడ్డలు, ధాతకీపుష్పము, కొడిశపాలగింజలు, తిప్పతీగ వీని కషాయములచేతను ప్రత్యేకము మూడుపర్యాయములు భావనలుచేసి మినపగింజలంత మాత్రలు చేసి మిరియాలపొడి తేనె అనుపానముతో నొసంగవలయును. ఇయ్యది సర్వాతిసారములను, సమస్త గ్రహణీవ్యాధులను హరించి అగ్నిదీప్తిని కలిగించును.

గ్రహణీకపాటరసోన్యః.

మూ. రసేన్ద్రగన్ధాతివిషా భయాభ్రం క్షారత్రయం మోచరసో వచాచ
జయాచ జమ్బీరరసేన పిష్టం పిణ్డీకృతం స్యాద్గ్రహణీకపాటః. ౯౧

పా:—శుద్ధరసము, శుద్ధగంధకము, అతివస, కరకవలుపు, అభ్రకభస్మము, సర్జక్షారము, యవక్షారము, వెలిగారము, బూరుగబంక, వస, గంజాయిఆకు వీనిని సమభాగములుగ గ్రహించి నిమ్మపండ్లరసముతో మర్దించి వటికలను చేసి పైయౌషధము వలెనే మిరియాలపొడి తేనె అనుపానముతో బలానుసారముగ నొసంగిన పైగుణముల నొసంగును.

గ్రహణీకపాటరసోన్యః—రసరాజలక్ష్మ్యాః.

మూ. శుద్ధైః కర్కవరాటకై ర్గణనయా భల్లాతకాం స్త్రిస్సమా
న్ప్లోష్టాన్బబ్బులకణ్టకై ర్లఘుపుటైః పక్త్వాక్షిభాగం రసమ్
లేలీతేనసమం విచూర్ణ్య జయయా సప్తానుభావ్యం శివ
ప్రోక్తోఽయం గ్రహణీకపాటకరస స్త్రివల్లకస్త్వౌషధైః. ౯౨

తా:—శుద్ధిచేసిన పచ్చగవ్వలు పది, ఎండ్రకాయ పైచిప్పలు పది, శుద్ధిచేసి తుమ్మముండ్లతో రంధ్రములు వైచిన జీడిగింజలు ఇరువది, వీనిని శరావసంపుటమునందుంచి లఘుపుటము వేసి చల్లారిన పిమ్మట ఆభస్మమును గ్రహించి దానికి నాలవపాలు శుద్ధరసమును అంతియే శుద్ధగంధకమును కజ్జలిచేసి పైయౌషధమునందు కలిపి గంజాయి ఆకు కషాయముతో యేడుపర్యాయములు భావనలు చేసి మూడు వల్లముల ప్రమాణము ఔషధమును ఉచితానుపానములచే సేవించినయెడల గ్రహణీరోగము వశించును. ఇయ్యది శివప్రోక్తమైన గ్రహణీకపాటరసము.

గ్రహణీగజకేసరీరసః

మూ. గన్ధం పారద మభ్రకఞ్చ దరదం లోహఞ్చ జాతీఫలమ్
బిల్వం మోచరసం విషం ప్రతివిషాం వ్యోషం తథా ధాతకీమ్
భఙ్గామస్యభయాం కపిత్థజలదా దీప్యానలా దాడిమమ్
టఙ్కాద్భస్మ కలిఙ్గకాత్కనకజం బీజఞ్చ పక్షేక్షణమ్. ౯౩

మూ. ఏతత్తుర్యమశేన మేతదఖిలం సమ్మర్ద్య సంచూర్ణయే
ద్ధత్తూరచ్ఛదజై రసైశ్చ మతిమాన్కుర్యాన్మరీచాకృతిమ్
దత్తా సా గ్రహణీగదం సరుధిరం సామం సశూలం చిరా
తీసారం వినిహన్తి జూర్తిసహితం తీవ్రాం విషూచీమపి. ౯౪

దుస్సాధ్యామపి బిమ్బసీం పరిహరేదుక్తానుపానైరయమ్
నామ్నాతు గ్రహణీమతఙ్గజమదధ్వంసేచ కణ్ఠీరవః. ౯౫

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, అభ్రకభస్మము, ఇంగిలీకము, లోహభస్మము, జాజికాయలు, మారేడుగుజ్జు, బూరుగబంక, శుద్ధిచేసిననాభి అతివస, త్రికటుకములు, ధాతకీపుష్పము, గంజాయి ఆకు, కరకపలుపు, వెలగగుజ్జు, తుంగగడ్డలు, ఓమము, చిత్రమూలము, దానిమ్మకాయలబెరడు, పొంగించిన వెలిగారము, కొడిశపాలగింజలు, శుద్ధిజేసిన ఉమ్మెత్తగింజలపప్పు, కాకిదొండగింజలు, వీనిని ఒక్కొక్క భాగముగగ్రహించిచూర్ణించి నల్లమందును ఈచూర్ణమునకు నాల్గవభాగముజేర్చి ఖల్వమునందు వైచి ఉమ్మెత్తాకు రసముచే మర్దించి మిరియపు గింజలంతమాత్రలుజేసి యుక్తానుపానముతో సేవించినయెడల రక్తగ్రహణి, ఆమగ్రహణి, శూలతోకూడియుండు పురాణాతిసారము, జ్వరాతిసారము, తీవ్రమైన విషూచి, కష్టసాధ్యమైన ప్రవాహిక ఇవి నశించును. ఇయ్యది గ్రహణియను గజమునకు సింహమువంటిది.

రసపర్పటీ

మూ. శుద్ధపారదగన్ధాభ్యాం కృతాపర్పటికా నృణామ్
నిహన్తి గ్రహణీం క్షౌద్రయుక్తా పథ్యభుజాంభృశమ్. ౯౬

తా:—శుద్ధరసగంధకములను సమభాగములుగ గ్రహించి కజ్జలిజేసి నేయిరాచిన ఇనుపగరిటెలోపోసి నిప్పులమీదకరగించి పక్వమైనపిమ్మట ఆవుపేడకుదురుమీద అరటిఆకును వైచి అందుపై ఔషధమునుపోసి దానిపై మరియొక అరటిఆకును వైచి ఆవుపేడచే నాచ్ఛాదించి చల్లారినపిమ్మట పర్పటినితీసికొని చూర్ణముచేసి తేనెతోకలిపి సేవించి క్రమమైనపథ్యము నాచరించుచుండినయెడల గ్రహణీవ్యాధినశించును.

పఞ్చామృతపర్పటీరసః.

మూ. లోహాభ్రార్కరసం సమంద్విగుణితం గన్ధం పచేత్కోలికా
కాష్ఠాగ్నౌ మృదులే నిధాయ సకలం లోహస్య పాత్రే భిషక్
సర్వం గోమయమణ్డలే వినిహితే రమ్భాదలే విన్యసే-
త్తస్యోర్ధ్వం కదలీదలం ద్రుతతరం వైద్యేశ్వరో విన్యసేత్. ౯౭

స్యాత్పఞ్చామృత పర్పటీ గ్రహణికాయక్ష్మాతిసార జ్వర
స్త్రీరుక్పాణ్డు గరామ్లపిత్త గుదజక్షున్మాన్ద్య విధ్వంసినీ. ౯౮

గ్రహణ్యామనుపానంహి హిఙ్గుసైన్ధవ జీరకమ్
జీరకం పాణ్డుగరయో రితరేషు స్వయుక్తితః. ౯౯

తా:—లోహభస్మము, అభ్రికభస్మము, తామ్రభస్మము, శుద్ధరసము ఈనాలుగును ఒక్కొక భాగముగను, శుద్ధగంధకము రెండుభాగములుగను గ్రహించి ముందు రసగంధకములను కజ్జలిచేసి పిమ్మట నన్నిటిని కలిపినూరి ఇనుపగరిటెలోపోసి రేగునిప్పులపై పక్వముచేసి పైప్రకారము పర్పటిని చేయవలయును. ఈపంచామృతపర్పటి గ్రహణి, రాజయక్ష్మ, అతిసారము, జ్వరము, స్త్రీరోగములు, పాండు, పెట్టుమందు, అమ్లపిత్తము, అర్శస్సు, అగ్నిమాంద్యము వీనిని పోగొట్టును, ఈయౌషధమును గ్రహణీరోగులకు ఇంగువ, సైంధవలవణము, జిలకర వీని యనుపానముతోడను, పాండురోగులకు, గర దోషము గలవారికిని జిలకర అనుపానముతోడను, ఇతర రోగములందు యుక్తానుపానముతోడను ఉపయోగించవలయును.

కనకసున్దరరసః

మూ. మరీచ బలిహిఙ్గులై ర్గరల పిప్పలీ టఙ్కణైః
సువర్ణభవబీజకై స్సమలవై ర్దినార్ధావధి
జయారసవిమర్దితైః కనకసున్దరస్సున్దరి !
స్మృతో గ్రహణికా జ్వరాతిసృతి వహ్నిమాన్ద్యాపహః. ౧౦౦

తా:—మిరియాలు, శుద్ధగంధకము, శుద్ధిచేసినయింగిలీకము, శుద్ధిచేసిననాభి, పిప్పళ్ళు, పొంగించినవెలిగారము, శుద్ధి వేసిన ఉమ్మెత్తగింజలపప్పు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి గంజాయిఆకురసముచే రెండుయామములుమర్దించి గురిగింజయెత్తు మాత్రలుచేసిసేవించవలయును, ఈకనకసుందరరసము గ్రహణి, జ్వరము, అతిసారము, అగ్నిమాంద్యము వీనినిపోగొట్టును.

శఙ్ఖవటీ

మూ. చిఞ్చాక్షారపలం పటుపఞ్చపలం నిమ్బూరసే కల్కితమ్
తస్మిన్నఙ్ఖపలం ప్రతప్తమసకృన్నిర్వాప్య శీర్ణావధి
హిఙ్గు వ్యోషపలం రసామృతబలీ న్నిక్షిప్య నిష్కాంశకా
న్బద్ధ్వా శఙ్ఖవటీ క్షయగ్రహణికారుక్పక్తి శూలాదిషు. ౧౦౧

తా:—చించాక్షారమొకపలము, పంచలవణములు ప్రత్యేకమొక్కొకపలము ఇటులగ్రహిం

చి వీనిని నిమ్మకాయరసమునందుకలిపి ఒకపలముశంఖమును నిప్పులమీదకాల్చుచు పైరసమునందు ముంచుచుండవలయును- ఇట్లుశంఖముపొడి అగువరకు చేయవలయును. పిమ్మట పొంగించినయింగువ, త్రికటుకములు ఇవిప్రత్యేకమొకపలము, శుద్ధరసము, శుద్ధగంధకము, శుద్ధనాభి ఇవిప్రత్యేకమొక నిష్కముపంతునను గ్రహించి ముందుగ రసగంధకములను కజ్జలిజేసి తక్కినవస్తువులనుచూర్ణించి పై ఔషధమునందు కలిపి బాగుగమర్దించి రేగుగింజలంత మాత్రలనుజేసి అనుపాన వివేషములచే నొసంగినయెడల క్షయ, గ్రహణి, పరిణామశూల, మొదలగువ్యాధులునశించును.

అగ్నిసూనురసః

మూ. భాగో దగ్ధకపర్దకస్యచ తథా శఙ్ఖస్య భాగద్వయమ్
భాగో గన్ధకసూతయోర్మిలితయోః పిష్ట్వా మరీచాదపి
భాగస్త్రితయం నియోజ్య సకలం నిమ్బూరసే చూర్ణితమ్
నామ్నా వహ్నిసుతోరసోఽయ మచిరా న్మాన్ద్యం జయేద్దారుణమ్.

ఘృతేన ఖణ్డాత్సహభక్షితేన క్షీణాన్నరాన్హస్తిసమాన్కరోతి
సమాగధీచూర్ణఘృతేన లీఢ్వానరఃప్రముఞ్చే ద్గ్రహణీవికారాన్. ౧౦౩

శోషజ్వరారోచక శూలగుల్మా న్పాణ్డూదరార్శో గ్రహణీవికారాన్
తక్రానుపానో జయతి ప్రమేహా న్యుక్త్యాప్రయుక్తోఽగ్నిసుతో రసేన్ద్రః.

తా:—గవ్వలభస్మము ఒకభాగము, శంఖభస్మము రెండుభాగములు, రసగంధకకజ్జలి ఒకభాగము, మిరియాలచూర్ణము మూడుభాగములు, వీనినన్నిటిని నిమ్మకాయలరసముతో మర్దించి గుటికలుచేసి కలకండపొడి నెయ్యి అనుపానముతో సేవించినయెడల కృశించిన మనుజులు గజతుల్యులగుదురు. పిప్పలీచూర్ణము, నెయ్యి వీనిఅనుపానముతో సేవించినయెడల గ్రహణీరోగములు, క్షయ, జ్వరము, అరుచి, శూల, గుల్మము, పాండురోగము, ఉదరరోగము, అర్శస్సు, గ్రహణీరోగము ఇవినశించును. తక్రానుపానముతో సేవించినయెడల ప్రమేహవ్యాధి నశించును. దీనిని అగ్నిసూనురసమనియెదరు.

అగస్తిసూత రాజోరసః.

మూ: రసబలిసమభాగం తుల్యహిఙ్గూల యుక్తమ్
ద్విగుణకనకబీజం నాగఫేనేన తుల్యమ్
సకలవిహితచూర్ణం భావయే ద్భృఙ్గనీరై
ర్గ్రహణిజలధిశోషే సూతరాజోహ్యగస్తిః ౧౦౪

త్రికటుకమధుయుక్త స్సర్వవాన్తిశ్చ శూలమ్
కఫపవనవికారావహ్నిమాన్ద్యం త్వనిద్రామ్
ఘృతమరిచయుతోఽయం గుఞ్జమాత్రః ప్రవాహీమ్
హరతి షడతిసారాఞ్జీర జాతీఫలేన. ౧౦౬

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, శుద్ధిజేసిన ఇంగిలీకము, ఇవి ఒక్కొక్కభాగము, శుద్ధిజేసిన ఉమ్మెత్తగింజలపప్పు రెండుభాగములు, నల్లమందు రెండుభాగములు, వీనినన్నిటిని ఖల్వమునందువైచి గుంటగలగరాకురసముచేమర్దించి పెసరగింజలంతమాత్రలను చేయవలయును. ఈరసరాజము గ్రహణియను సముద్రమును హరించుటయందు అగస్త్యునివంటిది. దీనిని త్రికటుకములు తేనె అనుపానముతో సేవించిన యెడల సమస్తవాంతులు, శూల, కఫవాతవ్యాధులు, అగ్నిమాంద్యము, నిదురపట్టకుండుట అనునీరోగములు నశించును. మిరియాలుపొడి, నెయ్యి అనుపానముతో సేవించినయెడల ప్రవాహికను పోగొట్టును. జిలకర, జాజికాయ వీని అనుపానముతో సేవించినయెడల షడ్విధాతిసారములు నశించును.

క్షారతామ్రరసః.

మూ. శఙ్ఖ క్షారార్కభూతిశ్చ వరాటం లోహభస్మకమ్
అయోమలం యవక్షారం టఙ్కణక్షారమేవచ. ౧౦౭

త్రికటుం సైన్ధవం తుల్యం భృఙ్గతోయేన మర్దయేత్
ఆటరూషరసైర్మర్ద్య మార్ద్రికస్వరసేనచ. ౧౦౮

చణమాత్రాం వటీం కృత్వా రసోఽయం క్షారతామ్రకః
శ్వాసే కాసే ప్రతిశ్యాయే పురాణజ్వరపీడితే. ౧౦౯

మన్దాగ్నౌ గ్రహణీదోషే త్వనుపానం యథోచితం
సేవయే త్సప్తరాత్రేణ నాశయేన్నాత్రసంశయః. ౧౧౦

చిరకాలానుబన్ధేచ సేవయే న్మణ్డలావధి
తత్తద్వ్యాధిహరం పథ్యం నియమేన సమాచరేత్. ౧౧౧

తా:—శంఖభస్మము, తామ్రభస్మము ,వరాటభస్మము, లోహభస్మము, మండూరభస్మము, యవక్షారము, టంకణక్షారము, త్రికటుకములు, సైంధవలవణము వీనిని సమభాగములుగ గ్రహించి గుంటగలగరాకు రసము, అడ్డసరపాకురసము, అల్లపురసము వీనిచేమర్దించి శనగగింజలంత మాత్రలను చేయవలయును. దీనిని క్షారతామ్రరసమందురు. దీనిని యేడుదినములు యుక్తానుపానముతో సేవించినయెడల శ్వాస, కాస, ప్రతిశ్యాయము, పురాణజ్వరము, అగ్నిమాంద్యము, గ్రహణీదోషము ఈవ్యాధులు నిస్సంశయముగనశించును. పురాణవ్యాధులయందు ఈయౌషధమును ఒక మండలకాలము సేవించవలయును- ఔషధసేవనముచేయునపుడు రోగానుగుణమైన పథ్యమును ఆచరించుచుండవలయును-

పథ్యాపథ్యమ్.

మూ. ముద్గషష్టికశాలీచ ఆఢకీ మాక్షికం తథా
ఛాగ్యాఃపయో దధి ఘృతం నవనీతం కపిత్థకమ్. ౧౧౨

నిస్సారం దధి గో ర్బిల్వం రమ్భాయాః కుసుమం ఫలమ్
దాడిమం లాజకృన్మణ్డః శృఙ్గాటం క్షుద్రమత్స్యకః. ౧౧౩

ఏణ తిత్తిర లావానాం శశానాం క్రవ్యమేవచ
గ్రహణ్యామాతురే పథ్యం కథితం మునిభిర్హితమ్: ౧౧౪

పిచ్ఛిలాని కఠోరాణి గురూణ్యాన్నాని యానిచ
ఆమకృన్తి నసేవ్యాని గ్రహణీరోగిభిః క్వచిత్. ౧౧౫

తా:—పెసలు, షష్టికధాన్యము, శాలిధాన్యము, కందులు, తేనె, మేకపాలు, పెరుగు, నెయ్యి, వెన్న, వెలగపండు, మీగడతీసిన ఆవుపెరుగు, మారేడుగుజ్జు, అరటిపువ్వు, అరటికాయ, దానిమ్మపండు, పేలాలగంజి, గిట్టిగడ్డలు, చిరుచేపలు, జింక, తీతువుపిట్ట, లావుకపిట్ట, కుందేలు వీనిమాంసము, ఇవన్నియు గ్రహణీరోగమునందు పథ్యకరములని మునులు వచించిరి. జిగటగలవస్తువులు, కఠినద్రవ్యములు, గురుత్వముచేయు ఆహారపదార్థములు, ఆమమును కలిగించుపదార్థములు వీనిని గ్రహణీరోగులు ఎప్పుడును సేవించరాదు-

అర్శోరోగనిదానమ్.

మూ. అరివత్ప్రాణినోమాంసకీలకా విశసంతియత్
అర్శాంసి తస్మాదుచ్యన్తే గుదమార్గనిరోధతః. ౧౧౬

తా:—మాంసపు మొలకలు గుదమార్గము నడ్డగించి శత్రువులవలె ప్రాణులను హింసించుట వలన నియ్యవి అర్శస్సులనబడుచున్నవి.

అర్శసాంసంఖ్యామాహ.

మూ. పృథగ్దోషై స్సమస్తైశ్చశోణితాత్సహజానిచ
అర్శాంసి షట్ప్రకారాణి విద్యాద్గుదవలిత్రయే. ౧౧౭

తా:—వాతాది దోషత్రయముచే ప్రత్యేకముగ మూడువిధములుగను, త్రిదోషప్రకోపముచే నొకటియు, రక్తముచే జనించునవొకటియు, సహజార్శస్సు ఒకటియు నిటుల ఆరువిధములైన అర్శో

రోగములు గుదమునకు అవయవభూతములైన ప్రవాహిణి, విసర్జని, సంవరణి అను పేరుగల మూడువళులయందును జనించును.

అర్శసాంసమ్ప్రాప్తిః

మూ. దోషాస్త్వఙ్మాంసమేదాంసి సన్దూష్య వివిధాకృతీన్
మాంసాఙ్కురానపానాదౌ కుర్వన్త్యర్శాంసితాన్జగుః ౧౧౮

తా:—ప్రకుపితములైన వాతాది దోషములు చర్మము, మాంసము, మేదస్సు, వీనిని దుష్టములుగజేసి అనేక ఆకారములుగల మాంసాంకురములను గుదము మొదలగు స్థానములందు కలిగించుచున్నవి. వానినే అర్శస్సులని వచించెదరు.

అర్శసాం హేతుమాహ.

మూ. కషాయకటుతిక్తాని రూక్ష శీత లఘూనిచ
ప్రమితాల్పాశనం తీక్ష్ణం మద్యం మైథునసేవనమ్. ౧౧౯

లఙ్ఘనం దేశకాలౌచ శీతౌ వ్యాయామకర్మచ
శోకో వాతాతపస్పర్శో హేతుర్వాతార్శసాంమతః ౧౨౦

తా:—విశేషముగ వగరు, కారము, చేదు గల పదార్థములను, రూక్షగుణము, శీతస్పర్శము, శీతవీర్యము, లఘుగుణము ఇవిగల పదార్థములను అధికముగ భుజించుట, అధికముగను నల్పముగను భుజించుట, తీక్ష్ణగుణముగల మద్యమును పానముచేయుట, అతిసంభోగము, ఉపవాసముచేయుట: చల్లని ప్రదేశమునను, చల్లని కాలమందును సంచరించుట, అధికముగ దేహపరిశ్రమము చేయుట, దుఃఖము, ఎండ, గాలి వీనియందు విశేషముగ సంచరించుట, అను నీకారణములచే వాతార్శస్సు జనించును.

మూ. కట్వమ్లలవణోష్ణాని వ్యాయామాగ్న్యాతప ప్రభాః
దేశకాలావశిశిరౌ క్రోధో మద్య మసూయనమ్. ౧౨౧

విదాహితీక్ష్ణ ముష్ణంచ సర్వం పానాన్నభేషజమ్
పిత్తోల్బణానాం విజ్ఞేయః ప్రకోపే హేతురర్శసామ్. ౧౨౨

తా:—విశేషముగ కారము, పులుసు, ఉప్పుగల పదార్థములను, ఉష్ణకర పదార్థములను భుజించుట, అతివ్యాయామము, నిప్పుసెగనుండుట, ఎండ గోనుండుట, ఉష్ణప్రదేశమునందును ఉష్ణకాలమునందును సంచరించుట, కోపము, మద్యపానము, అసూయ, విదాహమును కలిగించునట్టియు, తీక్ష్ణగుణము, ఉష్ణవీర్యము గలిగినట్టియు ఔషధాన్నపానములను సేవించుట, ఇవి యన్నియు పిత్తార్శస్సు జనించుటకు కారణములని యెరుంగవలయును.

మూ. మధురస్నిగ్ధశీతాని లవణామ్లగురూణిచ
అవ్యాయామ దివాస్వప్న శయ్యాసనసుఖేరతిః ౧౨౩

ప్రాగ్వాతసేవాశీతౌచ దేశకాలావచిన్తనమ్
శ్లైష్మికాణాం సముద్దిష్ట మేతత్కారణ మర్శసామ్ ౧౨౪

తా:—విశేషముగ మధురములును, స్నిగ్ధములును, శీతములును నగు పదార్థములు ఉప్పు పులుసు అధికముగగలిగినవియు, గురుత్వగుణము గలినవియునగు పదార్థములను భుజించుట, దేహపరిశ్రమ లేకుండుట, పగటినిద్ర, ఎప్పుడును సుఖాసనములపైనను, సుఖశయ్యలపైనను ఎక్కువకాలము కూర్చుండుట, పరుండుట, తూర్పుగాలిని సేవించుట, చల్లని ప్రదేశమునను శీతకాలమునను విశేషముగ సంచరించుట, ఏవిధమైన చింతయు లేకుండుట, ఇవన్నియు శ్లేష్మార్శస్సుకు కారణములని చెప్పబడెను.

మూ. హేతులక్షణసంసర్గా ద్విద్యాద్ద్వన్ద్వోల్బణానిచ
సర్వో హేతుస్త్రిదోషాణాం సహజై ర్లక్షణై స్సమమ్. ౧౨౫

తా:—రెండేసి దోషములచే జనించిన అర్శోరోగములను ఆయాదోషద్వయ లక్షణములను బట్టి నిర్ణయించుకొనవలయును. సన్నిపాతార్శోరోగమునందును, సహజార్శోరోగమునందును వాతాది దోషములకు ప్రత్యేకముగ చెప్పబడిన లక్షణములన్నియు కలిగియుండును.

అర్శసాంపూర్వరూపమాహ.

మూ: విష్టమ్భోఽఙ్గస్య దౌర్బల్యం కుక్షేరాటోప ఏవచ
కార్శ్య ముద్గారబాహుల్యం సక్థిసాదోఽల్పవిట్కతా. ౧౨౬

గ్రహణీ రోగపాణ్డ్వర్తి రాశఙ్కాచోదరస్యచ
పూర్వరూపాణి నిర్దిష్టాన్యర్శసా మభివృద్ధయే. ౧౨౭

తా:—మలబంధము, శరీరదౌర్బల్యము, పొట్టలోగుడగుడయను శబ్దము, కృశించుట, తేపులు అధికముగవచ్చుట, తొడలునొచ్చుట, మలముకొంచెముగవెడలుట, గ్రహణీరోగము, పాండు. ఉదరవ్యాధిజనించునటుల సంశయముగలుగుట ఈలక్షణములు అర్శోరోగమునకు పూర్వరూపములని తెలియనగును.

వాతార్శసాంలక్షణమాహ

మూ. గుదాఙ్కురా బహ్వనిలాశ్శుష్కా శ్చిమిచిమాన్వితాః
మ్లానాశ్శ్యావారుణాస్స్తబ్ధా విశదాః పరుషాః ఖరాః. ౧౨౮

మిథోవిసదృశావక్రా స్తీక్ష్ణా విస్ఫుటితాననాః
బిమ్బా కర్కన్ధూ ఖర్జూర కార్పాసీఫల సన్నిభాః. ౧౨౯

కేచిత్కదమ్బపుష్పాభాః కేచిత్సిద్ధార్థకోపమాః
శిరఃపార్శ్వాంసకట్యూరు వంక్షణాభ్యధికవ్యథాః. ౧౩౦

క్షవథూద్గార విష్టమ్భ హృద్గ్రహారోచకప్రదాః
కాస శ్వాసాగ్ని వైషమ్య కర్ణనాదభ్రమావహాః. ౧౩౧

తైరార్తో గ్రథితంస్తోకం సశబ్దం సప్రవాహికమ్
రుక్ఫేనపిచ్ఛానుగతం విబద్ధ ముపవేశ్యతే. ౧౩౨

కృష్ణత్వఙ్నఖవిణ్మూత్ర నేత్రవక్త్రశ్చ జాయతే
గుల్మప్లీహోదరాష్ఠీలా సమ్భవ స్తతఏవచ. ౧౩౩

తా:—వాతార్శస్సునందు, గుదస్థానమునందలి మాంసాంకురములు శుష్కములుగను, చిమచిమలాడునవిగను, వాడినట్లులను, నలుపు, ఎరుపుకలసిన వర్ణముకలవిగను, గట్టిగనుండునవిగను, విశదముగను, కఠినముగను, గరగరలాడునవిగను, ఆకారముననొకటితో నొకటి పోలికలులేనివిగను, వంకరగను, తీక్ష్ణములుగను, కొసలుచిట్లినవిగను, దొండపండు, రేగుపండు, ఖర్జూరపుపండు, పత్తికాయవీనితో సమానమైన ఆకారముగలవిగను, కొన్నికడిమిపూవలెను, కొన్ని తెల్లఆవాలవలెనునుండును. మరియు నీవ్యాధియందు శిరస్సు, ప్రక్కలు, భుజశిరస్సులు, నడుము, తొడలు, గజ్జలు వీనియందుఅధికమైననొప్పి, తుమ్ములు, తేపులు, మలబంధము, ఉరోగ్రహము, అరుచి, శ్వాస, కాస, జఠరాగ్ని విషమముగనుండుట, చెవులలోధ్వని. భ్రమ, ఆసనమునుండి శబ్దముతోకూడి కఠినమైనదియు జిగట, నురుగు వీనితోకూడినదియునగు మలము బలత్కారముగవెడలుట, చర్మము, గోళ్ళు, మలమూత్రములు, నేత్రములు, ముఖము ఇవినల్లనగుట, గుల్మము, ప్లీహము, ఉదరము. అష్ఠీల ఇవిజనించుట అను నీలక్షణములు జనించును.

పిత్తార్శోలక్షణమ్.

మూ. పిత్తోత్తరా నీలముఖా రక్తపీతాసితప్రభాః
తన్వస్రస్రావిణోవిస్రా స్తనవోమృదవశ్లథాః. ౧౩౪

శుకజిహ్వా యకృత్ఖణ్డ జలౌకా వక్త్రసన్నిభాః
దాహపాకజ్వరస్వేద తృణ్మూర్ఛారతి మోహదాః. ౧౩౫

సోష్మాణో ద్రవనీలోష్ణ పీతరక్తామవర్చసః
యవమధ్యా హరిత్పీత హారిద్రత్వఙ్నఖాదయః. ౧౩౬

తా:—పిత్తార్శోరోగమునందు గుదాఙ్కురములు నల్లని కొనలు గల్గినవిగను, ఎఱుపు, పసుపు, నలుపు రంగులు గల్గినవిగను, సలుచనిరక్తమును స్రవించునవిగను, దుర్గంధయుక్తములుగను, సూక్ష్మములుగను, మృదువుగను, సడలివ్రేలాడుచుండునవిగను. చిలుకనాలుక, యకృత్తునుపోలినమాంసఖండము, జలగముఖము వీనితో సమానమైన ఆకారముగలవిగను నుండును. మఱియు నీ వ్యాధియందు, తాపము, గుదపాకము, జ్వరము, చెమటబట్టుట, దప్పి, మూర్ఛ, అరతి, మోహము, ఉష్ణముగను ద్రవముగను నీలవర్ణముగను పచ్చగను ఎఱ్ఱగను ఆమయుక్తముగనునుండు మలము వెడలుచుండుట. గుదాంకురములు యవధాన్యపు గింజలవంటి మధ్యభాగము కలిగియుండుట, చర్మము, గోళ్ళు, మలము, మూత్రము, నేత్రములు, ముఖము ఇవి అన్నియు ఆకుపచ్చరంగుగాని పసుపుపచ్చరంగుగాని కలిగియుండుట అను నీలక్షణములు జనించును.

కఫార్శోలక్షణమ్.

మూ. శ్లేష్మోల్బణా మహామూలా ఘనామన్దరుజస్సితాః
ఉత్సన్నోపచితా స్స్నిగ్ధా స్తబ్ధవృత్త గురుస్థిరాః. ౧౩౭

పిచ్ఛిలా స్తిమితా శ్లక్ష్ణాః కణ్డ్వాఢ్యా స్స్పర్శన ప్రియాః
కరీరపనసాస్థ్యాభా స్తథా గోస్తనసన్నిభాః. ౧౩౮

వంక్షణానాహినః పాయు వస్తినాభ్యవకర్షిణః
సకాసశ్వాసహృల్లాస ప్రసేకారుచిపీనసాః. ౧౩౯

మేహకృచ్ఛ్ర శిరోజాడ్య శిశిరజ్వరకారిణః
క్లైబ్యాగ్నిమార్దవచ్ఛర్ది రామప్రాయవికారదాః, ౧౪౦

వసాభా స్సకఫప్రాజ్య పురీషా స్సప్రవాహికాః
నస్రవన్తి నభిద్యన్తే పాణ్డుస్నిగ్ధ త్వగాదయః ౧౪౧

తా.—కఫార్శోరోగమునందు గుదాంకురములు మిక్కిలి లోతుగ వ్యాపించిన మూలములు గలవిగను, దట్టమైనవిగను, స్వల్పవేదనతో కూడినవిగను, తెల్లని రంగుగలవిగను, మిక్కిలి పొడవైనవిగను, స్థూలములుగను, స్నిగ్ధములుగను, స్తంభించియుండునవిగను, వర్తులాకారములుగను, భారములుగను స్థిరమైనవిగను, జిగటగలిగినవిగను, స్తిమితములుగను నిగనిగలాడునవిగను, దురదగలిగినవిగను, చేతితో తాకినయెడల సుఖకరములుగను, వెదురుమోవ్వు, పనసవిత్తులు, ద్రాక్షపండు, వీనితో సమానమైన ఆకారముగలవిగనుఉండును. మఱియు నీవ్యాధియందు గజ్జలయందు వాపు, గుదము, వస్తి నాభి, ఈస్థానములయందు ఈడ్చిపట్టినట్లుండుట, కాసము, శ్వాసము ఓకరింత, నోటనీరూరుట, అరుచి, పీనస, ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, తలబరువుగనుండుట, శీతజ్వరము, నపుంసకత్వము, అగ్నిమాంద్యము, వాంతి, ఆమమువలన జనించు వ్యాధులు అను నివి కలుగుట, కొవ్వుతో సమానమైనదియు, అధిక కఫయుక్త

మును నగు మలము వెడలుచుండుట, ప్రవాహికావ్యాధి కలుగుట, చర్మము మొదలగునవి తెల్లగను, స్నిగ్ధములుగను ఉండుట, గుదాంకురములు రక్తమును స్రవించక పగులక నుండుట ఈలక్షణములుకూడ కలుగును.

త్రిదోషజ సహజార్శసోర్లక్షణమ్.

మూ. సర్వై స్సర్వాత్మకాన్యాహు ర్లక్షణై స్సహజానిచ ౧౪౨

తా:—సన్నిపాతార్శస్సునందును, సహజార్శస్సునందును వాతాది దోషములకు వేరు వేరుగ జెప్పబడిన లక్షణములన్నియు కలిగియుండును.

రక్తార్శోలక్షణమ్.

మూ. రక్తోల్బణా గుదేకీలాః పిత్తాకృతిసమన్వితాః
వటప్రరోహసదృశా గుఞ్జా విద్రుమసన్నిభాః ౧౪౩

తేఽత్యర్థం దుష్టముష్ణఞ్చ గాఢవిట్క ప్రపీడితాః
స్రవన్తి సహసారక్తం తస్య చాతిప్రవృత్తితః ౧౪౪

భేకాభః పీడ్యతే దుఃఖై శ్శోణితక్షయ సమ్భవైః
హీన వర్ణ బలోత్సాహో హతౌజాః కలుషేన్ద్రియః
విట్శ్యావం కఠినం రూక్ష మధోవాయు ర్నగచ్ఛతి. ౧౪౫

తా:—రక్తప్రకోపముచే జనించిన గుదకీలములు పిత్తార్శో లక్షణములుకలవిగను, మఱ్ఱియూడలకొనలు, గురిగింజలు, పగడములు వీనితో సమానమైన రంగుగలవిగను ఉండును. ఈ గుదాంకురములు వళులయందు జనించి మలమార్గమునకు అడ్డమగుటచే మలము వచ్చునపుడు గట్టియైన మలముచే ఒత్తిడిగలుగుటవలన దుష్టము ఉష్ణమునగు రక్తమధికముగ స్రవించును. ఇట్లు రక్తమధికముగ స్రవించుటచే మనుజుడు కప్పవంటి పచ్చని శరీరముకలవాడుగను, రక్తక్షయముచేగలుగుత్వాక్పారుష్యము పాండుమొదలగు వ్యాధులచే పీడింపబడువాడుగను, వర్ణము, బలము, ఉత్సాహము, ఓజస్సు ఇవిక్షీణించినవాడుగను, ఇంద్రియ వ్యాకులముగలవాడుగను, నల్లగను, కఠినముగను, రూక్షముగను ఉండు మలమును విసర్జించువాడుగను, అపానవాతము బైలువెడలక పోవుటచే మిక్కిలి కష్టపడువాడుగనుఉండును

రక్తార్శసివాతశ్లేష్మానుబన్ధమాహ.

మూ. తనుచారుణవర్ణఞ్చ ఫేనిలం చాసృగర్శసామ్
కట్యూరుగుదశూలఞ్చ దౌర్బల్యం యదిచాఽధికమ్
తత్రానుబన్ధో వాతస్య హేతుర్యదిచ రూక్షణమ్. ౧౪౬

శిథిలం శ్వేతపీతఞ్చ విట్ స్నిగ్ధం గురుశీతలమ్.
యద్యర్శసాంఘనంచాసృక్తన్తుమత్పాణ్డు పిచ్ఛిలమ్. ౧౪౭

గుదం సపిచ్ఛం స్తిమితం గురుస్నిగ్ధఞ్చ కారణమ్
శ్లేష్మానుబన్ధో విజ్ఞేయ స్తత్రరక్తార్శసాం బుధైః. ౧౪౮

తా:—వాతము అనుబంధముగాగల రక్తార్శస్సుయందు రక్తము స్వల్పముగను ఎఱ్ఱగను నురుగతోడనకూడి స్రవించుట, నడుము, తొడలు, గుదము, వీనియందు శూలగలుగుట, బలహీనము ఈ లక్షణములుగలుగును ఈవ్యాధికి రూక్షపదార్థసేవనము కారణము. శ్లేష్మానుబంధమగు రక్తార్శస్సుయందు శిథిలముగను, తెల్లగను, పచ్చగను, జిడ్డుగను, బరువుగను, చల్లగను ఉండు మలమువెడలుట, చిక్కగను, తీగెలు తీగెలుగను, పాండువర్ణముగను, జిగటగను, ఉండురక్తము స్రవించుట, గుదస్థానమున జిగటగను. స్తిమితముగను ఉండుట అనులక్షణములుగలుగును. గురుపదార్థములు స్నిగ్ధపదార్థములు ఈ వ్యాధిజనించుటకు కారణములని యెరుంగవలయును. ఇచ్చట పిత్తరక్తములు సమానలక్షణములు కలవియగుటచే పిత్తానుబంధమైన రక్తార్శోవ్యాధి చెప్పబడలేదు.

అర్శసి సర్వదోషకోపిత్వమాహ

మూ. పఞ్చాత్మా మారుతః పిత్తం కఫో గుదవలిత్రయే
సర్వఏవ ప్రకుప్యన్తి గుదజానాం సముద్భవే. ౧౪౯

తస్మాదర్శాంసి దుఃఖాని బహువ్యాధికరాణిచ
సర్వదేహోపతాపీని ప్రాయః కృచ్ఛ్రతమానిచ. ౧౫౦

తా:—గుదవళులయందుజనించు అర్శోవ్యాధియందు పంచాత్మకములైన వాతపిత్తకఫములు అన్నియును ప్రకోపముచెందును. కాబట్టి అర్శోవ్యాధులన్నియు దుఃఖకరములుగను, అనేకవ్యాధులను కలిగించునవిగను, సర్వావయవములను తపింపజేయునవిగను, కష్టసాధ్యములుగను ఉండును.

అర్శసిసుఖసాధ్యత్వమ్

మూ. బాహ్యాయాంతు వలౌ జాతా న్యేకదోషోల్బణాని చ
అర్శాంసి సుఖసాధ్యాని నచిరోత్పతితానిచ. ౧౫౧

తా:—గుదస్థానమునందుండు మూడువళులలో వెలుపలివళియందు జనించిన అర్శోరోగములును ఏకదోషజన్యములగు అర్శోవ్యాధులును నూతనముగజనించిన అర్శస్సులును సుఖసాధ్యములుగ నుండును.

అర్శాంసి కృచ్ఛ్రసాధ్యత్వమాహ

మూ. ద్వన్ద్వజాని ద్వితీయాయాం వలౌ యాన్యాశ్రితానిచ
కృచ్ఛ్రసాధ్యాని తాన్యాహుః పరిసంవత్సరాణిచ. ౧౫౨

తా:—ద్విదోషజన్యములగు అర్శస్సులును, రెండవవళియందు జనించిన అర్శస్సులును, సంవత్సరకాలమునకు ముందుజనించిన అర్శస్సులును కష్టసాధ్యములని వచించెదరు.

అర్శాంసి అసాధ్యాన్యాహ

మూ. సహజాని త్రిదోషాణి యాని చాభ్యన్తరాం వలిమ్
జాయన్తేఽర్శాంసి సంశ్రిత్య తాన్యసాధ్యాని నిర్దిశేత్. ౧౫౩

తా:—సహజార్శస్సులును, త్రిదోషములచేజనించిన అర్శస్సులును, మూడవవళియందు జనించినఅర్శస్సులును అసాధ్యములని తెలియవలెను.

మూ. శేషత్వాదాయుషస్తాని చతుష్పాద సమన్వితే
యాప్యన్తే దీప్తకాయాగ్నేః ప్రత్యాఖ్యేయా న్యతోఽన్యథా. ౧౫౪

తా:—అగ్నిదీప్తియు, పాదచతుష్టయసంపదయు గలరోగికి జనించిన అసాధ్యార్శస్సులు ఆయుశ్శేషముండువరకు యాప్యములుగనుండును. అగ్నిదీప్తియు, పాదచతుష్టయ సంపదయులేని అర్శోరోగికి చితిత్స చేయజనదు.

అర్శసి ఉపద్రవాదసాధ్యత్వమాహ.

మూ. హస్తే పాదే ముఖే నాభ్యాం గుదే వృషణయో స్తథా
శోథో హృత్పార్శ్వశూలఞ్చ యస్యాసాధ్యోఽర్శసోహి సః ౧౫౫

హృత్పార్శ్వ శూలసమ్మోహా ఛర్దిరఙ్గస్య రుగ్జ్వరః
తృష్ణా గుదస్యపాకశ్చ నిహన్యుర్గుదజాతురమ్. ౧౫౬

తృష్ణారోచక శూలార్త మతిప్రసృత శోణితమ్
శోథాతీసార సంయుక్త మర్శాంసి క్షపయన్తిహి. ౧౫౭

తా:—హస్తములు, పాదములు. ముఖము, నాభి, గుదము, వృషణములు వీనియందు వాపు జనించినను హృదయమునందును ప్రక్కలయందును శూలకల్గినను అర్శోవ్యాధి అసాధ్యమని యెరుంగవ

లయును. హృదయమునందును, పార్శ్వములందును శూల, మూర్ఛ, వాంతి, అవయవములందు నొప్పి, జ్వరము, దప్పి, గుదపాకము ఈయుపద్రవములు అర్శోవ్యాధియందు కలిగినయెడల రోగి మృతి జెందును. అర్శోవ్యాధియందు దప్పి, అరుచి. శూల, అతిరక్తస్రావము, వాపు, అతిసారము, ఈ లక్షణములు జనించినను రోగికి మృత్యువు కలుగును.

స్థానాన్తరేఽర్శాంస్యాహ.

మూ. మేఢ్రాదిష్వపి లక్ష్యన్తేయథాస్వం నాభిజాన్యపి
గణ్డూపదాస్యరూపాణి పిచ్ఛిలాని మృదూనిచ ౧౫౮

తా:— మేఢ్రము, భగము, నాసిక, కర్ణములు మొదలగు స్థలములందు జనించిన అర్శస్సులును నాభియందుజనించిన అర్శస్సులును, ఎఱ్ఱలముఖమువంటి ఆకారము కలిగి జిగటగను, మృదువుగను ఉండును.

చర్మకీల లక్షణమాహ.

మూ. వ్యానో గృహీత్వా శ్లేష్మాణం కరోత్యర్శస్త్వచో బహిః
కీలోపమం స్థిరఖరం చర్మకీలంతు తం విదుః. ౧౫౯

తా:— సర్వశరీరవ్యాపియగు వ్యానవాతము శ్లేష్మమును గ్రహించి చర్మముపైన చీలవలె కఠినములును కర్కశములును నగు అర్శస్సులను కలిగించును. వీనిని చర్మకీలములని వచించెదరు.

చర్మకీలస్యవాతాదిభేదేన లక్షణమాహ.

మూ. వాతేన తోదః పారుష్యం పిత్తాదసిత రక్తతా
శ్లేష్మణా స్నిగ్ధతా తస్య గ్రథితత్వం సవర్ణతా: ౧౬౦

తా:— చర్మకీలములు వాతముచే జనించినయెడల సూదులతో పొడిచినటుల బాధకలిగి పరుషములైయుండును. పిత్తముచే జనించినయెడల నలుపు, ఎఱుపురంగు కలసినవిగనుండును. కఫముచే జనించినయెడల స్నిగ్ధములుగను చిన్నగ్రంధతో సమానమైనవిగను శరీరవర్ణముతో సమానమైన వర్ణముగలవిగను నుండును.

అర్శశ్చికిత్సాంవ్యాఖ్యాస్యామః

మూ. స్నేహస్వేదాదయో వాతే పిత్తే స్యూరేచనాదయః
కఫే వాన్త్యాదయోర్శస్సు మిశ్రే మిశ్రా ప్రతిక్రియా
పిత్తవద్రక్తజే కార్యః ప్రతీకారోర్శసి ధ్రువమ్. ౧౬౧

తా:—వాతార్శస్సునందు స్నేహస్వేదాదులును, పిత్తార్శస్సునందు విరేకము మొదలగు పిత్తహరక్రియలును, కఫార్శస్సునందు వమనము మొదలగు కఫహరక్రియలును, ద్విదోషత్రిదోషార్శస్సులయందు మిశ్రచికిత్సలును, రక్తార్శస్సుయందు పిత్తార్శశ్చికిత్సలును చేయవలెను.

మూ. అర్శోతిసారగ్రహణీవికారాః ప్రాయేణచాన్యోన్య నిదానభూతాః
సన్నేఽనలే సన్తి నసన్తి దీప్తే రక్షే దతస్తేషు విశేషతోఽగ్నిమ్. ౧౬౨

తా:—అర్శస్సు, అతిసారము, గ్రహణి ఈ మూడువ్యాధులును ఒకదానికొకటి నిదానములగనుండును. ఈ వ్యాధులు అగ్నిమాంద్యముండునపుడే జనించునదిగను, అగ్నిదీప్తికలిగినపుడు నశించునదిగను ఉండును. కాబట్టి ఈవ్యాధులయందు జఠరాగ్నిని ముఖ్యముగ కాపాడవలెను.

మూ. దుర్నామ్నాం సాధనోపాయ శ్చతుర్ధా పరికీర్తితః
భేషజ క్షార శస్త్రాగ్ని సాధ్యత్వం యాప్యముచ్యతే. ౧౬౩

తా:—అర్శోవ్యాధులందు ఔషధప్రయోగము, క్షారకర్మ, శస్త్రకర్మ, అగ్నికర్మ అనునీనాల్గును సాధనోపాయములుగ జెప్పబడినవి. ఈ నాల్గింటిచే సాధ్యములుగానివి యాప్యములనబడును.

తిలాదిమోదకః

మూ. తిల భల్లాతకం పథ్యా గుడశ్చేతి సమాంశకమ్
దుర్నామశ్వాసకాసఘ్నం ప్లీహపాణ్డు జ్వరాపహమ్. ౧౬౪

తా:—నల్లనువ్వులు, శుద్ధిజేసిన జీడిగింజలు, కరకవలువు, బెల్లము వీనిని సమభాగములుగ గ్రహించి మర్దించిగుటికలు చేసి సేవించినయెడల అర్శస్సు, శ్వాస, కాస, ప్లీహరోగము, పాండు, జ్వరము ఇవి నశించును.

మరీచాదిమోదకః

మూ. మరిచ మహౌషధ చిత్రక సూరణభాగా యథోత్తరం ద్విగుణాః
సర్వసమో గుడభాగస్సేవ్యోఽయం మోదకః ప్రసిద్ధఫలః ౧౬౫

తా:—మిరియాలు ఒక భాగము, శుంఠి రెండుభాగములు, చిత్రమూలము నాలుగుభాగములు అడవికంద యెనిమిదిభాగములు వీనినన్నిటిని చూర్ణించి చూర్ణమునకు సమముగ బెల్లమును చేర్చి మోదకములుచేసి సేవించినయెడల అర్శోవ్యాధి నశించును. ఈయోగము విశేష గుణప్రదముగనుండును.

ప్రాణదో మోదకః

మూ. తాలీసజ్వలనోషణా స్సచవికా స్తుల్యాద్విభాగా భవే
త్కృష్ణామూల సమన్వితా త్రిపలికా శుణ్ఠీ చతుర్జాతకమ్

స్యాన్ముష్టిప్రమితం గుడత్రిగుణితై రేభిః కృతామోదకాః
కాస శ్వాస గదాగ్ని మాన్ద్య గుదజప్లీహ ప్రమేహాపహాః. ౧౬౬

తా:—తాలిసపత్రి, చిత్రమూలము, మిరియాలు, చవ్యము ఇవి ఒక్కొకభాగము పిప్పళ్ళు, మోడి ఇవి రెండేసిభాగములు, శుంఠి మూడుభాగములు, చాతుర్జాతకములు ఒక్కొక్కభాగము, ఇటులగ్రహించి చూర్ణించి చూర్ణమునకు మూడింతలు బెల్లమును పాకముబట్టి పై చూర్ణమునవైచి మోదకములుచేసి సేవించినయెడల శ్వాసకాసలు, అగ్నిమాంద్యము, అర్శస్సు; ప్లీహారోగము, ప్రమేహము ఇవినశించును.

కాఙ్కాయనగుటికా

మూ. పథ్యాదలస్య పలపఞ్చక మేకమేవ
మేకం పలంతు మరిచాదపి జీరకస్య
కృష్ణా తదుద్భవజటాచవికాగ్నిశుణ్ఠ్యః
కృష్ణాదిపఞ్చకమిదం పలతః ప్రవృద్ధమ్. ౧౬౭

పలాష్టభల్లాతక సమ్ప్రియుక్తః
కన్దస్త్వరుష్కరఫలా ద్విగుణః ప్రకల్ప్యాః
స్యాద్యావశూక కుడవార్ధమత స్సమస్తై
ర్యోజ్యోగుడో ద్విగుణితో వటకీకృతశ్చ. ౧౬౮

కాఙ్కాయనేన మునినా వటకః కిలాయ
ముక్తః ప్రజాహితతమేన గుదామయఘ్నః
క్షారాగ్నిశస్త్రసతనై రపి యే నసిద్ధాః
సిధ్యన్త్యనేన వటకేన గుదామయాస్తే. ౧౬౯

తా:—కరకవలుపు అయిదు పలములు, మిరియాలు, జిలకర ఇవి ఒక్కొకపలము, పిప్పళ్ళు ఒక పలము, మోడి రెండు పలములు, చవ్యము మూడు పలములు, చిత్రమూలము నాలుగు పలములు, శుంఠి ఆయిదు పలములు, శుద్ధిచేసిన జీడిగింజలు యెనిమిది పలములు, అడవికంద పదునారు పలములు, యవక్షారము రెండు పలములు, వీని నన్నిటిని చూర్ణించి చూర్ణమునకు రెండింతలు బెల్లమునుచేర్చి మోదకములుజేసి సేవించవలయును. ఈ యోగము లోకోపకారముకొరకు కాంకాయన మహర్షిచే చెప్పబడినది. శస్త్రక్షారాగ్ని కర్మల చేతనుకూడ ' సాధ్యముకాని అర్శోరోగములు ' ఈ యౌషధ ప్రయోగముచే తప్పక నశించును.

సూరణమోదకః

మూ. చిత్రకస్య పలంత్వేకం ద్విపలం సూరణస్యచ
పలార్ధం నాగరస్యాపి మరిచం కోలమాత్రికమ్. ౧౭౦

భల్లాతకం కణామూలం విడఙ్గం త్రిఫలా కణా
తాలీససహితాన్సర్వా నక్షమాత్రా న్ప్రయోజయేత్. ౧౭౧

ద్వేపలే వృద్ధదారస్య తాలమూల్యాః పలం భవేత్
త్వగేలామరిచాంశాచ సర్వానేకత్ర చూర్ణయేత్. ౧౭౨

గుడేన మర్దయిత్వాతు ద్విగుణేనేహ బుద్ధిమాన్
మోదక స్సూరణోనామ త్వక్షమాత్ర ప్రమాణతః. ౧౭౩

ఉపయుక్తో నిహన్త్యాశు గుదకీలాన్నసంశయః
అగ్నివృద్ధికరః పుంసాం సేవ్యమానో మహాగుణః. ౧౭౪

తా:—చిత్రమూలము ఒక పలము, అడవికంద రెండు పలములు, శుంఠి అరపలము, మిరియాలు అర్ధకర్షము, శుద్ధిచేసిన జీడిగింజలు, మోడి, విడంగములు, త్రిఫలములు, పిప్పళ్ళు, తాళిసపత్రి ఇవి ఒక్కొక్కము కర్షము, వృద్ధదారు రెండుపలములు, నేలతాడిగడ్డలు ఒకపలము, లవంగపట్ట, యాలకులు ఇవి ప్రత్యేక అర్ధకర్షము, వీని నన్నిటిని చూర్ణించి చూర్ణమునకు రెండింతలు గుడమును చేర్చి మోదకములుజేసి కర్షపరిమాణము సేవించినయెడల అర్శోవ్యాధులు వెంటనే నశించి అగ్నిదీప్తి కలుగును.

ద్వితీయస్సూరణమోదకః

మూ. శుష్కాత్సూరణకన్దతోఽర్ధమిలితం వ్యోషం తథా చిత్రకమ్
శ్రేష్ఠా జీరక రామఠం సమలవం దీప్యాజమోదాన్వితమ్
సర్వస్యాష్టిక సిన్ధుజం పరిభవే న్నిమ్బుద్రవై శ్వాసరమ్
సిద్ధస్సూరణమోదకో గదహర శ్రేష్ఠో భవేత్ప్రాణినామ్. ౧౭౫

శూలం ; సంగ్రహణీగదం త్వతిసృతిం దుష్టాం ప్రవాహీం జయే
ద్దీప్తాగ్నింకురుతే బలంవితనుతే గుల్మప్రణాశం తథా
అర్శాంస్యుద్ధతమారుతామయహరో బాలేచ వృద్ధే హితో
గర్భిణ్యాశ్చ నశస్యతే నసిపుష్టై ర్నో రక్తపిత్తేఽపిచ. ౧౭౬

తా:—ఎండిన అడవికంద చూర్ణము నాలుగున్నరపలముగను, త్రికటుకములు, చిత్రమూలము త్రిఫలములు, జిలకర, పొంగించిన ఇంగువ, వాము, కురాసానివాము వీనిని ప్రత్యేకమొక్కొకపలము చొప్పునగ్రహించి చూర్ణముచేసి మొత్తము చూర్ణమునకు నాల్గవవంతు సైంధవలవణమును జేర్చి నిమ్మకాయరసముచే నొక దినము మర్దించి మోదకములుచేసి బలానుసారముగ సేవించినయెడల శూల, సంగ్రహణి, అతిసారము, ప్రవాహిక, గుల్మము, క్రూరమైన అర్శస్సు, వాతవ్యాధులు వీనిని హరించి అగ్నిదీప్తిని కలిగించును. ఇయ్యది బాలురకును వృద్ధులకును కూడ హితకరముగనుండును. గర్భిణీస్త్రీలు, రక్తపిత్తరోగులు నీ యౌషధమును సేవించరాదు.

సూరణపుటపాకః

మూ. మృల్లిప్తం సౌరణం కన్దం పక్త్వాగ్నౌ పుటపాకవత్
దద్యా త్సతైలలవణం దుర్నామ వినివృత్తయే. ౧౭౭

సౌరణం కన్దమాదాయ పుటపాకేన పాచయేత్
స తైలగుడసంయుక్తో రసశ్చార్శోవికారనుత్. ౧౭౮

తా:—అడవికందను పరిభాషాను సారముగ పుటపాకముచేసి రసముతీసి తిలతైలమును సైంధవలవణమును చేర్చి అర్శోవ్యాధియందు సేవించవలయును.

పైప్రకారమే అడవికందను పుటపాకముచేసి నువ్వునూనెను బెల్లమునుకలిపి సేవించినను రక్తార్శస్సు నశించును.

బాహుశాలగుడః

మూ. ఇన్ద్రవారుణికా ముస్తా శుణ్ఠీ దన్తీ హారీతకీ
త్రివృత్సరీ విడఙ్గాని గోక్షుర శ్చిత్రక స్తథా. ౧౭౯

తేజోహ్వాచ ద్వికర్షాణి పృథగ్ద్రవ్యాణి కారయేత్
సూరణస్యపలాన్యష్టౌ వృద్ధదార శ్చతుష్పలమ్. ౧౮౦

చతుష్పలంస్యాద్భల్లాతం క్వాథయే త్సర్వమేకతః
జలద్రోణే చతుర్థాంశం గృహ్ణీయా త్క్వాథముత్తమమ్. ౧౮౧

క్వాథ్యద్రవ్యా త్త్రిగుణితం గుడంక్షిప్త్వా పునఃపచేత్
సమ్యక్పక్వఇచ్చితం జ్ఞాత్వా చూర్ణాన్యేతాని దాపయేత్. ౧౮౨

చిత్రక స్త్రివృతా దన్తీ తేజోహ్వా పలికాః పృథక్
పృథక్త్రిపలికాః కార్యా వ్యోషైలా మరిచత్వచః. ౧౮౩

నిక్షిపేన్మధుశీతేచ తస్మిన్ప్రస్థప్రమాణకమ్
ఏవం సిద్ధోభవేచ్ఛ్రీమా న్బాహుశాలో గుడశ్శుభః. ౧౮౪

జయేదర్శాంసి సర్వాణి గుల్మాన్వాతోదరం తథా
ఆమవాతం ప్రతిశ్యాయం గ్రహణీ క్షయపీనసాన్
హలీమకం పాణ్డురోగం ప్రమేహంచ రసాయనమ్. ౧౮౫

తా:—వెఱ్రిపుచ్చవేరు, తుంగగడ్డలు, శుంఠి, దంతీమూలము, కరకవలుపు, తెగడవలుపు కచోరాలు, వాయువిడంగాలు, పల్లేరుకాయలు, చిత్రమూలము, తేజోహ్వా, (మాల్కాంగినిపట్ట) ఇవి రెండేసి కర్షములు, ఎండినఅడవికందముక్కలు యెనిమిదిపలములు, వృద్ధదారు నాలుగుపలములు, శుద్ధిజేసిన జీడిగింజలు నాలుగుపలములు, వీనినన్నిటిని ఒక ద్రోణము జలమునందువైచి నాల్గవభాగము మిగులునటుల కషాయముకాచి వడియగట్టి పై కషాయ ద్రవ్యమునకు మూడురెట్లు బెల్లమును చేర్చి పాకముపట్టి అందు చిత్రమూలము, తెగడవలుపు, దంతీమూలము, మాల్కాంగినిపట్ట ఇవి ప్రత్యేక మొక్కొక్క పలము. త్రికటుకములు, యాలకులు, మిరియాలు, లవంగపట్ట ఇవి ప్రత్యేకము మూడేసి పలములు, వీనిని చూర్ణించి పై పాకమునందు కలిపి లేహ్యపాకముగచేసి చల్లారినపిమ్మట ఒక ప్రస్థము తేనెను కలిపి బలానుగుణముగ సేవించినయెడల, అర్శస్సులు, గుల్మము, వాతవ్యాధులు. ఉదరవ్యాధులు, ఆమవాతము, ప్రతిశ్యాయము, గ్రహణి, క్షయ, పీనస, హలీమకము, పాండు, ప్రమేహము ఇవి నశించును. దీనిని బాహుశాలగుడమందురు. ఇయ్యది రసాయనగుణము కలది,

అగస్తిమోదకః.

మూ. హరీతకీనాంత్రిపలం త్రీణ్యాప్రమాణి కటుత్రికం
త్వక్పత్రకఞ్చార్ధపలం గుడస్యాష్టపలం మతమ్. ౧౮౬

అగస్తిమోదకానేతా న్కల్పితాన్ప్రాతి భక్షయేత్
శోఫార్శోగ్రహణీదోష కాసోదావర్తనాశనాన్. ౧౮౭

తా:—కరకపలుపు మూడు పలములు త్రికటుకములు మూడుపలములు, లవంగపట్ట, ఆకుపత్రి ఇవిఒక్కొక్కటి అర్ధపలము ఇటులవీనిని గ్రహించిచూర్ణించి అందుబెల్లమునుయెనిమిదిపలములుకలిపి మోదకములుచేసి సేవించినయెడల శోఫ, అర్శోరోగము, గ్రహణి, కాస, ఉదావర్తము ఇవి నశించును.

లఘుసూరణమోదకః

మూ. కణా మరిచ విశ్వాగ్ని సూరణైస్తు గుడైః క్రమాత్
ద్విగుణైర్మోదకోఽర్శోఘ్నః పరం పాచనదీపనః ౧౮౮

తా:— పిప్పళ్ళు ఒకభాగము, మిరియాలు రెండుభాగములు, శుంఠి నాలుగుభాగములు చిత్రమూలముయెనిమిదిభాగములు, అడవికందపదహారుభాగములు ఇటులగ్రహించిచూర్ణించి బెల్లముముప్పది రెండుభాగములుచేర్చిమోదకములుజేసి సేవించినయెడలఅర్శోరోగమునశించి దీపనపాచనములుకలుగును.

బృహద్భల్లాతకలేహః

మూ. సుపక్వభల్లాతఫలాని సమ్యగ్ద్విధావిధాయాఽఢకసమ్మితాని
విపాచ్య తోయేన చతుర్గుణేన చతుర్థశేషే వ్యపనీయ తాని. ౧౮౯

పునఃపచేత్క్షీరచతుర్గుణేన ఘృతాంశయుక్తేన ఘనంయథాస్యాత్
సితోపలాషోడశభిః పలైశ్చ విమర్ద్య సంస్థాప్య దినానిసప్త. ౧౯౦

తతః ప్రయోజ్యాగ్నిబలేన మాత్రాం
జయే ద్వికారానఖిలా న్గుదోత్థాన్.
కచాన్సునీలా న్ఘనకుఞ్చితాగ్రాన్
సుపర్ణదృష్టిఞ్చ శశాంకకాన్తిమ్. ౧౯౧

జవంహయానాం బలముత్తమఞ్చ స్వరంమయూరస్య హుతాశదీప్తిం
స్త్రీవల్లభత్వం వివిధప్రభావం నీరోగతాం ద్విత్రిశతాయుషఞ్చ. ౧౯౨

నచాన్నపానే పరిహార్యమస్తి నచాఽతపే నాధ్వనిమైథునేచ
ప్రయోగకాలే సకలామయానాం రాజాధిరాజశ్చ రసాయనానామ్.

తా:—చక్కగాపండిన జీడిగింజలను ఒకఆఢకముగ్రహించిశుద్ధిజేసి ఒక్కొకదాని నిరెండుగ కత్తిరించి నాలుగురెట్లజలమునందువైచి నాల్గవభాగము మిగులునటుల కషాయముకాచివడియకట్టి ఆకషాయమునకు నాలుగింతలు ఆవుపాలును ఒకప్రస్థము గోఘృతమునుకలిపి చిక్కనగువరకు పక్వముచేసి పదునారుపలముల కలకండపొడిని వైచి బాగుగకలియబెట్టవలయును. ఇటులసిద్ధమైన ఔషధమును యేడుదినములు ధాన్యరాశిలోనుంచి పిమ్మట అగ్నిబలానుసారముగ సేవించినయెడల సమస్తార్శస్సులు నశించును. ఇయ్యదిరసాయన విధానముగ సేవింపబడినయెడల వెంట్రుకలను నల్లగను దట్టముగను జేయును. గరుత్మంతునిదృష్టివంటి దృష్టిని, చంద్రునివంటికాంతిని, గుఱ్ఱపువేగమును, బలమును, నెమలిస్వరమువంటి కంఠస్వ

రమును, అగ్నిదీప్తిని, స్త్రీవల్లభత్వమును, ఆరోగ్యమును రెండుమూడువందలసంవత్సరముల ఆయుస్సును కలిగించును. ఈయౌషధసేవనకాలమునందు అన్నపానములయందుగాని, ఎండ గాలి త్రోవనడచుట వీని యందుగాని మైథునమునందుగాని నియమములేకనే స్వేచ్ఛాహార విహారులుగనుండవచ్చును. ఇయ్యది సమస్తవ్యాధులను పోగొట్టునట్టి రసాయనరాజము.

అర్శసిశర్కరాసవః

మూ. దురాలభాయాః ప్రస్థంచ చిత్రకస్య వృషస్యచ
పథ్యామలకయోశ్చైవ పాఠాయా నాగరస్యచ. ౧౯౪

దద్యాద్ద్విపలికాన్భాగాన్ జలద్రోణే విపాచయేత్
పాదశేషే రసే పూతే సుశీతే శర్కరాశతమ్. ౧౯౫

దత్త్వా కుమ్భే దృఢే స్థాప్యం మాసార్ధం ఘృతభాజనే
ప్రలిప్తే పిప్పలీ చవ్య ప్రియఙ్గు మధుసర్పిషా. ౧౯౬

తస్యమాత్రాం పిబేత్కాలే శార్కరస్య యథాబలమ్
అర్శాంసిగ్రహణీరోగ ముదావర్త మరోచకమ్. ౧౯౭

శకృన్మూత్రానిలోద్గార విబన్ధానగ్నిమార్దవమ్
హృద్రోగం పాణ్డురోగఞ్చ సర్వరోగా న్ప్రణాశయేత్. ౧౯౮

తా:—దురదగొండివేళ్ళు ఒక ప్రస్థము, చిత్రమూలము, అడ్డసరము, కరకపలుపు, ఉసిరిక వరుగు, విషబొద్ది, శుంఠి ఇవి ప్రత్యేకము రెండేసిపలములు, వీని నన్నిటిని ఒక ద్రోణము జలమునందు వైచి, నాలవ భాగము మిగులునటుల కషాయముకాచి వడియకట్టి చల్లారిన పిమ్మట అందునూరు పలముల చక్కెరను కలిపి పిప్పళ్ళు, చవ్యము, ప్రేంకణము వీని చూర్ణమును తేనె, నెయ్యి వీనితోనూరి నేతితో మాగినకుండను లోపలపూసి అందుపై శర్కరా సహితమైన కషాయమును పోసి యథావిధిగ సంధిబంధనముచేసి పదునైదు దినములుంచి పిమ్మట ఆసవమును గ్రహించి బలానుసారముగ సేవించినయెడల అర్శస్సులు, గ్రహణి, ఉదావర్తము, అరుచి, మలబంధము, మూత్రబంధము, అపానవాతమువెడలకుండుట, ఉద్గారము వెడలకుండుట, అగ్నిమాంద్యము, హృద్రోగము, పాండురోగము మొదలగు సర్వరోగములను నశించును.

ద్రాక్షాసవః.

మూ. ద్రాక్షాపలశతం దత్త్వా చతుర్ద్రోణేఽమ్భసః పచేత్
ద్రోణశేషే రసే తస్మిన్పూతే శీతే ప్రదాపయేత్ ౧౯౯

శర్కరాయా స్తులాం దత్వా తత్తుల్యం మధున స్తథా
పలానిసప్త ధాతక్యా స్థాపయే దాజ్యభాజనే ౨౦౦

జాతీ లవఙ్గ కఙ్కోల లవలీఫలచన్దనైః
కృష్ణా త్రిగన్ధసంయుక్తై ర్భాగై రర్ధపలాంశకైః ౨౦౧

త్రిసప్తాహా ద్భవేత్పేయా తస్యమాత్రా యథాబలమ్
నామ్నా ద్రాక్షాసవో హ్యేష నాశయే ద్గుదకీలకాన్. ౨౦౨

శోషారోచకహృత్పాణ్డు రక్తపిత్త భగన్దరాన్
గుల్మోదరకృమిగ్రన్థి క్షత శోష జ్వరాన్తకృత్
వాతపిత్తప్రశమనః శస్తశ్చ బలవర్ణకృత్ ౨౦౩

తా:—నూరుపలముల ద్రాక్షను నాలుగు ద్రోణముల నీటియందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి చల్లారినపిమ్మట నేతితో మాగిన కుండలో పోసి అందు చక్కెర నూరుపలములు, తేనె నూరుపలములు, ధాతకీపుష్పము యేడుపలములును, జాజికాయలు, లవంగాలు, తక్కోలాలు, యాలక్కాయలు, చందనము, పిప్పళ్ళు, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి ఇవిప్రత్యేకము అరపలము వంతునను గ్రహించి వీనినిపొడిచేసి అన్నిటి నొకటిగకలిపి సంధిబంధము గావించి ఇరువదియొక్క దినము అట్లేఉంచి పిమ్మట ఆసవమును గ్రహించి బలానుసారముగ సేవించినయెడల అర్శోరోగములు, క్షయ, అరుచి, హృద్రోగము, పాండు, రక్తపిత్తము, భగందరము, గుల్మము, ఉదరము, క్రిమిరోగము, గ్రంథులు, ఉరక్షతము, క్షయజ్వరము, వాతపిత్తప్రకోపము వీనిని పోగొట్టి శరీరమునకు బలమును వర్ణమును కలిగించును.

సమశర్కరచూర్ణమ్.

మూ. శుణ్ఠీ కణా· మరిచ నాగ దల త్వగేలం
చూర్ణీకృతం క్రమవివర్ధిత మూర్ధ్వమన్త్యాత్
ఖాదేదిదం సమసితం గుదజాగ్నిమాన్ద్య
గుల్మోదరశ్వయథు పాణ్డుగుదోద్భవేషు. ౨౦౪

తా:—శుంఠి యేడుభాగములు, పిప్పళ్ళు ఆరుభాగములు, మిరియాలు అయిదుభాగములు, నాగకేసరాలు నాలుగు భాగములు, ఆకుపత్రి మూడుభాగములు, లవంగపట్ట రెండుభాగములు, ఏలకులు ఒకభాగము, వీనిని సూక్ష్మచూర్ణముచేసి చూర్ణమునకు సమానముగ చక్కెరను చేర్చి బలానుసారముగ సేవించినయెడల అర్శస్సు, అగ్నిమాంద్యము, గుల్మము, ఉదరము, వాపు, పాండురోగము, గుదస్థానమునజనించు ఇతరవ్యాధులు ఇవి నశించును.

వ్యోషాద్యంచూర్ణమ్.

మూ. వ్యోషాగ్న్యరుష్కర విడఙ్గ తిలాభయానామ్
చూర్ణం గుడేనసహితం సతతం ప్రయోజ్యమ్
దుర్నామ శోఫ గర కుష్ఠ శకృద్విబన్ధ
మగ్నేర్జయత్యబలతాం కృమిపాణ్డుతాఞ్చ. ౨౦౫

య:—త్రికటుకములు, చిత్రమూలము, శుద్ధిజేసిన జీడిగింజలు, వాయు విడంగములు, నువ్వులు, కరకవలుపు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి చూర్ణమునకు సమముగ బెల్లమును చేర్చి సేవించిన యెడల అర్శస్సు, వాపు, గరదోషము, కుష్ఠము, మలబంధము, అగ్నిమాంద్యము, కృమిరోగము, పాండురోగము ఇవి నశించును.

వ్యోషాదిగుటికా

మూ. గుడ వ్యోష వరా నేల్ల తిలారుష్కర చిత్రకైః
అర్శాంసి హన్తి గుటికా త్వగ్వికారఞ్చ శీలితా. ౨౦౬

తా:—త్రికటుకములు, త్రిఫలములు. వాయువిడంగాలు, నువ్వులు, శుద్ధిజేసిన జీడిగింజలు. చిత్రమూలము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఈ చూర్ణమునకు రెండింతలు బెల్లమును చేర్చి. గుటికలుచేసి సేవించినయెడల అర్శోరోగము, చర్మవ్యాధులు నశించును.

మూ. గుడేనశుణ్ఠీ మథవోపకుల్యాం పథ్యాం తృతీయా మథ దాడిమఞ్చ
ఆమేష్వజీర్ణేషు గుదామయేషు వర్చోవిబన్ధేషుచ నిత్యమద్యాత్. ౨౦౭

తా:—బెల్లమును శుంఠినిగాని, బెల్లమును పిప్పళ్ళనుగాని, బెల్లమును కరక్కాయవలుపునుగాని, బెల్లమును దానిమ్మకాయ చెక్కలనుగాని, ఆమాజీర్ణము అర్శోవ్యాధి మలబంధము వీనియందు నిత్యమును సేవించుచుండవలయును.

మూ. శర్కరయాయుతసూరణకన్దః కుఞ్జరకేసరమేవ తథాఽన్యత్
క్షౌద్రయుతం నవనీతమథోవా సూదనకారణ మర్శస ఏవ. ౨౦౮

తా:—అడవికంద చూర్ణమునందుగాని, నాగకేసరముల చూర్ణమునందుగాని చక్కెరనుకలిపి సేవించినను వెన్న తేనె ఈరెండునుకలిపి సేవించినను అర్శోవ్యాధినశించును.

కోకవమ్మ్యాదిచూర్ణమ్.

మూ. సమూలపత్రకోకమ్మ్యం పలద్వయమితం శుభమ్
భల్లాతఫలమజ్జాయా మరిచస్యపలం పలమ్. ౨౦౯

ఏతచ్చూర్ణీకృతం సూక్ష్మం భక్షయేత్కర్షసమ్మితమ్
అర్శోఽఙ్కురాన్నిహన్త్యాశు సబాహ్యాభ్యన్తరానపి. ౨౧౦

తా:—రెండుపలములు కోకంబను (అమ్లవిశేషము మహారాష్ట్రులు 'కోకం' అనిఅందురు) సమూలము, శుద్ధిచేసినజీడిగింజలు ఒకపలము, మిరియాలు ఒకపలము వీనినిచూర్ణించి కర్షప్రమాణము సేవించినయెడల లోపలివళియందు జనించిన అర్శస్సులును వెలుపల జనించిన అర్శస్సులును శీఘ్రముగ నశించును.

మూ. దుస్స్పర్శకేనబిల్వేన యవాన్యా నాగరేణవా
ఏకైకేనాపిసంయుక్తా పాఠా హన్త్యర్శసాం రుజమ్. ౨౧౧

తా:—దురదగొండివేరు, మారేడుగుజ్జు, వాము, శుంఠి ఈనాలుగింటిలో దేనితో గాని విషబొద్దినికలిపి చూర్ణించి సేవించినయెడల అర్శోవ్యాధులునశించును.

అపామార్గబీజయోగః.

మూ. అపామార్గస్యబీజానాం కల్కం తణ్డులవారిణా
పీతం రక్తార్శసాంనాశం కురుతే నాత్రసంశయః. ౨౧౨

తా:—ఉత్తరేణుగింజల కల్కమును తండులోదకముతో కలిపి సేవించినయెడల రక్తార్శసు నిస్సంశయముగ నశించును.

మూ. చన్దన కిరాతతిక్తక ధన్వయవాసా స్సనాగరాః క్వథితాః
రక్తార్శసాం ప్రశమనా దార్వీత్వగుశీర నిమ్బాశ్చ. ౨౧౩

తా:—చందనము, నేలవేము, దురదగొండివేళ్ళు, శుంఠి వీనికషాయమును గాని, మ్రానిపసుపు, లవంగపట్ట, వట్టివ్రేళ్ళు, వేపపట్ట వీనికషాయమును గాని సేవించినయెడల రక్తార్శస్సు శమించును.

మూ. విడ్విబన్ధే హితం తక్రం యవానీ విశ్వసంయుతమ్
నప్రరోహన్తి గుదజాః ప్రాయస్తక్రసమాహతాః. ౨౧౪

తా:—అర్శోవ్యాధియందు మలబంధము కలిగియున్నయెడల వాము శుంఠి వీనిచూర్ణమును కలిపిన మజ్జిగను త్రాగవలయును. తక్రప్రయోగముచే నశించిన గుదాంకురములు మరల జనించవు.

మూ. యోజాతో గోరసః క్షీరాద్వహ్నిమూలావచూర్ణితాత్
పిబంస్తమేవ తేనైవ భుఞ్జానో గుదజాఞ్జయేత్ ౨౧౫

య:—చిత్రమూల చూర్ణమును పాలలోవైచికాచి పెరుగుచేసి చిలికిన మజ్జిగను త్రాగుటయందును అన్నమునందునుకూడ ఉపయోగించుచుండినయెడల అర్శోవ్యాధులు నశించును.

తక్రయోగః

మూ. పిబేదహారహస్తక్రం నిరన్నోవా ప్రకామతః
సప్తాహంవా దశాహంవా మాసార్ధం మాసమేవవా
బలకాలవికారజ్ఞో భీషక్తక్రం ప్రయోజయేత్ ౨౧౬

య:—అర్శోరోగులకు ఇతరాహారమేదియు నొసంగక కేవలము తక్రమునే తృప్తిగ యేడు దినములుగాని, పది దినములుగాని పదునైదుదినములుగాని, మాసముగాని,బలకాలాదులనెరింగిన వైద్యుడు పానముచేయించవలయును.

మూ. హారీతకీం తక్రయుతాం త్రిఫలాంవా ప్రయోజయేత్
చిత్రకం హపుషాం హిఙ్గు దద్యాద్వా తక్రసంయుతమ్
పఞ్చకోలకయుక్తంవా తక్రేణైవ ప్రదాపయేత్ ౨౧౭

తా:—మజ్జిగలో కరక్కాయచూర్ణమునుగాని, త్రిఫలచూర్ణమునుగాని, చిత్రమూలము, బోడతరము, ఇంగువ వీని చూర్ణమునుగాని, పంచకోలములచూర్ణమునుగాని కలిపి అర్శోరోగుల కొసంగవలయును.

మూ. త్వచంచిత్రకమూలస్య పిష్ట్వా కుమ్భం ప్రలేపయేత్
తక్రంవా దధివా తత్ర జాతమర్శోహరం పిబేత్
తక్రేణార్శాంసి హన్యన్తే ముసలీకటుకాగ్నినా. ౨౧౮

తా:—చిత్రమూలము వలుపును నీటితో నూరి కల్కముచేసి కుండకుపూసి ఆకుండలో కాచిన పాలను పోసిచేసిన పెరుగునుగాని మజ్జిగనుగాని పానముచేసినయెడల అర్శోరోగము నశించును. నేలతాడిగడ్డలు, కటుకరోహిణి, చిత్రమూలము వీనిచూర్ణమును మజ్జిగలోకలిపి సేవించినను అర్శోరోగము నశించును.

మూ. అరలుత్వగగ్నిసనురేన్ద్రియవాం శ్చిరిబిల్వసైన్ధవ శుణ్ఠియుతాః
మథితేనపిబేద్యదిసప్తదినం గుగజాని పతన్తి సమూలబలాః. ౨౧౯

తా:—దుండిగపువేర, లవంగపట్ట, చిత్రమూలము, కొడిశపాలగింజలు, కానుగగింజలు, సైంధవలవణము, శుంఠి వీని చూర్ణమును మజ్జిగతో కలిపి యేడుదినములు సేవించినయెడల అర్శస్సులు మొదళ్లు ఊడిపడిపోవును.

హపుషాదితక్రారిష్టః

మూ॰ హపుషా కుఞ్చికా ధాన్య మజాజీ కారవీ శటీ
పిప్పలీ పిప్పలీమూలం చిత్రకో గజపిప్పలీ. ౨౨౦

యవానీ చాజమోదాచ తచ్చూర్ణం తక్రసంయుతమ్
మన్దామ్లకటుకం విద్వాన్స్థాపయే ద్ఘృతభాజనే. ౨౨౧

వ్యక్తామ్లకటుకంజాతం తక్రారిష్టం కటుప్రియమ్
ప్రపిబేన్మాత్రయా కాలే త్వన్నస్యతృషితస్తథా. ౨౨౨

దీపనం రోచనం వర్ణ్యం కఫవాతానులోమనమ్
గుదశ్వయథుకణ్డ్వార్తి నాశనం బలవర్ధనమ్. ౨౨౩

తా.—బోడతరము, మెంతులు, ధనియాలు, జిలకర, నల్లజిలకర, కచోరాలు, పిప్పళ్ళు, మోడి, చిత్రమూలము, గజపిప్పళ్ళు, వాము, కురాసానివాము వీనినిచూర్ణించి చూర్ణమునకు పదిరెట్లు మజ్జిగను నేతితోమాగిన కుండయందుబోసి, అన్నిటినొకటిగకలిపి సంధిబంధముచేసి, ఆమ్లకటురసములు జనించువరకునుంచి వడకట్టి అన్నపానములందు బలానుసారముగ సేవించవలయును. ఈతక్రారిష్టము అగ్నిదీప్తిని రుచిని శరీరవర్ణమును బలమును కలిగించును. కఫవాతములకు అనులోమగతిని కలిగించును. గుదమునందువాపును, దురదను, నొప్పిని పోగొట్టును.

ఘృతాని

చవ్యాదిఘృతమ్

మూ॰ చవ్యం త్రికటుకం పాఠా క్షారం కుస్తుమ్బురూణిచ
యవానీ పిప్పలీమూల ముభేచ బిడసైన్ధవే॥ ౨౨౪

చిత్రకం బిల్వముభయాం పిష్ట్వా సర్పిర్విపాచయేత్
శకృద్వాతానులోమార్థం జలే దధ్ని చతుర్గుణే ౨౨౫

ప్రవాహికాం గుదభ్రంశం మూత్రకృచ్ఛ్రం పరిస్రవమ్
గుదవఙ్క్షణశూలఞ్చ ఘృతమేత ద్వ్యపోహతి॥ ౨౨౬

తా:—చవ్యము, త్రికటుకములు, విషబొద్ది, యవక్షారము, ధనియాలు, వాము, మోడి,బిడా

లవణము, సైంధవలవణము, చిత్రమూలము, మారేడుగుజ్జు, కరకవలుపు వీనినికల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవునేతిని నేతికి నాలుగింతలు నీళ్ళను, ఆవుపెరుగును చేర్చి ఘృతపక్వముగకాచి వడియకట్టి సేవించినయెడల మలము అపానవాతము వీనికిఅనులోమగతిని గలిగించును. మఱియు ప్రవాహికా, గుదభ్రంశము, మూత్రకృచ్ఛ్రము అతిసారము గుదమునందును గజ్జలయందును శూల వీనినిపోగొట్టును.

శుణ్ఠీఘృతమ్

మూ. త్రింశత్పలానిశుణ్ఠీనాం జలద్రోణే విపాచయేత్
తేనపాదావశేషేణ కల్కే తాసాం పచేద్ఘృతమ్. ౨౨౭

దుర్నామశ్వాసకాసఘ్నం ప్లీహపాణ్డ్వామయాపహమ్
విషమజ్వరశాన్త్యర్థం తృష్ణారోచకనాశనమ్. ౨౨౮

శుణ్ఠీఘృతమిదం ఖ్యాతం కృష్ణాత్రేయేణ పూజితమ్
నాగరేణ జలేపక్వం వస్తికుక్షిగదాపహమ్. ౨౨౯

తా:—ముప్పది పలములశుంఠిని ఒకద్రోణము జలమునందువైచి నాల్గవపాలు మిగులునటుల కషాయముకాచి వడియకట్టి కషాయమునకు నాల్గవవంతు ఘృతమును, ఘృతమునకునాల్గవవంతు శుంఠికల్కమును చేర్చి ఘృతపక్వముగ కాచవలయును. ఈఘృతము అర్శస్సు, శ్వాస, కాస, ప్లీహము, పాండురోగము, విషమజ్వరము, దప్పి, అరుచి వీనినిపోగొట్టును. ఇయ్యది కృష్ణాత్రేయునిచే జెప్పబడిన ప్రసిద్ధమైనశుంఠీఘృతము. ఈయౌషధము శుంఠికషాయమునందు పక్వముకాబడినందున విశేషముగ వస్తిరోగములను కుక్షిరోగములనుపోగొట్టును.

లఘుచవ్యాదిఘృతమ్.

మూ. చవ్య తిక్త కలిఙ్గాని శతాహ్వా లవణానిచ
సర్పిరర్శోవికారఘ్నం గ్రహణీ దీపనం పరమ్. ౨౩౦

తా:—చవ్యము, నేలవేము, కొడిశపాలపట్ట, సదాపాకు, పంచలవణములు వీనిని సమభాగములుగగ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు గోఘృతమును ఘృతమునకు నాలుగింతలు నీరును చేర్చి ఘృతపక్వముగకాచి వడియగట్టుకొనవలయును. దీనినిబలానుసారముగ సేవించినయెడల అర్శోరోగము, గ్రహణీరోగము ఇవినశించి అగ్నిదీప్తికలుగును.

హ్రీబేరాదిఘృతమ్.

మూ. హ్రీబేరముత్పలం లోధ్ర సమఙ్గా చవ్యచన్దనమ్
పాఠా సాతివిషా బిల్వం ధాతకీ దేవదారుచ. ౨౩౧

దార్వీత్వఙ్నాగరం మాంసీ ముస్తం క్షారో యవాగ్రజః
చిత్రకశ్చేతి పేష్యాణి చాఙ్గేరీ స్వరసేఘృతమ్. ౨౩౨

ఏకత్ర సాధయేత్సర్వం తత్సర్పిః పరమౌషధమ్
అర్శోతిసారగ్రహణీపాణ్డురోగే జ్వరేఽరుచౌ. ౨౩౩

మూత్రకృచ్ఛ్రే గుదభ్రంశే వస్త్యానాహప్రవాహికే
పిచ్ఛాస్రావేఽర్శసాంశూలే యోజ్యమేతత్త్రిదోషహృత్ ౨౩౪

తా:—కురువేరు. కలువగడ్డ, లొద్దుగపట్ట, మంజిష్ఠ, చవ్యము, చందనము, విషబొద్ది, అతివస, మారేడుగుజ్జు, ధాతకీపుష్పము, దేవదారు, మ్రానిపసుపు, లవంగపట్ట, శుంఠి, జటామాంసి, తుంగగడ్డలు, యవక్షారము, చిత్రమూలము వీనినన్నిటిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవునెయ్యి, నేతికి నాలుగింతలు పులిచింతాకురసమును గ్రహించి అన్నిటి నొకటిగ జేర్చి ఘృతపక్వముగ కాచి బలానుసారముగ సేవించినయెడల అర్శస్సు అతిసారము, గ్రహణి, పాండురోగము, జ్వరము, అరుచి, మూత్రకృచ్ఛ్రము, గుదభ్రంశము, పొత్తపొట్ట ఉబ్బరించుట, ప్రవాహిక, జిగట విరేచనములు, గుదాంకురములందలి శూల, త్రిదోషప్రకోపము ఇవి నశించును.

లేపాః

మూ. అర్కం పయ స్సుధాకాణ్ణం కటుకాలాబుపల్లవాః
కరజ్జో బస్తమూత్రేణ లేపనం శ్రేష్ఠమర్శసామ్. ౨౩౫

తా:—జిల్లేడుపాలు, జెముడుకాడలు, చేదుసార ఇగుళ్ళు, కానుగవేరు వీనిని మేకమూత్రముతో నూరి లేపముచేసినయెడల అర్శస్సులు నశించును.

మూ. సిన్ధూత్థం దేవదాల్యాశ్చ బీజం కాఞ్జికపేషితం
గుదాఙ్కురాన్ప్రలేపేన పాతయత్యచలానపి. ౨౩౬

తా:—సైంధవలవణము, దేవదాలిగింజలు, వీనిని కాంజికముతో నూరి లేపము చేసినయెడల కదలక లోతుగ వేరుబారియుండు అర్శస్సులనుకూడ పడిపోవునటులజేయును.

మూ. కృష్ణా శిరీషబీజార్క క్షీరైస్సామరసైన్ధవైః
హరిద్రా బుఃక్షవిడఙ్గజగోమూత్రైః పిప్పలీయుతైః
ఏతల్లేపత్రయం యోజ్యం శీఘ్రమర్శోవినాశనమ్
జ్యోతిష్కబీజకల్కేన లేపో రక్తార్శసాం హితః ౨౩౭

తా:—పిప్పళ్ళు, దిరిశనపుగింజలు వీనిని గాని, దేవదారు, సైంధవలవణము వీనినిగాని జిల్లేడు పాలతో నూరి పూసినను. పసుపు, ఎలుగుగొడ్డుమలము, గురిగింజలు, పిప్పళ్ళు వీనిని గోమూత్రముతో నూరి లేపముచేసినను గుదాంకురములు వెంటనే నశించును. మాల్కంగినీ గింజలను నీటితో నూరి కల్కముచేసి లేపముచేసినను రక్తార్శస్సు నశించును.

మూ. కోశాతకీ రజోఘర్షా న్నిపతన్తి గుదోద్భవాః
నిశా కోశాతకీచూర్ణం స్నుక్పయస్సైన్ధవాన్వితమ్
గోమూత్రేణ సమాయుక్తం లేపోదుర్నామనాశనః. ౨౩౯

తా:—చేదుబీరవేరుచూర్ణమును మొలలపైవేసి రుద్దినమొలలు మొలలుపడిపోవును. పసుపు, చేదుబీరవేరు చూర్ణము, బొంతజెముడుపాలు, సైంధవలవణము వీనిని గోమూత్రముతో నూరి లేపముజేసినను అర్శస్సులునశించును.

ధూపః

మూ. నృకేశాస్సర్పనిర్మోకో వృషదంశస్య చర్మచ
అర్కమూలం శమీపత్ర మర్శోభ్యో ధూపనంహితమ్. ౨౪౦

తా:—మనుష్యకేశములు, పాముకుబుసము, పిల్లిచర్మము, జిల్లేడువేరు, జమ్మిఆకు వీనిని పొడి జేసి ధూపము వేసినయెడల అర్శస్సులు నశించును.

మూ. రాలచూర్ణస్య తైలేన సార్షపేణ యుతస్యచ
ధూమదానేనయుక్త్యాఽర్శో రక్తస్రావో నివర్తతే. ౨౪౧

తా:—గుగ్గులు ఆవనూనె ఈ రెంటిని యుక్తిగ అర్శస్సులకు పొగవేసినయెడల రక్తస్రావమునశించును.

మూ. గోధూమపిష్టం పలమేవ హిఙ్గుశాణార్ధమారుష్కర మబ్ధిసంఖ్యం
స్యాద్ధూపదానా ద్గుదశూలనాశ స్స్యాత్సన్నిపాతో గుదసమ్భవానాం.

తా:—గోధుమపిండి ఒక పలము, ఇంగువ అర్ధశాణము, జీడిగింజలునాలుగు, వీని నన్నిటి నొకటిగనూరి మొలలకు పొగవైచినయెడల గుదస్థానమునందు శూలనశించి మొలలు పడిపోవును.

రసాః-నిత్యోదితరసః

మూ. విషరవిగగనాయసూతగన్ధం సమాంశమ్
సమహుతభుగథాఽఽర్ద్రికన్దకైః సప్తవారమ్
ప్రబలగుదజకీలం హన్తి నిత్యోదితస్సో
ఽనలహతిమలబన్ధం ముద్గమాత్ర స్ససర్పిః. ౨౪౩

తా:—శుద్ధిచేసిననాభి, తామ్రభస్మము, అభ్రకభస్మము, లోహభస్మము, శుద్ధరసము, శుద్ధగంధకము, చిత్రమూలము వీనిని సమభాగములుగ గ్రహించి అల్లపురసముచే యేడుభావనలుచేసి పెసరగింజలంత మాత్రలుచేసి ఘృతానుపానముతో సేవించిన యెడల ప్రబలమైన గుదాంకురములు, అగ్నిమాంద్యము, మలబంధము ఇవి నశించును.

అర్శఃకుఠారోరసః

మూ. భాగశ్శుద్ధరసస్య భాగయుగలం గన్ధస్యలోహాభ్రయోః
షడ్బిల్వాగ్నిహలోషణాభయరజో దన్తీచ భాగైః పృథక్
పఞ్చస్యుః స్ఫుటటఙ్కణస్యచ యవక్షారస్యసిన్ధూద్భవా
ద్భాగాః పఞ్చ గవాంజలం సువిమలం ద్వాత్రింశదేత త్పచేత్
స్నుగ్దుగ్ధఞ్చ గవాం జలావధి శనైః పిణ్డీకృతం తద్భవే
ద్ద్వౌమాషౌ గుదకీలకాననజటాచ్ఛేదే కుఠారోరసః. ౨౪౪

తా:—శుద్ధరసమొకభాగము, శుద్ధగంధకము రెండుభాగములు, లోహభస్మము మూడుభాగములు, అభ్రకభస్మము మూడుభాగములు, మారేడుగుజ్జు, చిత్రమూలము, శుద్ధిచేసిన నాగేటి పాలిగడ్డ, మిరియాలు, కరకవలుపు, దంతీమూలము, పొంగించిన వెలిగారము, యవక్షారము, సైంధవలవణము ఇవి ప్రత్యేకము అయిదేసి భాగములు ఇటుల గ్రహించి సంప్రదాయానుసారముగ చూర్ణించి అందు ఆవుపంచితము ముప్పదిరెండుభాగములు, జెముడుపాలు ముప్పదిరెండుభాగములు చేర్చి ముద్దయగువరకు పక్వముచేసి పిమ్మట నుండ్రిచి రెండుమాషముల యెత్తు ఔషధమును యుక్తానుపానముతో సేవించినయెడల గుదకీలము లను అరణ్యమును గొడ్డలివలె ఛేదించును.

పథ్యాపథ్యమ్.

మూ. కులిత్థా యవ గోధూమా శ్శాలయో రక్తభా హితాః
పునర్నవా సూరణఞ్చ తక్రం ధాత్రీ కపిత్థకమ్. ౨౪౫

నవనీతం తు వాస్తూకం పటోలం మరిచం తథా
మృగమాంస మజాదుగ్ధం వృన్తాకం కాఞ్జికం తథా
అర్శోరోగేతు పథ్యాని మునిభిః కథితానిచ. ౨౪౬

తా:—ఉలవలు, యవలు, గోధుమలు, ఎఱ్ఱవడ్లు, గలిజేరు, కందగడ్డ. మజ్జిగ, ఉసిరిక, వెలగపండు, వెన్న, చక్రవర్తిఆకు, పొట్లకాయ, మిరియాలు, జింకమాంసము, మేకపాలు, వంకాయ, కాంజికము, ఇవి అన్నియు అర్శోరోగమునందు పథ్యకరములు.

మూ. వేగావరోధః స్త్రీ పృష్ఠయాన ముత్కటకాసనం
యథాస్వం దోషలంచాన్న మర్శసః పరివర్జయేత్. ౨౮౭

తా:—వేగరోధము, స్త్రీసంభోగము, గుఱ్ఱము ఒంటె మొదలగువానిపై స్వారిజేయుట ఎచ్చుతగ్గులుగనుండు చోట కూర్చుండుట, ప్రకృతివిరుద్ధమైన అన్నపానములను భుజించుట. వీనినిఅర్శోరోగి వర్జించ వలయును.

అగ్ని మాన్ద్యనిదానమ్

తత్రసన్నికృష్టనిదాన పూర్వకోదరాగ్ని వికారానాహ:—

మూ. మన్దస్తీక్ష్ణోఽథ విషమ స్సమశ్చేతి చతుర్విధః
కఫపిత్తానిలాధిక్యా త్తత్సామ్యా జ్జాఠరోఽనలః ౧

తా:—జఠరాగ్ని కఫాధిక్యముచే మందాగ్నియనియు, పిత్తాధిక్యముచే తీక్ష్ణాగ్నియనియు, వాతాధిక్యముచే విషమాగ్నియనియు, దోషసామ్యముచే సమాగ్నిఅనియు నాలుగువిధములుగనుండును.

సమవిషమాద్యగ్నిలక్షణాన్యాహ

మూ. సమా సమాగ్నేరశితా మాత్రా సమ్య గ్విపచ్యతే
స్వల్పాఽపి నైవమాన్దాగ్నే ర్విషమాగ్నేస్తు దేహినః
కదాచిత్పచ్యతేసమ్య క్కదాచిన్నైవ పచ్యతే. ౨

మాత్రాఽతిమాత్రాఽప్యశితా సుఖం యస్య విపచ్యతే
తీక్ష్ణాగ్నిరితితంవిద్యా త్సమాగ్ని శ్శ్రేష్ఠఉచ్యతే. ౩

విషమోవాతజాన్రోగాం స్తీక్ష్ణః పిత్తనిమిత్తజాన్
కరోత్యగ్ని స్తథా మన్దో వికారాన్కఫసమ్భవాన్. ౪

తా:—సమాగ్నిగల మనుజునకు మితముగ భుజించిన ఆహారము బాగుగ పచనమగుచుండును. మందాగ్నిగలమనుజునకు స్వల్పముగ భుజించిన ఆహారముగూడ బాగుగ జీర్ణముకానేరదు. విషమాగ్నిగల మనుజునకు భుజించిన ఆహారము ఒకప్పుడు జీర్ణమగుచు ఒకప్పుడు జీర్ణముగాకుండును. మితముగగాని అధికముగగాని భుజించిన ఆహారము బాగుగ జీర్ణమగుచుండెనేని తీక్ష్ణాగ్నిగల మనుజుడని యెరుంగ వలయును. పై చెప్పబడిన నాలుగువిధములైన అగ్నులలో సమాగ్నియే శ్రేష్ఠమని చెప్పబడుచున్నది. విషమాగ్ని వాతవ్యాధులను, తీక్ష్ణాగ్ని పిత్తవ్యాధులను, మందాగ్ని కఫవ్యాధులను కలిగించుచుండును.

ఏషాంచికిత్సామాహ.

మూ. సమస్యరక్షణంకార్యం విషమే వాతనిగ్రహః
తీక్ష్ణే పిత్తప్రతీకారో మన్దే శ్లేష్మవిశోధనమ్. ౫

సమమగ్నింభిషగ్రక్షే దన్నపానై ర్నృణాంహితైః
మన్దం సంవర్ధయేదగ్నిం కటుతిక్తకషాయకైః. ౬

తీక్ష్ణమగ్నిం దధి క్షీర పాయసైస్సమతాం నయేత్
స్నేహామ్లలవణాద్యైశ్చ విషమాగ్ని ముపాచరేత్. ౭

తా:—సమాగ్నిని చెడకుండ రక్షించుచుండవలయును. విషమాగ్నియందు వాతహరమైన చికిత్సలును, మందాగ్నియందు కఫహరమైన చికిత్సలును చేయవలయును.

సమాగ్నిని వైద్యుడు హితాహారవిహారములచే కాపాడవలయును. మందాగ్నిని కఫహరములగు కటుతిక్తకషాయరసములచే వృద్ధిపొందించవలయును. తీక్ష్ణాగ్నిని పెరుగు, పాలు, పాయసము మొదలగు గురుపదార్థములచే సమత్వమునొందించవలయును. విషమాగ్నిని స్నిగ్ధపదార్థములు, లవణామ్లరసములుగల ద్రవ్యములు వీనిచేనుపచరించవలయును.

జీరకాదిచూర్ణమ్.

మూ. జరణరుచకశుణ్ఠీ పిప్పలీ తీక్ష్ణసేల్లమ్
సులవణమజమోదా హిఙ్గుపథ్యైతికర్షమ్
పృథగథపలమాత్రం స్యాత్త్రివృచ్చూర్ణమేషామ్
జననముదరవహ్నేః పాచనం రేచనఞ్చ. ౮

తా:—జిలకర, సౌవర్చలవణము, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, వాయువిడంగాలు, సైంధవలవణము, వాము, పొంగించినయింగువ, కరక్కాయపెచ్చు ఇవి ప్రత్యేకమొక్కొకకర్షము, తెగడవేరుపు ఒకపలము వీనినన్నటినిచూర్ణించి ఉష్ణోదకానుపానముచే సేవించవలయును. ఇయ్యది జఠరాగ్నిని వృద్ధిపొందించి పాచనమును రేచనమునుచేయును.

భస్మకసమ్ప్రాప్తిః

మూ. కఫేక్షీణే యదాపిత్తం స్వస్థానే మారుతానుగమ్
తీవ్రాగ్నిం ప్రవర్త్యత్యగ్నిం తదాత్తం భస్మకం వదేత్. ౯

తా:—కఫముక్షీణించుటచే స్వస్థానమునందుండు పిత్తము వాతముచే ప్రేరితమై జఠరాగ్నిని తీక్ష్ణముగజేయును. దీనిని భస్మకమనివచించెదరు.

మూ. కట్వాదిరూక్షాన్నభుజాంనరాణాం క్షీణేకఫే మారుతపిత్తవృద్ధౌ
అతిప్రవృద్ధః పవనాన్వితోఽగ్నిః క్షణాద్రసం శోషయతి ప్రసహ్య. ౧౦

భుక్తంక్షణాద్భస్మ కరోతి యస్మాత్తస్మాదయం భస్మకసంజ్ఞకోఽభూత్
తృడ్దాహమూర్ఛా భ్రమకాసశోఫ విట్శోషమోహా శ్రమకర్మకారీ. ౧౧

తృడ్దాహశ్వాసకాసాదీన్కృత్వైవాత్యగ్నిసమ్భవాన్
పక్త్వాఽన్నమాశు ధాత్వాదీన్క్షిప్రం నాశయేద్ధ్రువమ్. ౧౨

తా:—కారము మొదలగు రూక్షాహార పదార్థముల నధికముగ భుజించుటచే కఫము క్షీణించి వాతపిత్తములు వృద్ధినొందుటవలన జఠరాగ్ని వాతముతోకూడి మిక్కిలి వృద్ధియై భుజించిన యాహారమును క్షణమాత్రముననే శోషింపజేయును. ఇట్లు భుజించిన యాహారము క్షణమాత్రముననే భస్మమగుచున్నందున నీ వ్యాధియందు దప్పి, తాపము, మూర్ఛ, భ్రమ, కాస, శ్వాస, శోఫ, మలము యెండిపోవుట, మోహము, బడలిక మొదలగు ఉపద్రవములు జనించును. ఈ వ్యాధికి కారణమైన తీక్ష్ణాగ్నిపై ఉపద్రవములను కలిగించుటయేగాక ఆహారరసము నతిత్వరితముగ శోషింపచేయుచు ఆహారరసాభావమునందు రసాదిధాతువులనుకూడ పచనముచేసి నశింపజేయును.

చరకపాఠేభస్మకః.

మూ. నరే క్షీణకఫే పిత్తం కుపితం మారుతానుగమ్
స్వోష్మణః పాచకస్థానే బలమగ్నేః ప్రయచ్ఛతి. ౧౩

తథాలబ్ధబలోదేహం రూక్షయేత్సానిలోఽనలః
అభిభూయ పచత్యన్నం తైక్ష్ణ్యాదాశు ముహుర్ముహుః. ౧౪

పక్త్వాన్నం సతతోధాతూన్శోణితాదీన్పచత్యపి
తతో దౌర్బల్యమాతఙ్కం మృత్యుంచోపనయేత్పరమ్. ౧౫

భుక్తేఽన్నే లభతే శాన్తిం జీర్ణమాత్రే ప్రతామ్యతి
తృడ్దాహకాసమోహాః స్యుర్వ్యాధయోఽత్యగ్నిసమ్భవాః. ౧౬

తా:—రూక్షపదార్థసేవనముచే కఫముక్షీణించినప్పుడు పిత్తము ప్రకోపించి, వాతముతో చేరి జఠరాగ్నిని తీక్ష్ణముగను, శరీరమును రూక్షముగను చేయును. మఱియు తీక్ష్ణగుణముచే భుజించిన

ఆహారమును శీఘ్రముగ పచనము చేయును. ఆహారరసము లేనపుడు రక్తాదిధాతువులనుకూడ పచనము చేయును. అందువలన దౌర్బల్యము మొదలగు వ్యాధులను మరణమునుకూడ కలిగించును. ఈ తీక్ష్ణాగ్ని అన్నమును భుజించినవెంటనే శాంతినొందును. ఆహారము జీర్ణమైన వెంటనే మంటను గలిగించును. ఈ తీక్ష్ణాగ్నివలన దప్పి, తాపము, కాస, మోహము మొదలగు వ్యాధులు జనించును.

భస్మకచికిత్సా

మూ. తం భస్మకం గురుస్నిగ్ధ సాన్ద్రమణ్డ హిమాదిభిః
అన్నపానై ర్నయేచ్ఛాన్తిం పిత్తఘ్నైశ్చ విరేచనైః ౧౭

తా:—ఈ భస్మకరోగమును గురుత్వగుణముగల పదార్థములు, స్నిగ్ధపదార్థములు, సాంద్రముగనుండు మండము మొదలగు అన్నపానములు వీనిజేతను, పిత్తహరములైన విరేచనౌషధములజేతను శాంతి నొందించవలయును.

మూ. అత్యుద్ధతాగ్నిశాన్త్యై మాహిషదధి దుగ్ధసర్పింషి
సేవేతవా యవాగూంసమధూచ్ఛిష్టాంససర్పిష్కామ్. ౧౮

తా:—తీక్ష్ణాగ్ని శాంతి నొందించుటకు బఱ్ఱెపెరుగు, బఱ్ఱెపాలు, బఱ్ఱెనెయ్యి వీనిని గాని యవాగువునందు మైనమును, నేతిని వైచి కరగించిగాని సేవించవలయును.

మూ. అసకృత్పిత్తహరణం పాయసం ప్రతిభోజనే
శ్యామాత్రివృద్విపక్వంవా పయో దద్యా ద్విరేచనమ్. ౧౯

తా:—మఱియు ప్రతిభోజనమునందును పిత్తహరమైన పాయసమును భుజింపజేసినను, నల్లతెగడ తెల్లతెగడ వీనినిజేర్చి కాచబడినపాలచే విరేచనముచేయించినను అత్యగ్నిశాంతినొందును.

మూ. యత్కిఞ్చిన్మధురం మేధ్యం శ్లేష్మలం గురుభోజనమ్
సర్వం తదత్యగ్నిహితం భుక్త్వా ప్రస్వపనం దివా. ౨౦

తా:—మధురమును, మేధాజనకములును, కఫకరములును, గురుగుణయుక్తములును నగు పదార్థములను భుజించుట, భోజనానంతరము పగలునిదురించుట అను ఇవి అత్యగ్నియందు హితకరములు గానుండును.

మూ. కఫే వృద్ధే జితే పిత్తే మారుతేచానలస్సమః
సమధాతోఃపచత్యన్నం పుష్ట్యాయుర్బలవర్ధనః ౨౧

తా:—ఈభస్మకరోగమునందు కఫమునువృద్ధిజేసి పిత్తమును వాతమును శమింపజేసి దోషములను సామ్యమును కలిగించినయెడల జఠరాగ్నియును సమత్వమునొందును. సమధాతువులును సమాగ్నియును గల మనుజుడు భుజించినయన్నము బాగుగజీర్ణమై దేహపుష్టి, ఆయువు,బలము వీనినివృద్ధినొందించును.

మూ. ముహుర్ముహురజీర్ణేఽపి భోజ్యాన్యస్యోపహారయేత్
నిరిన్ధనోఽన్తరం లబ్ధ్వా యథైనం నవిపాదయేత్. ౨౨

తా:—భస్మకరోగమునందు ఆహారము జీర్ణముకాకుండినను మాటిమాటికి భోజనపదార్థములనొసంగుచుండ వలయును. అట్లొసంగనియెడల ఆహారరూపమైన ఇంధనములు లేకపోవుటచే జఠరాగ్ని రసాదిధాతువులను పచింపజేసి రోగికి అపాయమునుకలిగించును.

మూ. కోలాస్థిమజ్జకల్కస్తు పీతో వాప్యుదకేన వై
అచిరాద్వినిహన్త్యేవ ప్రయోగో భస్మకం నృణామ్. ౨౩

తా:—రేగుగింజలలోని పప్పును నీటితోనూరి కల్కముచేసి సేవించియెడల భస్మకరోగము తత్క్షణముననే నశించును.

మూ. నారీక్షీరేణ సంపిష్య పిబేదౌదుంబరత్వచమ్
తాభ్యాం వా పాయసంసిద్ధం పిబేదత్యగ్నిశాన్తయే. ౨౪

తా:—మేడిపట్టుచనుబాలతోనూరి కల్కముజేసి సేవించినను, అత్తిపట్టకల్కము చనుబాలు వీనిచే సిద్ధముజేయబడిన పాయసము సేవించినను అత్యగ్నిశాంతినొందును.

క్షున్నివారణో యోగః

మూ. సితతణ్డుల సితకలమక్షీరేణ పాయసం సిద్ధమ్
భుక్త్వా ఘృతేన పురుషో ద్వాదశదివసాన్బుభుక్షితో నభవేత్. ౨౫

తా:—బఱ్ఱెపాలలో తెల్లబియ్యమునుగాని తెల్ల * కలమబియ్యమునుగానిచేర్చి సిద్ధముజేయబడినపాయసమునందు ఘృతమునుజేర్చి సేవించినమనుజునికి పండ్రెండుదినములవరకు అకలిజనించకుండును.

మూ. విదారీస్వరసే క్షీరే పచేదష్టగుణే ఘృతమ్
మాహిషం జీవనీయేన కల్కేనాత్యగ్ని నాశనమ్. ౨౬

తా:—నేలగుమ్మడు గడ్డలస్వరసము యెనిమిదిపలములు, బఱ్ఱెపాలు యెనిమిదిపలములు, బఱ్ఱె

---

* వైశాఖమాసమున పైరువేయబడి ఆశ్వయుజమాసమున పండునట్టిధాన్యము.

నెయ్యి రెండుపలములు, జీవనీయగణ ద్రవ్యకల్కము అర్ధపలము వీనినన్నిటినొకటిగజేర్చి ఘృతపక్వముగ కాచి సేవించినయెడల అత్యగ్ని నశించును.

అజీర్ణనిదానమ్

మూ. అవిపక్వోఽగ్నిమాన్ద్యేన యోరస స్స నిగద్యతే
రోగాణాం ప్రథమో హేతు స్సర్వేషా మామసంజ్ఞకః ౧

తా:— అగ్నిమాంద్యమువలన పక్వముగాక నిలిచియుండు ఆహారరసము ఆమమనబడును, ఈఆమమే సమస్తరోగములకు మూలకారణమని ఆయుర్వేదవిదులు వచించెదరు.

మూ. ఆమం విదగ్ధం విష్టబ్ధం కఫపిత్తానిలై స్త్రిభిః
అజీర్ణం కేచిదిచ్ఛన్తి చతుర్థం రసశేషతః ౨

అజీర్ణం పఞ్చమంకేచి న్నిర్దోషం దినపాకిచ
వదన్తి షష్ఠఞ్చాజీర్ణం ప్రాకృతం ప్రతివాసరమ్. ౩

తా:— కఫప్రకోపముచే జనించినయెడల ఆమాజీర్ణమనియు, పిత్తప్రకోపముచే జనించినయెడల విదగ్ధాజీర్ణమనియును, వాతప్రకోపముచే జనించినయెడల విష్టబ్ధాజీర్ణమనియు, అజీర్ణము మూడువిధములుగనుండును. భుజించినఆహారము చాలభాగము జీర్ణమై కొంచెము జీర్ణముగాక నిలిచియుండుట వలన జనించునట్టి అజీర్ణము నాల్గవదియగు రసశేషాజీర్ణమని కొందరును, భుజించినదినమున పక్వముగాక దోషప్రకోపములేక మరునాడు జీర్ణమగునది దినపాకియను అజీర్ణము అయిదవదికలదని మఱికొందరును, ప్రతిదినమును స్వాభావికముగ నుండు ప్రాకృతాజీర్ణమను ఆరవదియుకలదని మరికొందరును వచించుచున్నారు.

తేషాంకారణమాహ.

మూ. అత్యమ్బుపానా ద్విషమాశనాచ్చ సన్ధారణాత్స్వప్న విపర్యయాచ్చ
కాలేఽపిసాత్మ్యం లఘుచాపిభుక్త మన్నం నపాకం భజతే నరస్య. ౪

ఈర్ష్యాభయక్రోధ పరిప్లుతేన లుబ్ధేన శుగ్దైన్యనిపీడితేన
ప్రద్వేషయుక్తేనచ సేవ్యమాన మన్నంనసమ్య క్పరిపాకమేతి. ౫

తా:— అధికజలపానము, విషమాశనము, మలమూత్రాదివేగధారణము, రాత్రులందు మేల్కొనుట, పగలునిద్రించుట ఈకారణములవలన యుక్తకాలమునందు సాత్మ్యమును తేలికగా జీర్ణమగునట్టిదియు నగు అన్నమును మితముగభుజించినను జీర్ణముకానేరదు. మఱియు ఈర్ష్య, భయము, క్రోధము, లోభము, శోకము, దీనత్వము, ద్వేషము, ఈగుణములుగలవారికి భుజించినయన్నము జీర్ణముకానేరదు-

మూ. మాత్రయాచాభ్యవహృతం పథ్యంచాన్నం నజీర్యతి
చిన్తాశోకభయక్రోధ దుఃఖ శయ్యా ప్రజాగరైః. ౬

తా:— చింత, శోకము, భయము, క్రోధము, దుఃఖము, ఎల్లపుడును పరుండుట, ఎల్లపుడు మేల్కొనియుండుట ఈకారణములవలన మితముగభుజించిన పథ్యకరమైన ఆహారముకూడ జీర్ణము కానేరదు.

అజీర్ణసామాన్యలక్షణమ్.

మూ. గ్లానిగౌరవవిష్టమ్భ భ్రమ మారుత మూఢతాః
విడ్బన్ధోఽతిప్రవృత్తిర్వా సామాన్యాజీర్ణ లక్షణమ్. ౭

తా:— గ్లాని, శరీరము బరువుగనుండుట, శరీరముస్తంభించుట, భ్రమ, అపానవాతము వెడలకుండుట, మలముబంధించుట లేక అధికముగ మలము వెడలుట అను నివి సర్వాజీర్ణములయందుగలుగు సామాన్యలక్షణములు.

ఆమాద్యజీర్ణలక్షణాని.

మూ. తత్రామేగురుతోత్క్లేద శోథగణ్డాక్షికూటయోః
ఉద్గారశ్చ యథాభుక్త మవిదగ్ధః ప్రవర్తతే. ౮

తా:— ఆమాజీర్ణమునందు శరీరము బరువుగనుండుట, నోటనీరూరుట, కనుబొట్టలయందును గండస్థలములయందును వాపు జనించుట, భుజించిన యాహారపదార్థములు జీర్ణముకాక అందలి మధురాది రసముల కనుగుణముగ త్రేపులు వచ్చుట ఈ లక్షణములు కలుగును.

విదగ్ధాజీర్ణలక్షణాని.

మూ. విదగ్ధే భ్రమతృణ్మూర్ఛాః పిత్తాచ్చ వివిధారుజః
ఉద్గారశ్చ సధూమామ్లః స్వేదో దాహశ్చ జాయతే. ౯

తా:— విదగ్ధాజీర్ణమునందు భ్రమము, దప్పి, మూర్ఛ, పిత్తముచే జనించు నానావిధవ్యాధులు కలుగుట, పొగవెడలినటుల పులితేపులు వచ్చుట, చెమటపట్టుట ఈలక్షణములు కలుగును.

మూ. విష్టబ్ధేశూలమాధ్మానం వివిధావాతవేదనాః
మలవాతప్రవృత్తిశ్చ మోహః స్తమ్భోఙ్గపీడనమ్. ౧౦

తా:— విష్టబ్ధాజీర్ణమునందు శూల, కడుపుఉబ్బరము, నానావిధములైనవాతవేదనలు, మలమూ

అపానవాతము ఇవి బయలువెడలకుండుట, మోహము, శరీరము స్తంభించియుండుట, ఒడలునొప్పులు ఈలక్షణములు జనించును-

రసశేషలక్షణమాహ.

మూ. ఉద్గారశుద్ధావపి భక్తకాఙ్క్షా నజాయతే హృద్గురుతాచ యస్య
రసావశేషేణతు సప్రసేకం చతుర్థమేత త్ప్రవద న్త్యజీర్ణమ్. ౨౮౩

తా:—త్రేనుపులు శుద్ధముగవెడలుచుండినను ఆహారము నందిచ్ఛకలుగకుండుట, హృదయము బరువుగనుండుట నోటనీరూరుచుండుట ఈలక్షణములుగలది నాల్గవదియగు రసశేషాజీర్ణమని ఆయుర్వేదవిదులు వచించెదరు.

అజీర్ణోపద్రవానాహ.

మూ. మూర్ఛాప్రలాపో వమథుః ప్రసేక స్సదనం భ్రమః
ఉపద్రవాభవన్త్యేతే మరణంచాత్యజీర్ణతః ౨౮౪

తా:—అజీర్ణవ్యాధియందు మూర్ఛ, అసంబద్ధముగ మాటలాడుట, వమనము, నోట నీరూరుట, అవయవశైథిల్యము, భ్రమ అను నీయుపద్రవములు కలుగును. అజీర్ణము తీవ్రమైనపుడు మరణము కూడ కలుగును.

మూ. యావత్సంతిష్ఠతేతస్య దుష్టోఽప్యన్నరసో హృది
తావన్మర్మాణి భిద్యన్తే విషంపీతవతో యథా, ౨౮౫

తా:—దుష్టమైన ఆహారరసము ఆమాశయమునందుండునంతవరకు విషపానముచేసినవానికివలె మర్మస్థానములందు పగులగొట్టినటుల బాధకలుగుచుండును.

మూ. అనాత్మవన్తః పశువద్భుఞ్జతే యేఽప్రమాణతః
రోగానీకస్యతే మూల మజీర్ణం ప్రాప్నువన్తి హి. ౨౮౬

తా:—ఇంద్రియనిగ్రహములేక పశువులవలె మితిలేక భుజించువారు సర్వరోగములకు మూలకారణమైన అజీర్ణవ్యాధిని పొందుదురు.

మూ, అజీర్ణమామం విష్టబ్ధం విదగ్ధం యదుదీరితమ్
విషూచ్యలసకౌ తస్మా ద్భవేచ్చాపి విలమ్బికా. ౨౮౭

తా:—పూర్వోక్తములైన ఆమాద్యజీర్ణత్రయముచే విషూచి, అలసకము, విలంబిక అను వ్యాధులుకూడ జనించును.

విషూచీమాహ

మూ. సూచీభిరివ గాత్రాణి తుదన్సన్తిష్ఠతేఽనిలః
యత్రాజీర్ణేన సా వైద్యై ర్విషూచీతి నిగద్యతే. ౪౮

న తాం పరిమితాహారా లభన్తే విదితాగమాః
మూఢా స్తా మజితాత్మానో లభన్తే ఽశనలోలుపాః. ౪౯

తా:—అజీర్ణవ్యాధియందు వాతము ప్రకోపించి సర్వాంగములను సూదులతో పొడిచినటుల బాధను కలిగించినయెడల నవ్యాధి విషూచియని చెప్పబడును. ఆరోగ్యసూత్రముల నెఱింగి హితాహారములను మితముగ భుజించువారు ఈ వ్యాధని పొందరు. మూఢులును, ఇంద్రియ నిగ్రహములేని వారును, తిండిపోతులునునగు వారు విషూచిని పొందెదరు.

విషూచీలక్షణమ్.

మూ. మూర్ఛాతిసారౌ వమథుః పిపాసా
శూల భ్రమో ద్వేష్టన జృమ్భదాహాః
వైవర్ణ్యకమ్పౌ హృదయేరుజశ్చ
భవన్తి తస్యాం శిరసశ్చ భేదః. ౫౦

తా:—విషూచీవ్యాధియందు మూర్ఛ, అతిసారము, వాంతి, దప్పి, శూల, భ్రమ, అవయవములు కొంగరులుబోవుట, ఆవలింతలు, తాపము, శరీరవర్ణము మారిపోవుట, వణకు, గుండెనొప్పి, తలపగులగొట్టినటుల నొప్పి, ఈలక్షణములు కలుగును.

అలసకమాహ.

మూ. కుక్షిరానహ్యతేఽత్యర్థం ప్రతామ్యేత్పరికూజతి
నిరుద్ధోమారుతశ్చైవం కుక్షావుపరి ధావతి, ౫౧

వాతవర్చోనిరోధశ్చ యస్యాత్యర్థం భవేదపి
తస్యాలసకమాచష్టే తృష్ణోద్గారౌతు యస్యహి. ౫౨

తా:—కడుపు అధికముగ ఉబ్బరించుట, చీకటులు క్రమ్మినటులుండుట, దీనముగ మూల్గుచుండుట, వాతము అథోభాగముగ వెడలక కుక్షికి పైభాగమున కెగబ్రాగుట. అపానవాతము, మలము ఈరెండును బైట వెడలకుండుట, దప్పి. త్రేనుపులు, ఈ లక్షణములుగల వ్యాధిని అలసకమని యెఱుంగవలయును.

విలమ్బికామాహ.

మూ. దుష్టన్తుభుక్తం కఫమారుతాభ్యాం ప్రవర్తతే నోర్ధ్వమధశ్చయస్య
విలమ్బికాం తాం భృశదుశ్చికిత్స్యా మాచక్షతే శాస్త్రవిదః పురాణాః.

తా:—భుజించినఆహారము కఫవాతములచే దూషింపబడి ఊర్ధ్వమార్గమునగాని అధోమార్గమునగాని బైట వెడలక నుండెనేని దానిని విలంబికయనియు ఇయ్యది చికిత్సకు కష్టసాధ్యమనియు పూర్వాచార్యులు వచించిరి.

అజీర్ణజన్యామస్యకార్యాన్తరమాహ

మూ. యత్రస్థమామం విరుజేత్తమేవ దేశం విశేషేణ వికారజాతైః
దోషేణ యేనావతతం శరీరం తల్లక్షణై రామసముద్భవైశ్చ. ౨౯౪

తా:—శరీరావయవములలో నెచ్చట ఆమము నిలిచియుండునో ఆ ప్రదేశమును అట్టి ఆమము అప్పుడు శరీరమున ప్రకోపించియుండు వాతాది దోషలక్షణములతోగూడి ఆమజన్యములైన వ్యాధి సముదాయముచేత విశేషముగ బాధించును.

విషూచ్యా అసాధ్యత్వమాహ

మూ. యశ్శ్యావదన్తౌష్ఠ నఖోఽల్పసంజ్ఞో వమ్యర్దితోఽభ్యన్తరయాతనేత్రః
క్షామస్వరస్సర్వ విముక్తసన్ధిర్యాయాన్నరోఽసౌ పునరాగమాయ. ౨౯౫

తా:—విషూచీవ్యాధియందు దంతములు పెదవులు గోళ్ళు ఇవి నల్లనగుట, మైకముగనుండుట, అధికముగ వాంతులగుట, కన్నులు లోపలికిపోవుట, కంఠస్వరము హీనమగుట, కీళ్ళుసడలినటులగుట ఈ లక్షణములు కలిగినయెడల రోగి మృతిజెందును.

విషూచ్యుపద్రవాః

మూ. నిద్రానాశోఽరతిః కమ్పో మూత్రాఘాతో విసంజ్ఞతా
అమీహ్యుపద్రవా ఘోరా విషూచ్యాం పఞ్చదారుణాః. ౨౯౬

తా:—నిద్రానాశము, విశ్రాంతిలేకుండుట, వణకు, మూత్రమురాకుండుట, మూర్ఛ అనునీయైదును విషూచీ వ్యాధియందుపద్రవములుగా నుండును.

జీర్ణాహారలక్షణమాహ

మూ. ఉద్గారశుద్ధి రుత్సాహో వేగోత్సర్గో యథోచితః
లఘుతా క్షుత్పిపాసాచ జీర్ణాహారస్యలక్షణమ్. ౨౯౭

తా:—త్రేపులు శుద్ధముగ వచ్చుట, ఉత్సాహము, మలమూత్రాదులు బంధములేక వెడలుట, శరీరలాఘవము, ఆకలి దప్పి ఇవి కలుగుట, ఈ లక్షణములు ఆహారము బాగుగ జీర్ణమైనపుడు కలుగును.

అజీర్ణచికిత్సితం వ్యాఖ్యాస్యామః.

మూ. ప్రాయేణాఽహారవైషమ్యా దజీర్ణం జాయతే నృణామ్
తన్మూలోరోగసఙ్ఘాత స్తద్వినాశా ద్వినశ్యతి. ౨౯౮

తా:—ప్రాయికముగ ఆహారవైషమ్యమువలననే అజీర్ణవ్యాధి కలుగుచున్నది. ఆ యజీర్ణమే ఆనేకవ్యాధులకు కారణముగ నున్నది. అజీర్ణము నశించగనే తన్మూలకమైన వ్యాధులుకూడ నశించును.

మూ. తత్రాఽమేవమనం కార్యం విదగ్ధే లఙ్ఘనం హితమ్
విష్టబ్ధేస్వేదనంశస్తం రసశేషే శయీతచ ౨౯౯

తా:—ఆమాజీర్ణమునందు వమనమును, విదగ్ధాజీర్ణమునందు లంఘనమును, విష్టబ్ధాజీర్ణమునందు స్వేదకర్మయు, రసశేషాజీర్ణమునందు నిదురించుటయును హితకరములు.

మూ. వచాలవణతోయేన వాన్తిరామే ప్రశస్యతే
ధాన్యనాగరసిద్ధంవా తోయం దద్యా ద్విచక్షణః
ఆమాజీర్ణప్రశమనం శూలఘ్నం వస్తిశోధనమ్. ౩౦౦

తా:—ఆమాజీర్ణమునందు వస, సైంధవలవణము వీనిని నీటిలో కలిపి త్రాగించి వమనము చేయించుట హితకరము. పిమ్మట ధనియాలు, శుంఠి వీని కషాయము నొసంగినయెడల ఆమాజీర్ణము, శూల వీనిని పోగొట్టి వస్తిని శోధనము చేయును.

మూ. అన్నం విదగ్ధన్తు నరస్యశీఘ్రం శీతామ్బునా వై పరిపాకమేతి
తదాఽస్య శైత్యేన నిహన్తి పిత్త మాక్లేదిభావాచ్చ నయత్యధస్తాత్. ౩౦౧

తా:—విదగ్ధాజీర్ణమునందు విదగ్ధమైన ఆహారము చల్లని నీటిని పానము చేయుటచే శీఘ్రముగ జీర్ణమగును. ఏలయన జలమునందుగల శైత్యము పిత్తమును హరించి ద్రవస్వభావముచే పక్వమైన ఆహారరసమును పక్వాశయము లోనికి జారునటుల చేయును.

మూ. విష్టబ్ధేస్వేదనంకార్యం పేయఞ్చ లవణోదకమ్
రసశేషేదివాస్వాపం లఙ్ఘనం వాతవర్జనమ్. ౩౦౨

తా:—విష్టబ్ధాజీర్ణమునందు స్వేదకర్మను చేయించి ఉప్పుకలిపిన నీటిని త్రాగించవలయును రసశేషాజీర్ణమునందు పగలు నిదురించుట, ఉపవాసము, గాలిలేని చోట వసించుట అనునివి హితకరములు.

మూ. ఏరణ్డతైలేప్రవిపాచ్య పథ్యాఃఖాదేత్తదేవానుపిబేచ్చ తైలమ్
సశూలవిష్టమ్భకృతాన్వికారా న్సర్వాఞ్జయే త్పిత్తకఫానిలోత్థాన్. ౩౦౩

తా:—కరక్కాయపలుపును ఆముదముతో వేయించి నూరి చేసినమాత్రనుమ్రింగి వెంటనే కరక్కాయను వేయించిన ఆముదమునుకూడ త్రాగవలయును. ఇయ్యది శూల, మలబంధమువలన గలుగు సమస్తవ్యాధులు పిత్తము కఫము వాతము వీని వలన గలుగు ఇతరవ్యాధులు వీనిని పోగొట్టును.

మూ. ఆలిప్యజఠరంప్రాజ్ఞోహిఙ్గుత్ర్యూషణ సైన్ధవైః
దివాస్వాపం ప్రకుర్వీత సర్వాజీర్ణ ప్రణాశనమ్. ౩౦౪

తా:—ఇంగువ, త్రికటుకములు, సైంధవలవణము వీనిని నీటితోనూరి పొట్టపైన లేపము జేసి కాని పగలు భోజనాత్పూర్వము నిదురించినయెడల సర్వాజీర్ణములు నశించును.

చూర్ణాని.

పథ్యాదిచూర్ణమ్

మూ. పథ్యాపిప్పలిసంయుక్తం చూర్ణం సౌవర్చలం పిబేత్
మస్తునోష్ణోదకేనాథజ్ఞాత్వా దోషగతిం భిషక్. ౩౦౫

చతుర్విధమజీర్ణఞ్చ మన్దానల మథారుచిమ్
ఆధ్మానం వాతగుల్మఞ్చ శూలఞ్చాఽశు వినాశయేత్. ౩౦౬

తా:—అజీర్ణవ్యాధియందు కరకవలుపు, పిప్పళ్ళు, సౌవర్చలవణము వీని చూర్ణమును దోషానుగుణముగ పెరుగుమీది తేటతోగాని, ఉష్ణోదకముతోగాని పానముచేయించవలయును. ఈ చూర్ణము ఆమాజీర్ణము, విదగ్ధాజీర్ణము, విష్టబ్ధాజీర్ణము, రసశేషాజీర్ణము, అగ్నిమాంద్యము, అరుచి, కడుపుబ్బరము, వాతగుల్మము, శూల వీనిని హరించును.

లఘు వైశ్వానర చూర్ణమ్.

మూ. సిన్ధూత్థపథ్యమగధోద్భవ వహ్నిచూర్ణ
ముష్ణామ్బునా పిబతి యః ఖలు నష్టవహ్నిః
తస్యాఽమిషేన సఘృతేన సహాన్నపానమ్
భస్మీభవ త్యశితమాత్రమపి క్షణేన. ౩౦౭

తా:—సైంధవలవణము, కరకవలుపు, పిప్పళ్ళు, చిత్రమూలము వీని చూర్ణమును అగ్నిమాన్ద్యముగల రోగి ఉష్ణోదకముచే సేవించినయెడల అగ్నిదీప్తిగలిగి ఘృతముచే పక్వముచేయబడిన మాంసాహారములు మొదలగు అన్నపానములు వెంటనే జీర్ణమగును.

హిఙ్గ్వష్టక చూర్ణమ్.

మూ. త్రికటుకమజమోదా సైన్ధవం జీరకేద్వే
సమధరణధృతానా మష్టమోహిఙ్గుభాగః
ప్రథమకవలభుక్తం సర్పిషా చూర్ణమేతత్
జనయతి జఠరాగ్నిం వాతగుల్మం నిహన్తి. ౩౦౮

తా:—త్రికటుకములు, వాము, సైంధవలవణము, నల్లజిలకర, జిలకర, పొంగించిన ఇంగువ వీనినిసమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి భోజనసమయమున నేతితోకలిపి ప్రథమ కబళమునందుంచి భుజించినయెడల వాతగుల్మమును హరించును. జఠరాగ్నిని దీపింపజేయును.

హిఙ్గ్వాది చూర్ణమ్. అన్యచ్చ

మూ. కర్షంహిఙ్గు ద్వికర్షంబిడ మథమరిచం సైన్ధవం విశ్వకృష్ణా
దీప్యాజీరాజమోదా సితజరణబిభీతాభయా వేదకర్షాః
అష్టౌ మార్కణ్డిధాత్ర్యో రథ బదరకపిత్థోద్భవా షోడశస్యుః
సర్వం లుఙ్గోదకార్ద్రం హరతి రుచివధాధ్మాన బన్ధాగ్నిసాదాన్. ౩౦౯

తా:—పొంగించిన ఇంగువ ఒక కర్షము, బిడాలవణము రెండు కర్షములు, మిరియాలు, సైంధవలవణము శుంఠి, పిప్పళ్ళు, వాము, నల్లజిలకర, కుదాసానివాము, జిలకర, తానికాయవలుపు, కరకవలుపు, ఇవి ప్రత్యేకము, నాలుగేసి కర్షములు, మార్కండి (కాశ్మీరదేశమున 'తరవట్' అనుషూపము) ఉసిరికవరుగు ఇవి యెనిమిదేసి కర్షములు, రేగుగింజలలోని పప్పు, వెలగకాయగుజ్జు, ఇవి ఒక్కొకటి పదహారు కర్షములు వీనినన్నిటిని చూర్ణించి మాజీఫలరసముచే భావనచేసి సేవించినయెడల అరుచి, కడుపుబ్బరము, మలబంధము, అగ్నిమాంద్యము ఈరోగములు నశించును.

భాస్కరలవణచూర్ణమ్

మూ. పిప్పలీ పిప్పలీమూలం ధాన్యకం కృష్ణజీరకమ్
సైన్ధవఞ్చబిడఞ్చైవ పత్రితాలీసకేసరాన్. ౩౧౦

ఏషాన్ద్విపలికాన్భాగా న్పఞ్చసౌవర్చలస్యచ
మరిచాజాజిశుణ్ఠీనా మేకైకస్య పలంపలమ్. ౩౧౧

త్వగేలాచార్ధభాగాస్యా త్సాముద్రం కుడవద్వయం
దాడిమం కుడవంచైవ ద్విపలం చామ్లవేతసమ్. ౩౧౨

ఏతచ్చూర్ణీకృతం శ్లక్ష్ణం గన్ధాఢ్య మమృతోపమం
లవణం భాస్కరం నామ భాస్కరేణ వినిర్మితమ్. ౩౧౩

శ్లేష్మవాతం వాతగుల్మం శూలంమన్దాగ్న్యరోచకం
అన్యానపినిహన్త్యాశు రోగాన్లవణభాస్కరః. ౩౧౪

తా:—పిప్పళ్ళు, మోడి, ధనియాలు, నల్లజిలకర, సైంధవలవణము, బిడాలవణము, ఆకుపత్రి, తాళిసపత్రి, నాగకేసరాలు ఇవి ఒక్కొక్కటి రెండేసిపలములు సౌవర్చలవణము అయిదుపలములు, మిరియాలు, జిలకర, శుంఠి ఇవి ప్రత్యేక మొక్కొక్కపలము, లవంగపట్ట, ఏలకులు ఇవి ఒక్కొక్కటి అరపలము, సముద్రలవణము ఎనిమిదిపలములు, దానిమ్మకాయబెరడు నాలుగు పలములు, పుల్లప్రబ్బలి రెండుపలములు, వీనినన్నిటిని చూర్ణము జేయవలయును. ఇయ్యది సుగంధయుక్తము, అమృత తుల్యము నగు భాస్కర లవణచూర్ణము, భాస్కరుడను వైద్యునిచే నిర్మింపబడినది. ఈ చూర్ణము కఫవాతములు, వాతగుల్మము, శూల, అగ్నిమాంద్యము, అరుచి మొదలగు వ్యాధులను పోగొట్టును.

అగ్నిముఖచూర్ణమ్

మూ. హిఙ్గుభాగో భవేదేకో వచాచద్విగుణాభవేత్
పిప్పలీ త్రిగుణాజ్ఞేయా శృఙ్గబేరంచతుర్గుణమ్. ౩౧౫

యవానికా పఞ్చగుణా షడ్గుణాచ హారీతకీ
చిత్రకస్సప్తగుణితః కుష్ఠంచాష్టగుణం భవేత్. ౩౧౬

ఏతద్వాతహరం చూర్ణం పీతమాత్రం ప్రసన్నయా
పిబేద్దధ్నోమస్తునావా సురయాకోష్ణవారిణా. ౩౧౭

సోదావర్త మజీర్ణఞ్చ ప్లీహాన ముదరం తథా
అఙ్గాని యస్య శీర్యన్తే విషంవా యేనభక్షితమ్. ౩౧౮

అర్శోహరో దీపనశ్చ శూలఘ్నో గుల్మనాశనః
కాసం శ్వాసం నిహన్త్యాశు తథైవ క్షయనాశనః
చూర్ణోహ్యగ్నిముఖోనామ్నా నక్వచి త్ప్రతిహన్యతే. ౩౧౯

తా:—పొంగించిన ఇంగువ ఒకభాగము, వస రెండుభాగములు, పిప్పళ్ళు మూడుభాగములు, శుంఠి నాలుగుభాగములు, వాము అయిదుభాగములు, కరకవలుపు ఆరుభాగములు, చిత్రమూలము యేడుభాగములు, చెంగల్వకోష్టు యెనిమిదిభాగములు వీనిని చూర్ణించి మద్యపు తేటతోగాని పెఱుగు పైతేటతోగాని, మద్యముతోగాని ఉష్ణోదకముతోగాని సేవించినయెడల వాతము, ఉదారవర్తముతోకూడిన అజీర్ణము, ప్లీహరోగము, ఉదరవ్యాధి, అంగశైథిల్యము, విషకోషము, అర్శస్సు, శూల, గుల్మము, కాస, శ్వాస, క్షయ ఈ రోగములు నశించి అగ్నిదీప్తి కలుగును. ఈ యగ్నిముఖచూర్ణము యే వ్యాధియందును విఫలముకానేరదు.

సాముద్రాద్యం చూర్ణమ్.

మూ. సాముద్ర సౌవర్చల సైన్ధవాని క్షారోయవానీ మజమోదకఞ్చ
హరీతకీ పిప్పలి శృఙ్గబేరం హిఙ్గుం విడఙ్గఞ్చ సమాని దద్యాత్. ౩౨౦

సంచూర్ణ్య చైతాని ఘృతప్లుతాని భుఞ్జీత చాఽఽదా కవలానిపఞ్చ
అజీర్ణవాతం గుదగుల్మవాతం వాతప్రమేహం విషమఞ్చవాతమ్
విషూచికా కామలపాణ్డురోగాన్ శ్వాసఞ్చ కాసఞ్చ జయేదవశ్యమ్.

తా:—సముద్రలవణము, సౌవర్చలవణము, సైంధవలవణము, యవక్షారము, వాము, కురాసానివాము, కరకవలుపు, పిప్పళ్ళు. శుంఠి, పొంగించినఇంగువ, వాయువిడంగములు, వీనిని సమభాగములుగ చూర్ణించి భోజనకాలమున నేతితో కలిపి అయిదుకబళములలో నునిచికొని భుజించవలయును. ఇయ్యది అజీర్ణమువలన కలిగిన వాతవ్యాధి, గుదవాతము, వాతగుల్మము వాతప్రమేహములు, విషమవాతము, విషూచి, కామలా, పాండురోగము, శ్వాస, కాస వీనిని తప్పక పోగొట్టును.

వ్యోషాద్యం చూర్ణమ్.

మూ. వ్యోషైలాహిఙ్గుభార్జీ బిడలవణ యవక్షార పాఠా యవానీ
చిఞ్చా త్వగ్భస్మచవ్యం దహనకరికణా త్వక్పటుగ్రన్థ్యజాజీ
ఏతచ్చూర్ణం ఘృతాఢ్యం త్రిదివసమశనా ద్ధన్తి వై రోగజాతమ్
విశ్వం వైశ్వానరోఽసౌ దహతి సరభసం కింపున ర్భుక్తమన్నమ్. ౩౨౧

తా:—త్రికటుకములు, ఏలకులు, పొంగించిన ఇంగువ, భారంగి, బిడాలవణము, యవక్షారము, విషబొద్ది, వాము, చింతబలిపేళ్ళ బూడిద, చవ్యము, చిత్రమూలము, గజపిప్పళ్ళు, లంగపట్ట, సైంధవలవణము, మోడి, జిలకర వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఘృతానుపానముతో మూడుదినములు సేవించినయెడల సమస్తరోగములను పోగొట్టును. వైశ్వానరుడు విశ్వమును దహించు చందమున వైశ్వానరరూపమైన ఈ చూర్ణము భుజించిన యన్నము నేల పచనముజేయకుండును? ఈ యోగమునందు చింతబలిపేళ్ళబూడిదకు బదులు చించాక్షారము నుపయోగించినయెడల విశేషగుణప్రదముగ నుండును.

గుటికాగి—సంజీవనీగుటికా

మూ. విడఙ్గం నాగరం కృష్ణా పథ్యా వహ్నిర్విభీతకః
వచా గుడూచీ భల్లాతం విషంచాత్ర ప్రయోజయేత్. ౩౨౩

ఏతాని సమభాగాని గోమూత్రేణైవ పేషయేత్
గుఞ్జాభా గుటికాః కార్యా దద్యాదార్ద్రికజై రసైః. ౩౨౪

ఏకామజీర్ణయుక్తస్య ద్వే విషూచ్యాం ప్రదాపయేత్
త్రిస్రో భుజఙ్గదష్టస్య చతస్రస్సన్నిపాతినః
గుటికాజీవనీనామ్నా సంజీవయతి మానవమ్. ౩౨౫

తా:—వాయువిడంగములు, శుంఠి, పిప్పళ్ళు, కరకవలుపు, చిత్రమూలము, తానికాయవలుపు, వస, తిప్పతీగ, శుద్ధిచేసిన జీడిగింజలు, శుద్ధిచేసిననాభి వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి గోమూత్రముచే మర్దించి గురిగింజ ప్రమాణము మాత్రలుచేసి అల్లపురసానుపానముతో అజీర్ణవ్యాధియందొక మాత్రను, విషూచియందు రెండుమాత్రలను, సర్పవిషమునందు మూడుమాత్రలను, సన్నిపాతమునందు నాలుగును, సేవించవలయును. మానవునికి ప్రాణదానమొసంగునది కావున నియ్యది సంజీవనివటి యని వ్యవహరింపబడుచున్నది.

ధనఞ్జయవటీ

మూ. జీరకం చిత్రకం చవ్యం ససుగన్ధం వచాత్వచౌ
ఏలాకర్పూర హపుషా కారవీ నాగకేసరమ్. ౩౨౬

పృథక్కర్షమితా హ్యేతే మిసీ కర్షార్ధసమ్మితా
యవానీ పిప్పలీమూలం స్వర్జికాచ హరీతకీ. ౩౨౭

జాతీఫలం లవఙ్గఞ్చ పృథక్కర్షయుగం మతమ్
ధాన్యకం చిత్రకంచాపి కర్షత్రయమితం పృథక్. ౩౨౮

29

మూ. కృష్ణాపలప్రమాణాస్యా త్పలమానన్తు రామఠమ్
మరీచాత్పిచవస్సప్త త్రివృన్మూలా త్పలద్వయమ్. ౩౨౯

పృథగ్దశాక్షం సాముద్రం సైన్ధవం నాగరం తథా
శరావసమ్మితం చుక్రం తదర్ధం తింత్రిణీఫలమ్. ౩౩౦

ధనఞ్జయవటీహ్యేషా ధనఞ్జయ వివర్ధనీ
అజీర్ణం జరయత్యాశు శూలమున్మూలయే ద్ధ్రుతమ్. ౩౩౧

హ రేద్విబన్ధసమ్బన్ధ మాధ్మానం కర్షయత్యపి
గ్రహణ్యాన్నిగ్రహంకుర్యాద్రచయేద్రుచిముత్తమమ్. ౩౩౨

తా:—జిలకర, చిత్రిమూలము, చవ్యము, నల్లజిలకర, వస, లవంగపట్ట, యాలకులు, కచోరాలు, బోడతరము, నల్లజిలకర, నాగకేసరాలు ఇవి ప్రత్యేక మొకకర్షము, సదాపాకు అర్ధకర్షము, వాము, మోడి, సర్జక్షారము, కరకవలుపు, జాజికాయలు, లవంగాలు ఇవి ఒక్కొకటి రెండేసికర్షములు, ధనియాలు, చిత్రిమూలము ఇవి మూడేసి కర్షములు, పిప్పళ్ళు, పొంగించిన ఇంగువ ఇవి నాలుగేసి కర్షములు, మిరియాలు యేడుకర్షములు, తెగడవలుపు యెనిమిది కర్షములు, సముద్రలవణము, సైంధవలవణము, శుంఠి ఇవి ఒక్కొకటిపదేసి కర్షములు, వీని నన్నిటిని చూర్ణించి అందు ఒక శరావము శుక్తము, చింతపండు నాలుగుపలములు వైచి మర్దించి గుటికలనుచేయనలయును. ఇయ్యది అగ్నిని వృద్ధిచేయును గనుక ధనంజయవటి అని వ్యవహరింప బడుచున్నది. ఈ ధనంజయవటి అజీర్ణము, శూల, మలబంధమువలన గలిగిన పొట్ట ఉబ్బరము, గ్రిహణి, అరుచి వీనిని పోగొట్టును.

శఙ్ఖవటీ (రసార్ణవతగి)

మూ. చిఞ్చాశ్వత్థస్నుహీక్షారా దపామార్గార్కత స్తథా
లవణాం పఞ్చసంగృహ్య తతోలవణ పఞ్చకమ్
సైన్ధవాద్యం సమాదాయ సర్వమేతత్పలద్వయమ్. ౩౩౩

కర్షం కర్షం విషం గన్ధం రసం టఙ్కణమేవ చ
హిఙ్గుపిప్పలిశుణ్ఠీనాం తథా మరిచజీరయోః
ద్వాద్వాకర్షౌ పృథక్కార్యౌ తథా ద్వా శఙ్ఖచూర్ణతః. ౩౩౪

ఫలత్రియాచ్చకర్షైకం ద్వికర్షన్తు లవఙ్గతః
ఏతత్సర్వం సమాసాద్య శ్లక్ష్ణచూర్ణీకృతం శుభమ్. ౩౩౫

మూ, భావయేదమ్లయోగేన సప్తధాచ ప్రయత్నతః
రసశ్శఙ్ఖవటీనామ్నా సేవితస్సర్వరోగజిత్. 33౬

గుఞ్జామాత్రమిదం ఖాదే ద్భవేద్దీపనపాచనమ్
అజీర్ణం వాతసమ్భూతం పి త్తశ్లేష్మభవం తథా
విషూచీం శూలమానాహం హన్యాదత్ర నసంశయః. 33౭

తా:—చించాక్షారము, అశ్వత్థక్షారము, స్నుహీక్షారము, అపామార్గక్షారము, అర్కక్షారము, పంచలవణములు ఇవి అన్నియుచేరి రెండుపలములు, శుద్ధిచేసిన నాభి, శుద్ధగంధకము, శుద్ధరసము, పొంగించిన వెలిగారము ఇవి ఒక్కొక కర్షము, పొంగించిన ఇంగువ, పిప్పళ్ళు, శుంఠి, మిరియాలు, జిలకర, శంఖభస్మ ఇవిరెండేసి కర్షములు, త్రిఫలాచూర్ణము ఒకకర్షము, లవంగాలు రెండుకర్షములు, వీనినన్నిటిని మృదుచూర్ణముచేసి నిమ్మకాయరసము, మాజీఫలరసము, పుల్లదానిమ్మ మొదలగు అమ్లరసములువీనిచే ఏడేసి భావనలుచేసి గురిగింజలంత మాత్రలుచేసి సేవించవలయును. ఇయ్యది విష్టబ్ధాజీర్ణము, విదగ్ధాజీర్ణము. ఆమాజీర్ణము, విషూచి, శూలి, ఆనాహము మొదలగు అజీర్ణ వ్యాధులనన్నిటిని హరించును.

నెం. ౧౧౧ రు శ్లోకము మొదలు గ్రహణి చికిత్సయందు చెప్పబడిన శంఖవటినికూడ అజీర్ణ వ్యాధులందుపయోగించనగును,

అమృతహారీతకీ

మూ. తక్రే సముత్స్వేద్య శివాశతాని తద్బీజముద్ధృత్యచ కౌశలేన
షడూషణం పఞ్చపటూనిహిఙ్గు క్షారా వజాజీ మజమోదకఞ్చ. 33౮

షడూషణాదేస్త్రివృదర్ధభాగా గణస్యదేయాఽమ్బర గాలితస్య
విభావ్యచుక్రేణ రజాంస్యమీషాం క్షిపేచ్ఛివా బీజనిర స్తగర్భే
సమూహ్యఘర్మేచ విశోష్యతాసాం హారీతకీ మన్యతమాం నిషేవేత్.

అజీర్ణమన్దానల జాఠరామయాన్ సగుల్మశూల గ్రహణీగుదాఙ్కురాన్
విబన్ధమానాహరుజో జయత్యసౌ తథాఽఽమవాతం త్వమృతాహారీతకీ.

తా:—నూరు కరక్కాయలను తక్రమునందు స్వేదనముచేసి విత్తనములను జాగ్రతగతీసివైచి పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, మిరియాలు, పంచలవణములు, ఇంగువ, యవక్షారము, జిలకర, వాము వీనిని సమభాగములుగను, వీనికన్నిటికి సగము తెగడవలుపును గ్రహించి సూక్ష్మచూర్ణముచేసి శుక్తమునందు భావనజేసి విత్తనములుతీసియుంచిన కరక్కాయ గర్భములందుకూరి ఎండించి ప్రతిదినమును ఒక కరక్కాయను సేవించుచుండినయెడల అజీర్ణము, అగ్నిమాంద్యము. ఉదరరోగము, గుల్మము, శూల, గ్రహణి, అర్శస్సు, మలబంధము, కడుపుఉబ్బరము, ఆమవాతము ఈరోగములు నశించును. దీనిని అమృతహారీతకియందురు.

విడఙ్గాద్యవలేహః

మూ, విడఙ్గ భల్లాతక చిత్రకాభయా స్సనాగరా స్తుల్యగుడేన సర్పిషా
అశ్నన్తి యే మన్దహుతాశనా నరా భవన్తి తే బాడబతుల్యవహ్నయః

తా:—వాయువిడంగములు, శుద్ధిచేసిన జీడిగింజలు, చిత్రమూలము, కరకవలుపు, శుంఠి వీనిని సమభాగములుగ చూర్ణించి చూర్ణమునకు సమము బెల్లమును పాకముబట్టి అందు పైచూర్ణమునువైచి బెల్లమునకు సమము ఘృతమునువైచి లేహ్యపక్వముచేసి అగ్నిమాంద్యముగలవారు సేవించినయెడల బడబానలముతో సమానమైన అగ్నిదీప్తిగలవారగుదురు.

మూ. విదహ్యతే యస్యతు భుక్తమాత్రమ్
దహ్యన్తి హృత్కోష్ఠగతా మలాశ్చ
ద్రాక్షాం సితామాక్షికసమ్ప్రయుక్తామ్
లీఢ్వాఽభయాం వా స సుఖం లభేత. ౩౮౨

తా:—ఎవనికి భుజించిన ఆహారము పులిసిపోవుటచే హృదయము, కోష్ఠము వీనివాశ్రయించిన దోషములు మంటను కలిగించునో అట్టి మనుజుడు ద్రాక్షను చక్కెర తేనె వీనిలో కలిపిగాని, కరకవలుపు చూర్ణమును చక్కెర తేనె వీనితోగలిపిగాని భుజించిన సుఖమునుపొందును.

చిత్రకాదియవాగూః

మూ. చిత్రకచవికానాగర మాగధికోగ్రైర్యవాగూ స్స్యాత్
గుల్మానిలశూలహరీ చిత్రాద్యా వహ్నిజననీచ. ౩౮౩

తా:—చిత్రమూలము, చవ్యము, శుంఠి, పిప్పళ్ళు, వాము వీనిచే సిద్ధముచేయబడిన గంజిని త్రాగినయెడల గుల్మము, వాతము, శూల, ఇవి నశించి అగ్నిదీప్తికలుగును.

క్వాథః.

మూ. లవఙ్గపథ్యయోః క్వాథః సైన్ధవేనావధూలితః
పీతః ప్రశమయత్యాశు త్వజీర్ణం రేచయత్యపి. ౩౮౪

తా:—లవంగాలు, కరకవలుపు, వీని కషాయమునందు సైంధవలవణమును కలిపి సేవించినయెడల అజీర్ణము నశించి విరేచనమగును.

ఘృతాని-అగ్నికరంఘృతమ్.

మూ. పఞ్చమూల్యభయా వ్యోషపిప్పలీమూలసైన్ధవైః
రాస్నాక్షారద్వయాజాజీ విడఙ్గశటిభిర్ఘృతమ్. ౩౮౫

యుక్తేనమాతులుఙ్గస్య స్వరసేనాఽఽర్ద్రికస్యచ
తక్ర మస్తు సురామణ్డ సౌవీరకతుషోదకైః. ౩౮౬

కాఞ్జికేన చ యత్పక్వం పీతమగ్నికరం స్మృతమ్
శూలగుల్మోదరశ్వాస కాసానిల కఫాపహమ్. ౩౮౭

తా:—పంచమూలములు, కరకవలుపు, త్రికటుకములు, మోడి, సైంధవలవణము, రాస్న, సర్జక్షారము, యవక్షారము, జిలకర, వాయువిడంగములు, కచోరాలు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవునెయ్యి, మాతులుంగరసము, అల్లపురసము, తక్రము, పెరుగు పై తేట, సురామండము, సౌవీరము, తుషోదకము, కాంజికము ఇవి ఒక్కొకటి నేతికి సమముగను కలిపి ఘృతపక్వముగ కాచి సేవించినయెడల శూల, గుల్మము, ఉదరము, శ్వాసకాసలు, వాతకఫములు ఇవి నశించి అగ్నిదీప్తి కలుగును.

దశమూల ఘృతమ్.

మూ. మరీచంపిప్పలీమూలం నాగరం పిప్పలీతథా
భల్లాతకం యవానీ చ విడఙ్గం గజ పిప్పలీ. ౩౮౮

హిఙ్గుసౌవర్చలక్షారౌచవత్వాజాజీబిడధాన్యకమ్
సాముద్రిం సైన్ధవం క్షారం చిత్రికం వచయాసహ. ౩౮౯

ఏభిరర్ధపలైర్భాగైర్ఘృత ప్రస్థం విపాచయేత్
దశమూలరసే సిద్ధం పయసాఽష్టగుణేనవా. ౩౫౦

మన్దాగ్నేశ్చహితం సిద్ధం గ్రహణీదోషనాశనమ్
విష్టమ్భమామం దౌర్బల్యం ప్లీహానమపకర్షయేత్. ౩౫౧

కాసం శ్వాసం క్షయం వాఽపిదుర్నామసభగన్దరమ్
కఫజాన్వాతనిరోగాంశ్చ వాయుజాన్కృమి సమ్భవాన్
తాన్సర్వాన్నాశయత్యాశు శుష్కందార్వనలో యథా. ౩౫౨

తా:—మిరియాలు, మోడి, శుంఠి, పిప్పళ్ళు, జీడిగింజలు, వాము, విడంగాలు, గజపిప్పళ్ళు, ఇంగువ, సౌవర్చలవణము, జిలకర, బిడాలవణము. ధనియాలు, సముద్రలవణము, సైంధవలవణము, యవక్షారము, చిత్రమూలము, వస, వీనిని ప్రత్యేకము అర్ధపలము చొప్పున గ్రహించి కల్కముచేసి ఆవునెయ్యి ఒక ప్రస్థము, దశమూలకషాయము నాలుగు ప్రస్థములు, ఆవుపాలు యెనిమిది ప్రస్థములు, వీని నన్నిటినొకటిగజేర్చి ఘృతపక్వముగ కాచవలయును. ఇయ్యది అగ్నిమాంద్యము గ్రహణీదోషము, మలబంధము, ఆమదోషము, దౌర్బల్యము, ప్లీహరోగము, కాస, శ్వాస, క్షయ, అర్శస్సు, భగందరము, కఫరోగములు, వాతరోగములు, క్రిమివ్యాధులు వీని నన్నిటిని అగ్నిహోత్రము శుష్కకాష్ఠములను దహించునటుల నశింపజేయును.

అజీర్ణకులకణ్డనగణః

మూ. నారికేలఫలేషు తణ్డులమథక్షీరం రసాలేహితమ్
జమ్బీరోత్థరసోఘృతే సముచితస్సర్పిస్తు మోచాఫలే
గోధూమేషుచ కర్కటీహితతమా మాంసాశనే కాఞ్జికమ్
నారఙ్గేగుడభక్షణం ప్రకథితం పిణ్డాలుకం కోద్రవే. ౩౫౩

తా:—కొబ్బరివలనగలిగిన అజీర్ణమునందు బియ్యమును, మామిడిపండ్లవలన కలిగిన అజీర్ణమునందు పాలును, ఘృతాజీర్ణమునందు నిమ్మపండ్లరసమును, అరటిపండ్లవలన గలిగిన అజీర్ణమునందు ఘృతమును, గోధూమాజీర్ణమునందు దోసకాయయు, మాంసాజీర్ణమునందు కాంజికమును, నారంజి కాయల వలన గలిగిన అజీర్ణమునందు బెల్లమును, ఆళ్ళవలన గలిగిన అజీర్ణమునందు పెండలమును, హితకరములుగ నుండును.

మూ. పనసేకదలం కదలేచఘృతమ్ ఘృతపాకవిధావపిజమ్భరసః
తదుపద్రవ శాన్తికరం లవణాం లవణేషుచ తణ్డులవారిపరమ్. ౩౫౪

గోధూమే కర్కటికా మాషేతక్రఞ్చ మూలకంచణకే
ఆమలకం కిల ముద్గేపీప్యః పక్తాతుయావనాలేస్యాత్. ౩౫౫

ఖణ్డాఞ్చ ఖణ్డయతి మాషభవంహ్యాజీర్ణమ్
తైలంకులత్థజమితి ప్రవదన్తి కేచిత్
ద్రాక్షాముకూలక నికోచకసేవితంవా
వాతామ వృన్తఫలపాకకరం లవఙ్గమ్. ౩౫౬

కఙ్గుశ్యామాకనీవార కోరదూషమకుష్ఠకాః
దధ్నోజలేన జీర్యన్తి కాఞ్జికంత్వాఢకీంపచేత్. ౩౫౭

పిష్టాన్నేశీతలంవారి కృశరాన్నేతుసైన్ధవమ్
మాషేణ్డర్యానిమ్బుమూలం ముద్గయూషస్తుపాయసే. ౩౫౮

మత్స్యఆమ్రఫలా త్కూర్మోయవక్షారాద్విపచ్యతే
కాశమూలాన్నిలకణ్ఠ పారావత కపిఞ్జలాః. ౩౫౯

పటోలవంశాఙ్కురకారవల్లీఫలాని సిమ్బుక్వథితాని జగ్ధ్వా
క్షారోదకంబ్రహ్మ తరోర్నిపీయ భోక్తుంపునర్వాఞ్ఛతితావదేవ. ౩౬౦

విపచ్యతే సూరణకోగుడేన తథాఽఽలుకంతణ్డులకోదకేన
పిణ్డాలుకంజీర్యతి కోరదూషాత్ కసేరుపాకః ఖలు నాగరేణ, ౩౬౧

క్షారోజీర్యతితక్రేణ తద్గవ్యంకోష్ణమణ్డతః
మాహిషం మాణిమన్థేన శఙ్ఖచూర్ణేన తద్దధి. ౩౬౨

రసాలాజీర్యతివ్యోషా త్ఖణ్డంనాగరభక్షణాత్
గుడోనాగరముస్తాభ్యాం తథేక్షుశ్చాఽఽర్ద్రికాశనాత్. ౩౬౩

తా:—పనసాజీర్ణమునందు అరటిపండ్లును, అరటిపండ్లవలన గలిగిన అజీర్ణమునందు ఘృతమును, ఘృతాజీర్ణమునందు నిమ్మపండ్లరసమును, నిమ్మపడ్లరసమునలన గలిగిన అజీర్ణమునంగు ఉప్పును, లవణాజీర్ణమునందు బియ్యపు కడుగు నీరును, గోధూమాజీర్ణమునందు దోసకాయను, మాషాజీర్ణమునందు తక్రమును, శనగలవలన గలిగిన అజీర్ణమునందు ముల్లంగిని, ముద్గాజీర్ణమునందు ఉసిరికపరుగును, మొక్కజొన్నల అజీర్ణమునందు వామును, మాషాజీర్ణమునందు కలకండయు, ఉలవల అజీర్ణమునందు తైలమును, హితకరములని కొందరిమతము. పొగడపండ్ల అజీర్ణమునందును, పిస్తాపప్పు అజీర్ణమునందును ద్రాక్షయు, బాదమపప్పు, కరబూజాపండు వీని అజీర్ణమునందు లవంగాలును, కంగు (కొఱ్ఱలు) శ్యామాక ధాన్యము, నివ్వరివడ్లు, అళ్ళు, అడవిపెసలు వీని అజీర్ణమునందు పెరుగు పై తేటయు, కందుల అజీర్ణమునందు కాంజికమును, పిండిపదార్థముల అజీర్ణమునందు చల్లని నీరును, పులగమువలన గలిగిన అజీర్ణమునందు సైంధవలవణమును, మినపఇడ్లి అజీర్ణమునందు నిమ్మవేరును, పాయసాజీర్ణమునంగు పెసలకట్టును, మత్స్యాజీర్ణమునందు తియ్యమామిడిపండును, కూర్మమాంసాజీర్ణమునందు యవక్షారమును, నెమిలి, పావురము, కౌజు, వీని మాంసాజీర్ణమందు దర్భవేళ్ళును హితకరములు. పొట్లకాయ, వెదురుమోవులు, కాకరకాయ వీనిని నిమ్మపండు రసముతో సంస్కరించి భక్షించి పలాశ క్షారోదకమును పానముచేసినయెడల శీఘ్రముగ ఆహారము జీర్ణమై మరల భుజించుటకు ఇచ్ఛవొడమును. కందగడ్డ అజీర్ణమునందు బెల్లమును, ఆలుకము (ఉర్లగడ్డ) వలనగలిగిన అజీర్ణమునందు తండులోదకమును, పెండలపుగడ్డ ఆజీర్ణమునందు అళ్ళును, గిట్టిగడ్డల అజీర్ణమునందు శుంఠియు, క్షారపదార్థాజీర్ణమునందు తక్రమును, ఆవు మజ్జిగ అజీర్ణమునందు

నులివెచ్చని మండమును, బఱ్ఱెమజ్జిగవలన గలిగిన అజీర్ణమునందు సైంధవలవణమును, బఱ్ఱెపెరుగువలన కలిగిన అజీర్ణమునందు శంఖభస్మమును హితకరములుగనుండును. రసాలాజీర్ణమునందు త్రికటుకచూర్ణమును, కంకండవలన గలిగిన అజీర్ణమునందు శుంఠియును గుడాజీర్ణమునందు శుంఠి తుంగముస్తలును, చెఱుకురసమువలన గలిగిన అజీర్ణమునందు అల్లమును హితకరములుగనుండును.

రసాః—అజీర్ణహారీవటీ

మూ. దన్తీబీజమకల్మషం సదహనం శుణ్ఠీలవఙ్గంసమమ్
గన్ధంపారదటఙ్కణఞ్చమరిచం శ్రీవృద్ధదారుర్విషమ్
ఖల్వేయామయుగం విమర్ద్యవిధినాదన్తీద్రవైర్భావనా
దేయాఃపఞ్చదశాను నిమ్బుకజలైస్త్రిధా త్రిధాచిత్రకైః. ౩౬౪

త్రేధాచాఽఽర్ద్రకజై రసైశ్శుభధియాసప్తైవచావేగినా
పశ్చాచ్ఛుష్కకలాయసమ్మితవటీ కార్యాభిషక్సమ్మతా
క్షుద్బోధప్రకరీత్రిశూలశమనీ జీర్ణజ్వరధ్వంసినీ
కాసారోచకపాణ్డుశోదరగదానామామరున్నాశినీ. ౩౬౫

వస్త్యాటోపహలీమకామయహరీ మన్దాగ్నిసన్దీపనీ
సిద్ధేయన్తు మహోదధిప్రకటితా సర్వామయఘ్నీసదా. ౩౬౬

తా:—శుద్ధిజేసిన నేపాళములు, చిత్రమూలము, శుంఠి, లవంగాలు, శుద్ధగంధకము, శుద్ధపాదరసము, వెలిగారము, మిరియాలు, వృద్ధదారు, శుద్ధిచేసిననాభి, వీనిని సమభాగములుగ గ్రహించి ఖల్వమునందు వైచి సంప్రదాయానుసారముగ రెండు యామములు మర్దించి దంతీమూలకషాయముచే పదునైదు భావనలు, నిమ్మపండ్లరసము, చిత్రమూల కషాయము, అల్లపురసము, వీనిచే ప్రత్యేకము మూడేసిభావలును, వృద్ధదారుచే యేడుభావనలును, చేసి యెండిన బటాణాగింజలంతమాత్రలుచేసి బలానుసారముగ సేవించినయెడల ఆకలిని కలిగించును. త్రిదోషములచే జనించిన శూలలు, పురాణజ్వరము, కాస అరుచి, పాండురోగము, ఉదరవ్యాధి, పామా, వాతవ్యాధి, పొత్తిపొట్ట ఉబ్బరించుట, హలీమకము, అగ్నిమాంద్యము వీనిని పోగొట్టును, ఇయ్యది వైద్యమహోదధి అను గ్రంథమునందు చెప్పబడిన సిద్ధౌషధము.

రసేన్ద్రచిన్తామణేరగ్నికుమారః

మూ. పారదఞ్చవిషం గన్ధం టఙ్కణం సమభాగతః
మరిచాదష్టభాగాః స్యుర్ద్వౌ ద్వౌ శఙ్ఖవరాటయోః. ౩౬౭

మూ. పక్వజమ్బీరజై ర్గాఢం రసైస్సప్త విభావయేత్
గుఞ్జాద్వయమితో దేయో రసోహ్యగ్నికుమారకః. ౩౬౮

సమీరణసముద్భూత మజీర్ణఞ్చ విషూచికామ్
క్షణేన క్షపయత్యేష కఫరోగనికృన్తనః. ౩౬౯

తా:—శుద్ధపారదము, శుద్ధనాభి, శుద్ధగంధకము, పొంగించిన వెలిగారము ఇవి ఒక్కొక భాగము, మిరియాలు యెనిమిదిభాగములు, శంఖభస్మము, గవ్వలభస్మము, ఇవి రెండేసి భాగములు వీనినన్నిటిని ఖల్వమునందుచేర్చి నిమ్మపండ్లరసముతో యేడుభావనలుచేసి, రెండు గురిగింజల పరిమాణము మాత్రలుచేసి సేవించినయెడల వాతాజీర్ణము. విషూచి, కఫవ్యాధులు వీనిని క్షణకాలములో పోగొట్టును దీనిని అగ్నికుమార రసమనియెదరు.

ద్వితీయాగ్నికుమారరసః.

మూ. రసేనగన్ధం సహటఙ్కణేన సమం విషం యోజ్యమతస్త్రిభాగమ్
కపర్దశఙ్ఖావపినేత్రభాగౌ మరీచకంచాష్టగుణం విమర్ద్య. ౩౭౦

సుపక్వజమ్బీరరసేనఖల్వే సిద్ధోభవత్యగ్నికుమారకోఽయమ్
అజీర్ణవాతం గుదగుల్మవాతం విషూచికాద్యం వినిహన్తి సద్యః. ౩౭౧

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, పొంగించిన వెలిగారము ఇవి ఒక్కొకభాగము, శుద్ధనాభి మూడుభాగములు, గవ్వలభస్మము, శంఖభస్మము రెండేసిభాగములు, మిరియాలు యెనిమిదిభాగములు, వీనిని ఖల్వమునందువైచి నిమ్మపండ్లరసముచే మర్దించి గురిగింజ ప్రమాణము మాత్రలుచేసి సేవించిన యెడల అజీర్ణవాతము, గుదవాతము, వాతగుల్మము, విషూచి మొదలగు వ్యాధులు నశించును.

లఘుక్రవ్యాదః

మూ. పారదాద్ద్విగుణం గన్ధం గన్ధాంశంమృతలోహకమ్
పిప్పలీ పిప్పలీమూలమగ్నిశుణ్ఠీలవఙ్గకమ్ ౩౭౨

లోహసామ్యం పృథక్కుర్యాద్రససామ్యం సువర్చలమ్
టఙ్కణం మరిచంచాపి గన్ధతుల్యం ప్రదాపయేత్. ౩౭౩

ఏతద్విచూర్ణ్య యత్నేన భావయేత్సప్తధాఽఽమ్లకైః
ఏతద్రసాయనం శ్రేష్ఠం మాషమాత్రం ప్రదాపయేత్. ౩౭౪

మూ. తక్రేణ కేవలం వాఽపిదద్యాద్భోజనపాచనే
క్షిప్రంతజ్జీర్యతే భుక్తం దీపనం భవతి ధ్రువమ్
సర్వాజీర్ణ ప్రశమనం లఘుక్రవ్యాద సంజ్ఞితమ్. ౩౮౫

తా:—శుద్ధపారదము ఒక భాగము, శుద్ధగంధకము, లోహభస్మము, పిప్పళ్ళు, మోడి, చిత్రమూలము. శుంఠి, లవంగాలు, పొంగించిన వెలిగారము, మిరియాలు ఇవి రెండేసి భాగములు, సౌవర్చలవణము ఒక భాగము, వీని నన్నింటిని చూర్ణించి ఖల్వమునందు వైచి నిమ్మపండ్లరసము మొదలగు ఆమ్లవర్గముచే యేడుభావనలుచేసి మాషప్రమాణము మాత్రలుచేసి తక్రానుపానముతోగాని కేవలము మాత్రనుగాని అజీర్ణవ్యాధియందు ఒసంగినయెడల భుంచిన ఆహారము వెంటనే జీర్ణమై అగ్నిదీప్తికలుగును. ఈ లఘుక్రవ్యాదరసము సర్వాజీర్ణములను పోగొట్టును. ఇయ్యది శ్రేష్ఠమైన రసాయనము.

బృహత్క్రవ్యాదో మన్థానభైరవాత్.

మూ. ద్విపలం గన్ధకం శుద్ధం ద్రావయిత్వావినిక్షిపేత్
పారదం పలమానంతు మృతశుల్బాయసీ పృథక్. ౩౮౬

పలార్ధమానే సమ్మిశ్ర్య పఞ్చాఙ్గులదలేక్షిపేత్
తతోవిచూర్ణ్యయత్నేన లోహపాత్రే విచక్షణః. ౩౮౭

నిధాపయేద్రసం తత్ర జమ్బీరస్యపలంశతమ్
వస్త్రపూతం తతః కృత్వాలోహపాత్రే వినిక్షిపేత్
మృద్వగ్నినా పచేత్తత్రదర్వ్యాసఞ్చాలయేన్ముహుః. ౩౮౮

సంచూర్ణ్యపఞ్చకోలోత్థైః కషాయైస్సామ్లవేతసైః
భావనాః కిలదాతవ్యాః పఞ్చాశత్ప్రమితాః పృథక్. ౩౮౯

భృష్టటఙ్కణ చూర్ణేనతుల్యేనసహమేలయేత్
తదర్ధం కృష్ణలవణం మరీచం సర్వతుల్యకమ్. ౩౯౦

సప్తధాభావయేత్పశ్చాచ్చణకక్షారవారిణా
తతస్సంశోష్యసంపిష్య కూప్యాశ్చ జఠరేక్షిపేత్. ౩౯౧

అత్యర్ధగురు మాంసాని గురుభోజ్యాన్యనేకశః
భుక్త్వాచాఽఽకణ్ఠ పర్యన్తం చతుర్వల్లమితోరసః. ౩౯౨

మూ. కట్వమ్లతక్రసహితః పీతమాత్రోహి పాచయేత్
పునర్భోజయతిక్షిప్రం కా పునర్మన్దవహ్నితా. ౩౮౩

రసఃక్రవ్యాదనామాఽయం ప్రోక్తోమన్థాన భైరవైః
సింహలక్షోణిపాలస్య భూరిమాంస ప్రియస్యచ
పునర్భోజనకామస్య భైరవానన్దయోగినః. ౩౮౪

కుర్యాద్దీపన మూర్ధ్వజత్రుగదహృద్దుష్టామ సంశోధన
స్తున్దస్థౌల్య నిబర్హణో మదహర శ్శూలార్తిమూలాపహః
గుల్మప్లీహవినాశకో బహురుజాం విధ్వంసనో వాతహా
వాతగ్రన్థి మహోదరాపహరణః క్రవ్యాదనామారసః. ౩౮౫

తా:—రెండుపలముల శుద్ధగంధకమును ఇనుప గరిటెలో కరగించి అందు శుద్ధ పాదరసము నొకపలమునువైచి కలియునటులజేసి పిమ్మట తామ్రభస్మము, లోహభస్మము వీనిని అర్ధపలము వంతున వైచి బాగుగ కలియునటులజేసి ఆవుపేడ కుదురుపై ఆముదపు ఆకులనువైచి అందు పర్పటినిపోసి మరల ఆముదపుఆకులనుపైచి ఆవుపేడను దానిపైవైచి చల్లారినపిమ్మట అందలి పర్పటిని గ్రహించి చూర్ణించి లోహపాత్రమునందుంచి నూరుపలముల నిమ్మ పండ్లరసమునుపోసి కలియబెట్టుచు మృద్వగ్నిచే రసము ఇగిరిపోవువరకు వండి ఎండించి చూర్ణముచేసి పంచకోల కషాయముచేయేబదిభావనలును, పుల్లప్రిబ్బలి కషాయముచే యేబదిభావనలునుచేసి పైఔషధమునకుసమముగపొంగించిన వెలిగారమును, వెలిగారమునకుసగము కాచలవణమును అన్నిటికిని సమము మిరియాల చూర్ణమునుచేర్చి శనగపులుసుతోయేడు భావనలుచేసి మర్దించి సీసాలో భద్రపరచవలయును. అత్యంత గురుగుణముగల మాంసాహారములనుగాని ఇతర గురుపదార్థములనుగాని ఆకంఠము భుజించి ఈ యౌషధమును నాలుగువల్లముల పరిమాణమునుగ్రహించి పులుపు కారమునుగల మజ్జిగలోకలిపి త్రాగినయెడలఆహారమువెంటనేజీర్ణమై మరల భోజనేచ్ఛకలుగుచుండ అగ్నిమాంద్యమును బోగొట్టునని వేరె చెప్పవలయునా? ఈయౌషధము నిరంతరము మాంసాహార ప్రియుడును భోజనప్రియుడునగు భైరవానందయోగియను సింహలదేశపురాజుకొరకు మంథాన భైరవునిచే కనిపెట్టబడిన క్రవ్యాదరసము, ఇయ్యది అగ్నిదీప్తిని కలిగించి ఊర్ధ్వజత్రురోగములు, ఆమదోషము, పొట్ట పెరుగుట, స్థౌల్యము, మదము, శూల మూలవ్యాధి, గుల్మము, ప్లీహరోగము, వాతవ్యాధి, వాతగ్రంధులు, మహోదరవ్యాధి మొదలగు అనేక వ్యాధులను హరించును.

అజీర్ణయోగః

మూ. ద్వౌక్షారౌటఙ్కణం సూతం లవఙ్గంలవణత్రయమ్
పిప్పలీగన్ధకం శుణ్ఠీ మరీచంపలసమ్మితమ్. ౩౮౬

మూ. కర్షమేకం విషందత్త్వా సూక్ష్మచూర్ణానికారయేత్
అర్కదుగ్ధస్యదాతవ్యాభావనా సప్తవాసరమ్. ౩౮౭

అన్తర్ధామంగజపుటేపక్త్వా శీతం సముద్ధరేత్
తతోలవఙ్గ మరిచ స్ఫటికీనాం పలం పలన్. ౩౮౮

సర్వంసమ్మర్ద్య దృఢవద్ధ్రఢభాణ్డే నిధాపయేత్
సాయంగుఞ్జాద్వయం ఖాదేద్భుక్తం ద్రావయతిక్షణాత్. ౩౮౯

పునర్భోజనవాంఛాంచ జనయే త్ప్రహారోపరి
ఆమమాంసంద్రావయతి శ్లేష్మరోగ నికృన్తనమ్. ౩౯౦

తా:—సర్జక్షారము, యవక్షారము, పొంగించిన వెలిగారము, శుద్ధరసము, లవంగాలు, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, పిప్పళ్ళు, శుద్ధగంధము, శుంఠి, మిరియాలు ఇవి ఒక్కొక్క పలముమ శుద్ధనాభిని ఒకకర్షమును గ్రహించి రసగంధములను కజ్జలిచేసి మిగిలిన వానినన్నిటిని సూక్ష్మచూర్ణముచేసి అన్నిటి నొకటిగకలిపి జిల్లేడు పాలతో యేడు భావనలుచేసి శరావసంపుటమునందుంచి గజపుటము వేయవలయును. చల్లారిన పిమ్మట ఔషధమును గ్రహించి అందు లవంగములు, మిరియాలు, పటిక వీనిని ఒక్కొక్కపలము వంతున గ్రహించి చూర్ణించి పై ఔషధమునందు కలిపి బాగుగ మర్దించి సీసాలో నుంచవలయును. ఈ యౌషధమును రెండు గురిగింజల ప్రమాణము సాయంకాలము సేవించిన యెడల భుజించిన ఆహారమును వెంటనే జీర్ణముచేసి ఒక యామములోపల మరల భోజనేచ్ఛను కలిగించును. మఱియు నీ యౌషధము సేవించినవెంటనే జీర్ణము కాకుండనుండెడు మాంసాహారమును జీర్ణింపజేసి సమస్తకఫవ్యాధులను పోగొట్టును.

అగ్నిముఖోరసః

మూ. సూతంగన్ధం విషం తుల్యం మర్దయేదార్ద్రకద్రవైః
అశ్వత్థచిఞ్చాపామార్గక్షారాః క్షారాచ టఙ్కణమ్. ౩౯౧

జాతీఫలం లవఙ్గఞ్చ త్రికటు త్రిఫలాసమమ్
శఙ్ఖక్షారం పఞ్చపలం హిఙ్గుజీరంద్విభాగికమ్. ౩౯౨

మర్దయేదమ్లయోగేన గుఞ్జామాత్రావటీశుభా
పాచనీదీపనీసద్యోఽజీర్ణశూల విషూచికాః. ౩౯౩

హిక్కాంగుల్మంచోదరఞ్చ నాశయేన్నాత్ర సంశయః
రసేన్ద్ర సంహితాయాఞ్చనామ్నావహ్నిముఖోరసః. ౩౯౪

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, శుద్ధనాభి, వీనిని ఒక్కొక్క పలముచొప్పునగ్రహించి అల్లపురసముతో మర్దించి అందు అశ్వత్థక్షారము, చించాక్షారము, అపామార్గక్షారము, సర్జక్షారము, యవక్షారము, టంకణము, జాజికాయ, లవంగాలు, త్రికటుకములు, త్రిఫలములు ఇవి ప్రత్యేక మొక్కొక్కపలము, శంఖభస్మము అయిదుపలములు, పొంగించిన ఇంగువ, జిలకర ఇవి రెండేసిపలములు, ఇటుల వీనినన్నిటినికలిపి నిమ్మపండ్లుమొదలగు ఆమ్లరసములతో బాగుగామర్దించి గురిగింజలంత మాత్రలు చేసిసేవించినయెడల దీపనపాచనములు కలుగును. మఱియు అజీర్ణము,శూల, విషూచి,ఎక్కిళ్ళు,గుల్మము, ఉదరము ఈరోగములు నిస్సంశయముగ నశించును. ఈఅగ్నిముఖరసమను ఔషధము రసేంద్రసంహిత యందు చెప్పబడినది.

అజీర్ణారిరసః.

మూ. శుద్ధం సూతం గన్ధకఞ్చపలమానంపృథక్ పృథక్
హారీతకీచ పిప్పలా నాగరం త్రిపలం స్మృతమ్. ౩౯౫

కృష్ణాచమరిచంతద్వత్సిన్ధూత్థం త్రిపలం పృథక్
చతుష్పలాచవిజయా మర్దయేన్నిమ్బుకద్రవైః. ౩౯౬

పుటానిసప్త దేయాని ఘర్మమధ్యే పునః పునః
అజీర్ణారిరయం ప్రోక్తస్సద్యోదీపనపాచనః
భక్షయే ద్ద్విగుణం భక్ష్యంపాచయేద్రేచయేదపి. ౩౯౭

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము ఇవి ఒక్కొక్కపలము, కరకవలుపు రెండుపలములు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, సైంధవలవణము ఇవి ఒక్కొకటి మూడేసిపలములు, గంజాయిఆకు నాలుగు పలములు, వీనిని చూర్ణించి నిమ్మకాయరసముచే మర్దించుచు యేడు సూర్యపుటములిడవలెను. అజీర్ణారి యను పేరుగల నీయౌషధమును సేవించినవెంటనే దీపనపాచనములను కలిగించి ద్విగుణాహారమునైనను జీర్ణింపజేసి రేచనమును కూడజేయును.

అజీర్ణహారోరసః.

మూ. సూతం గన్ధకతాలకం విషయుతం టఙ్కం యవక్షారకమ్
భార్ఙ్గీవహ్ని పునర్నవా త్రికటుకం లోహాభ్రకం త్రైఫలమ్
చూర్ణం భృఙ్గరసేన మర్దితమను నిర్గుణ్డికాద్రావకైః
పశ్చాదార్ద్రికబీజపూరకరసైర్దేయాపునర్భావనా. ౩౯౮

మూ. భుక్తం జీర్యతిభోజనం గురుతరం మాంసాదికం పిష్టకమ్
గుఞ్జాపఞ్చక సమ్మితస్యవటికా శ్రీభైరవాచ్ఛిక్షితా
ప్లీహం గుల్మజలోదరం కటిభవం శూలం పునర్జాఠరమ్
శోఫంచామసముద్భవం బహూరుజం దుగ్ధోదనంభక్షణే. ౩౯౯

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, శుద్ధతాళకము, శుద్ధనాభి, పొంగించిన వెలిగారము, యవక్షారము, భారంగి, చిత్రమూలము, గలిజేరువేరు, త్రికటుకములు, లోహభస్మము, అభ్రకభస్మము, త్రిఫలములు, వీనినన్నిటిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి గుంటగలగరాకురసము, వావిలాకురసము, అల్లపురసము, మాతులుంగరసము వీనిచే ప్రత్యేక మొక్కొకభావనజేసి, అయిదు గురిగింజల ప్రమాణము వటికలనుజేసి సేవించినయెడల గురుగుణముగల మాంసాహారము, పిండివంటలు మొదలగు ఆహారపదార్థములు వెంటనే జీర్ణమగును. మఱియు ప్లీహరోగము, గుల్మము, జలోదరము, నడుమునొప్పి, కడుపునొప్పి, వాపు. ఆమదోషమువలనకలుగు నానావిధవ్యాధులును నశించును. ఈయౌషధసేవనము జేయునపుడు పాలుఅన్నమును భుజంచవలయును. ఈఅజీర్ణహరరసము భైరవుడను వైద్యునిచే చెప్పబడినది. ఈయోగమునందు మోతాదు అయిదుగురిగింజలయెత్తు చెప్పబడినను కాలానుగుణముగ రెండుగురిగింజలయెత్తు ఔషధమును సేవించుటయుక్తము.

పాశుపతోరసోధాన్వన్తరీయమతాత్.

మూ. కర్షం సూతం ద్విధాగన్ధం త్రిభాగం భస్మతీక్ష్ణకమ్
త్రిభిస్సమం విషం యోజ్యం చిత్రకద్రవభావితమ్. ౪౦౦

ద్విధా త్రికటుకం యోజ్యం లవఙ్గైలేతుతత్సమే
జాతీఫలం జాతీపత్రంచార్ధభాగమితంమతమ్. ౪౦౧

తథాఽర్ధం పఞ్చలవణం స్నుహ్యర్కాచాఽపితిన్త్రిణీ
అపామార్గోఽశ్వత్థ ఏషాంలవణఞ్చ పలార్ధకమ్. ౪౦౨

టఙ్కణం యావకక్షారం స్వర్జికా హిఙ్గు జీరకమ్
హారీతకీ సూతతుల్యామర్దయే దమ్లయోగతః. ౪౦౩

ధూర్తబీజస్య వై భస్మసర్వైస్సప్తమ భాగతః
రసః పాశుపతోనామ ప్రోక్తః ప్రత్యయకారకః. ౪౦౪

గుఞ్జామాత్రా వటీ కార్యా సర్వాజీర్ణవినాశినీ
తాలమూలీతక్రయోగాదుదరామయనాశినీ. ౪౦౫

మోచారసేనాతిసారంగ్రహణీం తక్రసైన్ధవైః
శూలే నాగరకం శస్తం హిఙ్గుసౌవర్చలాన్వితమ్. ౪౮౬

అర్శస్సుతక్రేణ హితా పిప్పలీ రాజయక్ష్మణి
వాతరోగం నిహన్త్యాశు శుణ్ఠీ సౌవర్చలాన్వితా. ౪౮౭

గుడూచీ శర్కరాయోగాత్పిత్తరోగ వినాశినీ
పిప్పలీక్షౌద్రయోగేన శ్లేష్మరోగాన్నికృన్తతి
అతః పరతరానాస్తి ధన్వన్తరిమతేవటీ. ౪౮౮

తా:—శుద్ధరసమొక కర్షము, గంధకము రెండు కర్షములు, లోహభస్మము మూడుకర్షములు, శుద్ధనాభి ఆరుకర్షములు, వీనిని చూర్ణించి చిత్రమూల కషాయముతో భావనజేసి అందు త్రికటుక చూర్ణము, లవంగాలు, యాలకులు ఇవి రెండేసి కర్షములు, జాజికాయ, జాపత్రి, పంచలవణములు, ఇవి ప్రత్యేకము అర్ధకర్షము, స్నుహీక్షారము, అర్కక్షారము, చించాక్షారము, అపామార్గక్షారము, అశ్వత్థక్షారము ఇవన్నియు కలసి రెండు కర్షములు, పొంగించిన వెలిగారము, యవక్షారము, సర్జక్షారము, పొంగించిన ఇంగువ, జిలకర, కరకవలుపు ఇవి ప్రత్యేక మొక్కొకకర్షము, ఈ ఔషధచూర్ణమునకు యేడవవంతు ఉమ్మెత్తఃత్తుల బూడిదనుచేర్చి ఆమ్లవర్గముతో భావనచేసి గురిగింజ ప్రమాణము మాత్రలుచేయవలయును. ఈ యౌషధమునకు పాశుపతరసమని పేరు. ఇయ్యది సర్వాజీర్ణములను హరించును. నేలతాడి గడ్డల చూర్ణము మజ్జిగ అనుపానముతోగాని, బూరుగబంక చూర్ణముతోగాని సేవించినయెడల అతిసారము నశించును. సైంధవలవణమును కలిపిన మజ్జిగతో సేవించినయెడల గ్రహణీ వ్యాధి నశించును. శుంఠి, ఇంగువ, సౌవర్చలవణము వీని అనుపానముతో సేవించినయెడల శూల నశించును. మఱియు నీయౌషధము మజ్జిగ అనుపానముతో అర్శోరోగమును, పిప్పలీ చూర్ణానుపానముతో క్షయరోగమును, శుంఠి, సౌవర్చలవణము వీని అనుపానముతో వాతరోగమును, తిప్పసత్తు, చక్కెర వీని అనుపానముతో పిత్తరోగమును, పిప్పళ్ళు తేనె వీనిఅనుపానముతో కఫరోగమును పోగొట్టును. అజీర్ణమును పోగొట్టుటలో ధన్వంతరి మతమున దీనికంటే ఔషధము వేరొండులేదు.

రససిన్ధోరాదిత్యరసః

మూ. దరదఞ్చ విషం గన్ధం త్రికటు త్రిఫలాసమమ్
జాతీఫలం లవఙ్గఞ్చ లవణానిచ పఞ్చవై. ౪౮౯

సర్వమేతత్కృతంచూర్ణ మమ్లయోగేన సప్తధా
భావయిత్వావటీ కార్యా గుఞ్జార్ధప్రమితాబుధైః ౪౯౦

రసోహ్యాదిత్యసంజ్ఞోఽయమజీర్ణక్షయకారకః
భుక్తమాత్రం పాచయతి జఠరానల దీపనః. ౪౧౧

తా:—శుద్ధిజేసిన ఇంగిలీకము, శుద్ధనాభి, శుద్ధగంధకము, త్రికటుకములు, త్రిఫలములు, జాజికాయలు, లవంగాలు, పంచలవణములు వీనిని సమభాగములు గ్రహించి చూర్ణించి ఆమ్లవర్గద్రవములచే యేడుభావనలు చేసి ఒకటిన్నర గురిగింజయెత్తు మాత్రలుచేసి సేవించవలయును. ఆదిత్యరసమను నీ యౌషధము అజీర్ణమును పోగొట్టును. భుజించిన ఆహారమును వెంటనే జీర్ణము చేయును. అగ్నిదీప్తిని కలిగించును.

హుతాశనరసః

మూ. ఏకశ్చదిగ్ద్వాదశభాగమానం యోజ్యం విషం టఙ్కణ మూషణఞ్చ
హుతాశనోనామ హుతాశనస్యకరోతివృద్ధిం కఫవాతహన్తా. ౪౧౨

తా:—శుద్ధిచేసిన నాభి ఒక భాగము, పొంగించిన వెలిగారము యెనిమిదిభాగములు, మిరియాలు పంద్రెండు భాగములు వీనిని చూర్ణించి యుక్తానుపానముతో సేవించినయెడల కఫవాతములు నశించి జఠరాగ్ని వృద్ధిబొందును.

అన్యచ్చ

మూ. ఏకాంశకాః పారదగన్ధటఙ్కాః కపర్ద శఙ్ఖామృత గేహధూమాః
త్ర్యంశా ఇమేఽథో మరిచం త్విభాంశం సమ్మర్ద్దితం జమ్భరసేన గాఢమ్.
గుల్మారోచకశూలవహ్నిసదనాజీర్ణం విషూచీం కఫమ్
జాడ్యం శీర్షసముద్భవఞ్చ కసనం ముద్గప్రమాణావటీ
లీఢాఽఽర్ద్రిస్య రసేనహన్తి కథితానేతాన్గదాన్బ్రహ్మణా
పూర్వం నిర్మిత ఏషయత్నశతకై ర్నామ్నాహుతాశోరసః, ౪౧౪

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, పొంగించిన వెలిగారము ఇవి ఒక్కొకభాగము, గవ్వల భస్మము, శంఖభస్మము, శుద్ధిజేసినవాభి, కరిదువ్వ, ఇవి మూడేసి భాగములు, మిరియాలు యెనిమిది భాగములు, వీనిని చూర్ణించి నిమ్మపండ్లరసముతో మర్దించి పెసరగింజలంత మాత్రలుజేసి అల్లపురసానుపానముతో సేవించవలయును. ఈయౌషధము గుల్మము, అరుచి, శూల, అగ్నిమాంద్యము, విషూచి, కఫరోగము, తలదిమ్ము, దగ్గు వీనిని పోగొట్టును. ఇయ్యది బ్రహ్మనిర్మితమైన హుతాశనరసము.

అజీర్ణకణ్టకోరసః

మూ. శుద్ధసూతం విషం గన్ధం ప్రత్యేకఞ్చ సమంసమమ్
మరీచం సర్వతుల్యాంశం కణ్టకారీఫలద్రవైః. ౪౧౫

మర్దయేద్భావయేద్యత్నా దేకవింశతివారకమ్
గుఞ్జాత్రియమిదం ఖాదేత్సర్వాజీర్ణప్రశాన్తయే
సర్వోపద్రవసంయుక్తాం విషూచీమపి నాశయేత్. ౪౧౬

తా.—శుద్ధరసము, శుద్ధనాభి, శుద్ధగంధకము ఇవి ఒక్కొక్కభాగము, మిరియాలు మూడు భాగములు వీని నన్నిటిని చూర్ణించి వాసడు పండ్లరసముచే మర్దించుచు ఇరువదియొక్క భావనలుచేసి మూడుగురిగింజల ప్రమాణము మాత్రలుచేసి సేవించినయెడల సర్వాజీర్ణములను ఉపద్రవములతో కూడిన విషూచిని పోగొట్టును.

విషూచ్యాదిచికిత్సా

మూ. విషూచ్యామతి వృద్ధాయాం పార్ష్ణ్యోర్దాహః ప్రశస్యతే
గన్ధకంకుఙ్కుమం వాఽపిదద్యాన్నిమ్బుజలేన వా. ౪౧౭

తా:—తీవ్రరూపముగనుండు విషూచియందు మడిమలయందు రక్షవేయుట హితకరముగ నుండును. శుద్ధగంధకమును లేక గంధకభస్మమును గాని, కుంకుమపువ్వును గాని, నిమ్మపండ్లరసముతో కలిపిత్రాగించినయెడల విషూచి నశించును.

మూ. వ్యోషం కరఞ్జస్యఫలం హారిద్రా నిమ్బుకద్రవైః
నస్యాఞ్జనే ప్రయోక్తవ్యేకుర్యాచ్చ [1] జలసేచనమ్. ౪౧౮

తా.—విషూచీరోగమునందు రోగికి మూర్ఛగలిగియుండిన యెడల త్రికటుకములు, కానుగ గింజలు, పసుపు వీనిని సమభాగములుగ గ్రహించి నిమ్మపండ్లరసముచే నూరి నస్యమును అంజనమును చేయించవలయును. పిమ్మట రోగి ముఖముపై చల్లని నీటిని చల్లి తుడుచవలయును.

మూ. వ్యోషం కరఞ్జస్యఫలం హారిద్రా
మూలం సమావాప్యచ మాతులుఙ్గ్యాః
ఛాయావిశుష్కా గుటికాః కృతా స్తా
హన్యు ర్విషూచీం నయనాఞ్జనేన. ౪౧౯

తా.—త్రికటుకములు, కానుగవిత్తనములు, పసుపు, మాదీఫలపువేళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి నీటితోనూరి వటికలుచేసి నీడను ఆరనిచ్చి నేత్రములందు అంజనముచేసినయెడల విషూచి నశించును.

---

[1] జలసేవనం ॥పా॥

కరఞ్జాది కషాయః

మూ. కరఞ్జ నిమ్బ శిఖరీ గుడూచ్యర్జునవత్సకైః
పీతః కషాయో వమనాద్ఘోరాం హన్యాద్విషూచికామ్. ౮౨౦

తా.—కానుగ. వేపపట్ట, ఉత్తరేణువేరు, తిప్పతీగ, మద్దిపట్ట, కొడిశపాలపట్ట వీని కషాయమును విషూచీరోగికొసంగినయెడల వమనమై విషూచి నశించును.

మూ. నిమ్బూరసశ్చిఞ్చిణికాసమేతో విషూచికా శోషహరః ప్రదిష్టః
దుగ్ధేన పీతోయది టఙ్కణోఽసౌ ప్రశామయేద్వై వమనంనిరున్ధ్యాత్.

తా.—నిమ్మకాయరసమునందు చింతపండునుకలిపి త్రాగించినయెడల విషూచివలన గలిగిన శోష నశించును. పొంగించిన వెలిగారమును పాలలోకలిపి త్రాగించినయెడల విషూచియందు కలుగు వమనము శమించును.

విషూచ్యాం పిపాసాహరయోగాః

మూ. పిపాసాయాం తథోత్క్లేశే లవఙ్గస్యామ్బుశస్యతే
జాతీఫలస్యవాశీతం శృతం భద్రఘనస్యవా. ౮౨౨

తా.—విషూచియందు దప్పి, ఓకరింత ఇవికలిగినయెడల లవంగముల కషాయమునుగాని, జాజికాయ కషాయమునుగాని, నాగరముస్తల కషాయమునుగాని చల్లార్చి యిప్పించవలయును.

మూ. త్వక్పత్రరాస్నాగురుశిగ్రుకుష్ఠై రమ్లప్రఘృష్టైస్సవచాశతాహ్వైః
ఉద్వర్తనంఖల్లివిషూచికాఘ్నం తైలం విపక్వఞ్చతదర్థకారి. ౮౨౩

తా.—లవంగపట్ట, ఆకుపత్రి, రాస్న, అగరు, మునగపట్ట, చెంగల్వకోష్టు, వస, సదాపాప వీనిని సమభాగములుగ గ్రహించి నిమ్మపండ్ల రసముచే మర్దించి ఉద్వర్తనముచేసినను, పైవస్తువులనే కల్కముగ గ్రహించి పరిభాషానుసారముగ తైలమును సిద్ధముచేసి శరీరమునకు మర్దనముచేసినను ఖల్లీవాతము, విషూచీరోగము ఇవి నశించును.

చుక్రాద్యంతైలమ్.

మూ. పలంచుక్రం కుష్ఠం పిచుయుగమితం సైన్ధవకణే
తదర్ధం ప్రత్యేకం కరతలమితం జాతిఫలకమ్
కటోస్తైలంకిఞ్చిత్కుడవమితమగ్నావధిశృతమ్
తదేతచ్చుక్రాద్యంశమయతి విషూచీంచసగదామ్. ౮౨౪

తా:—ఒకపలము చుక్రము, అర్ధపలము చెంగల్వకోష్ఠుచూర్ణము, సైంధవలవణము పిప్పళ్ళు జాజికాయలు వీని చూర్ణము ఒక్కొకకర్షము, ఆవనూనె నాలుగుపలములు, వీని నన్నిటిని నొకటిగ కలిపి ఉడికించి కదుష్ణముగ నుండునపుడు శరీరముపై పూసి మర్దనము చేసినయెడల ఉపద్రవయుతమగు విషూచి నశించును.

మూ. కుష్ఠసైన్ధవయోః కల్కం చుక్రం తైలసమన్వితమ్
విషూచ్యాం మర్దనం కోష్ణం ఖల్లీశూలనివారణమ్. ౮ ౨౨

తా:—చెంగల్వకోష్టు సైంధవలవణము వీని కల్కమును, చుక్రము, తైలము వీనియందు కలిపి ఉడికించి కదుష్ణముగ నుండునపుడు మర్దనముజేసినయెడల విషూచి, ఖల్లీవాతమువలనగలిగిన శూల ఇవి నశించును.

మూ. విలమ్బికాలసకయో రూర్ధ్వాధశ్శోధనం హితమ్
నాలేన ఫలవర్త్యాచ తథా శోధనభేషజైః
దణ్డాద్యేఽలసకేఽప్యుచ్చైరయమేవ క్రియాక్రమః. ౮ ౨౩

ఫలవర్తిం వమిం స్వేదం లఙ్ఘనం చాపతర్పణమ్
విశేషాదలసే కుర్యా ద్విషూచ్యా మతిసారవత్. ౮ ౨౪

విరుద్ధాసాత్మ్యపానాన్నం విష్టమ్భీని గురూణిచ
అగ్నిమాన్ద్యేఽప్యజీర్ణేచ సర్వాణి పరివర్జయేత్. ౮ ౨౫

తా:—విలంబిక, అలసకము. దండాలసకము ఈ వ్యాధులయందు ఆముదపాకు కాడలు మొదలగు నాళములచేగాని, ఫలవర్తులచేగాని, శోధనౌషధములచేగాని రేచనమును, వమనౌషధములచేవమనమునుకూడ చేయించుట హితకరము. ఫలవర్తి, వమనము, స్వేదనము, ఉపవాసము, లఘ్వాహారసేవనము, ఇవి ముఖ్యముగ అలసక వ్యాధియందు హితకరములు. విషూచీరోగమునందు అతిసార రోగులకు వలెనే ఉపచారమును చేయవలయును. అగ్నిమాంద్యమునందును, అజీర్ణమునందును, విరుద్ధాహారసేవనము, అలవాటులేని అన్నపానములు, గురుత్వమును మలబంధమును చేయు పదార్థములు వీనిని వర్జించవలయును.

కృమినిదానమ్.

తత్రకృమిభేదానాహ

మూ. కృమయస్తుద్విధాప్రోక్తా బాహ్యాభ్యన్తరభేదతః
బహిర్మలకఫాసృగ్విడ్జన్మభేదాచ్చతుర్విధాః. ౧

తా.—బాహ్యములనియు ఆభ్యంతరములనియు క్రిములు రెండువిధములు. మఱియు ఆ క్రిములు స్వేదము మొదలగు బాహ్యమలములయందును, కఫము, రక్తము, పురీషము, వీనియందును జనించుటవలన నాలుగు విధములగుచున్నవి.

బాహ్యకృమిలక్షణమ్

మూ. నామతో వింశతివిధా బాహ్యాస్తత్ర మలోద్భవాః
తిలప్రమాణసంస్థానవర్ణాః కేశామ్బరాశ్రయాః. ౨

బహుపాదాశ్చ సూక్ష్మాశ్చ యూకా లిక్షాశ్చనామతః
ద్విధా తే కోఠ పిటికా కణ్డూ గణ్డాన్ప్రకుర్వతే. ౩

తా.—పై చెప్పబడిన నాలుగువిధములైన క్రిములును నామభేదముచే మరల ఇరువది విధములగుచున్నవి. వానిలో బహిర్మలములైన స్వేదాదులయందు జనించిన క్రిములు పరిమాణమునందును, ఆకారమునందును, వర్ణమునందును, నువ్వులను బోలినవిగను, వెండ్రుకలు, వస్త్రములు వీని నాశ్రయించియుండునవిగను, అనేకపాదములు కలిగినవిగను, మిక్కిలి చిన్నవిగను ఉండును. ఇవి యూకలనియు, లిక్షలనియు రెండువిధములు. ఈక్రిములు దద్దులను, బొబ్బలను, దురదను, కణుతులను కలిగించును.

కృమీణాంనిదానమాహ

మూ. అజీర్ణభోజీ మధురామ్లసేవీ ద్రవప్రియః పిష్టగుడోపభోక్తా
వ్యాయామవర్జీచ దివాశయీచ విరుద్ధభోక్తా లభతే కృమీంశ్చ. ౪

తా.—భుజించిన ఆహారము జీర్ణముకాకమునుపే మరల భుజించుట, నిత్యము మధురపదార్థములను అమ్లపదార్థములను ద్రవపదార్థములను యెక్కువగ భుజించుట, బెల్లముతోచేరిన పిష్టపదార్థములను అధికముక భుజించుట, శరీరపరిశ్రమ లేకుండుట, పగటినిద్ర, విరుద్ధాహారసేవనము అను నీకారణములవలన కృములు జనించును.

పురీష కఫ రక్తజ కృమీణాంనిదానమ్

మూ. మాషపిష్టామ్ల లవణ గుడశాకైః పురీషజాః
మాంసమత్స్యగుడక్షీరదధిశుక్తైః కఫోద్భవాః
విరుద్ధాజీర్ణశాకాద్యైః శ్శోణితోత్థా భవన్తిహి. ౫

తా:—మినపపిండి, ఆమ్లలవణరసములుగల పదార్థములు, బెల్లము, ఆకుకూరలు వీనినధికముగ భుజించుటవలన పురీషమునందుకృములు జనించును. మాంసము, మత్స్యములు, బెల్లము, పాలు, పెరుగు

శుక్తములు వీని నధికముగ సేవించుటవలన కఫమునందు క్రిములుజనించును. విరుద్ధములును అజీర్ణకరములు నగు శాకములను యెక్కువగ సేవించుటవలన రక్తమునందు క్రిములుజనించును.

సఞ్జాతకృమిలక్షణమాహ

మూ. జ్వరో వివర్ణతా శూలం హృద్రోగ శ్ఛర్దనంభ్రమః
భక్తద్వేషోఽతిసారశ్చ. సఞ్జాతకృమిలక్షణమ్. ౬

తా:—జ్వరము, శరీర వైవర్ణ్యము, శూల, హృద్రోగము, వాంతి, భ్రమ, అన్నద్వేషము’ అతిసారము ఈ లక్షణములు క్రిములు జనించిన వానికి కలుగును.

కఫజకృమిస్వరూపమాహ

మూ. కఫా దామాశయే జాతా వృద్ధా స్సర్పన్తి సర్వతః
పృథుబ్రిధ్ననిభాః కేచి త్కేచిద్గణ్డూపదోపమాః ౭

రూఢధాన్యాఙ్కురాకారా స్తనుదీర్ఘా స్తథాఽణవః
శ్వేతా స్తామ్రావభాసాశ్చనామత స్సప్తధా తు తే ౮

అన్త్రాదా శ్చోదరావేష్టా హృదయాదా మహాగుహాః
చురవో దర్భకుసుమా స్సుగన్ధా స్తే చ కుర్వతే. ౯

హృల్లాస మాస్యస్రవణ మవిపాక మరోచకమ్
మూర్ఛా చ్ఛర్ది జ్వరానాహ కార్శ్య క్షవథు పీనసాన్. ౧౦

తా:—కఫప్రకోపమువలన ఆమాశయమున జనించిన క్రిములు వృద్ధినొంది కోష్ఠమునందంతటను సంచరించును. వానిలో కొన్ని స్థూలములై చర్మపు వారు వలెను. కొన్ని యెఱ్ఱలవలెను, కొన్ని వరి మొలకలవలె చిన్నవిగను, కొన్ని పొడవుగను, కొన్ని సన్నగను, కొన్ని తెల్లగను, కొన్ని యెఱ్ఱగను ఉండును. మఱియును నయ్యవి అంత్రాదములనియు, ఉదరావేష్టములనియు, హృదయాదములనియు, మహాగుహములనియు, చురవులనియు, దర్భకుసుమములనియు, సుగంధములనియు నామభేదముచే యేడువిధములగుచున్నవి. ఈయేడు విధములైన క్రిములవలన వమనము వచ్చినటులుండుట, నోటనీరువచ్చుట, అన్నము జీర్ణముకాకుండుట, అరుచి, మూర్ఛ, ఛర్ది, జ్వరము, కడుపుబ్బరము, కృశత్వము, తుమ్ములు, పీనస ఈ యుపద్రవములు కలుగును.

రక్తజకృమిస్వరూపమాహ

మూ. రక్తవాహిశిరాస్థానా రక్తజా జన్తవోఽణవః
అపాదావృత్తతామ్రాశ్చ సౌక్ష్మ్యా త్కేచిదదర్శనాః ౧౧

కేశాదా లోమవిధ్వంసా రోమద్వీపా ఉదుమ్బరాః
షట్తేకుష్ఠైకకర్మాణ స్సహసౌరసమాతరః. ౧౨

య.—రక్తమునందు జనించిన క్రిములు మిక్కిలి సూక్ష్మాకారములుగను, పాదరహితములుగను వర్తులాకారముగను, రక్తవర్ణములునునై రక్తమును వహించు సిరలయందుండును. అందుకొన్ని అతిసూక్ష్ములగుటవలన కంటికగపడకనుండును. ఇవి కేశాదములనియు, రోమవిధ్వంసములనియు, రోమద్వీపములనియు, ఉదుంబరములనియు, సౌరసములనియు, మాతలనియు ఆరువిధములుగనుండును. ఈక్రిములు ముఖ్యముగ కుష్ఠవ్యాధినికలిగించును.

పురీషజకృమి లక్షణమాహ.

మూ. పక్వాశయేపురీషోత్థాజాయన్తేఽధోవిసర్పిణః
వృద్ధాస్తేస్యుర్భవేయుశ్చ తే యదాఽఽమాశయోన్ముఖాః. ౧౩

తదాఽఽస్యోద్గారనిశ్వాసావిడ్గన్ధానువిధాయినః
పృథువృత్తతనుస్థూల్యా శ్యావపీతసితాసితాః, ౧౪

తే పఞ్చ నామ్నాకృమయః కకేరుకమకేరుకాః
సౌసురాదాస్సలూనాఖ్యా లేలిహా జనయన్తిచ. ౧౫

విడ్భేద శూల విష్టమ్భకార్శ్యపారుష్యపాణ్డుతాః
రోమహర్షాఽగ్నిసదనగుదకణ్డూర్విమార్గగాః ౧౬

తా.—పురీషజములను క్రిములు పక్వాశయమునందు పుట్టి అధోమార్గమున సంచరించుచుండును. అవివృద్ధినొంది ఆమాశాయమున కెగబ్రాకినపుడు త్రేనుపులు, నిశ్వాసవాతము ఇవి మలమువంటి దుర్గంధముతో వెడలుచుండును. మరియు వీనిలో కొన్నిలావుగను, కొన్నిగుండ్రముగను. కొన్నిచిన్నవిగను. కొన్ని పెద్దవిగను, కొన్నిశ్యావవర్ణముగను, కొన్నిపీతవర్ణముగను, కొన్ని శ్వేతవర్ణముగను కొన్ని కృష్ణవర్ణముగను నుండును. ఇయ్యవి కకేరుకములనియు, మకేరుకములనియు, సౌసురాదములనియు, సలూనములనియు, లేలిహములనియు నామభేదములచే నైదువిధములు. ఇయ్యవి విడ్భేదము, శూల, మలబంధము, శరీరము కృశించుట, శరీరము గరగరలాడుట, పాండురోగము ఈలక్షణములను కలిగించును. ఇవి స్వస్థానమునువదలి ఇతరస్థానములందు తిరుగునపుడు గుగుర్పాటు, అగ్నిమాంద్యము, గుదస్థానమున దురద ఈలక్షణములు కలుగును.

కృమిచికిత్సితం వ్యాఖ్యాస్యామః-ముస్తాదిక్వాథః

మూ. ముస్తాఖుపర్ణీ ఫల దారు శిగ్రు క్వాథస్సకృష్ణాకృమిశత్రుకల్కః
మార్గద్వయేనాపిచిరప్రవృత్తాన్ కృమీన్నిహన్తి కృమిజాంశ్చరోగాన్.

తా:—తుంగగడ్డలు, ఎలుక చెవిఆకు, త్రిఫలములు, దేవదారు, మునగపట్ట వీని కషాయమునందు పిప్పళ్ళు, వాయువిడంగములు వీని చూర్ణము కలిపి త్రాగినయెడల చిరకాలముగ ఊర్ధ్వాధోమార్గములనుండి వెడలు క్రిములును, క్రిమిజన్య వ్యాధులును నశించును.

దాడిమక్వాథః

మూ. దాడిమత్వక్కృతక్వాథస్తిలతైలేన సంయుతః
త్రిదినాత్పాతయత్యేవ కోష్ఠతః కృమిజాలకమ్. ౧౯

తా:—దానిమ్మపట్ట కషాయమునందు తిలతైలమును కలిపి మూడుదినములు సేవించినయెడల కోష్ఠమునందలి క్రిములు పడిపోవును.

ఖదిరాదిక్వాథః

మూ. ఖదిరఃకుటజః పిచుమన్ద వచా త్రికటుత్రిఫలాత్రివృతాసహితమ్
పశుమూత్రయుతం పిబ సప్తదినం కృమికోటిశతాన్యపిహన్త్యచిరాత్.

తా:—చంద్రచావ, కొడిశపాలపట్ట, వేపపట్ట, వస, త్రికటుకములు, త్రిఫలములు, తెగడవేరు వీనికషాయమునందు గోమూత్రమును కలిపి యేడుదినములు సేవించినయెడల కోట్లకొలది పడుచుండు క్రిములు నశించును.

నిమ్బపట్కచూర్ణమ్.

మూ. నిమ్బవత్సక విడఙ్గసైన్ధవం రామఠేన సహ జన్తునాశనమ్
నిమ్బపట్క మజమోదకాన్వితం చూర్ణమేవ మధునాప్రశస్యతే. ౨౦

తా:—వేపపట్ట, కొడిశపాలపట్ట, వాయువిడంగములు, సైంధవలవణము, ఇంగువ, వాము వీని చూర్ణమును తేనెతోకలిపి సేవించినయెడల క్రిములు నశించును.

మూ. ఆఖుకర్ణీదలైః పిష్టైః పిష్టకేనచ పూపకాన్
భుక్త్వాసౌవీరకఞ్చానుపిబేత్కృమిహరం పరమ్. ౨౧

తా:—ఎలుకచెవిఆకులను నూరి పిండిలోకలిపి భక్ష్యములనుచేసి భుజించి వెంటనే సౌవీరము (కాంజిక భేదము) ను త్రాగినయెడల క్రిములునశించును.

మూ. సువర్చికారామఠపత్రికాహ్వా విడఙ్గ బాహ్లీక కణాగ్ని విశ్వాః
యవానికా గ్రన్థిక భద్ర ముస్తాస్తక్రేణచూర్ణం కృమికోటిహారి. ౨౨

తా:—సౌవర్చలవణము, ఇంగువ, ఆకుపత్రి, వాయువిడంగములు, కుంకుమపువ్వు, పిప్పళ్ళు చిత్రమూలము, శుంఠి, వాము, మోషి, భద్రముస్తలు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి తక్రానుపానముతో సేవించినయెడల క్రిములునశించును.

మూ. భల్లాతకోవా గధ్యావాచిఞ్చామ్లేన హరే త్కృమీన్
విడఙ్గంపారిభద్రాగ్రం బ్రహ్మబీజం పృథక్పిబేత్. ౧౩

మధునా కృమినాశాయ నిమ్బంవా హిఙ్గునా యుతమ్
నిమ్బాబజమోదాజన్తుఘ్నం బ్రహ్మబీజం సచోరకమ్
సహిఙ్గుకం సమగుడం సద్యో జన్తు వినాశనమ్. ౧౪

తా:—శుద్ధిజేసిన జీడిగింజలు మెత్తగనూరి పెరుగుతోగాని చింతాకురసముతోగాని సేవించినయెడల క్రిములునశించును. వాయువిడంగములనుగాని వేపఇగుళ్ళనుగాని, మోదుగగింజలనుగాని నూరి తేనెతోకలిపి సేవించినను, వేపవిత్తనములు, ఇంగువ వీని చూర్ణమును తేనెతోసేవించినను క్రిములునశించును. వేపపట్ట, వాము, వాయువిడంగములు, మోదుగగింజలు, కురాసానివాము, ఇంగువ వీని చూర్ణమునకు సమముగ బెల్లమునుకలిపి సేవించినయెడల వెంటనే క్రిములునశించును.

హరీతక్యాదిచూర్ణమ్

మూ. హరీతకీ చైవ తథాహరిద్రా సౌవర్చలం చైవ సమం విచూర్ణితమ్
ఇన్ద్రవారుణిజలేన భావితం కీటసఙ్ఘవినివారణంపరమ్. ౧౫

తా:—కరకవలుపు, పసుపు, సౌవర్చలవణము వీనిని సమభాగములుగ గ్రహించి పాపరవేళ్ళ కషాయముచే భావనచేసి సేవించినయెడల క్రిమిసమూహమునశించును.

సుగంధోధూపః

మూ. కాకుభకుసుమ విడఙ్గం లాఙ్గలిభల్లాతక తథోశీరమ్
శ్రీవేష్టకం సర్జరసం చన్దన మథ కుష్ఠమష్టమందద్యాత్. ౧౬

ఏషసుగన్ధోధూపస్స కృత్కృమీణాం వినాశకఃప్రోక్తః
శయ్యాసు మత్కుణానాం శిరసిచగాత్రేషుయూకానామ్. ౧౭

తా:—మద్దిపుష్పము, వాయువిడంగములు, నాగేటిపణతగడ్డ, జీడిగింజలు, వట్టివేరు, శ్రీవేష్టకము (సుగంధద్రవ్యము) తెల్లగుగ్గిలము, చందనము లేక చెంగల్వకోష్టు వీనినిచూర్ణించి ధూపము వేసినయెడల సమస్తక్రిములు, నల్లులు, పేలు, ఇవి నశించును.

విశాలాధూపః

మూ. విశాలాయాఃఫలం పక్వం తప్తలోహే పరిక్షిపేత్
తద్ధూమోదన్తలగ్నశ్చేత్కీటానాంపాతనఃపరః ౨౮

తా:—బాగుగపండిన పాపరకాయను ఎఱ్ఱగకాలిన లోహపాత్రమునందుంచి ఆపొగను దంతములకు పట్టినయెడల దంతములందలి క్రిములు పడిపోవును.

విడఙ్గాదితైలమ్.

మూ. సవిడఙ్గంచ శిలయాసిద్ధం సురభిజలేన కటుతైలమ్
నిఖిలా నయతి వినాశం లిక్షాసహితా దినైర్యూకాః ౨౯

తా:—వాయువిడంగములు, మనశ్శిల వీనిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవనూనెను, ఆవనూనెకు నాలుగింతలు గోమూత్రమును చేర్చి తైలపక్వముగ కాచి తలకురాచుకొనుచుండినయెడల కొన్ని దినములలోనే పేలు, ఈపి ఇవి నశించును.

యూకాపాతనయోగాః.

మూ. పారదంమర్దయేన్నిష్కం కృష్ణధత్తూరకద్రవైః
నాగవల్లీద్రవైర్వాఽథవస్త్రఖణ్డంప్రలేపయేత్. ౩౦

తద్వస్త్రం మస్తకేబద్ధ్వా ధార్యం యామత్రయం తతః
యూకాఃపతన్తి నిశ్చేష్టా స్సలిక్షానాత్ర సంశయః. ౩౧

తా:—ఒకనిష్కము పాదరసమును నల్లఉమ్మెత్తాకుల రసముతోగాని, తమలపాకులరసముతోగాని మర్దించి ఆపిష్టమును ఒకగుడ్డకు లేపముచేసి ఆగుడ్డను తలకుకట్టుకొని మూడు యామములు ఉంచుకొనినయెడల పేలు, ఈపి, ఇవి నిస్సంశయముగ చచ్చి పడిపోవును.

మూ. చిత్రకం దన్తినీమూలం కోశాతకి సమన్వితమ్
కల్కం పిష్ట్వాపచేత్తైలం కేశశత్రువినాశనమ్. ౩౨

తా:—చిత్రమూలము, దంతీమూలము, చేదుబీరగింజలు, వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి పరిభాషానుసారముగ తైలమును పక్వముచేసి తలనురాచుకొనినయెడల పేలు, ఈపి ఇవి నశించును.

రసాదిలేపః.

మూ. రసేన్ద్రేణ సమాయుక్తో రసో ధత్తూరపత్రిజః
తామ్బూలపత్రజోవాఽపిలేపనా ద్యూకనాశనః. ౩౩

తా:—పాదరసమును ఉమ్మెత్తాకుల రసముతోగాని తమలపాకులరసముతోగాని నూరి తలకు, పూసికొనినయెడల పేలునశించును.

కృమిముద్గరోరసః

మూ. క్రమేణవృద్ధంరసగన్ధకాజమోదావిడఙ్గం విషముష్టికాచ
పలాశబీజఞ్చ విచూర్ణమస్య నిష్కప్రమాణం మధునాఽవలీఢమ్. ౩౪

పిబేత్కషాయం ఘనజం తదూర్ధ్వంరసోఽయ ముక్తఃకృమిముద్గరాఖ్యః
కృమీన్నిహన్తికృమిజాంశ్చరోగాన్ సన్దీపయత్యగ్నిమయంత్రిరాత్రాత్

తా:—శుద్ధరసమొకభాగము, శుద్ధగంధకము రెండుభాగములు, వాము మూడుభాగములు, వాయువిడంగములు నాలుగుభాగములు, శుద్ధిచేసిన ముష్టిగింజలచూర్ణము అయిదుభాగములు, మోదుగగింజలు ఆరుభాగములు, వీనిని చూర్ణముచేసి నిష్కపరిమాణము ఔషధమును తేనెతోకలిపి సేవించుచు తుంగగడ్డల కషాయమును అనుపానముగ త్రాగుచుండినయెడల క్రిములను క్రిమిజన్య వ్యాధులను నశించును, మూడుదినములు సేవించినయెడల పైగుణముల నొసంగుటయేగాక అగ్నిదీప్తినికూడ కలిగించును. దీనిని క్రిమిముద్గరరసమనియెదరు.

ఈ యోగమునందు చెప్పబడిన మోతాదు ఒక నిష్కముగలదు. కాని యిందు విషముష్టి చూర్ణము అయిదుభాగములు కలిసియున్నందున దీని అర్ధ గురిగింజ మొదలు రెండు గురిగింజల ప్రమాణమువరకు మాత్రమే బలానుసారముగ నుపయోగించవలయును.

కృమికుఠారః

మూ. విశ్వం రామఠ సైన్ధవాగ్ని మరిచం పథ్యావచాగుగ్గులు
రోబ్బలం రాత్రి విడఙ్గకుష్ఠలశునం గన్ధః కుబేరాక్షకః
ఇన్ద్రోమ్భ్యాతపలాశబీజఖదిరాజాజీ కణాదీప్యకమ్
సౌవర్చం మధునా గుటీ కృమికుఠారాహ్వోరుజాజన్తుముత్. ౩౬

తా:—శుంఠి, ఇంగువ, సైంధవలవణము, చిత్రమూలము, మిరియాలు, కరకపువ్వు, వస, గుగ్గులు, బాలింతబోలు, పసుపు, వాయువిడంగాలు, చెంగల్వకోష్టు, తెల్లగడ్డలు, శుద్ధగంధకము, గచ్చపప్పు, కొడిశపాలగింజలు, మోదుగగింజలు, చండ్రచేవ, జీలకర, పిప్పళ్ళు, వాము, సౌవర్చలవణము,

వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి తేనెతో మర్దించి వటికలు చేసి సేవించినయెడల క్రిములు నశించును.

కృమిఘ్నవర్జ్యాన్యాహ

మూ. క్షీరాణి మాంసాని ఘృతాని చైవ దధీని శాకాని చ పత్రవన్తి
సమాసతోఽమ్లాన్ మధురాన్రసాంశ్చ కృమీన్ జిఘాంసుః పరివర్జయేత్తు.

శీతామ్బు మధురం క్షారం దధిక్షీరఘృతాదికమ్
సౌవీరం పత్రశాకాంశ్చవర్జయేత్కృమిమాన్నరః. ౩౮

తా:—క్రిమిరోగమునందు పాలు, మాంసము, ఘృతము, పెరుగు, ఆకుకూరలు, ఆమ్లరసద్రవ్యములు, మధురరసద్రవ్యములు వీనిని విడువవలయును.

మఱియు చల్లనినీరు, మధురపదార్థములు, క్షారపదార్థములు, పెరుగు, పాలు, నెయ్యి మొదలగునవి, సౌవీరము (కాంజిక భేదము), పత్రశాకములు వీనిని వర్జించవలయునని కొందరిమతము.

పాణ్డురోగనిదానమ్

మూ. పాణ్డురోగా స్స్మృతాః పఞ్చవాతపిత్తకఫైస్త్రయః
చతుర్థస్సన్నిపాతేన పఞ్చమో భక్షణాన్మృదః ౧

తా:—పాండురోగము వాత, పిత్త, కఫ, సన్నిపాత, మృద్భక్షణములచే జనించుటవలన ఐదువిధములుగ నుండును.

మూ. వ్యవాయమమ్లం లవణానిమద్యం మృదం దివాస్వప్నమతీవతీక్ష్ణం
నిషేవమాణస్య విదూష్యరక్తం దోషాస్త్వచం పాణ్డురతాంనయన్తి. ౨

తా:—అధికముగ సంభోగము చేయుట, అమ్లలవణరసములుగల పదార్థములను, మద్యమును సేవించుట, మట్టిని తినుట, పగలు నిద్రించుట, తీక్ష్ణపదార్థములను సేవించుట, అను నీకారణములవలన వాతాదిదోషములు రక్తమును చెరచి చర్మమును పాండువర్ణముగలదానినిగ చేయును. దీనిని పాండురోగమని వైద్యులు వచించెదరు.

పూర్వరూపమాహ.

మూ. త్వక్స్ఫోటనిష్ఠీవనగాత్రసాదమృద్భక్షణప్రేక్షణకూటశోథాః
విణ్మూత్రపీతత్వమథావిపాకో భవిష్యతస్తస్యపురస్సరాణి. ౩

తా:—చర్మము పగులుట, నోటనీరూరుట, శరీరము కృశించుట, మట్టితినుటయందిచ్ఛకలుగుట, అక్షికూటములందు వాపు కలుగుట, మలమూత్రములు పచ్చగనుండుట, ఆహారము జీర్ణముకాకుండుట. ఇవన్నియు పాండురోగమునకు పూర్వరూపములని యెఱుంగవలయును.

వాతిక పాండురోగమాహ.

మూ. త్వఙ్మూత్రనయనాదీనాం రూక్షకృష్ణారుణాభతా
వాతపాణ్డ్వామయేకమ్పశ్శోదానాహభ్రమాదయః. ౪

తా:—వాతమువలన జనించిన పాండురోగమునందు చర్మము, మూత్రము, నేత్రములు మొదలగునవి రూక్షములుగను, నలుపు ఎఱుపు గలిసిన వర్ణము గలవిగను ఉండుట, శరీరమునందు వణకు, పొడిచినటుల బాధ, పొట్టఉబ్బరము, భ్రమ మొదలగునవియు కలుగును.

పైత్తిక పాండురోగమాహ

మూ. పీతమూత్ర శకృన్నేత్రోదాహతృష్ణా జ్వరాన్వితః
భిన్నవిట్కోఽతి పీతాభః పిత్త పాణ్డ్వామయీనరః. ౫

తా:—పిత్తముచేజనించిన పాండురోగమునందు మూత్రము, మలము, నేత్రములు, ఇవి పచ్చగనుండుట, తాపము, దప్పి, జ్వరము, మలము పలచగ వెడలుట, శరీరము మిక్కిలి పచ్చగనుండుట ఈ లక్షణములు గలుగును.

శ్లైష్మిక పాండురోగమాహ

మూ. కఫప్రసేకశ్శ్వయథు తన్ద్రాలస్యాతిగౌరవైః
పాణ్డురోగీ కఫాచ్ఛుక్లైస్త్వఙ్మూత్రనయనాననైః. ౬

తా:—కఫముచేజనించిన పాండురోగమునందు నోట కఫము వెడలుచుండుట, వాపు, కునికిపాటు, పనులయందుత్సాహములేకుండుట, శరీరము మిక్కిలి బరువుగనుండుట, చర్మము, మూత్రము, నేత్రములు, ముఖము ఇవి తెల్లగనుండుట, ఈ లక్షణములు కలుగును.

త్రిదోషజమాహ

మూ. సర్వాన్నసేవిన స్సర్వేదుష్టా దోషా స్త్రిదోషజమ్
త్రిదోషలిఙ్గం కుర్వన్తి పాణ్డురోగం సుదుస్సహమ్ ౭

తా:—నానావిధములగు అహితాహారములను భుజించుమనుజునకు వాతాదిదోషములన్నియు ప్రకోపించి వాతాదిదోషత్రయ జన్యపాండురోగ లక్షణములతో గూడినదియు దుస్సహమైనదియునగు సన్నిపాత పాండురోగమును కలిగించుచున్నవి.

మూ. జ్వరారోచక హృల్లాస చ్ఛర్ది తృష్ణాక్లమాన్వితః
పాణ్డురోగీత్రిభిర్దోషై స్త్యాజ్యః క్షీణో హతేన్ద్రియః. ౮

తా:—సన్నిపాతపాండురోగమునందు జ్వరము, అరుచి, ఓకరింత, వాంతి, దప్పి, బడలిక, బలక్షయము, ఇంద్రియజ్ఞానము నశించుట, అనునీయుపద్రవములు జనించెనేని అసాధ్యమని యెఱింగి చికిత్సజేయంజనదు.

మృద్భక్షణజనిత పాణ్డురోగసమ్ప్రాప్తిః

మూ. మృత్తికాదనశీలస్యకుప్యత్యన్యతమోమలః
కషాయామారుతం పిత్తమూషరా మధురాకఫమ్. ౯

కోపయేన్మృద్రసాదీంశ్చ రౌక్ష్యాద్భుక్తఞ్చ రూక్షయేత్
పూరయత్యవిపక్వైవ స్రోతాంసి నిరుణద్ధ్యపి. ౧౦

ఇన్ద్రియాణాం బలం హత్వా తేజోవీర్యాజసీతథా
పాణ్డురోగం కరోత్యాశుబలవర్ణాగ్నినాశనమ్. ౧౧

తా:—ఎల్లప్పుడు మట్టిని తినువాని శరీరమునందు వాతాదులలో నేదేనిదోషము ప్రకోపించుచుండును. వగరుగల మట్టిని తినినయెడల వాతము, చౌటిమట్టిని తినినయెడల పిత్తము, మధురరసముగల మట్టిని తినినయెడల కఫము ప్రకోపించును. మట్టి రౌక్ష్యగుణము గలదగుటచే భుజించిన ఆహారరసమును రూక్షముగ జేసి రసాది ధాతువులను చెరచి పక్వముగాకనే స్రోతోమార్గముల నిండించి అడ్డగించును. ఈకారణమువలన ఇంద్రియబలము, తేజస్సు, వీర్యము, ఓజస్సు ఇవి నశించి బలవర్ణాగ్నినాశకమగు పాండురోగము జనించును.

మృద్భక్షణజనితపాండురోగలక్షణమ్.

మూ. శూనాక్షికూటగణ్డభ్రూ శ్శూనపన్నాభిమేహనః
క్రిమికోష్ఠోఽతిసార్యేతమలఞ్చాసృక్కఫాన్వితమ్. ౧౨

తా:—అక్షికూటములు, చెక్కిళ్ళు, కనుబొమలు, పాదములు, నాభి, శిశ్నము, వీనియందు వాపు జనించుట, కోష్ఠమునందు క్రిములు జనించుట, రక్తకఫములతోకూడిన మలము మాటికి మాటికి వెడలుట ఈ లక్షణములచే మృత్తికా భక్షణమువలన గలిగిన పాండురోగమని యెరుంగవలయును.

పాండురోగాసాధ్యలక్షణమాహ

మూ. పాణ్డురోగశ్చిరోత్పన్నః ఖరీభూతోనసిద్ధ్యతి
కాలప్రకర్షాచ్ఛూనాఙ్గోయోవా పీతాని పశ్యతి. ౧౩

తా:—చిరకాలముగ పీడించు పాండురోగము కాలాతిశయముచే స్థిరమైయుండునుగాన కుదురదు. మరియు పాండురోగమునందు శరీరమున వాపుగలిగి దృశ్య పదార్థములనన్నిటిని పచ్చనివిగ చూచుచుండెనేని నదియు కుదురదు.

మూ. బద్ధాల్పవిట్సహరితం సకఫం యోఽతిసార్యతే
దీనశ్శ్వేతాతిదిగ్ధాఙ్గశ్ఛర్ది మూర్ఛాతృషాన్వితః
సనాస్త్యసృక్క్షయాద్యస్తు పాణ్డు శ్శ్వేతత్వమాప్నుయాత్. ౧౪

తా:—పాండురోగమునందు కఫముతో కూడినదియు, పచ్చని రంగుగలదియు, బద్ధమైనదియు నగు మలము పలుమారు వెడలుచున్నను, రోగి బలహీనుడై తెల్లనిరంగు పూసినటులుండు శరీరముగలిగి వాంతి మూర్ఛ దప్పి యీ యుపద్రవములతో కూడియుండినను, రక్తము క్షీణించుటవలన శరీరమంతయు తెల్లగనైనను అట్టిరోగి జీవించుట దుర్లభము

మూ. పాణ్డు దన్త నఖోయస్తు పాణ్డునేత్రశ్చయోభవేత్
పాణ్డుసఙ్ఘాతదర్శీచ పాణ్డురోగీ వినశ్యతి. ౧౫

తా:—పాండురోగి పాండువర్ణముగల దంతములు, నఖములు, నేత్రములుగలవాడై పదార్థములనన్నిటిని పాండువర్ణములుగా చూచుచుండినయెడల జీవించడు.

మూ. అన్తేషు శూనం పరిహీనమధ్యం మ్లానంతథాఽన్తేషుచమధ్యశూనమ్
గుదేచ శేఫస్యథముష్కయోశ్చ శూనం ప్రతామ్యన్తమసంజ్ఞకల్పమ్
వివర్జయేత్పాణ్డుకినం యశోర్థీ తథాఽతిసారజ్వరపీడితఞ్చ. ౧౬

తా:—పాండురోగికి శరీరముయొక్క కొనలయందు అనగా కరపాదములయందును ముఖమునందును వాపు కలిగి శరీర మధ్యభాగము కృశించియుండినను, శరీరమధ్యభాగమున వాపుకలిగి హస్తపాదములు శిరస్సు వీనియందు కృశత్వము కలిగియుండినను, గుదము, మేఢ్రము, వృషణములు, వీనియందు వాపు కలిగి మూర్ఛనొందుచుండినను, జ్వరాతీసారములచే పీడింపబడుచుండినను యశఃకాముడగు వైద్యుడు చికిత్సచేయక విడువవలయును.

కామలానిదానమ్.

మూ. పాణ్డురోగీచయోఽత్యర్థం పిత్తలాని నిషేవతే
తస్యపిత్తమసృఙ్మాంసం దగ్ధ్వా రోగాయకల్పతే. ౧౭

తా:—పాండురోగి పిత్తప్రకోపమును కలుగజేయు పదార్థముల నెక్కువగ సేవించినయెడల పిత్తము ప్రకోపించి రక్తమాంసములను చెరచి కామలా రోగమును గలిగించును.

కామలాలక్షణమాహ

మూ. హారిద్రనేత్రస్స భృశం హారిద్రత్వఙ్నఖాననః
రక్తపీతశకృన్మూత్రోభేకవర్ణో హతేన్ద్రియః. ౧౮

దాహావిపాక దౌర్బల్య సదనారుచి కర్శితః
కామలాబహుపిత్తైషా కోష్ఠశాఖాశ్రయా మతా
కాలాన్తరాత్ఖరీభూతా కృచ్ఛ్రాస్యాత్కుమ్భకామలా. ౧౯

కామలారోగమునందు నేత్రములు, చర్మము, గోళ్ళు, ముఖము, ఇవి పచ్చగనుండుట, మలమూత్రములు ఎఱ్ఱగ పచ్చగ నుండుట, శరీరమునందు కప్పవంటివర్ణముకలిగియుండుట, ఇంద్రియపాటవము నశించుట, తాపము, అజీర్ణము, దౌర్బల్యము, అంగశైథిల్యము, అరుచి, కార్శ్యము అను నీలక్షణములు కలుగును. మరియునియ్యది పిత్తప్రధానమైనదిగనుండును. ఈ కామలారోగము కోష్ఠము నాశ్రయించియు. రక్తాదిధాతువుల నాశ్రయించియు జనించుచుండును.

కామలా రోగమునకు ఉచిత సమయమునందు చికిత్సచేయక ఉపేక్షించిన యెడల కాలక్రమముగ నదియే స్థిరమై కుంభకామల యనబడును. ఇయ్యది కృచ్ఛ్రసాధ్యముగ నుండును.

మూ. కృష్ణపీత శకృన్మూత్రో భృశం శూనశ్చ మానవః
సరక్తాక్షిముఖచ్ఛర్ది విణ్మూత్రోయశ్చతామ్యతి. ౨౦

దాహారుచి తృడానాహ తన్ద్రామోహ సమన్వితః
నష్టాగ్నిసంజ్ఞః క్షిప్రంహి కామలావాన్విపద్యతే. ౨౧

తా:—మలము నల్లగను నేత్రములు పచ్చగను ఉండుట, శరీరమునందు వాపుజనించుట, నేత్రములు, ముఖము, వాంతి, మలమూత్రములు యివి రక్తముతో కూడియుండుట, మూర్ఛకలుగుట, తాపము, అరుచి, దప్పి, కడుపుబ్బరము, కునికిపాటు, మోహము, జఠరాగ్ని నశించుట, స్మృతిదప్పుట ఈలక్షణములు కామలారోగము గలవానికి జనించినయెడల మరణించును.

మూ. ఛర్ద్యరోచక హృల్లాస జ్వర క్లమ నిపీడితః
నశ్యతి శ్వాసకాసార్తో విడ్భేదీ కుమ్భకామలీ. ౧౨

తా.—వాంతి, అరుచి, ఓకరింత, జ్వరము, బడలిక, శ్వాసకాసలు, మలము పలచగవెడలుట, ఈలక్షణములు కుంభకామలయందు జనించిన యెడల రోగి మరణము నొందును.

పాణ్డురోగావస్థాయాం హలీమకమాహ.

మూ. యదాతు పాణ్డో ర్వర్ణ స్స్యాద్ధరితశ్యావపీతకః
బలోత్సాహక్షయ స్తన్ద్రా మన్దాగ్నిత్వం మృదుజ్వరః. ౧౩

స్త్రీష్వహర్షో ఽఙ్గమర్దశ్చ సాద స్తృష్ణారుచిర్భ్రమః
హలీమకం తదా తస్య విద్యాదనిలపిత్తతః. ౧౪

తా:—పాండురోగమునందు శరీరవర్ణము ఆకుపచ్చగనైనను, శ్యావ వర్ణముగనైనను, పీతవర్ణముగనైనను నుండుట, బలోత్సాహములు నశించుట, కునికిపాటు, అగ్నిమాంద్యము, సూక్ష్మమైనజ్వరము, స్త్రీలయందిచ్ఛ లేకుండుట, ఒడలునొప్పులు, అవయవ శైథిల్యము, దప్పి, అరుచి, భ్రమము, ఈలక్షణములు జనించినయెడల హలీమకమను వ్యాధియని యెఱుంగవలయును. ఇయ్యది వాతపిత్త ప్రకోపముచే జనించును.

పానకీలక్షణమాహ.

మూ: సన్తాపో భిన్నవర్చ స్త్వం బహిర న్తశ్చపీతతా
పాణ్డుతానేత్రయోర్యస్య పానకీలక్షణం భవేత్. ౧౫

తా:—సంతాపము, మలము ఉండలుఉండలుగ వెడలుట, శరీరముయొక్క లోపలను వెలుపలను పసుపురంగు కలిగియుండుట, నేత్రములు తెల్లగనుండుట, ఈలక్షణములుగల రోగమును పానకియని వచించెదరు.

పాణ్డురోగ చికిత్సా.

మూ. సాధ్యఞ్చపాణ్డ్వామయినం సమీక్ష్యస్నిగ్ధం ఘృతేనోర్ధ్వమధశ్చశుద్ధమ్
సమ్పాదయేత్క్షౌద్ర ఘృతప్రగాఢై ర్హరీతకీలోహరజః ప్రయోగైః. ౧౬

తా:—సాధ్యలక్షణములుగల పాండురోగిని ఘృతపానముచే స్నిగ్ధునిగను, వమన విరేచనములచే శుద్ధకోష్ఠునిగనుచేసి, లోహభస్మము, హరీతకీచూర్ణము ఈ రెంటిని తేనె నెయ్యి వీని అనుపానముతో నొసంగవలయును.

మూ. పిబేద్ఘృతంవా రజనీవిపక్వమ్ యత్త్రైఫలం తైల్వక కల్కయుక్తమ్
విరేచనద్రవ్యకృతం పిబేద్వా యోగాంశ్చ వైరేచనికాన్ఘృతేన. ౨౮

తా:—పాండురోగికి పసుపును కల్కముగచేసి పరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన ఘృతమునుగాని, లొద్దుగపట్ట కల్కమునందు త్రిఫలాఘృతమును కలిపిగాని, విరేచన ద్రవ్యములచే సిద్ధముచేయబడిన ఘృతమునుగాని, విరేచనౌషధములను ఘృతానుపానముగగాని ఒసంగవలయును.

మూ. విధిఃస్నిగ్ధోఽత్రవాతోత్థే తిక్తశ్శీతశ్చ పైత్తికే
శ్లైష్మికే కటురూక్షోష్ణః కార్యోమిశ్రస్తు మిశ్రజే. ౨౯

తా:—వాతపాండువునందు రౌక్ష్యమును హరించు స్నేహప్రయోగములును, పిత్తపాండువునందు శైత్యమును కలిగించు తిక్తరసప్రయోగములును, కఫపాండువునందు కటురసము రూక్షగుణముకలిగి ఉష్ణమును కలిగించు ఔషధప్రయోగములును, దోషద్వయ సంసర్గముచే జనించిన పాండువునందు మిశ్రచికిత్సలును జేయవలయును.

దశమూలక్వాథః

మూ. ద్విపఞ్చమూలీక్వథితం సవిశ్వం కఫాత్మకే పాణ్డుగదే పిబేత్తమ్
జ్వరేఽతిసారేశ్వయథౌగ్రహణ్యాం కాసేఽరుచౌ కణ్ఠహృదామయేషు.

తా:—దశమూల కషాయమునందు శుంఠిపొడిని చేర్చి సేవించినయెడల కఫపాండువు, జ్వరము అతిసారము, వాపు, గ్రహణి, కాస, అరుచి, కంఠరోగము, హృద్రోగము ఇవి నశించును.

త్రిఫలాదిక్వాథః

మూ. ఫలత్రికామృతా వాసా తిక్తా భూనిమ్బనిమ్బజః
క్వాథః క్షౌద్రయుతో హన్యాత్పాణ్డురోగం సకామలమ్. ౩౦

తా:—త్రిఫలములు, తిప్పతీగ, అడ్డసరము, కటుకరోహిణి, నేలవేము, వేపపట్ట వీని కషాయమునందు తేనెను చేర్చి త్రాగించినయెడల కామలతోకూడిన పాండురోగము నశించును.

పునర్నవాష్టకక్వాథః

మూ. పునర్నవానిమ్బపటోల శుణ్ఠీ తిక్తామృతాదార్వ్యభయాకషాయః
సర్వాఙ్గశోథోదరపాణ్డురోగ స్థౌల్యప్రసేకోర్ధ్వకఫామయేషు. ౩౧

తా:—గలిజేరు, వేపపట్ట, చేదుపొట్ల, శుంఠి, కటుకరోహిణి, తిప్పతీగ, మానిపసుపు, కరకవలుపు, వీనికషాయము సర్వాంగశోఫ, ఉదరరోగము, పాండురోగము, స్థౌల్యము, నోటనీరూరుట, ఊర్ధ్వజత్రురోగములు, కఫవ్యాధులు వీనిని హరించును.

నవాయసచూర్ణమ్

మూ. త్ర్యూషణ త్రిఫలా ముస్తా విడఙ్గదహనాస్సమాః
నవాయోరజసోభాగా స్తచ్చూర్ణం మధుసర్పిషా
భక్షయేత్పాణ్డు హృద్రోగ కుష్ఠార్శః కామలాపహమ్. 3౧

తా:—త్రికటుకములు, త్రిఫలములు, తుంగగడ్డలు, వాయువిడంగములు, చిత్రమూలము, వీని చూర్ణము ఒక్కొకభాగము, లోహభస్మము తొమ్మిదిభాగములు ఇటుల వీనినన్నిటి నొకటిగ కలిపి తేనె నెయ్యి వీనిఅనుపానములతో బలానుసారముగ నొసంగినయెడల పాండురోగము, హృద్రోగము, కుష్ఠము, అర్శస్సు, కామలా ఇవి నశించును.

లోహపాత్రస్థక్షీరగుణాః

మూ. లోహపాత్రస్థితం క్షీరం సప్తాహం పథ్యభోజనః
పిబేత్పాణ్డ్వామయీ శోషీ గ్రహణీదోషపీడితః. 33

తా:—లోహపాత్రమునందు కాచి లోహపాత్రమునందుంచబడిన పాలను యేడు దినములు త్రాగి పథ్యకరములగు ఆహారములను భుజించుచుండినయెడల పాండువు, క్షయ, గ్రహణి ఇవి నశించును.

మణ్డూరయోగః

మూ. దగ్ధ్వాఽక్షకాష్ఠైర్మల మాయసన్తు గోమూత్ర నిర్వాపిత సప్తవారమ్
విచూర్ణ్య లీఢం మధునాఽచిరేణ తక్రేణవా పాణ్డుగదం నిహన్యాత్.

తా:—తాండ్రకొయ్యతో చేయబడిన తొట్టియందు ఆవు పంచితమునుపోసి తాండ్రబొగ్గుల కొలిమిలో చిట్టెపురాళ్ళను కాల్చుచు యేడుసార్లు పైపంచితమునందు చల్లార్చి చూర్ణించి తేనెతోగాని, మజ్జిగతోగాని సేవించినయెడల పాండురోగము నశించును.

అన్యేలోహయోగాః

మూ. అతిశుద్ధ మయోభస్మ ఘృతక్షౌద్రయుతం లిహేత్
పాండురోగస్య నాశాయ కామలానాంచ సర్వశః. 3౪

తా:—శుద్ధమైన లోహభస్మమును, తేనె, నెయ్యి వీనిఅనుపానముతో సేవించినయెడల కామలారోగము, పాండురోగము నశించును.

మూ. నాగరం లోహచూర్ణం వా కృష్ణాం పథ్యామథాశ్మజమ్
గుగ్గులుంవాఽథమూత్రేణ కఫపాణ్డ్వామయీ పిబేత్. ౩౬

తా:—కఫపాండువునందు లోహభస్మము, శుంఠ చూర్ణము, పిప్పళ్ళు, కరకవలుపు, శుద్ధశిలాజతు, శుద్ధగుగ్గులు వీనిలో దేనినేని గోమూత్రముతో కలిపి పానము చేయించవలయును.

మూ. శిలాజతు క్షౌద్ర విడఙ్గ సర్పిర్లోహాభయాపారదతాప్యభక్షః
ఆపూర్యతే దుర్బలదేహధాతు స్త్రిపఞ్చరాత్రేణ యథాశశాఙ్కః. ౩౭

తా:—శిలాజతు, తేనె, వాయువిడంగములు, లోహభస్మము. కరకవలుపు, రససిందూరము, స్వర్ణమాక్షికభస్మము, వీనిని సమభాగములుగ గ్రహించి తేనె నెయ్యి వీనిఅనుపానముతో బలానుసారముగ సేవించినయెడల దుర్బలమైన దేహ ధాతువులు శుక్లపక్షమునందు చంద్రునివలె పదునైదు దినములకు వృద్ధినొందును.

మూ. అయస్తిల త్ర్యూషణ కోలభాగైః సర్వైస్సమంమాక్షికధాతుచూర్ణమ్
తైర్మోదకః క్షౌద్రయుతోఽనుతక్రః పాణ్డ్వామయే దూరగతేఽపిశస

తా:—లోహభస్మము, నువ్వులు, త్రికటుకములు ఇవి ఒక్కొక్కటి అర్ధకర్షము, వీనికన్నిటికి సమము స్వర్ణమాక్షిక భస్మము, వీనినన్నిటిని తేనెతో మర్దించి గుటికలుచేసి తక్రానుపానముతో సేవించినయెడల చిరకాలానుబంధమగు పాండురోగము నశించును.

మణ్డూరవటకాః.

మూ. సురాబ్ద దార్వీ కటుషట్కతాప్య వేల్లం వరాచేతి సమాంశచూర్ణమ్
మణ్డూరభాగద్వయ మష్టమూత్రే పక్త్వా గవాం తద్వటకాస్సతక్రాః.
కామలా పాణ్డు మేహార్శ శ్శోథ కుష్ఠ కఫామయాన్
ఊరుస్తమ్భమజీర్ణఞ్చ ప్లీహానం నాశయన్తిచ. ౪౦

తా:—దేవదారు, తుంగముస్తలు, మానిపసుపు, పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, మిరియాలు, స్వర్ణమాక్షికభస్మము, వాయువిడంగములు, త్రిఫలములు, వీనిచూర్ణము ఒకభాగముగను మండూరము రెండుభాగములుగను, గ్రహించి మండూరమును ఎనిమిదిరెట్ల గోమూత్రమునందువండి అందుపై చూర్ణమునువైచి వటికలుచేసి తక్రానుపానముగ సేవించినయెడల కామల, పాండు, మేహము, అర్శస్సు, శోథ, కుష్ఠము, కఫరోగము, ఊరుస్తంభము, అజీర్ణము, ప్లీహరోగము ఇవి నశించును.

మణ్డూరవజ్రవటకాః.

మూ. పఞ్చకోలం సమరిచం దేవదారుఫలత్రికమ్
విడఙ్గముస్తాయుక్తాశ్చ భాగాస్త్రిపలసమ్మితాః. ౪౧

యావన్త్యేతానిచూర్ణాని మణ్డూరం త్రిగుణంతతః
పక్త్వాఽష్టగుణితేమూత్రే తద్ఘనీభూత ముద్ధరేత్. ౪౨

తతోఽక్షమాత్రాన్వటకాన్పిబేత్తక్రేణ తక్రభుక్
పాణ్డురోగం జయేత్తద్వన్మన్దాగ్నిత్వమరోచకమ్. ౪౩

మణ్డూరవజ్రవటకోరోగానీకప్రభేదనః
అర్శాంసి గ్రహణీం శోఫ మూరుస్తమ్భం హలీమకమ్
కృమీన్ప్లీహానముదరం గలరోగఞ్చ నాశయేత్. ౪౪

తా:—పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, మిరియాలు, దేవదారు, త్రిఫలములు, వాయువిడంగములు, తుంగగడ్డలు వీనిని మూడేసి పలములవంతున గ్రహించి చూర్ణించి ఈ చూర్ణమునకు మూడింతల మండూరమును యెనిమిదింతల గోమూత్రమునందు వైచి చిక్కనగువరకు పక్వముచేసి గట్టిపడునపుడు పైచూర్ణమును వైచి కర్షప్రమాణము వటికలనుచేసి తక్రానుపానముతో సేవించుచు తక్రభోజనముచేయుచుండినయెడల పాండురోగము, అగ్నిమాంద్యము, అరుచి, అర్శస్సు, గ్రహణి, శోఫ, ఊరుస్తంభము, హలీమకము, క్రిములు, ప్లీహరోగము, ఉదరము, గళరోగములు నశించును.

ఈ యోగమునందు మోతాదుకర్షము చెప్పబడియుండినను వల్లప్రమాణము మాత్రలుచేసి వైద్యులుప్రయోగించుట సంప్రదాయముగనున్నది.

మణ్డూరలవణమ్

మూ. కృత్వాఽగ్నివర్ణం మల మాయసన్తుమూత్రేఽభిషిఞ్చేద్బహుశోగవాఞ్చ
తత్రైవసిన్ధూత్థసమం విపాచ్యం నిరుద్ధధూమఞ్చ విభీతకాగ్నౌ. ౪౫

తక్రేణపీతం మధునాఽథవాపి విభీతకాఖ్యం లవణం ప్రయుక్తమ్
పాణ్డ్వామయిభ్యోహితమేతదస్మాత్పాణ్డ్వామయఘ్నం నహికిఞ్చిదన్యత్.

తా:—నిట్టైపురాళ్ళను కొలిమిలో నెర్రగకాల్చుచు గోమూత్రమునందు అనేకసార్లు చల్లార్చవలెయును. పిమ్మటనొక శరావమునందు గోమూత్రమునుపోసి అందు పై మండూరచూర్ణమును

సైంధవలవణమును సమభాగములుగ చేర్చి సంధిబంధనము చేసి తాండ్రబొగ్గుల కొమిలో బెట్టి యూదుచు పక్వము చేయవలయును. చల్లారిన పిమ్మట ఔషధమును గ్రహించి చూర్ణించి మజ్జిగతోగాని తేనెతోగాని సేవించవలయును. దీనిని విభీతకలవణమందురు. పాండురోగులకు ఇయ్యది మిక్కిలి హితకరముగనుండును పాండురోగమును హరించుటలో దీనికి మించిన ఔషధము వేరొండు లేదు.

మధుమణ్డూరః.

మూ. గృహీత్వాభిషక్ప్రస్థమణ్డూరభాగం
శృతే త్రైఫలే మర్దయిత్వాచయామమ్
పుటేపాచయేద్యామయుగ్మం కృశానౌ
పుటానీహ దేయాని చన్ద్రాక్షివారమ్. ౪౭

తథాధేనుమూత్రే కుమారీ రసేచ
విధేయశ్చ పఞ్చామృతే యోగరాజః
భవేత్సింధునాగైః పుటైస్సిద్ధిదోఽయ
మచిన్త్య ప్రభావశ్చ మణ్డూరఏషః. ౪౮

మధుమణ్డురఏషకణా మధునా చిరపాణ్డుగతం ననుహేమమితః
జనకో రుధిరస్య నిహన్తి పరం వివిధార్తిహర స్త్వనుపానబలైః. ౪౯

తా:— ఒకప్రస్థము మండూరమును త్రిఫలకషాయమునందు ఒక యామము మర్దించి యెండించి శరావమునందుంచి పొయిమీదబెట్టి రెండుయామములు పక్వము చేయవలయును. పిమ్మట త్రిఫలకషాయము, గోమూత్రము, కలబందరసము, పంచవృక్షముల (తిప్పతీగ, పల్లేరు, నేలతాడి, బోడతరము, శతావరి) కషాయము వీనిలో నొక్కొకదానిచే మర్దించుచు ఇరువదియొక్కసారి పుటములు వేయవలయును. ఇట్లు యెనుబదినాలుగు పుటములచే సిద్ధమైన ఈమధుమండూరము అచింత్యప్రభావముగలిగి రోగనివారణరూపమైన సిద్ధినొసంగునదిగనుండును. ఈమధుమండూరము మాషప్రమాణమును పిప్పలిచూర్ణము తేనె వీనిఅనుపానముతో సేవించినయెడల చిరకాలమునుండి బాధించు పాండువు నశించి రక్తవృద్ధికలుగును. ఇయ్యది అనుపానవిశేషములచే సర్వవ్యాధులను పోగొట్టును.

మణ్డూరాద్యోఽరిష్టః.

మూ. మణ్డూరస్యతుశుద్ధస్యతులార్ధం పరికీర్తితమ్
తద్వల్లోహస్యపత్రాణి తిలోత్సేధ ప్రమాణతః. ౫౦

పురాణగుడ పఞ్చాశత్కోల ప్రస్థత్రియం తథా
నికుమ్భచిత్రికాభ్యాఞ్చపలేద్వే ద్వే సుచూర్ణితే. ౫౧

పిప్పలీనాం విడఙ్గానాం కుడవం కుడవం పృథక్
త్రీంశ్చాపి త్రిఫలాప్రస్థాన్ జలద్రోణే సమావపేత్. ౫౨

అర్ధమాసస్థితో ధాన్యే పేయోఽరిష్టః ప్రమాణతః
దోషానుభయత స్స్రావ్యపాణ్డురోగం నియచ్ఛతి. ౫౩

కృమీనర్శాంసి కుష్ఠఞ్చ కాస శ్వాస కఫామయాన్
ఏషోఽరిష్టస్తు మాణ్డూరః సర్వపాణ్డ్వామయాపహః. ౫౪

తా:—శుద్ధమండూరము, ఉక్కురాపొడి లేకఉక్కురేకులు ఇవి ఒక్కొకటియేబదిపలములు, పాతబెల్లము ఏబదిపలములు, రేగువేళ్ళు మూడుప్రస్థములు, దంతీమూలము, చిత్రమూలము ఇవి రెండేసిపలములు, పిప్పళ్లు, వాయువిడంగములు ఇవినాలుగేసిపలములు త్రిఫలములు మూడుప్రస్థములువీనినన్నిటిని నేతితో మాగిన కుండయందుంచి ఒక ద్రోణము జలమునుపోసి విధిప్రకారము సంధిబంధముగావించి పదునైదుదినములు ధాన్యరాశియందుంచి పిమ్మట వడియబోసి బలానుసారముగ సేవించినయెడల ప్రకుపిత దోషములను ఊర్ధ్వాధోమార్గములద్వారా బయలు వెడలింపజేసి పాండురోగమును పోగొట్టును. మఱియు నీ మండూరాద్యరిష్టము క్రిములు, అర్శస్సు, కుష్ఠము, కాస, శ్వాస, కఫరోగములు, సమస్త పాండువులు వీనిని హరించును.

కామలాచికిత్సా.

మూ. రేచనం కామలార్తస్య స్నిగ్ధస్యాఽఽదౌ ప్రయోజయేత్
తతః ప్రశమనీకార్యా క్రియా వైద్యేన జానతా. ౫౫

తా:—కామలారోగికి మొదట స్నేహపానముచేయించి రేచనౌషధము నొసంగి పిమ్మట శమనౌషధముల నొసంగవలయును.

మూ. పాణ్డురోగ క్రియాంసద్యో యోజయేచ్చహలీమకే
కామలాయాంతు యా దృష్టాసాఽపికార్యాభిషగ్వరైః. ౫౬

తా:—హలీమకవ్యాధి జనించినవెంటనే పాండురోగమునందును కామలారోగమునందును చెప్పబడిన చికిత్సలనే చేయవలయును.

మూ. హరిద్రా త్రిఫలా నిమ్బ బలా మధుక సాధితమ్
సక్షీరం మాహిషం సర్పిః కామలాపహ ముత్తమమ్. ౫౭

తా:—పసుపు, త్రిఫలములు, వేపపట్ట, బలామూలము, అతిమధురము, వీనిని సమభాగములు గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు బట్టినెయ్యి, నేతికి నాలుగింతలు పాలును చేర్చి ఘృతపక్వముగకాచి బలానుసారముగ సేవించినయెడల కామలారోగము నశించును.

మూ. త్రిఫలాయా గుడూచ్యా వా దార్వ్యానిమ్బస్య వా రసమ్
ప్రాతర్మధుయుతం వైద్యః కామలార్తాయ యోజయేత్. ౫౮

తా:—త్రిఫలకషాయమునందుగాని, తిప్పతీగ స్వరసమునందుగాని, మానిపసుపు కషాయమునందుగాని, వేపాకురసమునందుగాని తేనెనుకలిపి ప్రాతఃకాలముననే కామలారోగుల కొసంగవలయును.

మూ. దార్వీసత్రిఫలావ్యోష విడఙ్గానయసోరజః
మధుసర్పిర్యుతం లిహ్యాత్కామలా పాణ్డురోగవాన్. ౫౯

తా:—మానిపసుపు, త్రిఫలములు, త్రికటుకములు, వాయువిడంగములు వీని చూర్ణములు లోహభస్మము వీనిని సమభాగములుగకలిపి తేనె, నెయ్యి, అనుపానముతో నొసంగినయెడల కామలయు పాండురోగమునునశించును.

మూ. అయోరజో వ్యోష విడఙ్గచూర్ణం లిహ్యాద్ధరిద్రాం త్రిఫలాన్వితాంవా
సశర్కరా కామలినాం త్రిభణ్డీ హితా గవాక్షీసగుడాచ శుణ్ఠీ ౬౦

తా:—లోహభస్మము, త్రికటుకములు, వాయువిడంగములు వీని చూర్ణమునుగాని, పసుపు, త్రిఫలములు వీనిచూర్ణమునుగాని తేనెతో నొసంగినను, తెగడచూర్ణమును చక్కెరతోనొసంగినను, పాపరవేరుచూర్ణమునందు చక్కెరనుకలిపియొసంగినను, శుంఠీచూర్ణమునందు బెల్లమునుకలిపి యొసంగినను కామలారోగము నశించును.

మూ. ధాత్రీ లోహరజో వ్యోష నిశా క్షౌద్రం సశర్కరమ్
లీఢం నివారయత్యాశు కామలాముద్ధతామపి. ౬౧

తా.—ఉసిరికవరుగు, లోహభస్మము, త్రికటుకములు, పసుపు, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి ఈచూర్ణమునకు సమముగ చక్కెరనుకలిపి తేనెతో నొసంగినయెడల కామలారోగము నశించును.

మూ. లోహచూర్ణం నిశాయుగ్మం త్రిఫలాం కటురోహిణీమ్
ప్రలిహ్యామధుసర్పిర్భ్యాం కామలార్తస్సుఖీ భవేత్. ౬౨

తా:—లోహభస్మము, పసుపు, మానిపసుపు, త్రిఫలములు, కటుకరోహిణి వీని చూర్ణమును తేనె నెయ్యి వీనిఅనుపానముతో సేవించినయెడల కామలారోగికి ఆరోగ్యముగలుగును.

మూ. వ్యోషాగ్నివేల్ల త్రిఫలా ముస్తైస్తుల్య మయోరజః
చూర్ణితం తక్రమధ్వాజ్యకోష్ణతోయోపయోజితమ్. ౬౩

మూ. కామలాపాణ్డు హృద్రోగ కుష్ఠార్శోమేహనాశనమ్
తుల్యంవాఽయోరజః పథ్యాం హారిద్రాం క్షౌద్రసర్పిషా. ౬౪

తా:—త్రికటుకములు, చిత్రమూలము, వాయువిడంగములు, త్రిఫలములు, తుంగగడ్డలు వీని చూర్ణము ఒక్కొకభాగమును, వీని కన్నిటికి సమముగ లోహభస్మమును కలిపి మజ్జిగ, తేనె, నెయ్యి, ఉష్ణోదకము ఈయనుపానములలో దేనితో నొసంగినను, లోహభస్మము, కరక్కాయచూర్ణము, పసుపుచూర్ణము వీనిని సమభాగములుగ గ్రహించి ఒకటిగచేర్చి తేనె నెయ్యి అనుపానముతో నొసంగినను, కామల, పాండు, హృద్రోగము, కుష్ఠము, అర్శస్సు, ప్రమేహము ఇవి నశించును.

మూ. చూర్ణితాం కామలీ లిహ్యాద్గుడ క్షౌద్రేణ వాఽభయామ్
ఏలా జీరక భూధాత్రీసితాగవ్యేన భావయేత్
ప్రాతస్సంసేవనం కుర్యాత్కామలానాశనం పరమ్. ౬౫

తా:—కరకవలుపు చూర్ణమునందు బెల్లమును తేనెను చేర్చి సేవించినను, ఏలకులు, జీలకర్ర, నేలఉసిరిక, వీనిని ఆవుపాలలో భావనచేసి చూర్ణించి చక్కెరను చేర్చి ఆవు నేతితో ప్రాతఃకాలముననే సేవించినను కామలా రోగమునశించును.

మూ. నిశాచూర్ణం కర్షమితం దధ్నఃపలమితం తథా
ప్రాతస్సంసేవనం కుర్యాత్కామలానాశనంపరమ్
అర్కమూలంహరేన్నస్యాత్కామలాం తణ్డులోదకైః. ౬౬

తా:—ఒకకర్షము పసుపును ఒకపలము ఆవు పెరుగునందుకలిపి ప్రాతఃకాలముననే ఒసంగినను, జిల్లేడువేరును తండులోదకముచే నూరి నస్యము చేయించినను కామలారోగము నశించును.

మూ. అఞ్జనం కామలార్తస్య ద్రోణపుష్పీరసేనతు
నిశాగైరిక ధాత్రీణాం చూర్ణం చోపరిలేపయేత్. ౬౭

తా:—కామలారోగికి తుమ్మిపువ్వులరసమునుగాని తుమ్మి ఆకులరసమునుగాని నేత్రములయందు అంజనము వేయవలయును. మఱియు పసుపు, కావిరాయి, ఉసిరికవరుగు వీనిని నీటితో నూరి కన్నులకు పట్టువేయవలయును.

మూ. గోదుగ్ధేన విశాలాయా మునిసంఖ్యాదలానితు
జీరకేణయుతం పేష్యం రసమేకం పలం పిబేత్. ౬౮

తా:—ఏను నెట్టిపుచ్చఆకులను కొంచెము జిలకరను ఆవుపాలతో నూరి కల్కముచేసి ఆకల్కమునొక పలపరిమాణము త్రాగినయెడల కామలారోగము నశించును.

మూ. అథవా తజ్జటాద్రావం కర్షార్ధం దుగ్ధమిశ్రితమ్
పాయయేత్తు ప్రతిదినమేవమేతద్దినత్రయమ్. ౬౯

ఘృతదుగ్ధౌదనం పథ్యం కుర్యాద్వై లవణంవినా
కామలాం నాశయత్యాశు వాయురభ్రంహరేద్యథా. ౭౦

తా:—వెట్టిపుచ్చవేరు స్వరసమునుగాని, క్వాథమునుగాని అర్ధకర్షము గ్రహించి ఆవుపాలలో గలిపి మూడుదినములు సేవించవలయును. ఈయౌషధమును సేవించునపుడు ఉప్పునువర్జించి నెయ్యిఅన్నమునుగాని పాలుఅన్నమునుగాని భుజించుచుండవలయును. ఈయౌషధసేవనమువలన వాయువువలన మేఘము ఎగిరిపోవునటుల కామలారోగము నశించును.

ఘృతాని:—గుడూచీఘృతమ్.

మూ. గుడూచీస్వరసేసిద్ధం సక్షీరం మాహిషం ఘృతమ్
చతుర్గుణేన పయసా పాయయేత్తద్ధలీమకే. ౭౧

తా:—తిప్పతీగ స్వరసము లేక కషాయము, బఱ్ఱెపాలు, బఱ్ఱెనెయ్యి ఇవి ఒక్కొక భాగము, నీళ్ళు నాలుగుభాగములు, వీనినన్నిటి నొకటిగజేర్చి ఘృతపక్వముగ కాచి సేవించినయెడల హాలీమకవ్యాధి నశించును.

వ్యోషాది ఘృతమ్

మూ. వ్యోషం బిల్వం ద్విరజనీ త్రిఫలా ద్విపునర్నవమ్
ముస్తా అయోరజః పాఠా విడఙ్గం దేవదారుచ. ౭౨

వృశ్చికాలీచ భార్గీచ సక్షీరైస్తైర్ఘృతం శుభమ్
సర్వాన్ప్రశమయత్యాశు వికారాన్మృత్తికాకృతాన్. ౭౩

తా:—త్రికటుకములు, మారేడుగుజ్జు, పసుపు, మానిపసుపు, త్రిఫలములు, తెల్లగలిజేరు, ఎఱ్ఱగలిజేరు, తుంగగడ్డలు, లోహభస్మము, విషబొద్ది, విడంగములు, దేవదారు, తేలుకొండిఆకు. గంటుభారంగి, వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు నేతిని, నేతికి నాలుగింతలు పాలునుకలిపి ఘృతపక్వముగ కాచి సేవించినయెడల మట్టితినుటవలనగలిగిన పాండురోగము మొదలగునవి నశించును.

ఆమలక్యవలేహః

మూ. రసమామలకానాన్తు సంశుద్ధం యన్త్రపీడితమ్
ద్రోణం పచేచ్చ మృద్వగ్నౌ తత్రచేమాని దాపయేత్ ౨౪

చూర్ణితం పిప్పలీప్రస్థం మధుకం ద్విపలం తథా
ప్రస్థం గోస్తనికాయాశ్చ ద్రాక్షాయాః కిలపేషితమ్. ౨౫

శృఙ్గబేరపలేద్వేతు తుగాక్షీర్యాః పలద్వయమ్
తులార్ధం శర్కరాయాశ్చ ఘనీభూతం సముద్ధరేత్. ౨౬

మధుప్రస్థసమాయుక్తం లేహయేత్పలసమ్మితమ్
హలీమకం కామలాంచ పాణ్డుత్వఞ్చాపకర్షతి. ౨౭

తా:—ఒక ద్రోణము ఉసిరికపండ్ల రసమునందు ఏబదిపలముల చక్కెరను వైచి పాకము బట్టి అందు పిప్పలిచూర్ణము ఒక ప్రస్థము, అతిమధురచూర్ణము రెండుపలములు, విత్తనములు తీసివైచి బాగుగనూరిన పెద్దద్రాక్ష ఒక ప్రస్థము, శుంఠి, వెదురుప్పు వీని చూర్ణములు రెండేసిపలములు, కలిపి లేహ్యపాకముగవండి చల్లారినపిదప ఒక ప్రస్థము తేనెను చేర్చి ఒకపలప్రమాణము సేవించినయెడల హలీమకము, కామల, పాండురోగము ఇవి నశించును.

మూలమునందు చెప్పబడిన మోతాదు ఒక పలము ఉండినను కాలానుగుణముగ అరతులము మొదలుకొని ఒక తులమువరకు సేవించుట యుక్తము.

త్రిఫలాద్యవలేహః

మూ. త్రిఫలాయాస్త్రయో భాగా స్త్రయస్త్రికటుకస్యచ
భాగశ్చిత్రకమూలస్య విడఙ్గానాం తథైవచ. ౨౮

పఞ్చాశ్మజతునో భాగా స్తథా రూప్యమలస్యచ
మాక్షికస్యచ శుద్ధస్య లోహస్యరజసస్తథా. ౨౯

అష్టౌభాగాస్సితాయాస్తు తత్సర్వం మధుసంయుతమ్
శ్లక్ష్ణచూర్ణం సుసంస్థాప్యమాయసే భాజనే శుభే. ౩౦

ఉదుమ్బరసమాం మాత్రాం తతః ఖాదేద్యథాగ్నినా
దినే దినే ప్రయోక్తవ్యం జీర్ణే భోజ్యం యథేప్సితమ్. ౩౧

మూ. వర్జయిత్వా కులత్థాంస్తు కాకమాచీ కపోతకాన్
పాణ్డురోగం విషం కాసం యక్ష్మాణం విషమజ్వరమ్. ౮౨

కుష్ఠాన్యజరకం మేహం శ్వాసం శోఫ మరోచకమ్
విశేషాద్ధన్త్యపస్మారంకామలాం గుదజానిచ. ౮౩

తా:—త్రిఫలాచూర్ణము మూడుభాగములు, త్రికటుకచూర్ణము మూడుభాగములు, చిత్రమూలచూర్ణము, వాయువిడంగముల చూర్ణము ఒక్కొకభాగము, శుద్ధగోమూత్ర శిలాజతు, తారమాక్షిక భస్మము, స్వర్ణమాక్షికభస్మము, లోహభస్మము ఇవి అయిదేసిభాగములు, చక్కెర ఎనిమిదిభాగములు, వీనినన్నిటినొకటిగ జేర్చి వలయునంత తేనెనువైచిమర్దించి లేహ్యపాకమువలెచేసి లోహపాత్రమునందుంచవలయును. ఈ యౌషధమును కర్షప్రమాణముగాని అగ్నిబలానుసారముగగాని సేవించవలయును ఔషధము జీర్ణమైనపిమ్మట ఉలవలు, కాచిఆకు, పావురాయిమాంసము వీనిని వర్జించి ఇతరాహారములను భుజించవలయును. ఈ యౌషధము పాండురోగము, విషదోషము, దగ్గు, క్షయ, విషమజ్వరము, కుష్ఠము, అజీర్ణము, ప్రమేహము, శ్వాసము, వాపు, అరుచి, అపస్మారము, కామల, అర్శస్సు, ఈ రోగములను పోగొట్టును.

హంసమణ్డూరః

మూ. మణ్డూరం చూర్ణయేచ్ఛ్లక్ష్ణం గోమూత్రేఽష్టగుణే పచేత్
పఞ్చకోలం దేవదారు ముస్తా దార్వీ ఫలత్రయమ్. ౮౪

విడఙ్గం స్యాత్ప్రతిపలం పాకాన్తే చూర్ణితం క్షిపేత్
భక్షయేత్కర్షమాత్రఞ్చ తక్రే తక్రఞ్చ భోజనే. ౮౫

పాణ్డుం శోఫం హలీమఞ్చ ఊరుస్తమ్భఞ్చ కామలామ్
అర్శాంసిహన్తి నో చిత్రం హంస మణ్డూరకోహ్యయమ్. ౮౬

తా:—పండ్రెండుపలములు మండూర చూర్ణమును యెనిమిదింతల గోమూత్రమునందువైచి పక్వముచేయుచు గట్టిపడు సమయమున పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, దేవదారు, తుంగగడ్డలు, మ్రానిపసుపు, కరకవలుపు, తాడివలుపు, ఉసిరికవరుగు, వాయువిడంగములు వీని చూర్ణమును ఒక్కొకపలమువంతున గ్రహించి పై పాకమునందు వైచి కలియబెట్టి చల్లారిన పిమ్మట చూర్ణముచేసియుంచుకొనవలయును. దీనిని కర్షప్రమాణము తక్రానుపానముతో సేవించుచు తక్రాన్నమునే భుజించుచుండినయెడలపాండువు, శోఫ, హలీమకము, ఊరుస్తంభము, కామల, అర్శోవ్యాధి ఈరోగములు నశించును. దీనిని హంసమండూరమనియెదరు. ఈయోగమునందు మోతాదు కర్షప్రమాణము చెప్పబడియున్నను అర్ధశాణము మొదలు శాణమువరకు మాత్రమే ఉపయోగించుట సంప్రదాయమై యున్నది.

మదేభసింహసూతోరసః (కాశ్యపగ్రన్థే)

మూ. రస గన్ధ వరాట తామ్ర శఙ్ఖం విషవఙ్గాభ్రకకాన్త తీక్ష్ణముణ్డమ్
అహిహిఙ్గులటఙ్కణం సమాంశంసకలై స్స్యాత్త్రిగుణం పురాణకిట్టమ్.

పశుమూత్రవిశోధితం సుభృష్ట్వాత్రిఫలా భృఙ్గరసాఽఽర్ద్రకోత్థనీరైః
సువిశోష్య వరామృతాలివాసాస్వరసైరష్టగుణైః పునర్నవోత్థైః. ౮౮

పృథగగ్నికృతం ఘనం విపాచ్య గులికా గుఞ్జమితా నిజానుపానైః
జ్వరపాణ్డు తృషాస్ర పైత్యగుల్మక్షయకాసస్వరమగ్నిసాదమూర్ఛామ్

పవనాదిషుదుస్తరాష్టరోగాన్సకలం పిత్తహరం మదావృతఞ్చ
బహునా కిమసౌ యథార్థనామా సకలవ్యాధిహరో మదేభసింహః. ౯౦

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, వరాటభస్మము, తామ్రభస్మము, శంఖభస్మము, శుద్ధనాభి, వంగభస్మము, అభ్రకభస్మము, కాంతభస్మము, లోహభస్మము, మండూరభస్మము, నాగభస్మము, శుద్ధహింగుళము, పొంగించిన వెలిగారము, ఇవి ఒక్కొకతులము, గోమూత్రముచే శుద్ధిచేయబడిన మండూరము నలుబదిరెండు తులములు, వీని నన్నిటి నొకటిగచేర్చి కలియనూరి త్రిఫలకషాయము, గుంటగలగరాకురసము, అల్లపురసము వీనిని పైచూర్ణమునకు ఎనిమిదింతలు ప్రత్యేకముగ గ్రహించి పైచూర్ణమునందుపోసి పొయ్యిమీద పెట్టి పక్వముచేసి యెండించి మరల త్రిఫలకషాయము, తిప్పతీగ స్వరసము, గుంటగలగరాకురసము, అడ్డసరపుఆకురసము, గలిజేరురసము ఈ ద్రవములు ఔషధమునకు యెనిమిదింతలు ప్రత్యేకముగనుండునటుల గ్రహించి వీనిచే పైవిధముగనే పక్వముచేసి గురిగింజ ప్రమాణము మాత్రలుచేసి అనుపానవిశేషములచే నొసంగినయెడల జ్వరము, పాండువు, దప్పి, రక్తపిత్తము, గుల్మము, క్షయ, కాస, స్వరభేదము, అగ్నిమాంద్యము, మూర్ఛ, వాతవ్యాధి మొదలగు అష్టమహారోగములు, పైత్తికవ్యాధులు, మదాత్యయము మొదలగునవి నశించును. ఇయ్యది రోగములనెడి మదగజములను సింహమువలె హరించుట వలన మదేభసింహ సూతమను సార్థకనామముచే వ్యవహరింపబడుచున్నది.

త్రైలోక్యనాథరసః

మూ. పలానిచత్వారిరసస్య పఞ్చగన్ధస్య సత్వస్య గుడూచికాయాః
వ్యోషస్యచూర్ణస్యచతాలమూల్యాఃసశాల్మలస్యైహపలత్రయంస్యాత్.

పృథక్పృథక్షడ్గగనస్యచాష్టౌ లోహస్య సర్వం త్రిఫలాజలేన
ఘృష్టం చతుష్షష్టిదినం తదర్థా స్స్యుర్భావనా మార్కవజద్రవస్య. ౯౧

శిగ్రూత్థనీరేణ చ షోడశాష్టౌ తథానలోత్థా ద్రవహాకస్యకాయాః
ఆర్ద్రిద్రివస్యేతి రసోఽయముక్తః పాణ్డుక్షయశ్వాసగదాదిహర్తా
క్షౌద్రేణ వా శర్కరయా ఘృతేన కర్షార్ధమేతస్యభజేత్ప్రయత్నాత్.

తా:—శుద్ధరసము నాలుగుపలములు, శుద్ధగంధకము అయిదుపలములు, తిప్పసత్తు, త్రికటుకచూర్ణము, నేలతాడిగడ్డలచూర్ణము, బూరుగవేరుచూర్ణము ఇవి ఒక్కొకటి మూడేసిపలములు, అభ్రకభస్మము ఆరుపలములు, లోహభస్మము యెనిమిది పలములు, వీని నన్నిటిని త్రిఫల కషాయముతో అరువదినాలుగు దినములు మర్దించి, పిమ్మట గుంటకలగరాకు రసముచే ముప్పదిరెండుదినములు, మునగపట్టరసముచే పదునారుదినములు, ఎఱ్ఱతామర, కలబంద, అల్లము వీని రసములచే నొక్కొకదానితో ఎనిమినిదినములును భావనలుచేసి అర్ధకర్షపరిమాణము మాత్రలుచేసి తేనెతోగాని, చక్కెరతోగాని, నేతితోగాని కలిపి సేవించినయెడల పాండువు, క్షయ, శ్వాసము మొదలగు వ్యాధులు నశించును.

పథ్యాపథ్యమ్

మూ. యవ గోధూమ శాల్యన్నం రసైర్జాఙ్గలజైశ్శుభైః
ముద్గాఢకీమసూరాద్యైః పాణ్డౌ భోజనమిష్యతే. ౯౪

తా:—యవలు, గోధుమలు, శాలిధాన్యము, జాంగలజంతువుల మాంసరసము, పెసలు, కందులు, చిరుశెనగలు మొదలగు ద్విదళధాన్యములు ఇవి పాండురోగమునందు పథ్యకరములు.

మూ. వహ్నిమాతప మాయాస మన్నపానఞ్చ పిత్తలమ్
మైథునం క్రోధ మధ్వానం పాణ్డురోగీ సదా త్యజేత్. ౯౫

తా:—నిప్పుసెగ, ఎండ, దేహపరిశ్రమ, పిత్తమును ప్రకోపింపజేయు అన్నపానములు, మైథునము, కోపము, త్రోవ నడచుట అను వీనిని పాండురోగి విడువవలయును.

రక్తపిత్తనిదానమ్

మూ. ఘర్మవ్యాయామ శోకాధ్వ వ్యవాయైరతిసేవితైః
తీక్ష్ణోష్ణక్షారలవణై రమ్లైః కటుభిరేవ చ. ౧

కోద్రవోద్దాలకైశ్చాన్నైస్తద్యుక్తైరతిసేవితైః
పిత్తం విదగ్ధం స్వగుణైర్విదహత్యాశు శోణితమ్. ౨

మూ. తతః ప్రవర్తతే రక్తమూర్ధ్వంచాధోద్విధాఽపివా
ఆమాశయాద్వ్రజే దూర్ధ్వమధఃపక్వాశయాద్వ్రజేత్. ౩

విదగ్ధయోర్ద్వయోశ్చాపిద్విధాభాగం ప్రవర్తతే
ఊర్ధ్వం నాసాక్షికర్ణాస్యై ర్మేఢ్రయోనిగుదై రధః ౪

కుపితం రోమకూపైస్తు సమస్తైస్తత్ప్రవర్తతే
కేచిచ్చయకృతః ప్లీహ్నః ప్రవదన్త్యసృజోగతిమ్. ౫

తా:—ఎండలోసంచరించుట, శరీరపరిశ్రమ, దుఃఖము, త్రోవనడచుట, మైథునము ఈ పనులనధికముగజేయుట, తీక్ష్ణగుణము గలిగినవియు, మిగుల వేడిగనుండునవియు, క్షారామ్లలవణకటురసములుగలవియునగు పదార్థములను భుజించుట, కొఱ్ఱలు అడవికొఱ్ఱలు వీనియన్నము, ఈకొఱ్ఱలుకలసిన ఇతర ధాన్యముల అన్నమును విశేషముగభుజించుట, ఈ కారణములవలన పిత్తము ప్రకోపించి తీక్ష్ణాదిస్వగుణములచే రక్తమును ప్రకోపింపజేయును. అట్లు ప్రకోపించిన రక్తము ఊర్ధ్వముఖముగనైనను అధోముఖముగనైనను, రెండుమార్గములనుండియైనను బైలువెడలును. ఇట ఆమాశయమునందుండు రక్తము ఊర్ధ్వముఖముగను, పక్వాశయమునందలి రక్తము అధోముఖముగను, ఆమపక్వాశయముల రెండింటియందును ఏకకాలమున ప్రకోపించినయెడల రెండుమార్గములనుండియు వెడలునని యెఱుంగవలయును. అందు ఊర్ధ్వముఖముగ వెడలురక్తము నాసారంధ్రములు, కన్నులు, చెవులు, నోరు అను నీయవయవములనుండియు, అధోముఖముగ వెడలురక్తము మేఢ్రము, యోని, గుదము, అను నీయవయవములనుండియు స్రవించుచుండును. మఱియు పిత్తరక్తములు అధికముగ ప్రకోపించినపుడు సమస్త రోమకూపములనుండియు రక్తము స్రవించును. కొందఱువైద్యులు యకృత్ప్లీహములనుండియు రక్తము స్రవించునని వచించుచున్నారు.

రక్తపిత్తపూర్వరూపమ్

మూ. సదనం శీతకామిత్వం కణ్ఠధూమాయనంవమిః
లోహగన్ధిశ్చనిఃశ్వాసోభవత్యస్మిన్భవిష్యతి. ౬

తా:—అవయవశైథిల్యము, శీతముకోరుట, గొంతులోపొగవెడలినటులుండుట, వాంతి, నిశ్వాసవాయువు ఇనుముయొక్క వాసనకలిగియుండుట, ఈలక్షణములు రక్తపిత్తవ్యాధి జనించుటకు ముందు కలుగును.

శ్లైష్మికవాతికరక్తపిత్తలక్షణమాహ

మూ. సాన్ద్రం సపాణ్డు సస్నేహం పిచ్ఛిలఞ్చ కఫాత్మకమ్
శ్యావారుణం సఫేనఞ్చ తను రూక్షఞ్చ వాతికమ్. ౭

తా:—కఫయుక్తమైన రక్తపిత్తవ్యాధియందు రక్తము చిక్కగను, పాండువర్ణముకలదిగను స్నిగ్ధముగను, జిగటగను ఉండును. వాతముచేజనించిన రక్తపిత్తమునందు రక్తమునలుపు ఎఱుపు రంగు గలదిగను, నురుగుతోకూడినదిగను, పలుచగను, రూక్షముగను ఉండును.

పైత్తికరక్తపిత్తమాహ

మూ. రక్తపిత్తం కషాయాభం కృష్ణం గోమూత్రసన్నిభమ్
మేచకాగారధూమాభ మఞ్జనాభఞ్చ పైత్తికమ్. ౮

య:—కేవలము పిత్తముచేజనించిన రక్తపిత్తమునందు రక్తము వట్టియూడలు మొదలగువాని కషాయమువంటి వర్ణముగలదిగనైనను, నల్లనివర్ణముగలదిగనైనను, గోమూత్రపు వర్ణముగలదిగనైనను, మిక్కిలి నల్లనివర్ణము గలదిగనైనను, కరిధూపమువలెనైనను, సౌవీరాంజనము వలెనైనను ఉండును.

సంసర్గజసాన్నిపాతికరక్తపిత్తమాహ

మూ. సంసృష్టలిఙ్గం సంసర్గాత్త్రిలిఙ్గంసాన్నిపాతికమ్
ఊర్ధ్వగం కఫసంసృష్ట మధోగం మారుతానుగమ్
ద్విమార్గం కఫవాతాభ్యాముభాభ్యామనువర్తతే. ౯

తా:—వాతాదిదోషములలో రెండేసి దోషలక్షణములతో గూడియుండినయెడల ద్విదోషజ రక్తపిత్తమనియు త్రిదోషలక్షణములతోకూడుకొని యున్నయెడల త్రిదోషజరక్తపిత్తమనియు ఎఱుంగవలయును మఱియు కఫముతోకూడిన రక్తపిత్తము ఊర్ధ్వమార్గముగను, వాతముతోకూడిన రక్తపిత్తము అధోమార్గముగను, కఫవాతములతోకూడిన రక్తపిత్తము ఉభయమార్గములనుండియు వెడలుచుండును.

రక్తపిత్తస్యసాధ్యాసాధ్యమాహ

మూ. ఊర్ధ్వంసాధ్య మధోయాప్య మసాధ్యం యుగపద్గతమ్
ఏకమార్గం బలవతో నాతివేగం నవోత్థితమ్. ౧౦

రక్తపిత్తం సుఖేకాలే సాధయేన్నిరుపద్రవమ్
ఏకదోషానుగం సాధ్యం ద్విదోషం యాప్యముచ్యతే ౧౧

త్రిదోషజమసాధ్యం స్యాన్మన్దాగ్నే రతివేగవత్
వ్యాధిభిః క్షీణదేహస్య వృద్ధస్యానశ్నతశ్చయత్. ౧౨

తా:—ఊర్ధ్వగత రక్తపిత్తము సాధ్యముగను, అధోగతరక్తపిత్తము యాప్యముగను, ఉభయమార్గముల ననుసరించిన రక్తపిత్తము అసాధ్యముగనునుండును. మఱియు ఏకమార్గము (ఊర్ధ్వమార్గము) ననుసరించినదియు, బలముగలవానికి జనించినదియు, మందవేగముగలదియు, నూతనముగ జనించినదియు హేమంత శిశిర ఋతువులందు జనించినదియు, నిరుపద్రవముగనుండునదియు, ఏకదోషము చేజనించినదియునగు రక్తపిత్తము సాధ్యముగనుండును. ద్విదోషజ రక్తపిత్తము యాప్యముగనుండును. త్రిదోషజన్యమైనదియు, అగ్నిమాంద్యముగలవానికి జనించినదియు, అతివేగముతోకూడినదియు, ఇతర వ్యాధులచే కృశించినవానికిని, వృద్ధునకిని, ఆహారమును అల్పముగ భుజించువానికిని జనించినదియునగు రక్తపిత్తము అసాధ్యముగనుండును.

మూ. మాంసప్రక్షాలనాభం కుథితమివచ యత్కర్దమామ్భోనిభంవా
మేదఃపూయాస్రకల్పం యకృదివయదివా పక్వజమ్బూఫలాభమ్
యత్కృష్ణం యచ్చనీలం భృశ మతికుణపం యత్రచోక్తా వికారా
స్తద్వర్జ్యం రక్తపిత్తం సురపతి ధనుషా యచ్చ తుల్యం విభాతి. ౧౩

తా:—మఱియు రక్తపిత్తమునందు మాంసము కడిగిననీరువలెను, కుళ్లినటులను, బురదనీరు, కొవ్వు, చీము, రక్తము వీనివలె నుండునదిగను, యకృత్తువంటి రంగుగలదిగను, పండిన నేరేడుపండువలె నల్లగను, నీలవర్ణముగను, శవగంధమువంటి వాసనగలదిగను, ఇంద్రధనుస్సువలె చిత్రవర్ణము గలదిగను రక్తము వెడలుచుండిన యెడల అసాధ్యమని యెఱుంగవలయును.

మూ. యేనచోపహతోరక్తం రక్తపిత్తేనమానవః
పశ్యేద్దృశ్యం వియచ్చాపి తస్యాసాధ్యమసంశయమ్. ౧౪

లోహితం ఛర్దయేద్యస్తు సతతం లోహితేక్షణః
లోహితోద్గారదర్శీచమ్రియతే రక్తపైత్తికః ౧౫

తా:—రక్తపిత్తముచే పీడితుడగు మనుష్యుడు దృశ్యవస్తువులను, ఆకాశమును రక్తవర్ణముగ చూచుచుండినను, ఎఱ్ఱనికన్నులుగలవాడై మాటిమాటికి రక్తమును గ్రక్కుచుండినను, త్రేనుపుతోకూడ రక్తము వెడలుచుండినను, అట్టిరోగి మృతినొందును.

రక్తపిత్తోపద్రవానాహ.

మూ. దౌర్బల్యశ్వాసకాస జ్వరవమథుమదాః పాణ్డుతా దాహమూర్ఛా
భుక్తే ఘోరో విదాహ స్త్వధృతిరపిసదాహృద్యతుల్యాచపీడా
తృష్ణా కోష్ఠస్యభేదః శిరసిచతపనం పూతినిష్ఠీవనత్వమ్
భక్తద్వేషావిపాకా వికృతిరపి భవేద్రక్తపిత్తోపసర్గాః. ౧౬

తా:—బలహాని, శ్వాస, కాస, జ్వరము, వాంతి, మత్తు, పాలిపోవుట, తాపము. మూర్ఛ, భుజించినపిమ్మట తీవ్రమైన తాపము కలుగుట, ధైర్యములేకుండుట, ఎల్లప్పుడుహృదయమందు విశేషముగ నొప్పికలిగి యుండుట, దప్పి, మలవిసర్జనసమయమున కోష్ఠమునందునొప్పికలుగుట, శిరస్సుయందు మంట కలుగుట, ఉమ్మి దుర్గంధముగ నుండుట, అన్నద్వేషము, అజీర్ణము, ఇవన్నియు రక్తపిత్తమునందుజనించు ఉపద్రవములని యెఱుంగవలయును.

రక్తపిత్త చికిత్సాం వ్యాఖ్యాస్యామః.

మూ. పిత్తాస్రం స్తమ్భయేన్నాఽదౌ ప్రవృత్తం బలినశ్చ్యుతమ్
హృత్పాణ్డుగ్రహణీరోగ ప్లీహ గుల్మోదరాదికృత్. ౧౭

తా:—రక్తపిత్తరోగి బలముకలిగియుండెనేని వెంటనే స్తంభనౌషధము నొసంగి రక్తమును ఆపరాదు. అట్లుచేయుటవలన హృద్రోగము, పాండువు, గ్రహణి, ప్లీహరోగము, గుల్మము, ఉదరము మొదలగు వ్యాధులు జనించును.

మూ. క్షీణమాంసబలం బాలం వృద్ధం శోషానుబన్ధినమ్
అవామ్యమవిరేచ్యఞ్చ శమనీయై రుపాచరేత్. ౧౮

తా:—బలమాంసములు క్షీణించినవానికిని, బాలురకును, వృద్ధులకును, క్షయరోగము గల వానికిని వమనవిరేచనములు చేయించ తగనివారికిని జనించిన రక్తపిత్తమునందు శమనౌషధములచే రక్తస్రావము నాపవలయును.

మూ. అతిప్రవృద్ధ దోషస్య పూర్వం లోహిత పిత్తినః
అక్షీణబల మాంసాగ్నేః కర్తవ్య మపతర్పణమ్. ౧౯

తా:—బలము, మాంసము, అగ్ని, ఇవి నశించనివాడును, మిక్కుటముగ వృద్ధినొందిన దోషములు గలవాడును నగు రక్తపిత్త రోగికి మొదట లంఘనము చేయించవలయును.

మూ. ఊర్ధ్వగేరేచనం పూర్వ మధోగే వమనం హితమ్ ౨౦

తా:—ఊర్ధ్వగత రక్తపిత్తమునందు విరేచనమును, అధోగత రక్తపిత్తమునందు వమనమును హితకరములు.

మూ. ఆరగ్వధేన ధాత్ర్యావా త్రివృతా పథ్యయాఽథవా
విరేచనం ప్రయోక్తవ్యం శర్కరామాక్షికోత్తరమ్. ౨౧

ముస్తేన్ద్రియవయష్ట్యాహ్వా మదనాహ్వం పయో మధు
శిశిరం వమనం యోజ్యం రక్తపిత్తహరం పరమ్. ౨౨

తా:—ఊర్ధ్వగత రక్తపిత్తమునందు రేలగిజరు, ఉసిరిక వరుగు వీని చూర్ణమునుగాని, త్రివృచ్చూర్ణమునుగాని, హరీతకీచూర్ణమునుగాని, చక్కెర తేనె వీని అనుపానముతో విరేచనముకొఱకు నొసంగవలయును. అధోగత రక్తపిత్తమునందు తుంగగడ్డలు, కొడిశపాలగింజలు, అతిమధురము, మంగకాయ. వీనిచూర్ణమును తేనె నీరు వీనితోచేర్చి త్రాగించినయెడల సుఖముగ వమనములగును. రక్తపిత్తమును హరించును.

మూ. ద్రాక్షా మధుక కాశ్మర్య సితాయుక్తం విరేచనమ్
యష్టీమధుకసంయుక్తం సక్షౌద్రం వమనం హితమ్. ౨౩

తా:—ద్రాక్ష, అతిమధురము, పెగ్గుమ్మడు వీని చూర్ణమును చక్కెరతో కలిపి సేవించినయెడల సుఖముగ విరేచనమగును. ఊర్ధ్వగత రక్తపిత్తము నశించును.

అతిమధుర కల్కమునందు తేనెనుకలిపి త్రాగించినయెడల వమనమగును అధోగత రక్తపిత్తము నశించును.

మూ. శాలిపర్ణ్యాదినాసిద్ధాపేయా పూర్వమధోగతే
రక్తాతిసారహన్తా చ యోజ్యో విధి రశేషతః ౨౪

తా:—అధోగతరక్తపిత్తమునందు మొదట శాలిపర్ణ్యాది గణద్రవ్యములచే సిద్ధముచేయబడిన పేయను ఆహారముగ నొసంగవలయును. మఱియు రక్తాతిసార చికిత్సలనన్నిటిని చేయవలయును.

మూ. పథ్యం సతీనయూషేణ ససితై ర్లాజసక్తుభిః
జలం ఖర్జూరమృద్వీకా మధుకై స్స పరూషకైః. ౨౫

శృతశీతం ప్రయోక్తవ్యం తర్పణాయ సశర్కరమ్
తర్పణం సఘృతం క్షౌద్రం లాజచూర్ణైః ప్రదాపయేత్. ౨౬

తా:—రక్తపిత్తరోగులకు బటానాగింజలకట్టు, చక్కెరనుకలిపిన పేలపిండియు హితకరములు. మఱియు ఖర్జూరము, ద్రాక్ష, అతిమధురము, చిట్టీతపండ్లు వీనిని కషాయముకాచి చల్లార్చి చక్కెరను చేర్చి తృప్తిగ నొసంగవలయును. మఱియు పేలపిండియందు తేనె, నెయ్యి, వీనిని కలిపి తర్పణముకొరకు సేవింపజేయవలయును.

మూ. ఊర్ధ్వగం రక్తపిత్తం తత్కాలే పీతం వ్యపోహతి
హ్రీబేరచన్దనోశీరముస్తపర్పటకైః శృతమ్
కేవలం శృతశీతం వా దద్యాత్తోయం పిపాసవే. ౨౮

తా:—కురువేరు, చందనము, వట్టివేరు, తుంగగడ్డలు, పర్పాటకము, వీని కషాయమును కొంచెము వెచ్చగనుండునటులగాని చల్లార్చిగాని దప్పిగొనిన రక్తపిత్తరోగికి ఒసంగినయెడల దప్పితగ్గి ఊర్ధ్వగత రక్తపిత్తము వెంటనే నశించును.

దుగ్ధాదియోగః రక్తపిత్తే

మూ. పయస్సితాఢ్యం శృతశీతమాజం గవ్యం పయోవా ప్రసమీక్ష్యవహ్నిమ్
యష్టీమధూకార్జున భావనీయం ద్రాక్షా బలా గోక్షురకైః శృతంవా.

దాడిమయా 1 ఫలినీభిర్వా బలయా నాగరేణవా
శ్వదంష్ట్రయా శతావర్యా రక్తజిత్సాధితం పయః. ౨౯

తా:—కాగిచల్లారిన మేకపాలయందుగాని ఆవుపాలయందుగాని చక్కెరనుకలిపి అగ్నిబలానుసారముగ సేవించినను, అతిమధురము, మద్దిపట్ట, వీనినిచేర్చి కాచబడిన పాలనుగాని, ద్రాక్ష, బలామూలము, పల్లేరుకాయలు, వీనినిచేర్చి సిద్ధముచేయబడిన పాలనుగాని, దాడిమ, కొఱ్ఱలు వీనినిచేర్చి కాచబడిన పాలనుగాని, బలామూలము, శుంఠి వీనినిచేర్చి కాచబడినపాలనుగాని, పల్లేరు, శతావరీ, వీనిని చేర్చి కాచబడినపాలనుగాని త్రాగినయెడల రక్తపిత్తము నశించును.

మూ. శృతేనాఽజేనపయసా సంపిష్టం కుఙ్కుమం పిబేత్
ఊర్ధ్వరక్తవినాశాయ తేనైవాఽజేనభోజనమ్. ౩౦

తా:—కాచినమేకపాలలో కుంకుమపువ్వును మిశముగచేర్చి త్రాగిమేకపాలతో అన్నమును భుజించుచుండినయెడల ఊర్ధ్వగత రక్తపిత్తము నశించును.

మూ. యష్టీమధు సమాయుక్తం క్షీరం సంక్వాథ్యశీతలమ్
శర్కరా మధు సమ్మిశ్రం రక్తపిత్తాపహం పిబేత్. ౩౧

తా:—అతిమధురమును పాలయందునైచి కాచి చల్లారినపిమ్మట, ఆపాలలో చక్కెరను తేనెను కలిపి సేవించినయెడల రక్తపిత్తము నశించును.

---

1 "పర్ణినీభిర్వా" పా-బ్యం

మూ. క్షీరేణలాక్షాం మధుమిశ్రితేన ప్రపీయ జీర్ణే పయసాఽన్న మద్యాత్
సద్యోనిహన్యాద్రుధిరం క్షతోత్థం కాన్తార్జునానామథవాఽపికల్కః. ౩౨

తా:—లాక్షా చూర్ణమునందు తేనెనుకలిపి క్షీరానుపానముగ త్రాగించి ఔషధము జీర్ణమైన పిమ్మట పాలు అన్నమును భుజించినయెడల గాయమునుండి వెడలు రక్తస్రావము నిలుచును.

తెల్లగరిక, మద్దిపట్ట, వీని కల్కమునైనను పైవిధముగ నొసంగినయెడల రక్తస్రుతిని నిలుపును.

మూ. కల్కం మధూక త్రిపలార్జునానాం నిశి స్థితం లోహమయే సుపాత్రే
సాజ్యంవిలిహ్యాత్తు పిబేత్సుశీతం సశర్కరం ఛాగపయః క్షతార్తః. ౩౩

తా:—క్షతార్తులు ఇప్పచేవ, త్రిఫలములు మద్దిపట్ట, వీనిని నీటితో నూరి కల్కముచేసి ఒక రాత్రియంతయు లోహపాత్రమునందుంచి ప్రాతఃకాలముననే కొంచెము నేతినికలిపి సేవించి వెంటనే కాగి చల్లారిన మేకపాలలో చక్కెరను కలిపి త్రాగవలెను.

మూ. వృషపత్రాణి నిష్పీడ్య రసం సమధుశర్కరమ్
అనేన ప్రశమం యాతి రక్తపిత్తం సుదారుణమ్. ౩౪

తా:—అడ్డసరపాకు స్వరసమునందు తేనెను చక్కెరనుకలిపి సేవించినయెడల భయంకరమైన రక్తపిత్తము శమించును.

మూ. మధ్వాటరూషకరసా యది తుల్యభాగా
కృత్వా నరః పిబతిఫుణ్యతరః ప్రభాతే
తద్రక్తపిత్త మతిదారుణ మప్యవశ్య
మాశు ప్రశామ్యతి జలైరివ వహ్నిపుఞ్జః. ౩౫

తా:—రక్తపిత్తరోగి అడ్డసరపాకురసము, తేనె ఈరెంటిని సమభాగములుగ కలపి ప్రాతఃకాలముననే సేవించినయెడల ఎంత తీవ్రమైన రక్తపిత్తమైనను జలముచే అగ్ని చల్లారునటుల శమించును.

వాసాదిః రక్తపిత్తే

మూ. ఆటరూషకనిర్యూహః ప్రియఙ్గుర్మృత్తికాఞ్జనే
వినీయ లోధ్రం సక్షౌద్రం రక్తపిత్తహరం పిబేత్. ౩౬

తా:—అడ్డసరపాకు కషాయమునందు ప్రేంకణపు పువ్వు, సౌరాష్ట్రమృత్తిక, సౌవీరాంజనము లొద్దుగపట్ట, వీని చూర్ణమును తేనెనుకలిపి త్రాగినయెడల రక్తపిత్తమునశించును.

మూ. పిష్టానాం వృషపత్రాణాం పుటపాకో రసో హిమః
మధుయుక్తోజయేద్రక్తపిత్త కాస జ్వర క్షయాన్. ౩౮

తా:— అడ్డసరపాకులను నూరి ముద్దజేసి పుటపాకవిధి ప్రకారము పక్వముచేసి చల్లారిన పిమ్మట రసమును పిండుకొని అందు తేనెనుకలిపి సేవించినయెడల రక్తపిత్తము, కాస. జ్వరము, క్షయ ఇవినశించును.

వాసాప్రభావః

మూ. వాసాయాం విద్యమానాయా మాశాయాం జీవితస్యచ
రక్తపిత్తీ క్షయీ కాసీ కిమర్థ మవసీగతి. ౩౯

తా:—అడ్డసరపాకు దొరకుచుండ జీవితేచ్ఛగల రక్తపిత్తరోగిగాని, క్షయరోగిగాని, కాసరోగిగాని ఎందుకు దుఃఖపీడితులగుదురు? అనగా పై వ్యాధులను బోగొట్టుటలో అడ్డసరము అద్వితీయమైనదని భావము.

మూ. వాసాకషాయోత్పల మృత్ప్రియఙ్గు లోధ్రాఞ్జనామ్భోరుహకేసరాణి
పీత్వా సితాక్షౌద్రయుతాని జహ్యాత్ పిత్తాసృజోవేగ ముదీర్ణమాశు.

తా:— అడ్డసరపుకషాయమునందు కలువగడ్డలు, సౌరాష్ట్రిమృత్తిక (పటికభేదము) ప్రేంకణపుపూలు, లొద్దుగపట్ట, సౌవీరాంజనము, పద్మకేసరములు, చక్కెర వీని చూర్ణమును తేనెనుకలిపి త్రాగినయెడల ఆతివేగముతో కూడిన రక్తపిత్తము నశించును.

మూ. ఆటరూషక మృద్వీకా పథ్యాక్వాథ స్సశర్కరః
క్షౌద్రాఢ్యః కసనశ్వాస రక్తపిత్త నిబర్హణః. ౪౦

తా:—అడ్డసరపాకు, ద్రాక్ష, కరకవలుపు, వీని కషాయమునందు చక్కెరను తేనెనుకలిపి సేవించినయెడల కాస, శ్వాస, రక్తపిత్తము ఇవి నశించును.

మూ. ముద్గాస్సలాజాస్సయవాస్సకృష్ణా స్సోశీరముస్తా సహచన్దనేన
బలాజలే పర్యుషితః కషాయః సరక్తపిత్తం శమయత్యుదీర్ణమ్. ౪౧

తా:— పెసలు, పేలాలు, యవలు, పిప్పళ్ళు, వట్టివేళ్ళు, తుంగముస్తలు, రక్తచందనము బలామూలము వీని శీతకషాయము తీవ్రమైన రక్తపిత్తమును హరించును.

మూ. హ్రీబేరం ధాన్యకం శుణ్ఠీ చన్దనం మధుయష్టికా
వృషోశీరయుతః క్వాథశ్శర్కరామధుయోజితః.
రక్తపిత్తం జయత్యుగ్రం తృష్ణాం దాహం జ్వరం తథా. ౪౨

తా:—కురువేరు, ధనియాలు. శుంఠి. రక్తచందనము, అతిమధురము, అడ్డసరపాకు, వట్టివేరు, వీనికషాయమునందు తేనెను చక్కెరను కలిపి సేవించినయెడల తీవ్రమైన రక్తపిత్తము, దప్పి, తాపము, జ్వరము, ఇవినశించును.

మూ. ఉశీరం చన్దనం పాఠా ద్రాక్షా మధుక పిప్పలీ
సక్షౌద్రం పాయయేత్క్వాథం రక్తపిత్తం హరేద్ధ్రువమ్. ౪౩

తా:—వట్టివేరు, రక్తచందనము, విషబొద్ది, ద్రాక్ష, అతిమధురము, పిప్పళ్ళు వీనికషాయమునందు తేనెనుకలిపి సేవించినయెడల నిస్సంశయముగ రక్తపిత్తము నశించును.

మూ. అమృతామధుకశ్చైవ ఖర్జూరం గజపిప్పలీ
క్వాథః క్షౌద్రయుతోహ్యేష రక్తపిత్తవికారనుత్. ౪౪

తా:—తిప్పతీగ, అతిమధురము, ఖర్జూరపుకాయలు, గజపిప్పళ్ళు వీనికషాయమునందు తేనెనుకలిపి సేవించినయెడల రక్తపిత్తము నశించును.

మూ. చన్దనేన్ద్రియవౌ పాఠా కటుకా సమరాలభా
గుడూచీ వాసకం లోధ్రం పిప్పలీ క్షౌద్రసంయుతమ్
కఫాన్వితం జయేద్రక్తం తృష్ణా కాస జ్వరాపహమ్. ౪౫

తా:—రక్తచందనము, కొడిశపాలగింజలు, విషబొద్ది, కటుకరోహిణి, దురదగొండివేళ్ళు, తిప్పతీగ, అడ్డసరము, లొద్దుగపట్ట, పిప్పళ్ళు, వీనికషాయమునందు తేనెనుకలిపి సేవించినయెడల కఫయుక్తమైన రక్తపిత్తము, దప్పి, దగ్గు, జ్వరము ఇవినశించును.

మూ. శతావరీ బలా రాస్నా కాశ్మర్యం సపరూషకమ్
పాయయేద్రక్తపిత్తఘ్నం సద్యశ్శూలహరంపరమ్. ౪౬

తా:—పిల్లిగడ్డలు, బలామూలము, సన్నరాస్న, పెగ్గుమ్మడు, చిట్టీశపండ్లు, వీనికషాయమును రక్తపిత్తరోగికి పానముచేయించినయెడల రక్తపిత్తము, రక్తపిత్తమునందుకలిగిన శూల వెంటనే నశించును.

మూ. త్రిఫలాకృతమాలభవక్వథనమ్ సితయామధునా మిలితం హరతి
ననుశోణిత పిత్తరుజం వివిధాం ఘనదాహక పిత్తజశూలహరమ్. ౪౭

తా:—త్రిఫలములు, రేలగిజరు వీని కషాయమునందు చక్కెరను తేనెనుచేర్చి సేవించినయెడల సమస్తరక్తపిత్తములు, రక్తపిత్తజనితదాహము, పైత్తికశూల ఇవి నశించును.

మూ. అతసీకుసుమసమఙ్గావటప్రరోహా [1] స్తుషామ్భసా పీతాః
సాధయతి రక్తపిత్తం యదిభుఙ్క్తేముద్గయూషేణ, ౪౮

తా:—అవిశపూలు, మంజిష్ట, మఱ్ఱియూడలకొనలు, వీనికల్కమునుగాని చూర్ణమునుగాని తుషోదకానుపానముతో సేవించుచు పెసలకట్టుఅన్నమును భుజించుచుండినయెడల రక్తపిత్తము నశించును.

మూ. పక్వోదుమ్బర కాశ్మర్య పథ్యా ఖర్జూరగోస్తనీః
మధునాఘ్నన్తి సంలీఢా రక్తపిత్తం పృథక్పృథక్. ౪౯

తా:—పండినమేడిపండ్లు, పెగ్గుమ్మడుపండ్లు, కరకవలుపు, ఖర్జూరపుపండ్లు, పెద్దద్రాక్ష వీనిలో దేనినైనను తేనెతో కలిపి సేవించినయెడల రక్తపిత్తము నశించును.

మూ. వాసకస్వరసైః పథ్యా సప్తధా పరిభావితా
కృష్ణావా మధునాలీఢా రక్తపిత్తం ద్రుతంజయేత్. ౫౦

తా:—కరక్కాయ వలుపునుగాని పిప్పళ్లను గాని అడ్డసరపాకు రసముతో యేడుభావనలు చేసి ఎండించి చూర్ణించి తేనెతో సేవించిన యెడల రక్తపిత్తము వెంటనే నశించును.

మూ. అభయామధుసంయుక్తా పాచనీ దీపనీ మతా
శ్లేష్మాణాం రక్తపిత్తఞ్చ హన్తిశూలాతిసారజిత్. ౫౧

తా:—కరక్కాయ చూర్ణము తేనెతో సేవించినయెడల కఫము, రక్తపిత్తము, శూల, అతిసారము, ఇవి నశించి దీపనపాచనములు కలుగును.

మూ. లోహగన్ధనిభశ్వాస ఉద్గారే రక్తగన్ధిని
మృద్వీకోషణమత్రాన్తు ఖాదేద్ద్విగుణశర్కరామ్. ౫౨

తా:—రక్తపిత్తరోగికి నిట్టూర్పుగాలి ఇనుమువాసనవంటి వాసన వచ్చుచుండినను, త్రేనుపులు రక్తము వాసనవంటి వాసన వచ్చుచుండినను పెద్దద్రాక్ష, మిరియాలు, ఒక్కొక్క భాగము, చక్కెర రెండుభాగములు గ్రహించి బాగుగ కలియునటులనూరి సేవించవలయును.

మూ. ఉశీరకాలీయకరోధ్ర పద్మకమ్ ప్రియఙ్గుకా కట్ఫలశఙ్ఖగైరికాః
పృథక్పృథక్చన్దన తుల్యభాగికాః సశర్కరా స్తణ్డులధావనప్లుతాః
రక్తఞ్చపిత్తం తమకం పిపాసాం దాహఞ్చ పీతాశ్శమయన్తిసద్యః. ౫౩

---

[1] తృణామ్భసా ॥ పా॥

తా:—వట్టివేరు, హరిచందనము, లొద్దుగపట్ట, పద్మకాష్ఠము, పేరింకణము, కాయఫలము, శంఖభస్మము, కావిరాయి, వీనిలో దేనినేని చందనము, చక్కెర వీనితో సమముగ కలిపి తండులోదకానుపానముతో సేవించినయెడల రక్తపిత్తము, తమకశ్వాసము, దప్పి, తాపము, ఈవ్యాధులు శీఘ్రముగ నశించును.

మూ. పలాశకల్కః క్వాథోవా సుసీతశ్శర్కరాన్వితః
పిబేద్వా మధుసర్పిర్భ్యాం గవాశ్వశకృతోరసమ్. ౫౪

తా:—మోదుగపట్ట కల్కమునందు గాని కాచిచల్లార్చిన కషాయమునందు గాని, చక్కెరను కలిపిసేవించినను, ఆవుపేడ రసమునందు గాని, గుఱ్ఱపులద్ది రసమునందు గాని, నేతిని తేనెనుకలిపి సేవించినను రక్తపిత్తము నశించును.

రక్తపిత్తేరక్తపానమ్.

మూ. సక్షౌద్రం గ్రథితే రక్తే లిహ్యాత్పారావతంశకృత్
అతినిస్సృతరక్తోవా క్షౌద్రేణ రుధిరం పిబేత్. ౫౫

తా:—రక్తపిత్త వ్యాధియందు రక్తము గడ్డకట్టి బయలువెడలుచుండినయెడల పావురపు మలమునందు తేనెనుగలిపి యిప్పించవలయును. రక్తపిత్తరోగికి రక్తము అధికముగ వెడలినయెడల జాంగలజంతువులయొక్క రక్తమును పానము చేయించవలయును.

మూ. ఖదిరస్యప్రియఙ్గూణాం కోవిదారస్యశాల్మలేః
పుష్పచూర్ణాని మధునా లిహ్యాద్వా రక్తపిత్తనుత్. ౫౬

తా:—చండ్రు, పేరింకణము, దేవకాంచనము, బూరుగ వీనిలో దేనియొక్క పుష్పచూర్ణమైనను తేనెతోగలిపి సేవించినయెడల రక్తపిత్తము నశించును.

హృదయప్రవృత్తేరక్తే

మూ. అశ్వత్థపత్రాగ్రరసాత్ షడంశోబోలోఽథతస్మాద్ద్విగుణం మధుస్యాత్
రక్తప్రవాహం హృదయస్థితం సా వాతోయథాఽభ్రంహరతేతథైవ.

తా:—రావిఆకు కొనలనుదంచి పిండినరసము ఆరుభాగములు, బాలింతబోలుచూర్ణము ఒకభాగము, తేనెరెండుభాగములు, వీనిని ఒకటిగకలిపి త్రాగించినయెడల హృదయమునుండి వెడలు రక్తప్రవాహము వాయువుచే మేఘములు నశించునటులనశించును.

నాసికాప్రవృత్తేరుధిరేయోగాః

మూ. మూలాని పుష్పాణిచ మాతులుఙ్గ్యా స్సమంపిబేత్తణ్డులధావనేన
ఘ్రాణప్రవృత్తే జల మాశుదేయమ్ సశర్కరం నాసికయోః పయోవా
ద్రాక్షారసంక్షీరఘృతం పిబేద్వా సశర్కరం త్విక్షురసంహితంవా. ౫౮

తా:—మాజీఫలపుచెట్టువేళ్లు, పూలు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి తండులోదకానుపానముతో సేవించినయెడల రక్తపిత్తమువశించును. రక్తపిత్తవ్యాధియందు ముక్కులనుండి రక్తము వెడలుచుండినయెడల చక్కెరతో కలసిన నీటిని గాని, పాలను గాని, కేవలము నీటిని గాని నాసారంధ్రములయందు వైచినను, ద్రాక్షారసమును గాని, నేతిని పాలను కలిపి గాని, చెరకురసమునందు చక్కెరను కలిపి గాని త్రాగించినను నాసారక్తము నిలిచిపోవును.

మూ. ఉదుమ్బరాణి పక్వాని గుడేన మధునాఽపివా
ఉపయుక్తాని నిఘ్నన్తి నాసారక్తం నృణాంధ్రువమ్. ౫౯

తా:—పండిన అత్తిపండ్లచూర్ణమునందు తేనెను గాని బెల్లమును గాని కలిపిసేవించినయెడల నాసారక్తము నిలుచును.

మూ. నస్యం దాడిమపుష్పోత్థో రసో దూర్వాభవోఽథవా
ఆమ్రాస్థిజః పలాణ్డోర్వా నాసికాస్రుత రక్తజిత్. ౬౦

తా:—దానిమ్మపూలరసము, గరికవేళ్ళరసము, మామిడిజీడిగసము, ఎఱ్ఱగడ్డ (నీరుల్లి) రసము, వీనిలో దేనినైనను నాసారంధ్రములందు నస్యముగ నుపయోగించినయెడల నాసికారక్తము నిలుచును.

మూ. హరీతకీ దాడిమపుష్ప దూర్వా లాక్షారసో నస్య విధానయోగాత్
నివారయత్యేవ చిరప్రవృత్తమప్యాశునాసాన్తరశోణితౌఘమ్. ౬౧

తా:—కరక్కాయచూర్ణము; దానిమ్మపూలు, గరికవేళ్ళు వీని లాక్షారసముచే నూరి ఆ రసమును నాసారంధ్రములయందు పిండినయెడల ముక్కువెంట కారురక్తము నిలిచిపోవును.

మూ. నాసాప్రవృత్తరుధిరం ఘృతభృష్టం శ్లక్ష్ణపిష్ట మామలకమ్
సేతురివరుధిరవేగం రుణద్ధి మూర్ధ్ని ప్రలేపేన. ౬౨

తా:—ఉసిరికకాయలను నేతిలో వేయించి మెత్తగ నూరి తలపై లేపముచేసినయెడల ముక్కువెంటకారురక్తమును ఆనకట్ట జలవేగము నాపుచందమున ఆపివేయును.

సర్వశరీరప్రవృత్తేరుధిరేయోగమాహ

మూ. ప్రియఙ్గుర్మృత్తికాలోధ్రమఞ్జనంచేతిచూర్ణయేత్
తచ్చూర్ణం యోజయేత్తత్ర నస్యే క్షౌద్రసమన్వితమ్. ౬౩

నాసికా ముఖ పాయుభ్యో యోని మేఢ్రాచ్చ వేగితమ్
రక్తపిత్త స్రవం హన్తి సిద్ధ ఏషః ప్రయోగరాట్. ౬౪

యత్రశస్త్రక్షతేనైవ రక్తం తిష్ఠతి వేగితమ్
తదప్యనేన చూర్ణేన తిష్ఠత్యేవావచూర్ణితమ్
మేఢ్రతోఽతిప్రవృత్తేఽస్రే వస్తిరుత్తర ఇష్యతే. ౬౫

తా:—ప్రేంకణము, సౌరాష్ట్రమృత్తిక (పటికభేదము) లొద్దుగపట్ట అంజనము వీని చూర్ణించి తేనెతో కలిపి నస్యముచేయించిన యెడల, ముక్కు, నోరు, గుదము, యోని, మేఢ్రము వీని నుండి వెడలు రక్తస్రావము నిలిచిపోవును.

కత్తి మొదలగు వానివలన గలిగిన గాయములనుండి రక్తము నిలువక స్రవించుచుండిన యెడల పై చూర్ణమును గాయముపై చల్లినచో వెంటనే రక్తస్రావము నిలిచిపోవును. మేఢ్రమునుండి రక్తమధికముగ స్రవించుచుండినయెడల ఈచూర్ణమును క్వాథముచేసి వడియకట్టి ఉత్తరవస్తినిచేసినయెడల రక్తస్రావము నిలిచిపోవును.

దూర్వాద్యంఘృతమ్.

మూ. దూర్వా ముత్పలకిఞ్జల్కం మఞ్జిష్ఠాం సైలవాలుకామ్
శితాం లోధ్ర ముశీరఞ్చ ముస్తాం చన్దనపద్మకే. ౬౬

విపచేత్కార్షికైః కల్కై ర్ఘృతప్రస్థం సుఖాగ్నినా
తణ్ణులామ్బుహ్యజాక్షీరం దత్వా చైవ చతుర్గుణమ్. ౬౭

తత్పానాద్వమతోరక్తం నావనాన్నాసికాగతమ్
కర్ణాభ్యాంయస్యగచ్ఛేచ్చ తస్య కర్ణౌ ప్రపూరయేత్. ౬౮

చక్షుస్స్రావిణి రక్తేచ పూరయేత్తేనచక్షుషీ
మేఢ్రపాయుప్రవృత్తేషు వస్తికర్మప్రకారయేత్
రోమకూపప్రవృత్తేచ తదభ్యఙ్గేప్రయోజయేత్. ౬౯

తా:—గరికవేళ్లు, కలువపూలలోని కేసరములు, మంజిష్ఠ, నాగుదోస, కరకవలుపు, లొద్దుగపట్ట, వట్టివేరు, తుంగగడ్డలు, రక్తచందనము, పద్మకాష్ఠము, వీనిని ఒక్కొక్క కర్షమువంతున గ్రహించి, కల్కముచేసి ఒక ప్రస్థము గోఘృతము, నాలుగుప్రస్థములు తండులోదకము, నాలుగు ప్రస్థములు మేకపాలు, వీనినన్నిటి నొకటిగ కలిపి మందాగ్నిచే ఘృతపక్వముగ కాచవలయును. దీనిని పానముచేసినయెడల నోటినుండి వెడలు రక్తము, నస్యకర్మచేసినయెడల నాసికారక్తము, కర్ణపూరణముచేసినయెడల చెవినుండి కారు రక్తము, నేత్రములందు వైచినయెడల నేత్రములనుండి వెడలు రక్తము, వస్తికర్మలయందుపయోగించినయెడల అధోమార్గములనుండి వెడలు రక్తము, అభ్యంగమునందుపయోగించియెడల రోమకూపములనుండి వెడలు రక్తము నశించును.

వాసాదిఘృతమ్.

మూ. వాసాం సశాఖాం సదలాం సమూలాం కృత్వాకషాయంకుసుమానిచాస్యాః
ప్రదాయకల్కం విపచేద్ఘృతఞ్చసక్షౌద్రమాశ్వేవనిహన్తి రక్తమ్. ౭౦

తా:—అడ్డసరమును సమూలముగ కషాయముగాచి అడ్డసరపు పువ్వులను కల్కముగ గ్రహించి పరిభాషానుసారముగ ఘృతమును పక్వముచేసి తేనెతో కలిపి సేవించినయెడల రక్తపిత్తము అతిశీఘ్రముగ నశించును.

మూ. ఘ్రాణస్య కోవిదారస్య వృషస్య కకుభస్యచ
కల్కాధ్యత్వా త్పుష్పకల్కం ప్రస్థే పలచతుష్టయమ్. ౭౧

తా:—ఘ్రాణి (అడ్డసరము) దేవకాంచనము, అడ్డసరము, మద్ది వీనిపూలను ఒక్కొక్క పలమువంతున గ్రహించి కల్కముచేసి ఒక ప్రస్థము ఘృతమునందుకలిపి నాలుగింతల జలమును చేర్చి ఘృతపక్వముగ కాచి సేవించినయెడల రక్తపిత్తము నశించును. ఈ యోగమునందు అడ్డసరపు పూలను రెండుభాగములు చేర్చవలెను.

మూ. అసనస్య కోవిదారస్య వృషస్య [1] కకుభస్యచ
కల్కాధ్యత్వా త్రృశంసన్తి పుష్పకల్కం చతుష్పలమ్. ౭౨

తా:—వేగిస, దేవకాంచనము, అడ్డసరము, మద్ది వీనిపుష్పములను నాలుగు పలములు గ్రహించి కల్కముచేసి పైప్రకారమే ఘృతమును పక్వముచేసి సేవించినయెడల రక్తపిత్తము నశించును.

శతావరీఘృతమ్.

మూ. శతావరీదాడిమతిన్త్రిడీకం కాకోలికన్దం మధుకం విదారీ
పిష్ట్వాచ మూలం ఫలపూరకస్య పచేద్ఘృతం క్షీరచతుర్గుణంతత్
కాసజ్వరోన్మాదవిబన్ధశూలం తద్రక్తపిత్తం వివిధం నిహన్తి. ౭౩

---

[1] కుసుమస్యచ. ॥పా॥

తా:—పిల్లిగడ్డలు, దానిమ్మపూలు, చింతపువ్వు, కాకోలి లేక పెన్నేరుగడ్డ, అతిమధురము, నేలగుమ్మడుగడ్డ, మాజీఫలపుచెట్టువేరు, వీనిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఘృతము, ఘృతమునకు నాలుగింతలు ఆవుపాలును చేర్చి ఘృతపక్వముగ కాచి సేవించినయెడల కాస, జ్వరము, ఉన్మాదము, మలబంధము, శూల, రక్తపిత్తము, ఇవి నశించును.

చన్దనాదిచూర్ణం.

మూ. చన్దనం నలదం లోధ్రి ముశీరం పద్మకేసరమ్
నాగపుష్పఞ్చ బిల్వఞ్చ భద్రముస్తం సశర్కరమ్. ౨౪

హ్రీబేరఞ్చైవ పాఠాచ కుటజోత్పలమేవచ
శృఙ్గబేరం సాతివిషా ధాతకీ సరసాఞ్జనమ్. ౨౫

ఆమ్రాస్థి జమ్బుసారాస్థి తథా మోచరసోఽపిచ
నీలోత్పలం సమఙ్గాచ సూక్ష్మైలా దాడిమత్వచః. ౨౬

చతుర్వింశతి శేతాని సమభాగాని కారయేత్
తణ్డులోదకసంయుక్తం మధునాసహ యోజయేత్. ౨౭

యోగం లోహితపిత్తానా మర్శసాం గరిణాం తథా
మూర్ఛామదోపసృష్టానాం తృష్ణార్తానాం ప్రదాపయేత్. ౨౮

అతిసారం తథాఛర్దిం స్త్రీణాంచాపి రజోగ్రహే
ప్రచ్యుతానాంచగర్భాణాం స్థాపనం పరమిష్యతే
అశ్వినో స్సమ్మతోయోగో రక్తపిత్తనిబర్హణః. ౨౯

తా:—రక్తచందనము, జటామాంసి, లొద్దుగపట్ట, వట్టివేరు, పద్మకేసరములు, నాగకేసరములు మారేడుగుజ్జు, భద్రముస్తలు. చక్కెర, కురువేరు, విషబొద్ది, కొడిశపాలపట్ట, కలువపూలు, శుంఠి, అతివస, ధాతకీపుష్పము, రసాంజనము, మామిడిజీడి, నేరేడుగింజలపప్పు, బూరుగబంక, నల్లకలువపూలు మంజిష్ఠ, సన్నయేలకులు, దానిమ్మకాయబెరడు, ఈ ఇరువదినాలుగు వస్తువులను సమభాగములుగ గ్రహించి చూర్ణించి తేనెతోకలిపి తండులోదకానుపానముతో సేవించినయెడల రక్తపిత్తము, అర్శస్సు, పెట్టుమందువలన గలిగినవ్యాధులు, మూర్ఛ, మదము, దప్పి, అతిసారము, వాంతి, ఋతురక్తమధికముగ వెడలుట, అను నీరోగములు నశించును. మఱియు గర్భపాతమును కలుగకుండజేయును. ఈ యోగము అశ్వినీదేవతలచే అనుగ్రహింపబడినది.

ఏలాదిగుటికా

మూ. ఏలాపత్రత్వచోర్ధాక్షా పిప్పల్యర్ధపలం సితా
శివామధుకఖర్జూరమృద్వీకాశ్చ పలోన్మితాః. ౮౦

సఞ్చూర్ణ్య మధునాయుక్తాం గుటికాం సమ్ప్రకల్పయేత్
అక్షమాత్రాం తతశ్చైకాం భక్షయేత్తాం దినేదినే. ౮౧

కాసం శ్వాసం జ్వరం హిక్కాం ఛర్దిం మూర్ఛాం మదం భ్రమమ్
రక్తనిష్ఠీవనం తృష్ణాం పార్శ్వశూల మరోచకమ్. ౮౨

శోషం ప్లీహోర్ధ్వవాతఞ్చ స్వరభేదం క్షతం క్షయమ్
గుటికా తర్పణీ వృష్యా రక్తపిత్తం వినాశయేత్. ౮౩

తా:—ఏలకులు, ఆకుపత్రి, లవంగపట్ట, ఇవి ఒక్కొకటి అర్ధకర్షము; పిప్పళ్ళు అర్ధపలము, చక్కెర, కరకవలుపు. అతిమధురము, కర్జూరపు పండ్లు, పెద్దగాద్రిక్ష ఇవి ఒక్కొకపలము ఇటుల వీని నన్నిటిని చూర్ణించి తేనెతో మర్దించి కర్షప్రమాణము గుటికలుచేసి పూటకొక గుటికచొప్పున ప్రత్యహము సేవించవలయును. ఇయ్యది కాస, శ్వాస, జ్వరము, ఎక్కిళ్ళు, వాంతి, మూర్ఛ, మదము, భ్రమము, నోట నెత్తురుపడుట, దప్పి, పార్శ్వశూల, అరుచి, శోష, ప్లీహము, ఊర్ధ్వవాతము, స్వరభేదము, ఉరఃక్షతము, ధాతుక్షయము, రక్తపిత్తము వీనిని పోగొట్టి బలుపును వీర్యవృద్ధిని కలిగించును.

కూష్మాండావలేహః

మూ. కూష్మాణ్డకాత్పలశతం సుస్విన్నం నిష్కులీకృతమ్
పచేత్తప్తేఘృతప్రస్థే పాత్రే తామ్రమయే దృఢే. ౮౪

యదామధువిభఃపాక స్తదా ఖణ్ణశతం న్యసేత్
పిప్పలీశృఙ్గబేరఞ్చ ద్వేపలే జీరకస్యచ. ౮౫

త్వగేలాపత్రమరిచధాన్యకానాం పలార్ధకమ్
న్యసేచ్చూర్ణీకృతం తత్ర దర్వ్యా సఙ్ఘట్టయేత్తతః. ౮౬

లేహీంభూతే సుశీతేచ దద్యాత్క్షౌద్రం ఘృతార్ధకమ్
క్షౌద్రార్ధకాం సితాం కేచిద్ద్రాక్షాం కేచిత్సితార్ధకామ్. ౮౭

ద్రాక్షార్ధాని లవఙ్గాని కర్షం కర్పూరకం క్షిపేత్
తద్యథాగ్నిబలంఖాదే ద్రక్తపిత్తీ క్షతక్షయీ. ౮౮

కాసశ్వాసతమశ్ఛర్ది తృష్ణాజ్వరనిపీడితః
వృష్యం పునర్నవకరం బలవర్ణప్రసాదనమ్. ౮౯

ఉరస్సన్ధానకరణం బృంహణం స్వరబోధనమ్
అశ్విభ్యాంనిర్మితం శ్రేష్ఠం కూష్మాణ్డకరసాయనమ్. ౯౦

తా:—పైచెక్కలను లోపల గింజలు మొదలగువానిని తీసివైచిన బూడిదగుమ్మడి కాయముక్కలను తురిమి నీరును పిండి ఒకపాత్రమునందు భద్రపరచి ఉంచుకొనవలయును. ఈ తురిమిన ముద్దను నూరుపలములుగ్రహించి నీటిఆవిరిపై ఉడికించి పిండి పిమ్మట దానిని పదునారుపలముల నేతితో కళాయిపూసిన తామ్రపాత్రమునందు తేనెవర్ణముగ వచ్చువరకు వేయించి ఉంచుకొనవలయును. పిమ్మట నూరుపలముల కలకండను పూర్వము భద్రపరచి ఉంచిన గుమ్మడికాయ నీటియందువైచి పక్వముచేయుచు పాకమువచ్చుటకు ముందుగ వేయించి యుంచిన గుమ్మడికాయ తురుమును వైచి కొంతసేపు మృద్వగ్నిచే పక్వముచేయవలయును, పిదప పిప్పళ్ళు. శుంఠి, జిలకర, వీనిని రెండేసి పలములవంతునను లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి. మిరియాలు, ధనియాలు, ఇవి ఒక్కొకటి అర్ధపలము చొప్పునను గ్రహించి మృదుచూర్ణముచేసి పైపాకము నందువైచి గరిటెతో బాగుగ కలియబెట్టుచు లేహ్యపాకముగ వండి, చల్లారినపిమ్మట ఎనిమిదిపలముల తేనెను కలుపవలెను

కొందఱు వైద్యులు నాలుగు పలముల చక్కెర, రెండుపలముల ద్రాక్ష, ఒకపలము లవంగాలు, ఒకకర్షము పచ్చకర్పూరము, వీనినికూడ పైయౌషధమునందు కలుపుచున్నారు. ఈ లేహ్యమును అగ్నిబలానుసారముగ సేవించినయెడల రక్తపిత్తము, ఉరఃక్షతమువలన గలిగిన క్షయ, కాస, శ్వాస, చీకట్లుగ్రమ్మినట్లుండుట, వాంతి, దప్పి, జ్వరము ఇవి నశించును. మఱియు నియ్యది వీర్యవర్ధకముగను శరీరమునకు నూతనశక్తిని బలమును వర్ణమును కలిగించునదిగను ఊపిరితిత్తులు మొదలగువానియందు భగ్నమైన భాగములను అతుకుకొనునటుల చేయునదిగను, పుష్టికరముగను, కంఠమునకు సుస్వరమును కలిగించునదిగను ఉండును. ఇయ్యది అశ్వినీదేవతలచే నిర్మింపబడిన కూష్మాండ రసాయనము.

ఖణ్డకూష్మాణ్డకః.

మూ. ఖణ్డకామలకాద్గ్రాహ్యో రసః ప్రస్థద్వయాన్వితః
ఖణ్డకూష్మాణ్డకే కంసః, స్విన్నకూష్మాణ్డకద్రవాత్ ౯౧

అన్యత్ర ఖణ్డకూష్మాణ్డా త్సమ్మత స్సకలోరసః
పఞ్చాశచ్చ పలం స్విన్నకూష్మాణ్డా త్ప్రస్థ మాజ్యతః. ౯౨

పక్వం పలశతం ఖణ్డం వాసాక్వాథాఢకే పచేత్
శివా ధాత్రీ ఘనం భార్ఙ్గీ త్రిసుగన్ధైశ్చ కార్షికైః. ౯౩

తాలీసవిశ్వధాన్యాకమరీచైశ్చ పలాంశకైః
పిప్పలీకుడవశ్చైవ మధునా సహ దాపయేత్. ౯౪

కాసం శ్వాసం జ్వరం హిక్కాం రక్తపిత్తం హలీమకమ్
హృద్రోగ మమ్లపిత్తఞ్చ పీనసఞ్చ వ్యపోహతి. ౯౫

తా:—ఉశిరికపండ్ల రసము రెండుప్రస్థములు, గుమ్మడికాయ ముక్కలను ఆవిరిమీగ ఉడికించి పిండినరసము నాలుగు ప్రస్థములు, అడ్డసరపాకు కషాయము నాలుగు ప్రస్థములు వీని నన్నిటి నొకటిగ కలిపి అందు కలకండను నూరుపలములు వైచి కాచి ఉంచుకొనవలయును. పైపిండిన కూష్మాండ ఖండముల నేబదిపలములను పదునారు పలములఘృతమునందు వైచి తేనెవర్ణముగవేయించి కలకండ కలిపి ఉంచిన రసములపాకమందు వైచి పక్వముచేయుచు పాకసమయమున కరకవలుపు, ఉశిరిక వరుగు, తుంగగడ్డలు, భారంగి, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి వీనిని ఒక్కొకకర్షమువంతునను, తాళిసపత్రి, శుంఠి, ధనియాలు, మిరియాలు, వీనిని ఒక్కొకపలము వంతునను, పిప్పళ్ళు నాలుగుపలములును గ్రహించి మృదుచూర్ణముచేసి పైపాకమునందు కలిపి లేహ్యపాకముగ వండి చల్లారినపిమ్మట తగినంతతేనెను కలుపుకొనవలయును. ఈ యౌషధము కాస, శ్వాస, జ్వరము, ఎక్కిళ్ళు, రక్తపిత్తము, హలీమకము, హృద్రోగము, అమ్లపిత్తము, పీనస ఈ రోగములను పోగొట్టును.

వాసాఖణ్డః

మూ. తులామాదాయవాసాయాః పచే దష్టగుణే జలే
తేన పాదావశేషేణ పాచయే దాఢకంభిషక్. ౯౬

చూర్ణానామభయానాఞ్చ ఖణ్డం శతపలం తథా
వంశోద్భవాయా శ్చత్వారి పిప్పలీద్విపలంతథా
చాతుర్జాతపల స్త్వేకం చూర్ణితం తత్ర దాపయేత్. ౯౭

శీతీభూతే నిదధ్యాత్తు క్షౌద్రస్యాష్టౌపలాని తు
రక్తపిత్తం నిహన్త్యాశు కాసం శ్వాసం క్షయం తథా. ౯౮

విద్రధిం జఠరం గుల్మం తృష్ణాహృద్రోగ పీనసాన్
పలార్ధం భక్షణఞ్చాస్య యథేష్టం తత్రభోజనమ్. ౯౯

తా:—నూరుపలముల అడ్డసరమును సమూలముగ గ్రహించి యెనిమిదిసెరెట్ల నీళ్ళలో వైచి నాలవ భాగము మిగులునటుల కషాయముకాచి వడియకట్టి అందు కలకండ నూరుపలములు వైచి పక్వముచేయుచు కరక్కాయవలుపు అరువదినాలుగు పలములు, నెదురుప్పు నాలుగుపలములు, పిప్పళ్ళు రెండుపలములు, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి, నాగకేసరములు ఇవి ఒక్కొకటి కర్షపరిమాణము వంతునను గ్రహించి సూక్ష్మ,చూర్ణముచేసి పైపాకమునందు వైచి లేహ్యపాకముగ వండి చల్లారినపిమ్మట యెనిమిదిపలముల తేనెనుకలిపి ఈ యౌషధమును అర్ధపలమువంతున సేవించినయెడల రక్తపిత్తము, కాస, శ్వాస, క్షయ, విద్రధి, ఉదరము, గుల్మము, దప్పి, హృద్రోగము, పీనస, ఇవి నశించును. ఈ యౌషధమును పథ్యము లేకనే సేవించవచ్చును.

ఖణ్డకాద్యవలేహః

మూ. శతావరీ ముణ్డినికా బలామృతా ఫలత్వచః పుష్కరమూల భార్ఙ్గీ
వృషో బృహత్యౌ ఖదిరస్యమూలంపృథక్పృథక్పఞ్చపలాని చాత్ర. ౧౦౦

పక్వం జలద్రోణమితేఽష్టమాంశం యావద్భవే చ్ఛేషమథైవ పూతం
విమూర్ఛితస్యాపి నిధాయ ధీమాన్ పలానిచ ద్వాదశ మాక్షికస్య. ౧౦౧

పలం సువర్ణస్య చ లోహజస్య విద్యా ద్ధితం ఖణ్డఘృతఞ్చ తుల్యమ్
దేయం పలం షోడశకం విధిజ్ఞో విపాచయే ల్లోహమయే కటాహే. ౧౦౨

గుడేన తుల్యఞ్చ యదాభవేత్తదా తుగా విడఙ్గం మగధాచ శుణ్ఠీ
ద్వే జిరకే కర్కటకం ఫలత్రికం ధాన్యం మరీచం సకణా సకేసరమ్ ౧౦౩

పలప్రమాణం విదధీత తత్పృథక్సుఘట్టితం చూర్ణ మిదం ఘృతేన
స్నిగ్ధే కటాహే ప్రణిధాయ యుఞ్జ్యాత్కర్షప్రమాణాం విహితావలేహమ్.

ప్రభాతకాలే త్వనుదుగ్ధపానం గురూణిచాన్నాని చ భోజనాని
రక్తం సపిత్తం సహసా నిహన్తి రక్తప్రవాహాఞ్చ సరక్తశూలమ్. ౧౦౪

రక్తాతిసారం రుధిరప్రమేహమ్ తథైవ వస్తౌ విహితం నరాణామ్
భగన్దరార్శశ్శ్వయథుం నిహన్తి తథాఽమ్లపిత్తం కిల రాజరోగమ్
విశేషతః కుష్ఠరుజశ్చ గుల్మాన్ బలప్రదం వృష్యతమం ప్రదిష్టమ్ ౧౦౫

తా:—పిల్లిగడ్డలు, బోడతరము, బలామూలము, తిప్పతీగ, త్రిఫలములు, పుష్కరమూలము, భారంగి, అడ్డసగము, వాకుడు, మూలక, చండ్రవేరు వీనిని అయిదేసిపలములు గ్రహించి ఒక ద్రోణము

జలమునందువైచి అష్టావశేషముగ కషాయముకాచి వడియకట్టి శుద్ధమైన తేనె పండ్రెండు పలములు, స్వర్ణభస్మము ఒక పలము, లోహభస్మము ఒకపలము, కలకండ పదునారుపలములు, నేయి పదునారు పలములు గ్రహించి అన్నిటిని లోహపాత్రమునందు చేర్చి బెల్లపు పాకువలె పక్వముచేసి అందు వెదురుప్పు, వాయువిడంగములు, పిప్పళ్ళు, శుంఠి, జిలకర, నల్లజిలకర, కర్కాటకశృంగి, త్రిఫలములు, ధనియాలు, మిరియాలు, పిప్పళ్ళు, నాగకేసరాలు వీని ఒక్కొకటి పలపరిమాణము గ్రహించి మృదుచూర్ణముచేసివైచి అవలేహముగ వండి నేతితో నూగినకుండయందుంచి ప్రతిదినమునను ప్రాతఃకాలమున కర్షపరిమాణము ఔషధమును క్షీరానుపానముతో సేవించి బలకరములైన ఆహారములను భుజించుచుండినయెడల రక్తపిత్తము. సర్వవిధములైన రక్తస్రావములు, రక్తస్రావముచే కలుగుశూల, రక్తాతీసారము రక్తమేహము, వస్తినుండి వెడలురక్తము, భగందరము, అర్శస్సు, వాపు, అమ్లపిత్తము, రాజయక్ష్మ, కుష్ఠము, గుల్మము, ఈ వ్యాధులు నశించును. బలము, వీర్యవృద్ధి ఇవి కలుగును. ఈ యోగమునందు భావప్రకాశాది గ్రంథములలో లోహభస్మము మాత్రమే చెప్పబడియున్నది. కాబట్టి "సువర్ణస్యచ లోహజస్య," అనుచోట బాగుగమృతమై మంచి వర్ణముగల లోహభస్మమని కొందరు చెప్పుచు లోహభస్మమును మాత్రమే ఉపయోగించుచున్నారు.

రక్తపిత్తకుల (కండనరసః) కుఠారః

మూ. శుద్ధపారద బలిప్రవాలకం హేమమాక్షిక భుజఙ్గరఙ్గకమ్
మారితం సకల మేత దుత్తమం భావయే దథ పృథక్పృథగ్ద్రవైస్త్రిశః

చన్దనస్య కమలస్య మాలతీ కోరకస్య వృషపల్లవస్యచ
ధాన్య వారణకణా శతావరీ శాల్మలీ వటజటామృతస్యచ. ౧౦౮

రక్తపిత్తకులకణ్డనాభిధో జాయతే రసవరోఽస్రపిత్తినామ్
ప్రాణదో మధువృషద్రవై రయం సేవితస్తు వసుకృష్ణకామితః
నాస్త్యనేన సమమత్రభూతలే భేషజం కిమపి రక్తపిత్తినామ్. ౧౦౯

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, ప్రవాళభస్మము, స్వర్ణమాక్షికభస్మము, నాగభస్మము, వంగభస్మము, వీనిని సమభాగములుగ గ్రహించి చందనము, తామరపూలు, మాలతీమొగ్గలు, అడ్డసరపు ఇగుళ్ళు. ధనియాలు, గజపిప్పళ్ళు, శతావరి, బూరుగపూలు, మర్రిఊడలు వీనిలో కషాయము పెట్టతగిన వానినుండి కషాయములను, రసములు గ్రహించదగిన వానినుండి రసములను గ్రహించి ఒక్కొకదానిచే మూడేసి భావనలుచేసి పిమ్మట పాలచేగాని తిప్పతీగ స్వరసముచేగాని మూడుభావనలుచేసి యెనిమిది రక్తసర్షపముల ప్రమాణము మాత్రలుచేసి అడ్డసరపాకురసము తేనె వీని యనుపానముతో సేవించినయెడల రక్తపిత్తరోగులకు ప్రాణదానము నొసంగును. రక్తపిత్తమును హరించుటలో దీనితో సమానమైన ఔషధము వేరొండు లేదు.

వాసాసూతః

మూ. ఆటరూషనవపల్లవద్రవేపాలికే సరసభస్మవల్లకమ్
కర్షసమ్మితమధుప్రయోజితం ప్రాశ్య నాశయతి రక్తపిత్తకమ్. ౧౧౦.

తా:—ఒకపలము అడ్డసరపు ఇగుళ్ళరసమునందు వల్లప్రమాణము గసభస్మమును లేక రససిందూరమును కర్షమెత్తు తేనెనుకలిపి సేవించినయెడల రక్తపిత్తము నశించును.

బోలపర్పటీరసః

మూ. సూత గన్ధక సుకజ్జలికాయాః పర్పటీ సమయుతా సమభాగమ్
బోలచూర్ణవిహితం ప్రతివాప్యం స్యాద్రసోఽయ మసృగామయహారీ.

వల్లయుగ్మయుగలం ప్రతిదేయం శర్కరామధుయుతః కిలదత్తః
రక్తపిత్తగుదజస్రుతియోనిస్రావ మాశు వినివారయతీశః. ౧౧౨.

తా:—శుద్ధరసము ఒకభాగము, శుద్ధగంధకము ఒకభాగము గ్రహించి కజ్జలిచేసి సంప్రదాయానుసారముగ పర్పటిని సిద్ధముచేసి పర్పటికి సమముగ బాలింతబోలు చూర్ణమునుకలిపి మరల చూర్ణించి రెండు వల్లములయెత్తు ఔషధమును చక్కెరతేనె వీని యనుపానముతో నొసంగినయెడల రక్తపిత్తము అర్శస్సు, యోని స్రావములు ఇవి నశించును.

సుధానిధిరసః

మూ. గన్ధం సూతం మాక్షికం లోహచూర్ణం సర్వం ఘృష్టం త్రైఫలేనోదకేన
లోహేపాత్రే గోపయస్థశ్చ కృత్వా రాత్రౌదద్యాద్రక్తపిత్తప్రశాన్త్యై

తా:—శుద్ధగంధకము, శుద్ధరసము, మాక్షికభస్మము, లోహభస్మము వీనిని సమభాగములుగ గ్రహించి లోహఖల్వమునందువైచి త్రిఫలా కషాయముతో మర్దించి గుటికలుచేసి గోక్షీరానుపానముతో రాత్రులయందొసంగినయెడల రక్తపిత్తము నశించును.

మూ. యచ్చ పిత్తజ్వరే ప్రోక్తం బహిరన్తశ్చ భేషజమ్
రక్తపిత్తేహితం తచ్చ క్షతక్షీణే హితంచయత్. ౧౧౪

తా:—పిత్తజ్వరమునందును, క్షతక్షయమునందును చెప్పబడిన బాహ్యాభ్యంతరోపచారములన్నియు రక్తపిత్తమునందు హితకరములుగనుండును.

రక్తపిత్తేపథ్యాని

మూ. పయాంసిశీతాని రసాశ్చజాఙ్గలా సతీనయూషాశ్చ సశాలిషష్టికాః
హితాని చైతానిచ రక్తపిత్తే చాన్యాన్యపి స్యుః కిలపిత్తహాని. ౧౧౫

తా:—కాచిచల్లార్చినపాలు, జాంగలమాంసరసము, బటాణాగింజలకట్టు, శాలిధాన్యము, షష్టికధాన్యము, పిత్తహరద్రవ్యములన్నియును రక్తపిత్తమునందు హితకరములుగనుండును.

మూ. శాలిషష్టికనీవార కోరదూషప్రసాధికాః
శ్యామాకాశ్చ ప్రియఙ్గుశ్చ భోజనం రక్తపిత్తినామ్. ౧౧౬

మసూరముద్గచణకాః సమకుష్ఠాఢకీఫలాః
ప్రశస్తా సూప్యయూషార్థే కల్పితా రక్తపిత్తినామ్. ౧౧౭

తా:—శాలిధాన్యము, షష్టికధాన్యము, తృణధాన్యము, ఆరికలు, ప్రసాధికములనుధాన్యము, చామలు కొఱ్ఱలు వీని యన్నములును, చిరుశనగలు, పెసలు, శనగలు, అడవిపెసలు, కందులు, అను వీని సూపములును, యూషములును రక్తపిత్తరోగులకు హితకరములుగనుండును.

మూ. దాడిమా ఽమలకం బిల్వా నమ్లార్థంచాపి దాపయేత్
పటోల నిమ్బ వేత్రాగ్ర ప్లక్ష వేతస పల్లవాః
శాకార్థం శాకసాత్మ్యానాం తణ్డులీయాదయో హితాః. ౧౧౮

తా:—రోగి అమ్లార్థియైనచో దానిమ్మ, ఉసిరిక, మారేడు, వీని పులుసులను పై యూషాదులయందుచేర్చి యిప్పించవలయును. శాకాహారులకు రక్తపిత్తరోగులకు పొట్లకాయ, వేపపూత, వేప ఇగుళ్ళు, వెదురుమొవ్వులు, జువ్వి ప్రబ్బలి వీని ఇగుళ్ళు, చిర్రికూర, చక్రవర్తికూర మొదలగు ఆకుకూరలు హితకరములుగ నుండును.

మూ. పారావతకపోతాంశ్చ లావాన్రక్తాక్ష వర్తకాన్
శశా న్కపిఞ్జలా నేణా న్హరిణా న్కాలపుచ్ఛకాన్. ౧౧౯

రక్తపిత్తహరాన్విద్యా ద్రసం తేషాం ప్రయోజయేత్
ఈషదమ్లానమ్లాంశ్చ ఘృతభృష్టా న్ససైన్ధవాన్
కఫానుగే యూషశాకం దద్యా ద్వాతానుగే రసమ్. ౧౨౦

1, శాలిపర్ణ్యాదిగణమనగా—లఘుపంచమూలములు, అని “బృ”

తా:—పావురాళ్ళు, ఆడవిపావురాళ్ళు, లావుకపిట్ట, చకోరములు, తీతువుపిట్ట, కుందేలు, కౌజు, లేళ్ళు. జింకలు, కాలపుచ్ఛమను జింకలు వీని మాంసరసములు రక్తపిత్తహరములు, కాబట్టి మాంసాహారులగు రక్తపిత్తరోగులకు యిప్పించవలయును. పై జంతువుల మాంసములను నేతితో వేయించి సైంధవలవణమును చేర్చి యిప్పించవలయును.

రోగి అమ్లార్థియైనచో పై మాంసములందుగాని మాంసరసములందుగాని దానిమ్మ పులుసునును లేక ఉసిరిక పులుసునైనను మితముగ చేర్చి యిప్పించవలయును.

కఫముతో కూడిన రక్తపిత్తమునందు పై చెప్పిన శాకములను, యూషములను, వాతముతో కూడిన రక్తపిత్తమునందు పూర్వోక్త జంతువుల మాంసరసములను ఇవ్వవలయును.

రక్తపిత్తే అపథ్యాని

మూ. వ్యాయామాధ్వనిషేవణం రవికరా స్తీక్ష్ణాని కర్మాణిచ
క్షోభో వేగవిధారణం చపలతా హస్త్యశ్వయానానిచ
స్వేదాస్రస్రుతిధూమపానసురతక్రోధాః కులుత్థో గుడో
వార్తాకీ తిలమాషసర్షప దధి క్షారాణి కౌపంపయః. ౧౨౧

తామ్బూలం నలదఞ్చ మద్య లశునం బిమ్బ్బా విరుద్ధాశనం
కట్వమ్లం లవణం విదాహిచ గణ స్త్యాజ్యోఽస్రపిత్తే నృణామ్. ౧౨౨

తా:—శరీరపరిశ్రమ, దాగినడచుట, ఎండ, తీక్ష్ణగుణముగల పదార్థములు, తీక్ష్ణమైనపనులు, మనస్సంక్షోభము, మలమూత్రాది వేగధారణము, చాపల్యము, ఏనుగులు గుఱ్ఱములు మొదలగువానిపై స్వారిచేయుట, స్వేదకర్మ, రక్తమోక్షణము, ధూమపానము, సురతము, క్రోధము, ఉలువలు, బెల్లము. వంకాయలు, నువ్వులు, మినుములు, ఆవాలు, పెరుగు, క్షారపదార్థము, బావినీరు, తాంబూలము, వెల్లుల్లి, దొండపండు, దుమ్ముగలచోట వసించుట, మద్యము. వెల్లుల్లి, విరుద్ధాహారములు, కారము, పులుసు, ఉప్పు,విదాహిపదార్థములు ఇవి రక్తపిత్తరోగులకు అపథ్యములు.

రాజయక్ష్మనిదానమ్

మూ. అనేకరోగానుగతో బహురోగపురోగమః
రాజయక్ష్మాక్షయ శ్శోషో రోగరాడితిచ స్మృతః. ౧

తా:—అనేకవ్యాధులవలన జనించునదియు, అనేక వ్యాధులను కలిగించునదియునగు రాజయక్ష్మ అనురోగము క్షయ, శోష, రోగరాజము అను పేరులచే వ్యవహరింపబడుచున్నది. ప్రభువు

వచ్చునపుడు ముందుకొందరును, వెనుక కొందరును అనుసరించి వచ్చునటుల ముందుకొన్ని వ్యాధులు కలిగి యక్ష్మప్రవేశించిన పిమ్మట మఱికొన్ని రోగములు కలుగును కనుక నేరాజయక్ష్మ అనుచున్నారు.

మూ. నక్షత్రాణాం ద్విజానాఞ్చ రాజ్ఞో ఽభూద్య దయం పురా
యచ్చరాజాచ యక్ష్మాచ రాజయక్ష్మా తతో మతః, ౨

రాజ్ఞ శ్చన్ద్రమసో యస్మాదభూదేషకిలాఽమయః
తస్మా త్తం రాజయక్ష్మేతి ప్రవదన్తి మనీషిణః. ౩

దేహౌషధక్షయకృతేః క్షయస్తత్సమ్భవాచ్చసః
రసాదిశోషణాచ్ఛోషో రోగరా ట్తేషు రాజనాత్. ౪

తా:—నక్షత్రములకును బ్రాహ్మణులకును రాజైన చంద్రునికి మొదట నీవ్యాధి జనించినందున రాజయక్ష్మయనియు, దేహధాతువులను ఔషధ వీర్యమును క్షీణింపజేయునదిగావున క్షయ అనియు, రసాది ధాతువులను శోషింపజేయుటవలన శోష అనియు, రోగములలో రాజైనందున రోగరాజమనియు వ్యవహరింపబడుచున్నది.

తత్రతకారణ చతుష్టయమాహ.

మూ, వేగరోధా త్క్షయాచ్చైవ సాహసా ద్విషమాశనాత్
త్రిదోషో జాయతే యక్ష్మాగదో హేతుచతుష్టయాత్. ౫

తా:—వాత మూత్ర పురీష వేగములను నిరోధించుట, ధాతువులు క్షీణించుట, సాహసము (తన శక్తికి మించిన పనులను చేయుట), విషమాశనము, అను నీనాలుగు కారణములవలన త్రిదోషాత్మకమైన రాజయక్ష్మ జనించుచున్నది.

మూ. యావ ద్దోషా రసస్థానం నాఽఽప్నువన్తి విశేషతః
నభజేచ్చ జ్వరస్తావ ద్దోషే ప్రాప్తే ప్రవర్తతే. ౬

కఫప్రధానై ర్దోషైస్తు రుద్ధేషు రసవర్త్మసు
అతివ్యవాయినోవాఽపి క్షీణే రేత స్యనన్తరాః
క్షీయన్తే ధాతవస్సర్వే తత శ్శుష్యతి మానవః. ౭

తా:—ఈవ్యాధియందు వాతాది దోషములు రసధాతువు నాశ్రయించినపుడు జ్వరము కలుగుచున్నది. కఫము ప్రధానముగాగల వాతపిత్తములు ప్రకోపించి రసవహస్రోతస్సుల నడ్డగించుటచేత రసాది ధాతువులు అనులోమముగ క్షీణించుచున్నవి. అతి సంభోగమువలన శుక్రధాతువు క్షీణించుటచేత

మజ్జాది ధాతువులు విలోమముగ క్షీణించుచున్నవి. ఈరెండువిధములగు ధాతుక్షయములవలన మనుష్యుడు కృశత్వమునొందును.

పూర్వరూపమాహ.

మూ. శ్వాసాఙ్గసాద కఫసంస్రవ తాలుశోష
వమ్యగ్నిసాద మద పీనస కాస నిద్రాః
శోషే భవిష్యతి భవన్తి సచాపి జన్తుః
శుక్లేక్షణో భవతి మాంసపరో రిరంసుః ౮

స్వప్నేషు కాక శుక శల్లకి నీలకణ్ఠ
గృధ్రా స్తథైవ కపయః కృకలాసకాశ్చ
తం వాహయన్తి స నదీ ర్విజలాశ్చ పశ్యే
చ్ఛుష్కాంస్తరూన్పవనధూమదవార్దితాంశ్చ. ౯

తా:—శ్వాసము, అవయవశైథిల్యము, నోటకఫము వెడలుట, దౌడలు కృశించుట, వాంతి, అగ్నిమాంద్యము, మదము, పీనస. కాస, అతినిద్ర, నేత్రములు తెల్లనగుట, మాంసభక్షణము నందును, సంభోగమునందును ఆసక్తికలుగుట, స్వప్నమునందు కాకి. చిలుక, ఏదుపంది, నెమలి, గద్ద, కోతి, తొండ ఈజంతువులపై తానెక్కినటుల గాంచుట, నిర్జలములైన నదులను, ఎండినవిటపము, గాలి, పొగ, కార్చిచ్చు వీనిచే వ్యాప్తములైనవియునగు వృక్షములను చూచుట అను నీ లక్షణములన్నియు క్షయరోగమునకు పూర్వరూపములని యెరుంగవలయును.

రాజయక్ష్మ సామాన్య లక్షణమాహ.

మూ. అంసపార్శ్వాభితాపశ్చ సన్తాపః కరపాదయోః
జ్వర స్సర్వాఙ్గగశ్చేతి లక్షణం రాజయక్ష్మణః. ౧౦

తా:—భుజశిరస్సులయందును ప్రక్కలయందును మిక్కిలి తాపముగలుగుట, కరపాదములయందు మంటగలుగుట, శరీరమునందంతటను జ్వరమువ్యాపించుట, అను నీ మూడులక్షణములు గలది రాజయక్ష్మ యనబడును. దీనినే త్రిరూపయక్ష్మ అనియెదరు.

మూ. అగ్నిమాన్ద్యం జ్వర శ్శైత్యం వాన్తి శ్శోణితపూయయోః
సత్త్వహానిశ్చ దౌర్బల్యం రోగరాజస్య లక్షణమ్. ౧౧

తా:—అగ్నిమాంద్యము, జ్వరము, చలిగలుగుట, వమనమునందు చీము నెత్తురు కలిసి పడుట, సత్వము క్షీణించుట, దౌర్బల్యము. అను నీ లక్షణములు గలది యక్ష్మయని ఎఱుంగవలయును.

యక్ష్మషడ్రూపాణ్యాహ. (సుశ్రుతాత్)

మూ. భక్తద్వేషో జ్వరః కాస శ్శ్వాస శ్శోణితదర్శనమ్
స్వరభేదశ్చ జాయన్తే షడ్రూపే రాజయక్ష్మణి. ౧౨

తా:—అన్నద్వేషము, జ్వరము, కాస, శ్వాస, నోటినుండి రక్తము వెడలుట, స్వరభేదము అను నీయారులక్షణములుకలది షడ్రూప క్షయయని యెరుంగవలయును.

ఏకాదశరూపాణ్యాహ.

మూ. స్వరభేదోఽనిలా చ్ఛూలం సఙ్కోచ శ్చాంసపార్శ్వయోః
జ్వరో దాహోఽతిసారశ్చ పిత్తా ద్రక్తస్యచాఽగమః. ౧౩

శిరసఃపరిపూర్ణత్వ మభక్తచ్ఛన్ద ఏవచ
కాసః కణ్ఠస్యచోధ్వంసో విజ్ఞేయః కఫకోపతః. ౧౪

తా:—క్షయరోగము త్రిదోషాత్మకమైనందున దీనియందు వాతప్రకోపముచే గొంతురాపు, శూల, భుజ శిరస్సులు ప్రక్కలు ఇవి సంకోచము నొందుటయును, పిత్తప్రకోపముచే జ్వరము, తాపము, అతిసారము, నోట రక్తము వెడలుటయును, కఫప్రకోపముచే తలబరువు, ఆహారమునందిచ్ఛలేకుండుట, దగ్గు, కంఠనాళము శిథిలమగుటయును అను నీ పదునొకండు లక్షణములు కలుగును.

సాధ్యాసాధ్యత్వమాహ.

మూ. ఏకాదశభి రేతైర్వా షడ్భిర్వాఽపి సమన్వితమ్
కాసాతిసారపా ర్శ్వార్తి స్వరభేదారుచి జ్వరైః. ౧౫

త్రిభిర్వా పీడితం లిఙ్గై[1] ర్జ్వరకాసాసృగామయైః
జహ్యా చ్ఛోషార్దితం జన్తు మిచ్ఛ న్సువిపులం యశః. ౧౬

తా:—క్షయరోగమునందు పైజెప్పిన పదునొకండు లక్షణములుగాని, కాస, అతిసారము, పార్శ్వశూల, స్వరభేదము, అరుచి, జ్వరము అను నీయారులక్షణములుగాని, జ్వరము, దగ్గు, నోటనెత్తురు వెడలుట అను నీమూడులక్షణములుగాని కలిగియుండెనేని యశఃకాముడగు వైద్యుడు అట్టి రోగిని చికిత్సించక విడువవలయును.

---

[1] "శ్వాసకాసాసృగామయైః" పా.

మూ. సర్వైరర్ధై స్త్రిభిర్వాఽపి లిఙ్గై ర్మాంసబలక్షయే
యుక్తో వర్జ్య శ్చికిత్స్య స్తు సర్వరూపోఽప్యతోఽన్యథా. ౧౭

తా:—క్షయరోగమునందు జెప్పబడిన పదకొండు లక్షణములుగాని, ఆరులక్షణములుగాని, మూడు లక్షణములుగాని కలిగియుండి బలమాంసములు క్షీణించెనేని అట్టి రోగికి చికిత్స చేయంజనదు. పైలక్షణములన్నియు కలిగియుండినను బలమాంసములు క్షీణించకుండెనేని చికిత్సజేయదగును.

మూ. మహాశనం క్షీయమాణ మతీసారనిపీడితమ్
శూనముష్కోదరఞ్చైవ యక్ష్మిణం పరివర్జయేత్. ౧౮

శుక్లాక్ష మన్నద్వేష్టార మూర్ధ్వశ్వాసనిపీడితమ్
కృచ్ఛ్రేణ బహుమేహన్తం యక్ష్మా హన్తీహ మానవమ్. ౧౯

తా:—అధికముగా భుజించుచుండినను శరీరము కృశించుట, అతిసారము, వృషణములు ఉదరము వీనియందు వాపు కలిగియుండుట, కన్నులు తెల్లగనుండుట, ఆహారమునందు ద్వేషముకలుగుట, ఊర్ధ్వశ్వాసము కలిగియుండుట, అతికష్టముచే మూత్రము అనేక సారులు వెడలుచుండుట అను నీలక్షణములుగల క్షయరోగము మనుజుని చంపును.

మూ. జ్వరానుబన్ధరహితం బలవన్తం క్రియాసహమ్
ఉపక్రమే దాత్మవన్తం దీప్తాగ్ని మకృశం నరమ్. ౨౦

తా:—జ్వరములేనివాడును, బలముగలవాడును, చికిత్సాక్రమములను ఓర్చుకొనువాడును జితేంద్రియుడును అగ్నిదీప్తికలవాడునునగు క్షయరోగికి చికిత్స చేయవలయును.

అన్యక్షయానాహ

మూ. వ్యవాయశోక వార్ధక్యవ్యాయామాధ్వప్రశోషితాన్
వ్రణోరఃక్షతసంజ్ఞాంశ్చ శోషిణో లక్షణై శ్శృణు. ౨౧

తా:—అతిసంభోగము, శోకము, ముసలితనము, శరీరపరిశ్రమము, మార్గాయాసము, వ్రణము, ఉరక్షతము అను నీకారణములవలనకలిగిన క్షయరోగముల లక్షణములను వేర్వేరుగ వివరించెదను.

వ్యవాయశోషిలక్షణమ్

మూ. వ్యవాయశోషీ శుక్రస్యక్షయ లిఙ్గైరుపద్రుతః
పాణ్డుదేహోయథాపూర్వం క్షీయన్తేచాస్యధాతవః. ౨౨

తా:—అతిసంభోగమువలన జనించిన క్షయరోగముగలవాడు శుక్రక్షయమునందుకలుగు ఉపద్రవములుగలవాడుగను తెల్లబారిన శరీరముగలవాడుగను ఉండును. మఱియు నీ రోగమునందు మొదట శుక్రము క్షీణించి దానివెనుక మజ్జ మొదలగు ధాతువులన్నియు విలోమముగ క్షీణించును.

శోకశోషిలక్షణమ్

మూ. ప్రధ్యానశీల స్స్రస్తాఙ్గ శ్శోకశోష్యపి తాదృశః. ౧౩

తా:—శోకముచేజనించిన క్షయరోగముగల మనుజుడు ఎల్లప్పుడును ఏదియోధ్యానించుచుండువాడుగను, సడలిన అవయవములుగలవాడుగను, శుక్రక్షయముతప్ప తక్కిన వ్యవాయ శోషమునందు చెప్పబడిన పాండుత్వాది లక్షణములు గలవాడుగను ఉండును.

జరాశోషిలక్షణమ్

మూ. జరాశోషీ కృశో మన్దవీర్యబుద్ధిబలేన్ద్రియః
కమ్పనోఽరుచిమా న్భిన్నకాంస్యపాత్రహతస్వనః. ౧౪
ష్ఠీవతి శ్లేష్మణాహీనం గౌరవారతిపీడితః
సమ్ప్రస్రుతాక్షినాసాస్య శ్శుష్కరూక్షమలచ్ఛవిః. ౧౫

తా:—ముసలితనముచేజనించిన క్షయరోగముగల మనుజుడు కృశుడుగను, హీనములైన వీర్యము, బుద్ధి, బలము, ఇంద్రియములుగలవాడుగను, వణకు, అరుచి, పగిలిన కంచుమ్రోతవంటి కంఠధ్వని గలవాడుగను, కఫములేకనే ఉమియువాడుగను, శరీరము బరువుగ నుండుట, అరతి, కండ్లనుండియు, ముక్కునుండియు నీరువెడలుట, గట్టిగను రూక్షముగను ఉండు మలము వెడలుట అను నీలక్షణములు గలవాడునునై ఉండును.

అధ్వశోషిణమాహ.

మూ. అధ్వప్రశోషీ స్రస్తాఙ్గ స్సంభృష్టపరుషచ్ఛవిః
ప్రసుప్తగాత్రావయవ శ్శుష్కక్లోమగలాననః. ౧౬

తా:—మార్గాయాసముచే జనించిన క్షయరోగముగల మనుజుడు శిథిలములైన అవయవములు గలవాడును, వేపుడుగింజవంటి కర్కశమైన శరీరవర్ణముగలవాడును, స్పర్శజ్ఞానములేని శరీరావయవములు గలవాడును. శుష్కించిన క్లోమము, గొంతు, ముఖము కలవాడునునై యుండును.

వ్యాయామశోషిలక్షణమాహ.

మూ. వ్యాయామశోషీ భూయిష్ఠ మేభిరేవ సమన్వితః
లిఙ్గై రురక్షతకృతై స్సంయుక్తశ్చ క్షతాద్వినా. ౧౭

తా:—అధిక వ్యాయామముచే జనించిన క్షయరోగముగల మనుజుడు అధ్వశోషమునందు చెప్పబడిన లక్షణములధికముగ గలవాడును, ఉరక్షతము లేకనే ఉరక్షతమునందు జెప్పబడిన లక్షణములు గలవాడును నై యుండును.

వ్రణశోషిణమాహ.

మూ. రక్తక్షయా ద్వేదనాభి స్తథై వాఽఽహారయన్త్రణాత్
వ్రణినశ్చ భవే చ్ఛోష స్సచాసాధ్యతమో మతః. ౨౮

తా:—వ్రణితునకు రక్తక్షయము, వ్రణబాధలు, ఆహారము లేకుండుట, అను నీకారణముల వలన క్షయరోగము జనించును. ఇయ్యది అసాధ్యము.

మూ. పరం దినసహస్రన్తు యదిజీవతి మానవః
సుభిషగ్భి రుపక్రాన్త స్తరుణ శ్శోషపీడితః. ౨౯

తా:—ఈ క్షయవ్యాధి దృఢగాత్రునికి తరుణవయస్కునికి జనించి ఉత్తమ వైద్యులచే చికిత్స చేయబడుచుండినయెడల వేయిదినములుమాత్రము జీవించును. మఱియు ఉత్తమ వైద్యులచే చికిత్స చేయబడుచు వేయిదినములు గడచిన యెడల మరణము నొందడని కొందరనియెదరు.

మూ. మలాయత్తం బలం పుంసాం శుక్రాయత్తన్తు జీవితమ్
తస్మాద్యత్నేన సంరక్షే ద్యక్ష్మిణో మలరేతసీ. ౩౦

తా:—పురుషులకు బలము మలాధీనమైయున్నది. జీవితము శుక్రాధీనమైయున్నది. అనగా మలము క్షీణించెనేని బలము క్షీణించుననియు శుక్రము క్షీణించెనేని ఆయువు క్షీణించుననియు అర్థము. కాబట్టి క్షయరోగియొక్క మలమును రేతస్సును ప్రయత్నపూర్వకముగ కాపాడవలయును.

రాజయక్ష్మచికిత్సాంవ్యాఖ్యాస్యామః

మూ. కిఞ్చిల్లిఙ్గయుతం దీప్తపావకం త్వకృశం నరమ్
ఉపాచరే దాత్మవన్తం యక్ష్మిణం సాధ్యలక్షణమ్
అర్థలిఙ్గైః కృచ్ఛ్రసాధ్యం సర్వలిఙ్గైః పరిత్యజేత్. ౩౧

తా:—స్వల్పలక్షణములుగలవాడును, అగ్నిదీప్తిగలవాడును, కృశించనివాడును, జితేంద్రియుడును, సాధ్యలక్షణములు గలవాడునగు క్షయరోగికి చికిత్సచేయవలయును. మఱియు క్షయరోగ లక్షణములలో అర్థలక్షణములుండెనేని కృచ్ఛ్రసాధ్యమని యెఱుంగవలయును. సమస్తలక్షణములుండెనేని అసాధ్యమని ఎరింగి చికిత్సచేయక విడువవలయును.

మూ. వ్యవాయ శోషిణాం క్షీరరసమాంసాజ్యభోజనైః
ముకులై ర్మధురై ర్గన్ధై ర్జీవనీయై రుపాచరేత్. ౩౨

తా:—వ్యవాయశోషరోగిని పాలు, మాంసరసము, మాంసము, నెయ్యి, మొదలగు నాహార పదార్థముల నొసంగుట, మనోహరమైన సుగంధ ద్రవ్యములను సువాసనగల పుష్పములను నాఘ్రాణింపజేయుట, జీవనీయగణ ద్రవ్యయుక్తములగు ఔషధాదుల నొసంగుట అను నీయుపాయములచే నుపచరించవలయును.

మూ. వ్రణశోషం జయే త్స్నిగ్ధై ర్దీపనై స్స్వాదుశీతలైః
దీపనై ర్లఘుభిశ్చాన్నై శ్శోకశోష ముపాచరేత్
హర్షణాశ్వాసనైః క్షీరై స్స్నిగ్ధై ర్మధురశీతలైః ౩౩

ఆస్యాసుఖై ర్దివాస్వప్నశీతై ర్మధురబృంహణైః
తత్ర మాంసరసాహారై రధ్వశోషిణ ముపాచరేత్
ఈషదమ్లై రనమ్లైర్వా యూషమాంసరసాదిభిః. ౩౪

వ్యాయామశోషిణాం స్నిగ్ధైః క్షతక్షయహితై ర్హిమైః
ఉపచారై ర్జీవనీయై ర్విధినా శ్లైష్మికేణ తు. ౩౫

తా:—వ్రణశోషిని స్నిగ్ధములును, అగ్నిదీప్తికరములును మధురములును, శీతలములునగు పదార్థములచేతను, శోకశోషమును అగ్నిదీప్తికరములును లఘుగుణముగలవియునగు ఆహారములచేతను, సంతోషమును గలిగించుట, ఊరడించుట, క్షీరమునొసంగుట, స్నిగ్ధములును, మధురములును, శీతలములునునగు పదార్థములనొసంగుట, అను నీయుపాయములచేతను, అధ్వశోషిని సుఖముగ కూర్చుండుట, పగలు నిద్రించుట, శీతలములును, మధురములును, పుష్టికరములును, కొంచెముగ పులుపును చేర్చికాని చేర్చకగాని సిద్ధముచేయబడిన యూషము, మాంసరసము మొదలగు నాహారములను సేవించుటఅనునీ యుపాయములచేతను, వ్యాయామశోషిని స్నిగ్ధములును, ఉరక్షతక్షయమునందు హితకరములును శీతలములును కఫవర్ధకములునగు పదార్థములచేతను, జీవనీయ గణద్రవ్యములతోగూడిన ఔషధములచేతను చికిత్సింపవలయును.

మూ. బలినో బహుదోషస్య వమనం రేచనం తథా
వాతశ్లేష్మహరం క్వాథం దద్యా ద్దోషాపహం పురా
యక్ష్మిణః క్షీణదేహస్య యత్కృతంస్యాద్విషోపనమ్. ౩౬

తా:—క్షయరోగి మిక్కిలి దోషప్రకోపముగలిగి బలముగలవాడుగనున్నయెడల మొదట వమనవిరేచనములను చేయించి వాతశ్లేష్మములను హరించు కషాయములను పానముచేయించి దోషములనుపశమింపజేయవలయును.

క్షయరోగి బలహీనుడుగనుండెనేని వమనవిరేచనముల నెంతమాత్రమును చేయించరాదు. చేయించినయెడల విషతుల్యమై రోగినిచంపును.

ఈ విషయమున "బలినో బహుదోషస్యస్నిగ్ధస్విన్నస్యశోధనం ఊర్ధ్వాధోయక్ష్మిణః కుర్యాత్సస్నేహం యన్నకర్శనమ్" రోగి బలముగలవాడుగనుండి దోష ప్రకోపముకలిగియుండినయెడల స్నేహస్వేదములనుచేసి శరీరమును కృశింపజేయనివియును స్నేహయుక్తములునునగు శోధన చికిత్సలను జేయవలయును అని వాగ్భటమునందును చెప్పబడియున్నది.

క్షయేఅహితాని

మూ. వృన్తాకం కారవేల్లఞ్చ తైలం బిల్వఞ్చ రాజికామ్
మైథునఞ్చ దివానిద్రాం క్షయీ కోపఞ్చ వర్జయేత్. ౩౭

తా:—క్షయరోగి, వంకాయలు, కాకరకాయలు, నువ్వులనూనె, మారేడుపండు, ఆవాలు, మైథునము, పగటినిద్ర, కోపము వీనిని వర్జించవలయును.

క్షయేహితాని

మూ. శాలిషష్టిక గోధూమ యవముద్గాదయశ్శుభాః
మద్యాని జాఙ్గలాః పక్షిమృగా శ్శస్తా విశుష్యతః
మూలకానాం కులత్థానాం యూషైర్వా సూపసంస్కృతైః. ౩౮

తా:—మిక్కిలి కృశించిపోవు క్షయరోగికి శాలిధాన్యము, షష్టికధాన్యము, యవలు, గోధుమలు, పెసలు మొదలగు ధాన్యములు, ద్రాక్షాసవము మొదలగు పురాణ మద్యములు, జాంగములగు మృగములయొక్కయు పక్షులయొక్కయు మాంసరసములు, బాగుగసంస్కరింపబడిన ముల్లంగిదుంపలు, ఉలవలు వీని యూషములు హితకరములు.

మాంసయూషః

మూ. సపిప్పలీకం సయవం సకులత్థం సనాగరమ్
దాడిమామలకోపేతం స్నిగ్ధ మాజరసం పిబేత్
తేన ష డ్వినివర్తన్తే వికారాః పీనసాదయః. ౩౯

తా:—పిప్పళ్ళు, యవలు, ఉలవలు, శుంఠి, దానిమ్మరసము, ఉసిరిక, నెయ్యి వీనిని చేర్చి సిద్ధముచేయబడిన మేకమాంసరసమును క్షయరోగికి యిప్పించినయెడల పీనస, శ్వాస, కాస, పార్శ్వములయందు నొప్పి, శిరశ్శూల, స్వరభేదము అను నీయారు ఉపద్రవములును నశించును.

క్షయేపశుపక్షిగ్రహణవిచారః

మూ. స్త్రియ శ్చతుష్పదే శ్రేష్ఠాః పుమాంసో విహగా మతాః
హారిణచ్ఛాగమాంసన్తు శ్లక్ష్ణచూర్ణీకృతం శుభమ్
అజాక్షీరేణ పాతవ్యం క్షయవ్యాధినివారణమ్. ౪౦

తా:—క్షయరోగమునందు మేక మొదలగు చతుష్పాద జంతువులలో స్త్రీజాతియొక్కయు పక్షులలో పురుషజాతి యొక్కయు మాంసము శ్రేష్ఠము. జింకమాంసము, మేకమాంసము వీనియొక్క సూక్ష్మచూర్ణములను మేకపాలలో కలిపి త్రాగించినయెడల క్షయరోగము నశించును.

మూ. ఛాగమాంసం పయ శ్ఛాగం సర్పి శ్ఛాగం సశర్కరమ్
ఛాగోపసేవా సతతం ఛాగమధ్యేతు యక్ష్మనుత్. ౪౧

తా:—మేకమాంసము, చక్కెర కలిపిన మేకపాలు, చక్కెరకలిపిన మేకనేయి, మేకలను దగ్గర నుంచుకొని పోషించుట, మేకలమధ్య వసించుట అను నీ ఆహార విహారములు క్షయరోగులకు హితకరములు.

షడఙ్గయూషః

మూ. ద్రవ్యతో ద్విగుణం మాంసం సర్వతో ఽష్టగుణం జలమ్
పాదస్థం సంస్కృతఞ్చా ఽఽజ్యే షడఙ్గో యూషఉచ్యతే.

తా:—పిప్పళ్ళు, యవలు, ఉలవలు, శుంఠి, దానిమ్మ, ఉసిరిక అను ఆరుద్రవ్యములు కలసి ఒకభాగము, మేకమాంసము రెండుభాగములు, వీనికన్నిటికి యెనిమిదిరెట్లునీరు, వీనినన్నిటిని నొకటిగ చేర్చి నాలవభాగము మిగులునట్లుకాచి వడియగట్టి నేతితో సంస్కరించవలయును. దీనినిషడంగయూష మందురు. ఈయూషమును చేయునపుడు యవలు, ఉలవలు వీనిని కొంచెమధికముగను, కారమునకు తగినట్లుల శుంఠి పిప్పలి వీని చూర్ణములను, పులుపునకుతగినట్లుల దానిమ్మ ఉసిరికరసములను చేర్చుకొనవలయునని బృందమాధవుని మతము. సైంధవలవణమును ఇంగువనుకూడ చేర్చు సంప్రదాయముకలదు.

మూ. ధాన్యకం పిప్పలీ విశ్వ దశమూలీజలం పిబేత్
పార్శ్వశూలజ్వరశ్వాసపీనసాది నివృత్తయే.

తా:—ధనియాలు, పిప్పళ్ళు, శుంఠి, దశమూలములు వీనికషాయమును త్రాగినయెడల పార్శ్వశూల, జ్వరము, శ్వాస, పీనస మొదలగు క్షయరోగోపద్రవములు నశించును.

మూ. దశమూలబలారాస్నా పుష్కరామరదారునాగరైః క్వథితమ్
పేయం పార్శ్వాంసశిరోరుక్క్షత కాసాదిశాన్త్యే సలిలమ్. ౪౪

తా:—దశమూలములు, బలామూలము, రాస్న, పుష్కరమూలము, దేవదారు, శుంఠి, వీని కషాయమును సేవించినయెడల పార్శ్వములు, భుజశిరస్సులు, శిరస్సు వీనియందునొప్పి, క్షత కాస మున్నగునవి నశించును.

మూ. కకుభత్వ జ్నాగబలా 1 వానరీబీజఞ్చ చూర్ణితం పయసా
పక్వం మధుఘృతయుక్తం ససితం యక్ష్మాదికాసహరమ్. ౪౫

తా:—మద్దిపట్ట, నాగబలామూలము, దురదగొండిగింజలపప్పు వీని చూర్ణములు, చక్కెర వీనిని సమభాగములుగ గ్రహించి పాలయందు పక్వముచేయుము పక్వపడుయమున ఘృతమునువైచి కలియబెట్టి చల్లారినపిమ్మట తేనెను చేర్చి సేవించినయెడల క్షయ, కాస మొదలగునవి నశించును.

మూ. అశ్వగన్ధాఽమృతా భీరు దశమూలీ బలా వృషమ్
పుష్కరా ఽతిబలా ఘ్నన్తి క్షయం క్షీరరసాశినః. ౪౬

తా:—పెన్నేరుగడ్డలు, తిప్పతీగ, పిల్లిగడ్డలు, దశమూలములు, బలామూలము, అడ్డసరము, పుష్కరమూలము, అతిబల, వీని కషాయమును సేవించుచు పాలు మాంసరసము వీనిని ఆహారమునందున యోగించుచుండినయెడల క్షయరోగము నశించును.

తాలీసాద్యంచూర్ణమ్

మూ. తాలీసపత్రం మరిచం నాగరం పిప్పలీ తుగా
యథోత్తరం భాగవృద్ధ్యా త్వగేలే చూర్ధభాగికే. ౪౭

పిప్పల్యష్టగుణా చాత్ర ప్రదేయా సితశర్కరా
కాసశ్వాసారుచిహరం తచ్చూర్ణం దీపనం పరమ్
పాణ్డుహృద్గ్రహణీదోష ప్లీహ శోషజ్వరాపహమ్. ౪౮

తా:—తాళిసపత్రి ఒక భాగము, మిరియాలు రెండుభాగములు, శుంఠి మూడుభాగములు, పిప్పళ్ళు నాలుగుభాగములు, వెదురుప్పు అయిదుభాగములు, లవంగపట్ట, యాలకులు, ఇవి ఒక్కొకటి

---

1 వాతారిబీజం ॥పా॥

అర్ధభాగము, చక్కెర ముప్పదిరెండుభాగములు, వీనిని చూర్ణించి వస్త్రగాళితముచేసి సేవించినయెడల కాస, శ్వాస, అరుచి, పాండు, హృద్రోగము, గ్రహణీదోషము, ప్లీహరోగము, క్షయ, జ్వరము అను నీ రోగములు నశించి అగ్నిదీప్తి కలుగును.

సితోపలాద్యంచూర్ణమ్

మూ. సితోపలా షోడశస్యా దష్టౌ స్యా ద్వంశరోచనా
పిప్పలీస్యా చ్చతుష్కర్షా ఏలా స్యాచ్చ ద్వికర్షికా. ౯౯

ఏకకర్ష స్త్వచఃకార్య శ్చూర్ణయే త్సర్వ మేకతః
సితోపలాదికం చూర్ణం మధుసర్పిర్యుతం లిహేత్. ౧౦౦

కాసశ్వాసక్షయహరం హ స్తపాదాఙ్గదాహజిత్
మన్దాగ్నిం సు ప్తజిహ్వాత్వం పార్శ్వశూల మరోచకమ్
జ్వర మూర్ధ్వగతంర క్తపిత్త మాశు వ్యపోహతి. ౧౦౧

తా:—కలకండ పదునారుభాగములు, నెదురుప్పు యెనిమిదిభాగములు, పిప్పళ్ళు నాలుగు భాగములు, యేలకులు రెండుభాగములు, లవంగపట్ట ఒక భాగము వీనినన్నిటిని చూర్ణించి వస్త్రగాళితముచేసి తేనె, నేయి వీనినికలిపి సేవించినయెడల కాస, శ్వాస, క్షయ, అరకాళ్ళు, అరచేతులు వీని యందుమంట, అగ్నిమాంద్యము, నాలుక మొద్దుబారుట, పార్శ్వశూల, అరుచి, జ్వరము, ఊర్ధ్వగత రక్తపిత్తము అనునివి నశించును.

లవఙ్గాదిచూర్ణమ్

మూ. లవఙ్గ కఙ్కోల ముశీరచన్దనం నతం సనీలోత్పల కృష్ణజీరకమ్
ఏలా సకృష్ణాగరు భృఙ్గ కేసరం కణా సవిశ్వావలదం సహామ్బునా.

కర్పూర జాతీఫల వంశరోచనం సితార్ధభాగం సమసూక్ష్మచూర్ణితమ్
సంరోచనం తర్పణ మగ్నిదీపం బలప్రదం వృష్యతమం త్రిదోషనుత్.

ఉరోవిబన్ధం తమకం గలగ్రహం సకాస హిధ్మారుచియక్ష్మ పీనసమ్
గ్రహణ్యాతీసార మథాసృజఃక్షయం ప్రమేహగుల్మాంశ్చనిహన్తిసత్వరమ్.

తా:—లవంగాలు, తక్కోలాలు, వట్టివేళ్ళు, చందనము, గ్రంధితగరము, నల్లకలువ, నల్ల జీలకర, ఏలకులు, కృష్ణాగురు, లవంగపట్ట, నాగకేసరాలు, పిప్పళ్ళు, శుంఠి, వట్టివేరు, కురువేరు, కర్పూ

రము, జాజికాయలు, వెదురుప్పు ఇవి ప్రత్యేక మొక్కొకభాగముగ్రహించి చూర్ణించి వస్త్రగాలితము చేయవలయును. ఈమొత్తము చూర్ణమునకు అర్ధభాగము చక్కెరను కలిపి సేవించినయెడల రుచి, తృప్తి, అగ్నిదీప్తి, బలము, వీర్యము వీనిని కలిగించునదిగను, త్రిదోషహరముగను ఉండును. మఱియు రొమ్ము పట్టుకొనుట, తమకశ్వాసము, గళగ్రహము, కాస, ఎక్కిళ్ళు, అరుచి, క్షయ, పీనస, గ్రహణి, అతిసారము, రక్తక్షయము, ప్రమేహము, గుల్మము వీనిని పోగొట్టును.

కర్పూరాద్యం చూర్ణమ్.

మూ. కర్పూర చోచ కజ్కోల జాతీఫల దలా స్సమాః
లవఙ్గ మాంసీ మరిచ కృష్ణా శుణ్ఠ్యో వివర్ధితాః.

చూర్ణం సితాసమం గ్రాహ్యం సదాహక్షయకాసజిత్
వైస్వర్య పీనస శ్వాస చ్ఛర్ది కణ్ఠామయాపహం
ప్రయుక్తం చాన్నపానైర్వా భేషజద్వేషిణాం హితమ్. ౫౬

తా:—పచ్చకర్పూరము. లవంగపట్ట, తక్కోలాలు, జాజికాయలు, ఆకుపత్రి, ఇవి ఒక్కొకభాగము, లవంగాలు రెండుభాగములు, జటామాంసి మూడుభాగములు, మిరియాలు నాలుగుభాగములు పిప్పళ్ళు అయిదుభాగములు, శుంఠి ఆరుభాగములు వీనినెల్ల సూక్ష్మచూర్ణముగావించి చూర్ణమునకు సమముగ చక్కెరనుకలిపి సేవించినయెడల తాపము, క్షయ, కాస, స్వరభేదము. పీనస, శ్వాస, వాంతి, గళరోగము, ఇవి నశించును. ఔషధమును ద్వేషించురోగులకు ఆహారపదార్థములందును కలిపి యీయౌషధము నొసంగవచ్చును.

ఏలాదిచూర్ణమ్

మూ. ఏలా పత్రం నాగపుష్పం లవఙ్గం భాగ స్త్వేషాం ద్వౌచ ఖర్జూరకస్య
ద్రాక్షా యష్టీ శర్కరాపిప్పలీనాం చత్వార స్తత్క్షౌద్రయుక్తంక్షయేస్యాత్

తా:—ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, లవంగాలు ఇవి ఒక్కొకభాగము, ఖర్జూరపుపండ్లు రెండుభాగములు, ద్రాక్ష. అతిమధురము, చక్కెర, పిప్పళ్ళు ఇవి ఒక్కొకటి నాలుగుభాగములు, వీని నెల్ల చూర్ణించి తేనెతోకలిపి సేవించిన క్షయరోగము నశించును.

అశ్వగన్ధాదిచూర్ణమ్

మూ. అశ్వగన్ధాదశపలం తదర్ధంనాగరాన్వితమ్
తదర్ధకణయాయుక్తం మరీచఞ్చతదర్ధకమ్. ౫౭

మూ: చాతుర్జాతం వరాలఞ్చ భార్ఙ్గీ తాలీసపత్రికమ్
కచోరాజాజి కైడర్య మాంసీ కఙ్కోల ముస్తకమ్. ౫౯

రాస్నా కటుకరోహిణ్యా జీవన్తీ కుష్ఠకం తథా
పృథ క్కర్షమితం చూర్ణం చూర్ణేన సమశర్కరా. ౬౦

ప్రాతఃకాలే త్విదం చూర్ణం జలేనోష్ణేన సేవయేత్
వాతక్షయే పిత్తశోషే త్వజాగోఘృతసంయుతమ్. ౬౧

శ్లేష్మక్షయే క్షౌద్రయుతం నవనీతేన మేహజిత్
శిరోభ్రమేచ పిత్తార్తే గోక్షీరేణసమాయుతమ్. ౬౨

క్షతక్షీణేచ దేహేచ విశేషబలవర్ధనమ్
మేదోహరఞ్చ మన్దాగ్నికుక్షిశూలోదరాపహమ్
అనుపానవిశేషేణ సర్వరోగహరం పరమ్. ౬౩

తా:—పెన్నేరుగడ్డలు పదిపలములు, శుంఠి అయిదుపలములు, పిప్పళ్ళు రెండున్నరపలము, మిరియాలు ఒకటింబాతిక (1 1/4) పలము, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, లవంగాలు, గంటుభారంగి, తాళిసపత్రి, కచోరాలు, జిలకర, తురకవేపపట్ట లేక కాయఫలము, జటామాంసి, తక్కోలాలు, తుంగగడ్డలు, రాస్న, కటుకరోహిణి, మనుబాల, చెంగల్వకోష్టు వీనిని ఒక్కొకటి ఒక కర్షము చొప్పున గ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ చక్కెరను చేర్చి ప్రాతఃకాలముననే ఉష్ణోదకముతో సేవించినయెడల వాతక్షయము, మేక నేతితోగాని ఆవునేతితోగాని సేవించినయెడల పిత్తక్షయము. తేనెతో సేవించినయెడల కఫక్షయము, వెన్నతో సేవించినయెడల ప్రమేహములు, ఆవుపాలతో సేవించినయెడల శిరోభ్రమణము, పైత్తికవ్యాధులు నశించును. మఱియు నీ చూర్ణమును అనుపాన విశేషములచే నొసంగినయెడల క్షతక్షయము, శరీరదౌర్బల్యము, మేదోరోగము, అగ్నిమాంద్యము, కుక్షిశూల, ఉదరవ్యాధి మొదలను సర్వరోగములు నశించును.

ద్రాక్షాదిచూర్ణమ్

మూ. ద్రాక్షా లాజ సితోత్పలం సమధుకం ఖర్జూర గోపీ తుగా
హ్రీబేరామలకాబ్ద చన్దన నతం కఙ్కోల జాతీఫలమ్
చాతుర్జాత కణా సధాన్యక మిదం చూర్ణం సమాం శర్కరామ్
ప్రాత ర్భక్షిత మాత్మకేవ విధినా పిత్తం సదాహం జయేత్. ౬౪

మూర్ఛాం ఛర్ది మరోచకఞ్చ శమయే త్కాయస్య కాన్తిప్రదమ్
పాణ్డుం కామల రక్తపిత్త ముదరం దాహజ్వరారోచకమ్
యక్ష్మాణం రుధిరప్రమేహహరణం త ద్యోనిదోషాపహమ్
రక్తార్శో మద వృద్ధి విద్రధిహరం ద్రాక్షాదిచూర్ణోత్తమమ్. ౬౫

తా:—ద్రాక్ష. పేలాలు, తెల్లకలువ, అతిమధురము, ఖర్జూరపుపండ్లు, పెద్దసుగంధపాల, వెదురుప్పు, కురువేరు, ఉసిరికవరుగు, తుంగగడ్డలు, చందనము, గ్రంథితగరము, తక్కోలాలు, జాజికాయలు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, పిప్పళ్ళు, ధనియాలు వీనిని ప్రత్యేక మొక్కొక్క పలము వంతున గ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ చక్కెరనుకలిపి సేవించినయెడల తాపముతోగూడినపిత్తము, మూర్ఛ, వాంతి, అరుచి, పాండు, కామల, రక్తపిత్తము, ఉదరము, తాపజ్వరము, అరుచి, క్షయ, రక్తప్రమేహము, యోనిరోగములు, రక్తార్శస్సు, మదము, అండవృద్ధి, విద్రధి ఇవి నశించును. మరియు నియ్యది శరీరమునకు కాంతినిచ్చును.

మూ. యవ గోధూమచూర్ణంవా క్షీరసిద్ధం ఘృతప్లుతమ్
సక్తూన్వా సర్పిషా క్షౌద్రసితాక్తా న్క్షయశాన్తయే. ౬౬

తా:—యవచూర్ణమునుగాని, గోధుమచూర్ణమునుగాని క్షీరమునందు పక్వముచేసి అందు నేతినికలిపి సేవించుచుండినను, పేలపిండిలో నేయి, చక్కెర, తేనె వీనిని కలిపి సేవించుచుండినను క్షయరోగము నశించును.

చతుర్దశాఙ్గలోహమ్

మూ. రాస్నా కర్పూర తాలీసం భేకపర్ణీ శిలాజతు
త్రికటు త్రిఫలా ముస్తా విడఙ్గ దహనా స్సమాః. ౬౭

చతుర్దశాయసో భాగా స్తచ్చూర్ణం మధుసర్పిషా
లీఢం కాసం జ్వరం శ్వాసం రాజయక్ష్మాణ మేవచ
బలవర్ణాగ్నిపుష్టీనాం వర్ధనం దోషనాశనమ్. ౬౮

తా:—రాస్న, కర్పూరము, తాళిసపత్రి, వల్లారిఆకు, శిలాజతు, త్రికటుకములు, త్రిఫలములు, తుంగగడ్డలు, వాయువిడంగములు, చిత్రమూలము ఇవి ఒక్కొక్కభాగము, లోహభస్మము, పదునాలుగు భాగములు గ్రహించి పై ద్రవ్యములలో చూర్ణము చేయుదగినవానిని చూర్ణించి లోహభస్మము శిలాజతు వీనితో చేర్చి నూరి తేనె నెయ్యి వీని అనుపానముతోడ అగ్నిబలానుసారముగ సేవించినయెడల కాస, శ్వాస, జ్వరము, రాజయక్ష్మ అనునవి నశించును. మఱియు నీయౌషధము బలము, శరీరకాంతి, అగ్నిదీప్తి, దేహపుష్టి వీనిని వృద్ధిచేసి దోషములను హరించును.

బృహన్నవాయసచూర్ణమ్

మూ. త్రికటు త్రిఫలైలాభి ర్జాతీఫల లవఙ్గకైః
నవభాగోన్మితై రేతై స్సమం తీక్ష్ణం మృతం భవేత్. ౬౯

మూ. సఞ్చూర్ణ్యా ఽఽలోడయే త్క్షౌద్రే నిత్యం య స్సేవతేనరః
కాసం శ్వాసం క్షయం మేహం పాణ్డురోగం భగన్దరమ్
జ్వరం మన్దానలం శోథం సమ్మోహం గ్రహణీం జయేత్. ౭౦

తా:—త్రికటుకములు, త్రిఫలములు, ఏలకులు, జాజికాయలు, లవంగాలు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ తీక్ష్ణలోహభస్మమును చేర్చి తేనెతో కలపి ప్రతిదినమును సేవించుచుండినయెడల కాస, శ్వాస, క్షయ, ప్రమేహము, పాండురోగము, భగందరము, జ్వరము, అగ్నిమాంద్యము, శోఫ, మోహము, గ్రహణి ఈరోగములు నశించును.

శిలాజతుయోగః క్షయే.

మూ. ఫలత్రికక్వాథవిశుద్ధ మాదౌ శీఘ్రం గుడూచ్యా దశమూలసిద్ధమ్
స్థిరాది కాకోలియుగాది సిద్ధం శిలాజతు స్యాత్క్షయిషు ప్రశస్తమ్. ౭౧

తా:—త్రిఫలములు, తిప్పతీగ, దశమూలములు, స్థిరాదిగణము (లఘుపంచమూలములు), కాకోల్యాదిగణము (కాకోల్యాదిగణము:—కాకోలి, క్షీరకాకోలి, జీవకము, ఋషభకము, ముద్గపర్ణి, మాషపర్ణి, మేద, మహామేద, తిప్పతీగె, కర్కాటకశృంగి. తుగాక్షీరి. పద్మకము, ప్రపౌండరీకము, ఋద్ధి, వృద్ధి, ద్రాక్ష, జీవంతి, అతిమధురము.) వీనికషాయములచే శోధనము చేయబడిన శిలాజతును సేవించిన యెడల క్షయరోగము నశించును. ఇయ్యది మిగుల ప్రశస్తమైనది.

మూ, ద్రాక్షా ఖర్జూర సర్పిర్భిః పిప్పల్యాచ సహ స్మృతమ్
సక్షౌద్రం జ్వరకాసఘ్నం స్వర్యం చైతత్ప్రయోజయేత్. ౭౨

తా:—పైప్రకారము శుద్ధిచేయబడిన శిలాజతును ద్రాక్ష, ఖర్జూరపుపండ్లు, పిప్పలిచూర్ణము, తేనె, నెయ్యి వీని యనుపానముతో సేవించినయెడల జ్వరము, దగ్గు, స్వరభేదము ఇవి నశించును.

మూ. మధుతాప్య విడఙ్గా ఽశ్మజతు లోహ ఘృతాభయమ్
హన్తి యక్ష్మాణ మత్యుగ్రం సేవ్యమానం హితాశినా. ౭౩

తా:—స్వర్ణమాక్షిక భస్మము, వాయువిడంగముల చూర్ణము, శుద్ధశిలాజతు, లోహభస్మము

కరకవలుపుచూర్ణము, వీనిని సమభాగములుగ గ్రహించి కలియునటుల మర్దించి తేనె నెయ్యి వీని అనుపానముతో సేవించుచు పథ్యాహారము భుజించుచుండినయెడల తీవ్రమైన క్షయరోగమునశించును.

మూ. శిలాజతు మధు వ్యోష తాప్య లోహరజాంసి చ
క్షీరయు గ్లేహిన శ్చాఽఽశు క్షయః క్షయ మవాప్నుయాత్. ౭౪

తా:—శుద్ధశిలాజతు, త్రికటుకములు, స్వర్ణమాక్షిక భస్మము, లోహభస్మము, వీనిని సమభాగములుగ గ్రహించి తేనెతో కలిపి సేవించి క్షీరపానము చేయుచుండినయెడల క్షయరోగమునశించును.

మూ. కృష్ణా ద్రాక్షా సితా లేహః క్షయేవా క్షౌద్రతైలవాన్
మధుసర్పిర్యుతో వాఽశ్వగన్ధాకృష్ణాసితోద్భవః. ౭౫

తా:—పిప్పలీచూర్ణము, ద్రాక్ష, చక్కెర వీనిని కలిపి సేవించినను, వీనియందు తేనెను నువ్వులనూనెను కలిపి సేవించినను, పెన్నేరుగడ్డలు, పిప్పళ్ళు, చక్కెర వీని చూర్ణమును తేనె నెయ్యి వీనితో కలపి సేవించినను క్షయరోగము నశించును.

మూ. కూష్మాణ్డకగిరోత్థేన రసేన పరిపేషితమ్
లాక్షాకర్షద్వయం పీత్వా జయే ద్రక్తక్షయం తథా. ౭౬

తా:—రెండుకర్షములయెత్తు లాక్షాచూర్ణమును బూడిద గుమ్మడికాయరసముతో నూరి కల్కముచేసి సేవించినయెడల రక్తక్షయ నశించును.

మూ. శతపుష్పా సమధుకం కుష్ఠం తగరచన్దనమ్
ఆలేపనంస్యా త్సఘృతం శిరఃపార్శ్వాంసశూలనుత్. ౭౭

తా:—సదాపాకు, అతిమధురము, చెంగల్వకోష్టు, గ్రంథితగరము, చందనము వీని చూర్ణమును నేతితోనూరి లేపనము చేసినయెడల శిరస్సు, ప్రక్కలు, భుజశిరస్సులు, వీనియందలి నొప్పులు నశించును.

మూ. అశ్వత్థవల్కలంచైవ త్రికటు లోహకిట్టకమ్
గుడేనసహ దాతవ్యం క్షయరోగవినాశనమ్. ౭౮

తా:—రావిపట్టపొడి, త్రికటుకచూర్ణము, మండూరభస్మము వీనిని బెల్లముతో మర్దించి వటికలుచేసి సేవించినయెడల క్షయరోగము నశించును.

దశమూల ఘృతాదిప్రయోగః

మూ. ద్విపఞ్చమూలీజలసిద్ధ మాజ్యం వాసాఘృతంవా ఽప్యథషట్పలఞ్చ
పేయం హి తచ్ఛాగలగవ్యతో ఽథ ప్రయుజ్యతే నాగబలాభిధానమ్.

తా:—దశమూలకషాయముచే సిద్ధముచేయబడిన ఘృతమునుగాని, రక్తపిత్తమునందు చెప్పబడిన వాసాఘృతమునుగాని, విషమజ్వర చికిత్సయందుచెప్పబడిన షట్పల ఘృతమునుగాని, మేకపాలలోనైనను ఆవుపాలలోనైనను కలిపిసేవించినను, నాగబలాకల్కమును ఆవుపాలలోగాని మేకపాలలోగాని కలిపి సేవించినను క్షయరోగము నశించును. ఇందుపయోగించు పాలు వెచ్చగ నుండవలయును.

చ్యవనప్రాశ్యావలేహః-చికిత్సాకలికాతః

మూ. శృఙ్గీ త్వామలకీ ఫలత్రిక బలా చ్ఛిన్నా విదారీ సటీ
జీవన్తీ దశమూల చన్దన ఘనై ర్నీలోత్పలై లావృషైః
మృద్వీకాష్టకవర్గ పౌష్కరయుతై స్సార్ధం పృథ క్పాలికై
రష్టోనాని శతాని పఞ్చ విపచే ద్ధాత్రీఫలానా మపః. ౮౦

ఉద్ధృత్యాఽఽమలకాని తైలఘృతయో ష్షడ్భిశ్చ షడ్భిః పలై
ర్భృష్టా స్వర్ధతులాంనిధాయ విధివ న్మత్స్యణ్డికాయాః పచేత్
శీతే షణ్మధునః పలాని కుడవో వాంశ్యా శ్చతుర్జాతతో
ముష్టిర్మాగధికా త్పలద్వయమయం ప్రాశ్యః స్మృత శ్చ్యవనః. ౮౧

న శోషస్సాఫల్యం వ్రజతి వపుషి క్షీణమనసో
నమూర్ఛా నోఛర్ది స్తదపిచ నచ శ్వాసకసనమ్
నచాలక్ష్మీ ర్వ్యఘ్నః క్వచిదపిచ నవ్యాపద భయమ్
ప్రయోగా దేతస్మాన్మనసిజధియో బిభ్రితిమనః. ౮౨

తా:— కర్కాటకశృగి, నేలఉసిరిక, త్రిఫలములు, బలామూలము, తిప్పతీగ, నేలగుమ్మడు, కచ్చోరాలు, మనుబాల, దశమూలములు, చందనము, తుంగగడ్డలు, నల్లకలువ, ఏలకులు, అడ్డసరము, ద్రాక్ష, కాకోలి, క్షీరకాకోలి, మేద, మహామేద, జీవకము, ఋషభకము. ఋద్ధి, వృద్ధి, పుష్కరమూలము వీనిని ఒక్కొక పలముచొప్పున గ్రహించి కటాహమునందువైచి నాలుగువందల తొంబదిరెండు ఉసిరికపండ్లను గుడ్డనమూటకట్టి, ఆకటాహములో వ్రేలాడునటులకట్టి ఒక ద్రోణము జలమునుపోసి నాలవవంతు మిగులునటులకాచి ఉశిరికకాయలను వేరుగతీసి అందు ముట్టెలను పీచును తీసివైచి ఆరుపలముల నేతిని, ఆరుపలముల నూనెను ఉశిరికపండ్లగుజ్జునందుచేర్చి బాగుగవేయించి

ఉంచుకొని శేషకషాయమునందు ఏబదిపలముల కలకండను పాకముబట్టి వేయించియుంచిన ఉసిరిక పండ్లగుజ్జును వైచి బాగుగకలియునటులచేసి అందు వెదురుప్పు నాలుగు పలములు, లవంగపట్ట ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు వీనిని ఒక్కొక్కపలము వంతునను, పిప్పళ్ళు రెండుపలములుగను, గ్రహించి సూక్ష్మ చూర్ణముచేసి కలిపి లేహ్యపాకముచేసి చల్లారినపిమ్మట ఆరుపలముల తేనెను కలుప వలయును. ఈ లేహ్యము క్షయ, మూర్ఛ, ఛర్ది, శ్వాస, కాస, అలక్ష్మి, రోగభీతి మొదలగు వానిని పోగొట్టి కామినులచే కామింపబడునట్టి సుందరమైన రూపమును కలిగించును.

ఖణ్డపిప్పల్యవలేహః

మూ. కృష్ణాప్రస్థం పచేచ్ఛాఽఽఢకపయసి ఘృతస్యాఞ్జలిం ఖణ్డపాత్రమ్
దత్త్వా లేహోఽయ మస్మి న్సురకుసుమ చతుర్జాత విశ్వోషణాద్రీ
గ్రన్థి శ్రీఖణ్డ యష్టీమధు మసృణజలం జాతికోశఞ్చ కర్షమ్
ప్రత్యేకంచూర్ణయిత్వా మధుకుడవయుతస్స్యాచ్చ కృష్ణావలేహః.

ఆదా మన్దాగ్నికార్శ్య హరతి సచ శిశు స్త్రీ జరన్మానుషేషు
ప్రాయోవృష్యః క్షయాద్యై విపులబలకరో దీపనః పాచనశ్చ
కాసశ్వాసాంశ్చ మేహాక్షయరుగతితృషాకామలాపాణ్డుకణ్డూః
ప్లీహాజీర్ణజ్వరాంశ్చానిలకఫవికృతిం రక్తపిత్తఞ్చ హన్యాత్. ౮౪

తా:—ఒక ప్రస్థము పిప్పళ్ళచూర్ణమును నాలుగుప్రస్థముల పాలలో వైచి పక్వముచేయుచు అందు నాలుగు ప్రస్థముల కలకండను వైచి పాకముపట్టి నాలుగుపలముల నేతిని, లవంగాలు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, శుంఠి, మిరియాలు, మోడి, చందనము, అతిమధురము, స్వర్ణగైరికము, కురువేరు, జాపత్రి వీని చూర్ణములను ప్రత్యేకమొకకర్షముచొప్పునను అందు వైచి లేహ్యపాకముగవండి చల్లారినపిమ్మట నాలుగు పలముల తేనెను కలిపి సేవించినయెడల అగ్నిమాంద్యము, కార్శ్యము ఇవినశించును. ఈ యౌషధము శిశువులకును, స్త్రీలకును, వృద్ధులకునుకూడ బలవర్ధకముగనుండును. క్షయాదివ్యాధులయందు బలము నొసంగునదిగను, దీపన పాచనములను కలిగించునదిగను ఉండును. మఱియు నియ్యది కాస, శ్వాస, మేహము, క్షయ, దప్పి, కామల, పాండు, దురద, ప్లీహము, అజీర్ణము, జ్వరము, వాతకఫవ్యాధులు, రక్తపిత్తము ఈ రోగములను హరించును.

వాసావలేహః

మూ. తులామాదాయ వాసాయాః పచే దష్టగుణేజలే
తేన పాదావశేషేణ పాచయే దాఢకంభిషక్. ౮౫

చూర్ణానా మభయానాన్తు ఖణ్డా త్పలశతం తథా
ద్వేపలే పిప్పలీచూర్ణా త్సిద్ధే శీతేచ మాక్షికాత్. ౮౬

కుడవం పలమానంతు చాతుర్జాతం సుచూర్ణితమ్
క్షిప్త్వావలోడితం ఖాదే ద్రక్తపిత్త క్షతక్షయీ
కాసశ్వాసగృహీతశ్చ యక్ష్మణా చ విశేషతః. ౮౭

తా:—అడ్డసరమును సమూలముగ నూరుపలములు గ్రహించి యెనిమిదిరెట్ల నీళ్లలో వైచి నాల్గవభాగము మిగులునటుల కషాయముకాచి వడియకట్టి అందు నూరుపలముల కలకండ, అరువదినాలుగు పలముల కరకవలుపు చూర్ణము, రెండుపలముల పిప్పలీచూర్ణము. ఒకపలము చాతుర్జాతకచూర్ణము వీనిని వైచి లేహ్యపాకముగ వండి చల్లారినపిమ్మట ఒకకుడవము తేనెయుకలిపి అగ్నిబలానుసారముగ సేవించిన యెడల రక్తపిత్తను, ఉరక్షతక్షయ, కాస, శ్వాస, ముఖ్యముగ క్షయ ఈరోగములు నశించును.

అగస్త్యవలేహః (శార్ఙ్గధరాత్)

మూ. హారీతకీశతం భద్రం యవానామాఢకం తథా
పలానాందశమూలస్య వింశతిం చ నియోజయేత్. ౮౮
చిత్రకః పిప్పలీమూల మపామార్గ స్సటీ తథా
కపికచ్ఛు శ్శఙ్ఖపుష్పీ భార్ఙ్గీచ గజపిప్పలీ. ౮౯
బలా పుష్కరమూలఞ్చ పృథ గ్ద్విపలమాత్రయా
పచే త్పఞ్చాఢకే నీరే యవై స్స్విన్నై శ్శృతం నయేత్. ౯౦
తచ్చాభయాశతందద్యా త్క్వాథే తస్మి న్విచక్షణః
సర్పి స్తైలాష్టపలికం క్షిపే ద్గుడతులాం తథా. ౯౧
పక్త్వా లేహత్వమానీయ సిద్ధశీతే పృథక్పృథక్
క్షౌద్రఞ్చ పిప్పలీచూర్ణం దద్యా త్కుడవమాత్రయా. ౯౨
హారీతకీద్వయంఖాదే త్తేనలేహేన నిత్యశః
క్షయం కాసం జ్వరం శ్వాసం హిక్కార్శోఽరుచిపీనసాన్. ౯౩
గ్రహణీం నాశయత్యేష వలీపలితనాశనః
బలవర్ణకరః పుంసా మవలేహో రసాయనమ్
విహితోఽగస్త్యమునినా సర్వరోగప్రణాశనః. ౯౪

తా:—నూరు పెద్దకరక్కాయలు, అరువదినాలుగుపలముల యవలు వీనిని ఒక గుడ్డను మూటగట్టి అయిదు ఆఢకముల నీటిలోవైచి ఇరువదిపలముల దశమూలములు, చిత్రమూలము, మోడి, ఉత్తరేణువేళ్ళు, కచోరాలు, దురదగొండివేళ్ళు, తెల్లగంటెన, భారంగి, గజపిప్పళ్ళు, బలామూలము, పుష్కరమూలము వీనిని రెండేసిపలములవంతునను గ్రహించి వీనిని కూడవైచి యవలు మెత్తగ నుడుకువరకు పక్వముచేసి అనగా నాల్గవభాగము మిగులునటుల కాచి మూటలోనుండు కరక్కాయలను జాగ్రత్తగ వేరుపరచివిత్తనములనుతీసివేయుచుకొని శేషకషాయమును వడియకట్టి అందు నూరు పలముల బెల్లమును వైచి కాచుచుకరక్కాయలను నాలుగుపలముల నెయ్యినాలుగుపలములనూనెచేర్చివీనితో వేయించిఅందువైచి నాలుగు పలముల పిప్పలీచూర్ణమును కూడవైచి లేహ్యాపాకముగ వండి చల్లారినపిమ్మట నాలుగు పలముల తేనెను కలిపి ఈ లేహ్యములోనుండు రెండు కరకకాయలను కొంచెము లేహ్యమునుకూడ కలిపి సేవించినయెడల క్షయ, కాస, జ్వరము, శ్వాస, ఎక్కిళ్ళు, మూలవ్యాధి, అరుచి, పీనస, గ్రహణీవ్యాధి, ఈ రోగములు నశించును. మఱియు నీయవ లేహ్యము వలీపలితములను పోగొట్టి శరీరబలము, కాంతి, వీనిని వృద్ధిచేయును. ఇయ్యది అగస్త్యమహర్షిచే చెప్పబడిన సర్వరోగహరమైన అవలేహము.

నవనీతయోగః

మూ. శర్కరామధుసంయుక్తం నవనీతం లిహన్క్షయీ
క్షీరాశీ లభతే పుష్టిమతుల్యే చాఽఽజ్యమాక్షికే. ౯౫

తా:—నవనీతమునందు చక్కెరను తేనెను కలిపిగాని, ఒక భాగము నెయ్యి, రెండుభాగములు తేనె వీనినికలిపిగాని సేవించుచు కేవలము క్షీరమునైనను క్షీరముతోడనన్నమునైనను భుజించుచుండినయెడల క్షయరోగమునశించును.

శివగుటికా

మూ. త్రీన్వారాన్ప్రథమం శిలాజతు జలే భావ్యం భవేత్త్రైఫలే
నిఃక్వాథే దశమూలజేఽథ తదను ఛ్ఛిన్నోద్భవాయారసే
వాట్యాలకక్వథనే పటోలసలిలే యష్టీకషాయే పున
ర్గోమూత్రేఽథపయస్యథాపిచ గవామేషాం కషాయేతథా. ౯౬

ద్రాక్షా భీరు విదారికాద్వయ పృథక్పర్ణీ స్థిరా పౌష్కరైః
పాఠా కౌటజ కర్కటాఖ్య కటుకా రాస్నామ్బుదాలమ్బుషైః
దన్తీ చిత్రక చవ్య వారణకణా వీరాష్టవర్గౌషధై
రబ్ద్రోణే చరణస్థితే పలమితై రేభిః పృథగ్భావయేత్. ౯౭

ధాత్రీ మేషవిషాణికా త్రికటుకై రేభిః పృథక్పఞ్చకైః
ద్రవ్యైశ్చద్విపలోఽన్మితైరపి పలంచూర్ణం విదారీభవమ్
తాలీసాత్కుడవం చతుష్పల మిహప్రక్షిప్యతే సర్పిష
స్తైలస్యద్విపలం పలాష్టకమథ క్షౌద్రా ద్భిషగ్యోజయేత్. ౯౮

తుల్యం పలైష్షోడశభి స్సితాయాః త్వక్క్షీరికా పత్రక కేసరైశ్చ
బిల్వాంశకై స్త్వక్త్రుటిసమ్ప్రయుక్తైరిత్యక్షమాత్రా గుటికాఃప్రకల్ప్యాః
తాసా మేకతమాం ప్రయోజ్య విధివ త్ప్రాతః పుమాన్భోజనా
త్ప్రాగ్వా ముద్గదలామ్బు జాఙ్గలరసం శీతం శృతంవాజలమ్
మాక్షీకం మదిరా మగుర్వశనభుక్పీత్వాపయోవా గవామ్
ప్రాప్నోత్యఙ్గ మనఙ్గవ త్సుభగతాం సమ్పన్న మానన్ద కృత్. ౧౦౦

శోఫ గ్రన్థి విమన్థ వేపథు వమీ పాణ్డ్వామయ శ్లీపద
ప్లీహార్శః ప్రదర ప్రమేహ పిటికా మేహాశ్మరీ శర్కరాః
హృద్రోగార్బుద వృద్ధి విద్రధి యకృద్యోన్యామయా న్సానిలా
నూరు స్తమ్భ భగన్దరం జ్వరరుజ స్తూనీ ప్రతూనీ తృషా. ౧౦౧

వాతాసృక్ప్రబలం ప్రవృద్ధముదరం కుష్ఠం కిలాసం కృమీ
న్కాస శ్వాస మురఃక్షత క్షయ మసృక్పిత్తం సపానాత్యయమ్
ఉన్మాదం మదమ ప్యపస్మృతి మతిస్థౌల్యం కృశత్వంతనోః
సాలస్యఞ్చ హలీమకంచ శమయే న్మాత్రస్యకృచ్ఛ్రాణిచ. ౧౦౨

భవతి జరయా సర్వశ్శ్వేతై రకాలజరాకృతై
శ్శృత మలికులాకారై రేభి శ్శిరశ్చ శిరోరుహైః
ప్రసరతిబలం ధ్వస్తాతఙ్కం వపుశ్చసముద్వహ
న్ప్రభవతిశతంస్త్రీణాంగన్తుం జనో జనవల్లభః. ౧౦౩

స్తిమితమతిరప్యజ్ఞానాన్ధ స్సదస్యపటుః పుమా
న్సకృదపి యయా జ్ఞానోపేత శ్శ్రుతిస్మృతిమా న్భవేత్
వ్రజతిచ యయాయుక్తో యోగీశివస్యసమీపతామ్
శివగుటికయా క స్తామేతాం కరోతి న మానుషః. ౧౦౪

తా:—పదునాఱుపలముల శుద్ధ శిలాజతును త్రిఫలా కషాయమునందు మూఁడుసారులును, దశ

మూలములు, తిప్పతీగె, బలామూలము, చేదుపొట్ల, అతిమధురము వీని కషాయములందు ప్రత్యేక మొక్కొకపర్యాయమును, గోమూత్రమునందొకసారియు, గోక్షీరమునందొకసారియు భావనలుచేసి పిమ్మట ద్రాక్ష, పిల్లిగడ్డలు, పాలసమ్ముడు, నేలగుమ్ముడు, కోలపొన్న, ముయ్యాకుపొన్న, పుష్కరమూలము, విషబొద్ది, కొడిశపాలగింజలు, కర్కాటకశృంగి, కటుకరోహిణి, రాస్నా, తుంగగడ్డలు, అత్తపత్తియాకు, దంతీమూలము, చిత్రమూలము, చవ్యము. గజపిప్పళ్ళు, వట్టివేరు, అష్టవర్గములోని ద్రవ్యములు వీని నన్నింటిని ఒక్కొకపలము చొప్పున గ్రహించి ఒక ద్రోణము జలమునందువైచి నాలవభాగము మిగులునటుల కాచిన కషాయమునందును ఒకసారి భావనచేసి ఉశిరికవరుగు, దుష్టుపువేరు త్రికటుకములు ఈ యైదును ఒక్కొకటి రెండేసిపలములు, నేలగుమ్ముడుగడ్డ ఒకపలము, తాలిసపత్రి నాలుగుపలములు, చక్కెర పదునారుపలములు, వెదురుప్పు, అకుపత్రి, నాగకేసరములు, లవంగపట్ట, యాలకులు వీనిని ప్రత్యేకము ఒక్కొకపలము చొప్పునను గ్రహించి సూక్ష్మచూర్ణముచేసి పై శిలాజతునందు కలిపి నెయ్యి నాలుగు పలములు, నూనె రెండు పలములు, తేనె ఎనిమిదిపలములును చేర్చి బాగుగమర్దించి కర్షప్రమాణము గుటికలుచేసి ప్రాతఃకాలమునందుగాని భోజనాత్పూర్వముగాని పెసలకట్టు, జాంగలమాంసరసము, కాచి చల్లార్చిననీరు, తేనె, మద్యము, వీనిలో దేని అనుపానముతోనైనను ఒక గుటికను సేవించుచు లఘ్వాహారమునుగాని, ఆవుపాలనుగాని ఆహారముగ నుపయోగించుచుండిన శరీరమునకు మన్మథునివంటి సౌందర్యము పుష్టి ఇవి కలుగును. మఱియు నీ యౌషధము శోఫ, గ్రంథులు, మంథరజ్వరము, వణకు, వాంతి, పాండురోగము, శ్లీపదము, ప్లీహము, అర్శస్సు, ప్రదరము, ప్రమేహము, ప్రమేహపిటికలు, అశ్మరి, శర్కరాశ్మరి, హృద్రోగము, అర్బుదము, వృద్ధి, విద్రధి, యకృద్రోగము, వాతజన్య యోనిరోగములు, ఊరుస్తంభము, భగందరము, జ్వరము, తూని-ప్రతూని వాతములు, దప్పి, ప్రబలమైన వాతరక్తము, ఉదరవ్యాధి, కుష్ఠము, కిలాసకుష్ఠము, కృమిరోగములు, కాస, శ్వాస. ఉరక్షతక్షయ, రక్తపిత్తము, పానాత్యయము, ఉన్మాదము, మదము, అపస్మారము. మేదోరోగము, కార్శ్యము, జడత్వము, హాలీమకము, మూత్రకృచ్ఛ్రము ఈ రోగములను పోగొట్టి ముదిమిచేతగాని అకాలముగగాని నెఱసిన వెండ్రుకలను తుమ్మెదరెక్కలవలె నల్లగనగునటులచేసి శరీరమును బలముగలదిగను రోగరహితముగనుచేసి నూర్గురు స్త్రీలతో రమించు శక్తినికలుగజేయును. మందబుద్ధియైనను అజ్ఞానాంధుడైనను ఈ యౌషధసేవన వలన వాక్పటుత్వముగలిగి గ్రహణధారణ శక్తులు కలవాడగును. ఈ యౌషధ సేవనవలన శివసామీప్యమును ముక్తియును గలుగును, ఇట్టి ప్రభావముగల శివగుటికను ఎవడు సేవించకుండును?

లఘుశివగుటికా

మూ. కౌటజ త్రిఫలా నిమ్బ పటోల ఘన నాగరైః
భావితాని దశాహాని రసై ర్ద్విత్రిగుణానిచ. ౧౦౫.

శిలాజతుపలాన్యష్టౌ తావతీసితశర్కరా
త్వక్క్షీరీ పిప్పలీ ధాత్రీ కర్కటాఖ్యా న్పలోన్మితాః. ౧౦౬.

నిదిగ్ధిఫలమూలాభ్యాం పలంయుఞ్జ్యా త్త్రిజాతకాత్
మధుత్రిపలసంయుక్తాన్కుర్యా దక్షసమా న్గుడాః. ౧౦౭.

దాడిమామ్లపయఃక్షీర రసయూషసురాసవాన్
తం భక్షయిత్వా ఽనుపిబే న్నిరన్నో హితభక్ష్యభుక్. ౧౦౮
పాణ్డు కుష్ఠ జ్వర ప్లీహ తమకార్శో భగందరమ్
నాశయే న్మూత్రకృచ్ఛ్రాణి మూత్రసాన విబన్ధనాత్. ౧౦౯
యద్యత్ర యోజితం యేన కాన్తలోహం తథాఽభ్రకమ్
పలంపలంచమిలితే తదాస్యా త్కిమతఃపరమ్. ౧౧౦
తీవ్రదుఃఖప్రదం పాణ్డుం ప్రమేహం సపరిగ్రహమ్
రాజరోగశ్చ వ్యాధీంశ్చ జయేదితి కిమద్భుతమ్. ౧౧౧

తా:—కొడిశపాలగింజలు, త్రిఫలములు, వేపపట్ట చేమపాట్ల, తుంగముస్తలు, శుంఠి వీని కషాయములలో నొక్కొకదానిచే ఇరువది లేక ముప్పదిదినములు భావనలు చేయబడిన శిలాజతు యెనిమిదిపలములు, తెల్లచక్కెర యెనిమిది పలములు, వెదురుప్పు, పిప్పళ్లు, ఉశిరికవరుగు, కర్కాటకశృంగి, వాకుడువేరు, వాకుడుపండ్లు, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి వీని చూర్ణములు ప్రత్యేక మొక్కొక పలము, తేనె మూడుపలములు వీనినన్నిటి నొకటిగచేర్చి మర్దించి అక్షపరిమాణ గుటికలనుచేసి భోజనాత్పూర్వము పుల్లదానిమ్మ రసము, నీరు. పాలు, మాంసరసము, పెసలు మొదలగు వాని యూషములు, కల్లు, ఆసవము, వీనిలో దేని యనుపానముతోనైనను సేవించుచు హితాహారమును భుజించుచుండిన యెడల పాండు, కుష్ఠము, జ్వరము, ప్లీహరోగము, తమకశ్వాసము, అర్శస్సు, భగందరము, మూత్రాశయమునందలి పట్టువలన జనించిన మూత్రకృచ్ఛ్రములు నశించును.

ఈ యోగమునందు ఒక్కొకపలము కాంతభస్మమును అభ్రకభస్మమును కలిపి సేవించిన యెడల తీవ్రమైన పాండురోగము, ఉపద్రవయుక్తమైన ప్రమేహము, క్షయ మొదలగు క్రూరవ్యాధులు నశించు ననుటలో ఆశ్చర్యమేమున్నది?

సూర్యప్రభాగుటికా

మూ. దార్వీ వ్యోష విడఙ్గ చిత్రక వచా పీతా కరఞ్జా ఽమృతా
దేవాహ్వాతివిషా త్రివృ త్సకటుకా కుస్తుమ్బురుః కారవీ
ద్వాక్షారా లవణత్రయం గజకణా చవ్యం తథా పుష్కరమ్
తాలీసం కణమూల పుష్కరజటా భూనిమ్బసంజ్ఞై ర్యుతమ్. ౧౧౨

భార్గీ పద్మక జీర కోశ కుటజో దన్తీత్వచా భద్రకమ్
సర్వం కర్షసమాంశకం సుభిషజా సూక్ష్మశ్చ సఞ్చూర్ణితమ్
తద్వ త్త్వఙ్చపలంవరం గిరిజతుస్యాత్పఞ్చముష్టిః ఘురో
లోహస్యద్విపలం పలద్వయ మథో తాప్యస్య సమ్మిశ్రితమ్. ౧౧౩

క్షిప్త్వా పఞ్చపలాని శుభ్రసికతా వాంశీ పలం యోజితమ్
ఏకైకం త్రిసుగన్ధివస్తుపలికం క్షౌద్రైః ఘృతై స్నేహవత్
ఏకీకృత్య సమాంశమేవ గుటికా కార్యా సువర్ణోన్మితా
సా చ బ్రహ్మముఖామ్బుజప్రకటితా సూర్యప్రభా నామతః. ౧౧౪

శోషం కాస మురఃక్షతం సతమకం పాణ్డ్వామయం కామలామ్
గుల్మం విద్రధిపార్శ్వశూల ముదరం స్త్రీషుక్షయంచకృమీన్
కుష్ఠార్శో విషమజ్వర గ్రహణికా మూత్రగ్రహం నాశయే
ద్భుక్త్వై కాం గుటికాం ప్రహృష్టమనసా యోజ్యం యథేష్టాశనమ్.౧౧౫

నాస్త్యేతత్సమమౌషధం త్రిజగతీచక్రే హితం ప్రాణినా
ముద్దామప్రమదామదద్విరదరాట్సింహీతు సూర్యప్రభా. ౧౧౬

తా:—మ్రానిపసుపు, త్రికటుకములు, వాయువిడంగములు, చిత్రమూలము, వస, పసుపు, కానుగపట్ట, తిప్పతీగ, దేవదారు, అతివస, తెగడ, కటుకరోహిణి, ధనియాలు, నల్లజిలకర, సర్జక్షారము, యవక్షారము. సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, గజపిప్పళ్ళు, చవ్యము, తెల్లతామర పూలు, తాలిసపత్రి, మోడి, పుష్కరమూలము, నేలవేము, భారంగి, పద్మకాష్ఠము, జిలకర, జాపత్రి, కొడిశపాలపట్ట, దంతీమూలము, లవంగపట్ట, భద్రముస్తలు వీనిని ప్రత్యేకమొకకర్షముచొప్పున గ్రహించి సూక్ష్మచూర్ణముగావించి శుద్ధశిలాజతు, శుద్ధగుగ్గులు, ఇవిఅయిదేసిపలములు, లోహభస్మము, స్వర్ణమాక్షిక భస్మము ఇవిరెండేసిపలములు, తెల్లచక్కెర ఐదుపలములు, వెదురుప్పు, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి వీని చూర్ణములు ఒక్కొకపలము, వీనినన్నిటి నొకటిగచేర్చి వలయునంత తేనెను నేతినికలిపి మర్దించి కర్షపరిమాణ గుటికలనుచేసి యుంచుకొనవలయును. బ్రహ్మ ప్రోక్తమైన ఈ సూర్య ప్రభాగుటిక క్షయ, కాస, ఉరక్షతము, తమకశ్వాసము, పాండు, కామల, గుల్మము, విద్రధి, పార్శ్వశూల, ఉదరవ్యాధి స్త్రీలనుబాధించు ధాతుక్షయ, కృమి, కుష్ఠము, అర్శస్సు, విషమజ్వరము, గ్రహణి, మూత్రబంధము ఈ రోగములను పోగొట్టును. ఈ యౌషధము సేవించువారు ఒక్కొక గుటికను ప్రత్యహము సేవించుచు సంతుష్టచిత్తులై స్వేచ్ఛాహారములను భుజించుచుండవలయును. ప్రాణిహితకరమగు నీ సూర్య ప్రభా గుటికకు సమమగు ఔషధము వేరొండు ముల్లోకములందును లేదు. మదించిన స్త్రీలగర్వమనుగజమునకు సింహమువంటిది.

బలాద్యంఘృతమ్

మూ. బలా శ్వదంష్ట్రా బృహతీ కలశీ ధావనీ స్థిరా
నిమ్బః పర్పటకం ముస్తం త్రాయమాణం దురాలభా
కృత్వా కషాయం పేషార్థం దద్యా దామలకీం సటీమ్
ద్రాక్షాం పుష్కరమూలఞ్చ మేదా మామలకానిచ. ౧౧౭

ఘృతం పయశ్చ తత్సిద్ధం సర్పి ర్జ్వరహరం పరమ్
క్షయకాసప్రశమనం శిరఃపార్శ్వరుజాపహమ్. ౧౧౯

తా:—బలామూలము, పల్లేరు, ములక, కోలపొన్న, వాకుడు, ముయ్యాకుపొన్న, వేపపట్ట, పర్పాటకము, తుంగగడ్డలు కలుక్రానుగ, దురదగొండివేళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి నాలుగింతలజలమునందు వైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి. కషాయమునకు నాలవవంతు ఘృతమును, ఘృతమునకు నాలవవంతు నేల ఉశిరిక, కచోరాలు, ద్రాక్ష, పుష్కరమూలము, మేద, ఉసిరికవరుగు వీనియొక్క కల్కమును, ఘృతమునకు నాలుగింతలు క్షీరమును చేర్చి ఘృతపక్వముగ కాచవలయును. ఈ ఘృతము జ్వరము, క్షయ, కాస, శిర శ్శూల, పార్శ్వశూల ఈ వ్యాధులను పోగొట్టును: చక్రపాణిదత్తుడు ఈ యోగమునందు కషాయమును క్షీరమును ఘృతమునకు రెండింతలు చేర్చుకొనుమని చెప్పెను.

కోలాద్యం ఘృతమ్

మూ. కోలలాక్షారసే తద్వ త్క్షీరాష్టగుణసాధితమ్
కల్కై ర్విడఙ్గ దార్వీ త్వ గ్ద్రాక్షాక్షోటఫలాన్వితైః. ౧౨౦

ఘృతం ఖర్జూరమృద్వీకా మధుకై స్సపరూషకైః
సపిప్పలీకం వైస్వర్య కాస శ్వాస జ్వరాపహమ్. ౧౨౧

తా:—ఘృతము ఒకభాగము, రేగుపండ్లకషాయము, లాక్షారసము ఇవి నాలుగేసిభాగములు, ఆవుపాలు యెనిమిదిభాగములు, వాయువిడంగములు, మానిపసుపు, లవంగపట్ట, ద్రాక్ష, కొండగోగుపండ్లు లేక అక్రోటుపండ్లు, ఖర్జూరపుపండ్లు, పెద్దద్రాక్ష, అతిమధురము, చిట్టీతపండ్లు, పిప్పళ్ళు, వీని కల్కమును ఘృతమునకు నాల్గవవంతును చేర్చి ఘృతపక్వముగకాచి బలానుసారముగ సేవించవలయును. ఇయ్యది స్వరభేదము, కాస, శ్వాస, జ్వరము వీనిని పోగొట్టును.

గోక్షురాద్యంఘృతమ్

మూ. శ్వదంష్ట్రాం సదురాలభాం చతస్రఃపర్ణినీ ర్బలామ్
భాగా న్పలోన్మితా న్కృత్వా పలం పర్పటకస్యచ. ౧౨౨

పచే ద్దశగుణేతోయే దశభాగావశేషితే
రసేపూతేతు ద్రవ్యాణా మేషాం కల్కా న్సమావపేత్. ౧౨౩

సటీపుష్కరమూలానాం పిప్పలీత్రాయమాణయోః
ఆమలక్యాఃకిరాతానాం తిక్తస్య కటుకస్యచ. ౧౨౪

ఫలానాం సారివాయాశ్చ సుపిష్ట్వా కర్షసమ్మితాన్
తై స్సాధయే ద్ఘృతప్రస్థం క్షీరం ద్విగుణితం భిషక్ ౧౨౫
జ్వరం దాహం తమ శ్శ్వాసం కాసం పార్శ్వ శిరోరుజమ్
తృష్ణాం ఛర్ది మతీసార మేతత్సర్పిర్వ్యపోహతి. ౧౨౬

తా:—పల్లేరు, దురదగొండివేళ్ళు, కోలపొన్న, ముయ్యాకుపొన్న, అడవిపెసర, అడవిమినుము బలామూలము, పర్పాటకము వీని ప్రత్యేకము ఒక్కొకపలము వంతున గ్రహించి పదింతల నీటియందు వైచి పదియవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందొక ప్రస్థము ఘృతమును రెండు ప్రస్థములపాలును, కచ్చోరాలు, పుష్కరమూలము, పిప్పళ్ళు, కలుగ్రానుగ, ఉశిరికవరుస. నేలవేము, చేదుపొట్ల, కటుకరోహిణి, త్రిఫలములు, సుగంధపాల వీని ప్రత్యేకమొక కర్షముచొప్పున గ్రహించి చేయబడిన కల్కమును చేర్చి ఘృతపక్వముగ కాచి బలానుసారముగ సేవించవలయును. ఇయ్యది జ్వరము, దాహము, చీకటులు క్రమ్మినటులుండుట, శ్వాస, కాస, పార్శ్వశూల, శిరశ్శూల, దప్పి, వాంతి, అతిసారము వీనిని పోగొట్టును.

జీవన్త్యాదిఘృతమ్

మూ. జీవన్తీం మధుకం ద్రాక్షాం ఫలానికుటజస్యచ
సటీ పుష్కరమూలఞ్చ వ్యాఘ్రీం గోక్షురకం బలామ్. ౧౨౭

నీలోత్పలంచా ఽఽమలకీం త్రాయమాణాం దురాలభామ్
పిప్పలీఞ్చ సమాం పిష్ట్వా ఘృతం వైద్యో విపాచయేత్. ౧౨౮
ఏత ద్వ్యాధిసమూహస్య రోగరాజస్య దుర్జయమ్
రూప మేకాదశవిధం సర్పి రగ్ర్యం వ్యపోహతి. ౧౨౯

తా:—మదుబాల, అతిమధురము, ద్రాక్ష, కొడిశపాలగింజలు, కచోరాలు, పుష్కరమూలము, వాకుడువేళ్ళు, పల్లేరు, బలామూలము, నల్లకలువ, ఉశిరిక, కనుకాక్రియగ, దురదగొండివేళ్ళు, పిప్పళ్ళు వీని సమభాగములుగ గ్రహించి కల్కము చేసి కల్కమునకు నాలుగింతలు ఘృతమును ఘృతమునకు నాలుగింతలు నీటిని చేర్చి ఘృతపక్వముగ కాచవలయును. ఈ ఘృతము దుస్సాధ్యమైనట్టియు ఏకాదశ రూపములతోకూడినట్టియు క్షయను పోగొట్టును.

చన్దనాది తైలమ్

మూ. చన్దనా మ్బు నఖం కుష్ఠం యష్టీ శ్శైలేయ పద్మకమ్
మఞ్జిష్ఠా సరలం దారు శట్యేలా జాతి కేసరమ్. ౧౩౦

పత్రిం బిల్వ ముశీరఞ్చ కఙ్కోలం చన్దనామ్బుదమ్
హరిద్రే సారిబే తిక్తా లవఙ్గాగురుకుఙ్కుమమ్. ౧౩౧

త్వగ్రేణునలికాచైభి స్తైలం మస్తు చతుర్గుణమ్
లాక్షారససమం సిద్ధం గ్రహఘ్నం బలవర్ణకృత్. ౧౩౨

అపస్మార జ్వరోన్మాద కృత్యాలక్ష్మీవినాశనమ్
ఆయుఃపుష్టికరంచైవ వశీకరణ ముత్తమమ్
విశేషాత్క్షయరోగఘ్నం రక్తపిత్తహరం పరమ్ ౧౩౩

తా:—చందనము, కురువేరు, నఖముచిప్పలు, చెంగల్వకోష్టు, అతిమధురము, శిలారసము, పద్మకాష్ఠము, మంజిష్ఠ, సరళదేవదారు, దేవదారు, కచ్చోరాలు, ఏలకులు, జాపత్రి, నాగకేసరాలు, ఆకుపత్రి, మారేడుగుజ్జు, వట్టివేరు, తక్కోలాలు, రక్తచందనము, తుంగగడ్డలు, పసుపు, మానిపసుపు, నల్లసుగంధిపాల, తెల్లసుగంధిపాల, కటుకరోహిణి, లవంగాలు, అగరు, కుంకుమపువ్వు, లవంగపట్ట, రేణుకలు, కిక్కిసగడ్డి, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి కల్కముచేసి, కల్కమునకు నాలుగింతలు తైలమును, తైలమునకు నాలుగింతలు దధిమస్తును, తైలమునకు సమముగ లాక్షారసమును చేర్చి తైలపక్వముగకాచి పానాభ్యంగాదులయం దుపయోగించవలయును. ఇయ్యది గ్రహబాధ, అపస్మారము, జ్వరము, ఉన్మాదము, కృత్య (ప్రయోగము) దారిద్ర్యము, క్షయరోగము, రక్తపిత్తము వీనిని పోగొట్టి శరీరబలము, కాంతి, ఆయువు, పుష్టి, వశీకరణము వీనిని కలిగించును.

జ్వరప్రకరణమునందు చెప్పబడిన మధ్యమలాక్షాదితైలము, చందన బలా లాక్షాదితైలము, అశ్వగంధాదితైలము, వీనిని క్షయవ్యాధియందును ఉపయోగించవలయును.

లక్ష్మీవిలాసతైలము

మూ. ఏలా శ్రీఖణ్డ రాస్నా జతు నఖ శశినః కోలకంచాథ ముస్తా
బాలత్వ గ్దారు కృష్ణాగురు తగర జటా కుష్ఠ మేతత్సమాంశమ్
త్రైగుణ్యం కాలరాలం సుదృఢడమరుకాయన్త్రిత స్సిద్ధ మేత
త్తైలం పుష్పైశ్చ భావ్యం పరిమలమిలితం నామతో గన్ధతైలమ్. ౧౩౪

ఏత ల్లక్ష్మీవిలాసం ప్రజయతి జగతీనాయకై స్సత్ప్రయుక్తమ్
యుక్త్యా నానాచరోగా న్నిఖిలగదహరం వాతసఙ్ఘాతహన్తృ
పీతం తామ్బూలవల్లీదలయుత మమలం జాఠరంవహ్నిమిద్ధమ్
కుర్యా ద్దుర్నామ దద్రుక్షయ మపి నితరా మఙ్గసమ్మర్దనేన. ౧౩౫

తా:—ఏలకులు, చందనము, రాస్న, లక్క, నఖము విప్పలు, పచ్చకర్పూరము, తక్కోలాలు తుంగగడ్డలు, కురువేరు, లవంగపట్ట, దేవదారు, కృష్ణాగరు, గ్రంథితగరము, జటామాంసి, చెంగల్వకోష్టు ఇవి ఒక్కొకభాగము, సర్జరసము మూడుభాగములు, వీని నన్నిటిని సుగంధతైలములను తీయునటుల డమరుకయంత్రముద్వారా తైలమును గ్రహించి సుగంధపుష్పములచే భావనలుచేయవలయును. ఇయ్యది సుగంధ ద్రవ్య సిద్ధమగుటచే గంధతైలమనికూడ వ్యవహరింపబడుచున్నది. దీనిని అభ్యంగాదులయందుపయోగించినయెడల వాతరోగములు మొదలగు నానా వ్యాధులు నశించును. దీనిని తమలపాకులపై బిందువులను వైచి నమలినయెడల అగ్నిదీప్తి కలుగును. దీనిని శరీరముపై మర్దనము చేసికొనినయెడల దద్రు, కుష్ఠము, క్షయవ్యాధి ఇవి నశించును. అర్శస్సు పై పూసినయెడల మాంసాంకురములు నశించును.

ద్రాక్షాసవః

మూ. మృద్వీకాయా స్తులార్ధన్తు ద్విద్రోణేఽపాం విపాచయేత్
పాదశేషే కషాయేచ పూతశీతే ప్రదాపయేత్. ౧౩౬

గుడస్యద్వితులాం మాసీం ధాతక్యా ఘృతభాజనే
విడఙ్గం ఫలినీ కృష్ణా త్వ గేలా పత్ర కేసరమ్. ౧౩౭

మరిచంచ భిష క్చూర్ణం సమ్యగ్దత్వా విచక్షణః
క్షిపేచ్చ పలికై ర్భాగైః స్థాపయేచ్చైవ తద్దినే. ౧౩౮

తతో యథాబలం పీత్వా కాసశ్వాసగలామయాన్
హన్తి యక్ష్మాణ మత్యుగ్ర మురస్సన్ధానకారకమ్ ౧౩౯

చతుర్థభాగాం ద్రాక్షాయా ధాతకీ మత్రి కేచన
ప్రయచ్ఛన్తి తతో వీర్య మేతస్యోచ్చైః ప్రజాయతే. ౧౪౦

తా:—ఏబదిపలముల పెద్ద ద్రాక్షను రెండు ద్రోణముల నీటియందు వైచి నాల్గవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి చల్లారినపిమ్మట నేతితో మాగినకుండలోపోసి అందు ఇన్నూరు పలముల బెల్లమునుకలిపి పిమ్మట రెండుసడవములు ధాతకీపుష్పము, వాయువిడంగములు, ప్రేంకణము, పిప్పళ్ళు, లవంగపట్ట, ఏలకులు. ఆకుపత్రి, నాగకేసరాలు, మిరియాలు వీనిని ఒక్కొకపలము వంతునను వైచి సంధిబంధనముగావించి ఒక మాసము గాలిలేని ప్రదేశమునందుంచి పిమ్మట ఆసవమును గ్రహించి బలానుసారముగ సేవించవలయును. ఇయ్యది కాస, శ్వాస, కంఠరోగము, తీవ్రమగుక్షయ, ఉరక్షతము, వీనిని పోగొట్టును. కొందరు యీ యోగమునందు ఔషధము వీర్యవంతముగనుండుటకై ద్రాక్షలో నాలవవంతు (12½ పలములు) ధాతకీ కుసుమమును చేర్చుచున్నారు.

పిప్పల్యరిష్టః

మూ. పిప్పలీ లోధ్ర మరిచ పాఠా ధాత్ర్యేలవాలుకైః
చవ్య చిత్రక జన్తుఘ్న క్రముకోశీర చన్దనైః. ౧౪౧

ముస్తా ప్రియఙ్గు లవలీ హారిద్రా మిసిపల్లవైః
పత్ర త్వ క్కుష్ఠ తగరై ర్నాగకేసర సంయుతైః. ౧౪౨

భాగై స్స్యా దర్ధపలికై ర్ద్రాక్షాం షష్టిపలాం క్షిపేత్
పలాని దశ ధాతక్యా గుడస్యచ శతత్రయమ్. ౧౪౩

తోయార్మణద్వయే సిద్ధం భవత్యేత త్సుఖావహమ్
గ్రహణీ పాణ్డురోగార్శః కార్శ్య గుల్మోదరాపహః
పిప్పల్యాది రరిష్టోఽయం క్షయక్షయకరః పరమ్. ౧౪౪

తా:—పిప్పళ్ళు, లొద్దుగపట్ట, మిరియాలు, నిషబొద్ది, ఉశిరికవరుగు, నాగుదోస, చవ్యము, చిత్రమూలము, వాయువిడంగములు, వక్కలు, వట్టివేళ్ళు, చందనము, తుంగగడ్డలు, ప్రేంకణము, ఏలకాయలు, పసుపు, అడవిసదాపవుళ్ళు, ఆకుపత్రి, లవంగపట్ట. చెంగల్వకోష్టు, గ్రంథితగరము, నాగకేసరములు, ఇవిఒక్కొకటి అర్ధపలము, ద్రాక్ష అరువదిపలములు, ధాతకీసుమములు పదిపలములు, బెల్లము మున్నూరు పలములు, వీనినన్నిటిని నేతితో మాగినకుండయందువైచి అందు రెండు ద్రోణముల జలమునుపోసి కలిపి సంధిబంధమ్ముచేసి గాలిలేని ప్రదేశమునందుంచి ముప్పది దినములు గడచిన పిమ్మట వడియగట్టి బలానుసారముగ సేవించినయెడల గ్రహణి, పాండురోగము, అర్శస్సు, కృశత్వము, గుల్మము ఉదరము, క్షయ ఈ వ్యాధులు నశించును.

ఖర్జూరాసవః

మూ. పఞ్చప్రస్థంసమాదాయ ఖర్జూరస్య విచక్షణః
ద్రోణామ్భసి పచే త్తస్య గుత్తార్య గాలయే త్తతః. ౧౪౫

కుమ్భం సుధూపితాం కృత్వా ప్రక్షిపే త్తం రసం శుభమ్
హపుషాం తామ్రపుష్పీఞ్చ కషాయే తత్ర నిక్షిపేత్. ౧౪౬

ద్వారంనిరుధ్య సుదృఢం నిక్షిపే ద్వసుధాతలే
సప్తకద్వయయోగేన సిద్ధోఽయన్త్వాసవోరసః. ౧౪౭

రోగరాజం తథా శోఫం ప్రమేహం పాణ్డుకామలాం
గ్రహణీం పఞ్చగుల్మార్శో నాశయత్యతివేగతః. ౧౪౮

తా:—అయిదు ప్రస్థములు ఖర్జూరపు పండ్లను దంచి ఒక ద్రోణము జలమునందువైచి నాలవ పాలు మిగులునటుల కాచి వడియగట్టి నేతితోమాగినదియు చందనాది సుగంధ ద్రవ్యములచే ధూపితమైనదియునగు కుండయందు పై కషాయమును పోసి బోడతరము, ధాతకీ పుష్పము ఈరెండునుచేరి పది

భాషానుసారము శేషకషాయమునకు పదియవ వంతు ఉండునటుల వైచి సంధిబంధము గావించి నేల పాతరయందుంచి పదునాలుగు దినములు గడచిన పిమ్మట ఆసవమును గ్రహించి బలానుసారముగ సేవించిన యెడల క్షయ, శోఫ, ప్రమేహము, పాండు, కామల, గ్రహణి, పంచగుల్మములు, అర్శోవ్యాధి ఈ రోగములు నశించును.

గుడూచ్యాది మోదకః

మూ. గుడూచీం ఖణ్డశఃకృత్వా కుట్టయిత్వా సుమర్దయేత్
వస్త్రేణ విధృతం తోయం స్రావయే త్త చ్ఛనైశ్శనైః. ౧౪౯

శుద్ధశఙ్ఖనిభం చూర్ణ మేతై స్సమ్మిశ్రయే ద్భిషక్
ఉశీరం వాలకం పత్రిం కుష్ఠం ధాత్రీఞ్చ మాసలీమ్. ౧౫౦

ఏలాం హరేణుకాం ద్రాక్షాం కుఙ్కుమం నాగకేసరమ్
పద్మకన్దఞ్చ కర్పూరం చన్దనద్వయమిశ్రితమ్. ౧౫౧

వ్యోషఞ్చ మధు లాజాంశ్చ అశ్వగన్ధాం శతావరీమ్
గోక్షురం మర్కటాఖ్యఞ్చ జాతీ కఙ్కోల చోరకమ్, ౧౫౨

రసాభ్రవఙ్గలోహైశ్చ సమ్మిశ్రం కారయే ద్బుధః
ఏతాని సమభాగాని ద్విగుణాఽ మృతశర్కరా. ౧౫౩

మత్స్యణ్డ్యాజ్య మధూ పేతం భక్షయే త్ప్రాత రుత్థితః
క్షయఞ్చ రక్తపిత్తఞ్చ పాదదాహ మసృగ్దరమ్. ౧౫౪

మూత్రాఘాతం మూత్రకృచ్ఛ్రం వాతకుణ్డలికాం తథా
నిహన్యాచ్చ ప్రమేహాంశ్చ సోమరోగఞ్చ దారుణమ్.
రసాయనమివర్షీణా మమృతంవాఽమృతాన్ధసామ్. ౧౫౫

తా:—ముదురు తిప్పతీగను చిన్న తునుకలుగ తెగకొట్టి రోటిలో వైచి దంచి నీటిలో కలిపి పిసికి పిప్పిని పారవైచి ఆనీటిని వేరొక పాత్రములోనికి వడియకట్టి ఉంచినయెడల తిప్పసత్తు అడుగున దిగియుండును. పిమ్మట పై నీటిని పారబోసి అడుగుననుండు తెల్లని సత్వమును ఎండించి గ్రహించవలయును. వట్టివేళ్లు, కురు వేరు, ఆకుపత్రి, చెంగల్వకోష్టు, ఉసిరికవరుగు, నేలతాడిగడ్డలు, ఏలకులు, రేణుకలు, ద్రాక్ష, కుంకుమపువ్వు, నాగకేసరాలు, తామరగడ్డ, పచ్చకర్పూరము, రక్తచందనము, చందనము, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, అతిమధురము, వరిపేలాలు, పెన్నేరుగడ్డ, పిల్లిగడ్డలు, పల్లేరుకాయలు, పెద్ద దురదగొండిగింజలు, జాజికాయలు, తక్కోలాలు, స్పృక్కయను సుగంధద్రవ్యము శేక కచోరాలు, రససిందూరము, అభ్రకభస్మము, వంగభస్మము, లోహభస్మము, వీనన్నిటిని సమభాగములుగ

గ్రహించి చూర్ణించి ఈ చూర్ణమునకు రెండింతలు పూర్వోక్త గుడూచీసత్త్వమును కలిపి కలకండపొడి, నెయ్యి, తేనె వీని అనుపానములతో బలానుసారముగ సేవించినయెడల క్షయము, రక్తపిత్తము, అరకాళ్ళ యందలి మంట, రక్తప్రదరము, మూత్రాఘాతము, మూత్రకృచ్ఛ్రము, వాతకుండలి, ప్రమేహములు, సోమరోగము ఇవి నశించును. ఇయ్యది ఋషులకు రసాయనముగాను దేవతలకు అమృతమువలెను మానవులకు హితకరమైనదిగనుండును.

ఈ యౌషధయోగమునందు సర్వచూర్ణమునకు సమముగ ఒకసారియే కలకండ చూర్ణమును కలిపి యుంచుకొనుట సంప్రదాయముగనున్నది.

చతుర్ముఖరసః

మూ. సూతాయోఽభ్రక గన్ధకం సమలవం సూతాఙ్ఘ్రితుల్యం మృతం
స్వర్ణం సర్వమిదం నిధాయ విమలే ఖల్వే దినం మర్దయేత్
కన్యా వ్యోష వరా పునర్నవరసైః కచూర్చ లవఙ్గైః పున
ర్భావ్యం చిత్రక పద్మకైర్ఘనతరం సంవేష్ట్య ధాన్యాన్తగమ్. ౧౫౬

కుర్యాద్బ్రహ్మవినిర్మితం రసవరం యక్ష్మాపహం పుష్టిదం
వల్లం క్షౌద్ర ఫలత్రయేణ సహితం మేహాగ్నిమాన్ద్యప్రణుత్. ౧౫౭

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము లోహభస్మము, అభ్రకభస్మము ఇవి ఒక్కొక్క భాగము, స్వర్ణభస్మము పాతిక భాగము, వీని నన్నిటిని ఖల్వమునందు వైచి కలబందరసము, త్రికటుకకషాయము, త్రిఫలాకషాయము, గలిజేరురసము, దురదగొండి వేళ్ళ కషాయము, లవంగాలకషాయము, చిత్రమూలకషాయము, తామరపుష్పములరసము, వీనిచే ప్రత్యేకముగ ఒక్కొక్కదినము భావనచేసి గోళకము చేసి ఆముదపాకులతో చుట్టి మూడుదినములు ధాన్యరాశియందుంచి పిమ్మట వల్లప్రమాణ మౌషధమును త్రిఫలచూర్ణము తేనె వీనిఅనుపానముతో సేవించినయెడల యక్ష్మ, ప్రమేహము, అగ్నిమాంద్యము ఈరోగములు నశించి శరీరపుష్టికలుగును. ఇయ్యది బ్రహ్మనిర్మితమైనందున చతుర్ముఖరసమనబడుచున్నది,

రత్నగర్భపోటలీరసః

మూ. రసం వజ్రం హేమ తారం నాగం లోహం తథాఽభ్రకమ్
తుల్యాంశం మారితం యోజ్యం ముక్తా మాక్షిక విద్రుమమ్, ౧౫౮

రాజావర్తశ్చ వైక్రాన్తం గోమేదం పుష్పరాగకమ్
శఙ్ఖశ్చ తుల్యతుల్యాంశం సప్తాహం చిత్రకద్రవైః. ౧౫౯

మర్దయిత్వా విచూర్ణ్యాథ తేనాఽఽపూర్య వరాటకాన్
టఙ్కణం రవిదుగ్ధేన పిష్ట్వా తన్ముద్రణాం చరేత్. ౧౬౦
మృద్భాణ్డే తా న్సుసంయన్త్ర్య సమ్య గ్గజపుటే పచేత్
ఆదాయ చూర్ణయే త్తస్య గ్నిర్గుణ్డ్యా స్సప్త భావనాః. ౧౬౧
ఆర్ద్రికస్వరసై స్సప్త చిత్రకస్యైకవింశతిః
ద్రవై ర్భావ్యం తత శ్శుష్కం దేయం గుఞ్జాచతుష్టయమ్. ౧౬౨
క్షయరోగం నిహన్త్యాశు సత్యం శివఇవాన్ధకమ్
యోజయే త్పిప్పలీక్షౌద్రై స్సఘృతై ర్మరిచైశ్చ వా
పోటలీరత్నగర్భేయం సర్వరోగహరా మతా. ౧౬౩

తా:—రసభస్మము లేక రససిందూరము, వజ్రభస్మము, స్వర్ణభస్మము, రజతభస్మము, నాగభస్మము, లోహభస్మము, అభ్రకభస్మము, ముక్తాభస్మము, స్వర్ణమాక్షికభస్మము, ప్రవాళభస్మము, రాజావర్తభస్మము, వైక్రాంతభస్మము, గోమేధభస్మము. పుష్పరాగభస్మము, శంఖభస్మము, వీనినన్నిటిని సమభాగములుగ గ్రహించి చిత్రమూల కషాయముచే యేడుదినములు భావనచేసి మర్దించి చూర్ణము చేసి పచ్చనిరంగుగల గవ్వలలోనింపి వెలిగారమును జిల్లేడు పాలతో నూరి గవ్వలముఖములను మూసి శరావసంపుటమునందుంచి గజపుటము వేయవలయును. చల్లారినపిమ్మట ఔషధమును గ్రహించి చూర్ణించి వావిలాకురసము, అల్లపురసము వీనిచే నేడేసి భావనలును చిత్రమూలకషాయముచే నిరువదియొక్క భావనలును చేసి యెండించి నాలుగు గురిగింజలయెత్తు ఔషధమును పిప్పలిచూర్ణము, తేనె వీనియనుపానముతోగాని మిరియాలచూర్ణము నెయ్యి వీనిఅనుపానముతోగాని సేవించవలయును ఈరత్నగర్భపోటలీరసము క్షయరోగమును ఈశ్వరుడు అంధకాసురుని సంహరించినట్లు నశింపజేయును. మఱియు సమస్తవ్యాధులను హరించును.

రాజమృగాఙ్కః

మూ. రసభస్మత్రిభాగశ్చ భాగైకం హేమభస్మకమ్
మృతతామ్రస్య భాగైకం శిలాగన్ధకతాలకమ్. ౧౬౪
ప్రతిభాగద్వయం శుద్ధ మేకీకృత్య విచూర్ణితమ్
వరాటాన్పూరయే త్తేన అజాక్షీరేణ టఙ్కణమ్. ౧౬౫
పిష్ట్వా తేన ముఖం రుద్ధ్వా మృద్భాణ్డే సన్నిధాపయేత్
శుష్కం గజపుటే పాచ్యం చూర్ణయే త్స్వాఙ్గశీతలమ్. ౧౬౬
రసో రాజమృగాఙ్కోఽయం చతుర్గుఞ్జః క్షయాపహః
ఏకోనవింశన్మరిచై ర్ఘృతేన సహ భక్షయేత్. ౧౬౭

దశానాంపిప్పలీనాఞ్చ చూర్ణం దత్వా ప్రదాపయేత్
క్షయే కాసే జ్వరే పాణ్డౌ గ్రహణ్యా మతిసారకే. ౧౬౮

తా:—రసభస్మము మూడుభాగములు, స్వర్ణభస్మము, తామ్రభస్మము ఇవి ఒక్కొకభాగము, శుద్ధమనశ్శిల, శుద్ధగంధకము, శుద్ధతాళకము ఇవి రెండేసి భాగములు ఇటుల గ్రహించి వీనినన్నిటిని ఖల్వమునందువైచి చూర్ణించి పచ్చగవ్వలలో కూర్చి మేకపాలతో నూరినవెలిగారముచే ఆగవ్వల ముఖములనుమూసి శరావ సంపుటమునందుంచి సంధిబంధనముచేసి గజపుటము వేయవలయును. చల్లారిన పిమ్మట ఔషధమును గ్రహించి చూర్ణించి నాలుగు గురిగింజలయెత్తు ఔషధమును పదిపిప్పళ్ళు, సందొమ్మిది మిరియాలువీనిచూర్ణము నెయ్యి వీనిఅనుపానముతో సేవించవలయును. ఈయౌషధము క్షయ కాస, జ్వరము, పాండు, గ్రహణి, అతిసారము ఈవ్యాధులను పోగొట్టును.

ఈయౌషధమును శిశువులకు కఫవాతములచే జనించు శైశవాలసకము (చిన్నబిడ్డ గుణము) అను వ్యాధియందు గురిగింజ ప్రమాణము గ్రహించి తులసిస్వరసము తేనె వీని అనుపానముతో నొసంగిన యెడల వెంటనే గుణమునిచ్చును. ఇయ్యది మా యనుభవము.

రసరత్నప్రదీపాన్మృగాఙ్కః.

మూ. రసేనతుల్యం కనకం తయోస్తు సామ్యేన యుఞ్జ్యా న్నవమౌక్తికాని
రసప్రమాణో బలి1రక్షిభాగః క్షారశ్చ సర్వం తుషవారిణాతు. ౧౬౯

సమ్మర్ద్య ఘస్రంతు విధాయ గోలం దినం పచేత్తం లవణేన పూర్ణే
భాణ్డే మృగాఙ్కోఽయ మతిప్రగల్భః క్షయాగ్నిమాన్ద్యగ్రహణీగదేషు.

సాజ్యోషణాభి ర్మధుపిప్పలీభిర్వల్లోఽస్య దేయో న తతోఽధికస్తు
పథ్యం హితం శీతలమేవ యోజ్యం త్యాజ్యం సదా పిత్తకరం విదాహి.

తా:—శుద్ధరసము ఒక భాగము, స్వర్ణభస్మము ఒక భాగము, ముత్యపుభస్మము రెండుభాగములు, శుద్ధగంధకముఒకభాగము, యవక్షారము పాతికభాగము, వీనిని 2 తుషోదకముచే ఒకదినము మర్దించి గోళకముచేసి యెండించి వస్త్రముతో చుట్టి పైన మన్నుపూసి మరల యెండించి ఒక కుండలో సగమువరకు ఉప్పు బోసి దానిపై నీ గోళకమునుంచి దానిపై మరల ఉప్పును బోసి పొయిమీదబెట్టి ఒక దినమంతయు కమలాగ్నిచే వండవలయును. స్వాంగశీతలమైన పిమ్మట తీసి ఔషధమును గ్రహించి వల్లప్రమాణము ఔషధమును మిరియాలచూర్ణము నెయ్యి వీని అనుపానముతో గాని పిప్పలిచూర్ణము తేనె వీని అనుపానముతో గాని సేవించినయెడల క్షయ, అగ్నిమాంద్యము, గ్రహణి ఈ రోగములు నశించును. ఈయౌషధమును గురిగింజ యెత్తు మొదలు వల్లప్రమాణమువరకు మాత్రమే ఉపయోగించవలయును. ఎట్టి

॥పా॥ 1. అగ్నిభాగః 2. తుషోదకము:- పరిభాషలో చూడుము.

అవస్థయందైనను వల్లముకంటె నెక్కువ మోతాదు నొసంగరాదు. ఈ యౌషధమును సేవించునప్పుడు పిత్తప్రకోపమును విదాహమును కలిగించు పదార్థములను త్యజించి శీతకరమైన వస్తువులనే భుజించవలయును. ఈ యోగమునందు మూలమున "అబ్ధిభాగః క్షారశ్చ" అనుచోట వైద్య చింతామణియందు "అగ్నిభాగః క్షారశ్చ" అని యుండుటచే ఆంధ్రదేశ వైద్యులుకొందరు అగ్నిశబ్దమునకు మూడుభాగము లనియు క్షారశబ్దమునకువెలిగారమనియు అర్థము గ్రహించి అట్టులనే ఉపయోగించుచున్నారు.

రాజమృగాఙ్కోన్యః వైద్యవిలాసాత్.

మూ. రసబలితపనీయం యోజయే త్తుల్యభాగమ్
తదను యుగలభాగం మౌక్తికానాం శుభానామ్
యవజచరణయుక్తం మర్దయే త్సర్వమేత
ద్దినమపి తుషవారాగోలకం లఘ్వమతే). ౧౭౨
విధాయ ముద్రాం విదధీత భాణ్డేమల్ల్యాం సముద్రే లవణేనపూర్ణే
దినం పచేచ్చారుమృగాఙ్కనామా క్షయాగ్నిమాన్ద్యగ్రహణీవికారే.
యోజ్య స్సదా వల్లిజసర్పిషావాకృష్ణామధుభ్యాం సతతం త్రిగుఞ్జః
వర్జ్యం సదా పిత్తకరం హి వస్తు లోకేశవ త్పథ్యవిధి ర్నిరుక్తః. ౧౭౪

తా:—శుద్ధరసము శుద్ధగంధకము, స్వర్ణమాక్షికభస్మము ఇవి ఒక్కొక్క భాగము, ముత్యపు భస్మము రెండుభాగములు, యవక్షారము పాతికభాగము వీనిని తుషోదకముచే ఒకదినము మర్దించి గోళకముచేసి యెండించి వస్త్రముతో చుట్టి పైన మన్నుపూసి మరల యెండించి ఒక కుండలో సగమువరకు ఉప్పుపోసి దానిపై ఈగోళకమునుంచి దానిపై మరలఉప్పునుపోసి పొయిమీదపెట్టి ఒక దినమంతయు కమలాగ్నిచే వండవలయును స్వాంగశీతలమైన పిమ్మట తీసి ఔషధమును గ్రహించి వల్లప్రమాణము ఔషధమును మిరియాలచూర్ణము నెయ్యి వీని అనుపానముతో గాని, పిప్పలిచూర్ణము తేనె వీని అనుపానముతో గాని, సేవించినయెడల క్షయ, అగ్నిమాంద్యము, గ్రహణి ఈరోగములు నశించును. ఈ యౌషధమును గురిగింజయెత్తు మొదలు వల్లప్రమాణమువరకు మాత్రమే ఉపయోగించవలయును ఎట్టి అవస్థయందైనను వల్లముకంటె నెక్కువ మోతాదు నొసంగరాదు ఈ యౌషధమును సేవించునపుడు పిత్తప్రకోపమును విదాహమును కలిగించు పదార్థములను త్యజించి శీతకరమైన వస్తువులనే భుజించవలయును. మఱియు లోకనాథ రసమునకు చెప్పబడిన పథ్యమునే ఆచరించవలయును.

నవరత్నరాజమృగాఙ్కః

మూ. సూతం గన్ధకహేమతారరసకం వైక్రాన్త కాన్తాయసమ్
వజ్రం నాగ పవి ప్రవాల విమలా మాణిక్య గారుత్మతమ్
తాప్యం మౌక్తిక పుష్పరాగ జలజం వైడూర్యకం శుల్బకమ్
శుక్తిస్తాలకమభ్ర హిఙ్గుల శిలా గోమేద నీలం సమమ్. ౧౭౫

గోక్షూరైః ఫణివల్లి సింహావదనా ముణ్డీ కణా చిత్రకై
రిక్షు చ్ఛిన్నరుహా హరప్రియజయాద్రాక్షావరీజద్రవైః
శోఫఘ్నీ శతపత్రికా మధుజలై స్సచ్ఛాల్మలీధాతకీ
జాతీ సస్య బలాచతుష్టయ జలత్వగ్దేవపుష్పద్రవైః. ౧౭౬

కఙ్కోలై ర్మదనాగకేసరజలై ర్భావ్యం పృథక్సప్తధా
భాణ్డేసిన్ధుభృతే మృగాఙ్కవదయంపాచ్యః క్రమాగ్నా దినమ్
భూయః ప్రాక్సముదాహృతై ర్ద్రవచయై స్తం భావయేత్పూర్వవత్
పశ్చా త్తుల్యవిభాగశీతలరజఃకస్తూరికాభావనా. ౧౭౭

గోప్యాద్గోప్యతరం రసాయనమిదం శ్రీశఙ్కరేణోదితమ్
గుఞ్జాసిన్ధుయుతం కణామధుయుతం శోఫే సపాణ్డ్వామయే
వాతవ్యాధి ముపద్రవై శ్చసహితం మేహం స్తథా వింశతిమ్
సంయోజ్యశ్చ హారీతకీగుడయుతం వాతాస్రకే దుర్జయే. ౧౭౮

గమ్భీకేచ గుడూచిసత్త్వ చపలా క్షౌద్రస్తు సంయోజిత
స్త్వాధ్మానారుచి శూల మాన్ద్య కసనాపస్మార వాతోదరాన్
శ్వాసా న్సఙ్గ్రహణీ హలీమక మథో సర్వజ్వరాన్నాశయే
ద్ధాతూన్పోషయతి క్షయం క్షపయతి శ్యామాశతం యావనమ్. ౧౭౯

ప్రౌఢాటోపయుతం కరోతి సహసా తారుణ్యగర్వోజ్ఝితమ్
సిద్ధో రాజమృగాఙ్కఏష జయతి స్వస్వాను పానై ర్గదాన్ ౧౮౦

తా: —శుద్ధరసము, శుద్ధగంధకము, స్వర్ణభస్మము, రజతభస్మము. శుద్ధకఫరి, వైక్రాంతభస్మము, కాంతభస్మము, లోహభస్మము, వంగభస్మము, నాగభస్మము, వజ్రభస్మము. ప్రవాళభస్మము, తారమాక్షికభస్మము, మాణిక్యభస్మకము, గరుడపచ్చలభస్మము, స్వర్ణమాక్షికభస్మము, మౌక్తికభస్మము, పుష్పరాగభస్మము, శంఖభస్మము, వైడూర్యభస్మము, తామ్రభస్మము, ముత్యపుచిప్పలభస్మము, శుద్ధతాళకము, అభ్రకభస్మము, శుద్ధహింగుళము, శుద్ధమనశ్శిల, గోమేధభస్మము, నీలమణిభస్మము వీనిని సమభాగములుగ గ్రహించి మొదట రసగంధకములను కజ్జలిచేసి పిమ్మట హింగుళము, తాళకము, మనశ్శిల, కఫరి వీని నొక్కొకదానిని వేయుచు బాగుగ మర్దించి తరువాత భస్మముల నన్నిటిని, అందు చేర్చి మర్దించి పల్లేరు కషాయము, తమలపాకుల రసము, అడ్డరపురసము, బోడశరము, పిప్పళ్ళు, చిత్రమూలము, వీని కషాయములు, చెఱకురసము, తిప్పతీగ కషాయము, ఉమ్మెత్తఆకురసము; బంగిఆకురసము, ద్రాక్షాకషాయము, పిల్లిగడ్డలరసము, గలిజేరురసము, సదాపాకురసము, అతిమధురకషాయము, బూరుగవేళ్ళకషాయము, ధాతకీపుష్పకషాయము, జాజికాయ, బలా, అతిబలా, మహాబలా, నాగబలా, కురువేరు, లవం

గపట్ట, లవంగాలు, తక్కోలాలు, వీని కషాయములు, కస్తూరి, నాగకేసరముల కషాయము, వీనిలో నొక్కొక్కదానిచే ఏడేసి భావనలు చేసి గోళకముచేసి యెండించి లవణ భాండమునందుంచి మృగాంక రసమునువండినటుల నొకదినమువండి స్వాంగశీతమున గ్రహించి మరల పూర్వోక్తద్రవ్య ద్రవములచే నొక్కొక్కదానిచే నేడేసి భావనలుచేసి కస్తూరి పచ్చకర్పూరము వీనిని సమభాగములుగ గ్రహించి ఈరెంటిచే ఒకభావనచేసి నాలుగుగురిగింజలయెత్తుఔషధము పిప్పలిచూర్ణము తేనె వీనిఅనుపానముతో సేవించినయెడల వాపు, పాండువ్యాధి, ఉపద్రవసహితమైనవాతవ్యాధులు, వింశతి ప్రమేహములునశించును. మఱియు నీయౌషధమును కరక్కాయచూర్ణము బెల్లము వీని యనుపానముతో సేవించినయెడల ఉత్తాన వాత రక్తమును, తిప్పసత్తు, పిప్పలిచూర్ణము, తేనె ఈ యనుపానములతో సేవించినయెడల గంభీర వాతరక్తమునుహరించును. మఱియు అనుపాన విశేషములచే నొసంగినయెడల ఆధ్మానము, అరుచి, శూల, అగ్నిమాంద్యము, కాస, అపస్మారము, వాతవ్యాధులు, ఉదరము. శ్వాస, సంగ్రహిణి, హలీమకము, సమస్తజ్వరములు.క్షయ వీని పోగొట్టి ధాతువులకు పుష్టినొసంగును,నూర్గురు స్త్రీలతో రమించు వీర్య వృద్ధిని గలిగించును. గోప్యతరమైనదీ యౌషధము శంకరునిచే చెప్పబడినది.

మహాకనకసిన్దూరరసః.

మూ. రసగన్ధకనాగాశ్చ రసకో మాక్షికాభ్రకే
కాన్త విద్రుమ ముక్తానాం వజ్రభస్మచ [1] తారకమ్. ౧౮౧

భస్మకృత్వా ప్రయత్నేన ప్రత్యేకంకర్షసమ్మితమ్
సర్వతుల్యం శుద్ధహేమభస్మ కృత్వాప్రయోజయేత్. ౧౮౨

మర్దయే త్త్రిదినం సర్వం హంసపాదీరసైర్భిషక్
తతో వై గోలకాన్కృత్వా కాచకూప్యాం వినిక్షిపేత్. ౧౮౩

రుద్ధ్వా త త్కాచకూపీఞ్చ సప్త వస్త్రేణవేష్టితామ్
తతో వై సికతాయన్త్రే త్రిదినం చోక్తవహ్నినా. ౧౮౪

పశ్చాత్తం స్వాఙ్గశీతఞ్చ పూర్వోక్త రసమర్దితమ్
వినిక్షిప్య కరణ్డేఽథ సమ్పూజ్య రసరాజకమ్. ౧౮౫

మహాకనకసిన్దూరో రాజయక్ష్మహరః పరః
పాణ్డురోగం శ్వాసకాసం కామలాగ్రహణీగదాన్. ౧౮౬

కృమిశోఫోదరావర్తగుల్మ మేహగుదాఙ్కురాన్
మన్దాగ్నిం ఛర్ది మరుచి మామశూలహలీమకాన్. ౧౮౭

---

[1] తాలకమ్ ॥పా॥

జ్వరా న్ద్వన్ద్వాదికాన్సర్వా న్సన్నిపాతాంస్త్రయోదశ
పైత్యరోగ మపస్మారం వాతరోగా న్విశేషతః. ౧౮౮

రక్తపిత్తప్రమేహాంశ్చ స్త్రీణాం రక్తస్రావాం స్తథా
వింశతిశ్లేష్మరోగాంశ్చ మూత్రరోగా న్నిహన్త్యసా. ౧౮౯

హేమవర్ణ్యశ్చ బల్యశ్చ ఆయుశ్శుక్రవివర్ధనః
మహాకనకసిన్దూరః కాశ్యపేన వినిర్మితః. ౧౯౦

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము నాగభస్మము, శుద్ధకఫరి, స్వర్ణమాక్షికభస్మము, అభ్రకభస్మము, కాంతభస్మము, ప్రవాళభస్మము, మౌక్తికభస్మము, వంగభస్మము, రజతభస్మము, వీనిని ఒక్కొకభాగముగను, స్వర్ణభస్మమును వీని కన్నిటికి సమముగను గ్రహించి హంసపాదియాకు రసముతో మూడుదినములు మర్దించి గుళికలుచేసి ఎండించి కాచకుప్పెలోపోసి కుప్పెమూతిని బిగించి యేడు చీరమన్నులిచ్చి వాలుకాయంత్రమున మూడుదినములు క్రమాగ్నులచేవండి స్వాంగశీతలముగ గ్రహించి మరల హంసపాదియాకు రసముచే మర్దించి నీడను ఆరనిచ్చి ఔషధమును పూజించి సీసాలో భద్రపరచవలయును. ఈమహాకనకసిందూరరసమును యుక్తానుపానములతో నొసంగినయెడల రాజయక్ష్మ, పాండు, శ్వాస, కాస, కామల, గ్రహణి, క్రిమిరోగము, వాపు, ఉదరము, ఉదావర్తము, గుల్మము, ప్రమేహము, అర్శస్సు, అగ్నిమాంద్యము, వాంతి, అరుచి, ఆమదోషము, శూల, హలీమకము, ద్వంద్వజాది సమస్తజ్వరములు, త్రయోదశ సన్నిపాతములు, పిత్తరోగములు, అపస్మారము, వాతవ్యాధులు, రక్తపిత్తము, ప్రమేహము, రక్తప్రదరము, కఫవ్యాధులు, మూత్రరోగములు ఇవి నశించును. కాశ్యపమహర్షిచే చెప్పబడిన నీ మహా కనకసిందూరరసము శరీరమునకు స్వర్ణమువంటి కాంతిని బలమును కలిగించునదిగను, ఆయుశ్శుక్రములను వృద్ధిచేయునదిగను ఉండును.

కనకసున్దరరసః (యోగతత్వే)

మూ. రసః కనకభాగికః కనకమాక్షిక స్తాలకః
శిలా రసక గన్ధకా రససమా స్సతుత్థా ఇమే
విమర్ద్య పయసా రవే స్సకల మేత దస్యోపరి
ద్రవైః ప్రతిదినం పృథ క్తదితి భావయే ద్బుద్ధిమాన్. ౧౯౧

జయా ముని కలిప్రియా దహన భృఙ్గ వాసోద్భవై
ర్విభావ్యచ రసై స్తత స్సుదృఢగోలకం స్వేదయేత్
మృగాఙ్కవ దథాఽఽర్ద్రకద్రవభరేణ తం సప్తధా
విమర్ద్యచ కటుత్రయామ్బుభి రయం క్షయస్యాన్తకృత్. ౧౯౨

రసః కనకసున్దరో భవతి సన్నిపాతే ఽప్యయమ్
సదాఽఽర్ద్రకరసై స్తథా పవనగుల్మశూలప్రణుత్
సవిశ్వఘృతయోజిత స్సకలమత్ర పథ్యం హితమ్
మృగాఙ్కవ దథాపరం కిమపి నైవ యోజ్యం క్వచిత్, ౧౯౩

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, స్వర్ణభస్మము, స్వర్ణమాక్షికభస్మము, శుద్ధతాళకము, శుద్ధమనశ్శిల, శుద్ధపాలతుత్థము, శుద్ధమయూరతుత్థము, వీనిని సమభాగములుగ గ్రహించి జిల్లేడు పాలతో మర్దించి పిమ్మట బంగి ఆకురసము, అవిశాకురసము, తానికాయల కషాయము, చిత్రమూలకషాయము, గుంటగలగరాకు రసము, అడ్డసరపాకురసము వీనిచే నొక్కొకదినము భావనమర్దనలు చేసి గోళకము చేసి యెండించి లవణభాండమునందుంచి రాజ మృగాంక రసమును వండినటుల పక్వము చేసి స్వాంగశీతలమున గ్రహించి అల్లపురసము, త్రికటుకషాయము వీనిచే యేడేసిదినములు మర్దించి యుంచుకొనవలయును. ఈ కనకసుందర రసమును గుంజాప్రమాణము గ్రహించి అల్లపు రసముతో నొసంగినయెడల సన్నిపాతము నశించును. శుంఠీ చూర్ణము, నెయ్యి, వీని అనుపానముతో నొసంగినయెడల వాతవ్యాధులు, గుల్మము, శూల ఈ రోగములు నశించును. ఈ యౌషధమును సేవించునపుడు మృగాంకరసమునందువలెనే పథ్యముల నాచరించవలయును.

సువర్ణభూపతిః

మూ. శుద్ధసూతం సమం గన్ధం మృతశుల్బం తయోస్సమమ్
అభ్రలోహకయో ర్భస్మ కాన్తభస్మ సువర్ణజమ్. ౧౯౪

రజతఞ్చ విషం సమ్య క్పృథ క్సూతసమం భవేత్
హంసపాదీరసై ర్మర్ద్యం దినమేకం వటీకృతమ్. ౧౯౫

కాచకుప్యాం వినిక్షిప్య మృదా సంలేపయేద్బహిః
శుష్కా సా వాలుకాయన్త్రే శనై ర్మృద్వగ్నినా పచేత్. ౧౯౬

చతుర్గుఞ్జ మితం దేయ మార్ద్రకద్రవ పిప్పలీ
క్షయం త్రిదోషజం హన్తి సన్నిపాతాం స్త్రయోదశ. ౧౯౭

ఆమవాతం ధనుర్వాతం శృఙ్ఖలావాతమేవచ
ఆఢ్యవాతం పఙ్గువాతం కఫవాతాగ్నిమాన్ద్యనుత్. ౧౯౮

కటివాతం సర్వశూలం నాశయే న్నాత్ర సంశయః
గుల్మశూల ముదావర్తం గ్రహణీ మతిదుస్తరామ్. ౧౯౯

ప్రమేహ ముదరం సర్వామశ్మరీంమూత్రవిడ్గ్రహమ్
భగన్దరం సర్వకుష్ఠం విద్రధిం మహతీం తథా. ౨౦౦
శ్వాసకాస మజీర్ణఞ్చ జ్వర మష్టవిధం తథా
కామలాం పాణ్డురోగఞ్చ శిరోరోగఞ్చ నాశయేత్. ౨౦౧
అనుపానవిశేషేణ సర్వరోగా న్వినాశయేత్
యథా సూర్యోదయే నశ్యే త్తమ స్సర్వగతం తథా
సర్వరోగవినాశాయ సర్వేషాం స్వర్ణభూపతిః. ౨౦౨

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, అభ్రకభస్మము, లోహభస్మము, కాంతభస్మము, సువర్ణభస్మము, రజతభస్మము, శుద్ధనాభి, ఇవి ఒక్కొకభాగము, తామ్రభస్మము రెండుభాగములు, వీనినన్నిటిని సంప్రదాయానుసారముగ ఖల్వమునందు వైచి మర్దించి హంసపాదిస్వరసముచే నొక దినము మర్దించి గుళికలుచేసి యెండించి గాజు కుప్పెలోపోసి యేడు చీరమన్నులుచేసి వాలుకాయంత్రమునందుంచి మృద్వగ్నిచే ఒకదినము వండి స్వాంగశీతలమున గ్రహించి నాలుగుగురిగింజల ప్రమాణము ఔషధమును పిప్పలిచూర్ణము అల్లపురసము వీని యనుపానముతో సేవించినయెడల త్రిదోష ప్రకోపముచే జనించిన క్షయ, త్రయోదశ సన్నిపాతములు, ఆమవాతము, ధనుర్వాతము, శృంఖలావాతము, ఆఢ్యవాతము, పంగువాతము, కఫవాతము, అగ్నిమాంద్యము, కటివాతము, సమస్తశూలలు, గుల్మము, ఉదావర్తము, గ్రహణి, ప్రమేహము, ఉదరము, అశ్మరి, మలమూత్రబంధము, భగందరము, సర్వకుష్ఠములు, విద్రధి, శ్వాస, కాస, అజీర్ణము, అష్టవిధజ్వరములు, కామల, పాండురోగము, శిరోరోగము ఇవి నశించును, ఈ స్వర్ణభూపతిని అనుపాన విశేషములచే నొసంగినయెడల సూర్యుండంధకారమును నశింపజేసినటుల నియ్యది సర్వరోగముల నశింపజేయును.

లక్ష్మీవిలాసః

మూ. సువర్ణ తారాభ్రక తామ్ర వఙ్గ త్రిలోహనాగామృత మౌక్తికాని
ఏతత్సమం యోజ్య రసస్య భస్మ ఖల్వే కృతంస్యా త్కృతకజ్జలీకమ్.
సుమర్దయే న్మాక్షికసత్త్వయుక్తం త చ్ఛోషయే ద్విత్రిదినఞ్చ ఘర్మే
తత్కాచకుంభోదరమధ్యగామి యత్నాత్కృతం తార్క్ష్యపుటేన పక్వమ్.
యామాష్టకం పావకమర్దితఞ్చ లక్ష్మీవిలాసో రసరాజ ఏషః
క్షయే త్రిదోషప్రభవేచ పాణ్డౌ సకామలాసర్వసమీరణేషు, ౨౦౫
శోఫ ప్రతిశ్యాయ వినష్టవీర్యం మూలామయంచైవ సశూలకుష్ఠమ్
హాత్యాగ్నిమాన్ద్యంక్షయసన్నిపాతం శ్వాసఞ్చ కాసఞ్చ హరేత్ప్రయుక్తమ్
తారుణ్యలక్ష్మీప్రతిబోధనాయ శ్రీమద్విలాసో రసరాజ ఏషః. ౨౦౬

తా:—సువర్ణభస్మము, రజతభస్మము, అభ్రకభస్మము, తామ్రభస్మము. వంగభస్మము, కాంతభస్మము, తీక్ష్ణలోహభస్మము, మండూరభస్మము, నాగభస్మము, శుద్ధనాభి, మౌక్తికభస్మము, వీనిని ఒక్కొక భాగముగను, రసభస్మము లేక రససిందూరమును వీని కన్నిటికి సమముగను గ్రహించి ఖల్వమునందువైచి బాగుగనూరి తేనెతో మర్దించి ముద్దచేసి రెండుమూడు దినములు ఎండించి గాజుకుప్పెలోబెట్టి వస్త్రమృత్తికలచేమట్టి సంధిబంధనముచేసి తార్క్ష్యపుటమిడి స్వాంగశీతలమున గ్రహించి చిత్రమూల కషాయముచే యెనిమిదియామములు మర్దించి గురిగింజ ప్రమాణము ఔషధమును యుక్తానుపానములతో సేవించినయెడల త్రిదోషజక్షయ, పాండు, కామల, సమస్తవాతరోగములు, శోఫ, ప్రతిశ్యాయము, శుక్రక్షయము, అర్శస్సు, శూల, కుష్ఠము, అగ్నిమాంద్యము, ధాతుక్షయము, సన్నిపాతము, శ్వాస, కాస, ఇవి నశించును. రసరాజమగు నీ లక్ష్మీవిలాసరసము యౌవనలక్ష్మిని వృద్ధిబొందించును.

త్రైలోక్యచిన్తామణిః

మూ. రసం వజ్రం హేమ తారం తామ్రం తీక్ష్ణాభ్రకం మృతమ్
గన్ధకం మౌక్తికం శఙ్ఖం ప్రవాలం తాలకం శిలా. ౨౦౭
శోధితఞ్చ సమం సర్వం సప్తాహం భావయే ద్దృఢమ్
చిత్రమూలకషాయేణ భానుదుగ్ధై ర్దినత్రియమ్ ౨౦౮

నిర్గుణ్డీసూరణద్రావై ర్వజ్రిదుగ్ధై ర్దినత్రయమ్.

అనేన పూరయే త్సమ్యక్పీతవర్ణా న్వరాటకాన్. ౨౦౯

టఙ్కణం రవిదుగ్ధేన పిష్ట్వా తేషాం ముఖం లిపేత్
రుద్ధ్వా భాణ్డే పుటే త్పశ్చా త్స్వాఙ్గశీతం విచూర్ణయేత్. ౨౧౦

చూర్ణతుల్యం మృతంసూతం వైక్రాన్తం సూతపాదకమ్
శిగ్రుమూలద్రవై స్సర్వం సప్తవారం విభావయేత్. ౨౧౧
చిత్రమూలకషాయేణ భావనా శ్చైకవింశతిః
ఆర్ద్రకస్య రసేనైవ భావనా స్సప్త ఏవచ
జమ్బీరై ర్మాతులుఙ్గైర్వా సప్తవారం విభావయేత్. ౨౧౨

సూక్ష్మచూర్ణం తతఃకృత్వా చూర్ణపాదాంశటఙ్కణమ్
టఙ్కణాంశం వత్సనాభం తత్సమం మరిచం క్షిపేత్. ౨౧౩

లవఙ్గం నాగరం పథ్యా కణా జాతీఫలం పృథక్
ప్రత్యేకం వత్సనాభస్య పాదాంశం చూర్ణితం క్షిపేత్. ౨౧౪

మాతులుఙ్గ్యా ఆర్ద్రికస్య రసేనైత ద్విత్రోడయేత్
చతుర్గుఞ్జామితం ఖాదే త్కణాక్షౌద్రంలిహేదను. ౨౧౫

క్షౌద్రైర్వా చాఽర్ద్రికద్రావై శ్శుణ్ఠ్యావాఽథ గుడై ర్యుతమ్
అనుపానై స్సమాయోజ్య స్సర్వరోగోపశాన్తయే. ౨౧౬

వహ్నిం దీపయతే బలంచకురుతే తేజో మహద్వర్ధతే
వీర్యంవర్ధయతే విషఞ్చహరతే దార్ఢ్యంవిధత్తేతనోః
అభ్యాసేన నిహన్తి మృత్యుపలితం పుష్టిం ప్రదత్తే నృణామ్
కాసంసూదయతే క్షయంక్షపయతే శ్వాసఞ్చనిర్నాశయేత్. ౨౧౭

వాతంవిద్రధిపాణ్డుశూల గ్రహణీ రక్తాతిసారం జయే
న్మేహప్లీహజలోదరాశ్మరితృషాశోఫం హలీమోదరమ్
లూతా కృచ్ఛ్రభగన్దరం జ్వరగణం చార్శాంసి కుష్ఠం జయే
త్సాధ్యాసాధ్యరుజో నిహన్తిచ రసస్త్రైలోక్యచిన్తామణిః. ౨౧౮

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, శుద్ధతాళకము, శుద్ధమనశ్శిల, వజ్రభస్మము, స్వర్ణభస్మము, రజతభస్మము, తామ్రభస్మము, లోహభస్మము, అభ్రకభస్మము, మౌక్తికభస్మము, శంఖభస్మము, ప్రవాళభస్మము, వీనిని సమభాగములుగ గ్రహించి సంప్రదాయానుసారముగ ఖల్వమునందు వైచి నూరి చిత్రమూలకషాయముచే ఏడుదినములును, జిల్లేడుపాలు, వావిలాకు రసము, అడవికందరసము, బొంతజెముడు పాలు వీనిచే ప్రత్యేకము మూడేసిదినములును భావనచేసి యెడించి చూర్ణించి చూర్ణమును పచ్చనిగవ్వలలోకూరి జిల్లేడుపాలతో నూరిన వెలిగారముచే గవ్వల మూతులనుమూసి శరావసంపుటమునందుంచి గజపుటము వేయవలయును. స్వాంగశీతలమైనపిమ్మట ఔషధమునకు సమముగ రసభస్మములేక రససిందూరమును, రససిందూరమునకు నాల్గవవంతు వైక్రాంతభస్మమును చేర్చి మునగవేళ్ళ కషాయముచేత యేడుదినములును చిత్రమూలకషాయముచే నిరువదియొక్కదినమును, అల్లపురసముచే ఏడుదినములును, నిమ్మపండ్ల రసముచేగాని మాజీఫలరసముచేగాని యేడుదినములును, భావనచేసి చూర్ణించి చూర్ణమునకు నాలుగవవంతు వెలిగారమును, వెలిగారమునకు సమముగ శుద్ధనాభిచూర్ణమును, నాభిచూర్ణమునకు సమముగ మిరియాల చూర్ణమును, లవంగాలు, శుంఠి, కరకవలుపు, పిప్పళ్లు. జాజికాయలు వీని చూర్ణములు ప్రత్యేకము నాభిచూర్ణములో నాల్గవవంతు ఉండునట్లులను గ్రహించి అన్నిటిని కలిపి మాజీఫలరసము అల్లపురసము వీనిచే బాగుగమర్దించి నాలుగుగురిగింజలప్రమాణము ఔషధమును పిప్పలిచూర్ణము తేనె వీనితోగాని కేవలము తేనెతోగాని అల్లపురసముతోగాని, శుంఠీచూర్ణము బెల్లము వీనితోగాని సేవించవలయును. ఈయౌషధము జఠరాగ్ని, శరీరబలము, తేజస్సు, వీర్యము దార్ఢ్యము, వీనిని వృద్ధిపొందించును. విషదోషమును పోగొట్టును నిరంతర సేవన వలన అకాలమృత్యువు, ముసలితనము వీనిని రాకుండజేయును. మరియు కాస, క్షయ, శ్వాసము, వాతము, విద్రధి, పాండురోగము, శూల, గ్రహణి, రక్తాతిసారము, మేహము,

ప్లీహము, జలోదరము, ఆశ్మరి, దప్పి, వాపు, హలీమకము, ఉదరము, లూతవిషము, మూత్రకృచ్ఛ్రము, భగందరము సర్వజ్వరములు అర్శస్సు, కుష్ఠము మొదలగు సాధ్యాసాధ్య వ్యాధులను పోగొట్టి శరీరపుష్టి నొసగును.

ద్వితీయ స్త్రైలోక్యచిన్తామణిః—(యోగతరఙ్గిణ్యాః)

మూ. సూతాభ్రస్వర్ణతారారుణభిదురశిలాతాప్యగన్ధప్రవాలా -
యోముక్తాశఙ్ఖతాలం వరమిదమనలక్వాథత స్సప్తభావ్యమ్
నిర్గుణ్డీసూరణామ్భః పవి రవిపయసా త్రిః పృథక్చాథ పీతా -
నాపూర్యైతై ర్వరాటా నథ మిహిరపయష్టఙ్కణాలిప్తవక్త్రాన్. ౧౯

కృత్వా భాణ్డేచరుద్ధ్వా గజపుటజఠరే యుక్తిత స్తత్తు పక్త్వా -
ధృత్వైత న్మర్దయిత్వా తదఖిలతులితం సూతభస్మ ప్రదద్యాత్
వైక్రాన్తం సూతతుర్యాంశక మథ మిలితం సప్తశ శ్శిగ్రుమూల -
త్వగ్భావ్యం తేన తుల్యం విష మనలవరం టఙ్కణంచోషణఞ్చ.

పథ్యా జాతీఫలంచామరకుసుమ కణా నాగరం వత్సనాభా
త్తుర్యాంశం మేలయిత్వా పృథగథ దివసం మ్ప చే ద్భృఙ్గశోయైః
ఏష త్రైలోక్యచిన్తామణి రఖిలగదధ్వాన్త విధ్వంసహంసః
తత్తద్రోగానుపానా దుషసి కవలిత స్సార్ధవల్లప్రమాణః. ౨౧

వాతవ్యాధ్యామవాత జ్వర జఠరకృమి శ్వాస శూలాస్రవాతా -
సృక్పిత్త క్షైణ్య కాస క్షయ కఫజగదోరఃక్షుతాజీర్ణ మేహే
కుష్ఠాతీసార పాణ్డు గ్రహణిషు తమకేఽథవ్రణార్శఃప్రకృష్టే
ఖాఞ్జ్యే ఖఞ్జాఢ్యవాత శ్రుతిభగజగదే సర్వథైవప్రశస్తః. ౨౨

తా:—సుద్ధరసము, శుద్ధగంధకము, శుద్ధ తాళకము, శుద్ధ మనశ్శిల, అభ్రకభస్మము, స్వర్ణభస్మము, రజతభస్మము, మాణిక్యభస్మము, వజ్రభస్మము, స్వర్ణమాక్షికభస్మము, ప్రవాళభస్మము, లోహభస్మము, మౌక్తికభస్మము, శంఖభస్మము, వీనినన్నిటిని సమభాగములుగ గ్రహించి చిత్రమూలకషాయముచే యేడుసారులును వావిలాకురసము, అడవికందరసము, బొంతజెముడుపాలు, జిల్లేడుపాలు, వీనిచే ప్రత్యేకము మూడేసి పర్యాయములును భావనలుచేసి ఎండించి చూర్ణించి పచ్చగవ్వలలోకూరి జిల్లేడుపాలతోనూరిన వెలిగారముతో గవ్వలముఖములనుమూసి ఆరనిచ్చి శరావసంపుటమునందుంచి గజపుటమిడి స్వాంగశీతలమైన పిమ్మట చూర్ణించి చూర్ణమునకు సమముగ రసభస్మము రసభస్మమునకు నాల్గవవంతు వైక్రాంతభస్మమును చేర్చి మునగవేళ్ళ వలుపు కషాయములో యేడుభావనలు చేసి శుద్ధనాభి

చూర్ణము, చిత్రమూలచూర్ణము, పొంగించిన వెలిగారము, మిరియాల చూర్ణము, వీనిని ప్రత్యేకముగ వైక్రాంతభస్మమునకు సమముగను, కరకపలుపు, జాజికాయ, లవంగాలు, పిప్పళ్ళు, శుంఠి, వీని చూర్ణములను ఒక్కొకదానిని నాభిచూర్ణములో నాల్గవవంతు ఉండునటులను చేర్చి గుంటగలగరాకు రసముచే ఒకదినము మర్దించవలయును. ఈ యౌషధమును ఒకటిన్నర వల్లప్రమాణము ఆయారోగహరానుపానములతో ప్రాతఃకాలమున సేవించినయెడల వాతవ్యాధి, ఆమవాతము, జ్వరము, ఉదరరోగము, కృమిరోగము, శ్వాస, శూల, వాతరక్తము, రక్తపిత్తము, ధాతుక్షయము, కాస, క్షయ, కఫవ్యాధులు, ఉరఃక్షతము, అజీర్ణము, మేహము, కుష్ఠము, అతిసారము, పాండువు, గ్రహణి, తమకశ్వాసము, వ్రణము, అర్శస్సు, ఖంజవాతము, ఆఢ్యవాతము, కర్ణరోగము, యోనిరోగములు ఇవి నశించును. ఈ త్రైలోక్య చింతామణియను రసము రోగములనెడి చీకటిని పోగొట్టుటలో సూర్యునివంటిదని తెలియవలయును.

చింతామణిరసః-యోగసారాత్

మూ. రసేన్ద్ర వైక్రాన్తక రౌప్య తామ్రం సలోహ ముక్తాఫల గన్ధ హేమ
త్రిర్భావితం చాఽఽర్ద్రకభృఙ్గవహ్ని రసై రజాగోపయసా తథైవ.

అర్శః క్షయం కాస మరోచకఞ్చ జీర్ణజ్వరం పాణ్డుమపి ప్రమేహాన్
గుఞ్జాప్రమాణం మధుమాగధీభ్యాం లీఢంనిహన్యా ద్విషమఞ్చవాతమ్.
చిన్తామణిరితిఖ్యాతః పార్వత్యా నిర్మిత స్స్వయమ్.

తా:—శుద్ధరసము, వైక్రాంతభస్మము, రజతభస్మము, తామ్రభస్మము, లోహభస్మము, మౌక్తికభస్మము, శుద్ధగంధకము, స్వర్ణభస్మము, వీనినన్నిటిని సమభాగములుగ గ్రహించి సంప్రదాయానుసారముగ చూర్ణించి అల్లపురసము, గుంటగలగరాకు రసము, చిత్రమూలకషాయము, మేకపాలు, ఆవుపాలు, వీనిచే మూడేసిపర్యాయములు భావనలుచేసి గుంజాప్రమాణము ఔషధమును పిప్పలిచూర్ణము తేనె వీనిఅనుపానముతో సేవించినయెడల అర్శస్సు, క్షయ, కాస, అరుచి, జీర్ణజ్వరము, పాండు, ప్రమేహములు, విషమవాతము ఈరోగములు నశించును. ఇయ్యది పార్వతీదేవిచే చెప్పబడిన చింతామణి రసము.

వసన్తకుసుమాకరః

మూ. ప్రవాల రస మౌక్తికాభ్రక మిదం చతుర్భాగభాక్
పృథక్పృథ గతః స్మృతే రజతహేమనీ ద్వ్యంశకే
అయో భుజగ రఙ్గకం త్రిలవకం విమర్ద్యాఖిలమ్
శుభేఽహాని విభావయే ద్భిష గిదం ధియా సప్తశః. ౧౧౫

ద్రవై ర్వృషవిశేషజైః కమలమాలతీపుష్పజైః
పయఃకదలికన్దజై ర్మలయచన్దనా దుద్భవైః
వసన్తకుసుమాకరో రసపతి ర్ద్వివల్లోఽశితః
సమస్తగదహృద్భవే త్కిల నిజానుపానై రయమ్. ౧౧౫

క్షీణోత్యాను మధూషణైః క్షయగదేషు సర్వేష్వపి
ప్రమేహరుజ రాత్రిభి స్సమధుశర్కరాభి స్సహా
సితామలయజద్రవై ర్మహతి రక్తపిత్తే ఽథవా
సితామధుసమన్వితై ర్వృషభపల్లవానాం ద్రవైః. ౧౧౬

త్రిజాతగరుచన్దనై రపిచ తుష్టి పుష్టి ప్రదో
మనోభవకరః పరో వమిషు శఙ్ఖపుష్పీరసైః
అభీరురసశర్కరామధుభి రమ్లపిత్తామయే
పరేషుచ యథోచితం నను గదేషు సంసేవయేత్. ౧౧౭

తా:—ప్రవాళభస్మము, రసభస్మము, మౌక్తికభస్మము, అభ్రకభస్మము, ఇవి నాలుగేసిభాగములు, రజతభస్మము, స్వర్ణభస్మము, ఇవి రెండేసి భాగములు, లోహభస్మము, నాగభస్మము, వంగభస్మము ఇవి మూడేసిభాగములు ఇటుల వీనినన్నిటిని నొకటిగ జేర్చి శుభముహూర్తమున ఖల్వమునందువైచి అడ్డసరపువేళ్లకషాయము, పసుపుకషాయము, చెఱకురసము తామరపుష్పములరసము, మాలతీపుష్పములరసము, ఆవుపాలు, అరటిగడ్డరసము, మలయచందనకషాయము, వీనిచే నొక్కొక్కదానిచే యేడేసి భావనలు చేయవలయును. రసరాజమగు నీవసంతకుసుమాకర రసమును రెండువల్లముల ప్రమాణమును యుక్తానుపానములతో సేవించియెడల సమస్తరోగములు నశించును. ఈయౌషధమును క్షయరోగమునందు మిరియాలచూర్ణము తేనె అనుపానముతోడను, ప్రమేహవ్యాధులందు పసుపు, చక్కెర, తేనె వీని అనుపానములతోడను, రక్తపిత్తమునందు చక్కెర, మలయచందనకషాయము వీనియనుపానముతో గాని, లేతఅడ్డసరపాకులరసము, తేనె; చక్కెర వీనియనుపానముతో గాని ఒసంగవలయును. లవంగపట్ట; యాలకులు; ఆకుపత్రి; అగరు; చందనము; వీని చూర్ణముతో కలిపి సేవించినయెడల తుష్టి; పుష్టి; కామోద్దీపనము ఇవి కలుగును. శంఖపుష్పిరసముచే సేవించిన వాంతులు నిలుచును. పిల్లిగడ్డలరసము; చక్కెర; తేనె వీనియనుపానముతో సేవించినయెడల అమ్లపిత్తము నశించును. ఇతర వ్యాధులయందు తత్తద్రోగహరానుపానములతో సేవించవలయును. ఈయౌషధమును కస్తూరితో కడపటి భావనచేసి ఉపయోగించుట సంప్రదాయముగ నున్నది.

లోకేశ్వరరః

మూ. పలం కపర్దచూర్ణస్య పలం పారద గన్ధయోః
మాష ష్టఙ్కణకస్యైకో జమ్బీరాద్భి ర్విమర్దయేత్. ౧౧౮

పుటే ల్లోకేశ్వరో నామ్నా లోకనాథోఽయ ముత్తమః
ఋతే కుష్ఠం రక్తపిత్త మన్యరోగా న్క్షయం నయేత్. ౨౩౦

పుష్టి వీర్య ప్రసాదౌజః కాన్తి లావణ్యదః పరః
కోఽస్తి లోకేశ్వరా దన్యో నృణాం శమ్భుముఖోద్గతాత్. ౨౩౧

తా:—గవ్వలభస్మము ఒకపలము, రసగంధక కజ్జలి ఒక పలము, పొంగించిన వెలిగారము ఒక మాషము, వీనిని నిమ్మపండ్లరసముచే మర్దించి శరావసంపుటమునందుంచి లఘుపుటమిడవలయును. దీనిని లోకనాథరసమనియు, లోకేశ్వరరసమనియు చెప్పుదురు. ఇయ్యది కుష్ఠము, రక్తపిత్తము వీనినితప్ప తక్కిన వ్యాధుల నన్నిటిని నశింపజేయును. మఱియు, పుష్టి. వీర్యము, ప్రసన్నత్వము, ఓజస్సు, కాంతి లావణ్యము వీనిని కలిగించుటలో ఈశ్వరునిచే చెప్పబడిన ఈ లోకనాథరసమునకంటె మించిన ఔషధము వేరొకటిలేదు.

లోకేశ్వరపోటలీరసః

మూ. రసస్య భస్మనా హేమపాదాంశేన ప్రకల్పయేత్
ద్విగుణం గన్ధకం దత్త్వా మర్దయే చ్చిత్రకామ్బునా. ౨౩౨

వరాటకాంశ్చ సంపూర్య టఙ్కణేన నిరుధ్య చ
భాణ్డే చూర్ణప్రలిప్తేఽథ శీఘ్రం రుద్ధ్వా తు మృణ్మయే. ౨౩౩

శోషయిత్వా పుటే దగ్నేఽరత్నిమాత్రే ఽపరాహ్ణకే
స్వాఙ్గశీతల ముద్ధృత్య చూర్ణయిత్వాఽథ విన్యసేత్. ౨౩౪

ఏష లోకేశ్వరో నామ్నా వీర్యపుష్టివివర్ధనః
గుఞ్జాచతుష్టయం ఖాదే త్పిప్పలీమధుసంయుతమ్. ౨౩౫

భక్షయేత్పరయా భక్త్యా లోకేశ స్సర్వదాశనః
అఙ్గకార్శ్యేఽగ్నిమాన్ద్యేచ కాసే పిత్తే రసస్త్వయమ్. ౨౩౬

మరిచై ర్ఘృతసంయుక్తైః ప్రదాతవ్యో దినత్రయమ్
లవణం వర్జయేత్త్ర సాజ్యం దధిచ యోజయేత్. ౨౩౭

ఏకవింశత్యహానీత్థం మరీచం సఘృతం పిబేత్
పథ్యం మృగాఙ్కవజ్జ్ఞేయం శయీతోత్తానపాదతః. ౨౩౮

యే శుష్కా విషమాశనైః క్షయరుజావ్యాప్తాశ్చ యే కుష్ఠినో
యే పాణ్డుత్వహతాః కువైద్యవిధినా యే శోషిణో దుర్భగాః
యే తప్తా వివిధైర్జ్వరై ర్భ్రమమదోన్మాదైః ప్రమాదం గతా
స్తే సర్వే విగతామయా హి పరయా స్యుః పోటలీసేవయా. ౨౩౯

తా:—రసభస్మము ఒక భాగము, స్వర్ణభస్మము పాతిక భాగము, గంధకము రెండుభాగములు వీని నన్నింటిని చిత్రమూల కషాయముచే మర్దించి యెండించి చూర్ణించి పచ్చని గవ్వలలో కూరి మేక పాలతో నూరిన వెలిగారముతో గవ్వలముఖములను మూసి ఆరనిచ్చి సున్నము పూయబడిన శరావము నందుంచి సంధిబంధనముగావించి అపరాహ్ణమున అరత్నిమాత్రగర్తమునందు పుటమిడి స్వాంగశీతలమైన పిమ్మట ఔషధమును గ్రహించవలయును. ఈ యౌషధమునకు లోకేశ్వరపోటలియని పేరు. దీనిని నాలుగు గురిగింజల ప్రమాణము గ్రహించి పిప్పలిచూర్ణము, తేనె అనుపానముతో సేవించినయెడల వీర్యము, శరీరపుష్టి వీనిని వృద్ధిచేయును. మఱియు నీ యౌషధము మిరియాలచూర్ణము నెయ్యి అనుపానముతో మూడు దినములు సేవించినయెడల శరీరము కృశించుట, అగ్నిమాంద్యము, కాస, పిత్తరోగము, ఇవి నశించును. ఈ యౌషధమును సేవించునపుడు లవణమును వర్జించి నెయ్యి, పెరుగు వీనిని ఆహారమునందు పయోగించవలయును. పై యనుపానముతోడనే ఇరువదియొక్కదినము ఈ యౌషధమును సేవించుచు మృగాంకరస సేవనమునందు చెప్పబడిన పథ్యము నాచరించుచు ఉత్తానపాదుడై పరుండి యుండెనేని విషమాశనముచే శుష్కించినవారును, ధాతుక్షీణము కలవారును, కుష్ఠరోగులును, కువైద్యులచే చికిత్సింపబడి రక్తమును గోల్పోయినవారును, క్షయరోగముచే కళాహీనులైనవారును, నానావిధ జ్వరతప్తులును, భ్రమము, మదము, ఉన్మాదము, వీనిచే పీడింపబడినవారును, అను వీరెల్లరు ఈలోకేశ్వరపోటలీసేవనమువలన తత్తద్రోగవిముక్తులగుదురు.

ప్రాణదాపర్పటీ.

మూ. సూతాభ్రాయోహివఙ్గోషణవిష మఖిలాంశేన గన్ధేన లోహ్యామ్
కోలాగ్నౌ విద్రుతేన క్షణమథమిలితం ఢాలితం గోమయస్థే
రమ్భాపత్రేఽమునాఽన్యేన చ దృఢమపిహితం ప్రాణదాపర్పటీ స్యాత్
పాణ్డౌ రేకే గ్రహణ్యాం జ్వరరుజి కసనే యక్ష్మమేహాగ్నిమాన్ద్యే. ౨౪౦

ప్రాణదాపర్పటీ సైషా భాషితా శమ్భునా స్వయమ్
తత్తద్రోగానుపానేన సర్వరోగవినాశినీ. ౨౪౧

తా:—శుద్ధరసము, అభ్రకభస్మము, లోహభస్మము, నాగభస్మము, వంగభస్మము, మిరియాల చూర్ణము, శుద్ధనాభిచూర్ణము, వీనినిఒక్కొక్కభాగముగను, శుద్ధగంధకము యేడుభాగములు (అన్నిటికిసమము)గను గ్రహించి ఇనుపగరిటెలో ముందుగ గంధకమునుపోసి రేగునిప్పులపైన కరగించి అందు శుద్ధరసమును వైచి బాగుగ కలియునటులచేసి అభ్రకభస్మము మొదలగువానినన్నిటిని చూర్ణించివైచి కలియబెట్టి ఆవు-

పేడకుమురుపై అరటిఆకునుపరచి పర్పటినివలెపోసి మరల అరటిఆకును దానిపై ఆవుపేడను కప్పవలెను. ఈయౌషధమును అనుపానవిశేషములచే అగ్నిబలానుసారముగ నొసంగినయెడల పాండు, అతిసారము, గ్రహణి, జ్వరము, దగ్గు, క్షయ, మేహము, అగ్నిమాంద్యము మొదలగు సర్వరోగములు నశించును.

కుముదేశ్వరోరసః (రసార్ణవాత్)

మూ. పారదం శోధితం గన్ధ మభ్రకఞ్చ సమం సమమ్
తదర్ధం దరదం దద్యా త్తదర్ధాఞ్చ మనశ్శిలామ్. ౨౮౨
సర్వార్ధం మృతలోహఞ్చ ఖల్వమధ్యే వినిక్షిపేత్
ద్విస్సప్త భావనా దేయా శ్శతావర్యా రసేన చ. ౨౮౩
తత స్సిద్ధో భవత్యేష కుముదేశ్వరసంజ్ఞకః
సితయా మరిచేనాథ గుఞ్జాద్విత్రిప్రమాణతః ౨౮౪
భక్షయే త్ప్రాత రుత్థాయ పూజయిత్వేష్టదేవతామ్
యక్ష్మాణముగ్రం హన్త్యేవ వాతపిత్తకఫామయాన్. ౨౮౫
జ్వరాదీ నఖిలాన్రోగా న్యథా దైత్యా జ్జనార్దనః
సన్తతాభ్యాసయోగేన వలీపలితనాశనః. ౨౮౬

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, అభ్రకభస్మము ఇవి ఒక్కొకభాగము, ఇంగిలీకము ఒకటిన్నరభాగము శుద్ధమనశ్శిల ముప్పాతికభాగము, లోహభస్మము అన్నిటిలో సగభాగము,ఇటుల గ్రహించి ముందుగ రసగంధకములను ఖల్వమునందు కజ్జలిచేసి క్రమముగ నన్నిటిని వైచి కలియనూరి పిల్లిగడ్డలరసముచే ఇరువదియొక్క భావనలుచేసి ఇష్టదేవతలను పూజించి ప్రాతఃకాలమున రెండు లేక మూడుగురిగింజల ప్రమాణము ఔషధమును మిరియాలచూర్ణము కలకండపొడి వీని అనుపానముతో సేవించినయెడల రాజయక్ష్మ, వాత, పిత్త, కఫరోగములు, జ్వరము మొదలగు సమస్తరోగములు నశించును. ఈయౌషధమును విడువక సేవించుచుండినయెడల వలీపలితములు నశించును.

పఞ్చామృతాఖ్యోరసః (సారసంగ్రహాత్)

మూ. భస్మీభూత సువర్ణతారదినకృత్సూతాభ్రసత్త్వైః క్రమాత్
సంవృద్ధై స్త్రిత్రయం త్రిభిః కృమిహరామ్భోదై ర్యుతః కట్ఫలైః
నిర్గుణ్డీ దశమూల వహ్ని రజనీ వ్యోషార్ద్రికై ర్భావితో
గోలీకృత్య విశోషితో నిగదితః పఞ్చామృతాఖ్యోరసః. ౨౮౭

నానేనసదృశః కోఽపి రసోఽస్తి భువనత్రయే
నిహన్తి సకలాన్రోగా న్భవరోగ మివాచ్యుతః. ౨౭౮

సర్వరోగహర స్సూత స్తత్తద్రోగానుపానతః
అయం పఞ్చామృతో నృణాం త్రిదశానా మివామృతమ్ ౨౭౯

తా:—స్వర్ణభస్మము ఒకభాగము, రజతభస్మము రెండుభాగములు, తామ్రభస్మము మూడుభాగములు, రసభస్మము నాలుగుభాగములు, అభ్రకసత్వము అయిదుభాగములు, వీనినన్నిటిని నొకటిగ చేర్చి వాయువిడంగములు, తుంగముస్తలు, కానుఫలము వీనికషాయములు, వావిలాకురసము, దశమూలములు, చిత్రమూలము, పసుపు, త్రికటుకములు వీనికషాయములు, అల్లపురసము అను నీతొమ్మిదింటిచే తొమ్మిదిభావనలుచేసి గుంజాప్రమాణ వటికలనుచేసి అనుపానవిశేషములచే నొసంగినయెడల సమస్తవ్యాధులను హరించును. ఈపంచామృతరసమునకు తుల్యమైనఔషధము ముల్లోకములందును వేరొండులేదు. దేవతలకమృతమువలె మానవులకియ్యది హితకరమైనది.

హేమాభ్రకసిన్దూరః యోగసారాత్.

మూ. అభ్రకం రససిన్దూరమిశ్రితం హేమభస్మనా
సమభాగం ప్రకుర్వీత రసేనా ఽఽర్ద్రికయోజితమ్. ౨౭౯

క్షయఞ్చ క్షయపాణ్డుఞ్చ క్షయకాసఞ్చ కుష్ఠకమ్
జయే న్మణ్డలపర్యన్తం పూర్వకర్మవిపాకహృత్, ౨౮౦

తా:—అభ్రకభస్మము, రససిందూరము, స్వర్ణభస్మము వీనిని సమభాగములుగ గ్రహించి అల్లపు రసానుపానముతో నలువది దినములు సేవించినయెడల క్షయ, క్షయవలన జనించిన పాండుక్షయ, కాస, కుష్ఠము, వీనిని పోగొట్టును ప్రారబ్ధమునుకూడ హరించును.

శిలాజత్వాదిలౌహమ్

మూ. శిలాజతుయుతం లౌహం వల్లన్తు విధిమారితమ్
పథ్యాశీ సేవతే యస్తు స యక్ష్మాణం వ్యపోహతి. ౨౮౧

తా:—బాగుగభస్మముచేయబడిన లోహభస్మమును శుద్ధ శిలాజతువు సమభాగములుగ కలిపి వల్లప్రమాణము మాత్రలుచేసి సేవించుచు పథ్యకరములైన ఆహారములను భుజించుచుండినయెడల క్షయరోగము నశించును.

సువర్ణపర్పటీరసః

మూ. శుద్ధం సువర్ణదల మష్టగుణేన శుద్ధ
సూతేన పిణ్డిత మధోవసుభాగభాజి
గన్ధే ద్రుతే బదరవహ్నిషు లోహపాత్రే
దత్త్వాఽవలోడ్య లఘు లోహశలాకయా తత్. ౨౫౨

మన్దం నిరస్య సురభీమలమణ్డలస్థే
రమ్భాదలే తదుపరి ప్రణిధాయచాన్యత్
రమ్భాదలం లఘు నియన్త్ర్య త దాదదీత
శీతం సువర్ణరసపర్పటకాభిధానమ్. ౨౫౩

పిత్తోల్బణే ససితయా తుగయా ఽథ వాత
శ్లేష్మోల్బణే కిల తుగామధుపిప్పలీభిః
క్షీణే విరేకిణిచ శోషిణి మన్దవహ్నౌ
పాణ్డౌ ప్రమేహిణి చిరజ్వరిణి గ్రహణ్యామ్
వృద్ధే శిశౌ సుఖిని రాజ్ఞి తథైవ నార్యామ్
భైషజ్య మేతదుదితం హిత మామయఘ్నమ్. ౨౫౪

తా:—స్వర్ణదళములు ఒక భాగము, యెనిమిదిభాగములు శుద్ధరసము వీనిని పిష్టిచేసి యెనిమిదిభాగముల గంధకమును ఇనుప గరిటెలోపోసి రేగునిప్పులపైన కరగించి పై పిష్టిని అందు వైచి లోహశలాకచే కలియబెట్టుచు ఆవుపేడకుదురుపై అరటియాకును పరచి కరగి పక్వమైన ఔషధమును దానియందు పోసి దానిపై అరటిఆకును అరటి ఆకుపై పేడనుకప్పి చల్లారినపిమ్మట పర్పటిని గ్రహించవలయును. దీనిని సువర్ణరసపర్పటియందురు. ఈ యౌషధమును పిత్తోల్బణ క్షయరోగమునందు వెదురుప్పు కలకండపొడి అనుపానముతోడను, వాతకఫోల్బణక్షయయందు వెదురుప్పు, పిప్పళ్ళు, తేనె వీని యనుపానముతోడను ఒసంగవలయును. మఱియు నీ యౌషధము ధాతుక్షైణ్యము, అతిసారము, క్షయ, అగ్నిమాంద్యము, పాండు, ప్రమేహము, పురాణజ్వరము, గ్రహణి ఈ వ్యాధులు గలవారికిని వృద్ధులు, శిశువులు, సుకుమారులు, ప్రభువులు, స్త్రీలు, వీరికిని మిక్కిలి హితకరముగను వ్యాధినాశకముగను ఉండును.

మృత్యుఞ్జయరసః సర్వరోగేషు

మూ. త్రికటు త్రిఫలా సూతగన్ధకౌ టఙ్కణం విషమ్
యష్టీ నిశా కుబేరాక్షో దన్తీబీజ మథాపిచ. ౨౫౫

ఏతాని సమభాగాని ఖల్వమధ్యే వినిక్షిపేత్
భృఙ్గరాజరసేనైవ మర్దయే త్త్రిదినం భిషక్. ౧౫౬
గుటికా మాషమాత్రాస్తు చ్ఛాయాశుష్కాశ్చ కారయేత్
అనుపానవిశేషేణ సర్వరోగేషు యోజయేత్
మృత్యుఞ్జయో రసో నామ సర్వరోగవిదారణః. ౧౫౭

తా:—త్రికటుకములు, త్రిఫలములు, శుద్ధరసము, శుద్ధగంధకము, పొంగించినవెలిగారము. శుద్ధనాభి, అతిమధురము. పసుపు, గచ్చపప్పు, శుద్ధిచేసిన నేపాళాలు, వీనిని సమభాగములుగ గ్రహించి సంప్రదాయానుసారముగ చూర్ణించి గుంటగలగరాకురసముచే మూడు దినములు మర్దించి మినపగింజలంత మాత్రలుచేసి నీడను ఆరనిచ్చి అనుపాన విశేషములచే నొసంగినయెడల క్షయాది సర్వరోగములును నశించును.

రక్తవర్ణహేమగర్భరసః

మూ. హిఙ్గులం కర్షమాత్రన్తు మర్దయే త్ఖల్వమధ్యగమ్
సువర్ణం మాషమేకఞ్చ తత్సమం పారదం క్షిపేత్. ౧౫౮

మర్దయిత్వా క్షిపే త్తత్ర గన్ధకం హ్యర్ధమాషకమ్
మర్దయే దర్కజక్షీరై ర్బంధయే త్పట్టమధ్యగే. ౧౫౯

భూధరే పాచయే ద్యన్త్రే కుక్కుటీపుటితేన చ
పునర్వస్త్రేణసంవేష్ట్య తస్యోపరిచ గన్ధకమ్. ౧౬౦

వస్త్ర మేకత్ర బధ్నీయా త్పున ర్యన్త్రేణ పూర్వవత్
హేమగర్భరసోనామ అరుణారుణసన్నిభః. ౧౬౧

సర్వరోగేషు దాతవ్య ఏకై కే ద్విత్రిదోషజే
త్రిదోషే ఆర్ద్రికరసై ర్మధుయుక్తైః ప్రయోజయేత్. ౧౬౨

తా:—ఒకకర్షము శుద్ధహింగుళమును ఖల్వమునందువైచి బాగుగనూరి అందు స్వర్ణభస్మము ఒకమాషము, శుద్ధపాదరసమొకమాషము, గంధకము అర్ధమాషమువీనినివైచి జిల్లేడుపాలతో మర్దించి గోళకముచేసి వస్త్రముచేమట్టి భూధరయంత్రమునందమర్చి కుక్కుటపుటమిడి చల్లారినపిమ్మట గ్రహించి మరల గోళకమునకుచుట్టును గంధకచూర్ణము ఉండునటుల వస్త్రముచేమట్టి పూర్వమువలెనే భూధరయంత్రమునందమర్చి కుక్కుటపుటమిడవలయును. చల్లారినపిమ్మట బాలసూర్యునివలె నెఱ్ఱగనుండు ఔషధమును గ్రహించవలయును, దీనిని ఏక, ద్వి, త్రిదోజషములగు సర్వరోగములందును అనుపానవిశేషములచే

నొసంగవలయును. దీనిని సన్నిపాతమునందు అల్లపురసము, తేనె వీని అనుపానముతో నొసంగవలయును.

మూ. జ్వరాణాం శమనీయో యః పూర్వముక్తః క్రియావిధిః
యక్ష్మిణాం జ్వరదాహేషు స సర్వేషు ప్రశస్యతే. ౨౬౩

నిత్యం స్వదేవపూజా భక్తిర్భైషజ్యదేవతాగురుషు
ఛాగలమాంసపయోఽశ్న ఞ్జీవతి యక్ష్మీ చిరం ధృతిమాన్. ౨౬౪

ఉపద్రవాంశ్చ స్వరవైకృతాదీఞ్జయే ద్యథాస్వం ప్రసమీక్ష్య శాస్త్రమ్
త్యజే త్కువైద్యప్రతిపాదితాని బుధో విరుద్ధాని చ భేషజాని. ౨౬౫

గీతవాదిత్రశబ్దైశ్చ ప్రియస్తుతిభి రేవ చ
హర్షణాశ్వాసనై ర్నిత్యం గురూణాం సముపాసనైః. ౨౬౬

బ్రహ్మచర్యేణ దానేన తపసా దేవతార్చనైః
సత్యేనాఽఽచారయోగేన రవిమణ్డలసేవయా
వైద్యవిప్రార్చనా చ్చైవ రోగరాజో నివర్తతే. ౨౬౭

తా:—జ్వరప్రకరణమునందు జెప్పబడిన చికిత్సా క్రమమంతయు క్షయరోగులకు జనించు జ్వరతాపాదులయందును చేయనగును, క్షయరోగులు ఎల్లప్పుడు ఇష్టదేవతలు, గురువులు మొదలగువారిని పూజించుచుండవలయును. మఱియు మేక మాంసము, మేక పాలు, వీని ఆహారమునందుపయోగించుచు ధైర్యము కలిగి ఉన్నయెడల క్షయరోగులు చాలకాలము జీవించెదరు. స్వరభేదము మొదలగు ఉపద్రవములను శాస్త్రోక్తములగు చికిత్సలచే నుపశమింపజేయవలయును. కువైద్యులచే నొసంగబడు ఔషధములను విరుద్ధౌషధములను క్షయరోగి వర్జించవలయును. మఱియు సంగీతము, వాద్యములు, మధురములు, ప్రియములునగు వాక్యములను వినుట, ప్రియమైన స్తోత్రములను వినుట, సంతోషమును ఊరటను గలిగించునట్టి మాటలను వినుట, గురు శుశ్రూష, బ్రహ్మచర్యము, దానము, తపస్సు, దేవతారాధనము, సత్యము, సదాచారము. సూర్యకిరణములను శరీరమునకు సోకునటుల చేసికొనుట, సూర్య నమస్కారములు, వైద్యులను, బ్రాహ్మణులను పూజించుట అను వీనివలన క్షయరోగము నశించును,

ఉరఃక్షతనిదానమ్.

మూ. ధను రాకర్షతోఽత్యర్థం భార ముద్వహతో గురుమ్
యుధ్యమానస్య బలిభిః పతతో విషమోచ్చతః. ౧

వృషం హయం వా ధావన్తం దమ్యం చాన్యం నిగృహ్ణతః
శిలాకాష్ఠాశ్మనిర్ఘాతా న్క్షిపతో నిఘ్నతః పరాన్. ౨

అధీయానస్య వాఽత్యుచ్చై ర్దూరం వా వ్రజతో ద్రుతమ్
మహానదీంవా తరతో హయైర్వా సహ ధావతః. ౩

సహసోత్పతతోదూరం తూర్ణం చాప్యతినృత్యతః
తథాన్యైః కర్మభిః క్రూరై ర్భృశ మభ్యాహతస్య చ. ౪

స్త్రీషు చాతిప్రసక్తస్య రూక్షాల్పప్రమితాశినః
విక్షతే వక్షసి వ్యాధి ర్బలవా న్సముదీర్యతే. ౫

ఉరో విరుజ్యతేఽత్యర్థం భిద్యతేఽథ విదహ్యతే
ప్రపీడ్యేతే తతః పార్శ్వే శుష్యత్యఙ్గం ప్రవేపతే. ౬

క్రమా ద్వీర్యం బలం వర్ణో రుచి రగ్నిశ్చ హీయతే
జ్వరో వ్యథా మనో దైన్యం విడ్భేదోఽగ్నివధ స్తథా. ౭

దుష్ట శ్శ్యావ స్సుదుర్గన్ధిః పీతో విగ్రథితో బహుః
కాసమానస్య చాభీక్ష్ణం కఫ స్సాసృ క్ప్రవర్తతే. ౮

స క్షతీ క్షీయతేఽత్యర్థం తథా శుక్రౌజసోః క్షయాత్
అవ్యక్తం లక్షణం తస్య పూర్వరూపమితి స్మృతమ్. ౯

ఉరోరుక్శోణితచ్ఛర్దిః కాసో వై శ్లేష్మికః క్షతే
క్షీణే సరక్తమూత్రత్వం పార్శ్వపృష్ఠకటిగ్రహః. ౧౦

తా:—ధనుస్సును బలాత్కారముగ నెక్కుబెట్టుట, శక్తికిమించిన బరువులను మోయుట, తనకంటె బలముగలవారితో మల్లయుద్ధము చేయుట, విషమములును ఉన్నతములునగు స్థానములనుండి క్రిందబడుట, పరువెత్తుచుండు గుఱ్ఱము ఎద్దు మొదలగు జంతువులను బలాత్కారముగ పట్టి ఆపుట, బండలు; కొయ్యలు, రాళ్ళు, వీనిని బలవంతముగ విసరివైచుట, ఇతరులను కొట్టుట, మిక్కిలి బిగ్గరగ చదువుట, చాలదూరము అతివేగముగ నడచుట, పెద్ద నదులలో ఈదుట, గుఱ్ఱములతోకూడ పరుగిడుట, చాలదూరము ఎగిరి దుముకుట, అధికముగ నృత్యముచేయుట మొదలగు శక్తికిమించిన మొరటు పనులవలన హృదయమున కభిఘాతముకలుగుట, అతిసంభోగము చేయుట, రూక్షపదార్థములను భుజించుట, అల్పముగ భుజించుట, అధికముగ భుజించుట, అనునీకారణములవలన రొమ్మునందు క్షతముగలిగి ఉరఃక్షతమను వ్యాధి జనించుచున్నది. ఈవ్యాధియందు రొమ్మునందు మిక్కిలిబాధ, పగులగొట్టినటులుండుట, మంటగలుగుట, ప్రక్కలయందు

బాధజనించుట, శరీరము కృశించుట, వణకుట, క్రమముగ, వీర్యము, బలము, దేహకాంతి, రుచి, జఠరాగ్ని ఇవి నశించుట, జ్వరము, శరీరమునందంతట బాధ, దీనత్వము, మలము పలుచగ వెడలుట, దగ్గునపుడు దుష్టమైనదియు, నల్లనిరంగుగలిగినదియు, దుర్గంధయుక్తమైనదియు, పచ్చనిదియు, గడ్డకట్టినదియునగు కఫము రక్తముతోఁగూడి వెడలుట అనునీలక్షణములు కలుగును. శుక్రము, ఓజస్సు అనునివి క్షీణించుటవలన ఉరక్షతరోగి మిక్కిలి కృశించును. ఈవ్యాధియొక్క పూర్వరూపమునందు పైలక్షణములు అస్పష్టములుగా కనబడుచుండును. మఱియు నీవ్యాధియందు రొమ్మునొప్పి, నెత్తురుక్రక్కుట, విశేషముగ దగ్గుట, రోగి కృశించినపుడు మాత్రము రక్తముతోఁగూడి వెడలుట, ప్రక్కలు, వీపు, నడుము ఇవి పట్టుకొనినటులుండుట అనునీలక్షణములుకూడ జనించును.

సాధ్యాసాధ్యలక్షణాని.

మూ. అల్పలిఙ్గస్య దీప్తాగ్నే స్సాధ్యో బలవతో నవః
పరిసంవత్సరో యాప్య స్సర్వలిఙ్గం వివర్జయేత్. ౧౨

తా:—అల్పలక్షణములుగలదియు, బలవంతునికిని, అగ్నిదీప్తిగలవానికిని జనించినదియు, నూతనముగ జనించినదియునగు ఉరఃక్షతము సులభసాధ్యముగ నుండును. ఒక సంవత్సరము గడచెనేని యాప్యముగనుండును. సర్వలక్షణములు గలిగియుండెనేని అసాధ్యమనియెఱింగి చికిత్సచేయక వదలవలయును.

ఉరఃక్షత చికిత్సా.

మూ. ఉరో మత్వా క్షతం లాక్షాం పయసా మధుసంయుతాం
సద్యఏవ పిబేజ్జీర్ణే పయసాఽద్యా త్సశర్కరం
పార్శ్వవస్తిరుజశ్చాల్పపిత్తాగ్ని స్తాం సురాయుతామ్. ౧౩

తా:—ఉరక్షతమని యెఱింగిన వెంటనే లాక్షాచూర్ణమును తేనె పాలు వీనితోఁ కలిపి త్రాగవలయును. ఔషధము జీర్ణమైనపిమ్మట పాలు, చక్కెర వీనితోఁ కలసిన ఆహారమును లఘువుగ భుజించవలయును. ఉరక్షతరోగమున ప్రక్కలయందును పొత్తిపొట్టయందును నొప్పి, క్షీణపిత్తము, అగ్నిమాంద్యము ఇవి కలిగియుండినయెడల లాక్షాచూర్ణమును మద్యమునందు కలిపి త్రాగవలయును.

మూ. బలాశ్వగన్ధా శ్రీపర్ణీ బహుపుత్రీ పునర్నవాః
పయసా నిత్యమభ్యస్తా శ్శమయన్తి క్షతక్షయమ్: ౧౪

తా:—బలామూలము, పెన్నేరుగడ్డలు, పెగ్గుమ్మడు, పిల్లిగడ్డలు, గలిజేరువేరు, వీని నన్నింటిని కల్కముచేసి పాలలోఁ కలిపి నిత్యము త్రాగుచుండిన యెడల ఉరక్షతముపశమించును. ఈయోగమునగల ద్రవ్యములలో నొక్కొకదానినే కల్కముగ చేసి క్షీరమునందు కలపి సేవించవచ్చునని బృందమాధవ వ్యాఖ్యానమున గలదు.

మూ. శర్కరామధుసంయుక్తం జీవకర్షభకౌ మధు
లిహ్యాత్క్షీరానుపానేన రక్తక్షీణాశరః కృశః. ౧౫

తా:—రక్తక్షయముచే కృశించిన ఉరక్షతరోగి జీవకము, ఋషభకము, అతిమధురము వీని చూర్ణమునందు చక్కెరను తేనెను కలిపి సేవించి ఆవుపాలను వెంటనే త్రాగవలయును.

మూ. నీలికాతివిషా గ్రన్థి పద్మకేసర చన్దనైః
శృతంపయో మధుయుతం సన్ధానార్థం పిబేత్క్షతీ. ౧౬

తా:—నీలివేరు, అతివస, మోడి. పద్మకేసరములు, చందనము, వీనిని క్షీరమునందు చేర్చి 1 క్షీరపాకవిధి ప్రకారము కాచిన ఆపాలయందు తేనెను కలిపి ఉరక్షతరోగి ఉరస్సంధానముకొరకు పానము చేయవలయును.

మూ. లాక్షాచూర్ణం సుస్ఠుకృతం క్షౌద్రాజ్యేనాన్వితం క్షీరమ్
శమయతి శోషోద్భూతం వమనం రక్తస్యసిద్ధమివ. ౭౧

తా:—పుడకలక్కను మృదు చూర్ణముచేసి తేనె, నెయ్యి వీనికలిపి సేవించి వెంటనే పాలను త్రాగినయెడల ఉరక్షతక్షయరోగమునందు జనించు రక్తవమనముపశమించును.

రక్తపిత్త చికిత్సయందు చెప్పబడిన ఏలాదిగుటికనుకూడ ఉరక్షతక్షయమునందొసంగవలయును.

యష్ట్యాద్యంఘృతమ్

మూ. యష్ట్యాహ్వ నాగబలయోః క్వాథే క్షీరసమం ఘృతమ్
పయసా పిప్పలీవాంశీకల్కసిద్ధం క్షతే హితమ్. ౧౮

తా:—అతిమధురము, నాగబలామూలము, వీనియొక్క కషాయము నాలుగుభాగములు ఘృతము క్షీరము ఇవిఒక్కొకభాగము, పిప్పళ్ళు వెదురుప్పు వీని కల్కము ఘృతమునకు నాల్గవభాగము ఇటుల వీనినన్నిటి నొకటిగచేర్చి ఘృతపక్వముగకాచి వెచ్చనిపాలలోకలిప సేవించినయెడల ఉరక్షతక్షయ నశించును.

బలాద్యంఘృతమ్

మూ. ఘృతం బలా నాగబలార్జు నామ్బుసిద్ధం సయష్టిమధుకల్కపాదమ్
హృద్రోగ శూల క్షత రక్తపిత్త కాసానిలా న్శమయత్యుదీర్ణాన్.

---

1 క్షీరపాకవిధి పరిభాషలో చూడుడు.

తా:—బలామూలము, నాగబలామూలము, మద్దిపట్ట, వీని కషాయము నాలుగుభాగములు, ఘృతము ఒక భాగము, అతిమధుర కల్కము పాతికభాగము, ఇటుల వీని నన్నింటినొకటిగచేర్చి ఘృతపక్వముగకాచి బలానుసారముగ సేవించినయెడల హృద్రోగము, శూల, ఉరక్షతము, రక్తపిత్తము, కాస, వాతము వీనిని పోగొట్టును.

శ్వదంష్ట్రాద్యంఘృతమ్

మూ. శ్వదంష్ట్రోశీర మఞ్జిష్ఠా బలా కాశ్మర్య కత్తృణమ్
దర్భమూలం పృథక్పర్ణీం పలాశర్షభకౌ స్థిరామ్. ౧౯
పాలికా న్సాధయే త్తేషాం రసే క్షీరే చతుర్గుణే
కల్కైః స్వగుప్తా జీవన్తీ మేదకర్షభ జీవకైః. ౨౦
శతావరీ ద్విమృద్వీకా శర్కరా శ్రావణీ వృషైః
ప్రస్థ స్సిద్ధోఘృతా ద్వాతపిత్తహృద్రోగగుల్మనుత్. ౨౧
మూత్రకృచ్ఛ్రః ప్రమేహార్శః కాసశోషక్షయాపహః
ధనుస్స్త్రీమద్యభారాధ్వక్షీణానాం బలమాంసదః. ౨౨

తా:—పల్లేరు, వట్టివేళ్ళు, మంజిష్ఠ, బలామూలము, పెద్దగుమ్మడు, కామంచిగడ్డి, దర్భవేరు, కోలపొన్న, మోదుగవేరు, ఋషభకము, ముయ్యాకుపొన్న వీని ఒక్కొకపలమువంతున గ్రహించి యెనిమిదింతలు నీళ్లుపోసి నాలవభాగము మిగులునటుల కషాయముకాచి కషాయమునకు నాలుగింతలు ఆవుపాలును, ఒకప్రస్థము ఘృతమును ఒకటిగచేర్చి అందు దురదగొండివేళ్ళు, మనుబాల, మేద, ఋషభకము, జీవకము, శతావరి, పెద్దద్రాక్ష, చిన్నద్రాక్ష, చక్కెర, బోడతరము, అడ్డసరము, వీని కల్కమును ఘృతమునకు నాల్గవవంతు ఉండునటులచేర్చి ఘృతపక్వముగకాచి బలానుసారముగ సేవించవలయును. ఇయ్యది వాతము, పిత్తము, గుల్మము. మూత్రకృచ్ఛ్రము, ప్రమేహము, అర్శస్సు, కాస, శోష, క్షయ, ధనురాకర్షణము, అతిసంభోగము, మద్యపానము, మిక్కిలి బరువుమోయుట, త్రోవనడచుట అను నీకారణముల వలన కృశించినవారికి బలమును మాంసమువృద్ధిచేయును.

ద్రాక్షాద్యంఘృతమ్

మూ. ద్రాక్షాయా స్సమ్మితం ప్రస్థం మధుకస్య పలాష్టకమ్
పచే త్తోయాఢకే సిద్ధేపాదశేషేణ తేనతు. ౨౩

పలికే మధుకద్రాక్షే పిష్టే కృష్ణాపలద్వయమ్
ప్రదాయ సర్పిషః ప్రస్థం పచే త్క్షీరేచతుర్గుణే. ౨౪

మూ. సిద్ధేశీతే పలాన్యష్టౌ శర్కరాయాః ప్రదాపయేత్
ఏతద్ద్రాక్షాఘృతం సిద్ధం క్షతక్షీణహితం పరమ్. ౨౫
వాతపిత్తజ్వర శ్వాస విస్ఫోటక హలీమకాన్
ప్రదరం రక్తపిత్తఞ్చ హన్యా న్మాంస బలప్రదమ్. ౨౬

తా:—ద్రాక్ష ఒక ప్రస్థము, అతిమధురము యెనిమిది పలములు, వీని నాలుగు ప్రస్థముల నీటియందు వైచి నాలవపాలు మిగులునటుల కషాయము కాచి అందు అతిమధురము, ద్రాక్ష, వీనిని ఒక్కొక పలముచొప్పునను పిప్పళ్ళు రెండుపలములును గ్రహించి కల్కముచేసివైచి నెయ్యి ఒక ప్రస్థము, ఆవుపాలు నాలుగుప్రస్థములును చేర్చి ఘృతపక్వముగ కాచి వడియగట్టి చల్లారినపిమ్మట యెనిమిది పలముల చక్కెరనుకలిపి బలానుసారముగ సేవించవలయును. ఈ ద్రాక్షాఘృతము ఉరక్షతరోగులకు హితకరముగనుండును. మఱియు వాతపిత్తజ్వరము, శ్వాస, విస్ఫోటకము, హలీమకము, ప్రదరము, రక్తపిత్తము వీనిని హరించుటయేగాక బలమాంసములను వృద్ధిచేయును.

అమృతప్రాశ్యావలేహము.

మూ. క్షీరధాత్రీ విదారీక్షు క్షీరిణాఞ్చ తథారసే
పచేత్సమేఘృతప్రస్థంమధుకై రిక్షుసంయుతైః. ౨౭
ద్రాక్షా ద్విచన్దనోశీర శర్కరోత్పల పద్మకైః
మధూకకుసుమానన్తా కాశ్మరీతృణసంజ్ఞకైః ౨౮
ప్రస్థార్ధం మధునశ్శీతే శర్కరాయాస్తులాం తథా
పలార్ధకాంశ్చ సంచూర్ణ్య త్వగేలా పత్రకేసరాన్. ౨౯
వినీయ తస్యసంలిహ్యాన్మాత్రాం నిత్యం సుయన్త్రితః
అమృతప్రాశ్యమిత్యేత దశ్విభ్యాం నిర్మితంపురా. 30
క్షీరమాంసాశినోహన్తి రక్తపిత్తక్షతక్షయమ్
తృష్ణారుచి శ్వాస కాస చ్ఛర్దిహిక్కాప్రమర్దనమ్
మూత్రకృచ్ఛ్ర జ్వరఘ్నఞ్చ బల్యం స్త్రీరతివర్ధనమ్. 3౧

తా:—ఆవుపాలు, ఉసిరికపండ్లరసము, నేలగుమ్ముడుగడ్డల కషాయము, చెఱకురసము, క్షీరివృక్షములపట్టల కషాయము, నెయ్యి వీనిని ఒక్కొక్కప్రస్థమున్ను అతిమధురము, చెఱకువేరు, ద్రాక్ష, చందనము, రక్తచందనము, వట్టివేరు, చక్కెర, కలువగడ్డలు, తామరగడ్డలు, ఇప్పపూలు, పెద్దసుంగధిపాల, పెగ్గుమ్మడు, కాముంచిగడ్డి అను వీనికల్కమును నాలుగుపలములుగను గ్రహించి అన్నిటినొకటిగచేర్చి ఘృతపక్వముగ కాచి వడియగట్టి చల్లారినపిమ్మట అందు తేనె యెనిమిదిపలములు,

చక్కెర నూరుపలములు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు వీని చూర్ణములను ప్రత్యేకము అరపలమువంతునను కలిపి జలానుసారముగ సేవించవలయును. అశ్వినీదేవతలచే ననుగ్రహింపబడిన నీయమృత ప్రాశావలేహము, రక్తపిత్తము, ఉరక్షతము, దప్పి, అరుచి, శ్వాస, కాస, వాంతి, ఎక్కిళ్ళు మూత్రకృచ్ఛ్రము, జ్వరము వీనిని బోగొట్టి శరీరబలమును సంభోగశక్తిని వృద్ధిచేయును. ఈయౌషధమును సేవించునపుడు పాలును, మాంసరసమును ఆహారమునందుపయోగించవలయును.

క్షీరివృక్షములు:—'న్యగ్రోధోదుమ్బరాశ్వత్థ పారీషప్లక్షపాదపాః పఞ్చైతే క్షీరిణోవృక్షాః॥, (మఱ్ఱి, అత్తి, రావి, గంగరావి, జువ్వి అను నీయైదు.)

రసరాజః

మూ. ముక్తాప్రవాల రసహేమ సితాభ్రకాన్త
వఙ్గం మృతం సకల మేతదహో విభావ్యమ్. ౩౨
ఛిన్నారసేన చ వరీసలిలేన సప్త
వారంతతో మధుహవిర్మరిచేన సాకమ్
లిహ్యాదురఃక్షతహరం రసరాజకాఖ్యమ్
మాషప్రమాణ మతనూద్భవ హేతుమేనమ్. ౩౩
అన్యచ్చ తర్పణం శీతమవిదాహి హితం లఘు
అన్నపానం నిషేవ్యన్తు క్షతక్షీణైస్సుఖార్థిభిః. ౩౪
శోకంస్త్రియం క్రోధమసూయనఞ్చ త్యజే దుదారాన్విషయాన్భజేచ్ఛ
తథాద్విజాతీం స్త్రిదశాన్గురూంశ్చ కథాశ్చపుణ్యాః శృణుయాద్ద్విజేభ్యః.

తా:—ముక్తాభస్మము, ప్రవాళభస్మము, రసభస్మము, స్వర్ణభస్మము, శ్వేతాభ్రకభస్మము, కాంతభస్మము, వంగభస్మము, వీనిని సమభాగములుగ గ్రహించి తిప్పతీగ రసము, పిల్లిగడ్డలరసము వీనిచే యేడేసిభావనలు మర్దనలుచేసి పిమ్మట మినపగింజలంత మాత్రలుచేసి మిరియాలపొడి, తేనె, నెయ్యి వీనియనుపానముతో సేవించినయెడల ఉరక్షతము నశించును. కామోద్దీపనము కలుగును. ఉరక్షతరోగులు తృప్తిని, శైత్యమును, కలిగించునవియు, విదాహమును కలిగించకుండునవియు, లఘుగుణముగలవియునగు అన్నపానములను సేవించుచుండవలయును. మఱియు శోకము స్త్రీసంభోగము, కోపము, అనూయ వీనిని వర్జించవలయును. మనః ప్రసన్నకరములగు విషయములను అనుభవించుచుండవలయును. దేవతలు, గురువులు, బ్రాహ్మణులు వీరిని పూజించుచుండవలయును. పుణ్యకథలను ద్విజుల ముఖమున వినుచుండవలయును.

కాసనిదాన స్సమ్ప్రాప్తిః

మూ. ధూమోపఘాతాద్రజసస్తథైవ వ్యాయామరూక్షాన్ననిషేవణాచ్చ
విమార్గగత్వాదపి భోజనస్య వేగావరోధా త్క్షవథో స్తథైవ. ౧

మూ. ప్రాణోహ్యుదానానుగతః ప్రదుష్టః సంభిన్న కాంస్యస్వనతుల్యఘోషః
నిరేతి వక్త్రాత్సహసా స దోషో మనీషిభిః కాస ఇతి ప్రదిష్టః ౨

తా:—పొగ, దుమ్ము, ఇవి ముక్కునందును నోటియందును ప్రవేశించుట, అధికముగ దేహపరిశ్రమచేయుట, రూక్షపదార్థములను భుజించుట. భుజించినఆహారము శ్వాసనాళములందు చేరుట, మలము, మూత్రము, తుమ్ము వీనియొక్క వేగమును నిరోధించుట అను నీకారణములవలన ప్రాణవాయువు దుష్టమై ఉదానవాతముతో కలసి పగిలిన కంచుగంటయొక్క ధ్వనివంటి ధ్వనిగలదియై కఫాదిదోషయుక్తమై నోటినుండి వెడలును. దీనిని కాసరోగమని పండితులు వచించెదరు.

కాసస్యసఙ్ఖ్యామాహ.

మూ. పఞ్చకాసాః స్మృతా వాత పిత్త శ్లేష్మ క్షత క్షయైః
క్షయాయోపేక్షితాస్సర్వే బలినశ్చోత్తరోత్తరమ్. ౩

తా:—వాతము, పిత్తము, శ్లేష్మము, క్షతము, క్షయము అను నీయైదుకారణములచే జనించుటవలన కాసరోగము అయిదువిధములగుచున్నది. ఈయైదింటిలో నొకదానికన్న నొకటి ఉత్తరోత్తరము బలముగలవియై తగినవిధమున చికిత్సచేయక ఉపేక్షించినయెడల క్షయరోగమును కలిగించునవియగును.

కాసరోగ పూర్వరూపాణి.

మూ. పూర్వరూపంభవేత్తేషాం శూక పూర్ణగలాస్యతా
కణ్ఠే కణ్డూశ్చ భోజ్యానామవరోధశ్చ జాయతే. ౪

తా:—కంఠమునందును నోటియందును ముండ్లునిండినటులుండుట, కంఠమునందు దురద, భోజనపదార్థములను మ్రింగజాలకుండుట అను నీలక్షణములు కాసరోగము జనించుటకు ముందు జనించును.

వాతికకాసమాహ

మూ. హృచ్ఛఙ్ఖమూర్ధోదరపార్శ్వశూలో క్షామాననః క్షీణబలస్వరౌజాః
ప్రసక్త వేగస్తు సమీరణేన భిన్నస్వరః కాసతి శుష్కమేవ. ౫

తా:—వాతముచే జనించిన కాసమునందు హృదయము, కణతలు, శిరస్సు, ఉదరము, పక్కలు వీనియందు శూలగలుగుట, ముఖము కృశించుట, శరీరబలము, కంఠస్వరము, ఓజస్సు ఇవి నశించుట, కాసవేగము యెల్లప్పుడును అనుసరించి యుండుట, కంఠస్వరము మారియుండుట, పొడిదగ్గు, అను నీలక్షణములు కలిగియుండును.

పైత్తికకాసమాహ

మూ. ఉరోవిదాహ జ్వర వక్త్రశోషై రభ్యర్దిత స్తిక్తముఖ స్తృషార్తః
పిత్తేనపీతాని వమేత్కటూని కాసేత్సపాణ్డుః పరిదహ్యమానః. ౬

తా:—పైత్తిక కాసమునందు రొమ్ముమంట, జ్వరము, నోరు ఎండుట, నోరు చేదుగనుండుట చేదుగనుండు పసరును వమనము చేసికొనుట, శరీరము పాండువర్ణముకలిగియుండుట, తాపము అను నీ లక్షణములు కలుగును.

కఫజమాహ

మూ. ప్రలిప్యమానేన ముఖేన సీద న్శిరోరుగార్తః కఫపూర్ణదేహః
అభక్తరుగ్గౌరవ కణ్డుయుక్తః కాసేద్భృశం సాన్ద్రకఫః కఫేన. ౭

తా:—శ్లైష్మిక కాసమునందు నోరు జిగటగలిగియుండుట, తలనొప్పి, శరీరమునందు కఫస్థానములలో కఫమునిండినటులనుండుట, భోజనమునందు ద్వేషము, శరీరముననొప్పి, శరీరము బరువుగనుండుట, దురదగలిగియుండుట, దగ్గినపుడు చిక్కని కఫమునోటవెడలుట అను నీలక్షణములు కలుగును.

క్షత కాసమాహ.

మూ. అతివ్యవాయ భారాధ్వ యుద్ధాశ్వ గజ నిగ్రహైః
రూక్షస్యోరఃక్షతం వాయుర్గృహీత్వా కాసమావహేత్. ౮
స పూర్వం కాసతేశుష్కం తతః ష్ఠీవే త్సశోణితమ్
కణ్ఠేన రుజతాఽత్యర్థం విభిన్నేనేవచోరసా ౯
సూచీభిరివతీక్ష్ణాభి స్తుద్యమానేన శూలినా
దుఃఖస్పర్శేన శూలేన భేదపీడాభితాపినా. ౧౦
పర్వభేద జ్వర శ్వాస తృష్ణా వైస్వర్యపీడితః
పారావత ఇవాఽఽకూజే త్కాస నేగా త్క్షతోద్భవాత్. ౧౧

తా:—అతిమైథునము, బరువులను మోయుట, త్రోవనడచుట, యుద్ధమునుజేయుట, గుఱ్ఱములు, ఏనుగులు మొదలగు వానిని పరుగెత్తునప్పుడు బలాత్కారముగ పట్టుకొని ఆపుట, అను నీకారణములవలన రూక్షశరీరముగల మనుజునికి వక్షస్థలమునందు గాయము కలుగును. అంతట వాతము ప్రకోపించి దగ్గును కలిగించును. ఈకాసమునందు మొదట పొడిదగ్గు కలిగి క్రమముగ రక్తముతోకూడిన కఫము

నోటవెడలుట, కంఠమునందునొప్పి, దగ్గినపుడు రొమ్ము పగులునటులుండుట, రొమ్మునందు సూదులచే పొడిచినటులను, హృదయమును స్పృశించినను పగులగొట్టినటులనొప్పియు, మంటయు కలుగుట, అవయవ సంధులలోనొప్పి, జ్వరము, శ్వాస, దప్పి, కంఠస్వరము మారుట, కాస వేగమువలన కంఠమునందు పావురములు అరచినటుల ధ్వనిగలుగుట అను నీలక్షణములు కలుగును.

క్షయజకాసమాహ

మూ. విషమాసాత్మ్య భోజ్యాతివ్యవాయా ద్వేగనిగ్రహాత్
ఘృణినాం శోచతాం నృణాం వ్యాపన్నేఽగ్నౌత్రయోమలాః
కుపితాః క్షయజం కాసం కుర్యుర్దేహక్షయప్రదమ్. ౧౨

తా:—విషమములు, పరస్పరవిరుద్ధములు, అసాత్మ్యములువగు పదార్థములను భుజించుట, అతిమైథునము, మలమూత్రాదివేగముల నిరోధించుట, విపత్తులయందు దయాళుత్వముచేత మిక్కిలి దుఃఖించుట అను నీకారణములవలన జఠరాగ్నినశించును. అందువలన వాతాదిదోషములు ప్రకోపించి దేహమును కృశింపజేయునట్టి క్షయ కాసను కలిగించును.

మూ. సగాత్రశూల జ్వరదాహమోహాన్ ప్రాణక్షయంచోపలభేత కాసీ
శుష్కం స నిష్ఠీవతి దుర్బలస్తు ప్రక్షీణమాంసో రుధిరం సపూయమ్
తం సర్వలిఙ్గం భృశదుశ్చికిత్స్యం చికిత్సితజ్ఞాః క్షయజం వదన్తి. ౧౩

ఇత్యేషక్షయజః కాసః క్షీణానాం దేహనాశనః
సాధ్యోబలవతాం వా స్యా ద్యాప్యస్త్వేవం క్షతోత్థితః. ౧౪

తా:—శరీరమునందునొప్పి, జ్వరము, తాపము. మూర్ఛ, ప్రాణశక్తితగ్గుట, శుష్కించిన కఫమునుమియుట, బలమునశించుట, శరీరమునందలి మాంసముక్షీణించుట, దగ్గినపుడు చీముతోకూడిన నెత్తురువెడలుట, ఈలక్షణములుగలది క్షయకాసమనియు త్రిదోషలక్షణములతో గూడియుండుటచే నియ్యది చికిత్సకు అసాధ్యమనియు వృద్ధవైద్యులు వచించెదరు. ఈ క్షయజకాసము క్షీణించిన మనుజునికి జనించినయెడల ప్రాణహానిని కలిగించును. బలముగలవానికి జనించినయెడల కుదిరినను కుదురవచ్చును. క్షతముతోకూడినయెడల యాప్యముగనుండును,

కాససాధ్యాసాధ్యత్వమాహ.

మూ. నవా కదాచి త్సిద్ధ్యేతా మపి పాదగుణాన్వితా
స్థవిరాణాం జరాకాస స్సర్వోయాప్యః ప్రకీర్తితః. ౧౫

తా:—మఱియు క్షయకాసము క్షతకాసము అను రెండును నూతనముగ జనించి పాద చతుష్టయ సంపత్తిగలిగియుండినయెడల ఒకప్పుడు సాధింపతగియుండును. ముసలివారికి జనించు జరాకాసములు యాప్యములుగ నుండును.

మూ. త్రీన్పూర్వాన్సాధయేత్సాధ్యా న్పథ్యైర్యాప్యాంస్తు యాపయేత్. ౫౧

తా:—వాతపిత్తకఫజములగు త్రివిధకాసలును సాధ్యములగుటచే ఔషధాదులచేత చికిత్సించవలయును. యాప్యములగు క్షతకాస, క్షయకాస, వీనిని పథ్యకరములగు ఆహారవిహారములచే తాత్కాలికముగ నుపశమింపజేయవలయును.

మూ. పూయాభమరుణం శ్యావం హారితం పీతనీలకమ్
నిష్ఠీవన్ శ్వాసకాసార్తో నజీవతి హతస్వరః. ౫౨

తా:—శ్వాసకాసలచే పీడింపబడు మనుజుడు చీమువలెను, ఎఱ్ఱగను, నల్లగను, ఆకుపచ్చరంగుగను, పచ్చగను, నీలవర్ణముగను నుండు కఫమును ఉమియుచు స్వరభంగము కలిగియుండెనేని జీవించడు.

మూ. కాసాచ్ఛ్వాసక్షయచ్ఛర్ది స్వరసాదాదయోగదాః
భవన్త్యుపేక్షయాయస్మాత్తస్మాత్తం త్వరయా జయేత్. ౫౩

తా:—కాసరోగమును చికిత్సచేయక ఉపేక్షచేసినయెడల శ్వాస, క్షయ, ఛర్ది, స్వరభంగము మొదలగు వ్యాధులు జనించును. కాబట్టి కాసరోగమును జనించినవెంటనే చికిత్సించవలయును.

కాసచికిత్సా (వాతకాసచికిత్సా.)

మూ. రూక్షస్యానిలజంకాస మాదౌ స్నేహైరుపాచరేత్
సర్పిర్భిర్వస్తిభిః పేయా క్షీరయూషరసాదిభిః. ౫౪
గ్రామ్యానూపౌదకైశ్శాలి యవగోధూమ షష్టికాన్
రసైర్మాషాత్మగుప్తానాం యూషైర్వా భోజయేద్ధితాన్. ౫౫

తా:—రూక్షశరీరము గలవానికి వాతకాస జనించినయెడల మొదట స్నేహపానము చేయించవలయును. పిమ్మట కాసహరమైన ఘృతములు, స్నేహవస్తి ప్రయోగములు, పేయ, క్షీరము, యూషము, మాంసరసము వీని నొసంగవలయును. మఱియు శాలిధాన్యము, యవలు, గోధుమలు, షష్టికధాన్యము వీనిచే సిద్ధముచేయబడిన ఆహారములను, గ్రామ్యజంతువులు, అనూపజంతువులు, జలజంతువులు వీనియొక్క మాంసరసములతోగాని, మినుములు దురదగొండి గింజలు వీని యూషములతోగాని, భుజించునటుల చేయవలయును.

మూ. దశమూలీశృతా శ్వాస కాస హిక్కారుజాపహా
యవాగూర్దీపనీ వృష్యా వాతరోగవినాశినీ. ౫౬

తా:—దశమూల కషాయముచే సిద్ధము చేయబడిన యవాగువు శ్వాస కాస హిక్క వాతరోగములు వీనిని పోగొట్టి అగ్నిదీప్తిని వీర్యవృద్ధిని గలిగించును:

మూ. రసఃకర్కోటకానాఞ్చ ఘృతభృష్టస్సనాగరః
వాతకాసప్రశమనః శృఙ్గీమత్స్యస్యవా పునః. ౫౭

తా:—శుంఠిచూర్ణమును నేతితో వేయించి కర్కోటక (ఆగాకర) రసమునందుగాని శృంగి. యను మత్స్యముయొక్క మాంసరసమునందుగాని కలిపి సేవించిన యెడల వాతకాస శమించును.

అపరాజిత లేహః.

మూ. శటీ శృఙ్గీ కణా భార్గీ గుడ వారిద యాసకైః
సతైలైర్వాతకాసఘ్నో లేహోఽయ మపరాజితః. ౫౮

తా:—కచ్చోరాలు, కర్కాటకశృంగి, పిప్పళ్ళు, భారంగి, తుంగగడ్డలు, దురదగొండివేళ్ళు, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చూర్ణమునకు రెండింతల బెల్లమును పాకముబట్టి పైచూర్ణమును కొంచెము తైలమును చేర్చి లేహ్యముగజేసి సేవించినయెడల వాతకాసము నశించును. ఇయ్యది అపరాజిత లేహమనబడును.

భార్గ్యాది లేహః.

మూ. భార్గీ ద్రాక్షా శటీ శృఙ్గీ పిప్పలీ విశ్వభేషజమ్
గుడతైలయుతో లేహో హితో మారుతకాసినామ్. ౫౯

తా:—భారంగి, ద్రాక్ష, కచ్చోరాలు, కర్కాటకశృంగి, పిప్పళ్ళు, శుంఠి, వీనిని సమభాగములుగ గ్రహించి మృదుచూర్ణము చేసి చూర్ణమునకు రెండింతలు పాతబెల్లమును పాకముబట్టి పాకసమయమున పై చూర్ణమును వైచి లేహ్యము చేసి కొంచెము తైలమును అందు కలుపవలయును. ఈలేహ్యము వాతకాసను హరించును.

విశ్వాది లేహః

మూ. విశ్వాభార్గీకణాసోమవల్కంద్రాక్షా శటీ సితా
లిహ్యాత్తైలేనవాతోత్థం కాసం జయతి దుస్తరమ్. ౬౦

తా:—సుంఠి, భారంగి, పిప్పళ్ళు, తెల్లకుమ్మపట్ట, ద్రాక్ష, కచోరాలు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చూర్ణమునకు నాలుగింతల చక్కెరను పాకముబట్టి పాకసమయమున పై చూర్ణమును కొంచెము తైలమునునైచి లేహ్యముచేసి బలానుసారముగ సేవించినయెడల వాతకాసము నశించును.

దశమూలాదిఘృతమ్

మూ. దశమూలీకషాయేణ భార్ఙ్గీకల్కం ఘృతం పచేత్
దక్ష తిత్తిరనిర్యూహే తత్పరం వాతకాసజిత్. ౬౧

తా:—దశమూలకషాయము రెండుభాగములు, ఘృతము ఒకభాగము, కోడి, తీతువు వీని యొక్క మాంస కషాయము రెండుభాగములు భారంగి కల్కము పాతిక భాగము వీని నెల్ల నొకటిగ చేర్చి ఘృతపక్వముగకాచి సేవించినయెడల వాతకాసము నశించును.

కణ్టకార్యవలేహః

మూ, చిత్రకం పిప్పలీమూలం వ్యోషం ముస్తం దురాలభా
శటీ పుష్కరమూలఞ్చ శ్రేయసీ సురసా వచా. ౬౨
భార్ఙ్గీఛిన్నరుహారాస్నా కర్కటాఖ్యాచ కార్షికాన్
కల్కాన్నిదిగ్ధిద్వితులాకషాయే పలవింశతిమ్. ౬౩
మత్స్యణ్డికాయా దత్త్వాతు సర్పిషఃకుడవం పచేత్
సిద్ధశీతే పృథక్క్షౌద్ర పిప్పలీకుడవాన్వితమ్. ౬౪
చతుష్పలం తుగాక్షీర్యాశ్చూర్ణం తత్ర ప్రదాపయేత్
లేహయే త్కాసహృద్రోగ శ్వాసగుల్మనివారణమ్. ౬౫

తా:—చిత్రమూలము, మోడి, త్రికటుకములు, తుంగగడ్డలు, దురదగొండివేళ్ళు, కచోరాలు పుష్కరమూలము, గజపిప్పళ్ళు, తులసి, వస, భారంగి, తిప్పతీగ, రాస్న, కర్కాటకశృంగి వీనిని ఒక్కొకకర్షమంతున గ్రహించి చూర్ణముచేసి యుంచుకొని ఇన్నూరు పలములు వాకుడు కషాయమునందు ఇరువది పలములు కలకండను పాకముపట్టి పాకసమయమున పై చూర్ణమును, నాలుగు పలముల నేతినిచేర్చి పక్వముచేసి చల్లారినపిమ్మట తేనె నాలుగు పలములు, పిప్పలిచూర్ణము నాలుగు పలములు, వెదురుప్పు నాలుగుపలములును చేర్చి బాగుగకలిపి బలానుసారముగ సేవించవలయును. ఇయ్యది కాస, హృద్రోగము, శ్వాసము, గుల్మము వీనిని హరించును.

మూ. చూర్ణితా విశ్వదుఃస్పర్శా శృఙ్గీ ద్రాక్షా శటీ సితాః
లిహ్యాత్తైలేనవాతాఢ్యం కాసం జయతి దుస్తరమ్. ౬౬

తా:— శుంఠి, దురదగొండివేళ్ళు, కర్కాటకశృంగి, ద్రాక్ష, కచోరాలు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి నాలుగింతల చక్కెరను పాకముబట్టి అందు పైచూర్ణమును వైచి లేహ్యపాకముగచేసి వలయునంత తిలతైలమును చేర్చి సేవించినయెడల వాతకాసము నశించును.

మూ. పఞ్చమూలకృతఃక్వాథః పిప్పలీచూర్ణ సంయుతః
రసైస్సమశ్నతోనిత్యం వాతకాస ముదస్యతి. ౬౭

తా:— లఘుపంచమూలకషాయమునందు పిప్పలిచూర్ణమును చేర్చి సేవించుచు మాంసరసయుక్తమైన ఆహారమును భుజించుచుండినయెడల వాతకాసము నశించును.

పిత్తకాసేబలాదిక్వాథః

మూ. బలా ద్విబృహతీ ద్రాక్షా వాసాభిః క్వథితం జలం
పిత్తకాసాపహం పేయం శర్కరామధుయోజితమ్. ౬౮

తా:— బలామూలము, వాకుడు, ములక, ద్రాక్ష, అడ్డసరము, వీని కషాయమునందు తేనెను చక్కెరనుకలిపి సేవించినయెడల పిత్తకాసము నశించును.

శట్యాదిక్వాథః

మూ. శటీ హ్రీబేర బృహతీ శర్కరావిశ్వభేషజం
ఏషాం క్వాథం పిబే త్పూతం సఘృతం పిత్తకాసనుత్. ౬౯

తా:— కచోరాలు, కురువేరు, ములక, శుంఠి వీని కషాయమునందు చక్కెరను నేతినికలిపి సేవించినయెడల పిత్తకాసము నశించును.

మూ. శటీద్విపఞ్చమూలస్య పిప్పలీద్రాక్షయో స్తథా
కషాయేణ శృతం క్షీరం పిబే త్సమధుశర్కరమ్. ౭౦

తా:— కచోరాలు, దశమూలములు, పిప్పళ్ళు, ద్రాక్ష వీని కషాయమును చేర్చి కాచబడిన పాలయందు తేనె చక్కెర వీనినికలిపి సేవించినయెడల పిత్తకాసము నశించును.

ఖర్జూరాదిలేహః.

మూ. ఖర్జూర పిప్పలీ ద్రాక్షా సితా లాజా స్సమాంశకాః
మధుసర్పిర్యుతోలేహః పిత్తకాసహరఃపరః. ౭౧

తా:—ఖర్జూరపుపండ్లు, పిప్పళ్ళు, ద్రాక్ష, చక్కెర, పేలాలు వీనిని సమాంశములుగ గ్రహించి చూర్ణించి తేనె నెయ్యి వీనిని కలిపి సేవించినయెడల పిత్తకాసము నశించును.

క్షీరామలకఘృతమ్.

మూ. మహిష్యజావిగోక్షీర ధాత్రీఫలరసైస్సమైః
సర్పిఃప్రస్థం పచే ద్యుక్త్యాపిత్తకాసనిబర్హణమ్. ౨౨

తా:—బఱ్ఱె, మేక, గొఱ్ఱె, ఆవు వీని పాలు ప్రత్యేక మొక్కొక్క ప్రస్థము, ఉసిరికపండ్ల రసము ఒక ప్రస్థము, గోఘృతమొక ప్రస్థము వీనినన్నిటి నొకటిగజేర్చి ఘృతపక్వముగకాచి సేవించినయెడల పిత్తకాసము నశించును.

పిత్తకాసహరయోగాః వజ్గసేనతః.

మూ. కాకోలీ బృహతీ మేదాయుగ్మైస్సవృషనాగరైః
పిత్తకాసే రస క్షీర యూషాంశ్చాప్యుపకల్పయేత్. ౨౩

తా:—కాకోలి, క్షీరకోలి, ములక, వాకుడు, మేద, మహామేద, అడ్డసరము, శుంఠి, వీని కషాయముచే సిద్ధముచేయబడిన మాంసరసము, క్షీరము, యూషము, ఇవన్నియు పిత్తకాసలను హరించును.

షట్ప్రస్థంఘృతమ్.

మూ. ఆపోథ్యక్షీరిణాం శృజ్గాన్పచే త్క్షీరచతుర్గుణే
ద్రాక్షాకల్కేఘృతంసిద్ధం లిహ్యాత్తత్పిత్తకాసనుత్. ౨౪

తా:—మఱ్ఱి, జువ్వి, అత్తి, రావి, గంగరావి అను నీయైదింటి ఇగుళ్ల కషాయములు ప్రత్యేకమొకప్రస్థము, ఆవుపాలు నాలుగుప్రస్థములు, ఘృతము ఒకప్రస్థము, ద్రాక్షాకల్కము నాలుగు పలములు ఇటులగ్రహించి వీనినెల్ల నొకటిగజేర్చి ఘృతపక్వముగకాచి సేవించినయెడల పిత్తకాస నశించును.

క్షీరఘృతమ్.

మూ, క్షీరివృక్షాజ్కురక్వాథే పచే త్క్షీరసమంఘృతమ్
పాయయే త్పిత్తకాసఘ్నం మధునావాఽవలేహయేత్. ౨౫

తా:—మఱ్ఱి, జువ్వి, అత్తి, రావి, గంగరావి అను నీయైదింటి ఇగుళ్ల కషాయము నాలుగు భాగములు ఘృతమొకభాగము, ఆవుపాలు ఒకభాగము, వీనినెల్ల నొకటిగచేర్చి ఘృతపక్వముగకాచి తేనెతోకలిపి సేవించినయెడల పిత్తకాసము నశించును.

ద్రాక్షామలకాదిలేహః

మూ. ద్రాక్షామలకఖర్జూరం, పిప్పలీమరిచాన్వితమ్
పిత్తకాసహరం హ్యేత ల్లిహ్యా న్మాక్షికసర్పిషా. ౨౬

తా:—ద్రాక్ష, ఉశిరికవరుగు, ఖర్జూరపుపండ్లు, పిప్పళ్ళు, మిరియాలు వీని చూర్ణమును తేనె నెయ్యి వీని అనుపానముతో సేవించినయెడల పిత్తకాసము నశించును.

కఫకాసచికిత్సా

మూ. కఫజే వమనం కార్యం కాసే లఙ్ఘనమేవచ
శస్తా యవా స్తత్ప్రకృతియూషాశ్చ కటుతిక్తకాః. ౨౭

తా:—కఫకాసమునందు మొదట వమనమును లంఘనమును చేయించవలయును. పిమ్మట యవలు, యవలగుణములను కలిగినవియు కటుతిక్త రసములుగలవియునగు ద్రవ్యములచే సిద్ధముచేయబడిన యూషముల నొసంగవలయును.

నవాఙ్గయూషః.

మూ. ముద్గామలాభ్యాం యవదాడిమాభ్యాం కర్కన్ధునా శుష్కకమూలకేన
శుణ్ఠీకణాభ్యాం సకులత్థకేన యూషోనవాఙ్గః కఫకాసహన్తా. ౨౮

తా:—పెసలు, ఉశిరికవరుగు, యవలు, దానిమ్మగింజలు, రేగుపండ్లు, ఎండుముల్లంగి, శుంఠి, పిప్పళ్ళు, ఉలవలు వీనిచే సిద్ధముచేయబడిన యూషము కఫకాసము హరించును. ఈయూషమునందు ఉలవలు పెసలు తప్ప మిగిలినవానికషాయమును అర్ధశృతముగ గ్రహించి అందు పెసలను ఉలవలను చేర్చి యూషమును సిద్ధముచేయు సంప్రదాయముకూడ గలదు.

మూ. శఠీ సాతివిషా ముస్తా శృఙ్గీ కర్కటకస్యచ
అభయా శృఙ్గబేరఞ్చ సమం శట్యాది పేషయేత్. ౨౯

హిఙ్గు సైన్ధవసంయుక్తం తక్రోదకపరిప్లుతం
శ్లేష్మకాసీ లిహేదేత మవలేహం ముహుర్ముహుః. ౩౦

తా:—కచోరాలు, అతివస, తుంగగడ్డలు, కర్కాటకశృంగి, కరక్కాయపలుపు, శుంఠి వీనిని మృదుచూర్ణముగచేసి కొంచెముగ ఇంగువను సైంధవలవణమును కలిపి పైచూర్ణమును తక్రముతో కలిపి సేవించుచుండినయెడల కఫకాస నశించును,

మూ. వ్యోషాజమోదచిత్రకషడ్గ్రన్థా చవ్యకల్కితం సర్పిః
కఫకాసశ్వాసహరం వాసక రస సాధితం సమధు. ౮౧

తా:—త్రికటుకములు, వాము, చిత్రమూలము, మోడి, చవ్యము, వీనిని సమభాగములుగ గ్రహించి కల్కము చేసి కల్కమునకు నాలుగింతలు నేతిని, నేతికి నాలుగింతలు అడ్డసరపాకుసరమును చేర్చి ఘృతపక్వముగ కాచి తేనెతో సేవించినయెడల కఫకాసము, శ్వాసము ఇవి నశించును.

ద్వన్ద్వకాస చికిత్సా.

మూ. కట్ఫలం కత్తృణం భార్ఙ్గీ ముస్తాధాన్యం వచాఽభయా
శుణ్ఠీ పర్పటకం శృఙ్గీ సురాహ్వాశ్చ జలేశ్శృతమ్. ౮౨
మధుహిఙ్గుయుతంపేయం కాసే వాతకఫాన్వితే
కణ్ఠరోగే ముఖే శూలే హిక్కాశ్వాసజ్వరేషు చ. ౮౩

తా:—కాయఫలము, కామంచిగడ్డి, భారంగి, తుంగగడ్డలు, ధనియాలు, వస, కరకవలుపు, శుంఠి, పర్పాటకము, కర్కాటకశృంగి, దేవదారు, వీనికషాయమునందు పొంగించినఇంగువ చూర్ణమును తేనెనుకలిపి త్రాగినయెడల వాతకఫములవలనజనించినకాస, కంఠరోగము, ముఖరోగము, శూల, ఎక్కిళ్ళు, శ్వాస, జ్వరము ఇవి నశించును.

వాసకాదికషాయః.

మూ. సింహాస్యాఽమృతసింహీనాం క్వాథం మధుయుతంపుమాన్
పిబే త్స పిత్తకఫజే కాసే శ్వాసే క్షయే జ్వరే. ౮౪

తా:—అడ్డసరము, తిప్పతీగ, వాకుడు వీని కషాయమునందు తేనెను కలిపి త్రాగినయెడల పిత్తశ్లేష్మములవలన జనించిన కాస, శ్వాస, క్షయ, జ్వరము ఇవినశించును.

మూ. వాసకస్వరసః పేయో మధుయుక్తో హితాశినా
పిత్తశ్లేష్మకృతే కాసే తాలీసాద్యశ్చ యోజయేత్. ౮౫

తా:—అడ్డసరపాకురసమునందు తేనెనుకలిపిగాని. తాలీసాది చూర్ణమును తేనెతోగాని సేవించుచు పథ్యకరమైన ఆహారమును భుజించుచుండినయెడల పిత్తశ్లేష్మములవలన జనించిన కాస నశించును.

క్షతకాసచికిత్సా.

మూ. కాసేతు క్షతజే బల్యైః పాచనై ర్బృంహణై రపి
శమనైః పిత్తకాసఘ్నై రన్యైశ్చ మధురౌషధైః. ౮౬

యవాగూంవా పిబేత్సిద్ధాం క్షతోరస్కస్సుశీతలాం
ఇక్ష్వైక్షువాలికాపద్మ మృణాలోత్పల చన్దనైః. ౮౭

తా:—క్షతజకాసమునందు బలకరములును, పాచనములును, పుష్టికరములును, దోషముల నుపశమింపజేయునవియునగు ఔషధములను, పిత్తకాసహరములును మధురములును నగు ఔషధములను ఒసంగవలయును.

మఱియు చెఱకువేరు, కాశవేరు, తామరపూలు, తామరతూండ్లు, కలువగడ్డ, చంగనము, వీనిచే సిద్ధముచేసి చల్లార్చిన యవాగువును పానముచేయించవలయును.

మధుకాదిచూర్ణమ్.

మూ. మధుకం పిప్పలీ ద్రాక్షా శృఙ్గీచైవ శతావరీ
ద్విగుణాచ తుగాక్షీరీ సితా సర్వైశ్చతుర్గుణా
లిహ్యాత్తం మధుసర్పిర్భ్యాం క్షతకాసనివృత్తయే. ౮౮

తా:—అతిమధురము, పిప్పళ్లు, ద్రాక్ష, కర్కాటకశృంగి, పిల్లిగడ్డలు ఇవి ఒక్కొక్కభాగము, వెదురుప్పు రెండుభాగములు, వీనిని సూక్ష్మచూర్ణముచేసి మొత్తము చూర్ణమునకు నాలుగింతలు చక్కెరను కలిపి తేనె నెయ్యి వీని అనుపానముతో సేవించినయెడల క్షతకాస నివర్తించును.

మూ. మఞ్జిష్ఠమూర్వానతవహ్నిపాఠా కృష్ణాహరిద్రా విహితన్తుచూర్ణం
క్షౌద్రేణకాసేఽవలిహేత్క్షతోత్థే పిబేద్ఘృతంచేక్షురసే విపక్వమ్. ౮౯

తా:—మంజిష్ఠ, చాగవేరు, గ్రంథితగరము, చిత్రమూలము, విషబొద్ది, పిప్పళ్ళు, పసుపు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి తేనె ఆనుపానముతో సేవించినను, ఇక్షురసమునందు పక్వముచేయ బడిన ఘృతమును సేవించినను క్షతకాసము నశించును.

మూ. ఇక్ష్వైక్షువాలికాపద్మ మృణాలోత్పల చన్దనైః
శృతంపయోమధుయుతం సన్ధానార్థం పిబేత్క్షతీ. ౯౦

తా:—క్షతకాసరోగి ఉరస్సంధానము కొరకు చెఱకువేరు, కాశవేరు, తామరపూలు, తామరతూండ్లు, కలువగడ్డలు, చందనము వీనిని చేర్చి కాచబడిన పాలయందు తేనెను కలిపి త్రాగవలయును.

క్షయకాస చికిత్సా.

మూ. పిప్పలీగుడసంసిద్ధం ఛాగక్షీరయుతం ఘృతం
ఏతదగ్నివివృద్ధ్యర్థం సర్పిశ్చ క్షయకాసినామ్. ౯౧

తా:—క్షయకాసరోగులు పిప్పళ్ళు, బెల్లము వీనికల్కము ఒక భాగము, మేకనెయ్యి నాలుగుభాగములు, మేకపాలు పదునారు భాగములు, వీని నన్నిటి నొకటిగచేర్చి ఘృతపక్వముగ కాచి అగ్నిదీప్తికొరకు సేవించవలయును.

మూ. చూర్ణం కాకుభమిష్టం వాసారసభావితం బహూన్వారాన్
మధుఘృతసితోపలాభిర్లేహ్యం క్షయకాస రక్తపిత్తహరమ్. ౯౨

తా:—మద్దిపట్ట చూర్ణమును అడ్డసరపాకు రసముచే ననేకమారులు భావనలుచేసి తేనె, నెయ్యి, కలకండపొడి వీని యనుపానములతో సేవించినయెడల క్షయ కాసము, రక్తపిత్తము నశించును.

పిప్పల్యాద్యవలేహః.

మూ. పిప్పలీ మధుకం పిష్టం కర్షకం ససితోపలమ్
ప్రస్థైకం గవ్యమాజఞ్చ క్షీర మిక్షు రసస్తథా. ౯౩

యవగోధూమమృద్వీకా చూర్ణమామలకీరసమ్
తైలఞ్చ ప్రసృతాంశాని తత్సర్వం మృదువహ్నినా. ౯౪

పచేల్లేహం ఘృతక్షౌద్రయుక్తం సశ్వాసకాసజిత్
క్షయహృద్రోగకాసఘ్నో హితో వృద్ధాల్పరేతసామ్. ౯౫

తా:—కలకండ ఒకప్రస్థము, మేకపాలు ఒకప్రస్థము, ఉసిరికపండ్ల రసము రెండుపలములు వీని నెల్ల నొకటిగచేర్చి పక్వముచేయుచు పాక సమయమున అందు పిప్పళ్ళు, అతిమధురము వీనిచూర్ణములు ఒక్కొక్క కర్షము, యవలు, గోధుమలు వీనిచూర్ణములు రెండేసిపలములు, ద్రాక్ష రెండుపలములును వైచి కలియబెట్టి రెండుపలములు నువ్వులనూనె, రెండుపలములు మేకనేయి వీనినిచేర్చి చల్లారిన పిమ్మట రెండుపలములు తేనెనుకలిపి సేవించవలయును. ఇయ్యది శ్వాసకాస, క్షయ, హృద్రోగము, కాస ఈ వ్యాధులుగల వారికిని వృద్ధులకును అల్పరేతస్సు గలవారికిని హితకరముగనుండును.

పిప్పల్యాద్యో లేహోన్యః.

పిప్పలీమధుకంద్రాక్షా సుపక్వం బృహతీఫలమ్
ఘృతక్షౌద్రయుతో లేహః క్షయకాసనిబర్హణః. ౯౬

తా:—పిప్పళ్ళు, అతిమధురము, ద్రాక్ష, బాగుగ పండిన ములకపండ్లు, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి తేనె నెయ్యి వీని అనుపానముతో సేవించినయెడల క్షయ కాస నివర్తించును.

మూ. సన్నిపాత భవో హ్యేష క్షయ కాస స్సుదారుణః
సన్నిపాతహితం తస్మాత్కార్యమత్ర చికిత్సితమ్ ౯౭

తా:—క్షయ కాస త్రిదోష ప్రకోపముచే జనించినదగుటచే సన్నిపాత చికిత్సాక్రమమును కూడ ఈకాసమునందు ఆచరించవలయును.

కాసశ్వాసచికిత్సా.

మూ. అమృతానాగరఫఞ్జీ వ్యాఘ్రీపర్ణీసుసాధితః క్వాథః.
పీతస్సకణాచూర్ణః కాసశ్వాసౌజయత్యాశు. ౯౮

తా:—తిప్పతీగ, శుంఠి, భారంగి, వాకుడు, ముయ్యాకుపొన్న, కోలపొన్న వీని కషాయమునందు పిప్పలిచూర్ణమును కలిపి సేవించినయెడల కాసశ్వాసలు నశించును:

మూ. భార్ఙ్గీ సనాగరా సింహీ కులత్థం మూలకం తథా
పిబే త్పిప్పలిచూర్ణేన కాసశ్వాసౌ వ్యపోహతి. ౯౯

తా:—భారంగి, శుంఠి, వాకుడు, ఉలవలు, ముల్లంగిగింజలు వీని కషాయమునందు పిప్పలిచూర్ణమునుకలిపి సేవించినయెడల కాసశ్వాసలు నశించును.

మూ. స్వరసం శృఙ్గబేరస్య మాక్షికేణసమన్వితమ్
పాయయే చ్ఛ్వాసకాసఘ్నం ప్రతిశ్యాయకఫాపహమ్. ౧౦౦

తా:—అల్లపురసమునందు తేనెనుకలిపి సేవించినయెడల శ్వాసకాసలు, ప్రతిశ్యాయము, కఫము ఈ రోగములు నశించును.

మూ. సేవితంమధుఖణ్డాభ్యాం చూర్ణంమరిచజంయది
కిమర్థం క్రియతే చిన్తా కాసశ్వాసపరాజితైః. ౧౦౧

తా:—మిరియాల చూర్ణము, కలకండపొడి ఈ రెంటిని సమభాగములుగకలిపి సేవించినయెడల కాసశ్వాసలు నశించును,

మూ. కులిత్థః కణ్టకారీచ తథా బ్రాహ్మణయష్టికా
శుణ్ఠీసురభిసంయుక్తః కాసశ్వాసజ్వరాపహః. ౧౦౨

తా:—ఉలవలు, వాకుడు, భారంగి, శుంఠి, తులసి వీనికషాయము శ్వాసకాసలను జ్వరమును హరించును.

మూ. పౌష్కరం కట్ఫలం భార్ఙ్గీ విశ్వపిప్పలిసాధితం
పిబే త్క్వాథం కఫోద్రేకే కాసే శ్వాసేచ హృద్గ్రహే. ౧౦౩

తా:—పుష్కరమూలము, కాయఫలము, భారంగి, శుంఠి, పిప్పళ్ళు, వీని కషాయము కఫప్రకోపమును కాస శ్వాసలను ఉరోగ్రహమును పోగొట్టును.

మూ. కునటీసైన్ధవవ్యోష విడఙ్గామర హిఙ్గుభిః
లేహస్సాజ్యమధుః కాసహిక్కాశ్వాసనివారణః. ౧౦౪

తా:—శుద్ధమనశ్శిల, సైంధవలవణము, త్రికటుకములు, వాయువిడంగములు, దేవదారు, పొంగించినఇంగువ, వీని చూర్ణమును తేనె నెయ్యి అనుపానముతో సేవించినయెడల కాస, ఎక్కిళ్ళు, శ్వాస ఇవి నశించును.

మూ. శ్వాసకాసహరా బర్హ్వాపాదాచ క్షౌద్రసర్పిషా
లిహ్యా న్మరిచచూర్ణంవా సఘృతక్షౌద్రశర్కరమ్. ౧౦౫

తా:—నెమలిఅడుగు చెట్టును సమూలముగ గ్రహించి చూర్ణించి తేనె నెయ్యి వీనితో కలిపి సేవించినను, మిరియాల చూర్ణము, చక్కెర, వీని సమభాగములు గ్రహించి అందు తేనె నెయ్యి వీని కలిపి సేవించినను శ్వాస కాసలు నశించును.

మూ. భార్ఙ్గీ శుణ్ఠీ కణాచూర్ణం గుడేన శ్వాసకాసనుత్
పథ్యా శుణ్ఠీ ఘన గుడై ర్గుటికాం ధారయే న్ముఖే. ౧౦౬

తా:...భారంగి, శుంఠి, పిప్పళ్ళు వీని చూర్ణమును బెల్లముతో సేవించినను, కరక్కాయ వలుపు, శుంఠి, తుంగముస్తలు, వీని చూర్ణమును బెల్లముతో కలిపి గుటికలుచేసి నోటనుంచుకొని రసమును మ్రింగుచుండినను శ్వాస కాసలు నశించును.

మూ. సర్వేషు శ్వాసకాసేషు కేవలంవా విభీతకమ్
నాగరేణాభయాతద్వ త్కాసమాశు వ్యపోహతి. ౧౦౭

తా:—తానికాయ వలుపును పుక్కిటనుంచుకొని రసము మ్రింగుచుండిన యెడల శ్వాస కాసలు నశించును.

తానికాయవలుపును చూర్ణముచేసి బెల్లముతోకలిపి గుటికలనుచేసి సేవించినను శుంఠిని కరకవలుపును పైవిధముగనె పుక్కిటనుంచుకొని రసమును మ్రింగుచుండినను కాస నశించును.

సర్వకాసేషు పిప్పల్యాదిగుటికా.

మూ. సపిప్పలీ పుష్కరమూల పథ్యా శుణ్ఠీ శటీ మూలక సూక్ష్మచూర్ణమ్
గుడేనయుక్తా గుటికాప్రయోజ్యా కాసేషు నాసాస్రవ వైస్వరేచ. ౧౦౮

తా:—పిప్పళ్ళు, పుష్కరమూలము, కరకవలుపు, శుంఠి, కచ్చోరాలు, మోడి వీనిని సమభాగములుగ గ్రహించి సూక్ష్మ చూర్ణము చేసి చూర్ణమునకు రెండింతలు బెల్లమును చేర్చి వటకములను చేసి సేవించినయెడల సర్వ కాసలు, నాసాస్రావము, స్వరభేదము ఇవి నశించును.

మూ. క్షవథా గన్ధనాశేచ ధూమపానం ప్రయోజయేత్
అర్కమూలశిలే తుల్యాంతతో౽ర్ధేనకటుత్రికమ్. ౧౦౯
చూర్ణితంవహ్నినిక్షిప్తం పిబే ద్ధూమన్తుయోగవిత్
భక్షయే దథ తామ్బూలం పిబే ద్దుగ్ధమథామ్బువా
కాసాః పఞ్చవిధా యాన్తి శాన్తి మాశు నసంశయః, ౧౧౦

తా:—తుమ్ములు, ముక్కులకు వాసన తెలియకుండుట, ఈ లక్షణములు కలిగెనేని క్రింద చెప్పబోవు ధూమపానమును చేయించవలయును.

జిల్లేడువేళ్ళు, మనశ్శిల, త్రికటుకములు వీనిని ఒక్కొకభాగము గ్రహించి చూర్ణించి నిప్పులపైవైచి అందుండి వెడలుపొగను అఘ్రాణించవలయును. పిమ్మట పాలనుగాని, నీటినిగాని త్రాగి తాంబూలచర్వణము చేయవలయును. ఈ ప్రయోగమువలన పంచవిధకాసలు నిస్సంశయముగ నశించును.

మూ. మనశ్శిలాలమరిచ మాంసీముస్తేఙ్గుదైః పిబేత్.
ధూమంతస్యానుచ పయ స్సుఖోష్ణం సగుడం పిబేత్. ౧౧౧
ఏషకాసాన్పృథగ్ద్వంద్వ సన్నిపాతసముద్భవాన్
శస్త్రైరపి ప్రయోగాణాం సాధయే దప్రసాధితాన్. ౧౧౨

తా:—మనశ్శిల, తాళకము, మిరియాలు, జటామాంసి, తుంగగడ్డలు, గారవేళ్ళు వీని చూర్ణమును అగ్నిపైనవైచి పొగను పీల్చి వెంటనే పాలలో బెల్లమును కలిపి సుఖోష్ణముగ త్రాగవలయును. ఇయ్యది ఇతర చికిత్సలచే సాధ్యముకాని సమస్త కాసలను హరించును.

మూ. మనశ్శిలాలిప్తదలం బదర్యాస్తాపశోషితమ్
సక్షీరంధూమపానఞ్చ మహాకాస నిబర్హణమ్. ౧౧౩

తా:—మనశ్శిలను నీటితోనూరి రేగు ఆకులకుపూసి ఎండించి ఆ యాకులను నిప్పుమీదవైచి పొగను అఘ్రాణించి పిమ్మట పాలను త్రాగినయెడల మహాకాసలు నశించును.

మూ. పిష్ట్వా త్రిపుటధత్తూరమూలవ్యోషమనశ్శిలాః
తేనప్రలిప్యవసనం ధూమవర్తిం ప్రకల్పయేత్
ధూమంతస్యాః పిబేద్యస్తు త్రిదినాత్కాసనం హరేత్. ౧౧౪

తా:—తాళకము, ఉమ్మెత్తవేళ్ళు, త్రికటుకములు, మనశ్శిల వీనిని సమభాగలుగ గ్రహించి నీటిచేనూరి ఒక వస్త్రముపైపూసి వర్తినిచేయువలయును. ఆవర్తినికాల్చి అందుండి వెడలు పొగను పీల్చినయెడల కాసరోగము నశించును.

జాత్యాదిధూమః

మూ. జాతీపత్రశిలారాలై ర్యోజయే ద్గుగ్గులుంసమం
అజామూత్రేణ సంపిష్టో ధూమః కాసహరఃపరః. ౧౧౫

తా:—జాపత్రి, శుద్ధమనశ్శిల, సర్జరసము, గుగ్గులు, వీనిని సమభాగములుగ గ్రహించి మేక మూత్రముచే మర్దించి యెండించి చూర్ణముచేసి ఆ చూర్ణమును నిప్పులపైనవైచి అందుండి వెడలు పొగను పీల్చినయెడల కాస రోగము నశించును.

మూ. జాతీజటాకిసలయై ర్బదరీదలైశ్చ
జాతామసూరకఫలై స్సమనశ్శిలైశ్చ
స్యా ద్ధూమవర్తిరిహ గుగ్గులునా సమేతైః
కాసచ్ఛిదే బదరికాగ్ని విదహ్యమానైః. ౧౧౬

తా:—జాపత్రి, నేలఉసిరికఆకు, రేగాకు, చిరుశనగలు, త్రిఫలములు, మనశ్శిల, గుగ్గులు వీనిని సమభాగములుగగ్రహించి నీటితో నూరి ఒక వస్త్రమునకుపూసి వర్తిచేసి ఎండించి రేగుకట్టెల నిప్పుమీద పైవర్తినిఉంచి అందుండి వెడలు పొగను పీల్చిన కాసరోగము నశించును.

మూ. రాత్రిద్వయ శిలాధూమపానా త్కాసశ్రుతిఃకుతః ?
జలపానాదపి తథా క్షణేనక్షణదాక్షయే. ౧౧౭

తా:—పసుపు, మ్రానిపసుపు, శుద్ధమనశ్శిల వీనిధూమపానము కాసరోగమును హరించును. ఉషఃకాలమున జలపానము చేయుచుండినను కాసరోగము నశించును.

మూ: హరీతకీ కణా శుణ్ఠీ మరీచగుడసంయుతః
కాసఘ్నో మోదకఃప్రోక్తః పరశ్చానలదీపనః. ౧౧౮

తా:—కరకపలుపు, పిప్పళ్ళు, శుంఠి, మిరియాలు, వీని చూర్ణమును బెల్లములో కలిపి మోదకములు (వటకములు) చేసి సేవించినయెడల కాసరోగము నశించి విశేషముగ అగ్నిదీప్తి కలుగును.

సమశర్కరచూర్ణమ్.

మూ. శుణ్ఠీ కణా మరిచ నాగదలత్వగేలం చూర్ణీకృతం క్రమవివర్ధితమూర్ధ్వమన్త్యాత్
ఖాదే దిదం సమసితం గుదజాగ్నిమాన్ద్య గుల్మారుచిశ్వసనకణ్ఠహృదామయేషు.

తా:—శుంఠి యేడుభాగములు, పిప్పళ్ళు ఆరుభాగములు, మిరియాలు అయిదుభాగములు, నాగకేసరములు నాలుగుభాగములు, ఆకుపత్రి మూడుభాగములు, లవంగపట్ట రెండుభాగములు, ఏలకులు ఒకభాగము, ఇటుల వీనిని గ్రహించి మృదుచూర్ణము చేసి చూర్ణమునకు సమముగ చక్కెరనుకలిపి బలానుసారముగ సేవించినయెడల అర్శస్సు, అగ్నిమాంద్యము, గుల్మము, అరుచి, శ్వాసము, గళరోగము, హృద్రోగము ఇవి నశించును.

మూ. కర్పూరవాలకజోక్కల జాతీఫలదలంసమా
లవఙ్గనాగమరిచ కృష్ణాశుణ్ఠ్యోవివర్ధితాః. ౧౨౦
చూర్ణం సితాసమంగ్రాహ్యం రోచనం క్షయకాసజిత్
వైస్వర్యకాసశ్వాసఘ్నం ఛర్దిఘ్నైచ్చవ క్షయం జయేత్
ప్రయుక్తఞ్చాన్నపానేషు భైషజ్యం ద్విగుణంహితమ్. ౧౨౧

తా:—పచ్చకర్పూరము, కురువేరు, తక్కోలములు, జాజికాయలు, ఆకుపత్రి, లవంగములు, ఇవి ప్రత్యేక మొక్కొక్కభాగము, నాగకేసరములు రెండుభాగములు, మిరియాలు మూడుభాగములు, పిప్పళ్లు నాలుగుభాగములు, శుంఠి అయిదుభాగములు, ఇటుల వీని నన్నింటిని సూక్ష్మచూర్ణముచేసి చూర్ణమునకు సమముగ చక్కెరను కలిపి సేవించినయెడల అరుచి, క్షయకాసము, స్వరభేదము, దగ్గు, శ్వాసము, వాంతి, క్షయరోగమనను నీరోగములు నశించును. ఈయౌషధమును అన్నపానములతో కలిపిసేవించిన యెడల మిక్కిలి గుణమును కలిగించును.

మరిచాదిగుటికలు.

మూ. కర్షః[1] కర్షోఽర్ధపలద్వయం స్యా త్తతోఽర్ధకర్షశ్చ
మరిచస్యపిప్పలీనాం దాడిమగుడయావశూకానామ్. ౧౨౨
సర్వౌషధై రసాధ్యా యే కాసాస్సర్వైద్యనిర్ముక్తాః
అపిపూయం ఛర్దయతాం తేషా మిదమౌషధం పరమమ్. ౧౨౩

తా:—మిరియాలు, పిప్పళ్ళు, ఒక్కొక్క కర్షము, దానిమ్మ బెరడు అర్ధపలము, బెల్లము రెండుపలములు, యవక్షారము అర్ధకర్షము ఇటుల గ్రహించి బెల్లముతప్ప మిగిలినవానిని చూర్ణించి బెల్లములోకలిపి శాణప్రమాణముగ మోదకములు చేసి సేవించినను నోటయుంచుకొని రసమును మ్రింగుచుండినను సమస్త ఔషధములచే మరియు వైద్యులచే విడువబడినదియు కఫముతోకూడ చీమువెడలునదియునగు సమస్త కాసలు నశించును.

మూ. దేవదారుబలారాస్నా త్రిఫలావ్యోషపద్మకైః
సవిడఙ్గైస్సితాతుల్యై స్తచ్చూర్ణం సర్వకాసనుత్. ౧౨౪

---

[1] కర్షాంశపలం ॥పా॥

తా:—దేవదారు, బలామూలము, రాస్న, త్రిఫలములు, త్రికటుకములు, పద్మకాష్ఠము వాయువిడంగములు, వీనిసన్నింటిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ చక్కెరను కలిపి బలానుసారముగ సేవించవలయును. ఇయ్యది సర్వకాసలను పోగొట్టును.

మూ. బదరీపత్రకల్కంవా ఘృతభృష్టంససైన్ధవమ్
స్వరోపఘాతే కాసేచ లేహమేతం ప్రయోజయేత్, ౧౨౫

తా:—స్వరభేదము, దగ్గు ఇవి గలవారికి రేగుఆకు కల్కమును నేతితో వేయించి కొంచెము సైంధవలవణమునుకలిపి ఒసంగవలయును.

మూ. ద్వాక్షారౌ పఞ్చమూలాని పఞ్చైవ లవణానిచ
సటీనాగరకోదీచ్య కల్కంవా వస్త్రగాలితమ్
పాయయేచ్చ ఘృతోన్మిశ్రం సర్వకాసనిబర్హణమ్. ౧౨౬

తా:—సర్జక్షారము, యవక్షారము, వాకుడు, ములక, పల్లేరు, కోలపొన్న, ముయ్యాకుపొన్న, పంచలవణములు, కచ్చోరాలు, శుంఠి, కురువేరు వీనికల్కమునుగాని వీనిసూక్ష్మచూర్ణమునుగాని నేతితో కలిపి సేవించినయెడల సర్వకాసలు నశించును.

త్రిజాతగుటికా

మూ. త్రిజాతమర్ధకర్షఞ్చ పిప్పల్యర్ధపలంసితా
ద్రాక్షామధుకఖర్జూరం పలాంశం శ్లక్ష్ణకల్కితమ్- ౧౨౭

మధునాగుటికా ఘ్నన్తి తా వృష్యాఃపిత్తశోణితం
కాసశ్వాసారుచిచ్ఛర్ది మూర్ఛాహిక్కామదభ్రమాన్- ౧౨౮

క్షతక్షయస్వరభ్రంశ ప్లీహాశోషాఢ్యమారుతాన్
రక్తనిష్ఠీవహృత్పార్శ్వరుక్పిపాసాజ్వరానపి- ౧౨౯

తా:—లవంగపట్ట, ఏలకులు. ఆకుపత్రి, ఇవి ప్రత్యేకము అర్ధకర్షము, పిప్పళ్ళు రెండుకర్షములు, చక్కెర, ద్రాక్ష, అతిమధురము, ఖర్జూరపుపండ్లు, ఇవి ప్రత్యేకమొక్కొకపలముచొప్పునను గ్రహించి సూక్ష్మచూర్ణముచేసి తేనెతో మర్దించి గుటికలుచేసి సేవించవలయును. ఇయ్యది రక్తపిత్తము కాస, శ్వాస, అరుచి, వాంతి, మూర్ఛ, ఎక్కిళ్ళు, మత్తు, భ్రమ, ఉరఃక్షతక్షయ, స్వరభంగము, ప్లీహరోగము, క్షయ, ఆఢ్యవాతము, రక్తమునోటనెడలుట, దప్పి, జ్వరము ఈ రోగములను పోగొట్టును.

లవఙ్గాదివటీ

మూ. తుల్యాలవఙ్గమరిచాక్షఫలత్వచః స్యుః
సర్వైస్సమోనిగదితః ఖదిరస్యసారః
బబ్బూలవల్కలకషాయయుజాంచతుర్ణాం
కాసా న్నిహన్తి వటికా ఘటికాష్టకాన్తే. ౧౩౦

తా:—లవంగాలు, మిరియాలు, తానికాయలవలుపు, ఇవి ఒక్కొక్కభాగము, కాచు (ఖదిర సారము) మూడుభాగములుగను గ్రహించి చూర్ణించి తుమ్మపట్ట కషాయముచే మర్దించి వటికలుచేసి సేవించిన యెడల యెనిమిది ఘడియలలోపలనే ఎట్టికాసమునైనను హరించును.

మూ. ధనఞ్జయత్రిజాతకం కణాజటాకటుత్రికం
రసార్ద్రకేణభావితం జయేచ్చ కాసమాతతమ్. ౧౩౧

తా:—మద్దిపట్ట, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి, మోడి, త్రికటుకములు, వీని చూర్ణమును ఆల్లపురసముతో భావనచేసి సేవించినయెడల కాసరోగము నశించును.

మూ. కటుత్రికం ఛిన్నలతాకృశానుః ఫలత్రికం వేల్లభవా సరాస్నం
సశర్కరం చూర్ణమిదం ససేవ్యం కాసాటవీదాహ దవానలాఖ్యమ్.

తా:—త్రికటుకములు, తిప్పతీగ, చిత్రమూలము, త్రిఫలములు, మిరియాలు, రాస్న, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ చక్కెరనుకలిపి సేవించవలయును. ఇయ్యది కాసయను అరణ్యమును దహించుటయందు దావానలము వంటిది.

ఖదిరాదిగుటికా

మూ. ఖదిరం పౌష్కరం శృఙ్గీ కట్ఫలం ద్విజయష్టికా
హారీతకీ లవఙ్గఞ్చ వ్యోషఞ్చాతివిషం తథా. ౧౩౩

కారవీయాసమమృతా బృహతీద్వయమక్షకం
పృథక్కర్షద్వయంగ్రాహ్యం సూక్ష్మచూర్ణన్తు కారయేత్. ౧౩౪

సర్వైస్సమంఖాదిరఞ్చ మేలయిత్వా విభావయేత్
దాడిమత్వ క్తథా క్షుద్రా ఖదిరామ్భోభిరార్ద్రకైః ౧౩౫

బబ్బూలత్వగ్దలక్వాథై రాటరూషజలై స్తథా
సప్తధా భావయే ద్బద్ధ్వా గుటికాఖాదిరీమతా
కాసశ్వాసా నిహన్త్యాశు దుస్తరా చిరజావపి. ౧౩౬

తా:—చంద్రచావ, పుష్కరమూలము, కర్కాటకశృంగి, కాయఫలము, భారంగి, కరకవలుపు లవంగాలు, త్రికటుకములు, అతివస, నల్లజిలకర, దురదగొండివేళ్లు, తిప్పతీగ, ములక, వాకుడు, తాని కాయవలుపు అను వీనిని ప్రత్యేకము రెండేసి కర్షములు గ్రహించి సూక్ష్మచూర్ణముచేసి చూర్ణమునకు సమముగ కాచు (ఖదిరసారము)ను కలిపి, దానిమ్మబెరడు, వాకుడు, చండ్రిచేవ వీనికషాయములచేతను, అల్లపు రసముచేతను, తుమ్మపట్ట కషాయముచేతను, అడ్డసరపాకు రసముచేతను, ఏడేసిభావనలుచేసి కర్ష ప్రమాణము గుటికలను చేసి సేవించవలయును. ఈ ఖదిరాది గుటిక చిరకాలాను బంధమగు కాస శ్వాసలను పోగొట్టును.

ఆర్ద్రికావలేహః. (వైద్యజీవనాత్)

మూ. ఆర్ద్రాదర్ధతులా గుడాదపి తథా హ్యామ్రిఞ్చకుస్తుమ్బురీ
దీప్యాయోజరణాత్రిజాతజలదా దేత త్వచే ద్యుక్తితః
లేహోరత్నకలే తవైవకథితః ప్రాణప్రియాయామయా
కాసార్శో జ్వరపీనసశ్వయథు రుగ్గుల్మక్షయధ్వంసనః. ౧౩౭

తా:—ఏబదిపలములు అల్లమునుదంచి రసముతీసి వడియకట్టి అందు యేబదిపలముల బెల్లమును వైచి పక్వముచేయుచు పాకసమయమున ధనియాలు, వాము, జీలకర, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి తుంగగడ్డలు వీని చూర్ణములు ప్రత్యేకము రెండుపలములు, లోహభస్మము రెండుపలములు, వీని నన్నిటిని కలిపి పైపాకమునందునైచి లేహ్యపక్వముగ చేయవలయును. ఈ లేహ్యము కాస, అర్శస్సు, జ్వరము, పీనస, వాపు, శూల, గుల్మము. క్షయ వీనిని పోగొట్టును. ఈ లేహ్యమునందు పాక సమయమున కొంచెము ఘృతమును చేర్చు సంప్రదాయము కలదు.

వ్యాఘ్రీహారీతకీ లేహః

మూ. సమూలపుష్పచ్ఛద కణ్టకార్యా స్తులా జలద్రోణపరిప్లుతాచ
హారీతకీనాఞ్చశతం నిదధ్యాద్గ్రాహ్యాన్తు పక్త్వా చరణావశేషమ్. ౧౩౮
గుడస్యదత్త్వా శతమేతదగ్నా విపక్వముత్తార్య తత స్సుశీతే
కటుత్రికఞ్చ త్రిపలప్రమాణమ్ పలానిషట్పుష్పరసస్యచాపి. ౧౩౯
క్షిపేచ్చతుర్జాతపలం యథాగ్నిప్రయుజ్యమానో విధినాఽవలేహః
వాతాత్మకం పిత్తకఫోద్భవఞ్చ ద్విదోషకాసానపి సన్నిపాతాన్. ౧౪౦

క్షతోద్భవం కాసక్షయఞ్చహన్యా త్సపీనసశ్వాస మురఃక్షతఞ్చ
యక్ష్మాణమేకాదశరూపముగ్రం భృగూపదిష్టంహి రసాయనం స్యాత్.

తా:—నూరుపలముల వాకుడును సమూలముగ గ్రహించి దంచి ఒకద్రోణము నీటియందు వైచి అందు నూరు కరకకాయలను గుడ్డనమూటగట్టి వ్రేలాడునటుల నమర్చి నాలవభాగము కషాయము మిగులునటులకాచి వడియకట్టి కరకకాయలలోని గింజలనుతీసివైచి పైకషాయమునందు నూరుపలముల బెల్లమును పాకముబట్టి పాకసమయమున పక్వము చేసియుంచిన కరకకాయల గుజ్జును, మూడుపలముల త్రికటుక చూర్ణమును, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు వీని చూర్ణము నొక్కొకపలమువంతునను పై పాకమునందుకలిపి లేహ్యాపక్వముగ చేయవలెను. చల్లారినపిమ్మట ఆరుపలముల తేనెను చేర్చుకొనవలయును. దీనిని బలానుసారముగ సేవించినయెడల వాత పిత్త శ్లేష్మ కాసలు, ద్విదోషకాసలు, సన్నిపాత కాసము, క్షతకాసము, క్షయకాసము, పీనస, శ్వాస, ఉరఃక్షతము, ఏకాదశరూపములతో గూడిన క్షయ ఇవి నశించును. ఇయ్యది భృగుమహర్షిచే చెప్పబడిన రసాయనయోగము.

కాసకణ్డనావలేహః.

మూ. అజామూత్రంశతపలం మన్దాగ్నౌ గుడపాకవత్
పక్త్వా వై భీతకంచూర్ణం పలద్వయమితం క్షిపేత్. ౧౮౨
పిప్పలీపిప్పలీమూలం పలమాత్రం మృతాయసం
కణ్టకారీఫలరజో నిక్షిపేచ్చ పలద్వయమ్. ౧౮౩
తతో మాషద్వయంఖాదే ట్టఙ్కం కర్ష మథాపివా
క్షౌద్రేణోష్ణామ్బునావాఽపి సర్వకాసా త్ప్రముచ్యతే. ౧౮౪
అసాధ్యా భిషజాత్యక్తా శ్చిరజాః పథ్యవర్జితాః
యే కాసా స్తేఽప్యనేనాఽఽశు ప్రణశ్యన్తి నసంశయః
కాసకణ్డననామాఽయం యోగ ఆత్రేయభాషితః. ౧౮౫

తా:—నూరుపలముల మేకమూత్రము నొక పాత్రియందుబోసి గుడపాకమువలెనగువరకు మందాగ్నిచేవండి తానికాయలవలుపు చూర్ణము రెండుపలములు, పిప్పళ్ళు, మోడి, వీని చూర్ణములు ఒక్కొకపలము, లోహభస్మము, వాకుడుకాయల చూర్ణము వీనిని రెండేసి పలముల వంతునను గ్రహించి పై పాకమునందు వైచి పక్వముచేసి రెండుమాషముల యెత్తుగాని, కర్షమెత్తుగాని, టంకమెత్తుగాని రోగి రోగబలానుగుణముగ తేనెతోనైనను వేడినీటితోనైనను సేవించినయెడల సర్వకాసలునశించును. మఱియు నీలేహ్యము అసాధ్యములని వైద్యులచే విడువబడినవియు చిరకాలమునుండి బాధించునవియునగు కాసలనన్నిటినిహరించును. ఇయ్యది ఆత్రేయమహర్షిచే చెప్పబడినయోగము.

క్షయరోగ చికిత్సయందు చెప్పబడిన అగస్త్యవలేహమును కాసరోగములందును ఉపయోగించవలయును.

వైద్యజీవనాద్విభీతకావలేహః

మూ. ఆజస్యమూత్రస్యశతంపలానాం శతంపలానాఞ్చ కలిద్రుమస్య
పక్వంసమధ్వాశు నిహన్తి కాసం శ్వాసఞ్చ తద్వ త్సబలంబలానమ్.

తా:—నూరుపలముల తానికాయలవలుపును నూరుపలముల మేకమూత్రమునందువైచి పక్వముచేసి ఎండించి చూర్ణించి తేనెతోకలిపి సేవించినయెడల కాస, ప్రబలమైన కఫరోగములు నశించును.

కణ్టకార్యవలేహః

మూ. కణ్టకారీతులాంనీరద్రోణే పక్త్వాకషాయకమ్
పాదశేషంగృహీత్వాచ తస్మింశ్చూర్ణాని దాపయేత్. ౧౪౭
పృథక్పలాంశాన్యేతాని గుడూచీచవ్యచిత్రకమ్
ముస్తాకర్కటశృఙ్గీచ త్ర్యూషణం ధన్వయాసకమ్. ౧౪౮
భార్ఙ్గీ రాస్నా శటీచైవ శర్కరాపలవింశతిః
ప్రత్యేకఞ్చపలాన్యష్టౌ ప్రదద్యా ద్ఘృతతైలయోః. ౧౪౯
పక్త్వాలేహత్వమాయాతే శీతే మధుపలాష్టకమ్
చతుష్పలం తుగాక్షీర్యాః పిప్పలీనాం చతుష్పలమ్. ౧౫౦
క్షిప్త్వా నిదధ్యాత్సుదృఢే మృణ్మయే భాజనేశుభే
లేహోఽయం హన్తి కాసార్తి హిక్కాశ్వాసానశేషతః. ౧౫౧

తా:—నూరుపలముల వాకుడును సమూలముగ గ్రహించి ఒక ద్రోణము నీటియందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి అందు ఇరువదిపలముల చక్కెరనువైచి పాకముచేయుచు పాకసమయమున తిప్పతీగ, చవ్యము, చిత్రమూలము, తుంగగడ్డలు, కర్కాటకశృంగి, త్రికటుకములు, దురదగొండివేళ్ళు, భారంగి, రాస్న, కచోరాలు, వీనిచూర్ణములను ఒక్కొక్క పలమువంతునను, నెయ్యియెనిమిది పలములును, తైలము యెనిమిదిపలములును వైచి లేహ్యపాకముగచేసి చల్లారినపిమ్మట ఎనిమిది పలముల తేనెను, వెదురుప్పుచూర్ణము నాలుగుపలములును, పిప్పళ్లచూర్ణము నాలుగుపలములును కలిపి నేతితోమాగిన కుండయందు భద్రపరచవలయును, ఇయ్యది కాస, హిక్క, శ్వాస, వీనిని నిశ్శేషముగ పోగొట్టును.

వ్యాఘ్ర్యాదిఘృతమ్.

మూ. వ్యాఘ్రీస్వరసవిపక్వం రాస్నాకట్ఫల సుగోక్షురవ్యోషైః
సర్పిఃస్వరోపఘాతం నిహన్తి కాసఞ్చ పఞ్చవిధమ్. ౧౫౨

తా:—వాకుడు స్వరసము లేక కషాయము నాలుగుభాగములు, నెయ్యి ఒకభాగము, రాస్న, కాయఫలము, పల్లేరు, త్రికటుకములు, వీని కల్కము పాతికభాగము ఇటుల వీనినన్నిటిని నొకటిగకలిపి ఘృతపక్వముగకాచి బలానుసారముగ సేవించవలయును. ఈఘృతము స్వరభంగము, అయిదు విధములైన కాసలు వీనిని పోగొట్టును.

గుడూచ్యాదిఘృతమ్.

మూ. సర్పిర్గుడూచీ వృషకణ్టకారీక్వాథేన కల్కేనచ సిద్ధమేతత్
పేయం పురాణజ్వరకాసశూల ప్లీహాగ్నిమాన్ద్యగ్రహణీగదేషు. ౧౫౩

తా:—తిప్పతీగ, అడ్డసరము, వాకుడు, వీని కషాయము నాలుగుభాగములు, నెయ్యి ఒకభాగము, పైమూడు ద్రవ్యముల కల్కము పాతికభాగము ఇటుల నన్నిటి నొకటిగకలిపి ఘృతపక్వముగ కాచి బలానుసారముగ సేవించవలయును. ఇయ్యది పురాణజ్వరము, కాస, శూల, ప్లీహ, అగ్నిమాంద్యము, గ్రహణి ఈరోగములను హరించును.

త్ర్యూషణాదిఘృతం (వృన్దాత్)

మూ. త్ర్యూషణం త్రిఫలాద్రాక్షా కాశ్మర్యశ్చాటరూషకమ్
ద్వేపాఠేదేవదార్వబ్దస్వగుప్తం చిత్రకం శటీ. ౧౫౪

వ్యాఘ్రీతామలకీమేదా కాకనాసాశతావరీ
త్రికణ్టకం విదారీచ పిష్ట్వా కర్షసమాన్ఘృతాత్ ౧౫౫

ప్రస్థం చతుర్గుణక్షీరసిద్ధం కాసహరం పిబేత్
జ్వరగుల్మారుచిప్లీహ శిరోహృత్పార్శ్వశూలనుత్. ౧౫౬

కామలార్శోనిలాష్ఠీలా క్షతశోషక్షయాపహమ్
త్ర్యూషణంనామవిఖ్యాతం ఘృతమేతన్మహోత్తమమ్. ౧౫౭

తా:—త్రికటుకములు, త్రిఫలములు. ద్రాక్ష, పెగ్గుమ్మడు, అడ్డసరము, బొద్ది, విషబొద్ది, దేవదారు, తుంగగడ్డలు, దురదగొండివేళ్ళు, చిత్రమూలము, కచోరాలు, వాకుడు, నేలఉశిరిక, మేద, తెల్ల కామంచి, పిల్లిగడ్డలు, పల్లేరు, నేలగుమ్మడు, వీనిని ప్రత్యేక మొకకర్షము చొప్పున గ్రహించి కల్కము చేసి ఒకప్రస్థము ఘృతమునందు వైచి అందు నాలుగు ప్రస్థముల ఆవుపాలనుపోసి ఘృత పక్వముగ కాచి సేవించిన యెడల కాస, జ్వరము, గుల్మము, అరుచి, ప్లీహరోగము, శిరస్సు, హృదయము, ప్రక్కలు వీనియందు నొప్పులు, కామల, అర్శస్సు, వాతవ్యాధులు, అష్ఠీల, క్షతక్షయ, క్షయ ఈ రోగములు నశించును. ఈ మహోత్తమమైన ఘృతమునకు త్ర్యూషణాది ఘృతమని పేరు.

కణ్టకారీఘృతమ్

మూ. సమూలఫలపత్రాయాః కణ్టకార్యా రసాఢకమ్
ఘృతప్రస్థం బలావ్యోష విడఙ్గశటిదాడిమైః. ౧౫౮
సౌవర్చలయవక్షార విశ్వామలకపౌష్కరైః
వృశ్చీవబృహతీపథ్యా యవానీచిత్రకాదిభిః. ౧౫౯
మృద్వీకాచవ్యవర్షాభూ దురాలమ్భామ్లవేతసైః
శృఙ్గీతామలకీభార్ఙ్గీ రాస్నాగోక్షురకైః పచేత్. ౧౬౦
కల్కైస్తత్సర్వకాసేషు శ్వాసహిధ్మాసు శస్యతే
కణ్టకారీఘృతంసిద్ధం కఫవ్యాధినిషూదనమ్, ౧౬౧

తా:—వాకుడును సమూలముగ గ్రహించి దానినుండి తీయబడిన స్వరసము లేక కషాయము ఒక అఢకము, ఘృతమొకప్రస్థము, బలామూలము, త్రికటుకములు, వాయువిడంగాలు, కచోరాలు, దానిమ్మబెరడు, సౌవర్చలవణము, యవక్షారము, శుంఠి, ఉశిరికవరుగు, పుష్కరమూలము, తెల్లగలిజేరు, ములకవేరు, కరకపలువు, ఓమము, చిత్రమూలము, ద్రాక్ష, చవ్యము, గలిజేరు దురదగొండివేరు, పుల్లప్రబ్బలి, కర్కాటకశృంగి, నేలయుశిరిక, భారంగి, రాస్న, పల్లేరు వీని కల్కమును ఘృతమునకు నాల్గవవంతు ఉండునటులను గ్రహించి అన్నిటి నొకటిగచేర్చి ఘృతపక్వముగకాచి బలానుసారముగ సేవించినయెడల సర్వకాసలు, శ్వాసలు. ఎక్కిళ్ళు, ఇవి నశించును. ఇయ్యది విశేషముగ కఫవ్యాధులను నశింపజేయును,

కణ్టకారీఘృతం ద్వితీయమ్ (యోగతరఙ్గిణ్యాః.)

మూ. కణ్టకార్యాస్తులాంక్షుణ్ణాం కృత్వాద్రోణేఽమ్భసః పచేత్.
తేనాఽఽఢకేనక్వాథస్య ఘృతప్రస్థం పిచూన్మితైః. ౧౬౨
రాస్నాదుఃస్పర్శషడ్గ్రన్థి పిప్పలీద్వయచిత్రకైః
సౌవర్చలయవక్షార కృష్ణామూలైశ్చ తజ్జయేత్
కాసశ్వాసకఫఘ్నీవ హిక్కారోచకపీనసాన్. ౧౬౩

తా:—వాకుడు చెట్లను సమూలముగ నూరుపలములు గ్రహించి రోటిలో వైచి దంచి ఒకద్రోణము జలమునందు వైచి ఒకఆఢకము కషాయము మిగులునటులకాచి వడియకట్టి, అంనొకప్రస్థము నెయ్యి, రాస్న, వాకుడువేరు, వస, పిప్పళ్ళు, గజపిప్పళ్ళు, చిత్రమూలము, సౌవర్చలవణము, యవక్షారము మోడి వీనిని ప్రత్యేక మొకకర్షముచొప్పునను గ్రహించి కల్కముచేసి అన్నిటి నొకటిగకలిపి ఘృతపక్వముగకాచి సేవించినయెడల కాస, శ్వాస, కఫమును విశేషముగ నుమియుట, ఎక్కిళ్ళు, అరుచి, పీనస ఈ వ్యాధులు నశించును.

కాసహారరసాదిగుటికా.

మూ. రసగన్ధకణాపథ్యా కలిద్రుఫలవాసకాః
భార్గీ చేతిక్రమాద్వృద్ధై రేతద్బర్బరజద్రవైః. ౧౬౪

పిష్టంవింశతిమేకాన్తా న్కుర్యా త్క్షౌద్రేణగోలకాన్
కర్షప్రమాణమేతస్య తమేకం ప్రాతరుత్థితః. ౧౬౫

దద్యా న్మాసత్రయం క్షుద్రాక్వాథం దశకణాయుతమ్
పిబే త్తదనుకాసాచ్చ శ్వాసాచ్చ పరిముచ్యతే. ౧౬౬

తా:—శుద్ధరసము ఒకభాగము, శుద్ధగంధకము రెండుభాగములు, పిప్పళ్ళు మూడుభాగములు, కరకవలుపు నాలుగుభాగములు, తానికాయవలుపు అయిదుభాగములు, అడ్డసరపువేళ్ళు ఆరుభాగములు, భారంగి యేడుభాగములు ఇటుల గ్రహించి చూర్ణించి తుమ్మపట్ట కషాయముచే ఇరువదియొక్కసారులు భావనలుచేసి అక్షప్రమాణ వటికలను చేయవలయును. దీనిని ప్రతిదినము ప్రాతఃకాలమున నొకవటికను తేనెతో కలిపి సేవించి వెంటనే పది పిప్పళ్ళచూర్ణమును వాకుడువేళ్ల కషాయమునందు కలిపి త్రాగవల వలయును. ఇటుల మూడుమాసములు సేవించినయెడల కాస శ్వాస రోగములనుండి విముక్తులగుదురు.

పర్పటీరసః (రసరత్నప్రదీపాత్.)

మూ. భాగోరసస్యగన్ధస్యద్వావేకో లోహభస్మతః
ఏతద్ఘృతే ద్రవీభూతం మృద్వగ్నౌ కదలీదలే. ౧౬౭

పాతయే ద్గోమయగతే తథైవోపరి యోజయేత్
తతః పిష్ట్వా ద్రవై రేభి ర్మర్దయే త్సప్తధా పృథక్. ౧౬౮

భార్గీ ముణ్డీ ముని వరా జయా నిర్గుణ్డికాద్రవైః
వ్యోష వాసక కన్యార్ద్ర ద్రవై శ్శుష్కం పుటేల్లఘు. ౧౬౯

అగన్ధం ఖర్పరే నామ్నా పర్పటీతి రసోభవేత్
సర్వరోగహరః సైవైఃసైవై రనుపానై ర్ద్వివఃమాషతః. ౧౭౦

తామ్బూలపత్రసహితా కాసశ్వాసహరాపరా
సకణస్సురసాక్వాథో ఽనుపానంవా సగోజలమ్. ౧౭౧

తా:—శుద్ధరసము ఒకభాగము, శుద్ధగంధకము రెండుబాగములు, వీనిని కజ్జలిచేసి ఇనుపగరిటెలో కొంచెము నేతినివైచి పైకజ్జలిని పోసి కరగించి లోహ భస్మమును ఒకభాగము అందు

వైచి కలియబెట్టి ఆవుపేడ కుదురుపై అరటి ఆకును పరచి దానిపై యౌషధమునుపోసి మరల దానిపై అరటిఆకును అరటియాకుపై ఆవుపేడను కప్పియుంచ వలయును. చల్లారినపిమ్మట పర్పటిని గ్రహించి చూర్ణించి భారంగి బోడతరము వీని కషాయములు, అవిశఆకురసము, త్రిఫల కషాయము, తక్కిలివేరు కషాయము, వావిలాకురసము, త్రికటుకషాయము, అడ్డసరపాకురసము, కలబందరసము, అల్లపురసము, వీనిచే యేడేసి భావనలుచేసి ఎండించి ఖర్పరమునందుంచి పైన మూకుడుమూసి వహ్న్యగ్నియందు గంధకపువాసన పోవువరకు లఘుపుటము వేయవలయును. ఇట్లు సిద్ధముచేయబడిన ఈపర్పటీరసమును యుక్తానుపానముచే రెండుమాషముల ప్రమాణము నొసంగినయెడల సర్వరోగములు నశించును. మఱియు తమలపాకులో పెట్టి నమలించినయెడల కాసశ్వాసలు నశించును. పిప్పలిచూర్ణము తులసియాకు రసము వీని అనుపానముతోగాని గోమూత్రానుపానముతోగాని కాసశ్వాసలయందొసంగవలయును. మూలమునందు చెప్పబడిన మోతాదు అధికముగ నున్నది. గురిగింజ ప్రమాణము మొదలు రెండు గురిగింజలవరకు నొసగుట యుక్తము.

పారదాదిరసః (యోగరత్నావలితః)

మూ. పారదం గన్ధకం శుద్ధం మృతం లోహఞ్చ టఙ్కణం
రాస్నా విడఙ్గ త్రిఫలా దేవదారు కటుత్రయమ్. ౧౭౨

అమృతా పద్మక క్షౌద్రం పిచుతుల్యాని చూర్ణయేత్
త్రిగుఞ్జ స్సర్వకాసఘ్నో జ్వరారోచక మేహనుత్. ౧౭౩

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, లోహభస్మము, పొంగించినవెలిగారము, రాస్న. వాయువిడంగములు, త్రిఫలములు, దేవదారు, త్రికటుకములు, తిప్పతీగ, పద్మకాష్ఠము, వీనిని ప్రత్యేకమొక్కొక్కకర్షము చొప్పున గ్రహించి చూర్ణించి తేనెతో మర్దించి మూడు గురిగింజల ప్రమాణము మాత్రలుచేసి సేవించినయెడల సర్వకాసలు, జ్వరము, అరుచి, మేహము ఇవి నశించును.

కాసశ్వాసవిధూననోరసః

మూ. రసభాగో భవేదేకో గన్ధకాద్ద్వౌ తథైవచ
యవక్షారస్త్రిభాగఃస్యా ద్రుచకఞ్చ చతుర్గుణమ్. ౧౭౪
మరిచం పఞ్చభాగంస్యా త్సురసారసమర్దితః
కాసంపఞ్చవిధం హన్యా చ్ఛ్వాసంపఞ్చవిధం హరేత్. ౧౭౫

తా:—శుద్ధరసము ఒకభాగము, శుద్ధగంధకము రెండుభాగములు, యవక్షారము మూడుభాగలు, సర్జక్షారము నాలుగుభాగములు, మిరియాలు అయిదుభాగములు, వీని నన్నిటిని చూర్ణించి తులసియాకు రసముచే మర్దించి బలానుసారముగ సేవించినయెడల పంచశ్వాసలు, పంచకాసలు నశించును.

తామ్రపర్పటీరసః

మూ. మృతంతామ్రంత్రిభాగఞ్చ రసంగన్ధఞ్చ తత్సమమ్
భాగమేకంవత్సనాభం కజ్జలీఖల్వమధ్యగమ్. ౧౭౬

గోఘృతేన కృతం కల్కం లోహపాత్రే విపాచయేత్
ఢాలయేదర్కపత్రస్థాం పర్పటీం రససిద్ధయే. ౧౭౭

గుఞ్జాద్వయం త్రయఞ్చైవ పిప్పలీ మధుసంయుతమ్
త్రిసప్తరాత్రయోగేన రోగరాజఞ్చ నాశయేత్. ౧౭౮

ఆర్ద్రికస్వరసేనైవ సన్నిపాతం నియచ్ఛతి
త్రిఫలారససంయుక్తా సర్వపాణ్డుం వినాశయేత్. ౧౭౯

వాతారితైలసంయుక్తా సర్వశూలనివారిణీ
కుమారీరసయోగేన వాతపిత్తోపశాన్తికృత్. ౧౮౦

బాకుచీరససంయుక్తా సర్వదద్రువినాశినీ
త్రిఫలామధుసంయుక్తా సర్వమేహనివారిణీ. ౧౮౧

ఖదిరక్వాథపానేన కుష్ఠాష్టాదశనాశినీ
మన్థానభైరవేణోక్తా లోకానాం హితకామ్యయా. ౧౮౨

తా:—తామ్రభస్మము, శుద్ధరసము, శుద్ధగంధకము, ఇవి మూడేసిభాగములు, శుద్ధనాభి ఒకభాగము ఇటుల వీనిని గ్రహించి ముందు రసగంధకములను ఖల్వమునందు కజ్జలిచేసి నేతితోపూయబడిన ఇనుపగరిటెలోపోసి కరగించి తామ్రభస్మమును నాభిచూర్ణమునువైచి లోహశలాకతో కలియబెట్టి ఆవుపేడ కుదురుపై జిల్లేడు ఆకులనుపరచి పైయౌషధమును దానిపైపోసి మరల జిల్లేడు ఆకులనుపరచి ఆవుపేడచే కప్పియుంచవలయును. చల్లారినపిమ్మట చూర్ణించి రెండు లేక మూడు గురిగింజలపరిమాణము ఔషధమునుపిప్పలిచూర్ణము తేనె వీనిఅనుపానముతో ఇరువదియొక్క దినములుసేవించినయెడల క్షయరోగమునశించును. మఱియు నీయౌషధమును అల్లపు రసానుపానముతో సేవించిన సన్నిపాతమును, త్రిఫలా కషాయముతో సేవించినయెడల పాండురోగమును, ఆముదముతోకలిపి సేవించినయెడల సర్వశూలలును, కలబందరసానుపానముతో సేవించినయెడల వాతపిత్తములును, బావంచిగింజల కషాయానుపానముతో సేవించినయెడల దద్రుకుష్ఠమును, త్రిఫలాకషాయము తేనె వీని అనుపానముతో సేవించినయెడల వింశతి మేహములును, చంద్రచేవకషాయానుపానముతో సేవించినయెడల పదునెనిమిది కుష్ఠములును నశించును. ఈ తామ్రపర్పటీరసమును లోకక్షేమముకొరకు మంథానభైరవుడు వచించెను.

నాగవల్లభరసః

మూ. కర్షమానామ్మృగమద చోచ టఙ్కణకా అథ
కాశ్మీరజన్మ దరద పిప్పల్యస్స్యుర్ద్వికర్షికాః, ౧౮౩
ఆకారకరభో జాతీపత్రీ జాతీఫలం విషం
ప్రత్యేకం పలమానాని చత్వార్యథ సుఖల్వకే. ౧౮౪
అహివల్లీదలరసై ర్మర్దయేచ్చ దినత్రయం
ముద్గప్రమాణా వటకా లీఢా మధ్వార్ద్రికద్రవైః. ౧౮౫
తామ్బూలచర్వితా మేహ కాస క్షయ మరుద్ధరాః
నాగవల్లభనామాఽయం రసో విశ్వోపకారకః. ౧౮౬

తా:—కస్తూరి, లవంగపట్ట, పొంగించిన వెలిగారము, ఇవి ఒక్కొక్కకర్షము, కుంకుమ పువ్వు, శుద్ధిచేసిన ఇంగిలీకము, పిప్పళ్ళు యివి రెండేసికర్షములు, అక్కలకర్ర, జాపత్రి, జాజికాయ, శుద్ధిచేసిననాభి ఇవి ప్రత్యేక మొక్కొకపలము ఇట్లు గ్రహించి చూర్ణించి ఖల్వమునందువైచి తమలపాకులరసముతో మూడుదినములు మర్దించి పెసలగింజలంత మాత్రలుచేసి తేనె, అల్లపురసము వీనిఅనుపానములతో సేవించవలయును. తమలపాకులలో పెట్టి నమలినయెడల మేహము, కాసము, క్షయము, వాతము ఇవి నశించును. ఈ నాగవల్లభరసమను ఔషధము లోకాపకారమైనది.

హేమగర్భపోటలీరసః

మూ. రసస్యభాగాశ్చత్వార స్తావన్తః కనకస్యచ
తయోశ్చపిష్టికాంకృత్వా గన్ధోద్వాదశభాగకః. ౧౮౭
కుర్యాత్కజ్జలికాం తత్ర ముక్తాభాగాశ్చ షోడశ
చతుర్వింశతిశఙ్ఖస్య భాగైకం టఙ్కణస్యచ. ౧౮౮
ఏకత్రి మర్దయేత్సర్వం పక్వనిమ్బూకజై రసైః
కృత్వా తేషాం తతో గోలం మూషాసమ్పుటకే న్యసేత్. ౧౮౯
ముద్రాం దత్వా తతో హస్తమాత్రే గర్తేచ గోమయైః
పుటేద్గజపుటేనైవ స్వాఙ్గశీతం సముద్ధరేత్. ౧౯౦
పిష్ట్వా గుఞ్జాచతుర్మానం దద్యా ద్గవ్యాజ్యసంయుతమ్
ఏకోనత్రింశగుర్మాన మరిచై స్సహపీయతే. ౧౯౧

రాజతే మృణ్మయేపాత్రే కాచజేవాఽథ లోహజే
లోకనాథసమంపథ్యం కుర్యా త్ప్రయతమానసః. ౧౯౨
కాసే శ్వాసే క్షయే వాతే కఫే గ్రహణికాగదే
అతీసారే ప్రయోక్తవ్యా పోటలీహేమగర్భికా. ౧౯౩

తా:—శుద్ధరసము నాలుగుభాగములు, స్వర్ణభస్మము నాలుగు భాగములు, ఈ రెంటిని పిష్టిచేసి అందు పండ్రెండు భాగముల గంధకమును వైచి మర్దించి కజ్జలిచేసి అందు ముత్యపు భస్మము పదునారుభాగములు, శంఖభస్మము ఇరువదినాలుగు భాగములు, పొంగించిన వెలిగారము ఒక భాగమున్ను చేర్చి నిమ్మపండ్ల రసముతో బాగుగ మర్దించి గోళకముచేసి యెండించి మూసలోపెట్టి పైన ఒక మూసనుమూసి సంధిబంధనముగావించి హస్తప్రమాణ గర్తమునందు ఆవుపేడ యెరువునుపోసి దానియందు గజపుటము వేయవలయును. చల్లారినపిమ్మట మూసలోని యౌషధమును గ్రహించి నాలుగు గురిగింజల ప్రమాణము ఔషధమును ఇరువద తొమ్మిది మిరియాలచూర్ణముతో కలిపి రజతపాత్రమునందైనను మృత్పాత్రమునందైనను, గ్లాసుయందైనను, లోహపాత్రమునందైనను వైచి ఆవు నేతితో కలిపి సేవించవలయును. ఈ యౌషధమును సేవించువారు లోకనాథ రససేవనమునందు ఆచరించు పథ్యమునే ఆచరించవలయును. ఈ యౌషధము కాస, శ్వాస, క్షయ, వాతము, కఫము, గ్రహణి, అతిసారము, ఈ రోగములను పోగొట్టును. దీనిని హేమగర్భపోటలీ రసమనియెదరు. ఈ యోగమునందు స్వర్ణభస్మమునకు బదులు స్వర్ణదళములనే కొందఱు వైద్యులుపయోగించుచున్నారు.

హేమగర్భపోటలీరసః ద్వితీయః

మూ. శుద్ధసూతం చతుర్భాగం ద్విభాగం గన్ధకస్యచ
భాగమేకం సువర్ణఞ్చ త్రిభాగం శుల్బభస్మచ. ౧౯౪
కుమారీరససంయుక్తం సప్తాహం మర్దయే ద్దృఢమ్
గుటికాం కారయేత్తాన్తు బధ్నీయా త్ఖరకర్పటే, ౧౯౫
వస్త్రే కిఞ్చిద్బలింస్థాప్య తత్ర గోలంనిధాయచ
బధ్నీయా త్పోటలీంగాఢాం పశ్చాద్వస్త్రేణ వేష్టయేత్. ౧౯౬
సర్వభాగసమంగన్ధం దత్త్వా మృణ్మయభాజనే
తన్మధ్యే పోటలీంన్యస్య ముఖేముద్రాఞ్చ కారయేత్. ౧౯౭
విధాయఛిద్రంముద్రాస్థం ద్రావందృష్ట్వా శలాకయా
పాచయే త్సికతాయన్త్రే రసోఽయం మృదువహ్నినా. ౧౯౮

యామార్ధేన సుసఞ్జాతం స్వాఙ్గశీతం సముద్ధరేత్
కాసే శ్వాసే క్షయే వాతే కఫే గ్రహణికాగదే
సర్వరోగేషు దాతవ్యా హేమగర్భాఖ్యపోటలీ. ౧౯౯

తా:—శుద్ధరసము నాలుగుభాగములు, శుద్ధగంధకము రెండుభాగములు, స్వర్ణభస్మము ఒక భాగము, తామ్రభస్మము మూడుభాగములు, వీనిని ఖల్వమునందువైచి కలబందరసముచే యేడుదినములు బాగుగ మర్దించి గోళకముచేసి యెండించి వస్త్రమృత్తికలచేమట్టి పిమ్మట నొక వస్త్రముపై కొంచెము గంధకమును పరచి గోళకమును దానియందుంచి ఆవస్త్రముచే బాగుగమట్టి నూలుదారములచే గాని గుడ్డచే గాని కట్టవలయును. పై యౌషధమునకు సమముగ గంధకమును గ్రహించి ఒక శరావమునందు ఆ గంధకమును సగముపోసి ఆ గంధక మధ్యమున పై పోటలి నునిచి కొరవ గంధకమును పైనపోసి రంధ్రయుక్తమగు శరావమును పైన బోర్లించి సంధిబంధనముచేసి ఈ శరావ సంపుటమును వాలుకా యంత్రమునందుంచి మృద్వగ్నిచే పక్వముచేయుచు లోహశలాకచే కలియబెట్టుచు అర్ధయామమువరకు వండవలయును. చల్లారినపిమ్మట ఔషధమును గ్రహించి పైన చెప్పబడిన హేమగర్భపోటలీ యోగముయొక్క అనుపానములతో నొసంగినయెడల కాస, శ్వాస, క్షయ, వాతవ్యాధులు, కఫవ్యాధులు, గ్రహణి మొదలగు సమస్తవ్యాధులును నశించును.

హేమగర్భపోటలీరసః అన్యఃప్రకారః

మూ. శుద్ధసూతం త్రిభాగఞ్చ తత్సమం శుల్బభస్మచ
భాగైకంగన్ధకందద్యా త్తదర్ధం స్వర్ణమేవచ. ౨౦౦

కజ్జలీంకారయేత్తాన్తు ఖల్వకే సప్తవాసరమ్
అథనిర్గుణ్డికాద్రావై ర్మర్దయే ద్దివసప్తకమ్. ౨౦౧

అథవా కనకద్రావై ర్గుటికాం కారయేత్తతః
కిఞ్చిద్బలిసమాయుక్తే వస్త్రే గోలం నిధాయచ. ౨౦౨

బధ్నీయా త్పోటలీంగాఢా మేవఞ్చ త్రిపుటం చరేత్
దృఢమృణ్మయపాత్రేతు గన్ధందత్వాఽధరోత్తరమ్. ౨౦౩

తన్మధ్యే పోటలీంన్యస్య నిర్వాతభవనాన్తరే
వితస్తిప్రమితంగర్తం తస్మిన్సంస్థాప్య ముద్రయేత్. ౨౦౪

అఙ్జుకై ర్మృత్తికాభిశ్చ జ్వాలయేదిన్ధనానిచ
యామేనసిద్ధతాం యాతి హేమగర్భాఖ్యపోటలీ
అనుపానానుసారేణ సర్వరోగేషు యోజయేత్. ౨౦౫

తా:—శుద్ధరసము మూడుభాగములు, తామ్రభస్మము మూడుభాగములు, శుద్ధగంధకము ఒక భాగము, స్వర్ణభస్మము అర్ధభాగము, ఇటుల వీనిని ఖల్వమునందు వైచి కజ్జలిచేసి వావిలిఆకురసముచే గాని ఉమ్మెత్తాకురసముచేగాని యేడుదినములు మర్దించి గోళకముచేసి ఎండించి కొంచెము గంధకము నొక వస్త్రముపై పరచి గోళకము దానిపై నునిచి గట్టిగచుట్టి మూటగట్టవలయును. ఇటుల మూడు పొరలు గంధకము పరచిన వస్త్రముచేచుట్టి కట్టవలయును. పిమ్మట ఔషధమునకు సమానముగ గంధకమును గ్రహించి అందు సగము గంధకమును ఒక శరావమునందుపోసి పై గోళకము నునిచి దానిపై కొరవగంధకమునుపోసి పైవ నొక శరావమును బోర్లించి సంధిబంధనముచేసి గాలిలేనిచోట సండ్రెండు అంగుళముల గర్తమునందు పై సంపుటమునుంచి దానిపైన కొంచెము మృత్తికను బూడిదను నెరపి దానిపైన సన్నకట్టెలతో ఒక యామము మంటవేయవలయును. చల్లారినపిమ్మట నీ యౌషధమును గ్రహించి అనుపాన విశేషములచే నొసంగినయెడల సర్వవ్యాధులను హరించును.

హేమగర్భపోటలీరసః అన్యః ప్రకారః.

మూ. రసఞ్చ గన్ధకఞ్చైవ సమం ఖల్వే విమర్దయేత్
కజ్జల్యాఞ్చ తథాస్వర్ణం సంశుద్ధఞ్చ విఃక్షిపేత్ ౨౦౬
సుసూక్ష్మేసుదృఢే వస్త్రే బద్ధ్వా పోటలికాం దృఢామ్
గన్ధకేనాఽఽయసేపాత్రే పక్త్వా పోటలికాంచిరమ్ ౨౦౭
మన్దాగ్నినా పచే ద్యావద్వ్యోమవర్ణం భవేత్తు తత్
హేమగర్భ ఇతిఖ్యాతో రసోఽయం శ్వాసకాసనుత్
అనుపానవిభేదేన సర్వరోగాఞ్జయత్యసా. ౨౦౮

తా:—శుద్ధరసము ఒకభాగము, శుద్ధగంధకము ఒకభాగము వీనిని కజ్జలిచేసి అందొకభాగము స్వర్ణభస్మమును కలిపి పలుచని వస్త్రమునందు గట్టిగామూటగట్టి పోటలినిచేసి పైయౌషధమునకు సమముగ గంధకమును గ్రహించి ఒక ఇనుపపాత్రయందు సగము గంధకమునుపోసి అందు పోటలినిపెట్టి కొరవ గంధకమును దానిపైఁబోసి పొయిమీదపెట్టి అకాశవర్ణము వచ్చువరకు మృద్వగ్నిచే పక్వముచేయవలయును దీని బలానుసారముగ అనుపానవిశేషములచే నొసంగినయెడల శ్వాస, కాస మొదలగు సమస్తవ్యాధులు నశించును.

మహాహేమగర్భరసః.

మూ. శుద్ధసూతం పలైకంస్యా త్పాదాంశం శుద్ధహేమకమ్
శుద్ధగంధస్యమాషైకం ప్రతికర్షం ప్రయోజయేత్. ౨౦౯
త్రయమేకత్రకుర్వీత సూక్ష్మంఖల్వే విమర్దయేత్
సుదృఢేబద్ధయేద్వస్త్రే స్థాప్యం లోహజసమ్పుటే. ౨౧౦

మర్దితంగన్ధకపలం తస్యోపరి ప్రదాపయేత్
సమ్పుటం ముద్రితంకృత్వా భూధరాఖ్యపుటే పచేత్. ౨౧౧
స్వాఙ్గశీతలముద్ధృత్య దగ్ధంగన్ధం పరిత్యజేత్
వేష్టయిత్వా పునర్వస్త్రం సూత్రేబద్ధ్వాచగోలకమ్. ౨౧౨
తత్తుల్యఞ్చపునర్గన్ధం సమ్పుటే నిక్షిపే ద్భిషక్
ముద్రితంసమ్పుటంకృత్వా పునర్యన్త్రేణ పాచయేత్. ౨౧౩
హేమగర్భరసోనామ్నా సర్వవ్యాధినివారణః
రోగరాజాదికం హన్తి ఇతరేషాన్తుకాకథా?. ౨౧౪

తా:—శుద్ధరసము ఒక పలము, స్వర్ణభస్మ మొకకర్షము, శుద్ధగంధకము అయిదుమాషములు (కర్షమునకొకమాషముచొప్పున) గ్రహించి ఖల్వమునందు వైచి మర్దించి గట్టిగుడ్డవ జాగ్రతగ మూటగట్టి దారముతో చుట్టి లోహశరావము నందుంచి అందొకపలము గంధకచూర్ణమునుపోసి పైన మరియొక శరావమును మూసి సంధిబంధనముచేసి భూధరపుటమునందు పక్వముచేసి స్వాంగశీతలమైన పిమ్మట కాలిపోయిన గంధకమును వదలి ఔషధమును మాత్రము గ్రహించి మరల మర్దించి వస్త్రమునందు మూటగట్టి దారముతో చుట్టి లోహశరావము నందుంచి ఔషధమునకు సమముగ గంధకచూర్ణమునుపోసి పైన నొక శరావమును బోర్లించి సంధిబంధనముచేసి భూధరపుటమునందు పక్వముచేయవలయును. స్వాంగశీతలమున ఔషధమును గ్రహించి అనుపాన విశేషములచే బలానుసారముగ నొసంగినయెడల క్షయ మొదలగు సమస్తవ్యాధులునశించును.

కఫకుఞ్జరరసః

మూ. రసగన్ధౌసమాంశౌచ స్నుహ్యర్కపయసఃపలమ్
పలఞ్చ పఞ్చ లవణమేకీకృత్య విచూర్ణయేత్. ౨౧౫
ఆలోడ్యచార్కదుగ్ధేన పూరయేచ్ఛఙ్ఖమధ్యతః
పిప్పలీభక్షణావారి చూర్ణం కృత్వా ప్రలేపయేత్. ౨౧౬
ప్రజ్వాలయే ద్యామమాత్రం సూక్ష్మచూర్ణన్తు కారయేత్
కర్పూర నాగపత్రైశ్చ దేయో మాత్రార్ధగుఞ్జయా. ౨౧౭
శ్వాసం కాసఞ్చ హృద్రోగం కఫం పఞ్చవిధంతథా
నాశయేత్సర్వరోగాంశ్చ రసోఽయం కఫకుఞ్జరః. ౨౧౮

తా:—శుద్ధరసము ఒకభాగము, శుద్ధగంధకము ఒకభాగము వీనిని కజ్జలిచేసి అందొకపలము జొంతజెముడుపాలు, ఒకపలము జిల్లేడుపాలు, పంచలవణముల సముదాయచూర్ణము ఒకపలము

అన్నిటి నొకటిగ చేర్చి నూరి యెండించి శంఖమునందు పోసి ఆశంఖమునకు పైన పిప్పళ్ళు, గజపిప్పళ్ళు, మటవేరు వీనిని నీటితో నూరి లేపముచేసి ఎండించి ఒకఇనుపబాణలిలో పెట్టి పైన నొకశరావమును బోర్లించి పొయిమీదబెట్టి ఒకయామము మంటవేయవలయును. చల్లారినపిమ్మట ఔషధమును గ్రహించి సూక్ష్మచూర్ణము చేసి అర్ధగురిగింజప్రమాణము మందును పచ్చకర్పూరము, తమలపాకురసము వీనియనుపానముతో నొసంగినయెడల పంచవిధకాసలు, శ్వాసలు, హృద్రోగము, కఫవ్యాధులు మొదలగునవి నశించును.

కఫరోగేనాగరసః.

మూ. లవఙ్గ జాతీఫల జాతిపత్రికా స్తథైవ నాగోషణగ్రన్థికాని
కర్షప్రమాణాని తథైకశాణం కస్తూరికాకుఙ్కుమయోః ప్రయుఞ్జ్యాత్.

ఆర్ద్రామ్బునాఽథ విహితావటికాత్రిగుఞ్జా
చార్ద్రామ్బుసాఽపివినిహన్తి కఫ క్షయాదీన్
కిం శ్వాస కాసం జఠరస్యశూలమ్
నానానుపానై స్సకలామయఘ్నమ్: ౧౧౦

తా:—లవంగాలు, జాజికాయలు, జాపత్రి, నాగభస్మము, మిరియాలు, మోడి వీనిని ఒక్కొకకర్షము వంతునను కస్తూరి, కుంకుమపువ్వు వీనిని ఒక్కొకశాణము వంతునను గ్రహించి చూర్ణించి అల్లపురసముతో మర్దించి మూడు గురిగింజలప్రమాణము మాత్రలుచేసి అల్లపురసానుపానముతో సేవించినయెడల కఫ ప్రధానమైన క్షయవ్యాధినే పోగొట్టుచుండగా శ్వాసకాసలను జఠరశూలను పోగొట్టుననుటకు సందియమేమున్నది? మఱియు నియ్యది అనుపానవిశేషములచే సర్వవ్యాధులను పోగొట్టును.

ఉన్మత్తభైరవరసః.

మూ. పారదం దరదం శుద్ధం గన్ధకం కజ్జలాకృతి
గజకణా వత్సనాగం శుణ్ఠీ చోన్మత్తబీజకమ్. ౧౧౧

జాతీఫలం జాతిపత్రిం లవఙ్గం మరిచం తథా
అకల్కరం సమానం స్యాన్మర్దయేచ్చ దినత్రయమ్. ౧౧౨

ఆర్ద్రికస్యరసేనైవ గుటీకాం వల్లసన్నిభామ్
చపలామధునా చైవ క్షయ శ్వాస నిబర్హణః. ౧౧౩

కఫరోగ వినాశాయ రస ఉన్మత్త భైరవః
అనుపానవిశేషేణ ధాతుపుష్టి కరః స్మృతః. ౧౧౪

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, శుద్ధిచేసిన ఇంగిలీకము, గజపిప్పళ్ళు, శుద్ధనాభి, శుంఠి, శుద్ధిచేసిన ఉమ్మెత్తగింజల పప్పు, జాజికాయలు, జాపత్రి, లవంగాలు, మిరియాలు, అక్కలకర్ర, వీనిని సమభాగములుగ గ్రహించి రసగంధకములను ముందుగ ఖల్వమునందు కజ్జలిచేసి పిమ్మట హింగుళమును చేర్చిమర్దించి గజపిప్పళ్ళు మొదలగు వస్తువుల చూర్ణమును వైచి అల్లపురసముచే మూడుదినములు మర్దించి వల్లప్రమాణము మాత్రలుచేసి పిప్పలిచూర్ణము తేనె వీని అనుపానముతో నొసంగినయెడల క్షయ, శ్వాస, కఫరోగము ఇవి నశించును. మఱియు నీ యౌషధమును అనుపాన విశేషములచే నొసంగినయెడల ధాతుపుష్టి కలుగును.

కాసరోగే పథ్యాపథ్యమ్

మూ. శాలిషష్టికగోధూమ మాషముద్గ కులత్థకాః
ఛాగ్యాఃపయోఘృతం బిమ్బా వార్తాకం బాలమూలకమ్. ౨౨౫
కాసమర్దక జీవన్తీవాస్తుకం బీజపూరకమ్
గోస్తనీ లశునం లాజా వ్యోషముష్ణోదకంమధు. ౨౨౬
పథ్యమేతద్యథా దోషముక్తం కాసగదాతురే
మైథునం స్నిగ్ధమధురం దివాస్వాపం పయో దధి
పిష్టాన్నం పాయసాదీని కాసీ ధూమఞ్చ వర్జయేత్. ౨౨౭

తా:—శాలిధాన్యము, షష్టికధాన్యము, గోధుమలు, మినుములు, పెసలు, ఉలవలు, మేకపాలు, మేకనెయ్యి, దొండపండ్లు, వంకాయలు, లేతముల్లంగి, కసివింద, మనుబాల, చక్రవర్తికూర, మాజీఫలము, పెద్దద్రాక్ష, వెల్లుల్లి, వరిపేలాలు, త్రికటుకములు, వేడినీరు, తేనె అనునివి కాసరోగులకు హితకరముగనుండును. దోషప్రకోపము ననుసరించి వీనిలో నుచితమైన వానిని పథ్యమునందుపయోగించుచుండవలయును.

మైథునము, చమురుగల పదార్థములు, మధురపదార్థములు, పగటినిద్ర, పాలు, పెరుగు, పిండితో చేయఁబడిన పదార్థములు, పాయసాది కఫకరపదార్థములు, పొగలోనుండుట అను వీనిని కాసరోగి వర్జించవలయును.

హిక్కానిదానం వ్యాఖ్యాస్యామః.

మూ. విదాహిగురువిష్టమ్భి రూక్షాభిష్యన్దిభోజనైః
శీతపానాశన స్నాన రజోధూమాతపానిలైః. ౧

వ్యాయామకర్మ భారాధ్వవేగాఘాతాపతర్పణైః
హిక్కాశ్వాసశ్చ కాసశ్చనృణాం సముపజాయతే. ౨

తా:—విదాహకరములును, గురుగుణముగలవియు, మలబంధకరములును, రూక్షమును చేయు నవియునగు పదార్థములను భుజించుట, చల్లని అన్నముతినుట, చల్లని నీటినిత్రాగుట, చల్లనినీటియందు స్నానముచేయుట, దుమ్ము, పొగ, ఎండ, పెద్దగాలి అను నివిగల ప్రదేశములందుండుట, అధికముగ దేహపరిశ్రమచేయుట, శక్తికిమించిన పనులనుచేయుట, బరువులనుమోయుట, త్రోవనడచుట, మల మూత్రాది వేగములను నిరోధించుట, ఉపవాసముచేయుట అను నీకారణములవలన మనుజులకు ఎక్కిళ్లు, దగ్గు, శ్వాస, ఈరోగములు గలుగును.

సంప్రాప్తిమాహ.

మూ. ముహుర్ముహుర్వాయురుదేతి సస్వనో
యకృత్ప్లిహాన్త్రాణి ముఖాదివాఽఽక్షిపన్
సఘోషవానాశు హినస్త్యసూన్యత
స్తతస్తుహిక్కేత్యభిధీయతే బుధైః. ౩

తా:—ప్రాణవాయువు కంఠమునందలి ఉదానవాతముతోచేరి "హిక్" అను శబ్దముతోగూడి యకృత్ప్లీహములను ప్రేవులను నోటినుండి బయటికి వెడలించునటుల మాటికిమాటికి ఊర్ధ్వముగ బయలు వెడలుచుండును. అట్టి ధ్వనినిగలిగించు వాతము అతిశీఘ్రముగ ప్రాణులను హింసించుటవలన హిక్కయని పండితులచే వ్యవహరింపబడుచున్నది.

హిక్కాపూర్వరూపమాహ.

మూ. కణ్ఠోరసోర్గురుత్వఞ్చ వదనస్యకషాయతా
హిక్కానాం పూర్వరూపాణి కుక్షేరాటోప ఏవచ. ౪

తా:—కంఠమునందును, రొమ్మునందును బరువుగనుండుట, నోరు వగరుగనుండుట, కుక్షియందు పేగులరచినటుల శబ్దమగుట అనునివి హిక్కారోగమునకు పూర్వరూపములుగ నుండును.

హిక్కానామాన్యాహ

మూ. అన్నజాం యమలాం క్షుద్రాం గమ్భీరాం మహతీంతథా
వాయుః కఫేనానుగతః పఞ్చ హిక్కాః కరోతిహి. ౫

తా:—కఫయుక్తమైన వాతము అన్నజ, యమళ, క్షుద్ర, గంభీర, మహతి, అను అయిదు విధములైన హిక్కలను కలిగించుచున్నది.

అన్నజాలక్షణమాహ

మూ. పానాన్నైరతి సంయుక్తైస్సహసా పీడితోఽనిలః
హిక్కయత్యూర్ధ్వగో భూత్వా తాం విద్యాదన్నజాం భిషక్. ౬

తా:—అతిభోజనమువలనను, అధికజలపానమువలనను, వాతము పీడింపబడి ఊర్ధ్వమార్గముగ సంచరించుచు హిక్కను కలిగించును దీనిని అన్నజ హిక్కయని వచించెదరు.

యమలామాహ

మూ. చిరేణ యమలైర్వేగైర్యా హిక్కా సమ్ప్రవర్తతే
కమ్పయన్తీ శిరోగ్రీవం యమలాం తాం వినిర్దిశేత్. ౭

తా:—శిరస్సును కంఠమును వణకించుచు చిరకాలమునకు జంటగ రెండేసి ఎక్కిళ్ళు వెడలుచుండినయెడల దానిని యమళహిక్కయని వచించెదరు.

క్షుద్రామాహ

మూ. వికృష్టకాలైర్యా వేగైర్మన్దైస్సమభివర్తతే
క్షుద్రికానామ సా జ్ఞేయాజత్రుమూలాత్ప్రధావతీ. ౮

తా:—చాలకాలము వ్యవధిగ అల్పవేగముగలిగి కంఠమూలమునుండి బయలువెడలుచుండిన యెడల దానిని క్షుద్రహిక్కయని వచించెదరు.

గమ్భీరామాహ

మూ. నాభిప్రవృత్తా యా హిక్కా ఘోరా గమ్భీరనాదినీ
అనేకోపద్రవవతీ గమ్భీరా నామ సా స్మృతా. ౯

తా:—నాభిస్థానమునుండి గంభీరమైనధ్వనితోకూడి బయలువెడలుచు దప్పి జ్వరము మొదలగు ఉపద్రవములతోకూడి భయంకరముగ నున్నయెడల గంభీర హిక్కయని వచించెదరు.

మహతీమాహ

మూ. మర్మాణ్యాపీడయన్తీవ సతతం యా ప్రవర్తతే
మహాహిక్కేతి సాజ్ఞేయా సర్వగాత్రప్రకమ్పినీ. ౧౦

తా:—వస్తి, హృదయము, శిరస్సు మొదలగు మర్మావయవములకు బాధను కలిగించుచు సర్వావయవములను వణకించుచు యెడతెగక వెడలుచుండినయెడల మహాహిక్కయని ఎఱుంగునది.

హిక్కాఽసాధ్యలక్షణమాహ

మూ. ఆయమ్యతే హిక్కతో యస్య దేహో
దృష్టిశ్చోర్ధ్వం తామ్యతే యస్య నిత్యమ్
క్షీణోన్నద్విట్ క్షౌతి యశ్చాతి మాత్రమ్
తౌద్వౌచాన్త్యౌ వర్జయే ద్ధిక్కమానౌ. ౧౧

తా:—పూర్వోక్తపంచవిధ హిక్కలయందు మొగటి మూడు హిక్కలలో శరీరము ఈడ్వబడుట, ఊర్ధ్వదృష్టికలుగుట, శరీరము వంగిపోవుట అను నీలక్షణములు కలిగినను, శరీరము కృశించుట, ఆహారమునందు ద్వేషము కలుగుట, అధికముగ తుమ్ములువచ్చుచుండుట, అను ఈ లక్షణములు కలిగియుండినను అసాధ్యములుగనుండును. తక్కిన గంభీర మహాహిక్కలు రెండును స్వభావముగనే అసాధ్యములుగనుండును. కావున నీ రెండు హిక్కలను చికిత్సించక వర్జించవలయును.

మూ. అతిసఞ్చిత దోషస్య భక్తద్వేష కృశస్యచ
వ్యాధిభిఃక్షీణదేహస్య వృద్ధస్యాతివ్యవాయినః. ౧౨

ఏషాం యా సా సముత్పన్నాహిక్కా హన్త్యాశు జీవితమ్
యమికాచ ప్రలాపార్తి మోహతృష్ణా సమన్వితా. ౧౩

తా:—దోషములు మిక్కుటముగ ప్రకోపించి యుండువాడును, అన్నద్వేషముచే కృశించియుండువాడును, జ్వరాది వ్యాధులచే క్షీణించినవాడును, అతివృద్ధుడును, అధికముగ స్త్రీసంభోగము చేయువాడునునగు వీరలకు యేహిక్క జనించినను మరణమును కలిగించును. మఱియు యమళహిక్క ప్రలాపము, మోహము, దప్పి, ఈ యుపద్రవములతో కూడియుండెనేని అసాధ్యముగనుండును.

మూ. అక్షీణశ్చాప్యదీనశ్చ స్థిరధాత్విన్ద్రియశ్చయః
తస్యసాధయితుంశక్యా యమికాహన్త్యతోఽన్యథా. ౧౪

తా:—మఱియు యమళ హిక్క కృశించనివాడును, దైన్యము లేక స్థిరములగు ధాతువులును ఇంద్రియపాటవమును కలిగియుండువాడునగు మనుజునికి జనించెనేని సాధ్యముగ నుండును. శరీరము కృశించి దీనుడై ధాతువులయొక్కయు ఇంద్రియములయొక్కయు పాటవము తగ్గియుండు మనుజునికి జనించెనేని మరణమును కలిగించును.

మూ. వాతేనహిక్కాః ప్రభవన్తి పఞ్చ తాసా మసాధ్యత్వముదాహరన్తి
అక్షీణమాంసస్యభవేచ్చ సాధ్యా ప్రాన్తేచ హిక్కే పరివర్జనీయే. ౧౫

తా:—వాతప్రకోపమువలన నీపైనచెప్పిన అయిదువిధములైన హిక్కలును జనించుచున్నవి. మొదటి మూడుహిక్కలును బలమాంసములు క్షీణించనివానికి జనించినయెడల సాధ్యములుగ నుండును. గంభీర మహాహిక్కలు రెండును స్వభావముగనే అసాధ్యములుగ నుండును. ఇట్లు హిక్కారోగము యొక్క సాధ్యాసాధ్యత్వము నెరుంగునది.

హిక్కాచికిత్సా. (బృందమాధవాత్)

మూ. ప్రాణావరోధ తర్జన విస్మాపన శీతవారి పరిషేకైః
చిత్రైఃకథా ప్రయోగైశ్శమయేద్ధిక్కాంమనోభిఘాతైశ్చ. ౧౬

హిక్కాశ్వాసాతురే పూర్వంతైలాక్తేస్వేద ఇష్యతే
ఊర్ధ్వాధశ్శోధనం శక్తే దుర్బలేశమనం మతమ్. ౧౭

తా:—ప్రాణవాతమును నిరోధించుట, భయమునుకలిగించుట, ఆశ్చర్యమును కలిగించుట, చల్లనినీటితో ముఖమును శరీరమును తడుపుట, విచిత్రములైన కథలను చెప్పుట, మనస్సునకష్టమును కలిగించుమాటలను చెప్పుట అను వీనిచే హిక్కారోగము శమించును.

హిక్కారోగమునందును శ్వాసరోగమునందును, మొదట రోగిశరీరమునకు తైలమునుబూసి పిమ్మట చెమటపట్టించవలయును. రోగి బలముకలవాడుగ నుండినయెడల వమనవిరేచనములచే శోధన చికిత్సలను చేయవలయును. రోగి దుర్బలుడుగ నుండెనేని శమన చికిత్సలను చేయవలయును.

మూ. నారీపయఃపిష్టసుశుక్లచన్దనం కృతం సుఖోష్ణఞ్చససైన్ధవఞ్చ
పిష్టంతథా సైన్ధవ మమ్బునావా నిహన్తి హిక్కాం ననునావనేన. ౧౮

తా:—శ్వేతచందనము, సైంధవలవణము, వీనిని చనుబాలతోనూరి కొంచెము వెచ్చజేసి నస్యము చేయించినను, సైంధవలవణమును నీటిలోకలిపి నస్యము చేయించినను హిక్కారోగము నశించును.

మూ. మధుకం మధుసంయుక్తం పిప్పలీ శర్కరాన్వితా
నాగరం గుడసంయుక్తం హిక్కాఘ్నం నావనత్రయమ్. ౧౯

తా:—అతిమధురమును నీటితో గంధమువలె నరగదీసి తేనెలో కలిపిగాని, పిప్పళ్ళు చక్కెర వీని మృదుచూర్ణమునుగాని, శుంఠిని నీటితో అరగదీసి అందుకొంచెము బెల్లమునుకలిపిగాని నస్యము చేయించినయెడల హిక్కారోగము నశించును.

యవాగూః

మూ. దశమూలీశటీరాస్నా పిప్పలీ విశ్వపౌష్కరైః
శృఙ్గీతామలకీ భార్ఙ్గీ గుడూచీ నాగరాగ్నిభిః. ౨౦

యవాగూం విధినా సిద్ధాం కషాయం వా పిబేన్నరః
కాసహృద్గ్రహపార్శ్వార్తి హిక్కాశ్వాస ప్రశాన్తయే. ౨౧

తా:—దశమూలములు, కచోరములు, రాస్న, పిప్పళ్ళు, శుంఠి, పుష్కరమూలము, కర్కాటకశృంగి, నేలఉశిరిక, భారంగి, తిప్పతీగ, శుంఠి చిత్రిమూలము వీనిచే సిద్ధముచేయబడిన యవాగువును గాని, పై వస్తువుల కషాయమును గాని సేవించినయెడల కాస, ఉరోగ్రహము. ప్రక్క నొప్పి, ఎక్కిళ్ళు, శ్వాస ఇవి నశించును.

మూ. హిఙ్గుసౌవర్చలాజాజీ బిడ పౌష్కర చిత్రకైః
శటీ కర్కటశృఙ్గీ చ యవాగూః శ్వాస హిక్కినామ్. ౨౨

తా:—ఇంగువ, సౌవర్చలవణము, జిలకర, బిడాలవణము, పుష్కరమూలము, చిత్రిమూలము కచోరాలు, కర్కాటకశృంగి వీనిచే సిద్ధముచేయబడిన యవాగువు శ్వాసరోగులకును హిక్కారోగులకును హితకరముగనుండును.

యూషః

మూ. కాసమర్దకపత్రాణాం యూషశ్శోభాఞ్జనస్యచ
శుష్కమూలక యూషశ్చ హిక్కా శ్వాసనివారణః
సదధిర్వ్యోష సర్పిష్కో యూషో వార్తాకజో హితః. ౨౩

తా:—కసివిందఆకులచే కాచబడిన యూషము, మునగపట్టుచేర్చి కాచబడిన యూషము, ఎండు ముల్లంగిదుంపలచే సిద్ధమైన యూషము అనునివి ఎక్కిళ్ళు శ్వాస వీనిని పోగొట్టును. వంకాయలచే సిద్ధముచేయబడిన యూషమునందు పెరుగు. నెయ్యి, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు వీనిని చేర్చి హిక్కారోగమునందొసంగిన హితకరముగనుండును.

క్వాథః

మూ. దశమూలం జలయుతం శృతం హిక్కిషు యోజయేత్
శ్వాసకాసహరస్సర్వో విధిరత్రాపియుజ్యతే. ౨౪

తా:—దశమూలముల కషాయము ఎక్కిళ్ళను పోగొట్టును శ్వాస, కాస ఈ రోగములందు చెప్పబడిన చికిత్సాక్రమమంతయు హిక్కారోగమునందును చేయువలయు.

మూ, పాటల్యాః ఫలతోయేన క్షౌద్రేణచ సమన్వితమ్
హేమభస్మ నిహన్త్యేవ హిక్కాః పఞ్చాతిదుస్తరాః. ౨౫

తా:—స్వర్ణభస్మమును పాటలాఫలరసము తేనె వీనియందుకలిపి సేవించినయెడల దుస్తరమగు పంచహిక్కలును నివర్తించును..

మూ. దశమూలీ కషాయేణ మధునాచ సమన్వితమ్
కాన్తాయోభస్మహిక్కానాం పఞ్చతాం పఞ్చతాం నయేత్. ౨౬

తా:—కాంతభస్మమును తేనెతోకలిపి సేవించి దశమూల కషాయమును అనుపానముగ త్రాగినయెడల పంచహిక్కలును నశించును.

మూ. కులిత్థ యవ కోలామ్బు దశమూల బలాజలమ్
పానార్థం కల్పయేత్కాస హిక్కా శ్వాస ప్రశాన్తయే. ౨౭

తా:—ఉలవలు, యవలు, రేగుపండ్లు, కురువేరు, దశమూలములు, బలామూలము వీని కషాయమును కాసరోగులకును, ఎక్కిళ్ళుగలవారికిని, శ్వాసరోగులకును పానము చేయించవలయును.

మూ. ధాత్రీచమాగధీ శుణ్ఠీ క్వాథశ్చైషాం సితాయుతః
హినస్తి హృదయోద్భూతాం హిక్కాం ప్రాణాపనోదినీమ్. ౨౮

తా:—ఉశిరికవరుగు, పిప్పళ్ళు, శుంఠి, వీని కషాయమునందు చక్కెరనుగలిపి సేవించినయెడల హృదయమునుండి వెడలునదియు ప్రాణాపాయమును కలిగించునదియునగు హిక్కారోగము నశించును.

హిక్కాదిహర చూర్ణమ్

మూ. శిఖిపిఞ్ఛభస్మ కృష్ణాచూర్ణం మధుమిశ్రితం ముహుర్లీఢమ్
హిక్కాం హరతి ప్రబలాం శ్వాసంచైవాతి దుస్తరం ఛర్దిమ్. ౨౯

తా:—నెమలి ఈ కలభస్మము, పిప్పలిచూర్ణము వీని తేనెతోకలిపి సేవించినయెడల ప్రబలమైన యెక్కిళ్ళు, శ్వాస, భయంకరమైన వమనము ఇవినశించును.

మూ. కృష్ణామలకశుణ్ఠీనాం చూర్ణం మధుసితాయుతమ్
ముహుర్ముహుః ప్రయోక్తవ్యం హిక్కాశ్వాసనివారణమ్. ౩౦

తా:—పిప్పళ్ళు, ఉశిరికవరుగు, శుంఠి వీని చూర్ణమునందు చక్కెరను తేనెనుకలిపి పలుమారు సేవించుచుండిన యెడల హిక్కాశ్వాసలు నశించును.

మూ. హిక్కాశ్వాసీ పిబేద్భార్గీం స విశ్వా ముష్ణవారిణా
నాగరంవా సితా భార్గీ సౌవర్చల సమన్వితమ్. ౩౧

తా:—ఎక్కిళ్ళు, శ్వాస వీనిచే పీడింపబడు మనుజుడు భారంగి శుంఠి వీని చూర్ణమునుగాని శుంఠి, చక్కెర, భారంగి, సౌవర్చలవణము వీని చూర్ణమునుగాని వేడినీటితో సేవించవలయును.

మూ. శృఙ్గీ కటుత్రిక ఫలత్రయ కణ్టకారీ
భార్గీసపుష్కరజటాలవణానిచైషామ్
చూర్ణం పిబేదశిశిరేణ జలేనహిక్కా-
శ్వాసోర్ధ్వవాత కసనారుచి పీనసేషు. ౩౨

తా:—కర్కాటకశృంగి, త్రికటుకములు, త్రిఫలములు, వాకుడు, భారంగి, పుష్కరమూలము, పంచలవణములు, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఉష్ణోదకముతో కలిపి సేవించినయెడల ఎక్కిళ్ళు, శ్వాస, ఊర్ధ్వవాతము, కాస, అరుచి, పీనస ఇవి నశించును.

మూ. విశ్వామిసీకణాచూర్ణ స్ససితస్సమధుఃస్మృతః
గుడూచీ నాగరం నస్యం హిక్కా ధిక్కారకారకమ్ ౩౩

తా:—శుంఠి, సదాపాకు, పిప్పళ్లు, వీని చూర్ణమునందు చక్కెర తేనె వీనినికలిపి సేవించినను తిప్పతీగ, శుంఠి వీనిచే నస్యము చేయించినను హిక్కారోగము నశించును.

హిక్కానాంసామాన్య ప్రతీకారః. (నారాయణీయాత్)

మూ. హిక్కార్తస్య పయశ్ఛాగం హితం సాగర సాధితమ్
రసాన్నచేత్ఫలామ్లాంశ్చలాజచూర్ణం ససైన్ధవమ్. ౩౪

తా:—హిక్కారోగులకు శుంఠిని చేర్చి కాచబడిన మేకపాలు హితకరముగ నుండును. పేలపిండియందు సైంధవ లవణమును చింతపండు పులుసును చేర్చి పక్వముచేసి భుజించినయెడల హిక్కారోగము నశించును.

మూ. యష్ట్యాహ్వాం వా మాక్షికేణావలీఢమ్
కృష్ణాచూర్ణం శర్కరాఢ్యఇచ్ఛకింవా
సర్పిః కోష్ణం క్షీరముష్ణం రసోవా
హన్యాదిక్షోః పానతః పఞ్చహిక్కాః. (సుశ్రుతాత్) ౩౫

తా:—అతిమధుర చూర్ణమునందు తేనెనుకలిపిగాని, పిప్పలిచూర్ణమునందు చక్కెరనుకలిపిగాని సేవించినను, వెచ్చని నేతినిగాని, వెచ్చనిపాలనుగాని, చెఱకురసమునుగాని పానముచేసినను పంచహిక్కలును నశించును. (సుశ్రుతాత్)

మాతులుఙ్గరసాదిః

మూ. మధుసౌవర్చలోపేతం మాతులుఙ్గరసం పిబేత్
హిక్కార్తో మధునాలిహ్యాచ్ఛుణ్ఠీం ధాత్రీకణాన్వితమ్. ౩౬

తా:—మాజీఫలరసమునందు సౌవర్చలవణమును తేనెనుకలిపి సేవించినను, శుంఠి, ఉశిరికవరుగు, పిప్పళ్ళు వీని చూర్ణమును తేనెతో కలిపి సేవించినను హిక్కారోగము నశించును.

కపిత్థాదిః

మూ. కపిత్థస్వరసోవాపి రస ఆమలకస్యచ
పిప్పలీ క్షౌద్ర సంయుక్తో హిక్కాశ్వాస నివారణః ౩౭

తా:—వెలగపండ్లరసమునందుగాని, ఉశిరికపండ్లరసమునందుగాని పిప్పలిచూర్ణమును తేనెను కలిపి సేవించినయెడల ఎక్కిళ్ళు శ్వాస ఈవ్యాధులు నశించును.

మూ. పిప్పలీమూల మధుక గుడ గోఽశ్వశకృద్రసాన్
హిధ్మాభిష్యన్దకాసఘ్నాంల్లిహ్యాన్మధు ఘృతాన్వితాన్. ౩౮

తా:—మోడిచూర్ణము, అతిమధురచూర్ణము, బెల్లము, ఆవుపేడరసము, గుఱ్ఱపులద్దిరసము, తేనె, నెయ్యి, వీనన్నిటినొకటిగకలిపి సేవించినయెడల ఎక్కిళ్ళు, కండ్లకలక, కాస ఇవి నశించును.

మూ. ఖర్జూరః పిప్పలీ ద్రాక్షా శర్కరాచేతి తత్సమమ్
మధుసర్పిర్యుతో లేహో హిక్కాశ్వాస నివారణః. ౩౯
(చికిత్సాసారాత్)

తా:—ఖర్జూరపుపండ్లు, పిప్పళ్ళచూర్ణము, ద్రాక్ష, చక్కెర, వీనిని సమభాగములుగ గ్రహించి అందు తేనెను నేతినికలిపి సేవించినయెడల ఎక్కిళ్ళు, శ్వాస యివి నశించును.

కటుకాది

మూ. కటుకాగైరికాభ్యాఞ్చ ముక్తాభస్మతథైవచ
బీజపూరస్యతోయేన తామ్రం తద్వత్సమాక్షికమ్. ౪౦

తా:—కటుకరోహిణిచూర్ణము, కావిరాయిపొడి, ముక్తాభస్మము వీనిని సమభాగములుగ గ్రహించి మాజీఫలరసానుపానముతో నొసంగినను, తామ్రభస్మమును తేనెతో నొసంగినను హిక్కారోగము నశించును.

మూ. హేమముక్తార్క కాన్తానాం భస్మవల్లమితం వరమ్
బీజపూరరస క్షౌద్ర సౌవర్చల సమన్వితమ్. ౪౧
హన్తిహిక్కాశతం సత్యమేక మాత్రా ప్రయత్నతః
కాకథా పఞ్చ హిక్కానాం హరణే సూత ఉచ్యతే. ౪౨
(బొద్ధసర్వస్వాత్)

తా:—స్వర్ణభస్మము, ముక్తాభస్మము, తామ్రభస్మము, కాంత భస్మము వీనిని సమభాగములుగకలిపి అంమువల్ల పరిమాణము ఔషధమును మాజీఫలరసము, తేనె, సౌవర్చలవణము వీని యనుపానముతో ఒక్కమోతాదు నొసంగినయెడల నూరు విధములైన హిక్కలనైనను నశింపజేయుచుండ పంచహిక్కలను పోగొట్టునని వేరుగ చెప్పవలయునా?

శఙ్ఖచూలోరసః (రసరత్నప్రదీపాత్)

మూ. రసాభ్రహేమ భస్మానివై క్రాన్తం సర్వతుల్యకమ్
సర్వైః పఞ్చగుణం శఙ్ఖ చూర్ణం శుద్ధం విమర్దయేత్. ౪౩
లేహయేన్మధునా మాషచతుష్కం సానుపానకమ్
హిక్కాం పఞ్చ విధాం హన్తి ముమూర్షోరపి తత్క్షణాత్. ౪౪

తా:—రసభస్మము, అభ్రకభస్మము, సువర్ణభస్మము, ఇవి ఒక్కొక్కభాగము, వైక్రాంత భస్మము మూడుభాగములు, శంఖభస్మము ముప్పది భాగములు, వీని నన్నిటి నొకటిగకలిపి నాలుగు మాషముల ప్రమాణము ఔషధమును తేనె అనుపానముతో సేవించినయెడల పంచవిధములైన హిక్కలను బోగొట్టి మరణావస్థయందుండు వానినైనను రక్షించును.

హిక్కాసు సామాన్యోపాయమాహ

మూ. కాసప్రకరణోక్తాశ్చ భిషగత్ర నియోజయేత్
క్షయోక్తంవాఽత్రకాసేచ హిక్కాశ్వాసే నియోజయేత్. ౪౫

తా:—కాసప్రకరణమునందు చెప్పబడిన చికిత్సలనన్నిటిని హిక్కారోగమునందును జేయవలయును. క్షయ ప్రకరణమునందు చెప్పబడిన చికిత్సలను కాస శ్వాస హిక్కారోగములందు జేయనగును.

హిక్కారోగిణాం పథ్యాపథ్యమ్

మూ. స్వేదనం వమనం నస్యం ధూమపానం విరేచనమ్
నిద్రా స్నిగ్ధాని చాన్నాని మృదూని లవణానిచ. ౪౬
జీర్ణాః కులిత్థా గోధూమా శ్శాలయష్షష్టికాయవాః
ఏణ తిత్తిర లావాద్యా జాజ్గలా మృగ పక్షిణః ౪౭
ఉష్ణోదకం మాతులుఙ్గం పటోలం బాలమూలకమ్
పక్వం కపిత్థం లశునం క్షౌద్రంచేష్టానిహిక్కినామ్. ౪౮

తా:—స్వేదనము, వమనము, నస్యకర్మ, ధూమపానము, విరేచనము, నిదుర, స్నిగ్ధములును, మృదువులును, లవణమిశ్రితములునగు పదార్థములను భుజించుట, పాతవియగు ఉలవలు, గోధుమలు, శాలిధాన్యము, షష్టికధాన్యము వీనిని భుజించుట, జింక, తిత్తిరపక్షి, లావుకపిట్ట మొదలగు జాంగలములగు మృగములయొక్కయు పక్షులయొక్కయు మాంసమును భుజించుట, ఉష్ణోదకము, మాదీఫలము, పొట్లకాయలు, లేతముల్లంగి, వెలగపండు, వెల్లుల్లి, తేనె అనునవి హిక్కారోగులకు హితకరముగనుండును.

మూ. నిష్పావమాష పిణ్యాక వారిజానూప మామిషమ్
అవిదుగ్ధం దన్తకాష్ఠం వస్తిం మత్స్యాంశ్చ సర్షపాన్. ౪౯
అమ్లం తుమ్బీఫలం కన్దం తైలభృష్టముపోదికామ్
గురుశీతఞ్చాన్నపానం హిక్కారోగీ వివర్జయేత్. ౫౦

తా:—అనుములు, మినుములు, గానుగపిండి, జలజంతువుల యొక్కయు, జలప్రాంతముల జనించు జంతువులయొక్కయు మాంసము, గొఱ్ఱెపాలు, దంతకాష్ఠముచే దంతధావనము, వస్తికర్మ, మత్స్యములు, ఆవాలు, అమ్లపదార్థములు, సొరకాయ, కందగడ్డ, నూనెతో వేయించిన పదార్థములు, బచ్చలి, గురుత్వమును శైత్యమును చేయు అన్నపానములు, వీనిని హిక్కారోగముగల మనుజుడు వర్జించవలయును.

శ్వాసనిదానమాహ

మూ. కాసవృద్ధ్యా భవేచ్ఛ్వాసః పూర్వైర్వా దోషకోపనైః
ఆమాతిసార వమథు విష పాణ్డు జ్వరైరపి
రజోధూమానిలైర్మర్మఘాతాదతిహిమామ్బునా. ౧

తా:—కాసరోగమును ఉపేక్షించుటచే కాస వృద్ధియగుట, వాతాదిదోషములు ప్రకోపించుట, ఆమాతీసారము, వాంతి, విషదోషము, పాండు, జ్వరము, దుమ్ము, పొగ, పెద్దగాలి, మర్మస్థానములందభిఘాతముగల్గుట, మిక్కిలి చల్లనినీటిని స్నానపానములందుపయోగించుట అను నీ కారణములచే శ్వాసరోగము కలుగుమన్నది.

మూ. యైరేవ కారణైర్హిక్కా బహుభిస్సమ్ప్రవర్తతే
తైరేవకారణైః శ్వాసో ఘోరోభవతి దేహినామ్. ౨

తా:—ఏకారణములవలన హిక్కారోగము జనించుచున్నదో ఆ కారణములవలననే భయంకరమగు శ్వాసరోగముకూడ కలుగుచున్నది.

మూ. విహాయప్రకృతిం వాయుః ప్రాణోఽథకఫసంయుతః
శ్వాసయత్యూర్ధ్వగో భూత్వా తం శ్వాసం పరిచక్షతే. ౩
దోషాణామప్యనేకత్వాచ్ఛోషితస్యాపి సమ్భవాత్
శ్వాసో నైకప్రకార స్స్యాదితి తావద్వ్యవస్థితమ్. ౪

తా:—ప్రాణవాయువు కఫముతోగూడి ఊర్ధ్వగమనముగలదియై శ్వాసనుకలిగించుచున్నది. దీనినే శ్వాసరోగమనియెదరు. దోషములు అనేకములగుటచేతను క్షయరోగికి సైత మీ వ్యాధి జనించుటవలనను శ్వాసరోగము అనేకవిధములైనదిగ చెప్పబడుచున్నది.

మూ. మహోర్ధ్వచ్ఛిన్న తమకక్షుద్రభేదైస్తు పఞ్చధా
భిద్యతే స మహావ్యాధిః శ్వాస ఏకో విశేషతః. ౫

తా:—శ్వాసరోగ మొక్కటియేయైనను విశేషలక్షణములవలన మహాశ్వాస, ఊర్ధ్వ శ్వాస, ఛిన్నశ్వాస, తమకశ్వాస క్షుద్రశ్వాస అను భేదములచే నైదువిధములుగనుండును.

శ్వాసపూర్వరూపమాహ

మూ. ప్రాగ్రూపం తస్య హృత్పీడా శూల మాధ్మాన మేవచ
ఆనాహో వక్త్రవైరస్యం శఙ్ఖనిస్తోద ఏవచ. ౬

తా:—హృదయమునందు నొప్పి, కడుపునొప్పి, ఆధ్మానము, పొట్ట ఉబ్బరము, నోటికి రుచి తెలియకుండుట, కణతలయందు నొప్పి గలుగుట ఇయ్యవి శ్వాస రోగమునకు పూర్వరూపములని యెఱుంగవలయును.

శ్వాససమ్ప్రాప్తిః

మూ. యదాస్రోతాంసి సంరుధ్య మారుతః కఫపూర్వకః
విష్వగ్వ్రజతి సంరుద్ధ స్తదా శ్వాసాన్కరోతి సః. ౭

తా:—కఫప్రధానమైన వాతము స్రోతోమార్గముల నడ్డగించి కఫముచే నడ్డగించబడినదై శరీరమునందంతట వ్యాపించుచు శ్వాసమును కలిగించును.

మహాశ్వాసలక్షణమ్

మూ. ఉద్ధూయమానవాతో యశ్శబ్దవద్దుఃఖితో నరః
ఉచ్చైః శ్వసితి సంకృద్ధో మత్తర్షభ ఇవానిశమ్
ప్రనష్ట జ్ఞాన విజ్ఞాన స్తథా విభ్రాన్తలోచనః. ౮

వివృతాక్షాననో బద్ధమూత్రవర్చా విశీర్ణవాక్
దీర్ఘం ప్రశ్వసితం చాస్య దూరాద్విజ్ఞాయతే భృశమ్
మహాశ్వాసోపసృష్టస్తు క్షిప్రమేవ విపద్యతే. ౯

తా.—ఊర్ధ్వముగ నీడ్వబడిన వాతము కలిగియుండుట, శబ్దముతో కూడి అతి కష్టముగ మదించిన వృషభము కట్టివేయబడినపుడు కోపముచే బుసపెట్టినట్లు ఎడతెగక నిట్టూర్పునిగుడించుట, జ్ఞానవిజ్ఞానములు నశించుట, దృష్టిచంచలముగనుండుట, కన్నులను నోటిని తెరచికొని యుండుట, మలమూత్రబంధము, వాక్కు శిథిలముగనుండుట, దూరమునకుకూడ వినబడునట్లు శ్వాసము కలిగియుండుట, ఈ లక్షణములుగలది మహాశ్వాస మనబడును. ఈ శ్వాసముచే పీడింపబడు మనుజుడు వెంటనే మృతినొందును.

ఊర్ధ్వశ్వాసలక్షణమాహ

మూ. ఊర్ధ్వం శ్వసితి యో దీర్ఘం నచ ప్రత్యాహరత్యధః
శ్లేష్మావృతముఖస్రోతాః కృద్ధగన్ధవహార్దితః. ౧౦

ఊర్ధ్వదృష్టిర్విపశ్యంస్తు విభ్రాన్తాక్ష ఇతస్తతః
ప్రముహ్యేద్వేదనార్తశ్చ శుష్కాస్యోఽరతి పీడితః. ౧౧

ఊర్ధ్వశ్వాసే ప్రకుపితే హ్యధఃశ్వాసో నిరుధ్యతే
ముహ్యతస్తామ్యతశ్చోర్ధ్వం శ్వాసస్తస్యైవహన్త్యసూన్. ౧౨

తా:—శ్వాసమును మిక్కిలి దీర్ఘముగ పైకిపీల్చి మరల దానిని అధోముఖముగ వెడలింపలేకుండుట, ముఖము, నేత్రములు, నాసారంధ్రములు మొదలగునవి శ్లేష్మముతో నిండియుండుట, హాత్రము ప్రకోపించియుండుట, ఊర్ధ్వదృష్టికలిగి వికృతముగ అటునిటు చూచుచుండుట, మూర్ఛనొందుట, నానావిధవేదనలచే పీడింపబడుట, నోరు ఎండుట, విశ్రాంతిలేకుండుట అను నీ లక్షణములుగలది ఊర్ధ్వశ్వాసమనియెరుంగునది. ఈ యూర్ధ్వశ్వాసము మిక్కిలి ప్రకోపము చెందినపుడు అధఃశ్వాసము హృదయమునందే ఆగిపోవుటవలన రోగి మిక్కిలి శ్రమనొంది మూర్ఛితుడై ప్రాణములను వదలును.

విచ్ఛిన్నశ్వాసలక్షణమాహ

మూ. యస్తుశ్వసితి విచ్ఛిన్నం సర్వప్రాణేన పీడితః
నవాశ్వసితి దుఃఖార్తో మర్మచ్ఛేదరుగర్దితః. ౧౩
ఆనాహస్వేద మూర్ఛార్తో దహ్యమానేనవస్తినా
విప్లుతాక్షః పరిక్షీణ శ్శ్వసన్రక్తైక లోచనః. ౧౪
విచేతాః పరిశుష్కాస్యో వివర్ణః ప్రలపన్నరః
ఛిన్నశ్వాసేన విచ్ఛిన్నః సశీఘ్రం విజహాత్యసూన్. ౧౫

తా:—శ్వాసనువదలునపుడు తన శక్తినంతయు ప్రయోగించి విచ్ఛిన్నముగవదలుట, ఒకప్పుడు శ్వాసను బయలు వెడలించలేకుండుట, మర్మములను ఛేదించునట్టి బాధలచే పీడింపబడుట, కడుపుబ్బరము, చెమటగలుగుట, మూర్ఛనొందుట, పొత్తిపొట్టయందు మంటగలుగుట, కన్నులయందు నీరుగ్రమ్ముట, శరీరము కృశించుట, శ్వాసము క్షీణముగ వెడలుట, వ్యాధి స్వభావముచే నొకకన్ను యెఱ్ఱనగుట, స్మృతితప్పుట, నోరు యెండుట, శరీరవర్ణము మారుట, ప్రలాపము గలుగుట ఈ క్షణములు గలది ఛిన్నశ్వాసమని యెఱుంగవలయును. ఈ శ్వాసముచే పీడింపబడిన మనుజుడు శీఘ్రముగ ప్రాణములను వదలును.

తమకశ్వాసలక్షణమాహ

మూ. ప్రతిలోమం యదావాయుః స్రోతాంసి ప్రతిపద్యతే
గ్రీవాం శిరశ్చసంగృహ్యశ్లేష్మాణం సముదీర్యచ. ౧౬
కరోతి పీనసం తేన రుద్ధో ఘుర్ఘురకంతథా
అతీవ తీవ్రవేగఞ్చ శ్వాసం ప్రాణప్రపీడకమ్. ౧౭

ప్రతామ్యతి స వేగేన త్రస్యతే సన్నిరుధ్యతే
ప్రమోహం కాసమానశ్చ సగచ్ఛతి ముహుర్ముహు ౧౮

శ్లేష్మణ్యముచ్యమానేతు భృశం భవతి దుఃఖితః
తస్యైవచ విమోక్షాన్తే ముహూర్తం లభతే సుఖమ్. ౧౯

తథాఽస్యోద్ధ్వంసతే కణ్ఠః కృచ్ఛ్రాచ్ఛక్నోతి భాషితుమ్
నచాపినిద్రాం లభతే శయానః శ్వాసపీడితః ౨౦

పార్శ్వేతస్యావగృహ్ణాతి శయానస్య సమీరణః
ఆసీనోలభతే సౌఖ్య ముష్ణం చైవాభికాఙ్క్షతి. ౨౧

ఉచ్ఛ్రితాక్షోలలాటేన స్విద్యతా భృశమార్తిమాన్
విశుష్కాస్యో ముహుః శ్వాసీ ముహుశ్చైవావధమ్యతే. ౨౨

మేఘామ్బుశీత ప్రాగ్వాతైః శ్లేష్మలైశ్చవివర్ధతే
సయాప్యస్తమకః శ్వాసః సాధ్యో వా స్యాన్నవోత్థితః. ౨౩

తా:—వాతము స్రోతోమార్గములందు ప్రతిలోమముగ సంచరించుచు శిరస్సు, కంఠము వీనియందు పట్టినట్లుండి అచ్చట కఫమును ప్రకోపింపజేసి పీనసమునుకల్గించి ఆ కఫముచే అడ్డగింపబడి ఘొరఘొరయను శబ్దమును కలిగించి ప్రాణములకు ముఖ్యస్థానమైన హృదయమునందు మిక్కిలి బాధను కలిగించునట్టి తీవ్రమైన శ్వాసను కలిగించును. శ్వాసవేగముచే చీకటి క్రమ్మినటులుండుట, భయము కలుగుట, చేష్టలు దక్కియుండుట, మాటిమాటికి దగ్గుచు మూర్ఛనొందుట, కఫము వెడలకుండ నుండినపుడు మిక్కిలి బాధనొందుట, కఫము బైలువెడలినయెడల ముహూర్తకాలము సుఖముకలుగుట, కంఠమునందు దురదగలుగుట, మిక్కిలికష్టముచే మాటలాడుట, పడుకొనినయెడల శ్వాసవేగముచే నిదురపట్టకుండుట, పరుండియుండునపుడు వాతముచే ప్రక్కలు ఈడ్వబడుట, కూర్చుండినపుడు బాధలేక కొంచెము సుఖముగనుండుట, ఉష్ణపదార్థములయందిచ్ఛకలుగుట, కన్నులు ఉబ్బినటులుండుట, నుదుట చెమటపట్టుట, మిక్కిలి ఆయాసమునొందుట, నోరెండుట, మాటిమాటికి శ్వాసను పూరించుచు బైటకు వెడలించుచుండుట, మేఘోత్పత్తి, వర్షము, శీతకాలము, తూర్పుగాలి, కఫవర్ధకములగు పదార్థములు వీనివలన వృద్ధినొందుట, ఈ లక్షణములుకలది తమకశ్వాసమని వైద్యులు వచించెదరు. ఇయ్యది యాప్యముగనుండును. నూతనముగ జనించినయెడల ఒకప్పుడు సాధ్యముగ నుండును.

తమకస్యైవపిత్తానుబన్ధా జ్జ్వరాది యోగేన ప్రతమక శ్వాసమాహ

మూ. జ్వరమూర్ఛాపరీతస్య విద్యాత్ప్రతమకన్తుతమ్
ఉదావర్తరజోజీర్ణ క్లిన్నకాయనిరోధజః. ౨౪

తమసావర్ధతేఽత్యర్థం శీతైశ్చాఽఽశుప్రశామ్యతి
మజ్జత స్తమసీవాస్య విద్యాత్ప్రతమకస్తు తమ్. ౨౫

తా:—పైచెప్పుబడిన తమకశ్వాసయందు జ్వరము, మూర్ఛ, ఈలక్షణములు కలిగియుండెనేని ప్రతమక శ్వాసమనబడును. మఱియు ఉదావర్తము, దుమ్ము, అజీర్ణము, ఆహారము విదగ్ధమగుట, మలమూత్రాది వేగముల నిరోధించుట అను నీకారణములచే జనించిన తమకశ్వాసము సంతమక శ్వాసమనబడును. ఇయ్యది తమోగుణముచే మిక్కిలి వృద్ధినొంది శీతల పదార్థములచే శమించును. ఈవ్యాధిగల మనుజుడు చీకటియందు మునిగినటులుండును.

క్షుద్రశ్వాస లక్షణమాహ.

మూ. రూక్షాయాసోద్భవః కోష్ఠే క్షుద్రవాతముదీరయేత్
క్షుద్రశ్వాసో న సోఽత్యర్థం దుఃఖేనాఙ్గప్రబాధకః. ౨౬
హినస్తినసగాత్రాణినచ దుఃఖోయథేతరే
నచభోజనపానానాం నిరుణద్ధ్యుచితాంగతిమ్. ౨౭
నేన్ద్రియాణాంవ్యథాంచాఽపి కాఞ్చిదాహదయేద్రుజమ్
నసాధ్యఉక్తో బలినస్సర్వే చావ్యక్తలక్షణాః. ౨౮

తా:—రూక్షపదార్థములను సేవించుట శరీరాయాసము వీనివలన క్షుద్రశ్వాసము జనించి కోష్ఠమునందలి వాతమును ఊర్ధ్వముఖముగ సంచరింపజేయుచుండును. ఈక్షుద్రశ్వాసమునందు ఇతర శ్వాసములందువలె శరీరమునందు బాధయు, అవయవములయందు నొప్పులును, అన్నపానములయొక్క గతి నిరోధము అను నీయుపద్రవములు జనించకుండును. ఈక్షుద్రశ్వాసము అల్పకారణములచే జనించి అల్ప లక్షణములు కలిగియుండుటనుబట్టి క్షుద్రశ్వాసమనబడెను. ఇయ్యది సాధ్యముగనుండును. తక్కిన నాలుగు శ్వాసములును బలముగలవానికి జనించి అవ్యక్తలక్షణములు గలిగియుండినయెడల సాధ్యములుగ నుండును.

శ్వాససాధ్యాసాధ్యానాహ.

మూ. వాతాధికో భవే త్క్షుద్ర స్తమకశ్చ కఫాధికః
కఫవాతాధికః పిత్తసంసర్గాచ్ఛిన్నసంజ్ఞకః
శ్వాసో మారుతభూయిష్ఠో మహానూర్ధ్వస్తథామతః. ౨౯
క్షుద్రస్సాధ్యతమస్తేషాం తమకః కృచ్ఛ్రఉచ్యతే
త్రయః శ్వాసా నసిధ్యన్తి తమకో దుర్బలస్యచ. ౩౦

కామం ప్రాణహరా రోగా బహవో నతు తేతథా
యథాశ్వాసశ్చ హిక్కాచ హరతః ప్రాణమాశు వై. ౩౦

తా:—వాతప్రకోపమధికముగగలది క్షుద్రశ్వాసమనియు, కఫమధికముగ గలది తమకశ్వాసమనియు, కఫవాతము లధికముగనుండి పిత్తానుబంధముండినయెడల ఛిన్నశ్వాసమనియు ఎఱుంగవలయును.

మఱియు మహాశ్వాసము, ఊర్ధ్వశ్వాసము, అను నీ రెంటియందును వాతము అధికముగ ప్రకోపించియుండును. పై చెప్పిన అయిదువిధములైన శ్వాసములలో క్షుద్రశ్వాసము సాధ్యముగను, తమకశ్వాసము కృచ్ఛ్రసాధ్యముగను, మహాశ్వాసము, ఊర్ధ్వశ్వాసము చిన్నశ్వాసము, దుర్బలునికి జనించిన తమకశ్వాసము అసాధ్యములుగ నుండును. సన్నిపాతజ్వరము మొదలగు వ్యాధులు ప్రాణహరములైనను నయ్యవి హిక్కాశ్వాసలవలె శీఘ్రముగ ప్రాణములను హరించునవికావు.

శ్వాసచికిత్సా

మూ. స్నేహవస్తిమృతేకేచి దూర్ధ్వం చాధశ్చ శోధనమ్
మృదుప్రణయతాం శ్రేష్ఠం శ్వాసినామాదిశన్తిహి. ౩౨
సర్వేషు శ్వాసరోగేషు వాతశ్లేష్మ నిబర్హణమ్
విదధీత విధిం విద్వానాదౌస్వేదం మృదుంతథా. ౩౩

తా:—శ్వాసరోగమునందు మృదువగు శోధనచికిత్సలను అనగా వమన విరేచనములను చేయించవలయును. స్నేహవస్తిని మాత్రము చేయించరాదు. సమస్త శ్వాసరోగములందును బుద్ధిమంతుడగు వైద్యుడు వాతశ్లేష్మములను హరించు చికిత్సలను మృదుస్వేదమును చేయించవలయును.

కులుత్థాదిక్వాథః

మూ. కులుత్థనాగర వ్యాఘ్రీ వాసాభిః క్వథితం జలమ్
పీతం పౌష్కరసంయుక్తం శ్వాసకాసనివారణమ్. ౩౪

తా:—ఉలవలు, శుంఠి, వాకుడువేళ్ళు, అడ్డసరము వీని కషాయమునందు పుష్కరమూలచూర్ణమును చెర్చి సేవించినయెడల శ్వాసకాసలు నశించును

దశమూలక్వాథః

మూ. దశమూలీకృతః క్వాథః పౌష్కరేణానచూర్ణితః
శ్వాసకాస ప్రశమనః పార్శ్వశూల నివారణః. ౩౫

తా:—దశమూలకషాయమునందు పుష్కరమూల చూర్ణమునుకలిపి త్రాగినయెడల శ్వాసము, కాస, పక్కలయందు నొప్పి ఇవి నశించును.

దేవదార్వాదిక్వాథః

మూ. దేవదారు వచా వ్యాఘ్రీ విశ్వ కట్ఫల పౌష్కరైః
కృతఃక్వాథో జయత్యాశు శ్వాసకాసాన శేషతః. ౩౬

తా:—దేవదారు, వస, వాకుడు, శుంఠి, కట్ఫలము, పుష్కరమూలము, వీనికషాయము శ్వాసకాసలను నిశ్శేషముగ పోగొట్టును.

సింహ్యాదిక్వాథః.

మూ. సింహీ నిశా సింహాముఖీ గుడూచీ విశ్వోపకుల్యాభృగుజాఘనానామ్
కృష్ణామరీచైర్మిలితః కషాయః శ్వాసాటవీదావపయోదపుషః. ౩౭

తా:—వాకుడు. పసుపు, అడ్డసరము, తిప్పతీగ, శుంఠి, పిప్పళ్ళు, భారంగి, తుంగగడ్డలు, వీని కషాయమునందు పిప్పలిచూర్ణము, మిరియాలచూర్ణము వీనినికలిపి సేవించవలయును. ఇయ్యది శ్వాసరోగము అను దావానలమును చల్లార్పుటయందు మేఘము వంటిది.

వాసాదిక్వాథః.

మూ. వాసా హరిద్రా ధనికా గుడూచీ భార్ఙ్గీకణానాగరరిఙ్గణీనామ్
క్వాథేనమారీచరజోన్వితేన శ్వాసశ్శమంయాతినకస్యపుంసః. ౩౮

తా:—అడ్డసరము, పసుపు, ధనియాలు, తిప్పతీగ, భారంగి, పిప్పళ్ళు, శుంఠి, వాకుడు, వీని కషాయమునందు మిరియాల చూర్ణమును కలిపి సేవించినయెడల శ్వాసరోగము నశించును.

భార్ఙ్గ్యాదిక్వాథః.

మూ. అయిప్రాణప్రియేజాతీఫలలోహితలోచనే
భార్ఙ్గీనాగరయోఃక్వాథం శ్వాసత్రాణాయపాయయేత్. ౩౯

తా:—జాతీఫలమువలె నెఱ్ఱని నేత్రములుగల ఓ ప్రియురాలా! భారంగి, శుంఠి, వీని కషాయమును శ్వాసరోగికి త్రాగించవలయును.

దాడిమాదిక్వాథః.

మూ. దాడిమామృతా నాగరతోయముష్ణం కృష్ణావిపాకం బహురోగకఘ్నమ్
శ్వాసఞ్చశూలం కసనఞ్చ మాన్ద్యం జీర్ణజ్వరంచైవ జయేచ్చతృష్ణామ్.

తా:—దాడిమ, తిప్పతీగ, శుంఠి, పిప్పళ్ళు వీని కషాయము శ్వాస, శూల, కాస, అగ్నిమాంద్యము, పురాణజ్వరము, దప్పి మొదలగు అనేక రోగములను పోగొట్టును.

కూష్మాండశిఫాచూర్ణమ్

మూ. కూష్మాణ్డకశిఫాచూర్ణం పీతం కోష్ణేన వారిణా
శీఘ్రం శమయతి శ్వాసం కాసంచైవ సుదారుణమ్. ౪౧

తా:—బూడిదగుమ్మడివేళ్ళచూర్ణమును నులివెచ్చని నీటితో కలిపి త్రాగించినయెడల తీవ్రమగు శ్వాసము, కాసము నశించును.

శృఙ్గ్యాదిచూర్ణమ్

మూ. శృఙ్గీ కటుత్రయ ఫలత్రియ కణ్టకారీ భార్ఙ్గీ సపుష్కరజటాలవణానిపఞ్చ
చూర్ణంపిబేదశిశిరేణజలేన హిక్కాం శ్వాసోర్ధ్వవాతకసనారుచిపీనసేషు.

తా:—కర్కాటకశృంగి, త్రికటుకములు, త్రిఫలములు, వాకుడు, భారంగి, పుష్కరమూలము, పంచలవణములు వీని చూర్ణమును ఉష్ణోదకముతో సేవించినయెడల ఎక్కిళ్ళు, శ్వాసము, ఊర్ధ్వవాతము, కాస, అరుచి, పీనస ఇవి నశించును.

శత్యాదిచూర్ణమ్

మూ. శటీభార్ఙ్గీవచావ్యోష పథ్యా రుచక కట్ఫలమ్
తేజోహ్వా పౌష్కరం శృఙ్గీ సక్షౌద్రం శ్వాసకాసనుత్. ౪౩

తా:—కచోరాలు, భారంగి, వస, త్రికటుకములు, కరకవలుపు, సౌవర్చలవణము, కాయఫలము, తేజోహ్వ (మాల్కంగిని) పుష్కరమూలము, కర్కాటకశృంగి, వీని చూర్ణమును తేనెతో కలిపి సేవించినయెడల శ్వాసకాసలు నశించును.

గుడాదిః

మూ. గుడోషణ నిశా రాస్నా దాడిమా మాగధికాస్సమాః
తైలేన చూర్ణితా లీఢాస్తీవ్రశ్వాసనుదః స్మృతాః. ౪౪

:—బెల్లము, మిరియాలు, పసుపు, రాస్న, ద్రాక్ష, పిప్పళ్ళు, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి నువ్వులనూనెతో కలిపి సేవించినయెడల తీవ్రమైన శ్వాసము నశించును.

శుణ్ఠ్యాదిచూర్ణమ్.

మూ. శుణ్ఠీ కణా మరిచ నాగదలత్వగేలం
చూర్ణీకృతంక్రమవివర్ధిత మూర్ధ్వమన్త్యాత్
ఖాదేదిదం సమసితం గుదజాగ్నిమాన్ద్య
గుల్మారుచి శ్వసన కణ్ఠ హృదామయేషు. ౪౫

శుంఠి ఏడుభాగములు, పిప్పళ్ళు ఆరుభాగములు, మిరియాలు అయిదుభాగములు, నాగకేసరములు నాలుగుభాగములు, ఆకుపత్రి మూడుభాగములు, లవంగపట్ట రెండుభాగములు, ఏలకులు ఒకభాగము వీనిని చూర్ణించి చూర్ణమునకు సమముగ చక్కెరనుకలిపి సేవించినయెడల అర్శస్సు, అగ్నిమాంద్యము, గుల్మము, అరుచి, శ్వాస, గళరోగము, హృద్రోగము ఇవి నశించును,

మర్కటబీజచూర్ణమ్

మూ. మర్కటీనాన్తు బీజానాం చూర్ణం మాక్షిక సర్పిషా
ప్రలిహ్యాత్ప్రాతరుత్థాయ శ్వాసార్తః స్వాస్థ్యమాప్నుయాత్. ౪౬

తా:—దురదగొండివిత్తనముల చూర్ణమును ప్రాతఃకాలముననే తేనె నెయ్యి వీనితో కలిపి సేవించినయెడల శ్వాసరోగికి స్వాస్థ్యము కలుగును,

గుడావలేహః

మూ. గుడం కటుక తైలేన మిశ్రయిత్వా సమం లిహేత్
త్రిసప్తాహప్రయోగేణ శ్వాసో నిశ్శేషతాం వ్రజేత్. ౪౭

తా:—బెల్లమును ఆవనూనెను సమభాగములుగకలిపి ఇరువదియొక్కదినములు సేవించినయెడల శ్వాసరోగము నిశ్శేషముగ నశించును.

హారిద్రాదిః

మూ. హరిద్రామరిచం ద్రాక్షా గుడో రాస్నా కణా శటీ
కటుతైలే లిహన్హన్యాచ్ఛ్వాసాన్ప్రాణహరానపి. ౪౮

తా:—పసుపు, మిరియాలు, ద్రాక్ష, బెల్లము, రాస్న, పిప్పళ్ళు, కచ్చోరాలు వీని చూర్ణమును ఆవనూనెతోకలిపి సేవించినయెడల అసాధ్య శ్వాసములుకూడ నశించును.

భార్ఙ్గ్యాది

మూ. భార్ఙ్గీనాగరయో శ్చూర్ణం లీఢమార్ద్రికవారిణా
శ్వాసం నిహన్తి దుర్ధర్షం పఞ్చాననఇవద్విపమ్. ౪౯

తా:—భారంగి, శుంఠి, వీని చూర్ణమును అల్లపు రసానుపానముతో సేవించినయెడల సింహము యేనుగును చంపినట్లు శ్వాసరోగమును నశింపజేయును.

క్షుద్రావలేహః

మూ. వ్యాఘ్రీశతంస్యాదభయాశతఞ్చ ద్రోణేజలస్య ప్రపచేత్కషాయమ్
తులాప్రమాణేనగుడేనయుక్తమ్ పక్త్వాఽభయాభిస్సహతాభిరత్ర. ౫౦
శీతేక్షిపేత్షణ్మధునః పలాని పలానిచ త్రీణి కటుత్రయస్య
త్వక్పత్రకైలాకరికేసరాణాం చూర్ణాత్పలఞ్చేతి విదేహదృష్టః. ౫౧
క్షుద్రావలేహః కఫజాన్వికారాన్ సశ్వాసశోథానపి పఞ్చకాసాన్
హిక్కామురోరోగమపస్మృతిఞ్చ హత్వావివృద్ధింకురుతేఽనలస్య. ౫౨

తా:—నూరుపలముల వాకుడును ఒక పాత్రమునందువైచి నూరు కరక్కాయలను గుడ్డన మూటగట్టి అందువైచి ఒక ద్రోణము జలమునుపోసి నాలవపాలు మిగులునటుల కషాయముగాచి వడియకట్టి ఆ కషాయమునందు నూరుపలముల బెల్లమును పాకముబట్టి అందు పై కరక్కాయలనుకూడవైచి పక్వముచేసి చల్లారినపిమ్మట ఆరుపలముల తేనెను, త్రికటుకములచూర్ణము మూడు పలములును, చాతుర్జాతకముల చూర్ణము నాలుగుపలములును, పై లేహ్యమునందు చేర్చవలయును. ఇయ్యది విదేహునిచే నిర్మింపబడిన క్షుద్రావలేహము. ఇది కఫరోగములు, శ్వాస, వాపు, పంచవిధములగు కాసలు, ఎక్కిళ్ళు, హృద్రోగము, అపస్మారము వీనిని పోగొట్టి అగ్నిదీప్తిని కలిగించును.

భార్ఙ్గీహరీతక్యవలేహః

మూ. బార్ఙ్గీజటాపలశతం సలిలార్మణేన
యుక్తఞ్చమూలతులయా సహితం విపాచ్య
పాదస్థితేతు శతమత్రహరీతకీనామ్
పక్త్వా ముజ్జ్వలగుడస్యశతేనసాకమ్. ౫౩

ఉత్తార్య తత్రశిశిరే మధునః పలాని
చత్వారిచద్విగుణితాని ఫలత్రయఞ్చ
వ్యోషం త్రుటీ త్వగిభకేసర పత్రకాణా
మేషాం పలం ఖలు నిధేయ మథోపయోజ్యమ్. ౫౪

శ్వాసఞ్చ కాసమపి శోషమథాతిహిక్కా
మైకాహికం జ్వరమథో కఫ పీనసఞ్చ
హన్యాద్రసాయనమిదం హి పురన్దరస్య
ప్రోక్తం సహస్రకరపుత్ర భిషగ్వరాభ్యామ్. ౫౫

తా:—నూరుపలములు భారంగిని, నూరుపలములు లఘుపంచమూలములను, నూరు కరకకాయలను ఒకద్రోణము నీటియందు వైచి నాలవభాగము మిగులునటుల కషాయముకాచివడియకట్టి అందు నూరుపలముల బెల్లమును వైచి పొయిమీదబెట్టికాచుచు పైకరకకాయలను అందువైచి పక్వముచేసి చల్లారిన పిమ్మట యెనిమిదిపలముల తేనెను, త్రిఫలములు, త్రికటుకములు, ఏలకులు, లవంగపట్ట, నాగకేసరాలు, ఆకుపత్రి వీనిచూర్ణములను ప్రత్యేకమొక్కొక్క పలమువంతునను పై లేహ్యమునందు చేర్పవలయును. ఇయ్యది శ్వాస, కాస, క్షయ, ఎక్కిళ్ళు, ఏకాహికజ్వరము, కఫము, పీనస వీనిని పోగొట్టును. ఇయ్యది అశ్వినీ దేవతలచే ఇంద్రునకుపదేశింపబడినది.

చిత్రకహారీతక్యవలేహః

మూ. పక్త్వా పఞ్చ తులాంగుడామల శిఖిచ్ఛిన్నా దశాఙ్ఘ్ర్యమ్భసా
పథ్యాపాత్రవతీ కృతా శిఖి శివావ్యోషాచ్చతుర్జాతకాత్
క్షౌద్రాచ్చ త్రిఫలాఞ్జలీ ద్వికుడవైః క్షారాచ్చ శుక్త్యాయుతః
శోఫార్శఃక్షయకుష్ఠ పీనస కృమి శ్వాసాన్త్రగుల్మాన్తకృత్. ౫౬

తా:—ఉశిరిక పండ్లరసము, చిత్రమూల కషాయము, తిప్పతీగ కషాయము, దశమూలకషాయము, బెల్లము వీనిని ప్రత్యేకము నూరుపలములు గ్రహించి అన్నిటి నొకటిగచేర్చి పక్వముచేయుచు పాకసమయమున కరకవలుపుచూర్ణము అరువదినాలుగు పలములు, చిత్రమూలము, ఉశిరికవరుగు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, త్రిఫలములు వీని చూర్ణములు ప్రత్యేకమొక్కొకపలము వంతునను, యవక్షారముఅర్ధపలమున్ను వైచి కలియునటులచేసి చల్లారిన పిమ్మట నలయునంత తేనెనుచేర్చి బలానుసారముగ సేవించినయెడల శోఫ, అర్శస్సు, క్షయ, కుష్ఠము, పీనస, కృమిరోగము, శ్వాస, అంత్రగుల్మము, ఈ వ్యాధులు నశించును.

ద్రాక్షాదిలేహః.

మూ. ద్రాక్షాం హారీతకీం ముస్తాం కర్కటాఖ్యాందురాలభామ్
సర్పిర్మధుభ్యాంవిలిహన్ శ్వాసాన్హన్తి సుదారుణాన్. ౫౭

తా:—ద్రాక్ష, కరకవలుపు, తుంగగడ్డలు, కర్కాటకశృంగి, దురదగొండివేళ్ళు, వీని చూర్ణమును తేనె నెయ్యి వీనితోకలిపి సేవించినయెడల తీవ్రమైన శ్వాసలు నశించును.

మూ: ప్రలిహ్యాన్మధుసర్పిర్భ్యాం భార్ఙ్గీమధుకసంయుతామ్
పథ్యాం తిక్తాకణావ్యోషయుక్తాంవా శ్వాసనాశినీమ్. ౫౮

తా:—భారంగి, అతిమధురము, కరకవలుపు వీని చూర్ణముగాని కటుకరోహిణి, పిప్పళ్ళు, త్రికటుకములు, కరకవలుపు వీని చూర్ణముగాని తేనె నెయ్యి వీనితోకలిపి సేవించినయెడల శ్వాసరోగము నశించును.

మూ. గుడ దాడిమ మృద్వీకా పిప్పలీ విశ్వభేషజైః
మాతులుఙ్గరసంక్షౌద్రం లీఢంశ్వాసనిబర్హణమ్. ౫౯

తా:—బెల్లము, దానిమ్మబెరడు చూర్ణము, ద్రాక్ష, పిప్పళ్ళు, శుంఠి వీనిచూర్ణమును మాతులుంగరసము, తేనె వీనితోకలిపి సేవించినయెడల శ్వాసరోగము నశించును.

శ్వాసకుఠార రసః.

మూ. రసో గన్ధో విషఞ్చైవ టఙ్కణఞ్చ మనశ్శిలా
ఏతాని టఙ్కమాత్రాణి మరిచంచాష్ట టఙ్కకమ్. ౬౦
ఏకైకం మరిచందత్వా ఖల్వేసూక్ష్మం విమర్దయేత్
త్రికటు టఙ్కమాత్రఞ్చ దత్వా పశ్చా ద్విచూర్ణయేత్. ౬౧
సర్వమేకత్రసంయోజ్య కాచకూప్యాం వినిక్షిపేత్
కాసే శ్వాసేచ మన్దాగ్నౌ వాతశ్లేష్మామయేషుచ. ౬౨
గుఞ్జామాత్రం ప్రదాతవ్యం పర్ణఖణ్డేన ధీమతా
సన్నిపాతేచ మూర్ఛాయా మపస్మారే తథాపునః. ౬౩
అతిమోహత్వమాపన్నే నస్యందద్యాద్విచక్షణః
రస శ్వాస కుఠారోఽయం సర్వశ్వాస వికారహా. ౬౪

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, శుద్ధనాభి, పొంగించిన వెలిగారము, శుద్ధమనశ్శిల, శుంఠి, పిప్పళ్ళు, ఇవి ప్రత్యేకము ఒక్కొకభాగము, మిరియాలు తొమ్మిదిభాగములు ఇటులగ్రహించి ముందుగ రసగంధకములను కజ్జలిచేసి మనశ్శిలను, వెలిగారమునుకలిపి నూరి వత్సనాభిని మిరియాలను చూర్ణించి పైయౌషధమునందుచేర్చి కజ్జలివలె నల్లగనగువరకు మర్దించి ఒకగురిగింజ ప్రమాణము ఔషధమును తమలపాకులోపెట్టిగాని తమలపాకురసముతోగాని సేవించినయెడల కాస, శ్వాస, అగ్నిమాంద్యము, వాత

కఫవ్యాధులు నశించును. మఱియు నీ యౌషధమును సన్నిపాతము, మూర్ఛ, అపస్మారము ఈ వ్యాధుల యందు రోగికిస్మృతితప్పియుండునపుడు నస్యము చేయించవలయును. ఈశ్వాసకుఠారరసము సర్వశ్వాసలను హరించును.

శ్వాసరోగే పథ్యాపథ్యమ్

మూ. విరేచన స్వేదన ధూమపాన ప్రచ్ఛర్దనాని స్వపనం దివాచ
పురాతనాష్షష్టికరక్తశాలి కులుత్థ గోధూమ యవాః ప్రశస్తాః. ౬౫
శశాహిభుక్తిత్తిర లావ దక్ష శుకాదయోధన్వ మృగా ద్విజాశ్చ
పురాతనంసర్పిరజాప్రభూతం పయో ఘృతఞ్చాపిసురామధూని. ౬౬
పటోల వార్తాక రసోన బిమ్బీ జమ్బీర తణ్డులీయ వాస్తుకఞ్చ
దాడిమీ తృటిః పౌష్కర ముష్ణవారి నిదిగ్ధికాశ్వాసిని పథ్యవర్గః. ౬౭
రక్తస్రావః పూర్వవాతామ్బుపానం మేషీసర్పిర్దుగ్ధ మమ్భోఽపిదుష్టమ్
మత్స్యాః కన్దా స్సర్షపాశ్చాన్నపానం రూక్షం శీతంగుర్వపిశ్వాసివర్జ్యమ్.

తా:—విరేచనము, స్వేదకర్మ, ధూమపానము, వమనము, పగటినిద్ర, ప్రాతవియగుషష్టిక ధాన్యము, ఎఱ్ఱవడ్లు, ఉలవలు, గోధుమలు, యవలు, కుందేలు, నెమలి, తీతువుపిట్ట, లావుకపిట్ట, కోడి, చిలుక మొదలగు పక్షులు, జాంగల జంతువులు, పురాణఘృతము, మేకనెయ్యి, మేకపాలు, సారాయము, తేనె, పొట్లకాయ, వంకాయ, వెల్లుల్లి, దొండకాయలు, నిమ్మపండ్లు, చిర్రికూర, చక్రవర్తికూర, ద్రాక్ష, ఏలకులు, పుష్కరమూలము, వేడినీరు, వాకుడు ఇవి శ్వాసరోగులకు హితకరములు,

రక్తమోక్షణము, తూర్పుగాలి, ఎక్కువ నీరుత్రాగుట, గొఱ్ఱెనెయ్యి, గొఱ్ఱెపాలు, చెడునీరు, చేపలు, గడ్డకూరలు, ఆవాలు, రూక్షమును, శీతలమును, గురుత్వమును కలిగించు అన్నపానములు అనువీనిని శ్వాసరోగులు వర్జించవలయును.

స్వరభేదనిదానం (వ్యాఖ్యాస్యామః)

మూ. అత్యుచ్చభాషణ విషాధ్యయనాభిఘాత
సన్దూషణైః ప్రకుపితాః పవనాదయశ్చ
స్రోతస్సుతే స్వరవహేషుగతాః ప్రతిష్ఠామ్
హన్యుః స్వరంభవతిచాపిహిషడ్విధస్సః. ౧

తా:—బిగ్గరగ మాటలాడుట, విషదోషము, పెద్దగచదువుట, అభిఘాతము, దోషప్రకోపమునుకలిగించుఇతరకారణములువీనివలన వాతాదిదోషములు ప్రకోపమునొంది శబ్దవహస్రోతస్సులయందు చేరి స్వరభేదమును కలిగించుచున్నవి. ఈస్వరభేదమనువ్యాధి వాతికము, పైత్తికము, కఫజము, సాన్నిపాతికము, క్షయజము, మేదోజము అని ఆరువిధములుగ నుండును.

వాతికస్వరభేదమాహ.

మూ. వాతేనకృష్ణనయనాననమూత్రవర్చా
భిన్నంశనై ర్వదతి గర్దభవత్స్వరశ్చ. ౨

తా:—వాతజ స్వరభేదమునందు కన్నులు, ముఖము, మూత్రము ఇవి నల్లగనుండుట, గర్దభ స్వరమువంటి స్వరముగలిగి మెల్లగమాటలాడుట అనులక్షణములు కలిగియుండును.

పైత్తికస్వరభేదమాహ

మూ. పిత్తేన పీతనయనాననమూత్రవర్చా
బ్రూయాద్గలేన స విదాహసమన్వితేన. ౩

తా:—పైత్తికస్వరభేదమునందు నేత్రములు, ముఖము. మూత్రము పురీషము ఇవి పసుపు రంగుకలిగియుండుట, మాటలాడు సమయమున గొంతుకయందు తాపముకలుగుట, అను నీలక్షణములు కలిగియుండును.

కఫజస్వరభేదమాహ

మూ. బ్రూయాత్కఫేన సతతం కఫరుద్ధకణ్ఠః
స్వల్పంశనై ర్వదతిచాపి దివా విశేషాత్. ౪

తా:—కఫజ స్వరభేదమునందు ఎల్లప్పుడును కంఠము కఫముచే నడ్డగింపబడుట, మెల్లగను మితముగను మాటలాడుట, పగటియందు సూర్యకిరణములచే కఫము ద్రవించుటవలన పై లక్షణములన్నియు అధికముగనుండుట అను నీ లక్షణములు కలిగియుండును.

సాన్నిపాతికస్వరభేదమాహ

మూ. సర్వాత్మకే భవతి సర్వవికార సమ్ప
త్తంచాప్యసాధ్య మృషయ స్స్వరభేదమాహుః. ౫

తా:—సాన్నిపాతిక స్వరభేదమునందు వాతాది స్వరభేద లక్షణములకు వేరువేరుగ చెప్పబడిన లక్షణములన్నియు కలిగియుండును. ఇవ్వ్యాధి అసాధ్యమని ఋషులు వచించిరి..

క్షయజస్వరభేదమాహ

మూ. ధూమ్యేత వాక్క్షయ కృతే క్షయమాప్నుయాచ్చ
వాగేషచాపి హతవాక్పరివర్జనీయః. ౬

తా:—క్షయజ స్వరభేదమునందు మాటలాడునపుడు గొంతునుండి పొగ వెడలినటులనుండుట, వాక్కు క్షీణించి పోవుట ఈ లక్షణములు కలిగియుండును. ఈ వ్యాధిని చికిత్సించక విడువవలయును.

మేదోజస్వరభేదమాహ

మూ. అన్తర్గత స్వర మలక్ష్యపదం చిరేణ
మేదోఽన్వయాద్వదతి దిగ్ధగల స్తృషార్తః. ౭

తా:—మేదోజ స్వరభేదమునందు కంఠస్వరము గొంతుకయందే అణగియుండుట, పదములను ఆలస్యముగను అస్పష్టముగను ఉచ్చరించుట, కంఠము మేదస్సుచే పూయబడినటులుండుట, దప్పికలుగుట అను నీ లక్షణములు కలిగియుండును.

అసాధ్యస్వరభేదమాహ

మూ. క్షీణస్య వృద్ధస్య కృశస్యచాపి చిరోత్థితోయశ్చ సహోపజాతః
మేదస్వినస్సర్వసముద్భవశ్చ స్వరామయో యో న స సిద్ధిమేతి. ౮

తా:—ధాతుక్షయము గలవాడు, వృద్ధుడు, కృశుడు అను వీరలకు జనించినదియు, చిరకాలము క్రిందటజనించినదియు, పుట్టుకతోగూడ జనించినదియు, శరీరమునందు యెక్కువ క్రొవ్వు గలవానికి జనించినదియు, సన్నిపాతముచే జనించినదియునగు స్వరభేదము అసాధ్యముగ నుండును.

స్వరభేదచికిత్సా వాతజస్వరభేదే

మూ. స్వరోపఘాతేఽనిలజే భుక్తో పరి ఘృతం పిబేత్
మరీచచూర్ణ సహితం మరుత్స్వరహతి ప్రణుత్. ౯

తా:—వాతజ స్వరభేదమునందు భోజనానంతరము గోఘృతమును మిరియాల చూర్ణముతో కలిపి పానము చేయవలయును.

కాసమర్దఘృతమ్

మూ. కాసమర్దరసం దత్త్వా భార్గీకల్కాంశ్శనైశ్శనైః
సిద్ధం సర్పిర్హితం పీతం స్వరభేదే మరుద్భవే. ౧౦

తా:—భారంగి కల్కము ఒకభాగము, ఆవు నెయ్యి నాలుగుభాగములు, కసివిందాకు రసము పదునారుభాగములు, వీని నన్నిటినొకటిగకలిపి మృద్వగ్నిచే పక్వముచేయబడిన ఘృతము వాతజస్వరభేదమును హరించును.

మూ. ఆద్యే కోష్ణజలంపేయం జగ్ధ్వా ఘృత 1 గుడౌదనమ్
పీతం ఘృతం హన్త్యనిలం సిద్ధం మార్కవజేరసే. ౭౯

తా:—వాతజస్వరభేదమునందు బెల్లము, నెయ్యి, వీనిని చేర్చి పక్వముచేయబడిన అన్నమును భుజించి వేడినీటిని త్రాగవలయును. మఱియు గుంటగలగరాకు రసమునందు పరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన ఘృతమును పానముచేసినను వాతజ స్వరభేదము నశించును.

మూ. బ్రాహ్మీ ముండీ వచా శుణ్ఠీ పిప్పలీమధుసంయుతా
సేవితా సప్తరాత్రేణ జాయతే కిన్నరీ 2 ధ్వనిః. ౮౦

తా:—బ్రాహ్మీ (వల్లారిఆకు), బోడతరము, వస, శుంఠి, పిప్పళ్ళు, వీనిచూర్ణమును తేనెతో కలిపి యేడుదినములు సేవించినయెడల స్వరభేదము నశించి కంఠము కిన్నరీధ్వనివంటి స్వరముగలదియగును.

పిత్తజస్వరభేదచికిత్సా

మూ. పైత్తికే తు విరేకస్స్యా త్పయశ్చమధురైః స్మృతమ్
లిహ్యా న్మధురవస్తూనాం చూర్ణం మధుసమన్వితమ్. ౮౧
అక్షీరయాచ్చ ససర్పిష్కం యష్టీమధుకపాయకమ్
శర్కరామధుమిశ్రాణి శృతానిమధురైస్సహ. ౮౨
పిబే త్పయాంసి యస్యోచ్చైర్వదతోఽభిహతఃస్వరః
శతావరీచూర్ణయోగం బలాచూర్ణ మథాపివా
శతావరీ లాజచూర్ణం లిహ్యా న్మధుసమాయుతమ్. ౮౩

తా:—పిత్తజస్వరభేదమునందు మొదట రేచనమును చేయించవలయును. పిమ్మట మధురద్రవ్యములను చేర్చి కాచబడిన పాలను త్రాగించవలయును. మఱియు మధురద్రవ్యముల చూర్ణమును తేనెతో కలిపి ఒసంగవలయును. మఱియు అతిమధుర కషాయమునందు ఆవునేతిని కలిపి పానము చేయించవలయును. మఱియు మధురద్రవ్యములను చేర్చి సిద్ధముచేయబడిన పాలయందు తేనె చక్కెర వీనిని కలిపి పానముచేయించవలయును. బిగ్గరగ మాటలాడుటవలన గలిగిన స్వరభేదమునందు శతావరీ చూర్ణమునుగాని బలాచూర్ణమునుగాని, పిల్లిగడ్డలు వరిపేలాలు ఈ రెంటియొక్క చూర్ణములనుగాని తేనెతో కలిపి సేవించవలయును:

శుణ్ఠీఘృతమ్.

మూ. శుణ్ఠీత్వచోదుగ్ధవతాం ద్రుమాణాం సమ్మిష్యదుగ్ధే విపచేత్తు తేన
కల్కేనయష్టీమధుకస్యసర్పిః సశర్కరం పిత్తరుజామయఘ్నమ్. ౮౪

---

1 "రసౌదనమ్" పా॥ 2 'కింకిణీ' పా॥

తా:—శుంఠి, మఱ్ఱిపట్ట, రావిపట్ట, గంగరావిపట్ట, జువ్విపట్ట, అత్తిపట్ట వీనిని కల్కము చేసి కల్కమునకు నాలుగింతలు ఆవునెయ్యి, నేతికి నాలుగింతలు ఆవుపాలును చేర్చి ఘృతపక్వముగ కాచి సేవించినయెడల పిత్తజ స్వరభేదము నశించును.

కఫజస్వరభేద చికిత్సా=పిప్పల్యాదిచూర్ణమ్.

మూ. పిప్పలీ పిప్పలీమూలం మరిచం విశ్వభేషజమ్
పిబే న్మూత్రేణమతిమా న్కఫజే స్వరసంక్షయే. ౮౫

తా:—పిప్పళ్ళు, మోడి, మిరియాలు, శుంఠి, వీనిని చూర్ణించి గోమూత్రానుపానముతో సేవించిన యెడల కఫజస్వరభేదము నశించును.

సన్నిపాత స్వరభేద చికిత్సా.

మూ. అజమోదాం నిశాం ధాత్రీం క్షారం వహ్నిం విచూర్ణయేత్
మధుసర్పిర్యుతం లీఢ్వా త్రిదోషస్వరభఙ్గనుత్. ౮౬

తా:—అజామోదము, పసుపు, ఉశిరికవరుగు, యవక్షారము, చిత్రమూలము, వీనిని చూర్ణించి తేనె నెయ్యి వీనిని కలిపి సేవించినయెడల సాన్నిపాతిక స్వరభేదము నశించును.

మూ. ఫలత్రికత్ర్యూషణయావశూక చూర్ణాని హన్యు స్స్వరభఙ్గమాశు
కింవా కులుత్థం వదనాన్తరస్థం స్వరామయం హన్త్యథ పౌష్కరంవా.

తా:—త్రిఫలములు, త్రికటుకములు, యవక్షారము వీని చూర్ణమునుగాని, వేయించిన ఉలవల చూర్ణమునుగాని, పుష్కరమూల చూర్ణమునుగాని యుక్తానుపానముతో సేవించినయెడల త్రిదోషజనిత స్వరభంగము నశించును.

క్షయమేదగి స్వరభఙ్గయోశ్చికిత్సా.

మూ. క్షయజే స్వరభేదేతు తత్రోక్తం విధిమాచరేత్
కటుతిక్తకషాయాద్యైర్మేదః స్వరహతిం జయేత్. ౮౮

తా:—క్షయజ స్వరభేదమునందు క్షయప్రకరణమునందు చెప్పబడిన చికిత్సను చేయవలెను.

మేదస్సువలన జనించిన స్వరభంగమును కటుతిక్తకషాయ రసములుగల ద్రవ్యముల నుపయోగించి ఉపశమింప జేయవలయును.

స్వరభేదే సామాన్యవిధిః.

మూ. చవ్యామ్లవేతసకటుత్రయతిత్తిడీక
తాలీస జీరకతుగా దహనైస్సమాంశైః
చూర్ణంగుడప్రమృదితం త్రిసుగన్ధయుక్తం
వైస్వర్య పీనస కఫారుచిషు ప్రశస్తమ్. ౮౯

తా:—చవ్యము, ఫుల్లప్రబ్బలి, త్రికటుకములు, చింతపండు, తాళిసపత్రి, జీలకర, వెదురుప్పు, చిత్రమూలము. లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, వీని చూర్ణమునందు బెల్లమును కలిపి సేవించిన యెడల స్వరభేదము, పీనస, కఫము, అరుచి, ఇవి నశించును.

స్వరభేదే వ్యాఘ్రీఘృతమ్.

మూ. వ్యాఘ్రీస్వరసవిపక్వం రాస్నావాట్యాలగోక్షురవ్యోషైః
సర్పిః స్వరోపఘాతం హన్యాత్కాసఞ్చపఞ్చవిధమ్. ౯౦

తా:—రాస్న, బలామూలము, పల్లేరు, త్రికటుకములు వీనిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఘృతము, ఘృతమునకు నాలుగింతలు వాకుడు స్వరసము వీనినన్నిటి నొకటిగ జేర్చి ఘృతపక్వముగకాచి సేవించవలయును ఈఘృతము స్వరభేదమును పంచకాసలను హరించును.

మూ. బదరీపత్రకల్కంవా ఘృతభృష్టం ససైన్ధవమ్
స్వరోపఘాతే కాసేచ లేహమేనం ప్రయోజయేత్. ౯౧

తా:—రేగుఆకుల కల్కమునందు నెయ్యి, సైంధవలవణము వీనిని కలిపి కొంచెముగ వెచ్చజేసి సేవించినయెడల స్వరభేదము, కాస ఇవినశించును.

స్వరభేదే కలితర్వాది చూర్ణమ్.

మూ. విహితమసృణచూర్ణా న్యారనాలేనసార్ధమ్
కలితరుఫల కృష్ణా సైన్ధవాని ప్రలిహ్యాత్
అభిలషతి విజేతుం యః స్వరస్యప్రణాశమ్
సహి పిబతు సదుగ్ధం చాఽఽమలక్యాఃఫలంవా. ౯౨

తా:—స్వరభేదమును పోగొట్టుకొనదలచిన రోగి తానికాయవలుపు, పిప్పళ్ళు, సైంధవలవణము వీని మృదుచూర్ణమును ఆరనాళముతో కలిపి సేవించవలయును. మఱియు ఉశిరికవరుగు చూర్ణమును పాలలో కలిపి త్రాగినను స్వరభంగము నశించును.

స్వరభేదే వాతాదిభేదేనోపాయమాహ.

మూ. వాతే సలవణం తైలం పిత్తే సర్పి స్సమాక్షికమ్
కఫే సక్షారకటుకం క్షౌద్రం కేవలమిష్యతే. ౯౩

గలే తాలుని జిహ్వాయాం దన్తమూలేషు చాఽఽశ్రితః
తేన నిష్క్రమతే శ్లేష్మా స్వరశ్చాశు ప్రసీదతి. ౯౪

తా:—వాతజస్వరభేదమునందు సైంధవలవణమును తైలమునందు కలిపి సేవించవలయును. పిత్తజ స్వరభేదమునందు నేతిని తేనెను కలిపి సేవించవలయును. (నేతిని తేనెను సమానముగ కలుపక హెచ్చుతక్కువలుగ కలుపవలయును.) పైద్రవ్యములచే గండూషమునుకూడ చేయవలయును.

కఫజ స్వరభేదమునందు కటురస ద్రవ్యములు, క్షారద్రవ్యములు వీనిని తేనెతో కలిపి సేవించి గండూషమును చేయవలయును. ఇట్లు చేయుటచే కంఠము, దౌడలు, నాలుక, దంతమూలములు, వీనియందు లీనమైయుండు శ్లేష్మము బయటవెడలి స్వరభంగము నశించును.

మూ. తైలాక్తం స్వరభేదే వా ఖాదిరం ధారయే న్ముఖే
పథ్యాపిప్పలియుక్తం వా సంయుక్తం నాగరేణ వా. ౯౫

తా:—స్వరభేదమునందు కాచును తైలముతోగాని, కరకవలుపు, పిప్పళ్ళు, వీనిచూర్ణముతోగాని, శుంఠీచూర్ణముతోగాని కలిపి నూరి గుటికలుచేసి నోటనుంచుకొని రసమును మ్రింగుచుండిన యెడల స్వరభేదము నశించును.

గోరక్షవటీ.

మూ. రసభస్మార్కలోహస్య భావితస్య త్రిసప్తధా
క్షుద్రాంఫలరసై ర్ముద్గ తుల్యా కార్యా వటీ శుభా. ౯౬
ముఖస్థా హరతే సర్వం స్వరభఙ్గ మసంశయమ్
గోరక్షనాథై ర్గదితా స్వరామయికృపాలుభిః. ౯౭

తా:—రసభస్మము, తామ్రభస్మము, లోహభస్మము వీనిని సమభాగములుగ గ్రహించి ఖల్వమునందువైచి వాకుడుపండ్ల రసముచే నిరువదియొక్క పర్యాయములు భావనచేసి పెసరగింజలంత మాత్రలుచేసి ఒక్కొకమాత్రను నోటనుంచుకొని రసమును మ్రింగుచుండినయెడల స్వరభంగము నిస్సంశయముగ నశించును. ఇయ్యది స్వరభంగ రోగులయెడ దయగలిగిన గోరక్షనాథునిచే చెప్పబడినది.

స్వరభేదే పథ్యమ్.

మూ. స్వేదో వస్తి ర్ధూమపానం విరేకః కబలగ్రహః
నస్యం ఫాలసిరావేధో యవా లోహితశాలయః. ౯౮
హంసాటవీతామ్రచూడ కేకీ మాంసరసా స్సురా
గోకణ్టకః కాకమాచీ జీవన్తి బాలమూలకమ్. ౯౯
ద్రాక్షా పథ్యా మాతులుఙ్గం లశునం లవణార్ద్రకమ్
తామ్బూలం మరిచం సర్పిః పథ్యాని స్వరభేదినామ్. ౧౦౦

తా:—స్వేదకర్మ, వస్తిప్రయోగము, ధూమపానము, విరేచనము, కబలగ్రహము, నస్యకర్మ, ఫాలభాగమున సిరావ్యధనము, యవలు, ఎఱ్ఱబియ్యము, హంస, అడవికోడి, నెమలి వీని మాంసరసములు, సారాయము, పల్లేరు, కామంచి, మనుబాల, లేతముల్లంగి, ద్రాక్ష, కరక, మాదీఫలము, వెల్లుల్లి, సైంధవలవణము, అల్లము, తాంబూలము, మిరియాలు, నెయ్యి అనునివి స్వరభేద రోగులకు హితకరముగ నుండును.

స్వరభేదే అపథ్యమ్

మూ. ఆమ్రం కపిత్థం వకులం శాలూకం జామ్బవాని చ
తిన్దుకాని కషాయాణి వమిం స్వప్నం ప్రజల్పనమ్
అన్నపానం విరుద్ధఞ్చ స్వరభేదీ వివర్జయేత్. ౧౦౧

తా:—మామిడిపండు, వెలగపండు, పొగడపండు, తామరతూడు, నేరేడుపండ్లు, విషముష్టి, వగరుగలపదార్థములు, వమనము, పగటినిద్ర, అధికముగమాటలాడుట, విరుద్ధాన్నపానములు వీనిని స్వరభేద రోగి విడువవలయును.

అరోచకనిదానం వ్యాఖ్యాస్యామః

మూ. పృథగ్దోషైస్సమస్తైర్వా తథాఽప్యాగన్తవోహి యే
భవన్త్యరోచకాః పఞ్చ తేషాం లక్షణ ముచ్యతే. ౧

తా:—అరోచకవ్యాధి వాతపిత్తశ్లేష్మములచే ప్రత్యేకముగను, సన్నిపాతమువలనను, ఆగంతుకకారణములవలనను, అయిదు విధములుగ జనించుచున్నది.

వాతికారోచకమాహ

మూ. వాతాదిభిశ్శోకభయాతిలోభక్రోధైర్మనోఘ్నాశన రూపగన్ధైః
అరోచకాః స్యుః పరిహృష్టదన్తః కషాయవక్త్రశ్చ మతోఽనిలేన ౨

తా:—వాతాదిదోషములచేతను, శోకము. భయము, లోభము, క్రోధము, వీనివలనను, మనస్సునకు అప్రియములైన అన్నము, రూపము, గంధము వీనిని సేవించుటవలనను అరోచకవ్యాధులు జనించుచున్నవి.

వాతముచే జనించిన అరోచకవ్యాధియందు పండ్లు పులియుట, నోరు వగరుగనుండుట అను లక్షణములు కలిగియుండును.

పిత్తజకఫజారోచకౌ.

మూ. కట్వమ్లముష్ణం విరసఞ్చపూతి పిత్తేన విద్యాల్లవణఞ్చవక్త్రమ్
మాధుర్యపైచ్ఛిల్య గురుత్వశైత్య స్నిగ్ధత్వ దౌర్గన్ధ్యయుతంకఫేన ౩

తా:—పిత్తజన్యమగు అరోచకమునందు నోరు చేదుగను, పుల్లగను, ఉష్ణముగను, విరసముగను, దుర్గంధయుక్తముగను నుండును. కఫముచే జనించిన అరోచకమునందు నోరు ఉప్పగను, మధురముగను, జిగటగను, మొద్దుబారినటులను, శైత్యముగను, జిడుగను, దుర్గంధముగను ఉండును.

ఆగన్తుత్రిదోషజారోచకావాహ.

మూ, అరోచకే శోకభయాతిలోభ
క్రోధాద్యహృద్యాశుచి గన్ధజే స్యాత్
స్వాభావికం చాఽఽస్య మథారుచిశ్చ
త్రిదోషజేఽనేకరసంభవేత్తు. ౪

హృచ్ఛూలపీడనయుతం పవనేనపిత్తా
త్తృడ్దాహచోషబహులం సకఫప్రసేకమ్
శ్లేషాత్మకం బహురుజం బహుభిశ్చ విద్యా
ద్వైగుణ్యమోహా జడతాభి రథాపరఞ్చ. ౫

తా:—శోకము, భయము, లోభము, క్రోధము, మనస్సునకు అప్రియమైనదియు, అపరిశుద్ధమైనదియు నగు గంధము నాఘ్రాణించుట మొదలగు ఆగంతుక కారణములవలన జనించిన అరోచకమునందు పులుపు మొదలగు రసభేదములు నాలుకకు తెలియకుండుటస్వాభావికముగ నేర్పడును. అనగామధురాదిరసములను భుజించినప్పుడు రసము తెలయకనుండును. సన్నిపాతజన్యమగు అరోచకమునందు వాతాద్యరోచగములకు వేరు వేరుగ చెప్పబడిన రసములన్నియు నాలుకకు తెలియుచుండును.

ముఖ్యముగ వాతజారోచకమునందు రొమ్మునొప్పియు, పిత్తజారోచకమునందు దప్పి, తాపము, నోటితో పీల్చుచుండవలసినటుల బాధయు, శ్లేష్మజారోచకమునందు నోటినుండి కఫము స్రవించుచుండు

టయుత్రిదోషజారోచకమునందు పై లక్షణములన్నియును, ఆగంతు కారోచకమునందు మనో వ్యాకులము, మోహము, నాలుకకు మొద్దుతనమును కలుగును.

మూ. ప్రతిక్షిప్తం ముఖేచాన్నం జన్తుర్నాఽఽస్వాదతే ముహుః
అరోచకస్సవిజ్ఞేయో భక్తద్వేషమతః శృణు. ౧౦౭

తా:—నోటియందుంచబడిన ఆహారమును రుచితెలియక భుజించలేకుండుటయె అరోచకమని ఎఱుఁగవలయును.

మూ. చిన్తయిత్వాతుమనసా దృష్ట్వా స్పృష్ట్వాతు భోజనమ్
ద్వేషమాయాతీయోజన్తు ర్భక్తద్వేష స్సఉచ్యతే. ౧౦౮

తా:—అన్నమును స్మరించినను, చూచినను, స్పృశించినను ద్వేషము జనించుట అన్నద్వేషమని యెఱుంగవలయును.

అభక్తచ్ఛన్దః

మూ. కుపితస్య భయార్తస్య తథాభక్తవిరోధినః
యస్యనాన్నేభవేచ్ఛ్రద్ధా సోఽభక్తచ్ఛన్ద ఉచ్యతే. ౧౦౯

తా:—కోపము, భయము, ఆహారమునందు ద్వేషము అను నీకారణములవలన అన్నమునందు శ్రద్ధలేకుండుటయె అభక్తచ్ఛంద మనబడును.

అరోచకచికిత్సా

మూ. వస్తిఃసమీరణే పిత్తే విరేక వమనంకఫే
కుర్యాత్ హృద్యానుకూలాని హర్షణంచ మనోఘ్నజే.

తా:—వాతజారోచకమునందు వస్తికర్మయు, పిత్తజారోచకమునందు విరేచనమును, కఫజారోచకమునందు వమనమును, ఆగంతుకారోచకమునందు హృద్యములగు పదార్థములనొసంగుట, మనస్సంతోషమును కలిగించుట అనునివి హితకరములుగ నుండును.

మూ. అరుచౌ కవలగ్రాహో ధూమ స్సముఖధావనః
మనోజ్ఞమన్నపానంవా హర్షణాశ్వాసనానిచ. ౧౧౧

సాత్మ్యాన్స్వదేశరచితా న్వివిధాంశ్చభక్ష్యాన్
పానానిమూలఫలఖాణ్డవ రాగలేహాన్
సేవేద్రసాంశ్చవివిధా న్వివిధైఃప్రయోగై
ర్భుఞ్జీత చాపి లఘురూక్ష మనస్సుఖాని. ౧౧౨

తా:—కవలగ్రహము, ధూమపానము, ముఖధావనము, మనోజ్ఞములగు అన్నపానములు, మనస్సంతోషమును కలిగించుట, ఊరడించుట, ప్రకృత్యనుకూలములును, స్వదేశాచారానుగుణముగ సిద్ధము చేయబడిన నానావిధ భక్ష్యములును, పానకములును, మూలములు, ఫలములు, రాగఖాండవములు, అవలేహములు మొదలగు నానా విధ రసములుగల పదార్థములును, అనేకవిధములుగ సిద్ధముచేయబడిన రసవంతములగు పదార్థములును, లఘుగుణము, రూక్షగుణము గల పదార్థములును, మనఃప్రియములగు పదార్థములును అరోచకవ్యాధియందు హితకరములుగ నుండును.

అరోచకేముఖధావనమ్.

మూ. అజాజీ మరిచం కుష్ఠం బిడం సౌవర్చలం తథా
మధుకం శర్కరాతైలం వాతికే ముఖధావనమ్
కరఞ్జదన్తకాష్ఠఞ్చ విధేయమరుచౌ తథా. ౧౧
త్రీణ్యూషణాని త్రిఫలా రజనీద్వయఞ్చ
చూర్ణీకృతాని యవశూక విమిశ్రితాని
క్షౌద్రాన్వితాని వితరేన్ముఖధావనార్థ
మన్యాని తిక్తకటుకానిచ భేషజాని. ౧౨

తా:—వాతజారోచకమునందు జిలకర, మిరియాలు, చేంగల్వకోష్టు, బిడాలవణము, సౌవర్చలవణము, అతిమధురము, చక్కెర, తిలతైలము వీని నన్నింటి నొకటిగ కలిపి నాలుకపైన రుద్ది ధావనము చేయవలయును. మఱియు కానుగపుల్లతో దంతధావనము చేసికొనవలయును.

త్రికటుకములు, త్రిఫలములు, పసుపు, మ్రానిపసుపు, యవక్షారము, వీనిని చూర్ణించి తేనెతోకలిపి నాలుకపైరుద్ది ముఖధావనమును చేసికొనినను చేదు, కారముగలిగియుండు ఓషధుల చూర్ణమును తేనెతోగలిపి నాలుకకురుద్ది ముఖశోధనము చేసికొనినను అరోచకము నశించును.

అరోచకేగణ్డూషః

మూ. కిఞ్చిల్లవణసంయుక్త మారనాలం విపాచయేత్
తేనగణ్డూషమాదధ్యా దాస్యవైరస్య శాన్తయే. ౧౩

తా:—ఆరనాళమునందు సైంధవలవణమును కలిపి ఉడికించి గండూషము (పుక్కిలించి ఉమియుట) చేసినయెడల అరోచకము నశించును.

అభక్తఛందరోగేకవలధారణమ్.

మూ. అమ్లికాముద్గతోయఞ్చ త్వగేలామరిచాన్వితమ్
అభక్తచ్ఛన్దరోగేషు శస్తం కవలధారణే. ౧౪

తా:—పెసరకట్టునందు కొంచెము చింతపండును, లవంగపట్ట, యేలకులు, మిరియాలు వీని చూర్ణమునుకలిపి పుక్కిటనుంచుకొనినయెడల అభక్తచ్ఛందము, అన్నద్వేషము, అరుచి ఇవి నశించును.

నిమ్బుపానకమ్

మూ. భాగైకం నిమ్బుజంతోయం షడ్భాగం శర్కరోదకమ్
లవఙ్గమరిచోన్మిశ్రం పానకం పానకోత్తమమ్. ౮
నిమ్బూరసభవంపాన మత్యమ్లం వాతనాశనమ్
వహ్నిదీప్తికరంరుచ్యం సమస్తాహారపాచకమ్. ౯

తా:—ఒకభాగము నిమ్మపండ్లరసమునందు ఆరుభాగములు శర్కరోదకమునుకలిపి అందు కొంచెముగ లవంగాలు మిరియాలు వీనిని నలగగొట్టివేసి వడియకట్టవలయును. ఈ పానకము అరుచిని పోగొట్టుటయందు శ్రేష్ఠమైనది. నిమ్మపండ్ల రసముచే సిద్ధముచేయబడిన ఈపానకము పుల్లగను, వాతహముగను, అగ్నిదీప్తికరముగను, రుచ్యముగను, ఆహారమును పాచనముచేయునదగను ఉండును.

అరుచౌకవలగ్రహాః

మూ. కుష్ఠసౌవర్చలాజాజీ శర్కరామరిచంబిడం
ధాన్యైలాపద్మకోశీర పిప్పలీచన్దనోత్పలమ్. ౧౦
లోధ్రంతేజోవతీపథ్యా త్ర్యూషణం సయవాగ్రజమ్
ఆర్ద్రదాడిమనిర్యాసశ్చాజాజీశర్కరాయుతః. ౧౧
సతైలమాక్షికాశ్చైతే చత్వారః కవలగ్రహాః
చతురోఽరోచకాన్హన్యు ర్వాతాద్యేకజసర్వజాన్ ౧౨

తా.—వాతజారోచక రోగికి చెంగల్వకోష్టు, సౌవర్చలవణము జిలకర, చక్కెర, మిరియాలు, బిడాలవణము వీనిచూర్ణమునందు తైలము, తేనె వీనిని చేర్చి కవలధారణము చేయించవలయును. పిత్తజారోచకమునందు ధనియాలు, ఏలకులు, పద్మకాష్ఠము, వట్టివేళ్ళు, చందనము, కలువగడ్డలు వీని చూర్ణమును తైలము తేనె వీనితో చేర్చి కవలధారణము చేయించవలయును. కఫజారోచకమునందు లొద్దుగపట్ట, తేజోవతి (మాల్కంగిని), కరకవలుపు, త్రికటుకములు, యవక్షారము వీని చూర్ణమును తైలము తేనె వీనితోచేర్చి కవలగ్రహము చేయించవలయును. సన్నిపాతారోచకమునందు అల్లపురసము, దానిమ్మపండ్లరసము, జిలకర, చక్కెర వీనినన్నిటి నొకటిగ కలిపి అందు తైలమును తేనెను చేర్చి కవలధారణము చేయించవలయును.

మూ. విడఙ్గచూర్ణం కర్షైకం క్షౌద్రం కర్షచతుర్మితం
అసాధ్యామపిసంహన్యా దరుచిం వక్త్రధారణాత్. ౧౩

తా,—నాలుగు కర్షముల తేనెయందు ఒక కర్షము వాయువిడంగముల చూర్ణమును కలిపి కవలధారణము చేయించినయెడల అసాధ్యమైన అరుచి సయితము నశించును.

అరుచౌ కారవ్యాదిగుటికా

మూ. కారవ్యజాజీమరిచం ద్రాక్షావృక్షామ్లదాడిమమ్
సౌవర్చలంగుడఃక్షౌద్ర మేషాంకార్యావటీశుభా
బదరాస్థిమితా సాఽఽస్యే ధార్యాఽరోచకనాశినీ. ౧౪

తా.—నల్లజిలకర, జిలకర, మిరియాలు, ద్రాక్ష, చింతపండు, పుల్లదానిమ్మపండులోనివిత్తనములు, సౌవర్చలవణము, బెల్లము, తేనె వీనిని సమభాగములుగ గ్రహించి దంచి పెద్దరేగుగింజలంత మాత్రలుచేసి ఆమాత్రలను నోటియందుంచుకొని రసమును మ్రింగుచుండినయెడల అరోచకము నశించును.

మూ. సితా వ్యోష కపిత్థానాంచూర్ణక్షౌద్రకృతాంవటీం
సర్వారోచకశాన్త్యర్థం ధారయే ద్వదనామ్బుజే. ౧౫

తా:—చక్కెర, త్రికటుకములచూర్ణము, వెలగపండులోనిగుజ్జు, వీనియందు తేనెనుకలిపి గుటికలుచేసి నోటియందుంచుకొని రసమును మ్రింగుచుండినయెడల సర్వారోచకములు నశించును.

అరుచౌ యవానీఖాణ్డవచూర్ణమ్

మూ. యవానీ తిన్త్రిడీకఞ్చ నాగరంచామ్లవేతసమ్
దాడిమం బదరం సామ్లం కార్షికాణ్యుపకల్పయేత్. ౧౬
ధాన్యసౌవర్చలాజాజీ వరాఙ్గఞ్చార్ధకార్షికమ్
పిప్పలీనాంశతంచైకం ద్వేశతే మరిచస్యచ. ౧౭
శర్కరాయాశ్చచత్వారి పలాన్యేకత్రచూర్ణయేత్
యవానీఖాణ్డవాఖ్యన్తు చూర్ణమేతదరోచకమ్. ౧౮
హన్త్యేవ ప్రాతరేతత్తు స్థాపితఞ్చ ముఖేముహుః
జిహ్వావిశోధనం హృద్యం దీపనం భక్తరోచకమ్. ౧౯
హృత్పీడాపార్శ్వశూలఘ్నం విబన్ధానాహనాశనమ్
కాసశ్వాసహరంగ్రాహిహింగ్రహణ్యర్శోవికారనుత్. ౨౦

తా:—ఓమము. చింతపండు, శుంఠి, పుల్లప్రబ్బలి, పుల్లదానిమ్మపండులోనిగింజలు, పుల్లరేగుపండ్లు వీనిని ఒక్కొకకర్షమువంతునను, ధనియాలు, సౌవర్చలవణము, జిలకర, లవంగపట్ట వీనిని ప్రత్యేక

ము అర్ధ కర్షమంతునను, నూరు పిప్పళ్ళును, రెండువందల మిరియాలును, చక్కెర నాలుగుపలములును గ్రహించి అన్నిటిని చూర్ణించి వస్త్రగాళితము చేయవలయును. దీనిని యవానీ ఖాణ్డవచూర్ణమనియెదరు. దీనిని ప్రాతఃకాలమున పలుమారు కొంచెము కొంచెముగ నోటియందు వైచికొని చప్పరించుచున్నయెడల అరోచకము నశించును. ఇయ్యది నాలుకను శుద్ధిచేయును. హృదయమునకు బలమును, అగ్నిదీప్తిని, అన్నకాంక్షను కలిగించును. మఱియు హృచ్ఛూల, పార్శ్వశూల, మలబంధము, కడుపు ఉబ్బరము, కాస, శ్వాస, గ్రహణి, అర్శస్సు, అతిసారము ఈరోగములనుకూడ పోగొట్టును.

అరుచౌ ఖాణ్డవచూర్ణమ్

మూ. తుల్యంతాలీసచవ్యోషణలవణగజం ద్వ్యష్కణాగ్రన్థ్యజాజీ
వృక్షామ్లాగ్నిత్వచం త్రిర్ఘనబదరధనైలాజమోదామ్లవిశ్వమ్
సార్ధశ్శ్వేతాఖ్రిసారోఽతిసృతి కృమినమా ఖాణ్డవోఽరుచ్యజీర్ణే
గుల్మాధ్మాల్పానలాస్యోద్రవణగద మరుద్హృద్గదశ్వాసకాసే. ౨౧

“బోపదేవశతాత్”

తా:—తాళిసపత్రి, చవ్యము, మిరియాలు, సైంధవలవణము, నాగకేసరాలు ఇవి ఒక్కొక భాగము, పిప్పళ్ళు, మోడి, జిలకర, చింతపండు, చిత్రమూలము, లవంగపట్ట ఇవి రెండేసిభాగములు, తుంగముస్తలు, రేగుపండ్లు, ధనియాలు, ఏలకులు, ఓమము, పుల్లప్రిబ్బలి, శుంఠి, ఇవి మూడేసిభాగములు ఇటుల గ్రహించి చూర్ణించి చూర్ణమునకు ఒకటిన్నరభాగము తెల్లచక్కెరనుకలిపి యుంచుకొనవలయును. దీనిని ఖాండవచూర్ణమనియెదరు. ఇయ్యది అతిసారము, కృమిరోగము, వాంతి, అరుచి, అజీర్ణము, గుల్మము, పొట్ట ఉబ్బరము, అగ్నిమాంద్యము, నోటనీరూరుట, వాతవ్యాధి, హృద్రోగము, శ్వాస, కాస యీ వ్యాధులను హరించును. అని బోపదేవశతకమునందు చెప్పబడినది.

అరుచౌ ఆమలక్యాదిచూర్ణమ్

మూ. ఆమలం చిత్రకం పథ్యా పిప్పలీసైన్ధవం తథా
చూర్ణితోఽయం గణోజ్ఞేయ స్సర్వజ్వరవినాశనః
భేదీ రుచికరః శ్లేష్మజేతా దీపనపాచనః. ౨౨

ఇతి “శార్ఙ్గధరాత్”

తా:—ఉశిరికవరుగు, చిత్రమూలము, కరకవలుపు, పిప్పళ్ళు, సైంధవలవణము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి సేవించవలయును. ఈ చూర్ణము సర్వజ్వరములను పోగొట్టునదిగను, మలములను భేదించునదిగను, రుచినికలిగించునదిగను, కఫమును హరించునదిగను, దీపనపాచనములను కలిగించునదిగను ఉండును.

కర్పూరాద్యంచూర్ణమ్

మూ. కర్పూరచోచకక్కోల జాతీఫలదలా స్సమాః
లవఙ్గనాగమరిచ కృష్ణాశుణ్ఠ్యో వివర్ధితాః. ౧౩
చూర్ణంసితాసమంగ్రాహ్యం రోచనం క్షయకాసజిత్
వైస్వర్యశ్వాసగుల్మార్శ శ్ఛర్దికణ్ఠామయాపహమ్
ప్రయుక్తంచాన్నపానేషు భిషజా రోగిణాంహితమ్. ౧౪

తా:—పచ్చకర్పూరము, లవంగపట్ట, తక్కోలాలు, జాజికాయలు, ఆకుపత్రి, లవంగములు ఇవి ఒక్కొక్కభాగము, నాగకేసరాలు రెండుభాగములు, మిరియాలు మూడుభాగములు, పిప్పళ్ళు నాలుగుభాగములు, శుంఠి అయిదుభాగములు ఇటుల గ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ చక్కెరను కలిపి సేవించినయెడల రుచినికలిగించును. క్షయ, కాస, స్వరభేదము, శ్వాస, గుల్మము, వాంతి, గళరోగము వీనిని పోగొట్టును. మఱియు నీ యౌషధమును రోగులకు అన్నపానములందు కలిపి ఉపయోగించవగును. విషమజ్వర చికిత్సయందు చెప్పబడిన తాలిసాదిచూర్ణమునుగూడ అరుచియందును ఉపయోగించనగును.

ఆర్ద్రకమాతులుఙ్గావలేహః. (శార్ఙ్గధరాత్)

మూ. ఆర్ద్రకస్వరసంప్రస్థం తదర్ధాంశంగుడం క్షిపేత్
కుడవం బీజపూరామ్లం గాలయిత్వా విచక్షణః. ౧౫
సర్వంమన్దాగ్నినాపక్త్వా తత్రేమాని వినిక్షిపేత్
త్రిజాతకం త్రికటుకం త్రిఫలా యాసమేనచ. ౧౬
చిత్రకం గ్రన్థికం ధాన్యం జీరకద్వయమేవచ
కర్షాంశం శ్లక్ష్ణచూర్ణన్తు మేలయిత్వాతు భక్షయేత్. ౧౭
అరోచకక్షయహర మగ్నిదీప్తికరంపరమ్
కామలాపాణ్డుశోఫఘ్నం శ్వాసకాసహరం పరమ్
ఆధ్మానోదరగుల్మాసి ప్లీహశూలేచ నాశయేత్. ౧౮

తా:—అల్లపురసము ఒక ప్రస్థము, మాజీఫలరసము ఒక కుడవము, బెల్లము యెనిమిది పలములు వీని నన్నిటి నొకటిగజేర్చి పక్వము చేయుచు పాకసమయమున లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, కరకవలుపు, తాడివలుపు, ఉశిరికవరుగు, చిత్రమూలము, మోడి, ధనియాలు, నల్లజిలకర, జిలకర వీని చూర్ణములను ప్రత్యేకమొక కర్షమంతున గ్రహించి పైపాకమునందు

వైచి కలియునటులచేసి సేవించవలయును. ఇయ్యది అరోచకము, క్షయ, అగ్నిమాంద్యము, కామల, పాండు, శోఫ, శ్వాస, కాస. ఆధ్మానము, ఉదగము, గుల్మము, ప్లీహరోగము, శూల వీనిని పోగొట్టును.

ఖణ్డార్ద్రికయోగః. (యోగసారాత్)

మూ. ఆర్ద్రికస్య సితాయాశ్చ ద్విగుణాష్టపలానిచ
నిష్కాద్వాదశకం తీక్ష్ణ మష్టనిష్కాచ మాగధీ. ౨౯
అష్టనిష్కాశ్చితన్మూలం పఞ్చనిష్కాశ్చ నాగరమ్
జాతీఫలైలా దహనవంశాఖ్యాః పఞ్చనిష్కకాః. ౩౦
సర్వాణ్యేతాని శుష్కాణి చూర్ణంకృత్వా పృథ క్పృథక్
ఆర్ద్రికం ఖణ్డశఃకృత్వా గోఘృతేఽష్టపలే పచేత్. ౩౧
శర్కరాం పూర్వచూర్ణఞ్చహ్యార్ద్రికంసహ మేలయేత్
మణ్డలంసేవయేన్నిత్యం మహాపిత్త వినాశనమ్. ౩౨
అమ్లపిత్తం నిహన్త్యాశు సర్వపిత్తవికారజిత్
సర్వారుచిం వాతరోగం మన్దాగ్నిఞ్చ నియచ్ఛతి. ౩౩

తా:—పదునారుపలముల అల్లపుముక్కలను యెనిమిది పలముల ఆవునేతితో వేయించి యుంచుకొని పదునారుపలముల చక్కెరను పాకముబట్టి అందు పై అల్లపు ముక్కలను, మిరియాల చూర్ణమును పంద్రెండు నిష్కములు, యెనిమిది నిష్కములు పిప్పళ్ళచూర్ణమును, మోడిచూర్ణమును యెనిమిది నిష్కములు, శుంఠి, జాజికాయలు, ఏలకులు, చిత్రమూలము, వెదురుప్ప వీని చూర్ణములను ప్రత్యేకము అయిదేసి నిష్కములవంతునను వైచి కలియబెట్టి సక్వముచేసి బలానుసారముగ మండలము దినములు సేవించవలయును. ఇయ్యది మహాపైత్తికవ్యాధులు అమ్లపిత్తము మొదలగు సమస్తపిత్తవికారములు, సర్వారోచకములు, వాతరోగము, మందాగ్ని అను వీనిని పోగొట్టును.

ఆర్ద్రికయోగః (మదనపాలాత్)

మూ. ధౌతం ఖణ్డితమార్ద్రికఞ్చ సలిలైఃక్షిప్తం సుతప్తేఘృతే
సిన్ధూత్థం మరిచం సుజీరయుగలం చూర్ణీకృతంప్రక్షిపేత్
చూర్ణంభృష్టయవోద్భవఞ్చ వితుషం హిఙ్గ్వాజ్యధూమే దహే
దిత్థం దోషవిహీనమార్ద్రికవరం సుస్వాదు సఞ్జాయతే. ౩౪

తా:—అల్లపుముక్కలను బాగుగకడిగి నేతితో వేయించుచు అందు సైంధవలవణము, మిరియాలు, నల్లజిలకర, జిలకర, పొట్టుతీసివేయించినయవలు వీని చూర్ణమును కొంచెముగవైచి నెయ్యి,

ఇంగువ వీనిచే సంస్కరించవలయును. ఈ అల్లము దోషరహితముగను, భుజించుటకు ఇష్టముగను ఉండును, రుచినికలిగించును.

మాతులుఙ్గాదియోగః

మూ. మాతులుఙ్గఫలకేసరోద్ధృతసిన్ధుజన్మమరిచాన్వితోముఖే
హన్తి వాతకఫరోగ మాస్యగం శోషమాస్యజడతా మరోచకమ్. ౩౫

తా.—మాజీఫలముయొక్క బద్దలలోని కేసరములనుండి పిండబడిన రసమునందు కొంచెము సైంధవలవణము, మిరియాలు వీని చూర్ణమునుకలిపి నోటియందుంచుకొనినయెడల వాతకఫరోగములు, నోరుఎండిపోవుట, నోరు మొద్దుబారుట, అరోచకము ఇవి నశించును.

మాతులుఙ్గకేసరయోగః.

మూ. కేసరం మాతులుఙ్గస్య సైన్ధవం మధునాఽపివా
ఆస్యవైరస్యశమనం భక్షయే త్కర్షసమ్మితమ్. ౩౬

తా:—మాజీఫలముయొక్క బద్దలలలోని కేసరములను, సైంధవలవణమును చేర్చి ఒక కర్షము ఉండునటుల గ్రహించి తేనెతోకలిపి సేవించినయెడల అరుచి నశించును.

మూ. శమయతి కేసరమరుచిం సలవణఘృత మాశు మాతులుఙ్గస్య
దాడిమచర్వణ మథవా చరకో రుచికారి సూచయామాస
శర్కరాదాడిమం చాథ ద్రాక్షా ఖర్జూరమేవచ. ౩౭

తా:—మాజీఫలకేసరములు, సైంధవలవణము వీనిని నేతితో కలిపి సేవించినయెడల అరోచకము నశించును. దానిమ్మపండులోని గింజలను చప్పరించినను అరుచి నశించునని చరకాచార్యుడు వచించెను. చక్కెర, దానిమ్మపండులోని గింజలు వీనినిగాని, ద్రాక్ష, ఖర్జూరపుపండ్లు, వీనినిగాని కలిపి సేవించినయెడల అరుచి నశించును.

ఆర్ద్రకదాడిమయోగద్వయమ్.

మూ. జిహ్వాకణ్ఠవిశోధనం తదనుచ స్యా చ్ఛృఙ్గబేరాన్వితమ్
సిన్ధూత్థం హితమత్రచాథ మధునాశస్తోరసోదాడిమః
అగ్న్యుద్బోధకరాణ్యజీర్ణశమనాన్యాహుస్తథాభేషజా
న్యత్రారోచక హృత్ప్రయోగసమయే తాని ప్రదేయానిచ. ౩౮

తా:—అల్లము, సైంధవలవణము ఈరెంటిని కలిపి సేవించినయెడల నాలుక కంఠము ఇవి పరిశుద్ధములై రుచిజనించును. దానిమ్మపండ్ల రసమునందు తేనెను కలిపి త్రాగినను అరోచకము నశించును.

ఈఅరోచక వ్యాధియందు అగ్నిదీప్తికరములును, అజీర్ణహరములును నగు ఔషధాన్నపానములను సమయోచితముగ నుపయోగించనగును.

జీరకాద్యంఘృతం. (సారసఙ్గ్రహాత్)

మూ. పిష్ట్వాఽజాజీం సధాన్యాకాం ఘృతప్రస్థం విపాచయేత్
కఫపిత్తారుచిహరం మన్దానలవమిం జయేత్. ౩౯

తా:—జిలకర రెండుపలములు, ధనియాలు రెండుపలములు, వీనిని కల్కముచేసి అందొక ప్రస్థము గోఘృతము, నాలుగు ప్రస్థముల జలము వీనినిచేర్చి ఘృతపక్వముగ కాచి సేవించినయెడల కఫపిత్తములచే జనించిన అరుచి, అగ్నిమాంద్యము, వాంతి ఇవి నశించును.

సూతాదిగుటికా

మూ. సూతగన్ధాభ్రమగధామ్లికా మరిచ సైన్ధవైః
గుటికాఽరోచకహారీ జిహ్వావదనశుద్ధికృత్. ౪౦

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, అభ్రకభస్మము, పిప్పలిచూర్ణము, చింతపండు, మిరియాలచూర్ణము, సైంధవలవణము వీనిని సమభాగములుగ గ్రహించి గురిగింజ ప్రమాణము వటికలుచేసి సేవించినయెడల అరోచకమునుపోగొట్టి నాలుక, నోరు వీనిని పరిశుద్ధముచేయును.

లఘుచుక్రసన్ధానమ్ (గదనిగ్రహాత్)

మూ. గుడక్షౌద్రారనాలాని సమస్తాని యథోత్తరమ్
శంసన్తి ద్విగుణాన్భాగా న్సమ్యక్చుక్రస్యసిద్ధయే. ౪౧

తా:—బెల్లము ఒక్కభాగము, తేనె రెండుభాగములు, అరనాళము నాలుగుభాగములు వీని నన్నిటినొకటిగజేర్చి సంధిబంధనముచేసి మూడుదినములుంచి పిమ్మట పానముచేసినయెడల అరుచి నశించును.

మూ. యన్మస్త్వాదిశుచౌభాణ్డే సక్షౌద్రగుడకాఞ్జికమ్
ధాన్యరాశౌ త్రిరాత్రస్థం శుక్తం చుక్రం తదుచ్యతే. ౪౨

తా:—పెరుగుపై తేట మొదలగు ఆమ్లద్రవ్యములను నిర్మలమగు భాండమునందువైచి అందు తేనె, బెల్లము, కాంజికము వీనిని చేర్చి సంధిబంధనము చేసి మూడుదినములు ధాన్యరాశియందుంచిన యెడల నయ్యది శుక్తమనియు, చుక్రమనియు చెప్పబడును. ఇయ్యది అరుచిని పోగొట్టును.

అరుచౌపథ్యాని

మూ. గోధూమ ముద్గారుణశాలిషష్టికా మాంసంవరాహాజశశైణసమ్భవమ్
చేగో ఝషాణ్డం మధురాలికం లిశః ప్రోష్ఠీఖలేశః కవరీచ రోహితః,
కర్కారువేత్రాగ్ర నవీనమూలకం వార్తాక సౌభాఞ్జన మోచదాడిమమ్
భవ్యంపటోలం రుచకంపయోఘృతంశాలానితాలాని రసోనసూరణమ్.
ద్రాక్షారసాలం నలదామ్బుకాఞ్జికంకోలంరసాలాం దధితక్రమార్ద్రికమ్
స్వాద్వమ్లతిక్తానిచ దేహమార్జనంవర్గోఽయ ముక్తోఽరుచిరోగిణాం హితః.

తా:—గోధుమలు, పెసలు, ఎఱ్ఱవడ్లు, షష్టికధాన్యము, పంది, మేక, కుందేలు, జింక వీని మాంసములు, చేగు, ఝషాండము, (చేపగుడ్లు) మధురాలిక, (చిన్నచేపలు) లిశము, ప్రోష్ఠి, (శఫరీమత్స్యము) ఖలేశము, కవరి, రోహితము, అను మత్స్యములును, తక్కిలిఆకు, పేముఇగుళ్ళు, లేతముల్లంగి, వంకాయలు, అరటికాయలు, దానిమ్మపండు, నారదబ్బకాయలు, పొట్లకాయలు, సౌవర్చలవణము, పాలు, నెయ్యి, లేతతాటిముంజలు, వెల్లుల్లి, కందగడ్డ, ద్రాక్ష, తియ్యమామిడిపండు, వట్టివేళ్ళతో పరిమళించు నీరు, కాంజికము, రేగుపండ్లు, రసాల, పెరుగు, మజ్జిగ, అల్లము, మధురములు, అమ్లములు, తిక్తములు నగు పదార్థములు, స్నానాదులచే శరీరమును మార్జనముచేయుట, అనునివి అరోచక రోగులకు హితకరములుగనుండును.

అరుచావపథ్యాని.

మూ. తృష్ణోద్గారక్షుధానేత్రవారివేగవిధారణం
అహృద్యాన్నమసృఙ్మోక్షం క్రోధం లోభం భయం శుచమ్
దుర్గన్ధానూపసేవాఞ్చ నకుర్యా దరుచౌనరః. ౪౬

తా:—దప్పి, త్రేనుపు, ఆకలి, కన్నీరు వీనియొక్క వేగములను నిరోధించుట, మనఃప్రియముకాని ఆహారమును భుజించుట, రక్తమోక్షణము, కోపము, లోభము, భయము, దుఃఖము, దుర్గంధము జలప్రాయమునగు ప్రదేశమునందు నివసించుట అనునివి అరోచక రోగులకు అహితములు.

ఛర్దినిదానం వ్యాఖ్యాస్యామః.

మూ. దుష్టైర్దోషైః పృథక్సర్వై ర్బీభత్సాలోకనాదిభిః
ఛర్దయః పఞ్చ విజ్ఞేయా స్తాసాం లక్షణ ముచ్యతే. ౪౭

తా:—వాతపిత్తకఫకోపములచే ప్రత్యేకముగను, దోషత్రయ ప్రకోపముచేతను, వికృతాకారములగు వస్తువులను చూచుట మొదలగు కారణములచేతను క్రమముగ వాతజ, పిత్తజ, కఫజ, సన్నిపాతజ, ఆగంతుజములను అయిదు విధములగు ఛర్దులు జనించుచున్నవి. వాని లక్షణములను వివరించెదము.

ఛర్దిసమ్ప్రాప్తిమాహ

మూ. అతిద్రవై రతిస్నిగ్ధై రహృద్యై ర్లవణై రపి.
అకాలే చాతిమాత్రైశ్చ తథాఽసాత్మ్యైశ్చ భోజనైః, ౨
శ్రమా ద్భయా త్తథోద్వేగా దజీర్ణా త్కృమిదోషతః
నార్యాశ్చాఽఽపన్నసత్త్వాయా స్తథాఽతిద్రుత మశ్నతః. ౩
బీభత్సై ర్హేతుభిశ్చాన్యై ర్ద్రుతముత్క్లేశితో బలాత్
ఛాదయన్నాననంవేగై రర్దయ న్నఙ్గభఞ్జనైః
నిరుచ్యతే ఛర్దిరితి దోషోవక్త్రంప్రధావితః. ౪

తా:—అతిద్రవములను, అతిస్నిగ్ధములను, మనస్సునకు ఇంపుకానివియు, మిక్కిలి ఉప్పనివియునగు పదార్థములను భుజించుట, అకాలభోజనము, అతిభోజనము, అసాత్మ్య పదార్థభోజనము, శ్రమము, భయము, మనోవ్యాకులము, అజీర్ణము, క్రిమిదోషము, గర్భధారణము, అతిత్వరితముగ భుజించుట, వికారాకృతులను చూచుట మొదలగు కారణములచేత కోష్ఠమునందుండు దోషములు బలాత్కారముగ ఊర్ధ్వమార్గముగ వెడలి నోటిని నిండించుచు అవయవములను బాధించుచు బయలువెడలుటయే ఛర్దియనబడును.

ఛర్దిపూర్వరూపమాహ

మూ. హృల్లాసోద్గారసంరోధౌ ప్రసేకోలవణస్తనుః
ద్వేషోఽన్నపానేచభృశం వమీనాం పూర్వలక్షణమ్. ౫

తా:—ఓకరింత, త్రేనుపులు బయలువెడలక లోపలనే ఆగిపోవుట, నోట ఉప్పగను పలచగనునుండు నీరు వెడలుట, అన్నపానములందిచ్ఛలేకుండుట ఇవన్నియు ఛర్దివ్యాధికి పూర్వరూపములు.

వాతజాం ఛర్దిమాహ

మూ. హృత్పార్శ్వపీడా ముఖశోష శీర్షనాభ్యర్తి కాస స్వరభేదతోదైః
ఉద్గారశబ్దప్రబలంసఫేనం విచ్ఛిన్నకృష్ణం తనుకం కషాయమ్
కృచ్ఛ్రేణచాల్పం మహతాచవేగేనార్తోఽనిలా చ్ఛర్దయతీహదుఃఖమ్.

తా:—వాతమువలన గలిగిన ఛర్దియందు హృదయమునందును ప్రక్కలయందును నొప్పికలుగుట, నోరుఎండుట, శిరస్సు, నాభి, వీనియందునొప్పి, దగ్గు, స్వరభేదము, సూదులతో గ్రుచ్చినటుల కోష్ఠమునందు బాధగలుగుట, ప్రబలమైన ధ్వనితోగూడి త్రేనుపులు వమనమువచ్చుట, నురుగుగను, నల్లగను, నిలిచినిలిచి కొంచెము కొంచెముగను, వగరుగను నుండు వమనములగుట, అతివేగముతోడను కష్టముతోడను స్వల్పముగ వాంతులగుట అను నీలక్షణములు జనించును.

పిత్తజాం ఛర్దిమాహ.

మూ. మూర్ఛా పిపాసా ముఖశోషమూర్ధతాల్వక్షిసన్తాప తమోభ్రమార్తః
పీతం భృశోష్ణం హరితఞ్చ తిక్తం ధూమ్రఞ్చ పిత్తేన వమే త్సదాహమ్.

తా:—పిత్తజఛర్దియందు మూర్ఛ, దప్పి, నోరెండుట, శిరస్సు, దౌడలు, నేత్రములు వీనియందుమంట, చీకటిలో ప్రవేశించినటులుండుట, భ్రమగలుగుట, వాంతి పసుపురంగుగను, వేడిగను, ఆకుపచ్చగను, చేదుగను, ధూమ్రవర్ణముగను, మంటతోకూడినదిగను వెడలుట అనునీలక్షణములు కలుగును.

కఫజాం ఛర్దిమాహ.

మూ. తన్ద్రాస్యమాధుర్యకఫప్రసేక సంతోష నిద్రారుచి గౌరవార్తః
స్నిగ్ధం ఘనం స్వాదు కఫాద్ధిశుక్లం సరోమహర్షోఽల్పరుజం వమేత్తు. ౮

తా:—కఫజఛర్దియందు కునికిపాటు, నోరుతియ్యగనుండుట, నోటకఫము స్రవించుట, భుజించకున్నను భుజించినటుల తృప్తిగనుండుట, అతినిద్ర, అరుచి, శరీరము బరువుగనుండుట, వాంతి జిడ్డుగను, చిక్కగను, తియ్యగను, తెల్లగను వెడలుట, బాధలు స్వల్పముగనుండుట, గగుర్పాటు గలుగుట అను నీ లక్షణములు కలుగును.

త్రిదోషజాం ఛర్దిమాహ.

మూ. శూలావిపాకారుచిదాహతృష్ణా శ్వాసప్రమోహా ప్రబలంప్రసక్తమ్
ఛర్దిస్త్రిదోషా ల్లవణామ్లనీలసాన్ద్రోష్ణరక్తం వమతాంనృణాం స్యాత్. ౯

తా.—సన్నిపాతజ ఛర్దియందు శూల, అజీర్ణము, అరోచకము, తాపము, దప్పి: శ్వాసమోహము ఇవన్నియు అధికముగనుండును. వాంతి ఉప్పగను, పుల్లగను, నీలవర్ణముగను, చిక్కగను, వెచ్చగను, రక్తవర్ణముగను వెడలుచుండును.

ఆగన్తుజాం ఛర్దిమాహ.

మూ. భీభత్సజా దౌహృదజాఽఽమజావా
హ్యసాత్మ్యజావా కృమిజాచ యా స్యాత్
సా పఞ్చమీ తాఞ్చ విభావయే చ్చ
దోషోచ్ఛ్రియేణైవ యథోక్తమాదౌ. ౧౦

తా:—మనస్సును భీభత్సము చేయు వస్తుదర్శనమువలన కలిగినదియు, గర్భిణులకు జనించినదియు, ఆమదోషమువలన జనించినదియు, ప్రతికూల పదార్థసేవనచే గలిగినదియు, క్రిములచే గలిగినదియునగు ఛర్దిరోగము అయిదవదియగు ఆగంతుకఛర్దియని తెలియనగును. పూర్వోక్తదోషలక్షణములచే ఆగంతుకఛర్దియందును నెఱుంగవలెను.

కృమిజాయాం ఛర్ద్యాం విశేషలక్షణమ్

మూ. శూలహృల్లాసబహులా కృమిజాచవిశేషతః
కృమిహృద్రోగతుల్యేన లక్షణేనచలక్షితా. ౧౧

తా:—శూల, ఓకరింత, కృమిజహృద్రోగలక్షణములకు కలిగియుండుట అను లక్షణములు కలది కృమిజ ఛర్దియని యెఱుంగవలయును.

అసాధ్యాంఛర్దిమాహ

మూ. విట్స్వేదమూత్రామ్బువహానివాయు
స్రోతాంసి సంరుధ్య యదోర్ధ్వ మేతి
ఉత్పన్నదోషస్య సమాచితం తం
దోషం సముద్ధూయ నరస్యకోష్ఠాత్. ౧౨
విణ్మూత్రయో స్తత్సమగన్ధవర్ణం తృట్శ్వాసకాసార్తి యుతం ప్రసక్తమ్
ప్రచ్ఛర్దయేద్దుష్టమిహాతివేగా త్తయాఽర్దితశ్చాఽఽశు వినాశమేతి.
క్షీణస్య యాఛర్ది రతిప్రసక్తా సోపద్రవా శోణితపూయయుక్తా
సచన్ద్రికాం తాం ప్రవదే దసాధ్యాం సాధ్యాం చికిత్సే న్నిరుపద్రవాఞ్చ.

తా:—వాతము ప్రకోపించి మలము, చెమట, మూత్రము, వీనిని వహించు స్రోతోమార్గము లనడ్డగించి ఊర్ధ్వగమనము గలవియై దోషములు వృద్ధిపొందియుండు మనుజునియొక్క కోష్ఠమునుండి

పిత్తకఫములను బైలు వెడలించును. అట్టి వమనము మలమూత్రములతో సమానమైన గంధము, వర్ణముగలిగి వెడలుచుండుట, వమనము అతివేగముగను దుష్టముగను వెడలుచుండుట, దప్పి, శ్వాస, కాస అను నీయుపద్రవములను కలిగియుండెనేని ఛర్దిరోగి మరణము నొందును.

ధాతుక్షయముగలవానికి జనించినదియు, మిక్కిలివేగముతో కూడినదియు, వక్ష్యమాణకాసాద్యుపద్రవములతో కూడినదియు, చీము నెత్తురు వీనితో కూడినదియు, తళతళలాడు చంద్రికలతో కూడినదియు నగు ఛర్దిరోగము అసాధ్యమని యెఱుంగునది. నిరుపద్రవమైన ఛర్దిరోగము సాధ్యముగనుండును గనుక చికిత్స చేయవలెను.

చర్దేరుపద్రవానాహ

మూ. కాస శ్శ్వాసో జ్వరో హిక్కా తృష్ణా వైచిత్త్యమేవచ
హృద్రోగ స్తమకశ్చైవ జ్ఞేయా శ్ఛర్దేరుపద్రవాః. ౧౫

తా:—కాస, శ్వాస, జ్వరము, ఎక్కిళ్ళు, దప్పి, చిత్తస్వాస్థ్యములేకుండుట, హృద్రోగము, తమకశ్వాసము, ఇవన్నియు ఛర్దిరోగమునకు ఉపద్రవములని యెఱుంగవలయును.

ఛర్ధిచికిత్సాం వ్యాఖ్యాస్యామః

మూ. ఆమాశయోత్క్లేశభవాహిసర్వా స్స్యుశ్ఛర్దయో లఙ్ఘనమేవ తస్మాత్
ప్రాక్కారయేన్మారుతజాం వినాతు సంశోధనంవా కఫపిత్తహారి. ౧౬

తా:—ఛర్దులన్నియు ప్రాయికముగ ఆమాశయకోపమువలననే జనించుచుండుటవలన, వాతజఛర్దియందుతప్ప మిగిలిన ఛర్దులన్నిటియందును మొదటనే లంఘనము చేయించవలయును. లేక కఫపిత్తములను హరించు విరేచనమునైనను చేయించవలయును. దోషబాహుళ్యమునందు కఫహరమైన వమనమును కూడ చేయించవలయును. ఇయ్యది వ్యాధి విపరీతకారి చికిత్స యనబడును.

వాతఛర్ది చికిత్సా యోగతరఙ్గిణ్యాః-

ధాన్యకాదియోగః.

మూ. ధాన్యాక విశ్వ దశమూల కషాయసిద్ధా
న్యూషాన్రసా న్పవనవమ్యరుచి ప్రశాన్త్యై
పీత్వా సుఖాని లభతే మధుమిశ్రితంవా
శఙ్ఖాహ్వయా స్వరసమూషణ చూర్ణయుక్తమ్. ౧౭

తా:—ధనియాలు, శుంఠి, దశమూలములు వీని కషాయములతో సిద్ధముచేయబడిన యూషములు, మాంసరసములు ఈరెండును వాతఛర్దిని అరుచిని పోగొట్టును. మఱియు తెల్లగంటెన స్వరసమందు మిరియాల చూర్ణమును తేనెనుకలిపి సేవించినను వాతఛర్దినశించును.

వాతఛర్ద్యాంలవణాదియోగః.

మూ. లవణత్రయసంయుక్తం సంయుక్తం లవణేనవా
హన్యాత్క్షీరోదకంపీతం ఛర్దిం పవనసమ్భవామ్
సనైన్ధవం పిబేత్సర్పి ర్వాతఛర్ది నివారణమ్. ౧౮

తా:—నీరును పాలును సమముగ కలిపి అందు సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము అను యీలవణత్రయమునుగాని సైంధవలవణమునుగాని కలిపి పానము చేసినయెడల వాతఛర్ది నశించును. ఘృతమునందు సైంధవలణమును కలిపి త్రాగినను వాతఛర్ది నశించును.

పిత్తచ్ఛర్దౌ—చన్దనపానకమ్.

మూ. చన్దనేనాక్షమాత్రేణ సంయోజ్యాఽఽమలకీరసమ్
పిబే న్మాక్షికసంయుక్తం పిత్తచ్ఛర్ది నివృత్తయే. ౧౯

తా:—నాలుగు కర్షముల ఉసిరికపండ్ల రసమునందు కర్షమెత్తు అరగదీసిన చందనమును కొంచెము తేనెను కలిపి పానముచేసినయెడల పిత్తజఛర్ది నశించును.

పిత్తఛర్దౌలాజాదియూషః.

మూ. లాజామసూరయవముద్గకృతా యవాగూ
శ్ఛర్ద్యాం హితా మధుయుతా బహుపిత్తజాయామ్
యూషస్సుగన్ధి మధు తిక్తరసప్రయుక్తో
మృద్భ్రష్టలోష్టభవమమ్బుహితం తృషాయామ్. ౨౦

తా:—పేలాలు, చిరుశనగలు, యవలు, పెసలు, వీనిలో దేనిగంజియైనను తేనెనుచేర్చి పానము చేసినయెడల పిత్తజఛర్ది నశించును. మఱియు పిత్తజఛర్దియందు దప్పి జనించెనేని సుగంధములు, మధురములు, తిక్తములునగు పదార్థములచే సిద్ధముచేయబడిన యూషమునుగాని మట్టిపెళ్ళను కాల్చి నీటిలోవైచి వడకట్టిన నీటినిగాని పానముచేయించవలయును.

పిత్తఛర్దౌచన్దనావలేహః

మూ. చన్దనఞ్చ మృణాలఞ్చ వాలకం నాగరం వృషమ్
సతణ్డులోదకక్షౌద్రైః పీతః కల్కోఽవమీర్జయేత్. ౨౧

తా:—చందనము, తామరతూండ్లు, కురువేరు, శుంఠి, అడ్డసరము వీని కల్కమునందును తండులోదకమును తేనెనుకలిపి పానముచేసినయెడల పిత్తజ ఛర్దినశించును.

పిత్తఛర్ద్యావుదీచ్యాదిః

మూ. సోదీచ్యం గైరికం దేయం సేవ్యంవా తణ్డులామ్బునా
ధాత్రీరసేనవాపీతా సితా లాజాశ్చ హన్తితామ్ ౨౨

తా:—కురువేరు, కావిరాయి వీని చూర్ణమునుగాని, వట్టివేరుచూర్ణమునుగాని తండులోదకమునందుకలిపి త్రాగినను, ఉశిరిక పండ్లరసమునందు చక్కెరను పేలాలచూర్ణమునుకలిపి త్రాగినను పిత్తజఛర్ది నశించును.

ఛర్ద్యా ముద్గకషాయః

మూ. కషాయోభృష్టముద్గానాం సలాజమధుశర్కరః
ఛర్ద్యతీసారదాహఘ్నో జ్వరఘ్న స్సుప్రకాశితః. ౨౩

తా:—వేయించిన పెసలకట్టునందు పేలాలచూర్ణము, తేనె,చక్కెర వీనినిచేర్చి త్రాగినయెడల ఛర్ది,అతిసారము, తాపము, జ్వరము, ఈరోగములునశించును.

ఛర్ద్యాపర్పటక్వాథః - యోగతరఙ్గిణ్యాః

మూ. క్వాథః పర్పటజః పీత స్సక్షౌద్ర శ్శిశిరీకృతః
పిత్తచ్ఛర్దిం శిరస్తాపం చక్షుర్దాహం వ్యపోహతి ౨౪

తా:—పర్పాటక కషాయమును చల్లార్చి అందు తేనెను కలిపి త్రాగినయెడల పిత్తజఛర్ది, శిరోదాహము, నేత్రదాహము, ఇవి నశించును,

ఛర్ద్యా మక్షికావిడవలేహః

మూ. సితాచన్దనమధ్వాఢ్యం విలిహే న్మక్షికాశకృత్
సోపద్రవాపిత్తభవా ఛర్దిరేతేన శామ్యతి ౨౫

తా:—చక్కెర, చందనము, తేనె, తేనెమైనము వీనిని కలిపి ఒసంగినయెడల కాసాద్యుపద్రవసహితమైన పిత్తజఛర్ది నశించును.

ఛర్దాలాజసక్త్వవలేహికా

మూ. సర్పిః క్షౌద్ర సితోపేతాన్ లాజసక్తూన్ లిహే త్తతః
పిత్తచ్ఛర్దిరనేనాఽఽశు ప్రశామ్యతి సుదుస్తరా ౨౬

తా:—పేలపిండియందు నెయ్యి, తేనె,చక్కెర వీనినికలిపి భుజించినయెడల పిత్తజఛర్దినశించును.

ఛరాగుడూచ్యాదిక్వాథః

మూ. గుడూచీ త్రిఫలారిష్ట పటోలైః క్వథితంజలమ్
క్షౌద్రయుక్తం నిహన్త్యాశు ఛ్ఛర్దిం పిత్తసముద్భవామ్. ౨౭

తా:—తిప్పతీగ, త్రిఫలములు, వేపపట్ట, చేదుపొట్ల, వీని కషాయమునందు తేనెను చేర్చి సేవించినయెడల పిత్తజ ఛర్ది శీఘ్రముగ నశించును.

కఫజఛర్దిచికిత్సా

మూ. ఛర్ద్యాం కఫోద్భవాయాన్తు వమనం కారయే ద్భిషక్
తోయై స్సర్షపసిన్ధూత్థ రాఠ నిమ్బ కణాయుతైః. ౨౮
శస్యన్తే శాలి గోధూమ యవ ముద్గ మకుష్ఠకాః
షష్టికా స్తత్ర యూషాశ్చ పటోలాద్యాశ్చ భోజనే. ౨౯

తా:—కఫజఛర్దియందు ఆవాలు, మంగకాయ, వేపఈనెలు, పిప్పళ్ళు వీని కషాయమునందు సైంధవలవణమును కలిపి త్రాగించి వమనముచేయించవలయును. పిమ్మట శాలిధాన్యము, గోధుమలు, యవలు, పెసలు, అడవిపెసలు, షష్టికధాన్యము వీని యూషములును,పొట్లకాయకూర మున్నగు శాకములును ఆహారముగ నొసంగవలయును.

ఛర్దావిడఙ్గాదిచూర్ణమ్

మూ. విడఙ్గత్రిఫలావ్యోష చూర్ణం మధుయుతం లిహేత్
శామ్యత్యనేన కఫజా ఛర్ది స్సోపద్రవా నృణామ్. 30

తా:—వాయువిడంగములు, త్రిఫలములు, త్రికటుకములు వీని చూర్ణమును తేనెతో కలిపి సేవించినయెడల కాసాద్యుపద్రవయుక్తమైన కఫజఛర్ది నశించును.

ఛర్ద్యారక్తశాల్యాదియోగః

మూ. అథ రక్తశాలిభక్త గోదధి శర్కరా విమిశ్రశ్చ
కుర్యా ద్భోజనమేత త్కఫచ్ఛర్దిచ్ఛిదం జన్తోః ౩౧

తా:—ఎఱ్ఱబియ్యపు అన్నమునందు ఆవుపెరుగు, చక్కెర వీనిని కలిపి భుజించినయెడల కఫజ ఛర్ది నశించును.

జామ్బవాదియోగః (యోగసాగరాత్)

మూ. సజామ్బవం బాదరచూర్ణమమ్లం ముస్తాయుతః కర్కటక స్సశృఙ్గీ
దురాలభాం వా మధునాచ యుక్తామ్ లిహ్యాత్కఫచ్ఛర్ది వినిగ్రహార్థమ్.

తా:—నేరేడుగింజలలోనిపప్పు, పుల్లరేగుగింజలలోనిపప్పు, వీని చూర్ణమునుగాని, తుంగ గడ్డలు, కర్కాటకశృంగి వీని చూర్ణమునుగాని, దురదగొండి వేళ్ళచూర్ణమునుగాని తేనెతో కలిపి సేవించినయెడల కఫజ ఛర్దినశించును.

త్రిదోషచ్ఛర్ద్యా ధాత్రీఫలాదిపానకమ్

మూ. పిష్ట్వా ధాత్రీఫలం ద్రాక్షాం శర్కరాఞ్చ పలోన్మితామ్
దత్వామధుపలఞ్చైవ కుడవం సలిలస్యచ
వాససా గాలితంపీతం హన్తి ఛర్దిం త్రిదోషజామ్. ౩౩

తా:—ఉసిరికపండ్లు, ద్రాక్షపండ్లు, చక్కెర వీనిని ఒక్కొక్కపలముచొప్పున గ్రహించి నూరి కల్కముచేసి అందు నాలుగుపలముల నీటిని పోసి పిసికి వడియకట్టి అందు ఒక పలము తేనెను చేర్చి త్రాగినయెడల సన్నిపాతఛర్ది నశించును.

మసూరసక్తుః

మూ. మసూరసక్తవః క్షౌద్రమర్దితా దాడిమామ్భసా
పీతా నివారయన్త్యాశు ఛర్దిం దోషత్రయోద్భవామ్. ౩౪

తా:—వేయించిన చిరుశనగపిండిని తేనెతోకలిపి మర్దించి దానిమ్మపండురసమునందుకలిపి త్రాగినయెడల సన్నిపాతఛర్ది నశించును.

ఏలాదిచూర్ణమ్

మూ. ఏలా లవఙ్గ గజకేసర కోలమజ్జా
లాజ ప్రియఙ్గు ఘన చన్దన పిప్పలీనాం
చూర్ణం సితా మధుయుతం మనుజో విలిహ్యా
ఛర్దిం నిహన్తి కఫ మారుత పిత్తజాతామ్. ౨౫

తా:—ఏలకులు, లవంగాలు, నాగకేసరాలు, రేగువిత్తనములలోనిపప్పు, పేలాలు, ప్రేంకణము, తుంగగడ్డలు, చందనము, పిప్పళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ చక్కెరనుకలిపి తేనె అనుపానముతో సేవించినయెడల సన్నిపాతజ ఛర్దినశించును.

ఛర్దౌబిల్వాదిః (శార్ఙ్గధరాత్)

మూ. బిల్వత్వచో గుడూచ్యా వా క్వాథః క్షౌద్రేణసంయుతః
జయే త్త్రిదోషజాం ఛర్దిం పర్పటః పిత్తజాం తథా. ౨౬

తా:—మారేడుపట్ట కషాయమునందుగాని. తిప్పతీగ కషాయమునందుగాని తేనెను గలిపి సేవించినయెడల త్రిదోష ఛర్ది నశించును పర్పాటకకషాయమునందు తేనెను కలిపి త్రాగినయెడల పిత్తజ ఛర్ది నశించును.

ఛర్దౌకోలాద్యవలేహః

మూ. కోలామలకమజ్జానో మక్షికావిట్సితా మధు
సకృష్ణాతణ్డులోలేహ శ్ఛర్దిమాశు వ్యపోహతి. ౨౭

తా:—రేగురింజలలోని పప్పు, ఉశిరికకాయలలోని పప్పు, పిప్పళ్ళలోని గింజలు వీనిని చూర్ణముచేసి అందు తేనెమైనమును, చక్కెర, తేనె వీనిని కలిపి సేవించినయెడల సన్నిపాతజ ఛర్ది నశించును.

మనశ్శిలాదియోగః

మూ. మనశ్శిలా మాగధికోషణానాం చూర్ణం కపిత్థామ్లరసేన యుక్తం
లాజై స్సమాంశై ర్మధునాఽవలీఢంఛర్దిం ప్రసక్తామనకృ న్నిహన్తి. ౨౮

తా:—శుద్ధమనశ్శిల, పిప్పళ్ళు, మిరియాలు వీనిచూర్ణము, వెలగపండుగుజ్జు వీనినన్నిటిని మాజీఫలరసముచే భావనచేసి చూర్ణించి చూర్ణమునకు సమముగ లాజచూర్ణమును కలిపి తేనెతో సేవించినయెడల పలుమారు వచ్చుచుండు వాంతి నశించును.

ఛర్దౌ అశ్వత్థవల్కలాదిః యోగసారాత్.

మూ. అశ్వత్థవల్కలం శుష్కం దగ్ధం నిర్వాపితం జలే
తజ్జలం పానమాత్రేణ ఛర్దిం జయతి దుర్జయామ్. ౭౯

తా:—రావిపట్టను ఎండబెట్టి కాల్చి నీటిలో ముంచి ఆనీటిని వడియగట్టి, త్రాగినయెడల తీవ్రమైన వాంతి నశించును.

ఛర్దౌ లాజాదియోగత్రయం యోగతరఙ్గిణ్యాః

మూ. లాజా కపిత్థ మధు మాగధికోషణానామ్
క్షౌద్రాభయా త్రికటు ధాన్యక జీరకాణామ్
పథ్యామృతా మరిచ మాక్షిక పిప్పలీనామ్
లేహాస్త్రయ స్సకలవమ్యరుచిప్రశాన్త్యై. ౮౦

తా:—పేలాలు, వెలగగుజ్జు, పిప్పళ్ళు, మిరియాలు వీని చూర్ణమునుగాని, కరకవలుపు, త్రికటుకములు, ధనియాలు, జిలకర వీని చూర్ణమునుగాని, కరకవలుపు, తిప్పతీగ, మిరియాలు, పిప్పళ్ళు వీని చూర్ణమునుగాని తేనెతోకలిపి సేవించినయెడల సమస్తవాంతులు అరుచి ఇవి నశించును.

ఛర్దౌ ఆమ్రాస్థ్యాదిక్వాథః యోగతరఙ్గిణ్యాః

మూ. ఆమ్రాస్థిబిల్వనిర్వ్యూహః పీతస్సమధుశర్కరః
నిహన్తి ఛర్ద్యతీసారం వైశ్వానరఇవాఽఽహుతిమ్. ౮౧

తా:—మామిడిముట్టెలోనిపప్పు, మారేడుగుజ్జు వీని కషాయమునందు తేనెను చక్కెరనుకలిపి పానముచేసినయెడల అగ్నిహోత్రుడు ఆహుతులను హరించునటుల ఛర్ద్యతీసారములను నశింపజేయును.

ఛర్దౌ జమ్బ్వాపల్లవాదిః యోగతరఙ్గిణ్యాః

మూ. జమ్బ్వామ్రపల్లవశృతం క్షౌద్రం దత్త్వా సుశీతలంతోయమ్
లాజైరవచూర్ణ్య పిబే చ్ఛర్ద్యతిసారే పరం సిద్ధమ్. ౮౨

తా:—నేరేడుచిగుళ్ళు, మామిడిచిగుళ్ళు వీనిని కషాయముకాచి చల్లార్చి అందు తేనెను పేలపిండినిచేర్చి పానముచేసినయెడల ఛర్ది, అతిసారము నివర్తించును.

ఛర్దౌ పద్మకాద్యంఘృతం యోగశతాత్

మూ. పద్మకామృతనిమ్బానాం ధాన్యచన్దనయోః పచేత్
కల్కే క్వాథేచ హవిషః ప్రస్థం ఛర్దినివారణమ్. ౭౩

తా:—పద్మకాష్ఠము, తిప్పతీగ, వేపపట్ట, ధనియాలు, చందనము వీని కషాయము నాలుగు ప్రస్థములు, పైద్రవ్యములయొక్క కల్కము నాలుగు పలములు, ఆవునేయి ఒకప్రస్థము ఇటులగ్రహించి వీని నన్నిటినొకటిగ చేర్చి ఘృతపక్వముగ కాచి సేవించినయెడల ఛర్ది నశించును.

ఛర్దౌ మయూరపక్షభస్మావలేహః (యోగతరఙ్గిణ్యాః)

మూ. మయూరపక్షం నిర్దహ్య తద్భస్మ మధుమిశ్రితమ్
లీఢ్వా నివారయత్యాశు ఛర్దిం సోపద్రవామపి. ౭౪

తా:—నెమలి యీకలను భస్మము చేసి తేనెతో కలిపి నాకించినయెడల కాసాద్యుపద్రవములతోకూడిన ఛర్దియైనను నశించును.

ఛర్దౌ గోణీభస్మయోగః సారసఙ్గ్రహాత్.

మూ, పురాణగోణీభస్మామ్భో మధుయుక్తం నిపీయతు
ఛర్దిం ఛినత్తి మనుజ స్తృణానీవహుతాశనః. ౭౫

తా:—పాత గోనెపట్టను భస్మముచేసి దానిని నీటితో కలిపి వడియకట్టి కొంచెము తేనెను కలిపి త్రాగించినయెడల గడ్డిని అగ్నిహోత్రుడు దహించునటుల ఛర్దిని నశింపజేయును.

ఛర్దౌ జాతీపత్రాదిః చికిత్సాసారాత్.

మూ. జాతీపత్రరసంకృష్ణా మరిచం శర్కరాన్వితమ్
ఏతాని మధుయుక్తాని ఘ్నన్తి ఛ్ఛర్దిం చిరోద్భవామ్. ౭౬

తా:—జాజిమల్లె ఆకురసమునందు పిప్పళ్ళు, మిరియాలు, చక్కెర వీని చూర్ణములను, తేనెను చేర్చి సేవించినయెడల చిరకాలమునుండి బాధించు ఛర్ది నశించును.

ఛర్దౌ కోలమజ్జాదిః (చికిత్సాసారాత్)

మూ. కోలమజ్జా కణా బర్హిపక్షభస్మ సశర్కరమ్
మధునా లేహయే చ్ఛర్దిహిక్కాకోపస్య శాన్తయే. ౭౭

తా:—రేగుగింజలలోని పప్పు, పిప్పళ్ళచూర్ణము, నెమలిఈకల భస్మము, చక్కెర, తేనె వీనినన్నిటి నొకటిగ కలిపి సేవించినయెడల వాంతి ఎక్కిళ్లు ఇవి నశించును.

ఛర్దౌ బీజపూరాదిః (శార్ఙ్గధరాత్.)

మూ. బీజపూరామ్రజమ్బూనాం పల్లవాని జటాఃపృథక్
విపచే త్పుటపాకేన క్షౌద్రయుక్తశ్చ తద్రసః
ఛర్దిం నివారయేద్ఘోరాం సర్వదోషసముద్భవామ్. ౮౮

తా:—మాజీఫలపు చెట్టు ఇగుళ్ళనుగాని వేళ్ళనుగాని, మామిడి ఇగుళ్ళనుగాని మామిడి వేళ్ళనుగాని, నేరేడు ఇగుళ్ళనుగాని నేరేడు వేళ్ళనుగాని పుటపాకవిధానముగ పక్వముచేసి చల్లారిన పిమ్మట రసమును పిండికొని అందు కొంచెము తేనెను చేర్చి పానముచేసినయెడల త్రిదోషజఛర్ది నశించును.

ఛర్దౌ జమ్బ్వామ్రపల్లవాదిః (చికిత్సాసారాత్)

మూ. జమ్బ్వామ్రపల్లవోశీర వటశృఙ్గావరోహజః
క్వాథః క్షౌద్రయుతఃపీతః శీతోవా వినియచ్ఛతి
ఛర్దిం జ్వర మతీసారం మూర్ఛాం తృష్ణాఞ్చ దుర్జయామ్. ౮౯

తా:—నేరేడుఇగుళ్ళు, మామిడిఇగుళ్లు, వట్టివేరు, మఱ్ఱిఇగుళ్ళు, మఱ్ఱిఊడలకొనలు, వీనికషాయమును చల్లార్చి తేనెనుచేర్చి పానముచేసినయెడల వాంతి, జ్వరము, అతిసారము, మూర్ఛ, దప్పి, ఇవి నశించును.

ఛర్దౌ పటోలాద్యంఘృతమ్

మూ. పటోలశుణ్ఠ్యోఃకల్కాభ్యాం కేవలం కులకేనవా
ఘృతప్రస్థం విపక్తవ్యం కఫపిత్తవమీర్హరేత్, ౯౦

తా:—చేదుపొట్ల, శుంఠి, వీనిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఘృతమును ఘృతమునకు నాలుగింతలు జలమునుచేర్చి ఘృతపక్వముగకాచి వడియగట్టిగాని లేక చేదుపొట్ల కల్కముచే పై విధముగ పక్వముచేసిన ఘృతమునుగాని పానముచేసినయెడల కఫపిత్తములచే జనించిన వమనములు నశించును.

ఛర్దౌ హిఙ్గ్వాదిః

మూ. హిఙ్గునాసారివామూలం సర్వవాన్తిహరంపరమ్
రమ్భాకన్దరసోవాఽపి మధునా ఛర్దినాశకృత్. ౯౧

తా:—పొంగించిన ఇంగువ సుగంధపాలవేరు వీని చూర్ణములను సమభాగములుగ గ్రహించి తేనెతో కలిపి సేవించినను, అరటిగడ్డరసమునందు తేనెను కలిపి సేవించినను సమస్త వాంతులు నశించును.

ఛర్దౌ దధిత్థరసాదిః

మూ. దధిత్థరససంయుక్తం పిప్పలీమాక్షికాన్వితమ్
ముహుర్ముహు ర్నరో లిహ్యా చ్ఛర్దిభ్యః ప్రతిముచ్యతే. ౯౨

తా:—వెలగ పండుగుజ్జునందు కొంచెము నీటినికలిపి పిసికి పిండిన రసమునందు పిప్పలిచూర్ణమును తేనెను కలిపి పలుమారు సేవించుచుండినయెడల ఛర్దులు నశించును.

ఛర్దౌ కరఞ్జాదిః

మూ. కోమలకరఞ్జపత్రం సలవణమమ్లేనసంయుక్తమ్
యః ఖాదతి దీనవదన శ్ఛర్దికఫౌ తస్య కుత్రేహ. ౯౩

తా:—కానుగ ఇగుళ్ళను నూరి సైంధవలవణమును, మాజీఫలరసము మొదలగు అమ్లరసమునుకలిపి సేవించినయెడల వాంతి, శ్లేష్మము, ఇవి నశించును.

ఛర్దౌ కరఞ్జబీజాదిః

మూ. ఈషద్భృష్టంకరఞ్జస్యబీజం ఖణ్డీకృతం పునః
ముహుర్ముహు ర్నరోభుక్త్వా ఛర్దిం జయతిదుస్తరామ్. ౯౪

తా:—కానుగగింజలలోని పప్పును కొంచెముగ వేయించి ముక్కలు ముక్కలుగజేసి అప్పుడప్పుడు తినుచుండినయెడల దుస్తరమైన వాంతి నశించును.

ఛర్దౌ శఙ్ఖపుష్పీరసాదిః

మూ. శఙ్ఖపుష్పీరసం టఙ్కద్వయం సమరిచం ముహుః
సక్షౌద్రంమనుజఃపీత్వా ఛర్దిభ్యః కిల ముచ్యతే. ౯౫

తా:—అర్ధకర్షము తెల్లగంటెన స్వరసమునందు మిరియాలపొడిని తేనెనుచేర్చి పానము చేసినయెడల ఛర్దులు నశించును.

ఛర్దౌ హారీతక్యవలేహః

మూ. హారీతకీనాంచూర్ణంతు లిహ్యా న్మాక్షికసంయుతమ్
అధోభాగేకృతేదోషే ఛర్దిస్తేనైవ శామ్యతి. ౯౬

తా:—కరకవలుపుచూర్ణమును తేనెతోకలిపి సేవించినయెడల వాతాది దోషములు అధోముఖములై ఛర్దిరోగము నశించును.

ఛర్దౌ జీరకాద్యోధూపః యోగసారాత్

మూ. జీరాన్వితం పట్టవస్త్రం వర్తింకృత్వాఽథ ధూపయేత్
ఆఘ్రాణా ద్విలయం యాతి సర్వాఛర్దిశ్చిరోద్భవా. ౯౭

తా:—జిలకరచూర్ణమును పట్టువస్త్రముమీద పరచి వత్తివలె చుట్టికాల్చి ఆ పొగనాఘ్రాణించినయెడల చిరకాలముగ బాధించుచున్న సన్నిపాతజ ఛర్ది నశించును.

బీభత్సాదిజశ్ఛర్దిషు క్రియాక్రమః

మూ. భీభత్సజామభీభత్సై ర్హేతుభి స్సంహరే ద్వమిమ్
దౌహృదజాం వమిం హృద్యైః కాంక్షితై ర్వస్తుభిర్జయేత్. ౯౮

లఙ్ఘనై ర్వమనై ర్వాఽపి సాత్మ్యై ర్వాఽసాత్మ్యసమ్భవామ్
కృమిహృదోగవచ్చాపి సాధయే త్కృమిజాంవమిమ్. ౯౯

యథా దోషఞ్చవితరే చ్ఛస్తంవిధిమనన్తరమ్
పవనఘ్నీ చిరోత్థాసు ప్రయోజ్యాఛర్దిషుక్రియా. ౧౦౦

తా:—వికృతవస్తు సందర్శనమువలనగలిగిన ఛర్దిరోగమును మనఃప్రియములైన వస్తువులను చూపించుటచేతను, గర్భిణులకు జనించిన వమనమును వారు కోరినవస్తువుల నొసంగుటచేతను, అసాత్మ్యపదార్ధములను భుజించుటవలన జనించినవాంతిని లంఘనముచేగాని, వమనముచేయించుటచేగాని సాత్మ్యపదార్ధసేవనముచేగాని ఉపశమింప జేయవలయును. కృమిజఛర్దియందు కృమిజహృద్రోగ చికిత్సలను జేయవలయును. ఛర్దినివర్తించినను మరల జనించకుండునటుల తత్తద్దోషోపశమనోపచారములను జేయవలయును. చిరకాలమునుండి బాధించుచుండు ఛర్దియందు వాతఘ్నములగు నుపచారములను జేయవలయును.

ఛర్దాపారదాదిచూర్ణమ్ (రసరత్నప్రదీపాత్)

మూ. రసబలిఘనసార కోలమజ్జామరకుసుమామ్బుధర ప్రియఙ్గు లాజాః
మలయజ మగధా త్వగేలపత్రం దలితమిదం పరిభావ్య చన్దనాద్భిః
మధుమరిచయుతంరజోఽస్యమాషంజయతివమింప్రబలాంవిలిహ్యామర్త్యః

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, పచ్చకర్పూరము, రేగుగింజలలోని పప్పు, లవంగాలు, తుంగముస్తలు, పేరింకణము, వరిపేలాలు, చందనము, పిప్పళ్ళు, లవంగపట్ట, ఏలకులు ఆకుపత్రి వీనిని సమభాగములుగ గ్రహించి సంప్రదాయానుసారముగ చూర్ణించి చందనకషాయముచే భావనచేసిఎండించి మరల సూక్ష్మచూర్ణము చేసి ఒకమాష ప్రమాణము ఔషధమును తేనె మిరియాలచూర్ణము వీని యనుపానముతో సేవించినయెడల ప్రబలమైన వాంతి నశించును.

ఛర్దాజీరకాదిరసః యోగరత్నావల్యాః

మూ. అజాజీధాన్య పథ్యాభి స్సక్షౌద్రై స్సకటుత్రికైః
ఏతైస్సార్ధం సూతభస్మ సద్యోవాన్తిం వినాశయేత్. ౧౦౨

తా:—జీలకర. ధనియాలు, కరకవలుపు, త్రికటుకములు వీనిని సమభాగములుగ చూర్ణము చేసి ఈచూర్ణము తేనె వీని యనుపానముతో రసభస్మమునుగాని రససిందూరమునుగాని సేవించినయెడల వెంటనే వాంతి నశించును. ఇచ్చట మూలమునందు రసభస్మము నొసంగవలయునని చెప్పియున్నను రససిందూరమునే వాంతులయందుపయోగించుట సంప్రదాయముగ నున్నది.

వమనామృతయోగః యోగసారాత్.

మూ. గన్ధకః కమలాక్షశ్చ యష్టీమధుశిలాజతు
రుద్రాక్షష్టఙ్కణశ్చైవ సారఙ్గస్యచ శృఙ్గకమ్. ౧౦౩
చన్దనఞ్చతవక్షీరీ గోరోచన మిదంసమమ్
బిల్వమూలకషాయేణ మర్దయే ద్యామమాత్రకమ్. ౧౦౪
మాత్రాశ్చైవ ప్రకుర్వీత వల్లస్యైవ ప్రమాణతః
నానావిధానుపానేన ఛర్దిం హన్తి త్రిదోషజామ్
వమనామృతయోగోఽయం కమలాకర భాషితః. ౧౦౫

తా:—శుద్ధగంధకము, తామరగింజలలోని పప్పు, అతిమధురము, శిలాజతు, రుద్రాక్షలు, పొంగించినవెలిగారము, శృంగభస్మము, చందనము, వెదురుప్పు, గోరోచనము వీనిని సమభాగములుగ

గ్రహించి చూర్ణించి మారేడువేరు కషాయముతో ఒకయామము బాగుగమర్దించి వల్లప్రమాణము మాత్రలుచేసి అనుపానవిశేషములచే నొసంగినయెడల సన్నిపాతజ ఛర్దిని హరించును. ఈవమనామృతయోగము కమలాకరుడను వైద్యునిచే చెప్పబడినది. ఈయోగమునందు శిలాజతు, అనుచోట గోమూత్రశిలాజతును వేసినయెడల గోమూత్రశిలాజతుయందుండు గోమూత్రగంధము వాంతినిగలిగించునని వృద్ధవైద్యులు కర్పూరశిలాజతు భస్మమునే చేర్చుచున్నారు. ఇక మోతాదు వల్ల ప్రమాణము చెప్పబడియున్నను గుంజాప్రమాణము నొసంగుటయుక్తము.

వాన్తిహృద్రసః

మూ. అయశ్శఙ్ఖో బలిసూతః ఖల్వే తుల్యం విమర్దయేత్
కన్యాకనకచాఙ్గేరీ రసైర్గోలం విధాయచ. ౧౦౬
సప్తమృత్కర్పటైర్లిప్త్వా పుటితోవాన్తిహృద్రసః
ద్వివల్లః కృమిరోగేఽపి సాజమోదస్సవేల్లకః. ౧౦౭
వాన్తిహారేణమునినా ప్రోక్తోఽయం మధునాయుతః
పిప్పలక్షారపానీయం పాయయేద్వాన్తిహృద్భిషక్. ౧౦౮

తా:—లోహభస్మము, శంఖభస్మము, శుద్ధగంధకము, శుద్ధరసము, వీనిని సమభాగములుగ గ్రహించి సంప్రదాయానుసారముగ ఖల్వమునందునైచి కలియమారి కలబందరసము, ఉమ్మెత్తాకురసము, పులిచింతాకురసము వీనిచే ప్రత్యేకముగ మర్దనలుచేసి గోళముచేసి యెండించి దానిపై యేడు చీరమన్నులుచేసి యెండించి లఘుపుటమిడి స్వాఙ్గశీతలమున గ్రహించి పైనవస్త్రమృత్తికలను తొలగించి ఔషధమును గ్రహించి రెండువల్లముల ప్రమాణము ఔషధమును తేనెతో నొసంగినయెడల వాంతినశించును. మఱియు నీయౌషధమును క్రిమిరోగమునందు ఓమము, వాయువిడంగములు వీనిచూర్ణము తేనె అనుపానముతో నొసంగవలయును. ఈయౌషధమును సేవించినపిమ్మట అశ్వత్థక్షారోదకమును పానముచేయించవలయును. ఈయౌషధము వాంతిహారుడను వైద్యునిచే చెప్పబడినది.

ఛర్ద్యన్తకరసః

మూ. రసభస్మపలాంశంస్యా త్తత్పాదః స్వర్ణభస్మచ
తామ్రం భుజఙ్గవఙ్గేచ మౌక్తికం తత్సమాంశకమ్. ౧౦౯
తేషాం సమమయశ్చూర్ణ మభ్రకంతత్సమం భవేత్
తత్సమం గన్ధకందత్త్వా బీజపూరార్ద్రకామ్బునా. ౧౧౦
సర్వంఖల్వే వినిక్షిప్య మర్దయే త్త్రిదినావధి
తత్కల్కం భావయే త్సప్తదినాన్యామలకద్రవైః ౧౧౧

పశ్చాత్తన్మల్లమూషాయాం రుద్ధ్వా భాణ్డే వినిక్షిపేత్
పాంసుభిః పరిపూర్యాథ క్రమవృద్ధేన వహ్నినా ౧౧౨
పచే ద్యామత్రయంచుల్ల్యాం స్వాఙ్గశీతల ముద్ధరేత్
తతస్సర్వం సమాకృష్య చూర్ణయే త్పటగాలితమ్. ౧౧౩
అజాజీ దీప్యకం వ్యోషం త్రిఫలా కృష్ణజీరకమ్
కృమిశత్రుర్వరాఙ్గఞ్చ ప్రత్యేకం నిష్కమానకమ్ ౧౧౪
తతస్సర్వం చూర్ణయిత్వా యోజయే త్పూర్వభస్మనా
ఇత్థం పఞ్చరసేనేన ప్రోక్తశ్ఛర్ద్యన్తకో రసః. ౧౧౫
తత్తద్రోగహరై ర్ద్రవ్యై ర్దద్యాద్వల్లప్రమాణతః
అమ్లపిత్త మసృక్పిత్తం ఛర్దిం గుల్మ మరోచకమ్. ౧౧౬
ఆమవాతఞ్చదుస్సాధ్యం ప్రసేకచ్ఛర్ది హృద్రుజమ్
సర్వలక్షణసమ్పూర్ణం వినిహన్తి క్షయామయమ్
స్వస్థోచితో హితకర స్సర్వేషా మమృతోపమః. ౧౧౭

తా:—రసభస్మము ఒకపలము, స్వర్ణభస్మము, తామ్రభస్మము, నాగభస్మము, వంగభస్మము, మౌక్తికభస్మము, ఇవి ప్రత్యేక మొకకర్షము, లోహభస్మము అన్నిటికి సమము, అభ్రకభస్మము శుద్ధగంధకము ఇవి ఒక్కొకటి లోహభస్మమునకు సమము ఇటుల గ్రహించి అన్నిటి నొకటిగ ఖల్వమునందుచేర్చి మాజీఫల రసము, అల్లపు రసము, వీనిచే మూడేసి దినములు మర్దించి పిమ్మట ఉశిరికపండ్ల రసముచే యేడుదినములు భావనచేసి బిళ్ళజేసి యెండించి మల్ల మూష (ప్రమిదెల) యందుంచి సంధిబంధనముచేసి ఆరనిచ్చి సగమువరకు బూడిదనుపోసి యుంచిన వేరొక పెద్ద భాండమందునిచి దానిపై బూడిదను మరలనిండుగబోసి క్రమాగ్నులచే మూడు యామములు వండవలయును. స్వాంగశీతలమున గ్రహించి చూర్ణించి యుంచుకొని పిమ్మట జిలకర ఓమము, త్రికటుకములు, త్రిఫలములు, నల్లజిలకర, వాయువిడంగములు, లవంగపట్ట, వీనిని ప్రత్యేక మొక నిష్కము చొప్పున గ్రహించి చూర్ణించి పై భస్మముతో కలుపవలయును. ఈయౌషధమును వల్లప్రమాణము తత్తద్రోగోచితానుపానములతో సేవించినయెడల అమ్లపిత్తము, రక్తపిత్తము, ఛర్ది, గుల్మము, అరోచకము, అసాధ్యమైన ఆమవాతము, నోటనీరూరుట, హృద్రోగము, సర్వలక్షణ సంపూర్ణమైన క్షయరోగము ఇవన్నియు నశించును. ఇయ్యది పంచరసేను అను వైద్యునిచే చెప్పబడినది. మరియు నిత్యాది రోగులకే గాక ఆరోగ్యవంతులకును వయోభేదము లేక ఆబాలవృద్ధము సేవించుట కమృతతుల్యముగ నుండును.

ఛర్ద్యాం పథ్యాపథ్యమ్

మూ. కలాయ యవ గోధూమ ముద్గ షష్టికశాలయః
శశ తిత్తిర లావాద్యా మృగజాఙ్గలసంజ్ఞితాః. ౧౧౮

రాగఖాణ్ధవవేత్రాగ్రకోలద్రాక్షాఫలానిచ
వమిరోగేషుపథ్యాని మునిభిః కథితానితు. ౧౧౯

లమ్బాం (రమ్భాం) బిమ్బ్యాకోశవత్యామధూకం
చిత్రా మేలాం సర్షపం దేవదాలీమ్
వ్యాయామంవాసాత్మ్య దుష్టాన్నపానం
ఛర్ద్యాం సద్యో వర్జయే దప్రమత్తః. ౧౨౦

తా:—బటానీలు, యవలు, గోధుమలు, పెసలు, షష్టికధాన్యము, శాలిధాన్యము, కుందేలు, తీతువుపిట్ట, లావుకపిట్ట, జాంగలజంతువులు, రాగఖాండవములు, పేముఇగుళ్ళు, రేగుపండ్లు, ద్రాక్షపండ్లు ఇవన్నియు ఛర్దిరోగమునందు హితకరములని మునులు వచించిరి.

చేమసార, దొండకాయలు, బీరకాయలు' ఇప్పకాయలు, వెఱ్ఱిపుచ్చ, ఏలకులు ఆవాలు, దేవదాళి, వ్యాయామము, ప్రకృతి విరుద్ధములును దుష్టములునగు అన్నపానములు వీనిని ఛర్దిరోగులు వర్జించవలయును.

తృష్ణానిదానం వ్యాఖ్యాస్యామః

మూ. సతతం యః పిబేత్తోయం నతృప్తి మధిగచ్ఛతి
పునః కాఙ్క్షతి తోయఞ్చ తం తృష్ణార్దిత మాదిశేత్. ౧

తా:—మాటికిమాటికి నీటిని త్రాగుచుండినను తృప్తిగలుగక మరల నీటిని త్రాగగోరుచుండుటయే తృష్ణయని యెఱుంగవలయును.

మూ. భయశ్రమాభ్యాం బలసంక్షయాద్వా ఊర్ధ్వంచితం పిత్తవివర్ధనైశ్చ
పిత్తంసవాతం కుపితం నరాణాం తాలుప్రపన్నం జనయేత్పిపాసామ్. ౨

తా:—పిత్తవర్ధకములగు ఆహార విహారములచే పిత్తము ప్రకోపించి భయము, శ్రమము, బలక్షయము వీనిచే ప్రకోపించిన వాతముతోకూడి ఊర్ధ్వముగ వ్యాపించి దవుడలనాశ్రయించి దప్పిని గలిగించుచున్నది.

తృష్ణా సమ్ప్రాప్తిమాహ

మూ. స్రోతఃస్వపాంవాహిషుదూషితేషు దోషైశ్చ తృట్సమ్భవతీహ జన్తోః
తిస్రస్స్మృతా స్తాః క్షతజా చతుర్థీ క్షయాత్తథాఽన్యామసముద్భవాచ
భక్తోద్భవా సప్తమికేతితాసాం నిబోధలిఙ్గాన్యనుపూర్వశశ్చ. 3

తా:—ప్రకోపించిన పిత్తమువలనను వాతమువలనను రసవహస్రోతస్సులు దూషితములై మనుజులకు తృష్ణను కలిగించుచున్నవి. ఇట్లుజనించు తృష్ణారోగము, వాతజము, పిత్తజము, శ్లేష్మజము, క్షతజము, క్షయజము, ఆమజన్యము, భక్తోద్భవము, అనియేడు విధములుగనుండును. వాని లక్షణములను క్రమముగ వివరించెదము.

తృష్ణా పూర్వరూపమ్

మూ. తాల్వోష్ఠకణ్ఠాస్య వితోదదాహ సన్తాపమోహా భ్రమవిప్రలాపాః
పూర్వాణిరూపాణి భవన్తి తాసా ముత్పత్తికాలేషు విశేషతోహి. ౪

తా:—దౌడలు, పెదవులు, కంఠము వీనియందు సూదులచేగ్రుచ్చినటుల భాధ, తాపము, శోష ఇవి కలుగుట, శరీరమునందు మంటగలుగుట, మోహము, భ్రమ, ప్రలాపము, అను ఈలక్షణములు తృష్ణారోగము జనించుటకు పూర్వముకలుగును.

వాతజాం తృష్ణామాహ

మూ. శుష్కాస్యతా మారుతసమ్భవాయాం తోద స్తథా శఙ్ఖశిరస్సుచాపి
స్రోతోనిరోధో విరసఞ్చ వక్త్రం శీతాభిరద్భిశ్చ వివృద్ధి మేతి. ౪

తా:—వాతజతృష్ణయందు నోరెండుట, కణతలు శిరస్సు వీనియందుపోటు, రసవహములగు స్రోతోముఖములడ్డగింపబడుట, నోరు విరసముగనుండుట, చల్లని నీటిని త్రాగుటవలన దప్పి వృద్ధియగుట అను నీ లక్షణములు కలుగును.

పిత్తజాంతృష్ణామాహ

మూ. మూర్ఛాన్నవిద్వేష విలాప దాహా రక్తేక్షణత్వం ప్రతతశ్చ శోషః
శీతాభినన్దో ముఖతిక్తతాచ పిత్తాత్మికాయాం పరిధూపనఞ్చ. ౫

తా:—పిత్తజతృష్ణయందు మూర్ఛ, అన్నద్వేషము, ప్రలాపము, తాపము, కన్నులెఱ్ఱనగుట ఎక్కువగ నోరు ఆరిపోవుట, నోరు చేదుగనుండుట, శీతోపచారమునుకోరుట, నోటినుండి పొగవెడలినటులుండుట అనునివి కలుగును.

శ్లేష్మజాం తృష్ణామాహ

మూ. భాష్పావరోధా త్కఫసంవృతేఽగ్నౌ తృష్ణాబలాసేన భవేన్నరస్య
నిద్రాగురుత్వం మధురాస్యతాచ తృష్ణార్దిత శ్శుష్యతి చాతిమాత్రమ్
కణ్ఠోపలేపో ముఖపిచ్ఛిలత్వం శీతజ్వరశ్ఛర్ది రరోచకశ్చ. ౬

కఫాత్మికాయాం గురుగాత్రతాచ శాఖాసుశోషస్త్వవిపాకఏవ
ఏతానిరూపాణి భవన్తి తస్యాం తయా౽ర్దితః కాఙ్క్షతి నాతిచామ్భః. ౭

తా:—స్వవర్ధకములైన కారణములచే వృద్ధినొందిన కఫము జఠరాగ్నిని ఆవరించుటచే ఊర్ధ్వముగ వెడలుచుండు జఠరాగ్నియొక్క ఆవిరి అధోముఖముగ ప్రసరించి జలవహములగు స్రోతస్సులను శోషింపజేసి దప్పిని కలిగించును. దీనిని కఫజతృష్ణయని యెరుంగునది. ఈవ్యాధియందు నిద్ర, శరీరము బరువుగనుండుట, నోరు తియ్యగనుండుట, కంఠమునందు పూయబడినటులుండుట, నోరు జిడ్డుగనుండుట, శీతజ్వరము, వాంతి, అరుచి, కాలు సేతులు శుష్కించుట, అజీర్ణము ఈలక్షణములు కలుగును. ఈవ్యాధిచే పీడింపబడిన మనుజుడు కృశించుచుండును. ఈతృష్ణగల రోగి జలమును అత్యల్పముగ త్రాగుచుండును.

క్షతజాంతృష్ణామాహ.

మూ. క్షతస్య రుక్శోణితనిర్గమాభ్యాం తృష్ణా చతుర్థీ క్షతజాభవేత్సా. ౮

తా:—బాణము మొదలగువానిచే గాయముగలిగి బాధకలుగుటవలనను రక్తమధికముగ స్రవించుటవలనను మనుజులకు దప్పి జనించును. దీనిని క్షతజతృష్ణయని వచించెదరు.

క్షయజాం తృష్ణామాహ.

మూ. రస క్షయాద్యా క్షయసమ్భవాసా తయా౽భిభూతస్తు నిశాదినేషు
పేపీయతే౽మ్భ స్సుసుఖం నయాతి తాం సన్నిపాతా దితి కేచిదాహుః
రసక్షయోక్తానిచ లక్షణాని తస్యా మశేషేణ భిషగ్వ్యవస్యేత్. ౯

తా:—ఆహారరసము క్షయించుటచే జనించిన తృష్ణ క్షయజ తృష్ణయని చెప్పబడుచున్నది. ఈతృష్ణచే పీడింపబడురోగి అహోరాత్రములు నీటిని పానముచేయుచుండినను సుఖము కలుగక బాధనొందుచుండును. దీనిని కొందఱు వైద్యులు సన్నిపాతజ తృష్ణయని వచించెదరు. మఱియు నీవ్యాధియందు హృదయమునందు శూల, వణకు, శోష మొదలగు రసక్షయ లక్షణములన్నియును జనించును.

ఆమజాం తృష్ణామాహ

మూ. త్రిదోషలిఙ్గామసముద్భవాచ హృచ్ఛూల నిష్ఠీవన సాదకర్త్రీ. ౧౦

తా:—ఆమజతృష్ణయందు త్రిదోష ప్రకోపము, హృదయమునందు శూల, నోట నీరువెడలుచుండుట అవయవములు సడలుట ఈ లక్షణములు జనించును.

భక్తోద్భవాం తృష్ణామాహ

మూ. స్నిగ్ధం తథాఽమ్లం లవణఞ్చభుక్తం గుర్వన్నమేవాఽఽశు తృషంకరోతి.

తా:—స్నిగ్ధపదార్థములు, పులుసువస్తువులు, లవణరసముగలపదార్థములు, గురుత్వమును చేయు పదార్థములు వీనిని భుజించినపుడు వెంటనే దప్పికలుగును. దీనిని భక్తోద్భవ తృష్ణయందురు.

ఉపసర్గజాం తృష్ణామాహ

మూ. దీనస్వరః ప్రతామ్యన్దీనాననశుష్క- హృదయ గల తాలుః
భవతిఖలు సోపసర్గా తృష్ణా సా శోషణీమతా కష్టా. ౧౨

తా:—హీనస్వరము, మూర్ఛ, బడలిక, నోరు కంఠము దౌడలు ఇవి శుష్కించుట అను నీ లక్షణములుగలది ఉపసర్గజ తృష్ణయని వచించెదరు. ఇయ్యది శరీరమును కృశింపజేయునదిగను కష్టసాధ్యముగను ఉండును. ఈ యుపసర్గజ తృష్ణ దృఢబలునిచే ప్రత్యేకముగ చెప్పబడినందున పూర్వోక్త సంఖ్యకు భంగకరముగనున్నను చికిత్సా సౌకర్యముకొరకు మాధవకరాదీతర గ్రంథకర్తలవలెనే ఈ గ్రంథకర్తయు ఇచ్చట వివరించెను.

అసాధ్యాం తృష్ణామాహ

మూ. జ్వర మోహ క్షయ కాస శ్వాసాద్యుపసృష్ట దేహానామ్
సర్వాస్త్వతిప్రసక్తా రోగకృశానాం వమిప్రసక్తానామ్
భవతిఖలు సోపసర్గా తృష్ణా మరణాయవిజ్ఞేయా.
క్షీణం విభిన్నం బధిరం తృషార్తం వివర్జయేన్నిర్గతజహ్వామాశు. ౧౩

తా:—జ్వరము, మోహము, క్షయ, కాస, శ్వాస మొదలగు ఉపద్రవములచే పీడింపబడిన వానికిని, కృశించినవానికిని, జనించినతృష్ణయు, ఛర్దిరోగికి జనించిన ఉపసర్గతృష్ణయు, మరణమును కలిగించును.

మఱియు తృష్ణారోగమునందు కృశించుట, హీనస్వరము గలుగుట, చెవులువినబడకుండుట, నాలుకవెలుపలికివచ్చుట అను నీలక్షణములు గలిగెనేని రోగిని చికిత్సించక విడువవలయును.

తృష్ణాయాం ఉపద్రవాః

మూ. జ్వరో మోహః క్షయః కాసః శ్వాసో బాధిర్యమేవచ
బహిర్నిర్గత జిహ్వాత్వం సప్తైతే తృడుపద్రవాః. ౧౪

తా:—జ్వరము, మోహము, క్షయ, కాస, శ్వాస. చెవుడు, నాలుకవెలుపలికివచ్చుట అను నీయేడును తృష్ణావ్యాధికి ఉపద్రవములని యెరుంగవలయును.

తృష్ణాచికిత్సా వాతజే తర్షే

మూ. వాతఘ్నమన్నపానం మిష్టం శీతంచ వాతతృష్ణాయాః
స్యాజ్జీవనీయసిద్ధం క్షీరఘృతం వాతజే తర్షే. ౧౫

తా:—వాతజతృష్ణయందు వాతహరములును మధురములును శీతవీర్యములునునగు అన్నపానములను, జీవనీయగణద్రవ్య క్వాథముచే సిద్ధముచేయబడిన క్షీరము లేక ఘృతమును సేవించవలయును.

పిత్తజతృష్ణాచికిత్సా

మూ. పిత్తజాయాం సితాయుక్తః పక్వోదుమ్బరజోరసః
పిబే త్సతతంమన్థం పయసా లాజసక్తుభిః. ౧౬

తా:—పిత్తజ తృష్ణయందు అత్తిపండ్లరసములో చక్కెరనుకలిపిగాని, లాజమంథమునందు చక్కెరను పాలను కలిపిగాని పానముచేయవలయును.

లాజమంథమ్

మూ. జలే చతుఃపలే శీతే క్షుణ్ణం ద్రవ్యఫలం క్షిపేత్
మృత్పాత్రే మన్థయేత్సమ్య క్తస్మాచ్చ ద్విపలం పిబేత్. ౧౭

తా:—నాలుగుపలముల చల్లనినీటిని ఒకపలము పేలాలను మృత్పాత్రమునందువైచి గిలకొట్టి పిసికి వడియకట్టినది లాజమంథము. దీనిని రెండుపలములు పానముచేయదగును. ఏద్రవ్యమునైనను ఇటులనే మంథముచేయనగును అని గ్రంథాంతరమున చెప్పబడియున్నది.

పిత్తతృష్ణాయాం కాశ్మర్యాదిః

మూ. కాశ్మర్యశర్కరాయుక్తం చన్దనోశీరపద్మకమ్
ద్రాక్షామధుకసంయుక్తం పిత్తతర్షే జలంపిబేత్. ౧౮

తా:—పిత్తజతృష్ణయందు పెగ్గుమ్మడుపండ్లు, చందనము, వట్టివేరు, పద్మకాష్ఠము, ద్రాక్ష, అతిమధురము, వీనికషాయమునందు చక్కెరనుకలిపి పానముచేయవలయును.

కఫతృష్ణాచికిత్సా

మూ. యథోక్తం కఫతృష్ణాయాం ఛర్ద్యాం తథైవ కార్యంస్యాత్
స్తమ్భారుచ్యవిపాకాలస్యచ్ఛర్దిషు కఫానుగాంతృష్ణామ్. ౧౯

జ్ఞాత్వా మధుదధితర్పణలవణేన జలైర్వమనమభీక్ష్ణమ్
దాడిమ మమ్లఫలంవాఽ ప్యన్యత్సకషాయమవలేహ్యామ్
పయసాఽథవా ప్రిదద్యా ద్రిజనీమధు శర్కరాయుక్తమ్. ౨౦

తా:—కఫఛర్దియందు చెప్పబడిన ఉపచారములనన్నిటిని కఫజ తృష్ణయందును చేయనగును. శరీరము స్తంభించుకొనియుండుట, అరుచి; అజీర్ణము, పనులయందుత్సాహములేకుండుట, వాంతి మొదలగు లక్షణములచే కఫతృష్ణయని యెరింగి తేనె. పెరుగు తృప్తినికలిగించు ద్రవ్యములు, ఉప్పు వీనిలో దేనినేని నీటిలోకలిపి తృప్తిగ త్రాగించి వమనము చేయించవలయును. పిమ్మట పుల్లదానిమ్మ పండ్లరసమునుగాని వగరుపులుపుగల యితర పదార్థములచే సిద్ధము చేయబడిన అవలేహ్యమునుగాని ఒసంగవలయును. లేక పసుపు, చక్కెర, తేనె, వీనిని పాలలోకలిపియైనను త్రాగించవలయును.

తృష్ణాయాం సామాన్యవిధిః

మూ. తృష్ణాతివృద్ధా వుదరేచ పూర్ణే సంఛర్దయే న్మాగధికోదకేన
విలోమసఞ్చారహితం విధేయం స్యా ద్దాడిమామ్రాతక మాతులుఙ్గైః.

తా:—తృష్ణ అధికముగనుండి పొట్ట ఉబ్బరించి యుండినయెడల పిప్పలిక్వాథమును త్రాగించివమనము చేయించవలయును. పిమ్మట వాతమునకు విలోమగతిని కలిగించుటకై దానిమ్మపండ్లరసము, అంబాళపు పండ్లరసము, మాదీఫలరసము, వీనిని పానము చేయించవలయును.

మూ. సువర్ణరౌప్యాదిభి రగ్నితప్తై ర్లోష్టైః కృతం వా సికతోపలై ర్వా
జలంసుఖోష్ణం శమయేచ్ఛతృష్ణాం సశర్కరం క్షౌద్రయుతం హిమంవా.

తా:—బంగారు వెండి మొదలగు లోహములు, మట్టి పెళ్ళలు, పలుగురాళ్ళు వీనిలో దేనినేని కాల్చి నీటిలోముంచి వడియగట్టి సుఖోష్ణముగనుండునపుడు ఆ నీటిని త్రాగించినను, చల్లనినీటియందు తేనెను చక్కెరనుకలిపి త్రాగించినను తృష్ణ శమించును.

మూ. కసేరుశృఙ్గాటకపద్మబీజ బినేక్షుసిద్ధం ససితఞ్చవారి
తృష్ణాం క్షతోత్థామపి పిత్తజాతాంనిహన్తి పీతం శిశిరీకృతఞ్చ. ౨౩

తా:—గిట్టిగడ్డలు, పక్కరగడ్డలు, తామరగింజలలోని పప్పు. తామరతూడు, చెఱకువేరు వీని కషాయమును చల్లార్చి చక్కరనుచేర్చి పానముచేసినయెడల క్షతజతృష్ణయు పిత్తజతృష్ణయు నశించును.

తులస్యాదికషాయః.

మూ. తులసీమఞ్జరీ శుణ్ఠీ కణా దాడిమా లవఙ్గకైః
నాగవల్లీ పర్ణవృన్తత్వక్ ఖర్జూరై శ్చకార్షికైః ౨౫
కర్షార్ధలోధ్రసంయుక్తై ర్విహితోఽయంకషాయకః
తృష్ణా దాహ గ్లానిహర స్త్రిదోషశమనఃపరః. ౨౬

తా:—తులసివెన్నులు, శుంఠి, పిప్పళ్ళు, దాడిమ, లవంగాలు, తమలపాకుల తొడిమలు, లవంగపట్ట, ఖర్జూరపుపండ్లు ఇవి ఒక్కొక్క కర్షము, లొద్దుగపట్ట అర్ధకర్షము; ఇటుల గ్రహించి వీనినన్నిటి నొకటిగచేర్చి కషాయముకాచి త్రాగినయెడల దప్పి, తాపము, గ్లాని, త్రిదోషప్రకోపము ఇవి నశించును.

మూ. మధుయుక్తం జలం శీతం పిబేదాకణ్ఠ మాతురః
పశ్చా ద్వమేద శేషం తత్తృష్ణాతేనప్రశామ్యతి. ౨౭

తా:—చల్లని నీటియందు తేనెనుకలిపి ఆకంఠము పానముచేసి వమనము చేసికొనినయెడల తృష్ణారోగము శమించును.

తృష్ణాయాం క్షీరమ్.

మూ. మధురై స్సుజీవనీయై శ్శీతై శ్చ సతిక్తకం శృతంక్షీరమ్
పానాభ్యఞ్జనసేకే ష్విష్టం మధుశర్కరాయుక్తమ్
తజ్జంవా ఘృతమిష్టం పానాభ్యఙ్గేషు నస్యమపికిఞ్చిత్. ౨౮

తా:—మధురద్రవ్యములు, జీవనీయగణద్రవ్యములు, శీతలపదార్థములు, తిక్తరసద్రవ్యములు వీనినిచేర్చి పరిభాషానుసారము పక్వముచేయబడిన పాలయందు తేనెను చక్కరనుకలిపి పానము చేయించినను, అభ్యంగము చేయించినను, నోటియందు కొంతసేపు ధరించి దవుడలు మొదలగు వానిని తడుపుకొనుచుండినను, పై మధురాదిద్రవ్యములను కల్కముగ చేసి పరిభాషానుసారముగ పక్వము చేయబడిన ఘృతమును పానముచేసినను, అభ్యంగమునందుపయోగించినను, నస్యకర్మయందుపయోగించినను తృష్ణారోగము నశించును.

మూ. జమ్బ్వామ్రాతక బదర్యమ్లవేతసవల్కలపఞ్చామ్లైః
హృన్ముఖశిరః ప్రదేహా స్సఘృతా మూర్ఛార్తి భ్రమ తృషాఘ్నాః. ౨౯

తా:—నేరేడు, అంబాళము, రేగు, పుల్లప్రబ్బలి వీని పట్టలచూర్ణమునుగాని పంచామ్లము (రేగు, దానిమ్మ, చింత, పులిచింత, చుక్కఆకు) వీని పత్రి చూర్ణమునుగాని నేతితోకలిపి హృదయము, ముఖము, శిరస్సు వీనియందు లేపముచేసినయెడల మూర్ఛ, భ్రమ, తృష్ణ, ఇవి నశించును.

తృష్ణాయాం జీరకాదియోగః

మూ. సజీరకాణ్యార్ద్రకశృఙ్గబేర సౌవర్చలా న్యమ్లపరిప్లుతాని
మద్యాని హృద్యానిచ గన్ధవన్తి పీతాని సద్య శ్శమయన్తి తృష్ణామ్. ౩౦

తా:—జలకర, అల్లము, శుంఠి, సౌవర్చలవణము వీనిని మాతులుంగాద్యమ్ల రసములచే భావన చేసి సేవించినను, హృద్యములును సుగంధయుక్తములును నగు మద్యములను పానముచేసినను తృష్ణా వ్యాధి శమించును.

మూ. ఆమ్రజమ్బూకషాయంవా పిబే న్మాక్షికసంయుతమ్
సర్వాంఛర్దిం ప్రణుదతి తృష్ణాంచైవాసకర్షతి. ౩౧

తా:—మామిడిజీడి, నేరేడుగింజలు, వీనికషాయమునందు తేనెనుకలిపి సేవించినయెడల సమస్తఛర్దులు, దప్పి .ఇవి నశించును.

మూ. గోస్తనీక్షురస క్షీర యష్టీమధు మధూత్పలైః
నియతంనస్తతో (నాసయా) పీతై స్తృష్ణాశామ్యతిదారుణా. ౩౨

తా:—ద్రాక్ష, చెరుకురసము, పాలు, అతిమధురము, తేనె, కలువగడ్డ వీనిలో దేనిచేనైనను నస్యముచేయించినయెడల దప్పి శమించును.

మూ. జీర కుస్తుమ్బురీ ద్రాక్షా చన్దనోత్పల శీతలమ్
శీతలేనసమందద్యా త్తృష్ణాం హన్త్యతిశీలితమ్. ౩౩

తా:—జిలకర, ధనియాలు, ద్రాక్ష, రక్తచందనము, కలువగడ్డ, పద్మకాష్ఠము, చందనము, వీని కషాయమును మాటిమాటికి పానము చేయుచుండినయెడల తృష్ణారోగము శమించును.

మూ. నిర్వాపితం తప్తలోష్టకపాలసికతాదిభిః
తృష్ణాయాం వమనోత్థాయాం సగుడందధి శస్యతే. ౩౪

తా:—వమనము అధికముగనగుటచే జనించిన తృష్ణయందు మట్టిపెళ్ళలు, చిల్లపెంకులు, వలుగురాళ్ళు, ఇసుక మొదలగు వానిని కాల్చి నీటిలోముంచి వడియకట్టి ఆ నీటిలో బెల్లము పెరుగు వీనిని కలిపి త్రాగించవలయును.

తృష్ణాయాం లఘుమధూకాదిఫాణ్టః (శార్ఙ్గధరాత్)

మూ. మధూకపుష్పగమ్భారీ చన్దనోశీర ధాన్యకైః
ద్రాక్షయాచ కృతఃఫాణ్ట శ్శీతశ్శర్కరయాయుతః
తృష్ణాపిత్తహరఃప్రోక్తో దాహమూర్ఛాభ్రమాఞ్జయేత్. ౩౫

తా:—ఇప్పపూలు, పెగ్గుమ్మడుపండ్లు, చందనము, వట్టివేరు, ధనియాలు, ద్రాక్ష, వీని యొక్క ఫాంటమును చల్లగజేసి అందు చక్కెరనుగలిపి పానము చేయించినయెడల తృష్ణ, పిత్తము, తాపము, మూర్ఛ, భ్రమ ఇవి నశించును.

తృష్ణాయాం గణ్డూషః (రసరత్నప్రదీపాత్)

మూ. సక్షౌద్రమామ్రజమ్బ్వాత్థం పిబేత్క్వాథం సుపాచితమ్
సతృష్ణోమధునాకుర్యా ద్గణ్డూషాన్శిరస్థితః. ౩౬

తా:—మామిడిజీడి, నేరేడుగింజలు, వీని కషాయమునందు తేనెనుకలిపి పానముచేయించిన యెడల తృష్ణారోగము శమించును. మరియు తృష్ణాహరములైన శీతకషాయములందు తేనెనుచేర్చి గండూషమునుచేయించినను తృష్ణారోగము శమించును.

తృష్ణాయాం క్షీరాదిగణ్డూషః (యోగతరఙ్గిణ్యాః)

మూ. క్షీరేక్షురసమాధ్వీక క్షౌద్ర శీధు గుడోదకైః
సహావృక్షామ్లగణ్డూష స్తాలుశోషతృడన్తకృత్. ౩౭

తా:—పాలు, చెఱకురసము, ద్రాక్షారసము, తేనె, శీధువు, బెల్లపుపానకము, చింతపండురసము, వీనిచే గండూషము చేయించినయెడల దవుడలు యెండుట దప్పి ఇవి నశించును

తృష్ణాయాం లేపః

మూ. దాడిమకపిత్థలోధ్రై స్సవిదారీబీజపూరకై శ్శిరసః
లేపో గౌరామలకైః శృతారనాలయుతైస్సహితైః. ౩౮

తా:—దానిమ్మ ఇగుళ్ళు, వెలగఆకు, లొద్దుగపట్ట, నేలగుమ్ముడుగడ్డ, మాజీఫలపుచెట్ల ఇగుళ్ళు, ఉశిరికపండ్లు వీనన్నిటిని వెచ్చని ఆరనాళముతోనూరి శిరస్సుకు లేపముచేసినయెడల తృష్ణా రోగము శమించును.

తృష్ణాయామ్ అరుణచన్దనాది లేపః

మూ. అరుణచన్దన చన్దనబాలకై ర్నలదపద్మక తుల్యకృతాంశకైః
శిరసి లేపనమాచరతాం నృణాం తృడుపయాత్యుపశాన్తి మసంశయమ్. ౩౯

తా:—రక్తచందనము, శ్వేతచందనము, కురువేరు, వట్టివేరు, పద్మకాష్ఠము వీనిని సమాంశములుగ గ్రహించి నీటిచేనూరి శిరస్సుకు లేపముచేసినయెడల నిస్సంశయముగ తృష్ణనశించును.

తృష్ణాయామ్ దాడిమాది లేపః

మూ. దాడిమం బదరం లోధ్రం కపిత్థం బీజపూరకమ్
పిష్ట్వా లేపశ్శిరస్యేషాం పిపాసాదాహనాశనః. ౪౦

తా:—దానిమ్మఇగుళ్ళు, రేగుఆకు. లొద్దుగపట్ట, వెలగఆకు, మాజీఫలపుచెట్టు ఆకులు వీనిని నీటిచేనూరి శిరస్సునకు లేపముచేసినయెడల దప్పి, తాపము ఇవి నశించును.

తృష్ణాయామ్ నీలామ్బుజాదిగుటికా

మూ. నీలామ్బుజాబ్ద మధు లాజ వటావరోహైః
శ్లక్ష్ణీకృతై ర్విరచితా గుటికాముఖస్థా
తృష్ణాం నివారయతి తత్క్షణమేవతీవ్రాం
మృత్యోస్స్పృహామివయతేః పరమార్థచిన్తా. ౪౧

తా:—నల్లకలువగడ్డలు, తుంగముస్తలు, వరిపేలాలు, మఱ్ఱియూడలకొనలు వీనిని చూర్ణించి తేనెతోమర్దించి గుటికలుచేసి నోటియందుంచుకొని రసమును మ్రింగుచుండినయెడల తీవ్రమైన తృష్ణా రోగము నశించును.

తృష్ణాయామ్ వటప్రరోహాదిగుటీ

మూ. వటప్రరోహం మధుకుష్ఠముత్పలం సలాజచూర్ణం గుటికాప్రకల్ప్య
సుసంహితాసా వదనేచధారితా తృష్ణాం సువృద్ధామపి హన్తి సజ్వరాం.

తా:—మఱ్ఱియూడలకొనలు, చెంగల్వకోష్టు, కలువగడ్డ, పేలాలు వీనిని చూర్ణించి తేనెతో

మర్దించి గుటికలుచేసి నోటియందుంచుకొని రసము మ్రింగుచుండినయెడల జ్వరముతోకూడిన తీవ్రమైన తృష్ణారోగము నశించును.

తృష్ణాయామ్రుగాదివటీ

మూ. రుగ్లాజాబ్దవటప్రరోహమధుకై ర్మధ్వన్వితైః కల్పితా
ప్యుగ్రామాశుతృషంభృశం ప్రశమయే దాస్యాన్తరస్థాగుటీ
ఏలా లాజ లవంగ నాగ చపలా శ్రీకోల మజ్జామ్బుద
శ్రీఖండంమధుయు క్ప్రయే ప్రశమయే ద్వాన్తింత్రిదోషోద్భవామ్. ౪౩

తా:—చెంగల్వకోష్టు, పేలాలు, తుంగగడ్డలు మఱ్ఱియూడలకొనలు, అతిమధురము వీనిని చూర్ణించి తేనెతోమర్దించి గుటికలుచేసి నోటియందుంచుకొని రసమును మ్రింగుచుండినయెడల భయంకరమైన తృష్ణావ్యాధి నశించును.

మఱియు ఏలకులు, పేలాలు, లవంగాలు, నాగకేసరాలు, పిప్పళ్ళు, తామరగడ్డ, రేగుగింజలలోనిపప్పు, తుంగగడ్డలు, చందనము వీనిని చూర్ణించి తేనెతోమర్దించి గుటికలుచేసి నోటియందుంచుకొని చప్పరించి రసమును మ్రింగుచుండినయెడల సన్నిపాతమువలన గలిగిన వాంతి నశించును. దీనిని తృష్ణారోగమునందును ఉపయోగించనగును.

ఉపసర్గ తృష్ణాయామ్ ధాన్యామ్బు

మూ. రోగోపసర్గజాతాయాం ధాన్యామ్బుసితామధు
వటప్రరోహయష్ట్యాహ్వా కణామధుకృతావటీ
ముఖస్థా చిరకాలోత్థాం తృషాంహన్యా త్సుదుస్తరామ్. ౪౪

తా:—ఇతర వ్యాధులయందుపద్రవముగ జనించిన తృష్ణయందును నిదానమునందు ప్రత్యేకముగ చెప్పబడిన ఉపసర్గ తృష్ణయందును ధాన్యకహిమము (ధనియాల శీతకషాయము) నందు తేనె చక్కెర వీనిని కలిపి పానము చేయించవలయును.

మఱ్ఱియూడలకొనలు, అతిమధురము, పిప్పళ్ళు వీనిని తేనెతోమర్దించి గుటికలుచేసి నోటియందుంచుకొని రసమును మ్రింగుచుండినయెడల చిరకాలానుబంధమగు తృష్ణనశించును.

క్షతక్షయోద్భవ తృష్ణయోశ్చికిత్సా

మూ. క్షతోద్భవాం రుగ్వినివారణేన జయే ద్రసానా మసృజశ్చపానైః
క్షయోత్థితాం క్షీరజలం నిహన్యా న్మాంసోదకంవాఽథ మధూదకంవా.

తా:—క్షతజతృష్ణయందు గాయమునుండి రక్తము కారకుండునటులను, నొప్పిని పోగొట్టునటులను బాహ్యోపచారములజేయుట, మాంసరసములను, జాంగలజంతువుల రక్తమును త్రాగించుటయు హితకరముగ నుండును. క్షయజతృష్ణ యందుక్షీరమును జలమును కలిపిగాని, మాంసరసమునుగాని, తేనెలో నీటినికలిపిగాని త్రాగించవలయును.

ఆమతృష్ణాచికిత్సా

మూ. ఆమోద్భవాం బిల్వవచాయుతానాం జయేత్కషాయైరపిదీపనానామ్
ఉల్లేఖనైర్గుర్వశనప్రజాతాం జయేత్క్షయోత్థాంతు వినా పిపాసామ్. ౪౬

తా:—ఆమజతృష్ణయందు అగ్నిదీప్తిని గలిగించు ద్రవ్యములతోడ మారేడు, వస, వీనిని చేర్చి కషాయమునుకాచి త్రాగించవలయును. గురుపదార్థములను భుజించుటచే కలిగిన భక్తోద్భవతృష్ణయందు నాలుకపై ఉల్లేఖనముచేసి వమనమును చేయించవలయును. క్షయజతృష్ణయందు మాత్రము వాంతిని చేయించరాదు.

మూ. స్నిగ్ధేఽన్నేభుక్తే యాతృష్ణాస్యాత్తాం గుడామ్బునా శమయేత్
అతిరూక్షదుర్బలానాం తృష్ణాం శమయేన్నృణామిహాఽశుపయః. ౪౭

తా:—బెల్లపుపానకము స్నిగ్ధపదార్థములను భుజించినందువలన జనించిన దప్పిని పోగొట్టును. మిక్కిలి రూక్ష శరీరముగలవారికిని దుర్బలులకును జనించిన తృష్ణ క్షీరపానముచే నుపశమించును.

మూ. ఛాగమాంసరసంసాజ్యం శీతం సమధుశర్కరమ్
పీత్వా జయతి దుర్ద్దాహమూర్ఛాఛర్ద్దిమదాత్యయాన్. ౪౮

తా:—మేకమాంసరసమును చల్లార్చి అందు నేతిని, తేనెను, చక్కెరనుకలిపి త్రాగినయెడల తాపము, మూర్ఛ, వాంతి, మదాత్యయము ఈ రోగములు నశించును.

మూ. సాత్మ్యాన్నపానభైషజ్యైస్తృష్ణార్తస్య జయేత్తృషామ్
తస్యాంజితాయామన్యోఽపి వ్యాధిశ్శక్యశ్చికిత్సితుమ్. ౪౯

తా:—ఉపసర్గజ తృష్ణయందు శరీరప్రకృతులకనుకూలములగు ఔషధాన్నపానములచే మొదట దప్పిని పోగొట్టినయెడల పిమ్మట తృష్ణకు కారణమగు వ్యాధి ప్రధానమైనదైనను సులువుగ చికిత్సించనగును.

తృష్ణాయామ్ జలస్యసర్వత్రానిషేధమాహ

మూ, తృషితో మోహమాయాతి మోహాత్ప్రాణాన్విముఞ్చతి
తస్మాత్సర్వాస్వవస్థాసు నక్వచిద్వారివార్యతే. ౫౦

తా:—దప్పిచే పీడింపబడు మనుజుడు మోహమునొందును మోహమువలన మరణమునొందును. కాబట్టి సర్వకాల సర్వావస్థలయందును అనగా రోగి దప్పిగొనినపుడెల్ల జలము తప్పకను నిచ్చుచుండవలయును.

మూ. అన్నేనాపివినాజన్తుః ప్రాణా న్సన్ధారయేచ్చిరమ్
తోయాభావే పిపాసార్తః క్షణా త్ప్రాణాన్విముఞ్చతి. ౫౧

తా:—లోకములోని ప్రాణికోటి ఆహారము లేకున్నను చాలకాలమువరకు జీవించును. కాని దప్పిగొనినయపుడు జలములభించనిచో వెంటనే మరణమునొందును.

రసాదిగుటికా తృష్ణాయామ్

మూ. రసరజతగుటీం పటీయసీం యో వదనసరోరుహమధ్యగాం దధాతి
సజయతి తృషితస్తృషాం మనుష్యోభృశమఘపుఞ్జమివ త్రిమార్గగామ్బుః

తా:—శుద్ధరసమును వెండితగుడును సమభాగములుగ నూరి పెద్దమాత్రలుజేసి పుక్కిటనుంచుకొనియున్నయెడల గంగాజలముచే పాపము నశించినటుల తృష్ణారోగము శమించును.

తృష్ణాయామ్ రసాదిచూర్ణమ్

మూ. రసగన్ధకకర్పూరైశ్శైలోశీరమరీచకైః
ససితైః క్రమవృద్ధైశ్చ సూక్ష్మంకృత్వా త్వహర్ముఖే. ౫౩

త్రిగుఞ్జాప్రమితంఖాదే త్పిబేత్పర్యుషితామ్బుచ
భృశంతృషాం నిహన్త్యేవ మశ్విభ్యాఞ్చప్రకాశితమ్. ౫౪

తా:—శుద్ధరసము ఒకభాగము, శుద్ధగంధకము రెండుభాగములు, పచ్చకర్పూరము మూడుభాగములు, శిలాజతు నాలుగుభాగములు, వట్టివేరు అయిదు భాగములు, మిరియాలు ఆరుభాగములు, చక్కెర యేడుభాగములు, ఇటుల గ్రహించి మొదట రసగంధకములను కజ్జలిచేసి క్రమముగ నన్నిటిని చూర్ణముచేసి కలిపి ప్రాతఃకాలముననే మూడు గురిగింజల ప్రమాణము ఔషధమును పర్యుషితజలానుపానముతో సేవించినయెడల తీవ్రమైన దప్పి నశించును. ఇయ్యది అశ్వినీదేవతలచే ననుగ్రహింపబడినది.

తృష్ణాయాం పథ్యాపథ్యమ్

మూ. షష్టికా శ్శాలయః పేయా విలేపీ లాజసక్తవః
అన్నమణ్డోధన్వరసః శర్కరారాగఖాణ్డవా. ౫౫

మూ. భృష్టైర్ముద్గైర్మసూరై ర్గ్వా చణకై ర్వా కృతోరసః
రమ్భాపుష్పం తక్రకూర్చీ కూష్మాణ్డకముపోదికా. ౫౬
ఖర్జూరం దాడిమం ధాత్రీ బీజపూరం గవాంపయః
జమ్బీరం కరమర్దశ్చ పథ్యమేత త్తృషాతురే. ౫౭
స్నేహాఞ్జనం స్వేదన ధూమపానం వ్యాయామ నస్యాతప దన్తకాష్టమ్
గుర్వన్న మమ్లం లవణం కషాయం కటుత్రయం దుష్టజలానితీక్ష్ణమ్
ఏతాని సర్వాణి హితాభిలాషీ తృషాతురో నైవభజే త్కదాచిత్. ౫౮

తా:—షష్టికధాన్యము, శాలిధాన్యము, పేయ, విలేపి. పేలపిండి, అన్నమండము (అన్నమును నీరునుచేర్చి ఉడికించి మెతుకులులేకుండునటుల వడియకట్టినగంజి) జాంగలజంతువుల మాంసరసము, చక్కెర, రాగఖాండవములు, వేయించినపెసలు, వేయించినచిరుశనగలు, వేయించినశనగలు, వీనియొక్క యూషములు, అరటిపువ్వు. తక్రకూర్చిక, బూడిదగుమ్మడికాయ, బచ్చలి, ఖర్జూరపుపండ్లు, దానిమ్మపండ్లు, ఉశిరికపండ్లు, మాజీఫలములు, ఆవుపాలు, నిమ్మపండ్లు, పేమపండ్లు ఇవిఅన్నియు తృష్ణారోగులకు పథ్యకరములు. స్నేహపానము, అంజనము, స్వేదనము, ధూమపానము, దేహపరిశ్రమ, నస్యకర్మ, ఎండలోతిరుగుట, దంతకాష్టముచే దంతధావనముచేయుట, గురుత్వమునుచేయు ఆహారపదార్థములు, పులుసు, ఉప్పు, వగరు ఈరసములు అధికముగ గల పదార్థములు, త్రికటుకములు, చెడిననీరు, తీక్ష్ణపదార్థములు వీనిని తృష్ణారోగులు యెప్పుడును ఉపయోగించరాదు.

మూర్ఛానిదానమ్.

యూ. క్షీణస్యబహుదోషస్య విరుద్ధాహారసేవినః
వేగాఘాతా దభీఘాతా ద్ధీనసత్వస్యవాపునః. ౧
కరణాయతనేషూగ్రా బాహ్యే ష్వాభ్యన్తరేషుచ
నివసన్తి యదాదోషా స్తదా మూర్ఛన్తి మానవాః. ౨
సంజ్ఞావహాసునాడీషు పిహితాస్వనిలాదిభిః
తమోఽభ్యుపైతి సహసా సుఖదుఃఖవ్యపోహకృత్. ౩
సుఖదుఃఖవ్యపోహాచ్చ నరఃపతతి కాష్ఠవత్
మోహో మూర్ఛేతి తామాహుః షడ్విధా సా ప్రకీర్తితా. ౪
వాతాదిభి శ్శోణితేన మద్యేనచ విషేణచ
షట్స్వప్యేతాసుపిత్తఞ్చ ప్రభుత్వేనావతిష్ఠతి. ౫

తా:—క్షీణించి దోషప్రకోప మెక్కువగగలవానికి విరుద్ధాహారములను భుజించుట, మలమూత్రాదివేగములను నిరోధించుట, శస్త్రాదులచే దెబ్బతగులుట, అను నీకారణములవలన సత్త్వగుణము నశించి బాహ్యములును అభ్యంతరములును నైన ఇంద్రియములను వహించు నాడులయందు క్రూరములైన వాతాదిదోషములు చేరుటచే మూర్ఛకలుగుచున్నది. సంజ్ఞావహములగు నాడులు వాతాదిదోషములచే నడ్డగింపబడినపుడు మనుజుడు సుఖదుఃఖముల నెరుగకుండజేయు తమోగుణమును పొంది కొయ్యవలె క్రింద పడును. దీనినే మూర్ఛయనియు మోహమనియు వచించెదరు. ఈవ్యాధి వాతము; పిత్తము, శ్లేష్మము, రక్తము, మద్యము, విషము అను నీయారింటిచే జనించుటవలన ఆరువిధములగుచున్నది. ఈఆరువిధములగు మూర్ఛలయందును పిత్తము ప్రధానమైనదిగ నుండును.

మూ. మూర్ఛా మోహో ద్విధా సప్రభవతి సహజాగన్తు భేదేనభిన్న
స్తత్రాఽఽగన్తు స్త్రిధాస్యా ద్రుధిరవిషసురాజన్యభేదా ద్విభిన్నః
ప్రత్యేకం దోషభేదా ద్భవతిచసహజ స్సత్రిధా షట్సుపిత్తమ్
ప్రాధాన్యేనేహతిష్ఠే దభిదధతిచ తాం ద్వన్ద్వజాంసన్నిపాతే. ౬

తా:—ఈమూర్ఛావ్యాధి సహజమనియు ఆగంతుకమనియు రెండువిధములు. అందు సహజమూర్ఛ వాతజ, పిత్తజ, కఫజభేదములచే మూడువిధములుగను, ఆగంతుకమూర్ఛ రక్తజ, విషజ, మద్యజములని మూడువిధములుగను ఉండును. ద్వంద్వజమూర్ఛయు కలదని కొందఱాచార్యులమతము.

మూర్ఛాపూర్వరూపమాహ

మూ. హృత్పీడా జృమ్భణం గ్లాని స్సంజ్ఞాదౌర్బల్యమేవచ
సర్వాసాం పూర్వరూపాణి యథాస్వఞ్చ విభావయేత్. ౭

తా:—రొమ్మునొప్పి, ఆవలింతలు, బడలిక, జానముతగ్గుట, అనునివి మూర్ఛావ్యాధికి పూర్వరూపములు. మఱియు వాతాది దోషభేదములను తత్తల్లక్షణములనుబట్టి నిర్ణయించుకొనవలయును.

వాతజాం తృష్ణామాహ

మూ. నీలంవా యదివాకృష్ణ మాకాశ మథవాఽరుణమ్
పశ్యంస్తమఃప్రవిశతి శీఘ్రఞ్చప్రతిబుధ్యతే. ౮
వేపథు శ్చాఙ్గమర్దశ్చ ప్రపీడాహృదయస్యచ
కార్శ్యం శ్యావారుణచ్ఛాయా మూర్ఛాయే వాతసమ్భవే. ౯

తా:—వాతమూర్ఛయందు మనుజుడు ఆకాశమును నీలవర్ణముగనైనను, నల్లగనైనను, ఎఱ్ఱగనైనను, చూచుచు మూర్ఛనొంది వెంటనే తెలివినొందును. మఱియు శరీరము వణకుట, ఒడలునొప్పులు,

రొమ్మునందు నొప్పి, శరీరము కృశించి నలుపు యెఱుపు కలసిన వర్ణము గలిగియుండుట, అను నీలక్షణములు కలుగును.

పిత్తజాం మూర్ఛామాహ.

మూ. రక్తం హరితవర్ణంవా వియత్పీత మథాపివా
పశ్యంస్తమఃప్రవిశతి నస్వేదః ప్రతిబుధ్యతే. ౧౦
సపిపాస స్ససన్తాపో రక్తపీతాకులేక్షణః
జాతమాత్రేచ పతతి శీఘ్రఞ్చప్రతిబుధ్యతే
సంభిన్నవర్చాః పీతాభో మూర్ఛాయే పిత్తసమ్భవే. ౧౧

తా:—పిత్తజమూర్ఛయందు మనుజుడు ఆకాశమును ఎఱ్ఱగనైనను, పచ్చగనైనను, పసుపు రంగుగలదిగనైనను, చూచుచు మూర్ఛనొందును. మూర్ఛనుండి లేచునపుడు చెమటగలుగును. మఱియు దప్పి, తాపము, కన్నులు ఎఱ్ఱగనైనను, పచ్చగనైనను, కలకబాఱినటుల నైనను ఉండుట, మలము పలచగ వెడలుట, శరీరవర్ణము పచ్చగనుండుట, మూర్ఛకలిగినవెంటనే భూమిపైపడుట, వెంటనే తెలివిగలుగుట ఈలక్షణములుకూడ కలుగును.

శ్లేష్మజాం మూర్ఛామాహ.

001465

మూ. మేఘసఙ్కాశమాకాశ మావృతంవా తమోఘనైః
పశ్యంస్తమఃప్రవిశతి చిరాచ్చ ప్రతిబుధ్యతే. ౧౨
1 గురుభి స్తిమితైరఙ్గై రార్ద్రచర్మావనద్ధవత్
సప్రసేక స్సహృల్లాసో మూర్ఛాయే కఫసమ్భవే. ౧౩

తా:—శ్లేష్మజమూర్ఛయందు ఆకాశమును మేఘమువలెగాని నల్లనిమేఘములచే నావృతమైన దానివలెగాని చూచుచు మూర్ఛనొంది చాలకాలమునకు తెలివినొందును. మఱియు శరీరము, శరీరావయవములు తడిచర్మముచే కప్పబడినటుల మొద్దుబాఱి బరువుగ నుండుట, నోట నీరూరుట, వమనము వచ్చినటులుండుట అను నీలక్షణములుకూడ కలుగును.

సన్నిపాతజాంమూర్ఛామాహ.

మూ. సర్వాకృతిస్సన్నిపాతాదపస్మారఇవాఽపరః
సజన్తుం పాతయత్యాశు వినా భీభత్సచేష్టితైః. ౧౪

---

1 గురుభిః ప్రావృతైరఙ్గై ర్యథావార్ద్రేణ చర్మణా ॥ పా॥

తా:—సన్నిపాతజ మూర్ఛయందు వాతాది దోషత్రయ మూర్ఛలక్షణము లుండును. ఇయ్యది అపస్మారరోగమువలె శీఘ్రముగ రోగిని పడిపోవునటుల చేయును. కాని అపస్మారవ్యాధియందు జనించు పండ్లుకొరుకుట మొదలగు భీభత్సచేష్టలుమాత్రము ఇందుండవు.

రక్తగన్ధజ మూర్ఛామాహ.

మూ. పృథివ్యాపస్తమోరూపం రక్తగన్ధస్తదన్వయః
తస్మాద్రక్తస్యగన్ధేన మూర్ఛన్తి భువిమానవాః. ౧౫
ద్రవ్యస్వభావఇత్యేకే దృష్ట్వా యదభిముహ్యతి
స్తబ్ధాఙ్గదృష్టిస్తవసృజా గూఢోచ్ఛ్వాసశ్చమూర్ఛితః.

తా:—పృథివీజలములు రెండును తమోగుణ భూయిష్ఠములైనవి. రక్తమునందలి గంధము తమోగుణ భూయిష్ఠమైన పృథివికి సంబంధించినది కావున రక్తముయొక్క గంధము నాఘ్రాణించిన యెడల మనుజులు మూర్ఛనొందుదురు. ఈవ్యాధిని రక్తజమూర్ఛయని వచించెదరు.

పైన వివరించినటుల పార్థివములగు చంపకకుసుమాది గంధముల నాఘ్రాణించినపుడుకూడ మూర్ఛ జనించవలయునుగదా? అట్లుజనించుటలేదుకాబట్టి రక్తగతమైన గంధమునకుమాత్రమే మూర్ఛను గలిగించు స్వభావముగలదని కొందఱిమతముగనున్నది. భోజుడు రక్తదర్శనమువలననుకూడ మూర్ఛకలుగునని వచించెను. రక్తదర్శనమువలనను, రక్తగంధము నాఘ్రాణించుటవలనను జనించిన మూర్ఛయందు రోగి నిశ్చలములైన అవయవములును, నేత్రములును స్పష్టముగ తెలియని ఉచ్ఛ్వాసముగలవాడుగను నుండును.

విషమద్యజేమూర్ఛే

మూ. గుణాస్తీవ్రతరత్వేన స్థితాశ్చ విషమద్యయోః
తఏవ తస్మాత్తాభ్యాన్తు మోహౌస్యాతాంయథేరితౌ. ౧౬
మద్యేనవిలపన్శేతే నష్టవిభ్రాన్తమానసః
గాత్రాణి విక్షిపన్భూమౌ జరాం యావన్నయాతి తత్. ౧౭
వేపథు స్వప్న తృషా స్స్యుస్తమశ్చ విషమూర్ఛితే
వేదితవ్యంతీవ్రతరం యథాస్వం విషలక్షణైః. ౧౮

తా:—విషము మద్యము ఈరెంటియందును లఘు, రూక్ష, ఆశుకారి, విశద, వ్యవాయి, తీక్ష్ణ, వికాసి, సూక్ష్మ, ఉష్ణ, అనిర్దేశ్యరసము అనునీపదిగుణములు తీవ్రములుగనుండుటచే విషమద్యముల వలన మూర్ఛజనించుచుండును. విషముచే జనించినది విషజ మూర్ఛయనియు, మద్యముచే జనించినది. మద్యజ మూర్ఛయనియు నెరుంగవలయును. విషము స్వయముగ జీర్ణించునదికాదు కాబట్టి విష

మూర్ఛ తనంతటతాను శాంతి నొందదు. మద్యము స్వయముగ జీర్ణమగునది కావున మద్యము జీర్ణించిన వెంటనే మద్యజమూర్ఛ ఉపశమించును. మద్యజ మూర్ఛయందు అసంబంధముగ మాటలాడుట, జ్ఞానము నశించుట, మనస్సు విభ్రాంతినొందుట, శరీరావయవములను విదలించుట, ఈ లక్షణములు కలిగి మద్యము జీర్ణమగువరకు భూమిమీదపడియుండును. విషమువలన మూర్ఛనొందినవానికి వణకు, స్వప్నము, దప్పి, చీకటులు క్రమ్మినటులుండుట, ఈ లక్షణములు కలుగును. మఱియు విషముచేగలిగిన మూర్ఛలయందు ఆ యావిషములకు చెప్పియుండు లక్షణములనుబట్టి వ్యాధియొక్క తీవ్రత్వము నెఱుంగవలయును.

మూర్ఛా భ్రమ తన్ద్రా నిద్రాభేదానాహ

మూ. మూర్ఛాపిత్తతమఃప్రాయా రజఃపిత్తానిలాద్భ్రమః
తమోవాతకఫాత్తన్ద్రా నిద్రాశ్లేష్మతమోభవా. ౧౯

తా:—పిత్తము తమోగుణము వీని వలన మూర్ఛయు, రజోగుణము, పిత్తము, వాతము వీని వలన భ్రమయు, తమస్సు, వాతకఫములు వీనిచే తంద్రయు, శ్లేష్మము, తమోగుణము వీనిచే నిద్రయు జనించునని యెఱుంగవలయును.

మూ. చక్రవద్భ్రమతోగాత్రం భూమౌపతతి సర్వదా
భ్రమరోగ ఇతిజ్ఞేయో రజఃపిత్తానిలాత్మకః. ౨౦

తా:—చక్రముపై కూర్చుండినవానికివలె దృశ్యవస్తువులన్నియు గిరగిరతిరిగినటులగన్పట్టుట భూమిపైపడుట అను నీ లక్షణములుగలది భ్రమరోగమని యెఱుంగవలయును. ఇయ్యది రజోగుణము, పిత్తము, వాతము, వీనివలన జనించుచున్నది.

మూ. ఇన్ద్రియార్థేష్వసంవిత్తి గ్గౌరవం జృమ్భణం క్లమః
నిద్రార్తస్యేవ యస్యైతే తస్యతన్ద్రాం వినిర్దిశేత్. ౨౧

తా:—చక్షురాదీంద్రియములకు విషయగ్రహణశక్తి నశించుట, శరీరము బరువుగనుండుట, ఆవలింతలు కలుగుట, బడలిక ఈ లక్షణములన్నియు మేల్కొనియుండు సమయమున నిదురించబోవు వానికి కలిగినటుల కలిగెనేని దానిని తంద్రయని వచించెదరు.

మూ. యదాతుమనసిక్లాన్తే కర్మాత్మానః క్లమాన్వితాః
విషయేభ్యోనివర్తన్తే తదాస్వపితి మానవః. ౨౨

తా:—మనస్సు మిక్కిలి అలసట నొందినపుడు ఇంద్రియములు సయితము శ్రమనొందినవియై ఆయా యింద్రియములకు విషయములగు శబ్దాదులను గ్రహించక విముఖులగును. అట్టి సమయమున మానవునకు గలుగు అవస్థకు నిద్రయని పేరు,

సన్న్యాసలక్షణమ్

మూ. వాగ్దేహమనసాంచేష్టా మాక్షిప్యాతిబలామలాః
నన్న్యస్యన్త్యబలంజన్తుం ప్రాణాయతనమాశ్రితాః. ౧౩

స నా సన్న్యాససన్న్యస్తః కాష్ఠీభూతోమృతోపమః
ప్రాణైర్విముచ్యతేశీఘ్రం ముక్త్వాసద్యఃఫలాంక్రియామ్. ౧౪

తా:—మిక్కిలి బలవంతములగు వాతాదిదోషములు వాక్కు, దేహము, మనస్సు వీని వ్యాపారములను నిరోధించి ప్రాణాధారమైన హృదయమునందుజేరి దుర్బలుడగు మనుజుని మూర్ఛనొందించును. దీనికే సన్యాసమనిపేరు. ఇట్లు మూర్ఛితుడగు మనుజుడు నిశ్చేష్టుడై కొయ్యవలెను, మృతునివలెను నేలపైపడును. ఆసమయమున సూచీవ్యధనము మొదలగు సద్యఃఫలప్రదములగు చికిత్సలను జేయనియెడల మరణమునొందును.

సన్న్యాసాసాధ్యలక్షణమ్.

మూ. వాదిత్ర గీతానునయై రపూర్వై ర్విస్మాపనై ర్గుప్తఫలావఘుష్టైః
ఆభిఃక్రియాభిశ్చ నలబ్ధసంజ్ఞో సానాహలాలశ్చ నరశ్చ వర్జ్యః. ౧౫

తా—వివిధములగు వాద్యములు, సంగీతము, ఊరడించుట, అపూర్వములగు విషయములచే నాశ్చర్యమును కలిగించుట, దురదగొండి కాయలచే శరీరముపై రుద్దుట అను నీయుపాయములచే రోగికి స్మృతికలుగక కడుపుబ్బరము నోట జొల్లుకారుట ఈలక్షణములు కలిగెనేని అసాధ్యమని సన్న్యాసరోగిని చికిత్సచేయక విడువవలయును.

సన్న్యాసస్య మూర్ఛాదిభ్యో భేదమాహ.

మూ. దోషేషుమదమూర్ఛాయా గతవేగేషుదేహినామ్
స్వయమేవోపశామ్యన్తి సన్న్యాసోనౌషధైర్వినా. ౧౬

తా:—బలవంతములగు వాతాది దోషములు తమతమ వేగమునుజూపి శాంతించిన పిమ్మట మదమూర్ఛలు స్వయముగనే శాంతినొందును. సన్న్యాసరోగము మాత్రము ఔషధప్రయోగములేకనే శాంతినొందదు.

మూర్ఛాచికిత్సా.

మూ. సేకావగాహా మణయస్సహారా శ్శీతాఃప్రదేహా వ్యజనానిలాశ్చ
శీతానిపానానిచ గన్ధవన్తి సర్వాసుమూర్ఛా స్వనివారితాని. ౨౭

య:—చల్లనినీటిచే తడుపుట, చల్లనినీటిలో స్నానము చేయుట, మణులను హారములను ధరించుట, శీతలములగు చందనాద్యను లేపనములు, విసనకర్రలతో విసరించుకొనుట, శీతలములు, సుగంధములునగు పానీయములను త్రాగుట అను నీయుపచారములన్నియు సమస్తమూర్ఛలయందును చేయఁగును.

మూ. కోలమజ్జోషణోశీర కేసరం శీతవారిణా
పీతం మూర్ఛాం జయేల్లీఢా కృష్ణావా మధుసంయుతా. ౨౮

తా:—రేగుగింజలలోనిపప్పు, మిరియాలు, వట్టివేరు, నాగకేసరములు వీని చూర్ణమును చల్లని నీటితోకలిపి పానముచేసినను, పిప్పలిచూర్ణమును తేనెతోకలిపి సేవించినను మూర్ఛారోగము నశించును.

మూర్ఛాయాంమహౌషధాదిక్వాథః

మూ. మహౌషధామృతాద్రాక్షా పుష్కరగ్రన్థికోద్భవమ్
పిబే త్కణాయుతంక్వాథం మూర్ఛాయాఞ్చ మదేషుచ. ౨౯

తా:—శుంఠి, తిప్పతీగ, ద్రాక్ష, పుష్కరమూలము, మోడి వీని కషాయమునందు పిప్పలి చూర్ణమును కలిపి పానముచేసినయెడల మూర్ఛ, మదము అను రోగములు నశించును.

మూర్ఛాదిషు నారికేలామ్బ్వాది.

మూ. నారికేలామ్బునాపీతా స్సక్తవస్సమశర్కరాః
పిత్తహృత్కఫతృణ్మూర్ఛా భ్రమాదీన్ఘ్నన్తిదారుణాన్. ౩౦

తా:—పేలపిండియందు సమముగ చక్కెరనుచేర్చి టెంకాయ నీటితోకలిపి పానముచేసినయెడల పిత్తము, కఫజతృష్ణ, మూర్ఛ, భ్రమ ఇవి నశించును.

భ్రమరోగే శతావర్యాదిపయః.

మూ. శతావరీ బలామూల ద్రాక్షా సిద్ధం పయఃపిబేత్
ససితం భ్రమనాశాయ బీజంవాట్యాలకస్యచ. ౩౧

తా:—పిల్లిగడ్డలు, బలామూలము ద్రాక్ష వీనినిచేర్చి కాచబడిన పాలలో చక్కెరను కలిపి త్రాగినను బలాబీజములనుచేర్చి కాచబడిన పాలలో చక్కెరనుకలిపి త్రాగినను భ్రమరోగము నశించును.

భ్రమరోగే దురాలభాది కషాయః.

మూ. దురాలభా కషాయస్య ఘృతయుక్తస్య సేవనాత్
భ్రమశ్శామ్యతి గోవిన్దస్మరణాదివ పాతకమ్. ౩౨

తా:—దురదగొండివేళ్ళ కషాయమునందు ఘృతమును చేర్చి వేడిగనుండునపుడే త్రాగినయెడల గోవిందనామ స్మరణముచే పాతకము నశించునటుల భ్రమరోగము నశించును.

మదమూర్ఛాదిషుదినరాత్ర్యో ర్యోగమాహ

మూ. మధునాహన్త్యుపయుక్తా త్రిఫలారాత్రౌ గుడార్ద్రకంప్రాతః
సప్తాహాత్పథ్యభుజో మదమూర్ఛాకామలోన్మాదాన్. ౩౩

తా:—త్రిఫలాచూర్ణమునందు తేనెనుకలిపి రాత్రియందును, అల్లపుముక్కలను బెల్లమును కలిపి ప్రాతఃకాలమునను, యేడుదినములు సేవించుచు పథ్యములగు ఆహారములను భుజించుచుండిన యెడల మదము, మూర్ఛ, కామల, ఉన్మాదము ఈ వ్యాధులు నశించును.

మూర్ఛాదిషు స్విన్నామలకాది యోగః

మూ. స్విన్నమామలకంపిష్ట్వా ద్రాక్షయాసహ సంసృజేత్
విశ్వభేషజసంయుక్తం మధునాసహ లేహయేత్
తేనాస్యశామ్యతేమూర్ఛా కాసఃశ్వాస స్తథైవచ. ౩౪

తా:—ఆవిరిమీద నుడికించిన ఉశిరికపండ్లగుజ్జు, ద్రాక్ష, శుంఠిచూర్ణము వీనినన్నిటి నొకటిగమర్దించి తేనెనుకలిపి సేవించినయెడల మూర్ఛ, కాస, శ్వాస ఇవి నశించును.

మూర్ఛాదిషు ఘృతమ్ యోగతరఙ్గిణ్యాం

మూ. పథ్యాక్వాథేనసంసిద్ధం ఘృతం ధాత్రీరసేన వా
సర్పిఃకళ్యాణకంవాఽపి మదమూర్ఛాపహం పిబేత్. ౩౫

య:—కరక్కాయల కషాయముచే పరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన ఘృతమును గాని ఉశిరిక పండ్లరసముచే సిద్ధముచేయబడిన ఘృతమునుగాని, ఉన్మాద చికిత్సయందు చెప్పబోవు కళ్యాణఘృతమును గాని, మదము, మూర్ఛ ఈరోగములుగలవారు పానము చేయవలయును.

మూ. రక్తజాయాన్తుమూర్ఛాయాం హితశ్శీతక్రియావిధిః
మద్యజాయాం పిబేన్మద్యం నిద్రాంసేవేద్యథాసుఖమ్. ౩౯

తా:—రక్తజమూర్ఛయందు శీతలోపచారములను జేయవలయును. మద్యజ మూర్ఛయందు మద్యమును పానము చేయించి సుఖముగ నిదురించునటుల జేయవలయును.

మూ. విషజాయాం విషఘ్నాని భేజజాని ప్రదాపయేత్
అఞ్జనాన్యవపీడాంశ్చ ధూమాన్ప్రధమనానిచ. ౩౭

తా:—విషజమూర్ఛయందు తత్తద్విషహరములగు ఔషధముల నొసంగవలయును. మఱియు అంజనము, అవపీడననస్యము, ధూమపానము, ప్రధమననస్యము, మొదలగు చికిత్సలనుకూడ చేయవలయును.

మూ. సూచీభిస్తోదనంశస్తందాహఃపీడానఖాన్తరే
లుఞ్ఛనంనఖలోమ్నాఞ్చ దన్తైర్దశనమేవచ. ౩౮
ఆత్మగుప్తావఘర్షశ్చ హితస్తస్యావబోధనే
అణ్డయోర్ఘర్షణం చాపి హితమేతైర్విబోధనమ్. ౩౯
నాసావదనరోధేన నస్యైర్మరిచ నిర్మితైః
నరం జాగరయేన్మూర్ఛామా మూర్ఛితం మదమారుతైః. ౪౦

తా:—మదము, వాతవ్యాధి వీనిచే మూర్ఛితుడగు రోగికి సూదులతో గ్రుచ్చుట, గోళ్ళచిగుళ్ళయందు ఒత్తుట, కాల్చుట, గోళ్ళు, వెంట్రుకలు వీనిని లాగుట. దంతములతో కొరుకుట, దురదగొండి ఆకును రుద్దుట, వృషణములందు ఘర్షణము చేయుట, నోటిని ముక్కును మూయుట. మిరియాలచూర్ణముతో చేయబడిన నస్యమును ముక్కులోవేయుట అను నీయుపాయములచే ప్రబోధమును కలిగించవలెను.

మూర్ఛాయాం రససిందూరం.

మూ. కణా మధుయుతం సూతం మూర్ఛాయా మనుశీలయేత్
శీతసేకావగాహాది సర్వంవా పీడనం హితమ్. ౪౧

తా:—మూర్ఛారోగమునందు రససిందూరము పిప్పలీచూర్ణము తేనె వీని అనుపానముతో నొసంగవలయును. మఱియు శీతోదకముచే తడుపుట, శీతోదక స్నానము మొదలగు సమస్త శీతోపచారములును, శరీరావయవములను నొప్పి కలుగునటుల పిసుకుట అను నివి హితకరములుగ నుండును.

మూర్ఛాయాంపథ్యం.

మూ. జీర్ణా యవా లోహిత శాలయశ్చ కౌమ్భంహవి ర్ముద్గసతీనయూషః
ధన్వోద్భవా మాంసరసాశ్చ రాగాస్సఖాణ్డవా గవ్యపయస్సితాచ. ౪౨
పురాణకూష్మాణ్డ పటోల మోచ హారీతకీ దాడిమ నారికేలమ్
మధూక పుష్పాణిచ తణ్డులీయ ముపోదికాన్నానిలఘూనిచాపి. ౪౩
అత్యుచ్చశబ్దోఽద్భుతదర్శనఞ్చ గీతాని వాద్యాన్యపిచోత్కటాని
శ్రమః స్మృతిశ్చిన్తనమాత్మబోధో ధైర్యఞ్చ మూర్ఛాస్వితి పథ్యవర్గః
మూ. నాసాముఖద్వార మరున్నిరోధో విరేచనం ఛర్దనలఙ్ఘనాని
ఛాయానభోఽమ్బశ్శతధౌతసర్పి ర్మధూనితీక్ష్ణానిచ లాజమణ్డః. ౪౫

తా:—పాతయవలు, పాత యెఱ్ఱవడ్లు, నూఱు సంవత్సరములనాటి ఘృతము, పెసలు, బటానాలు వీని యూషములు, అడవి జంతువుల మాంసరసములు, రాగఖాణ్డవములు, ఆవుపాలు, చక్కెర, బూడిదగుమ్మడిపండు, పొట్లకాయ, అరటికాయలు, కరకపిందెలు, దానిమ్మపండ్లు, టెంకాయ, ఇప్పపూలు. చిఱ్ఱికూర, బచ్చలి, లఘువగు ఆహారములు, బిగ్గరగధ్వనిచేయుట, అద్భుతమును కలిగించు వస్తువులను చూచుట, మనోహరములైన గానము వాద్యము వీనిని వినుట, దేహపరిశ్రమ చేయుట, పూర్వవిషములను జ్ఞప్తికి తెచ్చుకొనుటయు ఆలోచించుటయు, ఆత్మవిచారము, ధైర్యము కలిగియుండుట, ముక్కు నోరు వీటినుండి వెడలు వాయువును నిరోధించుట, వమన విరేచనౌషధములను సేవించుట, ఉపవాసము. ఎల్లప్పుడు నీడనుండుట, వర్షోదకము, శతధౌతఘృతము, తీక్ష్ణములగు మద్యములు, లాజమండము అను నివి మూర్ఛారోగులకు హితకరములుగ నుండును.

మూర్ఛాయాం అపథ్యం.

మూ. తామ్బూలం పత్రశాకాని దన్తఘర్షణ మాతపమ్
విరుద్ధాన్యన్నపానాని వ్యవాయం స్వేదనంకటు
విణ్మూత్రవేగరోధఞ్చ తక్రం మూర్ఛామయీత్యజేత్. ౪౬

తా:—తాంబూలము, ఆకుకూరలు, దంతకాష్ఠముచే దంతధావనము చేసికొనుట. ఎండలో తిరుగుట, పరస్పర విరుద్ధములగు అన్నపానములు, మైథునము, స్వేదకర్మ, కటుపదార్థములు, మలమూత్రవేగములను నిరోధించుట, మజ్జిగ వీనిని మూర్ఛారోగి విడువవలయును.

పానాత్యయ పరమదపానాజీర్ణ పానవిభ్రమ నిదానమ్

మూ. యేవిషస్య గుణాః ప్రోక్తాస్తేచమద్యే ప్రతిష్ఠితాః
తేన మిథ్యోపయుక్తేన భవత్యుగ్రోమదాత్యయః. ౧

కిన్తుమద్యం స్వభావేన యథైవాన్నం తథాస్మృతమ్
అయుక్తియుక్తం రోగాయ యుక్తియుక్తం యథాఽమృతమ్. ౨

తా:—విషమునందుగల లఘుత్వాది గుణములన్నియు మద్యమునందునుగలవు. కావున మద్యమును శాస్త్రవిధినుల్లంఘించి ఉపయోగించినయెడల మిక్కిలి తీవ్రమైన మదాత్యయరోగము జనించును. మఱియు మద్యము స్వభావముచేతనే అన్నమువలె యుక్తియుక్తము (బలకాలాద్యనుగుణము) గనుపయోగింపబడినయెడల అమృతతుల్యముగనుండును. అట్లు కానిచో రోగములను కలిగించును.

మూ. శుద్ధకాయఃపిబేత్ప్రాత స్సోపదంశం పలద్వయమ్
మధ్యాహ్నేద్విగుణంతచ్చ స్నిగ్ధాహారేణ పాయయేత్. ౩
ప్రదోషేఽష్టపలం తద్వన్మాత్రామద్యరసాయనే
ఆరోగ్యం ధాతుసామ్యఞ్చ వహ్నికాన్తిబలప్రదమ్. ౪
అనేనవిధినాసేవ్యం మద్యం నిత్య మతన్ద్రితైః
బుద్ధ్యాదయోగుణాయావ దుల్లసన్తినిరత్యయాః
మాత్రా సా విహితా మద్యపానే రోగాయచాపరా. ౫

తా:—ప్రాతఃకాలమున మలోత్సర్జనాది కాల్యకృత్యములదీర్చికొని ఉపదంశము (నంజుడు)లతోడ రెండుపలముల మద్యమును త్రాగవలయును. మధ్యాహ్నమునందు స్నిగ్ధములగు ఆహారములతోడ నాలుగుపలముల మద్యమును త్రాగవలయును. సాయంకాలముకూడ ఆట్లే యెనిమిదిపలముల మద్యమును త్రాగవలయును. ఇట్లు విధివిహితముగనుపయోగింపబడిన మద్యము ఆరోగ్యకరముగను, ధాతుసామ్యమునుకలిగించునదిగను, అగ్నిదీప్తి, దేహకాంతి, బలము, వీని నొసంగునదిగనుఉండును. పై పరిమాణము నతిక్రమించకుండ నిరంతరమును మద్యమును సేవించుచుండినయెడల శారీరక మానసిక శక్తులు చక్కగ వికసించును. అటులగాక మాత్రనతిక్రమించినయెడల రోగమును కలిగించును.

మూ. లఘు తీక్ష్ణోష్ణ సూక్ష్మామ్ల వ్యవాయ్యాశుగమేవచ
రూక్షం వికాసి విశదం మద్యం దశగుణంస్మృతమ్. ౬
మద్యస్యామ్లస్వభావస్య చత్వారస్తు రసాఃస్మృతాః
మధురశ్చ కషాయశ్చ కటుక స్తిక్తఏవచ. ౭

తా:—లఘు, తీక్ష్ణ, ఉష్ణ, సూక్ష్మ. ఆమ్ల, వ్యవాయి, ఆశుకారి, రూక్ష, వికాసి, విశదములను పదిగుణములు మద్యమునందుండును. మద్యమునందు అమ్లరసము ప్రధానముగనుండినను మధుర, కషాయ, కటు, తిక్తములను నాలుగురసములును అనురసములుగ నుండును.

మూ. విషం ప్రాణిహరం తచ్చయుక్తియుక్తం రసాయనమ్
ప్రాణాః ప్రాణభృతామన్నం తదయుక్త్యా నిహన్త్యసూన్. ౮

తా:—విషము ప్రాణిహరమైనదైనను యుక్తియుక్తముగ నుపయోగింపబడినయెడల రసాయనమువలె హితమునుచేయును. అన్నము ప్రాణాధారమైనదైనను విధివిరుద్ధముగ నుపయోగించినయెడల విషతుల్యమైచంపును. అటులనే మద్యముయొక్క గుణదోషముల నెఱుంగవలయును.

మూ. మద్య ముష్ణం తథా తీక్ష్ణం సూక్ష్మం విశదమేవచ
రూక్షమాశుకరంచైవ వ్యవాయిచ వికాసిచ. ౯

తా:—ఉష్ణము, తీక్ష్ణము, సూక్ష్మము, విశదము, రూక్షము, ఆశుకారివ్యవాయి, వికాసి అనునీయెనిమిది గుణములు మాత్రమే మద్యమునందు గలవని సుశ్రుతాచార్యుల మతము.

మూ. ఔష్ణ్యాచ్ఛీతోపచారఞ్చ తైక్ష్ణ్యాద్ధన్తిమనోగతిమ్
విశత్యవయవాన్సౌక్ష్మ్యా ద్వైశద్యాత్కఫశుక్రనుత్. ౧౦
మారుతంకోపయేద్రౌక్ష్యా దాశుత్వాదాశుకారిచ
హర్షదఞ్చవ్యవాయిత్వా ద్వికాసిత్వాద్విసర్పతి. ౧౧
తదమ్లంరసతఃప్రోక్తం లఘుదీపనపాచనమ్
కేచిల్లవణవర్జ్యాంస్తు రసాంస్తత్రాదిశన్తిహి. ౧౨

తా:—మద్యము ఉష్ణగుణముచే శైత్యమును, తీక్ష్ణగుణముచే మనశ్శక్తిని, వైశద్యముచే కఫమును శుక్రమును పోగొట్టునదిగను, సూక్ష్మగుణముచే శరీరావయవముల యందు వ్యాపించునదిగను, రూక్షగుణముచే వాతమును ప్రకోపింపజేయునదిగను, ఆశుకారియగుటచే శీఘ్రముగ మోహాదులను గలిగించునదిగను, వ్యవాయిగుణముచే హర్షమును గలిగించునదిగను, వికాసిగుణముచే స్రోతస్సులయందు శీఘ్రముగ వ్యాపించునదిగను అమ్లరసముగలదగుటచే లఘువుగను, దీపనపాచనములను కలిగించునదిగను ఉండును.

విధినోపయుక్తస్యమద్యస్యఫలమాహ

మూ. విధినామాత్రయాకాలే హితైరన్నైర్యథాబలమ్
ప్రహృష్టో యఃపిబేన్మద్యం తస్యస్యా దమృతంయథా. ౧౩
స్నిగ్ధై స్తదన్నై ర్మాంసైశ్చ భక్ష్యైశ్చ సహసేవితమ్
భవేదాయుఃప్రకర్షాయ బలాయోపచయాయచ. ౧౪
కామ్యతా మనసస్తుష్టి స్తేజో విక్రమఏవచ
విధివత్సేవ్యమానేతు మద్యేసన్నిహితాగుణాః. ౧౫

తా:—మద్యమును విధిప్రకారముగను, హితాహారములతోడను సంతుష్టుడై మితముగ నుపయోగించినయెడల అమృతతుల్యముగనుండును. మఱియు స్నిగ్ధములగు ఆహారపదార్థములు, మాంసములు, భక్ష్యములు, వీనితోడ పైప్రకారము మద్యమును సేవించినయెడల ఆయువు, బలము, పుష్టి, కామేచ్ఛ, సంతుష్టి, తేజస్సు, పరాక్రమము ఇవి వృద్ధి యగును.

మద్యస్యప్రథమమదమాహ

మూ. బుద్ధిస్మృతిప్రీతికర స్సుఖశ్చ పానాన్న నిద్రా రతివర్ధనశ్చ
సంపారగీతస్వరవర్ధనశ్చ ప్రోక్తో౽తిరమ్యః ప్రథమోమదోహి. ౧౬

తా:—మద్యపానముచే జనించిన ప్రథమ మదము బుద్ధి, స్మృతి, ప్రీతి, సుఖము వీనిని కలిగించునదిగను, అన్నపానములు, నిద్ర, చదువుట, పాడుట వీనియందు ఆసక్తిని కలిగించునదిగను, కంఠస్వరము వృద్ధినొందించునదిగను, మిక్కిలి రమ్యముగను నుండును.

మద్యస్య ద్వితీయమదమాహ

మూ. అవ్యక్తబుద్ధిస్మృతివాగ్విచేష్ట స్సోన్మత్తలీలాకృతిరప్రశాన్తః
ఆలస్యనిద్రాభిహతోముహుశ్చ మద్యేనమత్తః పురుషోమదేన. ౧౭

తా:—మద్యపానముచేజనించిన ద్వితీయమదమునందు బుద్ధి, స్మృతి, వాక్కు, ఇవి అస్పష్టముగనుండుట, పిచ్చివానివలె వికృతచేష్టలును, వికృతాకారమును కలిగియుండుట, శాంతము లేకుండుట, పనులయందు అలసత్వము, మాటిమాటికి నిదురబోవుచుండుట అను నీ లక్షణములు గలుగును.

మద్యస్య తృతీయమదమాహ

మూ. గచ్ఛేదగమ్యాం నగురుంశ్చమన్యే త్ఖాదేదభక్ష్యాణిచ నష్టసంజ్ఞః
బ్రూయాచ్చ గుహ్యానిహృదిస్థితాని మదే తృతీయే పురుషో౽స్వతన్త్రః.

తా:—మద్యపానముచే జనించిన తృతీయమదమునందు మదపరవశుడై తాను పొందదగని స్త్రీలను పొందప్రయత్నించుట, పూజ్యులను అవమానముచేయుట, భుజించతగని వస్తువులను భుజించుట, మైమరచియుండుట, మనస్సునందుండు రహస్యములను వెల్లడించుట, అను నీలక్షణములు కలిగియుండును.

సుశ్రుతోక్తం చతుర్థమదమాహ

మూ. చతుర్థేతుమదేమూఢో భగ్నదార్వివనిష్క్రియః
కార్యాకార్యవిభాగాజ్ఞో మృతాదప్యపరోమృతః ౧౮

కో మదం తాదృశం గచ్ఛే దున్మాదమివచాపరమ్
బహుదోషమివామూఢః కాన్తారం స్వవశఃకృతీ. ౨౦

తా:—చతుర్థమదమునందు మనుజుడు విరిగిపడిన కొయ్యవలె నిశ్చేష్టుడగును, కార్యాకార్య వివేక శూన్యుడుగను మృతునివలెను పడియుండును.

తెలివిగలవాడెవడును ఉన్మాదమునుబోలు నీచతుర్థమదమును మూఢుడు క్రూరమృగములతో నిండియుండు మహారణ్యమును ప్రవేశించునటుల పొందనుద్యమింపడు.

మూ. శ్లైష్మికానిలప్రకృతేః స్నిగ్ధమాత్రోపసేవినః
పానం నబాధతేఽత్యర్థం విపరీతస్తు బాధతే. ౨౧

తా:—కఫవాత ప్రకృతి గలిగినట్టియు, ఎల్లపుడును స్నిగ్ధపదార్థములనే భుజించునట్టియు, మనుజుడు మద్యమును అధికముగ పానముచేసినను మదాత్యయాదివ్యాధులు బాధించనేరవు. ఇతరులను అతిమద్యపానము బాధించును.

అవిధిమద్యపానస్య వికారకారణత్వమాహ

మూ. నిర్భుక్తమేకాన్తత ఏవమద్యం నిషేవ్యమాణం మనుజేననిత్యమ్
ఆపాదయే త్కష్టతమాన్వికారా నాపాదయేచ్చాపి శరీరభేదమ్. ౨౨

తా:—ఆహారమును భుజించక కేవల మద్యమును పానముచేయుచున్నయెడల మిక్కిలి కష్టతరములగు వ్యాధులుకలిగి శరీరము నశించును.

మూ. క్రుద్ధేన భీతేన పిపాసితేన శోకాభితప్తేన బుభుక్షితేన
వ్యాయామభారాధ్వపరిక్షతేన వేగావరోధాభిహతేనవాఽపి. ౨౩

అత్యన్నభక్షావతతోదరేణ సాజీర్ణభుక్తేన తథాఽబలేన
ఉష్ణాభితప్తేనచ సేవ్యమానం కరోతిమద్యం వివిధాన్వికారాన్. ౨౪

తా:—కోపముగలవాడును, భీతినొందినవాడును. దప్పిగొన్నవాడును, దుఃఖపీడితుడును, ఆకలిగొన్నవాడును, దేహపరిశ్రమ త్రోవనడచుట వీనిచే బడలినవాడును, వేగధారణముచే శ్రమనొందినవాడును అతిభోజనముచే కడుపు పెరిగినవాడును, అన్నము జీర్ణముకాకమునుపే మరల భుజించినవాడును, బలహీనుడును, ఎండలో తిరిగినవాడును నగు వీరలు మద్యమును పానముచేసినయెడల నానావిధవికారములను పొందుదురు.

మద్యవికారా న్వివృణోతి.

మూ. పానాత్యయం పరమదం పానాజీర్ణ మథాపివా
పానవిభ్రమముగ్రఞ్చ తేషాంవక్ష్యామి లక్షణమ్. ౨౫

తా:—పానాత్యయము, పరమదము, పానాజీర్ణము, పానవిభ్రమమునని మద్యపానముచే జనించువ్యాధులు నాలుగు విధములుగ నుండును. వాని లక్షణములను వివరించెదను.

వాతిక మదాత్యయమాహ.

మూ. హిక్కా శ్వాస శిరఃకమ్ప పార్శ్వశూల ప్రజాగరైః
విద్యా ద్బహుప్రలాపస్య వాతప్రాయం మదాత్యయమ్. ౨౬

తా:—వాతికమదాత్యయమునందు ఎక్కిళ్ళు, శ్వాస, తలవణకుట, ప్రక్కలయందునొప్పి, నిదురబట్టకుండుట, అధికముగను అసంబద్ధముగను మాటలాడుట అను నీలక్షణములు కలుగును.

పైత్తిక మదాత్యయమాహ.

మూ. తృష్ణా దాహ జ్వర స్వేద మోహాతీసార విభ్రమైః
విద్యాద్ధరితవర్ణస్య పిత్తప్రాయం మదాత్యయమ్. ౨౭
జ్ఞేయానితత్ర భిషజానువినిశ్చితాని
పిత్తప్రకోపజనితానిచ లక్షణాని. ౨౮

తా:—దప్పి, తాపము, జ్వరము, చెమటపట్టుట, మోహము, అతిసారము, భ్రమము, శరీరముపచ్చగనుండుట అనునీలక్షణములుగలది పైత్తికమదాత్యయమని యెఱుంగవలయును.

శ్లైష్మికమదాత్యయమాహ

మూ. ఛర్ద్యరోచకహృల్లాస తన్ద్రాస్తైమిత్యగౌరవైః
విద్యాచ్ఛీతపరీతస్య కఫప్రాయంమదాత్యయమ్. ౨౯

తా:—వాంతి, అరుచి, ఒకరింత, కునికిపాటు, శరీరముపై తడిగుడ్డ కప్పినటులుండుట, శరీరము బరువుగనుండుట, చలిగలుగుట, ఈ లక్షణములుగలది శ్లైష్మిక మదాత్యయరోగమని యెఱుంగవలయును.

ద్విదోషజ త్రిదోషజ మదాత్యయమాహ

మూ. ద్విదోషసమ్భవైర్లిఙ్గై ర్విజ్ఞేయస్తు ద్విదోషజః
జ్ఞేయస్త్రిదోషజశ్చాపి సర్వలిఙ్గైర్మదాత్యయః. ౩౦

తా:—రెండేసి దోషలక్షణములతోగూడినది ద్విదోషజ మదాత్యయమనియు, త్రిదోష లక్షణములతోకూడినది సాన్నిపాతిక మదాత్యయమనియు ఎరుంగునది.

పరమదమాహ

మూ. శ్లేష్మ్రచ్ఛయోఽఙ్గగురుతా మధురాస్యతాచ
విణ్మూత్రసక్తి రథ తన్ద్రి రరోచకశ్చ
లిఙ్గం పరస్యతుమదస్య వదన్తి తజ్జ్ఞా
స్తృష్ణా రుజాశిరసి సన్ధిషు చాపిభేదః. 3౧

తా:—నాసాదిస్రోతస్సులయందు కఫమధికముగ స్రవించుట, శరీరము బరువుగనుండుట, నోరుతియ్యగనుండుట, మలమూత్రములబంధము, కునికిపాటు, అరుచి, దప్పి, శిరశ్శూల, అవయవసంధులు పగులకొట్టినటుల శిథిలములగుట, ఈ లక్షణములుగలది పరమదమని వైద్యులు వచించెదరు.

పానాజీర్ణమాహ

మూ. ఆధ్మానముగ్ర మథచోద్గిరణం విదాహః
పానేత్వజీర్ణ ముపగచ్ఛతి లక్షణాని. 3౨

తా:—కడుపు ఉబ్బరము, తేపులువచ్చుట, తాపము ఈలక్షణములు మద్యము జీర్ణముకాకుండునపుడు కలుగును. ఈవ్యాధిని పానాజీర్ణమని వచించెదరు.

పానవిభ్రమమాహ.

మూ. హృద్గాత్రభేదకఫసంస్రవకణ్ఠధూమ
మూర్ఛావమిజ్వరశిరోరుజనప్రదాహాః
ద్వేషస్సురాన్నవికృతేష్వపి తేషుతేషు
తం పానవిభ్రమ ముశన్త్యఖిలేనధీరాః. 33

తా:—హృదయము, శరీరము వీనియందు పోట్లు, నాసాది స్రోతస్సులనుండి కఫము స్రవించుట, కంఠమునుండి పొగవెడలినటులుండుట, మూర్ఛ, వాంతి, జ్వరము, తలనొప్పి, తలయందుమంట మద్యవిశేషములగు మైరేయాదులయందును, అన్నవికృతులగు లడ్డు మొదలగు పదార్థముల యందును ద్వేషముకలుగుట ఈలక్షణములుగలది పానవిభ్రమమని వృద్ధవైద్యులు వచించెదరు.

మదాత్యయాసాధ్యలక్షణమాహ.

మూ. హీనోత్తరోష మతిశీత మమన్దదాహమ్
తైలప్రభాస్య మతిపానహతం త్యజేత్తు
జిహ్వౌష్ఠదన్తమసితం త్వథవాఽపినీలమ్
పీతేచయస్యనయనే రుధిరప్రభేచ. 3౪

తా:—పైపెదవి వ్రేలాడుచుండుట, శరీరము పైభాగమున చల్లగనుండుట, శరీరములోపల తాపము కలుగుట, నోటియందు నూనెపూసినటులుండుట, నాలుక, పెదవులు, దంతములు ఇవి నల్లగగాని నీలవర్ణముగగాని ఉండుట, కన్నులు పచ్చగగాని ఎఱ్ఱగగాని ఉండుట ఈలక్షణములు మదాత్యయరోగికి కలిగినయెడల అసాధ్యమని చికిత్సచేయక విడువవలయును.

మదాత్యయస్య ఉపద్రవానాహ.

మూ. హిక్కా జ్వరో వమథు వేపథు పార్శ్వశూలాః
కాసభ్రమావపిచ పానహతంభజన్తే. 3౫

తా:—మదాత్యయ రోగమునందు ఎక్కిళ్ళు, జ్వరము, వాంతి, వణకు, పార్శ్వశూల, కాస, భ్రమ అను నీయుపద్రవములు జనించినయెడల కష్టసాధ్యమని జేజ్జటాచార్యులు వచించెను. మఱియు ధ్వంసకము, విక్షేపకము అను రెండు మదాత్యవ్యాధులు ఈ క్రిందివిధమున చరకమునందు చెప్పబడియున్నవి. "విచ్ఛిన్నమద్యస్సహసా యోఽతిమద్యంనిషేవతే ధ్వంసోవిక్షేపకశ్చైవ రోగస్తస్యోపజాయతే॥ శ్లేష్మప్రసేకః కణ్ఠాస్యశోషశ్శబ్దాసహిష్ణుతా తన్ద్రానిద్రాభియోగశ్చ జ్ఞేయం ధ్వంసకలక్షణమ్॥హృత్కణ్ఠరోధస్సమ్మోహశ్ఛర్ది రఙ్గరుజాజ్వరః తృష్ణాకాసశ్శిరశ్శూల మేతద్విక్షేపలక్షణమ్॥"

చ. చి. స్థా. అ. 24

మద్యపానముచే గలిగినమత్తు (కైపు) కొంచెము తగ్గిన వెంటనే మరల మద్యమును అధికముగపానముచేసినయెడల ధ్వంసక విక్షేపకము లనబడు రెండువ్యాధులు జనించును. ఆ రెంటిలో నాసాది స్రోతస్సులనుండి కఫము స్రవించుట, కంఠము నోరు ఎండిపోవుట, శబ్దమును వినజాలకుండుట, కునికిపాటు, అతినిద్ర ఈ లక్షణములుగలది ధ్వంసకమనియు, హృదయము కంఠము ఇవి అడచికొనియుండుట, మూర్ఛ, వాంతి, ఒడలునొప్పులు, జ్వరము, దప్పి, కాస, తలనొప్పి, ఈ లక్షణములుగలది

విక్షేపకమనియు ఎరుంగవలయును. "తయోఃకర్మచికిత్సాచ వాతికే యన్మదాత్యయే॥" చ. చి. స్థా. అ. 24 అను ప్రమాణము ననుసరించి ఈ రెండువ్యాధులకును వాతిక మదాత్యయమునకు చెప్పిన చికిత్సలనే చేయవలయును.

పానాత్యయాదీనాంచికిత్సా

మూ. మద్యంసౌవర్చలవ్యోషయుక్తం కిఞ్చిజ్జలాన్వితమ్
జీర్ణమద్యాయ దాతవ్యం వాతపానాత్యయాపహమ్. ౩౬

తా:—వాతికపానాత్యయ రోగమునందు సౌవర్చలవణము, త్రికటుకములు వీని చూర్ణమును, కొంచెము నీటిని మద్యమునందుచేర్చి మొదట త్రాగినమద్యముకొంచెము జీర్ణించిన పిమ్మట త్రాగించవలయును.

మూ. శుక్తంసౌవర్చలం శృఙ్గీ త్ర్యూషణార్ద్రికదీప్యకైః
మద్యంపీత్వా జయత్యుగ్రం పవనోత్థం మదాత్యయమ్. ౩౭

తా:—శుక్తమును, సౌవర్చలవణము, కర్కాటకశృంగి, త్రికటుకములు, అల్లము, ఓమము వీని చూర్ణములను మద్యమునందుకలిపి పానముచేసినయెడల వాతిక మదాత్యయరోగము నశించును.

పిత్తపానాత్యయచికిత్సా.

మూ. పిత్తపానాత్యయేపేయం వటశృఙ్గం హిమామ్బునా
సశర్కరం పునర్మద్యం పిబే త్కిఞ్చిజ్జలాన్వితమ్. ౩౮

తా:—మఱ్ఱిమూడల కొసలను కల్కముగగాని చూర్ణముగగాని చేసి చల్లని నీటితోకలిపి త్రాగినను, మద్యమునందు కొంచెము జలమును చక్కెరను కలిపి త్రాగినను పైత్తిక మదాత్యయము నశించును.

మూ. క్షుద్రామలక ఖర్జూర పరూషక హిమంపిబేత్
సితావిమిశ్రితం పీతం పానాత్యయ వికారనుత్. ౩౯

తా:—వాకుడువేళ్ళు, ఉశిరికవరుగు, ఖర్జూరపుపండ్లు, చిట్టీతపండ్లు వీని శీతకషాయమునందు చక్కెరనుకలిపి పానముచేసినయెడల పైత్తిక మదాత్యయరోగము నశించును.

కఫపానాత్యయచికిత్సా.

మూ. పానాత్యయే కఫోద్ధేతు తత్పీత్వో ల్లేఖనంచరేత్
యథాబలం లఙ్ఘనఞ్చ దీపనీయౌషధానిచ. ౪౦

తా:—కఫజమదాత్యయమునందు మద్యముచేతనే వమనముచేయించి బలానుసారముగ లంఘనముచేయించవలయును. మఱియు అగ్నిదీప్తికరములగు ఔషధముల నొసంగవలయును.

కఫజమదాత్యయే అష్టాఙ్గలవణమ్.

మూ. సౌవర్చల మజాజీచ వృక్షామ్లం సామ్లవేతసమ్
త్వగేలామరిచార్ధాంశం శర్కరాభాగయోజితమ్. ౪౧

ఏతల్లవణ మష్టాఙ్గ మగ్నిసన్దీపనంపరమ్
మదాత్యయే కఫోత్థేతు దద్యాత్స్రోతో విశోధనమ్. ౪౨

తా:—సౌవర్చలలవణము, జిలకర, చింతపండు, పుల్లప్రబ్బలి, చక్కెర, వీనిని ఒక్కొక్క భాగముగను, లవంగపట్ట, యాలకులు, మిరియాలు వీనిని ప్రత్యేకము అర్ధభాగముగను గ్రహించి చూర్ణించి శ్లేష్మజ మదాత్యయమునందొసంగినయెడల అగ్నిదీప్తిని గలిగించి స్రోతస్సులను శుద్ధిచేయును.

సర్వజేపానాత్యయే.

మూ. సర్వజే సర్వమేవేదం ప్రయోక్తవ్యంచికిత్సితమ్
అభిఃక్రియాభిస్సిద్ధాభి శ్శాన్తిం యాతి మదాత్యయః. ౪౩

తా:—త్రిదోషజమదాత్యయమునందు వాతజాది మదాత్యయములకు ప్రత్యేకముగ చెప్పబడిన చికిత్సలనన్నిటిని చేసినయెడల శాంతి నొందును. మఱియు మూర్ఛా ప్రకరణమునందు చెప్పబడిన విధమున రాత్రులయందు త్రిఫలాచూర్ణమును తేనెతోడను, ప్రాతఃకాలమున అల్లమును బెల్లమును కలిపియు నేడుదినములు సేవించుచు పథ్యాహారములను భుజించుచుండినయెడల మదాత్యయము, మూర్ఛ, కామల, ఉన్మాదము ఇవి నశించును.

మూ. దుఃస్పర్శేన సముస్తేన ముస్తపర్పటకేనవా
జలంముస్తైశ్శృతంవాఽపి దద్యా ద్దోషవిపాచనమ్. ౪౪
ఏతదేవచపానీయం సర్వత్రాపి మదాత్యయే
నిరత్యయంపీయమానం పిపాసాజ్వరనాశనమ్. ౪౫

తా:—మదాత్యయమునందు దురదగొండివేళ్ళు, తుంగగడ్డలు, వీని కషాయమునుగాని, తుంగగడ్డలు, పర్పాటకము వీని కషాయమునుగాని, కేవలము తుంగగడ్డల కషాయమునుగాని ఒసంగినయెడల దోషములు పచనములగును. ఈ కషాయములు సమస్తమదాత్యయములందును ఉపయోగించనగును. పైద్రవ్యముల కషాయమును వెంటవెంట త్రాగించుచుండినయెడల దప్పితోగూడిన జ్వరము నశించును.

పానాత్యయే చవ్యాదిచూర్ణమ్

మూ. చవ్యంసౌవర్చలంహిఙ్గు పూరకం విశ్వదీప్యకమ్
చూర్ణంమద్యేనపాతవ్యం పానాత్యయరుజాపహమ్. ౪౬

తా.—చవ్యము, సౌవర్చలవణము, పొంగించిన ఇంగువ, మాదీఫలకేసరములు, శుంఠి, ఓమము వీని చూర్ణమును మద్యములో కలిపి సేవించినయెడల పానాత్యయరోగము శమించును.

మద్యవికారే ఖర్జూరాదిమన్థః

మూ. మన్థః ఖర్జూరమృద్వీకా వృక్షామ్లామ్లికదాడిమైః
సపరూషైస్సామలకై ర్యుక్తోమద్యవికారనుత్. ౪౭

తా:—ఖర్జూరపు పండ్లు, ద్రాక్షపండ్లు, పుల్లప్రబ్బలి, చింతపండు, దానిమ్మపండు, చిట్టీత పండ్లు, ఉశిరికపండ్లు వీనినన్నిటిని నాలుగురెట్ల నీటియందునైచి పిసికి వడియగట్టి అందు పేలపిండిని కలిపిన నయ్యది మంథమనబడును. ఈ మంథమును పానము చేసినయెడల మదాత్యయరోగము నశించును. "ద్రవేణాలోడితాస్సక్తవః మన్థః" ద్రవములతో కలిపిన పేలపిండి మంథమని బృందమాధవమునందు చెప్పబడియున్నది.

పానాత్యయే మథితయోగః.

మూ. మథితంగోదధిసహితం తైలం కర్పూరసమ్మిశ్రమ్
ఆస్వాద్యపీతమాశు క్షపయతి పానాత్యయంరోగమ్. ౪౮

తా:—ఆవుపెరుగు, తిలతైలము, పచ్చకర్పూరము, వీనినన్నింటినొకపాత్రయందు చేర్చి బాగుగ చిలికి కొంచెము కొంచెముగ నోటియందుంచుకొని చప్పరించి మ్రింగుచుండినయెడల మదాత్యయరోగము నశించును.

పానాత్యయేశతావరీపునర్నవాసర్పిః.

మూ. శతావరీరసక్షీర యష్టికల్కైః శృతం ఘృతమ్
పునర్నవా క్వాథయుతం పానాత్యయ మపోహతి. ౪౯

తా:—అతిమధుర కల్కము ఒకభాగము, గోఘృతము నాలుగుభాగములు, శతావరీరసము, ఆవుపాలు, పునర్నవా కషాయము ఇవి నాలుగేసి భాగములు, వీని నన్నిటి నొకటిగజేర్చి ఘృతపక్వముగ కాచి వడియగట్టి బలానుసారముగ పానము చేసినయెడల పానాత్యయరోగము నశించును.

మద్యగంధనాశక కట్ఫలాదిఘృతమ్.

మూ. కట్ఫలముస్తగుడూచీమాషైఃక్రమవివర్ధితైశ్చ తత్సర్వమ్
ఘృతముదితం మాషఘృతం హన్యాద్గన్ధం సురాభవంసపది. ౫౦

తా:—కాయఫలము ఒకభాగము, తుంగగడ్డలు రెండుభాగములు. తిప్పతీగ మూడుభాగములు, మినుములు నాలుగుభాగములు. వీనిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఘృతమును ఘృతమునకు నాలుగింతలు నీరునుచేర్చి ఘృతపక్వముగ కాచి వడియగట్టి బలానుసారముగ పానముచేసినయెడల మద్యపానమువలన జనించిన దుర్గంధము వెంటనే నశించును. దీనికి మాషఘృతమనియు పేరుగలదు.

మద్యపానస్యోపాయమాహ

మూ. మద్యంపీత్వా యదివాతత్క్షణ మవలిహ్యాశర్కరాం సఘృతామ్
మదయతి నజాతు మద్యం మనాగపి ప్రథితవీర్యమపి. ౫౧

తా:—మద్యపానముచేసినవెంటనే నేతిలో చక్కెరనుకలిపి తినినయెడల ఎంత వీర్యవంతమైనమద్యమైనను మత్తును కలిగించనేరదు.

పానాత్యయావధిమాహ

మూ. అహాని సప్త చాష్టౌవా నృణాం పానాత్యయస్స్మృతః
పానంహి మజ్జతేఽజీర్ణ మతఊర్ధ్వం విమార్గగమ్
పానాజీర్ణవినాశాయ కుర్యాత్కఫహరంవిధిమ్. ౫౨

తా:—మదాత్యయరోగము ఏడెనిమిది దినములవరకు బాధించుచుండును. అతిమద్యపానమువలన అజీర్ణము జనించి దోషములు ఊర్ధ్వముఖములగును. కాబట్టి పానాజీర్ణమునందు కఫహరములైన చికిత్సలను చేయవలయును.

పూగమదప్రతీకారః

మూ. పూగాన్మదం ప్రశమయ త్యచిరేణజన్తో
రాఘ్రాయశఙ్ఖరజసః ప్రబలస్యగన్ధమ్
పానేనవా శిశిరపుష్కరిణీజలస్య
సంసేవితై రితి హితై ర్వ్యజనానిలైశ్చ. ౫౩

తా:—వక్కలవలన జనించిన మదము (సొక్కు) నందు శంఖచూర్ణమును బాగుగ నాఘ్రాణించినను, మఱియు చల్లని పుష్కరిణీ జలమును పానము చేసినను, విసనకఱ్ఱలచే విసరుట మొదలగు శైత్యోపచారములను చేయించుకొనినను శమించును.

కోద్రవధత్తూరప్రతీకారః

మూ. కూష్మాణ్డరస స్సగుడశ్శమయతి మదమాశుకోద్రవజమ్
ధత్తూరజఞ్చదుగ్ధం సశర్కరం పానయోగేన. ౫౪

తా:—బూడిదగుమ్మడికాయ రసమునందు బెల్లమును కలిపి పానముచేయించినయెడల కోద్రవముల (ఆళ్ళ) వలనగలిగిన మదము శమించును. పాలలో చక్కెరనుగలిపి పానముచేయించినయెడల ఉమ్మెత్తవలన గలిగిన మదము నశించును.

మదాత్యయే కజ్జలీయోగః.

మూ. ధాత్రీస్వరసనిపీతా రసగన్ధకకజ్జలీ సితాసహితా
హరతి మదాత్యయరోగా న్గరుత్మానివోరగాన్సహసా. ౫౫

తా:—రసగంధకముల కజ్జలి, చక్కెర వీనిని ఉసిరికపండ్ల రసమునందుకలిపి త్రాగినయెడల గరుత్మంతుడు సర్పములను హరించునటుల మదాత్యయ రోగమును హరించును.

మదాత్యయే పథ్యాపథ్యమ్.

మూ. గోధూమ యవ ముద్గాశ్చ మాష షష్టిక శాలయః
తణ్డులీయం పటోలఞ్చ దక్ష బర్హి శశామిషమ్
శీతామ్బు చన్దనం స్నానం సేవ్యమేత న్మదాత్యయే. ౫౬

స్వేదోఽఞ్జనం ధూమపానం నావనం దన్తఘర్షణమ్
తామ్బూలఞ్చాప్యపథ్యంస్యాన్మదాత్యయవికారిణామ్. ౫౭

తా:—గోధుమలు, యవలు, పెసలు, మినుములు, షష్టికధాన్యము, శాలిధాన్యము, చిర్రికూర, పొట్లకాయ, కోడి, నెమలి, కుందేలు వీని మాంసములు, శీతోదకము, చందనము, స్నానము అనునివి మదాత్యయరోగమునందు హితకరములు.

స్వేదనము, అంజనము, ధూమపానము, నస్యము, దంతకాష్ఠములచే దంతధావనము, తాంబూలము ఇవి మదాత్యయరోగులకు-అపథ్యములుగ నుండును,

దాహనిదానమ్.

మూ, తీక్ష్ణముష్ణం పిబన్మద్యం దాహం ప్రాప్నోతి మానవః
దాహస్సప్తవిధః ప్రోక్తో వైద్యశాస్త్రప్రకల్పితః. ౧

తా:—తీక్ష్ణములగు మద్యములను పానముచేయుటవలన దాహరోగము జనించును. కావున మదాత్యయరోగానంతరము దాహరోగము చెప్పబడుచున్నది. ఇయ్యది మద్యజ, పిత్తజ, తృష్ణానిరోధజ, కోష్ఠజ, ధాతుక్షయజ, క్షతజ, మర్మాభిఘాతజములను భేదములచే యేడు విధములుగనుండును.

మద్యజదాహమాహ

మూ. త్వచంప్రాప్తస్సపానోష్మా పిత్తరక్తాభిమూర్ఛితః
దాహం ప్రకురుతేఘోరం పిత్తవత్త్రభేషజమ్. ౨

తా:—మద్యపానమువలన ప్రకోపమునొందిన ఉష్ణము రక్తము పిత్తము వీనిచే నభివృద్ధి నొంది చర్మము నాశ్రయించి క్రూరమైన తాపమును గలిగించును. ఈ వ్యాధిని మద్యజ దాహరోగమనియెదరు. ఈ వ్యాధియందు పిత్తహరములైన చికిత్సలను చేయవలయును.

రక్తజదాహమాహ

మూ. కృత్స్నదేహానుగం పిత్తముద్రిక్తం దహతి ధ్రువమ్
సముష్యతే చోష్యతేవా తామ్రాభ స్తామ్రలోచనః
లోహగన్ధాఙ్గవదనో వహ్నినేవావకీర్యతే. 3

తా:—సర్వశరీరవ్యాపియగు రక్తము ప్రకోపము నొంది శరీరమును దహించును. అట్టి సమయమున నిప్పుసెగను ఉన్నటుల తాపముగలుగుట, శరీరములోపలిభాగము పీల్చబడినటులుండుట, శరీరము కన్నులుఇవి ఎఱ్ఱగనుండుట, శరీరమునుండియు నోటినుండియు ఇనుము వాసనవంటి వాసనవెడలుట, శరీరముపై నిప్పులు చల్లినటులుండుట, ఈ లక్షణములు జనించును. దీనిని రక్తజదాహరోగమనియెదరు.

పిత్తజదాహమాహ

మూ. పిత్తజ్వరసమః పిత్తాత్సచాప్యస్యవిధి స్మృతః. ౪

తా:—పిత్తజ దాహరోగము పిత్తజ్వర లక్షణములు కలిగియుండునుకాబట్టి దీనియందు పిత్తజ్వర చికిత్సలను చేయవలయును.

తృష్ణానిరోధజ దాహమాహ

మూ. తృష్ణానిరోధాదబ్ధాతౌ క్షీణే తేజస్సముద్ధతమ్
సబాహ్యాభ్యన్తరం దేహం ప్రదహేన్మన్దచేతసః
సంశుష్కగలతాల్వోష్ఠో జిహ్వాంనిష్కృష్య వేపతే. ౫

తా:—దప్పిని నిరోధించుటవలన శరీరమునందలి ద్రవధాతువు క్షీణించును. అందువలన ఉష్ణము అధికమై శరీరములోపలను వెలుపలను వ్యాపించి శరీరమును దహింపజేయును. ఈ వ్యాధిగల మనుజుడు ఎండినకంఠము, దౌడలు పెదవులు గలవాడై నాలుకను చాచి వణకుచుండును,

కోష్ఠజ దాహమాహ.

మూ. అసృజాపూర్ణకోష్ఠస్య దాహోన్యస్స్యా త్సుదుస్సహః. ౬

తా:—శస్త్రప్రహారాదులచే కోష్ఠాంగములకు దెబ్బతగిలి కోష్ఠము రక్తముచేనిండినపుడు దుస్సాధ్యమైన దాహరోగము జనించును, దీనిని కోష్ఠజ దాహమనియెదరు. కోష్ఠాంగములనగా "స్థానాన్యామాగ్నిపక్వానాం మూత్రస్యరుధిరస్యచ హృదుణ్డుకః పుప్ఫుసశ్చ కోష్ఠఇత్యభిధీయతే". ఆమాశయము, యకృత్తు, పక్వాశయము, మూత్రాశయము, ప్లీహము, హృదయము, ఉండుకము, శ్వాసకోశము అనునివి యని యెరుంగవలయును;

ధాతుక్షయజదాహమాహ.

మూ. ధాతుక్షయోత్థో యోదాహ స్తేన మూర్ఛాతృషాన్వితః
క్షామస్వరః క్రియాహీన స్ససీదేద్భృశపీడితః. ౭

తా:—రసాదిధాతువులు క్షీణించుటవలన కలిగిన దాహరోగమునందు మనుజుడు మూర్ఛ, దప్పి, హీనస్వరము ఈలక్షణములు గలిగి నిశ్చేష్టుడై మిక్కిలి బాధనొంది మృతినొందును.

క్షతజదాహమాహ

మూ. క్షతజోఽనశ్నతశ్చాన్నం శోచతోవాఽప్యనేకధా
తేనాఙ్గం దహ్యతేఽత్యర్థం తృష్ణామూర్ఛాప్రలాపవాన్. ౮

తా:—గాయము తగిలినవాడు ఉపవాసముచేసినను, మిక్కిలి దుఃఖించినను, శరీరమునందు తాపముకలుగును. దీనిని క్షతజమను దాహరోగమనియెదరు. ఈవ్యాధియందు దప్పి, మూర్ఛ, అసంబద్ధముగ మాటలాడుట అను లక్షణములు కలుగును,

మర్మాభిఘాతజదాహమాహ,

మూ. మర్మాభిఘాతజోఽప్యస్తి సోఽసాధ్యస్సప్తమోమతః
సర్వాపవవివర్జ్యాస్స్యు శ్శీతగాత్రేషు దేహిషు. ౯

తా:—మర్మస్థానములయందు అభిఘాతము కలిగినయెడల ఏడవదియగు మర్మాభిఘాతజమనెడు దాహరోగము జనించును. పూర్వోక్త దాహరోగము లన్నిటియందును శరీరముయొక్క పైభాగమున చల్లగను లోపల తాపముగను నుండెనేని చికిత్స చేయక విడువవలయును.

దాహచికిత్సా

మూ. దాహేఽతిశిశిరంతోయం క్రియాకార్యాసుశీతలా
సర్వాఙ్గే చన్దనాలేప శ్చన్ద్రికస్తూరికాయుతః. ౧౦

తా:—దాహరోగముగలవానికి స్నానపానములందు చల్లని నీటిని ఉపయోగించుట, విసరుట మొదలగు శీతలోపచారములను, పచ్చకర్పూరము, కస్తూరి వీనితో కలిసిన చందనమును శరీరమునందంతట అనులేపనము అనునీచికిత్సలను చేయవలయును.

మూ. శీత నీరజలేపోవా ధారాగారనివేశనమ్
సహజస్నేహసోత్సాహ ముగ్ధమఞ్జులలాపినామ్
బాలకానాం సమాశ్లేష స్తాపంనిర్వాపయే జ్జవాత్. ౧౧

ఉశీరాగారశయనం తాలవృన్తానువర్తనమ్
సాహిత్యసరసావాణీ కవీనాం తాపహృత్త్రియమ్. ౧౨

తా:—తామరమొదలగు పుష్పకల్కమును శరీరమునకు లేపనముచేసికొనుట, ధారాగృహమునందుండుట, స్వాభావికమైనప్రేమను, ఉత్సాహమునుకలిగి మృదుమధురముగ మాటలాడుచుండు బాలుర నాలింగనముచేసికొనుట అను నీయుపాయములచే దాహరోగము వెంటనే శమించును. మఱియు వట్టివేళ్ళ తడికలు కట్టియుండు గృహమునందు వసించుట, విసనకర్రలచేవిసరించుకొనుట, సాహిత్యముతోడ రసవంతములైన కావ్యములను వినుట అను సీమూడును దాహరోగమును పోగొట్టును.

మూ. ఉత్తుఙ్గకుచసంసర్గివీణానాం హరిణీదృశామ్
గాయనం సుకుమారీణాం దాహ ముత్సాదయే ద్ద్రుతమ్
రసౌషధసముద్భూతే తాపేఽపి సకలంహితమ్. ౧౩

తా:—సుకుమారాంగులగు యువతుల వీణా గానశ్రవణమువలన దాహరోగములు నశించును. పైనచెప్పిన శీతలోపచారములనన్నిటిని రసతాపమునందును చేయవగును.

మూ. పానీయామలకంద్రాక్షా నాలికేరేక్షుశర్కరాః
సేవనాయహితా స్తాపే కోమలంమూత్రలంఫలమ్. ౧౪

తణ్డులీయకమూలాని ధాన్యజీరకజంపయః
తులసీస్వరసంటజ్కం తాపేఽపి రసజేహితమ్. ౧౫

తా:—చల్లనినీరు, ఉశిరికపండ్లు, ద్రాక్షపండ్లు, లేతటెంకాయనీరు, చెఱకురసము, చక్కెర, మూత్రమును వృద్ధిచేయు కర్బూజ (దోస) మొదలగుపండు, చిట్టివేళ్ళకషాయము, ధనియాలు; జీలకర వీని శీతకషాయము, వీనినిగాని పాతికకర్షము తులసీస్వరసమునుగాని సేవించినయెడల రసతాపము నశించును.

మూ. ఫలినీ లోధ్ర సేవ్యామ్బు హేమపత్రం కుటంనటమ్
కాలీయకరసోపేతం దాహే శస్తం ప్రలేపనమ్. ౧౬

తా.—ప్రేంకణము, లొద్దుగపట్ట, వట్టివేరు, కురువేరు, నాగకేసరాలు, ఆకుపత్రి, భద్రముస్తలు, వీనిని పీతచందనోదకముతో నూరి శరీరమునకు లేపము చేసినయెడల దాహరోగము నశించును.

మూ. హ్రీబేరపద్మకోశీర చన్దనక్షోదవారిణా
సంపూర్ణమవగాహేత ద్రోణీం దాహార్దితోనరః. ౧౭

తా:—కురువేరు, పద్మకాష్ఠము, వట్టివేరు, చందనము వీనిచూర్ణమును కలిపిననీటిని కూర్చుండుటకు విశాలమైన పాత్రలోబోసి ఆనీటియందు దాహరోగముగల మనుజుని కంఠమువరకు మునుగునటుల కూర్చుండబెట్టిన దాహరోగము శమించును.

మూ. ప్రాతఃపర్యుషితం ధాన్యసలిలం సితయాయుతమ్
అన్తర్దాహం హరేత్పీతం దుఃఖందుర్గార్చనం యథా. ౧౮

తా:—ధనియాల శీతకషాయమునందు చక్కెరనుచేర్చి ప్రాతఃకాలముననే త్రాగినయెడల అంతర్దాహము దుర్గాపూజవలన దు.ఖము పోవునటుల నశించును.

మూ. సశర్కరం సేద్ధుశైలం శీతమమ్భుః పిబే న్నరః
తృష్ణానిరోధజందాహం హన్తి తోయమివానలమ్. ౧౮

తా:—చక్కెర, పచ్చకర్పూరము, శిలాజతు భస్మము వీనిని చల్లని నీటియందుకలిపి పానము చేసినయెడల తృష్ణానిరోధజ దాహరోగము నశించును.

మూ. ధాన్యాకధాత్రీవాసానాం ద్రాక్షాపర్పటయోర్హిమః
రక్తపిత్తం జ్వరం దాహం తృష్ణాం శోషఞ్చ నాశయేత్. ౧౯

తా:—ధనియాలు, ఉశిరికవరుగు, అడ్డసరపాకు, ద్రాక్ష, పర్పాటకము, వీని శీతకషాయము రక్తపిత్తము, జ్వరము, తాపము, దప్పి, శోష, వీనిని పోగొట్టును.

మూ. పీత్వా వేణుత్వచఃక్వాథం సక్షౌద్రం శిశిరం నరః
రక్తసమ్పూర్ణకోష్ఠోత్థం దాహం జయతిదుస్తరమ్. ౨౦

తా:—వెదురు పై శాటచు కషాయముబెట్టి చల్లార్చి అందు తేనెనుచేర్చి త్రాగినయెడల కోష్ఠమునిండ రక్తము చేరుటవలన జనించు దాసారోగము నశించును.

సక్తుమన్థః శార్ఙ్గధరాత్.

మూ. ప్లావితైశ్శీతనీరేణ సఘృతై ర్యవసక్తుభిః
నాతిసాన్ద్రద్రవై ర్మన్థ స్తృష్ణాదాహాస్రపిత్తహా. ౨౧

తా:—యవల పేలపిండిని చల్లనినీటియందువైచి కొంచెము నేతినికలిపి మిక్కిలి పలచగను మిక్కిలి చిక్కగను కాకుండ మంథము సిద్ధముచేసి పానముచేసినయెడల దప్పి, దాహరోగము, పిత్తము ఇవి నశించును.

దశసారమోదకః

మూ. యష్టీ ధాత్రీఫలం ద్రాక్షా ఏలా చన్దన వాలకమ్
మధూకపుష్పం ఖర్జూరం దాడిమం పేషయేత్సమమ్. ౨౨

సర్వతుల్యా సితా యోజ్యా పలార్ధం భక్షయేత్సదా
దశసారమిదంఖ్యాతం సర్వపిత్తవికారనుత్. ౨౩

తా:—అతిమధురము, ఉశిరికవరుగు, ద్రాక్ష, ఏలకులు, చందనము, కురువేరు, ఇప్పపూలు, ఖర్జూరపుపండ్లు, దానిమ్మపండ్లు వీనిని సమభాగములుగగ్రహించి అన్నిటిని ఒకటిగ చూర్ణించి లేక ముద్దచేసి అన్నిటికి సమముగ చక్కెరనుచేర్చి అర్ధపల ప్రమాణముగల మోదకములుచేసి భుజించినయెడల సమస్తపిత్తవికారములును, దాహరోగములును నశించును. దీనిని దశసార మోదకమని యెదరు.

మృతసఞ్జీవనీవటికా

మూ. యష్టీమధు లవఙ్గఞ్చ శిలావల్కం తృటి స్తథా
సహస్రభావనాఃకార్యా నవతణ్డులవారిణా. ౨౪
యామమాత్రం దృఢంమర్ద్యం వటికా కోలసమ్మితా
కృష్ణకార్పాసనీరేణ తృష్ణాదాహజ్వరాఞ్జయేత్. ౨౫
మూర్ఛాభ్రమోగ్రరోగఞ్చ వాన్తిం పిత్తఞ్చ నాశయేత్
మృతసఞ్జీవనీనామ్నా పూజ్యపాదై రుదీరితా. ౨౬

తా:—అతిమధురము, లవంగాలు. రాతినారభస్మము, ఏలకులు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి కొత్తబియ్యపు కడుగుతో వేయిభావనలుచేసి మర్దించి రేగుపండంత మాత్రలుచేసి నల్లప్రత్తిఆకురసము లేక వేరు కషాయము అనుపానముతో సేవించినయెడల దప్పి, దాహరోగము, జ్వరము, మూర్ఛ, భ్రమ వాంతి, పిత్తము ఇవి నశించును. ఇయ్యది పూజ్యపాదమహర్షి చే చెప్పబడినమృతసంజీవనీవటి.

చన్దనాదిచూర్ణమ్.

మూ. చన్దనోశీరకుష్ఠాబ్ద ధాత్రీచోరకముత్పలమ్
మధుకం మధుపుష్పఞ్చ ద్రాక్షా ఖర్జూరకం తథా. ౨౭
చూర్ణం కృతం సమసితం ప్రాతశ్శీతామ్బునా పిబేత్
రక్తపిత్తం తథాశ్వాసం పైత్యం గుల్మం సముద్ధరేత్. ౨౮
అఙ్గదాహం శిరోదాహం శిరోవిభ్రమమేవచ
కామలాఞ్చ ప్రమేహాంశ్చ పిత్తజ్వరవినాశనమ్
చన్దనాద్యమిదంచూర్ణం పూజ్యపాదేనభాషితమ్. ౨౯

తా:—చందనము, పట్టివేరు, కోష్ఠు, తుంగగడ్డలు, ఉశిరికవరుగు, చోర యను సుగంధద్రవ్యము కలువగడ్డ, అతిమధురము, ఇప్పపూలు, ద్రాక్ష, ఖర్జూరపుపండ్లు. వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ చక్కెరను చేర్చి శీతోదకానుపానముచే ప్రాతఃకాలముననే సేవించినయెడల రక్తపిత్తము, శ్వాస, పైత్యము, గుల్మము, ఒడలు మంటలు, శిరోదాహము, శిరోభ్రమణము, కామల, ప్రమేహములు, పిత్తజ్వరము ఇవినశించును. దీనిని చందనాది చూర్ణమనియెదరు. ఇయ్యది పూజ్యపాదులచే చెప్పబడినది.

ఖర్జూరాదిచూర్ణమ్.

మూ. ఖర్జూరామలబీజాని పిప్పలీచ శిలాజతు
ఏలా మధుక పాషాణ చన్దనోర్వారుబీజకమ్. ౩౦

ధాన్యాకం శర్కరాయుక్తం పాతవ్యం జ్యేష్ఠవారిణా
అఙ్గదాహం లిఙ్గదాహం గుదవఙ్క్షణ శుక్రజమ్. ౩౧
శర్కరాశ్మరిశూలఘ్నం వృష్యం బలకరం పరమ్
నాశయే న్మూత్రరోగాంశ్చ తథా శుక్రభవానపి
శర్కరాసహితంయష్టీకషాయం ప్రపిబేత్తదా. ౩౨

తా:—ఖర్జూరపుపండ్లు, ఉశిరికగింజలు, పిప్పళ్ళు, శిలాజతు, ఏలకులు, అతిమధురము, కొండపిండివేళ్ళు, చందనము, దోసగింజలు, ధనియాలు, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి చూర్ణమునకు సమముగ చక్కెరను కలిపి తండులోదకానుపానముతో సేవించినయెడల అంగదాహము, లింగదాహము, గుదము వంక్షణము శుక్రవహనాడులు వీనియందు కలుగు మంట, శర్కరాశ్మరి, శూల, మూత్రరోగములు, శుక్రదోషములు ఇవినశించును. వీర్యవృద్ధి, బలము, ఇవి కలుగును. మఱియు దాహరోగముగలవారు అతిమధురకషాయమునందు చక్కెరను కలిపి పానముచేయుచుండవలయును.

మూ. అయినితమ్బిని ఖేలనలాలసే మధురవాణి నికామమదాలసే
వపుషి దాహనతాం విహితంహితం హిమహిమాంశుజలై రనులేపనమ్.

తా:—చల్లనినీటితో చందనము నరగదీసి ఆచందనమునందు సచ్చకర్పూరమును, కురువేరును కలిపి, శరీరమునకు లేపనముచేసినయెడల దాహరోగముగలవారికి హితముగనుండును.

మూ. సహస్రధౌతేనఘృతేనదిగ్ధదేహస్యదాహః కృశతాం బిభర్తి
అన్యాఙ్గనాసఙ్గమసాదరస్య స్వీయేషుదారేషు యథాఽభిలాషః. ౩౪

తా:—ఒకపాత్రమునందు చల్లనినీటినిపోసి అందు నేతిని వైచి బాగుగచిలికి ఆనీటిని పారబోయుచు మరల వేరే జలమునుబోయుచు చిలుకుచు ఇటుల వేయిపర్యాయములుజేసినయెడల నయ్యది సహస్రధౌతఘృతమనబడును. ఈ ఘృతమును దాహరోగముచే పీడింపబడిన మనుజుని శరీరమునకు లేపముచేసినయెడల పరాంగనాసక్తులగు పురుషులకు తమ భార్యలయందు ప్రేమ నశించు చందమున దాహరోగము నశించును.

మూ. తృడ్దాహమోహాః ప్రశమంప్రయాన్తి నిమ్బప్రవాలోత్థితఫేనలేపాత్
యథా నరాణాంధనినాంధనాని సమాగమా ద్వారవిలాసినీనామ్. ౩౫

తా:—వేపచిగుళ్ళనునూరి నీటిలోకలిపి చిలికి అందుండి వెడలు నురుగును శరీరముపై పూసినయెడల వేశ్యాసంగమముచే ధనవంతుల ధనము నశించువిధమున దప్పి, దాహము, మోహము ఈ రోగములునశించును.

కుశాద్యతైలఘృతే.

మూ. కుశాదిశాలిపర్ణీయ జీవకర్షభసాధితమ్
తైలం ఘృతంవా దాహఘ్నం వాతపిత్తవినాశనమ్. ౩౬

తా:—తృణపంచమూలములు, లఘుపంచమూలములు లేక విదారి గంధాదిగణము వీని కషాయము, జీవనీయగణకల్కము, వీనిచే పరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన తైలమునుగాని ఘృతమునుగాని శరీరమునకు పూసినయెడల దాహరోగము, వాతపిత్తములు నశించును. విదారిగంధాదిగణము అనగా శాలిపర్ణి, విదారి, సహదేవి, విశ్వదేవా, శ్వదంష్ట్రి, పృథక్పర్ణీ, శతావరీ, శారిబా, కృష్ణశారిబా, జీవకం, ఋషభకం, మహాసహా, క్షుద్రసహా, బృహతీద్వయమ్, పునర్నవా, ఏరండమూలమ్, హంసపది, వృశ్చికాళి, ఋషభీ, అను నివి.

మూ. శాఖాశ్రయాం యథాన్యాయం రోహిణీంవ్యధయేచ్ఛిరామ్
రక్తజాతస్తతోదాహః ప్రశామ్యతి నసంశయః. ౩౭

తా:—శాఖల (భుజముల) యందుండు రోహిణియను శిరనువ్యథనము చేసినయెడల రక్తజ దాహరోగము నశించును.

మూ. ధాతుక్షయోత్థదాహన్తు జయేదిష్టార్థసాధనైః
క్షీరమాంసరసాహారై ర్వృధినోక్తైనతత్రచ. ౩౮

తా:—ధాతుక్షయజ దాహరోగమునందు రోగికి అభీష్టములగు క్షీరము మాంసరసము మున్నగు ధాతువర్ధకములగు నాహారముల నొసంగవలయును.

మూ. పిత్తజ్వరహరస్సర్వః పిత్తదాహే విధిర్మతః
ఔదుమ్బరస్యనిర్యాస స్సితయాదాహనాశనః
ఛిన్నాసారస్సితాయుక్తః పిత్తజ్వరనిషూదనః. ౩౯

తా:—పిత్తజ దాహరోగమునందు పిత్తజ్వరమునందు చెప్పబడిన చికిత్సలనన్నిటిని జేయవలయును. మఱియు అత్తిచెట్టుబంకను చూర్ణించి చక్కెరతోకలిపి సేవించినయెడల దాహరోగము నశించును. మఱియు తిప్పసత్తును చక్కెరతోకలిపి సేవించినను దాహము పిత్తజ్వరము ఇవినశించును.

రసాదిగుటికా రసరత్నప్రదీపాత్

మూ. రసబలిఘనసారచన్దనానాం సనలదసేవ్యపయోదజీవనానామ్.
అపహారతి గుటీముఖస్థితేయం సకలసముత్థితదాహ మశ్రమేణ ౪౦

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, పచ్చకర్పూరము, చందనము, పచ్చనివర్ణముగల వట్టివేరు, వట్టివేరు, తుంగముస్తలు, కురువేరు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి నీటిచే మర్దించి గుటికలు చేసి నోటనుంచుకొని రసమును మ్రింగుచుండినయెడల దాహరోగములన్నియు నశించును.

జీర్ణజ్వరచికిత్సయందు జెప్పబడిన చంద్రకళారసమునుకూడ దాహరోగములం దొసంగవలయును.

దాహరోగే పథ్యాపథ్యమ్.

మూ. శాలయ ష్షష్టికా ముద్గా మసూరా శ్చణకా యవాః
ధన్వమాంసరసా లాజా మణ్డో వై సక్తవ స్సితా. ౪౧
శతధౌతఘృతందుగ్ధం నవనీతంపయోభవమ్
కూష్మాణ్డాం కర్కటీమోచం పనసం స్వాదుదాడిమమ్. ౪౨
పటోలం ఖర్జురం తుమ్బా బిమ్బా ద్రాక్షా కసేరుకమ్
ఇతిదాహవతాంన్యాణాం పథ్యవర్గఉదాహృతః ౪౪
వ్యాయామమాతపం తక్రం తామ్బూలం మధు రామఠమ్
వ్యవాయఃకటుతిక్తోష్ణం దాహవాన్పరివర్జయేత్. ౪౩

తా:—శాలిధాన్యము, షష్టికధాన్యము, పెసలు, చిరుశనగలు, శనగలు, యవలు, జాంగలజంతువుల మాంస రసము, లాజమండము, పేలపిండి, చక్కెర, శతధౌతఘృతము, పాలు, పాలలోనుండి తీసిన వెన్న, బూడిదగుమ్మడికాయ, దోసకాయలు, అరటికాయలు, పనసకాయలు, తియ్యదానిమ్మ, పొట్లకాయలు, ఖర్జూరపుపండ్లు, సొరకాయలు, దొండకాయలు, ద్రాక్ష, పక్కెరగడ్డలు ఇవి దాహరోగముగలవారలకు హితకరములుగ నుండును. శరీరపరిశ్రమ, ఎండలోనుండుట, మజ్జిగ, తాంబూలము, తేనె, ఇంగువ, మైథునము, కారము చేదుగల వస్తువులు, ఉష్ణపదార్థములు వీనిని దాహరోగముగల మనుజుడు వర్జించవలయును.

ఉన్మాదనిదానమ్.

మూ. మదయన్త్యుద్గతాదోషా యస్మా దున్మార్గమాశ్రితాః
మానసోఽయమతోవ్యాధి రున్మాదఇతికీర్తితః ౧

ఏకైకశస్సర్వశశ్చ దోషైరత్యర్థమూర్ఛితైః
మానసేనచదుఃఖేన స పఞ్చవిధ ఉచ్యతే. ౨
విషాద్భవతిషష్ఠశ్చ యథాస్వం తత్రభేషజమ్
సచాప్రవృద్ధస్తరుణో మదసంజ్ఞాం బిభర్తి చ. ౩

తా:—ప్రకోపించిన దోషములు ఊర్ధ్వమార్గమున సంచరించుచు జ్ఞానవహనాడుల నాశ్రయించి మనస్సును భ్రమింపజేయును. అందుచే నీ వ్యాధిని ఉన్మాదమని వచించెదరు. ఈ వ్యాధి వాతపిత్తశ్లేష్మములచేతను సన్నిపాతముచేతను మనోవ్యధచేతను విషదోషముచేతను జనించుటవలన ఆరువిధములగుచున్నది. ఈ వ్యాధి వృద్ధిబొందక తరుణావస్థయందున్నపుడు మదమను సంజ్ఞనుపొందును. దోషజన్యములగు ఉన్మాదములను, తత్తద్దోషహర చికిత్సలచేతను విషోన్మాదమును విషహర చికిత్సలచేతను శమింపచేయవలయును.

ఉన్మాదపూర్వరూపమ్

మూ. భయోద్వేగౌ తమశ్శోషో గాత్రాణామపకర్షణమ్
మృత్యూత్సాహోఽరుచిశ్చాన్నే స్వప్నేష్వమ్బుషుమజ్జనమ్. ౪
వాయునోన్మాదనంచైవ భ్రమక్లమగతస్యచ
యస్యస్యాదచిరేణైవ మున్మాదం సోఽపిగచ్ఛతి. ౫

తా:—భయము, కలవరము, చీకటిలోనుండినటులుండుట, శోష, శరీరదౌర్బల్యము, చావునందిచ్ఛ, అన్నమునందరుచి, నీటిలో మునిగినటుల స్వప్నము గాంచుట, గాలి తగిలినపుడు ఉన్మాదము జనించుట, భ్రమ, క్లమము ఈ లక్షణములు ఉన్మాదరోగమునకు పూర్వరూపములని యెఱుంగవలెను.

ఉన్మాదకారణసమ్ప్రాప్తి

మూ. విరుద్ధదుష్టాశుచిభోజనాని ప్రధర్షణం దేవగురుద్విజానామ్
ఉన్మాదహేతు ర్భయహర్షపూర్వో మనోభిఘాతో విషమాశ్చచేష్టాః
తైరల్పసత్త్వస్య మలాఃప్రదుష్టా బుద్ధేర్నివాసం హృదయంప్రదూష్య
స్రోతాంస్యధిష్ఠాయ మనోవహాని ప్రమోహయన్త్యాశు నరస్యచేతః. ౬

తా:—విరుద్ధములును, దుష్టములును అపరిశుద్ధములునునగు పదార్థములను భుజించుట, దేవతలు, గురువులు, బ్రాహ్మణులు వీరిని అవమానించుట, భయము, సంతోషము వీనిచే మనోభిఘాతము కలుగుట, విషమములగు అవయవచేష్టలు అనునీ కారణములచేత దుష్టములైన వాతాదిదోషములు అల్పసత్త్వముగల మనుజునియొక్క బుద్ధికిస్థానమైన హృదయమును చెరచి మనోవహములగు స్రోతస్సులయందు వ్యాపించి మనస్సును మోహము నొందించును. దీనిని ఉన్మాదరోగమనియెదరు.

ఉన్మాదసామాన్యలక్షణమ్.

మూ. ధీవిభ్రమ స్సత్త్వపరిప్లవశ్చ పర్యాకులాదృష్టి రధీరతాచ
అబద్ధవాక్త్వం హృదయఞ్చశూన్యం సామాన్యమున్మాదగదస్య లిఙ్గమ్.

తా:—బుద్ధిభ్రంశము, మనశ్చాంచల్యము. దృష్టి నిలకడలేకుండుట, పిరికితనము, అసంబద్ధముగ మాటలాడుట, హృదయము శూన్యముగ నుండుట ఇవన్నియు ఉన్మాదరోగమునందు సామాన్యలక్షణములుగ నుండును.

వాతోన్మాదలక్షణమాహ.

మూ. రూక్షాల్పశీతాన్నవిరేకధాతుక్షయోపవాసై రనిలఃప్రవృద్ధః
చిన్తాదిదుష్టం హృదయం ప్రదూష్య బుద్ధింస్మృతించాప్యుపహన్తిశీఘ్రమ్.
అస్థానహాసస్మితనృత్యగీత వాద్యాఙ్గనిక్షేపణ రోదనాని
పారుష్యకార్శ్యారుణవర్ణతాచ జీర్ణే బలఞ్చానిలజస్య రూపమ్. ౧౦

తా:—రూక్షములును, శీతలములును నగు పదార్థములను భుజించుట, అల్పముగ భుజించుట, అధికముగ విరేచనములగుట, రసాది ధాతువులు క్షీణించుట, ఉపవాసముచేయుట అను నీ కారణముల వలన వాతము వృద్ధిపొంది చింత మొదలగు వానిచే దుష్టమైన హృదయమును చెరచి బుద్ధిని జ్ఞాపకశక్తిని శీఘ్రముగ నశింపజేసి వాతోన్మాదమను వ్యాధిని గలిగించును. నవ్వతగనిచోట నవ్వుట, చిరునగవు, నృత్యము, పాడుట, వాద్యములను వాయించునటుల చేష్టలుచేయుట, అవయవములను విదలించుట, ఏడ్చుట, శరీరము గరుకుగనుండుట, కృశించుట, ఎఱ్ఱగనుండుట, ఆహారము జీర్ణించినపుడు వ్యాధి ప్రకోపించుట అను లక్షణములు గలది వాతోన్మాదమని యెఱుంగవలయును.

పిత్తోన్మాదలక్షణమాహ.

మూ. అజీర్ణకట్వమ్లవిదాహ్యశీతై ర్భోజ్యైశ్చితం పిత్తముదీర్ణవేగమ్
ఉన్మాదమత్యుగ్రమనాత్మకస్య హృదిస్థితం పూర్వవదాశు కుర్యాత్ ౧౧
అమర్షసంరమ్భ విసగ్నభావా స్సన్తర్జనాభి ద్రవణౌష్ణ్యరోషాః
ప్రచ్ఛాయశీతాన్నజలాభిలాషాః పీతాచభాః పిత్తకృతస్యలిఙ్గమ్. ౧౨

తా:—అజీర్ణకరములును, కారము పులుసు అధికముగ కలిగినట్టివియు, విదాహకరములును ఉష్ణములును నగు పదార్థములను భుజించుటవలన ప్రకోపించిన పిత్తము మనోనిగ్రహములేని మనుజుని యొక్క హృదయమును చేరి మనోవహస్రోతస్సులను వ్యాపించి ఉన్మాదరోగమును కలిగించును. దీనిని పిత్తజోన్మాదమనియెదరు.

ఈవ్యాధియందు ఓర్పులేకుండుట, ఆర్భాటములు చేయుట, వస్త్రములను విడచివేయుట; భయపెట్టుట, పరుగెత్తుట, శరీరము వేడిగనుండుట, కారణములేకనే కోపముగలుగుట; నీడయందును, చల్లనియన్నమునందును, చల్లని నీటియందును కోరిక గలుగుట, శరీరము పసుపువర్ణము గలిగియుండుట, ఈ లక్షణములు జనించును.

కఫోన్మాదలక్షణమాహ.

మూ. సమ్పూరణైర్మన్దవిచేష్టితస్య సోష్మాకఫోమర్మణిసమ్ప్రవృద్ధః
బుద్ధింస్మృతిం చాప్యుపహన్తి చిత్తంప్రమోహయన్సఞ్జనయేద్వికారమ్.
వాక్చేష్టితం మన్దమరోచకశ్చ నారీవివిక్తప్రియతాచనిద్రా
ఛర్దిశ్చలాలాచ బలఞ్చభుక్తే నఖాదిశౌక్ల్యఞ్చకఫాత్మకేస్యాత్ ౧౪

తా:—తృప్తికరములగు ఆహారములను భుజించుచు కరీర పరిశ్రమచేయనివారికి కఫము దుష్టమై పిత్తముతోగూడి హృదయమునందుచేరి బుద్ధిని జానశక్తిని నశింపజేసి మనస్సును మోహింపజేసి ఉన్మాదమును కలిగించును. దీనిని కఫజోన్మాదమనియెదరు. ఈ వ్యాధియందు మెల్లగమాటలాడుట, అరుచి, స్త్రీలయందును ఏకాంతవాసమునందును కోరికగలుగుట, అతినిద్ర, వాంతి. నోట జొల్లుకారుట, భుజించినవెంటనే ఉన్మాదము అధికమగుట, నఖములు, చర్మము, మూత్రము మొదలగునవి తెల్లగనుండుట అను లక్షణములు కలుగును;

సాన్నిపాతికోన్మాదమాహ

మూ. యస్సన్నిపాతఃప్రభవోఽతిఘోర స్సర్వైస్సమస్తైరపిహేతుభిస్స్యాత్
సర్వాణిరూపాణిబిభర్తితాదృగ్విరుద్ధభైషజ్యవిధిర్వివర్జ్యః ౧౫

తా:—వాతాదిదోషములు మూడును తమతమ కారణములచేత ప్రకోపమునొంది మిక్కిలి భయంకరమైన ఉన్మాదవ్యాధిని గలిగించుచున్నవి. ఈవ్యాధిని సన్నిపాతజోన్మాదమనియెదరు. ఈ వ్యాధియందు వాతజాద్యున్మాదములకు ప్రత్యేకముగ జెప్పబడిన లక్షణములన్నియుయుండును. ఈ వ్యాధివిరుద్ధోపక్రమమగుటవలన చికిత్సచేయక విడువవలెను.

మనోదుఃఖజోన్మాదమాహ

మూ. చోరైర్నరేన్ద్రపురుషైరరిభిస్తథాఽన్యై
ర్విత్రాసితస్య ధనబాన్ధవ నంక్షుద్వా
గాఢంక్షతేమనసిచ ప్రియయా రిరంసో
ర్జాయేతచోత్కటతరోమనసోవికారః
చిత్రంబ్రవీతిచ మనోనుగతం విసంజ్ఞో
గాయత్యథోహసతి రోదితిచాతి మూఢః. ౧౬

తా:—దొంగలు, రాజభటులు, శత్రువులు మొదలగువారివలన భయముకలుగుట, ధనము, బంధువులు నశించుట, తాను రమించదలచిన స్త్రీ లభించకపోవుట, అను నీ కారణములవలన మనస్సునకు అభిఘాతముగలిగి క్రూరమైన ఉన్మాదరోగము జనించును. దీనిని మనోభిఘాతజ (శోకజ) ఉన్మాదమనియెదరు. ఈ వ్యాధియందు చిత్రముగ మాటలాడుట, రహస్యములను వెల్లడిచేయుట, విపరీతజ్ఞానముకలుగుట, పాడుట, నవ్వుట, ఏడ్చుట, మూఢచిత్తుడగుట ఈ లక్షణములు కలుగును.

విషజోన్మాదమాహ

మూ. రక్తేక్షణో హతబలేన్ద్రియ భా స్సుదీనః
శ్యావాననో విషకృతేన భవే ద్విసంజ్ఞః. ౧౭

తా:—విషజోన్మాదమునందు కన్నులెఱ్ఱగనుండుట, దేహబలము, ఇంద్రియబలము, దేహకాంతి ఇవి నశించుట, దీనత్వము, ముఖము నల్లగనగుట, నిశ్చేష్టుడగుట అను నీలక్షణములు కలుగును.

ఉన్మాదాసాధ్యలక్షణమాహ.

మూ. అవాఙ్ముఖశ్చోన్ముఖోవా క్షీణమాంసబలోనరః
జాగరూకో హ్యసన్దేహ మున్మాదేన వినశ్యతి. ౧౮

తా:—ఎల్లప్పుడు తలవంచుకొనిగాని తలను పైకిఎత్తికొనిగాని ఉండుట, బలము మాంసము క్షీణించుట, నిదురపట్టకుండుట అను ఈ లక్షణములుగల ఉన్మాదరోగి నిస్సంశయముగ మృతినొందును.

ఉన్మాదచికిత్సా.

మూ. ఆశ్వాసయే త్సుహృద్వాక్యై ర్బ్రూయా దిష్టవినాశనమ్
దర్శయే దద్భుతంకర్మ తాడయేచ్చ కశాదిభిః ౧౯

సుబద్ధం విజనేగేహే త్రాసయేదహిభి ర్ధియా
బద్ధంసర్షపతైలాక్తం న్యసేదుత్తానమాతపే. ౨౦

కపికచ్ఛ్వాఽథవా తప్త లోహతైలజలైః స్పృశేత్
వస్త్రాపిధానేకూపేవా సతతఞ్చ నివేశయేత్
సతతం ధూపయేచ్చైనం గోమాంసైశ్చ సుపూతిభిః. ౨౧

తా:—ఉన్మాదరోగిని మిత్రవచనములచే నూరడించుట, రోగియొక్క పుత్రాదులు నశించిరని చెప్పుట, రోగి దేనిని కోరి ఉన్మత్తుడయ్యెనో అయ్యది నశించినదని చెప్పుట లేక "తస్యతత్స

"దృశప్రాప్తిః" అను వాగ్భటప్రమాణము ననుసరించి రోగి కోరిన వస్తువునంటి వస్తువు నొసంగుట, అద్భుతములగు కార్యములను చూపించుట, కొరడాదెబ్బలు కొట్టుట, కాళ్ళుచేతులను కట్టి మనుష్యులులేని గృహమునందుంచుట, పాములను చూపి భయపెట్టుట, ఆవనూనెను శరీరమునకు పూసి కాలుసేతులు కట్టి ఎండలో వెల్లకిలపరుండబెట్టుట, దురదగొండి ఆకు, కాల్చిన ఇనుపకమ్మి, కాగిన నూనె, తెర్లుచుండు నీళ్ళు వీనిని శరీరమునకు తగులునటుల చేయుట, లోతుగ గుంటను త్రవ్వి దానియందు వస్త్రములను పరచి బావివలె చేసి అందు రోగిని ఉంచి పైన వస్త్రముతో చేయబడిన అనగా చీకటిగా నుండునటులను పైనుంచి కొంచెము గాలిపోవుటకు వీలగునటులను చేసి మూతవేయుట, కుళ్లిన గోమాంసముచే ధూపమువేయుట మొదలగు ఉపాయములచే చికిత్సించవలయును.

మూ. కామశోకభయక్రోధ హర్షేర్ష్యాలోభసమ్భవాన్
పరస్పరప్రతిద్వన్ద్వై రేభిరేవ శమం నయేత్. ౧౨

తా:—కామము, శోకము, భయము, క్రోధము, హర్షము, ఈర్ష్య లోభము అను నీకారణములవలన జనించిన ఉన్మాదములను పరస్పర విరుద్ధములైన పై కామాదులచేతనే అనగా కామముచే గలిగిన ఉన్మాదమును శోకభయాదులచేతను, శోకభయాదులచేగలిగిన ఉన్మాదమును కామాదులచేతను ఉపశమింపజేయవలయును.

మూ. జలాగ్నిద్రుమశైలేభ్యో విషమేభ్యశ్చ తం సదా
రక్షే దున్మాదినశ్చైవ సద్యఃప్రాణహరంహి తత్. ౧౩

తా:—ఉన్మాదరోగిని జలప్రవేశము, అగ్నియందుపడుట, చెట్లను ఎక్కుట, కొండలనెక్కుట, మిట్టపల్లములగుచోటుల తిరుగుట మొదలగు సద్యః ప్రాణహరములగు అపాయములు కలుగకుండ రక్షించుచుండవలయును.

మూ. యచ్చోపదేక్ష్యతేకిఞ్చి దపస్మారే చికిత్సితమ్
ఉన్మాదేతచ్చకర్తవ్యం సామాన్యాద్దోషదూష్యయోః. ౧౪

తా:—ఉన్మాదరోగమునకును అపస్మారరోగమునకును దోషదూష్యములు సమానముగనుండును. కాబట్టి అపస్మారమునందు చెప్పబోవు చికిత్సలనుకూడ ఉన్మాదమునందును చేయదగును.

మూ. వాతికేస్నేహపానంప్రా గ్విరేకఃపిత్తసమ్భవే
కఫజే వమనంకార్యం పరోవస్త్యాదికఃక్రమః ౧౫

స్నేహాదినాక్రమేణాఽఽదా వున్మాదిన ముపాచరేత్
వస్తిభిఃస్నేహకల్కైశ్చ నిరూహైః స్వేదనాఞ్జనైః ౧౬

తా:—వాతజోన్మాదమునందు స్నేహపానమును, పిత్తజోన్మాదమునందు విరేచనమును కఫజోన్మాదమునందు వమనమును చేయించుటచే శోధనముగావించి పిమ్మట స్నేహపానము, వస్తి, స్నేహయుక్తములగు కల్కములు,నిరూహవస్తి, స్వేదనము, అంజనము మొదలగు చికిత్సలను చేయవలయును.

బ్రాహ్మ్యదిస్వరసాః (శార్ఙ్గధరాత్.)

మూ. బ్రాహ్మీ కూష్మాణ్డ షడ్గ్రన్థా శఙ్ఖినీ స్వరసాః పృథక్
మధుకుష్ఠయుతాఃపీతా స్సర్వోన్మాదాపహారిణః. ౨౭

తా:—వల్లారిఆకు లేక నీరు సాంబ్రాణిఆకు, బూడిదగుమ్మడికాయ, వస, తెల్లగంటెన, వీని స్వరసములలో దేనియందైనను చెంగల్వకోష్టు చూర్ణమును తేనెనుకలిపి పానము చేసినయెడల ఉన్మాద రోగములన్నియు నశించును.

బ్రాహ్మ్యదికల్కః (వీరసింహావలోకతః.)

మూ. బ్రాహ్మీరసస్స్య త్సవచస్సకుష్ఠ స్సశఙ్ఖపుష్ప స్ససువర్ణచూర్ణః
ఉన్మాదినామున్మదమానసానా మపస్మృతేర్భూతహతాత్మనాంహి
నస్యేఽఞ్జనే పానవిధౌచ శస్తో బ్రాహ్మీరసోఽయం సవచాదిచూర్ణః-

తా:—వల్లారిఆకు లేక నీరుసాంబ్రాణిఆకు రసమునందు వసపొడి, చెంగల్వకోష్టుచూర్ణము, శంఖపుష్పిచూర్ణము, స్వర్ణభస్మము వీనినికలిపి పానాంజన నస్యకర్మలయందుపయోగించినయెడల ఉన్మాదము, భూతోన్మాదము, అపస్మారము ఇవి నశించును.

త్ర్యూషణాదివర్తిః.

మూ. త్ర్యూషణం హిఙ్గు లవణం వచా కటుకరోహిణీ
శిరీషనక్తమాలానాంబీజం శ్వేతాశ్చసర్షపాః. ౨౯
గోమూత్రపిష్టైరేతైస్తు వర్తిర్నేత్రాఞ్జనే హితా
చాతుర్థికమపస్మార మున్మాదఞ్చ నియచ్ఛతి. ౩౦

తా:—త్రికటుకములు, పొంగించిన ఇంగువ, సైంధవలవణము, వస, కటుకరోహిణి, దిరిశనపుగింజలు, కానుగగింజలు, తెల్లఆవాలు వీనిని సమభాగములుగ గ్రహించి గోమూత్రముతో మర్దించి వర్తివలె సన్నగను పొడవుగను ఉండునటుల కణికెలుచేసి నేత్రములందు అంజనమునైచినయెడల చాతుర్థికజ్వరము, అపస్మారము ఉన్మాదము ఇవి నశించుమ.

శిరీషాదిః (నావనాంజనయోగః)

మూ. శిరీషం లశునం హిఙ్గు నాగరం మధుకం వచా
కుష్ఠఞ్చ బస్తమూత్రేణ పిష్టంస్యా న్నావనాఞ్జనమ్. ౩౧
తద్వద్వ్యోషం హరిద్రేద్వే మఞ్జిష్ఠా గౌరసర్షపాః
శిరీషబీజ మున్మాదగ్రహాపస్మారనాశనమ్. ౩౨

తా:—దిరిశనపుగింజలు, తెల్లపాయలు, ఇంగువ, శుంఠి, అతిమధురము, వస, చెంగల్వకోష్టు వీనినిగాని, త్రికటుకములు, పసుపు, మ్రానిపసుపు, మంజిష్ఠ, తెల్లఆవాలు, దిరిశనపుగింజలు, వీనినిగాని మేకమూత్రముతో నూరి నస్యముచేయించినను, అంజనమువైచినను ఉన్మాదము, గ్రహదోషము, అపస్మారము ఇవినశించును.

సిద్ధార్థకాదియోగః చితత్సారాత్

మూ. సిద్ధార్థక వచాహిఙ్గు కరఞ్జో దేవదారుచ
మఞ్జిష్ఠా త్రిఫలా శ్వేతా కటభీత్వక్కటుత్రయమ్. ౩౩
సమాంశానిప్రియఙ్గుశ్చ శిరీషో రజనీద్వయమ్
బస్తమూత్రేణపిష్టోఽయ మగదఃపానమఞ్జనమ్. ౩౪
నస్యమాలేపనఞ్చైవ స్నానముద్వర్తనం తథా
అపస్మారవిషోన్మాద కృత్యాలక్ష్మీజ్వరాపహః ౩౫
భూతేభ్యశ్చభయంహన్తి రాజద్వారేచ శస్యతే
సర్పిరేతేనసిద్ధంవా సగోమూత్రం తదర్థకృత్. ౩౬

తా:—తెల్లఆవాలు, వస, ఇంగువ, కానుగగింజలు, దేవదారు, మంజిష్ఠ, త్రిఫలములు, తెల్లవస, మాల్కంగినీపట్ట, త్రికటుకములు, ప్రేంకణము, దిరిశనపు గింజలు, పసుపు, మ్రానిపసుపు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి మేకమూత్రముతో మర్దించి యుక్తానుపానముతో సేవింపజేయుట, అంజనము వేయుట, నస్యముచేయుట, శరీరమునకు పూయుట, ఉదకమునందు పై ఔషధమును కలిపి ఆనీటితో స్నానముచేయించుట, నలుగుపిండితో కలిపి ఉద్వర్తనము చేయించుట అను నీ చికిత్సలయందుపయోగించినయెడల అపస్మారము, విషదోషము, ఉన్మాదము, అభిచారాములవలన కలిగిన దోషము, దారిద్ర్యము, జ్వరము, భూతదోషమువలన గలిగిన భయము ఇవి నశించును. ఈ ఔషధసేవచేయుటచే రాజసమ్మానముగూడ కలుగును, మఱియు నీయౌషధయోగ ద్రవ్యములను కల్కముగ గ్రహించి కల్కమునకు నాల్గింతలు పురాణగోఘృతమును. ఘృతమునకు నాలుగింతలు గోమూత్రమును చేర్చి ఘృతపక్వముగ కాచి సేవించినను పై వ్యాధులు నశించును.

సితకుసుమబలాదియోగః యోగతరఙ్గిణ్యాః.

మూ. సితకుసుమబలాయాస్సార్ధకర్షత్రయం యః
శిఖరిచరణకేన క్షీరపాకేనపక్వమ్
పిబతి తదను నిత్యంప్రాతరుత్థాయశీతమ్
జయతి ఝడితిఘోరం వ్యాధిమున్మాద సంజ్ఞమ్. ౩౭

తా:—తెల్లపూలుగల బలామూలము యొక్క చూర్ణము మూడున్నరకర్షము, ఈచూర్ణమునకునాల్గవ వంతు ఉత్తరేణువేళ్ళచూర్ణము, ఈరెంటికి ఎనిమిదింతలు ఆవుపాలు, పాలకునాలుగింతలు జలము ఇటుల గ్రహించి అన్నిటినొకటిగకలిపి క్షీరముమాత్రము మిగులునటుల కాచి చల్లార్చి ప్రతిదినమును ప్రాతః కాలముననే పానముచేసినయెడల ఉన్మాదరోగము శీఘ్రముగ నశించును.

దశమూలాదియోగః యోగతరఙ్గిణ్యాః

మూ. దశమూలామ్బుసఘృతం యుక్తంమాంసరసేనవా
ససిద్ధార్థకచూర్ణంవా కేవలంవాఽనవంఘృతమ్. ౩౮
ఉన్మాదశాన్తయేపేయో రసోవాకాలశాకజః
ప్రయోజ్యం సార్షపంతైలం నస్యాభ్యఞ్జనయోస్సదా. ౩౯

తా:—దశమూల కషాయమునందు పురాణఘృతమును గాని మాంసరసమును గాని కలిపిత్రాగినను, కేవలపురాణఘృతమును గాని, పురాణఘృతమునందు తెల్లఆవాలచూర్ణమును చేర్చి గాని త్రాగినను ఉన్మాదరోగము నశించును. తెల్లవెంపలి స్వరసమును పానముచేసినను ఉన్మాదరోగము నశించును. మఱియు ఉన్మాదరోగులకు ఆవనూనెను నస్యముచేయుటయందును అభ్యంగమునందును ఉపయోగించవలయును.

హిఙ్గ్వాదిఘృతమ్ (బృన్దాత్)

మూ. హిఙ్గుసౌవర్చలవ్యోషైర్ద్విపలాంశైర్ఘృతాఢకమ్
చతుర్గుణే గవాంమూత్రే సిద్ధమున్మాదనాశనమ్. ౪౦

తా:—ఇంగువ, సౌవర్చలవణము, త్రికటుకములు వీనిని రెండేసి పలములుగ్రహించి కల్కముచేసి అందు ఆవునెయ్యి ఒక ఆఢకము, గోమూత్రము నాలుగు ఆఢకములుచేర్చి ఘృతపక్వముగ కాచి పానముచేసినయెడల ఉన్మాదరోగము నశించును.

కల్యాణఘృతమ్.

మూ. విశాలా త్రిఫలా కౌన్తీ దేవదార్వేలవాలుకమ్
స్థిరాఽనన్తా హరిద్రేద్వే సారిబేద్వే ప్రియఙ్గుకా. ౪౧

నీలోత్పలై లా మఞ్జిష్ఠా దన్తీ దాడిమ కేసరమ్
విడఙ్గం పృశ్నిపర్ణీచ కుష్ఠం చన్దనపద్మకే. ౪౨

తాలీసపత్రం బృహతీ మాలత్యాఃకుసుమంనవమ్
ఏతైఃకర్షసమైఃకల్కై ర్వింశత్యష్టాభిరేవచ. ౪౩

చతుర్గుణంజలందత్త్వా ఘృతప్రస్థం విపాచయేత్
అపస్మారే జ్వరే శోషే కాసే మన్దానలే క్షయే. ౪౪

వాతరక్తే ప్రతిశ్యాయే తృతీయక చతుర్థకే
వాతర్శోమూత్రకృచ్ఛ్రేషు విసర్పోపహతేషుచ ౪౫

కణ్డూపాణ్డ్వామయోన్మాద విషమేహగదేషుచ
భూతోపహతచిత్తానాం దన్తాదానా మచేతసామ్ ౪౬

శస్తం స్త్రీణాఞ్చవన్ధ్యానాం ధన్యమాయుర్బలప్రదమ్
అలక్ష్మీపాపరక్షోఘ్నం సర్వగ్రహనివారణమ్
కల్యాణకమిదంసర్పిః శ్రేష్ఠం పుంస్త్వప్రదం నృణామ్. ౪౭

తా:—పాపరవేళ్ళు, త్రిఫలములు, రేణుకలు, దేవదారు, నూగుకోస, శాలిపర్ణి, పెద్దసుగంధపాల, పసుపు, మానిపసుపు, తెల్లసుగంధపాల, నల్లసుగంధపాల, పేరింకణము, నల్లకలువగడ్డ, ఏలకులు, మంజిష్ఠ, దంతీమూలము, దానిమ్మకాయ బెరడు, నాగకేసరములు, వాయువిడంగములు, పృశ్నిపర్ణి; చెంగల్వకోష్టు, రక్తచందనము, పద్మకాష్ఠము, తాళిసపత్రి, ములక, అప్పుడు కోసిన మాలతీపుష్పములు వీనిని ప్రత్యేక మొక్కొక్క కర్షముచొప్పున గ్రహించి కల్కముచేసి అందు ఆవునెయ్యి ఒకప్రస్థమును జలము నాలుగుప్రస్థములును చేర్చి ఘృతపక్వముగ కాచి వడియగట్టి బలానుసారముగ పానముచేసిన యెడల అపస్మారము, జ్వరము, శోష, కాస, అగ్నిమాంద్యము, క్షయ, వాతరక్తము, ప్రతిశ్యాయము, తృతీయకజ్వరము, చాతుర్థికజ్వరము; వాతరోగము, అర్శస్సు, మూత్రకృచ్ఛ్రము, విసర్పము, దురద, పాండు, ఉన్మాదము, విషదోషము, ప్రమేహము, భూతోన్మాదముచే మతిచెడి దంతములను కొరుకుట అను నీ రోగములు నశించును. ఇయ్యది స్త్రీలకు వంధ్యాత్వమును పోగొట్టునదిగను, ఆయుస్సు, బలము, వీనినికలిగించునదిగను, పురుషులకు పుంస్త్వమును వృద్ధినొందించునదిగను, దారిద్ర్యము, పాపము, రక్షోబాధ, గ్రహబాధ వీనిని పోగొట్టునదిగను ఉండును. ఇయ్యది సర్వోత్తమమైన కల్యాణఘృతము.

చైతసఘృతమ్

మూ. పఞ్చమూలీచ కాశ్మర్యో రాస్నైరణ్డత్రివృద్బలా
మూర్వా శతావరీచేతి క్వాథై ర్ద్విపలికై శ్శుభైః. ౪౮

కల్యాణకస్యచాఙ్గేన చైతసంనామతద్ఘృతమ్
సర్వచేతోవికారాణాం శమనం పరమంమతమ్. ౪౯

కార్యః కషాయోద్విగుణః క్వాథాన్మస్తు కలాగుణమ్
కల్యాణకోక్తకల్కేన పాదాంశేన ఘృతం పచేత్. ౫౦

తా:—లఘుపంచమూలములు, పెద్దమ్ముడు, రాస్న, ఆముదపువేరు, తెగడవేరు, బలామూలము, చాగవేరు, అల్లిగడ్డలు వీనిని రెండేసి పలములు గ్రహించి జలమునందువైచి కాచబడిన కషాయము రెండు భాగములు, ఘృతము ఒకభాగము, కల్యాణఘృతమునకు చెప్పబడియుండు ద్రవ్యములయొక్క కల్కము ఘృతమునకు నాల్గవభాగము, దధిమస్తు ముప్పదిరెండుభాగములు (కషాయమునకు పదునారింతలు) ఇటుల వీనినెల్ల నొకటిగచేర్చి ఘృతపక్వముగ కాచి వడియఁగట్టి పానముచేసినయెడల సమస్తమైన మానసికరోగములు నశించును.

ఉన్మాదగజకేసరీరసః రసరత్నప్రదీపాత్

మూ. సూతంగన్ధం శిలాతుల్యం స్వర్ణబీజం విచూర్ణ్యచ
భావయే దుగ్రగన్ధాయాః క్వాథైర్మునిదినైః పృథక్. ౫౧
రాస్నా క్వాథేనసప్తైవ భావయిత్వా విచూర్ణయేత్
రసస్సఞ్జాయతే నూన మున్మాదగజకేసరీ. ౫౨
అస్యమాషస్ససర్పిష్కో లీఢోహన్తి హఠాద్గదమ్
ఉన్మాదాఖ్యమపస్మారం భూతోన్మాదమపిజ్వరమ్. ౫౩

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, శుద్ధమనశ్శిల, ఉమ్మెత్తగింజలలోనిపప్పు, వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి వసకషాయముచే యేడుదినములును, రాస్నకషాయముచే యేడుదినములును భావనలుచేసి మర్దించి మినపగింజలంత మాత్రలుచేసి నేతి అనుపానముతో నొసంగినయెడల ఉన్మాదము, అపస్మారము, భూతోన్మాదము ఇవినశించును.

మూ. ప్రసాదశ్చేన్ద్రియార్థానాం బుద్ధ్యాత్మమనసామపి
ధాతూనాం ప్రకృతిస్థత్వం విగతోన్మాదలక్షణమ్. ౫౪

తా:—ఉన్మాదవ్యాధి నివృత్తిఅయినవానికి ఇంద్రియములు ప్రసన్నములై విషయములను బాగుగ గ్రహించుట, బుద్ధి, ఆత్మ, మనస్సు ఇవి ప్రసన్నములుగ నుండుట, రసాది ధాతువులకు స్వాభావికస్థితి కలుగుట అను నీలక్షణములు కలుగును.

ఉన్మాదేపథ్యాపథ్యమ్.

మూ. గోధూమ ముద్గారుణశాలయశ్చ ధారోష్ణదుగ్ధం శతధౌతసర్పిః
ఘృతంనవీనఞ్చ పురాతనఞ్చ కూర్మామిషం ధన్వరసారసాలా. ౫౫

పురాణకూష్మాణ్డఫలం పటోలం బ్రాహ్మీదలం వాస్తుకతణ్డులీయమ్
ద్రాక్షాకపిత్థం పనసఞ్చ వైద్యైర్విధేయమున్మాదగదేషు పథ్యమ్. ౫౬
మద్యం విరుద్ధాశన ముష్ణభోజనం నిద్రాక్షుధా తృట్కృతవేగధారణమ్
తిక్తాని తీక్ష్ణాని భిష క్సమాదిశే దున్మాదరోగాపహతేషు గర్హితమ్. ౫౭

తా:—గోధుమలు, పెసలు, ఎర్రవడ్లు, ధారోష్ణముగనుండు పాలు, శతధౌతఘృతము, అప్పుడు కాచిన నెయ్యి, పురాణఘృతము, తాబేటి మాంసము, అడవిజంతువుల మాంసరసము, రసాల, బూడిదగుమ్మడిపండు, పొట్లకాయలు, వల్లారి ఆకు, చక్రవర్తికూర, చిత్రికూర, ద్రాక్షపండ్లు, వెలగపండ్లు, పనసపండ్లు అను వీనిని ఉన్మాదరోగికి పథ్యమునం దొసంగవలయును. మద్యము, పరస్పరవిరుద్ధములగు పదార్థములు. ఉష్ణపదార్థములు వీనిని భుజించుట, నిద్ర ఆకలి దప్పి అను వీని వేగములను నిరోధించుట, చేదుగనుండునట్టియు, ఉష్ణముగ నుండునట్టియు, పదార్థములను భుజించుట అను నివి ఉన్మాదరోగులకు అపథ్యములగుటచే వర్జించునటుల వైద్యుడు చేయవలయును.

భూతోన్మాద నిదానమాహ

మూ. అమర్త్యవాగ్విక్రమవీర్యచేష్టో జ్ఞానాదివిజ్ఞానబలాదిభిర్యః
ఉన్మాదకాలో నియతశ్చ యస్య భూతోత్థమున్మాద ముదాహరన్తి.

తా:—జ్ఞానము, విజ్ఞానము, శరీరబలము వీనిచేత అమానుషములైన (మనుష్యులకలవి గాని) వాక్కు, విక్రమము, బలము, చేష్టలు వీనిని ప్రదర్శించుట, నియతకాలమునందు ఉన్మాదము జనించుట ఈ లక్షణములుకలది భూతోన్మాదమని చెప్పెదరు.

దేవజుష్టోన్మాదమాహ

మూ. సన్తుష్టశ్శుచి రతిదివ్యమాల్యగన్ధో నిస్తన్ద్రోఽవ్యవితథ సంస్కృతప్రభాషీ
తేజస్వీ స్థిరనయనో వరప్రదాతా బ్రహ్మణ్యో భవతి నర స్సదేవజుష్టః.

తా:—ఎల్లప్పుడు సంతోషముగనుండుట, పరిశుద్ధముగనుండుట, దేహమునందు దివ్యపుష్పగంధము కలిగియుండుట, నిదురలేకుండుట, సత్యముపలుకుట, సంస్కృతముమాటలాడుట, తేజోవంతుడుగనుండుట, రెప్పవాల్పక చూచుచుండుట, వరములనొసంగుట, బ్రాహ్మణులయందు భక్తిగలిగియుండుట ఈలక్షణములుగలది దేవగ్రహోన్మాదమని యెఱుంగవలయును.

అసురజుష్టోన్మాదమాహ

మూ. సంస్వేదీ ద్విజగురుదేవదోషవక్తా జిహ్మాక్షో విగతభయో విమార్గదృష్టిః
సన్తుష్టో నభవతి చాన్నపానజాతై ర్దుష్టాత్మా భవతి సదేవశత్రుజుష్టః.

తా:—ఎక్కువ చమటబట్టుట, బ్రాహ్మణులు, గురువులు, దేవతలు వీరియందు దోషములను చెప్పుట, నేత్రములు వక్రములుగనుండుట, నిర్భయముగనుండుట, ధర్మవిరుద్ధమైన కార్యములయందు దృష్టికలిగియుండుట, ఆహారము నెంతభుజించినను తృప్తిగలుగకుండుట. దుష్టస్వభావము కలిగియుండుట అను నీలక్షణములుగలది అసురగ్రహోన్మాదమని యెరుంగవలయును.

గన్ధర్వజుష్టోన్మాదమాహ

మూ. హృష్టాత్మా పులినవనాన్తరోపసేవీ స్వాచారః ప్రియపరిగీతగన్ధమాల్యః
నృత్యన్వై ప్రహసతి చారుచాల్పశబ్దం గన్ధర్వగ్రహపరిపీడితో మనుష్యః

తా:—మనస్సంతోషమును కలిగియుండుట, ఇసుకదిన్నెలు ఉద్యానవనములు వీనియందు విహరించుట, సదాచారముకలిగియుండుట, గానము, సుగంధములు, పుష్పమాలలు వీనియందు ప్రీతి కలిగియుండుట, నృత్యముచేయుట, సుందరముగను అల్పశబ్దముగను నవ్వుట ఈ లక్షణములుగలది గన్ధర్వ గ్రహోన్మాదమని యెరుంగవలయును.

యక్షగ్రహజుష్టోన్మాదమాహ

మూ. తామ్రాక్షః ప్రియతను రక్తవస్త్రధారీ
గమ్భీరో ద్రుతగతి రల్పవా క్సహిష్ణుః
తేజస్వీ వదతిచ కిందదామి కస్మై
యో యక్షగ్రహపరిపీడితో మనుష్యః. ౬౨

తా:—యక్షగ్రహోన్మాదరోగి-కన్నులెఱ్ఱగనుండుట, అందమైనవియు, పలచనివియు, ఎఱ్ఱనివియునగు వస్త్రములను ధరించుట, గంభీరముగనుండుట, త్వరగనడచుట, మితముగ మాటలాడుట, ఓర్పుకలిగియుండుట, తేజస్సు కలిగియుండుట, ఎవరేమికోరెదరో దానినిచ్చెదనని పలుకుచుండుట ఈ లక్షణములు కలిగియుండును.

పితృగ్రహజుష్టోన్మాదమాహ

మూ. ప్రేతానాం స దిశతి సంస్తరేషు పిణ్డాన్
శాన్తాత్మా జలమపిచాపసవ్యవస్త్రః
మాంసేప్సు స్తిలగుడ పాయసాభికామ
స్తద్భక్తోభవతి పితృగ్రహాభిజుష్టః. ౬౩

తా:—పితృగ్రహోన్మాదరోగి వస్త్రమునపసవ్యముగ వేసికొని దర్భలనుపరచి పితృదేవతలకు

పిండములను జలమునువదలుట, మాంసము, నువ్వులు, బెల్లము, పాయసము వీనియందభిలాష గలిగియుండుట, పితృదేవతలయందు భక్తిగలిగియుండుట అను లక్షణములుగలవాడుగ నుండును.

సర్పగ్రహజుష్టోన్మాదమాహ.

మూ. యస్తూర్వ్యాంప్రసరతి సర్పవత్కదాచిత్
సృక్కిణ్యౌ విలిహాతి జిహ్వయా తథైవ
క్రోధాలు ర్గుడమధుదుగ్ధపాయసేప్సు
ర్విజ్ఞేయో భవతి భుజజ్గమేనజుష్టః. ౬౪

తా:—సర్పగ్రహపీడితుడగు రోగి నేలపై పామువలె పాకుచు, నాలుకచే పెదవుల కొనలను నాకుచుండుట, కోపముకలిగియుండుట, బెల్లము, తేనె, పాలు, పాయసము వీనియందభిలాష గలిగియుండుట ఈలక్షణములు గలవాడుగ నుండును.

రాక్షసజుష్టోన్మాదమాహ.

మూ. మాంసాసృగ్వివిధసుగావికారలిప్సు ర్నిర్లజ్జో భృశమతినిష్ఠురోఽతిశూరః
క్రోధాన్ధో విపులబలో నిశావిహారీ శౌచద్విట్సభవతి రాక్షసాభిజుష్టః.

తా:—రాక్షసగ్రహ పీడితుడగు రోగి మాంసము, నెత్తురు, నానావిధ మద్యములు వీనియందభిలాష గలిగియుండుట, సిగ్గులేకుండుట, మిక్కిలి బలమును కలిగియుండుట, రాత్రులయందు సంచరించుట, పారిశుద్ధ్యమును ద్వేషించుట అను నీలక్షణములు కలిగియుండును.

పిశాచజుష్టోన్మాదమాహ.

మూ. 1 ఉద్ధస్తః కృశపరుష శ్చిరప్రలాపీ దుర్గన్ధో భృశమశుచి స్తథాఽతిలోలః
బహ్వాశీ విజనవనాన్తరోపసేవీ వ్యాచేష్టన్భ్రమతిరుదన్పిశాచజుష్టః. ౬౬

తా:—పిశాచగ్రహసీడితుడగు రోగి ఎప్పుడును చేతులు పైకెత్తుచుండుట, శరీరము కృశించి గరుకుగనుండుట, అసంబద్ధముగ చాలసేపు మాటలాడుట, శరీరము దుర్గంధము గలిగియుండుట, మిక్కిలి అపరిశుద్ధముగనుండుట, అతిచపలుడుగ నుండుట, అధికముగ భుజించుట, నిర్జనమైనచోటులందును వనములందును సంచరించుట, నానావిధ చేష్టలుచేయుచు తిరుగుచుండుట, ఏడ్చుట ఈలక్షణములు కలిగియుండును.

---

1 ఉద్వస్త్రః ॥పా॥

పిశాచోన్మాదాసాధ్యలక్షణమాహ

మూ. స్థూలాక్షో ద్రుతమటన స్సఫేనలేహీ
నిద్రాలుః పతతిచ కమ్పతేచ యోఽతి
యశ్చాద్రిద్విరదనగాదివిచ్యుతః స్యాత్
సోఽసాధ్యోభవతి తథా త్రయోదశేఽబ్దే. ౬౭

తా:—కన్నులనెల్లప్పుడు వికారముగ తెఱచుకొనియుండుట, అతివేగముగ నడచుచుండుట, నోటినుండి నురుగును కార్చుచు నాలుకచే నాకుచుండుట, మిక్కుటముగ నిదురించుట, క్రిందపడి వణకుచుండుట అను నీలక్షణములు కలిగియుండు పిశాచోన్మాదము అసాధ్యముగనుండును. మఱియు పర్వతములు; ఏనుగులు, వృక్షములు మొదలగువానినుండి క్రిందబడు సమయమున గ్రహములు ఆవేశించుటచే గలిగిన ఉన్మాదరోగమును, పదమూడవ సంవత్సరమున జనించిన సర్వోన్మాదములును అసాధ్యములని యెఱుంగవలెను.

గ్రహాణాం గ్రహణకాలమాహ

మూ. దేవగ్రహాః పౌర్ణమాస్యా మసురా స్సన్ధ్యయోరపి
గన్ధర్వాః ప్రాయశోఽష్టమ్యాం యక్షాశ్చప్రతిపద్యథ. ౬౮
పితరః [1] కృష్ణక్షయేస్యుః పఞ్చమ్యామపిచోరగాః
రక్షాంసిరాత్రౌ పైశాచాశ్చతుర్దశ్యాం విశన్తిహి. ౬౯

తా:—పున్నమనాడు దేవతాగ్రహంబులును, ఉభయసంధ్యలయందు అసురగ్రహంబులును, అష్టమినాడు గంధర్వగ్రహంబులును, పాడ్యమినాడు యక్షగ్రహంబులును, అమావాస్యనాడు పితృగ్రహంబులును, పంచమినాడు నాగగ్రహంబులును, రాత్రులయందు రక్షోగ్రహంబులును, చతుర్దశినాడు పిశాచగ్రహంబులును, మనుజులను ప్రాయికముగ బాధించుచుండును.

మూ. దర్పణాదౌయథాఛాయా శీతోష్ణం ప్రాణినోయథా
స్వమణిం భాస్కరార్చిశ్చ యథాదేహఞ్చ దేహధృక్. ౭౦
ప్రవిశన్తి నదృశ్యన్తే గ్రహాస్తద్వ చ్ఛరీరిణామ్
ప్రవిశ్యాఽఽశుశరీరేహి పీడాంకుర్వన్తి దుస్సహామ్. ౭౧

తా:—అద్దమునందు ప్రతిబింబమును, ప్రాణులయందు శీతోష్ణములును, సూర్యకాంతపుమణియందు సూర్యకిరణములును, దేహమునందు జీవుడును ప్రవేశించి ఇతరుల కగుపడకుండునటుల నానావిధగ్రహములు మనుష్యుల శరీరమునందు ప్రవేశించి కంటికగపడకుండ బాధించుచుండును.

---

[1] కృష్ణపక్షే ॥పా॥

మూ. తపాంసితీవ్రాణి తథైవదానం వ్రతాని ధర్మా నియమాశ్చ సత్యమ్
గుణాస్తథాఽష్టావపి తేషునిత్యం వ్యస్తా స్సమస్తాశ్చ తథాప్రభావః. ౨౨

తా:—తీవ్రమైనతపస్సు, దానములు, వ్రతములు, ధర్మములు, నియమములు, సత్యము, ప్రభావము ఆత్మగుణాష్టకము(దయ, క్షాంతి, అనసూయ, శౌచము, అనాయాసము, మంగళము, అకార్పణ్యము అస్పృహ)అనునివిఅన్నియు గానిఒక్కొక్కటిగాని భూతోన్మాదములనుపోగొట్టుప్రభావముకలవిగనుండును.

మూ. అష్టౌగ్రహా స్తత్పరిచారకాశ్చ తేతుల్యసత్త్వేషు వసన్తి దుష్టాః
త్రయోదశాబ్దేచ భవన్త్యసాధ్యా యథాస్వభావం పరివర్తయన్తి. ౨౩

తా:—పై చెప్పిన అష్టగ్రహములును, తత్పరిచారక గ్రహములును, తమతో సమానమైన స్వభావముగల ప్రాణులయందు ప్రవేశించి స్వభావానుగుణముగ చేష్టలను చేయించుచు పదమూడవయేట అసాధ్యములగును. కొందరు "త్రయోదశాబ్దేచ భవన్త్యసాధ్యాః" అనుచోట పదమూడవయేట జనించిన సర్వగ్రహోన్మాదములును అసాధ్యములని వచించుచున్నారు.

భూతోన్మాదచికిత్సా

మూ. బుద్ధ్వాదోషం వయస్సాత్మ్యం దేశం కాలం బలాబలమ్
చికిత్సితమిదంకుర్యా దున్మాదే దోషభూతజే. ౨౪

తా:—దోషజన్యములును, భూతజన్యములునునగు ఉన్మాదములందు దోషము. వయస్సు, రోగి అలవాటులు, దేశము, కాలము, రోగి, రోగమువీనియొక్క బలాబలములను బాగుగతెలిసికొని చికిత్స చేయవలయును.

మూ. దేవర్షిపితృగన్ధర్వై రున్మత్తేషుచ బుద్ధిమాన్
త్యజే న్నస్యాఞ్జనాదీని తీక్ష్ణాని క్రూరకర్మచ.
సర్పిష్పానాది గాయత్రీ హోమమంత్రాది రిష్యతే. ౨౫

పూజాబల్యుపహారశా న్తివిషయో హోమేష్టిమన్త్రక్రియా
దానం స్వస్త్యయనం వ్రతాదినియమ స్సత్యం జపోమఙ్గలమ్
ప్రాయశ్చిత్తవిధాన మఞ్జలిరథో రత్నౌషధీధారణం
భూతానామధిపస్య విష్టపపతే ర్గౌరీపతే రర్చనమ్
యేచస్యు ర్భువిగుహ్యకాశ్చప్రమథా స్తేషాం సమారాధనం
దేవబ్రాహ్మణపూజనఞ్చ శమయే దున్మాదమాగన్తుకమ్: ౨౬

తా:—దేవతలు, ఋషులు, పితృదేవతలు, గంధర్వులు వీరివలన జనించిన ఉన్మాదములయందు బుద్ధిమంతుడగు వైద్యుడు తీక్ష్ణములగు నస్యము అంజనము మొదలగు చికిత్సలును ఇతరవిధములగు కశాభిఘాతము, కట్టివేయుట మొదలగు క్రూరకర్మలను చేయంజనదు. ఈయున్మాదములయందు ఘృతపానము మొదలగు సౌమ్యములగు ఔషధములు, గాయత్రీ మంత్రజపము, హోమము, ఇతర మంత్రానుష్ఠానము, దేవతాపూజలు, బలి. నివేదనములు, శాంతికర్మలు, హోమము, యజనము, మంత్రజపము, దానములు, స్వస్తివాచనములు, వ్రతానుష్ఠానము, సత్యాచరణము, ఇతరమంగళకర కార్యములు, ప్రాయశ్చిత్తము, దైవప్రార్థనము, ప్రశస్తరత్నములను ఒషధులను ధరించుట, భూతనాథుడగు ఈశ్వరుని పూజించుట, యక్షులు, ప్రమథగణములు, దేవతలు, బ్రాహ్మణులు వీరిని పూజించుట అను వీనిని ఆచరించవలయును. ఇటులనొనర్చిన ఆగంతుకోన్మాదము నశించును.

మూ. శిరీషనక్తమాలానాం బీజాని మధుసర్పిషా
భక్ష్యాశ్చ సర్వేసర్వేషాం సామాన్యో విధిరుచ్యతే. ౭౭

తా:—దిరిశినపుగింజలు, కానుగగింజలు వీనిని చూర్ణముచేసి తేనె, నెయ్యి అనుపానముతో సేవించిన సర్వోన్మాదములు నశించును. ఇక దోషజభూతజోన్మాదములకు సామాన్య చికిత్స వివరించెద.

మూ. ఋక్షజమ్బూకరోమాణి శల్లకీ లశునం తథా
హిఙ్గు మూత్రైశ్చబస్తస్య ధూపమస్య ప్రయోజయేత్
ధూపేనశామ్యతిక్షిప్రం బలవానపి యోగ్రహః. ౭౮

తా:—ఎలుగుగొడ్డు నక్క వీని రోమములు, సల్లకిబంక, వెల్లుల్లి, ఇంగువ వీనిని అజామూత్రముచే నూరి యెండించి చూర్ణించి ఉన్మాదరోగులకు ధూపమువేయవలయును. ఈధూపముచే ఎంతబలవంతమైన గ్రహదోషమైనను శమించును.

మూ. శిరీషపుష్పం లశునం శుణ్ఠీ సిద్ధార్థకం వచా
మఞ్జిష్ఠా రజనీకృష్ణాబస్తమూత్రేణపేషయేత్
వటీఛాయావిశుష్కాస్యా త్సా హితా నావనాఞ్జనే. ౭౯

తా:—దిరిశినపుపూలు, వెల్లుల్లి, శుంఠి, తెల్లఆవాలు, వస, మంజిష్ఠ, పసుపు, పిప్పళ్ళు, వీనిని సమభాగములుగ గ్రహించి మేకమూత్రముచే మర్దించి వటికలుచేసి నీడను అరనిచ్చి నస్యకర్మయందును, అంజనమునందును, ఉపయోగించినయెడల ఉన్మాదరోగములు నశించును.

మాహేశ్వరధూపః యోగశతాత్.

మూ. కార్పాసాస్థి మయూరపిచ్ఛబృహతీ నిర్మాల్యపిణ్డీతక
త్వఙ్మాంసీ వృషదంశవిణ్ణఖవచా కేశాహినిర్మోచనైః
నాగేన్ద్రద్విజశృఙ్గహిఙ్గుమరిచైస్తుల్యైస్తుధూపఃకృతః
స్కన్దోన్మాదపిశాచరాక్షస సురావేశజ్వరఘ్నః. స్మృతః. ౮౦

తా:—పత్తిగింజలు, నెమలిఈకలు, ములకవేరు, దేవతారాధనమునందుపయోగించబడినపుష్పాలుదు, మంగకాయ, లవంగపట్ట, జటామాంసి, మార్జాలమలము, నఖపుచిప్పలు, వస, వెంట్రుకలతుత్తెలు, పాముకుబుసము, ఏనుగుదంతము, ఆవుకొమ్ము, ఇంగువ, మిరియాలు, వీనిని సమభాగములుగ గ్రహించి ధూపమువైచినయెడల స్కందగ్రహోన్మాదము, పైశాచికోన్మాదము, రాక్షసగ్రహోన్మాదము, దేవగ్రహోన్మాదము, వీనివలన గలిగిన జ్వరములు ఇవినశించును.

మహాపైశాచఘృతమ్ యోగతరఙ్గిణ్యాః

మూ. జటిలా పూతనా కేశీ మర్కటీ చారటీవచా
త్రాయమాణా జయా వీరా చోరకం కటురోహిణీ. ౮౧
కాయస్థా శూకరీ ఛత్రాతిచ్ఛత్రాపలఙ్కషా
మహాపురుషదన్తాచ వయస్థా నాకులీద్వయమ్. ౮౨
కటమ్భరా వృశ్చికాలీ స్థిరాచైతైర్ఘృతం పచేత్
తత్తుచాతుర్థికోన్మాద గ్రహాపస్మారనాశనమ్. ౮౩

మహాపైశాచికంనామ ఘృతమేతద్యథాఽమృతమ్
బుద్ధిమేధాస్మృతికరం శాలానాంచాఙ్గ నర్ధనమ్. ౮౪

తా:—జటామాంసి, కరకకాయలు, మహాశతావరి (పెద్దపిల్లిగడ్డలు), దురదగొండివేరు, వల్లారిఆకు, వస, కానుగవేరు, మయుబాల, క్షీరకాకోలి, చోరయనుసుగంధద్రవ్యము, కటుకరోహిణి, వావిలి, నేలగుమ్ముడుగడ్డలు, జిలకర, సదాపాకు, గుగ్గులు, విష్ణుకాంత, తిప్పతీగ, రాస్న, దుంపరాస్న, మాల్కంగినీగింజలు, తేలుకొండిచెట్టు, శాలిపర్ణి వీనిని సమభాగముగ గ్రహించి కల్కముచేసి అందు కల్కమునకు నాలుగింతలు గోఘృతమును, ఘృతమునకు నాలుగింతలు జలమును చేర్చి ఘృతపక్వముగ కాచి బలానుసారముగ సేవించినయెడల చాతుర్థికజ్వరము, ఉన్మాదము, గ్రహదోషము, అపస్మారము, ఇవి నశించును. దీనిని అమృతతుల్యమైన పైశాచిక ఘృతమనియెదరు.

మఱియు నియ్యది బుద్ధి, మేధా, స్మృతి వీనిని వృద్ధిచేయును, కృశించుచుండు బాలురకు పుష్టినిచ్చును.

మూ. కల్యాణకం ప్రియుఞ్జీత మహద్వాచైతసంఘృతమ్
తైలంనారాయణంచాఽపి మహానారాయణం తథా. ౮౫

తా:—మఱియు ఉన్మాదవ్యాధులయందు మహాకల్యాణఘృతమునుగాని, చైతసఘృతమును గాని, వాతవ్యాధులయందు చెప్పబోవు నారాయణతైలమునుగాని, మహానారాయణతైలమునుగాని దేశకాలబలాదుల ననుసరించి పానాభ్యంగాదులయందుపయోగించవలయును.

భూతభైరవరసః రత్నప్రదీపాత్

మూ. రసస్సతాల స్సశిల స్సలోహ స్స్రోతోఽఞ్జనం సార్కమిదంహి గన్ధమ్
పిష్టంనృమూత్రేణ సమంసమన్తా ద్దేయో ద్విభాగోఽథబలిః పచేచ్చః

లాహేక్షణం హన్తిఘృతేనమాషోఽపస్మారమప్యున్మదమానసత్వం
పిబే దనుత్ర్యూషణ హిఙ్గుయుక్తం సర్పిర్నృమూత్రం రుచకేనసార్థమ్.

భూతోన్మాదేషుసర్వేషు రసోఽయం భూతభైరవః
స్వర్ణజైః పఞ్చభిర్బీజై ర్దేయ స్సర్పిర్విమిశ్రితః. ౮౮

తా:—శుద్ధరసము, శుద్ధతాళకము, శుద్ధమనశ్శిల, లోహభస్మము, స్రోతోంజనము, తామ్రభస్మము, వీనినిఒక్కొక్కభాగము గ్రహించి నరమూత్రముచే మర్దించి గోళకముచేసి ఎండించి గోళకమునకు క్రిందను పైనకూడ రెండింతలు శుద్ధగంధకమును పోసి లోహసంపుటియందుంచి సంధిబంధము గావించి లఘుపుటమువేయవలయును. చల్లారినపిమ్మట మాషప్రమాణము ఔషధమును నేతితోగాని, త్రికటుకములు, ఇంగువ, వీని చూర్ణము నెయ్యి అనుపానముతోగాని, సౌవర్చలవణము, నరమూత్రము వీనియనుపానముతోగాని ఒసంగినయెడల ఉన్మాదము, అపస్మారము నశించును. ఈఔషధమును భూతోన్మాదములయందు అయిదు నల్లఉమ్మెత్తగింజలచూర్ణము నెయ్యి వీని అనుపానముతో నొసంగవలయును.

అపస్మారనిదానమాహ.

మూ. చిన్తాశోకాదిభిర్దోషాః క్రుద్ధాహృత్స్రోతసి స్థితాః
కృత్వాస్మృతేరపధ్వంస మపస్మారంప్రకుర్వతే. ౧

తా:—మనోవ్యాకులము, శోకము మొదలగు కారణములచే ప్రకోపమునొందిన వాతాదిదోషములు హృదయమునందు చేరిస్మృతిని బోగొట్టి అపస్మారమనువ్యాధినిగలిగించుచున్నవి.

అపస్మారసామాన్య లక్షణమాహ

మూ. తమఃప్రవేశస్సంరమ్భో దోషోద్రేకహత స్మృతిః
అపస్మారఇతిజ్ఞేయో గదోఘోర శ్చతుర్విధః
వాతపిత్తకఫైస్సర్వై ర్దోషైస్సస్యా చ్చతుర్విధః ౨

తా:—చీకటిలో ప్రవేశించినటులుండుట, వికారముగ కన్నులనుద్రిప్పుచు కాలుసేతులను విదలించుచుండుట, దోషప్రకోపమువలన స్మృతి నశించుట అను నీలక్షణములుగలది అపస్మారవ్యాధి యని తెలియవలయును. ఇవ్యాధి మిగుల భయంకరమైనదిగ నుండును. అపస్మారవ్యాధి వాత పిత్త కఫములచే వేర్వేరుగను, సన్నిపాతముచేతను ఇటులనాలుగువిధములుగ జనించుచుండును.

అపస్మారస్య పూర్వరూపమాహ.

మూ. హృత్కమ్ప శ్శూన్యతాస్వేదో ధ్యానం మూర్ఛా ప్రమూఢతా
నిద్రానాశశ్చ తస్మింస్తు భవిష్యతి భవన్త్యథ. ౩

తా:—హృదయము వణకుట, ఏమియుతోచకుండుట, చెమటపట్టుట, ధ్యానము, మూర్ఛ, ఇంద్రియజ్ఞానము నశించుట, నిదురపట్టకుండుట ఈలక్షణములు అపస్మారవ్యాధి జనించుటకు పూర్వము కలుగుచుండును.

వాతికాపస్మారమాహ.

మూ. కమ్పతే ప్రదశేద్దన్తా న్ఫేనోద్వామీ శ్వసిత్యపి
పరుషారుణకృష్ణాని పశ్యేద్రూపాణి చానిలాత్. ౪

తా:—వణకుట, పండ్లుకొఱకుట, నోటనుండి నురుగువెడలుట, శ్వాసము నధికముగ విడచుచుండుట, దృశ్యవస్తువులను పరుషములుగను, ఎఱ్ఱగను, నల్లగను కనుగొనుచుండుట, ఈలక్షణములుకలది వాతాపస్మారమని యెఱుంగవలయును.

పైత్తికాపస్మారమాహ.

మూ. శుక్లఫేనాఙ్గవక్త్రాక్షిః పీతాసృగ్రూపదర్శనః
సతృష్ణోష్ణానలవ్యాప్తలోకదర్శీచ పైత్తికః ౫

తా:—నోటనుండి పసుపురంగుగల నురుగువెడలుట, శరీరము, ముఖము, కన్నులు ఇవి పచ్చగనుండుట, దృశ్యవస్తువులన్నియును పచ్చగను, ఎఱ్ఱగను అగుపడుట, దప్పిగలుగుట, ఉష్ణముచే వ్యాప్తుడై లోకమంతయు అగ్నిచే వ్యాపింపబడినటుల గాంచుట ఈలక్షణములుగలది పిత్తాపస్మారమని యెఱుంగునది.

శ్లైష్మికాపస్మారమాహ

మూ. శుక్లఫేనాఙ్గవక్త్రాక్షిః శ్శీతోహృష్టాఙ్గజో గురుః
పశ్యే ద్రూపాణిశుక్లాని శ్లైష్మికో ముచ్యతేచిరాత్. ౬

తా:—నోటనుండి తెల్లని నురుగు వెడలుట, శరీరము, ముఖము, కన్నులు ఇవి తెల్లగనుండుట, గగుర్పాటు కలుగుట, శరీరము బరువుగనుండుట, వస్తువుల నన్నిటిని తెల్లనిరంగుగల వానినిగ జూచుట, చిరకాలమునకు స్మృతిగలుగుట ఈలక్షణములుగలది శ్లేష్మాపస్మారమని యెరుంగ వలయును.

సాన్నిపాతికాపస్మారమాహ

మూ. సర్వైరేభిస్సమస్తైశ్చ లిఙ్గైర్జ్ఞేయ స్త్రిదోషజః
అపస్మారస్సచాసాధ్యో యః క్షీణస్యానవశ్చయః. ౭
ప్రస్ఫురన్తఞ్చబహుశః క్షీణంప్రచలితభ్రువమ్
నేత్రాభ్యాఞ్చ వికుర్వాణ మపస్మారో వినాశయేత్. ౮

తా:—వాతజాద్యపస్మారములకు ప్రత్యేకముగ జెప్పబడిన లక్షణములన్నియు నుండెనేని సన్నిపాతాపస్మారమని యెరుంగునది. ఈసన్నిపాతాపస్మారము, కృశించినవానికి జనించిన అపస్మారము, చిరకాలానుబంధియగు అపస్మారము ఇవి అసాధ్యములని యెఱుంగవలయును. మఱియు అనేక విధములుగ వణకుట, కృశించుట, కనుబొమలను కన్నులను వికారముగ త్రిప్పుచుండుట అను నీలక్షణములుగల అపస్మారరోగముకూడ అసాధ్యమగుటచే రోగిని నశింపజేయును.

కాలనియమమాహ

మూ. పక్షాద్వా ద్వాదశాహాద్వా మాసాద్వా కుపితామలాః
అపస్మారాయకుర్వన్తి వేగం కిఞ్చి దథాన్తరమ్. ౯

తా:—పైత్తికాపస్మారము పదునైదుదినములకొకసారియు, వాతజాపస్మారము పండ్రెండు దినములకొకసారియు, శ్లేష్మజాపస్మారము మాసమునకొకసారియు జనించునని భావము. దోషప్రకోపమునను సరించి ఈ నియమితకాలమునకు ముందుగగూడ వ్యాధిజనించవచ్చును.

మూ. దేవేవర్ష త్యపియథాభూమౌ బీజానికానిచిత్
శరదిప్రతిరోహన్తి తథావ్యాధిసముచ్ఛ్రయః. ౧౦

తా:—దేవుడు వర్షర్తువులనందే వర్షించుచున్నను భూమియందుండు వాస్తుకాది బీజములుకొన్ని కాలమును నిరీక్షించుచు శరదృతువునందే అంకురించు చందమున శరీరమునందు దోషములు ప్రకోపించియున్నను అపస్మారాది వ్యాధులు కాలనియమము ననుసరించి వృద్ధినొందుచుండును.

అపస్మారచికిత్సా

మూ. పూర్వంయుఞ్జ్యాదపస్మారే ఛర్దనాదీని బుద్ధిమాన్
వాతికంవస్తిభిఃప్రాయైః పైత్తికఞ్చ విరేచనైః
కఫజంవమనప్రాయై రపస్మార ముపాచరేత్. ౧౧

తా:—అపస్మారవ్యాధియందు మొదట వమన విరేచనాది శోధన చికిత్సలను చేయవలయును. అందును ముఖ్యముగ వాతాపస్మారమునందు వస్తియు, పిత్తాపస్మారమునందు విరేచనమును, శ్లేష్మజాపస్మారమునందు వమనమును చేయించవలయును.

కరఞ్జాదియోగః

మూ. కరఞ్జదారుసిద్ధార్థ కటభీరామఠం వచా
సమఙ్గా త్రిఫలా వ్యోషం ప్రియఙ్గుశ్చ సమాంశకాః. ౧౨
బస్తమూత్రేణసమ్పిష్య నస్యపానాఞ్జనాదిషు
యోజ్యోయోగోఽయమున్మాదే ఽపస్మారేభూతరోగిషు. ౧౩

తా:—కానుగగింజలు, దేవదారు, తెల్లఆవాలు, మాల్కంగినీ గింజలు, ఇంగువ, వస, మంజిష్ఠ, త్రిఫలములు, త్రికటుకములు, వీనిని సమభాగములుగగ్రహించి మేకమూత్రముచే మర్దించి ఎండించి చూర్ణించి పానము, అంజనము, నస్యము మొదలగువానియందుపయోగించినయెడల ఉన్మాదము, అపస్మారము, భూతోన్మాదము ఇవి నశించును.

నిర్గుణ్డ్యాదినావనమ్ యోగతరఙ్గిణ్యాః

మూ: నిర్గుణ్డీభవవన్దాక నావనస్యోపయోగతః
ఉపైతిసహసానాశ మపస్మారో నసంశయః. ౧౪

తా:—వావిలిచెట్టుపైనుండు బదనికను తెచ్చి దంచి రసముతీసి ముక్కులో పిండినయెడల అపస్మారవ్యాధి నిస్సంశయముగ నశించును.

యష్ట్యాహ్వాదినావనాఞ్జనే (చికిత్సాసారాత్)

మూ. యష్టీ హిఙ్గు వచా వజ్రి శిరీష లశునామయైః
సాజమూత్రై రపస్మారే సోన్మాదే నావనాఞ్జనే. ౧౫

తా:—అతిమధురము, ఇంగువ, వస, నల్లేరు, దిరిశెనపుగింజలు, వెల్లుల్లి, చెంగల్వకోష్టు వీనిని మేకమూత్రముతోనూరి కణికలుచేసి ఎండించి నస్యమును, నేత్రములకు అంజనమును చేయించినయెడల ఉన్మాదము, అపస్మారము ఇవి నశించును.

చికిత్సాసారాదఞ్జనధూపనే

మూ. పుష్యోద్ధృతం శునఃపిత్తమపస్మారఘ్న మఞ్జనమ్
తదేవసర్పిషాయుక్తం ధూపనం పరమంహితమ్. ౧౬

తా:—పుష్యమీ నక్షత్రమునందు గ్రహించబడిన కుక్కపిత్తమును నేత్రములకు ఆంజనము వైచినను నేతితోకలిపి పొగవైచినను అపస్మారరోగము నశించును.

మనోహ్వాద్యఞ్జనమ్

మూ. మనోహ్వాతార్క్ష్యకంచైవ శకృత్పారావతస్యచ
అఞ్జనం హన్త్యపస్మార మున్మాదఞ్చ విశేషతః. ౧౭

తా:—మనశ్శిల, రసాంజనము, పావురపుపెంట, వీనినినూరి నేత్రములయందు అంజనము వైచినయెడల అపస్మారము, ముఖ్యముగ ఉన్మాదము ఇవి నశించును.

నస్యే శ్వశృగాలాదిపిత్తం వృన్దాత్

మూ. శ్వశృగాలబిడాలానాం కపిలానాం గవామపి
పిత్తాని నస్యతోహన్యు రపస్మారం పృథక్ పృథక్. ౧౮

తా:—కుక్క, నక్క, పిల్లి, కపిలగోవు వీనియొక్క పిత్తములలో దేనిచేనైనను నస్యము చేయించినయెడల అపస్మార వ్యాధులునశించును.

అరణ్యత్రపుసీనస్యమ్

మూ. అరణ్యత్రపుసీచూర్ణం నస్యేనాపస్మృతి ఞ్జయేత్. ౧౯

తా:—అడవిదోసవేరు చూర్ణమును నస్యముచేసినయెడల అపస్మారరోగము నశించును.

మధువచాయోగః

మూ. యః ఖాదేత్క్షీరభక్తాశీ మాక్షికేణ వచారజః
అపస్మారంమహాఘోరం సుచిరోత్థం జయేద్ధ్రువమ్. ౨౦

తా:—వస చూర్ణమును తేనెతోకలిపి సేవించుచు పాలుఅన్నమును భుజించుచుండినయెడల చిరకాలమునుండి అనుసరించియుండు భయంకరమైన అపస్మారవ్యాధి నశించును.

ముస్తకమూలయోగః

మూ. ఉత్తరదిగ్గతముస్తకమూలం బుద్ధ్వా సముద్ధృతం పుష్యే
పీతంపయసా హన్యాదపస్మృతిం గోస్సవర్ణవత్సాయాః. ౨౧

తా:—ఉత్తరపుదిక్కునకు ప్రాకిన తుంగముస్తలవేళ్ళను పుష్యమీ నక్షత్రమునందు తెచ్చి చూర్ణించి సమానవర్ణముగలిగియుండు దూడగలఆవుయొక్క పాలతోకలిపి త్రాగినయెడల అపస్మార వ్యాధినశించును.

కూష్మాణ్డాదిః

మూ. కూష్మాణ్డకగిరోత్థేన రసేన పరిపేషితమ్
అపస్మారవినాశాయ యష్ట్యాహ్వం స పిబేత్త్ర్యహమ్. ౨౨

తా:—బూడిదగుమ్మడికాయ రసముతో అతిమధురమును నూరి కల్కముచేసి మూడుదినములు పానముచేసినయెడల అపస్మారవ్యాధి నశించును.

రసాయనభైరవః చికిత్సాసారాత్

మూ. వచామృతావ్యోష మధూకసార రుద్రాక్ష సిన్ధూద్భవ బార్హతాని
ఫలంసముద్రస్య రసోనకల్కం ధ్మాతంహి నాసాపుటమధ్యదేశే. ౨౩

అపస్మృతిశ్లేష్మమరుచ్ఛిరోరుక్ప్రలాప తన్ద్రాభ్రమ జాడ్యమోహాన్
ససన్నిపాతం శ్రుతికాక్షిభఙ్గా న్సపీనసం హన్తి హలీమకఞ్చ
రసాయనంభైరవనామధేయం జ్ఞాతంవిచారాత్కవివిఠ్ఠలేన. ౨౪

తా:—వస, తిప్పతీగ, త్రికటుకములు, ఇప్పచేవ, రుద్రాక్షలు, సైంధవలవణము, ములక పండు. సముద్రపాలగింజలు, వెల్లుల్లి వీనిని సూక్ష్మచూర్ణముచేసి నాసారంధ్రములలో నూదిన (నస్యము చేయించిన) యెడల అపస్మారము, కఫవాతములచే జనించిన శిరశ్శూల, ప్రలాపము, కునికిపాటు, భ్రమ, మొద్దుతనము, మోహము, సన్నిపాతము, కర్ణభంగము, నేత్రభంగము, పీనస, హలీమకము ఇవి నశించును. ఇయ్యది విఠ్ఠలకవిచే కనుగొనబడిన భైరవరసాయనము.

అపస్మారేఘృతాని బ్రాహ్మీఘృతమ్

మూ. బ్రహ్మీరసే వచాకుష్ఠ శఙ్ఖపుష్పీభిరేవచ
పక్వం పురాతనంసర్పి రపస్మారహరం ధ్రువమ్. ౨౫

తా:—వస, చెంగల్వకోష్టు, తెల్లగంటెనవేళ్ళు వీనిని సమభాగములుగగ్రహించి కల్కము చేసి కల్కమునకు నాలుగింతలు పురాణఘృతము (పాతనెయ్యి) ను, నేతికి నాలుగింతలు సల్లారియాకు రసమునుచేర్చి ఘృతపక్వముగకాచి బలానుసారముగ సేవించినయెడల అపస్మారము నశించును.

సైన్ధవాద్యం ఘృతమ్

మూ. ఘృతంసైన్ధవహిఙ్గుభ్యాం కణాభి స్తచ్చతుర్గుణైః
మూత్రైస్సిద్ధ మపస్మారహృద్గ్రహగ్రహనాశనమ్. ౧౩

తా:—సైంధవలవణ ము, ఇంగువ, పిప్పళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఘృతమును ఘృతమునకు నాలుగింతలు గోమూత్రమునుచేర్చి నేయిమాత్రము మిగులునటులకాచి వడియకట్టి సేవించినయెడల అపస్మారము, ఉరోగ్రహము, గ్రహదోషము ఇవి నశించును.

స్వల్పపఞ్చగవ్యఘృతమ్

మూ. గోశకృద్రసదధ్యమ్ల క్షీరమూత్రైస్సమంఘృతమ్
సిద్ధం చాతుర్థికోన్మాద గ్రహాపస్మారనాశనమ్. ౧౪

తా:—గోమయరసము (ఆవు పేడను పిండగా వచ్చినరసము), పుల్లని ఆవుపెరుగు, గోక్షీరము, గోమూత్రము, గోఘృతము వీని నన్నింటిని సమభాగములుగ గ్రహించి యొకటిగచేర్చి ఘృతపాకవిధి ననుసరించి పక్వముచేసి సేవించినయెడల చాతుర్థికజ్వరము, ఉన్మాదము, గ్రహదోషము, అపస్మారము అను రోగములు నశించును.

కూష్మాణ్డాదిఘృతమ్ వృన్దాత్

మూ. కూష్మాణ్డకరసే సర్పిరష్టాదశగుణే పచేత్
యష్ట్యాహ్వకల్కే తత్సిద్ధమపస్మారహరంపరమ్: ౧౫

తా:—అతిమధురకల్కము నాలుగుపలములు, పురాణఘృతము ఒక ప్రస్థము, బూడిదగుమ్మడికాయలరసము పదునెనిమిది ప్రస్థములు, వీని నన్నింటినొకటిగ చేర్చి ఘృతపక్వముగకాచి పానముచేసిన యెడల అపస్మారమును హరించును.

కటభ్యాది తైలమ్ యోగతరఙ్గిణ్యామ్

మూ. కటభీ నిమ్బకట్వఙ్గ మధుశిగ్రుత్వచారసే
సిద్ధంమూత్రయుతం తైలం లేపాద్ధన్యాదపస్మృతిమ్. ౧౬

తా:—మాల్కంగినీపట్ట, వేపపట్ట, దుందిలపుపట్ట, ఎఱ్ఱమునగపట్ట, వీనిని నూరి కల్కము చేసి కల్కమునకు నాలుగింతలు తైలము, తైలమునకునాలుగింతలు గోమూత్రమునుచేర్చి తైల

పక్వముగగాచి శిరస్సునకు శరీరమునకుకూడ మర్దనముచేసి స్నానము చేయించినయెడల ఆపస్మారవ్యాధి నశించును.

సార్షపంతైలం వృన్దాత్

మూ. అభ్యఙ్గేసార్షపం తైలం బస్తమూత్రేచతుర్గుణే
సిద్ధంస్యాద్గోశకృన్మూత్రే స్నానోద్వర్తనమేవచ. ౩౦

తా:—మేకమూత్రము నాలుగుభాగములు, ఆవనూనె ఒకభాగమునుచేర్చి కాచి సిద్ధము చేయబడిన తైలమును అభ్యంగమునకును, అవు పేడను ఉద్వర్తనమునకును, గోమూత్రమును స్నానమునకును ఉపయోగించినయెడల అపస్మారరోగము నశించును. రోగహరముగ నిటులచేసినను శుద్ధోదకముచే మరల స్నానము చేయించవలయును.

ధూపనమ్

మూ. నకులోలూకమార్జారగృధ్రకీటాహికాకజైః
తుండైః పక్షైః పురీషైశ్చ ధూపనం కారయేద్భిషక్. ౩౧

తా:—ముంగిసమలము, గుడ్లగూబరెక్క, గుడ్లగూబ ముక్కు, పిల్లిమలము, గద్దరెక్క, గద్ద ముక్కు, కీటములరెక్కలు, పాము కుబుసము, కాకిరెక్క, కాకిముక్కు వీని నన్నిటినొకటిగజేర్చి అపస్మారరోగికి ధూపము వైచినయెడల హితకరముగ నుండును.

మూ. దుశ్చికిత్సోస్యహ్యపస్మారశ్చిరకారీమహాగదః
తస్మాద్రసాయనై రేనం ప్రాయశస్సముపాచరేత్. ౩౨

తా:—అపస్మారవ్యాధి ప్రాయికముగ చిరకాలము బాధించునదిగను, దుశ్చికిత్స్యముగను ఉండును కావున రసాయనౌషధములచే వెంటనే శమింపజేయవలయును.

మూ. హృత్కమ్పోఽక్షిరుజాయస్యస్వేదో హస్తాది శీతతా
దశమూలీజలం తస్య కల్యాణాఖ్యఞ్చ యోజయేత్. ౩౩

తా:—అపస్మారవ్యాధియందు హృదయము వణకుట, నేత్రములందునొప్పి, చమటబట్టుట చేతులు మొదలగు అవయవములు చల్లగనుండుట అనునీ లక్షణములు కలిగినయెడల వెచ్చని దశమూల కషాయమునందు కల్యాణఘృతమునుచేర్చి పానము చేయించవలయును.

కల్యాణకంచూర్ణమ్

మూ. పఞ్చకోలం సమరిచం త్రిఫలా బిడ సైన్ధవమ్
కృష్ణావిడఙ్గపూతీక యవానీ ధాన్యజీరకమ్. ౩౪

పీతముష్ణామ్బునా చూర్ణం వాతశ్లేష్మామయాపహమ్
అపస్మారేతథోన్మాదే దుర్నామగ్రహణీగదే
ఏతత్కల్యాణకం చూర్ణం నష్టస్యాగ్నేశ్చదీపనమ్. ౩౫

తా:—పంచకోలములు, మిరియాలు, త్రిఫలములు, బిడాలవణము, సైంధవలవణము, పిప్పళ్ళు; వాయువిడంగములు, కానుగపట్ట, ఓమము, ధనియాలు, జిలకర వీనిని సమభాగములుగ గ్రహించి మృదుచూర్ణమునుచేసి ఉష్ణోదకానుపానముతో సేవించినయెడల వాతశ్లేష్మరోగములు, అపస్మారము, ఉన్మాదము, అర్శస్సు, గ్రహణి ఈరోగములు నశించును. అగ్నిదీప్తికలుగును.

జలమృతలక్షణమ్

మూ. విష్టబ్ధపాయు మూర్ధాక్షం శీతపాదకరోదరమ్
విద్యాజ్జలమృతం జన్తుం శూనపన్నాభిమేహనమ్. ౩౬

తా:—గుదము, శిరస్సు, నేత్రములు ఉబ్బి బిగిసికొనియుండుట, పాదములు, చేతులు, పొట్ట ఇవి చల్లగనుండుట, పాదములు, నాభి, మేహనము ఇవి వాచియుండుట, ఈలక్షణములు శవమునందు కన్పట్టెనేని జలమృతుడని యెఱుంగవలయును. అపస్మారోన్మాదాది వ్యాధులుగలవారు మృతిజెందినపుడు పరీక్షకొఱకు ఇయ్యది చెప్పబడినది.

స్మృతిసాగరరసః రసరత్నప్రదీపాత్

మూ. రసగన్ధక తాలానాం సశిలాతామ్రభస్మనామ్
శుద్ధానాం మూర్ఛితానాఞ్చ చూర్ణం భావ్యం వచాశృతైః. ౩౭
ఏకవింశతిధాపశ్చా ద్బ్రాహ్మీవారా తథైవచ
కటభీబీజతైలేన భావయేదేకవారకమ్. ౩౮

స్మృతిసాగరనామాఽయంరసోఽపస్మారనాశనః
సర్పిషామాషమాత్రోఽయం భుక్తోహన్యాదపస్మృతిమ్. ౩౯

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, శుద్ధతాళకము, శుద్ధమనశ్శిల, తామ్రభస్మము, వీనిని సమభాగములుగ గ్రహించిచూర్ణించి వసకషాయము, వల్లారి ఆకురసము వీనిచే ప్రత్యేకముగ నిరువదియొక్కసారులు, మాల్కంగినీ తైలముచే నొకసారియు భావనలుచేసి మర్దించి మినపగింజలంత మాత్రలుచేసి ఘృతానుపానముతో నొసంగినయెడల అపస్మారవ్యాధి నశించును. దీనిని స్మృతిసాగరరసమనియెదరు.

మూ. ఉన్మాదోక్తో విధిస్సర్వో హ్యపస్మారే ప్రయుజ్యతే. ౪౦

తా:—ఉన్మాదరోగ చికిత్సయందు చెప్పబడిన ఉపచారములనన్నిటిని అపస్మారవ్యాధియందును చేయనగును.

అపస్మారే పథ్యాపథ్యమ్

మూ. లోహితాశ్శాలయో ముద్గాగోధూమాః ప్రతనం హవిః
కూర్మామిషం ధన్వరసా దుగ్ధం బ్రాహ్మీదలంవచా. ౪౧
పటోలం వృద్ధకూష్మాణ్డం వాస్తుకం స్వాదుదాడిమమ్
సోభాఞ్జనం పయఃపేటీ ద్రాక్షా ధాత్రీ పరూషకమ్
అపస్మారగదేన్యాణాం పథ్యమేతదుదీరితమ్: ౪౧

తా:—ఎఱ్ఱవడ్లు, పెసలు, గోధుమలు, పురాణఘృతము, తాబేటిమాంసము, అడవిజంతువుల మాంసరసము, పాలు, వల్లారిఆకు, వస, పొట్లకాయ, బాగుగపండిన బూడిదగుమ్మడిపండు, చక్రవర్తికూర తియ్యదానిమ్మపండు, మునగకాయలు, టెంకాయనీరు. ద్రాక్ష, ఉశిరికపండ్లు, చిట్టీతపండ్లు ఇవి అపస్మారరోగులకు పథ్యకరములుగనుండును.

మూ. మద్యం మత్స్యం విరుద్ధాన్నం తీక్ష్ణోష్ణం గురుభోజనమ్
అతివ్యవాయ మాయాసంపూజ్యపూజావ్యతిక్రమమ్. ౪౩
పత్రశాకాని సర్వాణి బిమ్బ్యా మాషాఢకీఫలమ్
తృషానిద్రాక్షుధావేగాన పస్మారీ నరస్త్యజేత్ ౪౪

తా:—మద్యము, చేపలు, పరస్పర విరుద్ధాహారములు, తీక్ష్ణ ఉష్ణ గురుగుణములుగల పదార్థములు, మైథునము, శరీరపరిశ్రమ, పూజించతగిన వారిని పూజించకుండుట, ఆకుకూరలు, దొండకాయలు, మినుములు, కందులు, దప్పి నిద్ర ఆకలి వీని వేగములను నిరోధించుట ఇవి అపస్మార రోగులకు అపథ్యములుగనుండును.

వాతవ్యాధినిదానం వ్యాఖ్యాస్యామః

మూ. పిత్తంపఙ్గు కఫః పఙ్గుః పఙ్గవోమలధాతవః
వాయునాయత్ర నీయన్తే తత్రగచ్ఛన్తి మేఘవత్. ౧

తా:—శరీరమునందుగల పిత్తము, శ్లేష్మము, మలములు ధాతువులు అనునివి స్వభావముగ చలన శక్తిలేనివిగనుండి వాతప్రేరితములై నానావిధగతులను పొందుచుండును.

వాతవ్యాధేస్సంప్రాప్తి పూర్వక నిదానమాహ

మూ. శక్త్యానుప్రసశక్త్యాఽథ జ్వరాదా ప్రతిపాద్యతే
సర్వవ్యాధినిదానంవా వాతవ్యాధినిరూపణమ్. ౨
రూక్షశీతాల్పలఘ్వన్న వ్యవాయాతిప్రజాగరైః
విషమా దుపచారాచ్చ దోషాసృక్స్రావణాదపి. ౩
లఙ్ఘన ప్లవనా త్యధ్వవ్యాయామాతివిచేష్టితైః
ధాతూనాంసంక్షయా చ్చిన్తాశోకరోగాభికర్షణాత్. ౪
వేగసన్ధారణా దామా దభిఘాతా దభోజనాత్
మర్మఘాతా ద్గజోష్ట్రాశ్వశీఘ్రయానాపతంసనాత్. ౫
దేహే స్రోతాంసిరిక్తాని పూరయిత్వాఽనిలో బలీ
కరోతి వివిధాన్వ్యాధీ న్సర్వాఙ్గైకాఙ్గ సంశ్రయాన్. ౬

తా:—వాతము స్వశక్తిచేగాని ఇతర దోషములను ప్రేరేపించిగాని జ్వరామలను కలిగించుచున్నది. కాబట్టి సమస్తవ్యాధులకు నిదానభూతమైన వాతవ్యాధిని నిరూపించెదను. రూక్షము, శీతము, లఘుగుణముగల పదార్థములను భుజించుట, అల్పముగభుజించుట, అతిమైథునము, రాత్రులయందెక్కువగ మేలుకొనియుండుట, దేశ కాల దేహప్రకృతులకు విరుద్ధములగు ఉపచారములనుచేసికొనుట, కఫపిత్తములు శరీరమునుండి అధికముగ వెడలుట, రక్తము అధికముగ స్రవించుట, మిట్టపల్లములయందు దాటుట, (దుముకుట) ఈదుట, అధికముగ త్రోవనడచుట, దేహపరిశ్రమాదుల నధికముగజేయుట, రసాదిధాతువులు క్షీణించుట, చింత, శోకము, రోగము, వీనిచే అధికముగ కృశించుట, మలమూత్రాది వేగములను నిరోధించుట, ఆమదోషము, దెబ్బతగులుట, భుజించకుండుట, మర్మలయందభిఘాతము కలుగుట, ఏనుగులు, ఒంటెలు, గుఱ్ఱములు వీనిపైనెక్కి అతివేగముగ స్వారిచేయుట, అట్టిసమయములందు పడుట, ఈకారణములవలన ప్రకుపితమైన వాతము శూన్యములైన స్రోతస్సులను పూరించి మిక్కిలి బలిష్ఠమైనదై ఏకాంగమునందైనను, సర్వాంగములయందైనను నానావిధములగు వాతవ్యాధులను కలిగించుచున్నది.

వాతవ్యాధేః పూర్వలక్షణలక్షణే

మూ. అవ్యక్తంలక్షణంతేషాం పూర్వరూపమితిస్మృతమ్
ఆత్మరూపంతుతద్వ్యక్త మపాయే లఘుతా పునః. ౭

తా:—నాతవ్యాధులయొక్క లక్షణములు అస్పష్టముగనుండెనేని పూర్వరూపమనియు, లక్షణములు స్ఫుటముగ నుండెనేని అదియే వ్యాధిస్వరూపమనియు, వ్యాధి లక్షణములు తగ్గుచుండెనేని వ్యాధినివృత్తియగుచున్నదనియు ఎఱుంగవలయును.

మూ. సఙ్కోచః పర్వణాంస్తమ్భో భఙ్గోఽస్థ్నాం పర్వణామపి
లోమహర్షః ప్రలాపశ్చ పాణిపృష్ఠశిరోగ్రహః. ౮

ఖాఞ్జ్యం పాఙ్గుల్యకుబ్జత్వే శోషోఽఙ్గానా మనిద్రతా
గర్భశుక్రరజోనాశః స్పన్దనం గాత్రసుప్తతా. ౯

శిరోనాసాక్షిజత్రూణాం గ్రీవాయాశ్చాపి హుణ్డనమ్
భేదస్తోదా ర్తిరాక్షేపో మోహశ్చాఽఽయాసఏవచ. ౧౦

ఏవంవిధానిరూపాణి కరోతి కుపితోఽనిలః
హేతుస్థానవిశేషాచ్చ భవే ద్రోగవిశేషకృత్. ౧౧

తా:—వేళ్ళయందలి పర్వములు (గణుపులు) ముడుచుకొనిపోవుట, బిగిసికొనియుండుట, గణుపుల సంధులయందును యెముకలయందును పగులగొట్టినటుల బాధకలుగుట, గగుర్పాటు. అసంబద్ధముగ మాటలాడుట, చేతులు వీపు శిరస్సు వీనియందు పట్టుకొనినటులుండుట, గూని, కుంటితనము, గుజ్జారితనము, అవయవములు శుష్కించుట, నిదురపట్టకుండుట, గర్భము శుక్రము రజస్సు ఇవి నశించుట, శరీరము అదరుచుండుట. స్పర్శజ్ఞానము నశించుట, శిరస్సు ముక్కు నేత్రములు జత్రువులు కంఠము ఇవి లోపలికి ఈడ్వబడుట లేక వక్రములగుట, పగులగొట్టినటులను సూదులతో పొడిచినటులను బాధకలుగుట, ఆక్షేపకము (అవయవములు ఎగురుచుండుట), మోహము, ఆయాసము ఈలక్షణములు ప్రకోపము జెందినవాతమువలన కలుగుచుండును. మఱియు ప్రకుపితవాతము కారణభేదముచేతను స్థానభేదముచేతను అశీతివాత వ్యాధులను కలిగించును.

వాతస్యస్థానవిశేషలక్షణమాహ

మూ. వాయురామాశయే క్రుద్ధశ్ఛర్ద్యాదీన్కురుతేసదా
తత్రకోష్ఠాశ్రితేదుష్టే నిగ్రహో మూత్రవర్చసోః
వర్ధ్మహృద్రోగగుల్మార్శః పార్శ్వశూలఞ్చమారుతే. ౧౨

తా:—ఆమాశయమునందలి వాతము ప్రకోపించెనేని వమనము మొదలగు ఆమవికారములను కలిగించును. వాతము కోష్ఠమునజేరి దుష్టమైనయెడల మలమూత్రములనిరోధము, అండవృద్ధి, హృద్రోగము, గుల్మము, అర్శస్సు, పార్శ్వశూల ఈవ్యాధులు కలుగును.

సర్వాఙ్గవాతలక్షణమాహ

మూ. సర్వాఙ్గకుపితేవాతే గాత్రస్ఫురణ భఞ్జనమ్
వేదనాభిః పరీతస్యస్ఫుటన్తీ వాస్యసన్ధయః.. ౧౩

తా:—వాతము సర్వాంగములను ఆశ్రయించి ప్రకోపించినపుడు శరీరమదరుట, పగులుట, నానావిధవేదనలు కలుగుట, సంధులు శిథిలములై పగిలినటులుండుట అను ఈలక్షణములు గలుగును.

గుదస్థానగతవాతలక్షణమాహ

మూ. గ్రహోవిణ్మూత్రవాతానాం శూలాధ్మానాశ్మశర్కరాః
జఙ్ఘోరు త్రికహృత్పృష్ఠరుక్శోషశ్చగుదస్థితే. ౧౪

తా:—వాతము గుదస్థానము నాశ్రయించి ప్రకోపించినపుడు మలమూత్రవాతములు అడ్డగింపబడుట, శూల, పొట్టఉబ్బరము, అశ్మరి, శర్కర అనురోగములు గలుగుట, పిక్కలు, తొడలు, ముడ్డిపూస, హృదయము, వీపు వీనియందు నొప్పి కలుగుట, వాపుగలుట అను నివి కలుగును.

ఆమాశయగతవాతలక్షణమాహ

మూ. రుక్పార్శ్వోదరహృన్నాభౌతృష్ణోద్గారవిషూచికాః
కాసః కణ్ఠాస్యశోషశ్చఛర్దిశ్చాఽఽమాశయేస్థితే: ౧౫

తా:—వాతము ఆమాశయమున ప్రకోపించినయెడల, పార్శ్వములు, ఉదరము, హృదయము, నాభి ఈస్థలములయందు బాధకలుగుట, దప్పి, త్రేనుపులు వచ్చుట, విషూచి, దగ్గు, కంఠము నోరు ఇవి ఎండుట, వాంతి ఈలక్షణములు కలుగును.

పక్వాశయగతవాతలక్షణమాహ

మూ. పక్వాశయస్థోఽన్త్రకూజం శూలాటోపౌ కరోతిచ
కృచ్ఛ్రమూత్రపురీషత్వ మానాహంత్రికవేదనామ్. ౧౬

తా:—పక్వాశయమున వాతము ప్రకోపించినపుడు ప్రేవులరచుట, శూల, క్రిందికడుపు ఉబ్బుట, మూత్రకృచ్ఛ్రము, మలము అతికష్టముగవెడలుట, ముడ్డిపూసయందునొప్పి ఈ లక్షణములు కలుగును.

శ్రోత్రాదిగతవాతలక్షణమాహ

మూ. శ్రోత్రాదిష్విన్ద్రియవధం కుర్యాత్క్రుద్ధస్సమీరణః. ౧౭

తా:—శ్రోత్రములు మొదలగు ఇంద్రియములయందు వాతముప్రకోపించినపుడుఆయా యింద్రియములకు విషయగ్రహణశక్తి నశించును.

త్వగ్గతవాతలక్షణమ్

మూ. త్వగ్రూక్షాస్ఫుటితాసుప్తా కృశాకృష్ణాచ తుద్యతే
ఆతన్యతే సరాగాచ పర్వరుక్త్వగ్గతేఽనిలే. ౧౮

తా:—వాతము చర్మగతమై ప్రకోపించినపుడు శరీరచర్మము రూక్షముగనుండుట, పగులుట, స్పర్శజ్ఞానములేకుండుట, కృశించుట, నల్లబడుట, పొడిచినటుల నొప్పిగలుగుట, చర్మమువాచి కొంచెము ఎఱ్ఱగనుండుట గణుపులలోనొప్పి అనునివి కలుగును.

రసగతవాతలక్షణమ్

మూ. అశ్రద్ధా గౌరవాలస్యం జ్వరో రసగతేఽనిలే. ౧౯

తా:—వాతము రసధాతుగతమై ప్రకోపించినపుడు పనులయందిచ్ఛలేకుండుట, శరీరము బరువుగనుండుట, సోమరితనము, జ్వరము, ఈ లక్షణములుకలుగును.

రక్తగతవాతలక్షణమ్

మూ. రుజస్తీవ్రాస్ససన్తాపా వైవర్ణ్యం కృశతాఽరుచిః
గాత్రేచారూంషి భుక్తస్యస్తమ్భశ్చాసృగ్గతేఽనిలే. ౨౦

తా:—వాతము రక్తధాతుగతమై ప్రకోపించినపుడు తీవ్రమైన నొప్పులు, సంతాపము, శరీరవర్ణము మారుట, కృశించుట, అరోచకము, శరీరమునగుల్లలులేచుట, భోజనానంతరము శరీరము స్తంభించుకొనిపోవుట అనునివి కలుగును.

మాంసమేదోగతవాతలక్షణమాహ

మూ. సర్వాఙ్గంతుద్యతేస్తబ్ధం దణ్డముష్టిహతం యథా
సరుక్శ్రమితమత్యర్థం మాంసమేదోగతేఽనిలే. ౨౧

తా:—వాతము మాంస మేదోధాతువుల నాశ్రయించి ప్రకోపించినపుడు సర్వావయవముల యందును పొడిచినటుల బాధకలుగుట, శరీరము స్తంభించుకొని యుండుట, కర్రచేతను, పిడికిలిచేతను కొట్టినటుల బాధకలుగుట, అవయవములు బడలినటులుండుట అను నివి కలుగును.

మజ్జాస్థిగతవాతలక్షణమాహ.

మూ. భేదోఽస్థిపర్వణాం సన్ధిశూలం మాంసబలక్షయః
అస్వప్నస్సతతారుక్చ మజ్జాస్థికుపితేఽనిలే. ౨౨

తా:—వాతము అస్థిమజ్జలనాశ్రయించి ప్రకోపించినపుడు అస్థులు వ్రేలిగణుపులు వీనియందు పగులగొట్టినటుల బాధ, సంధులయందు నొప్పి, బలమాంసములు క్షీణించుట, నిదుర పట్టకుండుట; శరీరమునందెల్లపుడు బాధకలుగుట అను నీలక్షణములు కలుగును.

శుక్రగతవాతలక్షణమాహ.

మూ. క్షిప్రంముఞ్చతి బధ్నాతి శుక్రస్థః కుపితోఽనిలః
వికృతిం జనయేచ్చాపి శుక్రస్థః కుపితోఽనిలః. ౧౩

తా:—వాతము శుక్రధాతుగతమై ప్రకోపించినపుడు శుక్రము శీఘ్రముగ స్ఖలనమగుట, శుక్ర స్ఖలనము లేకుండుట, అట్టి శుక్రముచే గలిగిన గర్భము పతనమగుట లేక వికారాకృతిని జెందుట, అను నీ లక్షణములు కలుగును.

శిరాగతవాతలక్షణమాహ.

మూ. కుర్యా చ్ఛిరాగతశ్శూలం శిరాకుఞ్చనపూరణమ్
సబాహ్యాభ్యన్తరాయామం ఖల్లీం కుబ్జత్వమేవచ. ౧౪

తా:—వాతము సిరల నాశ్రయించి ప్రకోపించినపుడు శూల, సిరలు ముడుచుకొనుట, ఉబ్బుట, బాహ్యాయామ అన్తరాయామ ఖల్లి కుబ్జత్వములనెడు రోగములు జనించుట అనునివిగలుగును

స్నాయుసన్ధిగతమాహ.

మూ. సర్వాఙ్గైకాఙ్గరోగాంశ్చ కుర్యాత్స్నాయుగతోఽనిలః
హన్తి సన్ధిగతస్సన్ధీ న్శూలశోఫౌ కరోతిచ. ౧౫

తా:—స్నాయుగతమైన వాతము ప్రకోపించినపుడు సర్వాంగవాతములును ఏకాంగవాతములును కలుగును. వాతము సంధిగతమై ప్రకోపించినపుడు సంధులు సడలినటులుండుట, కీళ్ళయందునొప్పి, వాపుజనించుట అనునివి గలుగును.

మూ. ప్రాణోదానౌ సమానశ్చ వ్యానశ్చాపానఏవచ
స్థానస్థా మారుతాఃపఞ్చ వ్యాపయన్తిశరీరిణమ్. ౧౬.

తా:—ప్రాణోదాన సమాన వ్యానాపానములను పంచవాయువులును శరీరమున ఉచితస్థానములందుండి శరీరమును ధరింపజేయుచున్నవి.

మూ. హృదిప్రాణో గుదేఽపాన స్సమానోనాభిమణ్డలే
ఉదానఃకణ్ఠదేశేస్స్యా ద్వ్యానస్సర్వశరీరగః. ౨౭

తా:—ప్రాణవాతము హృదయమునందును, అపానవాతము గుదమునందును, సమానవాతము నాభిమండలమునందును, ఉదానవాతము కంఠమునందును, వ్యానవాతము సర్వశరీరమునందును ఉండును.

పిత్తకఫావృతవాతలక్షణమ్.

మూ. ప్రాణేపిత్తావృతే ఛర్దిర్దాహశ్చైవోపజాయతే
దౌర్బల్యం సదనం తన్ద్రా వైరస్యఞ్చ కఫావృతే. ౨౮

తా:—ప్రాణవాయువు పిత్తముచే ఆవరింపబడినపుడు వాంతియు తాపమునుకలుగును. ప్రాణవాయువు కఫముచే నావరింపబడినపుడు బలహీనము, శరీరావయవములుబడలినటులుండుట, కునికిపాటు, నాలుకకురసము తెలియకుండుట అను నీలక్షణములు కలుగును.

మూ. ఉదానేపిత్తయుక్తేతు దాహోమూర్ఛాభ్రమఃక్లమః
అస్వేదహర్షౌమన్దాగ్ని శ్శీతతాచ కఫావృతే. ౨౯

తా:—ఉదానవాతము పిత్తముతోకూడినపుడు తాపము, మూర్ఛ, భ్రమ, బడలిక ఈలక్షణములు కలుగును. ఉదానవాతము కఫముతోకూడినపుడు చెమటపట్టకుండుట, గగుర్పాటు, అగ్నిమాంద్యము, శైత్యము ఈలక్షణములు కలుగును.

మూ. స్వేదదాహౌష్ణ్యమూర్ఛాస్స్యు స్సమానేపిత్తసంయుతే
కఫేన సఙ్గోవిణ్మూత్రే గాత్రహర్షశ్చ జాయతే. ౩౦

తా:—సమానవాతము పిత్తముతోకూడినపుడు చమట, తాపము, శరీరము వేడిగనుండుట, మూర్ఛ ఈలక్షణములు కలుగును. సమానవాతము కఫముతో కూడినపుడు మలమూత్రముల బంధము, రోమాంచము ఇవి కలుగును.

మూ. అపానేపిత్తసంయుక్తే దాహౌష్ణ్యం రక్తమూత్రతా
అధఃకాయేగురుత్వఞ్చ శీతతాచ కఫావృతే. ౩౧

తా:—అపానవాతము పిత్తముతో కూడినపుడు తాపము, ఉష్ణము, మూత్రము రక్తమువలె యెఱ్ఱగనుండుట అనునీలక్షణములుకలుగును. అపానవాతము కఫముతోకూడినపుడు అధశ్శరీరము బరువుగనుండుట, శైత్యము అనునీలక్షణములు కలుగును.

మూ. వ్యానేపిత్తావృతే దాహోగాత్రవిక్షేపణం క్లమః
స్తమ్భనోదణ్డకశ్చాపి శోఫశూలా కఫావృతే. ౩౨
గురూణిసర్వగాత్రాణి స్తమ్భనఞ్చాస్థిపర్వణామ్.
లిఙ్గంకఫావృతేవ్యానే చేష్టాస్తమ్భ స్తథైవచ. ౩౩

తా:—వ్యానవాతము పిత్తముతోకూడినపుడు తాపము, అవయవములను విసరుట, బడలిక ఈ లక్షణములుకలుగును. వ్యానవాతము కఫముతోకూడినపుడు శరీరము కట్టెవలె స్తంభించుట, నొప్పి, వాపు, ఈలక్షణములుకలుగును. మఱియు శరీరమునందలి సర్వావయవములు బరువుగనుండుట, ఎముకలు, వ్రేలిగణుపులు స్తభించుకొనియుండుట, శరీరావయవములు ఏకార్యములను చేయజాలక నిశ్చేష్టముగ నుండుట అనునివికూడ కలుగును.

ఆక్షేపకాదిరోగలక్షణాన్యాహ

మూ. యదాతుధమనీస్సర్వాః కుపితోఽభ్యేతిమారుతః
తదాక్షిపత్యాశు ముహుర్ముహుర్దేహం ముహుశ్చరః
ముహుర్ముహుస్తదాక్షేపా దాక్షేపక ఇతిస్మృతః. ౩౪

తా:—ప్రకుపితమైనవాతము శరీరమునందలి సమస్తశిరలయందును వ్యాపించి దేహమును మాటిమాటికి ఆక్షేపము (చలించునటుల) జేయును. ఇటుల మాటిమాటికి ఆక్షేపమును కలిగించుచున్నందున ఈ వ్యాధి ఆక్షేపకమని వ్యవహరింపబడుచున్నది.

మూ. క్రుద్ధస్స్వైః కోపనై ర్వాయుః స్థానాదూర్ధ్వంప్రపద్యతే
పీడయ న్హృదయంగత్వా శిరశ్శఙ్ఖౌచ పీడయేత్. ౩౫
ధనుర్వన్నామయేద్గాత్రాణ్యాక్షిపే న్మోహయే త్తతః
సకృచ్ఛ్రాదుచ్ఛ్వసిత్యుచ్చైః స్తబ్ధాక్షోఽథనిమీలకః
కపోతఇవకూజేచ్చ నిస్సంజ్ఞస్సోఽపతన్త్రికః. ౩౬

తా:—స్వకారణములచే ప్రకోపించినవాతము స్వస్థానమునుండి ఊర్ధ్వగమనముగలదియై హృదయమునజేరి శిరస్సుయందును కణతలయందును నొప్పినికలిగించి సర్వావయవములను ధనుస్సువలె వంగునటులజేయును. అందువలన సర్వావయవములు తమంతటతాము చలించుటయు, మూర్ఛయు కలుగును. అట్టిరోగి ఉచ్ఛ్వాస నిశ్వాసములను అతికష్టముచే విడచుచుండుట, కన్నులుమూసికొనిగాని, బిగిసికొనిగానియుండుట. ప్రజ్ఞనశించి పావురమువలె కూయుచుండుట ఈ లక్షణములు కలిగియుండును. ఈ వ్యాధి అపతన్త్రిక వాతమని చెప్పబడుచున్నది.

మూ. దృష్టింసంస్తభ్యసంజ్ఞాంచ హాత్వాకణ్ఠేన కూజతి
హృదిముక్తే నరస్స్వాస్థ్యం యాతి మోహం వృతేపునః. ౩౭
మర్మాశ్రితఃవ్రణంప్రాప్య వాయువ త్సర్వదేహగః
తేన గాత్రోభవేద్దేహః ప్రాణఘ్నమపి తం త్యజేత్
వాయునాదారుణం ప్రాహు రేకే తమపతానకమ్. ౩౮

తా:—పూర్వోక్తవాతము హృదయమునందుజేరి దృష్టిని స్తంభింపజేసి సంజ్ఞనుపోగొట్టి కంఠమునందు ధ్వనినికలిగించును. అట్టివాతము హృదయమునువదలినపుడు రోగిమూర్ఛనుండిలేచును. మరల ఆవాతము హృదయమునజేరినపుడు రోగికిమూర్ఛకలుగును. వాతము మర్మస్థానమునందలి వ్రణమునందు చేరి ప్రకోపించినపుడు శరీరము తెల్లగనుండును. అట్టిరోగిని చికిత్సచేయక వదలవలయును. దీనిని భయంకరమగు అపతానక వ్యాధియనియు కొందరు వచించెదరు.

దణ్డాపతానక ధనుస్తంభయోగిలక్షణమాహ

మూ. కఫాన్వితోభృశంవాయు స్తాస్వేవయదితిష్ఠతి
దణ్డవత్ స్తమ్భయేద్దేహం సతుదణ్డాపతానకః. ౩౯
ధనుస్తుల్యంనమేద్యస్తు సధనుస్తమ్భసంజ్ఞకః
వివర్ణబద్ధవదనః స్రస్తాఙ్గో నష్టచేతనః
ప్రస్విద్యంశ్చ ధనుస్తమ్భీ దశరాత్రం నజీవతి. ౪౦

తా:—వాతము కఫముతోగూడి శిరలలోజేరి ప్రకోపించినపుడు శరీరమును దండమువలె స్తభింపజేయును. దీనినే దండాపతానకమనియెదరు. పూర్వోక్తవాతము శరీరమును'ధనుస్సువలె వంగునటులచేసినయెడల నయ్యది ధనుస్తంభ వాతమని చెప్పబడును. ఈ రోగముగలవానికి ముఖవర్ణముమారుట, నోరుతెరువజాలకుండుట, అవయవములు సడలినటులుండుట, సంజ్ఞనశించుట, అధికముగ చెమటవెడలుట, అనునీలక్షణములు జనించెనేని రోగిపదిదినములలో మరణించును.

అభ్యన్తరాయామస్య సాధారణంరూపమాహ.

మూ. అఙ్గులీగుల్ఫజఠర హృద్వక్షోగలసంశ్రితః
స్నాయుప్రతానమనిలో యదాక్షిపతి వేగవాన్. ౪౧
విష్టబ్ధాక్షః స్తబ్ధహను ర్భగ్నపార్శ్వః కఫంవమన్
అభ్యన్తరం ధనురివ యదానమతిమానవః
తదాస్యాభ్యన్తరాయామం కురుతే మారుతోబలీ. ౪౨

తా:—ప్రేళ్ళు, చీలమండ, ఉదరము, హృదయము, వక్షస్థలము, కంఠము ఈస్థానములయందు వాతము ప్రకుపితమై వేగముతోకూడి శరీరమునందలి స్నాయువులు కండరములు మొదలగువానిని వంగునటులజేయును. దానివలన నేత్రములు నిశ్చలముగనుండుట, దవుడలు పట్టుకొనిపోవుట, ప్రక్కల యందు పగులకొట్టినటుల నొప్పి, కఫమువాంతియగుట, అనులక్షణములుకలిగి శరీరము ధనుస్సువలె ముందుభాగమునకు వంగిపోవును. గనుక దీనిని అభ్యంతరాయామవాత మనియెదరు.

బహిరాయామవాతలక్షణమ్.

మూ. బాహ్యస్నాయుప్రతానస్థో బాహ్యాయామం కరోతిచ
తమసాధ్యంబుధాఃప్రాహు ర్వక్షఃకట్యూరుభఞ్జనమ్. ౪౩

తా:—అంతరాయామవాతమునందు వలెనే వాతము ప్రకోపించి పృష్ఠభాగమునందలి శిరా స్నాయు కండరములందుచేరి శరీరమును వెనుకకువంచెనేని బాహ్యాయామవాతమని లేక బహిరాయామ వాతమని వచించెదరు. ఈవ్యాధియందు వక్షస్థలము నడుము తొడలువంగిపోవుటచే నియ్యది అసాధ్యముగ నుండును.

నిమిత్తభేదేన చతుర్థాక్షేపకమాహ.

మూ. కఫపిత్తాన్వితోవాయు ర్వాయురేవచ కేవలః
కుర్యా దాక్షేపక న్త్వన్యం చతుర్థమభిఘాతజమ్. ౪౪

తా:—దండాద్యభిఘాతములవలన వాతముప్రకోపించి కఫపిత్తములతోకూడిగాని లేక స్వయముగగాని నాల్గవదియగు అభిఘాతజాక్షేపకమను వ్యాధిని కలిగించును.

అపతానకస్యఅసాధ్యత్వమాహ.

మూ. గర్భపాతనిమిత్తశ్చ శోణితాతిస్రవాచ్చ యః
అభిఘాతనిమిత్తశ్చ ససిధ్యత్యపతానకః. ౪౫

తా:—గర్భపాతము, రక్తము శరీరమునుండి అధికముగపోవుట, అభిఘాతము అను నీకారణములచే గలిగిన అపతానకవ్యాధి అసాధ్యమని యెరుంగవలయును.

పక్షవధమాహ.

మూ. గృహీత్వాఽర్ధంతనోర్వాయు శ్శిరాస్స్నాయూ ర్విశోష్యచ
పక్షమన్యతరంహన్తి సన్ధిబన్ధా న్విమోక్షయన్. ౪౬

కృత్స్నో౽ర్ధకాయస్తస్యస్యాదకర్మణ్యోవిచేతనః
ఏకాఙ్గరోగం తం కేచి దన్యేపక్షవధం విదుః
సర్వాఙ్గరోగం తద్వచ్చ సర్వకాయాశ్రితే౽నిలే. ౪౭

తా:—వాతము ప్రకోపించి శరీరమునందలి అర్ధభాగమును వ్యాపించి అందలి శిరాస్నాయువులను శోషింపజేసి సంధిబంధములను శిథిలముగజేసి ఆయర్ధశరీరమునందలి స్పర్శజ్ఞానము చలనాది వ్యాపారమునందు సామర్థ్యము వీనిని లేకుండునట్లుజేయును. దీనిని ఏకాంగవాతమని కొందఱును పక్షవధవాతమని మఱికొందఱును వచించుచున్నారు.

పై విధముగ వాతము సర్వశరీరమును వ్యాపించెనేని సర్వాంగవాతమని వచించెదరు.

మూ: దాహసన్తాపమూర్ఛా స్స్యు ర్వాయౌపిత్తసమన్వితే
శైత్యశోఫ గురుత్వాని తస్మిన్నేవ కఫావృతే. ౪౮

తా:—వాతము పిత్తముతోగూడి పక్షవధవాతమును కలిగించెనేని మంట, సంతాపము, మూర్ఛ, ఈలక్షణములు కలుగును. వాతము కఫముతోగూడి పక్షవధమును కలిగించెనేని శైత్యము, శోఫ, శరీరము బరువుగనుండుట ఈలక్షణములు కలుగును.

మూ. శుద్ధవాతహతం పక్షం కృచ్ఛ్రసాధ్యతమం విదుః
సాధ్యమన్యేన సంసృష్ట మసాధ్యం క్షయహేతుకమ్. ౪౯

తా:—మఱియు కఫపిత్తముల సంబంధములేక కేవల వాతముచే గలిగిన పక్షవధ వాతము కృచ్ఛ్రసాధ్యతమమనియు, కఫపిత్తములతోగూడి జనించిన పక్షవధవాతము సులభసాధ్యమనియు, ధాతుక్షయమువలన కేవలవాతము ప్రకోపించుటచే జనించిన పక్షవధవాతము అసాధ్యమనియు నెఱుంగునది.

మూ. గుర్విణీసూతికాబాలవృద్ధక్షీణేష్వసృక్క్షయాత్
పక్షాఘాతం పరిహరే ద్వేదనారహితంయది. ౫౦

తా:—గర్భవతి, బాలింత, బాలురు, వృద్ధులు, కృశించినవారు, వీరికికలిగిన పక్షవాతము, రక్తక్షయముచే కలిగినపక్షవధము, వ్యాధిసోకిన ప్రదేశమునందు నొప్పిలేకుండుపక్షవధము అసాధ్యమనియెఱింగి వైద్యుడు చికిత్సచేయక విడువవలయును.

మూ. తస్యాగ్రజో రోమహర్షో వేపథు ర్నేత్రమావిలమ్
వాయురూర్ధ్వం త్వచిస్వప్నం తోదం మన్యాహనుగ్రహా, ౫౧

తా:—అర్దితవాతము జనించుటకుముందు శరీరమున గగుర్పాటు, వణకు, కన్నులు కలకబారియుండుట, వాతమునకు ఊర్ధ్వగమనముకలుగుట, చర్మము మొద్దుబారుట, సూదులతో పొడిచినట్లు

బాధగలుగుట, మన్య, హనువు (దవుడ) లు ఇవి పట్టుకొనినటులుండుట అను ఈ లక్షణములు కలుగును.

అర్దితవాతమాహ

మూ. ఉచ్చైర్వ్యాహరతో౽త్యర్థం ఖాదతః కఠినానిచ
హసతో జృమ్భతో భారా ద్విషమా చ్ఛయనాసనాత్: ౫౨
అభిఘాతా ద్దివాస్వాపా జ్జిహ్వానిర్లేఖనా త్పునః
వ్రణపాకా త్కరాఘాతా చ్ఛిరావ్యధనత స్తథా. ౫౩
మర్మసఞ్ఛేదనాన్నేత్ర కర్ణనాసా విఘర్షణాత్
తీక్ష్ణమద్యాసవాపానాద్ధారణా ద్వేగనిగ్రహాత్. ౫౪
శిరోనాసౌష్ఠ చుబుక లలాటేక్షణసన్ధిషు
అర్దయత్యనిలోవక్త్ర మర్దితం జనయే త్తతః. ౫౫
వక్రీభవతివక్త్రార్ధం గ్రీవాచాప్యపవర్తతే
శిరశ్చలతి వాక్సఙ్గో నేత్రాదీనాఞ్చ వైకృతమ్. ౫౬
గ్రీవాచుబుకదన్తానాం తస్మిన్పార్శ్వేచవేదనా
తమర్దితమితిప్రాహు ర్వ్యాధిం వ్యాధివిశారదాః, ౫౭

తా:—పెద్దగమాటలాడుట, కఠినములగుపదార్థములను నములుట, పెద్దగనవ్వుట, ఆవులించుట, బరువును మోయుట, హెచ్చుతగ్గుగనుండు ప్రదేశమున పరుండుట, లేక విషమముగపరుండుట, విషమముగకూర్చుండుట, అభిఘాతము, పగటినిద్ర, జిహ్వానిర్లేఖనము, వ్రణములుపక్వమగుట, చెంపదెబ్బతగులుట, శిరావ్యధనము, మర్మస్థానములందు గాయముతగిలి తెగుట. నేత్రములు, కర్ణములు, నాసిక, వీనిని అధికముగ రుద్దుట, తీక్ష్ణములగు సారాయములు, ఆసవములు వీనిని త్రాగుట, మలమూత్రాదివేగములను నిరోధించుట అను నీకారణములవలన శిరస్సు, నాసిక, పెదవులు, గడ్డము, నుదురు, నేత్రములు, సంధులు ఈస్థలములయందలి వాతముప్రకోపించి వక్త్రమునుపీడించి అర్దితమను వ్యాధిని కలిగించుచున్నది.

ఈవ్యాధియందు ముఖమునందర్ధభాగము వంకరపోవుట. కంఠముకూడతిరిగిపోవుట, శిరస్సువణకుట, మాటవెడలకుండుట, నేత్రములు మొదలగునవి వికృతినొందుట, వ్యాధిగలిగిన పార్శ్వమునందు కంఠము, గడ్డము, దంతములు వీనియందునొప్పి ఈలక్షణములుకలుగును. దీనిని అర్దితవ్యాధియని వైద్యశాస్త్రజ్ఞులు వచించెదరు.

మూ. వాతా త్పిత్తా త్కఫాచ్చైవ త్రిధా స స్యా త్సమాసతః. ౫౮

తా:—అర్దితవాతమను వ్యాధి వాతమువలనను, పిత్తమువలనను, కఫమువలనను జనించుటచేత అర్దితవాతము సంక్షేపముగ మూడువిధములగుచున్నది.

"వాతా త్పిత్తా త్కఫాచ్చైవ" అను వాక్యమునకు అర్దితవాతము వాతసంబంధము లేకనే

జనించుట అసంభవముగనుక కేవల వాతమువలనను, వాతపిత్తములవలనను, వాతశ్లేష్మములవలనను జనించుచున్నదని అర్థమును గ్రహించవలయును.

మూ. లాలాతిప్రసవః కమ్పః స్ఫురణం హనుసఙ్గ్రహః
ఓష్ఠయోఃశ్వయథు శ్శూల మర్దితే వాతజేభవేత్. ౫౯

తా:—కేవల వాతమువలనగలిగిన అర్దితవాతమునందు నోటజొల్లుకారుట, వణకు, శరీరమదరుచుండుట, దవుడలు పట్టుకొనిపోవుట, పెదవులువాచుట, వ్యాధిజనించిన పార్శ్వమున పొడిచినటుల నొప్పికలుగుట ఈలక్షణములు కలుగును.

మూ. పీతమాస్యం జ్వర స్తృష్ణా పిత్తేమూర్ఛాచ దీపనమ్
గణ్డేశిరసిమన్యాయాంశోఫః స్తమ్భః కఫోద్భవే. ౬౦

తా:—పిత్తముతోకూడిన అర్దిత వాతవ్యాధియందు ముఖము పచ్చగనుండుట, జ్వరము, దప్పి, మూర్ఛ, నాసాదిస్రోతస్సులనుండి పొగ వెడలినటులుండుట అను నీలక్షణములు కలుగును. చెక్కిళ్ళు, శిరస్సు, మన్య ఈస్థలములయందు పట్టుకొనినటులను వాపుకలిగియు నుండుట, అను నీలక్షణములు కఫముతోకూడిన అర్దిత వాతమునందు కలుగును.

అర్దితస్యాసాధ్యలక్షణమాహ.

మూ. క్షీణస్యానిమిషాక్షస్య ప్రసక్తావ్యక్తభాషిణః
నసిధ్యత్యర్దితంగాఢంత్రివర్షం వేపనస్యచ. ౬౧

తా:—క్షీణించినవాడును, రెప్పపాటులేక చూచువాడును, అస్పష్టముగ మాటలాడువాడును, మూడుసంవత్సరములనుండి ఈవ్యాధిచే పీడింపబడువాడును, వణకువాడును నను వీరలకు అర్దితవ్యాధి కుదుర నేరదు.

మూ. గతేవేగే భవేత్స్వాస్థ్యం సర్వేష్వాక్షేపకాదిషు. ౬౨

తా:—పూర్వోక్తాక్షేపకాది వాతవ్యాధు లన్నిటియందును వాతవేగము తగ్గినపుడు బాధలు తగ్గుచుండును. వాతవేగము అధికమైనపుడు బాధలు హెచ్చుచుండును.

వాతవేగము హెచ్చినపుడు బాధహెచ్చును వాతవేగము తగ్గినపుడు బాధతగ్గును అనునది ఆక్షేపకవాతములందు మాత్రమే కలుగునని వాగ్భటుడు వచించెను.

హనుస్తమ్భవాతమాహ.

మూ. జిహ్వానిర్లేఖనా చ్ఛుష్కభక్షణా దభిఘాతతః
కుపితోహనుమూలస్థః స్రంసయిత్వాఽనిలోహనుమ్. ౬౩

కరోతి వివృతాస్యత్వ మథవా సంవృతాస్యతామ్
హనుగ్రహస్స తేనస్యా త్కృచ్ఛ్రాచ్చర్వణభాషణమ్. ౬౪

తా:—నాలుకనుగీచుట, గట్టివస్తువులను నమలుట, దెబ్బతగులుట అను నీకారణములచేత తాలుమూలములందలి వాతము ప్రకోపించి హనుసంధులను సడలింపజేసి హనుగ్రహమను వ్యాధిని కలిగించుచున్నది. ఈవ్యాధియందు తెఱచిన నోటిని మూయజాలకుండుట, మూసిననోటిని తెరువజాలకుండుట, అతికష్టముగనమలుట, అతికష్టముగ మాడలాడుట అను నీలక్షణములు కలుగును.

మన్యాస్తమ్భవాతమాహ

మూ. దివాస్వప్నాసమస్థానవివృతోర్ధ్వనిరీక్షణైః
మన్యాస్తమ్భం ప్రకురుతే సఏవ శ్లేష్మణావృతః. ౬౫

తా:—పగటినిద్ర, విషమప్రదేశములందు శయనించుట, కండ్లు బాగుగ తెఱచి పైకిచూచుట ఈకారణములచే వాతము ప్రకోపించి కఫముతోగూడి మన్యయను నరములను స్తంభింపజేయును దీనిని మన్యాస్తంభమనియెదరు.

జిహ్వాస్తమ్భవాతమాహ

మూ. వాగ్వాహిని శిరాసంస్థో జిహ్వాంస్తమ్భయతేఽనిలః
జిహ్వాస్తమ్భస్స తేనాన్నపానవాక్యేష్వనీశతా. ౬౬

తా:—వాగ్వహములగు శిరలయందు వాతముప్రకోపించి నాలుకను స్తంభింపజేయును. దీనిని జిహ్వాస్తంభమనియెదరు. ఈవ్యాధిపీడితులు ఆహారమునుతినుటకును, నీటినిత్రాగుటకును, మాటలాడుటకును శక్తిలేకనుందురు.

కుబ్జవాతమాహ

మూ. హృదయం యదివాపృష్ఠ మున్నతం క్రమశస్సరుక్
క్రుద్ధోవాయుర్యదాకుర్యా త్తదా తం కుబ్జమాదిశేత్. ౬౭

తా:—వాతము ప్రకోపించి వక్షస్థలమునుగాని వీపునుగాని క్రమముగ ఉబ్బుకొనివచ్చునటులజేసి బాధనుకలిగించును. దీనిని కుబ్జవాతమందురు.

శిరోగ్రహవాతమాహ

మూ. రక్తమాశ్రిత్యపవనః కుర్యా న్మూర్ధధరాశ్శిరాః
రూక్షా స్సవేదనాః కృష్ణా స్సోఽసాధ్యస్స్యాచ్ఛిరోగ్రహః. ౬౮

తా:—రక్తగతమైన వాతము ప్రకోపించి మెడనుండి శిరస్సువరకు వ్యాపించియుండు సిరలను రూక్షముగను, నొప్పితోకూడినవిగను, నల్లనివిగను చేయును. దీనిని శిరోగ్రహమనియు, శిరాగ్రహమనియు వచించెదరు.

గృధ్రసీవాతమాహ

మూ. స్ఫిక్పూర్వాం కటిపృష్ఠోరు జాను జఙ్ఘా పదం క్రమాత్
గృధ్రసీస్తమ్భరుక్తోదై ర్గృహ్ణాతి స్పన్దతేముహుః. ౬౯

తా:—పిరుదులకుపైభాగము, నడుము, వీపు, తొడలు, మోకాళ్ళు, పిక్కలు, పాదములు, ఈస్థానములయందలి వాతము ప్రకోపించి క్రమముగస్తంభించుట, నొప్పి, సూదులతోగుచ్చినటుల బాధ, మాటిమాటికివణకు ఈలక్షణములతోగూడి గృధ్రసీవాతమును కలిగించును.

మూ. వాతా ద్వాతకఫాభ్యాంవా విజ్ఞేయా సా ద్విధాపునః
వాతజాయాం భవేత్తోదో దేహస్యాపి ప్రవక్రతా
జానుకట్యూరుసన్ధీనాం స్ఫురణం సుప్తతాభృశమ్. ౭౦
వాతశ్లేష్మోద్భవాయాన్తు స్తైమిత్యం వహ్నిమార్దవమ్
తన్ద్రాముఖప్రసేకశ్చ భక్తద్వేష స్తథైవచ. ౭౧

తా:—పైగృధ్రసీవాతము కేవలము వాతము వలనను, వాతకఫములవలనను జనించుటంజేసి రెండువిధములగుచున్నది. కేవలవాతమువలన జనించిన గృధ్రసీవాతమునందు సూదులతో పొడిచినటుల నొప్పి, శరీరము వంకరపోవుట, మోకాళ్ళు, నడుము, తొడయెముకలసంధి ఈస్థానములు అదరుచుండుట, స్పర్శజ్ఞానములేకుండుట అనునివి కలుగును.

వాతకఫములవలన జనించిన గృధ్రసీవాతమునందు శరీరముపై తడిగుడ్డ కప్పినటులనుండుట, అగ్నిమాంద్యము, కునికిపాటు, నోటనీరూరుట, అన్నమునందిచ్ఛలేకుండుట, ఈలక్షణములు కలుగును.

విశ్వాచీవాతమాహ.

మూ. తలంప్రత్యఙ్గులీనాం యా కణ్డరా బాహుపృష్ఠతః
బాహ్వోఃకర్మక్షయకరీ విశ్వాచీతిహి సోచ్యతే. ౭౨

తా:—వాతము భుజముయొక్క వెనుకప్రక్కనుండి అరచేయివేళ్ళవరకు వ్యాపించియుండు కండరములయందుచేరి బాహువును పనిచేయలేనిదానినిగా చేయును. దీనిని విశ్వాచీవాతమనియెదరు.

క్రోష్టుశీర్షవాతమాహా

మూ. వాతశోణితజశ్శోథో జానుమధ్యే మహారుజః
జ్ఞేయః క్రోష్టుకశీర్షస్తు స్థూలః క్రోష్టుకశీర్షవత్. ౭౩

తా:—ప్రకుపితములైన వాతరక్తములవలన మోకాలిమధ్యయందు మిక్కిలి బాధనుగలిగించు వాపు జనించును. ఇయ్యది నక్కతలవలె నుండుటవలన క్రోష్టుక శీర్షమని వ్యవహరింపబడుచున్నది.

ఖఞ్జపఙ్గ్వోర్లక్షణమాహా.

మూ. వాయుస్సక్థ్యాశ్రితస్సక్థ్నః కణ్డరామాక్షిపేద్యదా
ఖఞ్జస్తదాభవేజ్జన్తుః పఙ్గుస్సక్థ్నో ర్ద్వయోర్వధాత్. ౭౪

తా:—తొడలయందలి వాతము ప్రకోపించి ఒక తొడకండరములను వ్యాపించి కుంటితనమును కలిగించినయెడల ఖంజవాతమనియు, వాతము పై విధముగ రెండుతొడలయందును వ్యాపించి కుంటితనమును కలిగించినయెడల పంగువాతమనియు నెఱుంగవలయును

కలాయఖఞ్జవాతమాహా

మూ. ప్రక్రామన్వేపతేయస్తు ఖఞ్జన్నివచ గచ్ఛతి
కలాయఖఞ్జం తంవిద్యా న్ముక్తసన్ధిప్రబన్ధనమ్. ౭౫

తా:—నడచుటకు ప్రారంభించునపుడు కాలువణకుట, కుంటుట, సంధిబంధములుసడలుట, ఈ లక్షణములుకలిగినయెడల కలాయఖంజమని యెఱుంగవలయును.

వాతకణ్టకమాహా

మూ. రుక్పాదే విషమే న్యస్తే శ్రమాద్వా జాయతే యదా
వాతేనగుల్ఫమాశ్రిత్య తమాహుర్వాతకణ్టకమ్. ౭౬

తా:—విషమప్రదేశములందు నడచుటవలనగాని, శ్రమవలనగాని, వాతము ప్రకోపించి మడిమయందుచేరి నొప్పినికలిగించును. దీనిని వాతకంటకమనియెదరు.

పాదకణ్టకవాతమాహా.

మూ, న్యస్తేతువిషమేపాదే రుజఃకుర్యాత్సమీరణః
పాదకణ్టకఇత్యేష విజ్ఞేయస్తలకాశ్రితః. ౭౭

తా:—విషమప్రదేశములయందు నడచుటవలన వాతము ప్రకోపించి అరకాలియందు చేరి నొప్పినికలిగించును. దీనిని పాదకంటమనియెదరు.

పాదదాహవాతమాహ

మూ. పాదయోఃకురుతేదాహం పిత్తాసృక్సహితోఽనిలః
విశేషతశ్చఙ్క్రమతః పాదదాహం తమాదిశేత్. ౭౮

తా:—వాతము ప్రకోపించి పిత్తరక్తములతోకూడి పాదములయందు మంటనుగలిగించును. ఈ వ్యాధిని పాదదాహమనియెదరు. ఈ వ్యాధి విశేషముగ నడచువారికి ప్రాయికముగ కలుగుచుండును.

పాదహర్షవాతమాహ

మూ. హృష్యేతేచరణౌయస్య భవేతాఞ్చ ప్రసుప్తవత్
పాదహర్షస్సవిజ్ఞేయః కఫవాతప్రకోపజః. ౭౯

తా:—కఫవాతములు ప్రకోపించుటవలన పాదములయందు హర్షము (తిమ్మిరిపట్టినట్లుండుట) స్పర్శజ్ఞానములేకుండుట, అనునీలక్షణములుకలుగును. దీనిని పాదహర్షమని వచించెదరు.

అంసశోషావబాహుకౌ.

మూ. అంసదేశేస్థితోవాయు శ్శోషయేదంసబన్ధనమ్
శిరాశ్చాఽఽకుఞ్చ్య తత్రస్థో జనయత్యవబాహుకమ్. ౮౦

తా:—భుజశిరస్సులందలి వాతము ప్రకోపించి భుజసంధిని బంధించి శోషింపజేయును. దీనిని అంస శోషమనియెదరు. మఱియు భుజ శిరస్సులయందలి వాతము ప్రకోపించి అందలి సిరలను ముడుచుకొనునటులజేసి అవబాహుకమను వ్యాధిని కలిగించును. ఈవ్యాధి బాహువును కదలనీయకుండ జేయును.

మూక మిమ్మిణ గద్గదానాహ.

మూ. ఆవృత్యసకఫోవాయు ర్ధమనీశ్శబ్దవాహినీః
నరాన్కరోత్యక్రియకా న్మూకమిమ్మిణగద్గదాన్. ౮౧

తా.—ప్రకోపించిన వాతము కఫముతోగూడి వాగ్వహములగు ధమనులను అడ్డగించి వాగ్వ్యాపారశూన్యమగు మూక (మూగ), మిమ్మిణ (నత్తి), గద్గద (డగ్గుత్తిక) అను వ్యాధులను కలిగించును.

ఊర్ధ్వవాతమాహ.

మూ. అధఃప్రతిహతోవాయుః శ్లేష్మణామాయునాఽథవా
కరోతి భృశముద్గార మూర్ధ్వవాత స్సఉచ్యతే. ౮౨

తా:—కఫముచేగాని, పిత్తముచేగాని అడ్డగింపబడిన వాతము ఊర్ధ్వగమనముగలదియై విశేషముగ త్రేనుపులను కలిగించును. దీనిని ఊర్ధ్వవాతమని వచించెదరు.

తూనీవాతలక్షణమాహ.

మూ. అధో యా వేదనాయాతి వర్చోమూత్రాశయోత్థితా
భినత్తీవగుదోపస్థం సా తూనీనామనామతః. ౮౩

తా:—మలమూత్రాశయములందు జనించినబాధ గుదము, గుహ్యాప్రదేశము, వీనిని భేదించు నటుల అధోభాగమునకు వ్యాపించెనేని నయ్యది తూనీవాతమనబడును.

ప్రతితూనీలక్షణమాహ.

మూ. గుదోపస్థోత్థితాసైవ ప్రతిలోమం పరిధావతి
వేగైఃపక్వాశయంయాతి ప్రతూనీతిహి సోచ్యతే. ౮౪

తా:—గుదము, గుహ్యప్రదేశము వీనియందు వేదనజనించి వాతవేగముచే ఊర్ధ్వముగ (ప్రతిలోమముగ) వ్యాపించి పక్వాశయమునకుచేరినయెడల ప్రతూనీవాతమని వచించెదరు.

బాధిర్యవాతమాహ

మూ. యదాశబ్దవహంస్రోతో వాయురావృత్యతిష్ఠతి
శుద్ధః శ్లేష్మాన్వితో వాఽపి బాధిర్యం తేనజాయతే. ౮౫

తా:—కేవలవాతముగాని, కఫముతోగూడిన వాతముగాని ప్రకోపించి శబ్దవహస్రోతస్సుల నడ్డగించి బాధిర్యమనురోగమును కలిగించుచున్నది. బాధిర్యమనగా చెవుడు.

ఆధ్మానవాతలక్షణమాహ

మూ. సాటోపమత్యుగ్రరుజ మాధ్మాతముదరం భృశమ్
ఆధ్మానమితిజానీయా ద్ఘోరం వాతనిరోధజమ్. ౮౬

తా:—అపానవాతమును నిరోధించుటవలన పక్వాశయమునందు గుడగుడమనుశబ్దముగలుగుట, తీవ్రమైన నొప్పి, గాలితోనిండిన తోలు తిత్తివలె పొట్టఉబ్బుట అనునీలక్షణములుకలుగును. దీనిని ఆధ్మానవాతమని వచించెదరు.

ప్రత్యాధ్మానవాతమాహ

మూ. విముక్తపార్శ్వహృదయం తదేవాఽఽమాశయోత్థితమ్
ప్రత్యాధ్మానం విజానీయాత్కఫవ్యాకులితానిలమ్. ౮౭

తా:—వాతము కఫముతోకూడి ప్రకోపించి ఆమాశయమునందు గుడగుడశబ్దము, తీవ్రమైన నొప్పి, పొట్ట ఉబ్బుట, అను వీనినికలిగించును. దీనిని ప్రత్యాధ్మానమనియెదరు. ఈ వ్యాధియందు నొప్పి ఆమాశయమునమాత్రమే కలుగును. పార్శ్వములు గుండెవీనియందు లేకుండును.

వాతాష్ఠీలామాహ

మూ. నాభేరధస్తాత్సఞ్జాత స్సఞ్చారీ యదివాఽచలః
అష్ఠీలావద్ఘనోగ్రన్థి రూర్ధ్వమాయతఉన్నతః
వాతాష్ఠీలాం విజానీయా ద్బహిర్మార్గనిరోధినీమ్. ౮౮

తా:—నాభికిక్రిందిభాగమున కమ్మరపనిచేయువారి ఇనుపడాకలివలె కఠినమును, ఉన్నతమును, వెడలుపును, వర్తులమును అగుగ్రంధిజనించి కదలుచుగాని కదలకగాని ఉండును. ఈ వ్యాధిని వాతాష్ఠీలయని వచించెదరు. ఈ వ్యాధియందు బహిర్మార్గము లడ్డగింపబడుటచే వాతమూత్ర పురీషములు నిరోధింపబడియుండును.

ప్రత్యష్ఠీలామాహ

మూ. ఏతామేవరుజోపేతాం వాతవిణ్మూత్రరోధినీం
ప్రత్యష్ఠీలామితివదే జ్జఠరే తిర్యగుత్థితామ్. ౮౯

తా:—పై జెప్పిన అష్ఠీలయను గ్రంధియే జఠరమునందు అడ్డముగ జనించి వేదనతోకూడి వాతమూత్రపురీషముల మార్గములను అడ్డగించినయెడల ప్రత్యష్ఠీలయని వ్యవహరింపబడును.

మూ. మారుతేఽనుగుణేబస్తౌ మూత్రం సమ్యక్ప్రవర్తతే
వికారా వివిధాశ్చాపి ప్రతిలోమే భవన్తిహి. ౯౦

తా:—వస్తియందు అపానవాతము అనులోమముగ సంచరించుచున్నయెడల మూత్రము బాగుగ వెడలుచుండును. వాతము వస్తియందు ప్రతిలోమముగ సంచరించుచుండెనేని నానావిధ మూత్రవ్యాధులు జనించును.

సర్వాఙ్గకమ్పవాతమాహ

మూ. సర్వాఙ్గకమ్ప శ్శిరసో వాయు ర్వేపథుసంజ్ఞకః
ఖల్లీతు పాదజఙ్ఘోరు కరమూలావమోటనీ. ౯౧

తా:—సర్వావయవములును శిరస్సును వాతముచే వణకుచున్నయెడల కంపవాతమని చెప్పబడును. వాతము ప్రకోపించి పాదములు, పిక్కలు, తొడలు, మణికట్టు ఈస్థలములయందలి సిరలను బంధించినయెడల ఖల్లీవాత మనబడును.

అనుక్తవాతరోగసఙ్గ్రహమాహ.

మూ. స్థానానామనురూపైశ్చ లిఙ్గైశ్శేషా న్వినిర్దిశేత్
సర్వేషు తేషు సంసర్గం పిత్తాద్యై రుపలక్షయేత్. ౯౨

తా:—వాతవ్యాధిజనించు కుక్షి, నఖములు, మొదలగు స్థానములను బట్టియు, శూల, భేద, తోదాది వేదనావిశేషమునుబట్టియు అనుక్తములగు ఇతర వాతవ్యానుల నన్నిటిని తెలిసికొనవలయును. మఱియు నీవ్యాధులయందు పిత్తకఫముల సంసర్గము ఉండెనేని సంసృష్టవాత వ్యాధులనియెఱుంగ వలయును.

శీతవాతస్పర్శవాతరక్తవాతలక్షణాని

మూ. హిమన్తీవచగాత్రాణి రోమాఞ్చాద్ధురితానిచ
శిరోక్షివేదనాలస్య శీతవాతస్యలక్షణమ్. ౯౩

అఙ్గేషుతోదనం ప్రాయో దాహః స్పర్శంనవిన్దతి
మణ్డలానిచ దృశ్యన్తే స్పర్శవాతస్యలక్షణమ్. ౯౪

పాదయోశ్చభవేద్దాహ స్త్వక్స్ఫోటః శ్వయథుః క్లమః
రక్తస్రావః స్పన్దనఞ్చ రక్తవాతస్యలక్షణమ్. ౯౫

తా:—శరీరావయవములు మంచువలె చల్లగనుండుట, గగుర్పాటు, వణకు, శిరస్సు, నేత్రములు వీనియందు నొప్పి పనులయందు అలసటగనుండుట ఈలక్షణములుగలది శీతవాతమని యెఱుంగ వలయును.

అవయవములయందు సూదులతో పొడిచినటుల నొప్పి, తాపము, స్పర్శజ్ఞానము నశించుట, శరీరమున మచ్చలేర్పడుట, ఈలక్షణములు గలది స్పర్శవాతమని యెఱుంగవలయును.

తా:—పాదములయందు మంట, చర్మము పగులుట, వాపు, బడలిక, రక్తము స్రవించుట, శరీరము అదరుట, ఈలక్షణములు గలది రక్తవాతమని యెరుంగవలయును.

కర్ణశూలలక్షణమాహ.

మూ. హనుశఙ్ఖశిరోగ్రీవం యోభినత్తితుచానిలః
కర్ణయోః కురుతేశూలం కర్ణశూల స్స ఉచ్యతే. ౯౬

తా:—దవుడలు, కణతలు, శిరస్సు, మెడ వీనియందు పగులగొట్టినటుల వాతము బాధను కలిగించిన యెడల కర్ణశూలమనియెదరు.

హనుస్తంభాదీనాం సాధ్యాసాధ్యత్వమాహ.

మూ: హనుస్తమ్భార్దితాక్షేప పక్షాఘాతాపతానకాః
కాలేనమహతోవాతా యత్నాత్సిధ్యన్తివా నవా
నవాన్బలవతశ్చైతా న్సాధయే న్నిరుపద్రవాన్. ౯౭

తా:—హనుస్తంభము, అర్దితము, ఆక్షేపకము, పక్షాఘాతము, అపతానకము అను నీవాత వ్యాధులు ధనాఢ్యులగువారు ధనమును వ్యయపరచి చిరకాలము చికిత్సలబొందినయెడల నివర్తించినను నివర్తించవచ్చును. లేక అసాధ్యములైనను అగును.

నూతనముగ జనించినవియు, శరీరబలము గలవారికి జనించినవియు, నిరుపద్రవములుగ నుండినవియైనగు పూర్వోక్తవాతవ్యాధులు సుసాధ్యములుగ నుండును.

మూ. విసర్పదాహరుక్సఙ్గ మూర్చ్ఛారుచ్యగ్నిమార్దవైః
క్షీణమాంసబలం వాతా ఘ్నన్తిపక్షవధాదయః. ౯౮

శూనం సుప్తత్వచం భుగ్నం కమ్పాధ్మాన నిపీడితమ్
రుజార్తిమన్తఞ్చనరం వాతవ్యాధి ర్వినాశయేత్. ౯౯

తా:—విసర్పము, మంట, నొప్పి, మలమూత్రవాతములబంధము, మూర్ఛ, అరుచి, అగ్నిమాంద్యము, బలమాంసములు క్షీణించుట, వాపు, స్పర్శజ్ఞానములేకుండుట, శరీరమువంగిపోవుట, వణకు, కడుపుఉబ్బరము, నొప్పి విశేషముగ కలిగియుండుట, ఈలక్షణములు పక్షవధాది వాతవ్యాధులయందు జనించెనేని అట్టి వాతవ్యాధులు రోగినిచంపును.

మూ. అవ్యాహతగతిర్యస్య స్థానస్థః ప్రకృతౌస్థితః
వాయుస్స్యాత్సోఽధికంజీవే ద్వీతరోగస్సమాశ్శతమ్. ౧౦౦

య:—వాతము స్వస్థానముననే సామ్యావస్థయంటుండి సర్వశరీరమునందును అప్రతిహతముగ సంచరించుచుండినయెడల మనుజుడు రోగరహితుడై నూరేండ్లకుపైనకూడ సుఖముగజీవించును.

అనగా "సమాష్షష్టిర్ద్విఘ్నా మనుజకరిణాంపఞ్చచనిశాః" అను ప్రమాణము ననుసరించి నూటఇరువది సంవత్సరముల అయిదుదినములు జీవించునని యెఱుంగవలయును.

వాతవ్యాధిచికిత్సా.

మూ. అభ్యఙ్గం స్వేదనం వస్తి ర్నస్యం స్నేహవిరేచనమ్
స్నిగ్ధామ్లలవణంస్వాదు వృష్యం వాతామయాపహమ్. ౧౦౧

తా:—అభ్యంగము, స్వేదనము, వస్తి, నస్యము, స్నేహవిరేచనములు, స్నిగ్ధపదార్థములు మధురామ్లలవణరసములుగల పదార్థములు, వృష్యపదార్థములు ఇవియన్నియు వాతరోగములను హరించును.

మూ. స్వాద్వమ్లలవణైః స్నిగ్ధై రాహారై ర్వాతరోగిణః
అభ్యఙ్గస్నేహవస్త్యాద్యై స్సర్వానేవోపపాదయేత్. ౧౦౨

తా:—వాతరోగికి మధురామ్లలవణరసములు గలవియు, స్నిగ్ధములునునగు ఆహారముల నొసంగుట అభ్యంగము, స్నేహపానము, వస్తికర్మ మొదలగు వాతహరచికిత్సల నన్నిటిని చేయుట అనునివి హితకరములు.

మూ. పిత్తస్యాఽఽవరణే వాతరోగే శీతోష్ణభేషజమ్
కఫస్యాఽఽవరణే వాయా రూక్షోష్ణం భక్ష్యభేషజమ్. ౧౦౩

తా:—వాతరోగమునందు పిత్తానుబంధముండినయెడల శీతములును ఉష్ణములునునగు ఔషధాన్నపానములను, వాతరోగమునందు కఫానుబంధముండివయెడల రూక్షములును ఉష్ణములునునగు ఔషధాన్నపానములను నొసంగవలయును.

మూ. కేవలేపవనవ్యాధా స్నిగ్ధోష్ణం భక్ష్యభేషజమ్
స్నిగ్ధోష్ణశీతరూక్షాద్యై ర్వాతజో యో నశామ్యతి
వికారస్తత్రవిజ్ఞేయో దుష్టశోణితసమ్భవః. ౧౦౪

తా:—కేవలవాతవ్యాధియందు స్నిగ్ధములును ఉష్ణములునునగు ఔషధాన్నపానముల నొసంగవలయును. పై విధముగ స్నిగ్ధోష్ణశీతరూక్షాది గుణములుగల ఔషధాన్నపానములచే వాతవ్యాధి ఉపశమించనియెడల నయ్యది దుష్టరక్తముచే జనించినవ్యాధియని యెరుంగవలయు.

వస్తిగతవాతచికిత్సా

మూ. కార్యో వస్తిగతేవాతే విధిర్వస్తివిశోధనః
విశేషతస్తు కోష్ఠస్థే వాతే క్షీరంపిబే న్నరః. ౧౦౫

తా:—వాతమువస్తిగతమైనప్పుడు వస్తిశోధన చికిత్సలను చేయవలయును. కోష్ఠగతవాతము నందు వాతహరచికిత్సలను చేయుచు ముఖ్యముగ క్షీరపానము చేయింపవలయును.

కోష్ఠగత వాతచికిత్సా

మూ. వ్యోషసౌవర్చలాజాజీ పథ్యా లవణపఞ్చకమ్
సారివా బృహతీ పాఠా కలిఙ్గాగ్నియవాగ్రజమ్. ౧౦౬
చూర్ణీకృతం దధి సురా తన్మణ్డోష్ణామ్బుకాఞ్జికైః
పిబే దగ్నివివృద్ధ్యర్థం కోష్ఠవాతహరం పరమ్. ౧౦౭

తా:—త్రికటుకములు, సౌవర్చలవణము, జిలకర, కరకవలుపు, పంచలవణములు, సుగంధపాల, ములక, విషబొద్ది, కొడిశపాలగింజలు, చిత్రిమూలము, యవక్షారము, వీనిని చూర్ణించి పెరుగు, మద్యము, మండము, ఉష్ణోదకము, కాంజికము వీనిలో దేనియనుపానముతో సేవించినను అగ్నిదీప్తికలిగి కోష్ఠవాతమునశించును.

గుదాశ్రితవాతచికిత్సా

మూ. దశమూలీకషాయేణ మాతులుఙ్గరసేనవా
పిబే దైరణ్డతైలఞ్చ వస్తికుక్షిగుదాశ్రితే ౧౦౮

తా:—వస్తి, కుక్షి, గుదము వీనియందలి వాతము ప్రకోపించినయెడల దశమూల కషాయము నందుగాని మాదీఫలరసమునందుగాని ఆముదమును చేర్చి త్రాగవలయును.

ఆమాశయగతవాతచికిత్సా

మూ. ఆమాశయగతేవాతే ఛర్దిస్వాపో యథాక్రమమ్
దేయ ష్షట్చరణోయోగ స్సప్తరాత్రం సుఖాఽమ్బునా. ౧౦౯

తా:—ఆమాశయగత వాతమునందు వమనము చేయించుట, నిదురించుట ఈక్రిందచెప్పబోవు షట్చరణయోగమును చూర్ణమును ఉష్ణోదకముచే యేడుదినములు సేవించుట అనునీ చికిత్సలను చేయవలయును.

షట్చరణోయోగః

మూ. చిత్రకేన్ద్రియవాపాఠా కటుకాతివిషాఽభయాః
మహావ్యాధిప్రశమనో యోగష్షట్చరణ స్స్మృతః. ౧౧౦

తా:—చిత్రమూలము, కొడిశపాలగింజలు, విషబొద్ది, కటుకరోహిణి, అతివస, కరకవలుపు వీనిచూర్ణమును ఉష్ణోదకముతో సేవించినయెడల మేదఃకఫావృతవాత వ్యాధి నశించును.

మూ. పూతీకపథ్యాశటిపుష్కరాణి బిల్వాంగుడూచీసురదారు శుణ్ఠీ
విడఙ్గ పాఠాతివిషా కణాచ క్వాథాస్త్రయ స్సామసమీరణఘ్నాః. ౧౧౧

తా:—కానుగపట్ట, కరకవలుపు, కచోరాలు, పుష్కరమూలము వీనికషాయముగాని, మారేడువేళ్ళు, తిప్పతీగ, దేవదారు, శుంఠి, వీని కషాయముగాని, వాయువిడంగములు, విషబొద్ది, అతివస, పిప్పళ్ళు వీని కషాయముగాని ఆమాశయగతవాతమును హరించును.

మూ. కార్పాసాస్థికులత్థికా తిలయవై రేరణ్డ మాషాతసీ
వర్షాభూ శణబీజకాఞ్జికయుతై రేకీకృతై ర్వా పృథక్
స్వేద స్స్యాదితి కూర్పరోదరహను స్ఫిక్పాణిపాదాఙ్గులీ
గుల్ఫస్తమ్భకటీరుజో విజయతే సామాస్సమీరోద్భవాః ౧౧౨

తా:—పత్తిగింజలు, ఉలవలు, నువ్వులు, యవలు, అముదపువేళ్ళు, మినుములు, అవిశగింజలు, గలిజేరు, జనపగింజలు, అను వీనినన్నిటినిగాని ఒక్కొక్కదానినిగాని కాంజికమునందువైచి ఉడికించి ఆ యావిరిచే స్వేదనముచేసినయెడల మోచెయ్యి, ఉదరము, దవుడలు, పిరుదులు, చేతులు, కాళ్ళు, వ్రేళ్ళు, చీలమండ, ఇవి స్తంభించుకొనియుండుట, నడుమునొప్పి మొదలగు ఆమదోషముతోగూడిన వాతవ్యాధులు నశించును.

పక్వాశయగతవాతచికిత్సా

మూ. పక్వాశయగతేవాతే హితం స్నేహైర్విరేచనమ్
బస్తయ శ్శోధనీయాశ్చ ప్రాశాశ్చ లవణోత్తరాః. ౧౧౩

తా:—వాతముపక్వాశయగతమై ప్రకోపించినపుడు స్నేహపదార్థములనొసంగి విరేచనము చేయించుట, శోధనవస్తినిచేయుట, లవణరసప్రధానములైన ఔషధాన్నపానముల నొసంగుట అనునివి హితకరముగనుండును. శోధనవస్తియనగా=(శోధనద్రవ్యనిఃక్వాథేశతక్రైస్స్నేహసైన్ధవైః యుక్త్యా ఖజేనమథితా వస్తయ శ్శోధనాః స్మృతాః"॥ తెగడ, రేల మొదలగు విరేచనద్రవ్యముల కషాయమునందు

ఆ ద్రవ్యముల కల్కమును, వాతహర తైలమును, సైంధవలవణమును చేర్చి బాగుగ చిలికి వడియకట్టి ఆద్రవముచే వస్తినిచేయవలయును. దీనిని శోధనవస్తియందురు.

శోణితాదిగతవాతచికిత్స

మూ. శోణితాదిషు ప్రకుపితే కార్యో వాతహరః క్రమః
స్నేహాభ్యఙ్గోపనాహాశ్చ మర్దనాలేపనానిచ. ౧౧౪

తా:—శోణితాదిస్థానములందు వాతము ప్రకుపితమైనపుడు స్నేహపానము, అభ్యంగము, ఉపనాహస్వేదము, మర్దనము, ఆలేపనము మొదలగు వాతహర చికిత్సలను చేయవలయును.

త్వఙ్మాంసాసృక్సిరాగతవాతచికిత్స

మూ. త్వఙ్మాంసాసృక్సిరాప్రాప్తే కుర్యా ద్రక్తవిమోక్షణమ్
స్నేహోపనాహాగ్నికర్మ బన్ధనోన్మర్దనానిచ. ౧౧౫

తా:—చర్మము, మాంసము, రక్తము, శిరలు వీనియందు వాతము ప్రకోపించినయెడల రక్తమోక్షణము, స్నేహపానము, ఉపనాహము, అగ్నికర్మ, కట్టుకట్టుట, మర్దించుట మొదలగు చికిత్సలను తగినటుల చేయవలయును.

మాంసమేదోమజ్జాస్థిగతవాతచికిత్స

మూ. విరేకో మాంసమేదస్థే నిరూహా శ్శమనానిచ
బాహ్యాభ్యన్తరగస్నేహై రస్థిమజ్జాగతం జయేత్ ౧౧౬

తా:—మాంసము, మేదస్సు వీనియందలి వాతము ప్రకోపించినపుడు విరేచనము, నిరూహవస్తి, శమనౌషధముల నొసంగుట అనునివి హితకరముగ నుండును.

వాతము అస్థిమజ్జల నాశ్రయించి ప్రకోపించినపుడు వాతహరమైన తైలములను పానము చేయించుట, శరీరముపైన రుద్దుట ఇవి హితకరముగనుండును.

స్నాయుసంధ్యస్థిగతవాతచికిత్స

మూ. స్నాయుసన్ధ్యస్థిసమ్ప్రాప్తే కుర్యా ద్వాతే విచక్షణః
స్వేదోపనాహసమ్మర్ద స్నేహనాదిక మాదరాత్
శుక్రప్రాప్తేఽనిలే కార్యం శుక్రదోషచికిత్సితమ్. ౧౧౭

తా:—వాతము స్నాయువులు, సంధులు, అస్థులు వీనియందు చేరి ప్రకోపించెనేని బుద్ధిమంతుడగు వైద్యుడు స్వేదనము, ఉపనాహము, మర్దనము, స్నేహపానము మొదలగు చికిత్సలచే నుపశమింపజేయవలయును. వాతము శుక్రగతమైనపుడు శుక్రదోషహర చికిత్సలను చేయవలయును.

వక్షోమన్యాదిగతవాతచికిత్సా

మూ. వక్షస్త్రికస్కన్ధగతే వాతే మన్యాగతే తథా
వమనం మర్దనం నస్యం కుశలేనప్రయోజయేత్. ౧౧౮

తా:—ఎదురురొమ్ము, ముడ్డిపూస, భుజశిరస్సులు, మన్య ఈస్థలములందు వాతము ప్రకోపించినయెడల వమనము, మర్దనము, నస్యము ఈచికిత్సలను చేయవలయును.

పక్షాఘాతస్యచికిత్సా.

మూ. మాషాత్మగుప్తకైరణ్డ వాట్యాలక శృతం జలమ్
హిఙ్గుసైన్ధవసంయుక్తం పక్షాఘాతనివారణమ్. ౧౧౯

తా:—మినుములు, దురదగొండి గింజలు, ఆముదపువేరు, బలామూలము వీని కషాయమునందు ఇంగువను సైంధవలవణమును కలిపి పానముచేసినయెడల పక్షాఘాతము నశించును.

మాషాదిసప్తకక్వాథంవృన్దాత్.

మూ. మాషబలాశుకశిమ్బీ కత్తృణరాస్నాశ్వగన్ధాగుబూకాణామ్
క్వాథోనస్యనిపీతో రామఠలవణాన్వితః కోష్ణః. ౧౨౦
అపనయతిపక్షాఘాతం మన్యాస్తమ్భం సకర్ణనాదరుజమ్
దుర్జయమర్దితవాతం సప్తాహా జ్జయతిచావశ్యమ్. ౧౨౧

తా:—మినుములు, బలామూలము. దురదగొండివేరు, కామంచిగడ్డి, రాస్న, పెన్నేరుగడ్డలు, ఆముదపువేరు వీని కషాయమునందు కొంచెము ఇంగువను సైంధవలవణమునుకలిపి శరీరమునందేపార్శ్వమున పక్షాఘాతముకలిగెనో ఆ ప్రక్క నాసాపుటమునందు కదుష్ణముగ నస్యకర్మను చేయించవలయును. ఇట్లు యేడుదినములు పై కషాయమును ఉపయోగించినయెడల పక్షాఘాతము, మన్యాస్తంభము, కర్ణనాదము, కర్ణశూల, తీవ్రమైన అర్దితవాతము, ఈ వ్యాధులు తప్పకనశించును. ఈ కషాయమును పై ప్రకారముగ సిద్ధముచేసి కదుష్ణముగ పానము చేయించుటయు సంప్రదాయమైయున్నది.

మాషతైలం సారసఙ్గ్రహాత్

మూ. గ్రన్థికాగ్నికణారాస్నా కుష్ఠనాగరసైన్ధవమ్
మాషక్వాథేనతత్తైలం పక్షాఘాతవినాశనమ్. ౧౨౨

తా:—సోడి, చిత్రమూలము, పిప్పళ్ళు, రాస్న, చెంగల్వకోష్టు, శుంఠి, సైంధవలవణము, వీనిని సమభాగములుగ గ్రహించి కల్కము చేసి కల్కమునకు నాలుగింతలు తైలమును, తైలమునకు నాలుగింతలు మినుముల కషాయమునుకలిపి తైలపక్వముగకాచి పానాభ్యంగాదులయందుపయోగించిన యెడల పక్షఘాతము నశించును.

అర్దితస్యచికిత్సా

మూ. నవనీతేనసంయుక్తాం ఖాదేన్మాషేణ్డరీం నరః
దుర్వారమర్దితంహన్తి సప్తరాత్రాన్నసంశయః. ౧౨౩

తా:—మాషేండరి (మినపఇడ్లి) ని వెన్నతోకలిపి యేడుదినములు భుజించుచుండిన అర్దిత వాతము నిస్సంశయముగ నశించును.

వాతరోగేలశునవిధిః

మూ. పల మర్ధపలంవాపి రసోనస్యసుకుట్టితమ్
హిఙ్గుజీరకసిన్ధూత్థ సౌవర్చలకటుత్రికైః. ౧౨౪
చూర్ణితైర్మాషకోన్మానై రవచూర్ణ్యావలోడితమ్
యథాగ్నిభక్షితంప్రాత రుబుకక్వాథానుపానతః. ౧౨౫
దినేదినేప్రయోక్తవ్యం మాసమేకం నిరన్తరమ్
వాతామయం నిహన్త్యేవమర్దితం చాపతన్త్రికమ్. ౧౨౬
ఏకాఙ్గరోగిణాంరోగం తథా సర్వాఙ్గరోగిణమ్
ఊరుస్తమ్భం గృధ్రసీఞ్చ శూలం ద్వన్ద్వక్రిమీనపి
కటిపృష్ఠామయంహన్యాజ్జాఠరఞ్చ సమీరణమ్. ౧౨౭

తా:—పలముగాని అరపలముగాని తెల్లపాయలును, ఇంగువ, జిలకర, సైంధవలవణము, సౌవర్చలవణము, త్రికటుకములు వీని చూర్ణములను ప్రత్యేకమొక మాషము చొప్పునను గ్రహించి బాగుగ దంచి గుటికలుచేసి అగ్నిబలానుసారముగ ప్రాతఃకాలముననే సేవించి ఆముదపువేళ్ళ కషాయమును అనుపానముగ త్రాగవలయును. ఇటుల విడువక నెలదినములు సేవించినయెడల వాతవ్యాధులు, అర్దిత వాతము, అపతంత్రకము, ఏకాంగవాతము, సర్వాంగవాతము, ఊరుస్తంభము, గృధ్రసీవాతము, శూలలు, సంసర్గ వాతవ్యాధులు, కృమిరోగము, నడుమునొప్పి, వీపునొప్పి, జఠరవాతము ఇవి నశించును.

అవబాహుకచికిత్సా.

మూ. మాషతైల రసోనాభ్యాం బాహ్వోశ్చపరివర్తనాత్
దశాఙ్ఘ్రిమాషక్వాథేన జయేద్వైద్యోఽవబాహుకమ్. ౧౨౮

తా:—మాషతైలముచే వెల్లుల్లిపాయలను నూరి భుజమునకు పట్టువేసి దశమూలములు, మినుములు వీని కషాయమును పానముచేయించుచుండినయెడల అపబాహుకమను వాతవ్యాధి నశించును.

మాషాద్యంతైలమ్.

మూ. మాషాతసీ యవ కురణ్టక కణ్టకారీ
గోకణ్ట టుణ్టుకజటా కపికచ్ఛుతోయైః
కార్పాసకాస్థి శణబీజ కులత్థ కోల
క్వాథేనబస్తపిశితస్య రసేనచాపి. ౧౨౯

శుణ్ఠ్యాచమాగధికయా శతపుష్పయాచ
సైరణ్డమూల సపునర్నవయా సరేణ్వా
రాస్నాబలామృతలతా కటుకైర్విపక్వమ్
మాషాఖ్యమేత దవబాహుకహారి తైలమ్. ౧౩౦

అర్ధాఙ్గశోషమపతానక మాఢ్యవాత
మాక్షేపకం సభుజకమ్ప శిరఃప్రకమ్పమ్
నస్యేనవస్తివిధినా పరిషేచనేన
హన్యాత్కటీ జఘన జాను శిరస్సమీరాన్. ౧౩౧

తా:—మినుములు, అవిశగింజలు, యవలు, గోరింటవేళ్లు, వాకుడువేళ్ళు, పల్లేరు, దుందిలపువేళ్ళు, దురదగొండివేళ్ళు, వీనిని ప్రత్యేకము యేడుపలములచొప్పున గ్రహించి దంచి నాలుగుశేర్ల నీటియందువైచి నాల్గవభాగము మిగులునటుల కషాయముకాచి వడియకట్టియుంచుకొనవలయును. పిమ్మట పత్తిగింజలు, జనపగింజలు, ఉలవలు, రేగుపండ్లు, వీనిని ప్రత్యేకము పదునాలుగుపలములవంతున గ్రహించి నాలుగింతల నీటియందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియకట్టి యుంచుకొనవలయును. పిమ్మట మేకపోతు మాంసమును ఒకప్రస్థము గ్రహించి అందు నాలుగుప్రస్థముల జలమునుపోసి ఒకప్రస్థము మిగులునటుల కషాయముకాచి వడియకట్టియుంచుకొని అందు పైరెండు కషాయములను, ఒకప్రస్థము నువ్వులనూనెను, శుంఠి, పిప్పళ్ళు, సదాపాకు, ఆముదపువేరు, గలిజేరువేరు, రేణుకలు, రాస్న, బలామూలము, తిప్పతీగ, కటుకరోహిణి వీని అన్నిటికల్కమును నాలుగుపలములు ఉండునటులచేర్చి తైలపక్వముగకాచి వడియకట్టి నస్యము, వస్తి, అభ్యంగము మున్నగు చికిత్సలయందుపయోగించినయెడల అపబాహుకము, అర్ధాంగవాతము, శుష్కవాతము, అపతానకవాతము, ఆక్షేపకవాతము, బాహుకంపము, శిరఃకంపము, కటివాతము, జఘనవాతము, జానుగతవాతము, శిరోవాతము అను రోగములు నశించును. ఈ మాషాదితైలయోగమున మూలమునందు కషాయాముల పరిమాణము చెప్పబడనందున శార్ఙ్గధరుని మాషతైలమునందు చెప్పబడినవిధమున కషాయాముల ప్రమాణము వ్రాయబడినది. లేక పరిభాషానుసారముగ భాగముల నిర్ణయించుకొని తైలపక్వముగకాచి ఉపయోగించుకొనవలయును.

ప్రత్యష్ఠీలాష్ఠీలికయోశ్చికిత్సా

మూ. ప్రత్యష్ఠీలాష్ఠీలికయో ర్గుల్మేఽభ్యన్తరవిద్రధౌ
క్రియాహిఙ్గ్వాదిచూర్ణఞ్చ శస్యతేఽత్ర విశేషతః. ౧౩౨

తా:—ప్రత్యష్ఠీల, అష్ఠీల ఈవ్యాధులయందు గుల్మము, అంతర్విద్రధి వీనియందుచేయు చికిత్సలను చేయుచు ఈ క్రిందవివరింపబడు హింగ్వాదిచూర్ణమును ముఖ్యముగ నొసంగుచుండవలయును.

హిఙ్గ్వాదిచూర్ణమ్ (బోపదేవశతాత్)

మూ. హిఙ్గ్వమ్లత్రిపటూగ్రషట్కటుశటీ వృక్షామ్ల 1 దీప్యాలకా
పాఠాజాజ్యజగన్ధమూలహపుషా ద్విక్షారసారాభయమ్ ౧౩౩

హిధ్మాధ్మానవిబన్ధ వర్ధ్మకసనశ్వాసాగ్నిసాదారుచి
ప్లీహార్శోఖిలశూల గుల్మ గల హృద్రోగాశ్మ పాణ్డుప్రణుత్. ౧౩౩

తా:—పొంగించినఇంగువ, పుల్లప్రబ్బలి, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, మునగపట్ట, పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, మిరియాలు, కచ్చోరాలు, చింతపండు, ఓమము, వస, విషబొద్ది, జిలకర, వాయింటవేళ్ళు, బోడతరము, సజ్జక్షారము, యవక్షారము, నల్లతెగడ వేరువలుపు, కరకకాయవలుపు, వీనిని సమభాగములు గ్రహించి చూర్ణించి వస్త్రగాళితముచేసి బలానుసారముగ సేవించవలయును. ఇయ్యది ఎక్కిళ్ళు, పొట్టఉబ్బరము, మలమూత్రబంధము, వర్ధ్మ, కాస, శ్వాస, అగ్నిమాంద్యము, అరుచి, ప్లీహము, అర్శస్సు, శూలలు, గుల్మము, కంఠరోగము, హృద్రోగము, అశ్మరి, పాండువు ఈరోగములను పోగొట్టును.

హిఙ్గ్వాదిచూర్ణం యోగశతాత్.

మూ. హిఙ్గూగ్రగన్ధాబిడ శుణ్ఠ్యాజాజీ హారీతకీ చిత్రకమూల కుష్ఠమ్
భాగోత్తరం చూర్ణితమేత దిష్టం గుల్మోదరాష్ఠీలి విషూచికాసు. ౧౩౪

తా:—పొంగించిన ఇంగువ ఒకభాగము, వస రెండుభాగములు, బిడాలవణము మూడుభాగములు, శుంఠి నాలుగుభాగములు, జిలకర అయిదుభాగములు, కరకవలుపు ఆరుభాగములు, చిత్రమూలము యేడుభాగములు, చెంగల్వకోష్టు యెనిమిదిభాగములు, ఇటుల వీనినిగ్రహించి చూర్ణించి బలానుసారముగ సేవించినయెడల గుల్మము, ఉదరము, అష్ఠీల, విషూచి ఇవినశించును.

---

1 దీప్యాల్లకమ్ ॥పా॥

గుల్మోదరాదిషు నాదేయాదిక్షారః

మూ. నాదేయీకుటజార్క శిగ్రుబృహతీ స్నుగ్బిల్వ భల్లాతక
వ్యాఘ్రీకింశుకపారిభద్రకజటాఽపామార్గనీపాగ్నికాః
వాసాముష్కకపాటలా సలవణా దగ్ధ్వాజలేపాచితమ్
హిఙ్గ్వాదిప్రతివాపమేతదుచితం గుల్మోదరాష్ఠీలిషు. ౧౩౫

తా:—పెద్దతుంగ (నాగర) ముస్తలు, కొడిశపాలపట్ట. జిల్లేడువేరు, మునగపట్ట, ములకవేరు బొంతజెముడు, మారేడువేరు, జీడిగింజలు, వాకుడువేరు, మోదుగగింజలు, వేపపట్ట, ఉత్తరేణు, కడిమి వేరు, చిత్రమూలము, అడ్డసరపాకు, మొక్కపుచెట్టువేరు. పాదిరివేరు, మాల్కంగినిపట్ట వీనిని సమభాగములుగగ్రహించి కాల్చిబూడిదచేసి యుంచుకొని దీనిని ప్రతిదినము ఒకపలము గ్రహించి నాలుగు పలముల నీటియందుకలిపి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి బాగుగవడియకట్టి అందు పూర్వోక్త హింగ్వాదిచూర్ణమును క్షారోదకమునకు నాల్గవవంతుకలిపి పానముచేయించవలయును. ఈ యౌషధము గుల్మము, ఉదరము, అష్ఠీల వీనిని పోగొట్టును. ఈ క్షారోదకమును ఇరువదియొక్కమారు వడియకట్టవలయునని బృందమాధవమున చెప్పబడియున్నది.

విడఙ్గాసవః గదనిగ్రహాత్

మూ. విడఙ్గం పిప్పలీమూలం పాఠా ధాత్ర్యేలవాలుకమ్
కుటజత్వక్ఫలం రాస్నా భార్ఙ్గీపఞ్చపలోన్మితాః. ౧౩౬
అష్టద్రోణేఽమ్భసః పక్త్వా ద్రోణశేషన్తు కారయేత్
పూతేశీతే క్షిపేత్తస్మిన్మాక్షికస్య శతత్రయమ్. ౧౩౭
ధాతక్యావింశతిపలం చూర్ణంకృత్వాతు దాపయేత్
వ్యోషస్యతుపలాన్యష్టౌ త్రిజాతం ద్విపలం తథా. ౧౩౮
ఫలినీహేమతోయానాం సరోధ్రాణాం పలంపలమ్
ఘృతభాణ్డేసమాధాయ మాసమేకం విధారయేత్. ౧౩౯
ఏషయోగో హరత్యేవ ప్రత్యష్ఠీలాభగన్దరాన్
ఊరుస్తమ్భాశ్మరీమేహ గణ్డమాలాం సవిద్రధిమ్
ఆఢ్యవాతం హనుస్తమ్భం విడఙ్గాఖ్యోమహాసవః. ౧౪౦

తా:—విడంగములు, మోడి, విషబొద్ది, ఉశిరికవలుపు, నూగుదోస, కొడిశపాలపట్ట, కొడిశ పాలగింజలు, రాస్న, గంటుభారంగి వీనిని ఒక్కొకటి అయిదేసి పలములచొప్పున గ్రహించి యెనిమిది ద్రోణముల నీటియందువైచి ఒక ద్రోణము జలముమిగులునటుల కషాయముకాచి వడియకట్టి చల్లారిన

పిమ్మట నేతితోమాగినకుండయందుపోసి అందు మున్నూరుపలముల తేనె, ధాతకీకుసుమము ఇరువదిపలములు, త్రికటుకములు ఎనిమిదిపలములు, త్రిజాతకములు ప్రత్యేకము రెండుపలములు, ప్రేంకణము, దేపకాంచనపు పట్ట లొద్దుగపట్ట, వీనిని ఒక్కొక్కపలమువంతునవైచి సంధిబంధనముచేసి ఒక మాసము గాలి తగులని ప్రదేశమునందుంచి వడియకట్టి బలానుసారముగ సేవించినయెడల ప్రత్యష్ఠీల, భగందరము, ఊరుస్తంభవాతము, అశ్మరి, మేహము, గండమాల, విద్రధి, ఆఢ్యవాతము, హనుస్తంభము ఈవ్యాధులునశించును,

విశ్వాచీ వాతచికిత్సా

మూ. దశమూలీ బలా మాష క్వాథం తైలాజ్యమిశ్రితమ్
సాయంభుక్త్వా చరేన్నస్యం విశ్వాచ్యాం చావబాహుకే. ౧౮౧

కా:—దశమూలములు, బలామూలము, మినుములు, వీని కషాయమునందు నెయ్యి, నూనె, వీనిని కలిపి సాయంకాలము భోజనానంతరము నస్యకర్మను చేయించినయెడల విశ్వాచీ, అపబాహుకము నశించును.

మిమ్మిణవాత చికిత్సా

మూ. దశమూలస్య నిర్యూహో హిఙ్గుపుష్కరచూర్ణితః
శమయే త్పరిపీతస్తు వాతం మిమ్మిణసంజ్ఞితమ్. ౧౮౨

తా:—దశమూలముల కషాయమునందు ఇంగువ, పుష్కరమూలము వీని చూర్ణమును కలిపి సేవించినయెడల మిమ్మిణవాతము నశించును. పుష్కరమూలము దొరుకనియెడల చెంగల్వకోష్టును గ్రహించవలయును.

కుబ్జవాత చికిత్సా

మూ. వాతఘ్నైర్దశమూల్యాచ నవంకుబ్జ ముపాచరేత్
స్నేహై ర్మాంసరసై శ్చాపి ప్రవృద్ధం తం వివర్జయేత్. ౧౮౩

తా:—కుబ్జవాతరోగము నూతనముగ జనించినిదైనయెడల వాతహరమైన ఔషధోపచారములు, దశమూల కషాయము, వాతహర తైలములు, మాంసరసములు వీనిచే నుపశమింపజేయవలయును. కుబ్జవాతము మిక్కిలి వృద్ధిపొందినయెడల చికిత్సచేయక విడువవలయును.

తూనీప్రతితూన్యోశ్చికిత్సా

మూ. పిప్పల్యాదిరజ స్తూనీ ప్రతితూన్యో స్సుఖామ్బునా
పిబేద్వా స్నేహలవణం సఘృతం క్షారహిఙ్గువా. ౧౮౪

తా:—పిప్పల్యాదిగణ (పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, మిరియాలు, గజపిప్పళ్ళు, రేణుకలు, యాలకులు, ఓమము, కొడిశపాలగింజలు, విషబొద్ది, జిలకర, ఆవాలు, తురక వేపగింజలు, ఇంగువ, భారంగి, చాగవేరు, అతివస, వస, విడంగములు, కటుకరోహిణి) ద్రవ్యముల చూర్ణమును వేడినీటిలోకలిపి పానముచేసినను, వాతహరతైలమునందు సైంధవలవణమునుకలిపి పానము చేసినను, ఘృతమునందు యవక్షారము, పొంగించినఇంగువ వీని చూర్ణమునుకలిపి పానముచేసిననుతూని, ప్రతూని యనువాతరోగములు నశించును.

ఆధ్మానవాతచికిత్సా

మూ. ఆధ్మానేలేపనంపాణితాపశ్చ ఫలవర్తయః
దారుహైమవతీకుష్ఠ శతాహ్వా హిఙ్గుసైన్ధవైః. ౧౮౫
అమ్లపిష్టై సుఖోష్ణైశ్చ ప్రదిహ్యా దుదరేభిషక్
దీపనం పాచనంచైవా ఽఽధ్మానవస్తివిశోధనమ్. ౧౮౬

తా:—ఆధ్మానవాతమునందు పట్టువేయుట, పాణితాపము (నిప్పులసెగను చేతులుకాచుకొని ఆచేతులతో పొట్టమీదకాచుట) ఫలవర్తిప్రయోగములచే విరేచనము చేయించుట, అను నీయుపచారములను చేయవలయును. దేవదారు, వస, చెంగల్వకోష్టు, సదాపాకు, ఇంగువ, సైంధవలవణము, వీనిని అమ్లద్రవములచేనూరి ఉడికించి కదుష్ణముగ పొట్టపై లేపము చేయవలయును. ఇటులచేసియెడల అధ్మానమునశించి మలమూత్రములు వెడలి దీపన పాచనములుకలుగును.

ప్రత్యాధ్మానోరుస్తమ్భయోశ్చికిత్సా

మూ. ప్రత్యాధ్మానేతువమనం లఙ్ఘనం దీపనౌషధమ్
ఊరుస్తమ్భం జయే ద్రూక్షస్వేదమర్దనకౌశికైః. ౧౮౭

తా:—ప్రత్యాధ్మానవాతమునందు వమనము, ఉపవాసము, అగ్నిదీప్తినికలిగించునట్టి ఔషధములనొసంగుట ఈ చికిత్సలను చేయవలయును. రూక్షస్వేదము, మర్దనము, గుగ్గులునుచేర్చి సిద్ధముచేయబడిన ఔషధములనొసంగుట అను నీచికిత్సలచే ఊరుస్తంభవాతమును హరింప చేయవలయును.

ఊరుస్తంభేపిప్పల్యాదికల్కః

మూ. పిప్పలీ పిప్పలీమూలం భల్లాతకఫలానిచ
ఏతత్కల్కశ్చ సక్షౌద్ర ఊరుస్తమ్భనివారణః. ౧౮౮

తా:—పిప్పళ్ళు, మోడి, శుద్ధిజేసినజీడిగింజలు, వీనిని కల్కముచేసి అందుతేనెనుకలిపి సేవించినయెడల ఊరుస్తమ్భవాతము నశించును.

గృధ్రస్యాంపఞ్చమూలీకషాయః

మూ. పఞ్చమూలీకషాయన్తు సుఖోష్ణం త్రివృతాయుతమ్
గృధ్రసీం గుల్మశూలఞ్చ సద్యఃపీతం నియచ్ఛతి. ౧౪౯

తా:—కదుష్ణముగనుండు లఘుపంచమూల కషాయమునందు త్రివృచ్చూర్ణమునుకలిపి పానముచేసియెడల గృధ్రసీవాతము, గుల్మము, శూల ఇవి వెంటనే నశించును.

వాజిగన్ధాధితైలం గృధ్రస్యామ్.

మూ. వాజిగన్ధా బలావిశ్వ దశమూల్యమ్బుసాధితమ్
గృధ్రస్యాం తైలమైరణ్డం వస్తౌపానేచ శస్యతే. ౧౫౦

తా:—పెన్నేరుగడ్డలు, బలామూలము, శుంఠి, దశమూలములు వీనికషాయము నాలుగుభాగములు, ఆముదము ఒకభాగము పైపెన్నేరుగడ్డలు మొదలగు వస్తువుల కల్కము పాతికభాగము, ఇటుల వీని నన్నింటిని ఒకటిగకలిపి తైలపక్వముగకాచి వడియగట్టి పానమునందును వస్తికర్మయందును ఉపయోగించినయెడల గృధ్రసీవాతము నశించును.

సైన్ధవాద్యంతైలంగృధ్రస్యామ్

మూ. ద్వేపలేసైన్ధవాత్పఞ్చ శుణ్ఠ్యాగ్రన్థికచిత్రకాత్
ద్వేపలేభల్లకాస్థీని వింశతీర్ద్వే తథాఽఽఢకే. ౧౫౧
ఆరనాలేపచేత్ప్రస్థం తైలస్యైతైరపత్యదమ్
గృధ్రస్యూరుగ్రహార్శోర్తి సర్వవాతవికాపనుత్. ౧౫౨

తా:—సైంధవలవణము రెండుపలములు, శుంఠి అయిదుపలములు, మోడి, చిత్రమూలము ఇవి రెండేసిపలములు, శుద్ధిచేసినజీడిగింజలు నలువదియును గ్రహించి వీనిని అన్నిటిని కల్కముచేసి అందు తిలతైలము ఒక ప్రస్థము, ఆరనాళము నాలుగు ప్రస్థములును చేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి పానాభ్యంగాదులయందుపయోగించినయెడల అర్శోవ్యాధి, గృధ్రసీవాతము, ఊరుస్తంభము మొదలగు సమస్త వాతవ్యాధులు నశించును.

శిరావేధపాదదాహా గృధ్రస్యామ్

మూ. విధ్యే చ్ఛిరామిన్ద్రవస్తే రధస్తా చ్చతురఙ్గులే
యదినోపశమంగచ్ఛే ద్దహేత్పాదకనిష్ఠికామ్
మహానిమ్బజటాకల్కో గృధ్రసీనాశనఃస్మృతః. ౧౫౩

తా:—గృధ్రసీవాతమునందు ఇంద్రవస్తి మర్మకు నాలుగంగుళములక్రిందనుండు సిరను వ్యధనము చేయవలయును. సిరావ్యధనము చేసినను వ్యాధి ఉపశమింపనియెడల పాదమునందు చిటికెనవ్రేలిమీద ఇనుపశలాకను కాల్చిరక్షవేయవలయును. తురకవేపచెట్టువేరును కల్కముచేసి సేవించినయెడల గృధ్రసీవాతము నశించును.

జిహ్వాస్తమ్భచికిత్సా.

మూ. జిహ్వాస్తమ్భే క్రియాశ్రేష్ఠా సామాన్యోక్తాతు యాఽర్దితే. ౧౫౪

తా:—అర్దితవాతమునందు జెప్పబడిన చికిత్సలనన్నిటిని జిహ్వాస్తంభ వాతమునందును చేయవలయును.

కల్యాణకావలేహః.

మూ. సహరిద్రా వచాకుష్ఠం పిప్పలీ విశ్వభేషజమ్
అజాజీ చాజమోదాచ యష్టీమధుయుతం ఘృతమ్. ౧౫౫
ఏకవింశతిరాత్రేణ భవే చ్ఛ్రుతిధరో నరః
మేఘదున్దుభినిర్ఘోషో మత్తకోకిలనిస్వనః.
జడగద్గదమూకత్వం లేహః కల్యాణకో జయేత్, ౧౫౬

తా:—పసుపు, వస, చెంగల్వకోష్టు, పిప్పళ్ళు, శుంఠి, జిలకర, ఓమము, అతిమధురము, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఘృతానుపానముతో నిరువదియొక్క దినము సేవించినయెడల జడత్వము, డగ్గుత్తిక, మూగతనము, ఇవి నశించును. దీనిని సేవించుమనుజుడు శబ్దమును బాగుగ గ్రహించువాడును, మేఘదుందుభుల ధ్వనివంటి కంఠధ్వనిగలవాడును, గండుకోయిల స్వరమువంటి స్వరముగలవాడును నగును.

గృధ్రసీకలాయఖఞ్జపఙ్గుషు చికిత్సా

మూ. విశోధ్యైరణ్డబీజాని పిష్ట్వాక్షీరే విపాచయేత్
పాయసం తత్కటీశూలే గృధ్రస్యాం చౌషధంపరమ్. ౧౫౬

తా:—శుద్ధిచేసిన ఆముదపుగింజలలోని పప్పును మెత్తగనూరి నాలుగింతల ఆవుపాలలోకలిపి పాయసమువలెకాచి పానముచేసినయెడల కటిశూల, గృధ్రసీవాతము కలాయఖంజము, పంగుత్వము ఇవి నశించును.

మూ. రాస్నాయాస్తుపలశ్చైకం కర్షాన్పఞ్చచ గుగ్గులోః
సర్పిషావటకాన్కృత్వా ఖాదే ద్గృధ్రసినాశనాన్. ౧౫౭

తా:—రాస్నాచూర్ణము ఒకపలము, శుద్ధిచేసినగుగ్గులు అయిదుకర్షములు, ఈ రెంటిని నేతితో బాగుగమర్దించి వటకములుచేసి గృధ్రసీవాతమునందు సేవించవలయును.

గృధ్రస్యామేరణ్డతైలయోగః

మూ. తైలమేరణ్డజంవాఽపి గోమూత్రేణ పిబే న్నరః
మాసమేకప్రయోగోఽయం గృధ్రస్యూరుగ్రహాపహః
జయే త్కలాయఖఞ్జన్తు హేతుత్త్యాగరసోనతః. ౧౫౮

తా:—గోమూత్రమునందు ఆముదమునుకలిపి ఒకమాసము సేవించిన గృధ్రసీవాతము, ఊరుస్తంభవాతము ఇవి నశించును, కలాయఖఞ్జవాతమునందు నిదానపరివర్జనము, రసోన (వెల్లుల్లి) ప్రయోగము హితకరములుగనుండును.

కటిశూలే ఏరండతైలయోగః

మూ: దశమూలీకషాయేణ పిబేద్వా నాగరామ్భసా
కటిశూలేషుసర్వేషు తైలమేరణ్డసమ్భవమ్. ౧౫౯

తా:—దశమూలకషాయమునందుగాని, శుంఠీకషాయమునందుగాని ఆముదమునుకలిపి పానముచేసినయెడల సమస్తకటిశూలలు నశించును.

మూ. హల్లాబం ఖాఖసం ఖాద్యం ఖర్జూరం మేథికా తిలాః
మిశిద్వయఞ్చ భల్లాథసివాతామం బబ్బులం తథా. ౧౬౦
సారఞ్చైకపలంగ్రాహ్యం గుడోఽబ్ధికుడవ స్తథా
ఘృతం ద్వికుడవఞ్చైవ లడ్డుకా న్కారయేద్భిషక్. ౧౬౧
ద్వికర్షం భక్షయేత్ప్రాతః కటివాతవినాశనః
ధాతుస్తమ్భం ధాతువృద్ధిం కురుతే నాత్రసంశయః. ౧౬౨

తా:—కటిశూలగలరోగి గసగసాల హల్వాను భుజించవలయును. మఱియుఖర్జూరపుపండ్లు, మెంతులు, నువ్వులు, పెద్దసదాప, చిన్నసదాప, శుద్ధిచేసినజీడిగింజలు, బాదముపప్పు, తుమ్మబంక వీనిని ఒక్కొక్కపలమువంతున గ్రహించి చూర్ణముచేయదగినవానిని చూర్ణించి, నూరవలసిన వానిని నూరుకొని అందు పదునారుపలములబెల్లము, ఎనిమిదిపలములనేతిని చేర్చి రెండుకర్షముల ప్రమాణము లడ్డుకములను చేసి ప్రతిదినము ప్రాతఃకాలమున నొక్కొక్కలడ్డును భుజించుచుండినయెడల కటిశూల నశించును- మఱియు వీర్యస్తంభనము, ధాతువృద్ధి ఇవి కలుగును.

మూ. తైలంఘృతం చార్ద్రకమాతులుఙ్గయో
రసంసచుక్రం సగుడంపిబేద్వా
కట్యూరుపృష్ఠత్రికగుల్మశూల
గృధ్రస్యుదావర్తహనుగ్రహేషు. ౧౬౩

తా:—తైలమునుగాని, ఘృతమునుగాని, అల్లపురసము, మాతులుంగరసము, చుక్రము, బెల్లము వీనితోచేర్చి పానముచేసినయెడల కటిశూల, ఊరుస్తంభము, పృష్ఠశూల, త్రికశూల, గుల్మము, ఉదరశూల, గృధ్రిసి, ఉదావర్తము, హనుగ్రహము, ఇవి నశించును.

క్రోష్టు శీర్షే గూడూచ్యాదిక్వాథః

మూ. గుడూచీ త్రిఫలాక్వాథై ర్గుగ్గులుః పిణ్డితోవరః
కోష్టుశీర్షం నిహన్త్యుచ్చై స్సేవితోమాసమాత్రతః. ౧౬౪

తా:—తిప్పతీగ కషాయము, త్రిఫలకషాయము, వీనియందు శుద్ధిచేసిన మహిషాక్షిగుగ్గులును ఒకమాసముదినములు యుక్తానుపానముతో సేవించినయెడల క్రోష్టుకశీర్షకము నశించును.

అవశిష్టానాంవాతరోగాణాం ప్రతీకారః

మూ. హనుగ్రహేహనుస్తమ్భే మన్యాస్తమ్భేఽర్దితే పిబేత్
దశమూల్యమ్భసాకృష్ణా అశ్వత్థ స్వరసేనవా. ౧౬౫

తా:—హనుగ్రహము, హనుస్తంభము, మన్యాస్తంభము, అర్దితము అనువాతవ్యాధులయందు దశమూలకషాయమునందుగాని అశ్వత్థస్వరసమునందుగాని పిప్పలిచూర్ణమునుకలిపి పానముచేయవలయును

మూ. బాహ్యాయామాన్తరాయామపార్శ్వశూలకటిగ్రహాన్
ఖల్లీదణ్డాపతానౌచ స్నేహస్వేదపురై ర్జయేత్. ౧౬౬

తా:—బాహ్యాయామము. అంతరాయామము. పార్శ్వశూల, కటిగ్రహము, ఖల్లీవాతము, దండాపతానకము, ఈ వ్యాధులయందు స్నేహస్వేదములను చేయించి గుగ్గులుతో సిద్ధమైన ఔషధముల నొసంగవలయును.

మూ. వామనత్వాఙ్గసఙ్కోచ భఙ్గభేదగ్రహావ్యథాః
మర్దనై ర్వస్తిభిః క్వాథై స్స్వేదనై శ్చ భిషగ్జయేత్. ౧౬౭

య:—వామనత్వము, అవయవములు ముడుచుకొనిపోవుట, అవయవములు వక్రములగుట,

అవయవములందు పగులగొట్టినటుల నొప్పిగలుగుట, అవయవములు పట్టుకొనిపోవుట, అంగములయందు గ్రుచ్చినటుల బాధ ఈ వ్యాధులను మర్దనము, వస్తిప్రయోగము, వాతఘ్న తైలములు, స్వేదకర్మ అను చికిత్సలచే నుపశమింపజేయవలయును.

మూ. అపతానౌవ్రణాయామౌ స్నేహై ర్వ్రణచికిత్సితైః
అజ్గరౌక్ష్యస్తమ్భకమ్పకార్శ్యం కపిశ తోదనే
దౌర్బల్యే స్ఫురణే భ్రంశే స్నేహైర్మర్దన మిష్యతే. ౧౬౯

తా:—అపతానకవాతములు, వ్రణాయామవాతములు వీనిని స్నేహప్రయోగములచేతను, వ్రణచికిత్సలచేతను ఉపశమింపజేయవలయును. శరీరమునకు, స్తంభము, వణకు, కృశత్వము, కపిశవర్ణము రౌక్ష్యముగలుగుట, తోదము, దౌర్బల్యము, శరీరమదరుచుండుట, అవయవభ్రంశము ఈ వ్యాధులయందు వాతఘ్నతైలములతో మర్దనముచేయుట హితకరము.

మూ. శుక్రకార్శ్యే శుక్రనాశే శుక్రస్యాతిప్రవర్తనే
విడ్గ్రహే బద్ధవిట్కేచ స్నేహపానం హితంమతమ్.

తా:—శుక్రక్షీణము, శుక్రనాశము, శుక్రాతిప్రవర్తనము, మలబంధము, మలము ఉండలు కట్టుట ఈ వ్యాధులయందు స్నేహపానము హితకరముగనుండును.

మూ. ప్రలాపే భీరుతాయాఞ్చ ప్రసుప్తౌ చిత్తవైకృతే
స్వేదనాశే బలక్షైణ్యే కౌశికస్సఘృతోహితః. ౧౭౦

తా:—ప్రలాపము, భయముగలుగుట, తిమ్మిరిపట్టుట, మనోవ్యాకులత, స్వేదనాశము, బలక్షయము ఈ వ్యాధులయందు శుద్ధగుగ్గులును ఘృతానుపానముతో నొసంగవలయును.

మూ. శబ్దాజ్ఞతామయేచాపి లేహః కల్యాణకోహితః. ౧౭౧

తా:—శబ్దాజ్ఞత (మాటనుగ్రహించలేని) వ్యాధియందు జిహ్వాస్తంభమునందు జెప్పబడిన కల్యాణకావలేహము నొసంగవలయును.

మూ. శీతతాం రోమహర్షఞ్చ శిరాపూరణమేవచ
కటుతిక్తై ర్జయే ద్వైద్యః స్నేహ స్వేదన మర్దనైః. ౧౭౨

తా:—శైత్యము, గగుర్పాటు, శిరలుఉబ్బుట, ఈ వ్యాధులను స్నేహము, స్వేదకర్మ, మర్దనము, కటుతిక్తరసములుగల ఔషధప్రయోగము వీనిచే చికిత్సించవలయును.

మూ. వాతాప్రవృత్తి ముద్గార మన్త్రకూజన మేవచ
నిరూహవస్తినాథాజ్గకాఠిన్యం స్నేహగాహనాత్. ౧౭౩

తా:—అపానవాతము వెడలకుండుట, త్రేనుపులు అధికముగవచ్చుట, ప్రేవులరచుట ఈ వ్యాధులను నిరూహవస్తిచే నుపశమింపజేయవలయును. అవయవములకాఠిన్యమును తైలపూరితములగు కటాహము నందవగాహనము చేయించుటచే నుపశమింపజేయవలయును.

మూ. శిరోగ్రహేతుకర్తవ్యా శిరోగతమరుత్క్రియా
రక్తావసేచనం కుర్యా దభీక్ష్ణం వాతకణ్టకే
పిబే దైరణ్డతైలంవా దహే త్సూచీభిరేవచ ౧౭౪

“ ఇత్యశీతివాతజరోగాణాం సంక్షేపేణ పృథక్పృథక్చికిత్సా.”

అథ సర్వవాతరోగాణాంసామాన్యప్రతీకారానాహ

తా:—శిరోగ్రహమందు శిరోవాతహరమైన శిరోవస్తి అభ్యంగము మొదలగు చికిత్సలను చేయవలయును. వాతకణ్టకరోగమునందు అధికముగరక్తమును స్రవింపజేయుట, ఏరణ్డతైలమును పానము చేయించుట, సూదులనుకాల్చి రక్షవేయుట, మొదలగు చికిత్సలను చేయవలయును. ఇటుల ప్రత్యేక వాతవ్యాధులకు సంగ్రహముగ చికిత్సలు చెప్పబడెను. ఇక వాతరోగములన్నిటియందును సామాన్యముగ నుపయోగించు చికిత్సా విధానములును ఔషధములును వివరించబడును,

సహచరాదిక్వాథః

మూ. సహచరామరదారు సనాగరం క్వథితమమ్భసితైలవిమిశ్రితమ్
పవనపీడితదేహగతిః పిబ న్ద్రుతవిలమ్బితగో భవతీచ్ఛయా. ౧౭౫

తా:—గోరింట, దేవదారు, శుంఠి వీనికషాయమునందు ఆముదమునుగాని వాతఘ్నతైలమును గాని కలిపి పానము చేసినయెడల కదలలేని వాతవ్యాధిపీడితుడగురోగి స్వేచ్ఛగా సంచరించుటకు శక్తి గలవాడగును. ఈవృత్తము ద్రుతవిలంబితముగనుక ఇటులనే ద్రుతగతిగలుగునని భావము.

మహారాస్నాదిక్వాథః యోగసారాత్

మూ. రాస్నైరణ్డామృతోగ్రా సహచరచవికారామసేనాబ్దభార్ఙ్గీ
దీప్యానన్తాయవానీ వృకిసురకృమిజి చ్ఛృఙ్గీశుణ్ఠీబలాభిః
మూర్వాతిక్తాసమఙ్గా ద్వివిషశటివరా పిప్పలీ యావశూకై
రక్తశ్రీఖణ్డకారగ్వధకటుకఫలై ర్వత్సవృశ్చీవయుక్తైః ౧౭౬

సర్వైరేతై ర్దశాఙ్ఘ్రిప్రియుతసమలవై స్సాధితోఽష్టావశేషః
క్వాథోరాస్నాదిరాదా మహాదుపపదవా న్నోఽశికాక్తో నిహన్తి
సర్వాఙ్గైకాఙ్గవాతా న్శ్వసనకసనహృత్స్వేద శైత్యాదితన్ద్రీ
శూలం తూనీప్రతూనీ గలగదనిఖిలాఙ్గవ్యథా కమ్పఖల్లీః. ౧౪౪

విశ్వాచీశ్లీపదామానిలనిఖిల మహాసూతికారోగసుప్తిమ్
జిహ్వాస్తమ్భాపతానం స్ఫుటనవిమథనక్లీబతాక్షేపకాబ్జమ్
శోఫాటోపాపతన్త్రార్దితఖుడహనురుగ్గృధ్రసీ పాదశూలమ్
వాయుశ్లేష్మోత్థరోగానపి గిరితనయావల్లభేనోపదిష్టః. ౫౫౧

తా:—రాస్న, ఆముదపువేరు, తిప్పతీగ, వస, గోరింటవేరు, చవ్యము, నేలవేము, తుంగముస్తలు, భారంగి, ఓమము, పెద్దసుగంధపాల, కురాసానివాము, విషబొద్ది, దేవదారు, విడంగములు, కర్కాటకశృంగి, శుంఠి, బలామూలము, చాగవేరు, కటుకరోహిణి, మంజిష్ట, అతివస, నల్లనిఅతివస, కచోరాలు, త్రిఫలములు, పిప్పళ్ళు, యవక్షారము, రక్తచందనము, రేలగుజ్జు, తక్కోలాలు, కొండిశపాలగింజలు, తెల్లగలిజేరు వీనిని సమభాగములుగను, ఈ మొత్తమునకు సమముగ దశమూలములనుకలిపి కషాయచూర్ణముగజేసి, ఈ చూర్ణమును పదునారింతల నీటిలోకలిపి యెనిమిదవపాలు మిగులునటుల కషాయముకాచి వడగట్టి అందు శుద్ధగుగ్గులునుకలిపి పానము చేసినయెడల సర్వాంగవాతము, ఏకాంగవాతము, శ్వాస, కాస, హృద్రోగము, అతిస్వేదము, శైత్యము, కునికిపాటు, శూల, తూని, ప్రతూని, కంఠరోగము, సర్వాంగములందువ్యథ, కంపవాతము, ఖల్లీవాతము, విశ్వాచీవాతము, శ్లీపదము, ఆమవాతము, సూతికావాతము, తిమ్మిరివాతము, జిహ్వాస్తంభము, అపతానకము, అవయవములుపగులుట, మథించునటులబాధ, నపుంసకత్వము, అక్షేపకవాతము, కుబ్జవాతము, శోఫ, ఆటోపము, అపతంత్రకము, అర్దితవాతము, ఖుడవాతము, హనుగ్రహము, గృధ్రసీవాతము, పాదశూల, వాతకఫవ్యాధులు నశించును. ఇయ్యది మహేశ్వరునిచే నుపదేశింపబడిన మహారాస్నాదిక్వాథము.

మహారాస్నాదిః శార్ఙ్గధరాత్

మూ. రాస్నాద్విగుణభాగాస్యా దేకభాగా స్తథాఽపరే
ధన్వయాసబలైరణ్డ దేవదారు శఠీ వచాః. ౧౪౯
వాసకో నాగరం పథ్యా చవ్యాముస్తా పునర్నవా
గుడూచీ వృద్ధదారుశ్చ శతపుష్పాచ గోక్షురః. ౧౫౦
అశ్వగన్ధా ప్రతివిషా కృతమాల శ్శతావరీ
కృష్ణాసహచర శ్చైవ ధాన్యకం బృహతీద్వయమ్. ౧౫౧

ఏభిఃకృతం పిబేత్క్వాథం శుణ్ఠీచూర్ణేనసంయుతమ్
కృష్ణాచూర్ణేనవా యోగరాజగుగ్గులునాఽథవా. ౧౮౨

అజమోదాదినావాఽపి తైలేనైరణ్డజేనవా
సర్వాఙ్గకమ్పే కుబ్జత్వే పక్షాఘాతేఽనబాహుకే. ౧౮౩

గృధ్రస్యామామవాతేచ శ్లీపదే చాపతానకే
అన్త్రవృద్ధౌ తథాఽధ్మానే జఙ్ఘాజానుగదేఽర్దితే. ౧౮౪
శుక్రామయే మేఢ్రరోగే వన్ధ్యాయోన్యామయేషుచ
మహారాస్నాదిరాఖ్యాతో బ్రహ్మణాగర్భధారణే. ౧౮౫

తా:—రాస్న యేబదిభాగములు, దురదగొండివేళ్ళు, బలామూలము, ఆముదపువేళ్ళు, దేవదారు, కచోరాలు, వస, అడ్డసరపాకు, శుంఠి, కరకవలుపు, చవ్యము, తుంగగడ్డలు, తెల్లగలిజేరు, తిప్పతీగ, వృద్ధదారు, సవాపాకు, పల్లేరు, పెన్నేరుగడ్డ, అతివస, రేలగిజరు, పిల్లిగడ్డలు, పిప్పళ్ళు, గోరింటవేరు, ధనియాలు, వాకుడువేళ్ళు, ములకవేళ్ళు, ఈఇరువదియైదును ప్రత్యేక మొక్కొక్కభాగముగను, గ్రహించి క్వాథచూర్ణము చేసి కషాయముకాచి అందు శుంఠీచూర్ణమునుగాని పిప్పలీచూర్ణమునుగాని యోగరాజగుగ్గులునుగాని అజామోదాదిచూర్ణమునుగాని ఆముదమునుగానికలిపి పానముచేసినయెడల సర్వాంగములు వణకుట, కుబ్జవాతము, పక్షాఘాతము, అపబాహుకము, గృధ్రసీవాతము, ఆమవాతము, శ్లీపదము, అపతానకము, అంత్రవృద్ధి, ఆధ్మానము, జంఘావాతము, క్రోష్టుకశీర్షకము, అర్దితవాతము, శుక్రదోషము, మేఢ్రరోగము, వంధ్యాదోషము, యోనిదోషము అను ఈ రోగములు నశించును.

మహాబలాదిక్వాథః

మూ. మహాబలామూలమహౌషధాభ్యాంక్వాథంపిబేన్మిశ్రిత పిప్పలీకం
శీతంసకమ్పం పరిదాహయుక్తం వినాశయేద్ద్విత్రిదినప్రయుక్తః. ౧౮౬

తా:—పేరాముట్టి (మహాబలామూలము), శుంఠి వీని కషాయమునందు పిప్పలిచూర్ణమును కలిపి రెండుమూడుదినములు పానముచేసినయెడల వణకు, తాపము వీనితోగూడిన శీతవాతము నశించును

పఞ్చమూలాదిః యోగరత్నావలితః

మూ. పఞ్చమూలీకృతఃక్వాథో దశమూలీ కృతోఽథవా
రూక్ష స్వేద స్తథానస్యం మన్యాస్తమ్భే ప్రశస్యతే. ౧౮౭

తా:—మన్యాస్తంభవాతమునందు లఘుపంచమూల కషాయమునుగాని, దశమూలకషాయమునుగాని పానముచేయుట, రూక్షస్వేదము, నస్యకర్మ, ఇవి హితకరములుగనుండును.

ఏరణ్డాదిక్వాథః

మూ. ఏరణ్డబిల్వం బృహతీద్వయఞ్చ సౌవర్చలం వ్యోషసురామఠఞ్చ
సమాతులుఙ్గీ లవణోత్తమఞ్చ క్వాథో ధనుర్వాతహరః ప్రశస్తః.౧౮౮

తా:—ఆముదపువేళ్ళు, మారేడువేరు, ములక, వాకుడు, మాజీపలపుచెట్టు వేళ్ళు, వీని కషాయమునందు సౌవర్చలవణము, సైంధవలవణము, త్రికటుకములు,పొంగించినఇంగువ వీని చూర్ణమును కలిపి పానముచేసినయెడల ధనుర్వాతము నశించును.

వాజిగన్ధాదిః

మూ. వాజిగన్ధాబలాస్తిస్రో దశమూలీ మహౌషధమ్
గృధ్రిసఖ్యౌచ రాస్నాచ గణోమారుతనాశనః. ౧౮౯

తా:—పెన్నేరుగడ్డలు, బలామూలము, అతిబలామూలము, నాగబలామూలము, దశమూలములు, శుంఠి, తెల్లగద్దగోరుచెట్టువేరు, ఎఱ్ఱగద్దగోరుచెట్టువేరు, రాస్న అను ఈ గణము కషాయాది రూపముగ సేవించినయెడల సర్వవాతములను హరించును.

సమీరదావానలః

మూ. భల్లాతకానాం శకలానికృత్వా త్రికోలమానం పరిగ్రహ్య వైద్యః
చతుష్పలం తోయసమన్వితోయం క్వాథశ్చతుర్థాంశక ఏషసమ్యక్.
సితాఘృతం గోపయమిశ్రితేన కోలంపలార్ధం పలమేకయుక్తమ్
క్రమేణపీతఃఖలు హన్తివాతాన్ సమీరదావానలనామధేయః. ౧౯౧

తా:—శుద్ధిజేసిన జీడిగింజల తునకలను మూడు కోలములు గ్రహించి అందు నాలుగు పలముల నీటినిపోసి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియకట్టి అందు చక్కెర అర్ధకర్షము. ఘృతము అరపలము, ఆవుపాలు ఒకపలముచేర్చి పానము చేసినయెడల సమస్త వాతరోగములు నశించును దీనిని సమీరదావానలమనియెదరు.

రాస్నాదిచూర్ణమ్.

మూ. రాస్నాకుష్ఠనతద్రుషట్కటుశటీ పాఠా వచా సారివా
భూనిమ్బత్రిఫలా బలాదశజటా నిర్గుణ్డికైరణ్డకమ్
హిఙ్గ్వమ్లార్ద్రకబస్తగన్ధకవరీ క్షారాపటూనాంత్రయమ్
చూర్ణం పుష్కరతైలయుక్త మఖిలాన్వాతానశీతిం జయేత్. ౧౯౨

తా:—రాస్న, చెంగల్వకోష్టు, గ్రంథితగరము, దేవదారు, పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, మిరియాలు, కచోరాలు, విషబొద్ది, వస, సుగంధపాల, నేలవేము, త్రిఫలములు, బలామూలము, దశమూలములు, వావిలివేళ్లు, ఆముదపువేళ్ళు, ఇంగువ, పుల్లప్రిబ్బలి, అల్లము, ఓమము, పిల్లిగడ్డలు, సర్జక్షారము, యవక్షారము, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి పుష్కరమూలాది తైలమునందు కలిపి సేవించినయెడల అశీతి వాతములు నశించును.

ఆభాదిచూర్ణమ్ (వృన్దాత్)

మూ. ఆభారాస్నాగుడూచీచ శతావర్యోమహౌషధమ్
శతపుష్పాఽశ్వగన్ధాచ హపుషావృద్ధదారకః. ౧౯౩

యవానీచాజమోదాచ సమభాగాని కారయేత్
సూక్ష్మచూర్ణమిదంకృత్వా బిడాలపదకం పిబేత్. ౧౯౪

మద్యైర్మాంసరసైర్యూషైస్తక్రైరుష్ణోదకేనవా
సర్పిషావాఽపి లేహ్యాన్తు దధిమణ్డేనవా పునః. ౧౯౫

అస్థిసంధిగతంవాయుం స్నాయుమజ్జాశ్రితఞ్చ యం
కటిగ్రహం గృధ్రసీఞ్చ మన్యాస్తమ్భం హనుగ్రహమ్. ౧౯౬

యేచ కోష్ఠగతారోగా స్తాంశ్చసర్వా న్ప్రణాశయేత్
ఆభాద్యోనామచూర్ణోఽయం సర్వవ్యాధినిబర్హణః. ౧౯౭

తా:—తుమ్మపట్ట, రాస్న, తిప్పతీగ, పిల్లిగడ్డలు, శుంఠి, సదాపాకు, పెన్నేరు, బోడతరము, వృద్ధదారు, ఓమము, కురాసానివాము, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి కర్షప్రమాణము చూర్ణమును మద్యము, మాంసరసము, యూషము, తక్రము, ఉష్ణోదకము, నెయ్యి, పెరుగుపైతేట, అను వీనిలో దేని యనుపానముతోనైననుకలిపి పానముచేసినయెడల అస్థిగతవాతము, సంధిగతవాతము, స్నాయుగతవాతము, మజ్జాగతవాతము, కటిగ్రహము, గృధ్రసీవాతము, మన్యాస్తంభము, హనుగ్రహము, కోష్ఠగతవ్యాధులు మొదలగు సమస్తరోగములు నశించును.

త్రయోదశాఙ్గగుగ్గులుః.

మూ. ఆభాఽశ్వగన్ధా హపుషా గుడూచీశతావరీ గోక్షురకశ్చ రాస్నా
శ్యామాశటీ ఘోషవతీ యవానీ సనాగరాచేతి సమంవిచూర్ణ్య. ౧౯౮
సర్వైస్సమం గుగ్గులుమత్రదత్వా కుర్యాత్తతోఽర్ధం ప్రణిధాయసర్పిః
అర్ధాక్షమాత్రా గుటికాస్తతోఽస్య కార్యాః పురస్యాథదినాననేఽద్యాత్,

ఏకాంనసర్పిర్మ్మధునాయథా న స్పర్శోభవే ద్దన్తతేఃకథఞ్చిత్
తతః కవోష్ణంసలిలం సురాంవా గవ్యం పయోవాఽప్యథ ముద్గయూషమ్
కింవారసై ర్మాంసభవై ర్నిపీయ లవఙ్గమేకం వదనేవిదధ్యాత్
కటిగ్రహే గృధ్రసి బాహుపృష్ఠే హనుగ్రహే జానుపదగ్రహేచ. ౦౧

సన్ధిస్థితే చాస్థిగతేసమీరే మజ్జాశ్రితే స్నాయుగతేఽతిదుష్టే
శూలద్వయే పార్శ్వశిరోరుజాయాం మన్యాగ్రహే కణ్ఠహృదిగ్రహేచ
త్రయోదశాఙ్గోఽయ మతిప్రశస్తో జయే ద్గదాన్వాతకఫప్రభూతాన్.

తా:—తుమ్మపట్ట, పెన్నేరుగడ్డలు, బోడతరము, తిప్పతీగ, పిల్లిగడ్డలు, పల్లేరుకాయలు, రాస్న, నల్లతెగడ, కచ్చోరాలు, సదాపాకు, కురాసానివాము, శుంఠి, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ శుద్ధిచేసిన మహిషాక్షి గుగ్గులును, గుగ్గులులోసగము నేతినిచేర్చి బాగుగ మర్దించిగుటికలుచేసి అర్ధకర్షప్రమాణము ఔషధమును ప్రాతఃకాలమున తేనె నెయ్యి వీనిలో ముంచుకొని దంతములకు తగులకుండ మ్రింగి వెంటనే వెచ్చని నీటినిగాని, మద్యమునుగాని, ఆవుపాలనుగాని, పెసలకట్టునుగాని, మాంసరసమునుగాని త్రాగి ఒకలవంగమును నోటిలోవేసికొని నమలి రసమును మ్రింగవలయును. ఈత్రయోదశాంగగుగ్గులు కటిగ్రహము, గృధ్రసీవాతము, అపబాహుకము, వెన్నునొప్పి, హనుగ్రహము, మోకాలిపట్టు, పాదములమందలిపట్టు, సంధిగతవాతము, అస్థిగతవాతము, మజ్జాగతవాతము, స్నాయుగతవాతము, వాతశూల, పరిణామశూల, పార్శ్వశూల, శిరశ్శూల, మన్యాస్తంభము, గళగ్రహము, ఉరోగ్రహము, వాతకఫవ్యాధులు వీని నన్నిటిని పోగొట్టును.

ద్వాత్రింశకోగుగ్గులుః వీరసింహావలోకతః

మూ. త్రికటుత్రిఫలాముస్తంవిడఙ్గం చవ్యచిత్రకా
వచైలాపిప్పలీమూలం హపుషా సురదారుచ. ౨౦౩

తుమ్బురం పౌష్కరం కుష్ఠం విషాచ రజనీద్వయమ్
బాష్పికాజీరకంశుణ్ఠీ సపత్రీచ దురాలభా. ౨౦౪

సౌవర్చలం విడఙ్గఞ్చ క్షారౌ ద్విరదపిప్పలీ
సైన్ధవఞ్చసమానాని తుల్యందత్త్వాచ గుగ్గులుమ్. ౨౦౫

సాధయిత్వావిధానేన కోలమాత్రాంవటీం చరేత్
ఘృతేన మధునావాఽపి భక్షయే త్తామహర్ముఖే. ౨౦౬

ఆమంహన్యా దుదావర్త మన్త్రవృద్ధిం గుదక్రిమీన్
మహాజ్వరోపసృష్టానాం భూతోపహతచేతసామ్. ౨౦౭

ఆనాహోన్మాదకుష్ఠాని పార్శ్వశూలహృదామయాన్
గృధ్రసీఞ్చ హనుస్తమ్భపక్షఘాతాపతానకాన్. ౨౦౮

శోఫం ప్లీహానమత్యుగ్రం కామలా మపచీం తథా
నామ్నాద్వాత్రింశకోహ్యేష గుగ్గులుః కథితోమహాన్
ధన్వన్తరికృతోయోగ స్సర్వరోగనికృన్తనః. ౨౦౯

తా:—త్రికటుకములు, త్రిఫలములు, తుంగముస్తలు, వాయువిడంగములు, చవ్యము, చిత్రమూలము, వస, ఏలకులు, మోడి, బోడతరము, దేవదారు, తుంబుర్లు, పుష్కరమూలము, చెంగల్వకోష్టు, అతివస, పసుపు, మానిపసుపు, నల్లజీలకర, జీలకర, శుంఠి, ఆసపత్రి, దురదగొండి, సౌవర్చలవణము, సర్జక్షారము, యవక్షారము, గజపిప్పళ్ళు, సైంధవలవణము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ శుద్ధగుగ్గులువు చేర్చి నేతితోమర్దించి కోలప్రమాణము వటికలనుచేసి తేనెతోగాని నేతితోగాని కలిపి ప్రాతఃకాలముననే సేవించవలయును. ఈగుగ్గులు ఆమదోషము, ఉదావర్తము; అంత్రవద్ధి, గుదక్రిములు, మహాజ్వరములు, భూతోన్మాదము, కడుపుఉబ్బరము, ఉన్మాదము, కుష్ఠము, పార్శ్వశూల, హృద్రోగము, గృధ్రసీవాతము, హనుస్తంభము, పక్షాఘాతము, అపతానకము, శోఫ, ప్లీహవృద్ధి, కామల, అపచి మొదలగు సర్వరోగములను పోగొట్టును. ఇయ్యది ధన్వంతరిచే నుపదేశింపబడిన ద్వాత్రింశకగుగ్గులు.

యోగరాజగుగ్గులుః సారసఙ్గ్రహాత్.

మూ. చిత్రకం పిప్పలీమూలం యవానీ కారవీ తథా
విడఙ్గాన్యజమోదాచ జీరకం సురదారుచ. ౨౧౦

చవ్యైలాసైన్ధవం కుష్ఠం రాస్నాగోక్షురధాన్యకమ్
త్రిఫలాముస్తకంవ్యోషం త్వగుశీరం యవాగ్రజమ్. ౨౧౧

తాలీసపత్రం గోక్షూరం లవఙ్గం సర్జికా శఠీ
దన్తీగుడూచీ హపుషా వాజిగన్ధా శతావరీ. ౨౧౨

ప్రత్యేకంకర్షమాత్రంస్యా చ్చతుష్కర్షమయోమృతమ్
ఏతానిసుభిషగ్పట్టే సూక్ష్మచూర్ణాని కారయేత్. ౨౧౩

యావన్త్యేతానిచూర్ణాని తావన్మాత్రోహి గుగ్గులుః
సమ్మర్ద్యసర్పిషాగాఢం స్నిగ్ధభాణ్డే నిధాయచ. ౨౧౪

తతోమాత్రాం ప్రయుఞ్జీత యథేష్టాహారవానపి
యోగరాజఇతిఖ్యాతో యోగోఽయమమృతోపమః. ౨౧౫

ఆమవాతాదివాతాదీన్క్రిమీన్దుష్టవ్రణానపి
ప్లీహగుల్మోదరానాహ దుర్నామాని వినాశయేత్. ౨౧౬

అగ్నిఞ్చ కురుతే దీప్తం రేతోవృద్ధిం బలం తథా
వాతరోగాఞ్జయత్యాశు సన్ధిమజ్జాగతానపి. ౨౧౭

పాదగ్రహం క్రోష్టుశీర్షం మన్యాస్తమ్భం హనుగ్రహమ్
రాస్నాక్వాథేనహన్త్యేష కేవలోవాప్రశస్యతే. ౨౧౮

తా:—చిత్రమూలము, మోడి, కురాసానివాము. నల్లజిలకర; వాయువిడంగములు; ఓమము; జిలకర; దేవదారు; చవ్యము; ఏలకులు; సైంధవలవణము; చెంగల్వకోష్టు; రాస్న, పల్లేరు, ధనియాలు, త్రిఫలములు, తుంగగడ్డలు, త్రికటుకములు, లవంగపట్ట; వట్టివేరు, యవక్షారము, తాళిసపత్రి, ఏనుగ పల్లేరు, లవంగాలు, సర్జక్షారము, కచోరాలు, దంతీమూలము, తిప్పతీగ, బోడతగము, పెన్నేరుగడ్డ, పిల్లిగడ్డలు వీనిని ప్రత్యేకము ఒక కర్షనువంతున గ్రహించిచూర్ణించి వస్త్రగాళితముచేసి అందు నాలుగు కర్షముల లోహభస్మమునుకలిపి ఈమొత్తమునకు అంతటికి సమముగ శుద్ధిచేసిన గుగ్గులునుచేర్చి నేతితో మర్దించి నేతితోమాగిన కుండయందుంచి బలానుసారముగ పథ్యనియమము లేకనే సేవించినను ఆమవాతము మొదలగు వాతరోగములు, కృములు, దుష్టవ్రణములు. ప్లీహము, గుల్మము, ఉదరము- ఆనాహము, అర్శస్సు, సంధిగతవాతము, మజ్జాగతవాతము, పాదగ్రహము, క్రోష్టుకశీర్షము, మన్యాస్తంభము, హనుగ్రహము, కర్ణగ్రహము, కర్ణశూల, వాతముచేజనించిన శిరశ్శూల ఇవి నశించును. మఱియు నీయౌషధము అగ్నిదీప్తి, వీర్యవృద్ధి, బలము, వీనిని కలిగించును: అమృతతుల్యమైన ఈయోగరాజగుగ్గులును రాస్నాక్వాథానుపానముతోగాని అనుపానరహితముగగాని సేవించదగును.

షడశీతిగుగ్గులుః

మూ. సైర్య యాస విషాదారు వ్యాఘ్రీయుక్చవికావృషమ్
కృష్ణాబ్దాగ్నిధనాభీరు వాట్యాల్లంమిశివేల్లరీ. ౨౧౯

పథ్యాశుణ్ఠీఛిన్నరుహా శఠ్యారగ్వధగోక్షురమ్
విశాఖామోదకీతిక్తా గ్రన్థిభార్గీ విదారికా. ౨౨౦

అలమ్బుషాహస్తికర్ణీ బస్తగన్ధా విషాణికా
శివాక్షం ముశలీ కాస్తీ కాకోలీ దీప్యయుగ్మకమ్. ౨౨౧

త్రివృద్దన్తీ శిఖిశృఙ్గీ కోకిలాక్షో దురాలభా
పఞ్చమూలం మహద్వీరతరుః కుష్ఠఞ్చజోఙ్గకమ్ ౨౨౨

జాతీపత్రీఫలై లఞ్చ కేశరంత్వక్కిరాతకమ్
కుఙ్కుమం దేవకుసుమం విశాలానిశి సైన్ధవమ్ ౨౨౩
మన్దారమూలం కృమిజిద్ధేమదుగ్ధారవిప్రియా
గజపిప్పల్యపామార్గో వానరీనక్తమాలకః ౨౨౪
ఏతైరాస్నాసమాచాఽభా ద్విగుణాత్తైఃపురస్సమః
సూతంగన్ధం హిఙ్గులఞ్చ టఙ్కణం లోహమభ్రకమ్. ౨౨౫
శుల్బంవఙ్గంసూతభస్మ నాగంతాప్యమయోరజః
మిలితంపురపాదఞ్చ సర్వమేకత్రకారయేత్. ౨౨౬
పచే చ్చతుర్గుణేక్వాథే పురం షట్కటుజే పురా
తుర్యాంశశేషితేక్వాథే పూతేచాత్ర వినిక్షిపేత్. ౨౨౭
చూర్ణానిపురముఖ్యాని పాచయే న్మృదువహ్నినా
యావద్ఘనతరం తావద్గుటికాః కారయే త్తతః. ౨౨౮
స్వర్ణప్రమాణాస్సేవ్యాస్తా మధుసర్పిస్సమన్వితాః
సప్తధాతుగతాన్వాతా న్నిరాస్నాయ్వస్థిసన్ధిగాన్. ౨౨౯
సామాన్నిరామాన్సంసృష్టా న్శ్లేష్మజా న్ఘ్నన్తి కేవలాన్
యక్ష్మాణమగ్నిమాన్ద్యఞ్చ జ్వరంధాతుగతం తథా. ౨౩౦
గుల్ఫజానూరుకట్యూరూదరహృత్కుక్షికక్షగాన్
అంసమన్యాహనుశ్రోత్ర భ్రూలలాటాక్షిశఙ్ఖగాన్. ౨౩౧
ప్రమేహం మూత్రకృచ్ఛ్రఞ్చ శూలమాధ్మానమశ్మరీమ్
కింపునర్మేదకాన్వాతా న్ప్రత్యఙ్గస్థా ఞ్జయత్యలమ్. ౨౩౨
గుగ్గులుష్షడశీతిర్వై నామ్నాభోజేన కీర్తితః
క్షీయమాణేనశిష్యేణ ప్రార్థితేన పునఃపునః. ౨౩౩
సపషరాజయోగోఽయం నదేయో యస్యకస్యచిత్
వత్సరేణాస్యయోగేన షణ్డోఽపి ప్రమదాప్రియః ౨౩౪
వాజీకరణమన్యచ్చ పరంనాస్మాద్విశేషతః
గుణోఽస్యసేవనాన్నిత్యం యస్యా త్స స్యా ద్బ్రువీమికిమ్
ఏషనోపరిహార్యస్తు పానభోజనమైథునైః. ౨౩౫

తా:—తెల్లపువ్వులగోరింట, దురదగొండి, అతివస, దేవదారు, వాసము, ములక, చవ్యము, అడ్డసరము, పిప్పళ్ళు, తుంగగడ్డలు; వస; ధనియాలు, పిల్లిగడ్డలు, బలామూలము, సదాపాకు, నల్లసముద్రపాల, కరకవలుపు, శుంఠి; తిప్పతీగ, కచోరాలు, రేలగిజ్జులు, పల్లేరుకాయలు, గలిజేరువేరు, చాగవేరు, కటుకరోహిణి, మోడి, భారంగి, నేలగుమ్మడుగడ్డ, తెల్లబోడతరము, బలరక్కసిగడ్డ, వామింటవేరు, దుష్టపుతీగ; రుద్రాక్షలు, నేలతాడిగడ్డలు, రేణుకలు, కాకోలి, ఓమము, కురాసానిఓమము, తెగడవేరు, దంతీమూలము, చిత్రమూలము, కర్కాటకశృంగి, గొబ్బిగింజలు, పెద్దదురదగొండిగింజలు, మహాపంచమూలములు, మద్దిపట్ట, చెంగల్వకోష్టు, అగరు, జాపత్రి, జాజికాయ, ఏలకులు, నాగకేసరాలు, లవంగపట్ట, నేలవేము, కుంకుమపువ్వు, లవంగాలు, పాపకవేరు, పసుపు, సైంధవలవణము, జిల్లేడువేరు, వాయువిడంగములు, కుసుమవేరు, ప్రొద్దుపొడుపుచెట్టువేరు, గజపిప్పళ్ళు, ఉత్తరేణువేరు, దురదగొండిగింజలు, కానుగపట్ట, వీనిని సమభాగములుగను, రాస్న పైవస్తువులకన్నింటికి సమముగను, తుమ్మగింజలచూర్ణమును రాస్నకు రెండింతలుగను, శుద్ధిచేసినమహిషాక్షిగుగ్గులును అన్నిటికి సమముగను, శుద్ధరసము, శుద్ధగంధకము, ఇంగిలీకము, వెలిగారము, లోహభస్మము, అభ్రకభస్మము, తామ్రభస్మము, వంగభస్మము, రససిందూరము, నాగభస్మము, స్వర్ణమాక్షికభస్మము; కాంతభస్మము ఇవన్నియు చేరి గుగ్గులుకు నాలవవంతు ఉండునటులను గ్రహించి మొదట క్రమప్రకారము శుద్ధిచేసిన గుగ్గులును గుగ్గులుకు నాలుగింతల షడూషణకషాయమునందు వైచి పాకముచేయుచు పాకసమయమున పై వస్తువులచూర్ణములను భస్మములను అన్నిటిని ఒకటిగ కలియనూరి పాకమునందు వైచి మద్దయగునటులచేసి గుటికలను చేయవలయును. ఈయౌషధమును కర్షప్రమాణము గ్రహించి తేనెనెయ్యి వీని అనుపానముతో సేవించినయెడల సప్తధాతుగతవాతములు, శిరాస్నాయుసంధ్యస్థిగతవాతములు, ఆమముతోగూడినవాతము, నిరామవాతము, సంసర్గజవాతవ్యాధులు, కఫప్రధానవ్యాధులు, కేవలవాతవ్యాధులు, క్షయ, అగ్నిమాంద్యము, ధాతుగతజ్వరము, చీలమండ, మోకాలు, తొడలు, నడుము, ఉదరము, హృదయము, పొత్తిపొట్ట, చంకలు, భుజము, మన్య, దౌడలు, చెవులు, కనుబొమలు, నొసలు, నేత్రములు, కణతలు ఈస్థలములయందు గలుగువాతవ్యాధులు, ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, శూల, ఆధ్మానము, అశ్మరి, మేదోగతవాతము, అంగప్రత్యంగములయందు వ్యాపించియుండెడి సమస్తవాతవ్యాధులు ఇవి నశించును. ఈషడశీతి గుగ్గులుయోగమును భోజుడు కృశించిపోవుచుండు తనశిష్యుడు ప్రార్థించగా కరుణతో వచించెను. ఈ ఔషధమును సంవత్సరకాలము సేవించినయెడల నపుంసకుడు సైతము ప్రమదావల్లభుడగును. వాజీకరణములలో దీనికంటె హెచ్చైనది వేరొండు లేదు. ఈ యౌషధగుణము వర్ణనాతీతము, ఈ యౌషధమును పథ్యనియమము లేకనే సేవించదగును.

రాస్నాద్యోగుగ్గులుః

మూ. రాస్నామృతైరణ్డ సురాహ్వవిశ్వం తుల్యేనగాఢంచ పురేణమర్ద్యమ్
ఖాదేత్సమీరీ సశిరోగదీచ నాడీవ్రణీచాపి భగన్దరీచ. ౨౩౬

తా:—రాస్న, తిప్పతీగ, ఆముదపువేరు, దేవదారు, శుంఠి వీనిని సూక్ష్మచూర్ణముచేసి ఈ చూర్ణమునకు సమముగ శుద్ధగుగ్గులును చేర్చి నేతితో మర్దించి వటికలుచేసి వాతవ్యాధి, శిరోవ్యాధి, నారికురుపు, భగందరము, ఈవ్యాధులుగలవారు సేవించవలయును.

లఘువిషగర్భతైలమ్.

మూ. తైలాఢకం సమతుషామ్బు హయారిహేమ
నిర్గుణ్డిభాస్కరశిఫా శృతయాతుసిద్ధమ్
ధత్తూర కుష్ఠ ఫలినీ విష హేమదుగ్ధ
రాస్నా హయారి కటభీ మరిచోపచిత్రాః ౮౩౭

మాంసీ వచా దహనసర్షపదేవదారు
దార్వీ నిశా రుబు జతు త్రిఫలా సమజ్గాః
పిష్ట్వాక్షిపేత్పలమితా విషగర్భమేత
తైలం సమస్తపవనామయనాశనం స్యాత్. ౨౩౮

తా:—తిలతైలము ఒక ఆఢకము, తుషోదకము ఒక ఆఢకము, గన్నేరువేళ్ళు, ఉమ్మెత్త వేళ్ళు, వావిలివేళ్ళు, జిల్లేడువేళ్ళు, వీం కషాయము ప్రత్యేక మొక ఆఢకము, ఉమ్మెత్తవేరు, చెంగల్వ కోష్టు, పేరింకణము, నాభి, కుసుమవేరు, రాస్న, గన్నేరువేరు, మాల్కంగినీపట్ట, మిరియాలు, పెద్ద దంతివేరు, జటామాంసి, వస, చిత్రమూలము, ఆవాలు, దేవదారు, మానిపసుపు, పసుపు, ఆముదపు వేళ్ళు, పుల్లలక్క, త్రిఫలములు, మంజిష్ఠ, వీనిని ఒక్కొక్క పలముచొప్పున గ్రహించి దంచికల్కము చేసి అన్నిటినొకటిగచేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి బాహ్యాభ్యంతరములందు ఉపయోగించినయెడల సమస్తవాతవ్యాధులు నశించును. ఈ యౌషధమును వ్యాధి తీవ్రతనుబట్టి పానము చేయించవలయునేని వైద్యుడు జాగరూకతతో అయిదుమొదలు పదిబిందువులవరకుమాత్రమే ఉపయోగించతగియుండును.

లఘువిషగర్భతైలం ద్వితీయం

మూ. ధత్తూరస్య రసస్య పఞ్చకుడవం తైలం తథా కాఞ్జికమ్
ప్రస్థానాఞ్చచతుష్టయం గదవచాత్రింశత్పరం శాణకాః
హృద్ధాత్రీమరిచాత్పృథఙ్నవవిషాత్షట్స్వర్ణబీజాత్పటోః
స్యుస్సప్తాధికవింశతిః పరిమితం తీవ్రానిలధ్వంసనమ్. ౨౩౯

పక్షాఘాతం హనుస్తమ్భం మన్యాస్తమ్భం కటిగ్రహమ్
పృష్ఠత్రికశిరఃకమ్పం సర్వాఙ్గగ్రహణం తథా. ౨౪౦

తా:—ఉమ్మెత్తాకురసము అయిదుకుడవములు, తిలతైలము, కాంజికము ఇవినాలుగేసి ప్రస్థములు, చెంగల్వకోష్టు, వస, ఒక్కొక్కటి ముప్పది శాణములు, హృద్ధాత్రీ (హితావలి అను పేరుగలది) మిరియాలు, ఒక్కొకటి తొమ్మిదిశాణములు, వత్సనాభి ఆరుశాణములు, ఉమ్మెత్తగింజలు, సైంధవ

లవణము ఇవి ఇరువదియేడు శాణములు, వీనినన్నిటిని కల్కముచేసి అన్నిటినొక్కటిగకలిపి తైలపక్వముగకాచి ఉపయోగించినయెడల తీవ్రమైన వాతవ్యాధులు, పక్షఘాతము, హనుస్తంభము, మన్యాస్తంభము, కటిగ్రహము, వెన్నెముక, ముడ్డిపూస, శిరస్సు వీనియందలివణకు, సర్వాంగములు పట్టుకొనిపోవుట అను ఈ వ్యాధులు నశించును.

మహావిషగర్భతైలమ్.

మూ. కనకస్యచ నిర్గుణ్డీ తుమ్బినీచ పునర్నవా
వాతారిశ్చాశ్వగన్ధాచ ప్రపున్నాటం సచిత్రకమ్. ౨౮౧

శోభాఞ్జనం కాకమాచీ కలికారీచ నిమ్బకమ్
మహానిమ్బేశ్వరీచైవ దశమూలం శతావరీ. ౨౮౨

కారవల్లీ సారివాచ శ్రావణీచ విదారికా
వజ్రార్కౌ మేషశృఙ్గీచ కరవీరద్వయంవచా. ౨౮౩

కాకజఙ్ఘాత్వపామార్గో బలాచాతిబలాద్వయమ్
వ్యాఘ్రీమహాబలావాసా సోమవల్లీ ప్రసారిణీ. ౨౮౪

పలోన్మితాని చైతాని ద్రోణేఽమ్భసివినిక్షిపేత్
పచేత్పాదావశేషేస్మిన్కల్కస్యకుడవంక్షిపేత్. ౨౮౫

త్రికటుం విషతిన్దుశ్చ రాస్నాకుష్ఠం విషంఘునమ్
దేవదారు వత్సనాభా ద్వాక్షారా లవణానిచ. ౨౮౬

తుత్థకం కట్ఫలంపాఠా భార్ఙ్గీచ నవసాగరమ్
త్రాయన్తీ ధన్వయాసశ్చ జీరకం చేన్ద్రవారుణీ. ౨౮౭

తైలప్రస్థం సమాదాయ పాచయేన్మృదువహ్నినా
విషగర్భమిదంనామ్నా సర్వాన్వాతాన్వ్యపోహతి. ౨౮౮

వక్షోరుకటిజఙ్ఘానాం సన్ధానం శ్లేష్మమేవచ
గృధ్రసీఞ్చ మహావాతాన్సర్వాఙ్గగ్రహాణాంతథా. ౨౮౯

దణ్డాపతానకశ్చైవకర్ణనాదఞ్చ శూన్యతామ్
వనమధ్యేయథా సింహాత్పలాయన్తే మహామృగాః. ౨౯౦

తా:—ఉమ్మెత్త, వావిలి, చేదుసార, గలిజేరు, ఆముదపువేరు, పెన్నేరుగడ్డ, తగిరిసగింజలు, చిత్రమూలము, మునగపట్ట, కాంచిఆకు, నెట్టిచెలుసువేళ్ళు, వేపపట్ట, తురకవేపపట్ట, ఈశ్వరివేరు, దశమూలములు, శతావరి, కాకరవేరు, సుగంధిపాల, బోడశరము, నేలగుమ్మడుగడ్డలు, బొంతజెముడువేరు, జిల్లేడువేరు, దుష్టపుతీగ, తెల్లగన్నేరువేరు, పచ్చగన్నేరువేరు, వస, వెలమసంధి, ఉత్తరేణువేరు, బలామూలము, అతిబలామూలము, వాకుడువేరు, మహాబలామూలము, అడ్డసరము, తిప్పతీగ, ప్రసారిణి వీనిని ఒక్కొక్కపలము వంతునగ్రహించి ద్రోణము జలమునందువైచి నాలవపాలు మిగులునటుల కషాయము కాచి కడియకట్టి అందు త్రికటుకములు, ముష్టిగింజలు, రాస్న, చెంగల్వకోష్టు, అతివస. తుంగగడ్డలు, దేవదారు, వత్సనాభి, సర్జక్షారము, యవక్షారము, పంచలవణములు; మైలతుత్థము; కాయఫలము, విషబొద్ది, భారంగి, నవాసాగరము, కలుకారినుగ, దురదగొండివేరు, జిలకర, వెట్టిపుచ్చవేరు, అను వస్తువుల కల్కము ఒక కుడవమును తిలతైలము ఒక ప్రస్థమును చేర్చి తైలపక్వముగ కాచి వడియకట్టి, రోగులకు మర్దనముచేయించవలయును. ఈవిషగర్భతైలమువలనవక్షస్థలము, తొడలు, నడుము, పిక్కలు, వీనియందు అభిఘాతాదులవలన గలిగిన భగ్నమును సంధానమగునటులజేయును. మఱియు గృధ్రసి, సర్వాంగగ్రహణము, దండాపతానకము, కర్ణనాదము, భాధిర్యము మొదలగు సమస్తవాతవికారములును అరణ్యమున సింహమును చూచిన మృగములవలె పలాయనమగును. ఈ తైలమును పైనరాచినయెడల గుఱ్ఱములు, యేనుగులు మొదలగు నాలుగుకాళ్ళ జంతువులకును, మనుష్యులకును విరిగిన యెముకలు అతుకుకొనును.

ప్రసారిణీతైలమ్.

మూ. సమూలపత్రా ముత్పాట్య జాతసారాం ప్రసారిణీమ్
కుట్టయిత్వా పలశతం కటాహే సమధిశ్రయేత్. ౨౫౨

దధ్నస్తత్రాఽఽఢకం దద్యా ద్ద్విగుణం చామ్లకాఞ్జికమ్
భేషజానితు పేష్యాణి తత్రేమాని సమావపేత్. ౨౫౩

శుణ్ఠీపలానిషట్చైవ రాస్నాయాశ్చపలద్వయమ్
ప్రసారిణీ పలేద్వేచ ద్వేపలే మధుకస్యచ. ౨౫౪

ఏతత్సర్వం సమాలోడ్య శనైర్మృద్వగ్నినా పచేత్
ఏతత్ప్రభఞ్జనే శ్రేష్ఠం నస్యకర్మణి శస్యతే ౨౫౫

ఏకాఙ్గగ్రహణంవాఽపి సర్వాఙ్గగ్రహణం తథా
అపస్మారం తథోన్మాదం విద్రధిం మన్దవహ్నితామ్. ౨౫౬

త్వగ్గతాశ్చాపియేవాతా శ్శిరాసన్ధిగతాశ్చయే
అస్థిసన్ధిగతాయేచ యేచ శుక్రాన్తరేస్థితాః. ౨౫౭

సర్వాన్వాతామయాన్నూనం నాశయత్యేవ సర్వథా
హయం నరం గజంవాఽపి వాతజర్జరితం భృశమ్. ౨౫౮

సద్యః ప్రశమయేత్తైల మేతన్నాత్ర విచారణా
ఇన్ద్రియస్య ప్రజననం వన్ధ్యానాఞ్చ ప్రజాకరమ్. ౨౫౯

వృద్ధానాం బాలకానాఞ్చ స్త్రీణాం రాజ్ఞాం హితంపరమ్
పఙ్గుర్వా పీఠసర్పీవా పీత్వైత త్సమ్ప్రధావతి. ౨౬౦

తా:—చేవగల ప్రసారిణిని సమూలముగ నూఱుపలములు గ్రహించి దంచి కటాహమునందు వైచి ఒక ద్రోణము జలమునుపోసి నాలవపాలు మిగులునట్లు కషాయముకాచి వడియకట్టి అందు తిలతైలము ఒక ఆఢకము, ఆవుపెరుగు ఒక ఆఢకము, ఆమ్లకాంజికము రెండు ఆఢకములునుపోసి శుంఠిని అయిదుపలములు, రాస్న, ప్రసారిణి, అతిమధురము వీనినిరెండేసిపలములునుగ్రహించి కల్కము చేసి పై ద్రవములందుచేర్చి మృద్వగ్నిచే తైలపక్వముగకాచి వడియకట్టవలయును. ఈ ప్రసారిణీ తైలము వాతమును హరించుటయందు మిగుల శ్రేష్ఠమైనది. నస్యకర్మయందు ప్రసిద్ధమైనది. ఏకాంగ గ్రహణము, సర్వాంగగ్రహణము. అపస్మారము, ఉన్మాదము, విద్రధి, అగ్నిమాంద్యము, త్వగ్గతవాతము, సిరాసంధ్యస్థిగతమైనవాతములు, శుక్రగతమైనవాతము మొదలగు సమస్తవాతములు వీనిని నిస్సంశయముగపోగొట్టును. ఇయ్యది మనుష్యులకేగాక గుఱ్ఱములు యేనుగులు మొదలగు జంతువులు వాతముచే పీడింపబడినపుడు ఈతైలముచేమర్దనాదులనుచేసినయెడల వెంటనేసుఖమునుకలిగించును. మఱియునియ్యది పురుషులకు శుక్రజనకముగను, వంధ్యలకు సంతానప్రదముగను, వృద్ధులు, బాలురు, స్త్రీలు, రాజులు వీరికి హితకరముగనునుండును. ఈ తైలమును బలానుసారముగ సేవించినయెడల కుంటివాడుగాని, కొయ్యలసహాయమున జరుగువాడుగాని పరుగిడుసామర్థ్యముగలవారగుదురు.

నారాయణతైలమ్

మూ. బిల్వాగ్నిమన్థశ్యోనాకపాటలా పారిభద్రకాః
ప్రసారిణ్యశ్వగన్ధాచ బృహతీ కణ్టకారికా. ౨౬౧

బలాచాతిబలాచైవ శ్వదంష్ట్రా సపునర్నవా
ఏషాం దశపలాన్భాగాం శ్చతుర్ద్రోణామ్భసాపచేత్. ౨౬౨

పాదశేషం పరిస్రావ్య తైలపాత్రం ప్రదాపయేత్
శతపుష్పా దేవదారు మాంసీశైలేయకం వచా. ౨౬౩

చన్దనం తగరం కుష్ఠ మేలా పర్ణీచతుష్టయమ్
రాస్నా తురగగన్ధా ససైన్ధవం సపునర్నవమ్. ౨౬౪

ఏషాం ద్విపలికా న్భాగాన్పేషయిత్వా వినిక్షిపేత్
శతావరీరసశ్చైవ తైలతుల్యం ప్రదాపయేత్. ౨౬౫

ఆజంవా యదివా గవ్యం క్షీరం దత్త్వాచతుర్గుణమ్
పానే వస్తౌ తథాఽభ్యఙ్గే భోజ్యేనస్యే ప్రయోజయేత్. ౨౬౬

అశ్వోవా వాతభగ్నోవా గజోవా యదివా నరః
పఙ్గుర్వా భగ్నహస్తోవా భగ్నపాదోఽథవా నరః. ౨౬౭

అధోభాగేచ యే వాతా శ్శిరామధ్యగతాశ్చ యే
దన్తశూలే హనుస్తమ్భే మన్యాస్తమ్భేఽపతన్త్రికే. ౨౬౮

ఏకాఙ్గ గ్రహణే వాఽపి సర్వాఙ్గ గ్రహణే తథా
క్షీణేన్ద్రియా నష్టశుక్రా జ్వరక్షీణాశ్చయే నరాః. ౨౬౯

లాలాజిహ్వాశ్చ బధిరా విస్వరామన్దమేధసః
మన్దప్రజ్ఞాచ యా నారీ యాచ గర్భంనవిన్దతి. ౨౭౦

వాతార్తా వృషణౌయేషా మన్త్రవృద్ధిశ్చదారుణా
ఏతత్తైలం వరం తేషాం నామ్నా నారాయణం స్మృతమ్. ౨౭౧

తా:—మారేడు, తక్కిలి, దుందిలము, పాటల, వేపపట్ట, ప్రసారిణి, పెన్నేరుగడ్డ, ములక, వాకుడు, బలామూలము, అతిబలామూలము, పల్లేరు, గలిజేరు, వీనిని ప్రత్యేకము పదిపలములవంతున గ్రహించి దంచి అందు నాలుగు ద్రోణముల నీటినిబోసి నాలవభాగము మిగులునటుల కషాయముకాచి, వడియకట్టి అందు తిలతైలము ఒకఆఢకము, సదాపాకు, దేవదారు, జటామాంసి, శిలారసము, వస, చందనము, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, ఏలకులు, శాలిపర్ణి, పృశ్నిపర్ణి, ముద్గపర్ణి, మాషపర్ణి, రాస్న, పెన్నేరుగడ్డలు, సైంధవణము, గలజేరువేళ్ళు, వీనిని రెండేసపలములవంతున గ్రహించి చేసినకల్కము, శతావరిరసము ఒకఆఢకము, మేకపాలుగాని ఆవుపాలుగాని నాలుగు అఢకములు, వీనినిచేర్చి తైలపక్వముగకాచివడియకట్టి పానము, వస్తికర్మ, అభ్యంగము, నస్యము, ఆహారము వీనియందుపయోగించవలయును. ఈ నారాయణతైలము వాతపీడితములైన అశ్వములు, ఏనుగులు, కాలుసేతులు వంకరపోయినవారు, వాతము అధోగతమై ప్రకోపించినందువలన కలిగిన వాతవ్యాధులు గలవారు, సిరాగతమైన వాతముగలవారు, దంతశూల, హనుస్తంభము, మన్యాస్తంభము, అపతంత్రికము, ఏకాంగవాతము, సర్వాంగవాతము, ఈరోగములచే పీడింపబడినవారు, ఇంద్రియములు క్షీణించినవారు, వీర్యనష్టముగలవారు, జ్వరక్షీణులు, జొల్లుకార్చుకొనువారు, చెవిటివారు, స్వరభంగము గలవారు, మందబుద్ధులు, మందప్రజ్ఞులు, నంధ్యలు, అండవృద్ధి, అంత్రవృద్ధిగలవారు అను వీరికి హితకరముగ నుండును.

లఘునారాయణతైలమ్.

మూ. ఏలా బలా నత కుచన్దనదారుసౌమ్యా
శైలేయ కుష్ఠ కుటిలా వరుణాశ్రుతేన
తైలం సదుగ్ధమితి సిద్ధ మభీరుకన్ద
తోయేనతేన తులితేన సమీరణఘ్నమ్. ౧౨౨

తా:—ఏలకులు. బలామూలము, గ్రంథితగరము, పీతచందనము, దేవదారు, పెద్దపావగవేరు. శిలారసము, చెంగల్వకోష్టు, స్పృక్క, ఉసిమిరిపట్ట, వీనికషాయము నాల్గుభాగములు, వీని కల్కము పాతికభాగము, తిలతైలము ఒకభాగము, పిల్లిగడ్డల రసము ఒక భాగము వీని నన్నిటి నొకటిగజేర్చి తైల పక్వముగ కాచి పానాభ్యంగాదులయం దుపయోగించినయెడల సమస్త వాతములు నశించును.

శతావరీనారాయణతైలమ్.

మూ. శతావరీ చాంశుమతీ పృశ్నిపర్ణీ శటీ బలా
ఏరణ్డస్యచమూలాని బృహత్యౌ పూతికస్యచ. ౧౨౩
గవేధుకస్యమూలాని తథా సహచరస్యచ
ఏషాం దశపలాన్భాగా జ్జలద్రోణే పచే ద్బుధః ౧౨౪
పాదావశేషే పూతేచ గర్భేచైతా న్సమావపేత్
పునర్నవా వచా దారు శతాహ్వా చన్దనోఽగరుః ౧౨౫
శైలేయం తగరం కుష్ఠం తృటీ మాంసీ స్థిరా బలా
అశ్వాహ్వా సైన్ధవం రాస్నా మఞ్జిష్ఠా ఘన చోరకమ్. ౧౨౬
కౌన్తి ప్రియఙ్గు స్థౌణేయం పలార్ధం కల్పయే త్పృథక్
గవ్యాజపయసోఃప్రస్థౌ ద్వావా తత్ర ప్రయోజయేత్. ౧౨౭
శతావరీ రసప్రస్థం తైలప్రస్థం భిష క్పచేత్
లవఙ్గ నఖ కఙ్కోల వేల్లకం జాతికోశకమ్. ౧౨౮
త్వక్కటుకచ్చు కర్పూరం తురుష్క శ్రీనివాసకమ్
స్పృక్కా కుఙ్కుమ కస్తూరీ ర్దద్యాదత్రావతారితే. ౧౨౯
అస్యతైలస్య సిద్ధస్య శృణు వీర్యమతఃపరమ్
అశ్వానాం వాతరుగ్ణానాం కుఞ్జరాణాం తథానృణామ్. ౧౩౦

తైల మేతత్ప్రయోక్తవ్యం సర్వవాత వికారనుత్
ఆయుష్మాంశ్చనరః పీత్వా నిశ్చయేన దృఢోభవేత్. ౨౮౧
గర్భ మశ్వతరీ విన్ద్యాత్కింపున ర్మానుషీతథా
హృచ్ఛూలం పార్శ్వశూలఞ్చ తథై వార్ధావభేదకమ్. ౨౮౨
అపచీం గణ్డమాలాఞ్చ వాతరక్తం హనుగ్రహమ్
కామలా మశ్మరీం పాణ్డు మున్మాదం వినియచ్ఛతి. ౨౮౩
నారాయణేనగదితం తైలమేతత్కృపాలునా
నారాయణ మితిఖ్యాతం నామ్నాతస్మాదిదంభువి. ౨౮౪

తా:—పిల్లిగడ్డలు, శాలిపర్ణి, పృశ్నిపర్ణి, కచోరాలు, బలామూలము, ఆముదపువేరు, ములక, వాకుడు, కానుగపట్ట, రెల్లువేళ్ళు, గోరింట వీనిని పదేసి పలములచొప్పున గ్రహించి ఒక ద్రోణముజలమునందువైచి నాలవభాగము మిగులనటుల కషాయముకాచి వడియగట్టి ఉంచుకొని గలిజేరు, వస, మానిపసుపు, సదాపాకు, చందనము, అగరు, శిలారసము, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, ఏలకులు, జటామాంసి, శాలిపర్ణి, బలామూలము, పెన్నేరుగడ్డలు, సైంధవలవణము, రాస్న, మంజిష్ఠ తుంగగడ్డలు, కచోరాలు, రేణుకలు, ప్రేంకణము, మాచిపత్రి వీనిని ప్రత్యేము అరపలమువంతునగ్రహించి కల్కముచేసిఆవుపాలు ఒక ప్రస్థము, మేకపాలు ఒకప్రస్థము, శతావరీరసము ఒక ప్రస్థము, తిలతైలము ఒక ప్రస్థము వీనిని అన్నిటిని ఒకటిగచేర్చి మృద్వగ్నిచే తైలపక్వముగకాచి వడియబోయునపుడు లవంగాలు, నఖపుచ్చపులు, తక్కోలాలు, వాయువిడంగాలు, జాపత్రి. లవంగపట్ట, సంపంగిపూలు, పచ్చకర్పూరము, శిలారసము, తెల్లగుగ్గులు, స్పృక్క, కుంకుమపువ్వు, కస్తూరి, ఈ వస్తువులను సుగంధమునకు తగినటుల కొంచెము కొంచెముగ గ్రహించిచూర్ణించి ఒక పాత్రమునందువైచి దానిపై వస్త్రముకట్టి పై తైలమును వడియబోసియుంచుకొని పానాభ్యంగాదులయందుపయోగించవలయును. ఈ తైలమును అశ్వములకు ఏనుగులకు, మనుజులకు జనించు సమస్తవాతవ్యాధులయందును ఉపయోగించనగును. ఈ తైలపానముచే ఆయుర్వృద్ధి పుత్రోత్పత్తియుకలుగును. మఱియు, హృచ్ఛూల, పార్శ్వశూల, అర్ధావభేదము, అపచి, గండమాల, వాతరక్తము, హనుగ్రహము, కామల, అశ్మరి, పాండురోగము, ఉన్మాదము అనురోగములుకూడ యీ తైలపానముచేనశించును. ఈ తైలము దయాళువగు నారాయణునిచే చెప్పబడినందున నారాయణతైలమని ప్రసిద్ధిగాంచినది.

శతావరీతైలమ్.

మూ. రుగ్దారుద్రవిడీప్రియఙ్గుతగరం త్వక్పత్రకోస్తినఖై
ర్మాంసీ సర్జరసామ్బు చన్దనవచాశైలేయలామజ్జకైః
మఞ్జిష్ఠాసరలాగురుద్వీపబలా రాస్నాశ్వగన్ధావరీ
వర్షాభూ మిసి సిన్ధుభిశ్చ సకలై రేభిః పచే త్కల్కితైః ౨౮౫

తుల్యంగోపయసా వరీరససమం తైలంవిపక్వం మృదు
స్యా ద్వాతఘ్నమిదం నృణా మితివరీ తైలం భిషక్పూజితమ్. ౨౮౬

తా:—చెంగల్వకోష్టు, మానిపసుపు, ఏలకులు, ప్రేంకణము, గ్రంథితగరము, లవంగపట్ట, ఆకుపత్రి, రేణుకలు, నఖముచిప్పలు, జటామాంసి, సర్జరసము, కురువేరు, చందనము, వస, శిలారసము, వట్టివేరు, మంజిష్ఠ; సరళదేవదారు, అగరు, నాగబలామూలము, రాష్న, పెన్నేరుగడ్డలు, పిల్లిగడ్డలు, గలిజేరు, సదాపాకు, సైంధవలవణము వీనిని సమభాగములుగ గ్రహించి కల్కము చేసి అందు ఆవుపాలు, శతావరీరసము, నువ్వుల నూనె వీనిని ప్రత్యేకముగ కల్కమునకు నాలుగింతలు ఉండునటుల చేర్చి మృద్వగ్నిచే తైలపాకముగకాచి వడియకట్టి పానాభ్యంగాదులయందుపయోగించినయెడల సర్వవాతములు నశించును. ఇయ్యది వైద్యులప్రశంసకు పాత్రమైనది.

దశమూలాది తైలమ్.

మూ. దశమూలకషాయవిపక్వ మథోపయసాచ సమేనబలాబ్దనలైః
తృటిచన్దనదారులతానలదై రరుణాజతుకుష్ఠ వచాకుటిలైః. ౨౮౭

ఇతిపక్వమిదం తిలజం జయతి ప్రసభం పవనామయ మాశునృణామ్
బలశుక్రవిభారుచివహ్నికరం నృపవృద్ధశిశుప్రమదాసు హితమ్. ౨౮౮

తా:—దశమూలకషాయము నాలుగుభాగములు, ఆవుపాలు ఒక భాగము, తిలతైలము ఒక భాగము, బలామూలము, తుంగగడ్డలు, కిక్కిసగడ్డి, ఏలకులు, చందనము, మానిపసుపు, మాల్కంగినీగింజలు, వట్టివేరు, మంజిష్ఠ, పుల్లలక్క, చెంగల్వకోష్టు, వస, స్పృక్క వీనికల్కము తైలమునకు నాలవ భాగముగను గ్రహించి అన్నిటినొకటిగకలిపి మృద్వగ్నిచే తైలపక్వముగకాచి వడియగట్టి పానాభ్యంగ వస్త్యాదులయందుపయోగించినయెడల సమస్తవాతరోగములునశించి బలము, శుక్రము, కాంతి, రుచి, జఠరాగ్ని ఇవి వృద్ధినొందును. మఱియు నీ తైలము రాజులు, వృద్ధులు, శిశువులు, స్త్రీలు వీరికి మిక్కిలి హితకరముగనుండును:

సుగన్ధితైలమ్

మూ. తగరాగురుకుఙ్కుమకున్దురుభి స్సలవఙ్గవరాఙ్గ కురఙ్గమదైః
సరలామరదారుదలద్రవిడీ నఖకేసరరుఙ్నలినీనలదైః. ౨౮౯
సతురుష్కహరేణుబలాక్వథనై రితితైలమిదం పయసా విపచేత్
నృపతిప్రమదా శిశుభిఃస్థవిరై రుపయోజ్యమిదం పవనామయజిత్.

తా:—గ్రంథితగరము; అగరు, కుంకుమపువ్వు, అందుగుబంక. లవంగాలు, లవంగపట్ట, కస్తూరి, సరళదేవదారు, దేవదారు, ఆకుపత్రి, ఏలకులు, నఖపుచిప్పలు, నాగకేసరాలు, చెంగల్వకోష్టు తామరపూలు, వట్టివేరు, శిలారసము, రేణుకలు, వీనిని సమభాగములుగగ్రహించి కల్కము చేసి అందు

కల్కమునకు నాలుగింతలుతిలతైలమును. ఆవుపాలును, తైలమునకు నాలుగింతలు బలాకషాయమును చేర్చి మృద్వగ్నిచేతైలపక్వముగకాచి వడియకట్టి పానాభ్యంగాదులయందుపయోగించిన సమస్తవాతవ్యాధులు నశించును. ఈ తైలము రాజులు, స్త్రీలు, శిశువులు, వృద్ధులుకూడ నుపయోగించదగినది. ఈ సుగంధతైలయోగమునందు కస్తూరితప్ప మిగిలిన వస్తువులను సుగంధకషాయమువలెకాచి ఆవుపాలును, తిలతైలమును, చేర్చి మృద్వగ్నిచేపక్వముచేసి వడబోయునపుడు అడుగుపాత్రయున కస్తూరినివైచి వస్త్రముకట్టి దానిపై తైలమును వడపోసికొని ఉపయోగించుటయు సంప్రదాయముగలదు. బలాకషాయమునందు పక్వముచేయుటచే విశేషగుణకారిగనుండును.

ఏలాదితైలమ్.

మూ. ఏలామురా సరలశైలజ దారుకాన్తి
చణ్డా శటీ నలద చమ్పక హేమపుష్పమ్
స్థౌణేయ గన్ధరస పూతిదలామృణాల
శ్రీవాసకున్దురునఖామ్బులవఙ్గకుష్ఠమ్. ౭౯౦
కాలీయకం జలజకర్కటచన్దనశ్రీ
జాత్యాఃఫలం సవికసం సహకుఙ్కుమేన
స్పృక్కాతురుష్కలఘు లమ్భతయా వినీయ
తైలం బలాక్వథనదుగ్ధదధిప్రపక్వమ్
మన్దానలేన హితమేతదుదాహరన్తి
వాతామయేషు బలవర్ణహుతాశకారీ. ౭౯౧

తా:—ఏలకులు, మురామాంసి, సరలదేవదారు, శిలారసము, మానిపసుపు, రేణుకలు, లింగదొండ, కచోరాలు, వట్టివేరు, సంపంగిపూలు, నాగకేసరములు, మాచిపత్రి; గంధరసము (రక్తబోళము), ఆకుపత్రి, తామరతూండ్లు, తెల్లగుగ్గులు, కుందురుబంక, నఖపుచిప్పలు, కురువేరు, లవంగాలు, చెంగల్వకోష్టు, పీతచందనము, నీటిప్రబ్బలి, కర్కాటకశృంగి, చందనము, మారేడుగుజ్జు, జాజికాయలు, మాంసరోహిణి, కుంకుమపువ్వు, స్పృక్క, శిలారసము వీనిని కల్కముచేసి ఈకల్కమునకు నాలుగింతలు నువ్వులనూనె, నూనెకు నాలుగింతలు బలాకషాయము, నూనెకు సమము ఆవుపాలు, ఆవుపెరుగు, వీనినన్నిటి నొకటిగజేర్చి మృద్వగ్నిచే తైలపక్వముగకాచి వడియకట్టి పానాభ్యంగ నస్యములందుపయోగించిన యెడల వాతవ్యాధులు నశించి, దేహబలము, వర్ణము, అగ్నిదీప్తి ఇవి కలుగును.

మహాలక్ష్మీ నారాయణతైలమ్. (సుశ్రుతాత్)

మూ. దశశతాఙ్ఘ్రి శివేతర మల్లికాదహన నాగబలా రుబు బాష్పికాః
కితవ లాఙ్గలకీ వనమల్లికా కుటజ 1 హేదు వృకీ ఖరశృఙ్గికా. ౭౯౨

---

1. హేతు ॥ పా ॥ (మహాశతావరి)

మధుక బీజక చమ్పక మాలతీ స్నుహి బలా కృమిహా ప్రపునాటకాః
శతదలాశ్వ వరాహక వాసనీ రుబుక ధన్వన పిప్పరి రక్తికాః. ౨౯౩

అతిబలా ద్వివిషా శుక దాడిమీ శిఖరి శాల్మలి సిన్ధుక తుణ్ణికాః
సుషిర పఙ్గుల కాశ సుమర్కటీవరక కుమ్భ నికుమ్భజయన్తికా. ౨౯౪

కుసరి పిచ్ఛలికా కరమర్దికా కసనమర్దన కేవణి రూపికాః
అతసి వత్సక గృధ్రిమహీరుహా బిదుల కుఞ్జరికాద్వితమోచ్చటాః.

దధిఫల స్రివవృక్ష మృగాదనీ మధురసా మగధా జల సప్తికాః
కుదతికా పృథగేభ్యజటాస్సుధీః సమనుగృహ్య తథైవ దశాఙ్ఘ్రికమ్.

బిల్వాగ్నిమన్థ స్యోనాక కాశ్మరీ పాటలాయుతైః
శాలిపర్ణీ పృశ్నిపర్ణీ బృహతీద్వయ గోక్షురైః. ౨౯౭

మునితరు మలయ తపనాపామార్గబీజ నక్తమాలాశృఙ్గాటీ
ప్రపున్నాటో హేమదుగ్ధా ఫలేరుహాణాఞ్చబీజాని. ౨౯౮

ధాత్రీ శిగ్రు కరఞ్జ బబ్బుల మధుష్ఠీలేఙ్గుదీ నేపతీ
నీపారగ్వధ రక్తసార బదరీ విస్ఫూర్జనః కాఞ్చనః
చిఞ్చోదుమ్బర తాపసద్రుమయుగాంకోలద్వయం సల్లకీ
గాయత్రీ కలివృక్ష భణ్డి కదరాశ్వత్థాభయాపాదపాః. ౨౯౯

భల్లీ కింశుక మేషశృఙ్గి కిణిహీ భూతాఙ్కుశ శ్శల్యకః
కోశామ్రార్జున పారిభద్రిక మహావృక్షాః కుమార్యాసనైః
కుమ్భా రక్తధనఞ్జయో నియమనో వాతారి మోఖాహ్వయా
ఏతేషాం పరిగృహ్య వల్కల మథో రమ్భా విదారీ వరీ
ఆలూక క్షీరకన్ద వాజి సువహా కర్కోటికా గృష్టికా
ఖర్జూరీ సుర సూరణప్రభృతికాన్కన్దాంశ్చసాధూనపి 300

ఛిన్నాటరూషక శివప్రియ మాషపర్ణీ
జ్యోతిష్మతీయుగుల పర్పట మేషవల్లీ
భూపర్ణికా సజటికా భృంగరాజముణ్డీ
యుక్కర్తరీ కులకయుగ్మఫలార్కభక్తా. 30౧

భూనిమ్బ వహ్నీ దమనో గిరికర్ణికాయుక్
చిల్లారకా ఖదిరకా విజయా కుమార్యః
గఙ్గావతీయుగక వైష్ణవికా సుగన్ధా
లమ్బా సుపర్ణలతికా సహదేవికాచ. ౩౦౨

గోపీయుగం మృగఖురీ సరణీచ కఙ్గు
మోర్యశ్చ నాగదమనీ మధుపుష్పికాచ
ఏతాని గృహ్య నిఖిలాని తథాఽబ్దయుగ్మమ్
చూతాస్థితో తరురుహో వటసమ్ప్రరోహాన్. ౩౦౩

భూశర్కరా మదకరాకుసుమఞ్చ పీలు
బర్హిశిఖాం కనక కేతకి సమ్ప్రరోహాన్
వ్యాఘ్రాటికాఙ్ఘ్రి కరకం తిమిరోత్థసారమ్
కణ్ఠా కపిత్థభవ లోహజటాం గృహీత్వా. ౩౦౪

ముష్టిప్రమాణంవిధినోద్ధృతాని ద్రోణైర్జలానాం తిసృభిర్విపాచ్య
పాదావశేషం పరిగృహ్యపూతం ప్రస్థత్రయంతత్ర తిలోత్థతైలమ్ ౩౦౫

హింస్రా రక్తా వరిష్ఠా సుర రజనియుగం సైంహలం గన్ధసారమ్
శృంగారం నాగపుష్పం పలితకటుఫలం రక్తకాష్ఠం నతఞ్చ
షడ్గ్రన్థా జోఙ్గకాశ్వారుచక కరరుహం రోచనా రక్తసారమ్
కోరఙ్జీ పాలకాహ్వాంకృమిరిపుమధుకంసిన్ధుజంస్నిగ్ధదారుః ౩౦౬

తాలీసంజాతిసస్యం మలయజ మమృతం పద్మకం జాతిపత్రీ
సేవ్యం పద్మం యవానీ కగక తురవతీ కేసరం పద్మకస్య
పాఠీనో రాజపుత్రీ జలధర చవికా సోమవల్కో మధూకమ్
పాక్యస్వర్జీశతాహ్వా వనజమగధజా మత్స్యపిత్తా శటీచ. ౩౦౭

కారుఞ్చీ పుత్రజీవస్తపన కనకజం బీజ భృఙ్గార రేచీ
వృషామ్లం దేవధూపో జరణ రస రసాకల్కరాకుట్టిమఞ్చ
మృద్వీకాసాకురణ్డం నియమన ధనికా ధన్వయాసఞ్చ బ్రాహ్మీ
విశ్వం కైరాతకేతు ఘుసక కరికణామోచకం బస్తమోదా. ౩౦౮

శక్రాహ్వా తిల్వలాఖ్యో ఛుర పుర సుషవీ మేథికా శృఙ్గికాచ
ప్రత్యేకం వై గృహీత్వా పిచుదలతులితాముఞ్చసకృత్పిష్ట్వా
తాన్నిక్షిప్యాఽఽశుపాత్రే శుచిజనవిహితం నిల్మం వైద్యవర్యో
గవ్యంవాదుగ్ధమాజం యుగపరిగణితం పూర్వముక్తాచ్చ తైలాత్, ౩౦౯

నారాయణ్యా స్స్వరసకమధోరఙ్గమూతారసఞ్చ
తైలోన్మానం విపచ రవిజే భోజయేత్ప్రత్యహంవా
తస్మిన్పాకంగతవతి యథావిధ్యనుప్రక్షిపేచ్చ
సౌగన్ధ్యాప్త్యై శిశిరకిరణం కుఙ్కుమం వైధముఖ్యమ్. ౩౧౦

గోధూమాఖ్యం సుసురభియుతం గన్ధకర్చూరణఞ్చ
జాతీపుష్పం శతదలసమం మల్లికం చమ్పకఞ్చ
లోవానేన త్వతిసురభితే కాచభాణ్డే నిధాయ
తైలం చైతన్నృపతిసదనే ధారయే ద్వైద్యవర్యః. ౩౧౧

పానే వస్తా విహితమశనే నావనేఽభ్యఞ్జనేచ
మాతఙ్గేవా మనుజ హయయో ర్వాతరోగాభిభూతే
వాతాష్ఠీలా గల హను శిరో గృధ్రసీ పాదశూలమ్ ౩౪౨

ఊరుస్తమ్భార్దిత బధిర తై కాఙ్గరోగాపతానమ్
మన్యాస్తమ్భం త్రిక హృదయరుఙ్మూకతాక్షేపకాఖ్యమ్
జిహ్వాస్తమ్భం గతివికలతా కుబ్జతా దన్తశూలమ్
తూన్యాగుల్మంగుద కటి చరణభ్రంశగుల్ఫాచసుప్తిమ్. ౩౧౩

విశ్వాచీం వా వృషణపవనం ధాతువాతాపతానమ్
మూకం కమ్పం జయతి సకలాన్వాతరోగాననుక్తాన్
రేతోవృద్ధిం జనయతి నవంయౌవనం పుంస్త్వవృద్ధిమ్
బుద్ధిం ప్రాణం వితరతి తథా పుష్టిమాయుష్యకారి. ౩౧౪

వన్ధ్యాయాఃపుత్రదం స్యాజ్జ్వరవిహితతనౌ శోషదౌర్భాగ్యహన్తృ
తైలం భూపోపయోగ్యం విగదిత మిదం నామనారాయణఞ్చ. ౩౩౫

తా:—పిల్లిగడ్డలు. తుమ్మవేరు, మల్లెవేరు, చిత్రమూలము, జిబిలికవేరు, ఆముదపువేరు, జిలకర, ఉమ్మెత్తవేరు, నాగేటిపణతగడ్డ, అడవిమల్లెవేరు, కొడిశపాలవేరు, హేదువృక్షముయొక్క వేరు, (మహారాష్ట్రదేశమున ప్రసిద్ధము) విషబొద్దివేరు, కర్కాటకశృంగి, అతిమధురము, చారచెట్టువేరు, సంపెంగచెట్టువేరు, మాలతీవేరు, జెముడువేరు, బలామూలము, వాయువిడంగములు, తగిరిసవేరు, సదాపాకు, పెన్నేరుగడ్డలు, విదారీకందము, అడవిపత్తివేరు, తెల్లదురదగొండివేరు; చిట్టాముదపువేరు, రావిచెట్టువేరు, రక్తచందనపువేరు, అతిబలామూలము, నల్లనిఅతివస, తెల్లనిఅతినస, దిరిశనపువేరు, దానిమ్మవేరు, ఉత్తరేణువేరు, బూరుగవేరు, నల్లవావిలివేరు, వెలమసంధివేరు, లేక దొండవేరు, నలమువేరు, చిట్టాముదపువేరు, శెల్లువేరు, దురదగొండివేరు; భారంగి, తెగడవేరు, దంతీమూలము, తక్కిలివేరు, కుపరివేరు, (మహారాష్ట్రదేశమున ప్రసిద్ధము) బూరుగవేరు, వాకచెట్టువేరు, కసివింటవేరు, కేవార్ అను పుష్పవృక్షముయొక్క వేరు, (మహారాష్ట్రదేశమున ప్రసిద్ధము) తెల్లజిల్లేడువేరు, అవిశవేరు, కొడిశపాలవేరు, గద్దగోరుచెట్టువేరు, నీటిప్రబ్బలిచెట్టువేరు, కుందురుష్కమువేరు, ఎర్రగురిగింజచెట్టువేరు, తెల్లగురిగింజచెట్టువేరు, వెలగచెట్టువేరు, ఇరికిచెట్టువేరు, వెర్రిపుచ్చవేరు, చాగవేరు, పిప్పళ్ళు, తామరగడ్డలు, అడవిశనగవేరు, దశమూలములు, అను వీనిమూలములు,

అవిశగింజలు, చందనము. జీడిగింజలు, ఉత్తరేణుగింజలు, కానుగగింజలు, పరికగడ్డ, తగిరిసగింజలు, కుసుమగింజలు, కలిగొట్టుచెట్టుగింజలు, అను వీనియొక్క విత్తనములు.

ఉశిరిక, మునగ, కానుగ, తుమ్మ, ఇప్ప, గార, నేపతి, (మహారాష్ట్రమున ప్రసిద్ధము) కడిమి, రేల, రక్తచందనము, రేగు, ముష్టిచెట్టు, దేవకాంచనము, చింత, అత్తి, తెల్లపూలఅవిశ, నల్లపూలఅవిశ, పెద్దఊడుగ, చిన్నఊడుగ, అందుగుచెట్టు, చండ్ర, తాండ్రచెట్టు, మంజిష్ట, తెల్లతుమ్మ, రావి, కరక, జీడి, మోదుగ, మేషశృంగి, ఉత్తరేణు, భూతాంకుశపుచెట్టు (హనుమంతబీర), మంగచెట్టు, చిరుమామిడి, మద్ది, వేప, బొంతజెముడు, కలబంద, వేగిస, తుమ్మి, యెర్రమద్ది, లేక ఎర్రచిత్రమూలము, పెద్దవేప, పెద్దాముదపువేరు మోఖ అను వృక్షము, (మహారాష్ట్రదేశమున ఖుల్ ఖులా అను పేరుగలది) అను వీనియొక్క పట్టలు,

అరటిగడ్డలు, నేలతాడిగడ్డలు, పిల్లిగడ్డలు, గిట్టిగడ్డలు, పాలగుమ్ముడుగడ్డలు, పెన్నేరుగడ్డలు, దుంపరాస్న, ఆగాకరవేరు, నేలగుమ్ముడుగడ్డలు. ముసలీకందము, అమరకందము, అడవికందగడ్డ మొదలగు వాతహరములగు వానియొక్క గడ్డలు.

తిప్పతీగె, అడ్డసరము, మారేడు, మాషపర్ణి, ముల్కంగినీద్వయము. పర్పాటకము, మేషశృంగి, నేలతంగేడు, గురిగింజచెట్టు, గుంటగలగర, యెర్రబోడతరము, తెల్లబోడతరము, తెల్లవావిలి, నల్లవావిలి, పొట్ల, చేదుపొట్ల, వెర్రిపుచ్చ, ప్రొద్దుపొడుపుచెట్టు, నేలవేము, చిత్రమూలము, దమనము, రెండువిధములైన విష్ణుక్రాంతలు, అత్తిపత్తియాకు, చండ్ర, గంజాయిఆకు, కలబంద, గంగాపత్రి, (గంగావతియని మహారాష్ట్రదేశమున ప్రసిద్ధము), చిన్నశతావరి, పెద్దశతావరి, రాస్న, చేదుసార, అతిబల, సహదేవి, తెల్లసుగంధపాల, నల్లసుగంధపాల, జింకగిట్టలను చివ్వినపాడి, గంధప్రసారిణి, ప్రేంకణము, చాగవేరు, ఈశ్వరివేరు, సదాపాకు, ఇప్పపూలు, చిన్నతుంగముస్తలు, పెద్దతుంగముస్తలు, మామిడిజీడి, బదనిక, మఱ్ఱియూడలు, భూశర్కరగడ్డ, ధాతకీకుసుమము, కొండగోగు, నెమలిజుట్టుఆకు, పచ్చనిపూలుగల మొగలియూడలు, హాకుడువేరు, దానిమ్మవేరు, పసుపు,దురదగొండివేరు, వెలగవేరు, కృష్ణాగరు, అను ఈ ద్రవ్యములను అన్నిటిని ఒక్కొక్కపలము చొప్పునగ్రహించి మెత్తగదంచి మూడు

ద్రోణముల నీటిలో వైచి పాతికభాగము మిగులునటుల కషాయము కాచి వడియకట్టి ఆకషాయమునందు మూడుప్రస్థముల నువ్వులనూనె, జటామాంసి, మంజిష్ట, ఆదిత్యభక్త, దేవదారు, పసుపు, మాని పసుపు, లవంగపట్ట, శ్వేతచందనము, లవంగాలు, నాగకేసరములు, తెల్లగుగ్గులు, తక్కోలాలు, పీతచందనము. గ్రంథితగరము. వస, కృష్ణాగరు, పెన్నేరుగడ్డలు, సౌవర్చలవణము, నఖముచిప్పలు, గోరోచనము, రక్తచందనము, సౌరాష్ట్రిమృత్తిక, చెంగల్వకోష్టు, వాయువిడంగములు, అతిమధురము, సైంధవలవణము. సరళదేవదారు, తాళీసపత్రి, జాజికాయ, చందనము, నాభి, పద్మకాష్టము, జాపత్రి, వట్టివేరు. తామరపూలు, ఓమము. చిల్లగింజలు, పెద్దపెన్నేరుగడ్డలు తామరకేసరములు, గుగ్గులు, మాలతీపుష్పములు, తుంగముస్తలు; చవ్యము; తెల్లతుమ్మ ఇప్పచేవ; యవక్షారము; సజ్జక్షారము: సదాపాకు; జలపిప్పలి; కటుకరోహిణి; కచ్చోరాలు; గైరికము; పుత్రజీవిగింజలు, ప్రొద్దుపొడుపుచెట్టుగింజలు, వుమ్మెత్తగింజలు, పచ్చపూలుగల గుంటగలగర, రేవల్ చిన్ని, చింతగింజలు, సర్జరసము, జిలకర, శిలారసము, సన్నరాస్న, అక్కలకర్ర, దానిమ్మకాయబెరడు, పెద్దద్రాక్ష, సాకురండము (మహారాష్ట్రదేశమున ప్రసిద్ధము), వేపపట్ట, ధనియాలు, దురదగొండివేళ్ళు, సరస్వతిఆకు, శుంఠి, నేలవేము, చెరకువేరు, నీరుగొబ్బివేళ్ళు, గజపిప్పళ్ళు, బూరుగబంక. ఓమము‘ కొడిశపాలగింజలు, లొద్దుగపట్ట, పెద్దదురదగొండివేరు, గుగ్గులు, నల్లజిలకర, మెంతులు, కర్కాటకశృంగి, వీనిని ప్రత్యేకము అర్థకర్షమువంతునగ్రహించి చేయబడినకల్కము, ఆవుపాలు లేక మేకపాలు ఆరు ప్రస్థములు, పిల్లిగడ్డలరసము, లాక్షారసము, జిల్లేడాకులరసము ఇవిమూడేసి ప్రస్థములు, కలిపి తైలపక్వముగకాచి వడియగట్టి తైలమునకు సౌగంధ్యమును కలిగించుటకై, పచ్చకర్పూరము, కుంకుమపువ్వు, కస్తూరిగాళములను సుగంధద్రవ్యము, గంధకచ్చూరాలు, జాజిపూలు, తామరపూలు, గులాబిపూలు, మల్లెపూలు, సంపెంగపూలు, పలుకుసాంబ్రాణి వీనిని తగినటులచేర్చి సుగంధయుక్తముగ చేసి సీసాలలో భద్రపరచియుంచుకొని, పానము, వస్తికర్మ. ఆహారము, నస్యము, అభ్యంగము. వీనియందు బలానుసారముగ; యుక్తాయుక్తముగ నుపయోగించినయెడల, మనుష్యులకుగాని, యేనుగులకుగాని, గుఱ్ఱములకుగాని కలుగువాతవ్యాధులు నశించును. మఱియు వాతాష్ఠీల, గళరోగము. హనుస్తంభము, శిరోరోగములు, గృధ్రసి, పాదశూల, పక్షవాతము, కర్ణములు నేత్రములు కనుబొమలు లలాటము వీనియందుకలుగుశూలలు, ఊరుస్తంభము, అర్దితవాతము, బాధిర్యము, ఏకాంగవాతము, అపతానకవాతము, మన్యాస్తంభము, త్రికశూల, హృదయశూల, మూగతనము, ఆక్షేపకవాతము, కుంటితనము; జిహ్వాస్తంభము, నడువలేకపోవుట, గూని, దంతశూల, తూని, ప్రతూని, గుల్మము; గుదభ్రంశము; కటిభ్రంశము, పాదభ్రంశము, గుల్ఫవాతము, సుప్తివాతము; విశ్వాచీవాతము, వృషణవాతము, ధాతుగతవాతము, అపతానకవాతము, కంపవాతము, మొదలగు సమస్తవాతరోగములు వీనినశింపచేయును. వీర్యవృద్ధి, నవయౌవనము, పౌరుషము, బుద్ధి, ప్రాణశక్తి, పుష్టి, ఆయుస్సు, సంతానము, వీనిని కలిగించును. మఱియు; ఈమహాలక్ష్మీనారాయణతైలము జ్వరితులకుఉపయోగించినయెడల ధాతుశోషమును, దౌర్భాగ్యమును, పోగొట్టును. ఈఔషధమును పవిత్రమైనపరిచారకులచేత నేసిద్ధముచేయించవలయును. ఈ తైలయోగమునందు చెప్పబడిన ద్రవములలో ఒక్కొకదానిచే ఒక్కొకదినము పక్వముచేయుచుండవలెను. సుగంధద్రవ్యములను చూర్ణించి తైలమును వడబోయు పాత్రమునందు వైచి పైన వస్త్రమునుకట్టి దానిపైన వడియపోయవలయును. ఇయ్యది ప్రభువులు సేవించుటకు ముఖ్యముగ తగియుండును.

మాషతైలమ్

మూ, మాషక్వాథే బలాక్వాథే రాస్నాయా దశమూలజే
యవ కోల కులత్థానాం ఛాగమాంసరసే పృథక్. ౩౧౬
ప్రస్థం తైలస్యచ ప్రస్థం క్షీరం దద్యా చ్చతుర్గుణమ్
రాస్నాత్మగుస్తసిన్ధూత్థ శతాహ్వైరణ్డముస్తకైః. ౩౧౭
జీవనీయ బలా వ్యోషైః పచే దక్షమితైః పృథక్
హస్తకమ్పే శిరఃకమ్పే బాహుకమ్పేఽవబాహుకే. ౩౧౮
వస్త్యభ్యఞ్జనపానేషు నావనేచ ప్రయోజయేత్
మాషతైల మిదం శ్రేష్ఠ మూర్ధ్వజత్రుగదాపహమ్. ౩౧౯

తా:—మినుములకషాయము, బలామూలకషాయము, రాస్నాకషాయము, దశమూలకషాయము యవలకషాయము, రేగుపండ్లకషాయము, ఉలవలకషాయము, మేకమాంసకషాయము, తిలతైలము ఇవి ప్రత్యేకమొక్కొకప్రస్థము, ఆవుపాలు నాలుగుప్రస్థములు, రాస్న, దురదగొండిగింజలు, సైంధవలవణము, సదాపాకు, ఆముదపువేళ్ళు; తుంగగడ్డలు, 1 జీవనీయగణ ద్రవ్యములు, బలామూలము, త్రికటుకములు వీనిని ప్రత్యేకమొక్కొకకర్షమువంతున గ్రహించి కల్కముచేసి పై ద్రవములయందుకలిపి తైలపక్వముగకాచి పానాభ్యంజన నస్య వస్తికర్మలయందుపయోగించినయెడల చేతులువణకుట తలవణకుట, బాహువులువణకుట, అవబాహుకము, ఊర్ధ్వజత్రురోగములు ఇవి నశించును.

మహాబలాతైలమ్

మూ. బలామూలకషాయస్య దశమూలీ శృతస్యచ
యవకోలకులత్థానాం క్వాథస్యపయస స్తథా. ౩౨౦
అష్టావష్టౌ శుభాన్భాగాం స్తైలాదన్యే తదేకతః
పచే దావాప్య మధురం గణం సైంధవసంయుతమ్. ౩౨౧
తథాఽగురుం పర్జరసం సరలం దేవదారుచ
మఞ్జిష్ఠా చన్దనం కుష్ట మేలా కోలాఞ్జనం వరా. ౩౨౨
మాంసీ శైలేయకం పత్రం తగరం సారివాత్వచా
శతావరీ చాశ్వగన్ధా శతపుష్పా పునర్నవా. ౩౨౩

---

1 జీవనీయగణము:—"అష్టవర్గస్సయష్టీకో జీవన్తీ ముద్గపర్ణి కానూషపర్ణీగణోయన్తు జీవనీయగణః స్మృతః" కాకోలి, క్షీరకాకోలి, మేన, మహామేన, ఋద్ధి, వృద్ధి, జీవకము, ఋషభకము, అతిమధురము, జీవంతి, పిల్లిపెసర, అడవిమినుము,

తత్సంసిద్ధఞ్చ సౌవర్ణే రాజతే మృణ్మయేఽథవా
ప్రక్షిప్య సకలంసమ్యక్సుగుప్తం స్థాపయేద్బుధః. ౩౧౪

బలాతైల మిదం ఖ్యాతం సర్వవాతవికారనుత్
యథాబలం భిషజ్మాత్రాం సూతికాయై ప్రదాపయేత్. ౩౧౫

యాచగర్భార్థినీనారీ క్షీణశుక్రశ్చ యః పుమాన్
క్షీణోవా తైర్మర్మహతే మథితే పీడితే తథా. ౩౧౬

భగ్నేచ భిన్నభిన్నేచ సర్వథైవ ప్రయోజయేత్
సర్వానాక్షేపకాదీంశ్చ వాతవ్యాధీన్వ్యపోహతి. ౩౧౭

ప్రత్యగ్రధాతుః పురుషోభవేచ్చ స్థిరయౌవనః
రాజ్ఞాత్వేతద్ధికర్తవ్యం రాజమాన్యైస్తథా నరైః. ౩౧౮

తా:—బలాకషాయము ఎనిమిది ప్రస్థములు, దశమూలకషాయము ఎనిమిదిప్రస్థములు, యవలు, రేగుపండ్లు, ఉలవలు వీనిచే కాచబడిన కషాయము ఎనిమిది ప్రస్థములు, ఆవుపాలు ఎనిమిది ప్రస్థములు, తిలతైలము ఒకప్రస్థము, మధురాదిగణము (జీవకము, ఋషభకము; మేద, కాకోలి; క్షీరకాకోలి, అతిమధురము. మాషపర్ణి, ముద్గపర్ణి, జీవంతీ); సైంధవలవణము, అగరు, సర్జరసము, సరళదేవదారు, దేవదారు, మంజిష్ఠ, చందనము, చెంగల్వకోష్టు, ఏలకులు, కోలాంజనము, త్రిఫలములు, జటామాంసి, శిలారసము, ఆకుపత్రి, గ్రంథితగరము, సుగంధపాల, శైలవంగపట్ట, పిల్లిగడ్డలు, పెన్నేరుగడ్డలు, సదాపాకు; గలిజేరు ఈ వస్తువుల సముదాయము నాలుగుపలములుండునటుల గ్రహించి కల్కము చేసి అన్నిటి నొకటిగకలిపి తైలపక్వముగ కాచి వడియకట్టి స్వర్ణపాత్రయందు గాని, రజతపాత్రయందు గాని, కాచపాత్రయందు గాని పోసిఉంచుకొనవలయును. ప్రసిద్ధమైనయీబలాతైలము బలానుసారముగ పానాభ్యంజన నస్యాదుల యందుపయోగించినయెడల ఆక్షేపకాది సమస్తవాతవ్యాధులును సూతికావ్యాధులును నశించును. మఱియు నీతైలము వంధ్యలకు గర్భమును, శుక్రము క్షీణించినవారికి శుక్రవృద్ధిని కలిగించును. వాతవ్యాధిచే గాని, అభిఘాతమువలనగాని, నలుగుట, విరుగుట, తెగుట, పగులుట అనునీకారణములవలనగాని మర్మస్థానములయందు బాధకలిగినపుడు ఈ తైలము బాహ్యాభ్యంతరములందుపయోగించవలయును. ఈ తైలప్రయోగముచే పురుషుడు ధాతుపుష్టిగలవాడును, నూతనయౌవనముగలవాడును అగును. కాబట్టి రాజులు, మాన్యులు దీనిని తప్పక నుపయోగించవలయును.

విజయభైరవతైలమ్

మూ. రసం గన్ధం శిలా తాలం సర్వంకుర్యాత్సమాంశకమ్
చూర్ణయిత్వా తతః శ్లక్ష్ణమారనాలేన పేషయేత్. ౩౧౯

తేనకల్కేన సంలేప్య క్షౌమంవస్త్రం తతఃపరమ్
ఘృతాక్తాం కారయేద్వర్తి మూర్ధ్వభాగే ప్రదీపయేత్. ౩౩౦
తస్యాధః స్థాపితేపాత్రే తైలం పతతి శోభనమ్
లేపయే త్తేనగాత్రాణి భక్షయే దాతుర స్సదా. ౩౩౧
నాశయే త్స్రుతతైలం తద్వాతరోగా నశేషతః
బాహుకమ్పం శిరఃకమ్పం జఙ్ఘాకమ్పం తతఃపరమ్. ౩౩౨
ఏకాఙ్గఞ్చ తథావాతం హన్తి లేపా న్నసంశయః
రోగశాన్త్యై సదాభక్ష్యం తైలం విజయభైరవమ్. ౩౩౩

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, శుద్ధమణశ్శిల, శుద్ధతాళకము వీనిని సమభాగములుగ గ్రహించి ముందుగ రసగంధకములను కజ్జలిచేసి మణశ్శిలను తాళకమును క్రమముగ కలిపి చూర్ణించి ఆరనాళముచే నూరి పట్టుగుడ్డను లేపముచేసి ఆరనిచ్చి ఆగుడ్డను వత్తివలెచుట్టి నేతితో తడిపి ఆవత్తిని పట్టుకారుతో పట్టుకొని పైభాగమునందు వెలిగించి మండుచుండెడు వత్తికి అధోభాగమున నొక పాత్రను నిలిపి బిందువులుగాపడెడు తైలమును గ్రహించవలయును దీనిని బాహ్యాభ్యంతరములందుపయోగించిన యెడల బాహుకంపము, శిరఃకంపము. జానూకంపము, ఏకాంగవాతము మొదలగు సమస్తవాతవ్యాధులు నశించును. ఈ విజయభైరవతైలము రోగశాంతికొఱకు ఎల్లప్పుడును సేవించదగియుండును.

రాస్నాపూతికతైలమ్.

మూ. దశమూల బలా దారు అశ్వగన్ధా శతావరీ
వరుణైరణ్డ నిర్గుణ్డీ తర్కారీ శిగ్రు మోరటమ్. ౩౩౪
సహాచరం చిత్రమూలం కరఞ్జాఙ్కోలమూలకమ్
పునర్నవాచ భూపీలు అర్కపుష్పీ దురాలభా. ౩౩౫
జీవన్తీ విషతిన్దుశ్చ వాతారి ర్హింస్రశిగ్రుకమ్
అలర్కయవకోలఞ్చ కులిత్థానాం కషాయకమ్. ౩౩౬
ఏతేషాఞ్చసమాం రాస్నాం పూతికఞ్చ తయోస్సమమ్
అష్టభాగావశేషస్తు కషాయ మవతారయేత్. ౩౩౭
తత్పాదం తిలతైలఞ్చ త్వజాక్షీరఞ్చ తత్సమమ్
గుగ్గులుం తగరం మాంసీం త్రికటు త్రిఫలానిచ. ౩౩౮

చాతుర్జాతం కచోరఞ్చ విడఙ్గామరదారుచ
హిఙ్గు రాస్నా వచా తిక్తా పాఠా యష్టిక చిత్రకమ్. ౩౩౯

ప్రియఙ్గు పిప్పలీమూలం చన్దనం చవ్యదీప్యకమ్
వరాలం చమ్పకం కుష్ఠం మఞ్జిష్ఠా మిశి సర్షపమ్. ౩౪౦

జాతీఫలం సుగన్ధఞ్చ పాఠోశీరం సమాంశకమ్
ఏతత్తైలస్య షష్ఠాంశం కల్కద్రవ్యాణి దాపయేత్. ౩౪౧

సుముహూర్తే సునక్షత్రే నవవస్త్రేణ పీడయేత్
పానలేపననస్యాద్య శిరోవస్తిషు పూజితమ్. ౩౪౨

ధనుర్వాతాన్తరాయామే గృధ్రస్యా మవబాహుకే
ఆక్షేపకే వ్రిణాయామే విశ్వాచ్యామపతన్త్రకే ౩౪౩

ఆఢ్యవాతే హనుస్తమ్భే శిరోవాతాపతానకే
భ్రూశఙ్ఖకర్ణనాసాక్షి జిహ్వాస్తమ్భేఽవబాహుకే. ౩౪౪

కలాయఖఞ్జతా పఙ్గు సర్వాఙ్గైకాఙ్గమారుతే
అర్దితే పాదహర్షేచ పక్షాఘాతే ప్రశస్యతే. ౩౪౫

ఊరుస్తమ్భం సుప్తవాతం నాశయే న్నాత్రసంశయః
రాస్నాపూతీకనామైతత్తైల మాత్రేయనిర్మితమ్. ౩౪౬

తా:—దశమూలములు, బలామూలము, దేవదారు, పెన్నేరుగడ్డలు, పిల్లిగడ్డలు, ఉలిమిరిపట్ట, ఆముదపువేరు, నల్లవావిలివేరు, తక్కిలివేరు, మునగపట్ట, చాగవేరు, గోరింటవేరు, చిత్రమూలము, కానుగవేరు, ఊడుగవేరు, గలిజేరువేరు, వరగోగు, పొద్దుపొడుపుపువ్వు, దురదగొండివేరు, మనుబాల, విషముష్టిగింజలు, తెల్లవావిలివేరు, జటామాంసి, కారుమునగగింజలు, జిల్లేడువేరు, యవలు, రేగుపండ్లు, ఉలవలు ఇవి ఒక్కొక్కభాగము, వీని అన్నిటికి సమము రాస్న, రాస్నకురెండింతలు ప్రసారిణి, వీనినన్నిటిని ఒకటిగచేర్చి దంచి కటాహము నందువైచి పదునారురెట్లు నీటినిపోసి యెనిమిదవ పాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి ఈకషాయమునకు నాల్గవవంతు తిలతైలము, కషాయమునకు సమముగమేకపాలు, గుగ్గులు, గ్రంథితగరము, జటామాంసి, త్రికటుకములు, త్రిఫలములు, చాతుర్జాతకములు, కచోరాలు, వాయువిడంగములు, దేవదారు, ఇంగువ, రాస్న, వస, కటుకరోహిణి, విషబొద్ది, అతిమధురము, చిత్రమూలము, ప్రేంకణము, మోడి, చందనము, చవ్యము, ఓమము, లవంగాలు, సంపంగిపూలు, చెంగల్వకోష్టు. మంజిష్ఠ, సదాపాకు, ఆవాలు, జాజికాయలు, తెల్లముగలిపువ్వు, విషబొద్ది, వట్టివేరు ఈవస్తువుల కల్కము తైలమునకు ఆరవవంతు ఉండునటుల గ్రహించి అన్నిటి

నొకటిగ కలిపి మృద్వగ్నిచే సుముహూర్తమున పక్వము చేసి క్రొత్త వస్త్రముచే వడియకట్టి పిండుకొని పానలేపననస్యశిరోవస్త్యాది కర్మలయందుపయోగించినయెడల ధనుర్వాతము, అంతరాయామము, గృధ్రసి, అవబాహుకము, ఆక్షేపకము, వ్రణాయామము, విశ్వాచి, అపతంత్రకము, ఆఢ్యవాతము, హనుస్తంభము, శిరోవాతము, అపతానకము, కనుబొమలు, కణతలు, చెవులు, ముక్కు, నేత్రములు వీనియందు గలుగు వాతవ్యాధులు, జిహ్వాస్తంభము, కలాయఖంజము, పంగువాతము, సర్వాంగవాతము, ఏకాంగవాతము, అర్దితవాతము, పాదహర్షము, పక్షాఘాతము, ఊరుస్తంభము, సుప్తివాతము, అను వ్యాధులు నిస్సంశయముగ నశించును. ఈ రాస్నాపూతికతైలము ఆత్రేయమహర్షిచే నిర్మింపబడినది.

పఞ్చతిక్తఘృతమ్.

మూ. నిమ్బామృతా వృష పటోల నిదిగ్ధికానామ్
భాగా న్పృథ గ్దశపలా న్విపచే ద్ఘటేఽపామ్
అష్టావశేషితరసేన పునశ్చ తేన
ప్రస్థంఘృతస్య విపచే త్పిచుభాగకల్కైః. ౩౪౭

రాస్నా విడఙ్గ సురదారు గజోపకుల్యా
ద్విక్షార నాగర నిశా మిశి చవ్య కుష్ఠైః
తేజోవతీ మరిచ వత్సక దీప్యకాగ్ని
రోహిణ్యరుష్కర వచా కణమూలయుక్తైః. ౩౪౮

మఞ్జిష్ఠయాఽతివిషయా త్రివృతాయవాన్యా
సంశుద్ధగుగ్గులుపలై రపి పఞ్చసఙ్ఖ్యైః
తత్సేవితం ఘృత మతిప్రబలంసమీరమ్
సన్ధ్యస్థిమజ్జగతమప్యపహన్తి కుష్ఠమ్. ౩౪౯

నాడీవ్రణార్బుద భగన్దర గణ్డమాలా
జత్రూర్ధ్వవాతగదగుల్మ గుదోత్థమేహాన్
యక్ష్మారుజం శ్వసన పీనస కాస శోఫ
హృత్పాణ్డురోగ మథ విద్రధి వాతరక్తమ్. ౩౫౦

తా:—వేపపట్ట, తిప్పతీగ, అడ్డసరపాకు, చేదుపొట్ల, వాకుడు వీనిని పదేసిపలములవంతున గ్రహించి దంచి ఒక ద్రోణము జలమునందువైచి యెనిమిదవపాలు మిగులునటుల కషాయముకాచి వడియ కట్టి అందు గోఘృతము ఒక ప్రస్థము, రాస్న, విడంగములు, దేవదారు, గజపిప్పళ్ళు, సర్జక్షారము, యవ

క్షారము, శుంఠి, పసుపు, సదాపాకు, చవ్యము, చంగల్వకోష్టు, తేజోపతి (మాల్కాంగిని), మిరియాలు, కొడిశపాలపట్ట, ఓమము, చిత్రమూలము, కటుకరోహిణి, జీడిగింజలు, వస, మోడి, మంజిష్ఠ, అతివస, తెగడ. కురాసానివాము, వీనిని ఒక్కొక్క కర్షముచొప్పున గ్రహించి సిద్ధము చేసిన కల్కము, శుద్ధి చేసిన గుగ్గులు అయిదుపలములు వీనినన్నిటి నొకటిగ చేర్చి ఘృతపక్వముగ సిద్ధము చేసి వడియకట్టి బలానుసారముగ సేవించినయెడల సంధి, అస్థి, మజ్జ, వీనియందలి కలుగు వాతరోగము, కుష్ఠము, నాడీవ్రణము, అర్బుదము, భగందరము, గండమాల, ఊర్ధ్వజత్రుగత వాతవ్యాధులు, గుల్మము, అర్శోవ్యాధి, మేహము, క్షయ, శ్వాస, పీనస, కాస, వాపు, హృద్రోగము, పాండురోగము, విద్రధి, వాతరక్తము అను రోగములు నశించును.

అజమోదాదివటీ.

మూ. అజమోదా కణా వేల్లం శతపుష్పాఽగ్ని నాగరమ్
మరీచం సైన్ధవం దారు భాగైకశ్చ పృథక్పృథక్. ౩౫౧

పఞ్చభాగా హరీతక్యా శ్చూర్ణేచ దశభాగికా
వృద్ధదారో ర్దశాంశాః స్యుష్త్రింశద్గుడభాగకాః. ౩౫౨

గుడపాకైర్వటీః కృత్వామాత్రా కర్షపరిమాణికా
సన్ధివాతే ప్రదేయం తత్త్వామవాతే సుదారుణే
ఉష్ణోదకానుపానేన సర్వవాతం నియచ్ఛతి. ౩౫౩

తా:—ఓమము, పిప్పళ్లు, వాయువిడంగములు, సదాపాకు, చిత్రమూలము, శుంఠి, మిరియాలు, సైంధవలవణము, దేవదారు, ఇవి ఒక్కొక్కభాగము, కరకవలుపు అయిదుభాగములు, శుంఠి, వృద్ధదారు ఇవి పదేసిభాగములు. వీనినన్నిటిని సూక్ష్మచూర్ణము చేసి ముప్పదియారు భాగముల బెల్లమును పాకముబట్టి అందు పైచూర్ణమును వైచి కలిపి కర్షప్రమాణ వటికలనుచేసి ఉష్ణోదకానుపానముచే సేవించినయెడల సంధివాతము, ఆమవాతము మొదలగు సమస్త వాతరోగములు నశించును.

వాతే కథికా.

మూ. నిర్గుణ్డీ దీప్యకంవహ్ని హరిద్రా విశ్వభేషజమ్
తక్రం కాఞ్జికపక్వం తద్వాతఘ్నం వహ్నివర్ధనమ్. ౩౫౪

తా:—వావిలివేరు, ఓమము, చిత్రమూలము, పసుపు, శుంఠి, వీనిని పొడిచేసి తక్రమునందు కలిపి అందు కాంజికమునుపోసి కొంచెము చిక్కబడువరకు కాచి పానముచేసినయెడల వాతమును హరించి అగ్నిదీప్తిని గలిగించును.

వాతే స్వేదలేపవిధిః.

మూ. ఏరణ్డార్క కరఞ్జ మోరటబలా తర్కారి సోమస్నుహీ
నిర్గుణ్డీ తలపోట శిగ్రువరణాస్ఫోటాశ్వగన్ధాదిజైః
పత్రైః కాఞ్జిక మూత్ర చుక్రసహితై స్స్విన్నైర్ఘటస్థైః కృతః
స్వేదః క్షుద్ధ సమీరణార్తవపుషాంసద్యస్సుఖోత్పాదకః. ౩౫౫

తా:—ఆముదపుచెట్టు, జిల్లేడు, కానుగ, ఊడుగ, బలా, తక్కిలి, సోమలత, ఆకుజెముడు, వావిలి, తంగేడు, మునగ, ఉలిమిరి, ఆస్ఫోట (అడవిమల్లె), పెన్నేరు మొదలగువాని ఆకులను కాంజికము, గోమూత్రము, పులిసినమద్యము, వీనిలో దేనియందైననువైచి బాగుగ నుడికించి ఆయావిరిచే స్వేదము చేసినయెడల వాతప్రకోపముచే గలిగినబాధలు తొలగి వెంటనే సుఖముగలుగును,

మూ. నిర్గుణ్డ్యా చోపనాహఞ్చ సకరఞ్జైస్సపిత్తలైః
భేషజైస్సేకలేపాదిత్వభిషేకాదికం చరేత్. ౩౫౬

తా:—వాతవ్యాధులయందు, వావిలిఆకుచే ఉపనాహ స్వేదముచేయుట, కానుకఆకులు, పిత్తవర్ధకములగు ఇతర ఓషధులు వీనిని నూరి లేపముచేయుట, పైద్రవ్యములనుచేర్చి కాచిననీటిచే శరీరమును తడుపుట, స్నానము చేయించుట మొదలగు ఉపచారములను చేయవలయును.

మూ. శతపుష్ప సురద్రు దినేశపయో గదరామఠసిన్ధుభవంహరతి
అపిలేపనతోఽస్థిగతం మరుతం కటిసన్ధిభవం త్రిదినాత్పృతతమ్: ౩౫౭

తా:—సదాపాకు, దేవదారు, చెంగల్వకోష్టు, ఇంగువ, సైంధవలవణము వీనిని చూర్ణించి జిల్లేడుపాలతోనూరి మూడుదినములు విడువక పట్టువైచినయెడల ఎముకల నాశ్రయించిన నొప్పి, కటిప్రదేశము, సంధులు, వీనియందు జనించిన వాతనొప్పులు నశించును.

మహాశాల్వణయోగః (శార్ఙ్గధరాత్)

మూ. కులత్థ మాషగోధూమై రతసీ తిల సర్షపైః
శతపుష్పా దేవదారు శేఫాలీ స్థూలజీరకైః. ౩౫౮

ఏరణ్డ బిల్వమూలైశ్చ రాస్నా మూలక శిగ్రుభిః
మిశికృష్ణా కుఠేరైశ్చ లవణై రమ్లసంయుతైః. ౩౫౯

ప్రసారిణ్యశ్వగన్ధాభ్యాంబలాభిర్దశమూలకైః
గుడూచ్యా వానరీబీజై ర్యథాలాభం సమాహృతైః. ౩౬౦
క్షుణ్ణై స్విన్నైశ్చవస్త్రేణ ధృతైస్సంస్వేదయేన్నరమ్
మహాశాల్వణ సంజ్ఞోఽయం యోగస్సర్వానిలార్తిజిత్. ౩౬౧

తా:—ఉలవలు, మినుములు, గోధుమలు, అవిశగింజలు, నువ్వులు, ఆవాలు, సదాపాకు, దేవదారు, వావిలి, పెద్దజిలకర, ఆముదపువేరు, మారేడువేరు, రాస్న, ముల్లంగి, మునగపట్ట, చిన్నసదాప, పిప్పళ్ళు, అడవితులసి, పంచలవణములు, ప్రసారిణి, పెన్నేరుగడ్డలు, బలామూలము, దశమూలములు, తిప్పతీగ, దురదగొండి గింజలు వీనిలో యథాలాభముగ ద్రవ్యములను గ్రహించి దంచి గుడ్డన మూటగట్టి అమ్ల ద్రవమునందు ఉడికించుచు అందుండి వెడలు ఆవిరిచే స్వేదము చేయవలయును. దీనిని మహాశాల్వణ ప్రయోగ మనియెదరు. ఇయ్యది సమస్త వాతములను హరించును.

వాతేగుఞ్జాఫలలేపః.

మూ. తక్షయిత్వా క్షురేణాఙ్గం కేవలానిలపీడితమ్
తత్ర ప్రదేహం దద్యాచ్చ పిష్ట్వా గుఞ్జాఫలైఃకృతమ్, ౩౬౨
తేనావబాహుజా పీడా విశ్వాచీ గృధ్రసీ తథా
అన్యాపిఽవాతజాపీడా ప్రశమం యాతి వేగతః. ౩౬౩

తా:—కేవల వాతపీడితమైన ప్రదేశమును కత్తితో గాయముచేసి గురిగింజలను నీటితోనూరి పట్టువైచినయెడల అవబాహుకము, విశ్వాచి, గృధ్రసి మొదలగు సమస్తవాతవికారములు నశించును.

వాతహాపోటలీ.

మూ. పున్నాగైరణ్డ నిమ్బై ర్వకుల ధనదదృఙ్నారికేలైః కరఞ్జైః
కార్పాసైశ్శిగ్రుడోలాఫలసునిషణ్ణకైస్సర్షపాఙ్కోలబీజైః
రాస్నాకుష్ఠైః కులత్థైస్తిల లశున వచా హిఙ్గు సిద్ధార్థవిశ్వైః
సర్వైస్స్నేహైః కృతం తత్సకలపటుయుతం పోటలంవాతభఙ్జి, ౩౬౪

తా:—మానుసంపంగిఆకు, ఆముదపుఆకు, వేపఆకు, పొగడఆకు, గచ్చఆకు, టెంకాయ, కానుగఆకు, పత్తిగింజలు, మునగఆకు, డోలాఫలము, చెంచలిఆకు, ఆవాలు, ఊడుగగింజలు, రాస్న, చెంగల్వకోష్టు, ఉలవలు, నువ్వులు, తెల్లగడ్డలు, వస, ఇంగువ, తెల్లఆవాలు, శుంఠి, పంచలవణములు వీనిని దంచి ముద్దచేసి ఘృతము తైలము వసా మజ్జ అను నాలుగింటిని చేర్చిగాని; వాతఘ్నమైన తైలాదులను

చేర్చి గాని ఉడికించి గుడ్డన మూటగట్టి వాతరోగికి కాచినయెడల వాతవ్యాధులు నశించును.

లశునకల్కః శార్ఙ్గధరాత్.

మూ. పక్వకన్దరసోనస్య గులికా నిస్తుషీకృతాః
పాటయిత్వా చ మధ్యస్థం దూరీకుర్యాత్తదఙ్కురమ్. ౩౬౫

తదుగ్రగన్ధనాశాయ రాత్రౌ తక్రే వినిక్షిపేత్
అపనీయచ తన్మధ్యా చ్ఛిలాయాం పేషయే త్తతః ౩౬౬

తన్మధ్యే పఞ్చమాంశేన చూర్ణమేషాం వినిక్షిపేత్
సౌవర్చలం యవానీచ భర్జితం హిఙ్గుసైన్ధవమ్. ౩౬౭

కటుత్రికం జీరకఞ్చ సమభాగాని చూర్ణయేత్
ఏకీకృత్య తతస్సర్వం కల్కం కర్షప్రమాణతః. ౩౬౮

ఖాదేదగ్నిబలాపేక్షీ ఋతుదోషాద్యపేక్షయా
అనుపానం తతఃకుర్యా దేరణ్డశృత మన్వహమ్. ౩౬౯

సర్వాఙ్గైకాఙ్గజం వాత మర్దితఞ్చాపతన్త్రికమ్
అపస్మారం తథోన్మాద మూరుస్తమ్భఞ్చ గృధ్రసీమ్. ౩౭౦

ఉరః పృష్ఠ కటీ పార్శ్వ కుక్షిపీడా కృమీఞ్జయేత్
అజీర్ణమాతపం రోషం తప్తనీరం పయో గుడమ్. ౩౭౧

రసోనమశ్నన్పురుష స్త్యజేదేతాన్నిరన్తరమ్
మద్యం మాంసం తథాఽమ్లఞ్చ రసం సేవేత నిత్యశః. ౩౭౩

తా:—తెల్లగడ్డల గర్భములను ఒలిచి పాయలలోని అంకురములను తొలగించి దుర్గంధము పోపుటకై ఒకరాత్రియంతయు మజ్జిగలో నానవైచి ఉదయముననే వానినితీసి రాతిపైనూరి కల్కము చేసి సౌవర్చలవణము, ఓమము, పొంగించిన ఇంగువ, సైంధవలవణము, త్రికటుకములు, జిలకర, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి ఈచూర్ణము పైకల్కమునకు అయిదవవంతు ఉండునటుల చేర్చి మర్దించి కర్షప్రమాణము ఔషధమును ఆముదపువేళ్ళ కషాయానుపానముతో బలకాలాదులనెరింగి సేవించినయెడల సర్వాంగవాతము, ఏకాంగవాతము, అర్దితవాతము, అపతంత్రికము, అపస్మారము, ఉన్మాదము, ఊరుస్తంభము, గృధ్రసీవాతము, రొమ్ము, వీపు, నడుము, పార్శ్వములు, కుక్షి ఈస్థలములందు నొప్పి, కృములు ఇవి నశించును. ఈరసోనకల్కమును సేవించువారు అజీర్ణపదార్థములను భుజించుట, ఎండలో దిరుగుట, కోపము, వేడినీరు, పాలు, బెల్లము, వీనిని వర్జించి మద్యము, మాంసము, అమ్ల పదా

ర్థములు వీనిని సేవించుచుండవలయును.

కేవలరసోనకల్కః.

మూ. శుద్ధః కల్కో రసోనస్య తిలతైలేన మిశ్రితః
వాతరోగాఞ్జయే త్తీవ్రా న్విషమజ్వరనాశనః. ౩౨౩

తా:—కేవల రసోన కల్కమునందు తిలతైలమునుచేర్చి పానముచేసినయెడల సమస్త వాత రోగములు, విషమజ్వరము ఇవి నశించును.

ఏరణ్డపాకః.

మూ. వాతారిబీజప్రస్థన్తు సుపక్వం నిస్తుషీకృతమ్
క్షీరద్రోణార్ధసంయుక్తం భిషజ్మన్దాగ్నినా పచేత్. ౩౨౪

ఘృతప్రస్థార్ధయుక్పక్వం ఖణ్డప్రస్థద్వయంక్షిపేత్
త్ర్యూషణం సచతుర్జాతం గ్రన్థికం వహ్ని చవ్యకమ్. ౩౨౫

ఛత్రా మిశి శ్శటీ బిల్వ దీప్యా జీరే నిశాయుగమ్
అశ్వగన్ధా బలా పాఠా హపుషా వేల్ల పుష్కరమ్. ౩౨౬

శ్వదంష్ట్రా రుగ్వరా దారు వేల్లర్యాభాలుకావరీ
ఏతాని పిచుమాత్రాణి చూర్ణితాని వినిక్షిపేత్. ౩౨౭

వాతవ్యాధీంశ్చ శూలఞ్చ శోఫం వృద్ధిం తథోదరమ్
ఆనాహం వస్తిరుగ్గుల్మమామవాతం కటిగ్రహమ్
ఊరుగ్రహం హనుస్తమ్భం నాశయేదపియోగతః ౩౨౮

తా:—ఒక ప్రస్థము ఆముదపు గింజల పప్పును రెండు ఆఢకముల ఆవుపాలలో నుడికించి మెత్తగ నూరి అందు నెయ్యి ఒక ప్రస్థము, కలకండ రెండు ప్రస్థములు వైచి పక్వముచేయుచు పాకసమయమున త్రికటుకములు, చాతుర్జాతకములు, మోడి, చిత్రమూలము, చవ్యము, పెద్దసదాప, సదాప, కచోరాలు, మారేడుగుజ్జు, ఓమము, జిలకర, నల్లజిలకర, పసుపు, మానిపసుపు, పెన్నేరుగడ్డ, బలామూలము, విషబొద్ది, బోడతరము, వాయువిడంగములు, పుష్కరమూలము, పల్లేరు, చెంగల్వకోష్టు, త్రిఫలములు, దేవదారు, నల్లసముద్రపాల, తుమ్మపట్ట, కూతురుబుడమ, పిల్లిగడ్డలు, వీనిని ప్రత్యేకమొక కర్షముచొప్పున గ్రహించి చూర్ణించి పైపాకమునందు వైచి సిద్ధముచేసి బలానుసారముగ సేవించినయెడల వాతవ్యాధులు, శూల, శోష, అంత్రవృద్ధి, ఉదరము, ఆనాహము, పొత్తిపొట్టనొప్పి, గుల్మము, ఆమవాతము, కటిగ్రహము, ఊరుస్తంభము, హనుస్తంభము మొదలగు వ్యాధులను పోగొట్టును.

స్వచ్ఛన్దభైరవరసః శార్ఙ్గధరాత్.

మూ. శుద్ధసూతం మృతం లోహం తాప్యం గన్ధఞ్చ తాలకమ్
పథ్యాగ్నిమన్థ నిర్గుణ్డీ త్ర్యూషణం టఙ్కణం విషమ్. ౩౭౯
తుల్యాంశం మర్దయేత్ఖల్వే దినం నిర్గుణ్డికాద్రవైః
ముణ్డీద్రావై ర్దినై కన్తు ద్విగుఞ్జం వటకీకృతమ్. ౩౮౦
భక్షయేద్వాతరోగార్తో నామ్నా స్వచ్ఛన్దభైరవమ్
రాస్నామృతా దేవదారు శుణ్ఠీ వాతారిజం శృతమ్
సగుగ్గులుం పిబేత్కోష్ణ మనుపానం సుఖావహమ్. ౩౮౧

తా;—శుద్ధరసము, లోహభస్మము, స్వర్ణమాక్షికభస్మము, శుద్ధగంధకము, శుద్ధతాళకము, కరకవలుపు, తక్కిలివేరు, వావిలివేరు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, పొంగించిన వెలిగారము, శుద్ధనాభి వీనిని సమభాగములుగ గ్రహించి వావిలిఆకు రసము, బోడతరముస్వరసము వీనితో ఒక్కొక్కదినము మర్దించి రెండు గురిగింజల ప్రమాణము మాత్రలుచేసి ఒకమాత్రను మ్రింగి రాస్న, తిప్పతీగ, దేవదారు, శుంఠి, ఆముదపు వేళ్ళు వీనిషాయమునందు శుద్ధగుగ్గులువు చేర్చి పై యౌషధమునకు అనుపానముగ వాత రోగులు త్రాగవలయును.

సమీరపన్నగరసః

మూ. అభ్రగన్ధ విష వ్యోష రస టఙ్కాన్సమాంశకాన్
భావయేత్సప్తధా భృఙ్గరసేన స్యాత్సమీరహా. ౩౮౨
ఆర్ద్రద్రవేణ వల్లో వా ఖణ్డవ్యోషేణయోజితః
మహావాతాఞ్జయత్యాశు నాసాధ్మాత స్సుసంజ్ఞకృత్. ౩౮౩

తా:—అభ్రకభస్మము, శుద్ధగంధకము, శుద్ధనాభి, త్రికటుకములు, శుద్ధరసము, పొంగించిన వెలిగారము వీనిని సమాంశములుగ గ్రహించి యథావిధిగ చూర్ణించి గుంటగలగరాకు రసములో యేడు భావనలుచేసి వల్లప్రమాణము ఔషధమును అల్లపురసముతోగాని, త్రికటుకచూర్ణము, కలకండపొడి వీనితోగాని కలిపి సేవించినయెడల మహావాతములు నశించును. ఈయౌషధమును స్మృతి తప్పి పడియున్నరోగికి నాసారంధ్రములగుండ ఊదినయెడల వెంటనే తెలివిగలుగును.

మూలములో మోతాదు వల్ల ప్రమాణము చెప్పబడియున్నను ఒకగురిగింజ ప్రమాణమును మాత్రమే వృద్ధవైద్యులు ఉపయోగించుచున్నారు.

వాతవిధ్వంసనోరసః

మూ. రసం గన్ధకం నాగ వఙ్గఞ్చ లోహమ్
తథా తామ్రజం వ్యోమ నిశ్చన్ద్రికఞ్చ. ౩౮౪

కణా టఙ్కణశ్చోషణం నాగరం వై
పృథగ్భాగ మేకం విమర్ద్యైకయామమ్. ౩౮౪

తతో వత్సనాభం చతుస్సార్ధ భాగమ్
దృఢం మర్దయేద్భావనావ్యోషజాత్త్రిః
వరా చిత్రకై ర్మార్కవైః కుష్మజాద్భి
స్త్రిభి ర్భావయే న్నిర్గుడీ భాను దుగ్ధైః. ౩౮౫

1 తథా మోహినీ నిమ్బునీరైః పృథగ్వై
మహావాతవిధ్వంసనోఽయంరసశ్చ
సమీరేచ శూలే మహాశ్లేష్మరోగే
గ్రహణ్యాం తథా సన్నిపాతేచ సర్వే
స్త్రియాసూతికావాతరోగేషుదద్యా
న్నిషేవేతగుఞ్జాద్వయం సూత మేనమ్ ౩౮౬

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, నాగభస్మము, వంగభస్మము, లోహభస్మము, తామ్రభస్మము, అభ్రకభస్మము, పిప్పళ్ళు, పొంగించిన వెలిగారము, మిరియాలు, శుంఠి, వీనిని ఒక్కొక్క భాగముగను, శుద్ధిజేసిన నాభిని నాలుగున్నర భాగములను గ్రహించి యథావిధిగ చూర్ణించి త్రికటుక కషాయము, త్రిఫలాకషాయము, చిత్రమూలకషాయము, గుంటగలగరాకురసము, చెంగల్వకోష్టుకషాయము, వీనిచే ప్రత్యేకము మూడేసిదినములును, వావిలిఆకు రసము; జిల్లేడుపాలు, బంగిఆకు కషాయము, నిమ్మపండ్ల రసము వీనిచే నొక్కొక్కదినము భావనలుచేసి రోగబలము ననుసరించి ఒక గురిగింజమొదలు రెండు గురిగింజలవరకును యుక్తానుపానముతో నొసంగినయెడల వాతవ్యాధులు, శూల, కఫరోగము, గ్రహణి, త్రయోదశసన్నిపాతములు, సూతికావాతము మొదలగు వాతవ్యాధులు ఇవి నశించును.

వాతరాక్షసరసః

మూ: మృతం సూతం తథాగన్ధం కాన్తఞ్చాభ్రకమేవచ
తామ్రభస్మకృతం సమ్యఙ్మర్దయిత్వా సమాంశకమ్ ౩౮౭
పునర్నవా గుడూచ్యగ్ని సురసా తూర్యోషణంతథా
ఏతేషాం స్వరసే నైవ భావయే త్త్రిదినం పృథక్. ౩౮౮

పా॥ 1 మహీధాత్రికా చంద్రికానింబునీరై
స్సమం మర్దయేద్వాతవిధ్వంసనోయమ్

దత్వా లఘుపుటం సమ్యక్స్వాఙ్గశీతం సముద్ధరేత్
వాతరాక్షసనామాఽయం వాతరోగే ప్రయోజయేత్. ౩౮౯
తత్తద్రోగానుపానేన ద్విగుఞ్జామాత్రసేవనాత్
ఊరుస్తమ్భే వాతరక్తే గాత్రభఙ్గే తథైవచ. ౩౯౦
ఆమవాతం ధనుర్వాతం వేదనావాత మేవచ
పక్షాఘాతం కమ్పవాతం సర్వసన్ధిగతం తథా. ౩౯౧
సుప్తివాతఞ్చ శూలఞ్చ ఉన్మాదఞ్చ వినాశయేత్
తత్తద్రోగానుపానేన వాతాశీతివినాశనః. ౩౯౨

తా:—రసభస్మము, శుద్ధగంధకము, కాంతభస్మము, అభ్రకభస్మము, తామ్రభస్మము వీనిని సమభాగములుగ గ్రహించి నూరి తెల్లగలిజేరురసము, తిప్పతీగరసము, చిత్రమూలరసము, తులసీరసము, త్రికటుకషాయము, వీనిచే ప్రత్యేకము మూడేసి దినములు భావన మర్దనలుచేసి ఎండించి శరావసంపుటమున నునిచి లఘుపుటమునిడి స్వాంగశీతలమున గ్రహించి రెండుగురిగింజల ప్రమాణము ఔషధమును తత్తద్రోగానుపానములచే నొసంగిన యెడల ఊరుస్తంభము, వాతరక్తము, గాత్రభంగము, ఆమవాతము, ధనుర్వాతము, వాతముచే కలిగిననొప్పులు, పక్షాఘాతము, కంపవాతము, సంధివాతము, సుప్తివాతము, శూల, ఉన్మాదము మొదలగువ్యాధులు నశించును. మఱియు దీనిని అనుపానవిశేషములచే నొసంగిన అశీతివాతములు నశించును.

సూతికాభరణరసః ధనుర్వాతే.

మూ. సువర్ణం రజతం తామ్రం ప్రవాలం పారదం సమమ్
గన్ధకం చాభ్రకం తాలం శిలా త్రికటు రోహిణీ. ౩౯౩
ఏతాని సమభాగాని రవిక్షీరేణ మర్దయేత్
చిత్రమూలకషాయేణ పునర్నవ్యారసేనచ. ౩౯౪
దినం గజపుటే పాచ్యం మూషాయాం ధారయేత్పృథక్
అనుపానవిశేషేణ దేయం గుఞ్జార్ధకఞ్చతత్. ౩౯౫
సూతికారోగ మతులం ధనుర్వాతం విశేషతః
త్రిదోషోత్థాన్హరేద్వ్యాధీ నిచ్ఛాపథ్యం ప్రదాపయేత్
సూతికాభరణం నామ సర్వరోగహారం పరమ్. ౩౯౬

తా:—స్వర్ణభస్మము, రజతభస్మము, తామ్రభస్మము, ప్రవాళభస్మము, శుద్ధరసము, శుద్ధగంధకము, అభ్రకభస్మము, శుద్ధతాళకము, శుద్ధమనశ్శిల, త్రికటుకములు, కటుకరోహిణి వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి, జిల్లేడుపాలు, చిత్రమూలకషాయము, గలిజేరాకురసము వీనిచే నొక్కొకదినము మర్దించి ఎండించి శరావసంపుటమునందుంచి సంధిబంధము చేసి గజపుటమిడి స్వాంగశీతలమున గ్రహించి అనుపాన విశేషములచే అరగురిగింజ ప్రమాణము ఔషధము నొసంగినయెడల సూతికావాతము, ధనుర్వాతము, సన్నిపాతములు ఇవి నశించును. ఈయౌషధమును సేవించునపుడు ఇచ్ఛాపథ్యమును ఆచరించవలయును. ఈసూతికాభరణరసము సర్వరోగములను హరించును.

ప్రతాపాగ్నికుమారోరసః వాతరోగే.

మూ. పారదం శుల్బజంభస్మ విషం మరిచ నాగరమ్
త్రిక్షారం పఞ్చలవణ మేభి ర్మర్ద్యార్ద్రకద్రవైః. ౩౯౭
కాచకూప్యన్తరే క్షిప్త్వా మృదా సంలేపయే ద్బహిః
శనై ర్మృద్వగ్నినా పాచ్యం వాలుకాయన్త్రకే దినమ్. ౩౯౮
స్వాఙ్గశీతలముద్ధృత్య దశాంశఞ్చ విషంక్షిపేత్
సూక్ష్మచూర్ణం కృతం ఖల్వే గుఞ్జామాత్రం ప్రదాపయేత్. ౩౯౯
సన్నిపాతాన్నిహన్త్యాశు ఆర్ద్రకద్రవసంయుతః
ప్రతాపాగ్నికుమారోఽయం సర్వవాతహరఃపరమ్. ౪౦౦

తా:—రసభస్మము లేక రససిందూరము, తామ్రభస్మము, శుద్ధనాభి, మిరియాలు, శుంఠి, సర్జక్షారము, యవక్షారము, టంకణక్షారము, పంచలవణములు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి అల్లపురసముచేమర్దించి యెండించి గాజుకుప్పెలోపోసి వస్త్రమృత్తికలనిచ్చి వాలుకాయంత్రమున ఒక దినమువండి స్వాంగశీతలమున గ్రహించి ఔషధమునకు పదియవపాలు శుద్ధ వత్సనాభి చూర్ణమును కలిపి ఖల్వమునందువైచి బాగుగ కలియనూరి గురిగింజప్రమాణము ఔషధమును అల్లపురసానుపానముతో నొసంగినయెడల సన్నిపాతములు, సమస్తవాతములు నశించును. దీనిని ప్రతాపాగ్నికుమారరస మనియెదరు.

లక్ష్మీనారాయణరసః ప్రసూతివాతే.

మూ. శుద్ధగన్ధక మేతచ్చ టఙ్కణం విషహిఙ్గులమ్
రోహిణ్యాతివిషాకృష్ణా వత్సకాభ్రక సైన్ధవమ్. ౪౦౧
ఏతాని సమభాగాని ఖల్వమధ్యే వినిక్షిపేత్
దన్తీద్రావైః ఫలద్రావై ర్మర్దయేచ్చ దినత్రయమ్. ౪౦౨

వల్లద్వయీం వటీం కృత్వా ఆర్ద్రికస్య జలై ర్దదేత్
దోషజ్వరే సన్నిపాతే విషూచ్యాం విషమజ్వరే. ౪౦౩

అతిసారే గ్రహణ్యాఞ్చ రక్తామే మేహశూలజిత్
సూతికా వాతదోషఘ్నో లఙ్కేశమివరాఘవః. ౪౦౪

ఇష్టాన్నం భోజయేత్పథ్యమభ్యఙ్గం స్నానమాచరేత్
కర్పూరమిశ్రతామ్బూలం ప్రసూనం హరిచన్దనమ్. ౪౦౫

నారికేలోదకం పీత్వా నారీణాం సఙ్గమేవచ
లక్ష్మీనారాయణో నామ రసానా ముత్తమోరసః. ౪౦౬

తా:—శుద్ధగంధకము. పొంగించిన వెలిగారము, శుద్ధనాభి, శుద్ధహింగుళము, కటుకరోహిణి, అతివస, పిప్పళ్ళు, కొడిశపాలగింజలు, అభ్రకభస్మము, సైంధవలవణము,వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఖల్వమునందువైచి దంతీమూలకషాయము, త్రిఫలకషాయము వీనిచే మూడేసిదినములు మర్దించి రెండువల్లముల ప్రమాణముమాత్రలుచేసి అల్లపురసానుపానముతో దోషజ్వరము, సన్నిపాతము, విషూచి, విషమజ్వరము, అతిసారము, గ్రహణి, రక్తవిరేచనములు, ఆమాతీసారము ప్రమేహము, శూల, సూతికావాతము, వీనియందొసంగినయెడల శ్రీరామునిచే రావణుడు నశించినటుల పైరోగములు నశించును. ఈ యౌషధసేవనకాలమునందు ఇష్టాన్నభోజనము, అభ్యంగస్నానము, పచ్చకర్పూరముతో కలసిన తామ్బూలచర్వణము, పుష్పధారణము, హరిచన్దనలేపము, నారికేళోదకపానము, స్త్రీసల్లాపము ఇయ్యవి హితకరములు. ఇయ్యది రసౌషధములలో శ్రేష్ఠమైన లక్ష్మీనారాయణరసము.

వాతరోగే పథ్యమ్.

మూ. కులత్థ మాష గోధూమా రక్తాభా శ్శాలయో హితాః
పటోలం శిగ్రు వార్తాకం దాడిమఞ్చ పరూషకమ్. ౪౦౭

మత్స్యాణ్డికా ఘృతం దుగ్ధం కిలాటం దధికూర్చికా
బదరం లశునం ద్రాక్షా తామ్బూలం లవణం తథా ౪౦౮

చటకః కుక్కుటో బర్హీ తిత్తిరశ్చేతి జాఙ్గలాః
శిలీన్ధ్రిః పర్వతో నక్రో గర్గరః కుడిశో ఝషః. ౪౦౯

యథాశ్రయం యథావస్థం యథాచరణమేవచ
వాతవ్యాధౌ సముత్పన్నే పథ్యమేతన్నృణాంభవేత్. ౪౧౦

తా:—ఉలవలు, మినుములు, గోధుమలు, ఎఱ్ఱబియ్యము, పొట్ల, మునగ, వంకాయలు,

దానిమ్మపండ్లు, చిట్టీతపండ్లు, కలకండ, నెయ్యి, పాలు, కిలాటము, దధికూర్చిక, రేగుపండ్లు, తెల్లగడ్డలు, ద్రాక్ష, తాంబూలము, లవణము, ఊరుపిచ్చుక, కోడి, నెమలి, తీతువుపిట్ట, జాంగల జంతుమాంసము, పుట్టకొక్కులు, పర్వత మత్స్యము, మొసలి, గర్గరము (మత్స్యవిశేషము), ఖుడిశమనుమత్స్యము, అను వీనిని వాతవ్యాధులయందు దోషములయొక్క స్థానము, అవస్థ, గమనము వీనిననుసరించి యథాయోగ్యముగ పథ్యమునందొసంగవలయును.

వాతరోగే అపథ్యమ్.

మూ. చిన్తా ప్రజాగరణ వేగవిధారణాని
ఛర్దిః శ్రమో౽నశనతాచణకాః కలాయాః
శ్యామాక జూర్ణ కురు బిద్ద నివారకఙ్గు
ముద్గా స్తడాగ తటినీసలిలం కరీరమ్ ౪౧౧

క్షౌద్రం కషాయ కటుతిక్త రసా వ్యవాయో
హస్త్యశ్వయాన మపిచఙ్క్రమణంచఖట్వా
ఆధ్మానినో౽ర్దితవతో౽పి పునర్విశేషాత్
స్నానం ప్రదుష్టసలిలై ర్ద్విజఘర్షణఞ్చ. ౪౧౨

నిశ్శేషతన్త్ర పరికీర్తిత ఏషవర్గో
నృణాం సమీరణగదేషు ముదంనదత్తే. ౪౧౩

తా:—చింత, జాగరణము, మలమూత్రాది వేగనిరోధము, వాంతి, శ్రమ, ఉపవాసము, శనగలు, బటానాలు, చామలు, జొన్నలు, పెద్దసంభావులు, నీవారమను తృణధాన్యము, కొఱ్ఱలు, పెసలు, చెరువునీరు, ఏటినీరు, వెదురుమోపు, తేనె, వగరు, కారము, చేదుగల పదార్థములు, స్త్రీసంభోగము, ఏనుగులు, గుఱ్ఱములు మొదలగువానిపై స్వారిచేయుట, విశేషముగ తిరుగుట, మంచముపై పరుండుట అనునివి వాతవ్యాధియందు అపథ్యముగనుండును. మఱియు ఆధ్మానవాతము, అర్దితవాతముగల రోగులకు చెడిననీటియందు స్నానముచేయుట, పుల్లతో దంతధావనముచేయుట అను నీరెండును మిక్కిలి అహితములుగనుండును. సమస్త తంత్రములందును చెప్పబడిన పైఅపథ్యవర్గము వాతవ్యాధులయందు బాధాజనకముగనుండును కాబట్టి బుద్ధిమంతులగువారు అపథ్యవర్గమును పూర్తిగ విడువవలయును.

మూ. వాతరోగ స్త్వసాధ్యో౽యం దైవయోగాత్తుసిధ్యతి
అనుమానేనకుర్వన్తి వైద్యకం నప్రతిజ్ఞయా. ౪౧౪

తా:—వాతవ్యాధులన్నియు స్వభావముగనే అసాధ్యములుగ నుండును. ఒకప్పుడు దైవయోగమున సిద్ధించినను సిద్ధించును. కాబట్టి వైద్యుడు ప్రతినజేసి మాత్రము చికిత్సను పూనుకొనరాదు.

వాతరక్తనిదానమ్.

మూ. కృతంతావ త్సమాసేన వాతవ్యాధినిరూపణమ్
వాతవ్యాధిప్రసఙ్గేన వాతరక్తం నిరూప్యతే. ౧
లవణామ్లకటు క్షారస్నిగ్ధోష్ణాజీర్ణ భోజనైః
క్లిన్నశుష్కామ్బుజానూప మాంస పిణ్యాక మూలకైః. ౨
కులత్థమాషనిష్పావ శాకాది పలలేక్షుభిః
దధ్యారనాలసౌవీర శుక్తతక్ర సురాసవైః. ౩
విరుద్ధాధ్యశన క్రోధ దివాస్వప్న ప్రజాగరైః
ప్రాయశ స్సుకుమారాణాం మిథ్యాహారవిహారిణామ్
స్థూలానాం సుఖినాఞ్చాపి ప్రకుప్యేద్వాతశోణితమ్. ౪

తా:—వాతరక్తమునందుగూడ వాతమునకు ప్రాధాన్యముండుటంజేసి వాతవ్యాధ్యనంతరము వాతరక్తవ్యాధి నిరూపింపబడుచున్నది.

ఉప్పు, పులుసు, చేదు, కారము, ఈ రసములుగలవియును, స్నిగ్ధములును, ఉష్ణములును, అజీర్ణకరములును అగు పదార్థములను అధికముగ భుజించుట, కుళ్ళినదియు శుష్కమునునగు మాంసము, మత్స్యములు మొదలగు నీటి జంతువులయొక్కయు, అనూపదేశ జంతువులయొక్కయు, మాంసము, గానుగపిండి, ముల్లంగిదుంపలు, ఉలవలు, మినుములు, అనుములు, ఆకుకూరలు, చెఱకురసము, పెరుగు, పుల్లగంజి, సౌవీరము, (కాంజికభేదము), శుక్తము, మజ్జిగ, సారాయము, మద్యము వీనిని ఎక్కువగ నుపయోగించుట, పరస్పరవిరుద్ధములగు పదార్థములను భుజించుట; అధ్యశనము, క్రోధము, పగటినిద్ర, రాత్రి జాగరణము, ఈకారణములవలన ప్రాయికముగ సుకుమారులకును, ఆహారవిహారములందు నియమములేనివారలకును, స్థూలశరీరులకును, ఎల్లప్పుడు సుఖముగ గూర్చుండువారికిని, వాత రక్తములు ప్రకోపించి వాతరక్తవ్యాధిని జనింపజేయును.

వాతరక్త సమ్ప్రాప్తిమాహ.

మూ. హస్త్యశ్వోష్ట్రై ర్గచ్ఛతోఽన్యైశ్చవాయుః
కోపంప్రాప్తః కారణై స్సేవితైః స్వైః
తీక్ష్ణోష్ణామ్లైః క్షారశాకాదిభోజ్యై
సన్తాపాద్యై ర్భూయసా సేవితశ్చ. ౫

శీఘ్రంరక్తం దుష్టమాయాతి తచ్చ
వాయోర్మార్గం సంరుణద్ధ్యాశు జాతః
క్రుద్ధోత్యర్థం మార్గరోధా త్సవాయు
రత్యుద్రిక్తం దూషయే ద్రక్తమాశు ౬

కృత్స్నంరక్తం నిర్దహత్యాశు దుష్టంస్రస్తం శీఘ్రంపాదయోశ్చీయతేతు
తత్సంపృక్తం వాయునాదూషితేన తత్ప్రాబల్యా దుచ్యతే వాతరక్తమ్.

తా:—ఏనుగులు, గుఱ్ఱములు, ఒంటెలు మొదలగువానిపై స్వారిచేయుట, తీక్ష్ణములును, ఉష్ణములులును, అమ్లరసముగలవియు, క్షారయుక్తములును నగు పదార్థములను, ఆకుకూరలు మొదలగు వానిని, మిక్కుటముగ భుజించుట, సంతాపాదుల నధికముగ నొందుట, అను నీకారణములవలనను, స్వవర్థకములగు యితరకారణములవలనను వాతము ప్రకోపించి రక్తమును చెఱచును. అట్లు దుష్టమైన రక్తము వాతమార్గములను అడ్డగించుచున్నది. మార్గనిరోధమువలన వాతము మిక్కిలి ప్రకోపించి రక్తమును మరింత చెడునటుల చేయును. ఇటుల చెడిన రక్తము వాతముతోకూడి పాదములకు దిగి అచ్చట వృద్ధి నొందును. దీనిని వాతరక్తవ్యాధి అనియందురు. ఈవ్యాధికి వాతరక్తములు రెండును కారణములైనను రక్తమునకంటె వాతము అధికముగ నుండుటచే వాతరక్తమని వ్యవహారముకలిగినది.

వాతరక్త పూర్వరూపమాహ.

మూ. స్వేదోఽత్యర్థం నవా కార్ష్ణ్యం స్పర్శాజ్ఞత్వం క్షతేఽతిరుక్
సన్ధిశైథిల్య మాలస్యం సదనం పిటికోద్గమః. ౮
జానుజఙ్ఘోరుకట్యంసహస్తపాదాంగసన్ధిషు
నిస్తోద స్స్ఫురణం భేదో గురుత్వం సుప్తిరేవచ ౯
కణ్డూ స్సన్ధిషురుగ్భూత్వా భూత్వా నశ్యతి చాఽసకృత్
వైవర్ణ్యం మణ్డలోత్పత్తి ర్వాతాసృ క్పూర్వలక్షణమ్. ౧౦

తా:—అధికముగ చమటపట్టుట, చమట బొత్తుగ పట్టకుండుట, శరీరము నల్లనగుట, స్పర్శజ్ఞానము నశించుట, గాయము కలిగినయెడల మిక్కుటమైన బాధకలుగుట, సంధులు సడలినటులుండుట, పనులయందలసత, శరీరము కృశించుట, పిటికలు జనించుట, మోకాళ్ళు, పిక్కలు, కటిప్రదేశము, భుజశిరస్సులు, హస్తములు, పాదములు వీనియందును, సంధులయందును, సూదులతో పొడిచినటుల బాధ కలుగుట, శరీమునందదరుట, పగులకొట్టినటుల బాధకలుగుట, బరువుగనుండుట, చర్మము మొద్దుబారుట, దురద, మాటిమాటికి సంధులయందు నొప్పికలిగి తనంతట తానే తగ్గుచుండుట, వర్ణము మారుట పొడలు కలుగుట, అను నివి వాతరక్తవ్యాధికి పూర్వరూపములని యెఱుంగవలయును.

దోషాన్తరసంసర్గేణ వాతరక్తస్య కారణమాహ—తత్రవాతాధికవాతరక్తలక్షణమ్

మూ. వాతాధికేఽధికేతత్ర శూలస్ఫురణ తోదనమ్
శోథస్యరౌక్ష్యకృష్ణత్వ శ్యావతావృద్ధిహానయః. ౧౧
ధమన్యఙ్గులిసన్ధీనాం సఙ్కోచోఽఙ్గగ్రహోఽతిరుక్
శీతద్వేషానుపశయా స్తమ్భ వేపథు సుప్తయః. ౧౨

తా:—వాతాధిక వాతరక్తమునందుశూల, శరీరము అదరుట, సూదులతో పొడిచినటుల నొప్పి, వాపు రూక్షముగను నల్లగ లేక శ్యామలవర్ణముగనుండి ఒకప్పుడు వృద్ధినొందుచు ఒకప్పుడు క్షీణించుచుండుట, ధమనులు, వ్రేళ్ళసంధులు ముడుచుకొనిపోవుట, అవయవములు పట్టుకొనినటులుండుట, మిక్కిలి నొప్పికలిగియుండుట, శీతపదార్థములను ద్వేషించుట, శీతపదార్థసేవనచే రోగమువృద్ధినొందుట, శరీరము స్తభించుకొనియుండుట, వణకుగలుగుట, స్పర్శము తెలియకుండుట, ఈలక్షణములు కలుగును

రక్తాధికవాతరక్తలక్షణమాహ

మూ. రక్తేశోథోఽతిరుక్తోద స్తామ్ర శ్చిమిచిమాయతే
స్నిగ్ధరూక్షై శ్శమంనైతి కణ్డూ క్లేదసమన్వితః. ౧౩

తా:—రక్తాధిక వాతరక్తమునందు వాపు, అధికమైనబాధ, సూదులతో పొడిచినటులనొప్పి, వాపు ఎఱ్ఱగనుండుట, చిమచిమలాడుట, స్నిగ్ధములును, రూక్షములునగు పదార్థములచే శమించకుండుట, వ్యాధికలిగినచోట. దురద తడి ఇవి గలిగియుండుట అను లక్షణములుకలుగును

పిత్తాధికవాతరక్తమాహ

మూ. పిత్తే విదాహస్సంమోహ స్స్వేదోమూర్ఛామదస్తృషా
స్పర్శాసహత్వం రుగ్రాగశ్శోథః పాకోభృశోష్మతా. ౧౪

తా:—పిత్తాధిక వాతరక్తమునందు తాపము, మోహము, మిక్కిలిచెమట, మూర్ఛ, మదము, దప్పి, తాకినపుడు ఓర్వలేకుండుట, నొప్పి, మంట, వాపుగలచోటు ఎఱ్ఱగనుండి పుండగుట, వేడిగనుండుట అనునివి కలుగును.

కఫాధికవాతరక్తమాహ.

కఫే స్తైమిత్యగురుతా సుప్తిస్నిగ్ధత్వ శీతతాః
కణ్డూర్మన్దాచరుగ్ద్వన్ద్వం సర్వలిఙ్గఞ్చ సఙ్కరే. ౧౫

తా:—కఫాధికవాతరక్తమునందు శరీరముపై తడిగుడ్డకప్పినటుల నుండుట, బరువుగనుండుట, స్పర్శజ్ఞానము లేకుండుట, చల్లగ నునుపుగ నుండుట, దురద, నొప్పిస్వల్పముగనుండుట అనునివి కలుగును.

మఱియు, వాతరక్తవ్యాధియందు రెండేసిదోషలక్షణములు కలిగియున్నయెడల ద్వంద్వజవాతరక్తమనియు, త్రిదోషలక్షణములుకూడియుండినయెడల సాన్నిపాతికమనియు నెరుంగునది.

మూ. పాదయో ర్మూలమాస్థాయ కదాచి ద్ధస్తయోరపి
ఆఖోర్విషమివక్రుద్ధం తద్దేహ మనుసర్పతి. ౧౬

తా:—ఈ వాతరక్తవ్యాధి పాదములయందుగాని హస్తములయందుగాని జనించి మూషిక విషమువలె క్రమముగ ప్రకోపించినదై శరీరమునందంతటను వ్యాపించును.

వాతరక్తస్యాసాధ్యయాప్యలక్షణమాహ.

మూ. ఆజానుస్ఫుటితంయచ్చ ప్రభిన్నం ప్రస్రుతఞ్చ యత్
ఉపద్రవైశ్చయజ్జుష్టం ప్రాణమాంస క్షయాదిభిః
వాతరక్తమసాధ్యంస్యా ద్యాప్యం సంవత్సరోత్థితమ్. ౧౭
అస్వప్నారోచకశ్వాస మాంసకోథ శిరోగ్రహాః
సమూర్ఛామదరుక్తృష్ణా జ్వరమోహప్రలేపకాః. ౧౮
హిక్కాపాఙ్గుల్యవీసర్ప పాక తోద భ్రమక్లమాః
అఙ్గులీవక్రతా స్ఫోట దాహ మర్మగ్రహార్బుదాః. ౧౯
ఏతైరుపద్రవైర్యుక్తం మోహే నైకేన వాఽపియత్
వాతరక్తమసాధ్యంస్యా ద్యచ్చాతిక్రాన్తవత్సరమ్. ౨౦
అకృత్స్నోపద్రవంయాప్యం సాధ్యంస్యా న్నిరుపద్రవమ్
ఏకదోషానుగంసాధ్యం నవంయాప్యం ద్విదోషజం
త్రిదోషజమసాధ్యంస్యా ద్యస్యచస్యురుపద్రవాః. ౨౧

తా:—పాదమునుండి మోకాలివరకు చర్మముపగిలి నీరుకారుచుండినను, శ్వాసారోచకాద్యుపద్రవములతోగూడియుండినను, బలమాంసములు క్షీణించినను, వాతరక్తవ్యాధి అసాధ్యముగనుండును. ఒక సంవత్సరమునకు ముందుజనించిన వాతరక్తవ్యాధి యాప్యముగనుండును. నిదురపట్టకుండుట, అరుచి, శ్వాసము, మాంసముకుళ్ళుట, శిరస్సందుపట్టుకొనినటులుండుట, మూర్ఛ, మత్తుగలుగుట, నొప్పి, దప్పి, జ్వరము, మోహము, వణకు, ఎక్కిళ్ళు, కుంటితనము, విసర్పము, పుండగుట, సూదులతో పొడిచినటుల,

బాధ, భ్రమము, అలసట, వేళ్ళువక్రములగుట, బొబ్బలులేచుట, మంట, మర్మస్థానములందుపట్టినటుల బాధ, అర్బుదము అను నీయుపద్రవములతో కూడినదియు, ఇతరోపద్రవములు లేకున్నను మోహమను ఒక్క ఉపద్రవముతో కూడినదియు, సంవత్సరకాలము గడచినదియునగు వాతరక్తము అసాధ్యమని యెఱుంగవలయును. మోహము అను ఉపద్రవముతప్ప తక్కిన ఉపద్రవములలో కొన్నిటితోమాత్రము కూడినదియును, ద్విదోషజమునునగు రక్తవాతము యాప్యముగనుండును. నిరుపద్రవమును, ఏకదోషజన్యమును అగువాతరక్తము సాధ్యముగనుండును. త్రిదోషజమును, సర్వోపద్రవములతో కూడినదియునగు వాతరక్తము అసాధ్యముగనుండును.

వాతరక్తచికిత్సా

మూ. వాతరక్తం ద్విధాజ్ఞేయం గమ్భీరోత్తాన భేదతః
త్వఙ్మాంసాశ్రయముత్తానం గమ్భీరం త్వన్తరాశ్రయమ్
కాలాతిక్రాన్తమేతత్తు కష్టంభవతి దుర్జరమ్. ౨౨

తా:—వాతరక్తము, గంభీరమనియు, ఉత్తానమనియు రెండువిధములు. అందు చర్మమాంసముల నాశ్రయించినది ఉత్తానమనియు, శరీరముయొక్క లోపలిభాగము (అస్థ్యాదిధాతువుల) నాశ్రయించినది గంభీరమనియు ఎఱుంగవలయును, వాతరక్తము జనించినవెంటనే చికిత్సచేయక చాలకాలము (ఒక సంవత్సరమైనను) ఉపేక్షచేసినయెడల కష్టసాధ్యమగును.

మూ. విరేకాస్థాపనస్నేహై ర్గమ్భీరం తదుపాచరేత్
ఉత్తానం లేపనాభ్యఙ్గపరిషేకావగాహనైః
వాతాధికం వాతరక్తం స్నేహాద్యై స్సముపాచరేత్. ౨౩

తా:—గంభీరవాతరక్తవ్యాధియందు విరేచనము చేయించుట, ఆస్థాపనవస్తిప్రయోగము, స్నేహపానము ఈ చికిత్సలనుజేయవలయును. ఉత్తానవాతరక్తమునందు లేపము, అభ్యంగము, పరిషేకము, అవగాహము అను చికిత్సలను చేయవలయును. వాతాధిక వాతరక్తమునందు స్నేహపానము మొదలగు వాతహరచికిత్సలను చేయవలయును.

మూ. రక్తాఢ్యం రక్తమోక్షాద్యైః పిత్తాఢ్యం రేచనాదిభిః
కఫాఢ్యం వమనాద్యైశ్చ ప్రోక్తై రత్రౌషధై ర్భిషక్: ౨౪

తా:—రక్తాధికవాతరక్తమునందు రక్తమోక్షణము మొదలగురక్తదోషహరచికిత్సలను, పిత్తాధిక వాతరక్తమునందు రేచనము మొదలగు పిత్తహరక్రియలను, కఫాధికవాతరక్తమునందు వమనాదికఫహర చికిత్సలను చేయవలయును.

మూః సంసర్గే సన్నిపాతేచ క్రియాం మిశ్రాం సమాచరేత్
వాతరక్తే ద్విత్రిలిఙ్గే ద్విత్రిహేతు సముత్థితే. ౨౫

తా:—ద్విదోష త్రిదోషములచే జనించిన వాతరక్తములందు మిశ్రచికిత్సలను చేయవలయును.

మూ. వాతశోణితినోరక్తం స్నిగ్ధస్యబహుశో హరేత్
అల్పాల్పం రక్షతావాయుం యథాదోషం యథాబలమ్. ౨౬

తా:—వాతరక్తరోగికి మొదట స్నేహపానముచేయించి దోషప్రకోపము, రోగియొక్క బలము వీనిననుసరించి వాతమునకు ప్రకోపము కలుగకుండునటుల అప్పుడప్పుడు కొంచెము కొంచెముగ రక్తమును స్రవింపజేయవలయును.

మూ. సర్వతాస్స్రుక్స్రితిసూచీ జలూకీ శృఙ్గ్యలాబుభిః
శతధౌతఘృతాభ్యఙ్గో మేషీదుగ్ధావసేచనమ్. ౨౭

తా:—సూదులు. జలగలు, శృంగములు, సొరకాయబుఱ్ఱలు వీనిచే రక్తమును స్రవింపజేసి గాయముపై శతధౌతఘృతమును పూయుట, మేకపాలను కొంచెము కొంచెముగ వేయుచుండుట అను నీయుపచారములను చేయవలయును.

మూ. రూక్షైర్వా మృదుభిశ్శస్త మసకృ ద్వస్తికర్మచ
నహివస్తిసమంకిఞ్చి ద్వాతరక్తే చికిత్సితమ్. ౨౮

తా:—వాతరక్తవ్యాధిని పోగొట్టుటయందు వస్తికర్మకు మించిన చికిత్స వేఱొండు లేదు గనుక రూక్షములును, మృదురేచకములును అగు పదార్థములచే సిద్ధముచేయబడిన కషాయాములతో వస్తికర్మను మాటిమాటికి చేయుచుండవలయును.

వాతరక్తేవాసాదిక్వాథః.

మూ. వాసాగుడూచీ చతురఙ్గులానా మేరణ్డతైలేన పిబే త్కషాయమ్.
క్రిమేణసర్వాఙ్గజమప్యశేషం జయే దసృగ్వాతభవం వికారమ్. ౨౯

తా:—అడ్డసరము, తిప్పతీగ, రేల వీనికషాయమునందు ఆముదమునుకలిపి త్రాగుచుండిన యెడల సర్వాంగములను వ్యాపించిన వాతరక్తమువలన కలిగిన వికారములు క్రిమముగ నశించును.

వాతరక్తే నవకార్షికక్వాథః

మూ. దార్వీగుడూచీ కటుకోగ్రనన్ధా మఞ్జిష్ఠనిమ్బ త్రిఫలాకషాయః
వాతాస్రముచ్చైర్నవకార్షికాఖ్యో జయేచ్చకుష్ఠానఖిలాన్నరాణామ్
పఞ్చతిక్తకషాయేణ యోజయే న్నవకార్షికమ్. 30

తా:—మ్రానిపసుపు, తిప్పతీగ, కటుకరోహిణి, వస, మాజిష్ఠ, వేపపట్ట, త్రిఫలములు వీనిని ప్రత్యేకమొక కర్షముచొప్పునగ్రహించి చేయబడినకషాయమును పంచతిక్తకషాయములో కలిపి పానముచేసినయెడల వాతరక్తము, సమస్త కుష్ఠరోగములు, నశించును. దీనిని నవకార్షికక్వాథమనియెదరు. ఈకషాయమును పంచతిక్తకషాయముతో కలుపకనైనను పానముచేయవచ్చును.

వాతరక్తేగుడూచ్యాదిః

మూ. వత్సాదన్యుద్భవః క్వాథః పీతో గుగ్గులుమిశ్రితః
సమీరేణ సమాయుక్తం శోణితం సమ్ప్రణాశయేత్. ౩౧

తా:—తిప్పతీగ కషాయమునందు శుద్ధగుగ్గులును కలిపి పానముచేసినయెడల వాతరక్తము నశించును.

వాతరక్తే కాశ్మర్యాదిః

మూ. పిత్తోత్తరేతు కాశ్మర్యద్రాక్షారగ్వధచన్దనైః
మధుకక్షీరకాకోలీ యుక్తైః క్వాథం సుశీతలమ్.
శర్కరామధుసంయుక్తం వాతరక్తే పిబేన్నరః. ౩౨

తా:—పెగ్గుమ్మడు, ద్రాక్ష, రేల, చందనము, అతిమధురము, క్షీరకాకోలి వీనిచే సిద్ధము చేయబడిన కషాయమును చల్లార్చి అందు చక్కెర, తేనె వీనిని కలిపి సేవించినయెడల పిత్తాధిక వాతరక్తము నశించును.

వాతరక్తే పటోలాదిః.

మూ: పటోలత్రిఫలాభీరు కటుకామృతసాధితమ్
క్వాథం పీత్వా జయత్యాశు సదాహం వాతశోణితమ్. ౩౩

తా:—చేదుపొట్ల, త్రిఫలములు, పిల్లిగడ్డలు, కటుకరోహిణి, తిప్పతీగ, వీని కషాయము తాపముతోగూడిన వాతరక్తమును హరించును.

వాతరక్తే కోకిలాక్షాదిక్వాథః

మూ. కోకిలాక్షామృతాక్వాథం పిబేత్కోష్ణంయథాబలమ్
పథ్యభోజీ త్రిసప్తాహాన్ముచ్యతే వాతశోణితాత్. ౩౪

తా:—నీరుగొబ్బివేళ్ళు, తిప్పతీగ, వీనిచే సిద్ధముచేయబడిన నులివెచ్చని కషాయమును ఇరు

వదియొక్క దినములు పానముచేయుచు పథ్యములగు పదార్థములను భుజించుచుండినయెడల వాతరక్తము నశించును.

లఘుమఞ్జిష్ఠాదిక్వాథః

మూ. మఞ్జిష్ఠా త్రిఫలా తిక్తా వచా దారునిశాఽమృతా
నిమ్బశ్చైషాం కృతఃక్వాథో వాతరక్త వినాశనః
పామాకపాలికాకుష్ఠ రక్తమణ్డలజిన్మతః. ౩౫

తా:—మంజష్ఠ, త్రిఫలములు, కటుకరోహిణి, వస, మ్రానిపసుపు, తిప్పతీగ, వేపపట్ట వీని కషాయము వాతరక్తము, తీట, కపాలకుష్ఠము, మండలకుష్ఠము ఈరోగములను పోగొట్టును.

బృహన్మఞ్జిష్ఠాదిక్వాథః.

మూ. మఞ్జిష్ఠాముస్తకుటజ గుడూచీ కుష్ఠనాగరైః
భార్గీక్షుద్రావచానిమ్బ నిశాద్వయఫలత్రికైః. ౩౬

పటోలకటుకామూర్వా విడఙ్గాసనచిత్రకైః
శతావరీ త్రాయమాణా కృష్ణేన్ద్రయవవాసకైః, ౩౭

భృఙ్గరాజమహాదారు పాఠాఖదిరచన్దనైః
త్రివృద్వరుణకైరాత బాకుచీ కృతమాలకైః. ౩౮

శాఖోటక మహానిమ్బ కరఞ్జాతివిషాజలైః
ఇన్ద్రవారుణికానన్తా సారివాపర్పైస్సమైః. ౩౯

ఏభిఃకృతం పిబేత్క్వాథం కణాగుగ్గులుసంయుతం
అష్టాదశసుకుష్ఠేషు వాతరక్తార్దితే తథా. ౪౦

ఉపదంశే శ్లీపదేచ ప్రసుప్తౌ పక్షఘాతకే
మేదోదోషే నేత్రరోగే మఞ్జిష్ఠాదిః ప్రశస్యతే. ౪౧

తా:—మంజిష్ఠ, తుంగగడ్డలు, కొడిశపాలపట్ట, తిప్పతీగ, చెంగల్వకోష్టు, శుంఠి, గంటుభారంగి, వాకుడువేరు, వస, వేపపట్ట, పసుపు, మ్రానిపసుపు, త్రిఫలములు, చేదుపొట్ల, కటుకరోహిణి, చాగవేరు, వాయువిడంగాలు, వేగిసపట్ట, చిత్రమూలము, పిల్లిగడ్డలు, కలుకా్రుగపట్ట, పిప్పళ్ళు, కొడిశపాలగింజలు, అడ్డసరపాకు, గుంటగలగరాకు, పెద్దమానుపట్ట, విషబొద్ది, చండ్రచేవ, చందనము, తెగడవేరు, ఉలిమిరిపట్ట, నేలవేము, బావంచాలు, రేలగిజరు, టేకియాకు, తురకవేపపట్ట, కానుగపట్ట, అతి

వస, కురువేరు, వెట్టిపుచ్చవేరు, పెద్దసుగంధపాల, సుగంధపాల, పర్పాటకము వీనిని సమభాగములుగ గ్రహించి కషాయమునుకాచి వడియుకట్టి అందు పిప్పలిచూర్ణమును, శుద్ధగుగ్గులును కలిపి త్రాగినయెడల పదునెనిమిది కుష్ఠములు, వాతరక్తము, అర్దితవాతము, ఉపదంశము, శ్లీపదము (బోదకాలు), సుప్తివాతము, పక్షవాతము, మేహరోగము, నేత్రరోగము అను వ్యాధులు నశించును. దీనిని బృహన్మంజిష్ఠాది క్వాథమందురు.

వాతరక్తే కైశోరగుగ్గులుః.

మూ. త్రిఫలాయాస్త్రయఃప్రస్థాః ప్రస్థైకమమృతా భవేత్
సంక్షుద్యలోహపాత్రేతు సార్ధద్రోణామ్బునా పచేత్. ౪౨

జలమర్ధశృతంజ్ఞాత్వా గృహ్ణీయా ద్వస్త్రగాలితమ్
తతఃక్వాథే క్షిపేచ్ఛుద్ధం గుగ్గులుం ప్రస్థసమ్మితమ్. ౪౩

పునఃపచే దయస్పాత్రే దర్వ్యాసఙ్ఘట్టయే న్ముహుః
సాన్ద్రీభూతశ్చ తంజ్ఞాత్వా గుడపాకసమాకృతిమ్. ౪౪

చూర్ణీకృత్య తతస్తత్ర ద్రవ్యాణీమాని నిక్షిపేత్
త్రిఫలాద్విపలాజ్ఞేయా గుడూచీ పలికామతా. ౪౫

షడక్షం త్ర్యూషణంప్రోక్తం విడఙ్గశ్చ పలార్ధకమ్
దన్తీకర్షమితాకార్యా త్రివృత్కర్షమితాస్మృతా. ౪౬

తతఃపిణ్డీకృతంసర్వం ఘృతభాణ్డే వినిక్షిపేత్
గుటికాశ్శాణికాఃకృత్వా యుఞ్జ్యా ద్దోషాద్యపేక్షయా. ౪౭

అనుపానం భిషగ్దద్యా త్కోష్ణంనీరం పయోఽథవా
మఞ్జిష్ఠాదిశృతంవాఽపి యుక్తి యుక్తమతఃపరమ్. ౪౮

జయే త్సర్వాణికుష్ఠాని వాతరక్తం త్రిదోషజం
సర్వవ్రణాంశ్చ గుల్మాంశ్చ ప్రమేహపిటికా స్తథా. ౪౯

ప్రమేహోదరమన్దాగ్ని కాసశ్వయథుపాణ్డుతాః
హన్తి సర్వామయాన్నిత్య ముపయుక్తోరసాయనః. ౫౦

కైశోరకాభిధానోఽయం గుగ్గులుః కాన్తికారకః
వాసాదినా నేత్రగదా న్గుల్మాదీన్వరుణాదినా. ౫౧

క్వాథేన ఖదిరస్యాపి వ్రణాన్కుష్ఠా న్వినాశయేత్
అమ్లం తీక్ష్ణ మజీర్ణఞ్చ వ్యవాయం శ్రమమాతపమ్
మద్యం రోషం త్యజే త్సమ్యగ్గుణార్థీపురసేవకః. ౫౨

తా:—మూడుప్రస్థములు త్రిఫలములను, ఒకప్రస్థము తిప్పతీగను, చితకకొట్టి లోహపాత్రము నందువైచి అందు ఒకటిన్నరద్రోణము జలమునుపోసి సగము మిగులునటుల కషాయమునుకాచి వేరొక లోహపాత్రములోనికి వడియకట్టి ఆకషాయమునందు ఒకప్రస్థము శుద్ధగుగ్గులునువైచి గరిటెతో కలియ బెట్టుచు పాకముచేయవలయును. కొంచెము గట్టిపడి బెల్లపుపాకమువలె నేర్పడినపిమ్మట త్రిఫలములు రెండుపలములు, తిప్పతీగె ఒకపలము, త్రికటుకములు ఆరుకర్షములు, వాయువిడంగములు అరపలము, దంతీమూలము, తెగడవేరు ఇవి ఒక్కొకకర్షము ఇటుల వీనినన్నిటిని మృదుచూర్ణముచేసి పైపాకము నందువైచి కలియబెట్టుచు ముద్దజేసి శాణప్రమాణ వటికలనుచేసి నేతితో మాగిన కుండయం దుంచి దోషదూష్యాదుల నెఱింగి ఉష్ణోదకము, పాలు, మంజిష్ఠాది కషాయము, వీనిలో దేని యను పానముతోనైనను లేక వైద్యునికి తోచిన యేయితర అనుపానముతోనైనను ఒసంగవలయును. ఈ కైశోరగుగ్గులు సమస్త కుష్ఠములు, త్రిదోషజవాతరక్తము, గుల్మము, ప్రమేహపిటికలు, ప్రమేహము, ఉదరవ్యాధులు, అగ్నిమాంద్యము, కాస, వాపు, పాండు మొదలగు సమస్తవ్యాధులను పోగొట్టి శరీరమునకు కాంతిని కలిగించును. మఱియు నీకైశోరగుగ్గులును వాసాది కషాయముతో నొసంగినయెడల నేత్రరోగములను, వరుణాది కషాయముతో నొసంగినయెడల గుల్మములను, చంద్రకషాయముతో నొసంగిన వ్రణములను కుష్ఠములను పోగొట్టును.

గుగ్గులును సేవించు మనుజుడు శీఘ్రముగ గుణము కలుగవలయునని కోరెనేని అమ్లరసముగల వియు, తీక్ష్ణగుణము గలవియు, అజీర్ణకరములును నగు పదార్థములు, మైథునము, దేహపరిశ్రమ, ఎండ, మద్యపానము, రోషము వీనిని విడువవలయును.

అమృతాగుగ్గులుః (బృన్దాత్)

మూ. ప్రస్థమేకం గుడూచ్యాశ్చ అర్ధప్రస్థస్తుగుగ్గులోః
ప్రత్యేకంత్రిఫలాయాశ్చ తత్ప్రమాణం వినిర్దిశేత్. ౫౩

సర్వమేకత్రసంక్షిప్య క్వాథయే న్నల్వణేఽమ్భసి
పాదశేషం పరిక్వాథ్య కషాయం గ్రాహయే ద్భిషక్. ౫౪

పునఃపచే త్కషాయన్తు యావత్సాన్ద్రత్వ మాప్నుయాత్
దన్తీవ్యోషవిడఙ్గాని గుడూచీత్రిఫలాత్వచః ౫౫

తతశ్చార్ధపలంపూతం గృహ్ణీయా ద్వాప్రతిప్రతి
కర్షస్తుత్రివృతాయాశ్చ సర్వమేకత్ర చూర్ణయేత్. ౫౬

తస్మింత్సుసిద్ధంవిజ్ఞాయ కోష్ణం పాత్రే వినిక్షిపేత్
తతశ్చాగ్నిబలందృష్ట్వా తస్యమాత్రాం ప్రయోజయేత్. ౫౭

వాతరక్తం తథాకుష్ఠం గుదజానగ్నిసాదనమ్
దుష్టవ్రణం ప్రమేహాంశ్చ ఆనువాతభగన్దరాన్. ౫౮

ఖాఞ్జ్యాఢ్యవాతాంశ్చ్వయథూంత్సర్వాన్వాతా న్వ్యపోహతి
అశ్విభ్యాంనిర్మితఃపూర్వ మమృతాద్యశ్చగుగ్గులుః. ౫౯

తా:—తిప్పతీగను ఒకప్రస్థము, శుద్ధగుగ్గులు, కరకవలుపు, తానికాయ వలుపు, ఉశిరికవలుపు, వీనిని ప్రత్యేకము ఆర్ధప్రస్థము వంతుననుగ్రహించి ద్రోణముజలమునందువైచి నాలవభాగమునిగులునటుల కషాయముకాచి వడియకట్టి మరల నాకషాయమును చిక్కబడువరకు కాచుచు పాకసమయమున అందు దంతీమూలము, త్రికటుకములు, వాయువిడంగములు, తిప్పతీగ, త్రిఫలములు, లవంగపట్ట వీనిని ప్రత్యేకము అర్ధపలముచొప్పునను, తెగడవలుపు కర్షపరిమాణముగను గ్రహించి అన్నిటిని చూర్ణించి వస్త్రగాలితముచేసివైచి కలియునటుల మర్దించి అగ్నిబలానుసారముగ యుక్తానుపానములో సేవించినయెడల వాతరక్తము, కుష్ఠము, అర్శస్సు, అగ్నిమాంద్యము, దుష్టవ్రణములు, ప్రమేహము ఆమవాతము, భగందరము, ఖంజవాతము, ఆఢ్యవాతము, వాపు, సమస్త వాతవ్యాధులు ఇవి నశించును. ఇయ్యది అశ్వినీదేవతలచే నిర్మింపబడిన ఆమృతాగుగ్గులు.

లఘుమరిచాద్యంతైలమ్

మూ. మరిచాల శిలార్కపయః కలిపీ విషముష్టి విషామర నిమ్బఘనైః
కుటజం సచతుర్గుణ గోమ్బుశృతం కిల తైలమసృక్స్రవనాపహరమ్. ౬౦

తా:—మిరియాలు, శుద్ధతాళకము, శుద్ధమనశ్శిల, జిల్లేడుపాలు, తానికాయవలుపు, విషముష్టి, అతివస, దేవదారు, వేపపట్ట, తుంగముస్తలు, కొడిశపాలపట్ట, వీనిని కల్కముగజేసి కల్కమునకు నాలుగింతలు తిలతైలమును, తైలమునకు నాలుగింతలు ఆవుపంచితమునుకలిపి తైలపక్వముగ కాచి పైన పూయుచుండినయెడల వాతరక్తవ్యాధి నశించును.

బృహన్మరిచాద్యంతైలమ్.

మూ. మరిచంత్రివృతాదన్తీ క్షీరమార్కంశకృద్రసః
దేవదారు హరిద్రేద్వే మాంసీకుష్ఠం సచన్దనమ్. ౬౧

విశాలా కరవీరఞ్చ హరితాలం మనశ్శిలా
చిత్రకం లాఙ్గలీచాపి విడఙ్గం చక్రమర్దకమ్. ౬౨

శిరీషం కుటజోనిమ్బ స్సప్తపర్ణాఽమృతా స్నుహీ
శమ్యాకోన క్తమాలశ్చ ఖదిరః పిప్పలీ వచా. ౯౩
జ్యోతిష్మతీచ పలికా విషస్యద్వ్యసలం మతమ్
ఆఢకంకటుతైలస్య గోమూత్రఞ్చ చతుర్గుణమ్. ౯౪
మృత్పాత్రే లోహపాత్రేవా శనైర్మృద్వగ్నినా పచేత్
ఏతత్తైలం విశేషేణ నాశయే త్కుష్ఠజాన్వ్రణాన్
వాతరక్తభవాన్వ్యాధీ న్పామావిస్ఫోటచర్చికామ్ ౯౫

తా:—మిరియాలు, తెగడవలుపు, దంతీమూలము, జిల్లేడుపాలు, ఆవుపేడరసము, దేవదారు, పసుపు, మ్రానిపసుపు, జటామాంసి, చెంగల్వకోష్టు, చందనము, వెట్టిపుచ్చవేరు, గన్నేరువేళ్ళు, శుద్ధతాళకము, శుద్ధమనశ్శిల, చిత్రమూలము, నాగేటిపణతగడ్డ, వాయువిడంగములు, తగిరిసగింజలు, దిరిశనపుగింజలు, కొడిశపాలపట్ట, వేపపట్ట, ఏడాకులపొన్న, తిప్పతీగ, బొంతజెముడుపాలు, రేలగుజ్జు, కలుకానుగపట్ట, చండ్రచేవ. పిప్పళ్ళు, వస, మాల్కంగినిగింజలు ఇవి ఒక్కొక్కపలము, శుద్ధనాభి రెండు పలములు, ఇటుల వీనినన్నిటిని కల్కముచేసి మృత్పాత్రమునందుగాని లోహపాత్రమునందుగాని వైచి అందు ఒకఆఢకము ఆవనూనె, గోమూత్రము నాలుగుఆఢకములును చేర్చి మృద్వగ్నిచే తైలపాకముగ కాచవలయును. ఈతైలప్రయోగముచే కుష్ఠము, వ్రణములు రక్తవాతమువలన గలిగిన వికారములు, తీట, విస్ఫోటము, విచర్చిక అను నివి నశించును.

పిణ్డతైలమ్ (శార్ఙ్గధరాత్)

మూ. మఞ్జిష్ఠా సారివా సర్జ యష్టీ సిక్థైః పలోన్మితైః
పిణ్డాఖ్యం సాధయే త్తైల మభ్యఙ్గా ద్వాతరక్తనుత్. ౯౬

తా:—మంజిష్ట, సుగంధపాల, అతిమధురము. వీనిని ఒక్కొక్క పలము చొప్పున కల్కము చేసి అందు ఇరువది పలముల నువ్వులనూనెను, నూనెకు నాలుగింతలు జలమును, వైచి తైలపక్వముగ కాచి వేరొకపాత్రమునందు తెల్లగుగ్గులు చూర్ణము ఒకపలమును, మైనము ఒకపలమును వైచి పైన వస్త్రముగట్టి పై తైలమును వేడిగనుండునపుడే వడియబోసినయెడల తైలమునందు పై వస్తువులు రెండును బాగుగ కలియును. దీనిచే వాతరక్తరోగికి మర్దనముచేసినయెడల వాతరక్తము నశించును.

సారిబాదితైలమ్ వృన్దాత్

మూ. సారివాసర్జయష్ట్యాహ్వా మధూచ్ఛిష్టైః పలోన్మితైః
సిద్ధమేరణ్డజంతైల మభ్యఙ్గా ద్వాతరక్తనుత్. ౯౭

తా:—సుగంధిపాల, సర్జరసము, అతిమధురము, మైనము వీనిని ఒక్కొక్కపలమువంతున గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆముదమును, ఆముదమునకు నాలుగింతలు జలమును చేర్చి తైలపక్వముగకాచి వడియగట్టవలయును. దీనినికూడ పై విధముగనే పక్వముచేయవలయును. అనగా మైనమును తెల్లగుగ్గులును మొదటచేర్చక మరియొక పాత్రలోనికి వడబోయునప్పుడు మాత్రమే చేర్చుకొనవలయును.

పద్మకాది తైలమ్

మూ. పద్మకోశీరయష్ట్యాహ్వ రజనీక్వాథసాధితమ్
స్యాత్పిష్టైస్సర్జమఞ్జిష్ఠా వీరా కాకోలి చన్దనైః
పద్మకాద్యమిదం తైలం వాతాసృగ్దాహనాశనమ్. ౬౮

తా:—పద్మకాష్ఠము, వట్టివేరు, ఆతిమధురము, పసుపు వీని కషాయము నాలుగు భాగములు, తైలమొక భాగము, తెల్లగుగ్గులు, మంజిష్ఠ, పిల్లిగడ్డలు, కాకోలి, రక్తచందనము అను నివి అన్నియుకలసి తైలమునకు నాల్గవవంతు ఉండునటులను గ్రహించి కల్కము చేసి తెల్లగుగ్గులుతప్ప తక్కినవాని నన్నిటి నొకటిగకలిపి తైలపక్వముగకాచి తెల్లగుగ్గులు చూర్ణమును వేరొకపాత్రమునందువైచి దానిపై వస్త్రము నుకట్టి పై తైలమును వేడిగ నుండునపుడే వడియబోయవలయును. ఈ తైలముచే వాతరక్తము, వాత రక్తమునందు కలుగు మంట ఇవి నశించును.

గుడూచ్యాది తైలయోగః

మూ. గుడూచీక్వాథకల్కాభ్యాం తైలం లాక్షారసేనవా
సిద్ధం మధూక కార్మర్య రసే వా వాతరక్తనుత్. ౬౯

త:—తిప్పతీగకషాయము, తిప్పతీగ కల్కము, వీనిచేగాని, లాక్షారసము, లాక్షాకల్కము, వీనిచేగాని, అతిమధురము. పెగ్గుమ్మడు వీని కల్కకషాయములచేగాని పరిభాషానుసారముగ సిద్ధముచేయ బడిన తైలము వాతరక్తమును పోగొట్టును.

శతాహ్వాది తైలయోగః వృన్దాత్

మూ. శతాహ్వయాచ కుష్ఠేన మధుకేన నవేనవా
ఏకైకంసాధితం తైలం వాతరక్తరుజాపహమ్. ౭౦

తా:—సదాపాకు, చెంగల్వకోష్టు, అతిమధురము, ఎర్రగలిజేరు వీనిలో దేనిచేనైనను పరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన తైలము వాతరక్తవ్యాధిని బోగొట్టును.

అమృతాద్యం ఘృతమ్ శార్ఙ్గధరాత్

మూ. అమృతాక్వాథకల్కాభ్యాం సక్షీరం విపచే ద్ఘృతమ్
వాతరక్తం జయత్యాశు కుష్ఠం జయతి దుస్తరమ్. ౨౧

తా:— తిప్పతీగ కషాయము నాలుగుభాగములు, ఆవుపాలు నాలుగు భాగములు, గోఘృతము ఒక భాగము. తిప్పతీగ కల్కము ఘృతమునకు నాల్గవభాగము ఇటులగ్రహించి వీనినన్నిటి నొకటిగ జేర్చి ఘృతపక్వముగకాచి వడియగట్టి బలానుసారముగ సేవించినయెడల వాతరక్తము కుష్ఠము ఇవి నశించును.

మహాతిక్తఘృతమ్ సారసఙ్గ్రహాత్

మూ. భూనిమ్బామ్బుద నిమ్బవత్సకకణా త్రాయన్త్యనన్తామృతా
తిక్తాభీరుఫలత్రిక ప్రతివిషా మూర్వావిశాలాజలైః
పాఠాపర్పటసారివాద్వయనిశాయుగ్యష్టికా పద్మకైః
సోశీరై స్సపటోల చన్దన వచా శమ్యాక సప్తచ్ఛదైః. ౨౨
ఇత్యేభిర్గదితై ర్జలాష్టగుణితైః ప్రస్థం పచే త్సర్పిషో
గవ్యస్యాఽఽమలకీరసద్విగుణితం నామ్నాహి తిక్తంఘృతమ్
హన్త్యేత ద్గలగణ్డమణ్డలరుజం కణ్డూం సపాణ్డ్వామయమ్
శోఫశ్లీపదవాతరక్తవికృతీః కుష్ఠాని చాష్టాదశ. 23

తా:— నేలవేము, తుంగముస్తలు, వేపపట్ట, కొడిశపాలపట్ట, పిప్పళ్ళు, కలుక్రానుగ, పెద్ద సుగంధిపాల, తిప్పతీగ, కటుకరోహిణి, పిల్లిగడ్డలు, త్రిఫలములు, అతివస, చాగవేరు, వెట్టిపుచ్చ, కురువేరు, విషబొద్ది, పర్పాటకము, నల్లసుగంధిపాల, తెల్లసుగంధిపాల. పసుపు, మ్రానిపసుపు, అతిమధురము, పద్మకాష్ఠము, వట్టివేరు, చేదుపొట్ల, చందనము, వస, రేలగుజ్జు, ఏడాకులపొన్న అను నివి యన్నియు చేరి నాలుగుపలములు ఉండునటుల కల్కముచేసి అందు ఒక ప్రస్థము గోఘృతమును, యెనిమిది ప్రస్థముల జలమును, రెండు ప్రస్థముల ఆమలకీ రసమును చేర్చి ఘృతపక్వముగ కాచి వడియగట్టి బలానుసారముగ సేవించినయెడల గలగండము, మండలకుష్ఠము, పాండురోగము, శోఫ, శ్లీపదము, వాతరక్తము, అష్టాదశకుష్ఠములు ఇవి నశించును.

వాతరక్తే శిలాజతుయోగః

మూ. ఛిన్నోద్భవాకషాయేణ సేవ్యం శుద్ధం శిలాజతు
పఞ్చకర్మవిశుద్ధేన వాతరక్తప్రశాన్తయే. ౨౪

తా:—వాతరక్తరోగి మొదట పంచకర్మ విశుద్ధుడై తిప్పతీగ కషాయమునందు శుద్ధశిలాజతువుకలిపి పానము చేయుచుండవలయును ఇట్లు చేయుటచే వాతరక్తము క్రమముగ నశించును.

వారతక్తే అమృతాదికల్కః

మూ. అమృతా కటుకా శుణ్ఠీ యష్టీకల్కం సమాక్షికమ్
గోమూత్రపీతం జయతి సకఫం వాతశోణితమ్. ౭౫

తా:—తిప్పతీగ, కటుకరోహిణి, శుంఠి, అతిమధురము వీని కల్కమునందు తేనెను, గోమూత్రమును, కలిపి సేవించినయెడల కఫముతోగూడిన వాతరక్తము నశించును.

వాతరక్తే గుడూచీయోగః

మూ. గుడూచ్యాస్స్వరసంకల్కం చూర్ణంవా క్వాథమేవవా
ప్రభూతకాలమాసేవ్య ముచ్యతే వాతశోణితాత్. ౭౬

తా:—తిప్పతీగ స్వరసమునుగాని, కల్కమునుగాని, చూర్ణమునుగాని. కషాయమునుగాని, చాలకాలము విడువక సేవించినయెడల వాతరక్తము నశించును.

వాతరక్తే లేపః గ్రన్థాన్తరాత్

మూ. ప్రపౌణ్డరీకమఞ్జిష్ఠా దార్వీమధుకచన్దనైః
సితోపలైలా సక్తుభి ర్మసూరోశీర పద్మకైః. ౭౭
లేపో రుగ్దాహవీసర్ప రాగ శోఫ నివారణః
లేప్యాః పిష్టాస్తిలా స్తద్వద్భృష్టాః పయసి నిర్వృతాః. ౭౮
క్షీరపిష్టముమాలేప మేరణ్డస్య ఫలానిచ
కుర్యా చ్ఛూలనివృత్త్యర్థం శతాహ్వాంవాధికేఽనిలే. ౭౯

తా:—ప్రపౌండరీకము, (మెట్టతామరదుంప),మంజిష్ఠ, మానిపసుపు, అతిమధురము, చందనము, కలకండ, ఏలకులు, పేలపిండి, చిరుశనగలు, వట్టివేరు, పద్మకము, వీనిని నీటిచేనూరి వ్యాధిగల ప్రదేశమునందు పైన లేపనముచేసినయెడల వాతరక్తమునందు జనించునొప్పి, మంట, బొబ్బలు, ఎఱ్ఱని వాపు ఈ రోగములు నశించును. మఱియు వేయించిన నువ్వులను ఆవుపాలతోనూరి లేపనముచేసినను, అవిశగింజలను పాలతోనూరి లేపనముచేసినను, ఆముదపు గింజలలోని పప్పును పాలతోనూరి లేపనము చేసినను వాతరక్తము నశించును. సదాపాకునునూరి పైన లేపనముచేసినయెడల వాతాధిక వాతరక్తమునందలి శూల నశించును.

మూ. మూత్రక్షీరసురాసిద్ధం ఘృతమభ్యఞ్జనే హితమ్
సిద్ధం సమధుసూక్తంతు సేకాభ్యఙ్గే కఫోత్తరే. ౭౦

తా:—వాతరక్తరోగులకు గోమూత్రము, గోక్షీరము, మద్యము వీనిచే పరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన ఘృతము అభ్యంగమునందు హితకరముగనుండును. కఫాధిక వాతరక్తమునందు మధుసూక్తముతో సిద్ధము చేయబడిన ఘృతమును పరిషేకము, అభ్యంగము మొదలగు చికిత్సలయందుపయోగించుట హితకరముగనుండును.

మూ, గృహధూమవచాకుష్ఠ శతాహ్వా రజనీద్వయమ్
ప్రలేపశ్శూలను ద్వాతరక్తే వాతకఫోత్తరే. ౭౧

తా:—కరిధూపము, వస, చెంగల్వకోష్టు, సదాపాకు, పసుపు, మ్రానిపసుపు వీనిని నీటితో నూరి లేపముచేసినయెడల వాతకఫాధిక వాతరక్త వ్యాధియందలి శూల నశించును.

మూ. ఉభేశతాహ్వే మధుకం విశాలాం బలాం ప్రియాలాఞ్చ కసేరుయుగ్మమ్
ఘృతం విదారీఞ్చ సితోపలాఞ్చ కుర్యాత్ప్రదేహం పవనే సరక్తే. ౭౨

తా:—వాతరక్తరోగమునందు చిన్నసదాప, పెద్దసదాప, అతిమధురము, వెట్టిపుచ్చవేరు, బలామూలము, ద్రాక్ష, తుంగముస్తలు, భద్రముస్తలు, నేలగుమ్మడుగడ్డలు, కలకండ, వీనిని చూర్ణము చేసి ఘృతముతోనూరి లేపము చేయవలెను.

మూ. సహస్ర శత ధౌతేన ఘృతేన రుధిరోత్తరే
లేపనం చోష్ణశీతేన ఘృతసర్జరసేనవా. ౭౩

తా:—రక్తాధిక వాతరక్తమునందు సహస్రధౌత ఘృతమునుగాని, శతధౌతఘృతమునుగాని, లేపము చేయవలయును. ఘృతమునందు తెల్లగుగ్గిలు చూర్ణమునువైచి నిప్పులసెగనుపెట్టి కరగించి దానిని చల్లని నీరుగల మఱియొక పాత్రలోపోసి చేతితోరుద్దుము ఆ నీటిని పారబోయుచు మరల చల్లని నీటిని చేర్చుచు వెన్నవలెనగువరకుచేసి దానిని వాతరక్తవ్యాధిగల ప్రదేశమునందు పూయవలెను.

మూ. ఆరనాలాఢకే తైలం పాదసర్జరసం శృతమ్
ప్రస్థస్థే నిర్జితే తోయే జ్వరదాహార్తినుత్పరమ్. ౭౪

తా:—ఆరనాళము నాలుగుప్రస్థములు, ఒక ప్రస్థము తిలతైలము, ఈ రెంటిని కలిపి తైలము మిగులునటుల కాచి వేడిగ నుండునపుడే నాలుగుపలముల తెల్లగుగ్గిలు చూర్ణము వేరొక పాత్రయందు వైచి దానికి వస్త్రముగట్టి దానిపై వడియబోసి కొంచెము చల్లారినపిమ్మట బాగుగ కలుపవలయును. దీనిని లేపనము చెసినయెడల వాతరక్తమునందుకలిగిన జ్వరము తాపము ఇవి నశించును.

వాతరక్తే పఞ్చామృత రసః

మూ, పారదశ్చక్రియాశుద్ధం తత్తుల్యం శుద్ధగన్ధకమ్
అభ్రికన్తు ద్వయోస్తుల్యం త్రిభిస్తుల్యస్తు గుగ్గులుః ౮౫
సర్వాంశమమృతాసత్త్వం భావయే దౌషధైః పృథక్
నిర్గుణ్డీ గోక్షుర ఛ్ఛిన్నా కోకిలాక్షాఙ్ఘ్రిజై రసైః ౮౬
సప్తవారం తతోయుఞ్జ్యా ద్వాతరక్తే త్రివల్లకమ్
కోకిలాక్షస్యమూలానాం పానీయమనుపాయయేత్ ౮౭

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, వీనిని ఒక్కొక్క భాగము గ్రహించి కజ్జలిచేసి అందు అభ్రికభస్మము రెండు భాగములు, శుద్ధగుగ్గులు నాలుగు భాగములు, తిప్పసత్తు ఎనిమిదిభాగములు కలిపి వావిలి, పల్లేరు, తిప్పతీగ, నీరుగొబ్బి వీని వేళ్ళరసములచే యేడేసి సార్లు భావనలుచేసి మూడువల్లముల యెత్తు ఔషధమును వాతరక్తవ్యాధియందు నీరుగొబ్బివేళ్ళయొక్క కషాయానుపానముతో నొసంగవలయును.

వాతరక్తే పథ్యమ్

మూ. యవ షష్టిక నీవార కలమారుణశాలయః
గోధూమా శ్చణకా ముద్గా స్తువర్యోఽపిమకుష్ఠకాః ౮౮
అవ్యజామహిషీణాఞ్చ గవామపి పయాంసిచ
ఉపోదికా కాకమాచీ వేత్రాగ్రం సునిషణ్ణకమ్. ౮౯
వాస్తుకం కారవేల్లఞ్చ తణ్డులీయం పటోలకమ్
ధాత్రీఫలం శృఙ్గబేరం సూరణం శ్వేతశర్కరా. ౯౦
మృద్వీకా వృద్ధకూష్మాణ్ణం నవనీతం నవం ఘృతమ్
లావతిత్తిరవర్త్తక తామ్రచూడ వివిష్కిరాః ౯౧
ప్రతుదాశ్శుకదాత్యూహా కపోతచటకాదయః
శింశపాఽగరుదేవాహ్వా సరల స్నేహమర్దనమ్
తిక్తఞ్చ పథ్యముద్దిష్టం వాతరక్తగదే నృణామ్. ౯౨

తా:—యవలు, షష్టికధాన్యము నివ్వరివడ్లు, రాజనాలు, ఎఱ్ఱవడ్లు, గోధుమలు, శనగలు, పెసలు, కందులు, పచ్చపెసలు, గొఱ్ఱె, మేక, బఱ్ఱె, ఆవు వీనియొక్క పాలు, బచ్చలికూర, కాచిఆకు,

పేముఇగుళ్ళు, చెంచలికూర, చక్రవర్తికూర, కాకరకాయలు, చిత్తికూర, పొట్లకాయలు, ఉశిరికపండ్లు, అల్లము, కందగడ్డ, తెల్లచక్కెర, ద్రాక్ష, గుమ్మడిపండు, క్రొత్తవెన్న, అప్పుడు వెన్నకాచిననెయ్యి, లావకపిట్ట, తీతువుపిట్ట, వర్తికముఅనుపిట్ట, కోడి, మొదలగు పక్షులు, చిలుక, భరతపక్షి, పావురములు, పిచ్చుకలు మొదలగు ప్రతుదములు, ఇరుగుడుకాయలు, అగరు, దేవదారుకూర, సరళదేవదారు, తైలమర్దనము, చేదుగనుండు పదార్థములు అనునివి వాతరక్తరోగులకు పథ్యములుగనుండును.

వాతరక్తే అపథ్యమ్

మూ. దివాస్వప్నాగ్నిసన్తాప వ్యాయామాతప మైథునమ్
మాషాః కులత్థా నిష్పావాః కలాయాః క్షారసేవనమ్
అణ్డజానూపమాంసాని విరుద్ధాని దధీనిచ. ౯౩
ఇక్షవో మూలకం మద్యం తామ్బూలం కాఞ్జికం తిలాః
కటూష్ణం గుర్వభిష్యన్ది లవణానిచ సక్తవః
ఏతాని వాతరక్తేషు నైవయుఞ్జ్యా ద్భిషగ్వరః. ౯౪

తా:—పగటినిద్ర, నిప్పుసెగనుండుట, దేహపరిశ్రమ, ఎండలోనుండుట, స్త్రీ సంభోగము, మినుములు, ఉలవలు, అనుములు, బటాణీలు, క్షారయుక్తములగు పదార్థములు, మత్స్యములు, అనూపజంతుమాంసము, పరస్పర విరుద్ధపదార్థములు, పెరుగు, చెఱుకురసము, ముల్లంగిగడ్డలు, మద్యము, తాంబూలము, పుల్లగంజి, నువ్వులు, కటురసముగలవియు, ఉష్ణకరములు, గురుగుణముగలవియు, స్రోతస్సులను బంధించునవియు, లవణరసముగలవియునగు పదార్థములు, పేలపిండి ఇవియన్నియు వాతరక్తరోగులకు అపథ్యకరములుగనుండును. కాబట్టి ఉపయోగించరాదు

ఊరుస్తమ్భనిదానమాహ

మూ. శీతోష్ణద్రవసంశుష్క గురుస్నిగ్ధై ర్నిషేవితైః
జీర్ణాజీర్ణై స్తథాఽఽయాస సంక్షోభస్వప్నజాగరైః. ౧

సశ్లేష్మమేదఃపవన మామ మత్యర్థసఞ్చితమ్
అభిభూయేతరం దోషమూరూచే త్ప్రతిపద్యతే. ౨

సక్థ్యస్థినీ ప్రపూర్యాన్తః శ్లేష్మణా స్తిమితేనచ
తదాస్తభ్నాతి తేనోరూ స్తబ్ధా శీతావచేతసా. ౩

పరకీయావివగురూ స్యాతా మతిభృశవ్యథా
ధ్యానాఙ్గమర్దస్తైమిత్య తన్ద్రాఛర్ద్యరుచిజ్వరైః. ౪
సంయుతౌ పాదసదనకృచ్ఛ్రోద్ధరణసుప్తిభిః
తమూరుస్తమ్భమిత్యాహు రాఢ్యవాత మథాపరే. ౫

తా:—శీతలములను. ఉష్ణములును, ద్రవములును, శుష్కములును, గురుగుణముగలవియు, స్నిగ్ధగుణము గలవియునగు పదార్థములను సేవించుట, పూర్తిగజీర్ణముకాకమును పే మరల భుజించుట. ఆయాసము, మనస్సంక్షోభము, అతినిద్ర, నిద్రమేల్కొనుట అను నీ కారణమువలన మేదఃకఫములతో కూడిన వాతము ప్రకోపించి ఆమముతో కూడుకొనినదియు వృద్ధిబొందినదియునగు పిత్తమును దూషింపజేసి తొడలనాశ్రయించి అందలి యెముకలయొక్క లోపలిభాగమును శ్లేష్మము, మేదస్సు వీనిచేనిండించి తొడలను అటునిటు కదలనీయక స్తంభింపజేయును. అందువలన తొడలు మిక్కిలి శీతలముగను, చేష్టారహితముగను, తనవికానటుల బరువుగను, మిక్కిలి వేదనతోకూడినవిగను ఉండును. ఈ వ్యాధియందు చింత, ఒడలినొప్పులు, దేహముపై తడిగుడ్డ కప్పినటులనుండుట, కునికిపాటు, వాంతి, అరుచి, జ్వరము, కాళ్ళుసన్నగిలుట, అతికష్టముచే కాళ్ళనుకదలించుట, స్పర్శజ్ఞానము నశించుట అను లక్షణములు కలుగును. దీనిని కొందఱు ఊరుస్తంభవాతమనియు, మఱికొందఱు ఆఢ్యవాతమనియు, వచించెదరు.

ఊరుస్తమ్భపూర్వరూపమ్

మూ: ప్రాగ్రూపం తస్యనిద్రాఽతిధ్యానం స్తిమితతా జ్వరః
రోమహర్షోఽరుచిశ్ఛర్ధి రజ్ఘోర్వోస్సదనం తథా. ౬
వాతశఙ్కిభిరజ్ఞానా త్తస్య స్యా త్స్నేహనా త్పునః
పాదయోస్సదనం సుప్తిః కృచ్ఛ్రాదుద్ధరణం తథా. ౭
జఙ్ఘోరుగ్లానిరత్యర్థం శశ్వచ్చాదాహ వేదనాః
పదఞ్చవ్యథతేన్యస్తం శీతస్పర్శం నవేత్తి చ. ౮
సంస్థానే పీడనే గత్యాం చలనేచాప్యనీశ్వరః
అన్యస్యేవహిసమ్భగ్నా వూరూ పాదాచ మన్యతే.
ఊర్వోర్వ్యథాచ పారుష్యం తన్ద్రాస్తైమిత్యమజ్గరుక్
పాదస్యోద్ధరణం కృచ్ఛ్రా త్తమూరుస్తమ్భమాదిశేత్. ౯

తా:—అతినిద్ర, అతిచింత, శరీరము మొద్దుబారినటులుండుట, జ్వరము, గగుర్పాటు అరుచి, వాంతి, పిక్కలును, తొడలునుకృశించుట, ఈలక్షణములు ఊరుస్తమ్భవ్యాధికి పూర్వరూపములని యెరుంగవలయును. మఱియు సంకోచము, కంపము, మొదలగులక్షణములనుబట్టి వాతవ్యాధియనుకొ

ఈవ్యాధిగలవానికి స్నేహపానము చేయించినచో పాదములు కృశించుట, స్పర్శజ్ఞానములేకపోవుట, అతికష్టముచే కాళ్లనుకదలించుట, పిక్కలయందును తొడలయందును బాధకలుగుట, స్వల్పమైనతాపము బాధయు కలిగియుండుట, పాదములు భూమిపైనుంచినపుడు బాధకలుగుట, శీతస్పర్శమును తెలిసికొనలేకుండుట, పాదములను సమముగనుంచుటకును, పాదములను ఒత్తించుకొనుటకును, నడచుటకును, కదలించుటకును శక్తిలేకుండుట, తొడలును పాదములును తనవికానటులను విరిగినటులనుతోచుట అనునివి కలుగును. మఱియు తొడలలలో మిక్కిలినొప్పి, కర్కశముగనుండుట, మత్తు, శరీరమంతయు తడిగుడ్డతో కప్పినటులుండుట, శరీరమంతయునొప్పి, పాదములను అతికష్టముగ కదలించుట అను లక్షణములుగలది ఊరుస్తంభవ్యాధి అనియెదరు.

మూ. యదా దాహార్తితోదార్తో వేపనః పురుషోభవేత్
ఊరుస్తమ్భ స్తదాహన్యా త్సాథయే దన్యథా నవమ్. ౧౦

తా:—ఈవ్యాధియందు తాపము, నొప్పి, సూదులుగ్రుచ్చినటుల బాధ, వణకు ఈలక్షణములు గలిగినయెడల అసాధ్యమనియు, ఈలక్షణములులేక నూతనముగజనించినదియైన సాధ్యమనియు ఎఱింగి చికిత్సనుపక్రమించ వలయును.

ఊరుస్తమ్భచికిత్సా

మూ. స్నేహాసృక్స్రావ వమన వస్తికర్మచ రేచనమ్
వర్జయే దాఢ్యవాతేషు తైశ్చ తస్యవిరోధతః. ౧౧
తస్మాదత్ర సదాకార్యం స్వేదలఙ్ఘన రూక్షణమ్
సామమేవకఫాధిక్యా న్మారుతం పరిరక్షతా. ౧౨

యత్స్యాత్కఫప్రశమనం నచమారుతకోపనమ్
తత్సర్వం సర్వదాకార్య మూరుస్తమ్భస్య భేషజమ్. ౧౩

తా:—స్నేహప్రయోగము, రక్తముతీయుట, వమనము, వస్తికర్మ, విరేచనము, ఈచికిత్సలు ఊరుస్తమ్భవ్యాధికి విరుద్ధములు గనుక ఈచికిత్సలను జేయరాదు. ఈవ్యాధియందు ఎప్పుడును స్వేదనము, లంఘనము, రూక్షపదార్థసేవనము వీనిని జేయుచుండవలయును, కఫాధిక్యమువలన ఆమయుక్తమైన వాతమును దుష్టముకాకుండునటుల కాపాడుచుండవలయును. మఱియు కఫమును ఉపశమింపజేయునవియును, వాతమును ప్రకోపింపజేయనివియునునగు ఔషధాన్న విహారములను ఊరుస్తంభవ్యాధియందు ప్రయోగించవలయును.

మూ. సర్వౌషధక్రియః కార్య స్తత్రాఽఽదా కఫనాశనః
పశ్చా ద్వాతవినాశాయ కృత్స్నాకార్యా క్రియాయథా. ౧౪

తా:—ఊరుస్తంభ వ్యాధియందు మొదట కఫహరములగు ఔషధాన్న విహారములచే చికిత్స చేసి పిమ్మట వాతహరమైన చికిత్సలను చేయవలయును.

మూ. రూక్షణా ద్వాతకోపశ్చే న్నిద్రానాశా ర్తిసూచకః
స్నేహస్వేదక్రమ స్తత్ర కార్యో వాతామయాపహః. ౧౫

తా:—రూక్షములగు ఔషధాన్నపానములచే వాతము ప్రకోపించి నిదురపట్టకుండుట, బాధలుజనించుట అను లక్షణములు కలిగెనేని వెంటనే స్నేహస్వేదాది వాతహర చికిత్సలను జేయవలయును.

మూ. ప్రతారయే త్ప్రతిస్రోతో నదీం శీతజలాశయామ్
సర శ్చైవామలం శీతం స్థిరతోయం పునఃపునః. ౧౬
తథావిశుష్కేఽస్య కఫే శాన్తి మూరుగ్రహో వ్రజేత్
శరీరం బలమగ్నించ కార్యైషా రక్షతా క్రియా. ౧౭

తా:—శీతోదక ప్రవాహముగల నదులలో ప్రవాహమునకెదురీదుట, చల్లనినీరుగల కొలనులలో నీదుట మొదలగు చికిత్సలచే కఫము శుష్కించును. అందువలన ఊరుస్తంభరోగికి సౌఖ్యము కలుగును. పూర్వోక్తచికిత్సలను జేయించువప్పుడు రోగియొక్కబలము, జఠరాగ్ని మొదలగువానికి హాని కలుగకుండునటుల జేయించుచుండవలయును.

ఊరుస్తంభే పునర్నవాదిక్వాథః

మూ, పునర్నవా నాగర దారు పథ్యా భల్లాతక ఛిన్నరుహా కషాయః
దశాఙ్ఘ్రిమిశ్రః పరిపేయ ఊరుస్తమ్భేఽథవా మూత్రపురప్రయోగః.

తా:—తెల్లగలిజేరువేళ్ళు, శుంఠి, దేవదారు, కరకవలుపు, శుద్ధిదేసిన జీడిగింజలు, తిప్పతీగ, దశమూలములు వీని కషాయమును త్రాగినను, గోమూత్రమునందు శుద్ధమహిషాక్షుగుగ్గులునుకలిపిత్రాగినను ఊరుస్తంభము నశించును.

మూ. గ్రన్థికారుష్కకృష్ణానాం క్వాథం క్షౌద్రాన్వితం పిబేత్
చవ్యాభయాగ్నిదారూణాం కల్కంవా మధుసంయుతమ్. ౧౯

తా:—మోడి, శుద్ధిజేసిన జీడిగింజలు, పిప్పళ్ళు, వీని కషాయమునందు తేనెనుకలిపి సేవించినను, చవ్యము, కరకవలుపు. చిత్రమూలము, దేవదారు, వీని కల్కమునందు తేనెనుకలిపి సేవించినను ఊరుస్తంభము నశించును.

మూ. పిప్పలీం వర్ధమానాంవా మాక్షికేణ గుడేనవా
ఊరుస్తమ్భే ప్రశంసన్తి గణ్డీరారిష్టమేవచ. ౨౦

తా:—పరిభాషలో చెప్పబడిన వర్ధమాన పిప్పలిని తేనెతోగాని, బెల్లముతోగాని, కలిపి సేవించినను, క్రిందచెప్పబడు చరకోక్తమైన గండీరారిష్టమును పానముజేసినను ఊరుస్తంభము నశించును.

గండీరాద్యరిష్టమ్

మూ. గణ్డీరభల్లాతకచిత్రకాంశ్చ వ్యోషం విడఙ్గం బృహతీద్వయఞ్చ
ద్విప్రస్థికం గోమయపావకేన ద్రోణే పచే త్కూర్చికమస్తునస్తు. ౨౧
త్రిభాగశేషఞ్చ సుపూతశీతం ద్రోణేన తత్ప్రాక్కృతమస్తునాచ
సితోపలాయాశ్చశతేనయుక్తం లిప్తేఘటే చిత్రకపిప్పలీభ్యామ్. ౨౨
వైహాయసే స్థాపితమాదశాహా త్ప్రయోజయం స్తద్వినిహన్తి శోఫాన్
భగన్దరార్శఃకృమికుష్ఠమేహా న్వైవర్ణ్యకార్శ్యానిలహిక్కనఞ్చ. ౨౩

తా:—జెముడు, జీడిగింజలు, చిత్రమూలము, త్రికటుకములు, వాయువిడంగములు, వాకుడు, ములక, ఇవన్నియు కలిసి రెండు ప్రస్థములుండునటుల గ్రహించి ఒకద్రోణము దధికూర్చికమీది తేటలో కలిపి ఆవులయొక్క ఏరుపిడకలనిప్పుమీద మూడవవంతు మిగులునటుల కాచి వడియగట్టి చల్లారిన పిమ్మట అందు ఒక్కద్రోణము పెరుగుమీది తేటను నూరుపలముల కలకండను కలపి చిత్రమూలము పిప్పళ్ళు వీనిని పై తేటతో నూరి ఒకకుండను లోపలపూసి పై ఔషధమును ఆకుండయందుబోసి పది దినములవరకు భూమికితగులకుండునటుల వ్రేలాడగట్టి పిమ్మట సిద్ధమగు ద్రవమును వడియబోసికొని బలానుసారముగ సేవించినయెడల శోఫ, భగందరము, అర్శస్సు, క్రిములు, కుష్ఠము, ప్రమేహము, శరీరవర్ణముమారుట, శరీరముకృశించుట, వాతవ్యాధులు, ఎక్కిళ్ళు ఇవినశించును.

మూ. త్రిఫలా చవ్య కటుకా గ్రన్థికం మధునా లిహేత్
ఊరుస్తమ్భవినాశాయ పురంమూత్రేణవా పిబేత్. ౨౪

తా:—త్రిఫలములు. చవ్యము, కటుకరోహిణి, మోడి, వీనిచూర్ణమును తేనెతో కలిపి సేవించినను, గోమూత్రమునందు శుద్ధగుగ్గులును కలిపి సేవించినను ఊరుస్తంభము నశించును.

మూ. శిలాజతుం గుగ్గులుంవా పిప్పలీ మథ నాగరమ్
ఊరుస్తమ్భే పిబే న్మూత్రై ర్దశమూలీరసేనవా. ౨౫

తా:—శుద్ధశిలాజతు. శుద్ధగుగ్గులు, పిప్పళ్ళచూర్ణము, శుంఠీచూర్ణము వీనిలో దేనినైనను గోమూత్రమునందుగాని, దశమూల కషాయమునందుగాని కలపి సేవించినయెడల ఊరుస్తంభము నశించును.

మూ. పిప్పలీ పిప్పలీమూలం భల్లాతకఫలానిచ
కల్కంమధుయుతం పీత్వా ఊరుస్తమ్భా త్ప్రముచ్యతే. ౨౬

తా:—పిప్పళ్ళు, మోడి, శుద్ధిజేసిన జీడిగింజలు, వీని కల్కమునందు తేనెనుజేర్చి సేవించిన యెడల ఊరుస్తంభము నశించును:

మూ. లిహ్యాద్వా త్రిఫలాచూర్ణం క్షౌద్రేణ కటుకాయుతమ్
సుఖామ్బునా పిబే ద్వాఽపిచూర్ణం షట్చరణం నరః. ౨౭

తా:—త్రిఫలములు, కటుకరోహిణి వీని చూర్ణమును తేనెతో సేవించినను, వాతవ్యాధి చికిత్సయందు చెప్పబడిన షట్చరణయోగచూర్ణమును నులివెచ్చని నీటి అనుపానముతో సేవించినను ఊరుస్తంభము నశించును.

కుష్ఠాదితైలమ్

మూ. కుష్ఠం శ్రీవేష్టకోదీచ్యం సరలం దారు కేశరమ్
అజగన్ధాఽశ్వగన్ధాచ తైలం తైస్సార్షపం పచేత్
సక్షౌద్రం మాత్రయాతస్మా దూరుస్తమ్భార్దితః పిబేత్. ౨౮

తా:—చెంగల్వకోష్టు, శ్రీవేష్టకము, కురువేరు, సరళదేవదారు, దేవదారు, నాగకేసరాలు అడవిఓమము, పెన్నేరుగడ్డ, వీనిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవనూనెను, ఆవనూనెకు, నాలుగింతలు జలమునుజేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి బలానుసారముగ తేనెతోకలిపి సేవించిన యెడల ఊరుస్తంభము నశించును.

మూ. 1 పలాభ్యాం పిప్పలీమూలనాగరాదష్టకట్వరః
తైలప్రస్థ స్సమోదధ్నా గృధ్రస్యూరుగ్రహాపహః. ౨౯

అష్టకట్వరతైలేచ తైలం సార్షపముచ్యతే
పిప్పలీమూలనాగరయోః ప్రత్యేకం ద్విపలంస్మృతమ్. ౩౦

తా:—మోడి శుంఠి వీనికల్కము రెండేసిపలములు, ఆవనూనె ఒకప్రస్థము, తక్రము యెనిమిదిప్రస్థములు, దధి ఒకప్రస్థము వీనినన్నిటి నొకటిగకలిపి తైలపక్వముగకాచి వడియగట్టి బలానుసారముగ సేవించినయెడల గృధ్రసీవాతము, ఊరుస్తంభము నశించును.

ఈతైలమునందు చేర్చవలసిన తక్రము దధియు స్నేహరహితములుగ నుండవలయును.

---

1 బలాభ్యాం పిప్పలీమూల నాగరాదష్టకట్వరః ॥పా॥

అనగా వెన్నతీయబడిన పాలనుకాచి సిద్ధముచేయబడిన మజ్జిగ, పెరుగు అని అర్థము.

ఊరుస్తంభే స్వేదనలేపనసేచనాని

మూ. సక్షారమూత్రస్వేదాంశ్చ రూక్షా నస్నేహనానిచ
కుర్యా ద్విహేచ్చ మూత్రాద్యైః కరఞ్జఫల సర్షపైః. ౩౧

తా:—గోమూత్రమునందు క్షారములనుచేర్చికాచి అందుండివెడలు ఆవిరిచే రూక్షస్వేదమును జేయించుట, స్నేహకర్మ చేయకుండుట, కానుగగింజలు, ఆవాలు వీనిని గోమూత్రాదిద్రవముచేనూరి పైనపూయుట అను చికిత్సలు ఊరుస్తమ్భవ్యాధియందు హితకరములు.

మూ. మూలైర్వాఽప్యశ్వగన్ధాయా మూలైరర్కస్యవా భిషక్
పిచుమన్దస్య వా మూలై రథవా దేవదారుణా. ౩౨
క్షౌద్ర సర్షప వల్మీకమృత్తికాసంయుతై ర్భిషక్
గాఢముత్సాదనంకుర్యా దూరుస్తమ్భే ప్రలేపనమ్. ౩౩

తా:—మఱియు పెన్నేరుగడ్డలు, జిల్లేడువేళ్ళు, వేపచెట్టువేరు, దేవదారు, వీనిలో దేనిగంధమునైనను తేనె, ఆవాలు, పుట్టమట్టి వీనితో కలిపి నూరి దట్టముగ పట్టువేయవలయును.

మూ. దన్తీ ద్రవన్తీ సురసా సర్షపై శ్చాపిబుద్ధిమాన్
తర్కారీ సురసా శిగ్రు బిల్వ వత్సక నిమ్బజైః
పత్రమూలఫలై స్తోయైః శృతముష్ణామ్బుసేచనమ్. ౩౪

తా:—దంతీమూలము, ఎలుకచెవిచెట్టు, తులసి, ఆవాలు, తక్కాలి, కృష్ణతులసి; మునగ, మారేడు, కొడిశపాల, వేప వీనియొక్క ఆకులను, వ్రేళ్ళను, కాయలను గ్రహించి నీటిలోవైచి కాచి వేడిగనున్నప్పుడు ఆనీటిచే ఉరుస్తంభవ్యాధియందు సేచనము చేయవలయును.

ఊరుస్తంభే గుఞ్జాగర్భోరసః

మూ. నిష్కత్రయం శుద్ధసూతం నిష్కద్వాదశగన్ధకమ్
గుఞ్జాబీజం విషం నిష్కం నిమ్బబీజం జయా తథా. ౩౫
ప్రత్యేకం నిష్కమాత్రన్తు మాషం జేపాలబీజకమ్
జాతీ జమ్బీర దత్తూర కాకమాచీ ద్రవై ర్దినమ్. ౩౬

మర్ద్యంసర్వం వటీంకుర్యా ద్ఘృతైర్గుఞ్జాద్వయం లిహేత్
గుఞ్జాగర్భోరసోనామ హిఙ్గుసైన్ధవసంయుతమ్
సమణ్డం దాపయే త్పథ్య మూరుస్తమ్భోపశాన్తయే. ౩౭

తా:—శుద్ధపాదరసము మూడునిష్కములు, శుద్ధగంధకము పండ్రెండునిష్కములు, గురిగింజలలోనిపప్పు, శుద్ధిజేసిన వత్సనాభి, వేపగింజలలోని పప్పు, గంజాయిఆకు వీనిని ప్రత్యేకమొక్కొక నిష్కము వంతునను, శుద్ధిచేసిన నేపాళములు ఒకమాషముయెత్తును గ్రహించి వీనినన్నిటిని సంప్రదాయానుసారముగ చూర్ణించి జాజిపూలరసము, నిమ్మపండ్లరసము, ఉమ్మెత్తాకురసము, కాచిఆకురసము వీనిచే ప్రత్యేకమొక్కొకదినము మర్దించి రెండుగురిగింజల ప్రమాణము మాత్రలుచేసి ఘృతానుపానముతో సేవించినయెడల ఊరుస్తంభము నశించును. దీనిని గుంజాగర్భరసమనియెదరు. ఈయౌషధమును సేవించునపుడు పొంగించిన ఇంగువ సైంధవలవణము వీనిని కలిపిన మండము(లాజమండము మొదలగునవి)ను ఆహారముగ నొసంగవలయును.

ఊరుస్తంభే పథ్యాపథమ్

మూ. రూక్షస్సర్వావధిస్స్వేదః కోద్రవారక్తశాలయః
యవాః కులత్థా శ్శ్యామాకా ఉద్దాలాశ్చ పురాతనాః. ౩౮
సౌభాఞ్జనంకారవేల్లం పటోలంవాస్తుకంతథా
సునిషణ్ణకాకమాచీ వేత్రాగ్రస్తప్తవారిచ. ౩౯
జాఙ్గలైరఘృతై ర్మాంసై శ్శాకై శ్చాలవణై ర్హితైః
ఏతత్పథ్యం సముద్దిష్ట మూరుస్తమ్భవికారిణామ్. ౪౦

తా:—రూక్షమునుగలిగించు ఔషధాన్నవిహారములు, రూక్షస్వేదము, ఆరుకలు. ఎఱ్ఱవడ్లు, యవలు, ఉలవలు, చామలు, అడవిఆరుకలు, మునగకాయలు, కాకరకాయలు, పొట్లకాయలు, చక్రవర్తికూర, చెంచలికూర, కాచికూర, పేముఇగుళ్ళు, వేడినీళ్ళు, ఘృతమునుజేర్చని జాంగల మాంసరసములు, ఉప్పులేనికూరలు ఇవన్నియు ఊరుస్తంభరోగులకు హితకరములు.

మూ. గురుశీతద్రవస్నిగ్ధ విరుద్ధాసాత్మ్యభోజనమ్
విరేచనఞ్చ వమనం స్నేహానం రక్తమోక్షణమ్
వస్తిఞ్చ నహితంప్రాహు రూరుస్తమ్భవికారిణామ్. ౪౧

తా:—గురుగుణముగలవియు, శీతలములును, ద్రవములును, స్నిగ్ధములును, పరస్పరవిరుద్ధములును, అసాత్మ్యములునునగు పదార్థములు, విరేచనము, వమనము, స్నేహకర్మ, రక్తమోక్షణము, వస్తికర్మ ఇయ్యవి ఊరుస్తంభ వ్యాధిగలవారికి అపథ్యములుగ నుండును.

ఆమవాతనిదానప్రారమ్భః

తస్యనిదానపూర్వకసమ్ప్రాప్తిమాహ

మూ. విరుద్ధాహారచేష్టస్య మన్దాగ్నే ర్నిశ్చలస్యచ
స్నిగ్ధంభుక్తవతోహ్యన్నం వ్యాయామంచాపి కుర్వతః ౧

వాయునాప్రేరితోహ్యామ శ్లేష్మస్థానంప్రధావతి
తేనాత్యర్థంవిదగ్ధోఽసౌ ధమనీః ప్రతిపద్యతే. ౨

వాతపిత్తకఫైర్భూయో దూషితస్సోఽన్నజోరసః
స్రోతాంస్యభిష్యన్దయతి నానావర్ణోఽతిపిచ్ఛిలః. ౩

జనయత్యగ్నిదౌర్బల్యం హృదయస్యచ గౌరవమ్
వ్యాధీనామాశ్రయోహ్యేష ఆమసంజ్ఞోఽతిదారుణః. ౪

యుగపత్కుపితావేతౌ త్రికసన్ధిప్రవేశకౌ
స్తబ్ధఞ్చకురుతోగాత్ర మామవాత స్సఉచ్యతే. ౫

అజీర్ణాన్నరసోజాతః క్రమశ స్సఞ్చితశ్చ యః
ఆమసంజ్ఞాం స లభతే శిరోగాత్రరుజాకరః. ౬

తా:—పరస్పర విరుద్ధములైన పదార్థములను భుజించుట, ప్రకృతికి విరుద్ధమైన దేహపరిశ్రమాదులను చేయుట, అగ్నిమాంద్యము, అటునిటు కదలక మెదలక నొకచోటనే కూర్చుండుట, స్నిగ్ధపదార్థములను భుజించినవెంటనే వ్యాయామము చేయుట అను కారణముల వలన ప్రకుపితమైన వాతముచే ప్రేరితమైన ఆమము శ్లేష్మస్థానములయందు చేరును. అట్లు వాతముచే దుష్టమైన ఆమము ధమనులయందుచేరి మరల వాతపిత్తకఫములచే దూషితమై పిచ్ఛిలమును నానావిధవర్ణములుగలదియునై స్రోతోమార్గములను నిరోధించి అగ్నిమాంద్యము, హృదయము బరువుగనుండుట అను లక్షణములను కలిగించును. వాతకఫములురెండును ఏకకాలమున ప్రకోపించి త్రికసంధియందుజేరి శరీరమును స్తంభింపజేయును. దీనిని ఆమవాతమని వచించెదరు. ఈ క్రూరమైన ఆమము రోగముల కన్నిటికి ముఖ్యకారణముగనుండును. ఆమమనగా జీర్ణకాకుండునట్టి ఆహారరసము నానాట వృద్ధిజెంది ఆమమను సంజ్ఞనుపొందును. ఈ ఆమదోషము వృద్ధినొందినపుడు తలనొప్పియు ఒడలు నొప్పియు ముఖ్యముగ కలుగును.

ఆమవాతస్యలక్షణమాహ

మూ. అఙ్గమర్దోరుచి స్తృష్ణా హ్యాలస్యం గౌరవం జ్వరః
అపాకశ్శూనతాఽఙ్గానా మామవాతస్య లక్షణమ్. ౭

తా:—ఒడలు విరుపులు, అరుచి, దప్పి, ఆలస్యము, శరీరముబరువుగనుండుట, జ్వరము, అజీర్ణము, వాపు, ఈ లక్షణములుగలది ఆమవాతమని యెఱుంగవలయును.

మూ. సకష్టస్సర్వరోగాణాం యదా ప్రకుపితో భవేత్
హస్తపాద శిరో గుల్ఫ త్రిక జానూరుసన్ధిషు. ౮
కరోతి సరుజం శోఘం యత్రదోషః ప్రపద్యతే
స దేశోరుజతేఽత్యర్థం వ్యావిద్ధఇవ వృశ్చికైః. ౯
జనయే త్సోఽగ్నిదౌర్బల్యం ప్రసేకారుచిగౌరవమ్
ఉత్సాహహానిం వైరస్యం దాహఞ్చ బహుమూత్రతామ్. ౧౦
కరోతి గ్రహణీదోషం విశేషాదామసంజ్ఞికమ్
అపక్వం సృజతేచాన్నం కేవలఞ్చాఽఽమమేవచ. ౧౧
కుక్షౌ కఠినతా శూలం తథా నిద్రావిపర్యయమ్
తృట్ఛర్దిభ్రమమూర్ఛాశ్చహృద్గ్రహం విడ్విబన్ధనమ్
జాడ్యాన్త్రకూజమానాహం కష్టాంశ్చాన్యానుపద్రవాన్, ౧౨

తా:—అట్టి ఆమవాతము ప్రకోపించినపుడు కష్టసాధ్యముగనుండును. మఱియు హస్తములు, పాదములు, శిరస్సు, చీలమండ, త్రికము, మోకాలు, తొడలు, వీని సంధులయందు నొప్పితోకూడిన వాపుజనించుట, వాతప్రేరితమైన ఆమదోషముచేరిన స్థలములందెల్ల తేళ్ళుకుట్టినట్లు బాధకలుగుట, అగ్నిమాంద్యము, నోటనీరూరుట, అరుచి, శరీరము, బరువుగనుండుట, ఉత్సాహము నశించుట, నాలుక విరసముగనుండుట, తాపము, బహుమూత్రము, అమగ్రహణి జనించి పక్వమైగాని పక్వముగాకగాని మలము వెడలుట, పొట్టగట్టిగనుండుట, శూల, నిదురపట్టకుండుట, దప్పి, ఛర్ది, భ్రమ, మూర్ఛ, ఉరోగ్రహము, మలబంధము, జడత్వము (ఏపనిని చేయలేకుండుట), పేగులరచుట, పొట్టఉబ్బరము మొదలుగాగల కష్టసాధ్యములగు ఉపద్రవములు ఈ ఆమవాతమునందుకలుగును.

ఆమవాతస్య పిత్తాదియుక్తస్య విశేషలక్షణమాహ

మూ. పిత్తా త్సదాహరాగఞ్చ సశూలం పవనానుగమ్
స్తైమిత్యగురుకణ్డూకం కఫజుష్టం తమాదిశేత్. ౧౩

తా:—పిత్తమువలనజనించిన ఆమవాతము మంటతోగూడి ఎఱ్ఱగనుండును. వాతప్రధానమైన ఆమవాతము శూలతోకూడియుండును. కఫప్రధానమైన ఆమవాతముస్తైమిత్యముగను, గురుత్వముగను దురదగను ఉండును.

ఆమవాతస్యసాధ్యాసాధ్యత్వమాహ

మూ. ఏకదోషానుగస్సాధ్యో ద్విదోషో యాప్యఉచ్యతే
సర్వదేహచరశ్శోథ 1 స్సోఽసాధ్య స్సాన్నిపాతికః. ౧౪

తా:—ఆమవాతము ఏకదోషముచే జనించినయెడల సాధ్యముగను, ద్విదోషముచేజనించిన యాప్యముగనుఉండును, త్రిదోషములచేజనించి సర్వదేహమునందు వాపుచరించుచుండినయెడల ఆమవాతము అసాధ్యముగను నుండును.

ఆమవాతచికిత్సా

మూ. లఙ్ఘనం స్వేదనం తిక్త దీపనాని కటూనిచ
విరేచనం స్నేహపానం వస్తయశ్చామమారుతే. ౧౫

రూక్షః స్వేదో విధాతవ్యో వాలుకాపోటలై స్తథా
ఉపనాహాశ్చకర్తవ్యా స్తేఽపిస్నేహవివర్జితాః. ౧౬

తా:—లంఘనము, స్వేదనము, తిక్తరసముకలవియు, అగ్నిదీప్తిని కలిగించునవియు, కటురసముగలవియునగు పదార్థములను భుజించుట, విరేచనము, స్నేహపానము, వస్తికర్మ, రూక్షస్వేదము, ఇసుక మొదలగువానిని వెచ్చజేసి గుడ్డలో పెట్టి కాచుట, నిస్స్నేహములగు ఉపనాహస్వేదములచేయుట, అను చికిత్సలు ఆమవాతమునందు హితకరములుగ నుండును.

రాస్నాపఞ్చకక్వాథః (వృన్దాత్)

మూ. రాస్నా గుడూచికైరణ్డ దేవదారు మహౌషధమ్
పిబే త్సర్వాఙ్గగేవాతే సామే సన్ధ్యస్థిమజ్జగే. ౧౭

తా:—రాస్న, తిప్పతీగ. ఆముదపువేళ్ళు, దేవదారు, శుంఠి వీనికషాయమును సర్వాంగవాతము, ఆమవాతము, సంధిగతవాతము, అస్థిగతవాతము, మజ్జాగతవాతము అను నీవ్యాధులయందు ఒసంగవలయును.

రాస్నాసప్తకక్వాథః

మూ. రాస్నామృతారగ్వధ దేవదారు త్రికణ్టకైరణ్డ పునర్నవానామ్
క్వాథం పిబే న్నాగరచూర్ణమిశ్రమ్ జఙ్ఘోరుపృష్ఠ త్రికపార్శ్వశూలీ. ౧౮

---

1 సకృచ్ఛ్రః ॥పా॥

తా:—రాస్న, తిప్పతీగ, శేలగిజరు, దేవదారు, పల్లేరుకాయలు, ఆముదపువేరు, తెల్లగలిజేరు వేళ్ళు వీని కషాయమునందు శుంఠీచూర్ణమునుగలిపి సేవించినయెడల పిక్కలు, తొడలు, వీపు, త్రికము, పార్శ్వములు వీనియందలి శూల నశించును.

రాస్నాద్వాదశకక్వాథః

మూ. రాస్నాశతావరీ వాసా గుడూచ్యతివిషాఽభయా
శుణ్ఠీ దురాలభైరణ్డ దేవదారు వచా ఘనైః
క్వాథః పీతో జయత్యాశు ఆమవాతం సుదారుణమ్
కట్యూరుత్రికజఙ్ఘాఙ్ఘ్రి గుల్ఫజానుసమాశ్రితమ్. ౧౯

తా:—రాస్న, పిల్లిగడ్డలు, అడ్డసరపాకు, తిప్పతీగ, అతివస, కరకవలుపు, శుంఠి, దురదగొండివేళ్ళు, ఆముదపువేళ్ళు, దేవదారు, వస, తుంగగడ్డలు వీనికషాయమును పానముచేసినయెడల నడుము, తొడలు, త్రికము, పిక్కలు, పాదములు, చీలమండ, మోకాలు యీప్రదేశములయందలి తీవ్రమైన ఆమవాతము నశించును.

ఆమవాతే శుణ్ఠ్యాదిక్వాథః

మూ: శుణ్ఠీ గోక్షురకక్వాథః ప్రాతఃప్రాత ర్నిషేవితః
ఆమవాతే కటీశూలే పాచనో రుక్ప్రణాశనః. ౨౦

తా:—శుంఠి, పల్లేరుకాయలు వీని కషాయమును ప్రాతఃకాలమున పానముచేయుచుండిన యెడల ఆమవాతము, నడుమునొప్పి, ఇతర ప్రదేశములందలి భాధలు నశించి ఆమదోషము పక్వమగును.

ఆమవాతే శఠ్యాదిక్వాథః

మూ. శఠీ శుణ్ఠ్యభయా చోగ్రా దేవాహ్వాఽతివిషాఽమృతా
కషాయ ఆమవాతస్య పాచనం రూక్షభోజినామ్. ౨౧

తా:—కచోరాలు, శుంఠి, కరకవలుపు, వస, దేవదారు, అతివస, తిప్పతీగ వీని కషాయమును పానముచేయుచు రూక్షపదార్థములను భుజించుచుండినయెడల ఆమదోషము పక్వమగును.

ఆమవాతే పిప్పల్యాదిక్వాథః

మూ. పిప్పలీ పిప్పలీమూలం చవ్య చిత్రక నాగరమ్
క్వథితం వారయత్యేత దామవాతం సుదారుణమ్. ౨౨

తా:—పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి వీని కషాయము భయంకరమైన ఆమవాతమును పోగొట్టును.

ఆమవాతే దశమూలాదియోగః

మూ. దశమూలకషాయమిశ్రితం వా లలనే! విశ్వకషాయమిశ్రితం వా
ప్రపిబేత్కటికుక్షివస్తిశూలే ధ్రువమేరణ్డజమేకమేవ తైలమ్. ౧౩

తా.—దశమూల కషాయమునందు గాని శుంఠీకషాయమునందు గాని ఆముదమును కలిపి పానము చేసినయెడల నడుము, పొట్ట, పొత్తిపొట్ట ఈ ప్రదేశములయందలి శూల తప్పక నశించును,

ఆమవాతే రాస్నాదిపఞ్చదశకమ్

మూ. రాస్నామృతానాగరదేవదారు పఞ్చాఙ్ఘ్రియుగ్మేన్ద్రయవైః కషాయః
ఏరణ్డతైలేన సమన్వితోఽయం భేత్తా భవేదామసమీరణస్య. ౧౪

తా:—రాస్న, తిప్పతీగ, శుంఠి, దేవదారు, దశమూలములు, కొడిశపాలగింజలు అను వీని కషాయమునందు ఆముదమును కలిపి పానము చేసినయెడల ఆమవాతము నశించును.

మహౌషధాది కషాయః వైద్యవిలాసాత్

మూ. మహౌషధామృతాభవః కషాయకశ్చ సేవితః
హినస్తి చాఽమమారుతం చిరాయుసన్ధిసంశ్రితమ్. ౧౫

తా:—శుంఠి, తిప్పతీగ వీని కషాయపానముచే చిరకాలమునుండి బాధించుచుండు సంధిగతమైన ఆమవాతము నశించును.

భల్లాతకాదిచూర్ణమ్

మూ. భల్లాతతిలపథ్యానాం చూర్ణం గుడసమన్వితమ్
ఆమవాతం కటీశూలం హన్యాద్వా గుడనాగరమ్. ౧౬

తా:—శుద్ధిజేసిన జీడిగింజలు, నువ్వులు, కరకవలుపు, వీని చూర్ణమునందు బెల్లమును గలిపి సేవించినను, శుంఠీచూర్ణమునందు బెల్లమును కలిపి సేవించినను ఆమవాతము నడుమునొప్పి ఇవి నశించును.

అజమోదాద్యంచూర్ణమ్ శార్ఙ్గధరాత్

మూ. అజమోదా విడఙ్గాని సైన్ధవం దేవదారుచ
చిత్రకః పిప్పలీమూలం శతపుష్పాచ పిప్పలీ. ౨౭

మరిచంచేతికర్షాంశం ప్రత్యేకం కారయే ద్బుధః
కర్షాస్తుపఞ్చపథ్యాయా దశస్యుర్వృద్ధదారకాత్. ౨౮

నాగరాచ్చదశైవ స్యు స్సర్వాణ్యేకత్ర చూర్ణయేత్
పిబే త్కోష్ణజలేనైత చ్చూర్ణంశ్వయథునాశనమ్. ౨౯

ఆమవాతరుజంహన్తి సన్ధిపీడాఞ్చ గృధ్రసీమ్
కటిపృష్ఠగుదస్థాఞ్చ జఙ్ఘయోశ్చ రుజం జయేత్. ౩౦

తూనీ ప్రతితూనీ విశ్వాచీ కఫవాతామయా ఞ్జయేత్
సమేనవా గుడేనాస్య వటకా న్కారయే ద్బుధః. ౩౧

తా:—వాము, విడంగములు, సైంధవలవణము, దేవదారు, చిత్రిమూలము, మోడి, సదాపాకు, పిప్పళ్ళు, మిరియాలు ఇవి ఒక్కొకకర్షము, కరకవలుపు అయిదుకర్షములు, వృద్ధదారు, శుంఠి ఇవి పదేసికర్షములు, ఇటుల వీనినన్నిటినిగ్రహించి చూర్ణించి వస్త్రగాలితముచేసి ఉష్ణోదకానుపానముతో సేవించినయెడల వాపు, ఆమవాతము, కీళ్ళయందలినొప్పి, గృధ్రసివాతము, నడుము వీపు గుదము, పిక్కలు వీనియందలి నొప్పి, తూని, ప్రతితూని, విశ్వాచి, కఫవాతవ్యాధులు ఇవి నశించును. ఈ చూర్ణమునకు సమముగబెల్లముగ్రహించి పాకముబట్టి అందిచూర్ణముగలిపి వటికలచేసియూ సేవించవచ్చును.

పఞ్చసమచూర్ణమ్ శార్ఙ్గధరాత్

మూ. శుణ్ఠీ హరీతకీ కృష్ణా త్రివృ త్సౌవర్చలం తథా
సమభాగాని సర్వాణి సూక్ష్మచూర్ణాని కారయేత్. ౩౨

జ్ఞేయం పఞ్చసమం చూర్ణ మేతచ్ఛూలహరంపరమ్
ఆధ్మానజఠరార్శోఘ్న మామవాతహరంస్మృతమ్.

తా:—శుంఠి, కరకవలుపు, పిప్పళ్ళు, తెగడ, సౌవర్చలవణము వీనిని సమభాగములుగ్రహించి చూర్ణించి వస్త్రగాలితముచేసి సేవించినయెడల శూల, కడుపుబ్బరము, ఉదరవ్యాధి, అర్శస్సు, ఆమవాతము ఇవి నశించును.

ఫలత్రికాదిచూర్ణమ్

మూ. త్రిఫలా నాగరఞ్చైవ సూక్ష్మచూర్ణాని కారయేత్
మస్త్వారనాలతక్రేణ పయో మాంసరసేనవా.
ఆమవాతం నిహన్త్యాశు శ్వయథుం సన్ధిసంస్థితమ్. ౩౪

తా:—త్రిఫలములు, శుంఠి వీని సూక్ష్మచూర్ణమును పెరుగుమీది తేట, ఆరనాళము, తక్రము, పాలు, మాంసరసము, వీనిలో దేనియనుపానముతో నొసంగినను ఆమవాతము, కీళ్ళయందలివాపు ఇవి నశించును.

హిఙ్గ్వాదిచూర్ణమ్

మూ. హిఙ్గు చవ్యం బిడం శుణ్ఠీ కృష్ణాఽజాజీసపుష్కరమ్
భాగోత్తరమిదంచూర్ణం పీతం వాతామజిద్భవేత్. ౩౫

తా:—పొంగించిన ఇంగువ ఒకభాగము, చవ్యము రెండుభాగములు, బిడాలవణము మూడుభాగములు, శుంఠి నాలుగుభాగములు, పిప్పళ్ళు అయిదుభాగములు, జిలకర ఆరుభాగములు, పుష్కరమూలము లేక చెంగల్వకోష్టు యేడుభాగములు గ్రహించి వీనినన్నిటిని చూర్ణముచేసి యుక్తానుపానముతో సేవించినయెడల ఆమవాతము నశించును.

నాగరాదిచూర్ణమ్

మూ. కర్షంనాగరచూర్ణస్య కాఞ్జికేన పిబేత్సదా
ఆమవాతప్రశమనం కఫవాతవినాశనమ్. ౩౬

తా:—ఒక్కకర్షము శుంఠీచూర్ణమును కాంజికమునందు కలిపి పానముచేసినయెడల ఆమవాతము, కఫవాతము ఇవినశించును.

ఆమవాతే పఞ్చకోలాదిచూర్ణమ్

మూ. పఞ్చకోలకచూర్ణఞ్చ పిబేదుష్ణేనవారిణా
మన్దాగ్నిశూలగుల్మామ కఫారోచకనాశనమ్. ౩౭

తా:—పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము. శుంఠి వీనిచూర్ణమును ఉష్ణోదకముతో కలిపి సేవించినయెడల అగ్నిమాంద్యము, శూల, గుల్మము, ఆమవాతము, కఫరోగము, అరుచి ఇవి నశించును.

వైశ్వానరచూర్ణమ్

మూ. మాణిమన్థస్యభాగాద్వౌ యవక్షారశ్చ తత్సమః
త్రయోఽజమోదాభాగాశ్చ నాగరా ద్భాగపఞ్చకమ్. ౩౮

దశద్వౌచహరీతక్యా స్సూక్ష్మచూర్ణం కృతంశుభమ్
మస్త్వారనాలమూత్రైశ్చ సురయోష్ణోదకేనవా. ౩౯

పీతంజయే చ్చాఽఽమవాతం గుల్మహృద్వస్తిజాన్గదాన్
ప్లీహానమథశూలాదీనానాహం చార్శసాంహితమ్
వాతానులోమనమిదంచూర్ణం వైశ్వానరంస్మృతమ్. ౪౦

తా:—సైంధవలవణము రెండుభాగములు, యవక్షారము రెండుభాగములు, వాము మూడు భాగములు, శుంఠి అయిదుభాగములు, కరకవలుపు సండ్రెండు భాగములు ఇట్లు వీనినన్నిటిని గ్రహించి సూక్ష్మచూర్ణముచేసి బలానుసారముగ పెరుగుమీదితేట, ఆరనాళము, గోమూత్రము, మద్యము, ఉష్ణోదకము ఈ యనుపానములలో దేనితోనొసంగినను ఆమవాతము, గుల్మము, హృద్రోగము, పొత్తిపొట్టలో జనించు వ్యాధులు, ప్లీహము, శూల, ఆనాహము, ఈరోగములనుపోగొట్టును. అర్శస్సుగలవారలకును హితకరముగనుండును. ఈవైశ్వానరచూర్ణము వాతమునకు అనులోమగతిని గలిగించును.

చిత్రకాదిచూర్ణం వృన్దాత్

మూ. చిత్రకం కటుకా పాఠా కలిఙ్గాతివిషాఽమృతాః
దేవదారు వచా ముస్తా నాగరాతివిషాఽభయాః
పిబే దుష్ణామ్బునానిత్యం చూర్ణ మామమరుత్ప్రణుత్. ౪౧

తా:—చిత్రమూలము, కటుకరోహిణి, విషబొద్ది, కొడిశపాలగింజలు, అతివస, తిప్పతీగె, దేవదారు, వస, తుంగగడ్డలు, శుంఠి, అతివస, కరకవలుపు వీనిని మృదుచూర్ణముచేసి ఉష్ణోదకములో సేవించినయెడల ఆమవాతము నశించును. ఈ యోగమునందు అతివసను రెండుభాగములు చేర్చవలెను.

అలమ్బుషాదిచూర్ణం

మూ. అలమ్బుషా గోక్షురకా త్రిఫలా నాగరాఽమృతా
యథోత్తరం భాగవృద్ధ్యా శ్యామాచూర్ణఞ్చ తత్సమమ్. ౪౨

పిబే త్సురా మస్తు తక్ర కాఞ్జికోష్ణోదకేనవా
ఆమవాతం జయత్యాశు సశోథం వాతశోణితమ్. ౪౩

తా:—తెల్లబోడతరము ఒకభాగము, పల్లేరుకాయలు రెండుభాగములు, త్రిఫలములు మూడు భాగములు, శుంఠి నాలుగుభాగములు, తిప్పతీగ అయిదుభాగములు, వీనికన్నిటికి సమముగ త్రివృన్మూలమును గ్రహించి సూక్ష్మచూర్ణముచేసి మద్యము, పెరుగుపైతేట, మజ్జిగ. కాంజికము, వేడినీరు వీనిలో దేని యనుపానముతో నైనను బలానుసారముగ సేవించినయెడల వాపుతోగూడిన ఆమవాతవ్యాధి నివర్తించును.

సింహానాదగుగ్గులుః

మూ. పలత్రయంకషాయస్య త్రిఫలాయాస్సుచూర్ణితమ్
సౌగన్ధికంపలఞ్చైకం కౌశికస్యపలం తథా. ౪౪

కుడవంచోరుబూకస్య తైలమాదాయ యత్నతః
పాచయే త్పాకవిద్వైద్యః పాత్రే లోహమయే దృఢే. ౪౫

హన్తి వాతం తథాపిత్తం శ్లేష్మాణం ఖఞ్జపఙ్గుతామ్
శ్వాసం సుదుర్జయంహన్తి కాసం పఞ్చవిధం తథా. ౪౬

కుష్ఠాని వాతరక్తఞ్చ గుల్మశూలోదరాణిచ
ఆమవాతం జయే దేత దపివైద్యవివర్జితమ్. ౪౭

ఏతదభ్యాసయోగేన జరాపలితవర్జితమ్
సర్పిస్తైలరసోపేత మశ్నీయా చ్ఛాలిషష్టికమ్. ౪౮

సింహానాదఇతిఖ్యాతో రోగవారణదర్పహా
వహ్నేర్వృద్ధికరఃపుంసాం భాషితోదణ్డపాణినా. ౪౯

తా:—త్రిఫలములకషాయము ప్రత్యేకము మూడుపలములు అనగా తొమ్మిదిపలములు, శుద్ధ గంధకము ఒకపలము, శుద్ధగుగ్గులు ఒకపలము, ఆముదము నాలుగుపలములు వీనినన్నిటిని ఒకటిగ లోహపాత్రమునందుచేర్చి మృద్వగ్నిచే తైలపక్వముగ కాచవలయును. ఈయౌషధమును బలానుసారముగ పాలలోగాని, ఆమవాతహర కషాయములందుగానివైచి త్రాగించినయెడల వాతము, పిత్తము, శ్లేష్మము, ఖంజవాతము, పంగువాతము, శ్వాస, పంచవిధకాసలు, కుష్ఠములు, వాతరక్తము, గుల్మము, శూల, ఉదరవ్యాధి, ఆమవాతము వీనిని పోగొట్టును. దీనిని సర్వదా సేవించుచుండినయెడల జరాపలితములు నశించును. ఈయౌషధమును సేవించునపుడు శాలిధాన్యము, షష్టికధాన్యము వీనియన్నమును నెయ్యి, నూనె, మాంసరసము, వీనితో భుజించుచుండవలయును. ఇయ్యది రోగములనెడు గజగర్వమునణచుటలో సింహానాదమువంటిది. మఱియు నీయౌషధము అగ్నిదీప్తినికలిగించును. దండపాణిచే చెప్పబడినది.

సింహనాదగుగ్గులురన్యో బోసదేవకృతశతకాత్

మూ. ప్రత్యేకంప్రస్థమేకం పురత్రిఫలమపాం పాచయే త్సార్ధరాశౌ
తుర్యాంశే తత్రపూతే పునరమరవరావ్యోష ముస్తాగ్నివేల్లైః
ఛిన్నోగ్రామానకార్యోరిపుశివరిత్రివృత్పూతగన్ధైః పలార్ధైః
సాహస్రైర్దన్తిబీజైః కుటజవసుపలై స్సింహనాదోఽనిలామే. ౫౦

తా:—శుద్ధగుగ్గులు, త్రిఫలములు వీనిని ప్రత్యేకమొక్కొక ప్రస్థమువంతున గ్రహించి ఒక పాత్రమునందువైచి ఒకటిన్నరద్రోణము నీరుపోసి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి మరల చిక్కబడువరకు కాచుచు దేవదారు, త్రిఫలములు, త్రికటుకములు, తుంగగడ్డలు, చిత్రమూలము, వాయువిడంగములు, తిప్పతీగ, ఓమము, మెట్టతామరదుంప, అడవికంద, చిత్రమూలము, తెగడవలుపు, శుద్ధరసము, శుద్ధగంధకము, వీనిని ప్రత్యేకమా అర్ధపలముచొప్పునను, శుద్ధిజేసిన నేపాళపుగింజలు వేయిన్నీ, కొడిశపాలపట్ట యెనిమిదిపలములున్ను గ్రహించి ముందు రసగంధకములను కజ్జలిచేపి మిగిలినవస్తువులను చూర్ణించి వస్త్రగాలితముచేసి పాకసమయమునవైచి కలియబెట్టి దించి చల్లారినపిమ్మట బాగుగమర్దించి బలానుసారముగ నొసంగినయెడల ఆమవాతము నశించును.

యోగరత్నావల్యా మహారసోనపిణ్డిః

మూ. తులాఞ్చుణ్ణరసోనస్య తదర్ధం లుఞ్చితాస్తిలాః
పాత్రేతు గవ్యతక్రస్య పిష్టద్రవ్యై స్సముంక్షిపేత్. ౫౧

త్ర్యూషణం ధాన్యకం చవ్యం చిత్రకం గజపిప్పలీ
అజమోదా త్వగేలాచ గ్రన్థికఞ్చ పలాంశకమ్. ౫౨

శక్కరాయాఃపలాన్యష్టౌ పఞ్చాజాజ్యాఃపలానిచ
కృష్ణాజాజ్యాశ్చచత్వారి రాజికాయా స్తథైవచ. ౫౩

పలపరిమాణందాతవ్యం హిఙ్గో ర్లవణపఞ్చకమ్
ఆర్ద్రకస్యచచత్వారి సర్పిషోఽష్టౌ పలానిచ. ౫౪

తిలతైలస్యతావన్తి శుక్తస్యాపిచ వింశతిః
సిద్ధార్థకస్యచత్వారి ద్విగుణంమధుకస్యచ. ౫౫

ఏకీకృత్య దృఢభాణ్డే ధాన్యరాశౌ నిధాపయేత్
ద్వాదశాహా త్సముద్ధృత్య ప్రాతఃఖాదే ద్యథాబలమ్. ౫౬

సురాంసౌవీరకఞ్చాథ మధువాఽపి పిబేన్నరః
జీర్ణే యథేప్సితంభోజ్యం దధిపిష్టకవర్జితమ్. ౫౭
ఏకమాసోపయోగేన సర్వవ్యాధిహరో భవేత్
అశీతిర్వాతజా రోగా శ్చత్వారింశచ్చ పిత్తజాః. ౫౮
వింశతిః శ్లేష్మజా స్తద్వ న్నశ్యన్త్యేతస్య సేవనాత్
యోనిశూలం ప్రమేహాంశ్చ కుష్ఠోదరభగన్దరాన్
అర్శోగుల్మక్షయాంశ్చాపి జయేద్రుచిబలప్రదః. ౫౯

తా:—పైపొట్టును తీసివైచిన వెల్లుల్లిపాయలు నూరుపలములు, పైపొట్టునుతీసిన నువ్వులు యేబదిపలములు వీనిని బాగుగ దంచి ఒక ఆఢకము గోతక్రమునందు వైచి త్రికటుకములు, ధనియాలు, చవ్యము, చిత్రమూలము, గజపిప్పళ్ళు, ఓమము, లవంగపట్ట, ఏలకులు, మోడి ఇవి ఒక్కొక్కపలము, చక్కెర యెనిమిదిపలములు, జిలకర అయిదుపలములు, నల్లజిలకర నాలుగుపలములు, ఆవాలు నాలుగు పలములు, ఇంగువ ఒకపలము, పంచలవణములు ఒక్కొక్కపలము, అల్లము నాలుగుపలములు, నేయి, నూనె యెనిమిదేసిపలములు, శుక్తము ఇరువదిపలములు, తెల్లఆవాలు నాలుగుపలములు, అతిమధురము యెనిమిదిపలములు, వీనిని చూర్ణముచేసి వీనినన్నింటిని నేతితోమాగిన భాండమునందువైచి సంధిబంధనము చేసి ధాన్యరాశియందు పండ్రెండుదినములుంచి పిమ్మట బలానుసారముగ మద్యము, సౌవీరము, (కాంజికభేదము). తేనె వీనియనుపానముతో సేవించి ఔషధము జీర్ణమైనపిమ్మట పెరుగును పిష్టపదార్థములను వదలి లఘుపదార్థములను భుజించుచుండవలయును. ఇటుల నెల దినములు ఈయౌషధమును సేవించినయెడల ఎనుబది వాతరోగములు, నలుబది పిత్తరోగములు, ఇరువది శ్లేష్మవ్యాధులు, యోనిశూల, ప్రమేహములు, కుష్ఠము, ఉదరము, భగందరము, అర్శస్సు, గుల్మము, క్షయ మొదలగు సమస్తరోగములు నశించును. రుచిని బలమునుకలిగించును.

ఘృతకల్కావలేహాదిః ఏరణ్డబీజపాయసయోగః

మూ. విశోధ్యైరణ్డబీజాని పిష్ట్వా తత్పాయసం పిబేత్
ఆమవాతే కటీశూలే గృధ్రస్యాం చౌషధంపరమ్. ౬౧

తా:—శుద్ధిచేసిన ఆముదపుగింజలలోని పప్పును పలుకులేకుండునటుల నూరి పాలలో వైచి పాయసమును సిద్ధముచేసి ఆమవాతము, కటిశూల, గృధ్రసీవాతము, వీనియందు బలానుసారముగ పానము చేయించవలయును.

మూ. ఏరణ్డబీజమజ్జా సమవిశ్వాశర్కరాసహితః
గుటీకృతః ప్రభాతే భుక్తస్సామానిలం జయతి. ౬౧

తా:—ఆముదపుగింజలలోనిపప్పు, శుంఠి, చక్కెర వీనిని సమభాగములుగ గ్రహించి ఖల్వమునందువైచి బాగుగమర్దించి మాత్రలుచేసి ప్రాతఃకాలమున బలానుసారముగ సేవించినయెడల ఆమవాతము నశించును.

మూ. ఆమవాతగజేన్ద్రస్య శరీరవనచారిణః
ఏకఏవాగ్రణీర్హన్తా ఏరణ్డస్నేహకేసరీ. ౬౨

తా:—శరీరమను అరణ్యమున సంచరించు ఆమవాతమను మదగజమును సంహరించుటయందు ఏరణ్డతైలమను సింహమొక్కటియే సమర్థమైనది.

మూ. కటీతటనికుఞ్జేషు సఞ్చరన్వాతకుఞ్జరః
ఏరణ్డతైలసింహస్య గన్ధమాఘ్రాయ గచ్ఛతి. ౬౩

తా:—కటీతటములనెడి పొదలయందు విహరించుచుండు ఆమవాతమను మదగజము ఏరండతైలమనెడు సింహముయొక్క గంధము నాఘ్రాణించెనేని పలాయనమగును. కటివాతమునందు ఏరండతైలప్రయోగము మిక్కిలి గుణకారియని భావము.

శుణ్ఠీపుటపాకకల్కః శార్ఙ్గధరాత్

మూ. శుణ్ఠీకల్కం వినిష్పిష్య రసైరేరణ్డమూలజైః
విపచేత్పుటపాకేన తద్రసః క్షౌద్రసంయుతః. ౬౪

తా:—ఆముదపువేళ్ళ స్వరసముతో శుంఠినినూరి కల్కముచేసి పుటపాకవిధి ననుసరించి పక్వముచేసి చల్లారినపిమ్మట రసమును పిండుకొని అందు తేనెనుచేర్చి సేవించినయెడల ఆమవాతమువలన జనించిన దారుణమగు బాధలు నశించును.

శుణ్ఠీఘృతమ్

మూ. సర్పిర్నాగరకల్కేన సౌవీరఞ్చ చతుర్గుణమ్
సిద్ధ మగ్నికరం శ్రేష్ఠ మామవాతహరం పరమ్. ౬౫

తా:—శుంఠినికల్కముచేసి కల్కమునకు నాలుగింతలు నెయ్యి, నేతికి నాలుగింతలు సౌవీరము (కాంజికభేదము) ను చేర్చి ఘృతపక్వముగ కాచి సేవించినయెడల ఆమవాతము నశించును. అగ్నిదీప్తి కలుగును.

మూ. పుష్ట్యర్థం పయసా సాధ్యం దధ్నా విణ్మూత్రసఙ్గ్రహే
దీపనార్థం మతిమతా మస్తునాచ ప్రకీర్తితమ్. ౬౬

తా:—శుంఠిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు నేతిని, నేతికి నాలుగింతలు ఆవుపాలను చేర్చి ఘృతపక్వముగ కాచి వడియగట్టి సేవించినయెడల ఆమవాతము నశించి పుష్టికలుగును. పాలకు బదులు పెరుగును చేర్చి కాచబడిన ఘృతము మలమూత్రములయొక్క అతిస్రావము నాపును. అటులనే పెరుగుపై తేటను చేర్చి కాచబడిన ఘృతము అగ్నిదీప్తిని కలిగించును.

ఖణ్డశుణ్ఠ్యావలేహః

మూ. నాగరస్యతులాద్ధమేకాం ఘృతస్యపలవింశతిమ్
క్షీరద్రోణార్ధకే పక్త్వా ఖణ్డస్యార్ధం శతం క్షిపేత్. ౬౭
వ్యోషంత్రిజాతకఞ్చైవ కేశరం పిప్పలీజటా
జీరకం జాతిపత్రికం జాతీఫల కచోరకమ్. ౬౮
అశ్మభేద స్తామ్రభస్మ వఙ్గభస్మ తథైవచ
స్వర్ణమాక్షిక మభ్రఞ్చ తథా లోహత్రయం క్షిపేత్. ౬౯
ఏతాన్పృథక్పలాన్భాగా న్ప్రత్యేకం చూర్ణితం క్షిపేత్
మన్దానలవిపక్వస్తు లేహవత్సాధుసాధయేత్. ౭౦
బల్యం వర్ణ్యం తథాఽఽయుష్యం వలీపలితనాశనమ్
ఆమవాతప్రశమనం సౌభాగ్యకరముత్తమమ్. ౭౧

తా:—రెండు ఆఢకముల ఆవుపాలయందు నూరుపలముల శుంఠినివైచి చిక్కనగువరకు మృద్వగ్నిచే పక్వముచేసి ఆ శుంఠినినూరి ముద్దచేసి నూటయేబది పలముల కలకండను ఆవుపాలతో పాకముపట్టి పాకసమయమున పైసుంఠీకల్కమును త్రికటుకములు, త్రిజాతకములు, నాగకేసరములు, మోడి, అగరు, జాపత్రి, జాజికాయలు, కచోరాలు, కొండపిండివేస్రు వీని చూర్ణములను, తామ్రము, వంగము, స్వర్ణమాక్షికము, అభ్రకము, కాంతము, లోహము, మండూరము వీనిభస్మములును ఒక్కొకపలము వంతునను, నేయి ఇరువది పలములును గ్రహించి పైపాకమునందువైచి లేహపాకముగ సిద్ధముచేసి బలానుసారముగ సేవించినయెడల బలము, వర్ణము, ఆయుష్సు, సౌభాగ్యము ఇవి వృద్ధియగును. వలీపలితములు, ఆమవాతము ఇవి నశించును.

ఆమవాతే లేపా

మూ. శతపుష్పా వచా విశ్వా శ్వదంష్ట్రా వరుణత్వచః
పునర్నవా సదేవాహ్వా సటిముణ్డీనికాస్నుహాః. ౭౨
ప్రసారిణీ చ తర్కారీ ఫలఞ్చమదనస్యచ
శుక్తకాఞ్జికపిష్టాస్తు సుఖోష్ణా లేపనే హితాః. ౭౩

అహింస్రాకేన్దుకాన్మూలం శిగ్రు వల్మీకమృచ్చయైః
మూత్రపిష్టైశ్చకర్తవ్య ఉపనాహోఽనిలామజిత్.

తా:—సదాపాకు, వస, శుంఠి, పల్లేరు, ఉలిమిరిపట్ట, తెల్లగలిజేరు, దేవదారు, కచ్చోరాలు, బోడతరము, ప్రసారిణి, తక్కిలి, మంగకాను, వీనిని శుక్తము, కాంజికము వీనిచే మర్దించి ఆమవాతము గలచోట సుఖోష్ణముగ లేపనము చేసినయెడల హితకరముగనుండును.

ముల్లుగోరింట, విషముష్టివేరు, మునగపట్ట, పుట్టమట్టి, వీనిని సమభాగములుగ గ్రహించి గోమూత్రముతోనూరి సుఖోష్ణముగ లేపముచేసి కట్టుకట్టినయెడల ఆమవాతము నశించును.

ఆమవాతే పానీయమ్

మూ. ఆమవాతాభిభూతాయ పీడితాయ పిపాసయా
పఞ్చకోలేనసంసిద్ధం పానీయం హితముచ్యతే. ౨౧

తా:—అమవాతరోగికి దప్పిజనించెనేని పంచకోలములువైచి కాచబడిన జలమునొసంగుట హితకరము.గనుండును.

ఆమవాతవిధ్వంసనరసః

మూ. ప్రక్షిప్యగన్ధం రసపాదభాగంకలాప్రమాణఞ్చవిషం సమస్తాత్
కృశానుతోయేనచ భావయిత్వా వల్లం దదీతాస్యమరుత్ప్రశాన్త్యై.
అపస్మారే తథోన్మాదే సర్వాఙ్గవ్యథనేఽపిచ
ఏకాఙ్గవాతే సామేవా దంష్ట్రాబన్ధే హిమే తథా
దేయోఽయంవల్లమాత్రస్తు సర్వవాతనివృత్తయే. ౨౨

తా:—శుద్ధరసము ఒకభాగము, శుద్ధగంధకము పాతికభాగము, శుద్ధనాభి పై రెంటికిని పదహారవభాగము ఇటులగ్రహించి ఖల్వమునందు వైచి చిత్రమూల కషాయముతో భావనచేసి మర్దించి వల్లప్రమాణము వటికలనుచేసి ఒసంగినయెడల అపస్మారము, ఉన్మాదము, సర్వాంగవాతము, ఏకాంగ వాతము, పండ్లుకిటకపాటుట, శైత్యము, సమస్తవాతవ్యాధులు ఇవి నశించును. దీనిని గురిగింజ ప్రమాణము మాత్రము ఉపయోగించుట యుక్తము.

ఆమవాతేపథ్యాపథ్యమ్

మూ. యవాఃకులత్థా శ్శ్యామాకాః కోద్రవా రక్తశాలయః
వాస్తుకం శిగ్రు వర్షాభూః కారవేల్లం పటోలకమ్. ౨౩

ఆర్ద్రికం తప్తనీరఞ్చ లశునం తక్రిసంస్కృతమ్
జాఙ్గలానాం తథామాంసం సామవాతగదేహితమ్. ౭౯

దధి మత్స్య గుడ క్షీరోపోదికా మాషపిష్టకమ్
దుష్టనీరం పూర్వవాతం విరుద్ధా న్యశనానిచ. ౮౦

అసాత్మ్యం వేగరోధఞ్చ జాగరం విషమాశనమ్
వర్జయే దామవాతార్తో గుర్వభిష్యన్దకానిచ. ౮౧

తా:—యవలు, ఉలవలు, చామలు, కొఱ్ఱలు, ఎఱ్ఱవరిబియ్యము, చక్రివర్తికూర, మునగ, గలిజేరు, కాకరకాయ, పొట్లకాయ, అల్లము, ఉష్ణోదకము, మజ్జిగయందు సంస్కరింపబడిన తెల్లపాయలు, జాంగలజంతువుల మాంసరసము ఇవి ఆమవాత రోగులకు హితకరముగనుండును.

పెరుగు, చేపలు, బెల్లము, పాలు, బచ్చలి, మినపపిండితో చేయబడిన పదార్థములు, చెడినీరు, తూర్పుగాలి, పరస్పరవిరుద్ధములైన పదార్థములు, అసాత్మ్యములైన పదార్థములు, వేగరోధము, రాత్రులందు నిదురమేల్కొనుట, విషమాశనము, గురుపదార్థములు, అభిష్యంది పదార్థములు ఇవి ఆమవాతరోగులకు అహితకరములుగ నుండును.

ఇటుల శ్రీసింహపురీమధ్య విద్యోతమానస్వీయాయుర్వేద భైషజ్యనిలయాధ్యక్ష, స్వీయాయుర్వేద
వైద్యశాలా ప్రధాన చికిత్సక. ఆయుర్వేదభూషణ, భిషగ్వరేత్యాది బిరుదాంచిత శ్రీమాన్
పండిత యేటూరు శ్రీనివాసాచార్య విరచిత "అమృతకర"మను యోగరత్నాకర మధ్య
మఖండాంధ్రవ్యాఖ్యయందు జ్వరము, అతిసారము, గ్రహణి, అర్శస్సు, అజీర్ణము,
విషూచి, అలసకము, విలంబిక, కృమి, పాండు, కామల, హలీమకము, రక్త
పిత్తము, రాజయక్ష్మ, ఉరఃక్షతము, కాస, హిక్క, శ్వాస, స్వరభేదము,
అరుచి, ఛర్ది, తృష్ణా, మూర్ఛ, పానాత్యయము, దాహము, ఉన్మాదము,
అపస్మారము, వాతవ్యాధి, వాతరక్తము, ఊరుస్తంభము, ఆమవాతము
లను వ్యాధులయొక్క నిదానలక్షణ చికిత్సా పథ్యాపథ్యాదులును
గలప్రథమసంపుటము
సంపూర్ణము.
శ్రీరస్తు.

000231